తెలుగు భాషా చరిత్ర

History of Telugu Language

డా॥ వెలమల సిమ్మన్న

494.8275
సిమ్మ-తెలు
67,018

దళిత సాహిత్య పీఠం
విశాఖపట్నం
2004

తెలుగు భాషా చరిత్ర

(HISTORY OF TELUGU LANGUAGE)

డా॥ వెలమల సిమ్మన్న

దళిత సాహిత్య పీఠం
విశాఖపట్నం - 2004

తెలుగు భాషా చరిత్ర

(HISTORY OF TELUGU LANGUAGE)

4948275

డాక్టర్ వెలమల సిమ్మన్న, ఎం.ఏ., పి.హెచ్.డి.,
డిప్లొమాస్ : సంస్కృతం, హిందీ, తమిళం, ఉర్దూ,
లింగ్విస్టిక్స్, ట్రాన్స్‌లేషన్, ఫంక్షనల్ ఇంగ్లీష్.

అసోసియేట్ ప్రొఫెసర్,
తెలుగు విభాగం,
స్కూల్ ఆఫ్ డిస్టెన్స్ ఎడ్యుకేషన్,
ఆంధ్ర విశ్వకళా పరిషత్,
విశాఖపట్నం - 530 003

67,018

ప్రచురణ
దళిత సాహిత్య పీఠం
విశాఖపట్నం
2004

తెలుగు భాషా చరిత్ర

(HISTORY OF TELUGU LANGUAGE)

By డా॥ వెలమల సిమ్మన్న, M.A., Ph.D.,
డిప్లామోస్ : సంస్కృతం, హిందీ, తమిళం, ఉర్దూ,
లింగ్విస్టిక్స్, ట్రాన్స్‌లేషన్, ఫంక్షనల్ ఇంగ్లీష్.

ప్రథమ ముద్రణ : 2004 వ సం॥ జనవరి
ద్వి. ము ౨౦౦౪ జులై
ప్రతులు : 1,000

వెల : 300 రూ॥

ప్రతులకు : శ్రీమతి వి. పార్వతి, M.Com., M.A.,
4-39-12 / 3,
మునిసిఫ్ వారి వీధి,
పెదవాల్తేరు
విశాఖపట్నం - 530 017

ఫోన్ : 0891 - 2538528

: విశాలాంధ్ర బుక్‌హౌస్ (అన్ని బ్రాంచీలు)
: ప్రజాశక్తి బుక్‌హౌస్ (అన్ని బ్రాంచీలు)
: నవోదయ బుక్‌హౌస్, హైదరాబాద్.

రచయిత పరిచయం

విద్య	:	ఎమ్.ఎ,	1979
		పిహెచ్.డి.	1985
డిప్లమోలు	:	1. సంస్కృతం	1981
		2. హిందీ	1983
		3. తమిళం	1984
		4. ఉర్దూ	1987
		5. లింగ్విస్టిక్స్	1988
		6. ట్రాన్స్‌లేషన్	1991
		7. ఫంక్షనల్ ఇంగ్లీషు	1993
అవార్డ్స్	:	1. రఘుపతి వెంకట రత్నంనాయుడు బెస్ట్ థీసెస్ అవార్డు	1985
		2. బెస్ట్ రీసెర్చర్ అవార్డు	1995

ముద్రిత పరిశోధన వ్యాసాలు : నూట ముప్పైకి పైగా

రేడియో ప్రసంగాలు : ముప్పైకి పైగా

ముద్రిత గ్రంథాలు	:	1. దర్శిని	1994
		2. అడివిబాపిరాజు కథలు, కవిత్వం - పరిశీలన	1995
		3. కళాతపస్వి బాపిరాజు	1996
		4. తెలుగు శబ్ద పరిణామం	1997
		5. తెలుగు భాషా చంద్రిక	1998
		6. భాషావా పిరదౌసి - ఒక పరిశీలన	1999
		7. బాలవ్యాకరణం (సంజ్ఞ, సంధి, సమాన వరిచ్ఛేదాలు-విశ్లేషణ)	2000

	8. రస తరంగిణి	2000
	9. తెలుగు సాహిత్య విమర్శ - సిద్ధాంతాలు - సూత్రాలు	2001
	10. తెలుగు భాషా కౌముది	2001
	11. తెలుగు భాషా తత్వం	2002
	12. సాహితీ కిరణాలు	2002
	13. బాపిరాజు భాషా వైదుష్యం	2002
	14. ప్రపంచ భాషలు	2003
	15. సంధి-తులనాత్మక పరిశీలన	2003
	16. సహృదయలహరి	2003
	17. తెలుగు భాషా దర్పణం	2004
	18. తెలుగు భాషా సంజీవిని	2004
	19. తెలుగు భాషా చరిత్ర	2004
అముద్రిత గ్రంథాలు :	1. బాలవ్యాకరణం - శాస్త్రీయ వ్యాఖ్యానం	
	2. తెలుగులో వాక్యం	
	3. భాషా శాస్త్రవిజ్ఞానం	
	4. అనువాదం	
	5. భాషా చారిత్రక వ్యాసాలు	
	6. సాహితీ స్రవంతి	
	7. భాషా శాస్త్ర వ్యాసాలు	
	8. తెలుగు జర్నలిజం	
	9. తెలుగు భాషా సాహిత్యాలు - పాశ్చాత్యుల కృషి	
సంకలన గ్రంథాలు :	10. బాపిరాజు గేయాలు	
	11. బాపిరాజు వ్యాసాలు	
	12. లలిత కళానిధి	
	13. సవ్యసాచి	
అభిరుచి	: బోధన, పరిశోధన	


అంకితం
శ్రీమతికి,
పిల్లలకు,
ప్రేమతో...

నామాట

విద్దార్థుల ప్రయోజనాన్ని దృష్టిలో వుంచుకొని వారి పాఠ్య ప్రణాళికలకు అనుగుణంగా సరళమైన శైలిలో, వ్యావహారిక భాషలో, ఈ గ్రంథాన్ని రూపొందించాను.

అన్ని విశ్వవిద్యాలయాల్లోనూ, తెలుగుభాషను ఎమ్.ఏ స్థాయిలో, చదివే విద్యార్థులకు ఈ గ్రంథం బాగా వుపయోగపడుతుంది.

సివిల్ సర్వీస్ (ఐ.ఏ.యస్), గ్రూప్ I & II , నెట్ (నేషనల్ ఎలిజిబిలిటీ టెస్ట్), స్లెట్ (స్టేట్ ఎలిజిబిలిటీ టెస్ట్), మొదలైన అన్నిరకాల పోటీ పరీక్షలకు వెళ్ళే విద్యార్థులకు వుపయోగపడే విధంగా రూపొందించిన గ్రంథం ఇది.

తెలుగుభాషకు సంబంధించిన ముఖ్యమైన అనేక అంశాలు ఇందులో చోటుచేసుకున్నాయి. గత ఇరవైసంవత్సరాలనుంచి "తెలుగు భాషా చరిత్ర"ను విద్యార్థులకు బోధిస్తున్నాను. ఆ అనుభవంతో ఈ గ్రంథం మీముందుకు వచ్చింది.

ప్రముఖ భాషా శాస్త్రజ్ఞుల ప్రామాణిక గ్రంథాల్ని, సుప్రసిద్ధ భాషావేత్తల వ్యాసాల్ని, ఆధారంగా చేసుకొని ఈ గ్రంథాన్ని రూపొందించాను. ఆయా రచయితలందరికీ పేరుపేరున హృదయపూర్వక నమస్కారాలు.

విద్యార్థులకేకాక, భాషాభిమానులందరికీ ఈ గ్రంథం వుపయోగపడుతుందని ఆశిస్తున్నాను.

విద్యార్థుల విజయాన్ని కోరుకుంటూ.....

మీ

సిమ్మన్న

కృతజ్ఞతలు

* ఈ గ్రంధ రచనకు ఆధారమైన రచనల రచయితలందరికీ,
* గురువర్యులు "ప్రతిభామూర్తి" ఆచార్య కొర్లపాటి శ్రీరామమూర్తి గార్కి,
* అవసరమైన గ్రంధాల్ని ఆప్యాయంగా ఇచ్చి, భాషాచరిత్రపై అభినివేశాన్ని కల్గించిన ప్రముఖ భాషా శాస్త్రజ్ఞులు ఆచార్య లకంసాని చక్రధరరావు గార్కి,
* నన్ను గూర్చి, నా రచనను గూర్చి రేఖామాత్రంగా పరిచయం చేస్తూ ముందు మాట రాయడమే గాక, ఈ గ్రంధం వెలుగుచూడడానికి మూలకారకుడైన దళిత సాహిత్య పీఠం ప్రధాన కార్యదర్శి సహృదయసోదరులు డా॥ కొండపల్లి సుదర్శనరాజుగార్కి,
* నన్ను ఎంతగానో అభిమానించిన ఆంధ్ర విశ్వకళాపరిషత్, తెలుగుశాఖ అధ్యాపకులకు,
* సూచనలు సలహాలు ఇచ్చిన నా శ్రేయోభిలాషులు, సాహితీ మిత్రులు : డా॥ ఎమ్. సుబ్బారావు, డా॥ డి. వీరాస్వామి, డా॥ గుమ్మా సాంబశివరావు, కీ.శే। డా॥ పిల్లి శాంసన్, శ్రీ ఎన్. రామకృష్ణ, శ్రీ ఎన్. చంద్రశేఖర్, డా॥ కె. వెంకట్రామయ్య, డా॥ ద్వా.నా. శాస్త్రి, డా॥ మంతెన సూర్యనారాయణ రాజు, డా॥ చప్పా సూర్యనారాయణ గార్లకు,
* ఆంధ్ర విశ్వ కళాపరిషత్, డా॥ వి. యస్. కృష్ణ గ్రంధాలయ అధికారులకు, స్కూల్ ఆఫ్ డిస్టెన్స్ ఎడ్యుకేషన్ గ్రంధాలయాధికారి శ్రీమతి కల్లూరి వెంకట విజయలక్ష్మి గార్కి,
* భాషపై అభిమానాన్ని కలుగజేసిన తల్లిదండ్రులు డా॥ వెలమల కృష్ణమూర్తి, కీ.శే। వెలమల ఆరుద్రమ్మ గార్లకు,
* అన్ని విధాల తోడ్పడిన శ్రీమతి వి. పార్వతి, చిరంజీవులు ప్రశాంత్, ప్రియాంకలకు,
* ఇంకా స్నేహితులు, సన్నిహితులందరికీ

నా హృదయపూర్వక కృతజ్ఞతలు

మీ

సిమ్మన్న

డాక్టర్ కొండపల్లి సుదర్శనరాజు
ఎం. ఎ, ఎం.ఫిల్, పిహెచ్.డి.,
అసోసియేట్ ప్రొఫెసర్
తెలుగుశాఖ, ఆంధ్ర విశ్వకళాపరిషత్
విశాఖపట్నం-530003.

ముందుమాట

తే ॥ వట్టిదలయను మాటకు గట్టిసాక్షి
ఇతడె వెలమల సిమ్మన్నహితుడునాకు
"తెలుగు భాషా చరిత్ర" ను దిద్ది తీర్చి
గ్రంథరాజమ్ము రచియించె గణుతికెక్క

డా॥ బి.ఆర్. అంబేద్కర్ శతజయంతి సందర్భంగా 1991వ సంవత్సరం రాష్ట్రస్థాయిలో "దళిత సాహిత్యపీఠం" విశాఖపట్నం కేంద్రంగా ఏర్పడింది. అదేసంవత్సరం నా సంపాదకత్వంలో తెలుగుసాహిత్యంలో మొట్టమొదటి దళిత కవితా సంకలనమైన "దళితకవిత" వెలువడింది. అప్పటినుంచి ఈపీఠం అనేక గ్రంధాల్ని అనుస్యూతంగా ప్రచురిస్తూనే వుంది. ఒక్క డాక్టర్ సిమ్మన్నగారు రాసిన పందొమ్మిది గ్రంధాల్ని దళిత సాహిత్య పీఠం ప్రచురించడం విశేషం.

సాహిత్య విమర్శకులుగా డా॥ వెలమల సిమ్మన్నగారికి ప్రత్యేకమైన , విశిష్టమైన గుర్తింపువుంది. దీనికి కారణం ఇప్పటికే వీరు రాసిన పరిశోధనా వ్యాసాలు నూటముప్పైకి పైగా భారతి, నవభారతి, తెలుగు, తెలుగువిద్యార్థి, శ్రీవాణి, సవంతి, వాఙ్మయి, సమాలోచన, సాధన, ప్రసారిక, విశాలాంధ్ర, ఆంధ్రపత్రిక, ఆంధ్రజ్యోతి, ఆంధ్రప్రదేశ్, ఎ.పి.పి.యస్.సి ఉద్యోగ సమాచారం మొదలైన అనేక పత్రికల్లో, విశిష్ట సంచికల్లో అచ్చయ్యాయి.

"అడివిబాపిరాజు కథలు, కవిత్వం - పరిశీలన" అనే వీరి పరిశోధన గ్రంధానికి 1985 వ సం॥లో రఘుపతి వెంకటరత్నం నాయుడు గోల్డు మెడల్ వచ్చింది. అంతేగాక ఆంధ్ర విశ్వకళాపరిషత్ 1995వ సం॥లో డా॥ సిమ్మన్నగారు పరిశోధనా రంగంలో

అవిశ్రాంతంగా చేస్తున్న కృషికి "బెస్ట్‌రిసెర్చర్" అవార్డు నిచ్చి ఘనంగా సన్మానించింది. వీరు అనేక జాతీయస్థాయి సాహితీ సదస్సుల్లో పాల్గొని, విలువైన పరిశోధన పత్రాల్ని సమర్పించి, ప్రముఖుల మన్ననల్ని ప్రశంసల్ని అందుకున్నారు.

"చరిత్రను విస్మరించినవాడు చరిత్రను సృష్టించలేడు" అన్న డా। అంబేద్కర్ మాటల్లో మానవ జాతి ప్రగతికి వికాసానికి చరిత్ర ప్రాధాన్యం వ్యక్తమవుతుంది. ఇది "సాహిత్య చరిత్ర" కైనా, "భాషాచరిత్ర" కైనా మరేయితర అంశాలకైనా వర్తిస్తుంది. డా॥ సిమ్మన్నగారి ప్రస్తుత గ్రంధం "తెలుగు భాషా చరిత్ర". భాషా శాస్త్ర నిర్మాణం అంత సులువైన అంశం కాదు. ఇటు ద్రావిడ భాషలకు, అటు భారతీయభాషలకు ఇంకా ప్రపంచ భాషల వర్గీకరణకు సంబంధించిన సంపూర్ణ పరిజ్ఞానం దీనికి అవసరం. డా। వెలమలవారికి సంబంధిత అర్హతలన్నీ పుష్కలంగా వున్న దాఖలాలు ఈ గ్రంధంనిండా కన్పిస్తాయి. దీనికి భాషాశాస్త్ర అధ్యయన, బోధనలపై డా॥ సిమ్మన్నగారు ప్రత్యేక అభిరుచితో లోతైన పరిశోధన దృష్టిని పెంపొందించుకోవడం ఒక కారణమైతే, సంస్కృతం, హిందీ, తమిళం, ఉర్దూ, లింగ్విస్టిక్స్, ట్రాన్స్‌లేషన్, ఫంక్షనల్ ఇంగ్లీషు మొదలైన భాషలకు సంబంధించిన డిప్లమోల్ని చేయడం మరో కారణంగా కన్పిస్తుంది.

బహు గ్రంధకర్త అయిన వీరు ఈ రచన ద్వారా తమ భాషా చరిత్ర ప్రావీణ్య విస్తృతిని ఆవిష్కరించుకున్నారు. అందుకే భాషాచరిత్రకి సంబంధించి వెలువడిన రచనల్లోకెల్లా ఈ గ్రంధం చక్కని వ్యవహారిక భాషలో సరళంగా సుబోధకంగా వుండి విలక్షతను సంతరించుకుంది. వెయ్యి సంవత్సరాల "తెలుగు భాషా చరిత్ర" ను సమగ్రంగా తెలియ జేయాలనే బృహత్తర ప్రణాళిక ఈ గ్రంధంలో కన్పిస్తుంది.

డా। సిమ్మన్నగారు "ప్రతిభామూర్తి" ఆచార్య కొర్లపాటి శ్రీరామమూర్తిగారికి ప్రియశిష్యులు కాబట్టి రచనలో రాజిలేని ధోరణిని అవలంబిస్తారు. అందుకే తానేది రాసినా మోయలేని భారాన్ని నెత్తిన పెట్టుకున్నా పట్టువీడని విక్రమార్కునిలా పరిశ్రమించి రచనను సులభతరం చేయడంలో విజయం సాధిస్తారు. వీరి రచనా ధోరణి ప్రత్యేక పద్ధతిలో సాగుతుంది. ఏ విషయాన్నయినా ముందుగా విశ్లేషణ చేస్తారు. విశ్లేషణ చేసిన ఒక్కొక్క అంశాన్ని స్పష్టంగా సూటిగా విపులంగా వివరిస్తారు. ఏ రచననైనా ప్రణాళికాబద్ధంగా రాయడం వీరి ప్రత్యేకత. కాబట్టి బహు గ్రంధాల్ని సమర్థవంతంగా రాయగలిగారు.

భాషా చరిత్రకు సంబంధించిన ముఖ్యమైన ముప్పైఎనిమిది అంశాల్ని పూర్తి వివరణతో, విశ్లేషణతో, సుదీర్ఘంగా, సోపపత్తికంగా, సుబోధకంగా వివరించారు.

"తెలుగు భాషా చరిత్ర" తో పాటు ద్రావిడ, భారతీయ భాషల చరిత్ర కూడా ఇందులో చోటుచేసుకుంది.

ఆంధ్రం - తెలుగు - తెనుగు పదాల ప్రాచీనత, వ్యాప్తి చరిత్రల్ని వివరించే సందర్భంలో విశిష్టమైన పరిశోధనా దృక్పథాన్ని ప్రసరింపజేశారు. ఈ విషయాల్ని వివరించే తీరులో తమదైన ప్రతిభను ప్రదర్శించారు. నన్నయ్యకు పూర్వం వున్న భాషా స్వరూపాన్ని సాక్షాత్కరింపజేశారు. తెలుగు ద్రావిడ భాషాకుటుంబానికి చెందింది కాబట్టి ద్రావిడ పదం వ్యుత్పత్తిని వ్యాప్తిని పరిశీలనాత్మకంగా తెలిపారు. ద్రావిడ భాషా వ్యవహర్తల్ని గూర్చి, ద్రావిడ భాషల ప్రత్యేక లక్షణాల్ని గూర్చి వివరించి, ద్రావిడ భాషల్లో తెలుగుకున్న స్థానాన్ని చక్కగా నిర్ధారించారు. ఆర్యద్రావిడ భాషల పరస్పర ప్రభావాల్ని తెలిపి, తెలుగు కన్నడ భాషలకున్న ప్రత్యేక సంబంధాన్ని వివరించారు. మూల ద్రావిడ భాషలు తెలుగులో పరిణమించిన తీరును తెలపడంలో విశిష్టతను ప్రకటించారు. భాషలోని ప్రతి అంశాన్ని నిశితంగా విశ్లేషణాత్మకంగా తెలిపారు. కావ్యభాష, వాడుక భాషల వరిణామాన్ని తెల్పి "తెలుగు భాషా చరిత్ర" ను సమర్థవంతంగా రాశారు.

మాండలికాలు, ప్రామాణికభాష, ఆదానప్రదానాలు, అర్థవరిణామం, ధ్వనివరిణామం, వాక్యనిర్మాణం అనే అధ్యాయాల్లో విశిష్టమైన సమాచారం చోటుచేసుకుంది.

అధికారభాషగాతెలుగు అనేఅధ్యాయం సిమ్మన్నగారి ప్రత్యేక ఆలోచనా ధోరణికి నిలువుటద్దం. ఆధునిక ప్రసార మాధ్యమాల్ని విస్తారంగా తెలియజేసింది సిమ్మన్నగారేనని చెప్పడం అతిశయోక్తికాదు. తెలుగు పత్రికల భాషాపరిణామాన్ని వివరించడం ద్వారా "తెలుగు భాషా చరిత్ర"ను అన్ని కోణాల నుంచి తెలిపిన వినూత్న రచనగా ఈ గ్రంధాన్ని చెప్పొచ్చు. అనువాదం అనే అంశాన్ని జోడించడం ద్వారా ఈ గ్రంధానికి మరింత పుష్టిచేకూరింది.

డా। సిమ్మన్నగారి శైలి పరనీయంగా, కడు కమనీయంగా సాగుతుంది. వ్యావహారిక భాషలో చెప్పదలచుకున్న అంశం మీద పూర్తి అవగాహనను పెంపొందించుకుని పాఠకులకు ద్రాక్షాపాకంగా అందిస్తారు. వాక్య విజ్ఞానాన్ని వివరించే సందర్భంలో వీరు తమదైన ధోరణిలో ఇచ్చిన ఉదాహరణలు వీరి ప్రత్యేక ఆలోచనా ధోరణికి, అభ్యుదయ దృక్పథానికి తార్కాణాలు. ఇన్నిమాటలెందుకు ? తెలుగు భాషా విజ్ఞానానికి సంబంధించిన **"విజ్ఞాన వర్వన్వం"** డా॥ సిమ్మన్న గారి **"తెలుగు భాషా చరిత్ర"**.

అన్ని విశ్వవిద్యాలయాల్లో ఎం.ఏ స్థాయి విద్యార్థులకు ఇది పరమ ప్రామాణిక గ్రంథం. అలాగే సివిల్ సర్వీస్, గ్రూప్ I. & II, నెట్ (నేషనల్ ఎలిజిబిలిటీ టెస్ట్), స్లెట్ (స్టేట్ ఎలిజిబిలిటీ టెస్ట్), లాంటి అనేక పోటీ పరీక్షలకు ఇది ఎంతగానో వుపకరిస్తుంది. విశ్వవిద్యాలయస్థాయిలో "తెలుగు భాషా చరిత్ర" కు రిఫరెన్స్ గ్రంథంగా వుండదగిన రచన ఇది. కొత్తవారికి పరిచయ ప్రాయంగా, లోతు పాతులెరిగిన వారికి హృదయరంజక పునశ్చరణగా, సామాన్యులకు ఆహ్లాదకరంగా ఈ రచన కొనసాగుతుంది.

ఆయా రంగాల్లో అంతకు ముందు కృషిచేసిన వారిని మనసారా ప్రస్తుతించడం, వారి గ్రంథాల్ని చిత్తశుద్ధితో పేర్కొనడం అరుదుగా జరిగేవిషయం. తమ రచనకు ఉపకరించిన రచయితలకు ప్రప్రథమంగా కృతజ్ఞతలు చెప్పడం డా॥ సిమ్మన్నగారి సహృదయానికీ, నిజాయితికీ నిదర్శనం.

విశ్వవిద్యాలయాచార్యులుగా, విశిష్టబోధనానుభవం గడించడమే కాక, పరిశోధకులుగా, పర్యవేక్షకులుగా, విమర్శకులుగా విశేష గుర్తింపు పొందారువీరు. డా॥ వెలమల సిమ్మన్నగారి ప్రతిభకు, పరిశ్రమకు ఈ గ్రంథం నిలువెత్తు నిదర్శనంగా భాసిల్లుతుంది. వీరు మరిన్ని ఉత్తమ గ్రంథాల్ని వెలువరించి తెలుగు సాహిత్య లోకానికి ఉపకరిస్తారని ఆకాంక్షిస్తున్నా. ఇంతకు ముందు దళిత సాహిత్య ప్రచురణలలాగే ఈ రచన కూడా మీ ఆదరణకు పాత్రమవుతుందని విశ్వసిస్తున్నా.

తే॥ వ్యాసరచనమె తనకు ఉచ్ఛ్వాసమగుచు
గ్రంథ ప్రకటన నిశ్వాస గరిమయగుచు
నరస సాహిత్యమార్గాన సాగుచుండ
మిత్రుడైనట్టి సిమ్మన్న ! మేలు వీకు

డా॥ కొండవల్లి మదర్శనరాజు
ప్రధాన కార్యదర్శి
దళిత సాహిత్య పీఠం

విషయసూచిక

1. భారతీయ భాషలు : 1

1. భాష

2. భారతీయ భాషలు - అధికార భాషలు

3. భారతీయ భాషలు - వర్గీకరణం

I. ఇండో-ఆర్యన్ భాషా కుటుంబం

II. ద్రావిడ భాషా కుటుంబం

III. ఆస్ట్రో - ఏషియాటిక్ భాషా కుటుంబం

IV. టిబెటో- బర్మన్ భాషా కుటుంబం

2. ఆంధ్రం - తెలుగు - తెనుగు పదాలు : 25

1. ఆంధ్రపదం - ప్రాచీనత, వ్యాప్తి, చరిత్ర

I. ఆంధ్రపదం - వివరణ

II. ఆంధ్రపదం - వ్యుత్పత్తి

III. అంధపదం - ఆంధ్రపదం

IV. ఆంధ్రపదం - పరిశీలన

i. జాతివాచకంగా ఆంధ్రపదం

ii. దేశవాచకంగా ఆంధ్రపదం

iii. భాషావాచకంగా ఆంధ్రపదం

2. తెలుగుపదం - ప్రాచీనత, వ్యాప్తి, చరిత్ర

I. త్రిలింగశబ్ద విచారం

II. త్రికలింగశబ్ద విచారం

III. తెఱుగన్నడ శబ్ద విచారం

IV. తెలుగుపదం - మరికొన్ని దేశీయ వ్యుత్పత్తులు

V. తెలుగుపదం - శాసనాల్లో ప్రయోగాలు

3. తెనుగుపదం - ప్రాచీనత, వ్యాప్తి, చరిత్ర

I తెనుగుశబ్ద విచారం

II. తెనుగు దిగ్యాచి

III. తెనుగుపదం - ప్రాచీన గ్రంథ ప్రయోగాలు

4. తెలుగు - తెనుగుపదాలు - పరస్పర సంబంధం

5. తెలుగు - తెనుగు పదాల్లో ఏది ప్రాచీనమైంది

6. తెలుగు > తెనుగు

3. ప్రాఙ్నన్నయయుగ భాషా స్వరూపం : 55

1. ప్రాఙ్నన్నయయుగ ధ్వనులు
2. "నాగబు" పద వివరణ
3. నంధులు
4. నమాసాలు
5. ఛందో విశేషాలు
6. నముచ్చయం
7. విశేషణాలు
8. నర్వనామాలు
9. వ్యక్తుల నామాలు
10. గ్రామ నామాలు
11. సంఖ్యా వాచకాలు
12. క్రియలు
13. విభక్తులు
14. ఔపవిభక్తికాలు
15. పదజాలం
16. వచనం
17. వాక్య నిర్మాణం
18. వ్యావహారిక తెలుగుపదాలు

4. ద్రావిడ పదం - వ్యుత్పత్తి, వ్యాప్తి : 77

1. ద్రావిడ పదం - వ్యుత్పత్తి

I. ద్రవిడ - ద్రావిడ

II. ద్రావిడ - తమిళ

III తమిట్ - ద్రావిడ

2. ద్రావిడ పదం - వ్యాప్తి :

I జాతివాచకంగా ద్రావిడపదం

II. దేశవాచకంగా ద్రావిడపదం

III. భాషావాచకంగా ద్రావిడపదం

5. ద్రావిడ భాషలు - పరిగణనం : 83

6. ద్రావిడ భాషా వ్యవహర్తలు - వారి ప్రాంతాలు : 91

1. ద్రావిడ భాషలు
2. ద్రావిడ భాషా కుటుంబం - వర్గీకరణం
   - I. ఉత్తర ద్రావిడ భాషలు
   - II. మధ్య ద్రావిడ భాషలు
   - III దక్షిణ ద్రావిడ భాషలు
3. ద్రావిడ భాషా వ్యవహర్తలు - వారి ప్రాంతాలు
4. సాహిత్య భాషలు - సాహిత్య రహిత భాషలు

7. ద్రావిడ భాషలు - ప్రత్యేక లక్షణాలు : 113

1. ద్రావిడ భాషల స్వరూపం
2. వర్ణ నిర్మాణం
3. నంధి
4. నమానం
5. ధాతువులు
6. లింగం
7. వచనం
8. విభక్తి
9. ఔపవిభక్తికాలు
10. క్రియలు
11. విశేషణాలు
12. సర్వనామాలు
13. సంఖ్యావాచకాలు
14. వాక్య నిర్మాణం
15. పదజాలం

8. ద్రావిడ భాషల్లో తెలుగు స్థానం : 132

1. ద్రావిడ భాషలు
2. ద్రావిడ భాషల్లో తెలుగు స్థానం
   - I. వర్ణ నిర్మాణం
   - II. పద వ్యుత్పత్తి
   - III. శబ్దరూప నిర్మాణం

9. ద్రావిడ భాషలపై ఆర్య భాషల ప్రభావం : 149

1. ధ్వనులు
2. పదజాలం
3. సంధి
4. సమాసం
5. వ్యాకరణం
6. ఛందస్సు
7. నామవాచకాలు
8. సర్వనామాలు
9. సంఖ్యావాచకాలు
10. విభక్తులు
11. క్రియలు
12. అవ్యయం
13. లింగం
14. కృదంతాలు
15. తద్ధితాలు
16. వాక్యరచనా నిర్మాణం

10. ఆర్య భాషలపై ద్రావిడ భాషల ప్రభావం : 158

1. ధ్వనులు
2. పదజాలం
3. క్రియా నిర్మాణం
4. సర్వనామాలు
5. విభక్తులు
6. వచనం
7. ధ్వన్యనుకరణ పదాలు
8. జంట పదాలు
9. తరతమ ప్రయోగం
10. వాక్యరచనా నిర్మాణం

11. ద్విభాషా వ్యవహారం - తెలుగు కన్నడ సంబంధాలు : 168

1. తెలుగు - కన్నడ భాషలు
2. ద్విభాషా వ్యవహారం
3. ఆంధ్ర - కర్నాటక రాష్ట్రాల్లోని సరిహద్దు ప్రాంతాలు
4. తెలుగుభాష
5. కన్నడభాష
6. తెలుగు - కన్నడ భాషల సంబంధానికి కారణాలు
7. తెలుగు - కన్నడ భాషల పరస్పర సంబంధం

12. మూలద్రావిడ భాషా వర్ణాలు - తెలుగులో పరిణమించిన విధానం : 178

1. మూలద్రావిడ భాష
2. మూల ద్రావిడ భాషా వర్ణాలు

3. తెలుగు వర్ణాలు

4. మూల ద్రావిడ భాషా వర్ణాలు - తెలుగులో పరిణమించిన తీరు

13. సంధి : 183

1. సంధి - నిర్వచనం

2. తెలుగులో సంధి

3. ద్రావిడ భాషల్లో సంధి

4. సంస్కృతంలో సంధి

5. సంధి - తులనాత్మక పరిశీలన

14. సమాసం : 263

1. సమాసం - నిర్వచనం

2. సమాసం - భేదాలు

I. శబ్ద ప్రాధాన్యం

II. అర్థ ప్రాధాన్యం

15. సర్వనామాలు : 275

1. సర్వనామం - నిర్వచనం

2. సర్వనామాలు - విశిష్టత

3. సర్వనామాలు - వర్గీకరణం

16. సంఖ్యా వాచకాలు : 284

1. సంఖ్య వాచకాలు - నిర్వచనం

2. సంస్కృతంలో సంఖ్యా వాచకాలు

3. ద్రావిడ భాషలు - సంఖ్యా వాచకాలు

4. సంఖ్య వాచకాలు - పరిణామ వికాసాలు

17. విశేషణం : 294

1. విశేషణం - నిర్వచనం

2. విశేషణాలు - అవి ఏర్పడే విధానం

3. విశేషణాలు - వర్గీకరణం

18. క్రియ - రూప నిర్మాణం : 300

1. క్రియ - నిర్వచనం
2. క్రియలు - భేదాలు
   I. సమాపక క్రియలు
   II. అసమాపక క్రియలు

19. లింగబోధక ప్రణాళిక : 318

1. లింగం - నిర్వచనం
2. ఆంగ్లంలో లింగం
3. సంస్కృతంలో లింగం
4. హిందీలో లింగం
5. ద్రావిడ భాషలు - లింగ భేదం
6. తెలుగులో లింగం

20. విభక్తి విధానం : 328

1. విభక్తి - నిర్వచనం
2. సంస్కృత విభక్తులు
3. తెలుగు విభక్తులు - రకాలు
4. విభక్తులు - విశిష్టత

21. అవ్యయం : 338

1. అవ్యయం - నిర్వచనం
2. అవ్యయం - రకాలు
   I ప్రతిపదోక్తం
   II లాక్షణికం

22. వచనం : 341

1. వచనం - నిర్వచనం
2. సంస్కృతంలో వచనం
3. ద్రావిడ భాషలు - వచనం
4. తెలుగులో వచనం

23. జౌపవిభక్తికాలు : 350

24. తెలుగులో పదజాలం : 354

1. పదజాలం
2. పదజాలం - ఆంధ్రేతర వ్యాకర్తలు
3. తెలుగు పదజాలం - ప్రాచీన వ్యాకర్తలు
4. తెలుగు పదజాలం - ఆధునిక వ్యాకర్తలు
5. తెలుగు పదజాలం - వర్గీకరణం
6. తెలుగు పదజాలం - ఆధునిక భాషా శాస్త్రజ్ఞులు

25. కావ్య భాషా పరిణామం (1100 - 1900) : 376

1. వర్ణ నిర్మాణం
2. వర్ణోచ్చారణ విశేషాలు
3. ధ్వనుల పరిణామం
4. తత్సమరూప విధానం
5. క్రియా ప్రణాళిక
6. కారక విశేషాలు
7. సంధి
8. సమాసం
9. విభక్తి విధానం
10. ఔపవిభక్తికాలు
11. సంఖ్యావాచకాలు
12. సర్వనామాలు
13. వాక్య నిర్మాణం
14. మాండలిక శబ్ద ప్రయోగాలు
15. పదజాలం

26. వాడుక భాషా పరిణామం (1100 - 1900) : 398

1. వాడుక భాష
2. వాడుక భాషా ప్రయోగాలు

27. వ్యావహారిక భాషా పరిణామం : 415

1. భాష
2. జీవద్భాష
3. 20వ శతాబ్దంలో భాషా వాదాలు
4. వ్యావహారిక భాష - నిర్వచనం
5. గ్రాంధిక భాష - నిర్వచనం

6. వ్యావహారిక భాషోద్యమం - పూర్వరంగం
7. వ్యావహారిక భాషోద్యమ ప్రేరకుడు - ఏట్స్
8. వ్యావహారిక భాష - గిడుగువారి కృషి
9. వ్యావహారిక భాషావాదులు రాసిన గ్రంథాలు, వ్యాసాలు
10. సాహిత్యభాషగా వ్యావహారిక భాష
11. జాతిని జాగృతి చేసిన గిడుగువారి "తెలుగు"

28. మాండలికాలు : 437

1. మండలమంటే ఏమిటి ?
2. మాండలికమంటే ఏమిటి ?
3. మాండలికభాష - పర్యాయపదాలు
4. మాండలికభాష - పరిశోధన
5. మాండలికాలు - ప్రధాన లక్షణాలు
6. మాండలికాలు - ఏర్పడేతీరు
7. మాండలికాలు - ప్రయోజనాలు
8. మాండలికాలు - పరిశీలనా పద్ధతులు
9. వ్యవహారక భేదకరేఖ
10. మాండలిక పటాలు
11. తెలుగుభాష - వ్యావహారిక మండలాలు
    I. పూర్వ మండలం (కళింగ ప్రాంతం)
    II. మధ్య మండలం (కోస్తా ప్రాంతం)
    III. దక్షిణ మండలం (రాయలసీమ ప్రాంతం)
    IV. ఉత్తర మండలం (తెలంగాణా ప్రాంతం)
12. మాండలికాలు - భేదాలు
13. మాండలికాలు - వర్గీకరణం
    I. ప్రాంతీయ మాండలికం
    II. సామాజిక మాండలికం
    III. చారిత్రక మాండలికం
    IV. జీవశాస్త్రానుసార మాండలికం

29. ప్రామాణిక భాష : 470

1. భాష
2. ప్రామాణిక భాష ఏది ?
3. ప్రామాణిక భాష - లక్షణాలు - ప్రయోజనాలు
4. ప్రామాణిక భాష - అది చేయవలసిన పనులు
5. భాషా ప్రామాణీకరణం - ఆచార్య భద్రిరాజు కృష్ణమూర్తి
6. భాషా ప్రామాణీకరణం - పరిశీలనా పద్ధతులు
7. భాషా ప్రామాణీకరణం - టేనర్
8. ప్రామాణిక భాష - ప్రాంతీయ భేదాలు
9. శిష్ట భాష - ప్రామాణిక భాష
10. ప్రామాణికేతర భాషా లక్షణాలు
11. ప్రామాణిక భాష - ప్రామాణికేతర భాషా భేదాలు
12. న్యూన ప్రామాణిక రూపాలు
13. న్యూన ప్రామాణిక రూపాలు - ప్రామాణికేతర రూపాలు

30. ఆదాన ప్రదానాలు : 482

1. ఆదాన ప్రదానాలు
2. అన్యభాషా పదప్రయోగం
3. తెలుగుభాష - అన్యభాషల ప్రభావం
4. ఆదాన ప్రదానాలు - నిర్వచనాలు
5. ఆదానపదాలు - కారణాలు
6. ఆదానపదాలు - రకాలు
7. ప్రదానపదాలు - రకాలు

31. అన్యదేశ్యాలు : 502

1. అన్యదేశ్యాలు
2. తెలుగులో అన్యదేశ్యాలు - రకాలు
   I. సజాతీయ భాషలు
   II. విజాతీయ భాషలు

32. అర్థ పరిణామం : 516

1. భాష
2. భాషా పరిణామం
3. అర్థపరిణామం - నిర్వచనం
4. అర్థ విచారం - ప్రాచ్య పాశ్చాత్య విద్వాంసుల కృషి
5. అర్థపరిణామం - పరిశోధన
6. అర్థపరిణామం - హేతువులు
7. అర్థాల్లో మార్పులు వచ్చే పద్ధతులు
8. అర్థపరిణామం - రకాలు

33. ధ్వని పరిణామం : 544

1. ధ్వని పరిణామం - నిర్వచనం
2. ధ్వని పరిణామం - కారణాలు
3. ధ్వని పరిణామం - భేదాలు

34. వాక్య నిర్మాణం : 559

1. వాక్యం
2. వాక్య నిర్మాణం అంటే ఏమిటి ?
3. వాక్యం - నిర్వచనం
4. వాక్యం - సంస్కృత వ్యాకరణాలు
5. వాక్యం - తెలుగు వ్యాకరణాలు
6. వాక్యం - ఆంగ్ల ప్రభావం
7. వాక్యం - పరిశోధన
8. పరివర్తన వ్యాకరణం
9. వాక్యం - లక్షణాలు
10. వాక్యం - స్వరూపం
11. వాక్యం - నియమాలు
12. వాక్య నిర్మాణం - సంబంధాలు
13. తెలుగు వాక్యం - భేదాలు

35. అధికార భాషగా తెలుగు : 577

1. తెలుగుభాష
2. భాష అంటే ఏమిటి ?
3. మాతృభాష
4. అధికార భాష
5. అధికార భాషగా తెలుగు ప్రాచీన చరిత్ర
6. అధికార భాషా సంఘం - చారిత్రక నేపథ్యం
7. అధికార భాషగా తెలుగు అమలు
8. తెలుగు అకాడమి కృషి
9. తెలుగు అకాడమి లక్ష్యాలు
10. పరిభాష
11. ఆధునిక భాషగా తెలుగు
12. అధికార భాషగా తెలుగు పూర్తిగా అమలు కాకపోవడానికి కారణాలు
13. తెలుగు భాషాభివృద్ధికి చేపట్టవలసిన మార్గదర్శక సూత్రాలు - చర్యలు

36. ఆధునిక ప్రసార సమాచార మాధ్యమాలు : 598

1. ఆధునిక ప్రసార సమాచార మాధ్యమాలు
2. సమాచార ప్రసార సాధనాలు - భాష
3. రేడియో మాధ్యమం - ఆవిర్భావ వికాసాలు
4. టెలివిజన్ మాధ్యమం - ఆవిర్భావ వికాసాలు
5. ఇంటర్నెట్ మాధ్యమం - ఆవిర్భావ వికాసాలు

37. తెలుగు పత్రికలు - భాషా పరిణామం : 618

1. వార్త - నిర్వచనం
2. పత్రికాపదం - వివరణ
3. పత్రికా రచన - ఆంగ్ల ప్రభావం
4. తెలుగు పత్రికారంగం - ఆవిర్భావ వికాసాలు
5. తెలుగు పత్రికారంగం - భాషా పరిణామం

38. అనువాదం : 632

1. అనువాదం - ఆంగ్ల ప్రభావం
2. భాష
3. అనువాదం
4. అనువాదం - సాహిత్యం
5. అనువాదం - కవులు
6. అనువాదం - పాఠకుడు
7. అనువాదం - భాషా సిద్ధాంతం
8. అనువాదం - పర్యాయపదాలు
9. అనువాదం - నిర్వచనం
10. అనువాదం - పరిధి
11. అనువాదం - అది చేయడానికి పాటించవలసిన విషయాలు
12. ఏది మంచి అనువాదం
13. అనువాదం - నియమాలు
14. అనువాదం - రకాలు
15. అనువాదం - అది చేయడానికి పీలుకాని విషయాలు

ఉపయుక్త గ్రంథాలు

*****

1. భారతీయ భాషలు
(Indian Languages)

1. భాష :

సకల జీవరాశిలోనూ మానవుడు ఒక్కడే తన భావాల్ని వాగ్రూపంలో వ్యక్తం చేయగలడు. మానవుడు తన మనస్సులోని అభిప్రాయాల్ని, ఆలోచనల్ని బహిర్గతం చేయడానికి ముఖావయవంతో చేసే, అర్థవంతమైన ధ్వనుల సముదాయం "భాష". "భాష్" (To speak) అనే సంస్కృత ధాతువు నుంచి వచ్చిన "భాష" అనే పదానికి మాట్లాడబడేది అని అర్థం. "భాష్యతే ఇతి భాషా" భాషించబడేది భాష. మనిషికి వున్న ఒక అద్భుతమైన శక్తి మాటలాడడం. మానవుని జంతువు నుంచి వేరుచేసి అతని మేధాశక్తిని పెంపొందించేది భాష. విశ్వసృష్టిలో మాటలాడగలిగిన శక్తివున్న ఏకైక ప్రాణి మానవుడు. భావ వ్యక్తీకరణమే భాష ఆశయం. మానవ జాతికి మాత్రమే పరిమితమైంది భాష. మానవులందరికీ ఉమ్మడి సొత్తు భాష.

ప్రపంచంలో మొదటి భాష ఏది? ఎప్పుడు పుట్టింది? ఎక్కడ పుట్టింది? అసలు భాషోత్పత్తి ఎలా జరిగింది? అనే ప్రశ్నలకు ఇప్పటికీ జవాబులు లేవు. ఈ విషయంలో భాషా శాస్త్రజ్ఞుల్లో భిన్నాభిప్రాయాలు చోటుచేసుకున్నాయి. ఒక్కొక్క భాషావేత్త తన సిద్ధాంతానికి అనుగుణంగా తన వాదాన్ని వినిపించాడు. భాషావేత్తలు తమ వాదాలకు వింత వింత పేర్లు పెట్టారు. ఇంచుమించు వాదాలన్నీ సంప్రదాయంమీద, విశ్వాసంమీద, ఊహలమీద ఆధారపడి పుట్టాయని చెప్పక తప్పదు. అయితే విమర్శనాత్మక దృష్టితో, హేతువాద దృక్పథంతో, నిశితంగా, పరిశీలిస్తే "స్వతస్సిద్ధవాదం" భాషావిర్భావాన్ని బాగా నిరూపించిందని చెప్పవచ్చు.

ప్రపంచంలోని వివిధ ప్రాంతాల్లో వివిధ జాతులవారు భిన్న భిన్న భాషలు మాట్లాడుతున్నారు. ప్రస్తుతం ప్రపంచ వ్యవహారంలో వున్న భాషలు సుమారు 5,000 వరకు వున్నాయని భాషావేత్తల అంచనా. ప్రపంచంలోని జనాభా సంఖ్య ఇంచుమించు 620 కోట్లపైన.

ప్రారంభంలో ప్రపంచంలో ఒకే భాష వుందని, క్రమక్రమంగా అనేక భాషలు అయ్యాయని భాషావేత్తలు అభిప్రాయపడ్డారు. చిన్నగావున్న ప్రపంచం

ఎలా అభివృద్ధిచెంది పెద్దదిగా విస్తరించిందో, అదే విధంగా భాషలు కూడా విస్తరించాయి. దేశకాల ప్రాంతాది భేదాల్నిబట్టి, ఆయా జాతిజనుల ఉచ్చారణలో భేదాల్నిబట్టి వేర్వేరు రూపాల్ని పొంది, వైవిధ్యాన్ని పొందిందని భాషా శాస్త్రజ్ఞులు అభిప్రాయపడ్డారు. దీన్నే "ఏకమూల భాషావాదం" అని అంటారు. ఇలాకాకుండా ప్రారంభంలో అనేక భాషలుపుట్టి క్రమక్రమంగా ఎక్కువ భాషలు అయ్యాయని మరికొందరు భాషావేత్తలు అభిప్రాయపడ్డారు. దీన్నే "బహుమూల భాషావాదం" అని అంటారు. మొత్తంమీద ప్రారంభంలో ఒకే భాష అనేక మార్పులకు లోనై కాలక్రమంలో ఆ భాషనుంచి అనేక భాషలు పుట్టాయని ఎక్కువమంది భాషా శాస్త్రజ్ఞులు అంగీకరించిన విషయం.

1906లో అప్పటి ప్రభుత్వం భారతీయ భాషలపై సమగ్రమైన పరిశోధన చేయించాలనే ఉద్దేశంతో ప్రముఖ భాషా శాస్త్రవేత్త అయిన సర్ జార్జి గ్రియర్సన్ (Sir George Grierson)ను ప్రధాన సంపాదకుడిగా నియమించింది. ఇతని కృషి ఫలితంగా "హిందూదేశపు లింగ్విస్టిక్ సర్వే" (Linguistic Survey of India) అనే పేరుతో పదకొండు సంపుటాలుగా 1927లో ముద్రించబడ్డాయి. ఈ సంపుటాల్లో 175 భాషలు, 544 మాండలికాలు సర్వే చేయబడ్డాయి.

గ్రియర్సన్ ప్రధాన సంపాదకత్వంలో వచ్చిన పదకొండు సంపుటాల్లో నాల్గో సంపుటి ద్రావిడ భాషలకు సంబంధించింది. ఈ నాల్గో సంపుటిని రూపొందించినవాడు నార్వే దేశస్థుడైన సుప్రసిద్ధ భాషావేత్త స్టెన్‌కొనో (Stenkonow). ఈ సంపుటిలో ద్రావిడ భాషలకు సంబంధించిన అనేక ముఖ్యమైన ప్రత్యేక విషయాలు చోటుచేసుకున్నాయి. స్టెన్‌కొనో తన సంపుటిలో అప్పటికి తాను గుర్తించిన ద్రావిడ భాషల్ని 17 భాషలుగా మాత్రమే పేర్కొన్నాడు. ప్రస్తుతం ఈ భాషలు 23. ద్రావిడ భాషలపై ఇంకా పరిశోధన జరుగుతుంది. ఈ సంఖ్య ఎక్కువ అవడానికి అన్నివిధాలా అవకాశం వుంది.

2. భారతీయ భాషలు, అధికార భాషలు :

భాష ఏదైనా భావం ఒకటే. భావ వ్యక్తీకరణకు భాష చాలా అవసరం. భారతదేశంలో 1652 భాషలు వున్నాయని భాషావేత్తలు అభిప్రాయ పడుచున్నారు. భారత రాజ్యాంగంలో ఎనిమిదో షెడ్యూల్లో ప్రస్తుతం 18 భాషలు మాత్రమే చోటుచేసుకున్నాయి. వీటినే మనం రాజ్యాంగం గుర్తించిన అధికార భాషలుగా వ్యవహరిస్తున్నాం.

మొట్టమొదటిగా భారత రాజ్యాంగం 14 భాషల్ని మాత్రమే అధికార భాషలుగా గుర్తించింది. ఆ భాషలు ఇవి :

1.	తమిళం	8.	హిందీ
2.	కన్నడం	9.	ఉర్దూ
3.	మలయాళం	10.	ఒరియా
4.	తెలుగు	11.	కాశ్మీరి
5.	పంజాబి	12.	గుజరాతి
6.	మరాఠి	13.	సంస్కృతం
7.	బెంగాలి	14.	అస్సామి

1967లో 21వ రాజ్యాంగ సవరణ వల్ల "సింధి" భాష 15వ అధికార భాషగా గుర్తింపు పొందింది. 1992లో 71 రాజ్యాంగ సవరణ ద్వారా "కొంకణి", "మణిపురి", "పాలీ" అనే మూడు భాషల్ని ఎనిమిదో షెడ్యూల్లో చేర్చారు. ఇలా మొత్తం 18 ప్రాంతీయ భాషలకు అధికార భాషామోదం లభించింది.

3. భారతీయ భాషలు - వర్గీకరణ :


భారతీయ భాషలు - వర్గీకరణ
(Classification of Indian Languages)
1
ఇండో-ఆర్యన్ భాషా కుటుంబం (Indo-Aryan family of Languages)
I ప్రాచీన దశ
II మధ్య దశ
III ఆధునిక దశ
A వాయవ్య వర్గం
B దక్షిణ వర్గం
C ప్రాగ్ వర్గం
D ప్రాజ్మధ్యమ వర్గం
E ఉత్తర వర్గం
F విదేశీ వర్గం
2
ద్రావిడ భాషా కుటుంబం (Dravidian family of Languages)
I ఉత్తర ద్రావిడ భాషలు 3
II మధ్య ద్రావిడ భాషలు 12
III దక్షిణ ద్రావిడ భాషలు 8
3
ఆస్ట్రో-ఏషియాటిక్ భాషా కుటుంబం (Astro-Asiyatic family of Languages)
I కోల్/ కొలేరియన్/ ముండా భాషా కుటుంబం
II నికోబార్ ఉప కుటుంబం
III మాన్ ఖ్మేర్ ఉప కుటుంబం
4
టిబెటో-బర్మన్(బర్మీస్) భాషా కుటుంబం (Tibetian-Barman family of Languages)
I ఉత్తర అస్సాం వర్గం
II అస్సాం బర్మీస్ వర్గం
III కూకిచిన్ వర్గం
IV టిబెటన్ వర్గం


భారతీయ భాషలు - ప్రధాన భాషలు
(Indian Languages - Important Languages)
I
ఇండో-ఆర్యన్ భాషా కుటుంబం
(Indo-Aryan family of Languages)
వైదిక సంస్కృతం
లౌకిక సంస్కృతం
పాళీ
ప్రాకృతం
అపభ్రంశ భాషలు
పడమటి ఉత్తరాపా భాషలు
1. హిందీ
2. ఉర్దూ
3. బెంగాలీ
4. పంజాబీ
5. అస్సాం
6. గుజరాతీ
7. ఒరియా
8. మరాఠీ
9. కాశ్మీరీ
10. కొంకణీ
11. నేపాలీ
12. సింధీ
13. ఇతర భాషలు
II
ద్రావిడ భాషా కుటుంబం
(Dravidian family of Languages)
ఉత్తర ద్రావిడ భాషలు
1. బ్రాహుయీ
2. మాల్తో
3. కుడుఖ్/ కురుఖ్
మధ్య ద్రావిడ భాషలు
1. తెలుగు
2. గోండి
3. కొండ
4. పెంగో
5. ముండ
6. కుయి
7. కువి
8. కొలామి
9. నాయకీ
10. పర్జీ
11. గదబ
12. ఒల్లారి
దక్షిణ ద్రావిడ భాషలు
1. తమిళం
2. మలయాళం
3. కన్నడం
4. తుళు
5. కొడగు
6. కోత
7. తోద
8. బడగ
III
ఆస్ట్రో-ఏషియాటిక్ భాషా కుటుంబం
(Astro-Asiyatic family of Languages)
1. సంతాలీ
2. ముండారీ
3. హో
4. సవర
5. కోర్కు
6. జ్వాంగ్
7. కాశీ
8. నికోబారిస్
IV
టిబెటో-బర్మన్(బర్మీస్) భాషా కుటుంబం
(Tibetian-Barman family of Languages)
1. బోడో
2. మణిపురి
3. లుషాయ్
4. గారో
5. భూటియా
6. నెవారీ
7. లెప్చా
8. అవ్మక
9. మికిర్

ఈ నాలుగు భాషా కుటుంబాల్లో ద్రావిడ భాషా కుటుంబమే చాలా ప్రాచీన భాషా కుటుంబం అనీ, అదే దేశీయమైందనీ, ప్రముఖ భాషా శాస్త్రజ్ఞులు అభిప్రాయపడ్డారు. అంతేకాక నృ శాస్త్రవేత్తల (Anthropologists) అభిప్రాయం కూడా ఇదే.

ఇండో-ఆర్యన్, ద్రావిడ, టిబెటో-బర్మన్ భాషా వ్యవహర్తలకన్నా ఆస్ట్రో-ఏషియాటిక్ భాషా వ్యవహర్తలే పూర్వులనీ, మొదటినుంచి భారతదేశంలో నివసిస్తున్నారనీ మరికొంతమంది భాషావేత్తలు అభిప్రాయపడ్డారు. ఎక్కువ మంది భాషా శాస్త్రజ్ఞులు మాత్రం ద్రావిడ భాషా కుటుంబమే, భారతీయ భాషా కుటుంబాల్లో చాలా ప్రాచీనమైందని అభిప్రాయపడ్డారు.

క్రీ.శ 1786లో సర్ విలియం జోన్స్ సంస్కృతభాషకు, గ్రీకు, లాటిన్, జర్మన్, ఆంగ్ల భాషలకు మధ్య ధ్వనుల్లో పదాల్లో, అర్థాల్లో పోలికలు, సామ్యం కన్పించడంవల్లే ఇవన్నీ ఒకే ప్రాచీన మూలభాష "Proto-Indo-Europian Language" నుండి పుట్టాయని ప్రతిపాదించారు.

ఉత్తర భారతదేశంలో జీవిస్తున్న ద్రావిడ-ఆస్ట్రో-ఏషియాటిక్ భాషా వ్యవహర్తలు, సంస్కృతం మాట్లాడే ఆర్యుల రాకతో బలవంతంగా కిందికి నెట్టివేయబడ్డారు. కాలాంతరంలో ఈ భాషలు జాతులమధ్య సాంస్కృతిక వినిమయం కారణంగా ఆదాన ప్రదానాలు జరిగాయి. అయితే టిబెటో-బర్మన్ కుటుంబం మాత్రం ఇతర భాషల ప్రభావానికి దూరంగా నిలిచింది.

I. ఇండో-ఆర్యన్ భాషా కుటుంబం-లేదా-హిందార్య భాషా కుటుంబం:

(Indo-Aryan Family of Languages)

ప్రపంచ భాషా కుటుంబాల్లో అతిపెద్ద భాషా కుటుంబం "ఇండో-యూరోపియన్ భాషా కుటుంబం" (Indo-European family of Languages). ఈ భాషా కుటుంబంలో అనేక అంతర్భాగాలు వున్నాయి. అందులో ఒకటి "ఇండో-ఆర్యన్ భాషా కుటుంబం" లేదా "హిందార్య భాషా కుటుంబం" (Indo-Aryan family of Languages).

వైదిక సంస్కృతం

↓

లౌకిక సంస్కృతం

↓

పాళీ

↓

ప్రాకృతం

↓

అపభ్రంశ భాషలు

↓

నవీనౌత్తరాహభాషలు

↓



ఈ హిందార్య భాషల్లో బెంగాలి, మరారి భాషలకు క్రీ.శ। పన్నెండవ, శతాబ్దం నుంచి సాహిత్యం వుంది. తక్కిన భాషలకు పదహారవ, శతాబ్దం నుంచి సాహిత్యం వుంది.

వైదిక సంస్కృతం :

హిందార్య భాషల్లో చాలా ప్రాచీనమైన భాష "వైదికసంస్కృతభాష". ఈభాషనుంచి అనేక భాషలు పుట్టాయి. భారతదేశంలోని అన్ని భాషలపైన సంస్కృత భాషా ప్రభావం బాగా కన్పిస్తుంది. వేదాల్లో అతి ప్రాచీనమైంది "ఋగ్వేదం". అంచేతనే భారతదేశంలో మొట్టమొదటిది "ఋగ్వేదం" అని భాషావేత్తలు నిర్ధారించారు. ఇది క్రీ.పూ। 1500 సంవత్సరాల ప్రాంతానికి చెందిందని భాషా శాస్త్రజ్ఞులు అభిప్రాయపడ్డారు. వేదాల్ని విని మౌఖికంగా వల్లెవేసేవారు పూర్వం.

కాబట్టి వీటిని "శ్రుతులు" అని అంటారు. లిఖితపూర్వకంగా భారతదేశంలో అన్ని చారిత్రకాధారాలతో ముద్రణతో మనకు దొరుకుతున్న మొట్టమొదటి గ్రంథం యాస్కుని 'నిరుక్తం'.

సంస్కృతభాషలో వచ్చిన "ఋగ్వేదం"తో ప్రపంచంలో సాహిత్యం ఆవిర్భావం జరిగిందని భాషావేత్తలు అభిప్రాయపడుతున్నారు. ఈ విషయంపై భిన్నాభిప్రాయాలు చోటుచేసుకున్నాయి. తర్వాత సంస్కృతంలో యజుర్వేదం, సామవేదం, అథర్వణవేదాలు వచ్చాయి. బ్రాహ్మణాలు, అరణ్యకాలు, ఉపనిషత్తులు మొదలైన గ్రంథాలు వేదాలకు వివరణ గ్రంథాలుగా వచ్చాయి. ఈ విషయాన్ని మనం మరచిపోకూడదు.

లౌకిక వంస్కృతం :

ప్రపంచంలో ముద్రణ యంత్రాంగం వచ్చాక మొదటిగా ముద్రించబడిన గ్రంథం (1455) బైబిలు. తెలుగులో కూడా మొట్టమొదట ముద్రణ పొందిన గ్రంథం (1815 - 1817) "స్వర్గానికి గొనిపోవు దోవ". ఇదికూడా బైబిల్ గ్రంథమే.

వాల్మీకి రాసిన రామాయణం, వ్యాసుడు రాసిన భారతం, సంస్కృత భాషలోనివే. పాణిని రాసిన "అష్టాధ్యాయి" (వ్యాకరణం) ప్రపంచంలో ప్రముఖ భాషావేత్తలచేత, వ్యాకరణ కర్తలచేత ప్రశంసలు అందుకున్నది. బ్లూంఫీల్డు పాణిని వ్యాకరణం, "మానవ మేధాశక్తికి మహత్తర గోపురం" అని అన్నాడు. కాళిదాసు అభిజ్ఞానశాకుంతలం, మాళవికాగ్నిమిత్రం, విక్రమోర్వశీయం, అనే సుప్రసిద్ధమైన నాటకాల్ని రాశాడు. ఇతడే రఘువంశం, కుమారసంభవం, మేఘసందేశం, ఋతుసంహారం మొదలైన మహా కావ్యాల్ని రాశాడు. భాసుడు ప్రతిమ, స్వప్నవాస్తవదత్త మొదలైన నాటకాల్ని రాశాడు. భర్తృహరి, శూద్రకుడు లాంటి మహా మహా పండితకవులు సంస్కృతంలో వున్నారు.

వైదిక వంస్కృతం - లౌకిక వంస్కృతం :

వైదికార్య వ్యవహారభాష "వైదికసంస్కృతం". కావ్యాల్లో వాడిన భాష "లౌకికసంస్కృతం". ఉదా॥ భారత రామాయణాలు. వైదిక సంస్కృతం కాలాన్ని క్రీ.పూ. 1500 నుంచి క్రీ.పూ. 1000 గనూ, లౌకిక సంస్కృతం కాలాన్ని క్రీ.పూ. 1000 నుంచి 600 గానూ, భాషావేత్తలు నిర్ధారించారు. అయితే తర్వాత తర్వాత కాలంలో

పాళీ ప్రాకృతాపభ్రంశ భాషలు (క్రీ.పూ. 600 నుంచి క్రీ.శ. 1000)గా పరిణామం చెందడాన్ని భాషావేత్తలు తెలుసుకున్నారు.

వైదిక సంస్కృతానికీ, లౌకిక సంస్కృతానికీ ప్రధానమైన తేడా భాషలో స్వరం లోపించడం. భారతదేశంలో పూజలు, కర్మకాండ వగైరాలకు సంస్కృతభాషనే వాడుతున్నారు. అయితే భారతదేశంలో ఇవ్వాడు సంస్కృతభాషలో ఎవరూ మాట్లాడటం లేదు. కర్ణాటకలోని ఒక గ్రామంలో సంస్కృతం వ్యవహారంలో ఉందట.

పాళీ భాష :

ఈ పాళీభాష ప్రాకృత భేదమని కొంతమంది భాషావేత్తలు పేర్కొన్నారు. జాన్ బీమ్స్ (John Beams) అనే అతడు క్రీ.పూ. 307 ప్రాంతంలో సింహళ దేశంలోని మాగధీ ప్రాకృతమే "పాళీ" అని అభిప్రాయపడ్డాడు. పాళీ పదాలకు సంస్కృత పదాలకు దగ్గర సంబంధం వుంది. గౌతమబుద్ధుని బోధనలు పాళీ భాషలోనే వున్నాయి. త్రిపీటకాలు పాళీ భాషలో వున్నాయి. బుద్ధునికాలం క్రీ.పూ. 563 - క్రీ.పూ. 483. భారతదేశంలో క్రీ.పూ. ఐదవ శతాబ్దం నుంచి క్రీ.పూ. మూడవ శతాబ్దం వరకు పాళీభాష బాగా వ్యాప్తిలోవుంది.

"పాళీ" పదానికి "సీమ", "సరిహద్దు" అనే అర్థాలు వున్నాయని హీనయాన బౌద్ధ మతానుయాయులు వ్యుత్పత్తి చెప్పారు. ఈ భాషలోని మొత్తం పదజాలం రెండువంతులు సంస్కృత సమాలు కాగా, ఒకవంతు సంస్కృత భవాలు.

ప్రాకృతం :

లౌకిక సంస్కృతం నుంచి వర్ణలోప వర్ణ వికారాదులతో ఏర్పడ్డ భాషను ప్రాకృతం అని భాషావేత్తలు అభిప్రాయపడ్డారు. క్రీ.పూ. 600 సంవత్సరాల నుంచి క్రీ.శ. 1000 సంవత్సరాల వరకు బౌద్ధ జైన గ్రంథాల్లోనూ, శాసనాల్లోనూ, సంస్కృత నాటకాల్లోనూ, ప్రాకృత భాష వుంది.

ఈ ప్రాకృతం 7 విధాలు అవి : 1. మాగధీ ప్రాకృతం, 2. అవంతిజాప్రాకృతం, 3. ప్రాచ్యా ప్రాకృతం 4. శౌరసేనీ ప్రాకృతం, 5. అర్ధమాగధీ ప్రాకృతం, 6. బాహ్లికా ప్రాకృతం, 7. దాక్షిణాత్య ప్రాకృతం. భిన్న వ్యక్తులచే భిన్న దేశాల్లో మాట్లాడేభాషలు భిన్న ప్రాకృతాలు అయ్యాయి.

బౌద్ధ వాఙ్మయంలోని త్రిపీటకాలు, బుద్ధుని జాతక కథలు, జైన ధార్మిక గ్రంథాలు, అశ్వఘోషుని నాటక భాష, సేతుబంధ, గౌడవహ ప్రబంధాలు, కాళిదాసు రాసిన "అభిజ్ఞానశాకుంతలం" మొదలైన సంస్కృత నాటకాల్లోని ప్రాకృత భాషా ప్రయోగం, వరరుచి, లాక్షణికుల వ్యాకరణాలల్లోని ప్రాకృతభాషా లక్షణాలు మొదలైన అనేక విషయాల వల్ల ప్రాకృతభాషా స్వరూప స్వభావాల్ని గూర్చి తెలుసుకోవచ్చు.

అపభ్రంశ భాషలు :

ప్రాకృతం భాషనుంచి అపభ్రంశ భాషలు పుట్టాయి. ప్రాకృతాలు గ్రంథస్థాలై మారకుండా కాలక్రమేణా గ్రాంధికస్థాయిని సంతరించుకున్నాయి. కొన్ని ప్రాకృతాలు వాడుకలో వుండి గ్రంధస్థ ప్రాకృతాలకంటే భిన్నమైన రూపాల్ని పొందాయి. ఇలాంటి అపభ్రష్ట భాషలనే "అపభ్రంశ భాషలు" అని అన్నారు. ఈ అపభ్రంశ భాషలనుంచే తర్వాత తర్వాత "నవీనౌత్తరాహభాషలు" వచ్చాయి.

నవీనౌత్తరాహ భాషలు :

ఈ అపభ్రంశం నుంచి నవీనౌత్తరాహ భాషలు పుట్టాయి. హిందీ, ఉర్దూ, బెంగాలి, పంజాబి, గుజరాతి, అస్సాం, ఒరియా, మరాఠి, కాశ్మీరి, కొంకణి, నేపాలి, సింధి మొదలైన భాషలు "నవీనౌత్తరాహభాషలు". భారతదేశంలో ఉత్తరహిందూ దేశంలో ఈభాషలు వ్యవహారంలో వున్నాయి. ఇండో-యూరోపియన్ భాషా కుటుంబాల్లో హిందూర్య భాషలకు ప్రముఖ స్థానం వుంది.

1. హిందీ :

ఉత్తరప్రదేశ్, హర్యానా, రాజస్తాన్, మధ్యప్రదేశ్, బీహార్, హిమాచలప్రదేశ్ రాష్ట్రాల్లో ఈభాష వ్యవహరించబడుతుంది. భారతదేశంలో అత్యధిక జనాభా మాటలాడే భాష హిందీ. రెండో స్థానం తెలుగుభాష.

హిందీ భాషలో అనేక మాండలికాలు వున్నాయి. ప్రధానంగా ఈ మాండలికాల్ని రెండు రకాలుగా విభజించవచ్చు.

అ. పడమటి విభాగం :

రాజస్థాని, వ్రజ, బుందేరి, మాలవి, భోజ్‌పురి, మేవారి మొదలైనవి. సూరదాస్ వ్రజభాషలో కీర్తనలు రాశాడు.

ఆ. తూర్పు విభాగం :

అవధి, మైథిలీ మొదలైనవి. మైథిలీకి ప్రాచీన సాహిత్యం వుంది. తులసీదాసు "అవధి"లో 'రామచరితమానసం' రాశాడు. ఈభాషలో మృగావతి, ఇంద్రావతి మొదలైన రచయిత్రులు ముఖ్యులు.

కబీరు 'ఖడీబోలి'లో సూక్తులు రాశాడు. రవీంద్రనాథ్ టాగూర్ ఈ సూక్తుల్ని ఆంగ్లంలోకి అనువదించాడు.

హిందీ సాహిత్యాన్ని నాలుగు యుగాలుగా భాషావేత్తలు వర్గీకరించారు.

1. సిద్ధయుగం
2. జైనయుగం (క్రీ.శ. 1350 - 1700)
3. నాథపంథ యుగం (క్రీ.శ. 1701 - 1850)
4. ఆధునికయుగం (క్రీ.శ. 1850 - నేటివరకు)

ఈ భాషలో కబీర్, సూరదాస్, తులసీదాస్, చింతామణి, కులపతిమిశ్ర, కుమారమణి, సోమనాథ్, రసికగోవింద, అమీర్‌దాస్, భారతేందు హరిశ్చంద్ర, మైథిలీ శరణ్‌గుప్త, ప్రేమచంద్, ప్రతాప్ నారాయణ మిశ్ర, లాలా శ్రీనివాస్‌దాస్ మొదలైనవారు సుప్రసిద్ధ రచయితలు.

2. ఉర్దూ :

ఈ భాషా వ్యవహర్తలు భారతదేశమంతా వున్నారు. వ్యవహర్తల సంఖ్య సుమారు 11 కోట్లు. ఉర్దూభాష, సైనిక శిబిరాల్లోనూ, దుకాణాల్లోనూ, బజార్లలోనూ, పుట్టింది. అంచేతనే కొంతమంది భాషావేత్తలు ఈ భాషను "ప్రజాభాషగా" పేర్కొన్నారు. అల్లాఉద్దీన్ ఖిల్జీ దక్షిణాదిపై దండయాత్ర చేశాడు. ఆ కారణంగా భారతదేశంలో ఉర్దూ (దఖినీ) పుట్టింది. ఉర్దూ భాషలో చెప్పుకోదగ్గ కవి ఇక్బాల్. ఈ భాషలో ప్రముఖమైన కవులు అనేకమంది వున్నారు.

3. బెంగాలి :

పశ్చిమ బెంగాల్‌లోనూ, బంగ్లాదేశ్‌లోనూ, బెంగాలిభాషను వ్యవహరిస్తున్నారు. ఈ భాషా వ్యవహర్తల సంఖ్య, 29 కోట్ల, 20 లక్షలు. క్రీ.శ. 1000వ సంవత్సర

ప్రాంతంలో ఈ భాష ప్రత్యేక భాషగా పుట్టింది. శ్రీచైతన్యులు, బంకిం చంద్రఛటర్జీ, రవీంద్రనాథ్ టాగూర్, శరత్ మొదలైనవారు ఈ భాషలో మంచి రచయితలు. 1913లో రవీంద్రనాథ్ టాగూర్ "గీతాంజలి" గ్రంథాన్ని బెంగాలి భాషలోకి అనువదించాడు. ఈ గ్రంథానికి నోబెల్ పురస్కారం వచ్చింది.

4. పంజాబి :

వ్యవహర్తల సంఖ్య 10 కోట్లు. పంజాబ్‌లో ఈ భాషను వ్యవహరిస్తున్నారు. ఢిల్లీలో కూడా ఈ భాషకు వ్యవహర్తలు వున్నారు. పదకొండవ శతాబ్దంలో పంజాబిభాష, సౌ రాష్ట్రీ అపభ్రంశం నుంచి పుట్టింది. పదమూడవ శతాబ్దం బాబా ఫరీద్ శ్లోకాలు, గేయాలు ఈ భాషలో మొదటివి. పంజాబ్ సాహిత్యంలో గురునానక్ యుగాన్ని స్వర్ణయుగంగా చెప్పారు. సూఫీ సంప్రదాయం పంజాబ్ కవిత్వాన్ని ప్రభావితం చేసింది. సిక్కు గురువులు రూపొందించిన గురుముఖ లిపికి పంజాబి భాషకు దగ్గర సంబంధాలు వున్నాయి.

5. గుజరాతి :

గుజరాతి భాషను గుజరాత్ రాష్ట్రంలో వ్యవహరిస్తారు. వ్యవహర్తల సంఖ్య రమారమి 5 కోట్లు. ఈ భాష గూర్జర అపభ్రంశం నుంచి పుట్టింది. గుజరాతిభాష పన్నెండవ శతాబ్దం నుండి సాహిత్య భాషగా వుంది. జైనసాహిత్యం ప్రారంభంలో గుజరాతిభాషలో ప్రారంభమైంది. ఈ భాషలో మాణిక్య సుందరసూరి, నరసింహ మెహతా, మీరాబాయి మొదలైనవారు ప్రముఖ రచయితలు.

6. అస్సామి :

ఈ భాష అస్సాం రాష్ట్రంలో వ్యవహరించబడుతుంది. వ్యవహర్తల సంఖ్య సుమారు 2 కోట్ల 30 లక్షలు. అస్సాం భాషలో పదమూడవ శతాబ్దం నుంచి సాహిత్యం వుంది. ఈ భాషలోకి రామాయణం, భారతాలు అనువదించబడ్డాయి. తేయాకు తోటలకు అస్సాం రాష్ట్రం పేరుపొందింది.

7. ఒరియా :

ఒరియా భాషను ఒరిస్సా రాష్ట్రంలో వ్యవహరిస్తున్నారు. పదమూడవ శతాబ్దం నుంచి ఈ భాషకు సాహిత్యం వుంది. పదమూడవ శతాబ్దానికి చెందిన సరలదాస్

ఒరియా భాషలో రామాయణాన్ని, భారతాన్ని అనువదించారు. పదిహేనవ శతాబ్దానికి చెందిన చైతన్య, పదహారవ శతాబ్దానికి చెందిన జయదేవుల ప్రభావం ఈ సాహిత్యంపై కన్పిస్తుంది. బౌద్ధ, జైన, శాక్తేయ, వైష్ణవ మతాల ప్రభావం ఒరియా సాహిత్యంపై ఎక్కువగా కనబడుతుంది. ఒరియా ప్రభావం కళింగప్రాంతంపై వుంది. ఈ భాషలోని అనేకపదాలు కళింగప్రాంతంలో వున్నాయి. ఉదా॥ బేపి, పైన, కంబారి మొదలైనవి.

8. మరాఠి :

ఈ భాషను మహారాష్ట్రలో వాడుతున్నారు. మహారాష్ట్రీ ప్రాకృతం నుంచి పుట్టిన భాష మరాఠి భాష. ఈ భాష జనసంఖ్య 7 కోట్లు. భాషావేత్తలు మరాఠి భాషను ఆరు యుగాలుగా విభజించారు.

1. యాదవ యుగం (క్రీ.శ. 1189 - 1320)
2. బహమనీయుగం (క్రీ.శ. 1321 - 1600)
3 మరాఠాయుగం (క్రీ.శ. 1601 - 1700)
4. పీష్వా యుగం (క్రీ.శ. 1701 - 1859)
5. బ్రిటిషుయుగం (క్రీ.శ. 1857 - 1947)
6. సమకాలీనయుగం (1947 - వేటివరకు)

ముకుందరాజ్, జ్ఞానదేవ, నామదేవ, ఏకనాథుడు, తుకారాం, కృష్ణదయార్ణవ, శ్రీధరుడు, ఛాండీకర్ మొదలైన ప్రముఖులు మరాఠి భాషకు చెందినవారే.

9. కాశ్మిరి :

ఈ భాష జమ్మూ కాశ్మీర్‌లో వ్యవహరించబడుతుంది. వ్యవహర్తల సంఖ్య 40 లక్షలు. ఈ భాష అపభ్రంశ భాష నుంచి పదవ శతాబ్దంలో పుట్టిందని భాషావేత్తలు అభిప్రాయపడుతున్నారు. కాశ్మిరి భాషపై పారసీ ప్రభావం బాగా కన్పిస్తుంది. కాశ్మీర్‌లో 600 సంవత్సరాలపాటు పారసీభాష అధికారిక భాషగా వుంది. ఈ కారణంగా కాశ్మిరి భాషపై పారసీభాష ప్రభావం ఎక్కువగా కనబడుతుంది.

10. కొంకణి :

ఈ భాష వ్యవహర్తల సంఖ్య 40 లక్షలు. మరారీ భాషకు సన్నిహితమైంది. దేవనాగరి, రోమన్, కన్నడ, మలయాళ భాషా లిపుల్ని ఈ భాషా వ్యవహర్తలు వాడుతున్నారు. ఈ భాష గోవాలో వ్యవహరించబడుతుంది. అంతేకాక బొంబాయి, కేరళ, మంగుళూరులో ఈ భాష వాడుతున్నారు. కొంకణిభాష మాటలాడేవాళ్ళలో ఎక్కువమంది క్రైస్తవులు వున్నారు.

11. నేపాలీ :

భారతదేశంలోనూ, నేపాల్ దేశంలోనూ, నేపాలి వ్యవహర్తలు వున్నారు. "ఖస్ ప్రాకృతం" నుంచి నేపాలి భాష పుట్టింది. వ్యవహర్తల సంఖ్య 1 కోటి 60 లక్షలు. సంస్కృతభాషలో నేపాలీ రచయితలు మంచి పండితులు. సంస్కృతభాషలోని రామాయణం, భాగవతం మొదలైన గ్రంథాలు నేపాలి భాషలోకి అనువదించబడ్డాయి. క్రీ.శ. పద్దెనిమిదవ శతాబ్దంలోనే సాంప్రదాయిక కవిత్వం వచ్చింది. జానపదసాహిత్యం కూడా ఈ భాషలో వుంది.

12. సింధి :

వ్యవహర్తల సంఖ్య 1 కోటి 80 లక్షలు. సింధిభాష భారతదేశవ్యాప్తంగా వ్యవహరించబడి వుంది. వీరు ఒక ప్రాంతానికి పరిమితమై లేరు. ఈ భాషా వ్యవహర్తలు కొంతమంది దేవనాగరి లిపిని వుపయోగిస్తున్నారు. మరికొంతమంది పెర్సో అరబిక్ లిపిని వాడుతున్నారు. ఈ భాషా సాహిత్యం సీర్ సద్రుద్దీన్ (క్రీ.శ. 1290 - 1409) ద్వారా ఆరంభించబడింది.

ఈవిధంగా "ఇండో యూరోపియన్ భాషా కుటుంబం" శాఖోపశాఖా సమోపేతమై మహావట వృక్షంలా ఏర్పడింది. ఈ భాషా కుటుంబంలో ప్రముఖమైన భాషలు సంస్కృతం, గ్రీక్, లాటిన్, ఫ్రెంచి, స్పానిష్, జర్మన్, రష్యన్, డేనిష్, స్వీడన్, పర్షియన్, పోలిష్ మొదలైనవి. ఈ భాషా కుటుంబం చాలా పెద్దది.

13. ఇతర భాషలు :

పైన చెప్పిన భాషలేకాక ఇంకా అనేక భాషలు వున్నాయి.

ఇండో - ఆర్యన్ భాషా కుటుంబం - వర్గీకరణ :

భాషావేత్తలు ఇండో-ఆర్యన్ భాషా కుటుంబాన్ని ప్రధానంగా మూడు దశలుగా వర్గీకరించారు.



I. ప్రాచీన దశ :

వైదిక సంస్కృతభాషా (క్రీ.పూ. 2000 - క్రీ.పూ. 500) దశనే భాషావేత్తలు "ప్రాచీన దశ" అని అంటారు. ఈ వైదిక సంస్కృతాన్ని కేవలం ఒకవర్గం వారే మాటలాడేవారు. ప్రధానంగా వైదిక నంస్కృతం బ్రాహ్మణులకు మాత్రమే పరిమితమైంది.

II. మధ్య దశ :

రానురాను కాల ప్రభావంతోపాటుగా వైదిక నంస్కృతం ప్రజల్లోకి చొచ్చుకుపోయింది. చివరకు వైదిక సంస్కృతంలో మాండలిక భేదాలు ఏర్పడ్డాయి. క్రమక్రమంగా ఈ మాండలిక భాషలు ప్రత్యేక భాషలుగా ఏర్పడ్డాయి. ఇలా ప్రత్యేక భాషలుగా ఏర్పడిన భాషలే ప్రాకృత భాషలు. వ్యవహర్తలు మాటలాడే ప్రాంతాన్నిబట్టి వీటికి పేర్లు ఏర్పడ్డాయి. మహారాష్ట్ర, శౌరసేని, మాగధి, అర్ధ మాగధి, అవంతి, పైశాచి మొదలైన భాషలు.

క్రీ.పూ. మూడవ శతాబ్దంలో "పాళీ" భాష ప్రత్యేక ప్రాకృతంగా కొంతకాలం వుంది. ప్రాకృతం, పాళీ భాషల్ని భాషావేత్తలు "మధ్యార్య భాషలు" అని పిలిచారు. భారతీయాలంకారికుల్లో చాలా ప్రాచీనుడైన భరతుడు తన నాట్యశాస్త్రంలో ఈ భాషల్ని "విభాషలు" అని పేరు పెట్టాడు.

క్రీ.శ. 600 నాటికి ఈ భాషలకు "అపభ్రంశ భాషలు" (Degraded Languages) అనే పేరుతో పిలిచారు. క్రీ.శ. 1000 దాకా మధ్యార్యదశ కొనసాగింది.

III. ఆధునిక దశ :

మధ్యార్య భాషల నుంచి ఆధునిక ఆర్య భాషలు ఉద్భవించాయి. ఇవే వేటి ఔత్తరాహక భాషలు. భౌగోళిక పరిస్థితినిబట్టి ఆధునిక ఆర్య భాషల్ని ఆరు వర్గాలుగా వర్గీకరించారు భాషావేత్తలు. అవి ఇవి.

ఆధునికదశ



A. వాయవ్య వర్గం :

హిందీ, లహందా, పశ్చిమ పంజాబీ, కచ్చీ భాషలు వాయవ్య వర్గంలోకి వస్తాయి.

B. దక్షిణ వర్గం :

దక్షిణ వర్గంలో ముఖ్యమైన భాష "మరాఠీ". గోవాలోనూ, మహారాష్ట్ర సముద్ర తీరాల్లోనూ వాడుకలోవున్న "కొంకణి భాష"ను కూడా దక్షిణ వర్గంలోనిదని కొందరు భాషావేత్తలు అభిప్రాయపడుతున్నారు.

C. ప్రాగ్వర్గం :

ఒరియా, అస్సామి, బెంగాలి, బీహార్ (మైథిలీ, మాగధీ, భోజపురీ) హల్బీ భాషలు ప్రాగ్వర్గంలోకి వస్తాయి. ఒరియా, అస్సామి, బెంగాలి ఈ మూడు భాషలూ 'మాగధీ ప్రాకృతం'నుంచి పుట్టాయి.

"మైథిలీ" భాషలో విద్యావతి రాసిన "భక్తి సాహిత్యం" వుంది. ఇది క్రీ.శ. పదువాలుగవ శతాబ్దానికి సంబంధించింది. ఛోటానాగపూర్ ప్రాంతంలో వాడుకలో వున్న "భోజ్‌పురీ"లోనే కబీర్ సాహిత్యం వచ్చింది. ఇది క్రీ.శ. పదిహేనవ శతాబ్దానికి సంబంధించింది. ప్రాకృత అవభ్రంశ భాషలో ఒకటైన అవధీ/కోసలీ భాషలో "రామాయణం" రాశాడు. ఇది క్రీ.శ. పన్నెండవ శతాబ్దానికి సంబంధించింది. "హల్బీ" భాష బస్తర్ ప్రాంతాల్లో వ్యవహారంలో వుంది.

D. ప్రాబ్మధ్యమ వర్గం :

ఈ వర్గంలో వచాహి, ఖడీబోలీ, బ్రజ్, కనౌజి, బుందేలీ, డోగ్రీ, గుజరాతీ, రాజస్థానీ (మాలవీ, మార్వారీ, జయపురీ, మేవారీ, భేలీ) మొదలైన భాషలు వున్నాయి.

పాళీ భాష నుంచి శౌరసేని భాష పుట్టింది. శౌరసేని భాష నుంచి గుజరాతి భాష పుట్టిందని భాషా శాస్త్రజ్ఞులు అభిప్రాయపడుతున్నారు.

"మీరా" కీర్తనలు క్రీ.శ. పదిహేనవ శతాబ్దంలో వచ్చాయి. మీరా కీర్తనలకు ముందే "డింగల్ సాహిత్యం" రాజస్థానీ భాషలో వచ్చాయి. అయితే రాజస్థానీ భాష తన ప్రత్యేక భాషాతత్వాన్ని కోల్పోయి హిందీ మాండలికంగా మారింది. "ఖడీబోలీ" ఢిల్లీ ప్రాంతంలో పుట్టి ప్రస్తుతం "సర్కారీ భాష"గా మారిపోయింది.

E. ఉత్తర వర్గం :

భాషావేత్తలు ఈ వర్గానికి "మహారీ వర్గం" అని మరో పేరు పెట్టారు. పహారీ, గోర్ఖాలీ, గర్వాలీ, కామాయూనే మాండలికాలు ఈ వర్గంలోని ప్రాంతాల పేర్లనే భాషావేత్తలు వీటికి పేరు పెట్టారు.

F. విదేశీ వర్గం :

శ్రీలంకలోని "సింహళ భాష", మాల్దీవుల్లో మాట్లాడే "మాల్దీవియన్ భాష", యూరప్ ఖండమంతటా దేశ దిమ్మరులుగా తిరిగే జిప్సీలు (Gipsies) మాట్లాడే "రోమానీ" భాష విదేశీవర్గంలోకి వస్తాయి.

ఈ విదేశీ వర్గంలో చేరని మరో భాష "దర్దిక్" ఉప కుటుంబానికి చెందిన కాశ్మీరీ భాష. ఈ కాశ్మీరీ భాష సాహిత్య భాషగా క్రీ.శ. పదమూడో శతాబ్దం నుంచి రూపు దిద్దుకుంది. ఈ భాష ప్రస్తుతం కాశ్మీర్ లోయలో వ్యవహారంలో వుంది. కాశ్మీర్ రాష్ట్రంలోనే దస్టో, బలూచీ, బురుషాకీ, లాంటి ఆర్య భాషా విశేషాలు వాడుకలో వున్నాయి.

భారతదేశమంతటా బహుళ ప్రచారంలో వున్న మరో ప్రముఖ ఆర్యభాష ఉర్దూ. సాంఘిక, రాజకీయ కారణాలవల్ల ఈ భాష అభివృద్ధిచెందింది. అసలు

ఉర్దూ భాష ముస్లిం ప్రభువుల పాలనలో ప్రత్యేకంగా సైనిక శిబిరాల్లో పుట్టింది. ఉర్దూ భాషకు పదిహేనవ శతాబ్దినాటికి సాహిత్యం కూడా వచ్చింది. ఈ రూపాన్ని "దభానీ" అని పిలుస్తారు. ఉత్తర భారత ప్రాంతంలో పద్దెనిమిదవ శతాబ్దంలో సాహిత్యం ఏర్పడింది. బ్రిటిష్‌వారి పాలనకాలంలో హిందీభాషా బోధన కన్నా ఉర్దూ భాషా బోధనకే ఎక్కువ ప్రాముఖ్యం ఇచ్చారు. ఈరెండు రూపాల్ని కలిపి "హిందూస్థానీ" అని పిలుస్తారు.

II. ద్రావిడ భాషా కుటుంబం (Dravidian family of Languages) :

భారతీయ భాషా కుటుంబాల్లోనే కాక ప్రపంచ భాషా కుటుంబాల్లోనే అతిపెద్ద భాషా కుటుంబం "ద్రావిడ భాషా కుటుంబం". భారతదేశంలో ఈ ద్రావిడ భాషల్ని నుమారు 24 కోట్లమంది వ్యవహరిస్తున్నారని భాషావేత్తల అభిప్రాయం. ముఖ్యంగా దక్షిణ భారతదేశమంతటా ఈ ద్రావిడ భాషలు వ్యాపించి వున్నాయి. దాదాపు మూడువేల సంవత్సరాల ప్రాచీన సుదీర్ఘ చరిత్రగల భాషా కుటుంబం "ద్రావిడ భాషా కుటుంబం".

భాషావేత్తలు భౌగోళికంగా ద్రావిడ భాషల్ని ఉత్తర, దక్షిణ, మధ్య అనే మూడు భాషా కుటుంబాలుగా విభజించారు. ఈ భాషలు మొత్తం 23. ఈ మూడు భాషా కుటుంబాల్లో మరల అనేక అంతర్భాగాలు చోటుచేసుకున్నాయి. "ద్రావిడ భాషలు-వ్యవహర్తలు-వారి ప్రాంతాలు" అనే అంశం దగ్గర ద్రావిడ భాషల గూర్చి ఇంకా వివరంగా, విపులంగా చర్చ జరిగింది.

III. ఆస్ట్రో-ఏషియాటిక్ భాషా కుటుంబం
(Astro-Asiatic family of Languages) :

భౌగోళిక వర్గీకరణ ప్రకారం పెట్టిన పేరు ఇది. అటు ఆస్ట్రేలియా ఖండం మొదలుకొని ఇటు ఆసియాలో భారతదేశం వరకూ విస్తరించి వున్న భాషలకు "ఆస్ట్రో-ఏషియాటిక్ భాషలు" అని అంటారు.

నీగ్రోయిడ్ (నీగ్రిటో) కొలేరియన్ (ముండేరియన్) జాతులు భారతదేశానికి తెచ్చిన భాషలు ఇవి. ఈ భాషా వ్యవహర్తల్ని "నిషాదులు" అని పూర్వకాలంలో పిలిచేవారు. వీరి తర్వాత వచ్చినవారు "మంగోలాయిడ్ జాతి"వారు. వీరిని "కిరాతులు' అని మన ప్రాచీనులు పిలిచారు.

భారతదేశంలోని బీహార్, మధ్యప్రదేశ్, ఒరిస్సా, పశ్చిమ బెంగాల్, అస్సాం రాష్ట్రాల్లోనూ, అండమాన్ నికోబార్ దీవుల్లోనూ ఈ కుటుంబానికి చెందిన భాషలు వ్యవహారంలో వున్నాయి.

ఆస్ట్రో-ఏషియాటిక్ భాషా కుటుంబం-ప్రధాన భాషలు :

ఈ కుటుంబంలో ప్రధానమైన భాషలు ఇవి :

1.	సంతాలీ	5.	కోర్కు
2.	ముండారి	6.	జ్వాంగ్
3.	హూ	7.	కాశి
4.	నవర	8.	నికోబారీస్

ఆస్ట్రో-ఏషియాటిక్ భాషా కుటుంబం-వర్గీకరణ :

ఈ కుటుంబ భాషల్ని భాషావేత్తలు మూడు ఉప కుటుంబాలుగా వర్గీకరించారు. అవి ఇవి :



I. కోల్/కోలేరియన్/ముండా ఉప కుటుంబం :

కోలేరియన్/ముండేరియన్ భాషా కుటుంబాలకు చెందినవారు "ఆస్ట్రలాయిడ్‌లు". వీరినే ప్రారంభంలో "నిషాదులు" అని పిలిచారు. తర్వాత "నిషాద" శబ్దం విస్తృత వ్యవహారవాచి అయింది.

ఈ ఉప కుటుంబ భాషల్లో ప్రధానమైంది "సంతాలీ". బీహార్ రాష్ట్రంలోని "ఛోటా నాగపూర్", "సంతాల్" పరగణాల్లో ఎక్కువగానూ, "ఒరిస్సా", "అస్సాం"లో తక్కువగానూ సంతాలీలు వున్నారు. "ముండారీ" భాష దక్షిణ బీహార్‌లోనూ, అస్సాంలో గిరిజన్, అటవీ ప్రాంతాల్లోనూ వ్యవహారంలో వుంది. ఆ ప్రాంతంలోనే "ఖరియా", "భూమిజ్" భాషలు వ్యాప్తిలో వున్నాయి. మధ్యప్రదేశ్‌లోని బేరార్లో "కోర్కు" భాష మాట్లాడే ప్రజలు వున్నారు. ఒరిస్సాలో "గదబ" భాషవారు వున్నారు.

సవరభాష :

ఒరిస్సా, ఆంధ్రప్రదేశ్ ఉత్తర ప్రాంతాల్లో సోఆర/సవర భాషా వ్యవహర్తలు వున్నారు. ఈ ప్రజల భాషల్లో మూర్త వస్తువుల (Concrete objects)కు ముఖ్యంగా జంతు, వృక్షజాలాలకు సంబంధించిన పదాలు ఎక్కువ. అమూర్త భావనల (Abstract objects)ను వివరించే పదాలు తక్కువ. గిడుగు వేంకటరామమూర్తి పంతులుగారు "సవర" భాషకు వ్యాకరణం, నిఘంటువులు తయారు చేశారు. ఈ భాషపై గిడుగువారు అపారమైన కృషిచేశారు. సంస్కృతంలోని "లాంగల" తెలుగులోని "నాగలి" ఈ భాషనుంచి "ఎరవు" (Loan) తెచ్చికున్నవే. కళింగాంధ్రలో వాడుకలో వున్న "గెర్ర" (ఏరు-వాగు) పదం కూడా ఈ భాషలోదే. ఈ సవరభాషలో మౌఖిక సాహిత్యం (Oral Literature) ఎక్కువ.

II. నికోబార్ ఉప కుటుంబం :

నికోబార్ దీవుల్లోని ఆదివాసుల భాష "నికోబారీస్". ఇది భాషా శాస్త్రజ్ఞులు పెట్టినపేరు. ఇటివలే ఈ భాషా లక్షణాల్ని గుర్తించడం జరిగింది.

III. మాన్‌ఖ్మేర్ ఉప కుటుంబం :

ఈశాన్య భారతంలో అస్సాంలోని ఖాసీ కొండల్లో, జయంతియా పర్వత శ్రేణుల్లోని "ఖాసీ" భాష దీనిలో ప్రధాన భాష. దూర ప్రాచ్య దేశాల్లో వ్యవహారంలో వున్నాయి "మాన్‌ఖ్మేర్" కుటుంబభాషలు. వీటికి ఖాసీ, నికోబార్ భాషలకు దగ్గర సంబంధం వుందని భాషావేత్తలు ఈ మధ్యనే కనుగొన్నారు.

ఆచార్య 'బరో' గంగా, తాంబూల, కదళీ, వాల, కంబళ, మొదలైన పదాలు ఈ భాషలనుంచి సంస్కృతంలో చేరాయని అభిప్రాయపడ్డాడు. పైన చెప్పినవేకాక ఈ భాషా కుటుంబ పదాలు అనేకం సంస్కృతంలో చేరాయని మరికొంతమంది భాషావేత్తలు సోపపత్తికంగా నిరూపించారు.

IV. టిబెటో - బర్మన్ భాషా కుటుంబం
(Tibetan - Burman Family of Languages) :

ఆసియా ఖండంలోని చైనా, టిబెట్, బర్మా, థాయ్‌లాండ్, భారతదేశాల్లో వ్యాప్తి చెందిన భాషా కుటుంబం ఇది. టిబెట్ భాష, బర్మా భాష ఈ కుటుంబానికి ప్రాతినిధ్యం వహించటంవల్ల ఈ పేరు వచ్చింది.

మన దేశానికి వలస వచ్చిన "మంగోలాయిడ్" తెగలవాళ్ళు హిమాలయ పర్వత ప్రాంతాల్లోనూ, ఈశాన్య ప్రాంతాల్లోనూ, స్థిరపడి టిబెటో-బర్మన్ ఉప కుటుంబానికి చెందిన సీనో-టిబెటన్ భాషల్ని వాడుకలోకి తెచ్చారు.

కాశ్మీరు మొదలుకొని ఈశాన్య రాష్ట్రాల వరకు ఈ కుటుంబ భాషలు వాడుకలో వున్నాయి. ఈ కుటుంబంలోని ఎక్కువ భాషలు అనాగరిక భాషలు. అంటే సాహిత్యరహిత భాషలు అన్నమాట.

టిబెటో-బర్మన్ భాషా కుటుంబం - ప్రధాన భాషలు :

ఈ కుటుంబంలో ప్రధానమైన భాషలు ఇవి :

1. బోడో
2. మణిపురి
3. లుషాయి
4. గారో
5. భూతియ
6. నెవారి
7. లెప్చా
8. అస్మిక
9. మికిర్

టిబెటో-బర్మన్ భాషా కుటుంబం - రకాలు :

ఈ భాషలు ముఖ్యంగా రెండు రకాలు.

A. సార్వనామిక భాషలు (Pronominalised Languages)

B. అసార్వనామిక భాషలు (Non-Pronominalised Languages)

A. పార్వనామిక భాషలు (Pronominalised Languages) :

పశ్చిమ బెంగాల్ ఉత్తర సరిహద్దుల్లోని డార్జిలింగ్ నగర ప్రాంతాల్లో ఈ వర్గానికి చెందిన "లెప్చా" భాష వాడుకలో వుంది. ఇది నాగరిక భాష.

B. అసార్వనామిక భాషలు (Non-Pronominalised Languages) :

నేపాల్ సరిహద్దుల్లో వాడుకలో వున్న "నెవారీ భాష" ఈ వర్గానికి చెందిన ముఖ్యమైన భాష. ఇది నాగరిక భాష. బౌద్ధ సాహిత్యం ఈ భాషలో అభివృద్ధి చెందింది. పందొమ్మిదవ శతాబ్దినుంచి ఈ భాషలో విస్తారంగా సాహిత్యం వెలువడింది. రాజకీయ ప్రోత్సాహం కూడా వుండడంచేత ఈ "నెవారీ" భాష ప్రస్తుతం విస్తృతమైన ప్రాచుర్యాన్ని సంతరించుకుంటున్నది. ఈ రెండు వర్గాల భాషల్ని కలిపి "హిమాలయన్ భాషలు" అని అంటారు.

టిబెటో-బర్మన్ భాషా కుటుంబం - వర్గీకరణ :

భారతదేశంలోని "టిబెటో-బర్మన్" శాఖను భాషా శాస్త్రజ్ఞులు నాలుగు విధాలుగా వర్గీకరించారు.



I. ఉత్తర అస్సాం వర్గం :

ఆక, అబోర్, మిరి, మిష్మి మొదలైన భాషలు ఈ వర్గానికి చెందుతాయి.

II. అస్సాం-బర్మన్ వర్గం :

బొడో, నాగ, కఛారీ, టిప్రాస (త్రుంగ్స్) భాషలు ఈ వర్గంలోనివి. బొడో భాష బ్రహ్మపుత్ర లోయలోనూ, కగారీ అస్సాంలోని కఛారీ పర్వత ప్రాంతాల్లోనూ వాడుకలో వున్నాయి. నాగరాష్ట్రంలో వ్యవహారంలో వున్న "నాగ" భాషలో అనేక మాండలికాలు వున్నాయి. వాటిలో అంగామి, సీమా, రేగ్మా, ఆవో లాంటివి ముఖ్యమైనవి.

III. కూకి-చిన్ వర్గం :

ఈ వర్గానికి చెందిన భాషల్లో మెయ్‌ధెమ్ (మణిపురీ) భాష ప్రధానమైంది. మణిపూర్ రాష్ట్రంలో ఈ భాష వ్యవహారంలో వుంది. పదిహేనవ శతాబ్దంలో ఈ భాషకు లిపి ఏర్పడింది. ఈ భాషలో క్రీ.శ. పద్దెనిమిదవ శతాబ్దం నుంచి ప్రధానంగా వైష్ణవ సాహిత్యం వెలువడింది. బర్మా సరిహద్దుల్లో వ్యవహారంలోవున్న "లుషాయిమికిర్" భాష ఈ వర్గానికి చెందిందే. ఈ భాషలో జానపద సాహిత్యం చోటుచేసుకుంది.

IV. టిబెటన్ వర్గం :

టిబెట్ సరిహద్దుల్లోని "లడఖ్"లో జనవ్యవహారంలోవున్న "లడఖీ" భాష,

సిక్కింలో వాడుకలోవున్న దెన్జొంగ్-కె భాష, భూటాన్‌లో వాడుకలోవున్న "ల్హా-కె" భాష ఈ వర్గంలో చేరుతాయి. ఈ భాషలపై టిబెటన్ భాషా ప్రభావం అధికంగా కన్పిస్తుంది. ఈ భాషలకు లిపి, సాహిత్యం లేదు. అంటే ఇవి అనాగరిక భాషలన్నమాట.

భారతీయ భాషా కుటుంబాల్లోని సంస్కృతం, హిందీ, మరాఠి, మొదలైన భాషలకు "నాగరీ" లేక "దేవనాగరిలిపి" వాడుకలోవుంది. ఉర్దూ, కాశ్మీరి, సింధీ భాషలకు "అరబిక్ లిపి" (Arabic Script) వ్యవహారంలోవుంది. ద్రావిడ భాషలైన తెలుగు, తమిళం, కన్నడం, మలయాళ మొదలైన భాషలకు వేరువేరు ప్రత్యేకలిపులు వున్నాయి. ఈ భాషలన్నీ "బ్రాహ్మీలిపి" నుండి పుట్టాయని కొంతమంది భాషావేత్తలు అభిప్రాయపడ్డారు. క్రీ.పూ. 300 ప్రాంతపు అశోకుని "ధర్మలిపి"కి బ్రాహ్మీలిపి ఆధారం. ఈ విషయం మన అందరికీ తెలిసిందే. ఈ "బ్రాహ్మీలిపి" "సుమేరియన్ లిపికి" అనుకరణం అని కొంతమంది భాషావేత్తలు అభిప్రాయపడుతున్నారు. ఏదిఏమైనా చాలా భాషలకు "బ్రాహ్మీలిపి" ఆధారమని చారిత్రకాధారాలు ఋజువు చేస్తున్నాయి.

పడమటితీర భాషల్లో సుమారు పదునాలుగవ శతాబ్దంనుంచి "మోడీలిపి" అనే గొలుసుకట్టురాత ఒకటి వ్యాప్తిలోకి వచ్చింది. ఈ లిపి ముఖ్యంగా వ్యాపార రంగంలో మాత్రమే స్థిరపడింది. అయితే కాలక్రమేణా ఈ లిపి ప్రాబల్యం నశించిపోయింది.

సంస్కృతభాష కూడా ప్రారంభంలో అన్ని భాషల్లాగే లిపిలేని భాషే. ప్రారంభంలో ఏ భాషకు లిపి వుండదు. కాలక్రమంలో భాషావేత్తలు ఆయా భాషలకు లిపిని తయారుచేస్తారు. ఆ తర్వాత ఆ లిపిని అందరూ అనుకరిస్తారు, అనుసరిస్తారు, ఆదరిస్తారు. సంస్కృతభాష చాలాకాలం మౌఖిక సంప్రదాయంలోనే బ్రతికిందని చెప్పక తప్పదు. సుమారు క్రీ.పూ. పదవ శతాబ్దం తర్వాతే "సంస్కృతలిపి" ఏర్పడి వుంటుందని భాషావేత్తలు అభిప్రాయపడుతున్నారు. సంస్కృతభాషకు భారత రాజ్యాంగపరమైన గుర్తింపువున్నా అది ఇప్పుడు వ్యవహారంలో లేదు. కేవలం ఏదో కొద్దిమంది మాత్రమే ఉపయోగిస్తున్నారు.

భారతదేశ వాయవ్య ప్రాంతంలో క్రీ.పూ. 3,4 శతాబ్దాల్లో "ఖరోష్ఠి" లిపి వాడుకలో వుండేది. ఇది కూడా కాలక్రమంలో నశించింది. దీనిని "అరబిక్ లిపి"లా కుడి నుండి ఎడమకు రాసేవారు. ఇది కూడా కాలక్రమంలో అంతరించింది.

అనాగరిక భాషల్లో కొన్నింటికి రోమన్ లిపిని కానీ, లేదా ఆయా ప్రాంతాల్లోని అభివృద్ధిచెందిన భాషల లిపిని కానీ (ఉదాహ దక్షిణ ద్రావిడ భాష అయిన "తుళు" భాషకి కన్నడ లిపిని వాడడం. మధ్య ద్రావిడ భాష అయిన "గోండి" భాషకి తెలుగు లిపిని వాడడం) వాడి ఆయా భాషల్ని, వ్యవహర్తల్ని, నాగరిక స్థాయికి చేర్చే ప్రయత్నం ప్రస్తుతం భాషావేత్తలు చేస్తున్నారు. ఈ పరిణామం ఎంతో హర్షించదగ్గ విషయం.

పైన చెప్పిన నాలుగు భారతీయ భాషాకుటుంబాల్లో అతిపెద్ద భాషాకుటుంబాలు రెండు. ఒకటి ఇండో-ఆర్యన్ భాషా కుటుంబం. రెండు ద్రావిడభాషాకుటుంబం. ఇండో-ఆర్యన్ భాషలకు చెందిన ఉత్తర భారతీయ భాషల్ని ఆర్య భాషలనీ, ద్రావిడభాషాకుటుంబానికి చెందిన దక్షిణ భారతీయ భాషల్ని ద్రావిడ భాషలనీ వ్యవహరిస్తారు.

భావిపరిశోధకులు భారతీయ భాషలకు సంబంధించి భాషావరంగా, సాహిత్యపరంగా, లోతుగా, వివరంగా, విస్తృతమైన మంచి పరిశోధన చేయవలసిన అవసరం ఎంతైనావుంది. నాగరిక భాషలతోపాటు అనాగరిక భారతీయ భాషలపై భాషావేత్తలు అవసరమైన కృషి చేస్తే భారతీయ భాషలకు ఎంతోమేలు జరుగుతుంది. మొత్తంమీద ఉత్తమోత్తమమైన పరిశోధనలవల్ల భారతీయ భాషల సంఖ్య ఇంకా పెరగడానికి అన్ని విధాలా అవకాశం వుంది.

2. ఆంధ్రం-తెలుగు-తెనుగు-పదాలు

ఆంధ్ర వదం :

I. ఆంధ్ర వదం - ప్రాచీనత, వ్యాప్తి, చరిత్ర :

I. ఆంధ్రవదం - వివరణ

II. ఆంధ్రపదం - వ్యుత్పత్తి

III. అంధపదం - ఆంధ్రపదం

IV. ఆంధ్రపదం - పరిశీలన

i. జాతివాచకంగా ఆంధ్రపదం

ii. దేశవాచకంగా ఆంధ్రపదం

iii. భాషావాచకంగా ఆంధ్రపదం

I. ఆంధ్రవదం - వివరణ :

"ఆంధ్రప్రదేశ్" రాష్ట్రాన్ని ఆంధ్రదేశమనీ, తెలుగు దేశమనీ, తెలుగునాడు అనీ, తెనుగు దేశమనీ వ్యవహరిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని ప్రజలు మాట్లాడే బాష తెలుగు. తెలుగుభాషను అనేక పేర్లతో పూర్వం పిలిచేవారు. పోర్చుగీసువారు తెలుగువారిని జెంతియో (Gentio) అనీ తెలుగు భాషను జెంతూ (Gentoo) అనీ పిలిచేవారు. తమిళ, కన్నడ భాషల్లోని ప్రాచీన గ్రంథాల్లోనూ, శాసనాల్లోనూ వడుగ, వడగ, తెలింగ, తెలుంగు అనే విధంగా పేర్లు కన్పిస్తాయి. విదేశీయులు కొందరు, తెలుగువాళ్ళను "తెలుగూస్" అనేవారు. అయితే తెలుగు భాషకు పర్యాయపదాలుగా ఆంధ్రం, తెలుగు, తెనుగు పదాలు నేడు వాడుకలో వున్నాయి. ఈ మూడు పదాల్ని నేడు సమానార్థకాలుగానే వాడుతున్నారు. వీటిలో ఆంధ్ర శబ్దం సంస్కృతపదం. తెలుగు, తెనుగు పదాలు అచ్చ తెలుగు పదాలు. ఈ మూడింటిలో చాలా ప్రాచీనమైన పదం ఆంధ్రం.

ప్రాచీన కాలం నుంచి నేటి వరకు ఆంధ్రులు నివసించిన భూభాగాన్ని ఆంధ్రదేశమని వ్యవహరిస్తున్నారు. అక్టోబర్ 1వ తేదీ 1953వ సం॥లో ఆంధ్రరాష్ట్రం ఏర్పడింది. నవంబర్ 1వ తేదీ 1956వ సం॥లో ఆంధ్రప్రదేశ్ అవతరించింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విస్తీర్ణం ఇంచుమించు 2,77,000 చదరపు కిలోమీటర్లు. జనసంఖ్య సుమారు ఏడు కోట్లు. జనాభానుబట్టి తెలుగు భాష భారతీయ భాషల్లో ద్వితీయస్థానాన్ని పొందింది. హిందీ భాష ప్రథమ స్థానాన్ని పొందింది. 23 జిల్లాలు కలిగిన సువిశాలమైన రాష్ట్రం ఆంధ్రప్రదేశ్.

ఆంధ్ర రాష్ట్రానికి ఈశాన్య దిశలో ఒరిస్సా, ఉత్తరాన మధ్యప్రదేశ్, పశ్చిమాన మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాలూ, దక్షిణంలో తమిళనాడు, తూర్పున బంగాళాఖాతం ఎల్లలుగా వున్నాయి.

II. ఆంధ్ర పదం - వ్యుత్పత్తి :

వడ్లమూడి గోపాలకృష్ణయ్య గారు ఆంధ్ర శబ్దానికి ప్రధానంగా మూడు వ్యుత్పత్తులున్నాయని చెప్పారు. అవి 1. అంధ = చీకటిని, రః = నాశనం చేసేవాడు, తొలగించేవాడు. 2. అంధ = నీటిమీద, రఃగమనం కలవాడు, జలయానం చేసేవాడు. 3. అంధ = అన్నం, రః = హస్తంగా కలవాడు (అన్నదాత). (సమూల శ్రీమదాంధ్ర ఋగ్వేద సంహిత, 1వ సంపుటి. పు. 46). ఈ వ్యుత్పత్తులవల్ల తేలిన సారాంశం ఏమంటే అంధ ధాతువునకు "రన్" అనే ప్రత్యయం చేరడం వల్ల (అంధ+రన్) 'ఆంధ్ర' అనే శబ్దం ఏర్పడింది. 'అంధ' ధాత్వార్థాన్ని సునితంగా పరిశీలిస్తే 'గుడ్డి' చీకటి, అనే రెండు అర్థాలు ప్రసిద్ధంగా కనిపిస్తున్నాయి. ఈ రెండింటిలో 'చీకటి' అనే అర్థం ఇక్కడ సరిపోతుంది.

దక్షిణావధంలో నివసిస్తున్న ఒక జాతి వారిని 'అంధ్రల'ని ఆర్యులు పేర్కొన్నారు. ఆర్యావర్త వాసులైన ఆర్యులకు దక్షిణాథం గూర్చి కానీ, ఆ ప్రాంతవాసుల్ని గూర్చి కాని సరైన అవగాహన లేదు. అసలు భారతదేశంలో వారికి తెలిసిన భూభాగం కూడా కొంతమాత్రమే అన్న విషయం మనం మరచిపోకూడదు.

"ఆర్య వర్తః పుణ్య భూమిః
మధ్యం విన్ధ్య హిమాలయోః"

(అమర కోశము, 2 - భూమి - 8)

వింధ్య, హిమాలయాల మధ్య ప్రదేశాన్ని ఆర్యావర్తమనీ, పుణ్యభూమనీ వ్యవహరిస్తారని "అమరకోశం"లో అమర సింహుడు చెప్పాడు. అమరకోశ వ్యాఖ్యాత అయిన లింగాభట్టు కూడా ఇదే విషయాన్ని నొక్కి వక్కాణించాడు.

"ఆర్యాధార్మికా వర్తన్తే అస్మిన్నిత్యార్యావర్తః"

దక్షిణావధాన్ని గూర్చి సరైన అవగాహన లేని ఆర్యులు దక్షిణ భూభాగాన్ని చీకటి దేశంగానూ, అక్కడి ప్రజల్ని అజ్ఞానులుగానూ, అమాయకులుగానూ భావించారు. అంచేతనే ఆర్యులు, 'దక్షిణావధం'లో నివసిస్తున్నవారిని "ఆంధ్రులు"గా పేర్కొన్నారు.

వ్యుత్పత్తి పరంగా పరిశీలిస్తే అంధ్ర, ఆంధ్ర పదాలు రెండూ గౌరవ ప్రదమైనవి కావు. మీదు మిక్కిలి ఈ రెండూ సంస్కృత పదాలు. ఈ రెండు పదాలకు అర్థ గౌరవం కలగడానికి చాలాకాలం పట్టిందన్న విషయం మనం తెలుసుకోవాలి.

III. అంధ వదం - ఆంధ్ర వదం :

ఉచ్చారణలో కాలక్రమేణ "అంధ్ర" శబ్దమే "ఆంధ్ర" పదంగా మారిందనేది ఎక్కువ మంది భాషా శాస్త్రజ్ఞుల అభిప్రాయం.

IV. ఆంధ్ర వదం - వరిశీలన :

"ఆంధ్రపదం" అయా కాలాల్లో జాతిపరంగా, దేశపరంగా, భాషాపరంగా వాడబడింది. భారతీయ వాఙ్మయంలో "ఆంధ్ర" పదం జాతిపరంగా దేశపరంగా చాలా ప్రాచీనమైంది. ఆంధ్రపదానికి అన్ధ్ర (అంధ్ర), అంధక, ఆంధక అనేవి పర్యాయ పదాలు.

I. జాతి వాచకంగా "ఆంధ్ర" వదం :

1. ఆంధ్ర పదం మొదటిసారిగా జాతివాచకంగా ఋగ్వేదానికి చెందిన ఐతరేయ బ్రాహ్మణం (క్రీ.పూ. 800-600)లో శునశ్శేపుని వృత్తాంతంలో కన్పిస్తుంది. బ్రాహ్మణాలన్నింటిలోనూ చాలా ప్రాచీనమైంది "ఐతరేయ బ్రాహ్మణం". ఇందులో అనేక ఉపాఖ్యానాలున్నాయి. వీటిలో సుప్రసిద్ధమైంది శునశ్శేపోపాఖ్యానం (7-13-18). ఈ ఉపాఖ్యానానికి సాయణాచార్యులు భాష్యం రాశారు.

"ఐతరేయ బ్రాహ్మణం"లో శునశ్శేప వృత్తాంతంలో ఆంధ్రుల ప్రసక్తి వచ్చిన అంశం -

"తస్యహ విశ్వామిత్రస్యైక శతం పుత్రా ఆసుః
పఞ్చశద్దేవ జ్యాయాంసో మధు చ్ఛందసః
పఞ్చాశత్కనీయాం సస్తజ్యాయాంసోద్ నతే కుశలం మేనిరే
తానను వ్యాజహారాం తాన్వ్యః ప్రజాభక్తి శ్చేతి
తేఏతే ఉన్ద్రాః పుణ్ద్రాః శబరాః పులిన్దామూతిబా
ఇత్యుదన్త్యబహవోభవన్తి
వైశ్వామిత్రా దస్యూనాం భూయిష్ఠాః"
(ఐతరేయ బ్రాహ్మణము. సంచిక-7, అధ్యాయం-13. ఖండిక-18)

విశ్వామిత్రుడుకి వందమంది కొడుకులుంటారు. ఒకరోజు విశ్వామిత్రుడు శునశ్శేపుడనే బాలుణ్ణి తెచ్చి తన కొడుకుల్ని, అతనిని తమ అన్నగా అంగీకరించమనీ, అతని నాయకత్వాన్ని స్వీకరించమనీ, ఆదేశిస్తాడు. మొదటి యాభైమంది పుత్రులు శునశ్శేపుణ్ణి జ్యేష్ఠ కుమారుడిగా అంగీకరించడానికి నిరాకరిస్తారు. అలా నిరాకరించిన

ఆ యాభైమంది కొడుకుల్ని అనార్యులైన ఆంధ్రులు, పుండ్రు, పులింద, శబర, మూతిబ జాతుల్లో కలిసిపొండని విశ్వామిత్రుడు శపించాడు. ఇదే "ఐతరేయ బ్రాహ్మణం"లో శునశ్శేఫ వృత్తాంతంలోని ఆంధ్రుల ప్రసక్తి వున్న విషయం.

ఈ విధంగా వారు ఆర్య సంఘం నుంచి బహిష్కరించబడి అనార్య జాతులతో కలసిపోయారు. అనార్యులైన ఈ అయిదు జాతులవారు ద్రావిడ జాతివారై వుండవచ్చునని, అనార్యులైన ద్రావిడుల్లో ఆంధ్రులు ఒక తెగవారు కావచ్చునని భాషావేత్తలు అభిప్రాయపడ్డారు. ఐతరేయ బ్రాహ్మణంలో వున్న కథను ఆధారంగా మనం తీసుకుంటే నేటి మన ఆంధ్రజాతి ఆర్య అనార్య జాతుల మిశ్రమంగా కన్పిస్తుంది. ఐతరేయ బ్రాహ్మణకాలానికే ఆర్య అనార్య జాతులు కలిశాయని ఈ వృత్తాంతం మనకు తెలియజేస్తుంది. దీనివల్ల ఆంధ్రుల ప్రాచీనత కూడా తెలుస్తుంది.

2. వ్యాసుని భారతంలో అయిదుచోట్ల ఆంధ్రుల ప్రసక్తి కన్పిస్తుంది.

(i) "సభాపర్వం"లో సహదేవుని దక్షిణ దిగ్విజయ సందర్భంలో

"దూతైరేవవశే కరంచైనా నదా వయత్
పౌండ్రాశ్చ ద్రవిడాంశ్చైవ సహితాశ్చోడ్రకేరళైః
ఆన్ధ్రాం స్తాలవనాంశ్చైవ కళింగానుష్ట్ర కర్ణికాన్
ఆటవీంచ పురీం రమ్యాం యవనానాం పురం తథా,"

(46, 47 శ్లో॥ దిగ్విజయ పర్వణి 2-28,
భండార్కర్ 72, 73 శ్లో॥ 31 అ.న.వ. వాల్మీ)

ఇందులో సహదేవుడు పౌండ్రుల్ని, ద్రవిడుల్ని, కేరళీయుల్ని, ఆంధ్రుల్ని, తాలవనుల్ని, కళింగుల్ని, ఉష్ట్ర కర్ణికుల్ని, ఆటవికుల్ని, యవనుల్ని ఓడించినట్లు వుంది.

(ii) "అరణ్య పర్వం"లో మార్కండేయుడు ధర్మరాజుతో కలియుగ ధర్మాల్ని చెప్పే సందర్భంలో-

"మృషానుశాసనాః పాపామృషావాద పరాయణాః
ఆన్ధ్రాః శకాః పులిన్ధాశ్చ యవనాశ్చనరాధిపాః"

(35 శ్లో॥ 188 అ.ఆర.వ. వాల్మీ)

అవ్రాహ్ణ శకాః పులిన్థాశ్చ యవనాశ్చనరాధిపాః
కామ్భోజా ఔర్ణికాః శూద్రా స్తదా భీరానరోత్తమ."

(30 శ్లో॥ 186 అ.ఆర.వ. భండార్కర్)

ఇందులో ఆంధ్రులు, శకులు, పులిందులు, యవనులు, కాంభోజులు, ఔర్ణికులు, శూద్రులు, అభీరులు పాపాత్ములని వుంది.

(iii) భారతదేశంలోని నదీ దేశ జనపదనామాల్ని సంజయుడు ధృతరాష్ట్రునికి చెప్పే సందర్భంలో -

"ఔష్ట్రాః పుణ్ద్రాః నసైరన్ధ్రాః పార్వతీయాశ్చ మారిష
అథాపరే జనపదా దక్షిణా భరతర్ష భ
ద్రావిడాః కేరలాః ప్రాచ్యా భూషికా వనవాసినః
ఉన్నత్యకా మాహిషకా వికల్పా మూషకాస్తథా"

(56, 57 శ్లో॥ 10 అ.భీ.వ. భండార్కర్)

ఇందులో దక్షిణాన ఔష్ట్రుల, పుండ్రుల, నసుల, ఆంధ్రుల, పార్వతీయుల, ద్రావిడుల, కేరళీయుల, ప్రాచ్యుల, భూషికుల, వనవాసుల, ఉన్నతకుల, మాహిషకుల, మూషకుల జనపదాలు వున్నాయని వుంది.

(iv) "కర్ణపర్వం"లో పాండ్యవధ సందర్భంలో-

"నశక్తి ప్రాసతూణీరా నశ్వారోహాన్ హయానపి
పులిన్ద ఖసబాహ్లీక నిషాదాన్ధ్రక కుంతలాన్
దాక్షిణాత్యాంశ్చ భోజాంశ్చ శూరాన్ కర్కశాన్
విశస్త్ర కవచాన్ బాణైః కృత్వాచైవాకరో ద్వ్యసూన్"

(10, 11 శ్లో॥ 20 అ.క.వ.)

ఇందులో పాండ్యరాజు కౌరవ సైన్యంలోని పులిందుల్ని, ఖసుల్ని, బాహ్లీకుల్ని, నిషాదుల్ని, ఆంధ్రకుల్ని, కుంతలుల్ని, దాక్షిణాత్యుల్ని, భోజుల్ని చంపినట్లు వుంది.

(v) "అశ్వమేధిక పర్వం"లో అర్జునుని దిగ్విజయ సందర్భంలో -

"సతం జిత్వా మహారాజ నైషాదింపాకశాసనిః
అర్చితః ప్రయయౌ భూయో దక్షిణం నలిలార్ణవమ్

తత్రాపి ద్రవిడై ర్నానైరౌద్రై ర్మాహిషికైరపి
తథాకోలగిరేయైశ్చ యుద్ధ మాసీ త్కిరీటినః"

(10, 11 శ్లో॥ 83 అ.అ.ప)

ఇందులో అర్జునుడు అశ్వమేధయాగ సందర్భంలో ఆంధ్రులతో, ద్రవిడులతో, ఔద్రులతో, మాహిషికులతో, కోలగిరేయులతో యుద్ధం అయినట్లు వుంది.

3. "సంస్కృత భాగవతం"లో శుకుడు హరి స్తుతి గావిస్తూ కిరాతులు, హూణులు, ఆంధ్రులు, పుళిందులు మొదలైన జాతులవాళ్ళు తమ తమ పాపాల నుంచి విముక్తి పొందడానికి 'హరి'ని ఆశ్రయించారని వర్ణించినట్లు వుంది.

(భాగ. ద్వి. సం. అధ్యా. 14 శ్లో॥ 18)

4. మనువు తన "మనుస్మృతి"లో కారావర స్త్రీకి వైదేహుని వల్ల జన్మించి వేటాడి జీవించేవాళ్ళు ఆంధ్రులని చెప్పాడు.
"కారావరోనిషాదస్తు చర్మకారః ప్రసూయతే
వైదేహికాదన్ధ్ర యేదౌ బహిర్గ్రామ ప్రతిశ్రయౌ"

(మనుస్మృతి - అధ్యా. 10, శ్లో॥ 36)

5. భరతుడు తన "నాట్యశాస్త్రం" (క్రీ శ॥ 1వ శతాబ్ది ప్రాంతం)లో పాత్రోచిత భాషను గూర్చి చర్చిస్తూ బర్బర, కిరాత, ఆంధ్ర, ద్రమిళ జాతులవారు శౌరసేని వంటి ప్రాకృత భాషల్ని ఉపయోగించడానికి వీలులేదని నిషేధించాడు.

ఇక్కడ ఆంధ్రపదం జాతివాచకంగా కన్పిస్తుంది.
"నబర్బర కిరాతాన్ధ్ర ద్రమిలాద్యాను జాతిషు
నాట్య ప్రయోగే కర్తవ్యం పార్యం భాషా సమాశ్రయమ్"

(నా.శా. అధ్యా. 17. శ్లో. 46)

6. వాయు, బ్రహ్మాండ, మత్స్య పురాణాల్లో ఆంధ్రుల ప్రసక్తి వుంది. "వాయుపురాణం"లో ఆంధ్ర భృత్యుల పేర్లు వారి పరిపాలనాకాలం వివరంగా వుంది. శాతవాహన రాజులకే ఆంధ్ర భృత్యులని అంటారు. శాతవాహనులు క్రీ॥పూ॥ 2వ శతాబ్దిలో సామ్రాజ్య స్థాపన చేసి 400 సంవత్సరాలకాలం మహారాష్ట్రాంధ్ర దేశాన్ని పాలించారు.

(వా.పు. అధ్యా. 45, శ్లో॥ 126, బ్ర.పు. ప్రసా. అధ్యా. 16, శ్లో॥ 55-59)

7. హరివంశంలో కంసుని ఆస్థానంలో శ్రీకృష్ణుని మీదకు చాణూరుడనే ఆంధ్రమల్లుణ్ణి ఉసిగొల్పడం కన్పిస్తుంది.

8. క్రీ శ 9వ శతాబ్దానికి చెందిన ఉద్యోతనుడు తన "కువలయమాల" అనే ప్రాకృత గ్రంధంలో ఆంధ్రులు అందమైనవారనీ, ఆహార, విహార ప్రియులని వర్ణించాడు.

"ప్రియ మహిళా సంగాయే సుందరగత్తేయ భోయణోద్ధే
అటుపుటు రటుం భణంతే ఆంధ్రౌకుమారో సలోయేతి"

9. క్రీ పూ॥ 300 సంవత్సర ప్రాంతంలో మగధరాజైన చంద్రగుప్త మౌర్యుని ఆస్థానాన్ని సందర్శించిన గ్రీకు రాయబారి మెగస్థనీను (Megasthanes) తన గ్రంధం (గ్రీకు భాషలో 'రాఇవొయికా') (Ra'vo ka) ఇండికా (Indica)లో మౌర్యులు తర్వాత, ఆంధ్రులు చెప్పుకోదగ్గ ముప్పది దుర్గాలు, లక్ష కాల్బలం, రెండువేల అశ్వదళం, వేయి ఏనుగులు గల చతురంగ బలం కలిగివున్నారని చెప్పాడు.

A. ఆంధ్ర :

1. క్రీ॥పూ। 3వ శతాబ్దిలో అశోకుడు వేయించిన 13వ ధర్మ శిలా శాసనంలో ఆంధ్రులు అశోకుడు సామ్రాజ్యంలోని వారని, ఆయన ధర్మబోధల్ని అనుసరించారని వుంది.

"నిచచోడ పండ అవ తబసం (బి) య,
(ఏ) దమేవ (హి) రజ విషవస్యియోన
కంబోయేషు నభొక నచితిన భోజపితనికేషు
ఆంధ్ర పులిదేషు సవత్రదేవనం ప్రియస
ధమనుశస్తి-" (ప్రాకృతం)

B. అంధర :

ప్లీనీ అనే ప్రముఖ గ్రీకు చరిత్రకారుడు 'అంధర' జాతివారిని వర్ణించడమేకాక వారి గుణగణాల్ని వైభవాన్ని కూడా ప్రశంసించాడు. వారికి లక్ష కాల్బలం, రెండువేల అశ్వదళం, వేయి ఏనుగులు, 80 దుర్గాలు గల పురాలున్నాయని పేర్కొన్నాడు.

C. అంధక :

1. "భారతం"లో ఆది, అరణ్య పర్వాల్లో అంధకుల ప్రస్థావన వుంది. ద్రౌపది స్వయంవరానికి వచ్చినవారిలో అంధకులు వున్నారు.
(ఆది.ప.అధ్యా. 186. శ్లో॥ 8)

2. "భాగవతం"లో యదు, వృష్ణి, భోజ, కుకురులతోపాటు అంధకులు కూడా యాదవుల్లో ఒక తెగఅనీ, వీరు ద్వారకానగర సంరక్షకులనీ వుంది.
(భా. అధ్యా. 11. శ్లో॥ 11)

3. "మత్స్యపురాణం"లో అంధకాసురుని సంతతివారే అంధకులు అని వుంది.
(మ.పు. 179)

4. బౌద్ధమత గ్రంథాలైన త్రిపిటకాల్లోనూ తదంతర్గతమైన జాతక కథల్లోనూ అంధకుల ప్రసక్తి చోటుచేసుకుంది.

5. జైనమత గ్రంథాల్లో కూడా అంధకుల ప్రస్తావన కనబడుతుంది.

6. 'అంధ' అనే ఒక అనార్య తెగవారు ఇప్పటికీ బీహారు ప్రాంతంలో వున్నారు.

D. ఆంధ్రక :

1. వ్యాస "భాగవతం"లో అరణ్యపర్వంలో రాజసూయయాగ సమయంలో ధర్మరాజును సేవించడానికి వచ్చిన రాజుల్లో పాండ్య, ఓడ్ర, చోళ, ద్రావిడులతోపాటు ఆంధ్రకులు కూడా వున్నట్లు శ్రీకృష్ణుడు ధర్మరాజుకు గుర్తుకుతెస్తాడు.
(భా.అ.వ. అధ్యా.51. శ్లో॥ 22)

2. "భారతం"లో కర్ణపర్వంలో ఆంధ్రక, పులింద, కిరతాది మ్లేచ్ఛ జాతులవారు కౌరవ పక్షంలో యుద్ధం చేశారని వారు పరాక్రమవంతులని వుంది.
(భా.క.వ. అధ్యా.73. శ్లో॥ 20)

3. "భారతం"లో శాంతిపర్వంలో భీష్ముడు, ధర్మరాజుకు సర్వభూతోత్పత్తిని గూర్చి చెప్పుతూ దక్షిణాపథంలో జన్మించిన పులింద, శబరాది జాతాల్లో ఆంధ్రకులు ఒకరని చెప్పాడు.
(భా.శా.వ. అధ్యా.207. శ్లో॥42)

మొత్తం మీద వివిధ గ్రంథాల్లో వాడబడిన అంధ్ర, అంధర, ఆంధక, ఆంధ్రక అనే పదాలు ఏకజాతివాచకాలు అన్న విషయాన్ని మనం గమనించాలి.

పై పరిశీలన వల్ల తేలిన సారాంశం ఏమంటే ప్రాచీన వాఙ్మయ శాసనాల్లో "ఆంధ్ర" పదం మొదట జాతి వాచకంగా కనిపిస్తుంది. గ్రంధస్థాధారాలకంటే శాసనాధారాలు బలమైనవి. కాబట్టి అశోకుని శాసనకాలం మనకు పరమ ప్రామాణికమని భావించవచ్చు.

ii. దేశవాచకంగా ఆంధ్రపదం :

ఆంధ్రులు నివసిస్తున్న ప్రాంతాన్ని "ఆంధ్రదేశం" అని అంటారు. ఆంధ్ర దేశం అనే నామానంతోపాటు "అంధావధం", "అంధరట్టి", "ఆంధ్రవధం", "ఆంధ్రమండలం", "ఆంధ్రవిషయం" మొదలైనవి దేశవాచకాలుగా కనబడుతున్నాయి.

A. ఆంధ్రదేశం :

1. 'వాల్మీకి రామాయణం'లో కిష్కింధకాండలో సుగ్రీవుడు వానరుల్ని దక్షిణ దిక్కుకు పంపుతూ, సీతకోసం వెదకవలసిన రాజ్యాల్లో ఆంధ్ర, పుండ్ర, చోళ, పాండ్యాది దేశాల్ని పేర్కొన్నాడు. ఇక్కడ ఆంధ్రదేశమంటే ఆంధ్రజాతి పాలించే దేశమని అర్థం.

"తేషా మగ్రేసరం చైవ మహద్బల మనఙ్గమ్
విధాయ హరివీరాణా మాదిశ ద్దక్షిణాం దిశమ్
యే కేచన సముద్దేశా స్తస్యాం దిశి సుదుర్గమాః
కపీశః కపిముఖ్యానాం స తేషాం తానుదాహరత్,
సహస్రశిరసం విన్ధ్యం నానాద్రుమలతాయుతమ్
నర్మదాం చ నదీం దుర్గాం మహోరగనిషేవితామ్.
తత గోదావరీ రమ్యాం కృష్ణవేణీం మహానదీమ్
వరదాంచ మహాభాగాం మహోరగనిషేవితామ్,
మేఖలా ముత్కలాం చైవ దశార్ణ నగరాణ్యపి
అశ్వవన్తీ మవన్తించ సర్వ మేవానుపశ్యత.

విదర్భా నృషికాం శ్చైవ రమ్యా న్మాహిషికానపి.
తథా వఙ్గాన్ కళిఙ్గాంశ్చ కౌశికాంశ్చ సమస్తతః
అన్వీక్ష్య దణ్డకారణ్యం సపర్వతనదీగుహమ్
నదీం గోదావరీం చైవ సర్వ మేవానుపశ్యత
తథైవా న్ధ్రాంశ్చ పుణ్ద్రాంశ్చ చోళా న్పాణ్డ్యాం త్య కేరళాన్
అయోముఖశ్చ గన్తవ్యః పర్వతో ధాతుమణ్డితః"

(6-13 శ్లో॥ 41 స. కి. కాండ)

2. "భారతం"లో సభాపర్వంలో దక్షిణ దిగ్విజయ యాత్రా సందర్భంలో సహదేవుడు జయించిన రాజ్యాల్లో ఆంధ్రదేశముంది.

(భా.స.ప. అధ్యా31 శ్లో॥ 71)

3. "భాగవతం"లో బలి చక్రవర్తి కుమారులు ఆరుగురు తమ పేర్లతో ప్రత్యేక రాజ్యాలు స్థాపించుకున్నారనీ వారిలో ఆంధ్రుడనేవాడు ఆంధ్రరాజ్యాన్ని స్థాపించాడని వుంది.

"అనో సభానరశ్చక్షుః పరోక్షశ్చత్ర యన్సుతాః
సభాన రాత్కా లనాదస్సృంజయ స్తత్పురంజయః
జనమేజయస్తస్య పుత్రో మహాశాలో మహామనాః
ఉశీనరస్తితిక్షుశ్చ మహామనస ఆత్మజౌ
శిబిర్వసుః క్రిమిర్ధర్భశ్చత్వారోశీనరాత్మజాః
వృషదర్భస్సు వీరశ్చ మద్రః కేకయ ఆత్మజాః
శిబేశ్చత్వార ఏవాసన్ తితిక్షోశ్చ రుశద్రథః
తతో హామో ఽధ సుతపా బలిస్సుతపసో ఽ భవత్
అఙ్గవఙ్గకళిఙ్గాద్యా స్సింహ పుణ్ద్రాన్ధ్ర సంజ్ఞికాః
జజ్ఞిరే దీర్ఘ తపసో బలేః క్షేత్ర మహోక్షితః
చక్రున్నామ్నా విషయాన్ షడిమాన్ ప్రాప్య
గాంస్మతే, అనుమానం గతోజజ్ఞే తస్మాద్ధవిరధస్తతః

(1-6 శ్లో॥ 32 అ.9 స్కం)

ఇందులో యాయాతి కొడుకులైన అనువు వంశంలో పుట్టిన 'బలి' అనేవానికి అంగ, వంగ, కళింగ, సింహ, పుండ్రాంధ్రులు ఆరుగురు కుమారులని వారి పేరుల మీదగా అంగ, వంగ, సింహ (సుంహ్మ) పుండ్రాంధ్ర అనే ఆరు దేశాలు వెలసినట్లు వుంది. అంతేకాక ఇందలి ఆంధ్రరాజు దశరధుడు,

4. క్రీ శ 553 నాటి "జవానుపూర్ శాసనం"లో "ప్రతి రంధమాంధ పతినా" అని వుంది.

5. క్రీ శ॥ 555 నాటి ఈశానవర్మ వేయించిన హరహ శాసనంలో "జిత్వాంధ్రాధిపతిమ్" అని వుంది.

6. క్రీ॥శ 600 ప్రాంతం వాడైన వరాహమిహిరుడు 'బృహత్సంహిత'లో "కౌశిక విదర్భ వత్సాంధ్ర భేదికాశ్చేర్వి తండకాः" అని ఆంధ్ర దేశాన్ని పేర్కొన్నాడు. తండక అంటే ప్రాంతమని అర్థం.

7. క్రీ॥శ। 7వ శతాబ్ధిలో భారతదేశంలో సంచరించిన చైనాయాత్రికుడు హుయాన్‌త్సాంగ్ రచనల్లో ఆంధ్రదేశ ప్రసక్తి కనబడుతుంది.

8. క్రీ॥శ॥ 1072 నాటి యశఃకర్ణదేవుడు ఖైరాతామ్ర శాసనంలో "ఆంధ్రా దేశమరంధ్రదోర్విలసితమ్ భూవల్లి గోదావరీ" అని వుంది.

9. క్రీ॥శ॥ 12వ శతాబ్ధిలో ఆంధ్రదేశాన్ని పాలించిన వెలనాటి దుర్జయులు వేయించిన ఒక శాసనంలో 'ఆంధ్ర' శబ్ధం దేశపరంగా వుంది. "పూర్వం భోనిధి కాళహస్తి శిఖరి శ్రీమన్మహేంద్రాచల శ్రీశైలములచే వలయీకృతమని" ఇందులో అప్పటి ఆంధ్రదేశపు ఎల్లలు చెప్పబడ్డాయి.

B ఆంధావదం :

క్రీ శ 240 ప్రాంతంలో పల్లవ రాజైన శివస్కంధ వర్మ నర్సరావుపేటకు 12 మైళ్ళ దూరంలోనున్న మైదవోలు అనే గ్రామంలో తామ్రదాన శాసనం ఒకటి వేయించాడు. దానిని మైదవోలు శాసనమని అంటారు. ఆ శాసనంలో "అగివెసన గోత్త సగోనం దిజస అంధా పధీయోగామో విజీపఱమ్ అయ్యేహిందికాదిమ్ సంపదతో" అని వుంది. అగ్నిదేశ సగోత్రునకు గోనంద్వార్యునకు ఆంధ్ర పధీయమైన గ్రామంవిజి పఱ్ఱుమాచేత, ధారా పూర్వకంగా సంప్రదత్తమని దీని అర్థం. 'అంధా పథీయమంటే ఆంధ్రపథం, ఆంధ్రదేశమని అర్థం. దీనినిబట్టి నేటి గుంటూరు

జిల్లా ప్రాంతానికి క్రీస్తు శకారంభానికే 'ఆంధ్ర' పథం అనే పేరు వాడుకలో వున్నట్లు భావించవచ్చు. 'ఆంధ్రవదం దేశవరంగా కనిపిస్తున్న మొట్టమొదటి శాసనాధారం ఈ మైదవోలు శాసనమే.

C ఆంధరట్ట :

"బౌద్ధ వాఙ్మయం"లో పాళీ గ్రంథాల్లో అంధక రట్ఠి అనే వదం వుంది. ఇది ఆంధ్రరాష్ట్రమనీ, ఆంధ్రులూ, అంధకులూ ఒక్కరే అనీ ప్రముఖ విమర్శకులు మల్లంపల్లి సోమశేఖర శర్మగారు అభిప్రాయపడ్డారు.

D ఆంధ్రవదం :

ఆంధ్రుల నివాసం గూర్చి మొదటిగా బౌద్ధ జాతక కథల్లో కనబడుతుంది. "భీమసేన జాతకం" ఆంధ్రవదాన్ని ప్రస్తావించింది.

E ఆంధ్ర మండలం :

1. క్రీ॥శ॥ 340లో మల్లదేవ నందివర్మ వేయించిన దాన శాసనంలో "ఆంధ్రమండలే ద్వాదశ సహస్ర గ్రామ సప్తార్ధ లక్ష విషయాధి పతేః" అని వుంది. ఇక్కడ 'ఆంధ్ర మండల'మంటే ఆంధ్రదేశమే. క్రీ॥శ॥ 234నాటి ఆంధ్రవదం క్రీ॥శ॥ 340నాటికి ఆంధ్రమండలమైనదన్నమాట.
2. ఏర రాజేంద్ర చోళుని ప్రశంసించే ఒక శాసనం (క్రీ॥శ॥ 1169)లో "ఆంధ్రమండలమ్" అని వుంది.

F ఆంధ్ర విషయం :

1. 'ఆంధ్ర విషయము' అనే ప్రయోగం నన్నెచోడుని 'కుమార సంభవము'లో వుంది. (కు.సం. ప్ర.అ.పు.23)
2. రాజరాజు వరిపాలనా క్షేత్రాన్ని తెలియజేసే ఒక శాసనంలో "ఆంధ్ర విషయం శ్రీ రాజరాజస్వయమ్" అని వుంది.

iii భాషా వాచకంగా ఆంధ్ర వదం :

క్రీ॥శ॥ 11వ శతాబ్దానికి పూర్వం సంస్కృత వాఙ్మయంలో భాషావరంగా 'ఆంధ్ర' శబ్దానికి ప్రయోగాలు లేవు.

1. భరతుని 'నాట్యశాస్త్రం'లో నాటకంలో ఉపయోగించదగిన భాషలు ఏడు విధాలనీ అవి శకార, అభీర, చండాల, శబర, ద్రమిల, ఆంధ్ర వనచరుల

వ్యవహారంలోనివని చెప్పారు. ఇక్కడ 'ఆంధ్ర' అనే పదాన్ని భరతుడు భాషా పరంగా ప్రయోగించాడు.

2. నన్నయ రాసిన నందంపూడి శిలాశాసనం. (శాసన కాలం 23-11-1053)లో నన్నయ, నారాయణభట్టును బహుభాషా కోవిదునిగా ప్రశంసించాడు. "సంస్కృతకర్ణాట ప్రాకృత పైశాచికాంధ్ర భాషా సుకవి రాజశేఖర ఇతిఁపథితస్సు కవిత్వ విభవేన" (నందంపూడి శాసనం. 74-79) అని నారాయణ భట్టు ఆంధ్రభాషలో కూడా మహాకవి అని చెప్పాడు. 'ఆంధ్ర' శబ్దం భాషాపరంగా మొట్టమొదట ఈ శాసనంలోనే ప్రయోగించబడింది.

3. నన్నయ రచించినట్లుగా కొందరు విమర్శకులు భావించే "ఆంధ్ర శబ్ద చింతామణి"లోని 'ఆంధ్ర' పదం భాషా వాచకమే. దీనినిబట్టి నన్నయ, శాసనంలోనేకాక ఆయన గ్రంథంలో కూడా 'ఆంధ్ర' శబ్దాన్ని భాషాపరంగా ప్రయోగించాడు.

4. తిక్కన, నన్నయను 'ఆంధ్రకవిత్వ విశారదుండు' అని సంబోధించాడు.

"ఆదరణీయ సార వివిధార్థ గతిస్ఫురణం బుగల్గియ
ష్టాదశపర్వ నిర్వహణ సంభృతమై పెనుపొంది యుండనం
దాదిఁదొడంగి మూఁడు కృతులాంధ్ర కవిత్వ విశారదుండువి
ద్యాదయి తుండొనర్చె మహితాత్ముఁడు నన్నయభట్టు దక్షతన్"

(మహాభారతం. విరాటపర్వం. 16)

తిక్కన ఇక్కడ 'ఆంధ్ర' పదాన్ని భాషాపరంగా వాడాడు.

5. తిక్కన శిష్యుడైన మూలఘటికకేతన తన లక్షణ గ్రంథానికి 'ఆంధ్రభాషా భూషణము' అని పేరు పెట్టాడు. ఇక్కడ 'ఆంధ్ర' పదాన్ని భాషాపరంగా ప్రయోగించాడు. తన లక్షణ గ్రంథానికి పెట్టిన పేరులోనే కాకుండా గ్రంధంలో కూడా "ఆంధ్ర" శబ్దాన్ని భాషాపరంగా ప్రయోగించాడు.

6. క్రీ॥శ॥ 1273వాటి శ్రీకాకుళపు శాసనంలో "ఆంధ్రీచకార వర భారత వంశ వృత్తమ్" అని వుంది. ఇక్కడ 'ఆంధ్ర' పదం భాషా వాచకం.

ఈ విధంగా క్రీ॥శ॥ 11వ శతాబ్ధి నుంచి కవులందరూ "ఆంధ్ర" శబ్దాన్ని భాషాపరంగా వాడారు.

పై విషయాలన్నీ కూలంకషంగా పరిశీలించిన తర్వాత క్రీస్తు పూర్వం 8వ శతాబ్ది నుంచి "ఆంధ్ర" పదం జాతివాచకంగా, దేశవాచకంగా, భాషావాచకంగా వాడబడుతున్నట్లు గ్రహించవచ్చు.

తెలుగు, తెనుగు పదాలు

2. తెలుగు పదం - ప్రాచీనత, వ్యాప్తి, చరిత్ర :

తెలుగు, తెనుగు పదాలు రెండూ ఆంధ్ర శబ్దంలాగే జాతి, దేశ, భాషాపరంగా నేడు వ్యవహారంలో వున్నాయి. ఈ రెండు పదాలు అచ్చ తెలుగు పదాలు. తెలుగు పదానికి తెలుంగు, తెలుఁగు అనే పదాలు రూపాంతరాలు.

I త్రిలింగ శబ్ద విచారం

II త్రికళింగ శబ్ద విచారం

III తెఱుగన్నడ శబ్ద విచారం

IV తెలుగు పదం - మరికొన్ని దేశీయ వ్యుత్పత్తులు

V తెలుగు పదం - శాసనాల్లో ప్రయోగాలు

I. త్రిలింగ శబ్ద విచారం :

A త్రిలింగ > తెలుగు :

సంస్కృత "త్రిలింగ" శబ్దం నుంచే "తెలుగు" పదం పుట్టిందని కొందరు విమర్శకులు భావించారు. దేశంలో శైవమత ప్రచారం ఎక్కువ అయిన తర్వాత "త్రిలింగ" పదం నుంచి "తెలుగు" పదం ఉద్భవించి వుంటుందన్న ఊహ రూపుదిద్దుకుంది.

I విద్యానాథుడు - ప్రతాపరుద్రీయమ్ :

"త్రిలింగం" అంటే మూడు లింగాలని అర్థం. శ్రీశైలం, కాళేశ్వరం, దాక్షారామం అనే ఈ మూడు పుణ్యశైవ స్థలాలచే ఆవృత్తమైన ఈ దేశానికి 'త్రిలింగ' దేశమనే పేరు వచ్చిందని ప్రాచీనకాలం నుంచి ఒక అభిప్రాయం ప్రగాఢంగా మనదేశంలో వుంది. ఈ అభిప్రాయాన్ని ప్రకటించినవాడు 13వ శతాబ్దానికి చెందిన విద్యానాథుడు (క్రీ॥శ॥ 1300-1330) ఆయన తన ప్రతాపరుద్రీయమ్‌లో -

"యైర్శ్రీశస్త్రి భిరేషయాతి మహతీంఖ్యాతిం త్రిలింగాఖ్యయా
యేషాంకాకతి రాజకీర్తి విభవైః కైలాస శైలాః కృతాః

తేదేవాఁ ప్రవరత్ర్ప సాదమధురాఁ శ్రీశైలాఁ కాళేశ్వరా
దాక్షారామ నివాసినఁ ప్రతిదినం త్వ ద్ధ్రేయ సేజా గ్రతు"

(ప్రతాప రుద్రీయమ్ - నాటక ప్రకరణమ్ 5-22)

అని చెప్పాడు. విద్యానాథుడు ద్వితీయ కాకతి ప్రతాప రుద్రుని రాజాస్థాన పండితుడుగా వుండేవాడు. ఆయన, త్రిలింగాల్ని పేర్కొనడమేకాక "త్రిలింగ పరమేశ్వర" అని ప్రతాపరుద్రుని సంబోధించాడు మీదు మిక్కిలి ఆంధ్రదేశాన్ని 'త్రిలింగ' దేశమని అన్నాడు. (ప్రతాపరుద్రీయమ్ గ్రంథాన్ని చెలమచెర్ల రంగాచార్యులు గారు తెలుగులో 'ప్రతారుద్రయశోభూషణము' అనే పేరుతో అనువదించారు.)

ii విన్నకోట పెద్దన - కావ్యాలంకార చూడామణి :

15వ శతాబ్ధికి చెందిన విన్నకోట పెద్దన (క్రీ।శ 1410 ప్రాంతం) తన "కావ్యాలంకార చూడామణి" గ్రంధంలో -

"ధర శ్రీపర్వత కాళే
శ్వర దాక్షారామ సంజ్ఞవఱలు త్రిలింగా
కరమగుటనంధ్రదేశం
బరుదారఁ ద్రిలింగ దేశ మనఁ జనుఁ గృతులన్" (9-5)
"తత్త్రిలింగ పదము తద్భ వంబగుటచేఁ
దెలుఁగు దేశమనఁగఁదేట పడియె
వెనుకఁ దెనుగు దేశమును నంధ్రు కొందఱ
బ్భాసపంచగ తులఁ బరగుచుండు" (9-6)

అని చెప్పాడు. విన్నకోట పెద్దన 'తెలుగు' శబ్ధ వ్యుత్పత్తితోపాటు 'తెనుగు' శబ్దాన్ని గూర్చి కూడా చెప్పాడు. శ్రీశైలం, కాళేశ్వర, దాక్షారామం అనే పేర్లుగల త్రిలింగాలకు ఆకరం (స్థానం) అయిన కారణంగా ఆంధ్రదేశానికి త్రిలింగ దేశమనే పేరు వచ్చిందని చెప్పాడు. 'త్రిలింగ' పదమే తద్భవమై తెలుగు దేశమంతటా స్థిరపడిందని, తర్వాత తెనుగు దేశమని, దానినే అన్నారనీ విన్నకోట పెద్దన విపులంగా వివరించాడు.

iii కాకునూరి అప్పకవి - అప్పకవీయము :

ఆంధ్ర దేశాన్ని 'త్రిలింగ' దేశంగా వ్యవహరిస్తారని కాకునూరి అప్పకవి

(క్రీ॥శ॥ 1650)తన 'అప్పకవీయము'లో చెప్పాడు. ఎన్నకోట పెద్దన అభిప్రాయాన్నే ఈయన కూడా చెప్పాడు.

"శ్రీక్షితిధర కాశేశ్వర
దాక్షారామంబులనఁగఁదన రారెడునీ
త్రిక్షేత్రంబుల లింగము
లీక్షింపఁ ద్రిలింగ నంజ్ఞ నెన్నిక కెక్కున్"

(అప్పకవీయం 1-99)

"తత్ర్తి లింగనివాసమై తనరు కతన
నాంధ్ర దేశంబుదాఁ ద్రిలింగాఖ్యమయ్యెఁ
దెలుఁగగుచుఁదద్భవము దాని వలనఁ బొడమె
నెనుకఁ గొందఱు దానినే తెనుగు నంద్రు"

(అప్పకవీయం 1-100)

పై విషయాలన్నీ నిశితంగా పరిశీలించాక "తెలుగు" శబ్దం "త్రిలింగ" శబ్దం నుంచి పుట్టిందని తేటతెల్లమవుతుంది.

B తెలుగు > త్రిలింగ :

i కొమఱ్ఱాజు లక్ష్మణరావు - లక్ష్మణ రాయ వ్యాసావళి

"తెలుగు" శబ్దం చాలా ప్రాచీనమైందని దానినుంచే సంస్కృత "త్రిలింగ" శబ్దం సృష్టించడం జరిగిందని కొందరు విమర్శకులు అభిప్రాయపడ్డారు. కొమఱ్ఱాజు లక్ష్మణరావు (18-5-1877 నుండి 13-7-1923) గారు తమ లక్ష్మణ రాయ వ్యాసావళి (ప్రథమ సంపుటి పుటలు 122-126)లో 'తెలుగు' శబ్దమే ప్రాచీనమని, దాని యొక్క సంస్కృతీకృత రూపమే 'త్రిలింగ' శబ్దమని చెప్పారు.

చేంబ్రోలును తామ్రపురీ, తామ్రనగర్ అని, ముడియనూరును చూడ గ్రామం అని, పెనుగొండను ఘనగిరి అని, కందుకూరును స్కంధపురి అని సంస్కృతీకరించినట్లే 'తెలుగు' పదం కూడా సంస్కృతీకరించబడి 'త్రిలింగ' శబ్దంగా మార్పు చెందిందని కొమఱ్ఱాజు లక్ష్మణరావుగారు అన్నారు.

ఇదే విధంగా కొందరు విమర్శకులు ఓరుగల్లును ఏకశిలానగరమనీ, గుంటూరు (గుంట+ఊరు)ను గర్తపురి అని, పొన్నూరు (పొన్+ఊరు)ను స్వర్ణపురి

అని నంన్కృతీకరించినట్లే తెలుగు, త్రిలింగ శబ్దంగా మార్పు చెందిందని అభిప్రాయపడ్డారు.

C తెలుగు దేశాన్ని ఎప్పటినుంచి త్రిలింగ దేశంగా పిలుస్తున్నారు :

1. క్రీ॥శ॥ 2వ శతాబ్ధి నుంచి 'త్రిలింగ' శబ్దం వ్యవహారంలో వున్నట్లు విదేశి యాత్రికుల రాయబారుల లేఖనాల్నిబట్టి తెలుస్తుంది. గ్రీకుదేశస్థులైన పి. టోలమి (P. Tolemy), ప్లీని (Pliny) అనే వ్యక్తులు క్రీ॥శ॥ 2వ శతాబ్ధిలో మనదేశాన్ని వ్యాపార నిమిత్తం సందర్శించి తాము 'త్రిలింగ' దేశాన్ని గూర్చి విన్నట్లుగా తెలిపారు. తెలుగుదేశాన్ని టోలమి, త్రిలింగమ్ (Trilingam) గానూ, ప్లీని మూడోగలింగమ్ (Moodogalingam) గానూ పేర్కొన్నారు. టోలమి, ప్లీని అనే వారిద్దరూ 'త్రిలింగం' గంగానదీ స్థలమని తెలిపారు. గోదావరినే వీరిద్దరూ గంగానదిగా భావించి వుంటారు. ఏది ఏమైనా టోలమి, ప్లీనిలు త్రిలింగమ్, మూడోగలింగమ్ వదాల్ని ప్రయోగించారనేది చారిత్రక సత్యం.

2. 'త్రిలింగం' వదం దేశవాచకంగా బ్రహ్మాండ, స్కాంద వురాణాల్లో వున్నట్లు చిలుకూరి వీరభద్రరావుగారు 'ఆంధ్రుల చరిత్ర' ప్రథమ భాగంలో పేర్కొన్నారు.

"శ్రీశైల భీమకాశేశ మహేంద్రగిరి సంయుతం
ప్రాకారం తుమహత్ కృత్వా త్రీణిద్వారాణిచాకరోత్

అవసత్తత్ర ఋషిభిఃయతో గోదావరీ తటే
తత్కాల ప్రభృతి క్షేత్రం త్రిలింగమితి విశ్రుతం"

(బ్రహ్మాండ పురాణము)

"కర్ణటకాశ్చైవ త్రైలింగ్య ఘూర్జర రాష్ట్ర వాసినః
ద్రావిడౌ ద్రావిడ పంచవింధ్య దక్షిణ వాసినః

(స్కంద పురాణము)

3. ఆంధ్ర విష్ణువు త్రిలింగ దేశాన్ని స్థాపించినట్లుగా 'ఆంధ్రకౌముది'లో వివరించబడింది.

"ఆంధ్రనాథో మహావిష్ణుర్ని శుంభదనుజావహః
పురాస్వాయంభువ మనోః కాలేకలియుగే హరిః
కాకులేరాజవర్యస్యసు చంద్రస్వతనూభవః
అభవత్పర్వ దేవైశ్చ వేష్టితో లోకపూజితః
శ్రీశైల భీమ కాళేశ మహేంద్రగిరి సంయుతం
ప్రాకారంతు మహన్కృత్వా త్రీణిద్వారాణిచాకరోత్
త్రిలోచనో మహేశస్స త్రిశూలంచకరేవహన్
త్రిలింగ రూపీన్యవసత్ర్తి ద్వారేషుగణైర్వృతః
ఆంధ్ర విష్ణుః సురయుతో దను జినని శుంభునా
యద్వాత్రయోదశముగాన్ హత్వాతం రాక్షసోత్తమం
అవసత్తత్ర ఋషిభిర్యుక్తో గోదావరీ తటే"

4. అథర్వణాచార్యులు "త్రిలింగ శబ్ధను శాసనము" అనే వ్యాకరణాన్ని రచించాడు.

"లోకే ప్రసిద్ధం జయతి సర్వలక్షణ లక్షి
శబ్ధం త్రిలింగ శబ్ధానాం అథర్వణ కవేః కృతిః
కరోమి శబ్ధం శబ్ధానాం త్రిలింగానాం సలక్షణమ్
బార్హస్పత్యాని సూత్రాణి కాణ్వం వ్యాకరణం విదన్"

(అధర్వణాచార్యులు - త్రిలింగ శబ్ధాను శాసనము)

5. 10వ శతాబ్దానికి చెందిన రాజశేఖరుని"విద్ధసాల భంజిక" అనే నాటకంలో "జయతు జయతు త్రిలింగాధిపోదేవః" అని ప్రయోగించాడు.

6. సింగనాయకుని 'అక్కలపూడి శాసనము' (1318)లో "త్రిలింగ దేశాధిపతిః శ్రీమాన్" అని వుంది.

D ప్లీని వండితుడు - మూడోగలింగమ్ :

ప్లీని వండితుడు "ఆంధ్రదేశాన్ని మూడోగలింగమని" పేర్కొన్నాడు. మూడోగలింగ సమాసాన్ని మన విమర్శకులు రెండు రకాలుగా విభజించి రెండు అర్థాలు చెప్పారు. 1) మూడవ లింగం 2) మూడోగలింగం.

(1) మూడవ లింగం :

మూడవ లింగం అనేది మొదటి అర్థం. ఏది మూడోలింగమో? ఆ లింగాన్నిబట్టి ఆంధ్రదేశానికి 'త్రిలింగ' పదం ఏవిధంగా వచ్చిందో స్పష్టంగా లేదు.

(2) మూడోగలింగం :

మూడోగలింగంను మూడో+కలింగంగా విడదీసి ఆంధ్రదేశం త్రికలింగాల్లో మూడోకలింగమని ఇంకో అర్థాన్ని ఈ మూడోగలింగంకు చెప్పారు. మూడోకలింగమన్నప్పుడు మూడు కళింగాలున్నాయనీ అందులో ఆంధ్రదేశం మూడోకలింగమనీ ప్లీని పండితుని అభిప్రాయం.

II త్రికళింగ శబ్దవిచారం :

"త్రికళింగ" అంటే మూడు కళింగాలని అర్థం. 1. మధు కళింగం, 2. ఉత్కళింగం, 3. కళింగం. ఈ మూడు కళింగాలకు 'త్రికళింగం' అనే పేర్లు వున్నట్లు శ్రీముఖలింగేశ్వరాలయాది శాసనాల్నిబట్టి మనకు తెలుస్తుంది. ఈ శాసనాలు 12వ శతాబ్ధికి చెందినవి.

A త్రికళింగ > తెలుగు :

(i) ఆచార్య చిలుకూరి నారాయణరావు - ఆంధ్ర భాషా చరిత్రము :

'త్రికళింగ' శబ్దం నుంచి "తెలుగుపదం" ఉద్భవించదనే వాదంతో ఆచార్య చిలుకూరి నారాయణరావుగారు ఏకీభవించారు. (ఆంధ్రభాషా చరిత్రము పుటలు 32,33) తెలుగు మాటలాడే వారున్న దేశం మొత్తానికి అంటే ఆంధ్రరాష్ట్రానికి 'త్రికళింగ'మనే పేరు ఎప్పుడూ ఎక్కడా లేదు. తెలుగుదేశంలోని కొంత భూభాగానికి మాత్రమే 'త్రికళింగ'మని పేరు వుండేది. కాబట్టి ఈ వాదం సరైంది కాదు.

(ii) ఆచార్య గంటి జోగి సోమయాజి - ఆంధ్రభాషా వికాసము :

"తెలుగు", "త్రికళింగ" శబ్దభవమనీ, ధ్వని పరిణామం వల్ల కాలక్రమంలో అది త్రికళింగ > త్రిఅలింగ > తెలింగ > తేలింగ > తెలుగుగా మారిందని ఆచార్య గంటి జోగి సోమయాజులుగారి అభిప్రాయం (ఆంధ్ర భాషా వికాసము పు. 21-22) ఈ వాదానికి కూడా సహేతుకమైన ఆధారాలు లేవు.

III తెలుగన్నడం శబ్ద విచారం :

A తెలుగన్నడం > తెలుగు :

(i) ఆచార్య చిలుకూరి నారాయణరావు - ఆంధ్ర భాషా చరిత్రము :

"తెలుగన్నడం" అనే పదం నుంచి 'తెలుగు' పదం పుట్టినట్లుగా "ఆంధ్రభాషా చరిత్రము"లో ఆచార్య చిలుకూరి నారాయణరావుగారు మరో అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఇది కూడా కేవలం ఊహ మాత్రమే.

కన్నడభాష ఐదు విధాలుగా వుందని అందులో తెలుగన్నడం ఒకటనీ, తెలుగన్నడం అంటే కన్నడులు తమ మూలస్థానాన్ని విడిచి, దూరదేశాలకు పోయి తమ భాషను తేలికగా ఉచ్చరించటం వల్ల కలిగిన భాష అని ఒక కర్ణాటక లాక్షణికుడు పేర్కొన్నట్లుగా ఆచార్య చిలుకూరి నారాయణరావుగారు చెప్పారు. (ఆంధ్రభాషా చరిత్రము. పుట. 34)

"తెలుగన్నడం", "తెలుగు" కావటం ధ్వని పరిణామ సూత్రాలకు విరుద్ధం. "తెలుగన్నడం" అంటే "తేట కన్నడం" అనే అర్థం కాని "తెలుగు" అనే అర్థం కాదు. మీదు మిక్కిలి తెలుగన్నడం అని తెలుగు భాషను ఎప్పుడూ ఎక్కడా ఎవరూ పేర్కోలేదు. ఆచార్య చిలుకూరి నారాయణరావుగారు పేర్కొన్న కర్ణాటక లాక్షణిక శిఖామణి ఎవరో చెప్పలేదు.

(ii) చిలుకూరి వీరభద్రరావు - రాజరాజనరేంద్ర పట్టాభిషేక వంచిక :

కరణ భాష, కన్నడభాష అయినట్లే తెలుగన్నడ భాషయే "తెలుగు" అయిందని చిలుకూరి వీరభద్రరావుగారు (రాజరాజనరేంద్ర పట్టాభిషేక నంచిక పుట. 85) అభిప్రాయపడ్డారు. ఈ ఊహకు కూడా నరైన ఆధారాలు లేవు.

(iii) ఖండన : ఆచార్య గంటి జోగిసోమయాజి :

ఆచార్య గంటి జోగిసోమయాజి గారు (ఆంధ్ర భాషా వికాసము పుటలు 28, 29) "తెలుగన్నడం", "తెలుగు"కు మూలమనే వాదాన్ని ఖండించారు. భాషా శాస్త్ర ధ్వని సూత్రపద్ధతినిబట్టి పరిశీలించినా "తెలుగన్నడం", "తెలుగు" కావడానికి అవకాశం లేదని సోపపత్తికంగా నిరూపించారు. 'తెలుగన్నడం' భాషా శాస్త్రం ప్రకారం 'తెన్నడమ్' అవుతుందేకాని "తెలుగు" కాదు.

(IV) తెలుగు పదం - మరికొన్ని దేశీయ వ్యుత్పత్తులు :

1. తెలి + అగు = తెలుగు
2. తిలల వలె గోవులు కల దేశం----
3. తేల్ > అగు = తెలుగు

4. తలైంగ్ > తెలుగు
5. తెలి + అగు = తెలుగు
6. తెల్ల + అగు = తెలుగు
7. తెన్ + ఉన్ + ంగ్ > తెనుంగు = తెలుగు
8. తేనె + అగు > తెనుగు = తెలుగు
9. త్రినగ > తెనుగు = తెలుగు
10. తెఱుక్కు > తెలుగు
11. తెళ్ + గు = తెలుగు

1. <u>తెళి + అగు = తెలుగు</u> : తెళి + (తెలియు + తేట) అగు = తెలుగు అని కొందరు విమర్శకులు వ్యుత్పత్తిని చెప్పారు. "కన్నడ కత్తురి, తెలుగు తేట, అరవం అధ్వాన్నం" అనే కన్నడ సామెత ఈ పద వ్యుత్పత్తికి ప్రధాన ఆధారం. ప్రతీ భాషకు ఆభాషకు నంబంధించిన భాషా సౌందర్యం వుంటుంది. అది ఎవ్వరూ కాదనడానికి వీలులేదు. మనం తెలుగు భాషని తేటతెలుగు భాషగా వీలుస్తాం. ఎవరి భాష వారికి తేటగానూ, గుబాళింపుగానూ, మధురంగానూ, తీయగానూ వుంటుంది. అందులో సందేహం లేదు. భాష బాగుండడం బాగులేకపోవడం అనేది ఆ వ్యక్తికి ఆయా భాషలతోడి పరిచయంబట్టి వుంటుంది. కాబట్టి ఈ వ్యుత్పత్తి అభిమాన పూర్వమేకాని సత్యసన్నిహితం కాదన్న విషయం మనం గ్రహించాలి.
2. <u>తిలల (నువ్వులు) వలె గోవులు (ఆవులు) కల దేశం</u> : తిలలవలె గోవులు వేలకొలది ఎక్కడ వుంటాయో ఆ దేశం తిలగు (> తెలుగు) దేశమని "ఆంధ్రవాఙ్మయ చరిత్రకారులు" కల్లూరి వెంకట నారాయణరావుగారు అభిప్రాయపడ్డారు. (పు.32) ఈ వ్యుత్పత్తి కూడా సరైందికాదు. ఇది దేశ వాచక వ్యుత్పత్తి. ఇది కేవలం కల్పిత వ్యుత్పత్తి.
3. <u>తేల్ + అగు = తెలుగు</u> : "తేల్" అనే నదీ ప్రాంతంలో కొంతకాలం నివసించి తర్వాత ఆంధ్రప్రదేశ్ ప్రాంతానికి ప్రజలు రావడం చేత ఆ ప్రజలు తెలుగు వారైవారని ఇంకొక వ్యుత్పత్తి. ఇది భౌగోళిక విశేషం వల్ల ఏర్పడిన వ్యుత్పత్తి. "తేల్" అనే నది తెలుగు దేశంలో లేదు. అంతేకాక

ప్రఖ్యాతమైందీ కాదు. అక్కడ వుండటం చేత ఆ పేరు వచ్చిందనడానికి సరైన ఆధారాలు లేవు.

"తేల" నదీవాదాన్ని ఆచార్య గంటి జోగిసామయాజిగారు (ఆంధ్ర భాషా వికాసము. పు.26) ఖండించారు.

4. <u>తలైంగ్ > తెలుగు</u> : "ఆంధ్ర సాహిత్య చరిత్ర సంగ్రహము" (పు.5)లో ఆచార్య ఖండవల్లి లక్ష్మీరంజనం తెలుగు పదానికి మరో వ్యుత్పత్తిని చెప్పారు. అతి ప్రాచీన కాలంలో బర్మాలో 'తలైంగ్' అనే జాతివారు నివసించేవారని, వీరే తెలుగు దేశానికి వచ్చి (తలైంగ్, తలేంగ్, జాతివారి నివాస భూమి తెలుంగు) తెలుగు వారయ్యారని అభిప్రాయపడ్డారు. ఈ 'తలైంగ్' పదమే తిల్లింగు, త్రిలింగ శబ్దాలకు మూలమని ఊహించారు (Prediction) కూడా. ఈ వాదాన్ని ఆరుద్రగారు, సమగ్రాంధ్ర సాహిత్యం (పు.25.26)లో సమర్థించారు. ధాతువు చివర ఏంగ్ > ఐంగ్ > ఏంగ్ గా మారివుంటుందనీ ఆరుద్రగారి అభిప్రాయం. తలైంగ్ లేదా తలేంగ్ నుంచి దీర్ఘ మధ్య రూపాలు ప్రాచీన తెలుగు భాషలో లేని కారణంగా ఈ వ్యుత్పత్తి కూడా సమంజసమైంది కాదు.

5. <u>తెలి + అగు = తెలుగు</u> : 'తెలి' అంటే స్వచ్ఛం. స్వచ్ఛమైన భాష కాబట్టి 'తెలుగు' అనే పేరు వచ్చిందని మరికొందరు విమర్శకులన్నారు. ఈ వాదం కూడా సరైంది కాదు.

6. <u>తెల్ల + అగు = తెలుగు</u> : తెల్ల + అగు అనే విధంగా పదవిభాగం కావించి తెలుగువారు తెల్లగా వుండటంచేత తెలుగు వారైనారని మరికొందరు విమర్శకులు కృత్రిమంగా వ్యుత్పత్తిని కల్పించారు. తెలుగువారందరూ తెల్లవారు కాదు కదా !

7. <u>తెవ్ + ఉవ్ + ంగ్ > తెనుగు = తెలుగు</u> : "తెలుగు పదం అర్వాచీనమనీ "తెనుగు" పదం ప్రాచీనమైంది కాబట్టి "తెనుగు" నుంచే "తెలుగు" పదం పుట్టిందని మారేపల్లి రామచంద్రశాస్త్రిగారు (1874-1951) అభిప్రాయపడ్డారు. శాస్త్రిగారు 1935లో "తెలుఁగు తోబుట్టువులు" అనే గ్రంధం రాశారు. ఇందులో "తెలుగు" శబ్దాన్ని గూర్చి తెవ్+ఉవ్+ంగ్ అనే విధంగా పద విభాగం చేసి తెనుంగ్ అయి తర్వాత తెలుంగు అనే పదం ఏర్పడిందని

తెలియజేశారు. అంతేకాక తెల్లగా వుండేవారి భాష తెలుగుభాష అనీ, తేటగా వుండే భాష తెలుగు భాష అనీ అర్థం చెప్పారు.

8. తేనె + అగు > తెనుగు = తెలుగు : 'తేనె' వలె మధురమైన భాష కాబట్టి (తేనె+అగు) తెనుగు అనే వ్యుత్పత్తిని చెప్పి, "తెనుగు" నుంచే "తెలుగు" పదం పుట్టిందని రాబర్ట్ కాల్డ్వెల్ గారు తెలిపారు.(A Comparative Grammar of the Dravidian Languages Page.27) ఏభాష అయినా ఆభాషా వ్యవహర్తలకు మధురంగా, తీయగా వుంటుంది. కాబట్టి విమర్శకులు ఈ వాదాన్ని ఖండించారు.

9. త్రినగ - తెనుగు - తెలుగు : 'త్రినగ' శబ్దం నుంచి 'తెనుగు' శబ్దం వచ్చిందని తర్వాత "తెనుగు" నుంచి 'తెలుగు' వచ్చిందని విమర్శకులు అభిప్రాయపడ్డారు. మహేంద్రం, శ్రీశైలం, కాళహస్తి అనే మూడుకొండల మధ్య వున్న ప్రదేశాన్ని త్రినగదేశమని అంటారు. త్రినగ శబ్ద వ్యుత్పత్తిని ఆచార్య చిలుకూరి నారాయణరావుగారు (ఆంధ్ర భాషా చరిత్రము పు.32) ఖండించారు.

10. తెలుక్కు > తెలుగు : కొంతమంది విమర్శకులు 'తెలుక్కు' నుంచి 'తెనుగు' శబ్దం వచ్చిందని పేర్కొన్నారు. తమిళంలో దక్షిణాన్ని 'తెలుక్కు' అని వ్యవహరిస్తారనీ తెనుగుదేశం దక్షిణదేశమై వుండడంచేత తెలుక్కు దేశమనీ, తెలుగు దేశమనీ, తెనుగు దేశమనీ, వ్యవహరించడం జరిగిందని వీరి ఉద్దేశం.

'తెలుక్కు'లోని 'లు'కారం ఉచ్చారణలో 'ల'కారంగా మారడానికి అవకాశం వుంది. లు > ల పరిణామం తెలుగుభాషలో సహజమే.

ఉదా॥ తమిళం - తెలుగు

తఱియాదు > తెలియదు

ముఱుంగ కాయలు > ములగకాయలు

ఈ రీతిగా 'లు'కారం 'ల'కారంగా మారినట్లే "తె లు క్కు" (తమిళం) "తెలుగు"గా మారిందని విమర్శకుల అభిప్రాయం.

హేతువాద (Rationalism) దృక్పథంతో బాగా పరిశీలిస్తే, పైన చెప్పిన

దేశీయ వ్యుత్పత్తులు ఏవీ సహేతుకమైన వాదాలు (Logical arguments) కావు అని స్పష్టమవుతుంది.

11. తెళ్ + గు = తెలుగు : మూలద్రావిడ భాషలో "తెళ్" అనే ధాతువు వుంది. దీనికి స్పష్టమగు, స్పష్టమైన, బుద్ధిగల, ప్రకాశమగు అనే అర్థాలు వున్నాయి. ఆ ధాతువు మీద "గు" అనే ప్రత్యయం చేరి తెళ్ + గు = తెలుగు అయిందని భాషావేత్తలు అనేకమంది అభిప్రాయపడ్డారు. తెలుగులోని తెలియు, తెలివి, తెలుపు, తెల్లన మొదలైన శబ్దాలు "తెళ్" ధాతువు నుంచి పుట్టినవే అన్న విషయం మనం మరచిపోకూడదు విరుగు, కరుగు, గొడుగు మొదలైన పదాల్లో "గు" ప్రత్యయం వుంది. తెలుగునకువున్న పై వ్యుత్పత్తుల్లో ఈ వ్యుత్పత్తి సమంజసంగా వుంది.

V తెలుగు పదం - శాసనాల్లో ప్రయోగాలు :

శాసనాల్లో నన్నయ తర్వాత తిలింగ, తెలింగ, తేలింగ, తైలాంగ, మొదలైన రూపాలతో తెలుగు పదం కనబడుతుంది. తెలుగు, తెలుంగ, తెలుంగు, ఈ పదాలన్నీ ఆంధ్రజాతి, దేశభాషా వాచకాలుగానే ఉపయోగించారు.

3. తెనుగు పదం - ప్రాచీనత, వ్యాప్తి, చరిత్ర :

I తెనుగు శబ్ద విచారం

II తెనుగు దిగ్వాచి

III తెనుగు శబ్దం - ప్రాచీన గ్రంథ ప్రయోగాలు

I. తెనుగు శబ్ద విచారం :

A. తెనుగు పదం - వ్యుత్పత్తులు :

i త్రినగ > తెనుగు

ii తేనె + అగు = తెనుగు

iii తెన్ > తెనుగు = తెనుగు

iv తెన్ + గు = తెనుగు

I. త్రివగ > తెమగు :

'తెనుగు' పదం 'త్రినగ' శబ్ద భవమని విమర్శకుల అభిప్రాయం. త్రినగాలు అంటే మూడు కొండలని అర్థం. శ్రీకాళహస్తి శిఖరం, శ్రీశైలం, శ్రీమహేంద్రగిరి

(గంజాంజిల్లా). ఈ మూడూ త్రినగాలనీ, వాటివల్ల ఆంధ్రదేశానికి త్రినగదేశమని పేరు వచ్చిందనీ అందువల్ల 'త్రినగ' పదం నుంచి 'తెనుగు' పదం ఏర్పడిందనీ విమర్శకుల అభిప్రాయం. తినగ > తిరిగిన > తి అనగా > తెనుఁగు > తెనుగు. తెలుగుదేశానికి త్రినగమనే వ్యవహారం ఎప్పుడూ ఎక్కడా లేదు. కాబట్టి ఈ రకమైన వ్యుత్పత్తి సహేతుకమైంది కాదు. ఇది కేవలం ఊహించి చెప్పింది మాత్రమే.

ii. తేనె + అగు = తెనుగు :

తేనె + అగు అనే శబ్దాల కూడికవల్ల 'తెనుగు' పదం ఏర్పడిందని "హిందూదేశపు లింగ్విస్టిక్ సర్వే" (Linguistic Survey of Ind'a) లో సర్‌జార్జి గ్రియర్సన్ గారు అభిప్రయాపడ్డారు. రాబర్ట్ కాల్డ్‌వెల్డ్ కూడా ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. తెనుగు భాష తియ్యని భాష కావడం వల్లనూ, శబ్దసామ్యం వల్లనూ గ్రియర్సన్, కాల్డ్‌వెల్డ్‌గార్లు ఈ రకమైన వ్యుత్పత్తిని కల్పించి వుంటారు.

iii. తెన్ > తెను > అగు = తెనుగు :

"తెన్" అనే పదం మీద ఒక అచ్చుచేరి 'తెను' అయిందనీ "తెనుగు" అంటే దక్షిణాదివారు అని కొందరు భాషావేత్తలు పేర్కొన్నారు. "తెన్" శబ్దానికి 'దక్షిణం' అనే అర్థం వుందనీ, దక్షిణాది అనే అర్థంలో "తెనుగు" శబ్దం ప్రయుక్తమై వుండవచ్చునని సి.పి. బ్రౌన్ తన తెలుగు - ఇంగ్లీషు నిఘంటువు (పు.547)లో తెలియజేశారు.

iv. తెన్ + గు = తెనుగు :

"తెన్" అనే పదానికి దక్షిణం అనే అర్థం మూల ద్రావిడ భాషలో వుంది. ఈ పదంతో కుఇ, కువి, కూబి, కోలామీ, గోండి, శబ్దాల్లోని 'కు' తో అభిన్నమైన 'గు' అనే ప్రత్యయం చేరి 'తెనుగు' శబ్దం ఏర్పడిందని విమర్శకుల అభిప్రాయం.

II. తెనుగు దిగ్వాచి :

"తెనుగు" శబ్దం దిక్కునుబట్టి వచ్చినదనేది ఒక సిద్ధాంతం. దిక్కుల్నిబట్టి కూడా దేశాల్ని, భాషల్ని వ్యవహరిస్తారు. తెనుగునాడు, తెనుగువాడు, తెనుగుమాట ఈ పదాలన్నీ "తెనుగు" నుంచి వచ్చినవే. 'తెన్' అంటే దక్షిణదిక్కు అని అర్థం. ఈ దిగ్వాచకంపై 'గు' అనే ప్రత్యయం చేరటం వల్ల "తెన్గు", తెనుగు అనే రూపాలు ఏర్పడ్డాయి. భారతదేశంలో ద్రావిడ భాషా కుటుంబానికి చెందిన "తెనుగుభాష", దక్షిణ ప్రాంతంలో వుండటం వల్ల దీనికీ పేరు వచ్చిందని ఈ వాదాన్ని చేపట్టినవారి

అభిప్రాయం. ఆచార్య గంటి జోగిసామయాజిగారు "ఆంధ్రభాషా వికాసము" (పుటలు. 33,34)లో తెనుగు దిగ్వాచి సిద్ధాంతాన్ని బలపరిచారు. ఈ వ్యుత్పత్తిని, ఆచార్య చిలుకూరి నారాయణరావుగారు "ఆంధ్రభాషా చరిత్రము" (పు.33)లో సహేతుకంగా లేదని ఖండించారు. అంతేకాక రావుగారు 'తెన్' దిగ్వాచి అనే సి.పి. బ్రౌన్ మొదలైనవారి వాదాల్ని కూడా తోసిపుచ్చారు.

III. తెనుగు శబ్దం - ప్రాచీన గ్రంథ ప్రయోగాలు :

గ్రంథ ప్రయోగాల్నిబట్టి చూస్తే 'తెలుగు' పదంకన్నా'తెనుగు' పదమే ప్రాచీనమైంది. ఎందుకంటే చాలా ప్రాచీనమైన తెలుగు సాహిత్యంలో 'తెనుంగు', 'తెనుగు' అనే రూపాంతరాలు మాత్రమే కన్పిస్తున్నాయి. 'తెలుగు' పదం కానరాదు.

1. రాజరాజ నరేంద్రుని (క్రీ॥శ॥ 1022-1062) ఆస్థానకవి అయిన నన్నయ, రాజరాజ నరేంద్రుడు తన్నడిగినట్లుగా తన భారతావతారికలో -

"జననుత కృష్ణ ద్వైపా
యనముని వృషభాభిహిత మహాభారతబ
ద్ధనిరూపితార్థమేర్పడఁ
దెనుఁగున రచియింపుమధిక ధీయుక్తి మెయిన్"

(ఆదిపర్వం - 16)

అనే పద్యంలో అర్ధబిందు పూర్వకమైన 'తెనుఁగు' శబ్దాన్ని ప్రయోగించాడు. నన్నయ 'న'కారాన్ని ప్రాసస్థానంలో ప్రయోగించాడు.

నన్నయ తన 'మహాభారతము'లో ------

"సారమతింగవీంద్రులు ప్రసన్న కథా కలితార్థయుక్తిలో
నారసిమేలునానితరు లక్షర రమ్యతనాదరింపనా
నారుచిరార్థనూక్తి నిధి నన్నయభట్టు తెనుంగునన్ మహా
భారత సంహితా రచన బంధురుఁడయ్యె జగద్ధితంబుగాన్"

(ఆదిపర్వం - 26)

అనే పద్యంలో పూర్ణబిందు పూర్వకమైన 'తెనుంగు' శబ్దాన్ని వాడాడు. తెనుఁగు, తెనుంగు ఈ రెండు పదాల్ని భాషా పరంగానే నన్నయ వాడాడు.

2. నన్నెచోడుని 'కుమార సంభవము'లో "తెనుంగు" పదానికి రెండు ప్రయోగాలు కనబడుతున్నాయి.

"మునుమార్గ కవిత లోకం
బున వెలయఁగ దేశికవితఁబుట్టించి తెనుం
గున నిలిపి రంధ్ర విషయం
బునఁజనఁజాళుక్యరాజు మొదలుగఁ బలువుర్"

(1-23)

"సరళముగాగ భావములు జానుఁదెనుంగున నింపు పెంపుతోఁ
బిరిగొన వర్ణనల్ ఫణితి పేర్కొన నర్థములొత్తిగిల్ల బం
ధురముగఁ బ్రాణముల్ మదు మృదుత్వర సంబునఁగందళింపన
క్షరములు సూక్తులార్యులకుఁగర్ణర రసాయన లీలఁగ్రాలగాన్"

(1-35)

నన్నెచోడుడు తెనుంగు పదాన్ని వాడాడు. నన్నయ, నన్నెచోడుడు ఇరువురూ తెలుంగు, తెలుగు రూపాల్ని ప్రయోగించలేదు.

3. పాల్కురికి సోమనాథుడు తెనుంగు, పదాన్ని భాషా వరంగా ప్రయోగించాడు.

"ఉరుతరగద్యపద్యోక్తుల కంటె
సరనమై పరగిన జానుఁదెనుంగు
చర్చింపగా సర్వసామాన్య మగుట"

(బసవ పురాణం: ఏపు.4)

4. తిక్కన, భారతావతారికలో తెనుంగుభాస, తెనుఁగు భాస, అనే పదాలు వాడాడు.

"హృదయాహ్లా చతుర్థమూర్జిత కథోపేతంబు నానారసా
భ్యుదయోల్లాసి విరాటపర్వమట యుద్యోగాదులుంగూడఁగాఁ
బదియేనింటిఁదెనుంగు బాస జనసంప్రార్థ్యంబులై పెంపునం
దుదిముట్టన్ రచియించు టొప్పుబుధసంతోషంబు నిండారఁగన్"

(విరాటపర్వం - 7)

సుందరయ్య గ్రంథాలయం
67,018

"తెనుఁగుబాన వినిర్మింపఁదివురుటరయ
భవ్య పురుషార్థతరుపక్వఫలముగాది
దీనికెడనియ్యకొని వేడ్కనూని కృతిప
తిత్వ మర్థించి వచ్చితిఁ దిక్క శర్మ"

(విరాటపర్వం - 18)

4. తెలుగు, తెనుగు శబ్దాలు - వరస్పర సంబంధం :

1. లకారం > నకారం (ల > న) గా మారడం :

2. నకారం > లకారం (న > ల) గా మారడం :

తెలుగు, తెనుగు శబ్దాలు రెండింటికి వరస్పర సంబంధం వుంది. శబ్ద పరిణామ ప్రకారం 'ల'కారం, 'న'కారంగానూ, 'న'కారం 'ల'కారంగానూ మారడానికి అవకాశముంది. ఎందుకంటే లకార, నకారాలు రెండూ దంతమూలీయాలు(Alveolars).

1. లకారం నకారం (ల > న)గా మారడం :

ఉదా॥	లచ్చి > నచ్చి	లంజ > నంజ
	లెగు > నెగు	లాంగలీ > నాగలి
	లేదు > నేదు	లావు > నావు
	లేత > నేత	లాగు > నాగు

2. నకారం > లకారం (న > ల)గా మారడం :

ఉదా॥	మునగ > ములగ	తెనగవాళ్ళు > తెలగవాళ్లు	
	మునుగు > ములుగు	సెనగలు > సెలగలు	
	మునుగోల > ములుగోల	చెనగు > చెలగు	
	తెనుగోళ్ళు > తెలుగోళ్ళు	జన్మం > జలమం	

తెలుగులో ల-న వరస్పర వినిమయం చాలా ప్రసిద్ధికెక్కిన వర్ణపరిణామం. తెలుగు, తెనుగు అనే రెండు విధాలైన మార్పులు సహజమైనవే.

5. తెలుగు - తెనుగు శబ్దాల్లో ఏది ప్రాచీనమైంది :

1. మన భాషకు తెలుగు భాష అనే పేరే జనవ్యవహారంలో చాలాకాలం

నుంచి ఎక్కువగా ప్రాచుర్యం పొందింది. అంచేత తెలుగు పదమే చాలా ప్రాచీనమైందని చెప్పవచ్చు. తమిళ, కర్ణాటక, ప్రాచీన శాసనాల్లో తెలుంగు అనే పదమే సుస్పష్టంగా కన్పిస్తుంది.

2. తమిళ వాఙ్మయంలో చాలా ప్రాచీనమైన 'అగత్తియం' అనే లక్షణ గ్రంథంలో 'తెలుంగం' అనే ప్రయోగం వుంది.

3. తమిళ, కర్ణాటక ప్రాచీన శాసనాల్లోనూ, ఆయాభాషా ప్రాచీన వాఙ్మయాల్లోనూ, ఆంధ్రుల ప్రసక్తి వచ్చిన ప్రతిచోట తెలుంగ, తెలుంగు శబ్దాలే వాడడం జరిగింది. కాని, తెనుగు శబ్దం ఎక్కడ కానరాదని ఆచార్య గంటిజోగి సోమయాజిగారు (ఆంధ్ర భాషా వికాసము : పు.20) అభిప్రాయపడ్డారు.

4. పాల్కురికి సోమనాథుడు 'బసవపురాణము'లో తెలుగు పదాన్ని ప్రయోగించాడు.

"గూర్చెదద్విపదలు గోర్కి దైవాఱం
దెలుగు మాటలనంగ వలదు వేదముల
కొలఁదియకాఁజూడుఁడిలనెట్టులనిన"

(బసవపురాణము : పు.4)

5. తిక్కన 'నిర్వచనోత్తర రామాయణము'లో ప్రాసస్థానంలో 'తెలుగు' పదం కనబడుతుంది.

"తెలుగు కవిత్వము చెప్పం
దలఁచిన కవి యర్థమునకుఁ దగియుండెడుమా
టలుగొని, వళులుంబ్రాసం
బులు నిలుపక, యోగిని బులిమిపుచ్చుట చదురే"

(1 - 7)

"అలవడ సంస్కృత శబ్దము
తెలుఁగుబడి విశేషణంబు తేటపడంగాఁ
బలుకువెడ లింగ వచనం
బులు భేదింపమికి మెచ్చు బుధజనముకృతిన్"

(1 - 7)

6. 13వ శతాబ్ధికి చెందిన మూలఘటిక కేతన 'ఆంధ్ర భాషా భూషణము'లో తెలుఁగు పదాన్ని ఉపయోగించాడు.

"తెలుఁగున గల భేధంబులు
దైలుగై సంస్కృతము చెల్లు తెఱఁగులుఁదత్సం
ధులును విభక్తులునయ్యె
యలఘు సమాసములుఁ గ్రియలునవి యెఱింగింతున్"

(ఆంధ్రభాషా భూషణము - 15)

7. 16వ శతాబ్ధికి చెందిన బాలసరస్వతి "తెలుగు" శబ్దాన్ని ప్రాసఘటితంగా తన గ్రంధాది పీఠికలో "తెలుఁగున్ వ్యాకరణంబు" అని వాడాడు.

8. ఆరుద్రగారు "తెలుగు" శబ్ధమే ప్రాచీనమైందని "సమగ్రాంధ్ర సాహిత్యం"లో చెప్పారు.

9. వ్యుత్పత్తి పరంగా పరిశీలిస్తే "తెలుగు" శబ్ధమే ప్రాచీనమైందని "తెలుగు వ్యుత్పత్తి" కోశం (సంపుటి 4. పు.130-131) కూడా నిరూపించింది.

6. తెలుగు > తెనుగు :

భాషా వ్యవహర్తలనేకులు "తెలుగు"అని వ్యవహరిండం వల్లనూ, చాలా ప్రాచీనకాలంనుంచి ఇతర భాషా శాసనాల్లో "తెలుగు" పదానికే ఎక్కువ వ్యాప్తి వుండడం వల్లనూ, "తెలుగు" పదమే చాలా ప్రాచీనమనీ, దానినుంచే "తెనుగు" పదం పుట్టిందని మనం నిర్ధారించవచ్చు.

3. ప్రాఙ్నన్నయ యుగ భాషా స్వరూపం

నన్నయకు పూర్వ యుగాన్ని ప్రాఙ్నన్నయ యుగం (Pre-Nannaya age) అని పిలుస్తారు ప్రాక్ + నన్నయ = ప్రాఙ్నన్నయ 'ప్రాక్' అంటే పూర్వ కాలమందు అని అర్థం. క్రీ.పూ. 200 నుంచి క్రీ.శ. 1000 వరకు గల కాలాన్ని ప్రాఙ్నన్నయ యుగంగా వ్యవహరిస్తారు. నన్నయకు పూర్వం అనేకమంది రాజులు, సామంత రాజులు, ధనవంతులు శాసనాలు వేయించారు. జైత్రయాత్ర చేసి కొత్త భూభాగాన్ని తాను సంపాదించినప్పుడో, లేదా అగ్రహారాన్ని దానం చేసినప్పుడో, లేదా మత విషయాల్ని, ధార్మిక విషయాల్ని తెలియజేయాలన్నప్పుడో లేదా మరో ఏదో కారణంగా రాజులు, సామంతరాజులు, శ్రీమంతులు శాసనాలు వేయించారు. ఈ శాసనాలు రెండు రకాలుగా కన్పిస్తున్నాయి. ఒకటి శిలా శాసనాలు, రెండు తామ్రశాసనాలు. సుప్రసిద్ధ భాషా శాస్త్రజ్ఞుడు డా। బూదరాజు రాధాకృష్ణ ప్రాఙ్నన్నయ యుగంలోని 269 శిలా తామ్రశాసనాల్ని సునిశితంగా పరిశీలించి సోపపత్తికంగా ఈ యుగంలోని భాషా స్వరూప స్వభావాల్ని తెలియజేశారు.

ప్రాఙ్నన్నయ యుగంలోని శాసనాల స్వరూపాల్ని బట్టి భాషా శాస్త్రజ్ఞులు ఈ యుగాన్ని ప్రధానంగా రెండు భాగాలుగా వర్గీకరించారు. క్రీ.పూ. 200 నుంచి క్రీ.శ. 575 వరకు గల కాలాన్ని తొలిదశ అంటారు. (Early stage) దీనినే ప్రాకృత సంస్కృత శాసన భాషా యుగం అని కూడా వ్యవహరిస్తారు. క్రీ.శ. 575 నుంచి క్రీ.శ. 1000 వరకు గల కాలాన్ని మలిదశ (Later Stage) అని అంటారు.

క్రీ.పూ. 200 నుంచి క్రీ.శ. 5, 6 శతాబ్దాల వరకు వున్న తెలుగు శాసనాలు ప్రాకృత, సంస్కృత భాషల్లోనే వున్నాయి. ఆ ప్రాకృత సంస్కృత శాసనాల్లో అక్కడక్కడ తెలుగు వ్యక్తి నామాలు, గ్రామ నామాలు, సంఖ్యా వాచకాలు, విశేషణాలు మొదలైనవి చోటు చేసుకున్నాయి.

క్రీ.శ. 575లో కడపజిల్లా కమలాపురం తాలుకా ఎర్రగుడిపాడులోని చెన్నకేశవస్వామి ఆలయంలో 'ఎరికల్ ముత్తురాజు' వేయించిన శాసనమే తెలుగులో మొట్టమొదటి శాసనంగా పరిగణిస్తున్నారు. ఇది వచన శాసనం.

మొట్టమొదటి తెలుగు శాసనంలోని భాష ఇది. 'స్వస్తిశ్రీ ఎరికల్

ముత్తురాజుల్లకుణ్ణి కాళ్ళు(ని) వబుకాను ఇచ్చిన వన్నన దుజrయ రాజుల ముత్తురాజులు నవప్రియ ముత్తురాజులు వల్ల వదుక రాజులు నక్షి కాను ఇచ్చి(న) వన్నన్న కొట్టంబుపాఱకుకుణ్ణి కాళ్ళుళ ఇచ్చిన వన్నన ఇరివదియాదినాల్కు మఱున్తుఱ్ఱునేల.....'

ఈ శాసనంతోనే తెలుగు శాసన భాషా యుగం ప్రారంభమైందని చెప్పవచ్చు.

క్రీ.శ. 848 ప్రాంతం నాటి వండరంగని అద్దంకి శాసనం మొట్టమొదటి తెలుగు పద్యశాసనం. ఇది తరువోజ ఛందస్సులో వుంది. క్రీ.శ. 898 నాటి యుద్ధమల్లుని బెజవాడ శాసనంలో కవిత్వ పద్ధతి కనిపిస్తుంది. ప్రాఙ్నన్నయ తెలుగు భాషా స్వరూప స్వభావాల్ని తెలుసుకోవడానికి పరమ ప్రామాణికమైన ప్రధానమైన ఆధారాలు శాసనాలు మాత్రమే. శాసనాల్లోని భాషాధ్వనులు, వర్ణాలు, సమాసాలు, ఛందోవిశేషాలు, ధాతు ప్రత్యయ నిర్మాణం, పదరచన, వాక్యవిన్యాసం, సర్వనామాలు, వ్యక్తులనామాలు, గ్రామనామాలు, సంఖ్యావాచకాలు, క్రియలు, విభక్తులు, పదజాలం మొదలైన వాటిని ఆధారంగా చేసుకుని ప్రాఙ్నన్నయ యుగ భాషా స్వరూపాన్ని దాని పరిణామ వికాసాన్ని తెలుసుకోవచ్చు

ప్రాచీనాంధ్ర శాసనాలు - తెలుగు భాషా విశేషాలు :

1. **ప్రాఙ్నన్నయ యుగ ధ్వనులు :**
   - i. వర్ణాలు
   - ii. ఐ వర్ణం
   - iii. వలపల గిలక (r)
   - iv. పదాది సరళాలు
   - v. అనుస్వారం
   - vi. సాధుశకట రేఫలు
   - vii. ఱ, ళ లప్రయోగం
   - viii. తాలవ్యీకరణం (Palatalisation)
   - ix. పదాల సంస్కృతీకరణం
   - x. స్థ సంయుక్తాక్షరం
   - xi. వర్గ పంచమాక్షరాలతో కూడిన సంయుక్తాక్షరాలు

xii. రేఫేతర పదాది సంయుక్తాక్షరాలు

xiii. పదాది యవలు

2. నాగబు పదవివరణ

3. సంధులు (Morpho - Phonemic Change)

4. సమాసాలు (Compounds)

5. ఛందో విశేషాలు

6. సముచ్ఛయం (Conjunction)

7. విశేషణాలు (Adjectives)

8. సర్వనామాలు (Pronouns)

9. వ్యక్తుల నామాలు

10. గ్రామనామాలు

11. సంఖ్యా వాచకాలు (Numbers)

12. క్రియలు (Verbs)

13. విభక్తులు (Cases)

14. ఔపవిభక్తికాలు (Augments)

15. పదజాలం (Vocabulary)

16. వచనం (Number)

17. వాక్యనిర్మాణం (Syntax)

18. వ్యావహారిక తెలుగు పదాలు (Colloquial Telugu Words)

1. ప్రాబ్బన్నయ యుగ ధ్వనులు

i. వర్ణాలు

ప్రాబ్బన్నయ యుగ శాసనభాషలో దేశ్య వర్ణమాలలోని వర్ణాల సంఖ్య ముప్పైమూడు. ఇందులో అచ్చులు పది. హల్లులు ఇరవై మూడు.

అ. అచ్చులు : 10 (Vowels)

అ ఆ ఇ ఈ

ఉ ఊ ఎ ఏ ఒ ఓ

ఆ. హల్లులు : 23 (Consonents)

క, గ, ఙ

చ, జ, ఞ

ట, డ, ణ

త, ద, న

ప, బ, మ

య ర (ఱ) ల ళ వ

స హ ఱి

పై ధ్వనులకు సంబంధించి కొన్ని ముఖ్యమైన విశేషాలు :

అ. అయ్, అవ్‌లతో భేదకత్వం లేని ఐ, ఔ లు ప్రత్యేక వర్ణాలు కావు.

ఆ. ఋు, ఋూ, ఌ, ౡ లకు శాసనభాషలో ప్రయోగం లేదు.

ఇ. చ, జ లు చ, జ లకు స వర్ణాలు (Allophones)

ఈ. 'చ' ఆనాటి భాషలో వుంది. అయితే ప్రత్యేక లేఖన చిహ్నం లేదు 'త్స' లేఖనం ద్వారా సూచించారు.

ఉదా మొడత్స

ఉ. 'ఞ' కారం నకారానికి సవర్ణం.

ఊ. ఱి, ఱు లు రెండూ చారిత్రక కాలంలో తమ వర్ణత్వాన్ని కోల్పోయాయి.

ఋు. ఖ, ఘ, ఠ, ధ, ధ, ఫ, భ, శ, ష మొదలైన వర్ణాలు సంస్కృత ప్రాకృత భాషల ప్రభావం వల్ల తెలుగు భాషలోకి ప్రవేశించిన వర్ణాలు.

ii. ఱి వర్ణం

ద్రావిడ భాషలకే పరిమితమైంది ఈ 'ఱి' వర్ణం. ప్రాఙ్నన్నయ యుగంలో 'ఱి' అనే అక్షరం కనిపిస్తుంది ఇది ఇప్పటికీ తమిళ భాషలో వుంది. ఈ వర్ణం క్రమక్రమంగా తెలుగు భాషలో లోపించింది. తెలుగులో 'ఱి' కార స్థానంలో 'డ' కారం రేఫ కూడా కనిపిస్తుంది.

అ. ఱి- డ గా మారడం :

శాసనంరూపం	నేటి రూపం
ఱిచ్చివారు	డచ్చివారు

మలిసి	మడసి
ఏటివేళు	ఏదువేలు
రామవిభుతోటినెడరిన్	రామవిభుతోడనెడరిన్

ఆ. టి - ర గా మారడం :

శాననంరూవం	నేటిరూపం
చూట్లి	చూర్లు
బారనాశిటిచ్చిన	భారనాశ్రవ్చిన

iii. వలవల గిలక (ఱ)

నన్నయకు పూర్వం, వదానికి ఉత్తర భాగంలో వలవలగిలక చోటుచేసుకుంది. నేడు వలపల గిలక వున్నచోట్ల పూర్వాక్షరానికి ద్విత్వం వస్తుంది. పూర్వం దీన్ని రేఫకు బదులుగా వాడేవారు. దీని గుర్తు 'ఱ'- ఇది 'న్' (ద్రుత) రూపం.

శాననంరూవం	నేటిరూవం
కాత్తి ఱ కేయుణ్ము	కార్తికేయుండు
పాత్తి ఱ వేంద్రాన్	పార్థివేంద్రాన్
కామినీభుజంగమాత్తా ఱణ్ము	కామినీభుజంగమార్తాండ
స్వగ్గ ఱ	స్వర్గ
శమ్మ ఱ	శర్మ

iv. వదాది వరళాలు

ప్రాబ్నన్నయ యుగంలో పదాది సరళాలు కన్పిస్తున్నాయి. ప్రాచీన ద్రావిడ భాషలో పదాదిలో సరళాలు కన్పించవు.

అ. పదాది పరుషాల్ని సరళీకరించడం వల్ల-

ఉదా॥ దీని - తేని

ఆ. వర్ణ వ్యత్యయం వల్ల-

ఉదా॥ దాని - అదు

v. అనుస్వారం

ప్రాబున్నయ యుగ శాసనాల్లో వర్గ పంచమాక్షరం కానీ దానికి బదులు అనుస్వారం రాయడం కానీ కన్పిసుంది.

ఉదా॥ పణ్డా, కంగూర

కొన్నిచోట్ల ఒకే పదంలో

అనుస్వారమూ, వర్గపంచమాక్షరమూ రెండూ కన్పిస్తాయి.

ఉదా॥ నాంణ్ము

vi. సాధుశకట రేఫలు

నన్నయకు పూర్వం శాసనాల్లో శకటరేఫ ప్రయోగం వుంది. నేడు శకటరేఫ (ఱ)కు బదులుగా సాధురేఫ (ర)ను ఉపయోగిస్తున్నారు.

శాసనరూపం	వేటిరూపం
ఆఱ్లపఱ్ఱు	ఆర్లపర్రు
తూఱ్పు	తూర్పు
నిట్టఱుల	నిట్రుజుల

vii. ఐ, ళ లప్రయోగం

శాసనాల్లో వున్న ఐ, ళల ప్రయోగాల స్థానే నేడు న, ల ప్రయోగాలు కన్పిస్తున్నాయి.

అ. ఐ - వ గా మారటం :

శాసనరూపం	వేటిరూపం
ఆణతి	ఆనతి
గొణిన	గొనిన
ఎఱ్ఱిది	ఎనిమిది
మల్ల అయ్యణ	మల్ల అయ్యన

ఆ. ళ - ల గా మారటం :

శాసనరూపం	వేటిరూపం
సంవత్సరంబుళు	సంవత్సరంబులు
ప్రసాదంబుళు	ప్రసాదంబులు
చెఱువుళు	చెఱువులు
వేళ్ళు	వేల్లు

viii. తాలవ్యీకరణం (Palatalisation)

తాలవ్యాచ్యులకు ముందున్న పదాది ద్రావిడ 'క' వర్గం, తెలుగు భాషలో 'చ' కారంగా మారటాన్ని తాలవ్యీకరణం అంటారు. మూలద్రావిడ భాషలో తాలవ్యాచ్యులు (Palatalisation Vowels or Front Vowels) అయిన ఇ, ఈ, ఎ, ఏ లతో కూడిన 'క' కారం తెలుగులోకి వచ్చేటప్పుడు 'చ' కారంగా మారుతుంది. కన్నడ భాషలోని ఆది కకారం తెలుగులో తాలవ్యీకరణం జరిగి 'చ' కారంగా మారింది.

ఉదా॥	కెఱయ్ - చెఱువు	కిఱు - చిఱు
	కెయి - చెయి	కీఱు - చీఱు
	కెయ్ - చెయ్	కివి - చెవి
		కిళి - చిలుక

ix. పదాల వంస్కృతీకరణం

శాసనాల్లో తెలుగు పదాలకు సంస్కృతీకరణం కూడా జరిగింది. 'చేంబ్రోలు' అనే తెలుగు పదాన్ని తామ్రపురీ అనీ, శోణపురీ అని శాసనాల్లో ఉపయోగించారు. 'కొలను' అనే గ్రామనామాన్ని సారసపురీ అని సంస్కృతీకరించిన ఉదాహరణలు సంస్కృత శాసనాల్లో కనిపిస్తున్నాయి.

x. 'స్న' వంయుక్తాక్షరం :

దంత్య నకారంతో కూడిన 'స్న' అనే సంయుక్తాక్షరం శాసనభాషలో కన్పిస్తుంది.

ఉదా॥ తాన్నికొన్న, జేగొన్నమ్, పాతకున్న.

ఇందులోని 'స్న' అనే సంయుక్తాక్షరం తర్వాత కాలంలో న్న గానూ, (బిందు పూర్వక డు వర్గం) ండు గానూ మార్పు చెందింది.

ఉదా॥ అవన్న - వాన్న - వాండు - వాఁడు

xi. వర్గ వంచమాక్షరాలతో కూడిన వంయుక్తాక్షరాలు :

వర్గ పంచమాక్షరాలతో కూడిన నంయుక్తాక్షరాలు శాసనాల్లో వున్నాయి. వీడు మనం వీటిని పూర్ణబిందువుకు ముందు వుపయోగిస్తున్నాం.

శావవరూవం	వేటిరూవం
చిన్తగున్న	చింతగుంట
ఏళుచుణ్ణి	ఏలుచుండి
కట్టిక్చి	కట్టించి
వణ్ణరఙ్గంబచ్చి	పండరంగంవంచి

xii. రేఫేతర పదాది సంయుక్తాక్షరాలు

వర్ణ వ్యత్యయం, అచ్చంకోచం మొదలైన కారణాల వల్ల తెలుగులో పదాదిన ఏర్పడి సంయుక్తాక్షరాలు క్రీ.శ. 4, 5 శతాబ్దాల నుంచీ శాసనాల్లో కన్పిస్తున్నాయి.

ఉదా॥ క్టొచ్చె

పై రూపం 7వ శతాబ్ది నాటికి రేఫ యుక్తంగా మార్పు చెందింది.

ఉదా॥ క్రొచ్చె

7వ శతాబ్దం నుంచీ శాసన భాషలో పదాది సంయుక్తాక్షరాల్లో రేఫరహిత రూపాలు కూడా వున్నాయి.

ఉదా॥ గొచ్చి (గ్రొచ్చి)
పప్పు (ప్రప్పు)

xiii. వదాది యవలు

పదాది 'య' కారం, క్రీ.శ. 5వ శతాబ్దం నుంచీ, పదాది 'వ' కారం క్రీ.శ. 9వ శతాబ్దం నుంచీ కన్పిస్తున్నాయి.

ఉదా॥ యల్లమ్మ (ఎల్లమ్మ)
వుద్దిని (ఉద్దిని)

ప్రాఙ్నన్నయ యుగ శాసనభాషలో కనిపించే ధ్వని విశేషాలు ఇవి.

2. నాగబు వద వివరణ :

క్రీ.శ. 1వ శతాబ్దానికి చెందిన శాతవాహనుల కాలంనాటి అమరావతీ స్థూపం (గుంటూరు జిల్లా సత్తెనవల్లి తాలూకా) లో 'నాగబు' అనే పదం శాసనాల్లో తొలి తెలుగు పదమని మొట్టమొదటి సారిగా ప్రముఖ విమర్శకులు వేటూరి ప్రభాకరశాస్త్రి గారు గుర్తించారు. ఇందులో 'నాగ' శబ్దం సంస్కృతం 'బు' అనేది అమహద్వాచక ప్రథమైక వచన ప్రత్యయమైన 'ము' వర్ణానికి రూపాంతరం. నాగబు పదం కాక "నాగబుధి", "నాగబోధి" అనే మాటలు ప్రాకృత శాసనాల్లో కన్పిస్తున్నాయి. "నాగబు" అనేది "నాగబుధి"లోని ఒక భాగం కావచ్చునని కొంతమంది భాషావేత్తలు అభిప్రాయ పడుతున్నారు. ఏది ఏమైనా ఈ విషయం ఉత్తమ పరిశీలన వల్ల మాత్రమే నిగ్గు తేలుతుంది.

'ము వర్ణమునకు మాముడియేనింబూర్ణ బిందుపూర్వక బువర్ణంబేని విభాషనగు' (చిన్నయసూరి-బాలవ్యాకరణం-తత్సమ పరిచ్ఛేదం-42) అనే సూత్రం వల్ల 'నాగము' శబ్దం; నాగమ్ము, నాగంబు అనే రూపాలు ఏర్పడతాయి.

'నాగంబు'లోని బు వర్ణానికి ముందు గల బిందువు లోపించి 'నాగబు' అవుతుంది. భాషాశాస్త్రకారుల అభిప్రాయం ప్రకారం 'బు' అనేది తెలుగు ప్రత్యయం. ఈ విషయంలో విమర్శకుల్లో ఎవరికీ ఎటువంటి భేదాభిప్రాయాలు లేవు. ఇది ంబు, 'ము', 'మ్మూ', 'మ్బు' అనే రూపాలుగా కన్పిస్తుంది.

శాతవాహనుల కాలంనాటి వెండి నాణాల మీద ఒక పక్క తెలుగులోనూ, మరోపక్క ప్రాకృతంలోనూ రాయబడి వుండేది. ఆనాటి ఒక నాణెం మీద వున్నట్టు పరిశోధకులు నిర్ణయించిన ఈ కింది తెలుగు వాక్యం గమనించండి.

('అరహిణిష వాహిట్టి మాకనషతిరుహాతకణిష')

3. సంధులు (Morpho - phonnemic change) :

ప్రాఙ్నన్నయ యుగంలో అచ్సంధులు, హల్సంధులు రెండూ చోటు చేసుకున్నాయి.

1. అచ్సంధులు :

i. అత్సంధి :

పదాంతంలోని అత్తు సంధి కొన్నిచోట్ల స్థిరంగా వుండడం, మరికొన్నిచోట్ల లోపించటం శాసనాల్లో కన్పిస్తుంది. శాసనాల్లో యడాగమ రూపాలు కూడా వున్నాయి.

ఉదా॥ ఇడ్డట్లు (సంధి జరిగిన రూపం)
పన్నన ఇరవది (విసంధి రూపం)
కలయన్త (యడాగమ రూపం)

ii. ఇత్సంధి :

ఇత్సంధిలో సంధి జరిగిన రూపాలూ, విసంధి రూపాలూ, యడాగమ రూపాలూ శాసనభాషలో కనిపిస్తున్నాయి.

ఉదా॥ శ్రీకెలన్ (సంధి జరిగిన రూపం)
ఇరువదియది ఏను (విసంధి రూపం)
ఇరువదియాదినాల్కు (యడాగమ రూపం)

iii. ఉత్సంధి :

ఉత్సంధిలో కూడా సంధి జరిగిన రూపాలూ, విసంధి రూపాలూ, యడాగమ రూపాలు కనిపిస్తున్నాయి.

ఉదా॥ ఉర్లందు (సంధి జరిగిన రూపం)

రేవాఱ్ఱు ఏళవ్ (విసంధి రూపం)

వారు యిఱ్ఱి కాను (యడాగమ రూపం)

II. హల్సంధులు :

i. గసడదవాదేశం :

నన్నయకు పూర్వం శాసనాల్లో గసడదవాదేశం నిత్యంగానూ, వైకల్పికంగానూ కన్పిస్తుంది.

ఉదా॥ పణి - సేసిన (సంధి జరిగిన రూపం)

రెండు - తోటలు (విసంధి రూపం)

ii. ద్రుత సంధి :

ప్రారంభంలో శాసనభాషలో ద్రుత సంధి వైకల్పికంగానూ, తర్వాత బహుళంగానూ, కన్పిస్తుంది. ద్రుతం మీద యడాగమం, వడాగమం చేసిన రూపాలు కూడా శాసనాల్లో వున్నాయి.

ఉదా॥ విషయంబు - యేలు (విషయంబు + ఏలు)

రట్టి గుడియు - వుద్దిని (గుడియన్ + ఉద్దిని)

iii. విరూప సంధి :

కొన్ని సందర్భాల్లో తెలుగు పదాలకు సంస్కృత పద్ధతిలో సంధి చేయడం, తత్సమ శబ్దాలకు తెలుగు పద్ధతిలో సంధి చేయడం అక్కడక్కడ కన్పిస్తుంది.

ఉదా॥ మన్యణ్ణ (మన్ని - అణ్ణ) యణాదేశం

నీలీశ్వర (నీల - ఈశ్వర) - గుణసంధికి బదులుగా వరరూప సంధి రావటం

iv. పదాంత సంధి :

పదాంత సంధి కూడా శాసనభాషలో కనిపిస్తుంది.

ఉదా॥ చెఱ్ఱెఱువ (చెన్ + చెఱువ)

4. సమాసాలు (Compounds):

ప్రాఙ్నన్నయ యుగ శాసనాల్లో మిశ్రసమాసాలు, వైరిసమాసాలు కన్పిస్తున్నాయి.

i. దేశ్య తత్సమ మిశ్రమ రూపాలు :

ఉదా॥ అమృతపడి, పొర్కుఖరామ

ii. దేశ్య తద్భవ మిశ్రమ రూపాలు :

ఉదా॥ కణ్ణసామి, మొగమాడువు

iii. తత్సమ తద్భవ మిశ్రమ రూపాలు :

ఉదా॥ ఘనరాచమణి, లోహదణ్ణు

iv. తత్సమ తద్భవ దేశ్యాలు :

ఉదా॥ వేణవోజన్ను, దేవొనొజ్జలకూ

5. ఛందస్సు :

నన్నయకు పూర్వం శాసనాల్లో తరువోజ, సీసం, మధ్యాక్కర, కందం, చంపకమాల, ఉత్పలమాల, ఆటవెలది, తేటగీతి మొదలైన ఛందో విశేషాలు చోటుచేసుకున్నాయి. శాసనాల్లో వున్న పద్యాలన్నీ దాన ధర్మాలు మొదలైన విషయాలకు సంబంధించినవి.

6. సముచ్చయం (Conjunction) :

నన్నయకు పూర్వం శాసనాల్లో సముచ్చయార్థక పదాంశం అనేక రూపాలతో కన్పిస్తుంది.

ఉదా॥ అన్నియు, కళాకణ్ముగుమ్, గుళ్ళువు, నాలును, కోటియి, గుడియిని, గుడియింని, దేవొనొజ్జలకూ, ఎప్పుడూనూ, మఱియును, ఐయుము, కలరేనియు.

7. విశేషణాలు (Adjectives) :

విశేషణాల్లో అనేక రకాలు కన్పిస్తున్నాయి.

i. ప్రాబున్నయ యుగంలో ఒక నామ పదం మరో నామపదానికి పూర్వం వుండడం వల్ల విశేషణం కావడం వుంది.

ఉదా॥ ఉరువు - వల్లి, చిట్టేరు

ii. గుణవాచక విశేషణాలు విశేష్యాలకు పూర్వం వస్తాయి.

ఉదా॥ నల్లరాయి, పచ్చిపాలు

iii. ము వర్జకాంత పదాల్లోని 'ము' ప్రత్యయ స్థానంలో 'పు' చేరి అవి విశేషణాలుగా ప్రవర్తిస్తాయి.

ఉదా॥ వేపూరు, కట్టెపుదుర్గము, దక్షిణపు వలస

iv. 'లజంత' నామ పదం మీద 'అజాది' నామ పదానికి పూర్వం 'టు' గాగమం, వచ్చి విశేషణ రూపం ఏర్పడుతుంది :

ఉదా॥ ఇరుకుటూరి

v. భూతకాలిక ధాతుజ విశేషణాలు :

ఉదా॥ ఇచ్చిన, ఉపేక్షించిన

vi. తద్ధర్మార్థక విశేషణాలు :

ఉదా॥ మనువాణ్ణి

vii. వ్యతిరేకార్థక విశేషణాలు :

ఉదా॥ పెట్టనివారు, కొలదిలేని

viii. విశేషణాత్మక పదబంధాలు :

నామవాచకానికి 'అగు' ధాతుభూతకాలిక విశేషణ రూపమైన 'అయిన' చేరిన విశేషణాత్మక పదబంధాలు కూడా కన్పిస్తాయి.

ఉదా॥ ఉత్తమోత్తమున్నయిన్

xi. సంఖ్యావాచక విశేషణాలు :

అగు, అవుచేరి పూరణార్థకాలైన సంఖ్యావాచక విశేషణాలు కన్పిస్తాయి. పదియేడగునేణ్ణి, మూణ్ణవునడవు. 'అవ' ప్రత్యయం అక్కడక్కడ కన్పిస్తుంది.

8. సర్వనామాలు (Pronouns) :

నన్నయకు పూర్వం శాసనాల్లో సర్వనామాలు కన్పిస్తున్నాయి.

i. ఉత్తమ పురుష బోధక సర్వనామరూపాలు :

ఉదా॥ ఏ, నే, నా, నాకు.

ii. మధ్యమ పురుష సర్వనామ రూపాలు :

ఉదా॥ నీవు, నీ

iii. ప్రథమ పురుష సర్వనామ రూపాలు :

ఉదా॥ వాన్ను, వాణ్ణి, వాని, అతణ్ణి, అతని, వీని, వీన్ని, వారు, వారల, వీరి, వీరల, అది, దానిక, ఇది, దేని, తేని.

iv. ఆత్మార్థక సర్వనామ రూపాలు :

ఉదా॥ తాన్, తమ, తమ్ము

v. ప్రశ్నార్థక సర్వనామ రూపాలు :

ఉదా॥ ఎవ్వడ్, ఎవ్వర్, ఎవ్వి.

9. వ్యక్తుల నామాలు :

ప్రాచ్యన్నయ యుగంలో వ్యక్తుల పేర్లు కన్పిస్తున్నాయి.

శాసన రూపం	నేటి రూపం
తూక్కన్ శమ్మ ౯	దుర్గశర్మ
పాణ్ఢరాంగః	పండరంగడు
కలివమ్మ ౯	కలివర్మ
దోణశమ్మ ౯	ద్రోణశర్మ
దామోదరశమ్మ ౯	దామోదరశర్మ
కుప్పనయ్య	కుప్పయ్య
కట్టియ	కటయ్య

10. గ్రామనామాలు :

శాసనాల్లో తెలుగుదేశంలోని ఊర్లపేర్లు కన్పిస్తున్నాయి.

ఉప్పయిపాడు	ఉప్పక్‌టూరు	
గొల్లపూడి	గొట్టిబ్రోయి	
కొప్పఱ్ఱు	అరువిల్లి	
గుంటూరు	తిమ్మాపురం	
తాడికొండ	అంగలూరు	
బంగినపల్లి	గణశాల	(ఘంటశాల)
ఉరుపుపల్లి	భవిటిపాఱు	(బవిటిపర్రు)
సారపల్లి	పర్చుఱ్ఱు	(పామర్రు)
వేపూరు	ఇఱ్ఱుల కొఱ	(ఇర్రులకోడు)
పాణ్ఢూర	కాకణ్ఢివాడ	(కాకినాడ)

11. వంఖ్యావాచకాలు (Numerals) :

శాసనాల్లో సంఖ్య వాచకాలు చోటుచేసుకున్నాయి.

ఒకటి : ఒకొటి, వకొట్టి, ఒక, ఒణ్ము, ఒరుల్, మున్నగు రూపాలు నన్నయకు పూర్వం కన్పిస్తున్నాయి.

రెండు : రెణ్ము, రెంటికి, ఇరు, ఇన్, ఇన్నది, ఇరవది, ఇరువతియది, ఇద్దరు, ఇరువురు అనే రూపాలు వున్నాయి.

మూడు : మూన్ము, మూను, మాణ్ము, మూడ్, మూటికి, మూణ్టికి, మున్నూరు, మూనూర, ముమ్మడి, మువ్వుర అనే రూపాలు వున్నాయి.

నాలుగు : నాల్కు, నాలువు, నాలు, నల్వురు అనే రూపాలు కన్పిస్తున్నాయి.

ఐదు : నన్నయకు పూర్వం శాసనాల్లో ఏను రూపం కన్పిస్తుంది.

ఆరు : ఆఱు, అఱువది, ఆర్వురు, అనే రూపాలున్నాయి.

ఏడు : ఏఱు , ఏడు రూపాలున్నాయి.

ఎనిమిది : ఎఱ్ఫై, ఎఱుంబొది, ఎనుబొది, ఎణ్క, ఎన్మిది, ఎనమణ్ణకును అనే రూపాలున్నాయి.

తొమ్మిది : తోంభ, తొంభ

పది : పది, పదనూఱ్వు

నూరు : నూర, నూఱు, నూట, నూఱింటికి, నూర్వురు.

వేయి : వెయి, వేయి, వెయ్యి, వేయు, వేల్, వేవురు, వేవ్రు, వేగురు, వేగవిలాళు అనే రూపాలు ప్రాబున్నయ యుగంలో కన్పిస్తున్నాయి.

12. క్రియలు (Verbs) :

నన్నయకు పూర్వయుగంలో తెలుగు శానన భాషలో క్రియలు మూడు రకాలు.

అ. పామాన్య క్రియలు : ఇవి దేశ్యాలు ఏక ధాతుకమైన 'అగు' లాంటివి.

ఉదా॥ అగు, అమ్ము.

ఆ. వంకీర్ణ క్రియలు :

నామ ప్రాతివదికలైన క్రియాకారక ప్రత్యయం చేరి ఏర్పడినవి. ఇవి అన్యదేశ్యాల్లోనూ, దేశ్యాల్లోనూ వున్నాయి.

ఉదా॥ కట్టించి, చెల్లించు, అనుభవించు, ఉదయించు.

ఇ. సమవ్రక్రియలు :

సమస్త క్రియలు మరల రెండు రకాలు.

i. క్రియా ప్రాతిపదికమీద మరోక్రియా పదాంశం చేరి ప్రత్యేకార్థాన్ని ఇచ్చేవి ఒక రకం సమస్త క్రియలు.

ఉదా॥ ఏఱుచున్ని, నడవంగల, కట్టబడిన

ii. నామధాతువు మీద అనుబంధ క్రియ చేరి ఏర్పడినవి మరో రకం సమస్త క్రియలు.

ఉదా॥ చేకొని, దయ సేయు, నుతికెక్కు.

I. వమావక క్రియలు :

సమాపక క్రియా రూపంలో ధాతువుపైన కాలబోధక ప్రత్యయం, దానికి సర్వనామ ప్రత్యయం చేరుతుంది.

ఉదా॥ వచ్చెను, వచ్చును.

i. భూతకాలక వ్రక్రియ

శాసనాల్లో ఇ, ఇతి, ఇన్, ఇయె, ఎ అనే వదాంశాలు భూతకాలిక ప్రత్యయాలుగా కన్పిస్తున్నాయి.

ఉదా॥ ఇచ్చిరి, పడియె, పోయె, సొన్వె

ii. వర్తమాన క్రియ :

శత్రర్థ క్రియలకు 'ఉండు' ధాతురూపాల్ని చేర్చిన వర్తమాన క్రియారూపాలు కన్పిస్తున్నాయి.

ఉదా॥ రాజ్యము సేయుచున్న
వాద్ధి ౯ లుచునున్న

iii. భవిష్యత్క్రియ :

ధాతువు యొక్క తుమర్థక రూపాల్ని ప్రాతిపదికగా తీసుకుని దాని మీద అసంపూర్ణ క్రియ అయిన 'కల'ను చేరిన భవిష్యత్ క్రియలు శాసనాల్లో కన్పిస్తున్నాయి.

ఉదా॥ ఓయంగల, పాయ్యగల, పాలింపంగల, 'కల' స్వతంత్ర క్రియగా కూడా శాసనభాషలో కన్పిస్తుంది.

ఉదా॥ కలయంతకును.

iv. కర్మణి ప్రయోగం :

సంస్కృత భాషా ప్రభావం వల్ల తెలుగులో చేరిన కర్మణి ప్రయోగాలు గల వాక్యాలు మూడు. క్రీ.శ. 9వ శతాబ్ది నుంచి కన్పిస్తున్నాయి. అవి ఇవి

ఉదా॥ పట్టం కట్టబడిన వాస్తు

అతని చేయంబడిన ధమ్ము ౯ పు

వైదురంబుళ చేతంబట్టం కట్టిబడియేలి

v. తద్ధర్మార్థక రూపాలు :

తు, దు, డు, ఉన్, అనే నవదాంశాలు తద్ధర్మార్థక ప్రత్యయాలుగా కన్పిస్తాయి.

ఉదా॥ కాస్తురు, ఉణ్ముదురు, కొణ్ము, ఏశేవారు, కుడుచువారు.

అగు, ఎడి, ఎడు, ఏ, ఏటి, అనే నవదాంశాలూ తద్ధర్మార్థక విశేషణ ప్రత్యయాలూ శాసనాల్లో కన్పిస్తున్నాయి.

II. అవమావక క్రియలు :

శత్రర్థక, చేదర్థక, విధ్యర్థక, క్త్వార్థక, తుమర్థక, ప్రార్థనాద్యర్థక రూపాలు శాసనాల్లో కన్పిస్తున్నాయి.

i. శత్రర్థక రూపాలు :

ధాతువుకి 'చు' ప్రత్యయం చేరిన శత్రర్థక రూపాలు కన్పిస్తున్నాయి.

ఉదా॥ రాజ్యము సేయుచున్న

ii. చేదర్థక రూపాలు :

ప్రాతివదికకు 'ఇనన్' చేరిన చేదర్థక రూపాలు ఏర్పడడం శాసనాల్లో కన్పిస్తున్నాయి.

iii. విధ్యర్థక రూపం :

నడుపునది.

iv. అకర్మక సకర్మక క్రియలు :

అకర్మక ధాతువుపై 'చు' ప్రత్యయం కానీ, 'ఇంచు' ప్రత్యయం కానీ చేరిన సకర్మక క్రియలు ఏర్పడతాయి. అకర్మక ధాతువులోని చివరి చు, పుగా మారినప్పుడు కూడా సకర్మక క్రియలు ఏర్పడతాయి.

ఉదా॥ చెతిచిన, రావించి, చమ్పిన.

v. ప్రేరణార్థకాలు :

సకర్మక ధాతువులతో 'ఇంచు', - 'పు' ప్రత్యయాలు చేరడం వల్ల ప్రేరణార్థకాలు ఏర్పడతాయి.

ఉదా॥ కట్టిఞ్చె, కావిఞ్చె

సకర్మక ధాతుగతమైన 'చ' కారానికి 'ఏ' కారా దేశం వచ్చి కూడా ప్రేరణ రూపాలేర్పడతాయి.

ఉదా॥ పనుచు - పంపు (-పు)

నడచు - నడిపించు (-ఇంచు)

ఇచ్చు - ఇప్పించు (-ఇంచు)

vi. కృత్ప్రత్యయాలు :

క్రియా ధాతువులకు కృత్ప్రత్యయాలు చేరి అర్థాంతరాన్ని తెలిపే కృదంతరూపాలు ఏర్పడతాయి. శాసన రూపాల్లో అము, ఇక, లు, పు, వు, అన్ కృత్ప్రత్యయాలు కన్పిస్తున్నాయి.

ఉదా॥ కూటము, వాడిక, నంజుడ్లు తూఱ్పు, కొల్వు.

vii. తద్ధిత రూపాలు :

నామ ధాతువులకు తద్ధిత ప్రత్యయాలు చేరడం వల్ల అర్థాంతరాన్ని తెలిపే తద్ధిత రూపాలు ఏర్పడతాయి. నన్నయకు పూర్వం శాసనాల్లో అరి, ఇక, ఇకము, కాఱు, గార్ అనీ తద్ధిత ప్రత్యయాలు కన్పిస్తున్నాయి.

అ. 'అరి' ప్రత్యయం చేసేవాడు అనే అర్థంలో వస్తుంది.

ఉదా॥ తలవరి, కమ్మరి.

ఆ. 'ఇక' ప్రత్యయం 'స్వార్థం'లో వస్తుంది.

ఉదా॥ మానిక.

ఇ. 'ఱికము' ప్రత్యయం 'సమూహార్థం'లో వస్తుంది.

ఉదా॥ రట్టిఱికము.

ఈ. 'కాఱు' ప్రత్యయం 'కలవాడు' అనే అర్థంలో వస్తుంది.

ఉదా॥ నింబంధకాఱు, అంకకాఱు, వ్రిత్త్రకాఱ్.

13. విభక్తులు (Cases) :

అ. ప్రథమా విభక్తి :

i. 'డు' :

ఉదా॥	శావన రూపం	వేటి రూపం
	పుత్రున్ను	పుత్రుడు
	మగన్ను	మగడు
	ఇచ్చినవాన్ను	ఇచ్చినవాడు
	సత్యజితున్ను	సత్యజితుడు

'డు' వర్ణం లేని రూపాలు కూడా శాసనాల్లో కన్పిస్తున్నాయి.

ఉదా॥	శావన రూపం	వేటి రూపం
	పణ్డరఙ్గ	పండరంగడు
	నల్లాతణ్ణ	నల్లాతాండుడు
	పుల్లపుణ్ణ	పులపుండుడు

ii. 'ము' :

ఉదా॥	శావన రూపం	వేటి రూపం
	పట్టినవఱున	పట్టినమున
	వక్రఱు	వక్రము
	రాజ్యంఱున	రాజ్యమున

iii. 'వు' : సానవు

iv. 'ళు' :

బహువచన ప్రత్యయమైన 'లు'కు బదులుగా శాసనాల్లో ళు, ళ్ల ప్రయోగం కన్పిస్తుంది.

శావన రూపం	వేటి రూపం
తోటళు	తోటలు
చెఱువుళు	చెఱువులు
సంవత్సరముళ్	సంవత్సరముల్

ఆ. ద్వితీయా విభక్తి :

పాఱను, గంద్రత్రినేత్రిని

రేనాణ్ణం (రేనాటిని)

ఇ. తృతీయా విభక్తి :

ఒకనాడు చోళచేత శవణ గొటిరి

వారిచేత పట్టంకట్టిబడిన వాన్ను

రామునితోటి సామత్తవడువతో

నొఱ్ఱించి తోటికయ్యము.

ఈ. చతుర్థీ విభక్తి :

నముద్రంకై నాకు బణిసేసిన

నాధునికి,

అరదివియకు

ఉ. వంచమీ విభక్తి :

గద్యంబువలన

చేంబ్రోలనుణ్డి

ఊ. షష్ఠీ విభక్తి :

షష్ఠీ సూచకమైన ప్రత్యేక విభక్తి ప్రత్యయం కన్పించదు. ద్వితీయాది విభక్తులనే షష్ఠీ విభక్తులుగా వాడారు.

ఋ. వత్తమీ విభక్తి :

మహిమిన్న, ముత్తుఱారిన్, ఊర్లందు, పులొంబున.

ఒక విభక్తికి చెందిన ప్రత్యయాలు వేరొక విభక్త్యర్థంలో వాడడం శాసనభాషలో అన్ని కాలాల్లోనూ కన్పిస్తున్నాయి.

14. ఔప విభక్తికాలు (Augments) :

ఇ, ట్, త్, అనేవి ఔపవిభక్తిక ప్రత్యయాలుగా శాసనాల్లో కన్పిస్తున్నాయి. ఔపవిభక్తికాలు చేరిన పదాలు, చేరని పదాలు కూడా శాసనభాషలో వున్నాయి.

ఉదా॥ చిఱుంబూరి

నూఱంటికి

విత్తఱ

'నూయిని' లాంటి ఔపవిభక్తిక ప్రత్యయాలు చేరని రూపాలు కూడా కన్పిస్తున్నాయి.

15. వదజాలం (Vocabulary) :

ప్రాబ్బన్నయ యుగ భాషా స్వరూపాన్ని క్రుణ్ణంగా తెలుసుకోవాలంటే శాసనాల్లోని శబ్దజాలం కూడా పరిశీలించవలసి వుంది. ఇప్పుడు మనం వాడుతున్న అనేక రూపాలు ప్రాచీన కాలంలో కూడా వున్నాయి.

ఉదా॥	శానన రూపం	నేటి రూపం
	ఎణుంబొది	ఎనిమిది
	పణి	పని
	నాళ్ళు	నాడు
	సో	చోళ
	కొడుకుళ్	కొడుకులు

16. బహువచనం (Pluran Number) :

i. ప్రాతిపదికకు 'రు' ప్రత్యయం చేరి మహన్మహతి బహువచన రూపం ఏర్పడడం శానన భాషలో కన్పిస్తుంది.
ఉదా॥ వేవురు

ii. కొన్నిసార్లు మహదేకవచనంపై 'రు' ప్రత్యయం చేరి బహువచన రూపం ఏర్పడుతుంది.
ఉదా॥ వాణ్ణు

iii. మహదమహత్తులకు బహువచన ప్రత్యయంగా 'లు' కన్పిస్తుంది.
ఉదా॥ తమ్ములు, వేలు

iv. 'లు' కు పూర్వ రూపం 'ళు'. 7వ శతాబ్ది నాటికి 'ళ' కారం లకారంగా మారింది. ఇది ప్రాచీన బహువచన ప్రత్యయమైన 'కళ్' కి రూపాంతరం. బహువచన 'లు' ప్రత్యయం శాసనాల్లో పూజ్యార్థంలో కన్పిస్తుంది.
ఉదా॥ దేవులు, గురులు.

v. 'కాలు' అనేది శాసనాల్లో గౌరవ బహువచనంగా వుపయోగించారు.
రేవణకాలు, పుద్దణకాలు
కొన్నిచోట్ల బహువచనంపై ప్రయోగించిన రూపాలున్నాయి.
ఉదా॥ చోళమహారాజు

vi. 'డు' వర్ణాంత శబ్దాలపై బహువచన 'ల' కారం చేరినప్పుడు 'ళ' కారంగా మారలేదు.

గుడి + లు = గుడ్లు, గుళ్ళగా మారలేదు.

ఉదా॥ రట్టగుడ్లు, వేగుడ్లు.

17. వాక్య నిర్మాణం (Syntax) :

సాధారణంగా తెలుగు వాక్యస్వరూపం కర్త, కర్మ, క్రియ. ఒక క్రమపద్ధతిలో వుంటాయి. నన్నయకు పూర్వం శాసనాల్లో కర్త, కర్మ, క్రియలు క్రమం మారడం కూడా కన్పిస్తుంది.

i. క్రియా సహిత వాక్యాలు :

ఉదా॥ కమ్మరివినియణద్రాసె

ii. క్రియా రహిత వాక్యాలు :

ఉదా॥ నీవు నాప్రాణ సమానుణ్ణవైన చెలివి

iii. కర్త, కర్మ, క్రియ గల వాక్యాలు :

ఉదా॥ శ్రీసతికి దత్తి హంగుణువులదీవణయించె

iv. కర్త లేని వాక్యాలు :

ఉదా॥ వానపోతుల ముచ్చియకు

ఇచ్చిరి .... నేల

v. కర్మ లేని వాక్యాలు :

ఉదా॥ కఞ్చగార్లు కొట్టిరి

ప్రభురాముస్టకోఅచె

vi. వాక్యాంతంలో కర్త :

ఉదా॥ గణ్ణరము త్రాజు పాడిచపది

మెఱోజ్కుళాకు

మల్లణ్ణెత్తించెగుడియ మరంబునంగార్తిచేయునకు

viii. విశేష్యం-విశేషణం :

ఉదా॥ శ్రీ యుద్ధమల్లుణ్ణెత్తించెనమితతేజుండు

నిల్పెవిద్ధమయ్య విప్రకవచమ్ము

ix. కర్మణి ప్రయోగం (Passive Voice) :

సంస్కృత ప్రభావం వల్ల తెలుగులోకి వచ్చిన కర్మణి ప్రయోగం గల వాక్యాలు మూడు మాత్రమే కన్పిస్తున్నాయి.

ఉదా॥ పట్టం కట్టబడిన వాన్ను
వైదుంబుళచేతం బట్టం కట్టబడియేలి
అతని చేయంబడిన దమ్ముతపుల

x. యత్తదర్థక ప్రయోగం :

సంస్కృత ప్రభావంవల్ల తెలుగులోకి వచ్చిన యత్త దర్థక ప్రయోగం గల వాక్యాలు నాలుగు మాత్రమే శాసనభాషలో కన్పిస్తున్నాయి.

ఉదా॥ నీకేమి వలయుదానివేఱ్ఱికొమ్మ
ఎవ్వఱేని రక్షిఞ్చవానిదధర్మువు

18. వ్యావహారిక తెలుగు పదాలు :

ఈనాడు వ్యవహారంలో వున్న పదాలు శాసనాల్లో కూడా చోటు చేసుకున్నాయి.

ఉదా॥ ఇస్తిమి, చేస్తిమి.

ఈ రీతిగా ప్రాఙ్నన్నయ యుగ తెలుగు భాషా స్వరూపాన్ని విశ్లేషించవచ్చు.

4. ద్రావిడ పదం - వ్యుత్పత్తి, వ్యాప్తి

భారతీయ భాషా కుటుంబాల్లోనే కాక ప్రపంచ భాషా కుటుంబాల్లోనే అతి పెద్ద భాషా కుటుంబం 'ద్రావిడ భాషా కుటుంబం'. భారతదేశంలో ఈ ద్రావిడ భాషల్ని సుమారు 23 కొట్ల మంది వ్యవహరిస్తున్నారని భాషావేత్త ల అంచనా. ముఖ్యంగా దక్షిణ భారతదేశమంతటా ఈ ద్రావిడ భాషలు వ్యాపించి వున్నాయి. దాదాపు మూడువేల సంవత్సరాల ప్రాచీన సుదీర్ఘ చరిత్ర గల భాషా కుటుంబం ద్రావిడ భాషా కుటుంబం.

1. ద్రావిడవదం - వ్యుత్పత్తి :

i. ద్రవిడ - ద్రావిడ

ii. ద్రావిడ - తమిళ

iii. తమిజ్ - ద్రావిడ

i. ద్రవిడ - ద్రావిడ :

'ద్రవిడ' శబ్దం నుంచి ఏర్పడిన విశేషణ రూపం 'ద్రావిడ' పదం. 'ద్రవిడ' లేదా 'ద్రావిడ' పదం సంస్కృత శబ్దమని రాబర్ట్ కాల్డ్వెల్, యస్.కె.ఛటర్జీ, గంటిజోగి సోమయాజి మొదలైనవారు అభిప్రాయపడ్డారు. 'ద్రవిడ' - 'ద్రామిడ' - 'ద్రావిడ' అనే రూపాలతో కన్పిస్తుందని వీరి భావన.

తమిళ భాషా వ్యవహర్తల్ని 'ద్రమిడు'లని కూడా అంటారు. 'ద్రమిడ' పదంలోని 'మ' వర్ణం 'వ'గా మార్పు చెంది 'ద్రవిడ' పదం ఏర్పడిందనీ, తర్వాత ఈ 'ద్రవిడ' లేదా 'ద్రావిడ' పదం విస్తృతార్థంలో అంటే ద్రావిడ భాషా కుటుంబ వ్యవహర్తలందరి పరంగా వాడారని ఈ భాషా శాస్త్రజ్ఞుల అభిప్రాయం

ii. ద్రావిడ - తమిళ :

'ద్రావిడ' వదం నుంచి 'తమిళ' అనే వదం వచ్చిందని మరికొందరు భాషావేత్తలు అభిప్రాయపడ్డారు. ద్రావిడ-దామిడ-దమిడ-దమిళ-తమిళ అనేది దీని పరిణామ క్రమం.

iii. తమిజ్ - ద్రావిడ :

'తమిజ్' అనే దేశ్యవదం 'ద్రావిడ' వదంగా సంస్కృతీకరించబడిందని

తమిళ భాషావేత్తలు కొందరు అభిప్రాయపడ్డారు. 'తమిట్' అనే పదానికి తీయంది, అందమైంది అని అర్థం. ఎవరి భాష వారికి తీయంగా అందంగా వుంటుంది. ఇది దేశ్యవ్యుత్పత్తి. తమిళ భాష మీద వున్న మమకారంతో చెప్పిన వ్యుత్పత్తి ఇది. ఈ వాదం అంగీకారం కాదు.

పై వ్యుత్పత్తులన్నింటికీ ఆధారాలు ఊహలు మాత్రమే అన్న విషయం మనం మరచిపోకూడదు.

2. ద్రావిడ పదం - వ్యాప్తి :

'ద్రావిడ' పదం ఆయా కాలాల్లో జాతి పరంగానూ, దేశపరంగానూ, భాషా పరంగానూ ప్రాచీన కాలం నుంచి వ్యవహారంలో వుంది.

i. జాతి వాచకంగా 'ద్రావిడ' పదం

ii. దేశ వాచకంగా 'ద్రావిడ' పదం

iii. భాషా పరంగా 'ద్రావిడ' పదం

i. జాతి వాచకంగా 'ద్రావిడ' పదం :

1. మనువు తన 'మనుధర్మశాస్త్రం'లో 10వ అధ్యాయంలో పతిత జాతి, క్షత్రియుల్లో పౌండ్రక, ఓడ్ర, కాంభోజ, యవన, శక, పారద, ప్రహ్లాద, దరదులతోపాటు 'ద్రవిడ' శబ్దం జాతిపరంగా వాడాడు. ఇక్కడ 'ద్రవిడ' పదం ఒక తెగ పేరుగా మనువు ప్రయోగించాడు.

'పౌండ్ర కాశ్చాద్ర ద్రవిడాः కామ్బోజాయవనాశ్శకాः
పారదాः ప్రహ్లాదాశ్చీనాः కిరాతా దరదాः ఖశాः'

(మనుస్మృతి ద.అ.శ్లో. 44)

2. 'మహాభారతం'లో అరణ్య పర్వంలో 'ద్రావిడ' శబ్దం ప్రయోగించబడింది. రాజసూయాగ సందర్భంలో ధర్మరాజును సేవించడానికి వచ్చిన రాజుల్లో పాండ్య, ఓడ్ర, చోళ, ద్రవిడాంధ్రులు వున్నారని శ్రీకృష్ణుడు ధర్మరాజుకు గుర్తుచేస్తాడు. ఇక్కడ 'ద్రవిడ' శబ్దం జాతివాచకం.

'యత్రనర్వాన్ మహాపాలాన్ శస్త్ర తేజో భయార్ధితాన్
సవంగాంగాన్ సపౌండ్రోద్రావ్ న చోళ ద్రవిడాంధ్రకాన్'

(అర.ప.అ. 48 శ్లో. 18)

3. 'మహాభారతం'లో భీష్మపర్వంలో సంజయుని భారత వర్ణన సమయంలో 'ద్రావిడు'ల ప్రవక్తి కన్పిస్తుంది.

'ఔష్ట్రాః పుణ్ద్రాః ససైరన్ధ్రాః పార్వతీయాశ్చమారిష
అధాపరే జనాపదా దక్షిణా భరతర్షభ
ద్రావిడాః కేరలాః ప్రాచ్యా భూషికా వపవాసినః
ఉన్నత్యకా మహిషకా విరల్వా మూషికస్తథా'

(భీ.ప.అ. 10 శ్లో. 56-57)

దక్షిణంలో ఔష్ట్రుల, పుండ్రుల, ససుల, ఆంధ్రుల, పార్వతీయుల, ద్రావిడుల, కేరళల, ప్రాచ్యుల, భూషికుల, వనవాసుల, ఉన్నత్యకుల, మూషకుల జనపదములు వున్నాయని అర్థం.

4. 'మహాభారతం'లో అర్జునుని దిగ్విజయ యాత్ర సందర్భంలో 'ద్రవిడు'ల ప్రసక్తి కనబడుతుంది.

'స తం జిత్వాసు మహారాజ శైషాదిం పాకశాసనిః
అర్చితః ప్రయయౌ భూయో దక్షిణం సలిలార్ణవమ్
తత్రాపి ద్రవిడై రాన్ధ్రై రౌద్రై ర్మాహిషికైరపి
తథా కోలగిరే యైశ్చయుద్ధమాసీత్కిరీటినః'

(అ.ప.అ. 83, శ్లో. 10, 11)

అర్జునుడు ఆంధ్రుల్ని, ద్రవిడుల్ని, ఔద్రుల్ని, మహిషికుల్ని కోలగిరేయుల్ని జయించాడని అర్థం.

5. 'భాగవత పురాణం'లో సత్యవ్రతుడు 'ద్రవిడ దేవుడు'గా పేర్కొబడ్డాడు.

6. భరతుని 'నాట్యశాస్త్రం'లో బర్బర, కిరాత, ఆంధ్ర, ద్రమిలాది జాతులకు శౌరసేని మొదలైన ప్రాకృతాలు సంభాషణాల్లో ఉపయోగించరాదని వుంది.

'నబర్బర కిరాతాంధ్ర ద్రమిలాద్యాసు జాతిషు
నాట్య ప్రయోగే కర్తవ్యం పాఠ్యం భాషా సమాశ్రయమ్'

(అ. 17. శ్లో. 46)

7. మధ్యయుగాల్లో బ్రాహ్మణుల్లో ప్రధానంగా రెండు వర్గాలు వున్నాయి. ఒకటి పంచగౌడ, రెండు పంచద్రావిడ. సారస్వత, కన్యా, కుబ్జ, ఉత్కల, కాశ్మీర అనే ఐదు వర్గాలు పంచగౌడు. గూర్జర, మహారాష్ట్ర, కర్నాట, ఆంధ్ర, ద్రావిడ అనే ఐదు వర్గాలు పంచద్రావిడులు. ఆర్య భాషలు మాట్లాడే బ్రాహ్మణులు పంచద్రావిడులు. ఇక్కడ 'ద్రావిడ' పదం జాతి వాచకంగా వాడబడింది.

8. శ్రీ కృష్ణ దేవరాయలు తన 'అముక్తమాల్యద' ప్రబంధంలో ద్రవిడ పదాన్ని జాతి వాచకంగా ఉపయోగించాడు.

ఉదాహరణ :

i. "..... దివ్య ప్రబం
ధయుగాస్యల్ ద్రవిడాంగనల్ నడతురుద్యానంపులో త్రోవలన్"
(అముక్తమాల్యద - ప్ర. ఆ. వ. 56)

ii. 'మ్రుచ్చిలి గేహేందిర ద్రావిడీ పరిచితం జెండాడు చందంబునన్'
(అముక్తమాల్యద - ప్ర. ఆ. వ. 57)

iii. ద్రవిడ కుటుంబినులు
(అముక్తమాల్యద - ప్ర. ఆ. వ. 64)

9. జగన్నాథ పండిత రాయలు, రామానుజాచార్యులు మొదలైన వారు తాము 'ద్రావిడు'ల మని చెప్పుకున్నారు.

10. జగన్నాథ పండితరాయలు అనే అలంకార శాస్త్రవేత్త 'రసగంగాధరము'లో, అప్పయ్య దీక్షితుడనే మరో అలంకార శాస్త్రవేత్తను 'ద్రవిడ శిరోమణి' అని పేర్కొన్నాడు.

'క్వచిద్వ్యంగ్య ప్రధానాసా ఇతి తైరేవ ద్రవిడ శిరో
మణిభిః అభ్యధీయత తదపి అహృద్యమేవ'

(ఆంధ్ర రసగజ్గాధరము : అనువాదం-వేదాల తిరువెంగళాచార్యులు. పు. 131)

ఈ విధంగా ఆయా కాలాల్లో ద్రావిడ పదం జాతిపరంగా కన్పిస్తుంది.

ii. దేశవాచకంగా 'ద్రావిడ' పదం :

1. 'సంస్కృత భారతం'లో దక్షిణ దిగ్విజయ యాత్రా సమయంలో సహదేవుడు జయించిన రాజ్యాల్లో 'ద్రవిడ' దేశం ఒకటని చెప్పబడింది.

'పాండ్యాశ్చ ద్రవిడాంశ్చైవ సహితాశ్చోద్ర కేరళైః
అంధ్రాంస్తాలవనాంశ్చైవ కళింగానుష్ట్ర కర్ణికాన్'

(భా.స.ప.అ. 31, శ్లో. 71)

2. 'స్కంద పురాణం'లో 'ద్రావిడ' శబ్దం ప్రయోగించబడింది.

'కర్ణాటాశ్చైవ త్రైలింగ మాటార్ణరా రాష్ట్ర వాసినః
ద్రావిడాః ద్రావిడాం పంచవింధ్యా దక్షిణ వాసినః'

3. అమర సింహుడు 'నామలింగాను శాసనం' (అమరకోశం)లో 'ద్రావిడ' శబ్దాన్ని దేశ సంబంధమైన అర్థంలో వాడాడు.

"కర్పూరకో ద్రావిడకః కల్పాకోవేధముఖ్యకః
ఓషధ్యో జాతి మాత్రేస్యుః అజాతౌ సర్వమౌషధమ్"

(ద్వితీయకాండ - వనౌషధావర్గమ్. శ్లో. 135)

4. దండి తన 'దశ కుమార చరిత్ర'లో 'అస్తి ద్రవిడేషు కాంచీనామనగరీ' అని 'ద్రవిడ' శబ్దాన్ని దేశవరంగా ఉపయోగించాడు.

5. బాణుడు రచించిన 'కాదంబరి'లో చండికాలయ వర్ణన సందర్భంలో 'జరద్ద్రవిడ ధార్మికేణ అధిష్ఠితాం చండికామ్ అవశ్యతే' అని 'ద్రవిడ' వదం దేశవరంగా ప్రయోగించబడింది.

6. శ్రీశంకరుడు తన 'సౌందర్యలహరి'లో తాను 'ద్రవిడ' శిశువని చెప్పుకున్నాడు. దేవీస్తన్య మహిమాభి వర్ణనలో ఇలా వుంది.

"తవస్తన్యం మన్యేధరణి ధరకన్యే హృదయతః
పయః పారావారః పరివహతి సారస్వత మివ
దయా వత్యాదత్తం ద్రవిడ శిశు రాస్వాద్యతవయ
త్కవీనాం ప్రౌఢానామ జని కమనీయః కవయితా'

(సౌ. శ్లో. 75)

7. నాచన సోమనాధుడు తన 'ఉత్తర హరివంశం'లో 'ద్రవిడ' వదాన్ని దేశవాచకంగా వుపయోగించాడు.

'కుంతలావంతి ఘూర్జర కుహ్మకత్రి
గర్త బహుధాన యవన టేంకణ దశార్ణ
పూద్ర బాహ్లిక ద్రవిడ కాంభోజహూణ
కేశయవసాతి కాశ్మిర కేరళములు'

(ఉ.హ.వం.ఆ.వ. 142)

8. రవీంద్రనాధ రాగూర్ రాసిన 'జాతీయ గీతం'లో 'ద్రావిడ ఉత్కళ వంగా' అని వుంది. ఇక్కడ 'ద్రావిడ' వదం తమిళం, కర్ణాటక, మలయాళ, ఆంధ్రదేశాలకు బదులుగా వాడబడింది.

ఈ విధంగా 'ద్రావిడ' వదం దేశవరంగా కన్పిస్తుంది.

iii. భాషావరంగా 'ద్రావిడ' వదం :

భాషపరంగా 'ద్రావిడ' పదం చాలా ప్రాచీనకాలం నుంచి కన్పిస్తుంది.

1. బుద్ధుడి జీవిత చరిత్రను తెలిపే 'లలిత విస్తరం' అనే గ్రంధంలో 64 లిపులు గూర్చి చెప్పబడింది. అందులో 12వ లిపి 'ద్రావిడ' లిపి అంటే 'ద్రావిడ భాష లిపి' అని అర్థం. ఈ గ్రంథం క్రీ.పూ. 3వ శతాబ్దిలో అశోకుడి కాలంలో రచించబడిందని భాషా శాస్త్రజ్ఞుల అభిప్రాయం.

2. భరతుడు తన 'నాట్య శాస్త్రం'లో ఏడు విభాషలు చెప్పాడు. అవి ఇవి :
   1. శకార, 2. అభీర, 3. చండాల, 4. శబర, 5. ద్రమిల, 6. ఆంధ్ర, 7. వనచరలు. ఈ ఏడు ప్రాకృత విభాషలు. ఇందులో 'ద్రమిల' పదం ఒకటి.

   'శకారాభీరచండాల శబర ద్రమిలాంధ్రజాః
   హీనా వనేచరాణాం చ విభాషా నాటకేస్మృతా'

   (నాట్య శాస్త్రం. 17-50)

3. క్రీ.శ. 7వ శతాబ్ది వాడైన కుమారిలభట్టు 'మీమాంసతంత్రవార్తికం'లో 'ద్రావిడ' శబ్దాన్ని 'తద్యధా ద్రావిడాది భాషాయాం' అని భాషాపరంగా వాడాడు.

4. చాలా ప్రాచీన సంస్కృత గ్రంథమైన 'శంభురహస్యం'లో 'మయా ప్రదత్తవిజ్ఞానో ద్రావిడీం వ్యాకృతిం వృధాత్' అని వుంది. ఇక్కడ 'ద్రావిడ' పదం భాషా పరంగా వాడబడింది.

5. ధూర్జటి తన 'శ్రీ కాళహస్తీశ్వర మాహాత్మ్యము'లో 'ద్రావిడ' పదాన్ని భాషా పరంగా వాడాడు.

   i. 'మలయా చలంబునఁ గలశతనూజుండు
   ద్రావిడ శబ్ద శాస్త్రము నిఘంటు
   వయ్యలంకారంబునందుఁగవిత్వంబుఁ
   జెప్పడు లక్షణ స్థితియు మొదలు'

   (శ్రీ. కా.మా.తృ. ఆ.ప. 141)

   ii. 'ద్రావిడ భాషా దేవీ
   గ్రై వేయక మనఁగ గీర్తిఁగని తత్కవితా...."

   (శ్రీ.కా.మా.తృ.ఆ.ప. 144)

6. దక్షిణాంధ్రయుగంలోని కవుల, రచయిత్రుల రచనల్లో 'ద్రావిడ' వదం జాతి, దేశ, భాషా పరంగా వాడబడింది.

మొత్తం మీద ప్రాచీన కాలం నుంచి 'ద్రావిడ' శబ్దం జాతిపరంగా, దేశపరంగా, భాషాపరంగా ఒకేమారు వాడుకలో వున్నట్లు స్పష్టమవుతుంది.

5. ద్రావిడ భాషలు - పరిగణనం

'తల్లి సంస్కృతంబె యెల్ల భాషలకు' అని మూల ఘటిక కేతన (ఆంధ్ర భాషా భూషణము - 1-14), 'జనని సంస్కృతంబు సకల భాషలకు' అని వినుకొండ వల్లభామాత్యుడు (క్రీడాభిరామము - వ. 37), చెప్పిన మాటల్నిబట్టి ఇంకా మరికొందరు కవులు, పండితులు, విమర్శకులు చెప్పిన అభిప్రాయాల ప్రకారం తెలుగు భాష, సంస్కృత భాష నుంచి పుట్టినట్లుగా అందరూ భావించారు. అంతే కాక చాలాకాలం వరకు తెలుగు, తమిళం, మలయాళం, కన్నడం మొదలైన ద్రావిడ భాషలన్నింటికీ సంస్కృత భాషే మూలమని మహామహా పండితులు కూడా గుడ్డిగా నమ్మారు. తెలుగు భాషపై పాశ్చాత్య భాషా శాస్త్రజ్ఞులు నిరంతర నిర్విరామ కృషి చేసి, కనీ వినీ ఎరుగని గణనీయమైన శాస్త్రీయ పద్ధతిలో పరిశోధనలు చేసి, సంస్కృతభాష నుంచి తెలుగు పుట్టలేదని సోపపత్తికంగా నిరూపించి పండితుల కళ్ళు తెరిపించారు.

ద్రావిడ భాషలు - పరిశోధన :

A. పాశ్చాత్య భాషావేత్తలు :

1. ఫ్రాన్సిస్ వైట్ ఎల్లిస్ (Francis Whyte Ellits)
2. రాస్మస్ క్రిస్టియన్ రాస్కు (Rasmus Christian Rask)
3. రాబర్ట్ కాల్డ్వెల్ (Robert Coldwell)
4. సర్ జార్జి గ్రియర్సన్ (Sir George Grierson)
5. స్టెన్‌కొనో (Sten Konow)

1. ఫ్రాన్సిస్ వైట్ ఎల్లిస్ (Francis Whyte Ellits) :

1816 సంవత్సరంలో ఫ్రాన్సిస్ వైట్ ఎల్లిస్ (Francis Whyte Ellits : 1780 - 10-3-1819) అనే ప్రముఖ పాశ్చాత్య భాషా శాస్త్రవేత్త, ఎ.డి.కాంబెల్ రాసిన తెలుగు భాషా వ్యాకరణానికి (A Grammar of the Teloogoo Language) భూమిక రాస్తూ (Note to the introduction) 'దక్షిణ దేశ భాషలు (Dialects of Southern India) అనే పేరుతో ద్రావిడ భాషల పరస్పర సంబంధం గూర్చి విపులంగా వివరించాడు. ఈ భాషలకు 'దక్షిణ దేశ భాషలు' అని పేరు మొట్టమొదట పెట్టింది ఎల్లిస్. ద్రావిడ భాషా పరిశోధనలో కాంబెల్, ఎల్లిస్‌ల కృషి ప్రశంసనీయమైనది. 'దక్షిణ దేశ

భాషలు' అనే అర్థంలో 'దక్కన్ భాషలు' (Deccan Languages) అనే పదం కూడా కొందరు వాడారు.

వేరు 'ద్రావిడ భాషలు' అని వ్యవహారంలో వున్న ఈ భాషలన్నింటినీ ఏక కుటుంబంగా పరిగణించిన ఘనత ఫ్రాన్సిస్‌వైట్ ఎల్లిస్‌కు దక్కుతుంది. ద్రావిడ భాషా తత్వానికి దారి చూపిన మహానుభావుడు ఎల్లిస్. కాల్డ్‌వెల్ తులనాత్మక ద్రావిడ భాషల పరిశీలనకు ఎల్లిస్ సిద్ధాంతం ప్రాతిపదిక అవడంలో ఎవరికి ఎటువంటి సందేహం వుండనక్కరలేదు.

ఎల్లిస్ 1780 సంవత్సరంలో పుట్టాడు. 1796లో ఇండియన్ సివిల్ సర్వీస్ ఉద్యోగిగా భారతదేశానికి వచ్చాడు. 1806లో మచిలీపట్నం జిల్లా జడ్జిగా నియమితుడయ్యారు. 1809లో మద్రాసు రాజధాని లాండ్ కస్టమ్స్ కలెక్టర్‌గా పదవీ బాధ్యతలు చేపట్టాడు. 1810లో విషం తాగి 'రామనాడు'లో చనిపోయాడు. తెలుగుభాషా తత్వాన్ని మొట్టమొదటిసారిగా పాశ్చాత్య భాషావేత్తలకు పరిచయం చేసిన మహామేధావి ఎల్లిస్.

2. రాస్మస్ క్రిస్టియన్ రాస్క్ (Rasmus Christian Rask) :

ఎల్లిస్ తర్వాత చెప్పుకోదగ్గ సుప్రసిద్ధ భాషావేత్త రాస్క్. ద్రావిడ భాషల ఉనికిని గుర్తించిన వారిలో డెన్మార్క్ దేశస్థుడైన రాస్మస్ క్రిస్టియన్ రాస్క్ (Rasmus Christian Rask : 1787 - 1832) అనే భాషా శాస్త్రజ్ఞుడు ముఖ్యుడు. రాస్క్ 1816 నుంచి 1823 వరకు స్వీడన్, ఫిన్‌లాండ్, రష్యా, కాకస్, పర్షియా మొదలైన అనేక దేశాలు పర్యటించి ద్రావిడ భాషల్ని గూర్చి క్షుణ్ణంగా పరిశోధించి అవి సంస్కృత జన్యాలు కావని, నొక్కి వక్కాణించి, వాటికి భిన్నమైన ద్రావిడ భాషకు చెందినవని సోపపత్తికంగా నిరూపించాడు. అంచేతనే భాషావేత్తలు ఇతనిని ద్రావిడ భాషా వాదానికి మూల పురుషునిగా కీర్తించారు.

ఎల్లిస్ ద్రావిడ భాషల్ని ప్రత్యేక భాషా కుటుంబానికి చెందినవిగా పేర్కొన్నాడు. రాస్క్ కూడా తెలుగు, తమిళం, మలయాళం, కన్నడం, తుళు, కురుఖ్, మాల్తో, కుయి, గోండి, బ్రాహుయీ భాషలు సంస్కృతాది భాషలకంటె భిన్నమైన భాషలనీ అంతేకాక ఈ భాషలు ప్రత్యేక కుటుంబంగా పరిగణించదగినవని చెప్పాడు. ఇతడు ఈ భాషల్ని 'మలబారిక భాషలు' (Malbaric Languages) అని పేర్కొన్నాడు. పడమటి కనుమల ప్రాంతానికి పోర్చుగీసువారు పెట్టిన పేరు 'మలబారు'.

ద్రావిడ భాషల్ని కొందరు భాషావేత్తలు 'తములిక్ భాషలు'/'తమ్ములిక్ భాషలు' (Tamulic/Talmmulic Languages) గా పేర్కొన్నారు. మరికొందరు ఈ

భాషల్ని 'కోరమండల్ భాషలు' (Coromondal Languages) అని కూడా పిలిచారు. దక్షిణదేశపు తూర్పు తీర ప్రాంతాన్ని కోరమండల్ అంటారు.

3. రాబర్ట్ కాల్డ్వెల్ (Robert Caldwell):

ద్రావిడ భాషలపై విశేషమైన పరిశోధన చేసి ఎన్నో నూతన విషయాల్ని వెలుగులోకి తెచ్చిన పరిశోధక పరమేశ్వరుడు స్కాట్‌లాండ్ దేశస్థుడైన బిషప్ రాబర్ట్ కాల్డ్వెల్ (Robert Caldwell: 7-5-1814 to 28-8-1891).

కాల్డ్వెల్ 1830వ సంవత్సరంలో క్రైస్తవ విజ్ఞాన సమితి తరపున భారతదేశానికి మతప్రచారకుడుగా వచ్చాడు. కాల్డ్వెల్ మనదేశానికి వచ్చాకహిందీ, తెలుగు, తమిళం, మలయాళం, కన్నడం, తుళు, మొదలైన అనేక భారతీయ భాషల్ని క్షుణ్ణంగా వేర్చుకున్నాడు. అంతేకాక తనకు ముందు ద్రావిడ భాషలపై విశేషమైన కృషి చేసిన పాశ్చాత్య భాషా శాస్త్రవేత్తల పరిశోధనల్ని కూడా చాలా చక్కగా సునిశితంగా పరిశీలించాడు.

ద్రావిడ భాషల సంబంధాన్ని సహేతుకంగా నిరూపించి 'ద్రావిడ భాషల తులనాత్మక వ్యాకరణం (A comparative grammar of the Dravidian or South Indian Family of Languages) అనే గ్రంథాన్ని రాశాడు. ఈ గ్రంథం 1856 సంవత్సరంలో ప్రచురించబడింది. ద్రావిడ భాషల తులనాత్మక పరిశీలన ఈ గ్రంథంతోనే ప్రారంభమైంది. అందుకే భాషావేత్తలు కాల్డ్వెల్‌ను తులనాత్మక ద్రావిడ భాషా పితామహునిగా పేర్కొన్నారు. రాబర్ట్ కాల్డ్వెల్ పరిశోధన ఫలితంగా ద్రావిడ భాషలకు ఎనలేని మేలు జరిగింది.

భారతీయ భాషా పండితులు అందరూ భావిస్తున్నట్లుగా ఈ ద్రావిడ భాషలు సంస్కృత భాష నుంచి పుట్టినవి కావని కాల్డ్వెల్ సోపపత్తికంగా నిరూపించాడు. అంతేకాక ఈ ద్రావిడ భాషలన్నీ వివిధ వ్యాకరణాంశాల్లో పరస్పర సంబంధం కలిగి వున్నాయని నొక్కివక్కాణించాడు. అంచేతనే ఇతడు ఈ పన్నెండు దక్షిణ భారతీయ భాషల్ని ఒక ప్రత్యేక కుటుంబంగా పరిగణించి వాటిని 'ద్రావిడ భాషలు'గా పరిగణించడం సముచితంగా వుంటుందని అభిప్రాయపడ్డాడు.

కాల్డ్వెల్ దక్షిణదేశ భాషలపై గణనీయమైన కృషి చేసి, ఆదర్శ పరిశోధకుడుగా భాషావేత్తల ప్రశంసలు అందుకున్నారు. మొత్తం దక్షిణదేశ భాషలకు 'ద్రావిడ భాషలు' అని పేరు పెట్టిన ఘనత కాల్డ్వెల్‌కు దక్కుతుంది. ఇతని తర్వాత 'ద్రావిడ' పదమే మిక్కిలి ప్రాచుర్యాన్ని పొంది, వ్యాప్తిచెంది వ్యవహారంలో వాడబడుతుంది. భాషావేత్తలందరూ కాల్డ్వెల్ స్వీకరించిన 'ద్రావిడ' పదాన్నే ప్రామాణికంగా గ్రహించారు.

కాల్డ్వెల్ గుర్తించిన ద్రావిడ భాషలు - విభజన :

కాల్డ్వెల్ తన గ్రంథంలో గుర్తించిన ద్రావిడ భాషలు 12. ఈ భాషల్ని రెండు రకాలుగా విభజించాడు. ఒకటి నాగరిక భాషలు. రెండు అనాగరిక భాషలు. నాగరిక భాషలు ఆరు. అనాగరిక భాషలు ఆరు. లిఖిత వాఙ్మయం కలవి నాగరిక భాషలు (సాహిత్య భాషలు). లిఖిత వాఙ్మయం లేనివి అనాగరిక భాషలు (సాహిత్య రహిత భాషలు) వీటికి జనవ్యవహారంలో మాత్రమే ప్రాచుర్యం వుంది.

నాగరిక భాషలు - (Literary Languages/Cultivated Languages) :

1. తమిళం
2. మలయాళం
3. తెలుగు
4. కన్నడం
5. తుళు
6. కొడగు (కూర్గ్)

అనాగరిక భాషలు - (Non-Literary Languages/Uncultivated Languages) :

1. తోద
2. కోత
3. గోండి
4. కూయి లేక ఖోండ్
5. కూడుఖ్ లేక ఒరావోన్ (ఒరాయన్)
6. మాల్తో (రాజమహల్)

4. సర్ జార్జి గ్రియర్సన్ (Sir George Grierson) :

బ్రిటిష్ ప్రభుత్వం 1896లో భారతీయ భాషలపై సమగ్రమైన పరిశోధన చేయించాలనే ఉద్దేశంతో ప్రముఖ భాషా శాస్త్రవేత్త అయిన సర్ జార్జి గ్రియర్సన్ (Sir George Grierson) ను ప్రధాన సంపాదకుడుగా నియమించింది. ఇతని కృషి ఫలితంగా 'Linguistic Survey of India" 'హిందూదేశపు లింగ్విస్టిక్ సర్వే' అనే పేరుతో పదకొండు సంపుటాలుగా 1927లో ముద్రించబడ్డాయి.

5. స్టెన్‌కొనో (Sten Konow) :

గ్రియర్సన్ ప్రధాన సంపాదకత్వంలో వచ్చిన పదకొండు సంపుటాల్లో నాల్గో సంపుటి ద్రావిడ భాషలకు సంబంధించింది. ఈ నాల్గో సంపుటిని రూపొందించినవాడు నార్వే దేశస్థుడైన సుప్రసిద్ధ భాషావేత్త స్టెన్‌కొనో (Sten Konow). ఈ సంపుటిలో ద్రావిడ భాషలకు సంబంధించిన అనేక ముఖ్యమైన విషయాలు చోటుచేసుకున్నాయి. స్టెన్‌కొనో తన సంపుటిలో అప్పటికి తాను గుర్తించిన ద్రావిడ భాషల్ని 17 భాషలుగా మాత్రమే పేర్కొన్నాడు.

మరికొందరు ప్రముఖ పాశ్చాత్య భాషావేత్తలు :

ఇంకా ద్రావిడ భాషలపై ఎనలేని కృషి చేసిన విదేశీయ భాషావేత్తలు ఎందరో వున్నారు. ద్రావిడ భాషలపై ప్రామాణికమైన, విశిష్టమైన, అపారమైన కృషి చేసింది పాశ్చాత్యులే అన్న విషయం మనం మరచిపోకూడదు.

ఎమ్.బి.ఎమినో (M.B.Emeneau), టి.బరో (T.Burrow), కమిల్ వి. జ్వలబిల్ (Kamil V. Zvelabil), జూల్స్ బ్లాక్ (Jules Block), ఎఫ్.కిటెల్ (F.Kittal), క్రిస్టియన్ లాసెన్ (Christian Lassen), సి.రోస్ట్ (C. Rost), వాల్టెర్ ఇలియట్ (Walter Elliot), ఆర్. స్టీవెన్‌సన్ (R. Stevenson), హెచ్. గుండర్ట్ (H. Gundert), ఎ.డి. కాంబెల్ (A.D. Cambell), జి.యస్.గై (G.S. Gai), ఎమ్.యస్. అంద్రోనోవ్ (M.S. Andronov), పియర్‌మేల్ (Pierre Meile), హెచ్.యస్. స్పెన్సర్ (H.S. Spencer), స్టీవెన్సన్ (Stevenson), విలియం బ్రైట్ (William Bright), ఎ. మేనర్ (A. Manner), ఆర్.ఏ. కోల్ (R.A. Cole), ఎ.హెచ్. ఆర్డినాల్ (A.H. Ardenal), సి.పి. బ్రౌన్ (C.P. Brown), విలియం బ్రౌన్ (William Brown), ఎర్నెస్ట్ డ్రూసే (Earnest Droese), ఎ. గ్రిగ్‌నార్డ్ (A. Grignerd), థామస్ లేహమన్ (Thomas Lehaman), హెచ్.డి. విలియంసన్ (H.D. Williamson), సి.జి.సి. ట్రెంచ్ (C.G.C. Trench), ఎ.ఎన్. మిచెల్ (A.N. Mitcheli), సి.యఫ్. మాస్ (C.F. Moss), డబ్ల్యు.డబ్ల్యు. విన్‌షీల్డ్ (W.W. Winfield), యఫ్.వి.పి. షుల్జ్ (F.V.P. Schulze), యూరిగ్లాసోవ్ (Yuriglasov), మార్టిన్ ఫైఫర్ (Martin Pfeiffer), మొదలైనవారు ద్రావిడ భాషలపై అపారమైన కృషి చేశారు.

B. వ్యదేశీయ భాషా శాస్త్రవేత్తలు :

విదేశీయులేకాక స్వదేశీయులు (ప్రాచ్యులు) కూడా ద్రావిడ భాషల్ని గూర్చి చెప్పుకోతగ్గ కృషి చేశారు. అయితే పాశ్చాత్య భాషా పండితుల అపారమైన కృషియే, వీరికి మార్గదర్శకమైంది. మీదు మిక్కిలి పరమ ప్రామాణికమైంది.

కోరాడ రామకృష్ణయ్య, గంటి జోగి సోమయాజి, వజ్ఝల చినసీతారామశాస్త్రి, చిలుకూరి నారాయణరావు, మారేపల్లి రామచంద్రశాస్త్రి, ఎన్.కుమారస్వామిరాజా, టి.పి.మీనాక్షి సుందరన్, జి. సాంబశివరావు, భద్రిరాజు కృష్ణమూర్తి, పి.యస్. సుబ్రహ్మణ్యం, శశికుమార్‌దాసు, బి.పి. మహాపాత్ర, యస్. అగస్త్యలింగం, ఎ.కె. రామానుజన్, కె.కుశలప్పగౌడ, బి.రామచంద్రరావు, ఎల్.వి.రామస్వామి అయ్యర్, ఎల్.చంద్రశేఖర్, ఎల్.ఆర్. ప్రబోధ్‌చంద్రన్, రాజశేఖరన్ నాయర్, ఎమ్. మరియప్పభట్, ఎన్.డి.శంకరభట్, యస్.లక్ష్మినారాయణభట్, ఆర్.బాలకృష్ణ, యస్.శక్తినీల్, పి.సేతు మాధవరావు, యస్.భట్టాచార్య, జి.ఉమామహేశ్వరరావు, లింగం లక్ష్మాజి, పేరి భాస్కరరావు, కె.వి. సుబ్బయ్య మొదలైనవారు ద్రావిడ భాషలపై విశేషమైన కృషి చేశారు.

ప్రపంచ భాషలు - వర్గీకరణ (Classification of World Languages) :

ప్రపంచంలో ప్రస్తుతం వ్యవహారంలోవున్న భాషలు సుమారు 5000 వరకు వున్నాయని భాషావేత్తల అంచనా. ప్రపంచంలోని జనాభా సంఖ్య ఇంచుమించు 620 కోట్లు. ప్రపంచ భాషలన్నింటినీ భాషా శాస్త్రజ్ఞులు స్థూలంగా మూడు రకాలుగా వర్గీకరించారు. అవి ఇవి :

1. వంశానుగుణ వర్గీకరణం లేక జాత్యాశ్రిత వర్గీకరణం
   (Geneological or Genetic Classification)
2. పదాంశ వర్గీకరణం లేక నిర్మాణాశ్రిత వర్గీకరణం
   (Morphological or Typological Classification)
3. భౌగోళిక వర్గీకరణం
   (Geographical or Genetic Classification)

భాషా శాస్త్రజ్ఞులు వంశానుగుణంగా భాషల్ని ప్రధానంగా కొన్ని భాషా కుటుంబాలుగా వర్గీకరించారు. అవి ఇవి. ఇందులో ద్రావిడ భాషలు చోటుచేసుకున్నాయి

1. ఇండో - యూరోపియన్ భాషా కుటుంబం
   (Indo - European Family of Languages)
2. సినో - టిబెటిన్ భాషా కుటుంబం
   (Sino - Tibetain Family of Languages)
3. యూరల్ - అల్టాయిక్ భాషా కుటుంబం
   (Ural - Altaic Family of Languages)
4. సిమెటో - హెమైటిక్ భాషా కుటుంబం
   (Simito - Hemitec Family of Languages)
5. మలయో - పోలినేషియన్ భాషా కుటుంబం
   (Malayo - Polynesian Family of Lanugages)
6. జపానీ భాషా కుటుంబం
   (Japani Family of Languages)
7. బంటూ భాషా కుటుంబం
   (Bantoo Family of Languages)
8. బాస్క్ భాషా కుటుంబం
   (Bosquee Family of Lanugages)
9. అమెరికన్ - ఇండియన్ భాషా కుటుంబం
   (American - Indian Family of Languages)
10. ద్రావిడ భాషా కుటుంబం
    (Dravidian Family of Languages)

భారతీయ భాషలు - అధికార భాషలు :

భాష ఏదైనా భావం ఒకటే. భావ వ్యక్తీకరణకు భాష చాలా అవసరం. భారతదేశంలో 1652 భాషలు వున్నాయని భాషావేత్తలు అభిప్రాయ పడుచున్నారు. భారత రాజ్యాంగంలో ఎనిమిదో షెడ్యూల్లో ప్రస్తుతం 18 భాషలు మాత్రమే చోటుచేసుకున్నాయి. వీటినే మనం రాజ్యాంగం గుర్తించిన అధికార భాషలుగా వ్యవహరిస్తున్నాం.

మొట్టమొదటిగా భారత రాజ్యాంగం 14 భాషల్ని మాత్రమే అధికార భాషలుగా గుర్తించింది. ఆ భాషలు ఇవి :

1.	తమిళం	8.	హిందీ
2.	కన్నడం	9.	ఉర్దూ
3.	మలయాళం	10.	ఒరియా
4.	తెలుగు	11.	కాశ్మీరి
5.	పంజాబి	12.	గుజరాతి
6.	మరాఠి	13.	సంస్కృతం
7.	బెంగాలి	14.	అస్సామి

1967లో 21వ రాజ్యాంగ సవరణ వల్ల "సింధి" భాష 15వ అధికార భాషగా గుర్తింపు పొందింది. 1992లో 71వ రాజ్యాంగ సవరణ ద్వారా "కొంకణి", "మణిపురి", "పాలీ" అనే మూడు భాషల్ని ఎనిమిదో షెడ్యూల్లో చేర్చారు. ఇలా మొత్తం 18 ప్రాంతీయ భాషలకు అధికార భాషామోదం లభించింది.

భారతీయ భాషా కుటుంబాలు-విభజన (Indian Language Families) :

భారతదేశంలోని భాషల్ని భాషా శాస్త్రజ్ఞులు ప్రధానంగా నాలుగు భాషా కుటుంబాలుగా విభజించారు. ఇందులో ద్రావిడ భాషా కుటుంబం ఒకటి.

1. ఇండో-ఆర్యన్ భాషా కుటుంబం (Indo-Aryan Family of Language) :

ఉత్తర, తూర్పు ప్రాంతాల్లోవున్న పంజాబ్, హిందీ, బెంగాలీ, ఒరియా, గుజరాత్, మరాఠీ, మొదలైన భాషలు ఈ కుటుంబంలోకి వస్తాయి.

2. ద్రావిడ భాషా కుటుంబం (Dravidian Family of Language) :

దక్షిణ భారతదేశంలో వ్యవహారంలో వున్న తమిళం, కన్నడం, మలయాళం, తెలుగు మొదలైన భాషలు ఈ కుటుంబంలోకి వస్తాయి.

3. ఆస్ట్రో-ఏషియాటిక్ భాషా కుటుంబం
(Austro Aesiyatic Family of Language) :

భారతదేశంలోని బెంగాల్, ఒరిస్సా, మధ్యప్రదేశ్, బీహార్ మధ్య ప్రాంతాల్లో ఈ భాషల వ్యవహర్తలున్నారు. దీనినే "ముండా" భాషా కుటుంబం అని కూడా అంటారు.

4. టిబెటో-బర్మన్ భాషా కుటుంబం
(Tibetain - Burman Family of Language) :

ఈ నాలుగు భాషల్లో అతిపెద్ద భాషా కుటుంబాలు రెండు. ఒకటి ఇండో-ఆర్యన్ భాషా కుటుంబం, రెండు ద్రావిడ భాషా కుటుంబం. ఇండో-ఆర్యన్ భాషలకు చెందిన ఉత్తర భారతదేశ భాషల్ని ఆర్యభాషలనీ, ద్రావిడ కుటుంబానికి చెందిన దక్షిణ భారతీయ భాషల్ని ద్రావిడ భాషలనీ వ్యవహరిస్తున్నారు.

మొత్తంమీద సారాంశం ఏమంటే ప్రపంచ భాషా కుటుంబాల్లోనూ, భారతీయ భాషా కుటుంబాల్లోనూ, భాషా శాస్త్రజ్ఞులచేత, ఒక ప్రత్యేక కుటుంబంగా పరిగణించబడి విశ్వవ్యాప్తిలోవున్న భాషా కుటుంబం ద్రావిడ భాషా కుటుంబం.

6. ద్రావిడ భాషా వ్యవహర్తలు - వారి ప్రాంతాలు

1. ద్రావిడ భాషలు :

క్రీ.పూ. 3000 ప్రాంతంలో ద్రావిడ భాషలన్నింటికీ మూలమైన మూలద్రావిడ భాష (Proto Dravidian Language) ఒకటి వుండేదని భాషా శాస్త్రజ్ఞులు ఊహించారు. ఈ భాషకు సంబంధించిన వారు సింధునదీలోయ ప్రాంతంలో వ్యాపించి వుండే వారని చారిత్రక పరిశోధకులు భావిస్తున్నారు. ఈ మూలద్రావిడ భాషను చన్నవారు కానీ, విన్నవారు కానీ ఎవరూ లేరు. ప్రస్తుతం వాడుకలో వున్న ఈ ద్రావిడ భాషల స్వరూప స్వభావాల్ని బట్టి వీటికి మూలమైన భాష ఈ రకంగా వుండ వచ్చునే ఊహల వల్ల ఈ మూలద్రావిడ భాష పునర్నిర్మించబడింది. అంచేతనే మూలద్రావిడభాషను పునర్నిర్మిత భాష (Recontsructed Language)గా మనం వ్యవహరిస్తున్నాం.

భాషా శాస్త్రజ్ఞులు భౌగోళికం (Geographical) గా ద్రావిడ భాషల్ని ప్రధానంగా మూడు ఉప కుటుంబాలు (Sub-groups)గా విభజించారు. ఈ మూడు ఉపకుటుంబాల నుంచి మరల 23 భాషలు విడివడ్డాయి. అవి ఇవి :

2. ద్రావిడ భాషా కుటుంబం - వర్గీకరణం :

I. ఉత్తర ద్రావిడ భాషలు : (North Dravidian Languages)

ఇవి మూడు :

1. బ్రాహుయి
2. మాల్తో
3. కురుఖ్ (కుడుఖ్)

II. మధ్య ద్రావిడ భాషలు : (Central Dravidian Languages)

ఇవి పన్నెండు :

1.తెలుగు	2.గోండీ
3. కొండ (కూబి)	4. పెంగో
5. మండ	6. కుయి
7. కువి	8.కొలామీ
9. నాయకీ	10. పర్జీ
11. గదబ	12. ఒల్లారి

III. దక్షిణ ద్రావిడ భాషలు : (South Dravidian Languages)

ఇవి ఎనిమిది :

1. తమిళం	2. మలయాళం
3. కన్నడం	4. తుళు
5. కొడగు	6. కోత
7. తొద	8. బడగ

సునిశితమైన పరిశోధనల ద్వారా, భాషా శాస్త్రజ్ఞులకు లభించిన ప్రామాణికమైన ఆధారాలతో, ఈ ద్రావిడ భాషల గూర్చి, ద్రావిడ భాషల వ్యవహర్తల గూర్చి, వారి ప్రాంతాల గూర్చి వివరంగా తెలుసుకుందాం.

3. ద్రావిడ భాషా వ్యవహర్తలు – వారి ప్రాంతాలు – వగైరా :

I. ఉత్తర ద్రావిడ భాషలు : (North Dravidian)

మూల ద్రావిడ భాష నుంచి మొట్టమొదటిగా విడిపోయింది ఉత్తర ద్రావిడ భాషా కుటుంబం. ఉత్తర ద్రావిడ ఉపకుటుంబం (North Dravidian) అని మొదటగా 1934లో సర్‌డేనిస్ బ్రే (Sir Denis Brey) వాడాడు. ఉత్తర ద్రావిడ భాషలు మొత్తం మూడు. 1. బ్రాహుయి, 2. మాల్తో 3. కురుఖ్ (కుడుఖ్). ఈ మూడు భాషలు అనాగరిక భాషలు. అంటే సాహిత్య రహిత భాషలన్నమాట. అనాగరిక భాషలతో కూడిన ద్రావిడ ఉపకుటుంబం ఉత్తర ద్రావిడ భాషా కుటుంబం. మూల ద్రావిడ భాషా వ్యవహర్తలు ఉత్తర భారతదేశం నుంచి దక్షిణ భారతదేశానికి తరలి వచ్చారని చెప్పడానికి ఉత్తర ద్రావిడ భాషా కుటుంబం ప్రబల నిదర్శనం.

1. బ్రాహుయి (Brahui) :

బ్రాహుయి భాషనే నేడు బ్రాఱీఱ అని కూడా వ్యవహరిస్తున్నారు. బ్రాహుయి పదానికి ఉత్తర దిక్కున వున్న కొండ ప్రజలు అని అర్థం. మూలద్రావిడ భాష నుంచి మొదటగా విడిపోయింది బ్రాహుయీ భాషే. అంచేతనే భాషావేత్తలు ఈ భాషను అతి ప్రాచీన ద్రావిడ భాషగా పేర్కొన్నారు. బ్రాహుయీలు నేడు ముస్లిం మతస్థులు. సున్నీ శాఖకు చెందిన వారు. ఈ జాతిలో ఇప్పటికి సనాతనంగా వస్తున్న మూఢ విశ్వాసాలు, దయ్యాల మీద నమ్మకం, రక్త బలి మొదలైనవి వున్నాయి.

వ్యవహార ప్రాంతం

ప్రస్తుతం భారతదేశంలో ఈ భాష మాటలాడటం లేదు. ఈ ఒక్క భాష తప్ప మిగిలిన 22 ద్రావిడ భాషలు ముదేశంలో వ్యవహారంలో వున్నాయి. ఈ భాషా వ్యవహర్తలు

పాకిస్తాన్ లోని కాలత్ (Kalat), హైర్‌పూర్ (Hairpur), క్వెట్టా (Quatta) ప్రాంతాల్లోనూ, హైదరాబాద్ (పాకిస్తాన్), కరాచీ, ప్రాంతాల్లోనూ వున్నారు. పాకిస్తాన్ సరిహద్దులైన ఆఫ్ఘనిస్తాన్, ఇరాన్ దేశాల్లో కూడా వీరు వున్నారు.

జన సంఖ్య :

ఈ భాషా వ్యవహర్తలు (Speakers) సంఖ్య సుమారు 5 లక్షలు.

వృత్తి :

వ్యవసాయం. కొందరు సంచార జాతుల వలే ఒకచోట నుండి మరోచోటకు తిరుగుతూంటారు.

మాండలికాలు :

ఎమ్.యస్. ఆండ్రోనోవ్ పరిశోధనవల్ల బ్రాహుయీ భాషలో మూడు మాండలికాలు వున్నాయని తేటతెల్లమైంది. అవి ఇవి : 1. కాలత్ (Kalat), 2. సరవాన్ (Sarwan) 3. ఝలవన్ (Jhalavan).

తెగలు :

ఈ భాషా వ్యవహర్తల్లో మూడు తెగలున్నాయి. ఈ మూడు తెగలకు చెందిన వారు ఈ మూడు మాండలికాల్ని వ్యవహరిస్తూ వుంటారు. 1. స్వదేశ తెగలు (Indigenous Tribes), 2. సరవాన్ తెగలు (Sarvan Tribes), 3. ఝలవన్ తెగలు (Jhalvan Tribes).

చారిత్రకాధారాలు :

16వ శతాబ్ది నుంచి బ్రాహుయి భాష గూర్చి చారిత్రకాధారాలు మనకు లభిస్తున్నాయి. బ్రాహుయీ జాతి వారి ముఖ్య పట్టణం కాలత్. ఈ కాలత్ పట్టణాన్ని మొగలులు కైవసం చేసుకున్నారు. కొంతకాలం తర్వాత బ్రాహుయి ప్రజలు మొగలాయిలపై ఎదురు తిరిగి వారిని చిత్తుగా ఓడించి తమ కాలత్ పట్టణాన్ని తిరిగి స్వాధీనం చేసుకున్నారని మన చరిత్ర చెపుతుంది. మన పురాణాల్లో వున్న బాహ్లికజాతివారు వీరే అని ప్రొఫెసర్ టి.బరో అభిప్రాయపడ్డాడు.

ఇతర భాషల ప్రభావం :

ఈ భాషపై ఇండో యూరోపియన్ భాషల ప్రభావం బాగా కన్పిస్తుంది. పర్షియన్, సింధి, పంజాబీ మొదలైన భాషల ప్రభావం ఈ భాష మీద వుంది.

ముఖ్యగ్రంథాలు :

సర్ డేనిస్ బ్రే ఈ భాష మీద విశేషమైన కృషి చేశాడు. 1909లో "The Brahui Language - Part I', "Introduction and grammar' (Madras), 1934± "The

Brahui Language - Part - II', "The Brahui Problem - Part III', "Etymological vocabulary' (Delhi) అనే ముఖ్యమైన గ్రంథాలు సర్ డేనిస్ బ్రే రాశాడు. నేటికీ బ్రాహుయి భాష గూర్చి తెలుసుకోవడానికి పరమ ప్రామాణికమైన గ్రంథాలు ఇవే. M.B. ఎమెనో రాసిన "Brahui and Dravidian Comparative Grammar' అనే గ్రంథం ఈ భాషలో వుంది. ఈ గ్రంథాన్ని కాలిఫోర్నియా విశ్వవిద్యాలయం వారు 1962లో ముద్రించారు.

2. మాల్తో (Malto) :

బీహార్ రాష్ట్రంలోని సంతాల్ ప్రాంతాల్లో రాజమహల్ కొండల్లో మాలేర్ అనే జాతి వారు వున్నారు. వాళ్ళు మాట్లాడే భాషను 'మాల్తో' అంటారు. మాలేర్ అంటే కొండల్లో వుండేవారని అర్థం.

వ్యవహార ప్రాంతం :

ఈ భాష మాట్లాడే ప్రాంతం బెంగాల్, బీహార్, సంతాల్ భాషలకు మధ్య వుంది.

జన సంఖ్య :

ఈ భాషా వ్యవహర్తల సంఖ్య దాదాపు లక్ష.

ఇతర భాషల ప్రభావం :

మాల్తో భాషపై కురుఖ్ భాష ప్రభావం కన్పిస్తుంది. మాల్తో. కురుఖ్ భాషలు ఒకే జాతికి చెందిన వారనీ, ప్రారంభంలో వీళ్ళు 'సోనే' అనే నది ఒడ్డున వుండేవారనీ, వారిలో కొందరు గంగానదిని అనుసరించి వచ్చి రాజమహల్ కొండల్లో స్థిర నివాసం ఏర్పరచుకున్నారని భాషా వేత్తలు అభిప్రాయపడుతున్నారు.

ముఖ్య గ్రంథాలు :

1884లో ఎర్నెస్ట్ డ్రూసే (Earnest Droese) రాసిన "Introduction to Malto', 1973లో శశికుమార్ దాను రాసిన 'Structure of Malto', 1979లో బి.పి. మహాపాత్ర రాసిన "Grammar of the Malto" ఈ భాషలో ప్రధానమైన గ్రంథాలు. స్వింటన్ (Swinton) కూర్చిన "Rajmahal Words" అనే పదాల పట్టిక ఈ భాషలో వుంది.

3. కురుఖ్/కుడుఖ్ (Kurukh) :

ఒరయాను, ఒరాయను, కురుంపో అనేవి ఈ భాష పర్యాయపదాలు. సాహిత్యం లేని భాషల్లో గోండీ తర్వాత ఎక్కువ ప్రజలు మాటలాడే భాష కురుఖ్. అనాగరిక భాషల్లో ఈ కురుఖ్ ఒకటని రాబర్ట్‌కాల్డ్వెల్ చెప్పాడు. ఈ భాషను రాబర్ట్ కాల్డ్వెల్ "Oraon" అని పేర్కొన్నాడు. కురుఖ్ జాతి వారిని ఒడాయన్‌లు అని కూడా వ్యవహరిస్తారు.

వ్యవహార ప్రాంతం :

బీహారురాష్ట్రంలో భాగల్పూర్, ఛోటానాగపూర్, పలవవ్, గంగాపూర్, జమ్‌షెడ్‌పూర్ ప్రాంతాల్లోనూ, ఒరిస్సా రాష్ట్రంలో సుందరగడ్, సంబల్పూరు జిల్లాలోనూ, మధ్యప్రదేశ్‌లో రాయఘడ్, సర్గూజా జిల్లాల్లోనూ ఈ భాషా వ్యవహర్తలున్నారు.

జనసంఖ్య :

ఈ భాషా వ్యవహర్తలు సంఖ్య రమారమి 12 లక్షల పైనే.

వృత్తి :

అస్సాం రాష్ట్రంలోని తేయాకు తోటల్లో కూలీలుగా వీరు పనిచేస్తున్నారు.

ఇతర భాషల ప్రభావం :

కురుఖ్, కోలేరియన్ జాతి వారితో కలసిమెలసి జీవిస్తారు. ఇతరులతో కూడి కొండ ప్రాంతాల్లో వుండేవారు, కాబట్టి వీరికి కురుఖ్ అనే పేరు వచ్చిందని భాషావేత్తల అభిప్రాయం.

ముఖ్య గ్రంథాలు :

ఫెర్డినాండ్‌హన్ (F.Hann) 1900లో రాసిన "Kurukh Grammar", ఇతనే 1903లో కూర్చిన "Kurukh (Oraon) English Dictionary"లు ఈ భాషలో ప్రామాణిక గ్రంధాలు. 1924లో ఎ.గ్రిగ్‌నార్డ్ కూర్చిన An oraon English Doctionary', ఈయనే ఇదే సంవత్సరంలోరాసిన A Grammar of the Oraon Language గ్రంధాలు ఈ భాషలో వున్నాయి.

II. మధ్య ద్రావిడ భాషలు (Central Dravidian Languages) :

ద్రావిడ భాషా ఉప కుటుంబాల్లో ఎక్కువ భాషలు వున్న ఉప కుటుంబం మధ్య ద్రావిడ భాషా ఉపకుటుంబం. మధ్య భారతదేశంలోని ఆంధ్రప్రదేశ్, ఒరిస్సా, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ రాష్ట్ర ప్రాంతాల్లో వ్యవహారంలో వున్న భాషలు కాబట్టి వీటికి భౌగోళికంగా మధ్య ద్రావిడ భాషలు అని భాషా శాస్త్ర వేత్తలు పేరు పెట్టారు. మధ్యద్రావిడ ఉప కుటుంబం (Central Dravidian) అని మొదటగా 1947లో టి.బరో వాడాడు. మధ్య ద్రావిడ భాషలు మొత్తం పన్నెండు. 1. తెలుగు, 2. గోండీ, 3. కొండ, 4. పెంగో, 5. మండ, 6. కుయి, 7.కువి, 8.కొలామీ, 9. నాయకీ, 10. పర్జీ, 11. గదబ, 12. ఒల్లారి.

1. తెలుగు (Telugu) :

ఆంధ్రప్రదేశ్‌లోని ప్రజలు మాట్లాడే భాష తెలుగు. తెలుగు భాషకు

పర్యాయపదాలుగా ఆంధ్రం, తెలుగు, తెనుగు పదాలు వ్యవహారంలో వున్నాయి. భారతీయభాషల్లో తెలుగు ద్వితీయ స్థానాన్ని పొందింది. హిందీ ప్రథమ స్థానంలో వుంది. జన సంఖ్యను బట్టి చూస్తే, మొత్తం ద్రావిడ భాషల్లో ప్రథమ స్థానం తెలుగు భాషదే.

వ్యవహార ప్రాంతం :

తెలుగుదేశంలోనే కాక తమిళనాడు, కర్నాటక, మహారాష్ట్ర, ఒరిస్సా రాష్ట్రాల్లో తెలుగు వారు వున్నారు. మారిషస్, మలేషియా, శ్రీలంక, బర్మా, దక్షిణ ఆఫ్రికా, బ్రిటిష్, కెనడా, అమెరికా, పశ్చిమ జర్మనీ మొదలైన ఇతర దేశాల్లో కూడా ఈ భాషను మాటలాడే వారున్నారు.

జన సంఖ్య :

సుమారు 7 కోట్ల 50 లక్షలు.

సాహిత్యం :

మన్నెండు మధ్య ద్రావిడ భాషల్లో ఏకైక సాహిత్య భాష తెలుగు భాష. క్రీ.శ. 575 ప్రాంతానికి చెందిన ఎర్రగుడిపాడు శాసనం తెలుగు భాషలో మొదటి శాసనం. 11వ శతాబ్దంలో ఆదికవి నన్నయతో 'ఆంధ్ర మహాభారత' రచన ప్రారంభమైంది. తిక్కన, శ్రీనాథుడు, పోతన, అన్నమయ్య, పెద్దన, మారన, భట్టుమూర్తి, వేమకూర వెంకటకవి, వేమన, కందుకూరి, గురజాడ, చలం, కృష్ణశాస్త్రి, శ్రీశ్రీ, జాషువా, విశ్వనాథ, సినారె, ఆరుద్ర, ఇవాళ్, గద్దర్, కత్తివద్మారావు, వంగపండు ప్రసాదరావు, మొదలైనవారు తెలుగులో చెప్పుకోదగ్గ కవులు. కవయిత్రుల్లో మొల్ల, తిమ్మక్క, రంగాజమ్మ, ముద్దుపళని, ఇల్లిందల సరస్వతీదేవి, వాసిరెడ్డి సీతాదేవి, భానుమతి, ఓల్గా, జయప్రభ మొదలైనవారు ఈ భాషలో మంచి రచయిత్రులు.

వ్యాకరణాలు :

తెలుగులో 'ఆంధ్ర శబ్ద చింతామణి' అతి ప్రాచీనమైన గ్రంథం. మూలఘటిక కేతన రాసిన 'ఆంధ్ర భాషా భూషణము' తొలి తెలుగు పద్య వ్యాకరణం. చిన్నకోట పెద్దన రాసిన 'కావ్యాలంకార చూడామణి', గణపవరపు వేంకటకవి 'సర్వలక్షణ శిరోమణి', కూచిమంచి తిమ్మకవి 'లక్షణ సారసంగ్రహము' ప్రాచీన పద్య వ్యాకరణాలు. 1858లో చిన్నయసూరి రాసిన 'బాల వ్యాకరణము', 1885లో బహుజనపల్లి సీతారామాచార్యులు రాసిన 'ప్రౌఢ వ్యాకరణము' (త్రిలింగ లక్షణ శేషం) మొదలైనవి తెలుగు భాషలో ప్రామాణికమైన వ్యాకరణ గ్రంథాలు.

నిఘంటువులు :

ఈ భాషను ఎందరో పాశ్చాత్య భాషా శాస్త్రజ్ఞులు వ్యాకరణాలు, నిఘంటువులు

రాశారు. వారిలో సి.పి.బ్రౌన్ తెలుగు భాషకు చేసిన సేవ ఎనలేనిది, మరువలేనిది, మరువరానిది. ఈయన A Grammar of Telugu Language అనే వ్యాకరణం, 'ఇంగ్లీషు – తెలుగు', 'తెలుగు – ఇంగ్లీషు' నిఘంటువులు కూర్చాడు. బహుజనపల్లి వారి 'శబ్ద రత్నాకరం' తెలుగు భాషలో మంచి నిఘంటువు. 8 సంపుటాల్లో వెలువడిన 'సూర్య రాయాంధ్ర నిఘంటువు' తెలుగులో అతి పెద్ద నిఘంటువు.

ముఖ్య గ్రంథాలు :

1947లో గంటిజోగి సోమయాజి రాసిన 'ఆంధ్ర భాషా వికాసము' 1968లో కోరాడ రామకృష్ణయ్య రాసిన 'సంధి', 1975లో భద్రిరాజు కృష్ణమూర్తి సంపాదకత్వంలో వచ్చిన 'తెలుగు భాషా చరిత్ర' ఇదే సంవత్సరంలో వచ్చిన చేకూరి రామారావు గారి 'తెలుగు వాక్యం' 1977లో పి. ఎస్. సుబ్రహ్మణ్యం రాసిన 'ద్రావిడ భాషలు' మొదలైనవి ఈ భాషలో ఉత్తమ గ్రంథాలు. తెలుగు అకాడమీ ప్రచురించిన 'మాండలిక వృత్తి పద కోశాలు' ఈ భాషలో చాలా వున్నాయి. మారేపల్లి రామచంద్రశాస్త్రి, వజ్ఝుల చినసీతారామస్వామి శాస్త్రి, కొమర్రాజు వేంకట లక్ష్మణరావు, చిలుకూరి నారాయణరావు, కందుకూరి వీరేశలింగం పంతులు, భూదరాజు రాధాకృష్ణ, తూమాటి దొణప్ప, జి.ఎన్.రెడ్డి మొదలైనవారు ఈ భాష మీద విశేషమైన కృషి చేసి ప్రముఖుల మన్ననల్ని పొందారు.

2. గోండీ (Gondi) :

గోండులు తమ జాతివారిని 'కోయతూగ్' అనీ, తమ భాషను 'కోయాజ్' అనీ అంటారు. ఇతర భాషల వారు వీరిని సూచించడానికి 'గోండులు', 'గోండీలు' అనే పదాలతో పిలుస్తారు. లిఖితపూర్వక సాహిత్యం లేని ద్రావిడ భాషా వ్యవహర్తల్లో గోండీల సంఖ్య ఎక్కువ. గోండుల ముఖ్యమైన దైవం భీమాల్ (భీముడు). ఈ భాషలో జానపద బాణిలో కథలూ, పెళ్ళిపాటలూ, పాడుపు కథలూ అనేకం ఉన్నాయి.

వ్యవహార ప్రాంతం :

గోండులు, మహారాష్ట్ర తూర్పు ఉత్తర ప్రాంతాలల్లోనూ, మధ్యప్రదేశ్‌లోని బిందారా, బెతుల్, మన్దర్, చాందా, బాలాఘాట్, నాగపూర్, వార్ధా, యోత్‌మత్, చందారా జిల్లాల్లోనూ, ఒరిస్సాలోని కొన్ని ప్రాంతాల్లోనూ నివసిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని అదిలాబాద్ జిల్లాలో రాజ్‌గోండులనే పేర, ఖమ్మం జిల్లాలోని భద్రాచలం ఏజెన్సీ ప్రాంతంలో 'కోయలు' అనే పేర ఈ గోండులు వున్నారు.

జనసంఖ్య :

రమారమి 22 లక్షలు.

జాతులు :

గోండులది అతి ప్రాచీనమైన జాతి. గోండ్వానా/గోండుల్లో ప్రధానంగా మూడు జాతులు వారున్నారు. ఒకటి రాజ్‌గోండులు, రెండు మీడియా గోండులు, మూడు మురియా గోండులు.

మాండలికాలు :

గోండీ భాషలో మూడు మాండలికాలు వున్నాయి. ఒకటి కోయమాండలికం. రెండు మడియ మాండలికం, మూడు రాజగోండీ మాండలికం. ఈ మూడు మాండలికాల్లో 'కోయ' మాండలికం చాలా ప్రధానమైన మాండలికం.

ముఖ్య గ్రంథాలు :

1899లో హెచ్.డి.విలియంసన్ రాసిన Gondi Grammar and vocabulary, 1921లో సి.జి.సి.ట్రెంచ్ రాసిన Gondi Grammar and Vocabulary, 1942లో ఎ.యన్.మిచెల్ రాసిన A Grammar of Maria Gondi, 1950లో సి.యఫ్.మాస్ రాసిన An introduction to the grammar of the Gondi Language, పి. పేతు మాధవరావు 1954లో రాసిన A Grammar of the Gondi Language మొదలైనవి ఈ భాషలో ముఖ్యమైన గ్రంథాలు. టి.బరో, భట్టాచార్యులిరువురూ కలిసి 1960లో Journal of the Asiatic Society లో A comparative Vocabulary of the Gondi dialect ను ముద్రించారు. 1968లో పి.యస్.సుబ్రహ్మణ్యం రాసిన descriptive grammar of Gondi అనే వర్ణనాత్మక వ్యాకరణం, జి. ఉమామహేశ్వరరావు 1987లో రాసిన comparative study of the Gondi dialect ఈ భాషలో వున్నాయి.

3. కొండ/కూబి (Konda / Kubi) :

ఈ భాష వారు తమ జాతి వారిని 'కూబిజ్' (జ్ బహువచన ప్రత్యయం) అంటారు. కాబట్టి వీరి భాషను 'కూబి' అని పిలుస్తారు. తెలుగు వారు వీరిని 'కొండదొరలు' అని పిలుస్తారు.

వ్యవహార ప్రాంతం :

కొండదొరలు, కొండకాపులు, ఓజలు, పాండురైతులు అనే ఈ భాషా వ్యవహర్తలు తెలుగుదేశంలో విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల్లోని ఏజెన్సీ ప్రాంతాల్లోనూ, ఒరిస్సాలోని కోరాపుట్ జిల్లా ఆగ్నేయ ప్రాంతంలోని పర్వత ప్రదేశాల్లోనూ వున్నారు.

కూబిజ్ జాతివారు విశాఖపట్నం జిల్లాలోని 'అరకు'కు ఈశాన్య దిశగా 15

మైళ్ళ దూరంలో వున్న, సురకండెల్, మెట కండెల్ ప్రాంతంలో పూర్వ కాలంలో నివాసం ఏర్పరచుకొని జీవించే వాళ్ళని ప్రముఖ భాషావేత్త భద్రిరాజు కృష్ణమూర్తిగారు అభిప్రాయ పడ్డారు.

జన సంఖ్య :

ఇంచుమించు 13 వేలు.

మాండలికాలు :

ఈ భాష మీద విశేషమైన కృషి చేసిన ఆచార్య భద్రిరాజు కృష్ణమూర్తి గారు ఆంధ్రప్రదేశ్‌లోని కాశీపట్నానికి తూర్పు ప్రాంతంలోని భాషను ఒక మాండలికం (అరకు మాండలికం)గానూ, అనంతగిరి నుంచి కోరాపుట్ జిల్లాలోని భాషను ఇంకో మాండలికంగానూ పరిగణించారు.

ముఖ్య గ్రంథాలు :

సుధీభూషణ్ భట్టాచార్య 1956లో "Konda Language" అనే వ్యాసం ముద్రించారు. 1969లో ఆచార్య భద్రిరాజు కృష్ణమూర్తి రాసిన "Konda or Kubi a dravidian language" అనే 'వర్ణనాత్మక వ్యాకరణం' ఈ భాషలో ప్రామాణిక గ్రంథం.

4. పెంగో (Pengo) :

థామస్ బరో, సుధీభూషణ భట్టాచార్య ఇరువురూ (1957-58) పెంగోభాషను గూర్చి పరిశోధన చేశారు.

వ్యవహార ప్రాంతం :

పెంగో జాతివారిని 'జాని' అని కూడా అంటారు. ఒరిస్సా రాష్ట్రంలోని కోరాపుట్ జిల్లాలోని నవరంగపూర్, దశమంతపూర్ తాలూకాల్లోనూ, కళహాంది జిల్లాలో ధువముల్ కాంపూర్ కాశీపూర్ తాలూకాల్లోనూ, వీరువున్నారు.

జనసంఖ్య :

దాదాపు 1300.

ఇతర భాషల ప్రభావం :

ఈ భాషపై ఒరియా భాష ప్రభావం చాలా ఎక్కువగా వుంది. ఒరిస్సా రాష్ట్రంలో పెంగో జాతివారు చాలా కాలం నుంచి నివసిస్తున్నారు. అంచేత వారు ఒరియా భాషను కూడా మాటలాడుతారు. మండ భాష పెంగోభాషకు సన్నిహితంగా వుంటుంది.

ముఖ్యగ్రంథాలు :

1970లో థామస్ బరో సుధీభూషణ భట్టాచార్య ఇద్దరూ కలిసి రాసిన 'The Pengo Language' (Oxford) అనే గ్రంథం వుంది.

5. మండ (Manda) :

వ్యవహార ప్రాంతం :

ఒరిస్సా రాష్ట్రంలో కళహాంది జిల్లాలో ధుమముల్, రాంపూర్ తాలూకాలో మండ జాతివారు వున్నారు. ఈ జాతి వారు ఒరిస్సాలోని నవరంగపూర్ తాలూకా సరిహద్దుల్లో కూడా వున్నారు.

ఇతర భాషల ప్రభావం :

పెంగో, మండ భాషా వ్యవహర్తలు ఇద్దరూ పరస్పర సన్నిహితంగా వుంటారు.

భాషాశాస్త్రజ్ఞుల కృషి :

మండభాషా పదాలు కొన్ని "A Dravidian Etymological Dictionary" (1968) లో బరో, ఎమెనో ఇచ్చారు. ఆచార్య బి.రామకృష్ణారెడ్డి ఈ భాషపై విశేషమైన కృషిచేశారు.

6. కూయి (Kui) :

కోండులు, ఖోండులు, కంధులు అనేవారు కూయి భాషను మాటలాడుతున్నారు. ఈ భాషను మాటలాడేవారు తమను తాము 'కూఇంగా ('ంగా బహువచన ప్రత్యయం) అని పిలుచుకుంటారు.

వ్యవహార ప్రాంతం :

ఒరిస్సా రాష్ట్రంలోని మహానదికీ విశాఖపట్నం జిల్లాకు మధ్య వున్న పర్వత ప్రదేశాల్లో కూయి భాషా వ్యవహర్తలు వున్నారు. ఒరిస్సాలోని దువల్లబాద్, ఖోండ్‌మల్ (ఫుల్బాని) కళహాంది జిల్లాల్లోనూ, గంజాంలో గుమ్మర్, ఉదయగిరి, చిన్న కిమెడి తాలుకాల్లోనూ, విశాఖపట్నం జిల్లాలోని బిసంకటక్, గుణుపూర్ తాలూకాల్లోనూ వీరు వున్నారు.

జన సంఖ్య :

సుమారు 5 లక్షలు పైనే.

ముఖ్యగ్రంథాలు :

ఈ భాషకు లిపి, సాహిత్యాలు లేవు.

1902లో లింగం లక్ష్మణ్ణ రాసిన "An Introduction to the Kui or Kandh Language" 1909లో J.E.F.పెరారా రాసిన "A Grammar of the Kui Language' అనే గ్రంథాలు ఈ భాషలో వున్నాయి. డబ్ల్యు. డబ్ల్యు.విన్‌ఫీల్డ్ 1928లో A Grammar of the Kui Language అనే వ్యాకరణాన్ని 1929లో A Vocabulary of the Kui Language అనే గ్రంథాన్ని రాశాడు.

7. కువి (Kuvi) :

ఈ భాషలో కువి అంటే కొండ అని అర్థం. కోండు, పూజు, జాతాపు, సామంతు, పోండు అనేవి ఈ భాషకు ప్రాంతీయ నామాలు.

వ్యవహారం ప్రాంతం :

ఈ భాషను మాట్లాడే కంధ్ జాతి వారు విశాఖపట్నం ఏజెన్సీ ప్రాంతాలైన అరకు, విజయనగరం జిల్లాలోని సాలూరు ప్రాంతాల్లోనూ, శ్రీకాకుళం జిల్లాలోని పాలకొండ ప్రాంతాల్లోనూ, జయపూర్ కొండల్లోనూ, కోరాపూర్ జిల్లాలోనూ ఈ భాషా వ్యవహర్తలు వున్నారు.

జన సంఖ్య :

ఇంచుమించు 2 లక్షలు పైనే.

ఇతర భాషల ప్రభావం :

కువి భాష, కూయి భాషకు మిక్కిలి సన్నిహితమైంది.

ముఖ్యమైన గ్రంథాలు :

1911లో యఫ్.వి.పి.షుల్జ్ రాసిన "A Grammar of the Kuvi Language" అనే వ్యాకరణమూ, ఈయనే 1913లో రాసిన "Vocabulary of Kuvi-Konda Language" అనే గ్రంధాలు ఈ భాషలో వున్నాయి. బరో, భట్టాచార్య ఇరువురూ కలిసి, "Notes on Kuvi with a short vocabulary" అనే వ్యాసాన్ని "Indo Iranian Journal" లో 1963లో ప్రచురించారు. 1979లో యమ్. ఇజ్రాయిల్ రాసిన "A Grammar of the Kuvi Language" ఈ భాషలో వుంది.

8. కొలామీ (Kolami) :

వీరు తమ భాషను కొలవగొట్టి అనీ, తమ జాతి వారిని కోలవార్ అని పిలుస్తారు.

వ్యవహార ప్రాంతం :

మహారాష్ట్రలోని వార్దా, యోట్మల్ జిల్లాల్లోనూ, ఆంధ్రప్రదేశ్‌లోని ఆదిలాబాద్ జిల్లాలోనూ ఈ భాషా వ్యవహర్తలు వున్నారు.

జనసంఖ్య :

రమారమి 80 వేలు

ఇతర భాషల ప్రభావం :

కోలామీలు గోండీలు కలిసిమెలిసి జీవిస్తూ సన్నిహితంగా వుంటారు. ఆదిలాబాద్‌లోని కోలామీ భాషా వ్యవహర్తలు ఉర్దూ, మరాఠీ భాషల్ని మాట్లాడుతారు.

సుందరయ్య గ్రంథాలయ ... 500 044

తెలుగు భాష వచ్చిన కోలామీ లు కూడా వున్నారు. కోలామీ భాషలో తెలుగు పదాలు వున్నాయి. కోలామీ భాషపై మరారీ ప్రభావం కన్పిస్తుంది. సంఖ్యావాచకాల్ని పరిశీలిస్తే ఈ విషయం స్పష్టమౌతుంది. కోలామీ భాషకు తెలుగు భాషకు పద సామగ్రి విషయంలో చాలా పోలికలున్నాయి.

మాండలికాలు :

కోలామీ భాషలో మూడు మాండలికాలున్నాయి. 1. వార్ధా మాండలికం. 2. ఆదిలాబాద్ మాండలికం 3. యోట్మక్ మాండలికం.

ముఖ్య గ్రంథాలు

1950లో పి.సీతుమాధవరావు రాసిన "A Grammar of the Kolami Language", M.B. ఎమెనో 1955లో రాసిన "Kolami - A Dravidian Language" అనే గ్రంథాలు ఈ భాషలో వున్నాయి. టి.బరో, సుధీభూషణ భట్టాచార్య ఇరువురూ కిన్వట్ ప్రాంతంలోని కొలామీ భాషను గూర్చి కృషి చేశారు.

9. నాయకీ (Naiki) :

వ్యవహార ప్రాంతం :

మహారాష్ట్రలోని చాందా జిల్లాలో యుల్ పట్టణ ప్రాంతంలో 'దడ్వేగోండులు' అనే జాతి వారు నివసిస్తున్నారు. వీరిని 'నాయక్' అని అంటారు. వీరు మాటలాడే భాష నాయకీ భాష. నాయకీ జాతివారు తమను తాము 'ఎర్క్' అని పిలుచుకుంటారు.

జనసంఖ్య :

ఇంచుమించు 1500.

ఇతర భాషల ప్రభావం :

ఈ భాషపై మరారీ భాష ప్రభావం బాగా కన్పిస్తుంది. నాయికీ భాష వారు, మరారీ భాషను కూడా మాట్లాడుతారు. నాయకీ భాష కొలామీకి చాలా సన్నిహిత భాష.

భాషా శాస్త్రజ్ఞులు కృషి :

భట్టా చార్య ఈ భాషపై కృషిచేశారు. 1961లో భట్టాచార్య "Naika of Chanda" అనే వ్యాసాన్ని ప్రచురించారు.

10. పర్జీ (Parji) :

''పర్జీ'' అనే సంస్కృతం పదం 'ప్రజా' అనే శబ్దం నుంచి పుట్టిందని భాషా శాస్త్రజ్ఞుల అభిప్రాయం. పర్జీలు తమని తాము ''దుర్వ'' అని పిలుచుకుంటారు. గోండు భాష వారు పర్జీ భాష వారిని కాపులుగా వ్యవహరిస్తారు.

వ్యవహార ప్రాంతం :

మధ్యప్రదేశ్‌లో బస్తర్ జిల్లాలోని జగదల్‌పూర్‌కి దక్షిణ ప్రాంతం నుంచి సుక్మా జమిందారీ వరకు, కంగేరీ అడవితో సహా వున్న ప్రాంతంలో 'పర్జీ' అనే జాతి వారు నివసిస్తున్నారు.

వృత్తి :

పర్జీల ముఖ్యవృత్తి వ్యవసాయం.

జనసంఖ్య :

సుమారు 90,000

ఇతర భాషల ప్రభావం :

ఈ భాషపై గోండీ, ఒరియా భాషల ప్రభావం కన్పిస్తుంది.

మాండలికాలు :

పర్జీలో ముఖ్యంగా మూడు మాండలికాలున్నాయి

1. వాయవ్య మాండలికం
2. ఈశాన్య మాండలికం
3. దక్షిణ మాండలికం

ముఖ్య గ్రంథాలు :

1953లో బరో, యస్.భట్టాచార్య ఇరువురూ కలిపి "The Parji Language" అనే గ్రంథాన్ని ప్రచురించారు. ఈ గ్రంథంలో పర్జీ భాష గోండి భాషకు మాండలికం కాదని అది స్వతంత్ర భాష అని స్పష్టంగా చెప్పారు.

11. గదబ (Gadaba) :

వ్యవహార ప్రాంతం :

ఒరిస్సాలోని కోరాపుట్ జిల్లాలోని జయపూర్ ప్రాంతంలోనూ, విజయనగరం జిల్లాలోని సాలూరు ప్రాంతంలోనూ గదబ జాతివారు నివసిస్తున్నారు.

జనసంఖ్య :

ఇంచుమించు 40,000.

గదబల్లో రకాలు

ఈ గదబలో ఐదు రకాలు వున్నాయి. 1. గుర్తోబ్ గదబ 2. బల్లార్ గదబ, 3. కొండేకోర్ గదబ, 4. సాలూరు గదబ, 5. ఆదిలాబాదు గదబ

భాషా శాస్త్రజ్ఞులు కృషి :

ఆచార్య భద్రిరాజు కృష్ణమూర్తి ఈ భాషకు సంబంధించి జానపద గాథల్ని

పేకరించారు. సుధీభూషణ భట్టాచార్య ఒల్లారి గదబము గూర్చి "Ollaria Dravidian Speech" అనే వ్యాసాన్ని, 1957లో రాశారు. 1980లో పేరి భాస్కరరావు "Kondekor Gadaba" అనే గ్రంథాన్ని రాశారు.

12. ఒల్లారి (Ollari) :

వ్యవహార ప్రాంతం :

ఒరిస్సా రాష్ట్రంలోని కోరాపుట్ జిల్లా దక్షిణ భాగంలోని ఏజెన్సీ ప్రాంతంలో ఒల్లారి భాషా వ్యవహర్తలు వున్నారు.

జనసంఖ్య :

దాదాపు 1000

భాషా వేత్తల కృషి :

ఒల్లారి భాష గదబ భాషకు మాండలికమని బరో, భట్టాచార్యులు, ఆండ్రనోవ్‌లు పేర్కొన్నారు. భట్టాచార్య "Ollaria Dravidian Speech" అనే గ్రంథాన్ని రాశాడు. ఎక్కువమంది భాషా శాస్త్రజ్ఞులు నేడు ఒల్లారి భాషను ప్రత్యేక భాషగా, వ్యవహరిస్తున్నారు.

III. దక్షిణ ద్రావిడ భాషలు (South Dravidian Languages) :

ద్రావిడ భాషా కుటుంబంలో నాగరిక భాషలు ఎక్కువగా వున్న ఉపకుటుంబం దక్షిణ ద్రావిడ భాషా ఉపకుటుంబం. దక్షిణ ద్రావిడ ఉపకుటుంబం (South Dravidian) అని మొదటగా 1938లో ఎల్.వి.రామస్వామి అయ్యరు తర్వాత టి.బరో 1940, 1947 సంవత్సరాల్లో నాడారు. దక్షిణ ద్రావిడ భాషలు మొత్తం ఎనిమిది 1. తమిళం, 2. మలయాళం, 3. కన్నడం, 4. తుళు, 5. కొడగు, 6. తోద, 7. కోత, 8 బడగ.

1. తమిళం (Tamil) :

ద్రావిడ భాషల్లో అతి ప్రాచీనమైన భాష తమిళం. ఈ భాషకు తమిళ్ర్, తిరావిడం, అరవం, తముక, ద్రావిడ అనే పర్యాయ పదాలు వున్నాయి. తమిళ్ర్ అంటే తియ్యంది. మధురమైందని అర్థం. ఇది కేవలం చమత్కారం కోసం అన్నమాట మాత్రమే. తిరావిడం అనే పదం ద్రావిడ పదానికి వికృతి. తమిళ భాషా వ్యవహర్తలు తాము అరవ వాళ్ళమని కానీ, తమ భాష అరవమనికానీ ఎప్పుడూ ఎక్కడా చెప్పుకోలేదు. ఆంధ్రులు కన్నడీయులు మాత్రమే తమిళవాళ్ళను అరవవాళ్ళగా పిలుస్తారు. అరవం అంటే రవం లేనిది అని అర్థం. అనగా మహాప్రాణం లేని భాష అని అర్థం.

వ్యవహార ప్రాంతం :

మన దేశంలో తమిళనాడు, పుదుచ్చేరి రాష్ట్రాల్లోనూ, భారతదేశంలోని ఇతర

రాష్ట్రాల్లోనూ వీరు వున్నారు. శ్రీలంక, బర్మా, మలేషియా, ఇండోనేషియా, దక్షిణ ఆఫ్రికా, దక్షిణ అమెరికా, బ్రిటిష్ గుయన్, ఫిజి.మారిషస్, మడగాస్కర్, ట్రినిడాడ్ మొదలైన ఇతర దేశాల్లోనూ వీరు నివసిస్తున్నారు.

జన సంఖ్య :

ఈ భాషా వ్యవహర్తలు సంఖ్య సుమారు 4 కోట్లు.

మొట్టమొదటి వ్యాకరణ గ్రంథం :

ద్రావిడ భాషా కుటుంబంలో మొట్టమొదటి వ్యాకరణ గ్రంథం తమిళంలోని 'తొల్కాప్పియం'. దీనిని రచించినవాడు తొల్కాప్పియనార్. ఈ గ్రంథంలో ప్రధానంగా మూడు భాగాలు వున్నాయి. 1. ఎఱ్ఱుత్తతికారం (వర్ణాధికారం), 2. చొల్లధికారం (పదాధికారం), 3. పొరుళ తికారం (అర్థాతికారం) దీనిలో మొదటి రెండు అధికారాలూ వ్యాకరణానికీ, చివరిది కవిత్వానికీ, ఛందో అలంకారాలకు సంబంధించింది. ఈ గ్రంథం క్రీస్తు శకారంభంలోనిదని భాషా శాస్త్రజ్ఞుల అభిప్రాయం.

సాహిత్యం :

క్రీ.పూ. 3వ శతాబ్దం నుంచి తమిళ భాషలో శిలా శాసనాలు లభిస్తున్నాయి. ఈ భాషలో క్రీ.శ. 1వ శతాబ్దం నుంచి గ్రంథాలు వున్నాయి.

తమిళ, సాహిత్యంలో అతి ప్రాచీన మైంది, సంగ వాఙ్మయం. సంగ వాఙ్మయం తర్వాత చెప్పుకోదగ్గని తిరువళ్లువార్ రాసిన 'తిరుక్కురళ్', ఇళంకో ఆటుకల్ రాసిన 'చిలప్పతికారం', చీత్తలైచాత్తనార్ రచించిన 'మణిమేకలై' గ్రంథాలు మొదలైనవి. కంబన్ రచించిన 'రామాయణం' తమిళ సాహిత్యంలో ముఖ్యమైన గ్రంథం. ఈ భాషలో మొదటి నవల వేదనాయకం పిళ్ళై రచించిన 'ప్రతాప మొదలియార్ చరిత్రం' ఆధునిక తమిళ కవుల్లో గొప్పవాడు మరోకవి సుబ్రహ్మణ్య భారతి.

మాండలికాలు :

తమిళ భాష మీద విశేష కృషి చేసిన ఆండ్రోనోవ్ తమిళనాడులో ఐదు ప్రాంతీయ మాండలికాలు వున్నాయని గుర్తించాడు. అవి ఇవి :

1. **తూర్పు వ్యవహారం :** తంజావూరు, తిరుచునాపల్లి జిల్లాలు, మధురై జిల్లాలోని ఈశాన్య ప్రాంతం.
2. **ఉత్తర వ్యవహారం :** మద్రాసు నగరం, చెంగల్పట్టు జిల్లా, ఉత్తర దక్షిణ ఆర్కాటు జిల్లాలు.
3. **దక్షిణ వ్యవహారం :** తిరునల్వేలి, రామనాధపురం జిల్లాలు, మధురై జిల్లాలోని వైరుతి ప్రాంతం.

4. పశ్చిమ వ్యవహారం : నీలగిరి, కోయంబత్తూరు, సేలం, ధర్మపురి జిల్లాలు.
5. శ్రీలంక తమిళం : శ్రీలంక దేశంలోని తమిళుల భాష.

ముఖ్య గ్రంథాలు :

1954లో ఎ.హెచ్.ఆర్వైన్ రాసిన "A progressive grammar of common Tamil", 1965లో టి.పి.మీనాక్షిసుందరన్ రాసిన "A History of Tamil Language", 1967లో యస్.అగస్త్యలింగం రాసిన "A generative grammar of Tamil", 1969లో యమ్. ఆండ్రోనోవ్ రాసిన "The standard grammar of modern and classical Tamil", తమిళ భాషలో ప్రధానమైన గ్రంథాలు. యస్. అగస్త్య లింగం, ఎ.వి.షణ్ముఖం ఇరువురూ కలిసి 1970లో రాసిన "The Language of Tamil Inscriptions", ధామస్ లెహమన్ 1989లో రాసిన "A Grammar of Modern Tamil" అనే గ్రంథాలు ఈ భాషలో వున్నాయి.

2. మలయాళం (Malayalam) :

ఈ భాషను మలబరీ, మలబారీ అని కూడా అంటారు. మలబారీ అంటే కొండల వరస అని అర్థం. మలయాళం అంటే కొండదేశమని అర్థం. అంచేతనే మలయాళ భాష అంటే పర్వత ప్రాంతంలో వ్యవహరించబడే భాష అని అర్థం.

వ్యవహార ప్రాంతం :

కేరళ రాష్ట్రంలో మలయాళ భాష మాటలాడుతున్నారు. భారతదేశంలోని ఇతర ప్రాంతాల్లో కూడా ఈ భాష వాళ్ళు వున్నారు.

జనసంఖ్య :

ఈ భాషా వ్యవహర్తల సంఖ్య దాదాపు 2 కోట్లు పైనే.

సాహిత్యం :

ఈ భాషలో మొదటి శాసనం 9వ శతాబ్దిలో లభించింది. 12వ శతాబ్ది నుంచి మలయాళం లో సాహిత్యం వుంది. 13వ శతాబ్దిలో మొదటి గ్రంథం 'రామకథా పాట్టమ్' (రామచరిత్ర). 14వ శతాబ్దానికి చెందిన 'లీలా తిలకం' ఈ భాషలో ప్రామాణికమైన వ్యాకరణం. 15వ శతాబ్దిలో చెరుశ్శేరి నంబూదిరి 'కృష్ణగాథ' రాశాడు. 17వ శతాబ్దానికి చెందిన తుంజత్తు రామానుజ ఎఝుత్తచ్ఛన్ 'ఆధ్యాత్మిక రామాయణం', 'భాగవత పురాణం', 'మహాభారతం' అనే గ్రంథాలు రాశాడు. 1887లో టి.యమ్.అప్పవెడు జ్ఞాడి రాసిన 'కుందలత' ఈ భాషలోమొదటి నవల. కుమారన్ ఆశాన్, శంకర కురుప్, కుట్రిప్పురతు, కేశవన్‌నాయర్, ఉళ్ళూర్ పరమేశ్వరి అయ్యర్ మొదలైన వారు ఆధునిక కవుల్లో చెప్పుకోదగ్గవారు.

ప్రత్యేక శైలి :

మలయాళ భాషల్లో మణి ప్రవాళశైలి అనే ప్రత్యేకమైన శైలి వుంది.

ఇతర భాషలపై ప్రభావం :

తమిళ భాషకు మలయాళ భాషకు సన్నిహిత సంబంధం వుంది. క్రీ.శ. 9వ శతాబ్దిలో మలయాళ భాష, తమిళ భాష నుంచి ప్రత్యేక భాషగా నిల్చిపోయిందని భాషా శాస్త్రజ్ఞుల అభిప్రాయం. తమిళ, కన్నడ భాషల కంటే మలయాళ భాష లోనే సంస్కృత భాషా పదాలు ఎక్కువగా చోటుచేసుకున్నాయి.

మాండలికాలు :

మలయాళం భాషలో ప్రాదేశిక మాండలికాలతో పాటు సాంఘిక వ్యవహార భేదాలు కూడా వున్నాయి. వి. జ్వక్‌చిక్ మలయాళ భాషలో ఐదు వ్యావహారిక భేదాలు వున్నట్లు గుర్తించాడు. అవి ఇవి : 1. నంబూద్రి, 2. నాయర్ 3. మోప్ల 4. పులయ 5. నస్రాణి.

పి. ఫ్రెడరిక్ ఈ భాషలో నాలుగు మాండలిక భేదాలు వున్నట్లు పేర్కొన్నాడు అవి ఇవి : 1. బ్రాహ్మణ మాండలికం, 2. నాయర్ మాండలికం, 3. శూద్ర మాండలికం, 4. అన్యుశ్య మాండలికం.

ముఖ్య గ్రంథాలు :

1851లో హెచ్.గుండర్ట్ (H.Gundert) రాసిన "Malayala Bhaasaa Vyakaranam" ఇతనే 1872లో కూర్చిన "Malayalam English Dictionary" అనే గ్రంధాలు ఈ భాషలో విశిష్ట గ్రంధాలు.

1936లో యల్.వి.రామస్వామి రాసిన "The Evolution of Malayalam Morphology", 1953లో ఎ.చంద్రశేఖర్ రాసిన "Evolution of Malayalam", 1973లో వి. ఆర్. ప్రబోధ చంద్రన్ రాసిన "Malayalam - A linguistic Description", 1990లో రాజశేఖరన్ నాయర్ రాసిన "Auxiliary Verbs in Malayalam" మొదలైనవి, మలయాళ భాషలో ప్రామాణిక గ్రంధాలు.

3. కన్నడం (Kannada) :

కర్ణాటం, కర్ణాటకం, కన్నడి, కానడి, కానరి, కేనరీస్ (Canarese) అనేవి ఈ భాషకు పర్యాయ పదాలు.

వ్యవహార ప్రాంతం :

కర్ణాటక రాష్ట్రంలో ఈ భాష మాటలాడుతారు. కర్ణాటక రాష్ట్రాన్నే పూర్వం మైసూరు రాష్ట్రం అని పిలిచేవారు. మహారాష్ట్రలోనూ, మిగిలిన మనదేశంలోని ఇతర రాష్ట్రాల్లోని అనేక ప్రాంతాల్లోనూ కన్నడ భాష మాటలాడేవారు వున్నారు.

జనసంఖ్య :

దాదాపు 2 కోట్లు సైనే.

సాహిత్యం :

ఈ భాషలో శాసనాలు క్రీ.శ. 5వ శతాబ్ది నుంచి లభిస్తున్నాయి. 9వ శతాబ్ది వరకు 150 శాసనాలు లభించాయి. కన్నడ భాషలో అతిప్రాచీన గ్రంథం 840 ప్రాంతంలో శ్రీ విజయుడు రాసిన 'కవి రాజమార్గ' అనే లక్షణ గ్రంథం.

కన్నడ భాషలో భారత రచన 9వ శతాబ్దంలో జరిగింది. ఈ భాషలో పంప, పొన్న, రన్న, రత్న త్రయంగా ప్రసిద్ధులైనారు. వీరు ముగ్గురూ జైములే. వీరిలో పంపడు ఆదికవి. పంపడు క్రీ.శ. 941 ప్రాంతంలో 'ఆది పురాణం', 'విక్రమార్జున విజయం' (పంపభారతం) అనే గ్రంథాలు రాశాడు. పొన్నకవి 'శాంతిపురాణం' అనే గ్రంథాన్ని రాశాడు. రత్నకవి క్రీ.శ.993 ప్రాంతంలో 'అజిత పురాణం', 'గదాయుద్ధ' అనే గ్రంథాలు రచించాడు.

తెలుగులో వేమన వంటి కవి కన్నడంలో సర్వజ్ఞుడు. ఈతని రచనల్ని 'సర్వజ్ఞవాక్యాలు' అని అంటారు. క్రీ.శ. 984లో నాగవర్మ 'ఛందోంబుధి' అనే గ్రంథాన్ని రాశాడు. కన్నడ భాషకు కేశిరాజు రాసిన 'శబ్దమణి దర్పణ' అనే ప్రాచీన వ్యాకరణం వుంది.

మాండలికాలు :

కన్నడ భాషలో రెండు రకాలైన మాండలికాలు వున్నాయి.
1. కులమాండలికాలు (Caste Dialects) స్థల మాండలికాలు (Regional Dialects)

ఇతర భాషలపై ప్రభావం :

తెలుగు భాషపై కన్నడ భాషా ప్రభావం అధికంగా కన్పిస్తుంది. ఆదికవి నన్నయ. కన్నడ రత్నత్రయ భారతం నుంచి అనేక పద్యాల్ని, పదబంధాల్ని తన కవిత్వంలో పొందువర్చాడు. దీనికి కారణం తెలుగుకు, కన్నడానికి ప్రారంభంలో ఒకే లిపి వుండడం.

ముఖ్య గ్రంథాలు :

1946లో జి.యస్.గై రాసిన "Historical Grammar of Old Kannada", 1950లో హెచ్.యస్.స్పెన్సర్ రాసిన "A Kanarese Grammar", 1961లో ఆర్.పి.హిరేమరే రాసిన "The structure of Kannada", 1964లో ఎ.కె.రామానుజన్ రాసిన "A generative grammar of Kannada", 1970లో కె.కుశలప్పగౌడ రాసిన "Gowda Kannada" అనే వర్ణనాత్మక వ్యాకరణం, 1972లో బి.రామచంద్రరావు రాసిన "A Descriptive grammar of Pampa Bharatam", 1903లో యస్.కిటెల్ రాసిన "A Grammar of the Kannada Language" అనేవి కన్నడ భాషలో ప్రామాణిక గ్రంథాలు.

4. తుళు (Tulu) :

ఈ భాషను 'తుళువ' అని కూడా అంటారు. తుళు అంటే 'మృదువు' అని అర్థం.

వ్యవహార ప్రాంతం :

తుళు భాష కర్ణాటక రాష్ట్రంలో దక్షిణ కన్నడ జిల్లాలో ఉడిపి,. బంటువాళ, కార్కళ, మంగుళూరు, పుత్తూరు తాలూకాల్లోనూ, కేరళ రాష్ట్రంలో కాసరగోడు తాలూకాలోనూ వుంది.

జనసంఖ్య : ఈ భాషా వ్యవహర్తల సంఖ్య దాదాపు 10 లక్షలు.

లిపి :

తుళు భాషా వ్యవహర్తలు కన్నడ లిపిని కానీ, మలయాళ లిపిని కానీ తుళు భాషకు వాడుతారు. ఈ భాషకు ప్రత్యేక లిపి కానీ, లిఖిత పూర్వకమైన సాహిత్యంకానీ లేదు. కాని ఈ భాష అభివృద్ధి చెందిన భాషగా, నాగరిక భాషగా రాబర్ట్ కాల్డ్వెల్ చెప్పాడు.

మాండలికాలు :

ఈ భాషలో కుల మాండలికాలు, స్థల మాండలికాలు అనే రెండు మాండలికాలు వున్నాయి.

ముఖ్యగ్రంథాలు :

ఎ.వేవర్ "Tulu-English", "English-Tulu" నిఘంటువుల్ని (1866-1872) కూర్చాడు. 1872లో బ్రిగెల్ రాసిన "A grammar of Tulu Language", 1967లో యమ్.మరియప్పభట్, ఎ. శంకర కెదిలాయ ఇరువురూ కలిసి రాసిన "Tulu English Dictionary", 1967 లో యన్.డి.శంకరభట్ రాసిన "Descriptive Analysis of Tulu", 1968 లో బి.రామచంద్రరావు రాసిన 'Verb Morphology of common Tulu' అనే వ్యాసం, 1971లో యస్.లక్ష్మినారాయణ భట్టు రాసిన "A grammar of Tulu", 1980లో కె.వి.జలజాక్షి రాసిన "Tulu Language" అనేవి ఈ భాషల్లో ప్రామాణికమైన గ్రంధాలు.

5. కొడగు (Kodagu) :

ఈ భాషను కూర్గు, కూర్గి, కొడగి, కొడవ అని కూడా అంటారు.

వ్యవహార ప్రాంతం :

కర్ణాటక రాష్ట్రంలో కూర్గు జిల్లాలో కొడగు భాషా వ్యవహర్తలున్నారు.

జనసంఖ్య :

ఈ భాషా వ్యవహర్తల సంఖ్య 85 వేలు.

లిపి – సాహిత్యం :

ఈ భాషకు లిపి లేదు. సాహిత్యం లేదు. అయినా ఈ భాష అభివృద్ధి చెందిన భాషగా నాగరిక భాషగా కాల్డ్వెల్ చెప్పాడు.

ఇతర భాషల ప్రభావం :

ఈ కొడగు భాషకు తమిళ, మలయాళ భాషలతో దగ్గర సంబంధం వుంది.

ముఖ్యగ్రంథాలు :

ఈ భాషకు ఆర్. ఎ. కోల్ 1867లో రాసిన "An Elementary Grammar of the coorg Language" అనే వ్యాకరణం వుంది. ఆర్. బాలకృష్ణ 1976లో "Phonology of Kodayu with Vocabulary", 1977లో "A grammar of Kodagy" అనే రెండు గ్రంథాలున్నాయి. యమ్.బి. ఎమెనో ఈ భాష మీద విశేషమైన కృషిచేశాడు.

6. కోత (Kota) :

వ్యవహార ప్రాంతం :

కోత జాతివారు, తొర జాతి వారు, నీలగిరి కొండల్లో నివసిస్తున్నారు. అంచేతనే కోత, తొద, భాషల్ని నీలగిరి భాషలని కూడా అంటారు.

జనసంఖ్య :

ఈ భాషా వ్యవహర్తల సంఖ్య రమారమి 900

వృత్తి :

వ్యవసాయం

ఇతర భాషల ప్రభావం :

కోత, తొద భాషలు రెండూ తమిళ, మలయాళ భాషకు సన్నిహితంగా వుంటాయి. కోతజాతి వారు తొద, బడగ, కురుంబ జాతుల వారితో కలసి మెలసి నివసిస్తూ వారి సందగల్లో బాజాభజంత్రీలుగా పనిచేస్తూ వుంటారు. కోత జాతి వారు మిగిలిన జాతుల వారికి ఇనుప వస్తువులూ, కుండలూ తయారు చేస్తారు.

ముఖ్యగ్రంథాలు :

ఈ భాషకు యమ్.బి.ఎమెనో "Kota Texts" అనే గ్రంథాన్ని 4 సంపుటాలుగా (1944-1946) ప్రకటించారు. జి.సుబ్బయ్య 1973లో అన్నామలై విశ్వవిద్యాలయంలో "A descriptive analysis of Kota" అనే విషయం మీద పి.హెచ్.డి. చేశాడు. సుబ్బయ్య మరల 1985లో "A grammar of Kota" అనే గ్రంథాన్ని కూడా రాశాడు.

7. తోద (Toda) :

వ్యవహార ప్రాంతం :

తోద జాతి వారు నీలగిరి కొండల్లో వున్నారు. నీలగిరి కొండల్లో తోదజాతికి సంబంధించినవారే ఎక్కువ మంది నివసిస్తున్నారు.

జనసంఖ్య :

దాదాపు **800.**

వృత్తి :

గేదెల్ని పెంచటం వీరి ముఖ్య వృత్తి. వీరు పాలు, పెరుగు, మజ్జిగ, నెయ్యి మొదలైన వాటిని ఆహారంలో ఎక్కువగా వాడుతారు. తోద జాతి వారు బలిష్ఠంగా వుంటారు. వీరు పాటల్ని రాసి పండుగల్లోనూ, శ్రాద్ధ దినాల లోనూ, పాడుతారు. తోద జాతి స్త్రీలకు బహుభర్తృత్వం వుంది.

ముఖ్యగ్రంథాలు :

1971లో యమ్.బి.ఎమెనో రాసిన "Toda Songs", **1984**లో రాసిన "Toda Grammar and Texts" ఈ భాషలో ప్రామాణిక గ్రంథాలు. **1906**లో డబ్ల్యు.హెచ్.ఆర్.రివర్స్ (W.H.R.Rivers) "The Todas" అనే గ్రంథాన్ని రాశాడు. **1976**లో యస్.శక్తి వేల్ రాసిన "Phonologly of Toda with Vocabulary" ఇతనే **1977**లో రాసిన "A grammar of the Toda Language" గ్రంథాలు వున్నాయి.

8. బడగ (Badaga) :

వ్యవహార ప్రాంతం :

నీలగిరి కొండలు ప్రాంతంలోని ఆదిమ వాసుల వ్యవహార భాష బడగ భాష. ఈ భాషను కొందరు కన్నడ భాషకు మాండలికంగా పేర్కొన్నారు. బడగ భాష క్రీ.శ. 10వ శతాబ్ది నాటికే కన్నడ భాష నుంచి విడిపోయి ప్రత్యేక భాషగా రూపుదిద్దుకుందని కొందరు భాషావేత్తలు అభిప్రాయపడ్డారు.

జనసంఖ్య :

రమారమి **90** వేలు.

ముఖ్యగ్రంథాలు :

ఆర్.బి.స్విన్టన్(R.B.Swinton) కొన్ని బడగ పదాల్ని సేకరించి "Some Badaga Words" అనే పేరుతో "Indian Antiquany" లో ప్రచురించారు.

4. సాహిత్య భాషలు – సాహిత్యరహిత భాషలు :

భాషావేత్తలు మొత్తం 23 ద్రావిడభాషల్లో సాహిత్య భాషలు, సాహిత్య రహిత భాషల్ని గుర్తించారు. అవి ఇవి :

I. సాహిత్య భాషలు (Literary Languages / Cultivated Languages)

నాగరిక ద్రావిడ భాషలు ఆరు.

1. తమిళం, 2. మలయాళం, 3. తెలుగు, 4.కన్నడం, 5.తుళు, 6. కొడగు. ఈ భాషలకు ప్రాచీనమైన లిఖిత సాహిత్యమూ, కోశ, వ్యాకరణాలు వున్నాయి.

II. సాహిత్యరహిత భాషలు (Non-literary languages / uncultivated languages)

అనాగరిక ద్రావిడ భాషలకు లిఖిత సాహిత్యం లేదు. వాటిలో ఎక్కువ భాషలకు లిపి కూడా లేదు. అవి ఇవి : 1. బ్రాహుయి, 2. మాల్తో, 3. కురుఖ్, 4.కోత, 5.తొద, 6.బడగ, 7.గోండి, 8.కొండ, 9.పెంగో, 10.మండ, 11.కూయి, 12.కువి, 13.కొలామీ, 14.నాయకీ, 15.పర్జీ, 16. గదబ, 17. ఒల్లారి.

పైన చెప్పిన ద్రావిడ భాషలే కాక 2 వేల మంది వ్యవహర్తలున్న బూర్గండి, 4 వేల మంది వ్యవహర్తలున్న ఇరుల, 6 వేల మంది వ్యవహర్తలున్న కొర, 9వేల మంది వ్యవహర్తలున్న కురబ, కై కాడి, 15 వేల మంది వ్యవహర్తలున్న యెరువ, 70 వేల మంది వ్యవహర్తలున్న యెరుకల మొదలై భాషలు నీలగిరి కొండల పరిసర ప్రాంతాల్లో వ్యవహరించబడుతున్నాయని ప్రముఖ భాషా వేత్త డా॥ ఆండ్రోనోవ్ (Dr.M.S.Andronov) గుర్తించాడు. అంతేకాక ధంగర్, ఆవుతె, ఇంది, ఆవె, కుర, నవర,పాత్తంగా, పోయ మొదలైన భాషలు వ్యవహారంలో వున్నట్లు అనేకమంది భాషా శాస్త్రజ్ఞులు పేర్కొన్నారు. అయితే ఇవి అన్నీ స్వతంత్ర భాషలా ? లేక మాండలికాలా? అనే విషయం ఇంకా స్పష్టంగా తేలలేదు. ఉత్తమ పరిశోధన వల్ల ఈ విషయం బయటపడుతుంది.

7. ద్రావిడ భాషలు - ప్రత్యేక లక్షణాలు

ప్రపంచ భాషలన్నింటినీ భాషావేత్తలు ప్రధానంగా నాలుగు రకాలుగా వర్గీకరించారు. ఒకటి వంశానుగుణ వర్గీకరణం, రెండు నిర్మాణాశ్రిత వర్గీకరణం, మూడు భౌగోళిక వర్గీకరణం. నాలుగు ధ్వన్యాత్మక వర్గీకరణం. వంశానుగుణ వర్గీకరణ ప్రకారం భాషలన్నింటినీ మరల పది కుటుంబాలుగా విభజించారు. ఇందులో ద్రావిడ భాషా కుటుంబం ఒకటి. భారతీయ భాషల్ని ముఖ్యంగా నాలుగు భాషా కుటుంబాలుగా వర్గీకరించారు. అందులో ద్రావిడ భాషా కుటుంబం ఒకటి. ఈ ద్రావిడ భాషా కుటుంబాల్ని మూడు ఉప కుటుంబాలుగా విభజించారు. ఈ మూడు ఉపకుటుంబాలు మళ్ళీ 23 భాషలుగా భాషావేత్తలు వర్గీకరించారు.

ద్రావిడ భాషా కుటుంబం – వర్గీకరణం

I.	II.	III.
ఉత్తర ద్రావిడ భాషలు (North Dravidian Languages)	మధ్య ద్రావిడ భాషలు (Central Dravidian Languages)	దక్షిణ ద్రావిడ భాషలు (South Dravidian Languages)
1. బ్రాహుయీ	1. తెలుగు	1. తమిళం
2. మాల్తో	2. గోండి	2. మలయాళం
3. కుడుఖ్/కురుఖ్	3. కొండ	3. కన్నడం
	4. పెంగో	4. తుళు
	5. మండ	5. కొడగు
	6. కుయి	6. కోత
	7. కువి	7. తోద
	8. కొలామి	8. బడగ
	9. నాయకీ	
	10. పర్జీ	
	11. గదబ	
	12. ఒల్లారి	

ద్రావిడ భాషల్లో సమానంగా అనేక ప్రత్యేక లక్షణాలు కన్పిస్తున్నాయి. ద్రావిడ భాషల ప్రత్యేక లక్షణాలే ఆ భాషల్ని ఇతర భాషల నుంచి పూర్తిగా వేరుచేస్తున్నాయి.

అంతేకాక ఈ ద్రావిడ భాషలన్నీ ఒకే కుటుంబానికి చెందినవనీ నిరూపిస్తున్నాయి. ద్రావిడ భాషలు సంస్కృతభాష నుంచి పుట్టలేదని నిర్ధారిస్తూ, సుప్రసిద్ధ భాషాశాస్త్రవేత్త బిషప్ రాబర్ట్ కాల్డ్వెల్ (Robert Coldwe) 'ద్రావిడ భాషల తులనాత్మక వ్యాకరణం' (A Comparat ve Grammar of the Dravid an or South Ind'an Fam y of Languages)లో ద్రావిడ భాషల ప్రత్యేక లక్షణాల్ని (Character'st'c features of Drav'd'an Languages) వివరించాడు. అంతేకాక ఈ భాషలన్నీ మూల ద్రావిడ భాష నుంచి పుట్టిన సోదర భాషలనీ, ఏక కుటుంబానికి చెందినవనీ, ద్రావిడ భాషల పరస్పర సంబంధాన్ని గూర్చి సోపపత్తికంగా వివరంగా విపులీకరించాడు.

భౌగోళిక వ్యవహార భేదాల ఆధారంగా తమిళం, మలయాళం, కన్నడం, మొదలైన భాషలు మూలద్రావిడ భాష నుంచి విడిపోయి కాలక్రమంలో స్వతంత్ర భాషలు (Ind'v dua Languages) గా స్థిరపడ్డాయి. భాషా శాస్త్రజ్ఞుల అభిప్రాయం ప్రకారం క్రీ.పూ. మూడో శతాబ్ది నాటికే తమిళంలో సాహిత్యం వుంది. తమిళ-కన్నడ భాషలు క్రీ.పూ. రెండో శతాబ్దిలోనూ, తమిళ - మలయాళ భాషలు క్రీ.పూ. ఏడో శతాబ్దిలోనూ వేరువేరు భాషలుగా విడివడ్డాయి. తమిళం - తెలుగు భాషలు క్రీ.పూ. పదకొండో శతాబ్దంలో వేరై వుంటాయని డా॥ నంబూదరి తన సిద్ధాంత గ్రంథంలో పేర్కొన్నారు.

మొత్తం ద్రావిడ భాషలన్నింటిలోనూ మాతృ భాషా లక్షణాలు పుష్కలంగా వున్నాయి, అందువల్లే ఈ సోదర ద్రావిడ భాషల మధ్య సమానంగా కన్పించే అనేక ప్రత్యేక లక్షణాల్ని మనం అధ్యయనం చేయవచ్చు.

1. ద్రావిడ భాషల స్వభావం : (Nature of the Dravidian Languages):

పదాంశ వర్గీకరణం లేక నిర్మాణాశ్రిత వర్గీకరణం (Morphological or Typolog'cal Classificat on) బట్టి ద్రావిడ భాషలు, సంయోగాత్మక భాషల (Aggut native or Affix'ng Languages) కి సంబంధించినవి. పదాల పుట్టుకను బట్టి కాక పదాల స్వభావాన్ని బట్టి భాషల్ని వర్గీకరించే విధానాన్ని 'పదాంశ వర్గీకరణం' అని అంటారు. దీనినే 'నిర్మాణాశ్రిత వర్గీకరణం' అని కూడా వ్యవహరిస్తారు.

ద్రావిడ భాషల్లో అర్థభేదం సూచించడానికి ఒక పదం పై మరో పదం ఒక ధాతువుపై మరో ధాతువు, చేరడం కన్పిస్తుంది. ఈ పద్ధతి ద్రావిడ భాషల సహజ స్వభావం. ద్రావిడ భాషల ప్రత్యేక లక్షణాల్లో ఇది ఒకటి.

సంస్కృత భాషలోలాగ ద్రావిడ భాషల్లో ఉపసర్గలు లేవు. అంతేకాక ప్రత్యయాలు కూడా లేవు. ఈ భాషల్లో పదాలే ప్రత్యయాలుగా వ్యవహరిస్తాయి. ఉదా॥ : రాముని చేత, రాముని తోడ. ఆర్య భాషల్లో ఉపసర్గలు చోటుచేసుకున్నాయి. ప్ర, పర, అప, అవ,

నిస్, నిర్, దుస్, దుర్, సర్, సమ్ మొదలైనవి సంస్కృతభాషలోని ఉపసర్గలు. సంస్కృత భాషలో ధాతువులకు ఉపసర్గలు చేరితే అర్థాలు మారుతాయి. ఉదా। హార, ప్రహార, ఆహార, పరిహార.

ఉదా॥ : (i) 'ధాతువు'పై ధాతువు చేరడం :

తెలుగు :	కొను + తెచ్చు	=	కొనితెచ్చు
	కను + కట్టు	=	కనుకట్టు
	అందు + ఇచ్చు	=	అందిచ్చు
	పరుగు + ఎత్తు	=	పరుగెత్తు

ఇలాంటి ఎన్నో క్రియా రూపాలు, క్రియా ధాతువుపై క్రియాధాతువు చేరగా ఏర్పడినవే అన్న విషయం మనం గమనించాలి.

(ii) పదంపై పదం చేరడం :

ఉదా॥ :	తెలుగు :	రామ + అన్న	=	రామన్న
		సోమ + అయ్య	=	సోమయ్య

ద్రావిడ భాషల్లో ప్రత్యయాల లాంటివి అక్కడక్కడ కన్పిస్తున్నప్పటికీ వాటి పూర్వ స్వరూప చరిత్రల్ని క్షుణ్ణంగా పరిశీలిస్తే అవి కూడా ఒకప్పుడు ప్రత్యేకమైన స్వతంత్రపదాలు (Ind vidual Words) అన్న విషయం మనకు తేటతెల్లమవుతుంది.

ఉదా॥ : చేత, తోడ, వలన, కొఱకు.

2. వర్ణ నిర్మాణం (Phonology) :

ద్రావిడ భాషల వర్ణనిర్మాణంలో చాలా ప్రత్యేకతలు (Spec'al ties) కన్పిస్తున్నాయి.

(i) అచ్చు తెలుగులో లేనివి సంస్కృతంలో వున్న వర్ణాలు :

అచ్చు తెలుగులో లేనివి సంస్కృతంలో వున్న వర్ణాలు మొత్తం పందొమ్మిది (19). అవి ఇవి :

ఋ	ౠ	ఌ	ౡ .:(విసర్గ)
ఖ	ఘ	ఙ	
ఛ	ఝ	ఞ	
ఠ	ఢ		
థ	ధ		
ఫ	భ		
శ	ష		

(II) సంస్కృతంలో లేనివి తెలుగులో వున్న వర్ణాలు :

సంస్కృతంలో లేనివి తెలుగులో వున్న వర్ణాలు మొత్తం ఆరు. అవి ఇవి :

ఎ ఒ చే జే టి అ

సంస్కృతంలో లేని హ్రస్వ ఎ కారం, ఒ కారం, శకట రేఫం (అ) మొదలైనవి ద్రావిడ భాషల ప్రత్యేకతను తెలియజేస్తాయి. 'టి' (pyh) అనే ప్రత్యేక వర్ణం ద్రావిడ భాషల్లో కన్పిస్తుంది. ఈ వర్ణం తమిళ, మలయాళ భాషల్లో వేటికీ వుంది. ఉదా॥ నిటిల్, పొటిదు, ఎటిదు, కోటి . ప్రాచీన కాలంలో కన్నడం, తెలుగు భాషల్లో కూడా ఈ వర్ణం శాసనాల్లో కన్పిస్తుంది.

(III) మూర్ధన్యాక్షరాలు (Cerebrals) :

మూర్ధన్యాక్షరాలైన ట, డ, ణ, ళ లు ద్రావిడ భాషల్లో వున్నాయి.

(IV) డ, ల, ర లు సంయుక్తాక్షరాల ప్రయోగం :

ద్రావిడ భాషల్లో డ, ల, ర లు అనే వర్ణాలు, సంయుక్త వర్ణాలుగా పదాదివి రావు. అయితే తెలుగు భాషలో పదాదిన డ, ల, ర లు అనే వర్ణాలకు అచ్చును చేర్చి ఉచ్చరిస్తారు.

ఉదా॥ : రాజు – అరసు తెలుగు, కువి, కుయి మొదలైన మధ్య ద్రావిడ భాషల్లో అక్కడక్కడ పదాదిన డ, ల, ర లు అనే అక్షరాలు, సంయుక్తాక్షరాలు కన్పిస్తున్నాయి. ఇలా ఈ వర్ణాలు ఉత్తర, దక్షిణ ద్రావిడ భాషల్లో కన్పించకుండా కేవలం మధ్య ద్రావిడ భాషల్లోనే మాత్రమే కన్పించడానికి ప్రధానమైన మూలకారణం వర్ణ వ్యత్యయం అని భాషా వేత్తలు అభిప్రాయం పడుతున్నారు.

A. పదాదిన డ, ల, ర ల ప్రయోగం :

ఉదా॥ తెలుగు : డాగు, లేత, రోలు

B. పదాదిన సంయుక్తాక్షరాల ప్రయోగం :

ఉదా॥	తెలుగు	:	ప్రేలు, ప్రాను
	కువి	:	మ్డాను
	కుయి	:	మ్రాహ్ని

(V) ద్విత్వ సంయుక్తాక్షరాలు :

ద్రావిడ భాషల్లో దిత్వాక్షరపదాలు ఎక్కువ. సంయుక్తాక్షర పదాలు తక్కువ.

(VI) అజంతతా పరిణామం :

అచ్చు అంతంగా వుండే పదాల్ని అజంతాలనీ, హల్లు అంతంగా వుండే పదాల్ని హలంతాలనీ అని వ్యవహారం. ప్రాచీన కాలంలో, ద్రావిడ భాషల్లో పదాలు హలంతాలుగా

వుండేవి. క్రమక్రమంగా అజంతతా పరిణామం చెందాయి. నేటికీ తమిళ, మలయాళ భాషల్లో పదాలు హలంతాలుగానే వున్నాయి. తెలుగు, కన్నడ భాషల్లో హలంత పదాలు అజంతాలుగా మారాయి. అజంతతా పరిణామం అంటే అచ్చు అంతంగా కలది.

ఉదా॥ : సంవత్సరంబుల్ – సంవత్సరములు

(vii) స్వరసమత (Vowel Harmoney) :

ద్రావిడ భాషల్లో 'స్వర సమత' అనే ముఖ్య లక్షణం కన్పిస్తుంది. 'స్వర సమత' నే స్వరసామ్యం (Harmonic Sequence of Vowels) అని కూడా అంటారు. రెండు విభిన్నమైన అచ్చులు ఏకాచ్చుగా మారడం 'స్వరసమత' అంటారు.

ఉదా॥ :	వాని + కు = వానికి	హరి + ను = హరిని
	కత్తి + కు = కత్తికి	కత్తి + లు = కత్తులు
	వాని + ము = వానిని	గిరి + లు = గిరులు

(viii) పరుష పరళాల వివిమయం :

తమిళ భాషలో పదాదిలో ద్విత్వం వున్నప్పుడు పరుషాలు ఉచ్చరిస్తారు. పద మధ్యంలో బిందుపూర్వక మైనప్పుడు, అనునాసిక స్వర ప్రభావం వున్నప్పుడు, సరళాలు ఉచ్చరిస్తారు.

తెలుగులో ద్రుత ప్రకృతికం మీద పరుషాల్ని సరళాలుగా ఉచ్చరిస్తారు.

ఉదా॥ : పూచెన్ + కలువలు = పూచెన్గలువలు

అనునాసికంతో పరుషాలు కలిసేటప్పుడు కూడా సరళాలు ఉచ్చరిస్తారు.

ఉదా॥ : పూచెన్ + కలువలు = పూచెను గలువలు

(ix) వర్గ పంచమాక్షరాల ప్రయోగం :

ద్రావిడ భాషలో బిందువుకు బదులు వర్గ పంచమాక్షరాల్ని (అనునాసికాల్ని) వాడుతారు. కాని, తెలుగులో మాత్రం పరుష సరళాలకు ముందే బిందువు వుంటుంది.

ఉదా॥ : వంకర, బెంగ, బెండ, మంచి, పంట, చెంప, గంప.

3. సంధి (Morpho-Phonemic Change) :

ద్రావిడ భాషల్లో పరరూప సంధి వుంది. ఆర్య భాషల్లో సవర్ణ, గుణ, వృద్ధి, యణాదేశాలాంటి సంధులు వున్నాయి. ఈ సంధులు ద్రావిడ భాషల్లో లేవు. యడాగమ సంధి ద్రావిడ భాషల్లో వుంది. యడాగమ సంధి ద్రావిడ భాషల స్వంతం. యడాగమసంధి ఆర్యభాషల్లో లేదు. ద్రావిడ భాషల్లో సంధి జరిగేప్పుడు యకార, వకారాలు ఆగమాలుగా వస్తాయన్న విషయం మనం గుర్తుంచుకోవాలి. విసంధి ద్రావిడ భాషల లక్షణం కాదు.

ఉదా॥ :

సంధి జరిగేటప్పుడు రూపాలు	సంధి జరగవప్పుడు రూపాలు
తెలుగు :	
రాముఁడు + అతఁడు = రాముఁడతఁడు,	మీ + ఇల్లు = మీయిల్లు
మనము + ఉంటిమి = మనముంటిమి	మూ + ఊరు = మూవూరు
తమిళం :	
అదు + ఎన్న = అదెన్న	కరి + అన్ = కరియన్
అమ్ము + అదు = అమ్ముదు (అమ్ము) (అదేమి)	పలా + ఇన్ = పలావిన్
కన్నడం :	
మాతు + అమ్ = మాతమ్ (మాటను),	ఆ + ఇర్ = ఆయిర్
క్రమదె + ఆయు = క్రమదాయు (క్రమంగా).	కవి + ఆర్ = కవియార్

మలయాళం :

మలయాళ భాషలో అత్వానికీ ఇత్వానికీ రెండింటికీ వకారం వస్తుంది. దానికి ద్విత్వం వైకల్పికం. సంధి లేనిచోట ఉత్వానికి పరమందు 'న'కారం మిగిలిన చోట్ల యకారం వస్తుంది.

ఉదా॥ : (a) యకార రూపాలు :

ఆ + ఎడె = ఆయెడె

నతి + ఇవళ్ = నతియివళ్

(b) వకార రూపాలు :

ఆ + ఉదకం = ఆవుదకం

కుడు + ఉదు = కుడువుదు

పూ + ఇల్లద = పూవిల్లద

పితృ + ఇవం = పితృవివం

గో + ఇదం = గోవిదం

4. సమాసం (Compound) :

ద్రావిడ భాషల్లో సంస్కృత భాషలోలాగ సుదీర్ఘ సమాసాలు లేవు. సాధారణంగా ఈ భాషల్లో రెండు మూడు పదాలతోనే సమాసాలు వుంటాయి. ఈ విధానం ద్రావిడ భాషల ప్రత్యేక లక్షణం.

ఉదా॥ : తెలుగు : తల్లిదండ్రులు
అన్నదమ్ములు
చెట్టు కొమ్మ

తమిళం : నిలబ్కడప్పాన్ (నేలను గడచెను)
వెళ్ళాడై (తెల్లని వస్త్రం కలది)
ఇరాప్పగల్ (రేయింబవళ్ళు)

కన్నడం : కర్మడు (నల్లని చెరువు)
కెంగణ్ణం (ఎర్రని కన్నులు గలవాడు)
మొగనోడిదం (మొగం చూసెను)

5. ధాతువులు (Roots) :

ద్రావిడ భాషల్లో ధాతువులు నామవాచకాలుగానూ, క్రియా వాచకాలుగానూ వుపయోగించబడతాయి. ఈ విధానం ఆర్య భాషల్లో లేదు. ఇది ద్రావిడ భాషల ప్రత్యేక లక్షణం.

ఉదా॥ : 'పండు పండింది'. ఇక్కడ 'పండు' నామవాచకంగానూ, క్రియా వాచకంగానూ ప్రయోగించబడింది.

చెట్టు పండెను (క్రియ)
ఒక పండు (నామవాచకం)
ఒక పలుకుపలికెను (నామవాచకం + క్రియ)
ఒక వెలుగు వెలిగెను (నామవాచకం + క్రియ)
ఒక బొంకు బొంకెను (నామవాచకం + క్రియ)
ఒక కట్టు కట్టెను (నామవాచకం + క్రియ)
ఒక మునుగు మునిగెను (నామవాచకం + క్రియ)

ద్రావిడ భాషల్లో ధాతువులు సాధారణంగా ఏ కాచ్చికాలు.

(I) ఏకాచ్యక ధాతువులు (Mono-Syllabic Roots) :

ఏకాచ్యాకాలు అంటే ఒకే అచ్చు కలవి.

ఉదా॥ : తెలుగు : ప్ + ఓ = పో (వెళ్ళు)

తమిళం : వ్ + ఇ + ల్ = విల్ (విల్లు)

మలయాళం : చ్ + ఎ + ల్ = చెల్ (పోవు)

ద్రావిడ భాషల్లో ద్వ్యచ్య (రెండు అచ్చులు) త్ర్యచ్య (మూడు అచ్చులు) ధాతువులు కూడా కన్పిస్తున్నాయి.

(II) రెండు అచ్చులున్న ధాతువులు (Disyllabic Roots) :

రెండు అచ్చులు కలవి ద్వ్యచ్య ధాతువులు :

తెలుగు : ప్ + ఆ + డ్ + అ = పాడు (పాడడం)

తమిళం : క్ + ఉ + ట్ + ఉ = కుటు (పాట్టి)

మలయాళం : క్ + అ + ళ్ + అ + ం = కళం (మార్చేచోటు)

కన్నడం : ప్ + ఆ + ట్ + ఉ = పాటు (పరుగు)

(III) మూడు అచ్చులున్న ధాతువులు (Trisyllabic Roots) :

మూడు అచ్చులు కలవి త్ర్యచ్య ధాతువులు.

తెలుగు : ప్ + అ + ల్ + ఉ + క్ + ఉ పలుకు (పలకడం)

తమిళం : ప్ + ఒ + ళ్ + ఉ + ల్ + ఉ = పొళుతు (పొద్దు)

మలయాళం : క్ + ఉ + ళ్ + ఉ + ం + ల్ + ఉ=కొళుంతు (చిగురు)

కన్నడం : ప్ + ఒ + ద్ + అ + ట్ + ఉ = పొదలు (పొద)

6. లింగం (Gender) :

ద్రావిడ భాషల్లో లింగ వివక్ష అర్థాన్ని బట్టి వుంటుంది. సంస్కృతంలో లింగ వివక్ష శబ్దాన్ని బట్టి వుంటుంది. సంస్కృత భాషలో లింగాలు మూడు. ఒకటి స్త్రీ లింగం, రెండు పుంలింగం, మూడు నపుంసక లింగం. తెలుగులో మహత్తులు, అమహత్తులు అని రెండు రకాలుగా విభజించారు. స్త్రీ తిర్యగ్జాతులు వాని విశేషణా అమహత్తులు. దానికి భిన్నమైనవి మహత్తులు, తొద, బ్రాహుయి మొదలైన ద్రావిడ భాషల్లో లింగ భేదం ఇప్పటికీ లేదు.

ఉదా॥ : సంస్కృతం : దారా (పుంలింగం)

లతా, శిలా (స్త్రీ లింగం)

ద్రావిడ భాషలు : దారా (స్త్రీలింగం)
లత, శిల (అమహాద్వాచకాలు)

		సంస్కృతం	-	తెలుగు
అల్లుడు	-	పుంలింగం	-	మహద్వాచకం
కోడలు	-	స్త్రీలింగం	-	మహతీవాచకం
కుర్చీ	-	నపుంసకలింగం	-	అమహాద్వాచకం

7. వచనం (Number) :

ఆర్య భాషల్లో వచనాలు మూడురకాలు. ఒకటి ఏకవచనం, రెండు ద్వివచనం, మూడు బహువచనం. ద్రావిడ భాషల్లో ఏకవచనం, బహువచనం అనే రెండు వచనాలు మాత్రమే వున్నాయి. ద్రావిడ భాషల్లో చాలా కాలం వరకు బహువచన ప్రత్యయం లేదు. ఇప్పటి వరకు కూడా కొన్ని భాషల్లో ద్వివచన బహువచన ప్రత్యయాలు లేవు. కేవలం ఏకవచనం మాత్రమే వుంది.

ఉదా॥ :

భాష	ఏక	ద్వివ	బహు
సంస్కృతం	రామః	రామౌ (ఇద్దరు రాములు)	రామాః
తెలుగు	రాముడు	-	రాములు
తమిళం	పాణ్(పాటగాడు)	-	పాణర్(పాటగాండ్రు)
మలయాళం	అరసన్(రాజా)	-	అరసన్మార్(రాజులు)
కన్నడం	తాయ్ (తల్లి)	-	తాయ్విర్ (తల్లులు)
బ్రాహుయీ	మార్ (కొడుకు)	-	మార్ (కొడుకులు)

8. విభక్తి (Case) :

ద్రావిడ భాషల్లోని విభక్తి ప్రణాళికకు ఆర్య భాషల్లోని విభక్తి ప్రణాళికకు చాలా తేడా వుంది.

ఉదా॥ :

భాష	ఏక	ద్వి	బహు	విభక్తి
సంస్కృతం	సు	ౌ	జస్	ప్రథమ
తెలుగు	చెట్టును	-	చెట్లను	ద్వితీయ

ద్రావిడ భాషల్లో ఏకవచనంలో ఏకవచన రూపం మీద (చెట్టు+ను), బహువచనంలో బహువచన ప్రత్యయం చేరిన నామంపైన (చెట్ల+ను), విభక్తులు చేరుతాయి. ద్రావిడ భాషల్లో విభక్త్యర్థాన్ని సూచించడానికి ప్రత్యేకమైన ప్రత్యయాలు అంటూ ఏవీలేవు. అయితే విభక్త్యర్థాల్ని సూచించడానికి ద్రావిడ భాషల్లో ప్రత్యేకమైన పదాలు వాడుతారు.

విభక్త్యర్థం గల పదాలపై ద్రావిడభాషల్లో ప్రక్కి, వెనుక, ముందు, మీద, క్రింద మొదలైన పదాలు వుపయోగిస్తారు.

ఉదా॥ : టేబుల్ ప్రక్కి, ద్వారం వెనుక, అర్థం ముందు, మేడ మీద, చాపక్రింద.

9. ఔపవిభక్తికాలు (Augments) :

ఔపవిభక్తికాల విషయంలో ద్రావిడ భాషల్లో ప్రత్యేక లక్షణం కన్పిస్తుంది. ద్వితీయా విభక్తులకు సమాసంలో చేరే ప్రత్యయాలే ద్రావిడ భాషల్లో ఔపవిభక్తికాలు అవుతాయి. ఈ ఔపవిభక్తికాలకి ప్రత్యేకమైన అర్థం అంటూ ఏమీ లేదు. అయితే వీటి వుపయోగం వీటి తర్వాత ద్వితీయాది విభక్తులు వస్తాయని సూచించడం. ఔపవిభక్తికాలు నామపదానికి విశేషమైన అర్థాన్ని కలుగజేస్తాయి.

ఉదా॥ : తెలుగు : ఇ - టి - తి
కాలికి, త్రాటిని, నూతిలో

తమిళం : అన్ - ఇన్ - అట్ట్ - త్తు
ఐంతాన్ (ఐదుతో); కణ్ణినాల్ (కంటితో);
పలవట్టిల్ (చాలా వాటిలో); ఉలకత్తుళ్ (లోకంలో);

కన్నడం : ఇన్ - ద్ - అణ్ - అణ్
పగలిన (పగలు యొక్క) (పగల్),
మరదొళ్ (చెట్టులో), కేళగుణ (క్రిందట)
ఎరడ ఒళ్ (రెండింటిలో).

గోండి : ద్ - త్ - న్ - ట్
కేయ్‌దే (చేతిలో, చేతితో), దదాయితే
(చెరువులో), కాకాన్ (బాబయ్యని), నాటే (ఱిళ్లే).

10. క్రియలు (Verbs) :

(i) ద్రావిడ భాషల్లో క్రియా పదమే నామ పదంగా వాడబడడం వుంది. ఇలాంటివి సంస్కృత ప్రాకృత భాషల్లో కన్పించవు.

ఉదా॥ : అదుకు, బ్రదుకు, పలుకు మొ॥

(ii) సంస్కృతంలో క్రియలు కాలాన్ని తెలియజేయడానాకి వున్న లట్, లిట్ మొదలైన దశ విధ 'లకార' ప్రక్రియ ద్రావిడ భాషల్లో లేదు. ద్రావిడ భాషల్లో భూత, భవిష్యత్, వర్తమాన కాలాలు మూడు మాత్రమే వున్నాయి. ప్రాచీన కాలంలో ద్రావిడ భాషల్లో రెండే రెండు కాలాలు వుండేవి. ఒకటి భూతకాలం రెండు భూతేతర కాలం. రాను రాను భూతేతర కాలం మరల రెండు రకాలుగా మార్పు చెందింది. ఒకటి భవిష్యత్ కాలం, రెండు వర్తమాన కాలం.

(iii) ఇండోయూరోపియన్ (సంస్కృతం, లాటిన్, గ్రీకు) భాషల్లో క్రియల్లో వ్యతిరేకార్థాన్ని తెలియజేయడానికి 'న' అనే ప్రత్యేక పదాన్ని వాడుతారు.

ఉదా॥ : సంస్కృతం : న + కరోతి = న కరోతి (చేయడు)

(iv) ద్రావిడ భాషల్లో ధాతువుకు వ్యతిరేకార్థక ప్రత్యయాన్ని చేర్చడం వల్లనో, మరికొన్ని చోట్ల ప్రత్యయం చేరకుండానే వ్యతిరేకార్థకం ఏర్పడుతుంది. వ్యతిరేక క్రియలు ద్రావిడ భాషల ప్రత్యేకత. విశిష్టత కూడా.

తెలుగు :	చెయ్య్ + అ + ము = చెయ్యను	(ద్విత్వం)
	రాన్ + అ + ను = రాను	
తమిళం :	సెయ్య్ + ఏన్ = సెయ్యేన్	(చెయ్యను)
	వర్ + అ + అదు = వరాదు	(రాదు)
మలయాళం:	సెయ్దిల్ల	(చెయ్యలేదు)
	పోగాయిన్ను	(పోవట్లేదు)
	సెయ్యిల్ల	(చెయ్యను)
కన్నడం :	గెయ్య్ + ఎమ్ = గెయ్యోమ్	(చెమ్మ)
	మాడద	(చెయ్యని)
	కరెయద	(పిలవని)
గోండి :	కియ్ + ఓ + న్ = కియ్యోన్	

(v) తెలుగు తమిళ భాషల్లో కాదు, లేక, లేదు, ఇల్లై లాంటి వ్యతిరేకార్థక సమాపక క్రియా రూపాల్ని చేర్చడం వల్ల కూడా వ్యతిరేకార్థం వస్తుంది.

తెలుగు :	అది పుస్తకం కాదు	
	రాముడు రాలేదు	
తమిళం :	సాపాటు ఇల్లై	(భోజనం లేదు)
	వరవిల్లై	(రాలేదు)

(vi) సమాపక క్రియల కంటే అసమాపక క్రియల ప్రయోగం ద్రావిడ భాషల్లో అధికంగా కన్పిస్తుంది. ధాతువుకి వ్యతిరేకార్థక ప్రత్యయం కానీ, కాలబోధక ప్రత్యయం కానీ చేరి అసమాపక క్రియా రూపాలు ఏర్పడతాయి.

ఉదా॥ :

చూచి, చూచుట, చూచినా, చూచిచే, చూడం.

పాడి, పాడుటా, పాడినా, పాడిచే, పాడం.

విని, వినుటా, వినినా, వినిచే, వినం.

(vii) క్రియాజన్య విశేషణాలు ద్రావిడ భాషల్లో చోటుచేసుకున్నాయి.

ఉదా॥ : చదివిన వాడు
చదవ గలవాడు
చదువుచున్న వాడు

కాలం	తెలుగు	తమిళం	కన్నడం
భూతకాలం	చేసిన	శెయ్‌ద	మాడిద
భవిష్యత్‌కాలం	చేయగల	శెయ్యూమ్	మాడువ
వర్తమాన కాలం	చేయుచున్న	శెయ్‌గిఱ	మాడిదు
		/శెయ్యుమ్	మూడుత్తె
			మాడువె
			మూడుత్తుం
			మాడుతుం

(viii) ద్రావిడ భాషల్లో వ్యతిరేక క్రియా విశేషణం, వ్యతిరేక క్రియాజన్య విశేషణం వ్యతిరేక క్రియానామం కూడా వున్నాయి.

ఉదా॥ వ్యతిరేక క్రియా విశేషణం - పాడక
వ్యతిరేక క్రియాజన్య విశేషణం - పాడని
వ్యతిరేక క్రియానామం- పాడం

II. విశేషణాలు (ADJECTIVES) :

(I) లింగ వచన విభక్తుల్ని అనుసరించి సంస్కృతంలో విశేషణాలు వుంటాయి.

ఉదా॥ : సుందరః పురుషః
సుందరీ స్త్రీ
సుందరం పుస్తకం

(II) ద్రావిడ భాషల్లోని విశేషణాలకు లింగ వచన భేదం లేదు. నామ వాచకం యొక్క లింగం వచనం బట్టి మార్పు చెందవు.

ఉదా॥ : కొత్త కుర్చీ / కొత్త కుర్చీలు
కొత్త బల్ల / కొత్త బల్లలు
కొత్త గొడుగు / కొత్త గొడుగులు

(III) ద్రావిడ భాషల్లో విశేషణాలు స్వతంత్ర పతిపత్తి (Independent Status) లేకుండా నామ పదాన్ని ఎల్లప్పుడూ అపేక్షిస్తుంటాయి.

ఉదా॥ :

A. ఏకవచనం :

తెలుగు	:	మంచి బాలుడు, మంచి అమ్మాయి	
తమిళం	:	వల్ల పైయన్	(మంచి బాలుడు)
		వల్లపెణ్	(మంచి అమ్మాయి)
మలయాళం	:	వల్ల పైయన్	(మంచి బాలుడు)
కన్నడం	:	వల్ల హుడుగ	(మంచి బాలుడు)

B. బహువచనం :

ఏకవచనంలోవే కాక బహువచనంలో కూడా విశేషణం మార్పు చెందదు.

తెలుగు	:	మంచి బాలురు	
తమిళం	:	వల్ల పైయన్ గళ్	(మంచి బాలురు)
మలయాళం	:	వల్లపైయన్ గళ్	(మంచి బాలురు)
కన్నడం	:	వల్ల హుడుగరు	(మంచి బాలురు)

(IV) మరో నామ పదానికి పూర్వంలో వుండి విశేషణంగా మారుతుంది. అంటే విశేషణాలు స్థానాల్ని బట్టి నామపదాలుగా వర్తిస్తాయన్నమాట.

ఉదా॥ : వెండి చెంబు (వెండి – విశేషణం)
చెరువు నీరు (చెరువు – విశేషణం)
నీటి చెరువు (చెరువు – నామవాచకం)

(V) సంస్కృత భాషలో రెండు మాట్లుల్లో మంచి ఒక మాట్లును వేరుచేసి చెప్పేటప్పుడు 'తర' అనే ప్రత్యయం విశేషణానికి చేరుతుంది. అలాగే అనేక మాట్లుల మంచి ఒక మాట్లును వేరు చేసి చెప్పేటప్పుడు 'తమ' అనే ప్రత్యయం విశేషణానికి చేరుతుంది.

ఇక్కడ తర (Comparative) తమ (Superlative) భేద భావ నిరూపణా విధానాన్ని గమనించవచ్చు.

ఉదా॥ : సంస్కృతం రామః సుందరః

రామః లక్ష్మణాత్ సుందరతరః

రామః నృషు సుందరతమః

ద్రావిడ భాషల్లో విశేషణాలు తర, తమ భేదాల్ని చెప్పడానికి విభక్తి ప్రత్యయాన్నే వాడతారు. ప్రత్యేక ప్రత్యయాలు అంటూ ద్రావిడ భాషల్లో లేవు. ఈ భాషల్లో రెండు వస్తువుల్లో నుంచి ఒక దానిని వేరు చేసేటప్పుడు రెండోదానికి 'కం టే' అనే ప్రత్యయం వస్తుంది. అలాగే పెక్కు వస్తువుల్లో నుంచి ఒక వస్తువును వేరు చేసేటప్పుడు సముదాయ వాచకానికి 'లోపల' అనే ప్రత్యయం కానీ, 'అందు' అనే ప్రత్యయం కానీ వస్తుంది.

A. తరభావనిరూపణం :

ఉదా॥ : తెలుగు : దాని కంటే ఇది పెద్దది

తమిళం : అదఱ్కు ఇదు ఇదు పెరియదు

కన్నడం : అదక్కింత ఇదు దొడ్డదు

పై వాక్యాల్లో 'తర' ప్రత్యయార్థం కన్పిస్తుంది.

B. తమ భావ నిరూపణం :

ఉదా॥ : తెలుగు : పురుషుల్లో క్షత్రియుడు శూరుడు

కన్నడం : పురుషరొళ్ క్షత్రియం శూరం

తెలుగు : పురుషులందు క్షత్రియుడు శూరుడు

కన్నడం : పురుష రల్లి క్షత్రియను శూరను.

పై వాక్యాల్లో తమ ప్రత్యయార్థం కన్పిస్తుంది.

బాగా పరిశీలిస్తే ద్రావిడ భాషలు తర తమ భావ నిరూపణంలో తమదైన ఒక ప్రత్యేకమైన విశిష్టమైన విధానాన్ని అవలంబిస్తున్నాయి అని తెలుస్తుంది.

12. సర్వనామాలు (Pronouns) :

ద్రావిడ భాషల్లో వున్న సర్వనామాలకు ఆర్య భాషల్లో వున్న సర్వనామాలకు ఎలాంటి పోలిక లేదు.

సంస్కృ	తెలు	తమి	మల	కన్న	బ్రా	కురుఖ్	తుళు	కోట	కొడగు
అహమ్	నేను	నాన్	ఞ్ఞ్/ఞ్	నాన్	ఈ	ఏన్	-	-	-
త్వమ్	నీవు	నీ	నీ	నేను	నీ	నీన్	-	-	-
తే	వారు	అవర్	అవర్	అవరు	-	-	ఆరు	అవేర్	ఆవు
సః	వాడు	అవన్	అవన్	అతను	-	-	అయ్	అవ్	అవె
సా	ఆమె	అవళ్	అవళ్	అవళ్	-	-	ఆళు	అవ్	అవ
తత్	అది	అదు	అదు	అదు	-	-	అవు	అద్	అది
తాని	అవి	అవై	అవ	అవు	-	-	అయ్‌కుళు	అద్	అది

సర్వనామాల విషయంలో ద్రావిడ భాషలకు ఒక ప్రత్యేక లక్షణం వుంది. ద్రావిడ భాషల్లోని ఉత్తమ, మధ్యమ, పురుష సర్వనామాల్లో ఏకవచనం, బహువచనం అనే భేదం లేదు. రెండు రూపాలు కన్పిస్తాయి. కాని లింగ భేదం కన్పించదు. ప్రథమ పురుష సర్వనామాల్లో లింగభేదం కూడా కన్పిస్తుంది.

భాష	అస్మదర్థక ఏకవచనం	అస్మదర్థక బహువచనం
తెలుగు :	ఏను, నేను,	ఏము, మేము
తమిళం :	యాన్, నాన్	యామ్, యాంకళ్, నాంకళ్,
మలయాళం :	ఞాన్	ఞాఙ్ఙళ్, ఞఙ్
కన్నడం :	ఆన్ (ప్రా.క) నాను (న.క)	ఆమ్ (ప్రాచీన కన్నడం)
తళు :	యాను, ఏన,	ఏంకుళు
పెంగో :	ఆన్, ఆనెజ్	ఆప్, ఆపెజ్, ఆస్, ఆహెజ్
కువి :	నాను	మాంబు, మారొ
కూయి :	అను/నాను	ఆము, మాము, ఆజా

ద్రావిడ భాషల్లోని అస్మదర్థక ఏకవచన రూపాలు అన్నీ మూల ద్రావిడ పదం ★యాన్ నుంచి పుట్టినవే. అలాగే ద్రావిడ భాషల్లోని అస్మదర్థక బహువచన రూపాలన్నీ ★యాకు నుంచి పుట్టినవే.

13. సంఖ్యావాచకాలు (Numericals) :

(I) సంఖ్యావాచక విషయం పరిశీలిస్తే ద్రావిడ భాషల విశిష్ట లక్షణం సుస్పష్టంగా కన్పిస్తుంది. ఒకటి నుంచి పదివరకు తర్వాత పది చొప్పున నూరు వరకు మాత్రమే

ద్రావిడ భాషల్లో సంఖ్యలు వున్నాయి. మిగిలినవి సంస్కృత ప్రాకృత భాషల నుంచి ఎరవు (Borrowing) తెచ్చుకున్న రూపాలు.

ఉదా॥ :

సం.	తెలుగు	తమి	మల	కన్న	బ్రాహుయీ	కురుఖ్
ఏక	ఒకటి	ఒట్టు	ఒరు	ఒన్ద	అసిట్	ఒన్నా
ద్వి	రెండు	ఇరణ్టు	రణ్టు	ఎరడు	ఇరట్	ఎణ్ట్
త్రయ	మూడు	మూన్టు	మూన్ను	మూఱు	ముసిట్	మూణ్ట్
దశ	పది	పత్తు	పత్తు	హత్తు	డా	దస్పే

(II) ద్రావిడ భాషల్లో సంఖ్యావాచకాలు చెప్పేటప్పుడు మొదట పదులు చెప్పి, తర్వాత ఒకట్లను చెప్పుతారు.

ఉదా॥ తెలుగు : డబ్బై ఏడు, తొంభై నాలుగు

తమిళం : పదిమూన్ (పదమూడు)

అఱుబదు (అరువది)

తొణ్ణూరు (తొంభై)

(III) సంస్కృతంలో మొదట ఒకట్లను చెప్పి, తర్వాత పదులు చెప్పుతారు.

ఉదా ॥ : ఏకాదశ త్రింశత్

ద్వాదశ చత్వారింశత్

అష్టాదశ పంచాశత్

(Iv) మారు శబ్దం (100-Hundred) :

సం.	తెలుగు	తమిళం	మలయాళం	కన్నడం
శత	నూఱు/వంద	నూఱు	నూఱు	నూఱు

'వంద' అనే పదం ఒక్క తెలుగు భాషలో మాత్రమే వుంది. మిగిలిన మరి ఏ ఇతర ద్రావిడ భాషల్లోనూ లేదు. ఆధునికులు మాత్రమే 'వంద' అనే పదాన్ని ప్రయోగించారు. ప్రాచీన తెలుగు సాహిత్యంలో దీనికి ప్రయోగాలు లేవు. తెలుగు భాషలోని 'వంద' శబ్దం స్వతంత్ర శబ్దం

(v) వేయి శబ్దం (1000 - Thousand) :

పం.	తెలుగు	తమి.	మల.	కన్న.	తొద	తుళు	కోత
సహస్ర	వేయి/వెయ్యి	ఆయిరం	ఆయిరం	సావిర సాసిర సాయిర	సాఫెర్	సావిర సార	చావ్‌రమ్

తెలుగు భాషలోని 'వేయి' అనే శబ్దం స్వతంత్ర శబ్దం. మిగిలిన ద్రావిడ భాషల్లో 'వేయి' అనే శబ్దం లేదు. అంతేకాక ద్రావిడ భాషల్లో ''వెయ్యి'' అనే అర్థం వచ్చే పదాలన్నీ సంస్కృత భాషలోని 'సహస్ర' అనే శబ్దం నుంచి పుట్టినవే అన్న విషయం మనం మరచిపోకూడదు.

14. వాక్య నిర్మాణం (Syntax) :

ద్రావిడ భాషల్లో కర్మణి ప్రయోగం (Passive Voice) 'యత్త దర్థక వాక్యనిర్మాణం' (Relative Pronouns) సహజం కాదు. ఆర్య భాషల్లో ఇది సహజం. ద్రావిడ భాషల్లో క్రియారహిత వాక్య నిర్మాణం సహజం. సంస్కృత భాషకు భిన్నమైన వాక్యనిర్మాణ విధానం ద్రావిడ భాషల్లో కన్పిస్తుంది.

(I) ద్రావిడ భాషల్లో క్రియా రహిత వాక్య రచన విధానం వుంది.

తెలుగు :	ఆమె అందకత్తె	
	ఆయన డాక్టర్	
	ఇది పుస్తకం	
తమిళం :	ఇవళ్ ఎనక్కు తోళి	(ఈమె నాకు స్నేహితురాలు)
	నాంగళ్ తమిళ్‌కారర్‌గళ్	(మనం తమిళ వాళ్ళం)
	నీంగళ్ నల్ల మానవర్	(మీరు మంచి మనుష్యులు)
మలయాళం :	ఇవళ్ ఎంటే స్నేహిత	(ఈమె నాకు స్నేహితురాలు)
	ఞంగళ్ మలయాళికళ్	(మనం మలయాళ వాళ్ళం)
	నింగళ్ నల్లమానుష్యర్	(మీరు మంచి మనుష్యులు)

(II) ద్రావిడ భాషల్లో కర్త, కర్మ, క్రియ అనే వరుస క్రమంలో వాక్య రచన వుంటుంది. కర్తకి విశేషణం వుంటే వుండవచ్చు లేకపోతే లేదు. కర్మకు పూర్వం కానీ తర్వాత కానీ క్రియా విశేషణం వుంటే వుండవచ్చు. వాక్యాంతంలో మాత్రం క్రియ వుంటుంది.

ఉదా॥ : తెలుగు : అతను పుస్తకం చదివాడు
తమిళం : అవన్ పుత్తకం పడిత్తాన్
మలయాళం : అవన్ పుస్తకం వాయిచ్చు

(iii) సంస్కృతాది ఆర్య భాషల్లో కర్త, కర్మ, క్రియ అనే పద క్రమ నియమ వాక్య రచన లేదు

ఉదా॥ : గచ్ఛతి వనం రామః
రామః గచ్ఛతి వనం

(iv) కర్మణి వాక్య ప్రయోగాలు ద్రావిడ భాషల్లో లేవు.

ఉదా॥ : నా చేత పాఠం చెప్పబడింది.
నేను పాఠం చెప్పాను ★
నాచేత అన్నం తినబడింది
నేను అన్నం తిన్నాను ★
నా చేత పుస్తకం చదవబడింది
నేను పుస్తకం చదివాను ★
నా చేత సినిమా చూడబడింది
నేను సినిమా చూశాను ★

పై వాక్యాల్లో ★ ఇలా గుర్తులున్నవి సహజమైన వాక్య రచనా విధానం కలిగినవి. మిగిలినవి అసహజమైన వాక్య రచనా విధానంలో వున్నవి. అయితే తెలుగులో కావ్య భాషలో శాసనాల్లో కూడా ఇలాంటి ప్రయోగాలు అక్కడక్కడ కన్పిస్తాయి. సర్వసాధారణంగా తెలుగు భాషలో వాక్య రచన కర్త, కర్మ, క్రియలు ఒక క్రమ పద్ధతిలో వుంటాయి. ఇండో యూరోపియన్ భాషల్లో కన్పిస్తున్న కర్తృనేక లేకుండా చెప్పే కర్మార్థక వాక్యాలు ద్రావిడ భాషలకు సహజం కాదు. ప్రాచీన కాలంలో ద్రావిడ భాషల్లో లేని ఈ రచనా విధానం సంస్కృత, ఇంగ్లీషు మొదలైన వాటి ప్రభావం వల్ల కాలక్రమంలో అక్కడక్కడ ఈ భాషల్లో చేరాయన్న విషయం మనం గమనించాలి.

(v) సంబంధ బోధక సర్వనామాలతో కూడిన యత్తదర్థక వాక్య ప్రయోగం ద్రావిడ భాషల్లో సహజం కాదు. వీటి స్థానంలో ధాతుజ విశేషణాలు వుపయోగిస్తారు.

ఉదా॥ : 1. ఎవడు బాగా రాస్తాడో వాడు కృతార్థుడవుతాడు,
బాగా రాసిన వాడు కృతార్థుడవుతాడు ★
2. ఎవడు పాపం చేస్తాడో వాడు అనుభవిస్తాడు
పాపం చేసిన వాడు అనుభవిస్తాడు ★

ఇక్కడ ఎవడు, వాడు అనే రెండూ యత్తద్వాచకాలు. పై వాక్యాల్లో ★ ఇలా గుర్తు కలవి సహజమైన వాక్య రచనా విధానం. మిగిలినవి అసహజమైన వాక్యాలు.

(vi) ద్రావిడ భాషల్లో భావార్థక ప్రయోగం వుంది.

ఉదా॥ : ఇప్పుడేనా రావడం

ఇలాంటి ప్రయోగాలు ఆర్య భాషల్లో లేవు. నిత్య వ్యవహారం లోనూ, సంభాషణాల్లోనూ ఇలాంటివి వాడతారు.

15. పదజాలం (Vocabulary) :

ప్రతీ భాషలోనూ అవయవ వాచకాలు, బంధుత్వ వాచకాలు మొదలైన పదజాలం వుండడమనేది సర్వసాధారణం. ద్రావిడ భాషల్లోని అవయవ, బంధుత్వ వాచకాలు పరిశీలిద్దాం.

(i) అవయవ వాచకాలు :

పం.	తెలు	తమి	మల	కన్న	బ్రాహుయీ	కురుఖ్
అక్షి	కన్ను	కణ్	కణ్ణు	కణ్ణు	ఖన్	ఖన్ను
నాసికా	ముక్కు	మూక్కు	మూక్కు	మూగు	బాముఁ	ము ఈ
దన్త	పల్లు	పల్	పల్లు	హల్లు	దన్దాన్	పల్ల్
శిరస్	తల	తలై	తల	తలె	కాటుమ్/ తలిత్	కుక్కు

(ii) బంధుత్వ వాచకాలు :

పం.	తెలుగు	తమి	మల	కన్న	బ్రాహుయీ	కురుఖ్
భాతృ	అన్న	అణ్ణన్	అణ్ణన్	అణ్ణ	ఈలుమ్	భాఞ
భాతృ	తమ్ముడు	తంబి	తంబి/ తంబాన్	తమ్మ	ఈలుమ్	భాఞ

అన్న, తమ్ముడు, అక్క, చెల్లెలు అనే విభాగం ద్రావిడ భాషల్లోనే వుంది. ఈ విభాగం ద్రావిడ భాషల ప్రత్యేకత.

ఈవిధంగా ద్రావిడ భాషల్లో వర్ణనిర్మాణం, సంధి, సమాసం, ధాతువులు, లింగం, వచనం, విభక్తి, ఔపవిభక్తికాలు, క్రియలు, విశేషణాలు, సర్వనామాలు, సంఖ్యావాచకాలు, వాక్యనిర్మాణం పదజాలం మొదలైన అనేక ప్రధాన అంశాల్ని తులనాత్మకంగా సునిశితంగా పరిశీలిస్తే ద్రావిడ భాషల ప్రత్యేక లక్షణాలు కన్పిస్తున్నాయి. అందుకే భాషావేత్తలు బ్రాహుయీ, కురుఖ్, మాల్తో, తమిళం, మలయాళం, కన్నడం, తుళు, తెలుగు, గోండీ, పెంగో, కుయి, కువి మొదలైన ద్రావిడ భాషలు సంస్కృత భాష నుంచి పుట్టలేదని చెప్పడమే కాక ఈ భాషలన్నీ మూల ద్రావిడ భాష నుంచి పుట్టిన సోదర భాషలనీ, ఏక కుటుంబానికి చెందినవనీ, పరస్పర సంబంధం కలవనీ సోపపత్తికంగా నిరూపించారు.

8. ద్రావిడ భాషల్లో తెలుగు స్థానం

1. ద్రావిడ భాషలు :

ప్రపంచ భాషలన్నింటినీ భాషాశాస్త్రజ్ఞులు కొన్ని కుటుంబాలుగా వర్గీకరించారు. అందులో ద్రావిడ భాషా కుటుంబం ఒకటి. ఇది పెద్ద భాషా కుటుంబం. భారతీయ భాషల్ని నాలుగు కుటుంబాలుగా భాషా శాస్త్రజ్ఞులు విభజన చేశారు. ఇందులో కూడా ద్రావిడ భాషా కుటుంబం చోటుచేసుకుంది. ఈ ద్రావిడ భాషలు ముఖ్యంగా దక్షిణ భారతదేశం అంతటా వ్యాపించి వున్నాయి. తమిళ, మలయాళ, కన్నడ, ఆంధ్ర ప్రాంతాల్లో మాట్లాడే భాషలు ద్రావిడ భాషా కుటుంబానికి చెందుతాయి. ఈ భాషలు దక్షిణ భారతదేశంలోనేకాక ఉత్తర భారతదేశంలో కూడా వున్నాయి. 23 భాషలతో సుమారు 24 కోట్ల జనాభాతో విలసిల్లే ద్రావిడ భాషా కుటుంబంలో తెలుగు భాష చాలా విశిష్టమైంది.

ద్రావిడ భాషల్లో తెలుగు భాషకు గల స్థానాన్ని నిరూపించవచ్చు. అంటేకాక ద్రావిడ భాషల తులనాత్మక పరిశీలన వల్ల తెలుగు, మధ్యద్రావిడ భాషా కుటుంబానికి చెందుతుందో, దక్షిణ ద్రావిడ భాషా కుటుంబానికి చెందుతుందో స్పష్టంగా నిర్ణయించవచ్చు. ద్రావిడ భాషల్ని భాషావేత్తలు భౌగోళిక స్వరూపాన్ని బట్టి మూడు ఉపకుటుంబాలుగా వర్గీకరించారు.

ద్రావిడ భాషలు – విభజన

I ఉత్తర ద్రావిడ భాషలు	II మధ్య ద్రావిడ భాషలు	III దక్షిణ ద్రావిడ భాషలు
1. బ్రాహుయి	1. తెలుగు	1. తమిళం
2. మాల్తో	2. గోండీ	2. మలయాళం
3. కురుఖ్/కుడుఖ్	3. కొండ/కూచి	3. కన్నడం
	4. పెంగో	4. తుళు
	5. ముండ	5. కొడగు
	6. కుయి	6. కోత
	7. కువి	7. తోద
	8. కొలామి	8. బడగ
	9. నాయకీ	
	10. పర్జీ	
	11. గదబ	
	12. ఒల్లారి	

ఈ మూడు రకాల ద్రావిడ భాషల ఉప భాషా కుటుంబ వర్గీకరణ పరిశోధనాత్మకంగా వుంది. ఈ విభజన ప్రకారం తెలుగు భాష, మధ్య ద్రావిడ భాషా కుటుంబానికి చెందుతుంది.

తెలుగు భాష వ్యాప్తిని బట్టి దక్షిణ ద్రావిడ భాషా విభాగానికి చెందుతుంది. ఆంధ్రప్రదేశ్ విస్తీర్ణత ఇంచుమించు 2,77,000 చదరపు కిలోమీటర్లు. జనసంఖ్య మూడు ఎనిమిది కోట్లు. మొత్తం దేశ వ్యాప్తంగా వున్న జనాభాని బట్టి తెలుగుభాష, భారతీయ భాషల్లో ద్వితీయ స్థానాన్ని పొందింది. హిందీ భాష ప్రథమస్థానాన్ని ఆక్రమించింది. 23 జిల్లాల్ని కలిగిన సువిశాల రాష్ట్రం ఆంధ్రప్రదేశ్. ఆంధ్ర రాష్ట్రానికి ఈశాన్య దిశలో ఒరిస్సా, ఉత్తరాన మధ్యప్రదేశ్, పశ్చిమాన మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాలూ, దక్షిణంలో తమిళనాడు, తూర్పున బంగాళాఖాతం ఎల్లలుగా వున్నాయి. ఈ భాషకు ఒరియా, హిందీ, కన్నడం, తమిళం, మహారాష్ట్ర భాషలు పొరుగు భాషలుగా వున్నాయి.

తెలుగు భాష మీద సంస్కృత భాషా ప్రభావం బాగా కన్పిస్తుంది. ఈ భాష సంస్కృతం నుండి పుట్టిందనే వాదన పూర్వం వుండేది. పాశ్చాత్యులు తెలుగుభాషపై విస్తృతంగా విశేషమైన పరిశోధనలు చేసి సంస్కృత భాష నుంచి తెలుగు భాష పుట్టలేదని సోపపత్తికంగా నిర్ధారించారు. తెలుగుభాషపై అధ్యయనం చేసిన పాశ్చాత్య భాషావేత్తల్లో ఎల్లిస్, రాస్క్, కాల్డ్వెల్, గ్రియర్సన్, స్టైనోకోనో మొదలైనవారు ప్రముఖులు.

తెలుగు భాషలో 11వ శతాబ్ది నుంచి సాహిత్యం ప్రారంభమైంది. తెలుగులో ఆదికావ్యం నన్నయ రాసిన మహాభారతం. నన్నయకు పూర్వం తెలుగు భాష, శాసనాల్లో కన్పిస్తుంది. ఈ భాషలో చెప్పుకోదగ్గ కవులు, కవయిత్రులు వున్నారు. ఈ భాషకు పుష్కలంగా వ్యాకరణాలు, నిఘంటువులు వున్నాయి. తెలుగు భాషపైన, సాహిత్యంపైన విశేషమైన పరిశోధనలు చేసినవారు ఎందరో వున్నారు.

మధ్యద్రావిడ భాషా కుటుంబంలో 12 భాషలు చోటుచేసుకున్నాయి. ఈ పన్నెండు భాషల్లోనూ తెలుగు భాషదే అగ్రస్థానం. ఈభాషల్లో తెలుగు భాష ఒక్కటే నాగరిక భాష. మధ్యద్రావిడ భాషల్లో ఒక్క తెలుగు భాషలోనే సాహిత్యం, వ్యాకరణాలు, నిఘంటువులు చోటుచేసుకున్నాయి.

నిర్మాణ విశేషాల్ని బాగా పరిశీలిస్తే తెలుగుభాషకు గోండి, మండ, పెంగో, కుయి, కువి మొదలైన మధ్య ద్రావిడ భాషలతో ఎన్నో పోలికలు సుస్పష్టంగా కన్పిస్తున్నాయి. అంచేతనే నిర్మాణాన్ని బట్టి తెలుగు భాష మధ్య ద్రావిడ భాషా కుటుంబానికి చెందుతుంది.

సుప్రసిద్ధ భాషా శాస్త్రజ్ఞుడు ఆచార్య భద్రిరాజు కృష్ణమూర్తి గారు "The Telugu Verbal Bases' (1961) అనే తన పరిశోధన గ్రంథంలో నాల్గో అధ్యాయం "The place

of Telugu in Dravidian Languages" లో మధ్య ద్రావిడ భాషా కుటుంబానికి తెలుగు భాష చెందుతుందని నొక్కివక్కాణించారు. అంతేకాక కుయి, కువి, కొండ మొదలైన మధ్య ద్రావిడ భాషలతో తెలుగు భాషకు పరస్పర సన్నిహిత సంబంధం వుందని సవిమర్శకంగా వివరంగా నిరూపించారు. కృష్ణమూర్తిగారు తన పరిశోధనను శాస్త్రీయ మైన పద్ధతిలో సమగ్రంగా, కడు సమర్థవంతంగా, ఆదర్శవంతంగా సోపపత్తికంగా విశ్లేషించి, ప్రముఖ భాషా శాస్త్రజ్ఞుల ప్రశంసల్ని, మన్ననల్ని పొందారు.

2. ద్రావిడ భాషల్లో తెలుగు స్థానం :

ముఖ్యాంశాలు :

I. వర్ణనిర్మాణం (Phonology)

II. పదవ్యుత్పత్తి (Etymology)

III. శబ్ద రూప నిర్మాణం (Vocabulory)

I. వర్ణనిర్మాణం (Phonology) :

1. మూలద్రావిడ భాషా వర్ణాలు
2. క > చ (తాలవ్యీకరణం)
3. ణ > న; ళ > ల పరిణామం
4. త > ట్ర/ట - పరిణామం
5. ష్ట > ండ, ంద - పరిణామం
6. పదాది డలరలు - సంయుక్తాక్షరాలు
7. యా > ఏ - పరిణామం
8. ఇ > ఆ, ఏ - పరిణామం

1. మూల ద్రావిడ భాషా వర్ణాలు :

మూలద్రావిడ భాషా వర్ణాలు క్రమక్రమంగా పరిణామం చెందిన విధానాన్ని బట్టి ఏభాష ఏ కుటుంబానికి చెందుతుందనేది మనం తెలుసుకోవచ్చు.

అచ్చులు - 10

ఇ	ఈ	ఉ	ఊ
ఎ	ఏ	ఒ	ఓ
	అ	ఆ	

హల్లులు - 16

వ	త	త	ట	చ	క
			లని		

మ న ణ ఞ
ల ళ
ర
వ య

ఈ మూలద్రావిడ భాషా వర్ణాలు పొందిన క్రమ పరిణామం ద్రావిడ భాషా ఉపకుటుంబ నిర్ణయానికి ఎంతగానో వుపయోగపడతాయి.

ఉదా :

i. దక్షిణ ద్రావిడ భాషలు :

మూ.ద్రా.	తమిళం	మలయాళం	కన్నడం	కోత
అఱి	అఱు	అఱు	అఱు	అగ్
పుఱి	పుఱు	పుఱు	పుఱు/పుఱు	పుళు
మఱ్ఱింకు	మఱింగు/కు	ముఱిఞ్ఞ	మొఱిగు	-

ii. మధ్యద్రావిడ భాషలు :

మూ.ద్రా.	తెలుగు	గదబ	కొలామి	నాయికీ	మండ/కూయి	కువి
అఱి	ఏడ్చు	అడ/ఆడ్	అర్	అర్	డీ	డి
పుఱి	పురుగు	-	పుర్రె	పుర్రె	స్డీఉ	స్డియులి
ముఱ్ఱింకు	మ్రోఁగు	-	-	-	-	-

2. క > చ (తాలవ్యీకరణం - Palatalisation) :

i. ఇ, ఈ, ఎ, ఏ ల తో కూడిన మూలద్రావిడ భాషలలోని 'క' కారం, తెలుగు, తమిళ, మలయాళ భాషల్లో 'చ' కారంగా మారుతుంది. ఈ ధ్వని మార్పునే తాలవ్యీకరణం అని అంటారు. ఈరకమైన మార్పు మధ్య ద్రావిడ భాషల్లో ఏ భాషలోనూ లేదు, తెలుగు భాషలో తప్ప. దీన్నిబట్టి తెలుగు దక్షిణ ద్రావిఢ భాషకు చెందినదిగా భావించవచ్చు.

ఉదా ॥

మూ.ద్రా.	తమి	మల	కన్న	తెలుగు కొలామీ	నాయికీ
కివి	చెవి/చెవిటు	చెవి/చెవిటు	కివి/కివుడు	చెవి/చెవుడుకెవ్	కెవ్
చీ	చీ/చీఱు	చీ/చీఱు	కీవు	చీము -	-

ii. దక్షిణ ద్రావిడ భాషలైన తమిళ, మలయాళ, భాషల్లో తాలవ్యాచ్చులైన ఇ, ఈ, ఎ, ఏ లు తర్వాత మూర్ధ్యన్నర్ణం వుంటే తాలవ్యీకరణం జరగదు. అయితే తెలుగుభాషలో అలా కాదు అన్ని వర్ణాలలోనూ, ఈ మార్పు తప్పనిసరిగా జరుగుతుంది.

ఉదా ॥

మూ.ద్రా.	తమిళం	మలయాళం	కన్నడం	తుళు	తెలుగు	వర్జీ
కిళి	కిళి	కిళి	గిళి/గిణి	గిళి/గిణి	చిలక	కిల్
కెఱు	కెఱు	కెఱు	కెడు/కిడు	-	చెడు	-

iii. మూలద్రావిడ భాషలో వున్న 'ఆయ్' తెలుగుభాషలో 'ఏ' కారంగా మార్పు చెందుతుంది. ఈవిధంగా మార్పు చెందిన ఏ కారం మీద 'కా' కారం వుంటే 'తాలవ్యీకరణం' జరుగుతుంది. ఈ పరిణామం దక్షిణ ద్రావిడ భాషలైన తమిళ, మలయాళ భాషల్లో లేదు.

ఉదా॥

మూ.ద్రా.	తమిళం	మలయాళం	కన్నడం	తెలుగు	వర్జీ
కయ్	కై	కై	కై	చేయి	కెయ్

పై ధ్వని మార్పుల వల్ల తమిళ, మలయాళ భాషల్లోని తాలవ్యీకరణం, తెలుగు భాషలోని తాలవ్యీకరణం కన్నా భిన్నమైందని తేటతెల్లమవుతుంది. అంచేతనే తెలుగుభాష దక్షిణ ద్రావిడ భాషా కుటుంబానికి చెందింది కాదని స్పష్టంగా తెలుస్తుంది. తెలుగు భాష మధ్యద్రావిడ భాషా కుటుంబానికి చెందుతుంది.

3. ణ > న; ళ > ల పరిణామం :

మూలద్రావిడ పదాల్లోని ణకార, ళకార, మూర్ధ్యన్య వర్ణాలు ద్రావిడ భాషల్లో అలాగే నిలిచాయి. అయితే మధ్యద్రావిడ భాషల్లో అవి దంత్యాలు అయిన నకార, లకారాలుగా మార్పు చెందాయి. తెలుగు భాషల్లో కూడా ఇలాంటి మార్పు కన్పిస్తుంది. ఈ పరిణామం గదబ, ఒల్లారి, కొండ, పెంగో మొదలైన మధ్య ద్రావిడ భాషల్లో లేదు. తక్కిన మధ్య ద్రావిడ భాషల్లో ఈ పరిణామం వుంది. మొత్తం మీద ప్రాచీన భాషల్లోని ణకార, ళకారాలు తెలుగులోనూ, కొన్ని మధ్యద్రావిడ భాషల్లోనూ నకార, లకారాలుగా మార్పు చెందుతాయి. ఈ మార్పు విషయంలో తెలుగు మధ్య ద్రావిడ భాషకు చాలా దగ్గర సంబంధం వుంది.

ఉదా :

i. దక్షిణ ద్రావిడ భాషలు :

మూ.ద్రా.	తమిళం	మలయాళం	కన్నడం	కోత	తుళు/కొడగు
కణ్	కణ్	కణ్	కణ్	కణ్	కణ్ణ
ముణ్	ముణ్	ముణ్	ముణ్ ముళ్ళు	ముళ్ళు	ముణ్ ముళ్ళు
ఉళ్ళి	ఉళ్ళి	ఉళ్ళి	ఉళ్ళి	ఉళ్‌య్	ఉళ్ళి/ఉల్లి

ii. మధ్యద్రావిడ భాషలు :

మూ.ద్రా.	తెలుగు	గోండి
కణ్	కను/కన్ను	కను
ముణ్	ముల్లు	ములు
ఉళ్ళి	ఉల్లి	ఉల్లి

4. త > ట్ట/ట పరిణామం :

మూలద్రావిడ భాషలోని 'త'కారం దక్షిణ ద్రావిడ భాషల్లో యథాస్థితిగా వుంది. అయితే మధ్యద్రావిడ భాషలైన తెలుగు, గదబ, పర్జీ భాషల్లో ట్ట/టగా మార్పుచెందుతుంది.

ఉదా॥

i. దక్షిణ ద్రావిడ భాషలు :

మూ.ద్రా.	తమిళం	మలయాళం	కన్నడం
పుత/త్	పుతు/పుతం	పుట్టు	పుతు/పుత
పతు/త్	పతు/త్	పట్టు	పతు
మాతం	మాతం	మాట్టం	మాతు/మాత

ii. మధ్యద్రావిడ భాషలు :

మూ.ద్రా.	తెలుగు	పర్జీ	గదబ
పుత్/త్	పుట్ట	పుత/పుట్టు	పుట్టి
పతు/త్	పట్టు	పత్	పత్
మాతం	మాట	మాట	మాట

5. స్థ > ండ, ంద – పరిణామం :

ప్రాచీన ద్రావిడ భాషల్లో 'స్థ' రూపం దక్షిణ ద్రావిడ భాషల్లో అలాగే వుండడం కాని, లేదా దకారంగా మార్పు చెందడం కాని జరిగింది. అయితే మధ్యద్రావిడ భాషల్లో

'స్ట' రూపానికి బదులుగా 'ండ', లేక 'ంద' గా మార్పు చెందుతుంది. తెలుగుభాషలో ఈరెండు రకాల మార్పులూ కన్పిస్తున్నాయి. తెలుగుభాషలో ప్రాబ్ననయయుగ శాసనాల్లో 'స్ట' రూపం వుంది.

i. దక్షిణ ద్రావిడ భాషలు :

మూ.ద్రా.	తమిళం	మలయాళం	కన్నడం
పత్తి	పత్తి	పన్ని	పంది
మూన్ట్	మూన్ను	మూన్ను	మూఱు

ii. మధ్యద్రావిడ భాషలు :

మూ.ద్రా.	తెలుగు	పర్జీ	గదబ	గోండి
పత్తి	పంది	పెంద్/పెండ్	పండ్	పద్దీ
మూన్ట్	మూఁడు	మూఁడు/క్	మూండ్	మూంద్

6. పదాది డలరలు – పంయుక్తాక్షరాలు :

పదాది డలరలు, పదాది పంయుక్తాక్షరాలు మూలద్రావిడ భాషల్లో లేవు. అలాగే దక్షిణ ద్రావిడ భాషల్లో కూడా లేవు. అయితే మధ్య ద్రావిడ భాషలైన తెలుగు, గోండీ, పెంగో, మండ, కుయి, కువి మొదలైన భాషల్లో పదాదిన డలరలు, పదాదిన పంయుక్తాక్షరాలు వున్నాయి. ఈ విషయంలో తెలుగుభాష మధ్య ద్రావిడ భాషలకు దగ్గర పంబంధం వుంది. కాబట్టి తెలుగు మధ్య ద్రావిడ భాషా కుటుంబానికి చెందిందని నిర్ధారించవచ్చు.

i. పదాదిన డలరలు లవే వర్ణాలు రావడం :

మూ.ద్రా.	తమి	మల	కన్న	తెలు	గోండి	కుయి
అటింకు	అటంకు	–	అడంగు	డాగు/ దాగు	–	డా
ఇటి	ఇళ/ ఇం/ ఇై	ఇళ	ఎళ/ ఎఴె	లేత లే	రైయోల్/ లెయోర్	–
ఉరల్	ఉరల్	ఉరల్	ఉరల్	రోలు	–	–

ii. పదాదిన సంయుక్తాక్షరాలు రావడం :

ఉదా ॥

మూ.ద్రా.	తమి	మల	కన్న	తెలు	గోండి	కొండ	కుయి	కువి
కాలు	కాలు	కాలు	కార్పు	క్రొవ్వు	కాడ్/ ఎండ్	-	క్రోగ	కాడ్పు
మరం	మరం	మరం	-	మ్రాను/ మ్రాకు	మరా/ మార	మహ్నా	మ్రాన్నా	మ్రాను

7 యా > ఏ పరిణామం :

మూలద్రావిడ భాషలోని 'యా' తెలుగు భాషలో 'ఏ'గా మార్పు చెందింది. మధ్యద్రావిడ భాషల్లో ఈ పరిణామం వుంది. ఈ విషయంలో తెలుగు భాష మధ్య ద్రావిడ భాషలు ఒకే విధంగా వున్నాయి.

i. దక్షిణ ద్రావిడ భాషలు :

ఉదా ॥

మూ.ద్రా.	తమిళం	మలయాళం	కన్నడం	కోత
యాటు	యాటు/ఆటు	ఆటు	ఆటు	ఆడ్
యానై	యానై/ఆనై	ఆన	ఆనె	ఆన్
యాల్ని	యాలు/ఆలు	ఆలు	-	ఏర్

ii. మధ్యద్రావిడ భాషలు :

ఉదా॥

మూ.ద్రా.	తెలుగు	గోండి	గదబ
యాల్ని	ఏడిక	ఏటీ	-
యానై	ఏనుగు/ఏనీ ఏనిక	ఏనిగ్	
యాల్ని	ఏలు	ఏర్	ఏర్

8. ఇ > ఆ - ఏ పరిణామం :

మూలద్రావిడ భాషలో 'ఇ' కారం తర్వాత ఆకారం కానీ, ఏకారం కానీ వుంటే కొన్ని పదాల్లో తెలుగులో (న్+ఏ) 'నే'గా మారుతుంది. ఈ విషయంలో తెలుగు భాష మధ్య ద్రావిడ భాషలకు దగ్గరగా వుంది.

తమిళం	తెలుగు	గోండి	కుయి	
శాలమ్	నేల	నేలి	నేడే	

మూలద్రావిడ భాషలోని వర్ణ నిర్మాణాన్ని బాగా పరిశీలిస్తే తెలుగు భాష కొన్నిచోట్ల మధ్య ద్రావిడ భాషలతోనూ, మరికొన్ని చోట్ల దక్షిణ ద్రావిడ భాషలతోనూ పరస్పర సంబంధం వుందని తెలుస్తోంది.

II. పదవ్యుత్పత్తి (Etymology) :

పదవ్యుత్పత్తిని బట్టి పరిశీలిస్తే తెలుగుభాషకు దక్షిణ ద్రావిడ భాషలతోగల సంబంధం కన్నా, మధ్యద్రావిడ భాషలతో గల సంబంధం చాలా సన్నిహితమని తెలుస్తోంది.

ఆయా భాషల సాహిత్య స్థాయిని బట్టి దేశ్యపదాల (మూలద్రావిడ భాష నుంచి ఆయా భాషలలోకి వచ్చిన పదాలు) సంఖ్య ఆధారపడి వుంటుంది. అన్నింటికంటే తమిళంలో దేశ్యపదాలు ఎక్కువ. తర్వాత స్థానం కన్నడం, ఆతర్వాత స్థానం తెలుగు ఆక్రమిస్తుంది. అంచేత ఈ విషయంలో కూడా తెలుగుభాషకు మధ్య ద్రావిడ భాషలతో సంబంధం వుందని చెప్పవచ్చు.

III. శబ్దరూప నిర్మాణం (Morphology) :

1. పదజాలం (Vocabulary)
2. లింగబోధక విధానం (Gender System)
3. వచన విధానం (Number System)
4. విభక్తి విధానం (Case System)
5. సర్వనామాలు (Pronouns)
6. క్రియా విధానం (Verb System)

1. పదజాలం (Vocabulory) :

పదజాలం విషయంలో కూడా తెలుగు భాష మధ్యద్రావిడ భాషలతో ఎక్కువ సంబంధం కలిగి వుంది. కాబట్టి తెలుగు మధ్య ద్రావిడ భాషా కుటుంబానికి చెందుతుంది.

ఉదా :

1. తెలుగు : డప్పి, దప్పి, దప్పిక
   కొలామీ : అర్డ్ - దాహం చేయు
   నాయికీ : అడ్ - దాహం
2. తెలుగు : రాయి, రాల్చు
   గోండి : ఆర్, ఆరూప్
   కొండ : ఆర్, ఆరప్

	పెంగో	:	ఆర్, రత్
	మండ	:	రె, రెత్
	కోలామీ	:	రాల్, రాప్
	వాయకీ	:	రాల్, రాల్ప్
3.	తెలుగు	:	ఆకు
	గోండి	:	ఆకీ
	కొండ	:	ఆక్
	పెంగో	:	ఆకి
	మండ	:	ఆకి
	కూయి	:	ఆకు
	కువి	:	ఆకు

2. లింగబోధక విధానం : (Gender System) :

తెలుగు భాషలో ఏకవచనంలో పుంలింగ శబ్దాలకు ఒక ప్రత్యయం, పుంలింగేతర శబ్దాలకు ఒక ప్రత్యయం చేరుస్తారు. అలాగాక బహువచనంలో స్త్రీ పుంవాచకాలకు ఒక ప్రత్యయం. స్త్రీ పుంవాచకేతరాలకు ఇంకొక ప్రత్యయం చేరుస్తారు. ఈవిధంగా లింగబోధక విధానం మధ్య ద్రావిడ భాషలైన వర్లీ, కోలామీ, గోండి, కుయి, కువి, ఒల్లారి మొదలైన భాషల్లో కూడా వుంది. కాబట్టి తెలుగు భాష మధ్యద్రావిడ భాషా కుటుంబానికి చెందుతుంది.

మహాద్వాచక శబ్దాలకు ఏకవచనంలో ఒక ప్రత్యయం, అమహాద్వాచక శబ్దాలకు ఏకవచనంలో ఒక ప్రత్యయం చేరుతుంది. మహాస్మహతీవాచక శబ్దాలకు బహువచనంలో ఒక ప్రత్యయం, అమహాద్వాచక శబ్దాలకు బహువచనంలో ఒక ప్రత్యయం చేరుతుంది, తెలుగులో వున్న లింగవర్గీకరణ, ఈవిధంగానే వుంటుంది.

స్త్రీ పుంనపుంసక వాచక శబ్దాలకు వేర్వేరుగా ఏకవచన బోధక ప్రత్యయాలు చేరుతాయి. స్త్రీ పుంబోధక సామాన్య బహువచన ప్రత్యయం. నపుంసక శబ్దాలకు బహువచన బోధక ప్రత్యయం చేర్చబడుతుంది. దక్షిణ ద్రావిడ భాషలైన తమిళం, మలయాళం మొదలైన భాషలు ఈ లింగవిభజన విధానానికి చెందుతాయి. ఉత్తర ద్రావిడ భాషా కుటుంబానికి చెందిన బ్రాహుయీ భాషలోనూ, దక్షిణ ద్రావిడ భాషా కుటుంబానికి చెందిన తొడ భాషలో అసలు లింగభేదం లేదు.

ద్రావిడ భాషల్లో లింగం – వర్గీకరణం :

ద్రావిడ భాషల్లో వున్న లింగ భేదాల్ని ప్రధానంగా మూడు రకాలుగా వర్గీకరించవచ్చు.

i. దక్షిణ ద్రావిడ భాషల్లో తొద భాషలో తప్ప, మిగిలిన తమిళం, మలయాళం, కన్నడం, కొడగు, కోత, తుళు మొదలైన అన్ని భాషల్లోనూ ఈ విధానం వుంది.

ఉదా॥ తమిళం :

ఏకవచనం	బహువచనం
మహత్ : న్ - అవన్	మహత్ } ర్ - అవర్
మహతి : ళ్ - అవళ్	మహతి } స్త్రీ - పుంసామాన్య బహువచనం
అమహత్ : తు - అతు	అమహత్ : వ్ - అవ్ / అవై

ii. ఉత్తర ద్రావిడ భాషా కుటుంబానికి చెందిన కుడుఖ్, మాల్తో భాషల్లోనూ, మధ్య ద్రావిడ భాషా కుటుంబానికి చెందిన తెలుగు భాషలోనూ ఈ విధానం వుంది.

ఉదా : తెలుగు :

ఏకవచనం	బహువచనం
మహత్ : డు - వాడు	మహత్ } రు - వారు
	మహతి } స్త్రీ పుంసామాన్యబహువచనం
మహతి } ది - ఆది	
అమహత్ }	అమహత్ : వి - ఆవి

iii. మధ్యద్రావిడ భాషా కుటుంబానికి చెందిన తెలుగుభాష తప్ప మిగిలిన గోండీ, కొండ, పెంగో, ముండ, కుయి, కువి, కొలామీ, నాయికీ, పర్జీ, గదబ భాషల్లో ఈవిధానం వుంది.

ఉదా॥ గోండి :

ఏకవచనం	బహువచనం
మహత్ : ర్ - వోర్	మహత్ : ర్-వూర్
మహతి } ద్ - ఆద్	మహతి } వ్ - అవ్
అమహత్ }	అమహత్ }

పై విషయాలన్నీ క్షుణ్ణంగా సునిశితంగా, పరిశోధనాత్మకంగా పరిశీలిస్తే, లింగవిధానంలో తెలుగుభాష ఏకవచనంలో మధ్య ద్రావిడ భాషలతోనూ, బహువచనంలో దక్షిణద్రావిడ భాషలలోనూ దగ్గర సంబంధం కలిగి వుంది.

3. వచన విధానం (Number System) :

ద్రావిడ భాషలన్నింటిలోనూ మహద్బహువచన ప్రత్యయం రే (అర్, ఇర్, ఉర్)

గానే వుంది. అయితే అమహద్భహువచన ప్రత్యయం కొన్ని భాషల్లో 'క్' గానూ, మరికొన్ని భాషల్లో 'ళ్' గానూ మరికొన్ని భాషల్లో 'కళ్' గానూ వుంది. తెలుగు భాషలో మాత్రం 'లు' వర్ణమే అమహద్భహువచన ప్రత్యయం.

i. 'క్' అమహద్భహువచన ప్రత్యయం :

బ్రాహుయీ, గోండీ, కుయి భాషల్లో 'క్' అమహద్భహువచన ప్రత్యయం వుంది.

ఉదా ॥ బ్రాహుయీ :

ఏకవచనం	బహువచనం
బా (నోరు)	బాక్
ఖన్ (కన్ను)	ఖన్క్

గోండీ :

ఏకవచనం	బహువచనం
కై(చేయి)	కైక్
తలా(తల)	తలక్క్
పుల్లి(పులి)	పుల్క్

కుయి :

ఏకవచనం	బహువచనం
త్(తల)	త్లాక్
మ్రహ్ని (చెట్టు)	మ్రహ్క
కాఉ (పండు)	కాజ్గ

తెలుగు, కోలామీ, పర్జీ, ఒల్లారి భాషల్లో ళ్, కళ్ అమహద్భహువచన బోధక ప్రత్యయాలు కన్పిస్తున్నాయి.

తెలుగు భాషలో మహద్భహువచన ప్రత్యయంగా అల్లురు, మల్లురు, విలుకాండ్రు, వారు, వీరు మొదలైన పదాల్లో వుంది. మహద్భహువచన రూపంగా 'లు' వుండడం సామ్యం వల్లనే అని మనం గ్రహించాలి.

ii. 'లు' ప్రత్యయం :

ఉదా ॥ తెలుగు :

ఏకవచనం	బహువచనం
ఏనుగు	ఏనుఁగులు
ఎలుక	ఎలుకలు
నక్క	నక్కలు

తెలుగు భాషలో అనుచిత విభాగం కారణంగా ఏనుగు, ఎలుక మొదలైన రూపాలు ఏర్పడ్డాయని తెలుసుకోవాలి.

iii. తిల్ – బహువచన ప్రత్యయం :

మధ్యద్రావిడ భాషలైన వర్జీ, ఒల్లారి భాషల్లో బహువచన ప్రత్యయం మాత్రమే వుంది. మధ్యద్రావిడ భాషల్లో వున్న ఈ బహువచన విధానం దక్షిణ ద్రావిడ భాషల్లో లేదు.

మ.ద్రా.భా.	ఏకవచనం	బహువచనం
వర్జీ	వార్ (వేరు)	వార్‌తిల్
ఒల్లారి	కణీర్ (కన్నీరు)	కణీర్‌తిల్

iv. 'కుల్' ప్రత్యయం :

వర్జీ :

మధ్యద్రావిడ భాష అయిన వర్జీ భాషలో మాత్రం అనుహృద్బహువచన ప్రత్యయం 'కుల్' వుంది.

ఏకవచనం	బహువచనం
కిల్(చెలిక)	కిల్‌కుల్
ఎల్(ఎలుక)	ఎల్‌కుల్
తెల్(తల)	తెల్‌కుల్
ఏల్(ఏట్లు)	ఏల్‌కుల్

దక్షిణ ద్రావిడభాషలు (South Dravidian Languages) :

దక్షిణ ద్రావిడ భాషలైన తమిళం, మలయాళం, కన్నడం మొదలైన భాషల్లో అనుహృద్బహువచన ప్రత్యయం 'కళ్'.

i. 'కళ్' ~ ప్రత్యయం :

ఉదా॥ తమిళం :

ఏకవచనం	బహువచనం
యానై	యానైగళ్
ఎలి	ఎలికళ్
మరమ్	మరంకళ్
వరి	వరికళ్

కన్నడం :

ఏకవచనం	బహువచనం
ఆనె (ఏనుగు)	ఆనెగళు
మర (మ్రాను)	మరగళు, మరంగళు
ఉమ్మి (పొట్టు)	ఉమ్మికళు

బాగా పరిశీలిస్తే వచన విధానంలో తెలుగు భాష మధ్య ద్రావిడభాషలైన పర్జీ, కోలామీ ఒల్లారి మొదలైన భాషలతో సన్నిహిత సంబంధం కల్గి వుంది.

4. విభక్తి విధానం (Case System) :

ద్వితీయాది విభక్తుల, విషయంలో తెలుగు భాష మధ్య ద్రావిడ భాషలతో సంబంధం కలిగి వుంది. ద్రావిడ భాషల్లో కొన్ని పదాలు ద్వితీయా విభక్త్యంగాలుగా కన్పిస్తున్నాయి. నామధాతువుకు విభక్తికి మధ్య 'త్' వంటి విభక్త్యుపసర్గలు కొన్నిచోట్ల వున్నాయి.

ఉదా ॥

భాష	ప్రథమావిభక్త్యంగం	ద్వితీయావిభక్త్యంగం
తమిళం	కాటు (అడవి)	కాట్-ట్ (కాట్-త్)
కన్నడం	మరమ్/మరవు(మ్రాను)	మర-ద్
గోండి	కై (చేయి)	కై-ద్
పర్జీ	కెయ్(చేయి)	కెయ్-తొ

తెలుగులో యి,లు, రు, ఱులు వున్న పదాలకు ద్వితీయా విభక్త్యంగం ఏర్పడినప్పుడు 'తి' విభక్త్యుపసర్గ వస్తుంది.

ఉదా ॥ తెలుగుభాష :

ప్రథమా విభక్త్యంగం	ద్వితీయావిభక్త్యంగం
నూయి	నూ-తి
నీరు	నీటి (నీర్+తి)
ఏఱు	ఏటి (ఏఱ్ + తి)
గొడ్డలి	గొడ్డటి (గొడ్డల్ + తి)

తెలుగు, కొండ మొదలైన మధ్య ద్రావిడభాషల్లో 'తి' అనేది ద్వితీయాది విభక్తికంగా చేర్చబడుతుంది. మిగిలిన అన్ని ద్రావిడ భాషల్లోనూ 'త్' అనే విభక్త్యుపసర్గ ద్వితీయాది విభక్తికంగా చేర్చబడుతుంది. పై విషయాల్ని జాగ్రత్తగా పరిశీలిస్తే తెలుగు భాష మధ్య ద్రావిడ భాషలతో పరస్పర సంబంధం కలిగి వుందని తేటతెల్లమౌ ంది.

5. సర్వనామాలు (Pronouns) :

A. పురుషబోధక సర్వనామాలు

i. ఉత్తమ పురుష బహువచనంలో తెలుగు మధ్య ద్రావిడ భాషలతో సంబంధం కలిగి వుంది.

ఉదా॥ తెలుగు – కుయి
ఏము – అము
మన – మా

ii. మధ్యమ పురుష ఏకవచన విషయంలో తెలుగు, గోండి, కుయి, కొండ భాషలతో సాన్నిహిత్యం వుంది.

ఉదా॥ తెలుగు – కొండ
నీవు – నీము

iii. మధ్యమ పురుష బహువచన విషయంలో తెలుగుభాషకు, మధ్య ద్రావిడ భాషలకు దగ్గర సంబంధం వుంది.

ఉదా॥ తెలుగు కుయి కువి
ఈరు ఈరు ఈరు

iv. ప్రథమ పురుష మహత్ ఏకవచన విషయంలో తెలుగు మధ్యద్రావిడ భాషలతో సంబంధం వుంది.

ఉదా॥ తెలుగు కొండ
వాడు వాన్డు

సర్వనామాల్ని పరిశీలిస్తే తెలుగు మధ్య ద్రావిడ భాషలైన గోండి, కుయి, కువి, కొండ, భాషలతో సన్నిహిత సంబంధం కలిగి వుందని తేటతెల్లమవుతుంది.

ఏ కార్తక సర్వనామాల్ని పరిశీలిస్తే తెలుగు భాషకు, పర్జీ, కొలామీ, ఒల్లారి మొదలైన మధ్య ద్రావిడ భాషలతో పరస్పర సంబంధం కన్పిస్తుంది.

6. క్రియా విధానం (Verb System) :

i. క్త్వార్థకరూపాలు :

ఉత్తర ద్రావిడ భాషయైన బ్రాహుయీ భాషలో అసలు క్త్వార్థకరూపాలే లేవు. దక్షిణ ద్రావిడ భాషల్లో లాగే కోలామీ, నాయకీ మొదలైన మధ్య ద్రావిడ భాషల్లో భూతప్రాతిపదికే క్త్వార్థంలో పనిచేస్తుంది. అయితే మిగిలిన మధ్య ద్రావిడ భాషల్లో (కొలామీ, నాయకీ భాషల్లో తప్ప) ఇ, చి అనే ప్రత్యయాలు క్త్వార్థకంగా పనిచేస్తాయి.

భాష	క్త్వార్థం	క్రియాధాతువు
తెలుగు	వచ్చి (వర్ + చి)	వర్
గోండి	తిన్‌జీ (తిన్ + చీ)	తిన్
కొండ	వా-జీ (-చీ)	వా(వచ్చు)
పర్జీ	నిల్‌చి(నిల్ + చి)	నిల్ (నిలుచు)
గదబ	ఇన్‌జి (ఇన్ + చి)	ఇన్ (చెప్పు)

తెలుగు భాషలో క్త్వార్థక ప్రత్యయం 'చి' అయితే తెలుగు లో మరో క్త్వార్థక ప్రత్యయం వుంది. ఆ ప్రత్యయం 'ఇ'. క్త్వార్థక ప్రత్యయమైన 'ఇ' ని తప్పుగా విరుమటు వల్ల తెలుగు భాషలో వచ్చు, చూచు, నిలుచు మొదలైన క్రియా ధాతువులు ఏర్పడతాయని భాషాశాస్త్రజ్ఞులు సోపపత్తికంగా నిర్ధారించారు.

పై విషయాల్ని పరిశీలించాక క్త్వార్థక ప్రత్యయమైన 'ఇ' విషయంలో తెలుగు భాష మధ్య ద్రావిడ భాషలతో పరస్పర సంబంధం కలిగి వుందని సుస్పష్టమౌతుంది.

ii. వ్యతిరేక క్త్వార్థకం :

ప్రాచీన (మూల) ద్రావిడ భాషల్లో 'ఆ' వ్యతిరేక క్త్వార్థక ప్రత్యయం. దక్షిణ ద్రావిడ భాష లన్నింటిలోనూ (ఒక్క ప్రాచీన తమిళ భాషలో తప్ప) 'ఆ' చివర 'త్' ప్రతిరూపాలు చేరాయి. అయితే తుళు భాషలో ంత్/ంద్ చేరాయి.

ప్రాచీన ద్రావిడ భాషల్లోని 'ఆ' మీద మధ్య ద్రావిడ భాషల్లో 'క' చేరిన రూపాలు కన్పిస్తున్నాయి. అదేవిధంగా తెలుగుభాషలో కూడా 'ఆ' మీద 'క' చేరిన రూపాలు చోటుచేసుకున్నాయి.

ఉదా॥

తెలుగు	:	చెయ్యక (-అక) రాక;
		చేయకుండా (= అక + ఉండ)
గోండి	:	సూడ్‌వాక్ (-వాక్) (=చూడకుండా)
పర్జీ	:	చూడక (-అక) వెరక (-అక = రాక)

iii. విధ్యర్థకరూపాలు :

ద్రావిడ భాషల్లో ధాతువులే విధ్యర్థకరూపాలు. అయితే ప్రాచీన తెలుగు, కుయి, భాషల్లో మాత్రం ఈధాతువులపై ఏకవచనంలో 'ము' ప్రత్యయం చేరడం కన్పిస్తుంది. విధ్యర్థక రూపాల విషయంలో కూడా తెలుగు భాష మధ్య ద్రావిడ భాషా వర్గానికే చెందుతుంది.

ఉదా ॥

భాష	ఏకవచనం	బహువచనం
ప్రాచీన తెలుగు	కుట్టుము (-ము)	కొట్టుఁడు (ఉండు)
ప్రాచీన కుయి	- ఉము	-తు/-టు

పై దానిని బట్టి తెలుగు భాష కుయి మొదలైన మధ్య ద్రావిడ భాషలకు దగ్గరగా వుంది.

అకర్మక, సకర్మక, ప్రేరణార్థక క్రియల విషయంలో దక్షిణ ద్రావిడ భాషలతోడి సంబంధం కన్నా మధ్య ద్రావిడ భాషలతో సంబంధం తెలుగుభాషకు ఎక్కువగా వుంది.

తెలుగు భాష, వర్ణ నిర్మాణ విషయంలో దక్షిణ ద్రావిడ భాషలతో రెండు మూడు పోలికలు కన్పించినా, పద స్వరూపంలోనూ, శబ్ద రూప నిర్మాణంలోనూ, వ్యాకరణాంశాలు మొదలైన వివిధ విషయాల్లోనూ మధ్య ద్రావిడ భాషలతో దగ్గర సంబంధం వుంది.

పై విషయాల్ని క్షుణ్ణంగా పరిశీలిస్తే తేలిన సారాంశం ఏమంటే తెలుగు మధ్యద్రావిడ భాషా కుటుంబానికి చెందినదనీ, అందులోనూ ముఖ్యంగా కుయి, కువి, కొండ భాషలతో అత్యంత సాన్నిహిత్యం కలిగి వుందని తెలుస్తుంది. సైపర్గికంగా కూడా ఇది సమంజసమే.

తెలుగు భాషకు దక్షిణ ద్రావిడ భాషలతో సంబంధం కన్నా మధ్య ద్రావిడ భాషలతో సంబంధం ఎక్కువుందని నిర్ధారించడానికి ధ్వనిరూప ప్రమాణం కంటే శబ్దరూప ప్రమాణమే పరమప్రామాణికం.

9. ద్రావిడభాషలపై ఆర్యభాషల ప్రభావం

ద్రావిడులకు ఆర్యులకు చాలా ప్రాచీనకాలం నుంచి సన్నిహిత సంబంధాలు వున్నాయి. ఇరువురూ కొంతకాలం భారతదేశంలో కలిసిమెలసి జీవించారని చెప్పడానికి అనేక చారిత్రకాధారాలు వున్నాయి. ఇలా ప్రక్క ప్రక్కన ఇరువురూ జీవించడం వల్ల ఒకరి ప్రభావం మరొకరిపై పడింది. ద్రావిడభాషలపై ఆర్యభాషల ప్రభావం బాగా కన్పిస్తుంది. దీనికి సాంఘిక, సాంస్కృతిక, రాజకీయకారణాలు వున్నాయి. ఆర్యభాషల ప్రభావం ద్రావిడభాషల్లోని ఈ కింది అంశాలపై చాలా స్పష్టంగా కన్పిస్తున్నాయి.

1. ధ్వనులు
2. పదజాలం
3. సంధి
4. సమాసరచన
5. వ్యాకరణం
6. ఛందస్సు
7. నామవాచకాలు
8. సర్వనామాలు
9. సంఖ్యావాచకాలు
10. విభక్తులు
11. క్రియలు
12. అవ్యయం
13. లింగం
14. కృదంతాలు
15. తద్ధితాలు
16. వాక్య రచనా నిర్మాణం

1. ధ్వనులు :

ఆర్యభాషల ప్రభావంవల్ల ద్రావిడభాషల వర్ణ సమామ్నాయం ఎక్కువైంది. మూలద్రావిడభాషలో అచ్చులు హల్లులసంఖ్య ఇరవైఆరు మాత్రమే.

సంస్కృతభాష నుంచి తెలుగు, కన్నడం, మలయాళం మొదలైన ద్రావిడ భాషల్లోకి ఋు, ౠు, విసర్గ, ఖ, ఘ, ఛ, ఝు, ర, ఢ, థ, ధ, ఫ, భ, శ, ష మొదలైన ధ్వనులు వచ్చాయి.

మూలద్రావిడభాషలో లేని నాదస్పర్శాలు గ,జ,డ,ద,బ,లు నేటి ద్రావిడభాషల్లో (తమిళంలో తప్ప) కన్పిస్తున్నాయి. పూర్వంలేని ధ్వనులు ఇప్పుడు ద్రావిడభాషల్లోకి రావడానికి కారణం సంస్కృతభాషా ప్రభావమే అని భాషావేత్తలు అభిప్రాయపడుతున్నారు.

ఆధునిక ఔత్తరాహిక భాషలయిన హిందీనుంచి ఫ [ఫ -f] తెలుగు భాషలోకి చేరింది.

ద్రావిడభాషల్లో సంయుక్తాక్షరాల్ని విడగొట్టి రాయడం వుంది. ఇది ద్రావిడభాషల ప్రత్యేక లక్షణం. అయితే సంస్కృతభాషా ప్రభావంతో ద్రావిడభాషల్లో సంయుక్తాక్షర రచన చోటు చేసుకుంది.

2. పదజాలం :

ఇండో-యూరోపియన్‌భాషలనుంచి ద్రావిడభాషల్లోకి లెక్కలేనన్ని పదాలు ప్రవేశించాయి. తమిళభాషపై ఈ ప్రభావం తక్కువ. తెలుగు, కన్నడం, మలయాళభాషల్లోకి, తత్సమ, తద్భవాలు అనే రెండు విధాలుగా ఈపదజాలం చేరింది. నిశితంగా పరిశీలిస్తే తత్సమ తద్భవాల విషయంలో తత్సమపదాలే చాలా ఎక్కువ. బహుజనపల్లి సీతారామాచార్యులు రాసిన "శబ్దరత్నాకరం" నిఘంటువులో కన్పించే తత్సమ పదజాలం దీనికి మంచి ఉదాహరణంగా తీసుకోవచ్చు. "తొల్కాప్పియమ్" గ్రంధం తత్సమాలు తీసుకురావద్దని శాసించింది. అంచేతనే తమిళభాషలో వికృతరూపాలే ఎక్కువగా కన్పిస్తాయి.

ఉదా : చైత్రము > చిత్తరమ్
సీనమ్ > ఈయమ్
గార్ధభ > కఱుదై

తమిళభాషలో వ్యక్తి నామాల్లోకూడా తద్భవాలే ఎక్కువగా కన్పిస్తున్నాయి.

ఉదా : రామః > ఇరామన్
రంగనాయకః > అరంగనాయకన్
లంకేశ్వరః > ఇలంకీశ్వరన్
లక్ష్మణః > ఇలక్కుమన్

సంస్కృత ప్రాకృతాలనుంచే కాక ఆధునిక ఔత్తరాహికభాషలైన హిందీ, మరాఠీ, ఒరియా మొదలైన భాషలనుంచి అనేకపదాలు ప్రవేశించాయి.

3. సంధి :

సంస్కృతభాషలో పరరూప సంధిలేదు. ద్రావిడభాషల్లో పరరూపసంధి వుంది. సంస్కృతంలో సవర్ణ, గుణ, వృద్ధి, యణాదేశ సంధులు వున్నాయి. ఇవి ద్రావిడ భాషల్లో లేవు. అయితే తెలుగు కవులు 600 సంవత్సరాలు సంస్కృత

సాహిత్యాన్ని అనుకరించారు. అనునరించారు. ఈ కారణంగా తప్పనిసరిగా తెలుగుభాష సంస్కృత ప్రభావానికిలోనైంది. తమిళభాషలో సంస్కృత సంధులులేవు. సమాసాల విషయంలో కూడా సంస్కృత ప్రభావం ద్రావిడభాషలపై బాగాపడింది.

4. సమానరచన :

సంస్కృతభాషలో దీర్ఘ సమాసరచనవుంది. ద్రావిడభాషల్లో చిన్నచిన్న పదాలతో సమాసాలు చోటుచేసుకున్నాయి. సంస్కృత ప్రభావంతో ద్రావిడభాషల్లో కూడా దీర్ఘసమాసాలు ప్రవేశించాయి.

ఉదా :

తెలుగు :

తెలుగుభాషలో సంస్కృత ప్రభావంచే దీర్ఘసమాసరచన బాగా సాగింది. సంస్కృత భాషలోని సమాసాల్ని వున్నవి వున్నట్లు తీసికొని చివరలో చిన్న చిన్న మార్పులు చేశారు మన రచయితలు.

"బహువనపాద పాద్ధికుల పర్వతపూర్వనరస్పరస్వతీ
నహిత మహామహీభరమజన్రనహన్రఫణాళిదాల్చి"

[భారతం-ఆది-నన్నయ]

సంస్కృతభాషా ప్రభావం తెలుగు భాషపై ఎంత వుందంటే తెలుగుభాష సంస్కృతభాష నుంచి పుట్టింది అనే వరకు వచ్చింది. దీనికి మంచి ఉదాహరణగా ఈ కింది పద్యాల్ని మనం తీసుకోవచ్చు.

ఉదా :

"కమలేందీవరషండ మండితలసత్కాసారసేవారతిన్
గమికర్మీకృతనైకనీవృతుడనైకంటిన్"

[శృంగారనైషధం-శ్రీనాథుడు]

"కాంచెన్వైష్ణవుడర్ధయోజనజటాఘా
టోత్థశాఖోపశాఖా....."

[ఆముక్తమాల్యద-శ్రీకృష్ణదేవరాయులు]

"అటజనికాంచెభూమినురుడంబరచుంబి
శిరస్పరజ్వరీపటల....."

[మనుచరిత్ర-పెద్దన]

వంస్కృతభాషలోని కర్మధారయ, తత్పురుష, ద్వంద్వ, ద్విగు, బహువ్రీహిసమాసాలు వున్నవి వున్నట్లుగా తెలుగు కన్నడ మలయాళం మొదలైన ద్రావిడ భాషల్లోకి చేరాయి.

మలయాళం :

మలయాళం, కన్నడభాషల్లో సంస్కృత దీర్ఘ సమాసరచన చోటు చేసుకుంది. మలయాళంలో నంబూద్రిరాసిన "భాషానైషధ చంపూ"లోని శ్లోకంలో దీర్ఘ సమాసాలు వున్నాయి.

"చెంపాల్తార్ బాణడంభప్రళయన్
సుకృతోపాత్త సౌభాగ్యలక్ష్మీనంవత్తె"

మలయాళంలో "మణిప్రవాళ" శైలి వుంది. దీన్నిబట్టి ఈ భాషపై సంస్కృతప్రభావం ఎంతవుందో మనం ఊహించవచ్చు.

5. వ్యాకరణం :

ద్రావిడభాషల్లో వచ్చిన వ్యాకరణాలన్నీ (తమిళంతప్ప) సంస్కృత వ్యాకరణాల్ని అనుసరిస్తూ అనుకరిస్తూ వచ్చాయి. అంతేకాదు ఆవ్యాకరణ పద్ధతుల్ని ఆదర్శంగా పెట్టుకొని రాశారు. మన ప్రాచీన వ్యాకర్తలు కొందరు తెలుగు వ్యాకరణాల్ని సంస్కృత భాషలో రాశారు. మరికొంత మంది వ్యాకర్తలు తెలుగు వ్యాకరణాల్ని సంస్కృతభాషల్లోకి అనువదించారు. ఇలా తెలుగు వ్యాకరణాలు సంస్కృతంలో వచ్చాయంటే మన వ్యాకరణాలపై సంస్కృత ప్రభావం ఎలా వుందో ఊహించుకోవచ్చు.

తెలుగుభాషలో 11వశతాబ్దం నుంచి 16వశాతాబ్దం వరకు వచ్చిన అన్ని రకాల సాహిత్య ప్రక్రియలకు సంస్కృత గ్రంథాలే ఆధారం. మీదు మిక్కిలి ఆగ్రంథాలు పరమ ప్రామాణికమైనవిగా భావించారు.

సంస్కృత ప్రభావంతో తెలుగు వాఙ్మయంలో లెక్కకుమించిన గ్రంథాలు వెలువడ్డాయి. సంస్కృత సాహిత్యప్రభావంతో తెలుగు సాహిత్యంలో గ్రంథాలు ఎలా వచ్చాయో, అదే విధంగా సంస్కృతవ్యాకరణాల ప్రభావంతో తెలుగులో అనేక వ్యాకరణ గ్రంథాలు వచ్చాయి. తెలుగు సాహిత్యం, తెలుగు వ్యాకరణం రెండూ సంస్కృత ప్రభావానికి లోనైనవే. అంచేతనే చిన్నయసూరి బాలవ్యాకరణాన్ని రాస్తూ "సంజ్ఞా పరిచ్ఛేదం"లో ప్రారంభసూత్రంలో "సంస్కృతమునకు వర్తంబులేబది"

అని పేర్కొన్నాడు. తెలుగుభాషకు వ్యాకరణం రాస్తూ మొదటగా తెలుగువర్ణాలు చెప్పక సంస్కృత, పాకృత భాషల్లోని వర్ణాలు చెప్పాడు. దీన్ని బట్టి తెలుగు వ్యాకరణంపై సంస్కృత వ్యాకరణ ప్రభావం ఎంతగా వుందో ప్రత్యేకంగా చెప్పవలసిన అవసరంలేదనుకుంటాను.

ద్రావిడభాషల్లో మొట్టమొదటి వ్యాకరణం "తోల్కాప్పియం". దీన్ని రాసినవాడు తోల్కాప్పినాయర్. ఈవ్యాకరణంపై సంస్కృత వ్యాకరణాల ప్రభావంలేదు. "తోల్కాప్పియం" పై "ఇంద్రవ్యాకరణ" ప్రభావం వుంది.

సంజ్ఞలు, అచ్చు, హల్లు, సూత్రరచన, లింగం, వచనం, అవ్యయం, సర్వనామాలు, విభక్తి, విశేషణం ఒకటేమిటి అన్ని వ్యాకరణ విషయాల్లోనూ సంస్కృత వ్యాకరణ పద్ధతి కన్పిస్తుంది. సంస్కృతంలోని ఆరులకారాల్ని చిన్నయసూరి అనుసరించాడు.

6. ఛందస్సు :

ఛందస్సువిషయాన్ని పరిశీలిస్తే ద్రావిడభాషపై సంస్కృతభాషా ప్రభావం బాగా కన్పిస్తుంది. చంపకమాల, ఉత్పలమాల, శార్దూలం, మత్తేభం, మొదలైనవి తెలుగు, కన్నడ, మలయాళ భాషల్లో ప్రవేశించాయి. ఈ భాషల్లో పద్యరచన ఈ ఛందస్సులోనే ఎక్కువగా సాగింది. తమిళంపై సంస్కృతఛందస్సు ప్రభావంలేదు.

7. నామవాచకాలు :

ఆర్యభాషల్లోకి చాలా నామవాచకాలు చేరాయి. ఈవిషయాన్ని గమనించిన ప్రముఖ వ్యాకర్త పరవస్తుచిన్నయసూరి దీని కోసం "బాలవ్యాకరణం" లో ప్రత్యేకంగా తత్సమ పరిచ్ఛేదాన్ని రాశాడు.

ఉదా॥ బాలురు, బాలికలు, రాముడు, హరి, శ్రీ,

తెలుగుభాషల్లో తత్సమాలుగా చోటుచేసుకున్నాయి.

8. సర్వనామాలు :

"సర్వనామం" అనే పదం సంస్కృత లక్షణగ్రంథాలనుంచి తెలుగులోకి వచ్చింది. సర్వ, విశ్వ, అన్య, ఇతర, పూర్వ, పర, దక్షిణ, ఉత్తర, అపర, స్వ, అస్మత్, భవత్ మొదలైన అనేక సర్వనామపదాలు సంస్కృతభాషనుంచి తెలుగు, కన్నడ, మలయాళ మొదలైన ద్రావిడభాషల్లోకి చేరాయి.

సంబంధ బోధక సర్వనామ రచనావిధానం ద్రావిడభాషలకు సహజం

ాదు. ఇలాంటి నందర్భాల్లో క్రియాజన్య విశేషణాలు వాడారు. నంస్కృతాదిఆర్యభాషాప్రభావం వల్ల సంబంధ బోధకసర్వనామ రచన ద్రావిడ భాషల్లో చోటుచేసుకుంది.

ఉదా॥

సంస్కృతం	:	యదిచ్ఛసి తత్కురు
తెలుగు	:	ఏది ఇష్టమోదాన్ని చేయుము
తమిళం	:	ఎదైవిరుంబిరియోఅదైసెయ్
కన్నడం	:	యావదన్నుఇచ్ఛనుత్తియో అదన్నుమూడు
మలయాళం	:	ఏదువేణమోఅదుచెయ్

9. వంఖ్యావాచకాలు :

"నూరు" కంటెపైన నంఖ్యావాచకాలు ద్రావిడభాషల్లో లేవు. "నూరు"కి బదులుగా తెలుగుభాషలో 'వంద" అనేపదం లేదు. "నూరు" అనేపదం ద్రావిడభాషలకు సంబంధించింది. "వంద" అనే పదం ప్రాకృతం నుంచి తెలుగులోకి వచ్చింది.

తెలుగుభాషలో "వేయి" అనే నంఖ్యావాచకపదం వుంది. తమిళ, మలయాళంలోని "ఆయిరమ్" కన్నడంలోని "సావిర" వంస్కృతంలోని "నహస్ర" శబ్దభవాలే అనే విషయాన్ని మనం మరచిపోకూడదు. లక్ష, కోటి అనే నంఖ్యావాచకాలు సంస్కృతం నుంచి ద్రావిడ భాషల్లోకి ప్రవేశించాయి. బ్రాహూయి భాషలో మాత్రం "మూడు" తర్వాతవున్న సంఖ్యావాచకపదాలన్నీ సంస్కృతభాషనుంచి "ఎరవు" తెచ్చుకొన్నవే.

సాధారణంగా నంఖ్యావాచకాలు ఇతరభాషల నుంచి "ఎరవు" గాతీసుకోరు. ఇవికూడా మనం నంస్కృతం నుంచి తెచ్చామంటే నంస్కృత ప్రభావం ద్రావిడ భాషలపై ఎలా వుందో గమనించవచ్చు.

10. విభక్తులు :

ద్రావిడభాషల్లో నంస్కృత విభక్తులు ప్రభావం బాగా కన్పిస్తుంది. మనవ్యాకర్తలు నంస్కృత భాషను ఆధారంగా చేసుకొని ద్రావిడభాషల్లో ఎనిమిది విభక్తుల్ని ఏర్పాటు చేశారు. అంతేకాక నంస్కత భాషలోని ఏయే ప్రత్యయాలు ఏయే విభక్త్యర్థాల్ని కలుగుచేస్తున్నాయో జాగ్రత్తగా పరిశీలించి, ద్రావిడ భాషల్లోనూ

ఆయా అర్థాల్లో ఏయే ప్రత్యయాలు వస్తాయో, వానిని ఆయా విభక్తి ప్రత్యయాలుగా తీసుకున్నారు.

ద్రావిడభాషల్లో "ఎనిమిది" అనే సంఖ్యతో నియమం లేకుండా వేరువేరు విభక్త్యర్థాలున్నపదాలు చాలా వున్నాయి. చివరకు తెలుగుభాషలో ముందు, వెనుక, దగ్గర, కింద, పైన, ప్రక్క, మొదలైన స్వతంత్ర పదాల్ని కూడా విభక్తులుగా చెప్పవలసి వచ్చింది.

11. క్రియలు :

ద్రావిడ భాషలపై ఆర్యభాషల క్రియల ప్రభావం కన్పిస్తుంది.

ఉదా॥

తెలుగు : జయించు, నిర్జించు, శోధించు,

ఆర్యభాషల్లో సంయోజక క్రియారూపాలువున్నాయి. ద్రావిడభాషల్లో ఈవిధమైన క్రియారూప ప్రయోగాలు లేవు. అయితే కొన్ని ద్రావిడభాషల్లో ఈ ప్రభావం కనబడుతుంది.

ఉదా॥

మలయాళం : ఆవన్‌నల్లవన్ అణు [వాడు మంచివాడుగా వున్నాడు]
ఆవన్‌మోసక్కారన్ అణు [వాడు మోసగాడుగా వున్నాడు]

ఇందులో "అణు" సంయోజక క్రియ. ఇలాంటి రచన హిందీ భాషలో కూడా వుంది.

ఉదా॥

వహ్ అచ్ఛాహై
వహ్ ధోకావాలాహై

ప్రాచీనకాలంలో ద్రావిడభాషల్లో కర్మణిప్రయోగం లేదు. ఆర్యభాష అయిన సంస్కృతభాషలో కర్మణి ప్రయోగ రచన వుంది. ద్రావిడభాషల్లో సంస్కృతప్రభావం చేత కర్మణ్యర్థక రచనా విధానం చోటుచేసుకుంది. తుమర్థకం పై [Infinitive form] "పడు" లాంటిది. అనుబంధమై కర్మణ్యర్థాన్ని వ్యక్తం చేస్తుంది.

ఉదా॥

తెలుగు : చేయ - బడు - చున్నది
తమిళం : సెయ్యప్ - పడు - గిరదు

కన్నడం : మాడర్ - పడు - త్తదె

మలయాళం : చెయ్యప్ - పడు - న్ను

12. అవ్యయం :

ద్రావిడభాషల్లో సంస్కృతంలోని అవ్యయాలు చేరాయి. సంస్కృతంలోని సదా, సర్వదా, వృథా, యథా, తథా, బహుశః, ప్రాయశః, సర్వత్ర, అన్యత్ర, అన్యథా, మొదలైన లవ్యయాలు తెలుగు, కన్నడ, మలయాళ భాషల్లో యథాతథంగా ప్రవేశించాయి.

13. లింగం :

"లింగం" అనే పదమే సంస్కృతం. సంస్కృతంలో లింగభేదం శబ్దాన్ని అనువరించి వుంటుంది. ద్రావిడభాషల్లో లింగభేదం అర్థాన్ని అనువరించి వుంటుంది. ద్రావిడభాషల్లో లింగం మహత్, అమహత్ అని రెండు భేదాలుగా వర్గీకరించబడింది. మహత్‌లో పురుషవాచకాలు అమహత్‌లో స్త్రీ, నంపుసక వాచకాలు చోటుచేసుకున్నాయి.

తమిళంలో లింగం ఉయర్‌తిణై, అహ్తిణై అని రెండుగా విభజించబడింది. అంతేకాక ఏకవచనం మరల ఆణ్‌పాల్, పెణ్‌పాల్, ఒన్రన్‌పాల్ అని మూడు రూపాలు వున్నాయి. ఈభాషలో లింగం మూడు రకాలు అవడానికి కారణం సంస్కృతభాషా ప్రభావమే అని భాషావేత్తలు అభిప్రాయపడుతున్నారు.

14. కృదంతాలు :

ద్రావిడభాషల్లో సంస్కృతం నుంచి కృదంతాలు ఎక్కువగానే చేరాయి. అంచేతనే చిన్నయసూరి "బాల వ్యాకరణం"లో ప్రత్యేకంగా "కృదంతపరిచ్ఛేదం" రాశాడు.

ఉదా॥

మతి, గతి, రీతి, తరంగిత, దుఃఖిత మొ॥

15. తద్ధితాలు :

సంస్కృత తద్ధితాలు కూడా ద్రావిడభాషల్లో చేరాయి. "బాలవ్యాకరణం" లో "తద్ధితపరిచ్ఛేదం" చోటుచేసుకుంది.

ఉదా॥

రామునితనము, కుంభకారుడు, దాశరథి, జమదగ్ని, పశుప్రాయుడు.

కన్నడం :

సంస్కృతభాషలోని "మార్దలింగకః", "తాండూలిక" పదాల ప్రభావంతో "మద్దలింగం", "తంబులింగం" లాంటిరూపాలు ప్రవేశించాయి.

16. వాక్యరచనా నిర్మాణం :

ద్రావిడభాషల్లో వాక్యరచనా విధానం సంస్కృతభాషా విధానానికి విరుద్ధమైంది. ద్రావిడభాషల్లో వాక్యరచన కర్త, కర్మ, క్రియ, వరునలో వుంటాయి. వాటివాటి విశేషణాలు వాటికి ముందేవస్తాయి.

ఉదా॥

"బలవంతుడైన భీముడు దుర్మార్గుడైన
దుర్యోధనుని భయంకరంగా చంపాడు"

"వీరుడైన రాముడు అందమైన సీతను
వైభవంగా పెళ్ళాడాడు"

సంస్కృతభాషలో వాక్యరచన కర్త, కర్మ, క్రియలు క్రమంలో వుండవు. వుండవలసిన అవసరం లేదు. ఈ ప్రభావం ద్రావిడభాషలపై వుంది.

ఉదా॥

"కాంచెన్‌వైష్ణవుడర్థయోజనజటాయూటోత్థ
శాఖోపశాఖాంచ....."

[ఆముక్తమాల్యద-శ్రీకృష్ణదేవరాయులు]

"అటజనికాంచెభూమినురు,డంబరచుంబి
.....శిలాశైలమున్"

[మనుచరిత్ర-పెద్దన]

కన్నడ, మలయాళభాషల్లోకూడా ఇలాంటి రచన చోటు చేసుకుంది.

పై విషయాల్ని నిశితంగా పరిశీలిస్తే ఆర్యభాషల ప్రభావం ద్రావిడభాషలపై విపరీతంగా వుంది. తెలుగు, కన్నడ, మలయాళ భాషలపై మరీఎక్కువగా వుంది. తమిళభాషపై ప్రభావం చాలా తక్కువ.

10. ఆర్యభాషలపై ద్రావిడభాషల ప్రభావం

మన చరిత్రకారుల అభిప్రాయం ప్రకారం చాలా ప్రాచీనకాలంనుంచి భారతదేశంలో ద్రావిడులు వున్నారు. వీరు మాటలాడే భాష ద్రావిడభాష. ఇండో-యూరోపియన్ నుంచి ఆర్య జాతికి చెందిన కొంతమంది అక్రమంగా భారతదేశంలో ప్రవేశించారు. ముఖ్యంగా వీరు ఉత్తర భారతదేశంలో చొరబడ్డారు. ద్రావిడులు ఆర్యులు ఇరువురూ చాలాకాలం కలిసిమెలసి జీవించారు. రాను రాను ఆర్యుల జులుం పెరిగింది. భారతదేశంలో ఎన్నో వేలసంవత్సరాల నుంచి జీవిస్తున్న ద్రావిడులపై ఆర్యులు తిరగబడ్డారు. ద్రావిడులు శక్తి యుక్తుల మేర పోరాడారు. ప్రయోజనం లేకపోయింది. చివరకు ద్రావిడులు దక్షిణ భారతదేశానికి తరుమబడ్డారు. ఇదంతా చరిత్రకారులు చెప్పిన ఓపెన్ సీక్రెట్. కాదనరాని పచ్చి నిజం.

వేరు వేరు జాతులవారు భిన్న భిన్న భాషాప్రజలు భారతదేశంలో చాలా కాలం కలిసి మెలసి జీవించడం వల్ల ఒకరిప్రభావం మరొకరిమీద పడింది. ఇండో-యూరోపియన్ వర్గానికి చెందినవారు ఆర్యులు. ఇండో-యూరోపియన్ భాషల్లోలేని కొన్ని ప్రత్యేక లక్షణాలు ఆర్యభాషల్లో కన్పిస్తున్నాయి. ఇలా ఆర్యభాషల్లో ప్రత్యేక లక్షణాలు కన్పించడానికి కారణం ద్రావిడభాషల ప్రభావమే అని ప్రముఖ భాషావేత్తలు అభిప్రాయపడుతున్నారు. ఆర్యభాషలపై ద్రావిడభాషల ప్రభావం ఈ కింది అంశాల్లో చాలా స్పష్టంగా కన్పిస్తున్నాయి.

1. ధ్వనులు
2. పదజాలం
3. క్రియానిర్మాణం
4. సర్వనామాలు
5. విభక్తులు
6. వచనం
7. ధ్వన్యనుకరణ పదాలు
8. జంటపదాలు
9. తరతమ ప్రయోగం
10. వాక్య నిర్మాణం

1. ధ్వనులు :

I. మూర్ధన్యధ్వనులు :

ద్రావిడ భాషల్లో మూర్ధన్యధ్వనులైన ట,డ,ణ,ళ అనేవి వున్నాయి. ఈధ్వనులు ద్రావిడభాషలకు సహజాలు. ఇండో-యూరోపియన్‌భాషల్లో మూర్ధన్య

ధ్వనులు లేవు సంస్కృతభాషలో తప్ప. ద్రావిడభాషల ప్రభావంచే సంస్కృతభాషలో మూర్ధన్యధ్వనులు చేరాయి.

ఉదా॥

కుట్రిల, మణ్ఠీ - అగ్నిమీళే

II. దంత్య చే జే లు :

తెలుగు భాషలో దంత్య చే జే లు వున్నాయి. ఆర్య భాషలైన మరారీ, కాశ్మీర్ భాషల్లో కూడా దంత్య చే జే లు వుండడం ద్రావిడ భాషల ప్రభావమే అని భాషావేత్తలు అభిప్రాయపడుతున్నారు.

III. సంయుక్తాక్షరాలు :

సంయుక్తాక్షరాలు ద్రావిడభాషల్లో పదాదిలో వుండవు. అంతేకాకుండా పదమధ్యంలోని సంయుక్తాక్షరాలు సహితం ద్రావిడభాషల్లో స్వరభక్తిచే విడగొట్టడం కానీ, వర్ణసమీకరణం పొంది ద్విత్వాక్షరం అవడం కానీ జరుగుతుంది. ప్రాకృతంలో ఈ ద్రావిడభాషాలక్షణం కన్పిస్తుంది.

ఉదా॥

అగ్ని	>	అగ్గీ,	హర్ష	>	హరుష,
లక్ష్మీ:	>	లచ్చీ	స్నేహ	>	సినేహ

IV. ప్రకృతి భావ నివారణ :

ఆర్య భాషల్లో ప్రకృతిభావ నివారణార్థం సంధ్యక్షరాలు రావు. ద్రావిడభాషల్లో ప్రకృతి భావనివారణకై య,ద,న అనే ధ్వనులు సంధ్యక్షరాలుగా రావడం వుంది. ఈ విషయంలో ద్రావిడభాషల ప్రభావం ఆర్య భాషలమీద కన్పిస్తుంది. ప్రకృతి భావనివారణ ప్రాకృత భాషలో కనబడుతుంది.

ఉదా॥

సంస్కృత - కతి > ప్రాకృతం [కఇ] > కయి

2. వదజాలం :

I. వైదిక సంస్కృతం :

చాలా ప్రాచీనకాలంలోనే అంటే వైదిక సంస్కృతం నాటికే కొన్ని ద్రావిడ భాషపదాలు ప్రవేశించాయని భాషావేత్తలు అభిప్రాయపడుతున్నారు.

ఉదా॥

ఋగ్వేదంలో గల ఉలూఖల, కటుక, కుండ, కుట, ఖల, దండ, నీల, పుష్కర, బల, బిల, మయూర మొదలైనవి ద్రావిడభాషపదాలే.

II. లౌకిక సంస్కృతం :

ద్రావిడ భాషపదాలు లౌకిక సంస్కృతం నాటికి చాలా చేరాయి. సంస్కృత భాషలో వున్న ఈ ద్రావిడభాషపదాలు ఇండో-యూరోపియన్ భాషల్లో రమారమి 750 ద్రావిడ భాషా పదాలు చేరినట్లు ప్రముఖ భాషాశాస్త్రజ్ఞులు గుండర్ట్, కిట్టెల్, జూల్పు, బ్లాక్, రాబర్ట్ కాల్డ్‌వెల్, ఎమెనో, బరో మొదలైనవారు అభిప్రాయపడ్డారు.

ఉదా॥

లౌకిక సంస్కృతంలో అటవీ, కానన, కుంతల, కుటి, కోరక, చందన, తాల, వీర, బిడాల, మాల, మీన, వలయ, శవ, హీరంబ మొదలైన ద్రావిడ భాషా పదాలు చేరాయి.

III. హాలుడు - "గాథావప్తశతి" :

హాలుడు "గాథాసప్తశతి"ని క్రీ.శ. 1వశతాబ్దంలో సంకలనం చేశాడు. ఇది ప్రాకృతభాషలో వుంది. ఈ సంకలనంలో తెలుగు భాషాపదాలతో అర్థసామ్యం, రూపసామ్యంగల పదాలు కొన్ని కన్పిస్తున్నాయి.

ఉదా॥

అత్తా, కరబి, పాడి, పిలుఆ, పొట్టి, ఫలహా, బోణ్డీ.

IV. హేమచంద్రుడు - "దేశినామమాల" :

హేమ చంద్రుడు ప్రాకృతంలో రాసిన "దేశినామమాల" లో కూడా ద్రావిడ భాషా పదాలు చోటు చేసుకున్నాయి.

ఉదా॥

ఉడిదో - మాషధాన్యం

ఊరో - గ్రామః

కురుల - కుటిలకేశి

వసిండీ - కనకం

వుల్లీ - వ్యాఘ్రుః

3. క్రియా నిర్మాణం :

I. సమాపక క్రియలు :

ద్రావిడభాషలో భావార్థక క్రియారూపం మీద ఒక అనుబంధాన్ని చేర్చి సమాపక క్రియా రూపాన్ని సాధించడం వుంది.

ఉదా॥

చేయుట జరిగెను

చేయుట అయ్యెను

చేయుట తప్పదు.

ఆర్య భాషల్లో ఇలాంటి క్రియానిర్మాణం లేదు. అయితే ఆధునిక ఔత్తరాహిక భాషలో కన్పిస్తుంది.

హిందీ :

కర్నా హువా

కర్నా పడా

కర్నా చాహియే

ఆర్య భాష అయిన హిందీలో కూడా ద్రావిడభాషల క్రియానిర్మాణం వుండడం ద్రావిడ భాషల ప్రభావమే అని భాషావేత్తల అభిప్రాయం.

II. అసమాపక క్రియా ప్రయోగం :

క్త్వార్థక రూపాలు [అసమాపక క్రియలు] ఒక వాక్యంలో ఎన్ని పర్యాయలైనా ప్రయోగిస్తూ వాక్యాన్ని పొడిగించవచ్చు.

ఉదా॥

ప్రియాంక నిద్రలేచి ముఖం కడుగుకొని, కాఫీతాగి, పేపర్‌చూసి, టిఫిన్‌తిని, ఇంటివద్ద బయలుదేరి, ఆఫీసుకువెళ్ళి, ఫైళ్ళు చూసింది.

ఈ రకమైన రచనా పద్ధతి సంస్కృతభాషలో వుందని భాషావేత్తలు అభిప్రాయపడుతున్నారు. సంస్కృతభాషలో ఇలాంటి క్త్వార్థక క్రియల ప్రయోగం "త్వా" ప్రత్యయంతో వుంది.

ఉదా॥

కృ - త్వా = చేసి

గ - త్వా = వెళ్ళి

"ప్రాతరుత్థాయ, స్నాత్వా, కళాశాలామ్ గత్వా
కక్ష్యామ్ ప్రవిశ్య, శిష్యాన్ అపారయమ్....."

ఇలాంటి క్త్వార్థక రూపాలు ఇండో-యూరోపియన్ భాషల్లో కన్పించవు. అయితే సంస్కృత భాషలో ఇలాంటి అసమాపక క్రియలు కన్పించడానికి కారణం ద్రావిడ భాషల ప్రభావమే అని భాషాపండితులు అభిప్రాయపడుతున్నారు.

III. ధాతుజ విశేషణాలు :

ధాతుజ విశేషణాలు ఆధారంగా తీసుకొని ద్రావిడ భాషల్లో క్రియారూపాలు ఏర్పరుస్తారు.

ఉదా॥

వచ్చినవాడు, చేసినవాడు.

ఇలాంటి రూపాలు సంస్కృతంలో కూడా వున్నాయి.

IV. శబ్ద వల్లవ క్రియలు :

శబ్ద వల్లవ క్రియా నిర్మాణం ద్రావిడభాషల్లో కనబడుతుంది.

ఉదా॥

తెలుగు :

మేల్కొను, నిద్రబోవు, ఎండబెట్టు

ఈ క్రియానిర్మాణపద్ధతి ఆధునిక ఆర్య భాషల్లోనూ చోటు చేసుకుంది.

ఉదా॥

హిందీ :

బైర్‌జానా, బైర్‌జావో

V. ప్రేరణక్రియలు :

ప్రేరణ క్రియాప్రయోగం ద్రావిడభాషల్లో బాగావుంది.

ఉదా॥

తెలుగు : తినిపించుచున్నాడు
రాయించుచున్నాడు.
మాటలాడించుచున్నాడు

తమిళం : తీట్టు [తినిపించు]

కన్నడం : ఓడిసు [పరిగెత్తించు]

మలయాళం : కొల్లిచ్చు [చంపించాడు]

ద్రావిడభాషల ప్రభావంచే సంస్కృత భాషలోనూ ఆధునిక ఆర్య భాషల్లోనూ, ఈ ప్రయోగం చోటుచేసుకుంది. ఇండో-యూరోపియన్ భాషల్లో ఈ ప్రయోగం అక్కడక్కడ కన్పిస్తుంది.

ఉదా॥

సంస్కృతం : కారయతి (చేయిస్తున్నాడు)

ధారయతి (మోయిస్తున్నాడు)

4. సర్వనామాలు :

ద్రావిడభాషల్లో ఉత్తమపురుష బహువచనంలో రెండు సర్వనామ రూపాలున్నాయి. మధ్యమపురుష సర్వనామాన్ని కలుపుకొన్న (Inclusive) "మనము", మధ్యమపురుష సర్వనామాన్ని కలుపుకొని (Exclusive) "మేము" అనేవి.

ఉదా॥

భాష	ఏకవచనం	బహువచనం
తెలుగు	ఏను,నేను	మనము,మేము
తమిళం	నామ్	నాంగళ్

ఇలాంటి సర్వనామాలు సంస్కృతభాషలో కానీ, ఇండో-యూరోపియన్ భాషల్లోకానీ లేవు. అయితే ఆధునిక ఔత్తరాహిక భాషల్లో అక్కడక్కడ కన్పిస్తున్నాయి.

ఉదా॥

హిందీ : హమ్ (Inclusive) బహువచనం

అపన్ (Exclusive) ఉభయార్థకం

గుజరాతీ : ఆమేగయాహతీ (బహువచనం)

ఆపణీగయాహతీ (ఉభయార్థకం)

5. విభక్తులు :

I. ప్రాతిపదికయే ద్రావిడభాషల్లో ప్రధమైక వచనరూపంగా వుంటుంది. ఈ భాషల్లో ప్రధమావిభక్తికి వేరే ప్రత్యయాలు వుండవు. ఈ ప్రధమాఏక వచనరూపమే విభక్త్యంగంగా వుంటుంది.

ఉదా॥ ప్రాతిపదిక : తల్లి, గుడి

ప్రథమరూపం : తల్లి, గుడి

ప్రథమేతర విభక్త్యంగరూపం : తల్లి-ని; తల్లి-చేత, తల్లి-వలన

సంస్కృతభాషలో ప్రథమావిభక్తికి వేరే ప్రత్యయాలు వున్నాయి. ప్రథమా రూపమే విభక్త్యంగంగా వుండడానికి ఈ భాషలో వీలుపడదు.

ఉదా॥ రామ, రామమ్, రామేణ మొ॥

ద్రావిడభాషల ప్రభావంతో ఆర్యభాషయిన హిందీలో ప్రథమావిభక్తి రూపమే విభక్త్యంగ రూపంగా వుంది.

ఉదా॥ రామ్; రామ్-నే; రామ్-కో;

II. ద్రావిడభాషల్లోవలె ఆధునిక ఔత్తరాహిక భాషల్లోనూ నామవాచకంపై బహువచన ప్రత్యయం చేరిన తర్వాతనే విభక్తి ప్రత్యయం చేరుతుంది.

ఉదా॥

తెలుగు : రాము-ల-చేత

రాము-ల-వలన

హిందీ : రామ్-ఓం-కో

రామ్-ఓం-నే

III. ద్రావిడభాషలో ఏకవచనంలోనూ బహువచనంలోనూ ఒకే విభక్తి ప్రత్యయం వుంటుంది.

ఉదా॥ అక్క - చేత

అక్కల - చేత

సంస్కృతభాషలో విభక్తి ప్రత్యయాలు వచనాన్ని అనుసరించి మార్పు చెందుతాయి.

ఉదా॥ రామః రామౌ రామాః

ఆర్యభాషల్లో వున్న విభక్తి ప్రణాళిక ద్రావిడభాషల్లో లేదు. అయితే ద్రావిడభాషల ప్రభావంచేత ఆర్యభాషల్లో ఏక, బహువచనాల్లోనూ ఒకే విభక్తి ప్రత్యయం కన్పిస్తుంది.

ఉదా॥ రామ్ - కో

రామోం - కో

IV. నంస్కృతభాషలో విభక్తి ప్రత్యయాలకు మూలరూపాన్ని చూపించడం కష్టం. నంస్కృతంలో విభక్తి ప్రత్యయాలు ప్రత్యేక పదాలనుంచి వచ్చినవికావు. ఇవి కేవలం ప్రత్యయాలు మాత్రమే.

ద్రావిడభాషల్లో అలాకాదు. ఇక్కడ విభక్తి ప్రత్యయాలు చాలావరకు ప్రత్యేక పదాలనుంచి వచ్చేవే. బాగా పరిశీలిస్తే కొన్నింటికి మూలరూపాల్ని మనం చూపించవచ్చు.

ద్రావిడభాషల ప్రభావంతో ఆర్యభాషల్లో విభక్తి ప్రత్యయాలు కొన్ని ప్రత్యేక పదాలనుంచి ఏర్పడినవి కన్పిస్తున్నాయి.

ఉదా॥

హిందీ : మే - మధ్య

కో - కక్ష్య

పాస్ - పార్శ్వ

V. ద్రావిడభాషల్లో ఒక విభక్తి ప్రత్యయంపై మరో విభక్తి ప్రత్యయం చేరడం వుంది. ఈ ప్రణాళిక ఆధునిక ఔత్తరాహిక భాషల్లో నామప్రాతిపదికలమీద బహువచన ప్రత్యయం చేరిన తర్వాత ఇతర విభక్తి ప్రత్యయాలు చేరడం వుంది.

ఉదా॥

హిందీ : వహాం, వహాంమే, వహాంసే

6. వచవం :

ద్రావిడ భాషల్లో ఏకవచనం బహువచనం అనే రెండు వచనాలు మాత్రమే వున్నాయి. నంస్కృతభాషలో ఏకవచనం, ద్వివచనం, బహువచనం మూడు వచనాలు వున్నాయి. కొన్ని ఆర్యభాషల్లో ద్రావిడభాషల్లోలాగే రెండు వచనాలే, వున్నాయి. ఇలా వుండడానికి కారణం ద్రావిడభాషల ప్రభావమే అని భాషావేత్తలు అభిప్రాయపడుతున్నారు.

7. ధ్వన్యనుకరణపదాలు :

ద్రావిడభాషల ప్రత్యేక లక్షణాల్లో ధ్వన్యనుకరణపదాలు వుండడం ఒకటి.

ఉదా॥

తులుగు : కటకట, గలగల, పటపట

ద్రావిడభాషల ధ్వన్యనుకరణ ప్రభావం ఆర్యభాషల్లో కన్పిస్తుంది.

ఉదా॥

సంస్కృతం : కటకటాయతి

కిలకిలాయతే

హిందీ : సర్ సరానా

ఘుడ్ ఘుడానా

మరాఠీ : సర్‌సర్

గద్‌గద్‌ణే

8. జంటపదాలు :

జంటపదాలు ద్రావిడభాషల్లో బాగా కన్పిస్తున్నాయి.

ఉదా॥

తెలుగు : పిల్లాపా

ఇల్లూ గిల్లూ

ద్రావిడభాషల ప్రభావంచే హిందీభాషలో కూడా జంటపదాలు కనబడుతున్నాయి.

ఉదా॥

హిందీ : జల్‌ఉల్

తితర్ బితర్

9. తరతమ ప్రయోగం :

ద్రావిడభాషల్లో తరతమ భావాల్ని సూచించడానికి విశేషణానికి తరతమ ప్రత్యయాలు లేవు. అయితే ఇతరపదాల సహాయంతో తరతమ భావాల్ని ఈ భాషల్లో వ్యక్తం చేయడం జరుగుతుంది.

ఉదా॥ విభక్తి ప్రత్యయాలతో ---

I. తెలుగు : దానికంటే వీడు మంచివాడు (తరభావం)

తమిళం : అవనై విడఇనన్ నల్లవన్ (తరభావం)

II. తెలుగు : వారందరిలో వీడు మంచివాడు (తమభావం)

తమిళం : అవర్ గళెల్లో రిలుమ్‌ఇవన్‌నల్లవన్ (తమభావం)

సంస్కృతభాషలో తరతమ భావాల్ని సూచించడానికి విశేషణానికి తరతమ ప్రత్యయాలు చేరుతాయి. అయితే ఆర్యభాషల్లో ద్రావిడభాషల తరతమ ప్రభావం కన్పిస్తుంది.

ఉదా॥

హిందీ : ఉస్ - సే అధిక్ (తర)

ఉన్ సబ్‌మే అధిక్ (తమ)

10. వాక్య నిర్మాణం :

కర్త-కర్మ-క్రియలు వరుసగా వుండి సంబంధించిన విశేషణాలు వాటికి ముందేవస్తాయి. ఒక వాక్యంలో అసమాపక క్రియలు ఎన్ని వున్నప్పటికీ అవి అన్నీ వచ్చిన తర్వాత చివరగా వాక్యం సమాపక క్రియతో ముగిస్తుంది. ఈ రకమైన వాక్యరచనాపద్ధతి ఆర్య భాషల్లో లేదు.

సంస్కృతభాషలో కర్త-కర్మ-క్రియలు వరుసలో వాక్యనిర్మాణం వుండదు. అయితే ఆధునిక ఆర్యభాషల్లో ద్రావిడభాషా వాక్యనిర్మాణ పద్ధతి కనబడుతుంది.

ఉదా॥

హిందీ : యహ్ హమారా ఘర్

తెలుగు : ఇది మాఇల్లు

తమిళం : ఇదు ఇంగళ్‌వీడు

కన్నడం : ఇదు నమ్మమనె

ఇలా ఆర్యభాషల్లో కన్పిస్తున్న ప్రత్యేక లక్షణాలు ద్రావిడ భాషా ప్రభావమేనని ప్రముఖ భాషావేత్తలు అనేక మంది అభిప్రాయపడుతున్నారు. మరికొంతమంది భాషా శాస్త్రజ్ఞులు ద్రావిడ భాషల ప్రభావం కాదని ముండాభాషా ప్రభావం అని భావించారు. ఏది ఏమైనా రెండు జాతులువారు కొంతకాలం కలిసి మెలసి వుండడం వల్ల సంబంధాలు ఏర్పడతాయి. ఆకారణంగా ఆర్యభాషలపై ద్రావిడభాషలప్రభావం చాలా స్పష్టంగా కన్పిస్తుంది.

ద్రావిడ భాషలపై ఆర్యభాషల ప్రభావం కన్నా ఆర్యభాషలపై ద్రావిడభాషల ప్రభావం తక్కువ.

11. ద్విభాషా వ్యవహారం - తెలుగు కన్నడ సంబంధాలు

1. తెలుగు – కన్నడ భాషలు :

తెలుగు కన్నడ భాషలకు కాటుకకు కంటి కున్నంత దగ్గర సంబంధం వుంది. మూలద్రావిడ భాషల నుంచి ఒక కొమ్మగా ఎదిగి చీలిన రెమ్మలే కన్నడ తెలుగు భాషలు. ప్రాచీనకాలంలో ఏక భాషగా వుండి తర్వాత మూలద్రావిడ భాష నుంచి ఈ రెండు భాషలు చీలిపోయాయి. అతి ప్రాచీనకాల చరిత్ర చూసినా, మత సంస్కృతి చూసినా, భాషాంశాల్ని సునిశితంగా పరిశీలించినా, తెలుగు కన్నడ భాషా ప్రజలు కలిసి మెలిసి చాలా చక్కగా ఏకంగా జీవించిన స్థితి మనకు కొట్టవచ్చేటట్లు కన్పిస్తుంది.

తెలుగు భారతానికి పూర్వం కన్నడ భాషలో భారతం వుంది. అంటే తెలుగు సాహిత్యం కంటె ముందుగా కన్నడంలో సాహిత్యం వుందన్న మాట. కన్నడ భాషా ప్రభావం తెలుగు భాష మీద అన్ని రంగాల్లోనూ పడింది. కన్నడంలో తొలి మహాకావ్య రచయిత తెలుగువాడు కాగా, తెలుగులో తొలి కావ్య రచనకు కన్నడ భాషకు చెందిన పండితుడు నారాయణభట్టు సహాయం చేశాడు.

తెలుగు కన్నడ భాషలు రెండూ సంస్కృత ప్రభావానికి లోనైనవే. అర్వాచీన భాష ఇతర భాషా ప్రభావాలకు సులభంగా లోనుకావటం సహజం కాబట్టి కన్నడ భాషలో కన్నా తెలుగు భాషల్లోనే ఎక్కువ సంస్కృత పదాలు వున్నాయి.

తెలుగు ప్రాంతాల్లో కన్నడ రాజ్యాలూ, కన్నడ ప్రాంతాల్లో తెలుగు రాజ్యాలు వుండటం వల్ల రెండు భాషల్లోనూ సామీప్యం సాదృశ్యం కన్పిస్తాయి. ఒక మాటలో చెప్పాలంటే వీరువారుకాగలిగినంత సామీప్యత తెలుగు కన్నడ రెండు భాషల వారికి వున్న ప్రత్యేక సౌలభ్యం. అంచేతనే తెలుగు 'లేట' అయితే, కన్నడం 'కుర్తారి' అయింది.

2. ద్విభాషా వ్యవహారం :

రెండు భాషల్లోనూ భౌగోళిక, చారిత్రక, సాహిత్య, సాంస్కృతిక, సాన్నిహిత్యాన్ని ద్విభాషా వ్యవహారం (Bilingualism) అని అంటారు.

ద్విభాషా వ్యవహార ప్రాంతంలో సాహిత్యం సంస్కృతి విలువలు స్పష్టంగా కన్పిస్తాయి. స్త్రీ పురుష సంబంధాలు మొదలు కొని రాజకీయాలు, సామాజిక అవగాహన వరకు ఈ లేదాలు కనబడతాయి. ద్విభాషా వ్యవహార ప్రాంతాల్లో రాజకీయ సామాజిక పరిణామాల వల్ల అటు ఆ భాషలోనూ, ఇటు ఈ భాషలోనూ అనేక మార్పులు రావటం మనం గమనించవచ్చు. సరిహద్దుకు దగ్గరగా వుండే ప్రాంతాల్లో మాత్రం ప్రభావం ఇంచుమించు

అందరిలోనూ కన్పిస్తుంది. ప్రాథమిక పదజాలంలోనూ, బంధు వాచకాల్లోనూ కన్నడ ప్రభావం స్పష్టంగా అన్ని ప్రాంతాల్లోనూ, అందరిలోనూ కన్పిస్తూనే వుంటుంది.

సాధారణంగా ఒక భాషకంటే ఎక్కువ భాషలు మాట్లాడే ప్రాంతంలో, వారు మాట్లాడుతున్నే అన్ని భాషా పదాలు సమ్మేళనంతో సంస్కృతి ప్రసారణం ప్రవర్తితమవుతూ వుంటుంది. ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక నేపథ్యంతో భాషలు సంపర్కాన్ని పొందుతాయి. ఒక భాషలో ఆదాన ప్రదానానికి కారణం ద్విభాషా వ్యవహర్తలే అని వేరే చెప్పనక్కరలేదు. మన రాష్ట్రానికి పడమటి భాగంలో సరిహద్దు ప్రాంతాల్లో కన్నడ భాష, తెలుగు భాష రెండూ మాట్లాడే వారు వున్నారు. కొన్ని కులాల వారు ఉదాహరణకు కురబ, జంగమ, మాదిగ, చాకలి మొదలైన వారు ఇళ్లల్లో మాత్రం కన్నడం మాట్లాడి, బయట తెలుగు మాట్లాడుతారు. ఇలాంటి వ్యవహర్తల ప్రభావం ఇతర భాషా వ్యవహర్తలపై తప్పకుండా పడుతుంది. ఈ సరిహద్దు ప్రాంతాల్లో వుండే వారు కన్నడ భాషను ధారాళంగా మాట్లాడక పోయినప్పటికీ కన్నడ భాషను అర్థం చేసుకొనేవారు దాదాపు ఎనభైశాతం మంది వున్నారు. తమ మాతృభాష తెలుగుభాష అయినప్పటికీ దాదాపు యాభై శాతం మంది కన్నడ భాష మాట్లాడేవారు వున్నారు. దీనికి ప్రధాన కారణం సాంస్కృతికం గా కన్నడ భాషతో అతి సన్నిహితంగా వుండటమే.

ఉదా॥ తెలుగుభాషలో 'నేను పెద్దవాడు' అనే వాక్యం తప్పుగా కన్పిస్తుంది. అయితే ఈ వాక్య ప్రయోగం కన్నడ రాష్ట్ర సరిహద్దు ప్రాంతంలో వాడుక భాషలో వుంది. కన్నడ వాక్య నిర్మాణాన్ని సునిశితంగా పరిశీలిస్తే ఈ విషయం మనకు తేటతెల్లమవుతుంది. కన్నడ భాషలో 'నానుదొడ్డవను' అని అంటారు. పై రెండు భాషల వాక్యాల్ని జాగ్రత్తగా చూస్తే కన్నడ భాష ప్రభావ రీత్యా తెలుగు వాక్యం రూపుదిద్దుకుందని చాలా స్పష్టంగా చెప్పవచ్చు. ఈ ప్రభావానికి చారిత్రక, సాంఘికాది కారణాలే మూలం.

3. ఆంధ్ర-కర్నాటక రాష్ట్రాల్లోని సరిహద్దు ప్రాంతాలు :

I. కర్నాటక సరిహద్దు ప్రాంతాలు :

అనంతపురం, గుంతకల్లు, ఉరవకొండ, కణేకల్లు, రాయదుర్గం, అమరాపురం, మడకశిర, హిందూపురం, పెనుగొండ, కంబదూరు, కళ్యాణదుర్గం, కదిరి, మదనపల్లి, చిత్తూరు, రంగారెడ్డి పేట, మహబూబ్‌నగర్, ఆదోని మొదలైన ప్రాంతాలు కర్నాటక రాష్ట్ర సరిహద్దు ప్రాంతాలుగా వున్నాయి.

II. తెలుగు సరిహద్దు ప్రాంతాలు :

కర్నాటక రాష్ట్రంలో బీదర్, గుల్బర్గా, రాయచూర్, బళ్ళారి, చిత్రదుర్గ, బాగేపల్లి, తుముకూరు, కోలారు మొదలైన ప్రాంతాలు తెలుగుదేశానికి సరిహద్దు ప్రాంతాలుగా వున్నాయి.

దాదాపు కర్నాటక రాష్ట్రంలోని పది జిల్లాలు ఆంధ్రదేశానికి సరిహద్దుల్లో వున్నాయి. గుల్బర్గా ప్రాంతంలో వ్యవహరించే కన్నడానికి, తుముకూరు ప్రాంతంలో వ్యవహరించే కన్నడానికి మాండలికంగా కొద్దితేడా వుంది. కాబట్టి తప్పని సరిగా ఆయా మాండలిక కన్నడ భాషా ప్రభావం ఆయా మాండలికానికి సరిహద్దులుగా వుండే తెలుగు ప్రాంతాలపై వుంటుంది.

4. తెలుగు భాష (Telugu Language) :

I. తెలుగు :

ద్రావిడ భాషా ఉప కుటుంబాల్లో ఎక్కువ భాషలు వున్న ఉప కుటుంబం మధ్య ద్రావిడ భాషా ఉపకుటుంబం, మధ్య భారతదేశంలోని ఆంధ్రప్రదేశ్, ఒరిస్సా, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ రాష్ట్ర ప్రాంతాల్లో వ్యవహారంలో వున్న భాషలు కాబట్టి వీటికి భౌగోళికంగా మధ్య ద్రావిడ భాషలు అని భాషా శాస్త్రవేత్తలు పేరు పెట్టారు. మధ్యద్రావిడ ఉపకుటుంబం (Central Dravidian) అని మొదటగా 1947లో టి.బరో వాడాడు. మధ్య ద్రావిడభాషలు మొత్తం పన్నెండు. 1.తెలుగు, 2.గోండీ, 3.కొండ, 4.పెంగో, 5.మండ, 6.కుయి, 7.కువి, 8.కొలామీ, 9.నాయకీ, 10.పర్జీ, 11.గదబ, 12.ఒల్లారి. ఇందులో తెలుగుభాష ఒకటి.

ఆంధ్రప్రదేశ్‌లోని ప్రజలు మాట్లాడే భాష తెలుగు. తెలుగు భాషకు పర్యాయపదాలుగా ఆంధ్రం, తెలుగు, తెనుగు, పదాలు వ్యవహారంలో వున్నాయి. భారతీయ భాషల్లో తెలుగు ద్వితీయ స్థానాన్ని పొందింది. హిందీ ప్రథమ స్థానంలో వుంది. జన సంఖ్యను బట్టి చూస్తే, మొత్తం ద్రావిడ భాషల్లో ప్రథమ స్థానం తెలుగు భాషదే.

II. వ్యవహారం ప్రాంతం :

తెలుగుదేశంలోనే కాక తమిళనాడు, కర్నాటక, మహారాష్ట్ర, ఒరిస్సా రాష్ట్రాల్లో తెలుగువారు వున్నారు. మారిషస్, శ్రీలంక, మలేసియా, బర్మా, దక్షిణ ఆఫ్రికా, బ్రిటిష్, కెనడా, అమెరికా, పశ్చిమ జర్మనీ మొదలైన ఇతర దేశాల్లో కూడా ఈ భాషను మాటలాడే వారున్నారు.

III. జనసంఖ్య :

సుమారు 8 కోట్లు.

IV. సాహిత్యం :

పన్నెండు మధ్య ద్రావిడ భాషల్లో ఏకైక సాహిత్య భాష తెలుగుభాష. క్రీ.శ.575 ప్రాంతానికి చెందిన ఎర్రగుడిపాడు శాసనం తెలుగుభాషలో మొదటి శాసనం. 11వ శతాబ్దంలో ఆదికవి నన్నయతో 'ఆంధ్ర మహాభారత' రచన ప్రారంభమైంది. తిక్కన, శ్రీనాథుడు, పోతన, అన్నమయ్య, పెద్దన, మారన్న, భట్టుమూర్తి, చేమకూర వేంకటకవి,

వేమన, కందుకూరి, గురజాడ, చలం, కృష్ణశాస్త్రి, శ్రీశ్రీ, జాషువా, విశ్వనాథ, సినారె, ఆరుద్ర, ఇనాక్, కత్తి పద్మారావు, గద్దర్, వంగపండు ప్రసాదరావు, సత్యమూర్తి, నలీష్‌చంద్ర మొదలైన వారు తెలుగులో చెప్పుకోదగ్గ కవులు. కవయిత్రుల్లో మొల్ల, తిమ్మక్క, రంగాజమ్మ, ముద్దపళని మొదలైన వారు, రచయిత్రుల్లో ఇల్లిందుల సరస్వతీదేవి, వాసిరెడ్డి సీతాదేవి, భానుమతి, ఓల్గా, జయప్రభ మొదలైనవారు ఈ భాషలో ప్రముఖంగా చెప్పదగినవారు.

V. వ్యాకరణాలు :

తెలుగులో 'ఆంధ్ర శబ్ద చింతామణి' అతి ప్రాచీనమైన వ్యాకరణ గ్రంథం. మూలఘటిక కేతన రాసిన 'ఆంధ్రభాషాభూషణము' తొలి తెలుగు పద్య వ్యాకరణం. విన్నకోట పెద్దన రాసిన 'కావ్యాలంకార చూడామణి', గణపవరపు వేంకటకవి 'సర్వలక్షణ శిరోమణి' కూచిమంచి తిమ్మకవి 'లక్షణ సారసంగ్రహము' ప్రాచీన పద్యవ్యాకరణాలు. 1858లో చిన్నయసూరి రాసిన 'బాల వ్యాకరణము' 1885లో బహుజనపల్లి సీతారామాచార్యులు రాసిన 'ప్రౌఢ వ్యాకరణము' అని పిలువబడే త్రిలింగ లక్షణశేషం మొదలైనవి తెలుగుభాషలో ప్రామాణికమైన వ్యాకరణాలు.

VI. నిఘంటువులు :

ఈ భాషకు ఎందరో పాశ్చాత్య భాషా శాస్త్రజ్ఞులు వ్యాకరణాలు, నిఘంటువులు రాశారు. వారిలో సి.పి.బ్రౌన్ తెలుగుభాషకు చేసిన సేవ ఎనలేనిది, మరువలేనిది, మరుపురానిది. ఈయన A Grammar of Telugu Language అనే వ్యాకరణం 'ఇంగ్లీషు-తెలుగు' - 'తెలుగు-ఇంగ్లీషు' నిఘంటువులు రాశారు. 8 సంపుటాల్లో వెలువడిన 'సూర్యరాయాంధ్ర నిఘంటువు' తెలుగులో అతి పెద్ద నిఘంటువు.

VII. ముఖ్య భాషా గ్రంథాలు :

1947లో గంటిజోగి సోమయాజి రాసిన 'ఆంధ్ర భాషా వికాసము' 1968లో కోరాడ రామకృష్ణయ్య రాసిన 'సంధి', 1975లో భద్రిరాజు కృష్ణమూర్తి సంపాదకత్వంలో వచ్చిన 'తెలుగు భాషా చరిత్ర' ఇదే సంవత్సరంలో వచ్చిన చేకూరి రామారావుగారి 'తెలుగువాక్యం' 1977లో పి.యస్. సుబ్రహ్మణ్యం రాసిన 'ద్రావిడ భాషలు' మొదలైనవి ఈ భాషలో ఉత్తమ గ్రంథాలు. తెలుగు అకాడమి ప్రచురించిన 'మాండలిక వృత్తిపదకోశాలు' ఈ భాషలో చాలా వున్నాయి. మారేపల్లి రామచంద్ర శాస్త్రి, వజ్ఝుల చినసీతారామస్వామి శాస్త్రి, కొమఱ్ఱాజు వేంకట లక్ష్మణరావు, చిలుకూరి నారాయణరావు, కందుకూరి, బూదరాజు, తూమాటి దొణప్ప, జి.ఎన్.రెడ్డి మొదలైనవారు ఈ భాష మీద విశేషమైన కృషి చేసి ప్రముఖుల మన్ననల్ని పొందారు.

5. కన్నడ భాష (Kannada Language) :

I. కన్నడం :

ద్రావిడ భాషా కుటుంబంలో నాగరిక భాషలు ఎక్కువగా వున్న ఉపకుటుంబం దక్షిణ ద్రావిడ భాషా ఉపకుటుంబం, దక్షిణ ద్రావిడ ఉపకుటుంబం (South Dravidian) అని మొదటగా 1938లో ఎల్.వి.రామస్వామి అయ్యరు, తర్వాత టి.బరో 1940, 1947 సంవత్సరాల్లో వాడారు. దక్షిణ ద్రావిడ భాషలు మొత్తం ఎనిమిది. 1.తమిళం, 2.మలయాళం, 3.కన్నడం, 4.తుళు, 5.కొడగు, 6.తోద, 7.కోత, 8.బడగ. ఇందులో కన్నడం ఒకటి. కర్ణాటం, కర్ణాటకం, కన్నడి, కానడి, కానరి, కేనరీస్ (Canarese) అనేవి ఈ భాషకు పర్యాయపదాలు.

II. వ్యవహార ప్రాంతం :

కర్ణాటక రాష్ట్రంలో ఈ భాష మాటలాడుతారు. కర్ణాటక రాష్ట్రాన్నే పూర్వం మైసూరు రాష్ట్రం అని పిలిచేవారు. మహారాష్ట్ర లోనూ, మిగిలిన మనదేశంలోని ఇతర రాష్ట్రాల్లోని అనేక ప్రాంతాల్లోనూ కన్నడ భాష మాటలాడే వారు వున్నారు.

III. జనసంఖ్య :

దాదాపు 3 కోట్లు.

III. సాహిత్యం :

ఈ భాషలో శాసనాలు క్రీ.శ. 5వ శతాబ్ది నుంచి లభిస్తున్నాయి. 9వ శతాబ్ది వరకు 150 శాసనాలు లభించాయి. కన్నడ భాషలో అతి ప్రాచీన గ్రంథం 840 ప్రాంతంలో శ్రీ విజయుడు రాసిన 'కవి రాజమార్గ' అనే లక్షణ గ్రంథం.

కన్నడ భాషలో భారత రచన 10వ శతాబ్దంలో జరిగింది. ఈ భాషలో పంప, పొన్న, రన్న, రత్న త్రయంగా ప్రసిద్ధులయ్యారు. వీరు ముగ్గురూ జైనులే. వీరిలో పంపడు ఆదికవి. పంపడు క్రీ.శ.941 ప్రాంతంలో 'ఆది పురాణం' 'విక్రమార్జున విజయం' 'పంపభారతం' అనే గ్రంధాలు రాశాడు. పొన్నకవి 'శాంతి పురాణం' అనే గ్రంథాన్ని రాశాడు. రన్నకవి క్రీ.శ.993 ప్రాంతంలో 'అజిత పురాణం' 'గదాయుద్ధ' అనే గ్రంథాలు రాశాడు.

తెలుగులో వేమన లాంటి కవి కన్నడంలో సర్వజ్ఞుడు. ఈతని రచనల్ని 'సర్వజ్ఞ వాక్యాలు' అని అంటారు. క్రీ.శ.984లో నాగవర్మ 'ఛందోంబుధి' అనే గ్రంథాన్ని రాశాడు. కన్నడ భాషకు కేశిరాజు రాసిన 'శబ్దమణి దర్పణ' అనే ప్రాచీన వ్యాకరణం వుంది.

V. మాండలికాలు :

కన్నడ భాషలో రెండు రకాలైన మాండలికాలు వున్నాయి.

1. కుల మాండలికాలు (Caste Dialects)

2. స్థల మాండలికాలు (Regional Dialects)

VI. ఇతర భాషలపై ప్రభావం :

తెలుగు భాషపై కన్నడ భాషా ప్రభావం అధికంగా కన్పిస్తుంది. ఆదికవి నన్నయ, కన్నడ రత్నత్రయం భారతం మంచి అనేక పద్యాల్ని, పదబంధాల్ని తన కవిత్వంలో పొందుపర్చాడు. దీనికి కారణం తెలుగుకు, కన్నడానికి ప్రారంభంలో ఒక లిపి వుండడం.

VII. ముఖ్య భాషాగ్రంథాలు :

1946లో జి.యస్.గై రాసిన 'Historical Grammar of Old Kannada', 1950 లో హెచ్.యస్.స్పెన్సర్ రాసిన 'An Old Kanarese Grammar' - 1961లో ఆర్.సి.హిరేమరే రాసిన 'The Structure of Kannada' - 1964లో ఎ.కె.రామానుజన్ రాసిన 'A Generative Grammar of Kannada', 1970లో కె.కుశలప్పగౌడ రాసిన 'Gowda Kannada' అనే వర్ణనాత్మక వ్యాకరణం, 1972లో బి.రామచంద్రరావు రాసిన 'A Descriptive Grammar of Pampa Bharatam' – 1930లో యస్. కిటెల్ రాసిన 'A Grammar of the Kannada Language' అనేవి కన్నడ భాషలో ప్రామాణిక గ్రంథాలు.

6. తెలుగు కన్నడ భాషల పంబంధానికి కారణాలు :

తెలుగు కన్నడ భాషలు రెండూ ఒకే కుటుంబానికి చెందినవి. ప్రముఖ విమర్శకులు నిడుదవోలు వేంకటరావు గారు 'ఈ రెండు భాషలు ఒకే నదికి రెండు పాయలు. ఒకే కొమ్మకు రెండు పూవులు. ఒకే తల్లికి పుట్టిన కవల పిల్లలు' అని అన్నారు. ఈ రెండు భాషలకు వున్న అవినాభావ పంబంధానికి గల కారణాల్ని వేంకటరావు గారు ఆరు విధాలుగా పేర్కొన్నారు. అవి ఇవి : 1.ప్రకృతి, 2.భాష, 3.లిపి, 4.వ్యాకరణం - ఛందస్సు, 5.రాజకీయం, 6.మతం.

I. ప్రకృతి :

తెలుగు కన్నడ భాషలు వ్యవహరించే ప్రజలు నైసర్గికంగా ఒకే భూభాగాన్ని అంటిపెట్టుకొని వున్నారు. దీనినే 'దక్కిన్ పీఠభూమి' అని అంటారు. భౌగోళిక పరిస్థితుల్ని బట్టి చూస్తే ఈ రెండు భాషలకు దగ్గర సాన్నిహిత్యం వుంది.

II. భాష :

భాషాతత్వాన్ని బట్టి పరిశీలిస్తే తెలుగు కన్నడ భాషలకు దగ్గర సాన్నిహిత్యం వుంది. ఈ రెండు భాషలు పంస్కృత ప్రభావానికి లోనైనవే. తెలుగుభాష 80 శాతం వరకు, కన్నడభాష 70 శాతం వరకు పంస్కృత ప్రభావానికి లోపయ్యాయి.

III. లిపి :

చాలా ప్రాచీన కాలంలో ఈ రెండు భాషలకు ఒకే లిపి వుండేది. దానిని 'వేంగీ చాళుక్యలిపి' అని అంటారు. మూలద్రావిడభాష నుంచి తెలుగు కన్నడ భాషలు రెండుగా చీలిపోయాయి. ఉ, ఋు, క, హ అనే నాలుగు అక్షరాలు ఇంచుమించు రెండు భాషల్లోనూ సమానమే అన్న విషయం మనం మరచి పోకూడదు. అంచేతనే ఇతర ద్రావిడ భాషలు నేర్చుకోవడం కంటే కన్నడం నేర్చుకోవడం తేలికగా వుంటుంది.

IV. వ్యాకరణం – ఛందస్సు :

వ్యాకరణం, ఛందస్సు విషయాలు నిశితంగా పరిశీలిస్తే తెలుగు కన్నడ భాషల్లోని వ్యాకరణం, ఛందస్సు ఒకే విధంగా వున్నాయి.

V. రాజకీయం :

తెలుగుదేశాన్ని, కర్ణాటక దేశాన్ని, ఒకే వంశపురాజులు పరిపాలించారు. ఈ రెండు రాష్ట్రాల్ని చాళుక్యులు, విజయనగర రాజులు పాలించారు. అంచేత ఈ రెండు రాష్ట్రాలు రాజకీయంగా దగ్గర సంబంధాలు కలిగి వున్నాయి.

VI. మతం :

మత విషయాల్ని పరిశీలిస్తే ఈ రెండు భాషలకు దగ్గర సంబంధం కన్పిస్తుంది. బసవేశ్వరుడు స్థాపించిన వీరశైవం తెలుగుదేశంలో బాగా విస్తరించింది. 'తెలుగు సాహిత్య చరిత్ర'లో 'శివ కవుల యుగం' అని ఒక యుగంగా సాహిత్య చరిత్రకారులు నిర్ణయించారు. తెలుగులో మన్నెండో శతాబ్ది సాహిత్యమంతా శైవ మత ప్రభావానికి లోనైందే.

7. తెలుగు కన్నడ భాషల పరస్పర సంబంధం :

తెలుగు కన్నడ భాషలు రెండూ, సోదర భాషలు. తెలుగు భాష, కన్నడ భాషతో పొందినంత సహజ సంపర్కాన్ని మరి ఏ ఇతర భాషలతోనూ పొందలేదు. సాహిత్యంలోనూ, ఆచార వ్యవహారాల్లోనూ, సామాజిక సాంస్కృతిక రంగాల్లోనూ తెలుగువారికి కన్నడ వారికి చాలా పోలికలు కన్పిస్తున్నాయి. కర్ణాటక ప్రాంతంలో తెలుగు శాసనాలు, ఆంధ్రప్రాంతంలో కన్నడ శాసనాలూ బాగా కన్పిస్తున్నాయి. నిజామాబాద్ జిల్లాలో పంపకవి తమ్ముడైన జినవల్లభుడు వేయించిన గంగాధర శాసనం లభించింది. ఈ శాసనంలో కన్నడం, తెలుగు, సంస్కృత భాషల్లో పద్యాలున్నాయి. అంతేకాక తెలుగు దేశాన్ని పరిపాలించిన రాజులకు, కన్నడ బిరుదులు వున్నాయి. 'మూరు రాయరగండ', 'జగదొబ్బగండ', 'మనుజదేవర' మొదలైనవి. తెలుగుభాషకు కన్నడ భాషకు ఇంచుమించు అన్ని విషయాల్లోనూ విడదీయరాని పరస్పర అవినాభావ సంబంధం వుంది.

కన్నడ సాహిత్యంలో 10వ శతాబ్దానికి చెందిన పంపకవి జైన బ్రాహ్మణుడు. ఇతని పూర్వీకులు తెలుగుదేశంలోని వేంగీ ప్రాంతానికి చెందిన వారు. తెలుగు సాహిత్యంలో అనువాద ఆదికవి అయిన నన్నయ్యకు, కన్నడ పండితుడు నారాయణభట్టు భారతాంధ్రీకరణంలో సహాయం చేశాడు. పంప భారతాన్ని నారాయణభట్టు బాగా చదివాడు. అంచేతనే తెలుగు మహాభారతం మీద కన్నడ భారత ప్రభావం బాగా కన్పిస్తుంది. పంప, పొన్న, మొదటి నాగవర్మ అనే ముగ్గురు కన్నడ కవులు తెలుగువారు. చారిత్రక ఆధారాలు బట్టి నన్నయ కంటే ముందు జైన సాహిత్యం వుంది. ఆ సాహిత్యాన్ని వైదిక మతాభిమానులు కన్పించకుండా సర్వనాశనం చేశారు. చారిత్రక పరిశోధకులూ, శాసన పరిశోధకులూ, సాహిత్య పరిశోధకులూ అందరూ ముక్తకంఠంతో చెప్పిన పరిశోధిత విషయం ఇది. దీన్ని ఎవ్వరు కాదనలేరు. కారణం అనేకానేక ఆధారాలు చాలా స్పష్టంగా కన్పిస్తున్నాయి.

నన్నయ 'భారతం'లోని చాలా విషయాలకు కన్నడ 'పంపభారతం' లో మూలాలు వున్నాయి. పెద్దన రాసిన 'నిరుపహతిస్థలంబు' అనే పద్యానికి కన్నడంలో మల్లికార్జునుడు సంకలనం చేసిన 'సూక్తి సుధార్ణవం' లోని ఒక పద్యం మూలం కావచ్చునని, శ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రిగారు మనుచరిత్ర పీఠికలో (వావిళ్ల ప్రచురణ) పేర్కొన్నారు. ఇలా ఈ రెండు భాషలకు అనేక పోలికలు వున్నాయి.

తెలుగు కన్నడ రెండు భాషా సాహిత్యాల్లో సాన్నిహిత్యం వుంది. కన్నడ భాషలో పంప 'భారతం', తెలుగుభాషలో నన్నయ 'భారతం', కన్నడంలో 'కర్ణాట భాషాభూషణం', తెలుగులో 'ఆంధ్ర భాషాభూషణం', కన్నడంలో 'జగన్నాధ విజయం' 'పారిజాతాపహరణం', తెలుగులో 'పారిజాతాపహరణం' కన్నడంలో హరివంశం, తెలుగు హరివంశం మొదలైనవి కన్నడ, తెలుగులో సమాంతరంగా వున్నాయి.

12వ శతాబ్దిలో కన్నడదేశంలో వీరశైవ మతాన్ని మహోద్యమంగా వ్యాపింప చేసిన ఘనత బసవేశ్వరుడికి దక్కుతుంది. దీని ప్రభావం తెలుగుదేశం మీద పడింది. మల్లికార్జున పండితారాధ్యుడు తెలుగుదేశంలో శైవమతం ప్రచారం చేశాడు. కన్నడ తెలుగుదేశాల్లో ఒకేమతం, ఒకే భక్తి వుండటంతో రెండు భాషల సాహిత్యాలకు దగ్గర సంబంధం కన్పిస్తుంది. శైవ ప్రభావం తెలుగు సాహిత్యం పై బాగా వుంది. అంచేతనే 'తెలుగు సాహిత్యచరిత్ర'లో 'శివకవుల యుగం' అనే ఒక యుగం వుంది. పండితారాధ్యుడు కన్నడ భాషలో నాలుగు గ్రంథాలూ, తెలుగు భాషలో ఆరు గ్రంథాలూ రాశాడు. పాల్కురికి సోమనాథుడు కన్నడ తెలుగు భాషల్లో ఆరితేరిన వాడు. కన్నడ భాషలో ఏడు, తెలుగు భాషలో ఏడు గ్రంథాలు సోమనాథుడు రాశాడు. ఇలా ఎంతో మంది రచయితలు కన్నడ తెలుగుభాషల్లో అనేక గ్రంథాలు రాశారు.

శ్రీనాథుడు తన కావ్యశైలిని ''కన్నడ కావ్యశైలి'' అని పేర్కొన్నాడు. శ్రీనాథుని మీద కుమార వ్యాసుని ప్రభావం బాగా కన్పిస్తుంది. శ్రీనాథుడు కన్నడదేశం అంతా పంచారం చేశాడు. విజయనగరంలో ప్రౌఢ దేవరాయల చేత కవికాభిషేకం పొందాడు. అంతేకాక కవిసార్వభౌమ బిరుదాన్ని పొందాడు. 'నా కవిత్వంబు నిజము కర్ణాటభాష' అని అన్నాడు. 'తాను కర్ణాట దేశ కటక కామినీ కర్ణపాటక రత్నతాటంకయుగ ధారధార్యములకు సమానం అన్నాడు. ప్రౌఢ దేవరాయల దర్శనం కాకపోతే, 'తల్లీ కన్నడ రాజ్యలక్ష్మీదయ లేదా నేను శ్రీనాథుడన్' అని బాధపడ్డాడు. శ్రీనాథుడు, చాటువుల్లో కన్నడ దేశం గూర్చి కన్నడ ప్రజల గూర్చి, కన్నడ సంస్కృతి గూర్చి, బాగా వర్ణించాడు.

16, 17, 18 శతాబ్దాల్లో అనేక కన్నడ కవులు తెలుగు కావ్యాల్ని, తెలుగు కవులు కన్నడ కావ్యాల్ని రాశారు. తెలుగులో మేమ, కన్నడంలో సర్వజ్ఞుడు ఇద్దరూ సంఘసంస్కర్తలు, ఇద్దరూ ప్రజాకవులు. ఇద్దరు ప్రజల మన్ననల్ని ప్రశంసల్ని పొందారు. కన్నడ, తెలుగు భాషల సంబంధాలకు ఈ ఇద్దరి రచనల్ని మంచి ఉదాహరణగా తీసుకోవచ్చు.

వాగ్గేయకారుల విషయానికి వస్తే కన్నడంలో శ్రీపాద రాయిర ప్రభావం తెలుగులోని అన్నమాచార్యులు మీద కన్పిస్తుంది. అన్నమాచార్యుల ప్రభావం పురందర దాసు మీద కన్పిస్తుంది. కన్నడ పురందరదాసు ప్రభావం తెలుగు త్యాగ రాజు మీద కన్పిస్తుంది.

1875 ప్రాంతంలో శివప్ప గారు 'పారమార్థ శరధీ షట్పది' అనే గ్రంధాన్ని రాశారు. ఈ గ్రంథంలో భావతత్త్వ విచారం చెప్పబడింది. షట్పదుల మధ్యలో అక్కడక్కడ సందర్భానుసారంగా కన్నడ తత్త్వగీతాలు, తెలుగు తత్త్వగీతాలు చోటుచేసుకున్నాయి.

అచ్చం కన్నడ కావ్యాల వలె, అచ్చ తెలుగు కావ్యాలు వచ్చాయి. కన్నడ వచన ప్రక్రియలకు సమాంతరంగా తెలుగుభాషలో అనేక వచన ప్రక్రియలు వచ్చాయి.

ఆధునికయుగంలో కూడా తెలుగు కన్నడ సాహిత్యాలకు మంచి సంబంధా లున్నాయి. ధర్మవరం కృష్ణమాచార్యులు కన్నడంలోనూ, తెలుగులోనూ మంచి నాటకాలు రాశారు. కృష్ణమాచార్యుల మేనల్లుడు బల్లారి రాఘవ తెలుగు కన్నడ భాషల్లో మంచి నటుడు. స్థానం నరసింహారావు గారు కర్ణాటకంలో అనేక తెలుగు నాటకాలు ప్రదర్శించారు. అంతేకాక రావుగారికి మైసూరు రాజాగారు 'నటకావతంస' బిరుదును కూడా ఇచ్చి సత్కరించారు.

1887లో వీరేశలింగం 'ఆంధ్రకవుల చరిత్ర'ను రాశారు. దీన్ని ఆధారంగా చేసుకొని 1907లో ఆర్.నరసింహాచార్యులు, 'కర్ణాటక కవి చరితె' అనే గ్రంథాన్ని రాశారు.

ఆధునిక యుగంలో కన్నడం నుంచి తెలుగులోకి, తెలుగు నుండి కన్నడంలోనికి అనేక ప్రక్రియలు అనువదించబడ్డాయి. నవలలు, కథానికలు, నాటకాలు, మొదలైన సాహితీ ప్రక్రియలన్నింటిలోనూ పరస్పర అనువాదాలు జరిగాయి.

ఆచార్య ఆర్వీయస్ సుందరం, పరాభి గారి 'ఫిడేలు రాగాల డజన్ ను 'పిటీలు రాగగళడజన్' అనే పేరుతో కన్నడంలోకి అనువదించారు. వీరు శ్రీశ్రీ, దిగంబర, విప్లవకవుల కవితల్ని కన్నడంలోకి అనువదించారు. ఆర్వీయస్ సుందరం, కె.నారాయణస్వామి జంటగా దిగంబర కవుల కవితల్ని 'దిగంబర కావ్యం' అనే పేరుతో కన్నడంలోకి అనువదించారు. విప్లవ కవి చెరబండ రాజుగారి విప్లవ కవితలు, పాటలు కొన్నింటిని కన్నడంలోకి కె.రామయ్య గారు అనువదించారు.

వంజదగూడు సుబ్బారావు మృచ్ఛకటిక, మాళవికాగ్ని మిత్రం నాటకాల్ని కన్నడంలోకి అనువదించారు. గురజాడ అప్పారావు గారి కన్యాశుల్కం నాటకాన్ని కందాడై కృష్ణయ్యం గార్ కన్నడంలోకి అనువదించారు.

రెంటాల వెంకట సుబ్బారావు తెలుగులోనూ, కన్నడంలోనూ ఒకేసారి 1895లో 'కేసరీవిలాసం' అనే నవలను రాశారు. కందుకూరి వీరేశలింగం గారి 'రాజశేఖర చరిత్రము'ను చెళ్ళావె వేమవాధయ్య 'వివేక చంద్రికె ఎంబ రాజశేఖర చరిత్రగా అనువదించారు. కేంద్ర సాహిత్య అకాడమి వారు కన్నడంలోకి కొన్ని నవలల్ని అనువదించారు. అడివి బాపిరాజు రచించిన ''నారాయణరావు'' నవలను కె.ఎస్.జానకి రామయ్యగారు, వోరి నరసింహశాస్త్రి రచించిన ''రుద్రమదేవి'' నవలను కె.వెంకటరామప్పగారు, ఉన్నవ వారి ''మాలపల్లి'' నవలను ఆర్వీయస్ సుందరంగారు కన్నడ భాషలోకి అనువదించారు. ఈ మూడు నవలలు మంచి అనువాద నవలలుగా పేరుపొందాయి.

కథానికా విషయంలో ఇక చెప్పనక్కరలేదు. కన్నడం నుంచి తెలుగులోకీ, తెలుగు నుంచి కన్నడంలోకీ అనేక కథలు అనువదించబడ్డాయి. ఇదేవిధంగా జానపద సాహిత్యంలో కూడా.

పై విధంగా తెలుగు కన్నడ భాషలు రెండింటికీ భాషాపరంగా, సాహిత్య పరంగా, భౌగోళికంగా, సాంస్కృతికంగా, చారిత్రకంగా విడదీయరాని పరస్పర అవినాభావ సంబంధాలు వున్నాయి.

12. మూలద్రావిడ భాషా వర్ణాలు - తెలుగులో పరిణమించిన విధానం

1. మూలద్రావిడ భాష :

ద్రావిడ భాషలు అన్నీ మూల ద్రావిడ భాషనుంచి కొన్ని వేల సంవత్సరాల కిందట పుట్టాయని భాషావేత్తలు అభిప్రాయపడ్డారు. ఈ ద్రావిడ భాషలు 23 ఈ ద్రావిడ భాషల్ని భాషా శాస్త్రజ్ఞులు ఉత్తర, దక్షిణ, మధ్య ద్రావిడ భాషలుగా వర్గీకరించారు. తమిళం, కన్నడం మొదలైన ద్రావిడ భాషల్లోని స్వరూపసామ్యాలు, సామాన్య లక్షణాల్ని ఒకచోట చేర్చి తులనాత్మక పద్ధతిలో మూల ద్రావిడ భాషను పునర్నిర్మించారు. దీనినే ఆంగ్లంలో "Proto Dravidian Language" అని అంటారు. ఈ విధంగా పునర్నిర్మితమైన మూల ద్రావిడ భాషలోని వర్ణాలు, పదాలు, సంఖ్యా వాచకాలు మొదలైనవి తెలుగు తమిళ కన్నడాది భాషల్లో ఎలా పరిణామం చెందాయో భాషావేత్తలు సోపపత్తికంగా వివరించారు.

2. మూల ద్రావిడ భాషా వర్ణాలు :

మొత్తం మూల ద్రావిడ భాషా వర్ణాలు 26.

I. అచ్చులు : 10

అ - ఆ - ఇ - ఈ - ఉ - ఊ - ఎ - ఏ - ఒ - ఓ

II. హల్లులు : 16

క చ ఞ ట ణ త న త్ర

ప మ య ర ల ళ ఱ వ

3. తెలుగు వర్ణాలు :

తెలుగులో తత్సమాల వల్ల ప్రవేశించిన మహాప్రాణాలు, శ, ష, ఋ, ౠ వర్ణాలు కాక కేవల దేశ్య వర్ణమాలలోని వర్ణాల సంఖ్య 30.

I. అచ్చులు : 10

అ - ఆ - ఇ - ఈ - ఉ - ఊ - ఎ - ఏ - ఒ - ఓ

II. హల్లులు : 20

క - చ - ట - త - ప - గ - జ - డ - ద - బ

ణ - న - మ - య - ర - ల - వ - ళ, ఱ - న - హ

మూల ద్రావిడ భాషలో వుండి తెలుగు భాషలో లేని వర్ణాలు మూడు. అవి ఇవి :

త్ - ఱి - ఞ

తెలుగు భాషలో వుండి మూల ద్రావిడ భాషలో లేని వర్ణాల ఏడు . అవి ఇవి :

గ - జ - డ - ద - బ - స - హ

4. మూల ద్రావిడ భాషా వర్ణాలు - తెలుగులో పరిణమించిన రీతి :

మూల ద్రావిడ భాషా వర్ణాలు తెలుగు భాషలోకి వివిధ రకాలైన మార్పులు చెందుతూ ప్రవేశించాయి.

I. "ఇ", "ఉ" లు "ఎ", "ఒ" లుగా మారడం.

II. "క"కారం "చ"కారంగా మారడం.

III. "చ"కారం "స"కారంగా మారడం.

IV. "ఞ"కారం "న"కారంగా మారడం.

V. "ట"కారం "డ"కారంగా మారడం.

VI. "త"కారం "ట"కారంగా మారడం.

VII. "ప"కారం "హ"కారంగా మారడం.

VIII. "ళ"కారం "ల"కారంగా మారడం.

IX. "ఱి"కారం "డ", "ర", "న"కారంగా మారడం.

X. ద్విరుక్త శకటరూఫ [ఱ్ఱి] "ట"కారంగా మారడం.

XI. దీర్ఘాదులు హ్రస్వమవడం.

XII. హ్రస్వాదులు దీర్ఘమవడం.

XIII. వర్ణ వ్యత్యయం.

XIV. హల్లు మార్పు చెందడం.

XV. ప్రత్యేక వర్ణంగా మారడం.

I. "ఇ", "ఉ" లు "ఎ", "ఒ" లుగా మారడం :

మూల ద్రావిడ భాషలో పదాదిలో వుండే ఇ, ఉ లు ఎ, ఒ లుగా మార్పు చెందుతాయి.

ఉదా॥ * ఇర్ > ఎర్ > రెండు

* ఉళ్ > ఒళ్ > లోపల

II. "క"కారం "చ"కారంగా మారడం :

మూల ద్రావిడ భాషలో పదాదిలో తాలవ్యాచ్చుతో కూడిన "క"కారం తెలుగు భాషలో "చ"కారంగా మార్పు చెందుతుంది.

ఉదా॥ * కివి > చెవి

* కిళి > చిలుక

III. "చ"కారం "వ"కారంగా మారడం :

మూల ద్రావిడ భాషలో పదాది "చ"కారం "స"కారంగా మారుతుంది. కొన్నిచోట్ల లోపిస్తుంది కూడా.

ఉదా॥ * చాగు > సాగు [చ > వ]

* చుఱి > సుడి [చ > స]

A. "చ"కారం లోపించడం :

ఉదా॥ * చుప్పు > ఉప్పు [చ లోపించడం]

IV. "ఞ"కారం "వ"కారంగా మారడం :

మూల ద్రావిడ భాషలోని "ఞ"కారం "న"కారంగా ముర్పు చెందుతుంది.

ఉదా॥ * ఞెరిప్పు > నిప్పు

* ఞెఱ్ఱల్ > నాగలి

V. "ట"కారం "డ"కారంగా మారడం :

మూల ద్రావిడ పదం మధ్య "ట"కారం తెలుగు భాషలో "డ"కారంగా మార్పు చెందుతుంది.

ఉదా॥ * ఓటు > ఓడు

VI. "త"కారం "ట"కారంగా మారడం :

మూల ద్రావిడ భాషలోని పదాది "త"కారం తెలుగులో కొన్నిచోట్ల "ట"కారంగా మారుతుంది.

ఉదా॥ * తెంకాయ > టెంకాయ

VII. "వ"కారం "హ"కారంగా మారడం :

మూల ద్రావిడ భాషలో "వ"కారం కన్నడ భాషలో "హ"కారంగా మార్పు చెందింది. కన్నడం నుంచి తర్వాత తెలుగులో "హ"కారంగా మారింది. కొన్నిసార్లు మూలద్రావిడ భాషలో "వ"కారం ఎలాంటి మార్పునకు లోను కాకుండా తెలుగు భాషలో చేరాయి.

ఉదాహరణలు :

(A) * పేర్ > పెచ్చు [కన్నడం] పెచ్చు [తెలుగు]

* పేరు > పెచ్చు

[మూలద్రావిడ "పె" నరాసరి తెలుగులోకి రావడం]

(B) * పొన్ను > హోన్ను [కన్నడం] > హోన్ను [తెలుగు]

* పొన్ను - పొన్ను [తెలుగు]

VIII. "ళ"కారం "ల"కారంగా మారడం :

మూల ద్రావిడ భాషలో "ళ"కారం "ల"కారంగా మారుతుంది.

ఉదా॥ * కళ్ > కల్లు

* చేళ్ > చేలు

IX. "ఱ"కారం "డ", "ర", "వ"కారంగా మారడం.

ఉదాహరణలు :

(A) మూల ద్రావిడ భాషలోని మూర్ధన్యవాదోష్మ " ఱ "కారం పదమధ్యంలో వుండే "డ"కారంగా మార్పు చెందుతుంది.

* ఏఱు > ఏడు [ఱ> డ]

(B) మూల ద్రావిడ భాషలో పదాది సంయుక్త " ఱ "కారం రేఫగా మార్పు చెందుతుంది.

* ఱ్రేలు > ర్రేలు [ఱ > ర]

(C) మూల ద్రావిడ భాషలోని "ణ"కారం "న"కారంగా మార్పు చెందుతుంది.

* అణ్ణ > అన్న

* కణ్ > కన్ను

X. ద్విరుక్త శకటరూప [ట్ట] "ట"కారంగా మారడం :

మూలద్రావిడ భాషలోని ద్విరుక్త శకటరేఫ తెలుగు భాషలో "ట"కారంగా మారుతుంది

ఉదా॥ * మా ట్ట > మాట [ట్ట > ట]

XI. దీర్ఘాదులు హ్రస్వమవడం :

మూలద్రావిడ భాషలో దీర్ఘాది పదాలు తెలుగు భాషలో హ్రస్వాలుగా మారుతాయి.

ఉదా॥ * నాల్ > నలువ

* నో > నొచ్చు

* తేర్ > తెచ్చు

XII. హ్రస్వాదులు దీర్ఘమవడం :

మూలద్రావిడ భాషలో హ్రస్వాదులు దీర్ఘాలుగా మారుతాయి.

ఉదా॥ * కొచర్ > కోరు

* పెచర్ > పేరు

XIII. వర్ణ వ్యత్యయం :

మూలద్రావిడ భాషలో పదాదిలో రేఫ లేదు. ద్వితీయ స్థానంలో రేఫ వుండగా అది తెలుగులో వర్ణ వ్యత్యయంచేత పదాదిలో వస్తుంది.

ఉదా॥ * ఇరణ్ము > రెండు

XIV. హల్లు మార్పు చెందడం :

మూలద్రావిడ భాషలో పదాదిలో అచ్చు వుండి, రెండో స్థానంలో డ, ళ, ల, ర, ఱ లలో ఏ హల్లు వున్నా వర్ణ వ్యత్యయంచేత తెలుగు భాషలో ఆ రెండో స్థానపు హల్లు పదాదిలో నిలుస్తుంది.

ఉదా॥ * పుటిల్ > ప్రేలు

* ఇర్ > రెండు

XV. ప్రత్యేక వర్ణంగా మారడం :

మూలద్రావిడ భాషలో నవర్ణాలుగా వున్న నరళాలు ప్రత్యేక వర్ణాలుగా మారి పదాదిలో రావడం వుంది.

ఉదా॥ * కసి > గసి [క > గ]

* చూలు > జూలు [చ > జ]

* పడి > బడి [ప > బ]

ఈ విధంగా మూలద్రావిడ భాషా వర్ణాలు తెలుగు భాషలో కొన్ని ధ్వని పరిణామ విషయాల్నిబట్టి తెలుగులోకి పరిణమించాయి. ఇలాంటి ధ్వని క్రమ పరిణామాల్నే భాషా శాస్త్రజ్ఞులు ధ్వని సూత్రాలుగా రూపొందించారు. ఈ రీతిగా మూల ద్రావిడ భాషా వర్ణాలు తెలుగు భాషలో పరిణమించాయి.

13. సంధి

1. సంధి - నిర్వచనం :

"సమ్" పూర్వక "ధా" ధాతువునుంచి "సంధి" శబ్దం వచ్చింది. సంధి అనే దానికి కూడిక, కలయిక, చేరిక మొదలైన అర్థాలువున్నాయి. వ్యాకరణశాస్త్ర వ్యవహారాల్లో "సంధి" అంటే వర్ణసంయోగం. దీనినే "సంహిత" అని కూడా అంటారు. భాషల్లో ఉచ్చారణ సౌలభ్యం కోసం ఒక శబ్దం చివర్లో వుండే వర్ణం దానికి సన్నిహిత పరమైన ఇంకో శబ్దం యొక్క ఆదివర్ణంతో కలిస్తే "సంధి" అవుతుంది. భాషా స్వరూపాన్ని బోధించే వ్యాకరణ ప్రక్రియలన్నింటిలోనూ "సంధి" చాలా ముఖ్యమైంది. భాషా చారిత్రక దృష్టితో సంధి స్వరూప స్వభావాల్ని తెలుసుకోవడం ఎంతైనా అవసరం.

సంస్కృతంలో సంధి :

తెలుగుభాషలోని "సంధి" విధానానికి సంస్కృతభాషలోని "సంహిత" (వర్ణసంయోగం) కు చాలా తేడా వుంది. "పరస్సన్నికర్షస్సంహితా" (అష్టాధ్యాయి 1-4-109) అని పాణిని పేర్కొన్నాడు. మిక్కిలి సన్నికర్షముకల ధ్వనుల కూడిక "సంహిత." సంస్కృతవైయాకరణులు, రెండు అక్షరాలు ఉచ్చరించేటప్పుడు అర్ధమాత్రాకమైన కాలం కంటే అధిక వ్యవధానం లేకపోవడాన్ని "సంహిత" అని అన్నారు. సంస్కృతంలోని సంధులకు ద్రావిడ భాషలోని సంధులకు ఎలాంటి సంబంధం లేదు. సంస్కృత సంధులైన సవర్ణ దీర్ఘ, గుణ, వృద్ధి, యణాదేశం మొదలైన సంధులు ద్రావిడభాషల స్వభావానికి పూర్తిగా భిన్నమైనవి.

ద్రావిడ భాషలు :

సంధి స్వరూప స్వభావాల విషయాల్లో ప్రాచీన తెలుగు వైయాకరణులకు, అర్వాచీన తెలుగు వైయాకరణులకు కొంచెం భేదం కన్పిస్తుంది. ప్రాచీన వైయాకరణులైన కేతన, విన్నకోట పెద్దన మొదలైనవారు చెప్పిన సంధి లక్షణాలను, ఇతర ద్రావిడ భాషావ్యాకర్తలు చెప్పిన సంధి లక్షణాల్ని నిశితంగా పరిశీలిస్తే సంస్కృత వ్యాకరణ సంప్రదాయాల్ని తు.చ. తప్పకుండా అనుసరించి ముఖ్యంగా

సంస్కృతంలో రచించిన అధర్వణకారికల్ని అనుసరించి చెప్పినట్లు కన్పిస్తుంది. సర్వసాధారణంగా దక్షిణ భారతదేశ భాషావ్యాకరణాలన్నీ అంటే తెలుగు, కన్నడం, మలయాళం మొదలైన భాషలన్నీ సంస్కృతవ్యాకరణ సంప్రదాయాల్ని అనుసరించాయి. అయితే సంస్కృత వ్యాకరణ సంకేత పద్ధతిని కూడా విశేషంగా అవలంబించి అనుసరించి అర్వాచీన వ్యాకర్తల్లో బాల వ్యాకరణకర్త చిన్నయసూరి మొదటివాడు అని చెప్పక తప్పదు.

I. తమిళంలో సంధి : తొల్కాప్పియనార్ -"తొల్కాప్పియం" :

ద్రావిడ భాషల్లో చాలా ప్రాచీనమైన వాఙ్మయం గల భాష తమిళం. తమిళభాషలో మొట్టమొదటి గ్రంథం "తొల్కాప్పియం" దీన్ని రాసినవాడు తొల్కాప్పియనార్. "తొల్కాప్పియం" లో సంధిస్వరూపం చాలా చక్కగా చెప్పబడింది.

పూర్వపదాంత్యభాగానికీ పరపదాది భాగానికీ సంధి జరుగుతుంది. తమిళంలో సంధి నాలుగువిధాలుగా జరుగుతుంది. అచ్చుకు అచ్చుపరమైనప్పుడూ, హల్లుకు అచ్చుపరమైనప్పుడూ, అచ్చునకు హల్లుపరమైనప్పుడూ, హల్లుకి హల్లు పరమైనప్పుడూ సంధి అవుతుంది. ఇవి నామపదాలుకానీ, క్రియాపదాలు కానీ కావచ్చు. సంధికార్యాలు నాలుగు విధాలు. అందులో మూడు మార్పుతో కూడుకున్నవి. ఒకటి మార్పు లేనిది. ఈ మార్పు మూడు విధాలుగా వుంటుంది. ఒకటి ఆదేశం, రెండు ఆగమం, మూడు లోపం.

1. ఆదేశం :

   ఉదా .: మణ్ + కుడుం = మట్కుడం

2. ఆగమం :

   ఉదా .: అనై + కోడు = అనైక్కోడు

3. లోపం :

   ఉదా : మరమ్ + వేర్ = మరవేర్

మొత్తం మీద తమిళభాషలో సంధి జరిగే సందర్భాలు రెండు విధాలుగా

కన్పిస్తున్నాయి. ఒకటి ప్రాతిపదికకు విభక్తి ప్రత్యయం పరమైనప్పుడు సంధి జరుగుతుంది. అప్పుడు ఒక వర్ణం కానీ, ఔపవిభక్తిక ప్రత్యయం కానీ ఆగమం అవుతుంది.

II. కన్నడంలో సంధి : కేశిరాజు -"శబ్దమణిదర్పణం" :

కన్నడవైయాకరణుల లక్షణాలు తమిళవైయాకరణుల లక్షణాలకు దగ్గరగా వున్నాయి.

"ఎరడుం పలవుల వర్ణం
పరస్పరం కూడు వందమదుసంధివలం
స్వరరహితవ్యంజనమవు
పరవర్ణమనైదు తిర్పునానంహితెయుళ్"

(శబ్దమణిదర్పణం- 49)

రెండుకానీ, అంతకంటే ఎక్కువకానీ వర్ణాలు పరస్పరం కలిస్తే "సంధి" అవుతుందని కేశిరాజు చెప్పాడు. ఆ సంహితలో స్వర రహితమైన వ్యంజనం పరస్వరంతో కలుస్తుంది.

ఉదా .: కూర్తు + ఉవం = కూర్తీవం

ఎన్న + అరసం = ఎన్నరసం

"పదమధ్యం పదదంత్యం
దిదర్థరిం నంధి విషయమెరడక్కుమిళా,
విదితప్రకృతి ప్రత్యయ
మొదవిద పదయుగద బెరకెచేడిర్దురఱిం"

(శబ్దమణిదర్పణం- 50)

కన్నడ భాషలో వ్యాకర్తలు సంధిని రెండు విధాలుగా విభజించారు. ఒకటి పద మధ్య సంధి. రెండు పదాంత్య సంధి.

1. పదమధ్యనంధి :

ఉదా .: i) నామ విభక్తి :

మాతు + అం = మాతం

ii) ధాతు విభక్తి :

నుడిద + అం = నుడిదం

నుడిద + ఇర్ = నుడిదిర్

2. పదాంత్యనంధి :

ఉదా .: అవన + అళ్తనం = అవనాళ్తనం

జెనదిదెవు + ఒళ్ళం = జెనసిదెవొళ్ళం

కన్నడంలో నంధికార్యాలు మూడువిధాలుగా వుంటాయి. ఒకటి లోపం, రెండు ఉచితాక్షరాగమం, మూడు అంత్యాక్షరద్విత్వం.

1. లోపం :

స్వరం పరమైనప్పుడు విభక్తి స్వరానికి, ప్రకృతి స్వరానికీ (ఆ,ఇ,ఉ,ఎలకు) లోపం అవుతుంది.

ఉదా .: క్రమద + ఆయ్తు = క్రమదాయ్తు

చలద + ఆణ్మం = చలదాణ్మం

అరస + ఆళ్ = అరసాల్

2. ఆగమం :

ఆ,ఇ,ఈ,ఎ,ఏ,ఐ,ఓ వర్ణాలకు అచ్చుపరమైనపుడూ, అవధారణార్థక "ఎ" కారం పరమందుగల షష్ఠీవిభక్త్యంత "అ" కారానికీ మధ్య "యు" కారం వస్తుంది.

ఉదా .: ఆ + ఇర్ద = ఆయుర్ద

కవి + ఆర్ = కవియార్

పసె + ఇర్దం = పసెయిర్దం

జో + ఎందు = జోయెందు

ఆతన + ఎ = ఆతనయె

ఉ, ఊ, ఋు, ౠు, ఓ, ఔల తర్వాత "వ" కారం వస్తుంది.

ఉదా .: మనువిన, పూవిన, గోవిన.

3. ద్విత్వం :

ఉదా .: కణ్ + అం = కణ్ణం

పన్ + ఒన్ను = పన్నొండు

III. తెలుగులో సంధి - వ్యాకర్తలు :

1. మూలఘటిక కేతన - "ఆంధ్ర భాషా భూషణం"

"మొదలిపదము తుదివర్ణము
వదలకపైపదము మొదలివర్ణముతోడం
గదియఁగ సంధులు నాఁదగు
విదితపుఁదత్సంధులెల్ల వివరింతుఁదగన్"

(ఆంధ్ర భాషాభూషణం - 44)

పైన చెప్పిన సంధి నిర్వచనంలో రెండుపదాలు కలిసేటప్పుడు మొదటి పదంలోని చివరివర్ణం, తర్వాత పరమయ్యేపదంలోని మొదటివర్ణం కలిసేటప్పుడు సంధి జరుగుతుందని చాలా స్పష్టంగా తెలియజేశాడు కేతన.

2. విన్నకోట పెద్దన - "కావ్యాలంకార చూడామణి"

"ఆదిశబ్దాంతవర్ణంబు నంత్యశబ్ద
పూర్వవర్ణంబుతోఁగూడఁబొత్తు
చేత సంధియగు - - - " నని విన్నకోట పెద్దన చెప్పాడు.

(కావ్యాలంకార చూడామణి : 9-45)

బాగా పరిశిలిస్తే కేతన, విన్నకోట పెద్దనలు ఇద్దరూ చెప్పిన సంధి లక్షణాలకు తమిళ, కన్నడ వ్యాకర్తలు చెప్పిన సంధి లక్షణాలకు దగ్గర పోలికవుంది.

3. అధర్వణాచార్యులు - "వికృతివివేకం"

"ఆద్యంత వర్ణయోరైక్యం
నన్ధిరిత్యుచ్యతేబుధైః
పూర్వ స్యపరరూపత్వ
మత్రైవనియతం భవేత్"

(వి.వి.: వంధి-1)

అని తన కారికలద్వారా తెలియజేశాడు. సంస్కృతభాషలో కన్పించే పరరూపసంధి, తెలుగుభాషలో స్వరసంధి విషయంలో సర్వేసర్వత్ర నియతంగా జరగడం విశేషమని అధర్వణాచార్యులు చెప్పాడు.

4. అప్పకవి - "అప్పకవీయం"

"ఎచటనంధి గలుగునచటఁబూర్వపదాంత
హల్లుతోడఁగూడినట్టిస్వరము
లోపముగ నొనర్చి యాపొల్లుతోమీది
యక్షరంబు గూర్పనయ్యెనంధి"

పూర్వపదం చివర హల్లుతో కలిసివున్న స్వరాన్ని లోపింపజేసి మిగిలిన పొల్లుహల్లుతో తర్వాతి పదంలోని మొదటి అక్షరం కలిస్తే సంధి అవుతుందని అప్పకవి చెప్పాడు.

5. వరవస్తు చిన్నయసూరి - "బాలవ్యాకరణం"

"పూర్వపరస్వరంబులకు వరస్వరం
బేకాదేశంబగుట సంధియనంబడు"

(బాల-వంధి-1)

మూలఘటిక కేతన, విన్నకోట పెద్దన ఇరువురూ పూర్వాంత్య వర్ణాలు

అచ్చులు మాత్రమే అని కానీ, పరరూపత్వం అనీ స్పష్టంగా తెలియజేయలేదు. అధర్వణాచార్యులు అచ్చుఅనకుండా వర్ణశబ్దం వాడినప్పటికీ పరరూపాన్ని చెప్పాడు. చిన్నయసూరి స్వరం అని నిర్దేశించడమే కాక పరరూపత్వాన్ని విధించాడు. అయితే సూరి "బాలవ్యాకరణం" లో (1858) సంధి పరిచ్ఛేదంలో హల్సంధుల్ని కూడా రాశాడు. బహుజనపల్లి సీతారామాచార్యులు "ప్రౌఢవ్యాకరణం" లో (1885) ఇదే విషయాన్ని గూర్చి పునరుద్ఘాటించాడు కూడా.

దీనికి కారణం ఏమంటే సంధి, సంధితుల్యాలైన వానినన్నింటిని అతడు గ్రహించాడని తెలుస్తుంది. అంటే సంధిశబ్దం, సంధికార్య విశేషంలో రూఢమైందని తెలుసుకోవాలి.

తెలుగుభాష అజంతభాష కాబట్టి చిన్నయసూరి స్వరాలకు సంబంధించిన మార్పులకే ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చాడు. అంచేత పరస్వర ఏకాదేశ రూప కార్యమే "సంధి" అని చెప్పాడు. అధర్వణాచార్యులు కూడా ఇలాగే చెప్పాడు. "పూర్వస్య పరరూపత్వ మత్రైవ నియతంభవేత్" (అధర్వణ కారికలు). చిన్నయసూరి పూర్వాంధ్ర వైయాకరణుల మతానుసారం పరరూపసంధియే "సంధి" అని గ్రహించాడు.

పైవిధంగా "సంధి" అనే పదాన్ని గూర్చి ప్రముఖ వ్యాకర్తలు పలు విధాలుగా నిర్వచించారు. ఎవరు ఎన్ని రకాలుగా "సంధి" ని నిర్వచించినా భావం మాత్రం ఒక్కటే. ఒక్క మాటలో చెప్పాలంటే ఆద్యంత వర్ణాల కలయికే "సంధి".

2. తెలుగులో సంధి :

చిన్నయసూరి "బాలవ్యాకరణం" లో సంధి పరిచ్ఛేదంలో వరసగా మొదట అచ్సంధుల్ని తర్వాత హల్సంధుల్ని రాశాడు. అచ్సంధుల్లోనూ, హల్సంధుల్లోనూ అనేక రకాలైన అంతర్భాగాలు చోటుచేసుకున్నాయి. వాటి వివరాలు వివులంగా విశ్లేషణపూర్వకంగా ఇందులో పొందువరచబడ్డాయి. పరిశోధకులు గమనించగలరు.

సాధారణంగా అ, ఇ, ఉ అనే వరుస క్రమాన్ని బట్టి ఈ సంధుల్ని "అత్వసంధి"తో ప్రారంభిందాలి. అయితే చిన్నయసూరి "ఉత్వసంధి" తో సంధి

పరిచ్ఛేదాన్ని మొదలుపెట్టాడు. ఇలా చిన్నయసూరి సూత్రాల వరస మార్చడంలో కారణాలు లేకపోలేదు. నిశితంగా పరిశీలిస్తే నిగ్గుతేలుతుంది.

తెలుగుభాషలో "అత్వసంధి" "బహుళం", "ఇత్వసంధి" వైకల్పికం, "ఉత్వసంధి" నిత్యం. తక్కిన అచ్చులకు ఇంచుమించు సంధి జరగదు. జాగ్రత్తగా పరిశీలిస్తే తెలుగులో అచ్చులకు సంధి జరిగే చోటులకంటే సంధి లేని తావులే ఎక్కువగా కన్పిస్తాయి.

చిన్నయసూరి సంధి పరిచ్ఛేదాన్ని మంగళాదికంగా రాయాలని అనుకొని వుండవచ్చు. అందువల్ల బహుళంగా విధించవలసిన అకారసంధితో ప్రారంభించడం ఎందుకని అక్షర క్రమం కొంచెం అటు ఇటు మార్చుకొని సంధి కార్యం నిత్యంగా వచ్చిన ఉత్వసంధితో సంధి వరిచ్ఛేదాన్ని మొదలుపెట్టి వుండవచ్చు. ఏది ఏమైనా సంధి పరిచ్ఛేదం ప్రారంభం బాగుంది. సంధి పరిచ్ఛేదం రచనా ప్రణాళిక విశిష్టమైంది. ఈ సంధి పరిచ్ఛేదంలో మొదట అచ్సంధులు తర్వాత హల్సంధులు చోటుచేసుకున్నాయి. మొదటి 11 సూత్రాలు అచ్సంధులకు మాత్రమే సంబంధించినవి అనే విషయాన్ని మనం గుర్తుంచుకోవాలి.

"సంధి యగును" అని సంధి శబ్దం ఉచ్చరించి రానివి సంధి పరిచ్ఛేదం మొత్తం 55 సూత్రాల్లో 11 మాత్రమే వున్నాయి. అంతేకాక ఇవి అన్నీ 1 నుండి 11 వరకు వరస క్రమంలో వున్నాయి. ఈ పదకొండు స్వరసంధులు. సాంకేతిక సంధులు. పరరూపసంధులు. చిన్నయసూరి 12వ సూత్రం నుండి 54వ సూత్రం వరకు ఏ సూత్రంలోనూ "సంధి" శబ్దాన్ని ప్రయోగించలేదు. 55వ సూత్రంలో మరల సంధి శబ్దాన్ని ప్రయోగించాడు. ఎంతో మెలకువతో, కడు జాగ్రత్తగా, సూరి రచనా ప్రణాళికను వేసుకొని ఈ పరిచ్ఛేదాన్ని చాలా చక్కగా తీర్చిదిద్ది, పండితుల, విమర్శకుల మన్ననల్ని ప్రశంసల్ని అందుకున్నాడు. అందరితో శభాష్ అనిపించుకున్నాడు

అచ్సంధులు మూడు. ఒకటి ఉత్వసంధి. రెండు అత్వసంధి. మూడు ఇత్వసంధి. పరమస్తు చిన్నయసూరి "బాలవ్యాకరణం" లో "ఉత్వసంధి" నిత్యం అనీ, "అత్వసంధి" బహుళం అనీ, "ఇత్వసంధి" వైకల్పికం (విభాష) అనీ చెప్పాడు. వ్యాకరణంలో హ్రస్వ ఉకారాన్ని "ఉత్తు" అనీ, హ్రస్వ అకారాన్ని "అత్తు" అనీ,

'హస్వ ఇకారాన్ని "ఇత్తు" అనీ వ్యవహరిస్తారు. సంస్కృతంలో దీనినే "తపరకరణం" అని అంటారు.

తెలుగు భాషలో వంధి వాలుగు విధాలుగా వుంటుంది.

వంధి జరిగే విధానం

అచ్చు + అచ్చు అచ్చు + హల్లు హల్లు + అచ్చు హల్లు + హల్లు

1. అచ్చు + అచ్చు (vowel + vowel)

   ఉదా.: రాముడు + అతడు = రాముడతడు

2. అచ్చు + హల్లు (vowel + consonant)

   ఉదా.: కూర + కాయలు = కూరగాయలు

3. హల్లు + అచ్చు (consonant + vowel)

   ఉదా.: చూడన్ + ఏగె = చూడనేగె

   (నన్నున్ + అడిగె = నన్నడిగె, (నన్నునడిగె)).

4. హల్లు + హల్లు (consonant + consonant)

   ఉదా.: వచ్చెన్ + చంద్రుడు = వచ్చెంజంద్రుడు

బాల వ్యాకరణంలో "వంధి వరిచ్ఛేదం" లో స్వర, వ్యంజనాలు రెండూ కలసి వున్న వంధులు

* ఆగమ సంధులు
* ఆదేశ సంధులు
* ఆమ్రేడిత సంధులు


నంధి భేదాలు
నంధి
1. సర్వసంధులు (1-11)
2. హల్సంధులు(13-54)
ఎ. ఉత్వసంధులు
బి. అత్వసంధి
సి. ఇత్వసంధులు
డి. ఇతర స్వర సంధులు
నిత్యం (1)
వైకల్పికం (2)
బహుళం (4)
వైకల్పికం
నిత్యం
అనువృత్తి
యడాగమం(3)
మధ్యమ పురుష (7)
క్ష్వార్థకం (8)
ఏమ్యాదులు(6)
క్రియాపదాలు(6)
ఇకాదులు (9)
అచ్చునకు అనేకితం (10)
అవదాది స్వరసంధి (11)
1. ఎ. : స్వర వ్యంజనాలు రెండూ కలిగివున్న సంధి - (12)
(అచ్చు - ద్విరుక్తటకారం)


హల్సంధులు
(ఎ). గసడదవాదేశ సంధులు
(బి) ద్రుత సంధులు
1. బహుళం (13)
2. అప్రవృత్తి (14)
3. నిత్యం (15)
1. సరళాదేశం (16)
2. బిందు (,C, 0) సంశ్లేషలు (17)
3. సరళ స్థిరాలు -లోప సంశ్లేషలు (18)
4. వర్గయుక్సరళాలు,పూర్ణ బిందువు (19)
5. ద్రుతం / ద్రుతస్వరం లోపం (20)
6. ద్రుతం మీదనకారం (21)
7. అఁట, ఇఁక, చుఁడు.. (22)
8. తాను, నేను - సంశ్లేషం లేదు (23)


(సి) సమాసనంధులు
1. సాధారణ(కర్మధారయేతర సమాన నంధులు)
2. కర్మధారయం
(ఎ) ద్రుతం (బి) నుగాగమం (సి) చేత, తోడ, వలన (డి) అలిక్ (ఇ) అది అవి అంత్య
లకు ఇత్వంబగు (43)
ఆగమం (44)
లోపం విభాష (45)
లోపం (24)
స్వత్వం లేదు (26)
ద్రుతంలోపం లేదు (27)
1. ఉదంత స్త్రీసమాలు పుంపులు - (25)
2. ఉదంత తద్ధర్మార్థక విశేషణం (33)
3. షష్ఠీ సమాసం - ఉకార, ఋకార (34)
4 ఉదంత స్త్రీ సమం పుంపులు అదంత గుణవాచకాలు (35)
(ఎ) టుగాగమం (బి) రుగాగమం (సి) పుంప్వాదేశం
నిత్యం (28)
విభాష (29)
నిత్యం (30)
ఆలు - రుగాగమం (31)


(డి) ప్రాతాది సంధులు
(ఇ) ఆమ్రేడిత సంధులు
(ఎఫ్) పడ్వాది సంధి (46)
అచ్చులోపం బహుళం (36)
నుగాగమ (37)
క్రొత్త పదం మీద ద్విత్వం (38)
అన్యంబులకు ప్రయోగశరణం (39)
1.
2.
3.
ద్విరుక్తటకారం (40)
లోపం
ప్రయోగ శరణం (42)
విభక్తి లోపం (41)
ముడుజ్ లోపం (49)


(జి) ముపర్ణలోపం
(హెచ్) అనుకరణ సంధులు
1. సాధారణ 'ము' లోపం (47)
2. వ్యతిరేక లోపం విభాష (48)
1
2
3
4
5
విసర్గ లోపం
నమః శబ్దం
హల్లు ద్విత్వం
అహమాదులు
మకార ద్విత్వం
విభాష
పుగాగమం
(50)
(51)
(52)
(53)
(54)


ఆగమసంధులు (2 + 5 = 7)
I స్వర సంధితో ప్రవర్తిల్లే ఆగమాలు
II హల్సంధులతో ప్రవర్తిల్లే ఆగమాలు
యడాగమ సంధి (3)
నుగాగమ సంధులు
(25, 33, 34, 35)
టుగాగమ సంధులు
(28, 29)
రుగాగమ సంధులు
(30, 31)
అలిగాగమ సంధి
(44)
పుగాగమ సంధి
(54)


ఆదేశ సంధులు (6)
1
2
3
4
ద్విరుక్తటకారా దేశ సంధి
(12)
గసడదవా దేశ సంధులు
(13, 14, 15)
సరళా దేశ సంధి
(16)
పుంస్వాదేశ సంధి
(32)


ఆమ్రేడిత సంధులు
I. స్వర సంధి
II .హల్సంధి
1. అచ్చు - ఆమ్రేడితం
1
2
3
ద్విరుక్తటకారం
(40)
లోపం
ప్రయోగ శరణం
(42)
1. విభక్తి లోపం
(41)
2. ముడుజ్ లోపం
(49)


సంధి - విభజన
I. స్వరసంధులు
II. ఆగమసంధులు
III. ఆదేశసంధులు
IV. ఇతరసంధులు
1. ఉత్వ సంధి
2. ఇత్వ సంధి
3. అత్వ సంధి
4. ఇతర స్వరసంధులు
1. గసడ దవాదేశం
2. నరళా దేశం
3. పుంస్వా దేశం
4. ద్విరుక్త టకారాదేశం
1. వర్ణాది సంధులు
2. ప్రాతాది సంధులు
1. యడాగమం.
2. నుగాగమం.
3. టుగాగమం.
4. రుగాగమం.
5. అలిగాగమం.
6. వగాగమం.
7. ముగాగమం.
8. దుగాగమం

I. స్వర సంధులు :

"ఉత్వసంధి" నిత్యమనీ, "ఇత్వసంధి" వైకల్పికమనీ, "అత్వసంధి" బహుళమనీ బాలవ్యాకర్త సోపపత్తికంగా నిరూపించాడు. అకారాన్ని "అత్తు" అని అంటారు.

1. ఉత్వసంధి :



i. "ఉత్తునకచ్చు పరంబగునప్పుడు సంధియగు" (బాల - సంధి - 1) అని చిన్నయసూరి "ఉత్వసంధి" నిత్యంగా వస్తుందని చెప్పాడు. ఉదా.: సోముడు + ఇతడు = సోముడితడు, ఇతడు + ఒకడు = ఇతడొకడు. ఉత్వసంధి వికల్పం అని కూడా చిన్నయసూరి చెప్పాడు. "ప్రథమేతర విభక్తి శత్రర్థ చువర్ణంబులందున్న యుకారంబునకు సంధి వైకల్పికంబుగానగు" (బాల. సం. - 2).

ఉదా.: వినుచున్ + ఉండెను = వినుచుండెను, వినుచునుండెను,
నాకొఱకున్ + ఇచ్చె = నాకొఱకిచ్చె, నాకొఱకునిచ్చె.

2. అత్వసంధి :

"అత్వసంధి" ని వ్యాకర్తలు బహుళకార్యంగా పేర్కొన్నారు. స్త్రీవాచక, తత్పుమ, సంబోధనాంతాలలోని అత్వానికి సంధిలేదని నిషేధించారు.

i. "అత్తునకు సంధి బహుళంబుగానగు" అని చిన్నయసూరి సూత్రీకరించాడు. (బాల-సంధి-4). ఉదా.: మేన + అల్లుడు = మేనల్లుడు,మేనయల్లుడు. పుట్టిన + ఇల్లు = పుట్టినిల్లు, పుట్టినయిల్లు. చూడక + ఉండెను. = చూడకుండెను, చూడకయుండెను. ఈ సూత్రంలో సంధి వచ్చిన రూపాలు, సంధిరాని రూపాలు రెండూ వున్నాయి. సంధిరూపాలు జన సామాన్యవ్యవహారంలో వున్నాయి. సంధి రాని రూపాలు కవుల

వ్యవహారంలో వున్నాయి. వేనయుల్లుడు, వుట్టినయిల్లు, చూడకయుండెను. అని యడాగమరూపాలుగా ఎవ్వరూ ఎక్కడా వ్యవహారంలో వాడరు.

ii. పై సూత్రానికి అనుబంధంగా చిన్నయసూరి 'బహుళ గ్రహణంబు చేత స్త్రీ వాచక, తత్సమ సంబోధనాంతంబులకు సంధిలేదు. అని చెప్పాడు. ఉదా.: అమ్మ + ఇచ్చెను = అమ్మయిచ్చెను. దూత + ఇతడు = దూతయితడు. చెలువుఁడ + ఇందము = చెలువుఁడయిందము. 'అమ్మ' స్త్రీవాచకం కాబట్టి అత్వానికి సంధిలేదు. సంధిలేనిచోట యడాగమం వచ్చింది, "దూత" అనే పదం = తత్సమం (సంస్కృతసమం) కావున అత్వానికి సంధి లేదు. సంధి లేనిచోట యడాగమం. చెలువఁడయిందము "చెలువుడ" అనేది సంబోధనాంతం కాబట్టి అత్వానికి సంధిలేదు. సంధిలేనిచోట యడాగమం వచ్చింది. చెలువుడయిందము.

iii. సూత్ర వివరణలో "సంస్కృతియంబునకు సంధియగునని యధర్వణాచార్యులు చెప్పిరి కాని దానికింబూర్వకావ్యంబులందు ప్రయోగంబు మృగ్యంబు. ఆధునిక కృతులందొకానొకచోట స్త్రీవాచక తత్సమంబులకు సంధి గానంబడియెడి" అని చిన్నయసూరి చెప్పాడు. ఆధునికులు ఇచ్చినసంధి రూపాలు నెలఁతిచ్చెను, గంగను కాసె. "నెలత" శబ్దం స్త్రీవాచకం అయినప్పటికీ సంధివచ్చి నెలత + ఇచ్చెను = నెలతిచ్చెను. అనే రూపం ఏర్పడింది. "గంగ" శబ్దం తత్సమం అయినప్పటికీ అత్వసంధి వచ్చి గంగ + అనుకాసె = గంగనుకాసె అని రూపమైంది. ఈ రెండు రూపాలు శ్రీకృష్ణ దేవరాయలు రాసిన ఆముక్తమాల్యద" గ్రంధంలోనివని.

"వెలయాల్వాదుల నంధి లేమిబాహుళకంబు చేతనే యని యూహించునది" అని సూరి చెప్పాడు. ఇక్కడ బాహుళకం చేత వెలయాల్వాదులకు సంధిలేదని తెలుస్తుంది. చిన్నయసూరి "వెలయాలు" ను గూర్చి చెప్పాడు కాని "వెలాలు" ను గూర్చి సూత్రీకరించలేదు. అంటే వెలాలు రూపం చిన్నయసూరికి అంగీకారం కాదని తేటతెల్లమవుతుంది. వెలయాలు (వెల + య్ + ఆలు) అనే రూపం

జన వ్యవహారంలో లేదుకాని సాహిత్యంలో చోటుచేసుకుంది. వెలయాలు అంటే వేశ్య, ఉంపుడుకత్తె అనే అర్థాలు వున్నాయి. "వెల" కు వచ్చేది "ఆలు" అని అర్థం

3. ఇత్వసంధి :

తెలుగుభాషలో ఇత్వసంధిని మూడు రకాలుగా విభజించవచ్చు.



i. "ఏమ్యాదుల ఇత్తునకు సంధి వైకల్పికముగానగు" (బాల-సంధి-5) ఏమి+ అదులు = ఏమ్యాదులు. ఏమి, మఱి, కి (షష్ఠి), ఆది, అవి, ఇది, ఇవి, ఏది, ఏవి మొదలైనవి. "ఏమి" పదం మొదలుగాగలవి కాబట్టి ఏమ్యాదులు అని అర్థం. ఇది ఆకృతిగణం. ఆకృతిగణం అంటే ఆకారాన్ని బట్టి పోల్చుకోదగిన పదజాలం. ఏమి మొదలుగాగల పదంలోని హ్రస్వమైన ఇకారానికి అచ్చు పరమైనప్పుడు సంధి కార్యం వికల్పంగా వస్తుంది. ఏమి + అంటివి = ఇందులోని "ఏమి" ఏమ్యాదులందలిది "ఏమి" ఇకారానికి అంటివిలోని "అ" కారం (అచ్చు) పరంగా వుంది. కాబట్టి సంధివికల్పంగా వస్తుంది. సంధివచ్చిన రూపం ఏమి + అంటివి = ఏమంటివి. వికల్పంకాబట్టి సంధి జరగకపోతే యడాగమంవచ్చి ఏమి + య్ + అంటివి = ఏమియంటివి అని అవుతుంది. మఱి + ఏమి = = మఱేమి, మఱియేమి. ఇందులోని సంధిరూపాలు జనవ్యవహారంలో వున్నాయి. యడాగమరూపాలు పండిత ప్రయోగాలని మనం గ్రహించాలి.

తెలుగు వ్యాకరణాలన్నీ ఇంచుమించు సంస్కృతభాషా సంప్రదాయంలోనే పయనించాయి. అంతేకాక ఈ వ్యాకరణాల పరిధికూడా చాలా తక్కువ. తెలుగు సంప్రదాయ వ్యాకరణాలన్నీ కావ్య భాషను మాత్రమే ఆధారంగా చేసుకున్నాయి. వ్యావహారిక భాషను వ్యాకర్తలు ప్రామాణికంగా తీసుకోలేదు.

ii. "క్రియా పదంబులందిత్తునకు సంధి వైకల్పికముగానగు" బ్రాల-సంధి-6) క్రియాపదంలోని హ్రస్వ "ఇ" కారానికి అచ్చుపరమైనప్పుడు సంధి వికల్పంగా

అవుతుందని సూత్రార్థం. వచ్చిరి + అప్పుడు. వచ్చిరి అనేది క్రియాపదం ఇందులో చివర "రి" లోని ఇకారానికి, అప్పుడులోని "అ" కారం (అచ్చు) పరంగా వుంది. కాబట్టి పై సూత్రం వల్ల సంధి వికల్పంగా వస్తుంది. సంధి వచ్చిన రూపం వచ్చిరి + అప్పుడు = వచ్చిరప్పుడు అవుతుంది. వచ్చితిమి + ఇప్పుడు = వచ్చితిమిప్పుడు. వచ్చితిమి యిప్పుడు. ఇందులోని రూపాలు ఏవీ సామాన్య జనవ్యవహారంలో లేవు. జనవ్యవహారంలో వచ్చారప్పుడు, అప్పుడొచ్చారు, వచ్చామిప్పుడు, ఇప్పుడే వచ్చాం అనే రూపాలు చోటుచేసుకున్నాయి. మన వ్యాకర్తలు వ్యావహారికభాషను పట్టించుకోలేదు. అంచేత మనవ్యాకరణాల్లో వ్యావహారికభాష చోటుచేసుకోలేదు.

iii. "మధ్యమ పురుషక్రియలయందిత్తునకు సంధియగు" (బాల-సంధి-7) నీవు, మీరు కర్తలుగా వున్నప్పుడు వచ్చేక్రియలు మధ్యమ పురుషక్రియలు. అలాంటి మధ్యమ పురుషక్రియల్లో చివరవున్న హ్రస్వ "ఇ" కారానికి అచ్చు పరమైనప్పుడు సంధి నిత్యంగా వస్తుంది. ఏలితివి+ అప్పుడు. ఇందులోని "ఏలితివి" అనేది మధ్యమ పురుష ఏకవచన క్రియ. దీనిలోని చివరవున్న "వి" లోని ఇకారానికి అప్పుడులోని ఆకారం (అచ్చు) పరంగా వుంది. కాబట్టి సంధి ఇక్కడ నిత్యం. అందువల్ల ఏలితివప్పుడు అవుతుంది. ఏలితివి + ఇప్పుడు. ఏలితివిప్పుడు. ఏలితిరి + ఇప్పుడు = ఏలితిరిప్పుడు. ఏలితిరి మధ్యమపురుష బహువచనక్రియ. ఈ రూపాలు జనవ్యవహారంలో లేవు. ఇపుడేలావు, ఇపుడేలుతున్నావు. ఇపుడేలుతున్నారు. అనే రూపాలు సామాన్య జనవ్యవహారంలో వున్నాయి.

iv. "క్త్వార్థంబైన యిత్తునకు సంధిలేదు" (బాల-సంధి-8). త్యక్త్వా (విడిచి) కృత్వా (చేసి) గత్వా (వెడలి) మొదలైనవి సంస్కృతంలో 'క్త్వా' ప్రత్యయాంతాలు. సంస్కృతభాషలో 'క్త్వా' ప్రత్యయాంతక్రియలు ఎలాంటి అర్థాన్ని ఇస్తాయో అలాంటి అర్థాన్ని ఇచ్చే తెలుగు క్రియలు క్త్వార్థాన్ని ఇచ్చే తెలుగు క్రియలు క్త్వార్థకాలు అవుతాయి. వీటినే భూతకాల అసమాపక క్రియలని అంటారు. క్త్వార్థాన్ని ఇచ్చే తెలుగు క్రియల యొక్క హ్రస్వ ఇకారానికి అచ్చువరమైనవ్వుడు సంధి రాదు అని సూత్రార్థం. వచ్చి + ఇచ్చెను = ఇందులో వచ్చి అనేది క్త్వార్థకక్రియ. ఇందులోని ఇకారానికి 'ఇచ్చెను' అనే పదంలోని "ఇ" పరంగా వుంది. ఇప్పుడు ఈ

సూత్రంచేత సంధిరాదుకాబట్టి యడాగమంవచ్చి వచ్చి + య్ + ఇచ్చెను = వచ్చియిచ్చెను అవుతుంది. జనవ్యవహారంలో ఈ రూపం వచ్చిచ్చెను అని వుంటుంది.

v. "ఇ ప్రత్యయాంతావ్యయంబునకు సంధియుఁజూవచ్చెడి" (ప్రౌఢ-సంధి-2).

ఉదా.: అంది + ఇమ్ము = అందిమ్ము, వెఱచి + ఇట్లు = వెఱచిట్లు
ఎఱింగి+ ఎఱింగి = ఎఱింగెఱింగి, చెప్పి+ అంపఁడే= చెప్పంపఁడే.

ద్రావిడ భాషల్లో ప్రతి పదానికీ తొలి అచ్చుమీద "ఊనిక" వుంటుంది. "ఊనిక" తో కూడినప్పుడు అచ్చు "ఊది" పలుకబడుతుంది. కాబట్టి అది ప్రధానమైవుంటుంది. "అ" ఉచ్చారణలో తుది అచ్చు మిక్కిలి నీరసమైనదై క్రమంగా జారవిడువబడదగిన స్థితికలుగుతుంది. అయితే ప్రత్యేకార్థబోధకం కావడం తటస్థించితే అంటే అదిలోపించితే ఆపదస్వరూపానికి ఏమాత్రం భంగం కలిగినా అర్థహానికలుగుతుంది. కాబట్టి ఆ అచ్చు తనస్థానంలో నిలిచేవుంటుంది. అప్పుడు ఆ రెండు అచ్చులమధ్య సంధ్యక్షరం 'య్' వచ్చి చేరుతుంది. దానినే యడాగమం అంటారు.

ఇ,ఈ,ఎ,ఏ ల సందర్భంలో తాలవ్యాంతస్థమైన "య" కారం ఉచ్చారణానికి సహకారమైంది కావడం సహజమేకాని మా + ఊరు, నా + ఉంగరం మొదలైన సందర్భాల్లో "య" డా గమమే రావడం విచిత్రంగా తోచకపోదు. వ్యావహారిక భాషలో ఇక్కడ ఓష్ట్యాంతస్థమైన "వ" కారం వస్తుంది. కావ్య భాషలో మాత్రం "య" కారమే సర్వత్ర విధించబడటానికి కారణం ఏమిటంటే సామాన్యంగా "ఉ" కార "ఓ" కారన్త శబ్దాలన్నింటినీ "ఉ" వర్ణాంతాలుగా గ్రహించడం. అందువల్లే తెలుగుభాషలో "వ" కార ఆగమానికి ఆవశ్యకం లేకపోయింది.

సంస్కృత "ఉ" కారాంత శబ్దాలు తత్సమాలైనప్పుడు తుదిని "ఉ" వర్ణం గ్రహించడంగా తలచడంచేత ఈ భాషల్లో అచ్చు పరమైనప్పుడు "ఉ" వర్ణం పైనున్న "ఉ" కారం లోపించి పరస్పర ఏకాదేశసంధి జరగటానికి అవకాశం ఏర్పడింది.

నిత్యంగా వర్తిస్తుంది. "ఉ" కారం. కారణం ఏమంటే ఈ ద్రావిడ

భాషల్లో చాలా వరకు పదాలు హలంతాలు. ఒక కాలంలో ఉచ్చారణకై ఒక "ఉ" కారాన్ని గ్రహించి "ఉ" కారాంతాలైనాయి. ఈ "ఉ" కారం సంధిలో లోపించినా, నామరూధికి భంగం కలగదు. ఉకార ఉచ్చారణ అప్రధానం. పదాదిలో కూడ ఉచ్చారణ స్పష్టంగా వుండదు. కాబట్టి సంధిలో "ఉ" కారం నిత్యంగా లోపిస్తుంది. ఉదాహరణకు డు,ము,వు,లు. దీనిలోని "ఉ" కారం శబ్ద గతంకాదు. ఈ "ఉ" కారం లోపించినా అర్థానికి భంగం కలుగదు. ఈ విషయాన్ని మనం చాలా జాగ్రత్తగా అర్థం చేసుకోవాలి.

స్త్రీ వాచక తత్సమసంబోధనాంత శబ్దాల్లో తుది "అ" కారం సహజంగా శబ్ద గతమవడమో, లేదా ప్రత్యేకఅర్థాన్ని బోధించడమో, జరుగుతుంది. కాబట్టి ఇక్కడ "అ" కారం లోపించదు.

కొన్ని శబ్దాల్లో సంధి వైకల్పికం. మేనత్త, మేనయత్త. ప్రాచీన రూపం మేనత్త (మేని + అ + అత్త)

అంత, అయ్య, ఇత్యాది శబ్దాల "అ" కారానికి సంధి నిత్యం. కారణం ఇవి స్వీయార్థాన్ని కోల్పోయి, మొదటి పదంతో కలిసి, లింగభేదాన్ని మాత్రమే సూచించేవై భాషలో చిరకాలం కిందటనే ఏర్పడ్డాయి.

గంగను కాసె, చేష్టడిగె, రంగభర్తంచు, ఇత్యాది సందర్భాల్లో తత్సమ అకార సంధిని కవులుచేశారు.

ఊనికస్వరం : ఉదా : గంగ + అను కాసె

గంగను కాసె

క్ష్వార్థకే కారం ప్రత్యేకార్థంలో వచ్చింది కాబట్టి అది లోపిస్తే అర్థానికి భంగం కల్గుతుంది. కాబట్టి ఇది లోపించదు కావుననే క్ష్వార్థకేకారానికి సంధి లేదని సూత్రం. అయితే కొన్ని ప్రయోగాలు సంధికలిగిన ఉదాహరణాలు కూడా వున్నాయి.

ఉదా.: వెఱచిట్లు = వెఱచి + ఇట్లు

పరమందు "ఇ" కారమే వున్నది కాబట్టి ఇక్కడ అర్థస్ఫురణకు భంగం వాటిల్ల లేదు.

మధ్యమపురుష క్రియలకు సంధి నిత్యంగానూ, ఉత్తమ ప్రథమ పురుషల "ఇ" కారానికి వైకల్పికంగానూ, వ్యాకరణాల్లో విధించబడింది. నిజానికి మూడు పురుషల్లోనూ సంధి నిత్యం గానే జరుగవలసివుంది. కారణం ఏమంటే ఈ పురుషద్యోతక ప్రత్యయాలు ప్రాచీనకాలంలో హలంతాలై ఉచ్చారణ విషయంలో అజంతాలైనవి. భూతకాలిక "ఇ" కారం మీద ఇకారాంతాలైనా (ఉ నీ + మా) ఈ రూపాలన్నీ ఒక్కరీతిగా ఏర్పడినవియై వుండుటచే తుది "ఇ" కారసంధి విషయంలో మధ్యమ పురుష క్రియకు భేదం ఏర్పడటానికి అవకాశం వుంది. మూడు పురుషల్లోనూ కూడా ఈ క్రియా రూపంలోని "ఇ" కారం అచ్చుపరమైనప్పుడు లోపించడమే సహజమైకన్పిస్తుంది. ఇదే విధంగా భాషలో కూడా లోపిస్తూనే వున్నాయి, అయితే మరికొంత కాలానికి ఈ శబ్దాల తుది "ఇ" కారాలు ఆశబ్దాలకు సహజాలే అని తలంచడం చేతా, లేక ఛందస్సు సౌకర్యానికి కొందరు కవులు సంధిచే "య" డాగమం చేసిన రూపాలు వాడడంచేతా "య" డాగమ రూపాలు సహితం భాషలో బయలుదేరాయి.

ఏమ్యాదుల ఇత్తునకు సంధి వైకల్పికం. అని చెప్పబడింది. కాబట్టి ఈ శబ్దాల తుది "ఇ" కారం సహజమా ఆగంతుకమా అనే విషయం విచారించవలసి వుంది. ఇతర ద్రావిడ భాషారూపాలతో పోల్చి పరిశీలించగా ఈ శబ్దాల్లోని "ఇ" కారం ఆగంతుకమని చాలా స్పష్టంగా తెలుస్తుంది. కాని శబ్ద సహజమగు "ఇ" కారాంత శబ్దాల సామ్యం వల్ల ఈ రూపాల్లో కూడా "ఇ" కారం సహజం అనే భ్రాంతిచే "య" డాగమరూపాలు భాషలో బయలుదేరి ఏమ్యాదుల ఇత్తునకు సంధివైకల్పికం అయ్యాయి.

II. ఆగమసంధులు :

తెలుగు వ్యాకర్తలు ఆగమ సంధుల్ని కూడా పేర్కొన్నారు. ఆగమం (appearance of an extra phoneme in Sandhi) అంటే వర్ణాధిక్యం. వున్న అక్షరాలు యథాతథంగా వుండగా అదనంగా మరో వర్ణంకానీ వర్ణ సముదాయంకానీ వచ్చి చేరితే దాన్ని "ఆగమం" అంటారు.

1. యడాగమం :

"సంధిలోనిచోట స్వరంబుకంటెఁబరంబయిన స్వరంబునకు యడాగమంబగు" (బాల-సంధి-3) మా + య్ + అమ్మ = మాయమ్మ,

మీ + య్+ ఇల్లు = మీయిల్లు, మా + య్ + ఊరు = మాయూరు. వ్యవహారంలో "మా వూరు" అని అంటారు.

2. నుగాగమం :

i. "సమానంబులనుదంతంబులగు స్త్రీ వమంబులకుం బుంపులకుంబరుష నరళంబులు వరంబులగునపుడు నుగాగమంగు" (బాల-నంధి-25)

ఉదా.: సింగము + కొదమ = సింగపుంగొదమ, సింగపుఁగొదమ, సింగపున్గొదమ

ii. "ఉదంతంబగు తద్ధర్మార్థవిశేషణమునకచ్చు వరంబగునపుడు నుగాగమంబగు" (బాల-నంధి-33),

ఉదా.: చేయు + అతడు చేయు + వ్ + అతడు, చేయున్ + అతడు = చేయునతడు, చేసెడు + అతడు చేసెడునతడు.

iii. "షష్ఠీసమానమునందుకార బుకారములకచ్చువరంబగునపుడు నుగాగమంబగు" (బాల-నంధి-34),

ఉదా.: రాజు(యొక్క) + ఆజ్ఞ = రాజువాజ్ఞ, విధాతృ (యొక్క) + అనతి = విధాతృవానతి.

iv. "కొన్నిచోట్ల షష్ఠీసమానంబునందుకారంబునకచ్చు వరంబగునపుడు నుగాగమంబునకు లోపంబునగు" (పీఠ-నంధి-10),

ఉదా.: గోకులము + ఇల్లిలు = గోకులమిల్లిలు

v. "ఉదంత స్త్రీ నమంబులుకును బుంపులకు నదంతగుణ వాచకంబులకును దనంబు వరంబగునపుడు నుగాగమంబగు" (బాల-నంధి-35).

ఉదా.: సాగను+తనము= సాగనుందనము, సాగనుఁదనము, సాగనున్దనము,

3. టుగాగమం :

i. "కర్మధారయంబులందుత్తునకచ్చు వరంబగుమపడు టుగాగమంబగు" (బాల-నంధి-28).

ఉదా : కఱకు + అమ్ము = కఱకుటమ్ము
నిగ్గు + అద్దము = నిగ్గుటద్దము

ii. "కర్మధారయంబునందుఁబేర్వాది శబ్దములకచ్చు వరంబగునవుడు టుగాగమంబు విభాషనగు" (బాల-నంధి-29)

ఉదా.: పేరు + ఉరము= పేరుటురము, పేరురము, చిగురు+ఆకు = చిగురుటాకు, చిగురాకు. ప్రధానంగా టుగాగమం కర్మధారయ సమాసంలో వస్తుంది. కర్మధారయ సమానం, విశేషణ విశేష్యభావ సంబంధంగల రెండు పదాలకు చేసిన సమానం.

iii. "కర్మధారయమున ఉత్వేతరమునకు కూడ టుగాగమము కానంబడియొడి"

ఉదా : తేనె + ఈగ = తేనె + ట్ + ఈగ = తేనెటీగ, దుక్కి +ట్ + ఎద్దు = దుక్కిటెద్దు.

iv. "షష్ఠీసమానము నందు త్తునకచ్చు వరమగునవుడు టుగాగమము కానంబడియెడి"

ఉదా : వేలుపు + ఆవు = వేలుపు + ట + ఆవు = వేలుపుటావు
సముద్రపు + ఒడ్డు-సముద్రపు + ట్ + ఒడ్డు = సముద్రపుటొడ్డు

4. రుగాగమం :

i. "పేదాది శబ్దంబుల కాలు శబ్దము పరంబగునవుడు కర్మధారయంబునందు రుగాగమంబగు" (బాల-నంధి-30).

ఉదా: పేద + ఆలు = పేదరాలు, బీద + ఆలు = బీదరాలు

ii. "కర్మధారయంబునందత్వసంబులకాలు శబ్దము వరంబగునవు డత్వంబునకుత్వంబును రుగాగమంబునగు" (బాల-నంధి-31).

ఉదా : ధీర + ఆలు = ధీరురాలు, గుణవంత + ఆలు = గుణవంతురాలు.

5. అలిగాగమం :

"అంద్వాదులకలిగాగమంబు సమానంబునందగు" (బాల-నంధి-44). అందుమున్నగువానికి సమాసములందు 'అలి' ఆగమం అవుతుంది

ఉదా : నాయందు+కరుణ-నాయందు+అలి+ కరుణ+ నాయందలి కరుణ

ఇందున్ + జనులు = ఇందలిజనులు, ఎందున్+వారు = ఎందలివారు.

6. పుగాగమం :

"తామరకాకుపరంబగునపుడు పుగాగమంబగు" (ప్రౌఢ-సంధి-8).

ఉదా: తామర + ఆకు = తామర + ప్ + ఆకు తామరపాకు, "తామర" శబ్దానికి "ఆకు" శబ్దం పరమగునపుడు పుగాగమమవుతుంది. పుక్ + ఆగమం = పుగాగమం.

7. ముగాగమం :

"ధ్వన్యనుకరణ శబ్దములకనుధాతువు పరంబగుచో గొన్నియెడల "ము" గాగమంబగు" (ప్రౌఢ-సంధి-19).

ఉదా.: కలకల+అని= కలకలమని, సలసల+అని= సలసలమని.

8. దుగాగమం :

"యుష్మదస్మదాత్మార్థకం బులకుత్తరవదంబు పరంబగునపుడు దుగాగమంబు విభాషనగు" (బాల-సమాన-11).

ఉదా : నీ + కరుణ = నీదుకరుణ, నీకరుణ, నా + నేరిమి నాదునేరిమి, నానేరిమి, తన + రూపు = తనదురూపు, తనరూపు

III. ఆదేశసంధులు :

తెలుగు పదాల్లో సంధి జరిగేటప్పుడు కొన్ని అక్షరాలు తొలగి, దాని స్థానంలో మరికొన్ని అక్షరాలు చేరుతాయి. దీనిని ఆదేశం (New Phoneme Replacing Another) అంటారు. తెలుగు భాషలో కచటతపలకు గజడదబలు, గసడదవలు ఆదేశమవడం వుంది.

1. గనడదవాదేశం :

i. "ప్రథమ మీది పరుషములకు గనడదవలు బహుళంబుగానగు " (బాల-సంధి-13).

ఉదా.: వాడు + కొట్టె = వాడుగొట్టె, వాడుకొట్టె, అప్పుడు + చనియె=

అప్పుడు సనియె, అప్పుడు చనియె, నీవు+ టక్కరివి = నీవుడక్కరివి, నీవుటక్కరివి, మీరు + తలఁడు = మీరు దలఁడు, మీరు తలఁడు, వారు + పోరు= వారువోరు, వారుపోరు.

కళలైనక్రియా పదములమీద సహితం పరుషములకు గసడదవలు వస్తాయి.

ఉదా: రారు + కదా = రారుకదా, వత్తురు + పోదురు = వత్తురు వోదురు, వత్తురు పోదురు. ఈ రూపాల్లో రారుగదా అనేది సామాన్య వ్యవహారం. వత్తురువోదురు అనేది పండిత కృతం. దేశిపదాలపైన పరుషాది పదాలు పరమైనపుడు గసడదవాదేశం వస్తుంది, కాని దేశిపదాలకు సంస్కృతపరుషాది పదాలు పరమైనపుడు గసడవలలు ఆదేశంగారావు.

ii. "తెనుగులమీది సాంస్కృతిక వరుషములకు గనడదవలు రావు" (బాల-సంధి-14).

ఉదా.: వాడు+కంసారి= వాడుకంసారి, వీడు+చక్రపాణి= వీడుచక్రపాణి, ఆయది+టంకృతి= ఆయదిటంకృతి, అది+ తధ్యము=అదితధ్యము, ఇది + పధ్యము= ఇదిపధ్యము.

iii. "ద్వంద్వంబునం బదంబువయి వరుషములకు గనడదవలగు" (బాల-సంధి-15).

ఉదా: కూర+కాయ=కూరగాయలు. కాలు+చేయి= కాలుసేతులు. టక్కు+ టెక్కు= టక్కుడెక్కులు. తల్లి+తండ్రి = తల్లిదండ్రులు. ఊరు+పల్లె = ఊరువల్లెలు. ఇందులో కూరగాయలు, కాలుసేతులు, తల్లిదండ్రులు అనేవి సామాన్య జనవ్యవహారంలోని రూపాలు టక్కుడెక్కులు, ఊరువల్లెలు అనేవి పండిత వ్యవహారంలోనివి.

iv. "కొన్ని యెడల ద్వంద్వంబునంబదంబు మీఁది చతపలకు సదవలుగానంబడవు" (ప్రౌఢ-సంధి-6).

ఉదా: అందచందములు.

v. "కొన్ని యెడలఁదెనుఁగులమీఁది సాంస్కృతిక కతపలకు గదవలు గానంబడియెడి" (ప్రౌఢ-సంధి-5).

ఉదా.: వీరల్ + కోపించిన = వీరల్గోపించిన, ఇట్లు+తవంబు= ఇట్లుదపంబు, వేయి + పణములు = వేయివణములు

2. **వరళాదేశం :**

"ద్రుత ప్రకృతికముమీది వరుషములకు నరళములగు" (బాల-నంధి-16).

ఉదా: పూచెను + కలువలు= పూచెనుగలువలు, తోచెను + చుక్కలు= తోచెను జుక్కలు, ఇక్కడ పరుషాలకు నరళాదేశం నిత్యంగా వస్తుంది.

3. **వుంప్వాదేశం :**

"కర్మధారయంబున "ము" వర్ణంబునకు పుంపులగు" (బాల-నంధి-32).

ఉదా : నరనము + వచనము= నరనపువచనము, నరనంపు వచనము, విరనము + మాట = విరనపుమాట, విరనంపుమాట, బెల్లము + గారె= బెల్లపుగారె, బెల్లంపుగారె.

4. **ద్విరుక్తటకారాదేశం :**

i. "కుఱు, చిఱు, కడు, నడు, నిడు శబ్దముల ఱడలకచ్చు పరంబగునపుడు ద్విరుక్తటకారంబగు" (బాల-నంధి-12).

ఉదా : కుఱు + ఉసురు= కుట్టుసురు, చిఱు + ఎలుక= చిట్టెలుక, కడు + ఎదుట= కట్టెదుట,నడు + ఇల్లు= నట్టిల్లు, నిడు + ఊరుపు = నిట్టూరుపు

ii. "ఆమ్రేడితంబు పరంబగునపుడు కడాదుల తొలి యచ్చుమీది వర్ణంబులకెల్ల అదంతంబగు ద్విరుక్తటకారంబగు" (బాల-నంధి-40).

ఉదా : కడ + కడ = కట్టకడ, ఎదుట + ఎదుట = ఎట్టయెదుట.

IV. ఇతర నంధులు :

వర్ణాది నంధులు ప్రాతాది నంధులు మొదలైనవి ఈ వర్గీకరణలోనికి వస్తాయి.

భాషా దృష్టితో "నంధిని" నిశితంగా పరిశిలిస్తే ఎన్నో ప్రత్యేక విశేషాలు కనబడుతున్నాయి. ప్రబంధ యుగానికి ముందు "తెలుగు సాహిత్య చరిత్ర" లో నన్నయ యుగం, శివకవి యుగం, తిక్కన యుగం, ఎఱ్ఱన యుగం, శ్రీనాథ యుగం మొదలైన ఐదు యుగాలున్నాయి. ఈ ఐదు యుగాల్లోని భాష

ఇంచుమించు ఒకే రకంగా వుంది. ప్రబంధ యుగం వచ్చేసరికి తెలుగు భాషలో పెను మార్పులు వచ్చాయి. ఎంతగా మార్పులు వచ్చాయంటే ప్రాచీన వ్యాకరణ నియమాల్ని ప్రబంధ కవులు చాలా వరకు పాటించలేదు. అంచేతనే చిన్నయసూరి రాయలయుగాన్ని, అంటే వదహారవ శతాబ్దిని "ఆధునిక యుగం" గా పరిగణించాడు. "బాల వ్యాకరణం" లో ఇలా సూరి, రాయల యుగాన్ని "ఆధునిక యుగం" అని అనడానికి చాలా కారణాలు వున్నాయి. పదకొండవ శతాబ్దంలో నన్నయ వైదిక మత ఉద్ధరణ కోసం నేను మహాభారతం రాస్తున్నాను అని నొక్కివక్కాణించాడు. ఆ తర్వాత వచ్చిన శివకవులు శైవ సాహిత్యానికి ప్రాముఖ్యం ఇచ్చారు. తిక్కన, కవి అయినప్పటికీ ప్రముఖ రాజనీతిజ్ఞుడిలా మనకు కన్పిస్తాడు. హరిహరనాథతత్వాన్ని ప్రవేశపెట్టి రెండు మతాల వారిని ఒక దగ్గర చేర్చి తగవులు లేకుండా సర్దుబాటు చేసిన మహానుభావుడు తిక్కన. ఎర్రన, నన్నయ, తిక్కనల మార్గాన్ని అనుసరించాడు. శ్రీనాథుడు తనముందు కవుల బాటనే పయనించారు. ఈ ఐదు వందల సంవత్సరాల "తెలుగు సాహిత్య చరిత్ర" ను విమర్శనాదృష్టితో విశ్లేషించుకుంటే మత సాహిత్యానికి ఎక్కువ ప్రాముఖ్యం ఇచ్చినట్లు కన్పడుతుంది. ఇలాంటి మత సాహిత్యాన్ని "బ్రేక్" చేసి, నాయికా నాయకులకు ప్రాముఖ్యం ఇచ్చి అనేక ప్రబంధాలు వచ్చాయి. ఈ దృష్టితోనే చిన్నయసూరి ప్రబంధయుగాన్ని "ఆధునిక యుగం" అన్నాడు. ఇది నూటికి నూరుపాళ్ళు నిజం. ప్రబంధయుగాన్ని భాషాపరంగా విమర్శనా దృష్టితో, నిశితంగా పరిశీలిస్తే ప్రబంధయుగం "ఆధునిక యుగమే".

ప్రబంధ కవులు వ్యాకరణ నియమాల్ని పూర్తిగా అనుసరించలేదు. కొత్త కొత్త, వింత వింత, స్వతంత్ర పదప్రయోగాలు చేశారు. రాయలు రాసిన "ఆముక్తమాల్యద" లో క్ష్యార్థకేకార సంధులు, తత్పమాకార సంధులు బాగా కనబడుతున్నాయి. కాసె సర్వప్ప రాసిన "సిద్ధేశ్వర చరిత్ర" లో రకరకాల భాషా వరమైన మార్పులు, వినంధులు, వ్యావహారిక రూపాలు, అన్యదేశ్యపదాలు మాండలిక పదాలు చోటుచేసుకున్నాయి. ఈ ప్రబంధయుగంలో వింత వింత పదాలు కన్పిస్తున్నాయి. అన్యదేశ్యపదాలు ప్రబంధయుగానికి ముందు, తర్వాత కూడా కన్పడుతున్నాయి. అరబ్బీ, ఫార్సీ, తమిళ, కన్నడపదాలు ప్రబంధయుగంలో చోటుచేసుకున్నాయి. వలవలగిలకతో పాటు, నణల శషలు తారుమారయ్యే ప్రయోగాలు, య,వు,వూ,వొ, వోలతో ప్రారంభమయ్యే పదాలు ప్రబంధయుగంలో కనబడుతున్నాయి. ప్రాచీన వ్యాకరణ సంప్రదాయాల్ని ప్రబంధ కవులు పర్యత్ర

వట్టించుకోలేదు. కారణం ప్రబంధకవుల్లో ఆధునిక భావజాలం బాగా చోటుచేసుకోవడమే. ఈ భాషాపరిణామం "తెలుగు సాహిత్య చరిత్ర" లో హర్షించదగ్గ విషయం. ఆహ్వానించదగ్గ విషయం.

చిన్నయసూరి తన "బాల వ్యాకరణం" లో ప్రబంధకవుల ప్రయోగాల్ని పరమ ప్రామాణికంగా తీసుకోలేదు. తన వ్యాకరణంలో ప్రబంధ యుగానికి ముందు కవులు వాడిన ప్రయోగాల్ని ఎక్కువగా ఇచ్చాడు. ఇంకా చెప్పాలంటే కవిత్రయ ప్రయోగాల్ని సూరి అధికంగా వాడాడు. ఈ కవిత్రయంలో నన్నయ ప్రయోగాల్ని మరీ ఎక్కువగా వాడాడు. చిన్నయకు నన్నయ అంటే అభిమానం. వ్యాకర్తలు "ప్రయోగ శరణం వ్యాకరణం" అని అన్నారు. సూరి రానిన బాలవ్యాకరణాన్ని బాగా విశ్లేషిస్తే మనకు అర్థమయ్యేది ఏమిటంటే "నన్నయ ప్రయోగమే చిన్నయకు శరణ్యం" "బాల వ్యాకరణం" లో అక్కడక్కడ తిక్కన ప్రయోగాల్ని అసాధువులు అని కూడా సూరి చెప్పాడు. అనలు "బాలవ్యాకరణం" తెలుగు సాహిత్యం మొత్తానికి అన్వయించదు. ఎనిమిది వందల సంవత్సరాల సంప్రదాయ సాహిత్యానికి మాత్రమే అన్వయిస్తుంది. అది కూడా మొత్తం సాహిత్యానికి కాదు.

చిన్నయసూరి "బాల వ్యాకరణం" లో "అత్తునకు సంధి బహుళంబుగానగు" (సంధి-4) అని చెప్పాడు. ఈ సూత్రం కింద వికల్పరూపాలనూ, సంధి రాని రూపాలనూ కూడా ఉదాహరణగా ఇచ్చాడు.

చిన్నయసూరి రామయ్య, లక్ష్మమ్మ మొదలైన రూపాల్ని తన "బాలవ్యాకరణం" లో సాధించలేదు. ఇలాంటి శబ్దాలకు తప్పనిసరిగా సంధి జరిగి తీరుతుంది. ఇందులో అనుమానం లేశమైనా లేదు. నిత్య సంధుల్ని సాధించడానికి బహుజనపల్లి సీతారామాచార్యులు "ప్రౌఢ వ్యాకరణం" లో శ్లేషతావాచకంబులగు నార్యాంబాద్యర్థక శబ్దంబులు పరంబులగుచో నన్నియచ్చులకును సంధి నిత్యము" (సంధి-1) అని సూత్రించాడు.

సమానగతాలైన అమ్మ, అక్క, అన్న మొదలైన శబ్దాల్లో ఒక్కొక్కప్పుడు ద్విత్వం పోతుంది. ఇలాంటి శబ్దాలు ప్రబంధకవులు ప్రయోగించారు.

ఉదా :

లక్ష్మమ

(తెనాలి రామకృష్ణుడు - పాండురంగమహాత్మ్యం-1-24)

గౌరమా

(తెనాలి రామకృష్ణుడు - ఉద్భటారాధ్య చరిత్రం-3-327)

కృష్ణమా

(చరిగొండ ధర్మన్న - చిత్ర భారతం-పీఠిక-19)

చిన్నయసూరి "బాలవ్యాకరణం" (అత్తునకు నంధి బహుళంబుగానగు-సంధి-4) ప్రకారం తామరాకు = తామర+ఆకు అని కావాలి. అయితే పదహారవ శతాబ్ది ప్రబంధ సాహిత్యంలో కొన్నిచోట్ల "తామరపాకు" అని "పు" ఆగమంగా కన్పిస్తుంది.

ఉదా :

తామరపాకు = తామర + ఆకు

(శ్రీకృష్ణదేవరాయలు - ఆముక్త మాల్యద - 3-82)

తామరపాకుల మీద

(పొన్నెకంటి తెలగనార్యుడు - యయాతి చరిత్రం-4-9)

తామరపాకులన్

(అద్దంకి గంగాధరకవి-తపతీసంవరణోపాఖ్యానం-3-10)

తామరకు ఆకుపరమైనప్పుడు సంధిరాక యడాగమం వచ్చిన రూపాలు కూడా ప్రబంధ సాహిత్యంలో కన్పడుతున్నాయి.

ఉదా :

తామరయాకు

(తెనాలి అన్నయ = సుదక్షిణా పరిణయం-3-164)

తెనాలి రామకృష్ణుడు రాసిన "పాండురంగమాహాత్మ్యం" లో "చింతయాకు" అనే ప్రయోగం వుంది.

చింతయాకంతైనన్

(తెనాలి రామకృష్ణుడు-పాండురంగమాహాత్మ్యం-4-225)

పదహారవ శతాబ్ది ప్రబంధాల్లో సంధి జరిగిన రూపాలు కూడా కన్పిస్తున్నాయి.

చింతాకు

(తెనాలి రామకృష్ణుడు-పాండురంగమాహాత్మ్యం-5-39)

బాలవ్యాకరణంలో సంధి పరిచ్ఛేదం నాలుగో సూత్రంలో వృత్తి వాక్యంలో "బహుళ గ్రహణము చేత స్త్రీవాచక, తత్పమ, సంబోధనాంతములకు సంధి లేదు" అని చిన్నయ సూరి చెప్పాడు. అయితే పదహారవ శతాబ్దంలోని ప్రబంధాల్లో స్త్రీ వాచక, తత్పమ, సంబోధనాంతాలకు సంధి కన్పిస్తుంది.

1. స్త్రీ వాచకాలపై వంధిరావడం :

ఉదా :

కొమ్మ + అంచున్ = కొమ్మంచున్

(రామరాజ భూషణుడు-వసుచరిత్ర-6-65)

చింతలమ్మ + అను = చింతలమ్మను

(తాళ్ళపాక చినతిరువేంగళానాధుడు-అన్నమాచార్యచరిత్రం-పు-6)

భద్రాంగన + అప్పుడు = భద్రాంగనప్పుడు

(పచ్చకప్పురపు తిరువేంగళరాజు-చొక్కనాధ చరిత్ర-పు-224)

2. తత్పమ పదాలపై వంధి రావడం :

ఉదా :

చేప్ప + ఉడిగె = చేప్పుడిగె

-(శ్రీకృష్ణదేవరాయలు-ఆముక్త మాల్యద-4-118)

చండవర్మ + అనువాడు = చండవర్మనువాడు

(కాసెనర్వప్ప-సిద్ధేశ్వరచరిత్రం-పు-29)

దూత + అని = దూతని

(నంకుసాల నృసింహకవి-కవికర్ణ రసాయనం-2-128)

3. వంబోధవాంతాలపై వంధి రావడం :

ఉదా :

చలమేలమ్మ + అని = చలమేలమ్మని

(రామరాజ భూషణుడు-వసుచరిత్ర-6-80)

అయ్యమ్మంచు

(తెనాలి రామకృష్ణుడు - ఘటికాచల మాహాత్మ్యం-2-24)

పాతకులారని

(శ్రీకృష్ణదేవరాయలు - ఆముక్తమాల్యద-7-13)

చిన్నయసూరి "బాలవ్యాకరణం" లో ఇకారసంధులు గూర్చి చెపుతూ - "క్ష్వార్థంబైన యిత్తునకు సంధిలేదు" (సంధి-8) అని చెప్పాడు. అయితే ప్రబంధ కవులు సంధి నియమాల్ని పాటించలేదు. ప్రబంధ సాహిత్యంలో క్ష్వార్థక "ఇ" కారంపై సంధి చేయడం రెండు విధాలుగా కనబడుతుంది.

i. "ఇ" కారంపై "ఇ" కారం వచ్చినచోట్ల సంధి చేయడం ఒక విధానం.

ii. "ఇకారం" పై ఇతర అచ్చులు చేరేటప్పుడు సంధి చేయడం రెండో విధానం. పై రెండు ఇకార సంధుల్లో మొదటి విధానాన్ని కొంతమంది పండితులు ఆమోదించారు.

"ఇ ప్రత్యయాంతా వ్యయంబునకు సంధియుఁజూపబ్బెడి" (సంధి-2) అని బహుజనపల్లి సీతారామాచార్యులు "ప్రౌఢవ్యాకరణం" లో చెప్పాడు. ఉదాహరణగా అందిమ్మను, వెఱచిట్లంబుధి, చెట్ట వట్టిపుడు (చెట్టవట్టి + ఇపుడు) మొదలైన ప్రయోగాలు ఇచ్చాడు.

ప్రబంధ సాహిత్యంలో పైన చెప్పిన రెండు రకాల సంధులు కన్పిస్తున్నాయి.

i. "ఇ" కారానికి "ఇ" కారం పరమైనప్పుడు సంధి వచ్చే రూపాలు.

ఉదా :

కదలి + ఇటు = కదలిటు

(పచ్చకప్పురపు తిరువేంగళరాజు-చొక్కనాథ చరిత్ర-పు-113)

ఎగసి + ఇల = ఎగసిల

(సంకుసాల నృసింహకవి-కవికర్ణ రసాయనం-2-81)

ఈదీది

(ధూర్జటి- శ్రీకాళహస్తీశ్వర మాహాత్మ్యం-2-154)

సేవించీశ్వర

(తెనాలిరామకృష్ణుడు- ఉద్భటారాధ్యచరిత్రం-3-315)

గ్రహించిపుడు

(మాదయ్యగారి మల్లన-రాజశేఖర చరిత్రం-4-129)

ii. క్వార్థకేకారానికి ఇతర అచ్చులు పరమైనప్పుడు సంధి జరిగే రూపాలు.

ఉదా :

మండి + ఆడగ = మండాడగ

(పొన్నెకంటి తెలగనార్యుడు- యయాతి చరిత్రం-3-16)

చెప్పి + అంప = చెప్పంప

(తరిగొండ ధర్మన్న - చిత్రభారతం-6-79)

దూరి + అటుబోవ = దూరటుబోవ

(కాసె సర్వప్ప - సిద్ధేశ్వర చరిత్రం-పు-57)

కూడి + ఆడు = కూడాడు

(తెనాలి రామకృష్ణకవి-పాండురంగమాహాత్మ్యం-2-95)

"బాలవ్యాకరణం" లో "కుఱు" చిఱు, కడు, నడు, నిడు శబ్దముల అ, డల కచ్చు పరంబగునప్పుడు ద్విరుక్తటకారంబగు" (సంధి-12) అని చెప్పాడు

చిన్నయసూరి. దీనికి ఉదాహరణగా చిఱు+ఎలుక = చిట్టెలుక అని విభజించాడు. బహుజనపల్లిసీతారామాచార్యులు "ప్రౌఢ వ్యాకరణం" లో ఈ సూత్రాన్ని సవరిస్తూ "చిట్టడవిచిట్టి" (సంధి-4) అని సూత్రం చెప్పాడు. ప్రౌఢవ్యాకర్త "చిఱు" శబ్దంకాదు "చిట్టి" శబ్దమే అని చూపించాడు. అంతేకాక వీటికి సంధి నిత్యం అని కూడా చెప్పాడు.

పదహారవ శతాబ్దంలోని ప్రబంధాల్లో చిట్టములు, చిట్టంటు, చిట్టూట లాంటి పదాలు కన్పిస్తున్నాయి.

ఉదా :

చిట్టంటు

(పింగళి సూరన-కళాపూర్ణోదయము-7-155

చిట్టాముదంబు

(ధూర్జటి-శ్రీకాళహస్తీశ్వర మాహాత్మ్యం-3-27)

చిట్టములు

(అల్లసాని పెద్దన-మనుచరిత్ర-3-120)

"చిట్టి" శబ్దానికి హల్లుపరమైతే ద్విత్వానికి లోపం కన్పిస్తుంది. ద్విత్వం లోపించిన రూపాలే ఎక్కువగా కనబడుతున్నాయి.

i. ద్విత్వ సహిత రూపాలు :

ఉదా :

చిట్టిబొట్లు ధరించిరి.

(తెనాలి రామకృష్ణుడు-పాండురంగమాహాత్మ్యం-3-74)

II. ద్విత్వ రహిత రూపాలు :

ఉదా :

చిటిపొటి

(తెనాలి అన్నయ-సుదక్షిణా పరిణయం-3-19)

చిటిబొట్టు

(మాదయ్యగారి మల్లన - రాజశేఖర చరిత్రం-2-144)

చిటితాళములు

(శ్రీకృష్ణదేవరాయలు-ఆముక్తమాల్యద-6-6)

చిన్నయసూరి "ప్రథమ మీఁది వర్ణములకు గసడదవలు బహుళముగానగు" (సంధి-13) అని చెప్పాడు. ప్రబంధ సాహిత్యంలో అక్కడక్కడ గసడదవలకు మారుగా ప్రథమ మీద సరళాదేశం రావడం వుంది.

ఉదా :

ప్రజల్ + పొగడ = ప్రజల్పొగడ

(కందుకూరి రుద్రకవి - నిరంకుశోపాఖ్యానం-4-48)

ప్రస్తుతుల్ జేసి

(పచ్చకప్పురపు తిరువేంగళరాజు-చొక్కనాథ చరిత్ర-వు-287)

బహుజనపల్లి వారి ప్రౌఢ వ్యాకరణం ప్రకారం కొన్ని చోట్ల ద్వంద్వ సమాసంలో పదం మీది చ,త,వ,లకు, సదవలు రావు. "కొన్ని యెడల ద్వంద్వబునం బదంబుమీఁది చ,త,వలకు సదవలు గానంబడవు(ప్రౌఢ-సంధి-6)"

ఉదా :

దవ్వు చేరువల

(అల్లసాని పెద్దన -మనుచరిత్ర -4-115)

రాకపోకల

(తెనాలి రామకృష్ణుడు - పాండురంగ మాహాత్మ్యం-3-40)

ఊరువల్లె

(ధూర్జటి-కాళహస్తీశ్వర మాహాత్మ్యం-4-66)

కందుకూరి రుద్రకవి రాసిన "నిరంకుశోపాఖ్యానం" లో ద్వంద్వ సమాసంలో పదం మీద "న" కారానికి మారుగా సరళాదేశం కన్పిస్తుంది.

ఉదా : అక్కజెల్లెండ్రు (2-28)

చిన్నయసూరి "కర్మధారయంబులందుత్తున కచ్చువరంబగునవుడు టుగాగమంబగు" (సంధి-28) అని చెప్పాడు. పదహారవ శతాబ్ది ప్రబంధంలో "టు" గాగమం రాని రూపాలు కూడా కన్పిస్తున్నాయి.

ఉదా :

సమీప పూరనె

(శ్రీకృష్ణదేవరాయలు - ఆముక్తమాల్యద-6-82)

వట్టపేనుఁగు

(పింగళి సూరన-కళాపూర్ణోదయం-8-31)

వట్టపేనుంగు

(ముక్కు తిమ్మన - పారిజాతాపహరణం-3-38)

గారావల్లుని

(మాదయ్యగారి మల్లన- రాజశేఖర చరిత్ర-3-168)

బాలవ్యాకరణ కర్త "కర్మధారయంబులందు మువర్ణకంబునకుఁబుంపులగు" (నంధి-32) అని చెప్పాడు. ప్రబంధ సాహిత్యంలో కర్మధారయంలో "ము" వర్ణానికి "పుంపు" లు రావి రూపాలు వున్నాయి.

వట్టపేనుంగు

(తెనాలి అన్నయ- సుదక్షిణా పరిణయం-5-110)

మదమేనుఁగు

(కాసెనర్వప్ప-సిద్ధేశ్వరచరిత్రం-పు-34)

ఇక్కడ "పు" ఆగమమూ, "టు" ఆగమమూ రెండూ రాలేదు. ప్రబంధకవులు స్వేచ్ఛగా పదాల్ని ప్రయోగించారని అనడానికి ఇది ప్రబల నిదర్శనం.

చిన్నయసూరి "షష్ఠీ నమానంబునందుకారబుకారంబుల కచ్చు పరంబగునపుడు నుగాగమంబగు" (నంధి-34) అని చెప్పాడు. అయితే ప్రబంధ సాహిత్యంలో "ను"గాగమం రాని రూపాలు కూడా కన్పిస్తున్నాయి.

బహుజనవల్లివారు "ప్రౌఢవ్యాకరణం" లో "ను"గాగమానికి లోపం కలుగుతుందని చెప్పి, కళాపూర్ణోదయం, పాండురంగమాహాత్మ్యం నుండి మాత్రమే ఉదాహరణలు ఇచ్చారు. ఇతర ప్రబంధాల్లో కూడా ఇలాంటి రూపాలు కన్పిస్తున్నాయి.

ఉదా :

రాజండన్

(పొన్నెగంటి తెలగనార్యుడు-యయాతిచరిత్రం-2-27)

గట్టురాజల్లుఁడు

(అయ్యలరాజు రామభద్రకవి-రామాభ్యుదయం-పీఠిక-43)

సోమదేవ రాజావులు

(కాసెసర్వప్ప - సిద్ధేశ్వర చరిత్రం-పు-31)

బాలవ్యాకరణ కర్త "ఉదంత మగు తదర్మార్థ విశేషణంబున కచ్చుపరంబగునపుడు నుగాగమంబగు" (సంధి-33) అని అన్నాడు. ఉదంతతద్ధర్మార్థ విశేషణానికి అచ్చుపరమైతే "ను"గాగమం రాని రూపాలు కూడా వున్నాయి.

ఉదా :

నిగుడంబుజము

(తెనాలిరామకృష్ణుడు-ఘటికాచల మాహాత్మ్యం-2-69)

చిందమృతంబు

(ధూర్జటి-శ్రీకాళహస్తీశ్వర మాహాత్మ్యం-2-135)

ఉదంత తద్ధర్మార్థ విశేషణానికి అచ్చుపరమైనప్పుడే కాక, హల్లు పరమైనప్పుడు కూడా "ను" గాగమం కన్పిస్తుంది ప్రబంధ సాహిత్యంలో.

ఉదా :

చీరుంగాయలున్

(శ్రీకృష్ణదేవరాయలు-ఆముక్తమాల్యద-1-82)

మించుంబ్రాయపు

(అల్లపాని పెద్దన-మనుచరిత్ర-6-77)

అమరుందుమ్మెదచాలు

(రామరాజభూషణుడు-వసుచరిత్ర-2-72)

పోలుందెలనాకులన్

(తెనాలిరామకృష్ణుడు-పాండురంగమాహాత్మ్యం-1-26)

చిన్నయసూరి బాలవ్యాకరణసూత్రాలకు లక్ష్యాల్ని (ఉదాహరణలు) చూపే సందర్భాల్లో ప్రయోగాల్ని ప్రమాణాలుగా చూపించాడు. అయితే ఆ ఉదాహరణలు ఏ ప్రబంధాల్లో వున్నాయో, ఎక్కడున్నాయో, కవి ఎవరో చిన్నయసూరి ఇవ్వలేదు. ఉదాహరణలు ఇవ్వడం వరకు మాత్రమే దృష్టి పెట్టుకున్నాడు కాని, ఏ ప్రబంధాల్లో వున్నాయో చెప్పలేదు. అందువల్ల "బాలవ్యాకరణం" లోని ప్రయోగాలు ఏ గ్రంధం ఆధారంగా ఇచ్చాడో చెప్పడం చాలా కష్టం.

ఉదా :

గతానుగతికోలోకో

(పింగళిసూరన - కళాపూర్ణోదయం-7-110)

దుర్బలస్య బలం రాజాయనవినవే

(అల్లసాని పెద్దన-మనుచరిత్ర-4-74)

పేరురము

(తరిగొండ ధర్మన్న - చిత్ర భారతం-4-56)

పేరురంబున

(తెనాలి రామకృష్ణుడు-ఉద్భటారాధ్య చరిత్రం-2-121)

ఇట్టింకులింక

(శ్రీకృష్ణదేవరాయలు-ఆముక్తమాల్యద-4-43)

తుత్తుమురాడివచ్చు

(మాదయ్యగారి మల్లన-రాజశేఖర చరిత్ర-2-39)

తుత్తుమురుగ

(ధూర్జటి-శ్రీకాళహస్తీశ్వర మాహాత్మ్యం-2-130)

ప్రబంధ సాహిత్యంలో వినంధులు కూడా చోటుచేసుకున్నాయి.

వల్లభుండు అని ప్రతాపరుద్రునకెరింగించిన

(కాసె సర్వప్ప-సిద్ధేశ్వర చరిత్రం-పు-166)

ప్రావీణ్యంబగుదానముల్ ఒనగ

(తెనాలి రామకృష్ణుడు - ఉద్భటారాధ్యచరిత్రం-3-315)

గతానుగతికోలోకో

(కాసె సర్వప్ప-సిద్ధేశ్వర చరిత్రం-పు-97)

పై భాషావిశేషాల్ని బాగా పరిశీలిస్తే ప్రబంధ కవులు వ్యాకరణ నియమాల్ని నడలించి స్వేచ్ఛగా, స్వతంత్రంగా అనేక కొత్త ప్రయోగాలు ప్రవేశపెట్టారని చెప్పకతప్పదు. భాషకు మార్పు అనేది సహజ లక్షణం. ప్రపంచంలో మార్పు కాని భాషంటూ ఏదీ లేదు. తెలుగు సాహిత్యంలో కాలానుగుణంగా భాషా పరిణామంచోటుచేసుకుంది. ఈ పరిణామం "ప్రబంధ సాహిత్యం" లోమరీ ఎక్కువగా కన్పిస్తుంది. పండితలోకం, వ్యాకర్తలు ఈ విషయాన్ని గమనించాలి.

ఆధునిక యుగంలో సంధి :

చిన్నయసూరి చెప్పిన సంధినియమాలకు భిన్నమైన రూపాలు ఆధునిక కావ్యాల్లో కూడా బాగా కన్పిస్తున్నాయి.

ఉదా: చొక్కన మింట్లు - కట్టా వరదరాజు రామాయణం

పనసాకు సందిరి
వెండుంగరము
తనిచ్చ,
దానిల్ల — హంసవింశతి

అనవలనంటి, గారెరుగవ-విజయవిలాసం, అనర్ఘ రాఘవం.

ఈ కిందివదాల్లో జరిగిన పదమధ్య సంధి విశేషంగా కన్పిస్తుంది.

ఉదా :

రెన్నాళ్ళుతిరుమ
బంట్రోతు — కట్టావరదరాజు రామాయణం

తెప్పరిల్లి - ఉత్తర రామాయణం

ఆధునిక తెలుగులో సంధికార్యాలు జరిగేటప్పుడు స్వరలోపమూ, దాని ఫలితంగా దగ్గరగా వచ్చిన వ్యంజనాల్లో సమీకరణాది మార్పులు జరుగుతాయి.

* స్వరాదిప్రత్యయం పరమైనప్పుడు సంధికి వికల్పత లేదు.

ఉదా : మూర + ఎడు = మూరెడు

వచ్చింది + ఆ = వచ్చిందా

* దగ్గరగా వచ్చిన రెండు అచ్చుల్లో పూర్వాచ్చులోపిస్తుంది.

ఉదా : ఆయశ + ఎదురు = ఆయశెదురు

వారు + ఉన్నారు = వారున్నారు.

* దీర్ఘ స్వరాంతరూపాలకు తాలవ్యాచ్చులు పరమైతే 'య' ఆగమం ఓష్ఠ్యాచ్చులు పరమైతే 'వ' ఆగమం వస్తాయి.

ఉదా : మా + ఇల్లు = మాయిల్లు

మా + ఊరు = మావూరు

* పూర్వ వ్యంజనం మూర్ధన్యమై పరవ్యంజనం దంతమూలీయ మైనప్పుడు మధ్యస్వరం లోపిస్తుంది.

ఉదా : మూట + లో = మూట్లో

వాడి + ని = వాణ్ని

* రెండు నమవ్యంజనాల మధ్య సమీకరణం జరుగుతుంది.

ఉదా : చేప + పిల్ల = చేప్పిల్ల

పిరికి + గుండె = పిరిగ్గుండె

నలలు మూర్ధన్య వర్ణ సంయోగంలో మూర్ధన్య వర్ణాలుగా మారుతాయి.

ఉదా : వేడి + నీళ్ళు = వేణ్ణీళ్ళు

* పూర్వ వ్యంజనం 'ల' 'న' ల్లో ఒకటై పరవ్యంజనందంత్య దంత మూలీయ, తాలవ్య మూర్ధన్య వర్ణాల్లో ఒకటైనప్పుడు మధ్యస్వరం లోపిస్తుంది.

ఉదా : కాలి + తో = కాల్తో
నూనె + తో = నూన్తో
తల + నూనె = తల్నూనె
మన + లో = మన్లో

ద్విరుక్త వ్యంజనం ఇంకో వ్యంజనం ముందు అద్విరుక్త మవుతుంది. బహువచనాది ప్రక్రియలో స్వరలోపం వల్ల ఈ రకంగా ఏర్పడటం జరుగుతుంది.

ఉదా : చెట్ట్ + లు = చెట్లు

"ఆధునిక ప్రామాణికాంధ్ర వ్యాకరణం"లో వజ్ఝల వేంకటేశ్వర్లుగారు, "వ్యావహారిక భాషా వ్యాకరణం"లో వడ్లమూడి గోపాలకృష్ణయ్యగారు, 'తెలుగు వాక్యం'లో ఆచార్య చేకూరి రామారావుగారు ఆధునిక యుగంలో సంధి జరిగే అనేక తీరుల్ని గూర్చి విపులంగా వివరంగా విశ్లేషణాత్మకంగా తెలియజేశారు.

3. ద్రావిడభాషల్లో సంధి :

ద్రావిడభాషల్లో పరరూపసంధి వుంది. ఆర్యభాషల్లో సవర్ణదీర్ఘ, గుణ వృద్ధి, యణాదేశ మొదలైన సంధులు వున్నాయి. ఈ సంధులు ద్రావిడ భాషల్లో లేవు "య" డాగమ సంధి ద్రావిడ భాషల్లో వుంది. "య" డాగమ సంధి ద్రావిడ భాషల స్వంతం అనే విషయాన్ని మనం మరచిపోకూడదు. "య"డాగమసంధి ఆర్యభాషల్లో లేదు. ద్రావిడ భాషల్లో సంధి జరిగేటప్పుడు "య" కార "వ" కారాలు ఆగమాలుగా వస్తాయన్న విషయం మనం గుర్తుంచుకోవాలి. విసంధి ద్రావిడ భాషల లక్షణం కాదు.

ద్రావిడ భాషల్లో సంధి సాధారణంగా పరరూప సంధి.

తెలుగు :

ఉదా : వాడు + ఎక్కడ = వాడెక్కడ

తమిళం :

ఉదా : ఆమ్బు + అదు = అమ్బుదు
ఆదు + ఎన్న = ఆదెన్న
వాగ + ఎన = వాగెన

కన్నడం :

ఉదా : మాతు + అమ్ = మాతమ్

మాతిన + ఒళ్ = మాతినొళ్

క్రమదె + ఆయు = క్రమదాయు

ద్రావిడభాషల్లో రెండు అచ్చులమధ్య సంధి జరిగే పద్ధతి ఇది. సంస్కృత భాషలో స్వర, హల్సంధులు రెండూ వున్నాయి.

1. స్వరసంధులు :

సవర్ణదీర్ఘసంధి :

ఉదా : కవి + ఇంద్రుడు = కవీంద్రుడు

గుణసంధి :

ఉదా : చంద్ర + ఉదయం = చంద్రోదయం

వృద్ధిసంధి :

ఉదా : ఏక + ఏక = ఏకైక

యణాదేశసంధి :

ఉదా : అతి + ఆశ్చర్యం = అత్యాశ్చర్యం

అయవాయావాదేశ సంధి :

ఉదా : నై + అకః = నాయకః

2. హల్సంధులు :

అనునాసికసంధి :

ఉదా : వాక్ + మయ = వాఙ్మయ

విసర్గసంధి :

ఉదా : తపః + సాధనం = తపస్సాధనం

శ్చుత్వసంధి :

ఉదా : సత్ + చరిత్ర = సచ్చరిత్ర

జశ్త్వసంధి :

ఉదా : వాక్ + అధిపతి = వాగధిపతి

సంస్కృత భాషలో వున్న సవర్ణదీర్ఘ, గుణ, వృద్ధి, యణాదేశ మొదలైన సంధులు ద్రావిడ భాషల్లో లేవు. అయితే సంస్కృతభాష నుంచి అనేక పదాలు తెలుగు, కన్నడ, మలయాళ భాషల్లో ప్రవేశించాయి. ఇలా సంస్కృత పదజాలం ద్రావిడభాషల్లోకి రావడానికి అనేక కారణాలు వున్నాయి. ద్రావిడ భాషల్లో సంస్కృత భాషా పదాల కలయికతో సంస్కృత భాషలోని సంధి విధానమే ఈ భాషల్లో కూడా చోటుచేసుకుంది. సంస్కృత భాషలోని సంధుల్ని ఈ భాషల్లో కూడా చెప్పుకోవలసిన అవసరం తప్పనిసరిగా ఏర్పడింది. అయితే తమిళ భాషలో పైనచెప్పిన సవర్ణదీర్ఘ, గుణ, వృద్ధి, యణాదేశాది సంధులు లేవు. ద్రావిడభాషల్లో ప్రధాన భాషలైన తెలుగు, కన్నడం, మలయాళ భాషల్లో సంస్కృత సంధులు వుండడానికి కారణం ఆయా భాషల వ్యాకర్తలు తమ తమ వ్యాకరణాల్ని సంస్కృత వ్యాకరణ నియమాల్ని, పద్ధతుల్ని, సూత్రాల్ని తు.చ తప్పకుండా అనుసరించారు. ఆచరించారు. అయితే తమిళ భాషలో సంస్కృత సంధులు లేకపోవడానికి కారణం వుంది. తమిళ భాషలో మొట్టమొదటి వ్యాకరణం "తొల్కాప్పియం". ఈ వ్యాకరణానికి మూలం "ఇంద్రవ్యాకరణం". ఈవ్యాకరణంలో తమిళ వ్యాకర్తలు సంస్కృత వ్యాకర్తల్ని అనుసరించలేదు. వ్యాకరణ విషయంలోనే కాక ప్రతీ విషయంలో కూడా ఇతర ద్రావిడభాషల వారికంటే తమిళులు స్వంతంగా ఆలోచిస్తారనే దానికి ఇది ప్రబల ఉదాహరణ.

దక్షిణ భాషలైన ద్రావిడ భాషలన్నింటికీ వున్న వ్యాకరణాల్లో చాలా ప్రాచీనమైంది తమిళభాషలోని "తొల్కాప్పియం" ఈ వ్యాకరణాన్ని రాసినవాడు తొల్కాప్పియనార్. ఇతని కాల నిర్ణయంలో భాషావేత్తల్లో భిన్నాభిప్రాయాలు చోటుచేసుకున్నాయి. తెలుగు భాషలో మొట్టమొదటి వ్యాకరణం "ఆంధ్ర శబ్ద చింతామణి" ఈ వ్యాకరణ కర్త విషయంలో కూడా భాషా శాస్త్రవేత్తలలో అభిప్రాయ భేదాలు చోటు చేసుకున్నాయి. కన్నడ భాషలో మొదటి వ్యాకరణం నాగవర్మ (1150ప్రాతం) రాసిన "కర్ణాటక భాషా భూషణం. మలయాళంలో మొదటి వ్యాకరణం లీలాతిలకం (14వ శతాబ్దం). తెలుగు, కన్నడం, మలయాళ భాషల్లో వచ్చిన మొదటి వ్యాకరణాలు సంస్కృత వైయాకరణుల పద్ధతుల్లో జరిగింది. "తొల్కాప్పియం"లో సంస్కృత ప్రభావంలేదు. పాణిని ప్రభావం అంతకన్నా లేదు. తమిళం ప్రత్యేకత ఇది.

తొల్కాప్పియంలో 1600 సూత్రాలు మూడు అధికారాల్లో వున్నాయి. ఒకటి ఎళుత్తిదికారం (వర్ణాధికారం) రెండు చొల్లదికారం (పదాధికారం) మూడు పొరుళదికారం (అర్థాధికారం, 'ఎళుత్తదికారం" లో 480 సూత్రాలు తొమ్మిది విభాగాల్లో వున్నాయి. మొదటి రెండు విభాగాల్లో తమిళ ధ్వనులు, వాటి ఉచ్చారణ విధానం, పదంలో వివిధ స్థానాల్లో ధ్వనులు వుండడంలోనియమాలు వున్నాయి. చివరి ఆరు విభాగాల్లో సంధి గూర్చి వర్ణించబడింది. "చొల్లదికారం"లో 460 సూత్రాలు తొమ్మిది విభాగాల్లో వున్నాయి. వాటిలో మొదటి నాలుగింటిలో వాక్య నిర్మాణమూ, చివరి అయిదింటిలో పద నిర్మాణమూ చోటు చేసుకున్నాయి. "పొరుళదికారం" అలంకారశాస్త్రం, ఛందస్సు మొదలైన వాటికి సంబంధించింది. భాషావేత్తలు "తొల్కాప్పియం" లో పద నిర్మాణానికన్నా వాక్యనిర్మాణానికి ఎక్కువ ప్రాధన్యం ఇవ్వబడిందని అభిప్రాయపడ్డారు.

తెలుగు భాషలో "అ" కారానికి అచ్చు పరమైనప్పుడు సంధి జరగనిచో "య"డాగమం వస్తుంది.

తెలుగు :

1. సంధిజరిగేటప్పుడు వచ్చే రూపాలు

   ఉదా : రాముడు + అతడు = రాముడతడు

   మనము + ఉంటిమి = మనముంటిమి

2. సంధిజరగనప్పుడు వచ్చే రూపాలు

   ఉదా : మా + అమ్మ = మా + య్+ అమ్మ = మాయమ్మ

   మీ + ఇల్లు = మీ + య్+ ఇల్లు = మీయిల్లు

   మా + ఊరు = మా + య్+ ఊరు = మాయూరు

తెలుగు భాషలో స్వర వంధులు, హల్సంధులు, నమాన సంధులు మొదలైనవి అనేకం చోటుచేసుకొన్నాయి.

i. **వ్వరవంధులు :**

తెలుగు భాషలో పదాలన్నీ చాలా వరకు అజంతాలు, కాబట్టి స్వరసంధికే ఎక్కువ ప్రాధన్యం ఇవ్వబడింది.

ఉదా : మేన + అత్త = మేనత్త, మేనయత్త

మఱి + ఏమి = మఱేమి, మఱియేమి

ii. హల్సంధులు :

ఉదా : వాడు + కొట్టె = వాడు గొట్టె (గసడదవాదేశ సంధి)

పూచెను + కలువలు = పూచెన్గలువలు
పూచెంగలువలు
పూచెఁగలువలు
} ద్రుతసంధి

iii. నమాన వంధులు :

ఉదా : తేనె + ఈగ = తేనె టీగ (ట్ - ఆగమం)

వియ్యము + అలు = వియ్యపురాలు (పు - ఆదేశం, రుక్- ఆగమం)

తెలుగు భాషలోనూ ఇతర ద్రావిడ భాషల్లోనూ విసంధి రూపాలు వుండవు.

తెలుగు భాషలో వలె తమిళ, కన్నడ భాషల్లో "అ" కారానికి అచ్చుపరమైనప్పుడు సంధి జరగనిచో "య"డాగమమేకాక "వ" ఆగమంగా కూడా వస్తుంది. తమిళ, కన్నడ భాషల్లో "వ" ఆగమం రావడం ప్రత్యేకం

తమిళం :

1. సంధిజరిగేటప్పుడు వచ్చే రూపాలు

ఉదా : అదు + ఎన్న = అదెన్న

అమ్ము + అదు = అమ్మదు

2. సంధిజరగనప్పుడు వచ్చే రూపాలు

ఉదా : కరి + యన్ = కరియన్

చే + ఆగమ్ = చేయగమ్

అ + యాళ్ = అవ్యాళ్

అ + ఆడై = అవ్వాడై

అ + ఇలై = అవ్ ఇలై

మక + ఇన్ + కై = మకవ్ ఇన్ కై

చే + ఎఱి = చేవెఱి

పలా + ఇన్ = పలావిన్

కన్నడం :

1. సంధిజరిగేటప్పుడు వచ్చే రూపాలు

ఉదా : మాతు + అమ్ = మాతమ్

క్రమదె + ఆము = క్రమదాము

2. సంధిజరగనప్పుడు వచ్చే రూపాలు

ఉదా : కవి + అర్ = కవియార్

మర + ఇల్లు = మర విల్లు

ఆ + వద్ద = ఆయిద్ద

ద్రావిడ భాషల్లో సంధిలేనిచోట య,వ,లు ప్రకృతి భావ నివారణార్థమై వస్తాయి. ద్రావిడ భాషల్లో అచ్చులో పరస్పర ఆకర్షణ లేదా, సమన్వరత ఎక్కువగా కన్పిస్తుంది.

ఉదా : హరి + కు = హరికి

ములికి + లు = ములుకులు

మలయాళం :

మలయాళ భాషలో అత్వానికీ ఇత్వానికీ రెండింటికీ "వ" కారం వస్తుంది. దానికి ద్విత్వం వైకల్పికం. సంధి లేనిచోట "ఉ"త్వానికి పరమందు "ర"కారం మిగిలిన చోట్ల "య"కారం వస్తుంది.

1. "య" కార రూపాలు

ఉదా : ఆ + ఎడె = ఆయెడె

సతి + ఇవళ్ = సతియివల్

2. "వ" కార రూపాలు

ఉదా : ఆ + ఉదకం = ఆవుదకం

కుడు + ఉదు = కుడువుదు

పూ + ఇల్లద = పూవిల్లద

పితృ + ఇవం = పితృవివం

ద్రావిడ భాషల్లో పూర్వ పదాంత్యస్వరం వరవదాది స్వరానికి సన్నిహితమై వుండగా నామరూధికి హాని కానీ అర్థానికి భంగం కలుగకుండా వుండే పూర్వ స్వరం లోపించి, వరస్వరం ఏకాదేశం అవుతుంది. అంటే వరస్వరం పూర్వ హల్లుతో కలియడమో, లేదా రెండు స్వరాల మధ్య ఉచ్చారణ సౌలభ్యంకోసం ఒక అక్షరం ఆగమం కావడమో జరుగుతుంది. ఇలా ప్రధానంగా సంధి కార్యం ద్రావిడ భాషల్లో కన్పిస్తుంది.

పూర్వస్వరం లోపించి వెనుకటి హల్లు ముందు స్వరంతో కలిసినా కొత్త హల్లు మరల వచ్చి అది ముందు స్వరంతో చేరినా, ఒక హల్లు తర్వాత అచ్చుతో కలవడమే ఇక్కడ సంధికార్యం.

వర్ణ సమీకరణాది సంధికార్యాలు మరికొన్ని వున్నప్పుడు ఈ సందర్భంలో సంస్కృత భాషలోని సంధికీ, తెలుగు భాషలోని సంధికీ గల భేదాన్ని గూర్చి మళ్ళీ ఇక్కడ తెలుసుకోవడం మంచిది. సంస్కృతంలోని ఏకాదేశ సంధి అంటే పూర్వపరస్వరాలు రెండూ లోపించి వానికి బదులుగా ఆ రెండు కంటే భిన్నమైన ఏకాక్షరం రావడం.

"అవర్ణాదచి పరేపూర్వ పరయో రేకోగుణః ఆదేశః స్యాత్"

ఉదా : గంగా + ఉదకం = గంగోదకం

ఇక్కడ "అ" కారానికి "ఉ" కారం పరమైనప్పుడు "గంగుదకం" అని కానీ, గంగయుదకం", అని కానీ, "గంగవుదకం" అని కానీ రాక పూర్వ పరస్థానీయాలైన "అ" కార "ఉ" కారాలు రెండూ లోపించి వాటి స్థానంలో "ఓ" కారం వచ్చింది.

ఇదే విధంగా గచ్ఛ + ఇత్ = గచ్ఛేత్ అని "అ" కార "ఇ" కారాల స్థానంలో "ఏ" కారం వచ్చింది. కానీ గచ్ఛిత్, గచ్ఛయిత్ అని కాలేదు.

ఈ విషయంలో అంటే ఏకాదేశ సంధివిషయంలో ద్రావిడ భాషల్లోని విధానానికి సంస్కృత భాషలోని విధానానికి ఎలాంటి సంబంధం లేదు.

ద్రావిడభాషల్లో పూర్వ స్వరాలు లోపించి వరస్వరం ఏకాదేశం వచ్చినా, పూర్వ వరస్వరాలు రెండు లోపించి, ఆరెంటికి భిన్నమైన అచ్చు రెండు స్థానాలనూ ఆక్రమించడం వీటిలో కన్పించదు.

సంస్కృతంలోని వరరూపసంధి తెలుగులో కన్పిస్తున్నప్పటికీ తక్కిన విషయాల్లో అంటే "య" డాగమ గుణసంధ్యాదుల్లో చాలా వ్యత్యాసం వుంది.

తెలుగు భాషలోని సంధికీ, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లోని ఇతర ద్రావిడ భాషల్లోని సంధికీ నియతమైన సంబంధం వుంది. నిశితంగా పరిశీలిస్తే ఈ విషయం తేటతెల్లమవుతుంది.

తమిళ, కన్నడ భాషల్లో అంత్య హల్లుల ద్విత్వం వుంది. తెలుగు అజంత భాషగా మారడం వల్ల ఇలాంటి దానికి అవకాశం లేదుకాని అనేక స్థలాల్లో ప్రాచీనంగా నిలిచివుంది.

తెలుగు :

ఉదా : కణ్ + అఖగు = కణ్ణ ఖగు (కంటి పాగను)

తమిళం :

ఉదా : పెణ్ + అంతె = పెణ్ణంతె (స్త్రీ వలె)

కన్నడం :

ఉదా : అన్ + ఇష్ట పథి = అన్నిష్ట పథి

తటిత్ + ఉ = తటిత్తు

ప్రకృతిభావనివారణం అన్ని భాషల్లోనూ వుంది కాని తెలుగు భాషలో అది పరిపూర్ణం.

య,వ,న,లు అన్ని భాషల్లోనూ ఆగమాలుగా వచ్చి చేరుతాయి. అయితే తెలుగు భాషలో య,న, లే నిలిచాయి. "వ" కారం జనవ్యవహారంలో నిలిచింది.

ద్రావిడ భాషల్లో పదాంతంలోని అ, ఇ, ఉ, ఏ, లు లోపించి పరరూప సంధి జరగడం క్వాచిత్కంగా వుంది. ఈ విధానం తెలుగు భాషలోనే పరిపూర్ణమై మిక్కిలి వ్యాప్తి చెందింది.

తెలుగు :

ఉదా : మాతు + అమ్ = మాతమ్ (మాటను)

మాతిన + ఒళ్ = మాతినొళ్ (మాటలో)

తమిళం :

ఉదా : వాళగ + ఎన్ = వాళగెన (బ్రతుకుగామతమనన్)

కన్నడం :

ఉదా : అమ్ము + అదు = అమ్మదు (అదిఅమ్ము)

అదు + ఎన్న = అదెన్న (అదేమి)

ద్రావిడ భాషల్లో పూర్వ పదాంత్యవర్ణం పర పదాది వర్ణంతో కలియడమే సంధి అవుతుంది.

సంధి కార్యాల్లో తమిళ కన్నడ భాషల అంత్య హల్ ద్విత్వం, ప్రకృతి భావం అనేవి విశేషాలు. తెలుగు వైయాకరణులు అంత్య హల్ ద్విత్వంను ప్రత్యేక విధిగా చెప్పకున్నా పదాహతిన్ + ఎగసి = పదాహతిన్నెగసి, సర్వమున్ + అతని = సర్వమున్నతని అనేవి ఇలాంటి కవి ప్రయోగాల్లో అంత్యహల్ ద్విత్వం కన్పిస్తూనే వుంది. ఇలాంటి స్థలాల్లో ద్విత్వ "న" కారం కలగడానికి కారణం తొలిపదాంతంలో చేరిన ఒక నముచ్చయ "ను" కారమే కానీ వేరుకాదని కొందరు పండితులు అభిప్రాయపడ్డారు.

సంస్కృత భాషలో కూడా హ్రస్వ పూర్వకమైన పదాంతానునాసికం అచ్చుపరమైనప్పుడు ద్విత్వాన్ని పొందుతుంది.

ఉదా : ప్రత్యఙ్ + ఆత్మా = ప్రత్యఙ్ఙాత్మా

సన్ + అచ్యుతః = సన్నచ్యుతః

సుగణ్ + ఈశః = సుగణ్ణీశః

తమిళ భాషలో కూడా ఇలాంటి మార్పు కన్పిస్తుంది.

ఉదా : కణ్ + ఆై = కణ్ణాై

ఎన్ + ఆై = ఎన్నాై

కల్ + అణవు = కల్లణవు

మెయ్ + ఆై = మెయ్యాై

ఇక్కడ విశేషం ఏమంటే సంస్కృత భాషలో ఒక్క అనునాసికమే ద్విత్వాన్ని

పొందుతుండగా హ్రస్వాచ్చు పూర్వకాలైన నాసికేతర హల్లుకు అచ్చు పరమైనప్పుడు ప్రధానంగా అనుకరణంలో ద్విత్వం రావడం తెలుగు భాషలో వుంది.

ఉదా : కింతత్ + అనియె = కింతత్తనియె

కొన్ని స్థలాల్లో సంధి కలుగకపోవడం తమిళ, కన్నడ భాషల్లో వలెనే తెలుగు భాషలో కూడా వుంది. అయితే సంధి లేనిచో ఉచ్చారణ సౌకర్యానికై సంధ్యక్షరంగా "య" కారం నియమితంగా కలుగుతుందే కాని, కేవల ప్రకృతి భావమనేది తెలుగు భాషలో లేదు. తమిళ, కన్నడ భాషల్లో వలె "వ" కారం సంధ్యక్షరంగా తెలుగు భాషలో గ్రహించడమూ లేదు.

ఈ ద్రావిడ భాషల్లో అచ్చు పరమైనప్పుడు పదాంతంలోని అ,ఇ,ఉ,ఏ,లు సామాన్యంగా లోపించి సంధి జరుగుతుంది.

తెలుగు భాషలోవలె ఈ భాషల్లో అచ్చుకంటే పరమైన పదాది క,త,ప వర్ణాలు 'గ,ద,వ'లవుతున్నాయి. కానీ కన్నడంలోని విశేషమేమంటే "ప" వర్ణం "బ" కారంగా మారడమేకాక, వ,బ,మలు మూడూకూడ "వ" కారంగా మారుతున్నాయి.

తెలుగు భాషలో "చ" కారం "ప" కారమవుతుండగా కన్నడభాషలో "ప" కారం "చ" కారంగా మారడం కన్పిస్తుంది.

ఈ విధంగా ద్రావిడ భాషల్లోని సంధి ఒకే రీతిలో జరుగుతుంది. అందువల్లే భాషావేత్తలు నిశితంగా పరిశీలించి ద్రావిడ భాషలు సంస్కృతం నుండి పుట్టలేదని చెప్పారు. అంతేకాక ద్రావిడ భాషలన్నీ ఒకే కుటుంబానికి చెందినవని పేర్కొన్నారు. ద్రావిడభాషల్లో ప్రధానమైన తెలుగు, తమిళం, కన్నడం, మలయాళం మొదలైన భాషల్లో స్వల్ప భేదం వున్నప్పటికీ అనేక విషయాల్లో సామ్యం చాలా స్పష్టంగా కన్పిస్తుంది. మూలద్రావిడ భాషనుంచి ద్రావిడభాషలు వచ్చాయని భాషా వేత్తలు ముక్త కంఠంతో చెప్పింది నగ్న సత్యం. ఇంకా కొంతమంది పిడివాదులు, గట్టిగా గుడ్డిగా సంస్కృత భాష నుంచే తెలుగు భాష పుట్టిందని అభిప్రాయపడుతున్నారు. అది వారి అవివేకం. అజ్ఞానం కూడా.

4. సంస్కృతంలో సంధి :

సంస్కృత భాషలో సంధి అనేకరకాలుగా జరుగుతుంది. సంస్కృత భాషలో పదగతమైన అచ్చుని నిలపాలనే నియమం లేదు. తెలుగుభాషలో పదంలోని


సంస్కృత సంధులు
1. స్వర సంధులు
2. హల్సంధులు
A
సవర్ణదీర్ఘ సంధి
B
గుణ సంధి
C
వృద్ధి సంధి
D
యణాదేశ సంధి
E
ఝకారాది పదసంధి
F
ఓకారాంత పదసంధి
G
ఐఔకారాంత పదసంధి
A
అనునాసిక సంధి
B
జశ్త్వ సంధి
C
శ్చుత్వ సంధి
D
ఛత్వ సంధి
పర సవర్ణసంధి
E
అత్వ సంధి
F
తుగాగమ సంధి
G
పరరూప సంధి
H
విసర్గ సంధి
I
ఇతరహల్ సంధులు

అచ్చుల్ని అలాగే నిలవడం వర్ణ సాధారణమైన విషయం. సంస్కృతంలోని సవర్ణ, గుణ, యణాదేశాది సంధులు తెలుగుభాషలో వున్నాయి. తెలుగు అచ్చులమధ్య పరరూపసంధి ప్రవర్తిల్లుతుంది.

సంస్కృత సంధులు :

సంస్కృత పదాలమధ్య జరిగే సంధుల్ని సంస్కృత సంధులు అని అంటారు.

ఉదా : ముని + ఇంద్రుడు = మునీంద్రుడు

సంస్కృత సంధులు రెండురకాలు :

I స్వరసంధులు (అచ్సంధులు)

II. హల్సంధులు (వ్యంజన సంధులు).

I. స్వరసంధులు :

అచ్చుల మధ్య జరిగే సంధుల్ని స్వరసంధులు అని అంటారు. సంస్కృత భాషలో అ,ఆ,ఇ,ఈ,ఉ,ఊ,ఋ,ౠ,ఏ,ఐ,ఒ,ఔలు అనేవి అచ్చులు, ఈ అచ్చుల మీద అనుస్వారం (అం) విసర్గ (అః) లు వస్తాయి. ఎ, ఒ వర్ణాలు శుద్ధాంధ్ర భాషలోనివి.

ఎ. సవర్ణదీర్ఘ సంధి :

"అకస్సవర్ణేదీర్ఘః" అ, ఇ, ఉ, ఋలకు సవర్ణమైన అచ్చులు పరమైనప్పుడు వాని దీర్ఘం ఏకాదేశంగా వస్తుంది.

1. **"అ" కారానికి సవర్ణదీర్ఘ సంధి :**

ఉదా : దేవ + అగారం = దేవాగారం (అ + అ = ఆ)

దేవ + ఆలయం = దేవాలయం (అ + అ = ఆ)

లతా + అంతం = లతాంతం (ఆ + అ = ఆ)

మహా + ఆనందం = మహానందం (ఆ + ఆ = ఆ)

2. **"ఇ" కారానికి సవర్ణదీర్ఘ సంధి :**

ఉదా : హరి + ఇందిర = హరీందిర (ఇ + ఇ = ఈ)

కవి + ఈశ్వరుడు = కవీశ్వరుడు (ఇ + ఈ = ఈ)

మహీ + ఇంద్రుడు = మహీంద్రుడు (ఈ + ఇ = ఈ)

గౌరీ + ఈశుడు = గౌరీశుడు (ఈ + ఈ = ఈ)

3. "ఉ" కారానికి సవర్ణదీర్ఘ సంధి :

ఉదా : భాను + ఉదయం = భానూదయం (ఉ + ఉ = ఊ)

ధేను + ఊధస్యం = ధేనూధస్యం (ఉ + ఊ= ఊ)

వధూ + ఉక్తం = వధూక్తం (ఊ + ఉ = ఊ)

వధూ + ఊరీకారం = వధూరీకారం (ఊ + ఊ = ఊ)

ఈ కింది ఉదాహరణల్లో దీర్ఘంరాదు. పూర్వ వద "ఉ" కారమే ఏకాదేశమవుతుంది.

ఉదా : కు + ఉద్ధాలం = కుద్ధాలం

కు + ఉత్కీలం = కుత్కీలం

3. ఋ కారానికి సవర్ణదీర్ఘ సంధి :

"ఋ" కారాంత శబ్దాలకు "ఋ" కారం పరమైతే ఏకాదేశంగా దీర్ఘమూ, ప్రకృతి భావమూ, (అంటే సంధ్యభావం) వస్తాయి.

ఉదా : (ఋ + ఋ = ౠ)

పితృ + ఋణం = పితౄణం (సవర్ణదీర్ఘసంధి)

పితృ + ఋణం = పితృఋణం (ప్రకృతి భావం)

బి. గుణసంధి :

"ఆద్గుణః" అకారానికి ఇకార, ఉకార, ఋకారాలు పరమైనప్పుడు క్రమంగా ఏ, ఓ, అర్‌లు ఏకాదేశంగా వస్తాయి.

ఏ,ఓ,అర్, అనే వర్ణాలకు గుణం అని సంజ్ఞ. అంచేత ఈ సంధికి గుణసంధి అని పేరువచ్చింది.

ఉదా : దేవ + ఇంద్రుడు = దేవేంద్రుడు (అ + ఇ = ఏ)

దేవ + ఈశుడు = దేవేశుడు (అ + ఈ = ఏ)

మహా + ఇంద్రుడు = మహేంద్రుడు (ఆ + ఇ = ఏ)

మహా + ఈశ్వరుడు = మహేశ్వరుడు (ఆ + ఈ = ఏ)

చంద్ర + ఉదయం = చంద్రోదయం (అ + ఉ = ఓ)

దేవ + ఊర్జితం = దేవోర్జితం (అ + ఊ = ఓ)

మహా + ఉదయం = మహోదయం (ఆ + ఉ = ఓ)

రమా + ఊరీకారం = రమోరీకారం (ఆ + ఊ = ఓ)

బ్రహ్మ + ఋషి = బ్రహ్మర్షి (అ + ఋ = అర్)

మహా + ఋణం = మహార్ణం (ఆ + ఋ = అర్)

సి. వృద్ధివంధి :

"వృద్ధిరేచి" అకారానికి ఏ,ఐలు పరమైనప్పుడు ఐ కారమూ, ఓ,ఔలు పరమైనప్పుడు ఔ కారమూ ఏకాదేశం అవుతుంది.

ఆ,ఐ,ఔ, ఆర్ అనే వర్ణాలకు వృద్ధి అని సంజ్ఞ. అంచేత దానికి వృద్ధి సంధి అనే పేరు వచ్చింది.

ఉదా : కృష్ణ + ఏకత్వం = కృష్ణైకత్వం (అ + ఏ = ఐ)

ప్రజా + ఏకీభావం = ప్రజైకీభావం (ఆ + ఏ= ఐ)

సర్వ + ఐశ్వర్యం = సర్వైశ్వర్యం (అ + ఐ= ఐ)

మహా + ఐశ్వర్యం = మహైశ్వర్యం (ఆ + ఐ= ఐ)

మమ + ఏకం = మమైకం కావాలి అయితే ఇక్కడ మమేకం అని అవుతుంది.

ఉదా : దేవ + ఓకస్సు = దేవౌకస్సు (అ + ఓ = ఔ)

మహా + ఓఘము = మహౌఘము (ఆ + ఓ= ఔ)

కృష్ణ + ఔత్సుక్యం = కృష్ణౌత్సుక్యం (అ + ఔ= ఔ)

మహా + ఔత్కంఠ్యం = మహౌత్కంఠ్యం (ఆ + ఔ= ఔ)

డి. యణాదేశసంధి :

'ఇకోయణ చి' ఇ, ఉ, ఋ, ఌ లకు అసవర్ణమైన అచ్చు పరమైనప్పుడు క్రమంగా యవరలలు ఆదేశంగా వస్తాయి.

ఉదా : అతి + అధికం = అత్యధికం (ఇ + అ = య)
తరు + అగ్రం = తర్వగ్రం (ఉ + అ = వ)
మాతృ + అర్థం = మాత్రర్థం (ఋ + అ = ర)
ఌ + ఆకారం = లాకారం (ఌ + ఆ)

ఇ. ఋకారాది వద వంధి :

అకారాద్యచ్చులకు ఋకారం వరమగునప్పుడు నంధి వికల్పం.

ఉదా : బ్రహ్మ + ఋషి = బ్రహ్మర్షి, బ్రహ్మఋషి (అ + ఋ = అర్)
మహా + ఋణం = మహర్ణం, మహాఋణం (ఆ+ఋ= అర్)
గిరి + ఋషి = గిర్వృషి, గిరిఋషి (ఇ +ఋ = య్ఋ)
దేవీ + ఋతం = దేవ్యృతం, దేవీఋతం (ఈ + ఋ= య్ఋ)
ధేను+ ఋషభం= ధేన్వృషభం,ధేనుఋషభం(ఉ+ఋ = వ్ఋ)
వధూ + ఋణం = వధ్వృణం, వధూఋణం (ఊ + ఋ=వ్ఋ)

ఎవ్ : ఓకారాంత వద వంధి : "ఏచోఅయవాయావః"

1. "గో" శబ్దమునకు "ఆ" కారాద్యచ్చులు వరమైతే గవ, గవ్, గ ఆదేశాలువస్తాయి. "గ" ఆదేశమున నంధి రాదు.

ఉదా : గో + ఆలయం = గవాలయం
గో + ఇందువు = గవేందువు
(గవ + ఇందువు-గుణం, గవ్ + ఇందువు)
గవిందువు, గ ఇందువు)
గో + ఈశుడు = గవేశుడు
గవీశుడు
గ ఈశుడు
గో + ఉత్కరం = గవోత్కరం
గవుత్కరం
గఉత్కరం
గో + ఊధన్యం = గవోధన్యం

గవూధన్యం

గఊధన్యం

గో+ ఋషభము= గవర్షభం

గవృషభం

గఋషభం

గో + ఏధితం = గవైధితం

గవేధితం

గఏధితం

గో + ఐశ్వర్యం = గవైశ్వర్యం

గఐశ్వర్యం

గో + ఓఘము = గవౌఘము

గఓఘము

గో + ఔషధం = గవౌషధం

గఔషధం

2. గో శబ్దానికి అక్ష, ఇంద్ర శబ్దాలు పరమైనప్పుడు "గవ" ఆదేశం అవుతుంది.

ఉదా : గో + అక్ష = గవాక్షము

గో + ఇంద్రుడు = గవేంద్రుడు

జ : ఐఔకారాంతవద వంధి:

ఐ, ఔ, కారాంత శబ్దాల ఐ. ఔ, కారములకు అచ్చులు పరమైనప్పుడు క్రమంగా ఆయ్, ఆవ్, ఆదేశంగా వస్తాయి.

ఉదా : రై + ఆశ = రాయాశ

గ్లౌ + ఉదయము = గ్లావుదయము

నౌ + అభిలాష = నావభిలాష

II. హల్సంధులు :

హల్లుల మధ్య జరిగే సంధుల్ని హల్సంధులు అని అంటారు.

ఎ. అనునాసిక నంధి :

పరుషములకు న, మ అనే వర్ణాలు పరమైనప్పుడు అదే వర్గానికి చెందిన అనునాసిక వర్ణాలు ఆదేశమవుతాయి.

క,చ,ట,త,ప అనే వర్ణాలకు "న" కారం కానీ, "మ" కారం కానీ పరమైతే వాటి స్థానంలో వరుసగా ఙ,ఞ, ణ, న, మ, లు ఆదేశంగా వస్తాయన్నమాట.

ఉదా : వాక్ + మయం = వాఙ్మయం (క్ + మ = ఙ్మ)
రాట్ + మణి = రాణ్మణి (ట్ + మ= ణ్మ)
జగత్ + మాత = జగన్మాత (త్ + మా= న్మా)
విద్వత్ + నుత = విద్వన్నుత (త్ + ను= న్ను)

బి. జశ్త్వనంధి : "ఝలాంజశోఽన్తే"

పదాంతమందలి కచటతపలకు అచ్చులు కానీ, వర్గ, తృతీయ, చతుర్థపంచమాక్షరాలు కానీ, య ర ల వ హ లుకానీ పరమైనచో క్రమంగా గజడదబలు ఆదేశమవుతాయి.

ఉదా : వాక్ + అధిపతి = వాగధిపతి (క్ + అ = గ)
తత్ + ధర్మ = తద్ధర్మ (త్ + ద= ద్ధ)

సి. శ్చుత్వ నంధి : "స్తోఃశ్చునాశ్చుః"

సకార తవర్గాక్షరాలకు శకార చవర్గాక్షరాల యోగమున్నప్పుడు శకార చవర్గాక్షరాలు ఆదేశమవుతాయి.

ఉదా : మనస్ + శాంతి = మనశ్శాంతి
శరత్ + చంద్రుడు = శరచ్చంద్రుడు
సత్ + చరితం = సచ్చరితం

డి. ఛత్వ నంధి :

పదాంతముందున్న తకారానికి శకారం పరమైతే శకారస్థానంలో ఛకారం ఆదేశంగా వస్తుంది.

ఉదా : జీవత్ + శవం = జీవచ్ఛవం
విద్యుత్ + శక్తి = విద్యుచ్ఛక్తి

ఇ. అత్వసంధి :

పదాంత మందున్న తకారానికి లకారం పరమైతే లకారం ఆదేశంగా వస్తుంది.

ఉదా : తత్ + లతలు = తల్లతలు

విద్యుత్ + లత = విద్యుల్లత

తటిత్ + లత = తటిల్లత

సుహృత్ + లాభం = సుహృల్లాభం

ఎఫ్. తుగాగమ సంధి :

పదాంతమందున్న అచ్చునకు "ఛ" వర్ణం పరమైనప్పుడు "త్" ఆగమంగా వస్తుంది.

ఉదా : వృక్ష + ఛాయ

వృక్ష + త్ + ఛాయ (శ్చుత్వసంధి జరిగి)

వృక్షచ్ఛాయ అవుతుంది.

పాదప + ఛాయ

పాదప + త్ + ఛాయ (శ్చుత్వసంధి జరిగి)

పాద పచ్ఛాయ అవుతుంది.

జి. వరరూప సంధి :

"అ"కారానికి అచ్చులు పరమైనప్పుడు రెండో పదంలోని మొదటి అచ్చు ఏకాదేశమవుతుంది.

ఉదా : సార + అంగం = సారంగం

కుల + అట = కులట

బింబ + ఓష్ఠి = బింబోష్ఠి

సీమ + అంతం= సీమంతం

హెచ్. విసర్గ సంధి :

పదవిచ్ఛేదం చేసేటప్పుడు మొదటి పదం చివర వస్తే దాన్ని విసర్గ సంధి

అని అంటారు. ఈ విసర్గకు ఒక్కొక్క వర్ణాక్షరాలు పరమైతే ఒక్కొక్క విధంగా వుంటుంది. విసర్గ ఓకారంగానూ, రేఫగానూ, శ, ష, సలుగానూ మార్పు చెందుతుంది. కొన్ని చోట్ల విసర్గంలోపిస్తుంది. ఈవిధంగా విసర్గసంధిలో అనేక రకాలు చోటుచేసుకున్నాయి.

1. విసర్గకు పూర్వమందు హ్రస్వ అకారం వుండి, విసర్గకు హస్వ అకారం వరమైతే విసర్గ "ఓ" కారంగా మార్పుచెంది వరమందున్న "అ" కారంలోపిస్తుంది.

   ఉదా : మనః + అభిప్రాయం = మనోభిప్రాయం

   దాసః + అహం = దాసోహం

   శ్రవః + అలంకృతి = శ్రవోలంకృతి

   నమః + అస్తు = నమోస్తు

2. విసర్గకు పూర్వమందు "అ" కారంవుండి కొన్ని హల్లులు పరమైనప్పుడు విసర్గ "ఓ" కారంగా మార్పుచెందుతుంది.

   ఉదా : మనః + రథం = మనోరథం

   శిరః + భూషణం = శిరోభూషణం

   మనః + గతం = మనోగతం

3. విసర్గ కొన్ని హల్లులు పరమైనప్పుడు రేఫగా మారుతుంది.

   ఉదా : చతుః + దశ = చతుర్దశ

   ధనుః + విద్య = ధనుర్విద్య

   ధూః + వహం = ధూర్వహం

   చతుః + విద = చతుర్విధ

4. విసర్గకు కొన్ని హల్లులు పరమైనప్పుడు విసర్గ "న" కారంగా మారుతుంది.

   ఉదా : అహః + కరుడు = అహన్కరుడు

   మనః + తాపం = మనస్తాపం

   భాః + కరుడు = భాస్కరుడు

5. విసర్గకు శషనలు పరమైనప్పుడు విసర్గ శషనలుగా మార్పు చెందుతుంది.

ఉదా : మనః + శల్యం = మనశ్శల్యం

చతుః + షష్టి = చతుష్షష్టి

తపః + సిద్ధి = తపస్సిద్ధి

6. విసర్గ "ష" కారంగా మార్పు చెందుతుంది.

ఉదా : ధనుః + టంకారం = ధనుష్టంకారం

7. విసర్గకు క, ఖ, వ, ఫ, లు వరమైనవ్వడు విసర్గ ఎలాంటి మార్పునకులోనవకుండా విసర్గగానే వుండి పోతుంది.

ఉదా : తపః + ఫలం = తపః ఫలం

మనః + కమలం = మనః కమలం

యశః + కాయుడు = యశః కాయుడు

అంతః + పురం = అంతఃపురం

I. ఇతర హల్సంధులు :

సంస్కృత భాషలో ఇంకా అనేక హల్సంధులు చోటుచేసుకున్నాయి.

ప్రకృతి భావం :

ఉదా : భానుః + ఉదేతి = భానుః ఉదేతి

పితృ + ఋణమ్ = పితృఋణమ్

సంస్కృతంలో "అ" కారానికి "అ" కారమే పరమైనా, ఇకార, ఉకారాలకు అవియే పరమైనా, ఆరెంటి స్థానాల్లో ఒక దీర్ఘ స్వరమే ఏకాదేశమవుతుంది. ఈ పద్ధతి ద్రావిడ భాషలోని సంప్రదాయానికి భిన్నంగా వుంటుంది. సంస్కృతభాషలో ప్రత్యేకత వుంది.

ద్రావిడ భాషల్లో అ, ఇ, ఉలకు అవే వరమైనవ్వడు పూర్వస్వరం లోపించి వరవ్వరం ఏకాదేశం అవుతుంది, లేదా మధ్య ఉచ్చారణకు సహాయకారి అయిన హల్లు ఒకటి ఆగమంగా వస్తుంది. అంతే కాని రెండు హ్రస్వాచ్చులూ కలిసి దీర్ఘాచ్చుగా మారదు. ఇది ద్రావిడ భాషల ప్రత్యేకం.

ఏ అచ్చునకు ఆ అచ్చు పరమైతే పరస్వరైకాదేశసంధి తప్ప మరో విధమైన సంధి ద్రావిడ భాషల్లో లేదు.

అయితే సంస్కృత భాషలో పూర్వ పరస్వరాల భేదాన్ని బట్టి సంధి స్వరూపం మారుతుంది.

అ,ఇ,ఉ లకు అవే పరమైతే దీర్ఘం ఏకాదేశం అయి సవర్ణదీర్ఘసంధి అవుతుంది. అకారానికి ఇ,ఉ, లు పరమైతే గుణసంధి, ఏ,ఐ లు పరమైతే వృద్ధిసంధి, ఇ,ఉలకు భిన్నాచ్చు పరమైనచో యణాదేశసంధి. ఇకారానికి భిన్నాచ్చు పరమైనప్పుడు కలిగే యణా దేశ సంధికి ద్రావిడ భాషల్లోని "య" డాగమ సంధికి ఎలాంటి సామ్యంలేదు. ఎందుకంటే సంస్కృతంలో "య" కారం పూర్వ స్వరమైన "ఇ" కారానికి ఆదేశమై వస్తుంది. తెలుగు భాషలో "య" కారం ఆగమంగా వస్తుంది.

ఉదా :

సంస్కృతం:

సుధీ + ఉపాస్యః = సుధ్యు పాస్యః

తెలుగు :

చేసి + ఉండెను = చేసి యుండెను.

ఇక్కడ "చేసి యుండెను" అని అవుతుందే కానీ "ఇ" కారానికి లోపంవచ్చి "చేస్యుండెను" అని కాదు.

సంస్కృతంలో "ఉ"కారానికి "వ" కారాదేశం వస్తుండగా, తెలుగులో "వ" కారం ఆగమంగానైనా రాక, పూర్వమందలి "ఉ" కారం సర్వత్రలోపించడంచేత పరస్వరాదేశమే కలుగుతుంది. అంచేతనే ద్రావిడభాషల్లో ప్రధానంగా తెలుగు భాషలో "ఉ" కారసంధి నిత్య సంధి అవుతున్నది.

ఉదా : మధు + అరిః = మధ్వరిః అయినట్లుగా

రాముడు + అతడు = రాముడ్వతడు అని కాదు. నరికదా రాముడుయతడు. అని కూడా అవదు.

ఉకారాంత సంస్కృత శబ్దాల అనుకరణ సందర్భంలోనైనా "వ" కారం ఆగమంగా వస్తుంది కానీ ఆదేశంగా రాదు.

"ఇయం ధేను వనె" అని అవుతుంది కాని

"ఇయం ధేన్వనె" అని కాదు.

ఏ, ఐ, ఓ, ఔ లకు అచ్చుపరమైనప్పుడు కలుగు "అయవాయావ సంధి"కానీ, పూర్వ రూప సంధి కానీ ద్రావిడ భాషల్లో లేదు. ఇక్కడ ఇకార ఉకారాలకు వలెనే ఏ, ఐలకూ, ఓ,ఔలకూ కూడ పరరూప సంధి జరగడమే, లేక "య" కార "వ" కార ఆగమం కలగడమో సంభవిస్తుంది.

సామాన్యంగా తెలుగు భాషలో ఏ, ఐ, ఓ, ఔలు అంతమందు గల శబ్దాలు విశేషంగా లేకపోవడంచేత, స్వర సంధి అంతా అ,ఇ,ఉలకు సంబంధించింది అనిచెప్పవచ్చు.

హలంత శబ్దాలు, ద్రుత ప్రకృతికాలు తప్ప తక్కినవి విశేషంగా లేకపోవడంచేత, హల్సంధి విశేషాలు వర్ణసమీకరణానికి సంబంధించినవి తప్ప, ఇతరాలు అంతగా లేవనే చెప్పవచ్చు.

ద్రావిడ భాషలోని సంధి, సంస్కృత భాషలోని సంధిని క్షుణ్ణంగా, నిశితంగా పరిశీలించాక ద్రావిడ భాషల్లోని సంధి విధానానికీ, సంస్కృత భాషలోని సంధివిధానానికీ ఎలాంటి సంబంధంలేదని తేటతెల్లమవుతుంది. అంతేకాక ద్రావిడభాషల్లోని సంధి, సంస్కృత భాషలోని సంధి భిన్నపద్ధతులు అనుసరించినట్లు స్పష్టంగా కన్పిస్తుంది.

ద్రావిడ భాషల్లోని అచ్సంధికీ సంస్కృతంలోని అచ్సంధికీ ఎలాంటి సంబంధం లేదు. సంస్కృతంలోని సవర్ణదీర్ఘ, గుణసంధి, వృద్ధినంధి, యణాదేశాది సంధులు ద్రావిడ భాషల స్వాభావిక లక్షణం కాదు.

ప్రకృతి ప్రత్యయాల మధ్య ఆగమ విశేషాలు కలగటం, ఈ రెండింటి సంధివిషయంలో తక్కినవి పరసంధికంటే భిన్నంగా వుండటం తమిళ భాషలో వుంది. ఇలాంటి పద్ధతి సంస్కృత భాషలో లేదు.

తెలుగు భాష సంయోగాత్మకమైన భాష. సంస్కృత భాష ప్రత్యయాత్మకమైన భాష. కాబట్టి ఈ రెండు భాషలకు సంధి విషయంలో చాలా భేదం వుందని తెలుస్తుంది.

పై విషయాలన్నీ నిశితంగా పరిశీలిస్తే తెలుగు భాషతో కానీ ఇతర ద్రావిడ భాషలతో కానీ, సంస్కృత భాషకు జన్య జనక భావం లేదనటం స్పష్టం.

5. సంధి - తులనాత్మక పరిశీలన :

తెలుగు భాషలో "ఉత్వసంధి" నిత్యం. (ఉత్తునకచ్చుపరంబగునప్పుడు సంధియగు-సంధి-1) ఇతర ప్రధాన ద్రావిడ భాషలైన తమిళంలోనూ, కన్నడంలోనూ "ఉత్వసంధి" నిత్యం కాదు. తమిళ కన్నడ భాషల్లో "ఉ" కారాంతం తర్వాత "వ" కారాదేశం వస్తుంది.

తెలుగు భాషలో "అత్వసంధి" బహళం (అత్తునకునంధి బహళం బుగానగు -సంధి -4)

ఉదా :

మేన + అత్త = మేన + య్ - అత్త = మేనత్త, మేనయత్త

పుట్టిన + ఇల్లు = పుట్టిన + య్ - ఇల్లు = పుట్టినిల్లు, పుట్టినయిల్లు

చూడక + ఉండెను = చూడక + య్ - ఉండెను = చూడకుండెను, చూడకయుండెను.

ఇతర ద్రావిడ భాషల్లో కూడా "అ" కారానికి సంధి వైకల్పికంగా రావడం వుంది.

ప్రధానంగా స్వరసంధి రెండు విధాలుగా ప్రవర్తిల్లుతున్నది.

1. ఏకపదంలోని సమీప స్వరాలకు కలిగేసంధి. ఇది నిత్యం పద్యమందు నిత్యం. గద్యంలోకూడా నిత్యం.
2. వాక్యంలోని సమీపవర్తిభిన్న శబ్దాల్లో పూర్వ శబ్దం తుది అచ్చునకు, పరశబ్దం మొదటి అచ్చునకు కలిగే సంధి.

ఇది కూడా పద్యగద్యాల్లో నిత్యమని కొందరు పండితులు అభిప్రాయపడ్డారు. కాని పద్యంలో నిత్యం అనీ, గద్యంలో వీలు ప్రకారం వైకల్పికం అనీ, సంస్కృత సంప్రదాయాల్ని అనుసరించడం అన్నివిధాల మంచిదని మరికొందరు పండితులు అభిప్రాయపడ్డారు.

తెలుగు భాషలో ఎక్కడా రెండు అచ్చులు ఒకదాని ప్రక్క మరొకటి ప్రకృతి భావమునందువుండ కూడదని మన వ్యాకర్తలు సిద్ధాంతం చేశారు. ఇలాంటి పద్ధతి ప్రాకృత భాషలకు కానీ, ఇవ్వటి హిందీ మొదలైన భాషలకు కానీ లేదు. పద్యంలోనూ గద్యంలోనూ, వాక్యంలోని చిన్న చిన్న శబ్దాల్లోని అచ్చులు ఒకదాని ప్రక్క ఒకటి ప్రకృతి భావంలో వుండవచ్చు.

తెలుగులో "యు", "ను" అనే సముచ్చయార్థకాలు వున్నాయి. ఇవి ద్రుత ప్రకృతికాలు. వీటి మూలరూపాలు ఉన్ (అ)న్. ఇంతకంటే కొంచెం ముందుకు వెళితే "ఉమ్" (అ) "మ్", అనేవి వీ పూర్వరూపాలు, ఇవి తమిళంలోనూ, కన్నడంలోనూ వున్నాయి.

తమిళ భాషలోనూ, తెలుగు భాషలోనూ "ఉన్" ఏ అర్థంలో వస్తుందో అదే అర్థంలో "ఉమ్" అనే పదం కూడా వుపయోగిస్తారు. కన్నడ భాషలో "అమ్", "ఉమ్" అనే ఈ రెండూ ఈ అర్థంలోనే వున్నాయి. కాబట్టి మూలద్రావిడ భాషలోని "మ" కారం తెలుగు భాషలో "న" కారంగా మారుతుంది. అదే ద్రుతమైంది. ఈ ద్రుతప్రకృతుల పోలిక వల్లే తెలుగు భాషలో "అ" కారాంత, "ఉ" కారాంత విశేష రూపాలు, క్రియా రూపాలు, ద్రుత ప్రకృతికాలు అయ్యాయి.

తెలుగు భాష మరికొన్ని ఇతర ద్రావిడ భాషలు సంస్కృత కావ్యాల్ని అదేవనిగా అనునరించాయి. అనుకరించాయి. అనలు తెలుగు సాహిత్యం అనువాదంతోనే ప్రారంభమైంది. అంచేతనే నన్నయను తొలి తెలుగు అనువాద కవిగా పేర్కొన్నారు. సంస్కృత కావ్యాల్ని, సంస్కృత వ్యాకరణాన్ని ద్రావిడభాషలు అతిగా అనుకరించాయి. ఈ విషయం మన అందరికీ తెలిసిందే. తెలుగుభాషలో ఇలాంటి ఆగమాలు రెండు. ఒకటి "య" డాగమం రెండు ద్రుతం అనేపేరుతోవచ్చే "న" కారం.

రెండు అచ్చులు ఒకదాని తర్వాత ఒకటి వచ్చేటప్పుడు మొదటిది లోపించి రెండో దాని చోట వుండనైనావుండవచ్చు. లేదా ఈ రెండు అచ్చులకు మధ్య ఒక "యకారం కానీ, "న" కారం కానీ వచ్చి రెండో అచ్చును తనలో కలుపుకోవచ్చు. తెలుగు భాషలోని అన్నింటిని కళలుగానూ, ద్రుత ప్రకృతి కాలుగానూ విభజించారు. కళల తర్వాత "యు" వస్తుంది. ద్రుత ప్రకృతి కాల తర్వాత "న" వస్తుంది.

"ద్రుతాంతములయిన పదములు ద్రుత ప్రకృతికములు"- (సంజ్ఞ-12)

"పదంబు నాంతంబు ద్రుత ప్రకృతికము"- శబ్దానుశాసనము.

"న" కారం తుదిగా గల పదాలు ద్రుత ప్రకృతికాలని అర్థం. 'నుక్' అనేది పదాంతంలో వస్తుంది. కాబట్టి అదీ ద్రుత ప్రకృతికమే అవుతుంది.

ప్రథమా, కయి, పట్టి, యొక్కే తరాలైన విభక్తులు, ఉత్తమ పురుషైక వచనాలు, భూత తద్ధర్మాద్యర్థక ప్రథమ పురుషైక వచనాలు, ఆశీరాద్యర్థకాలైనప్పుడు, తవర్ధకాలు, శత్, తుమానంతర్య చేదాద్యర్థకాలు, నేను, తాను పదాలు వలె ప్రభృతులునూ, ద్రుత ప్రకృతికాలు.

మొత్తం మీద ప్రత్యయాత్మకం, ఆగమాత్మకం, అవ్యయాత్మకం అయిన 'ను' వర్ణం ద్రుతం. కాబట్టి ద్రుత ప్రకృతికాలు మూడు విధాలు.

I. ప్రత్యయాత్మకం :

ప్రత్యయాత్మకం అగు ద్రుతం అంతమందు గల పదాలు

ఉదా : నన్నును, పూచెను.

II. ఆగమాత్మకం :

ఆగమాత్మకం అగు ద్రుతం అంతమందు గల పదాలు

ఉదా : చిగురు + ను + కయిదువు

ఇక్కడ చిగురును అనేది ఆగమాత్మక ద్రుతమంత మందుగల పదం.

మరో ఉదా : రాముని చేత + ను - రామునిచేతను

ఇక్కడ ఆగమాత్మక ద్రుతమంత మందు గల పదం.

III. అవ్యయాత్మకం :

అవ్యయాత్మకం అగు ద్రుతం అంతమందు గల పదాలు

ఉదా : ఎంతయును

పదం యొక్క పుట్టుకను బట్టి కాక, వాని అంతాన్ని పురస్కరించుకొని తెలుగు పదజాలాన్ని ద్రుత ప్రకృతికాలు, కళలు అని రెండు విధాలుగా విభజించారు వ్యాకర్తలు.

"ద్రుత ప్రకృతులు గాని శబ్దంబులు కళలనంబడు" (సంజ్ఞ-13)

కళ అంటే భాగం, పాలు, అంశం అనే అర్థాలు వున్నాయి. ద్రుతం చివర లేని పదాలు కళలు.

నన్నయ 'ఆంధ్రశబ్ద చింతామణి'లో కళల్ని చెప్పిన తర్వాత ద్రుత ప్రకృతికాలు చెప్పాడు. చిన్నయసూరి ద్రుత ప్రకృతికాలు చెప్పిన తర్వాత కళల్ని చెప్పాడు. తెలుగు భాషలో ద్రుతాంత పదాలు ఎక్కువగా వుండడమే దీనికి కారణం కావచ్చు.

కళలు :

1. ప్రథమ, కయి, వట్టి, యొక్క విభక్తులు చేరిన వదాలు.

ఉదా :

ప్రథమకు : రాముడు, హయము, విష్ణువు, రాములు. "గోడ, మేడ, అయ్య, అమ్మ" అనేవి ప్రథమైక వచనం లోపించిన అచ్చ తెలుగు పదాలు. వీటిని "స్త్రీనమాలు" అంటారు.

కయి : రామునికయి

పట్టి : జ్ఞానమువట్టి

యొక్క : నాయొక్క

2. క్రియలు :

వచ్చిరి, వచ్చితివి

వచ్చితిరి, వచ్చితిమి,

3. వ్యతిరేక క్రియలు :

రాడు, రారు, రాదు, రావు, రాము

4. వ్యతిరేక క్వార్థకాలు :

కొట్టక, తిట్టక

5. క్వార్థకాలు :

ఎత్తిలి (ఎత్తిలు + ఇ)

ఒత్తిలి (ఒత్తిలు + ఇ)

6. అవ్యయాలు :

ఊరక, మిన్నక, బళి, అక్కట, ఏల మొదవగున్నవి.

"అ" కారం తర్వాత "అ" కారం వచ్చినా రెండూ "అ" కారం యొక్క ఉచ్చారణ ఊది పలకడం వల్ల అది "య" కారంగా ఉచ్చరించబడుతుంది. దీనినే సంస్కృత భాషలోనూ, ప్రాకృత భాషలోనూ, "య" శ్రుతి అంటారు. మా

అమ్మ అని పలక కుండా వేగంగా పలికేటప్పుడు "మా యమ్మ" అని "య" కారం పలకడం స్పష్టం. అదే "య" శ్రుతి తెలుగు భాషలోని "య" డాగమానికి మూలంకూడా.

తమిళ, కన్నడ భాషల్లో "య" డాగమం వుంది. పూర్వాచ్చు ఇ, ఈ, ఐ, ల్లో ఒకటి అయితే పరాచ్చునకు "య" డాగమం వస్తుంది. ఇది తమిళ భాషా సంప్రదాయం.

తమిళం :

ఉదా : వరి + అల్లా = వరియల్లా

కన్నడం :

ఉదా : కవి + అర్ = కవియర్

సంస్కృత సంధుల్లోనూ ఈ "య" కార "వ" కార ఆగమాలు వున్నాయి. ఏ,ఐ,ఓ,ఔ అనే అచ్చులకు పరమందు ఏ అచ్చు వచ్చినా అవి క్రమంగా అయ్, ఆయ్ అవ్, ఆవ్ అని మారుతాయి.

ఉదా : పురాణే + ఇతి
పురాణ్ + అయ్ + ఇతి
పురాణయితి

గో + అవ్ + ఓదనః
గవోదనః

ఇలాగే ఇ, ఉ, అనే అచ్చులకు పరమందు అసవర్ణాచ్చులు పరమైనప్పుడు అది య్, వ్ గా మారుతాయి.

ఉదా : దధి + అన్నం
దధ్ + య్ + అన్నం
దధ్ + యన్నం
దధ్యన్నం

నదీ + అమృతం
నద్ + య్ + అమృతం

నద్ + యమృతం

నద్యమృతం

మధు + అరిః

మధ్వరిః

తమిళ, కన్నడ మొదలైన ద్రావిడ భాషల్లో సంధిలేనిచోట కొన్ని సందర్భాల్లో తెలుగు భాషవలె "య" డాగమం వచ్చినా, కొన్ని చోట్ల "వ" కారంకూడా వస్తుంది. అయితే ఈ "వ" కారం తెలుగు భాషలో లేదు. తమిళంలో అ,ఆ,ఉ,ఊ,ఔ అనే అచ్చుల పూర్వ మందున్నప్పుడు పరమందున్న అచ్చుకు "వ" కారం వస్తుంది.

ఉదా : పూ + ఇల్ = పూవిల్

అరసా + ఇల్ = అరసావిల్

కన్నడ భాషలో కూడా ఇదే విధానం వుంది. అ, ఉ, ఊ, ఋు, ౠు, ఏ అనే అచ్చులకు పరమందు అచ్చున్న ఎడల "వ" కారం వస్తుంది.

ఉదా : పూ + ఇన్ = పూవిన్

తెలుగు భాషలో "వ" కారాగమం వ్యావహారిక భాషలో వుంది. ఉ,ఊలతో ప్రారంభమైన శబ్దాలకు "వ" ఆగమంగా వస్తుంది.

ఉదా : ఆ + ఊరు = ఆవూరు

కన్నడ భాషలో కూడా ఇదే పద్ధతి వుంది.

ఉదా : పూ + ఒళితు = పూవొళితు

ఆ + ఉదకం = ఆవుదకం

ఆ + ఊరు = ఆవూరు

కన్నడ భాషలో ఆ, ఇ, ఈ, ఎ, ఏ, ఐలు పూర్వం లోవుంటే, పరంలోని అచ్చునకు "య"డాగమమూ, పూర్వస్వరాలు ఉ, ఊ, ఒ, ఓలున్న ఎడల "య" డాగమం కానీ "వ" డాగమం కానీ వైకల్పికంగా వస్తుంది.

ఉదా : ఈ + ఉద్యాన = ఈ వుద్యాన

ఈయుద్యాన

ఆ + ఊరు = ఆవూరు

ఆయూరు

ద్రుతం :

"న" కారం ద్రుతం. "నకారంబు ద్రుతంబు (నంజా-11) చిన్నయసూరి దృష్టిలో స్వర సహిత "న" కారం ద్రుతం అని గ్రహించాలి. సూరి సూత్రంలో అత్వ విశిష్టమైన "న" కారాన్ని ఉచ్చారణ సౌలభ్యం కొరకు మాత్రమే రాశాడు. ద్రుతం అంటే ద్రవించు స్వభావం కలదని అర్థం. ఏ "న" కారం పదమందు వున్నప్పటికీ, లోపించినప్పటికీ పదానికి అర్థభంగం కలగదో, ఆ, "న" కారం ద్రుతం అని స్థూలంగా మనం చెప్పవచ్చు.

శబ్దాంతంలోని, 'న్- ను - ని' వర్ణాలు లోపించినప్పటికీ ఎలాంటి పరిస్థితుల్లోనూ ఎక్కడ అర్థానికి భంగం కలగదో ఆ 'న్-ను-ని' వర్ణాలు ద్రుతాలు అన్నమాట.

ఉదా : వచ్చుచున్
చేయును
హరికిని

ఇక్కడ ద్రుతం లోపించినప్పటికీ అర్థానికి ఎలాంటి భంగం కలగదు.

రెండు అచ్చులు ఒక చోట కలవడానికి వీలు లేనప్పుడు ఉచ్చారణ సౌకర్యార్థమై మధ్యలో ఒక "న" కారం రావడం సంస్కృతాది ఆర్య భాషల్లోనూ కన్పిస్తుంది.

ఉదా : అ(న్) + ఆదరః = అనాదరః

ఆంగ్ల భాషలో అచ్చుల మొదటవుండే శబ్దాలకుపూర్వం "An" వస్తుంది. ఆంగ్లంలో A, E, I, O, U అనేవి అచ్చులు

ఉదా : An Apple
An Elephant
An Insect
An Ox
An Umbrella

గ్రీకుభాషలో కూడా ఇలాంటి "న" కార ద్రుతం వుందని కొంతమంది పండితులు అభిప్రాయ పడుతున్నారు.

తెలుగు భాషలో "న" కార ప్రభావం చాలా ఎక్కువ. వ్యావహారిక భాషలో "న" కార ప్రభావం అంతగా లేకపోయినప్పటికీ గ్రాంధిక భాషలో ఎక్కువ వుంది. వైయాకరణులు తెలుగు భాషలోని శబ్దాలు అన్నింటినీ ద్రుత ప్రకృతికాలు గానూ, కళలుగానూ రెండు విధాలుగా విభజించారు.

"నేన్", "తాన్" అనే సర్వనామాలు తెలుగు భాషలో ద్రుత ప్రకృతికాలుగానూ కన్పిస్తాయి. అవసరం వచ్చినప్పుడు "నే" అని అనవచ్చు. మరొకప్పుడు "నే న్" అని అనవచ్చు. ఇందులోని "న" కారం ఇలా ద్రుతం అయింది. ఇలాగే "తాన్" అనేది కూడా. దీనిని బట్టి వచ్చిన క్రియా రూపాలు కూడా ద్రుత ప్రకృతికాలు అయ్యాయి. వర్తమానంలో ఉత్తమ పురుషైక వచనమూ, భూతకాలం ప్రధమోత్తమ పురుషుల ఏకవచనాలూ, అమహత్తులో ప్రధమ పురుష బహువచనమూ, భవిష్యద్రూపంలో ఉత్తమ పురుషైక వచనమూ తద్ధర్మమూ ప్రధమోత్తమ పురుషల ఏకవచనాలు, -"నేన్", "తాన్" సర్వనామంలోని చివర అక్షరాలే ప్రత్యయాలుగా కలిగి వున్నందున ద్రుత ప్రకృతికాలు అయ్యాయి.

విభక్తి ప్రత్యయాల్లో ప్రధమ, కయి, పట్టి, యొక్క అనేవి తప్ప మిగిలినవన్నీ ద్రుత ప్రకృతికాలు. మిగిలినవాని కన్నింటికిని "న" కారం ఎలా వచ్చిందో తెలియక పోయినా, ప్రధమాదికములకు మాత్రం "న" కారం ఏల రాలేదో కొంతవరకు మాత్రం ఊహించవచ్చు.

ప్రధమా ప్రత్యయాలైన డు, ము, వు, రు, లు అనేవి అన్నీ పూర్వం హల్లులే. (డ్, మ్, వ్, ర్, ల్ అని వుంటాయి. హల్లుమీద "న" కారం రావడం ఎలా ? అంతేకాక అజంతాలైన తర్వాత కూడా వీనిపై ద్రుతాన్ని వుంచితే నముచ్చయార్థక మవుతుంది. కాబట్టి ప్రధమార్థంలో ద్రుతం వుండడానికి వీలులేకపోయింది. ఇదే విధంగా ప్రత్యయాలనేని ప్రధమల మీద ద్రుతం వచ్చిన ద్వితీయార్థం అవుతుంది. కాబట్టి అట్టి ప్రధమకు కూడా ద్రుతం లేకుండా పోయింది. "కై" అనేది ఒక విధంగా "కయ్" అనడమే కాబట్టి ఇది హలంతంగానే ఎంచబడి దీనికి ద్రుతం రాలేదు. "యొక్క" అనేది "ఒక్క" అనే సంఖ్యార్థ సర్వనామమే

కాబట్టి అదీ ప్రథమ గానే ఎంచబడింది. "వట్టి", "వట్టు" ధాతువుయొక్క క్వార్థకరూపం ఇకారాంతం. అన్నిక్వార్థక రూపాలు కళలే కావున ఇదీ కళే అయింది.

విభక్తి రూపాలకూ, క్రియారూపాలకూ వచ్చే ద్రుతం యొక్క స్వభావం ఇంకొక విధంగా లోపించవచ్చు. ద్రుతం ఎక్కువగా "అ" కారాంత, "ఉ" కారాంత పదాలపై వస్తుంది.

తమిళ కన్నడ భాషల్లో "అ" కార, "ఉ" కారాలకు తర్వాత "వ" కారాదేశం వస్తుంది. "వ" కారం ఈ భాషల్లో "మ" కారంగా మారుతుంది. కాబట్టి అది "మ" కారమై పిదవ "న" కారమై వుంటుంది. ఈ వర్ధతి ప్రకారం ఆశి, శతృచ్, తుమున్ అనంతర్య చేదాద్యర్థకాల మీద అవనరం అయినప్పుడు వచ్చే "న" కారానికి గతికలుగుతుంది.

క్వార్థక "ఇ" కార రూపానికి ద్రుతం లేకపోవడానికి అదే కారణం అది "ఇ" కారాంతం. ఇకారాంతంతర్వాత "య" వస్తుంది కానీ "వ" రాదు. ఈ విషయాన్నీ మనం చాలా జాగ్రత్తగా గమనించాలి.

తెలుగు భాషలో హల్సంధిలో ద్రుతంమీద కచటతపలు, గజడదబలుగా మారడం అనేది వుంది. "ద్రుత ప్రకృతికము మీది వరుషములకు సరళములగు" (సంధి-16)

ఉదా : పూచెను + కలువలు = పూచెను గలువలు
తోఁచెను + చుక్కలు = తోఁచెను జుక్కలు
చేసెను + టక్కులు = చేసెను డక్కులు
వెగడెను + తమములు = వెగడెను దమములు
మొగిడెను + పద్మము = మొగిడెను బద్మము

ప్రథమ మీది కచటతపలు కూడా గవడదవలుగా మారుతాయి. "ప్రథమమీది వరుషములకు గసడదవలు బహుళముగానగు" (సంధి-13)

ఉదా : వాడు + కొట్టె = వాడుగొట్టె
= వాడుకొట్టె

అప్పుడు + చనియె = అప్పుడు సనియె
= అప్పుడు చనియె

నీవు + టక్కరివి = నీవుడక్కరివి
= నీవుటక్కరివి

మీరు + తలఁడు = మీరుదలఁడు
= మీరుతలఁడు

వారు + పోరు = వారు వోరు
= వారు పోరు

ద్వంద్వ సమానంలోనూ కచటతపలు గసడదవలు అవడం తెలుగు భాషలో వుంది. ఇక్కడ సంధి నిత్యం. "ద్వంద్వంబునసంబదంబువయి పరుషములకు గనడదవలగు" (సంధి -15)

ఉదా : కూర + కాయ = కూరగాయలు
కాలు + చేయి = కాలుసేతులు
టక్కు + టెక్కు = టక్కుటెక్కులు
తల్లి + తండ్రి = తల్లిదండ్రులు
ఊరు + పల్లె = ఊరు వల్లెలు

అన్ని ద్రావిడ భాషల్లోనూ పరుషాలు సరళాలుగా మారడం వుంది. అంతేకాక సంస్కృత భాషలో కూడా ఈ పద్ధతి వుంది. ఇక్కడ కొంచెం భేదం మాత్రం వుంది. దానిని జాగ్రత్తగా గమనించాలి. సంస్కృతంలో పూర్వపరుషానికి సరళాదేశం అవుతుంది.

ఉదా : అచ్ + అంతః = అజంతః
వాక్ + అర్థ = వాగర్థ
జగత్ + భాతి = జగద్భాతి.

తమిళ భాషలో పరుష సరళాలకు ఒక అక్షరమే వుంటుంది. అయినప్పటికీ ఉచ్చారణమాత్రం వేరు వేరుగా వుంటుంది. ఆ భాషా నియమం ఏమంటే శబ్దానికి మొదట వచ్చే కచటతపలు పరుషంగానూ, శబ్దానికి మధ్య తర్వాత వచ్చే వాటిని సరళంగానూ ఉచ్చరించాలి. కాబట్టి మరో అక్షరానికి పరమందు వచ్చిన

పరుషాలు సరళాలు అవుతాయన్న విషయం ఆభాషలో ఎంతనిత్యమంటే సంస్కృత భాషనుంచి గ్రహించబడిన తత్సమ శబ్దాలు కూడా ఈ విధంగానే ఉచ్చరించబడతాయి. అందువల్లే తమిళంలో చమత్కారంగా వుండే తద్భవ శబ్దాలు పుడతాయి.

ఉదా :	వంస్కృత భాష		తమిళభాష
	గణపతి	-	కణబది
	దీపన్	-	తీబమ్
	భాగ్యము	-	పాక్కము
	దంతము	-	తందము

తమిళ భాషలో "చ" కారానికీ "స" కారానికీ ఒకే అక్షరం వుంది. సంస్కృత భాషలో "చ" కారం అనేక సార్లు "స" కారంగా మారుతుంది.

ఉదా : నందరన్ (చంద్రుఁడు)

కన్నడ వ్యాకరణాల్ని క్షుణ్ణంగా పరిశీలిస్తే సరళాదేశం కొంతవరకు కన్పిస్తుంది. సమానంలో ఉత్తర పదానికి ఆదిగా వున్న కతవలు, గదబలుగా మార్పు చెందుతాయి.

ఉదా : మర + కాలు = మరగాలు
తణ్ + కదిరు = తణ్గదిరు
కెయ్ + పొడలి = కెంబొడలి.

కన్నడ భాషలో చటలు, జడలుగా ఎప్పుడూ ఎక్కడా మార్పు చెందవు. ఈవిషయాన్ని మనం చాలా జాగ్రత్తగా గమనించాలి.

తెలుగు భాషలో "ట" కారం "డ" కారంగా మారుతుంది.

ఉదా :	పోవటం	-	పోవడం
	రావటం	-	రావడం
	వెళ్ళటం	-	వెళ్ళడం
	వుండటం	-	వుండడం

ఈ మార్పు చేసిన రూపాలు చెవికి ఇంపుగా వుండవు. ఇక్కడ నిశితంగా పరిశీలిస్తే "ట" కారం "డ" కారంగా మారడం స్వాభావికం కాదనీ, తెలుస్తుంది. ఇతర పరుషాలు సరళాలుగా మారుతాయి. కాబట్టి "ట" కారం కూడా "డ" కారమవుతుందని తెలుగువైయాకరణులు అభిప్రాయపడ్డారు.

పూర్వపదాంతంలో స్వరంకానీ, సహజహల్లు కానీ వుండి ప,బ,మ, ఈ మూడు అక్షరాల సమానంలో ఉత్తర పదానికి వుంటే అవి "వ" కారంగా మార్పుచెందుతాయి.

ఉదా : రక్కస + పగెయ = రక్కసవగెయ

ఈ నియమం వాక్యంలోని విడి శబ్దాలకు కూడా చెల్లుతుంది. ఈ విధంగా కన్నడభాషలో "ప" వర్గాక్షరాలన్నింటికిని "వ" కారం ఆదేశమవుతుంది.

కన్నడ భాషలో కొన్ని సందర్భాల్లో "చ" కారానికి "స" కారం ఆదేశం అవడానికి బదులు చ,జలు వస్తాయి.

ఉదా : నుఙ్ + నరపు = నుఞ్చరపు

సొన్ + నురిగి = సొంజురిగి

తెలుగు భాషలోనూ, సంస్కృత పదాది చ,ప, లకు స,వ అనేవి ఆదేశాలు రావని నొక్కి చెప్పడం కూడా కేవలం ద్రావిడ సంప్రదాయం అని మనం తెలుసుకోవాలి. ఇలా తెలుసుకుంటే ద్రావిడ భాషల మీద పరిశోధన నల్లేరు మీద బండే.

తెలుగు భాషలో కొన్ని శబ్దాలు సమానంలో కలిసేటప్పుడు 'ట' కారాది ఆగమాలు వస్తాయి.

ఉదా :

కడ + ఎదురు
కట్ట్ + ఎదురు
} కట్టెదురు

నడుము + ఇల్లు
నడు + ఇల్లు
నట్ట్ + ఉ + ఇల్లు
నట్టు + ఇల్లు
} నట్టిల్లు

నిడుద + ఊరుపు
నిడు + ఊరుపు
నిట్ట్ + ఉ + ఊరుపు
నిట్టు + ఊరుపు
} నిట్టూరుపు

తమిళ భాషలో చిఱు + ఎలై = చిఱ్ఱెలై అని వుంది. ఇక్కడ "చిఱ్ఱెలై" అని రెండు "ఱ" కారాలు మధ్య వున్నట్లు రాసినప్పటికీ ఉచ్చారణ మాత్రం "చిట్టెలై" అని చేస్తారు. రెండు ఱ లు సమీపంగా వున్నప్పుడు మొదటి "ఱ" "ట" కారంగా ఉచ్చరించబడటం తమిళ సంప్రదాయం.

తెలుగు భాషలో ఆపద్ధతి ప్రకారం ఒక "ఱ" కారం గాక రెండు రకాలు "ట" కారంగానే ఉచ్చరించబడతాయి.

"కుఱు, చిఱు, కడు, నడు, నిడు శబ్దముల ఱడలకచ్చు పరంబగునపుడు ద్విరుక్తటకారమగు" (సంధి-12)

ఉదా : కుట్టునురు, చిట్టెలుక

కుఱు + ఉనురు

కుఱ్ + ఉ + ఉనురు

కుట్ట్ + ఉ + ఉమురు

కుట్టునురు

చిఱు + ఎలుక

చిఱ్ + ఉ + ఎలుక

చిట్ట్ + ఉ + ఎలుక

చిట్టెలుక

కన్నడభాషలో కూడా ఇలాగే జరుగుతుంది.

తెలుగు భాషలో సమానంలో కొన్నిసార్లు మొదటి శబ్దం తర్వాత సున్న (0) వస్తుంది.

ఉదా : చిగురు + కయిదువు = చిగురుంగయిదువు

తలుకు + గజ్జెలు = తలుకుం గజ్జెలు

సింగపు + కొదమ = సింగపుంగొదమ

ఉన్నతంపు + గొడుగు = ఉన్నతంపుంగొడుగు

కన్నడ భాషలో కూడా ఇలాంటి సంప్రదాయం కన్పిస్తుంది.

ఉదా : ఎత్తు + కోల్ = ఎత్తుంగోల్ (ఎద్దు కోల)

కర్చు + గల్లం = కర్చుంగల్ల (కరిచిన బుగ్గ)

ఏఱు + జవ్వనం = ఏఱుంజవ్వనం (నడివయసు)

తెలుగు భాషలోని "ప్రా", తమిళంలోని "పఴె", కన్నడంలోని పఱి, పఴె "ప్రాఁత" శబ్దం యొక్క మూలరూపాలుగా భాషావేత్తలు అభిప్రాయపడుతున్నారు.

కన్నడంలో నరళాదేశం వచ్చిన రూపాలు కొన్నింటిలోనూ తెలుగు భాషలో అను స్వారం కూడా కన్పిస్తుంది.

ఉదా : కన్నడం : ఎళెగెమ్ము

తెలుగు : లేఁ గెంపు,

పై విషయాల్ని బట్టి తమిళంలోనూ, తెలుగులోనూ కొన్ని సమయాల్లో అంటే లేఁ గెంపు, ఇళబ్గెంబు, వరబ్గెంబు అనే స్థలాల్లో కన్పించే అనునాసికం ప్రాచీన ధాతు సంబంధమైంది కాదు. ఇది విశేషణ సమాసం ఏర్పడేసందర్భంలో వచ్చి వుండవచ్చు లేదా ఉచ్చారణ సౌకర్యానికై వచ్చివుండవచ్చునని భాషాశాస్త్రజ్ఞులు అభిప్రాయపడుతున్నారు. ఈ విధంగా ప్రాఁగెంపు, లేఁగొమ్మ సమాసాలు ప్రాఁతకెంపు, లేఁతకొమ్మ సమాసాలకంటే భాషలో చాలా ప్రాచీనమైనవని చెప్పవచ్చు.

మీఁగడ

మీదు + కడ

మీఁగడ

అని వైయాకరణులు చేసిన పద్ధతి. ఇక్కడ "దు" వర్ణం లోపించింద అనేకన్నా "మీ- మీం" శబ్దంతోడనే "కడ" శబ్దానికి సమాసం ఏర్పడింది అనడం సమంజసం.

"మీ" యొక్క రూపాంతరం "మే" అవుతుంది. కన్నడంలో "మే" అనే రూపమే కాక మేగు, మేం, మేక అనే రూపాంతరాలు వున్నాయి. "మే" ధాతువుతో కూడిన మేగడె, మేగాల్, మేక అనే సమాసాలు హొసగన్నడంలో వున్నాయి. ఇక్కడ "మీఁగడ" లోవలె అనునాసికం విన్పించలేదు. అయితేమేగాం, మేగైయ్, అనేవాటికి మేంగాల్, మేంగెయ్ అనే అనునాసిక సహిత రూపాలు ప్రాచీన కన్నడ భాషలో వున్నాయి.

కాబట్టి కన్నడంలో "మేందు" అనే శబ్దం లేనప్పటికి "మేంగాల్" అనే శబ్దం "మేం" అనే దానితో కూడి ఏర్పడినట్లే తెలుగు భాషలో కూడా

'మీగడశబ్దంకూడా మీం + కడ అనే శబ్దాల కూడికచే ఏర్పడి వుంటాయి. మేల్, మీల్ అనే వానిలోని "ల" కారమే "న" కారంగా మారివుంటుంది.

తెలుగులోని "తొంబది" శబ్దం కానీ తమిళంలోని "తోణ్ఱురు", "తొళ్ళాయిరం" శబ్దాలుకానీ "తొమ్మిది" - ఒంపదు శబ్దంతో కూడి ఏర్పడినవి కాక తొలి-తొల్, లేదా తొళ్, తోఱ్ శబ్దాల కలయికవల్ల ఏర్పడ్డాయని తలంచవచ్చు.

తెలుగు భాషలో 'పడ్వాదులు పరమైనప్పుడు మువర్ణకంబునకు లోప పూర్ణ బిందువులు విభాష నగు" (సంధి-46)

ఉదా : భయము + పడె = భయపడె
భయంపడె
భయముపడె

సూత్రము + పట్టి = సూత్రపట్టి
సూత్రంపట్టి
సూత్రముపట్టి

ఇక్కడ "భయవడె", "భయంపడె", "సూత్ర పట్టి", "సూత్రంపట్టి" అనే రెండు రూపాలు మాత్రమే వస్తాయి. ఇలాగే కన్నడ భాషలో కూడా రెండు రూపాలు వస్తాయి. తమిళ భాషలో మాత్రం "భయప్పడు" అనే రూపం వుంది. తమిళభాషలో "నున్నా" (0)కు బదులు "ప" కారం వస్తుంది.

ఈ విధంగా తెలుగు భాషలోనూ, ఇతర ద్రావిడ భాషల్లోనూ, సంస్కృతభాషలోనూ "సంధి" చోటుచేసుకుంది. తులనాత్మక భేదాన్ని కడుజాగ్రత్తగా గమనించి అధ్యయనం చేస్తే సంధి స్వరూప స్వభావాలు మనకు చాలా స్పష్టంగా అర్థమవుతాయి.

14. సమాసం (Compounds)

"సమ్" (ఉపసర్గ) పూర్వమైన "అస్" ధాతువుకు భావార్థంలో "ఘఞ్" అనే ప్రత్యయాన్ని చేర్చడం ద్వారా "సమాస" పదం నిష్పన్నమౌతుంది. "అస్" ధాతువుకు "క్షిప్" అని అర్థం. చిన్నయసూరి రాసిన బాలవ్యాకరణంలో పది పరిచ్ఛేదాలువున్నాయి. అందులో ఆరోది "సమాస" పరిచ్ఛేదం. ఇతర ప్రక్రియల లాగే సమాస ప్రక్రియ కూడా తెలుగులోకి సంస్కృతం నుంచే వచ్చింది. సంస్కృత భాషలో వున్న సమాసాలన్నీ తెలుగు భాషలో కూడా చోటుచేసుకున్నాయి. సంస్కృత సమాస లక్షణాన్ని అనుసరించే చిన్నయసూరి తెలుగు సమాసలక్షణాన్ని రాశాడు. సమాస పరిచ్ఛేదంలో సమాసాలు ఎలా ఏర్పడతాయో చెప్పడమే కాక చేయరాని సమాసాల్ని గూర్చి కూడా వివరంగా తెలిపాడు చిన్నయసూరి.

1. సమాసం - నిర్వచనం :

"సమర్థః పదవిధిః సమాసః "

(-పాణిని - అష్టాధ్యాయి)

"సమర్థంబులగు పదంబు లేక పదంబగుట సమాసంబు"

(బాలవ్యాకరణం- సమాసపరిచ్ఛేదం- సూ.1.)

సమర్థమైన పదాలు ఏక పదంకావడాన్ని సమాసమంటారు. అనేక పదాలు కలిసి ఏకపదం కావడం సమాసమని సామాన్యజనవ్యవహారం.

ఉదా : పద్మలోచనుడు = పద్మములవంటి లోచనములు కలవాడు.

2. సమాసం - భేదాలు :

సమాసం ప్రధానంగా శబ్దార్థ ప్రాధాన్యాన్ని బట్టి రెండు రకాలు. ఒకటి శబ్ద ప్రాధాన్యాన్ని బట్టి సమాసం, రెండు అర్థ ప్రాధాన్యాన్ని బట్టి సమాసం.

I. శబ్ద ప్రాధాన్యాన్ని బట్టి వ్యరూపం :

"సాంస్కృతి కాచ్చిక మిశ్రభేదంబుల సమాసంబు త్రివిధంబు"

(బాల- సమాస-సూ-2)


సమానం - భేదాలు
I. శబ్ద ప్రాధాన్యం
II. అర్థ ప్రాధాన్యం
1. సాంస్కృతిక సమానం
2. ఆచ్చిక సమానం
3. మిశ్ర సమానం
A. సిద్ధ సమానం
B. సాధ్యసమానం
1. అవ్యయీ భావ సమానం
2. తత్పురుష సమానం
3. ద్వంద్వ సమానం
4. బహువ్రీహి సమానం
A. వ్యధి కరణ త.స.
i. ద్వితీయా త.స.
ii. తృతీయా త.స.
iii. చతుర్థీ త.స.
iv. పంచమీ త.స.
v. షష్ఠీ త.స.
vi. సప్తమీ త.స.
B. సమానాధికరణ త.స.
i. వి.పూ.క.స.
ii. వి. ఉత్త. క.స.
iii. వి. ఉభ. క.స.
iv. ఉ.పూ.క.స.
v. ఉ.ఉత్త. క.స.
vi. సం. పూర్వ. క.స.
vii. రూపక స.
viii. ద్విగు స.
ix. నఞ్ త.స.
A. ఇతరేతర ద్వంద్వ సమానం.
B. సమూహార్థ ద్వంద్వ సమానం.

శబ్ద ప్రాధాన్యాన్ని బట్టి సమాసం మూడు విధాలు. ఒకటి సాంస్కృతిక సమాసం, రెండు ఆచ్చిక సమాసం, మూడు మిశ్ర సమాసం.

1. సాంస్కృతిక వమావం :



సాంస్కృతిక సమాసం మళ్ళీ రెండు విధాలు, ఒకటి సిద్ధ సమాసం రెండు సాధ్యసమాసం.

A. సిద్ధవమావం :

కేవలం రెండు సంస్కృత పదాలతో కూడిన సమాసం సిద్ధ సమాసం.

ఉదా : రాజ + ఆజ్ఞ = రాజాజ్ఞ
తటాక + ఉదకం = తటాకోదకం

ఇందులోని రెండు పదాలు సంస్కృత పదాలే.

B. సాధ్యవమావం:

కేవలం రెండు సంస్కృత సమ (తత్సమ) పదాలతో కూడిన సమాసం సిద్ధ సమాసం.

ఉదా : రాజు + ఆజ్ఞ = రాజునాజ్ఞ
తటాకంబు + ఉదకము = తటాకంబునుదకము.

ఇందులోని రెండు పదాలు తత్సమాలే.

2. ఆచ్చిక వమావం :

కేవలం రెండు అచ్చ తెలుగు పదాలతో కూడిన సమాసం ఆచ్చిక సమాసం.

ఉదా : జేడు + ఆనతి = జేని యానతి
సిరి + చెలువుడు = సిరి చెలువుడు

ఇందులోని రెండు పదాలూ అచ్చ తెలుగు పదాలే.

3. మిశ్ర సమాసం :

తత్పమ, అచ్చ తెలుగు పదాలతో కూడిన సమాసం మిశ్రసమాసం.

ఉదా : రాజుముదల = రాజు (తత్పమం)
ముదల (తెలుగు)

సిరివల్లభుడు = సిరి (తెలుగు)
వల్లభుడు (తత్పమం)

తత్పమాలకు ఆచ్చికాలతో సమానమవుతుంది కాని కేవలం సంస్కృత పదంతో కేవలం తెలుగు పదం కలిసి సమానం చేయరాదు. అలా చేస్తే అది దుష్ట సమానమవుతుంది.

ఉదా : అల్పదండు = అల్ప (సంస్కృతం)
దండు (తెలుగు)

బహుకొద్ది = బహు (సంస్కృతం)
కొద్ది (తెలుగు)

కులపెద్ద = కుల (సంస్కృతం)
పెద్ద (తెలుగు)

II. అర్థ ప్రాధాన్యాన్ని బట్టి సమానం :

అర్థ ప్రాధాన్యాన్ని బట్టి సమాసాన్ని నాలుగు విధాలుగా విభజించవచ్చు. ఒకటి అవ్యయీభావ సమాసం, రెండు తత్పురుష సమాసం, మూడు ద్వంద్వ సమాసం నాలుగు బహువ్రీహి సమాసం. ఇవి క్రమంగా పూర్వ, ఉత్తర, ఉభయ అన్య పదార్థ ప్రాధాన్యాన్ని కలిగి వుంటాయి.

1. అవ్యయీభావ సమానం :

"పూర్వ పదార్థ ప్రధానో ఽవ్యయీభావః"

(మహా భాష్య 1-2-43)

అవ్యయీభావ సమాసం పూర్వ పదార్థ ప్రధానమై వుంటుంది. సర్వ సాధారణంగా ఈ సమాసంలో మొదటిపదం అవ్యయం రెండో పదం నామవాచకం అయి వుంటుంది.

ఉదా : యథాశక్తి, నిర్ఘనం,
ప్రతిదినం, ఆబాల వృద్ధం

ఇందులో యథా, నిర్, ప్రతి, ఆ, ఇవి అవ్యయాలు

ఉదా : యథాశక్తి - శక్తిననుసరించి
ప్రతిదినం - దినం ననుసరించి.

2. తత్పురుష సమాసం :

ఉత్తర పదార్థ ప్రాధాన్యంతో వుంటుంది. తత్పురుష సమాసం, వాక్యంలో ఏ పదంయొక్క అర్థం, క్రియతో అన్వయిస్తుందో ఆపదం యొక్క అర్థం ఇక్కడ ప్రధానమవుతుంది. తత్పురుష (determinative) సమాసంలో రెండో పదం యొక్క అర్థం ప్రధానంగా వుంటుంది. విగ్రహం మొదటిపదంపై ఏ విభక్తి ప్రత్యయం వస్తుందో ఆవిభక్తి పేరు తత్పురుషానికి వస్తుంది. "తత్పురుషంబు వ్యధికరణంబని, సమానాధికరణంబని ద్వివిధంబు" (బాల). ఈ తత్పురుష సమాసం రెండు విధాలు. ఒకటి వ్యధికరణ తత్పురుష సమాసం, రెండు సమానాధికరణ తత్పురుష సమాసం.

A. వ్యధికరణ తత్పురుష సమాసం :

"ద్వితీయాదులకు మీది పదంబు తోడ సమాసంబు వ్యధికరణంబునాబడు". ద్వితీయాది విభక్తులమీది పదాల తోడి సమాసం వ్యధికరణ తత్పురుష సమాసమంటారు. వేరు వేరు ఆధారాలు కలది వ్యధికరణం. అంటే ఏపదంలోని అర్థం ఆపదంలోనే వుండడం అన్న మాట. నెలతాల్పు - నెలను + తాల్పు = నెలనుతాల్చువాడు. ఇందులో నెల = చంద్రుడు, తాల్పు = ధరించినవాడు. వేర్వేరు స్వతంత్రఅర్థాలు ప్రత్యేకంగా గల ఆరెండు పదాలు కలసి వేరే కొత్త అర్థం ఇచ్చే సమాసం అవుతుంది. ఇందులో "ను" ద్వితీయావిభక్తి ఏకవచనంలో వ్యధికరణ తత్పురుష సమాసమవుతుంది.

ఉదా : రాముని బాణం, మాటనేర్పరి.

i. ద్వితీయా తత్పురుషసమానం :

ఉదా : వేషధారుడు - వేషమును ధరించినవాడు
నరపాలుడు - నరులను పాలించువాడు
గంగాధరుడు - గంగను ధరించువాడు.

ii. తృతీయా తత్పురుషసమానం :

ఉదా : భాగ్యహీనుడు - భాగ్యం చేత హీనుడు
వెండినాణెములు - వెండితో నాణెములు.

iii. చతుర్థీ తత్పురుషసమానం :

ఉదా : సాహిత్యపీఠం - సాహిత్యం కొరకు పీఠం
దేవరమేలు - దేవర కొరకు మేలు

దళిత సాహిత్యం - దళితుల కొరకు సాహిత్యం

iv. పంచమీ తత్పురుషసమానం :

ఉదా : చీకటి భయం - చీకటి వలన భయం
పదభ్రష్టుడు - పదవి నుండి భ్రష్టుడు
కుసుమేతరం - కుసుమం కంటే ఇతరం.

v. షష్ఠీ తత్పురుషసమానం :

ఉదా : పుడమి తేడు - పుడమికి తేడు
ధరణినాథుడు - ధరణికి నాథుడు
గుణనిధి - గుణములకు నిధి
సభాధ్యక్షుడు - సభకు అధ్యక్షుడు
వధూమణి - వధూపులలో మణి
కవిరాజు - కవులలో రాజు.

vi. సప్తమీ తత్పురుష సమానం :

ఉదా : చిత్తశుద్ధి - చిత్తంనందు శుద్ధి
మనోవిచారం - మనసునందు విచారం.

B. సమానాధికరణ తత్పురుష సమాసం :

"విశేషణంబునకు విశేష్యంబు తోడి సమాసం సమానాధికరణంబునాబడు", (బా)- విశేషణానికి విశేష్యం (నామవాచకం) తోడి సమాసం సమానాధికరణ సమాసం. సమానమైన ఆధారం కలది సమానాధికరణం. దీన్నే "కర్మధారయసమాసం" అని కూడా అంటారు.

ఉదా : నరసము + వచనం = నరసపు వచనం

నరసపు (విశేషణం)

వచనం (విశేష్యం)

నరసపుటలుక, తెల్లగుఱ్ఱము.

విశేషణం (Adjective), ఉపమానం (Comparison), సంభావనం (Imagination), అవధారణం (Determination or Identification), సంఖ్యావాచకం (Numerical Pronoun) అనేవానిని అనుసరించి కర్మధారయ సమాసాలు వుంటాయి.

i. విశేషణ పూర్వపద కర్మధారయ సమాసం :

ఇందులో మొదటిపదం విశేషణమైవుంటుంది.

ఉదా : శుభవార్త - శుభమైన వార్త

దివ్యకళ - దివ్యమైన కళ

మధురోక్తులు - మధురమైన ఉక్తులు.

ii. విశేషోత్తర పదకర్మధారయ సమాసం :

ఇందులో రెండో పదం విశేషణమైవుంటుంది.

ఉదా : దళితోత్తముడు - ఉత్తముడైన దళితుడు

పురుషోత్తముడు - ఉత్తముడైన పురుషుడు

ఇట్లేనరాధముడు -అధముడైన నరుడు

పండిత శ్రేష్ఠుడు -శ్రేష్ఠుడైన పండితుడు.

iii. విశేషోభయపదకర్మధారయం :

ఇందులో రెండు పదాలు విశేషణాలైవుంటాయి. ఏకవస్తుబోధకాలైన రెండు విశేషణాలు కలిసి ఏర్పర్చే సమాసం విశేషోభయ పద కర్మధారయం.

ఉదా : "గానం మృదుమధురం" అనే వాక్యంలో "మృదు మధురం" అనే సమాసంలోని మృదు, మధుర అనే రెండు విశేషణాలు.

మరికొన్ని

ఉదా : మెట్టపల్లములు, శీతోష్ణములు.

iv. ఉపమానపూర్వపదకర్మధారయ సమాసం :

ఇందులో మొదటిపదం ఉపమానమైవుంటుంది. రెండోది ఉపమేయం.

ఉదా : ఉంగరాలజుట్టు - ఉంగరాలవంటిజుట్టు
జుంటిమోవి - జున్నువంటిపెదవి
ఱాతిగుండె - ఱాతివంటిగుండె

v. ఉపమానోత్తరపదకర్మధారయ సమాసం :

ఇందులో రెండోపదం ఉపమానమైవుంటుంది. మొదటిపదం ఉపమేయం.

ఉదా : పదకంజం - కంజంవంటిపదం
పదాబ్జములు - అబ్జములవంటి పదములు
చరణకమలములు - కమలములవంటి చరణములు
ముఖపద్మం, పాదకమలములు, మొ.

vi. సంభావనాపూర్వపదకర్మధారయ సమాసం :

ఇందులో మొదటిపదం సంజ్ఞ (పేరు) అయివుంటుంది. విగ్రహవాక్యంలో తొలిపదంమీద "అనే" అనేది వస్తుంది.

ఉదా : విశాఖపట్నం - విశాఖ అనే పేరుగల పట్నం
మారేడుపండు - మారేడు అనే పేరుగల పండు
మేరుశైలం - మేరువు అనే పేరుగల శైలం
వింధ్యపర్వతం - వింధ్య అనేపేరుగల పర్వతం

హిమాలయపర్వతం, గంగానది, పెద్దనకవి, పారిజాత వృక్షం, మామిడిచెట్టు, మొదలైనవి.

vii. రూపక సమాసం :

తొలిపదం బోధించే వ్యక్తి లేక వస్తువునందు రెండోపదం బోధించేవ్యక్తి లేక వస్తువు ధర్మం ఆరోపితమైతే ఆ సమాసం రూపక సమాసం. దీన్నే అవధారణపూర్వపద కర్మధారయ సమాసం అని కూడా అంటారు. ఇది నిశ్చయాన్ని తెలుపుతుంది.

ఉదా : కవితాసుధ - కవిత అనెడి సుధ

ఆశాసౌధం - ఆశ యనెడిసౌధం

కాలచక్రం - కాల మనెడిచక్రం

సంసారసాగరం - సంసార మనెడి సాగరం

గురుదేవుడు, పాపకూపం, మనోరథం, మృత్యుదేవత

దుఃఖసముద్రం, మొ॥

viii. ద్విగుసమాసం :

సంఖ్యాపూర్వక కర్మధారయం ద్విగువు. సంఖ్యా పూర్వక విశేషణం ముందుగావున్న కర్మధారయసమాసం ద్విగుసమాసం.

ఉదా : సప్తమునులు - సప్తసంఖ్యగల మునులు

వేలకన్నులు - వేలు సంఖ్యగల కన్నులు

అయిదంతస్తులు - అయిదు సంఖ్యగల అంతస్తులు

ముల్లోకములు- మూడు సంఖ్యగల లోకములు.

ix. నఞ్ తత్పురుష సమాసం :

వ్యతిరేకార్థాన్ని బోధించేది "నఞ్ తత్పురుష సమాసం". సంస్కృతంలో నఞ్ తత్పురుష సమాసముంది. దీన్ని తెలుగులో సిద్ధసమాసంగా వాడుతారు. సంస్కృతంలో "న" కారానికి లేదు, కాదు అని అర్థం. "న" తెలుగులో అచ్చులముందు "అన్" గాను హల్లులముందు "అ" గాను మారుతుంది.

A. అచ్చులకు ఉదా :

న + ఉచితం > అన్ + ఉచితం = అనుచితం - ఉచితంకానిది

న + ఏకం > అన్ + ఏకం = అనేకం

న + ఔచిత్యం > అన్ + ఔచిత్యం = అనౌచిత్యం.

B. ఉదా :

న + భేదం > అ + భేదం = అభేదం

న + జ్ఞానం > అ + జ్ఞానం = అజ్ఞానం = జ్ఞానంకానిది

న + విద్య > అ + విద్య = అవిద్య.

3. ద్వంద్వ సమాసం (Copulative) :

ద్వంద్వ అంటే రెండు అని అర్థం. ఉభయపదార్థ ప్రాధాన్యం కలది "ద్వంద్వ సమాసం". ఈ సమాసంలో అన్ని పదాలకు అన్వయంలో ప్రాధాన్యం వుండడం అంటే సమాసంలో పూర్వోత్తర పదాల అర్థాలు రెండూ ప్రధానమైనవి అన్నమాట.

ఉదా : అన్నపానీయాలు = అన్నమూ, పానీయమూ

స్వర్గనరకాలు = స్వర్గమూ, నరకమూ

నకులసహదేవులు = నకులుడూ, సహదేవుడూ

ఈ ద్వంద్వ సమాసం రెండువిధాలు. ఒకటి ఇతరేతర యోగద్వంద్వ సమాసం, రెండు సమాహార (లేక) సమూహార్థ ద్వంద్వ సమాసం.

A. ఇతరేతర యోగద్వంద్వసమాసం :

ఇందులోని పదాలు ప్రత్యేకాన్వయం కలిగివుంటాయి.

ఉదా : రామకృష్ణులు చదువరులు

రాముడూ చదువరి, కృష్ణుడూ చదువరి.

B. బహువద్ద్వంద్వసమాసం : సమూహార్థ ద్వంద్వ సమాసం :

సమూహార్థ ద్వంద్వ సమాసాన్ని బహువద్ద ద్వంద్వ సమాసమని కూడా అంటారు. రెండింట కన్నా ఎక్కువ కలది బహువదద్వంద్వం.

ఉదా : ఫల, జల, అక్షతలు = ఫలములును, జలములును, అక్షతలును రామలక్ష్మణభరతశత్రుఘ్నులు = రాముడును, లక్ష్మణుడును, భరతుడును, శత్రుఘ్నుడును సామ దాన భేద దండోపాయాలు = సామం, దానం, భేదం, దండోపాయం (Excentric) సామమును, ధానమును, భేదమును, దండమును.

4. బహువ్రీహి సమాసం (Possessive) :

"అన్యపదార్థప్రధానో బహువ్రీహిः" అన్యపదార్థప్రాధాన్యం కలది "బహువ్రీహి సమాసం" అన్యపదార్థమంటే సమాసంలో పదాలయొక్క అర్థంకాక మరోపదంయొక్క అర్థం ప్రధానంగా వుంటే అది బహువ్రీహిసమాసం. ఈ సమాసంలో సమాసగతపదాలుకున్న అర్థంకంటె భిన్నమైన అర్థంవస్తుంది. విగ్రహవాక్యం చెప్పేటప్పుడు ఈ సమాసంలో కలది, కలవాడు అనేపదాలు చివరలో వస్తాయి.

ఉదా : సుందరాంగి = సుందరమైన అంగములుకలది
దుష్టస్వభావుడు= దుష్టమైనస్వభావం కలవాడు
మహాత్ములు = గొప్ప ఆత్మలుగలవారు.

ఇతర సమాసాలు :

A. అలుక్సమాసం :

"లుక్" అంటే లోపం, "అలుక్" అంటే లోపం లేకపోవడం. వ్యస్తపదాలు, సమాసమైనప్పుడు ముందున్న పదంయొక్క విభక్తి ప్రత్యయాలు లోపిస్తాయి. ఇలా విభక్తి ప్రత్యయాలు లోపించని సమాసాన్ని అలుక్సమాసమంటారు. విభక్తి ప్రత్యయంతో కూడిన తొలిపదంలో రెండోపదం కలిసి ఏర్పడ్డసమాసం ఇది. తెలుగులో అలుక్సమాసాలు చాలా తక్కువ.

ఉదా : "చేత, తోడ, వలన కిత్వంబు సమాసంబులందగు"
నీచేత(న్) + ప్రాపు = నీచేతిప్రాపు
నాతోడ(న్) + చెలిమి = నాతోడిచెలిమి.

B. లుక్సమాసం :

ఉదా : ఊరబంది, నేతిచెంబు,
ఊరబిచ్చుక, అడవిపంది, కుక్కపిల్ల, మొ

ఈ విధంగా చిన్నయసూరి అర్థవంతమైన ఆయా పదాల కలయిక సమానమని తెలియజేసి, తెలుగులో ఏర్పడే సమాసాల్ని వివరించాడు. వ్యస్తంగా వున్నప్పుడు ఒక అర్థాన్ని ఇచ్చే పదం సమాసంగా ఇతర పదాలతో కలసినప్పుడు ఒక విశిష్టమైన అర్థాన్ని పొందుతుంది. సమాసాలవల్ల కొత్త శబ్దసమూహాలు ఏర్పడతాయి. శబ్దజాలంలో ఒక ప్రత్యేక సౌందర్యం కూడా సాక్షాత్కరిస్తుంది.

15. సర్వనామాలు (Pronouns)

"సర్వనామం" అనే పదం సంస్కృత లక్షణ గ్రంధాలనుంచి తెలుగులోకి వచ్చింది. సర్వనామాలు నామాల్లో ఒక అంతర్భాగం. "రాముడు అయోధ్యకు రాజు, అతడు ప్రజల్ని తన బిడ్డలవలె ఆదరించాడు" అనే వాక్యంలో అతడు, తన అనే రెండు పదాలు వున్నాయి. ఈ రెండూ సర్వనామాలు. రాముడు, రాముని యొక్క అనేవాటికి బదులుగా అతడు, తన అనే పదాలు వాడడం జరిగింది. కాబట్టి నామాలకు బదులుగా వాడబడే పదాల్ని సర్వనామాలు అని అంటారు. అతను కంటే ఆయన, అంతకంటే వారు అనే పదాలు గౌరవాధిక్యాన్ని సూచిస్తాయి. మీరు కంటే ఎక్కువ గౌరవాన్ని "తమరు" సూచిస్తుంది. భాషయొక్క ప్రత్యేకతను నిరూపించడంలో సర్వనామాలు ప్రధానమైన పాత్ర వహిస్తాయి.

1. సర్వనామం - నిర్వచనం :

"సర్వాదీని సర్వనామాని"

(పాణిని- అష్టాధ్యాయిని : 1-1-27)

సర్వ, విశ్వ, కతర, కతమ, యతర, తతర, తతమ, ఏకతర, ఏకతమ, అన్య, అన్యతర, ఇతర, త్వ, సమ, సిమ, నేమ, పూర్వ, పర, అవర, దక్షిణ, ఉత్తర, అపర, అధరా, స్వ, అన్తర, ఏక, ఉభ, ఉభయ, ద్వి, త్వత్, భవత్, అత్, త్యద్, యద్, ఏతద్, యుష్మద్, అస్మత్, కిమ్, ఇదమ్, అదస్, మొదలైనవి సర్వాలు.

"అన్ని ప్రభృతులు సర్వనామములు"

(బాల-ఆచ్ఛిక : సూ - 24)

సర్వనామం అంటే అన్ని నామాలని అర్థం. విశేష్యాల పునరుక్తిని తొలగించడానికి వానికి బదులుగా ప్రయోగించే వదాలు సర్వనామాలు. సర్వనామాలన్నింటికీ ఏకవచన బహువచన రూపాలు వుంటాయి.

ఉదా : వాడు - వారు,
నీవు - మీరు
అది - అవి
నేను - మేము

మొత్తంమీద వ్యక్తిని కానీ - వస్తువును కానీ పేర్కొనక, వాటిని నిర్దేశించడానికి కానీ, వాటి సంఖ్యను లేక పరిమాణాన్ని తెలపడానికి కానీ పుపయుక్తాలైన నామాలకు బదులుగా వచ్చే పదాలు సర్వనామాలు అవుతాయి.

2. సర్వనామాలు - విశిష్టత :

ఒక వస్తువును పేర్కొనే "నామం" ఎక్కడ వచ్చినా, ఏ సందర్భంలో వచ్చినా ఆ వస్తువుని మాత్రమే బోధిస్తుంది. మరొక వస్తువును బోధించదు. కాని సర్వనామం అలాకాదు. సందర్భానుసారంగా ఏవస్తువునైనా సర్వనామం బోధిస్తుంది. ఉదా. "చెట్టు" అనే నామం భాషలో ఎక్కడ వచ్చినా చెట్టునే బోధిస్తుంది. కొండను గానీ, నదినికానీ బోధించదు. "అది" అనే సర్వనామం సందర్భాన్ని బట్టి చెట్టునీ, కొండనీ, నదినీ మరి యేవస్తువునైనా బోధిస్తుంది. ఉదా. "మా గ్రామం ప్రక్కన ఒక కొండ వుంది. అది పెద్దది. దాని క్రింద ఒక మర్రిచెట్టువుంది. అది మిక్కిలి విశాలమైంది. ఆప్రక్కనే ఒకనది ప్రవహిస్తుంది. అది ఎండాకాలంలో కూడా ఎండిపోదు". ఇందులో "అది" అనే సర్వనామం మూడుచోట్ల వచ్చింది. మూడు వేర్వేరు వస్తువుల్ని నిర్దేశిస్తుంది. "ఆమె" అనేసర్వనామం ఏ స్త్రీ వ్యక్తినైనా నిర్దేశిస్తుంది. ఇది అన్ని సర్వనామాలకు సమానమైన లక్షణం.

ఒక వ్యక్తిని కానీ, వస్తువును కానీ ఉద్దేశించి చెప్పేటప్పుడు, అన్ని వేళలా ఆవ్యక్తి వస్తువుల నామాలనే వాడడం మంచిదికాదు. అలా వాడితే వాక్య రచనలో కమనీయత గోచరించదు. ఉదా. దశరధుడు అయోధ్యకు రాజు, దశరధునికి ముగ్గురు భార్యలు. దశరథునికి సంతానంలేదు. దశరథుడు సంతానప్రాప్తికై పుత్ర కామేష్టి చేయగా దశరథునికి నలుగురు కొడుకులు కలిగారు. పై వాక్యాల్లో "దశరథ" అనే పదం పదేపదే రావడం వల్ల వాక్యరచనలో రమణీయతలేదు. మీదుమిక్కిలి ఒకే పదం పునరుక్తి అవుతుంది. ఇలాంటి రచన సహృదయ పాఠకులకు ఆనందం కలిగించదు. విసుగును కలిస్తుంది. అతనికి, అతడు మొదలైన సర్వనామాలు వాడడం వల్ల నామ పునరుక్తిని నివారించడమే పాఠకునికి శ్రవణానందాన్ని కలిగించవచ్చు.

నామాలు వ్యక్తి వస్తువుల చిత్రణం చేయడంలో సమర్థమైనవి. చెట్టు, సముద్రం, శిశువు, నర్తకి అనేనామాల్లో ఎంతో అర్థం నిబిడీకృతమై వుంది. సర్వనామాలకు అటువంటి పరిపూర్ణ శక్తి - వస్తువుల్ని నిర్దేశించడం వాటి సంఖ్యను, పరిమాణాన్ని తగ్గించడం మాత్రమే సర్వనామాల లక్షణం. ఇక్కడ పాఠకుడు ఒక విషయం తెలుసుకోవాలి. సర్వనామాలు నామాలకు బదులుగా వచ్చే పదాలు


సర్వనామాలు - వర్గీకరణం
I. లింగరహిత సర్వనామాలు
II. లింగబోధక సర్వనామాలు
1. నిర్దేశాత్మక సర్వనామాలు
2. అనిర్దేశాత్మక సర్వనామాలు
3. ప్రశ్నార్థక సర్వనామాలు
4. సంబంధ బోధక సర్వనామాలు
5. సంఖ్యా వాచక సర్వనామాలు
6. సంబుద్ధి వాచక సర్వనామాలు
7. వ్యంజకార్థక సర్వనామాలు
1. యుష్మదర్థక సర్వనామాలు
2. అస్మదర్థక సర్వనామాలు
3. ఆత్మార్థక సర్వనామాలు

మాత్రమే కావు, వాటికి ప్రత్యేమైన అర్థాలు కూడా వున్నాయి. ఒక్కొక్కప్పుడు నామాలు చేయలేని పని సర్వనామాలు చేస్తాయి.

ఉదా : రాముడు లక్ష్మణునితో "తమ్ముడా ! నీవు ఇక్కడే వుండు, నేను పోయి బంగారులేడిని పట్టితెస్తాను" అని అన్నాడు.

ఈ వాక్యంలో "నేను" అనే సర్వనామం వక్తఅయిన రాముని తెలుపుతుంది. "నీవు" అనే సర్వనామం సంబోధించబడిన వ్యక్తి అయిన లక్ష్మణుని తెలుపుతుంది. ఇక్కడ నేను, నీవు అనే రెండూ సర్వనామాలనీ ఇలాగే వుపయోగించాలి కాని, వాటికి మారుగా నామాల్ని వాడరాదు.

"- - - - -లక్ష్మణుడు ఇక్కడే వుంటాడు. రాముడు పోయి బంగారు లేడిని పట్టి తెస్తాడు" అని చెప్పరాదు. వాక్యంలో స్పష్టతలేదు. వాక్యరచన బాగాలేదు. చదవడానికి కానీ, వినడానికి కానీ అందంగాలేదు. ఇక్కడ తప్పనిసరిగా "నీవు" "నేను" అనేసర్వనామాలు వుండితీరాలి. ఇందులో తిరుగులేదు. సర్వనామాల ప్రత్యేకత, విశిష్టత అంటే ఇదే.

4. సర్వనామాలు - వర్గీకరణం :

సర్వనామాల్ని స్థూలంగా రెండు రకాలుగా వర్గీకరించవచ్చు. ఒకటి లింగరహిత సర్వనామాలు - రెండు లింగ సహిత సర్వనామాలు.

I. లింగరహిత సర్వనామాలు :

యుష్మదర్థక సర్వనామాలు, అస్మదర్థక సర్వనామాలు, ఆత్మార్థక సర్వనామాలు లింగరహిత సర్వనామాలు.

1. యుష్మదర్థక సర్వనామాలు :

ఉదా : ఈవు, నీవు (ఏకవచనం)
ఈరు, మీరు (బహువచనం)

2. అస్మదర్థక వర్వనామాలు :

ఉదా : నేను, ఏను (ఏకవచనం)
మేము, ఏము (బహువచనం)

3. ఆత్మార్థక సర్వనామాలు (Reflexive Pronouns) :

ఉదా : తాను (ఏకవచనం)
తాము, తమరు, తారు (బహువచనం)
తన (ఏకవచనం)
తమ (బహువచనం)

తమరు పూజ్యార్థక మధ్యమ పురుష బహు వచనంగా వాడుకలో వుంది. అంటే "మీరు" అనడానికి బదులు "తమరు" అంటారు.

యుష్మ దస్మదాత్మార్థకాల్లో "ను" ఏకవచన ప్రత్యయంగానూ, "ము" బహువచన ప్రత్యయంగానూ వుంటుంది. ఉత్తమ పురుష సూచకం "నే లేదా ఏ" అనీ, మధ్యమ పురుషసూచకం " నీ లేదా ఈ" అనీ, ఆత్మార్థక సూచకం "తా" అనీ గ్రహించవచ్చు.

I. లింగరహిత సర్వనామాలు :

యుష్మదర్థక సర్వనామాలు, అస్మదర్థక సర్వనామాలు, ఆత్మార్థక సర్వనామాలు లింగరహిత సర్వనామాలు.

1. లింగ నహిత వర్వనామాలు :

ఒక వ్యక్తిని కానీ, ఒక వస్తువును కానీ వేలెత్తి చూపినట్లు నిర్దేశించి చెప్పడానికి వుపయోగపడే సర్వనామాలు నిర్దేశాత్మక సర్వనామాలు.

ఉదా : అమల, నాగార్జున ఒక కాలేజీలో చదువుకున్నారు. ఆమె, అతడు ఒకరినొకరు గాఢంగా ప్రేమించుకున్నారు. వారు పెళ్ళి చేసుకోవడానికి తమ తల్లి దండ్రుల అనుమతిని అర్థించారు. ఇందులో ఆమె, అతడు అనే సర్వనామాలు అమల, నాగార్జున అనే వ్యక్తుల్ని మాత్రమే తెలుపుతుంది. అంటే ఇతర వ్యక్తుల్ని ఆ పదాలు బోధించవు. కాబట్టి ఆమె, అతడు, వారు ఇవి నిర్దేశాత్మక సర్వనామాలు.

అ, ఆ, ఇ, ఈ, ఉ, ఊ అనేవి నిర్దేశాత్మక సర్వనామాలు. ఎ, ఏ లు ఇటు నిర్దేశ సర్వనామం అటు ప్రశ్నార్థక సర్వనామం. అంతే కాక ఇవి విశేషణాలు కూడా.

నిర్దేశాత్మక సర్వనామాలు మూడు విధాలు. ఒకటి దూరవర్తి నిర్దేశ సర్వనామం, రెండు సమీపవర్తి నిర్దేశ సర్వనామం, మూడు నాతి దూర సూచకాలు.

i. దూరవర్తి నిర్దేశ సర్వనామం (Distant Demonstrative Pronouns) : ఇవి దూర సూచకాలు. 'ఆ' కారం మిక్కిలి దూరాన్ని బోధిస్తుంది.

ఉదా : అతడు, వాడు. "ఆరాముడు" అనేటప్పుడు దూరంగావున్న రాముడును చూపడం జరుగుతుంది. కాబట్టి "ఆ" అనేది దూరాన్ని నిర్దేశిస్తుంది.

ii. సమీపవర్తి నిర్దేశ సర్వనామం (Proximate Demonstrative Pronoun) : ఇవి సమీప సూచకాలు. "ఈ" కారం దగ్గర దూరాన్ని బోధిస్తాయి.

ఉదా : ఇతడు, వీడు, "ఈరాముడు" అనేటప్పుడు దగ్గరగా వున్న రాముడును నిర్దేశిస్తుంది. కాబట్టి "ఈ" అనేది తక్కువ దూరాన్ని నిర్దేశిస్తుంది.

iii. నాతిదూర సూచకాలు (Intermediary Demonstrative) : దీనికే నాతి సమీప సూచకాలు అంటారు. ఉ, ఊ, లు మధ్యమాన్ని బోధిస్తాయి.

2. అనిర్దేశాత్మక సర్వనామాలు :

ప్రత్యేకంగా వ్యక్తి వస్తువుల్ని నిర్దేశించి చెప్పక వ్యక్తుల్ని కానీ, వస్తువుల్ని కానీ, సామాన్యంగా బోధించే సర్వనామాల్ని అనిర్దేశాత్మక సర్వనామాలు అని అంటారు.

ఉదా : ఒకరు చెప్పినదానిని వినవచ్చు. కానీ ఆలోచించకుండా తొందరపడి ఆప్రకారం చేయటం తగదు.

ఇందులో "ఒకరు" అనే సర్వనామం ఏ ఒక్క వ్యక్తిని బోధించదు. ఒకరు అంటే ఏవ్యక్తి అయినాకావచ్చు. కాబట్టి అది అనిర్దేశాత్మక సర్వనామం.

కొన్ని, కొంత, కొంచెం, కొందరు, పలు, పలువురు, పెక్కులు, పెక్కురు, పెక్కండ్రు, మొ.

3. ప్రశ్నార్థక సర్వనామాలు (Interrogative Pronouns) :

i. ప్రశ్నించడానికి వీలుకలిగించే సర్వనామాల్ని ప్రశ్నార్థక సర్వనామాలని అంటారు. ఎ, ఏలు ప్రశ్నార్థక సర్వనామాలు. వీటిని ఆధారంగా చేసుకొని కొన్ని సర్వ నామాలు ఏర్పడతాయి.

ఉదా : ఎవడు, ఎక్కడ, ఏది, ఏమి, ఏమిటి.

ii. ఆ, ఓ పదాల వల్ల కూడా ప్రశ్నార్థకాలు ఏర్పడతాయి.

ఉదా : వాడా ? వీడురాడో ?

iii. ఏవి, ఏమి, ఏటి, ఏమిటి, ఏది, ఏయది, ఏమె, ఏకె, ఏన్ని అనేరూపాలు కూడా ప్రశ్నార్థకాలు.

4. సంబంధ బోధక సర్వనామాలు :

ఒకే వాక్యంలో ప్రశ్నార్థక సర్వనామం నిర్దేశాత్మక సర్వనామంతో అన్వయం కలిగివుంటే అవి సంబంధ బోధక సర్వనామాలు అవుతాయి. ఇలాంటి వాక్యాలు చాలా తక్కువగా కన్పిస్తాయి.

ఉదా : "నీవుపుస్తకం ఎక్కడ ఉంచావో అక్కడే వుంది". ఇందులో ఎక్కడ, అక్కడ, అనేవి సంబంధ సర్వనామాలు.

"ఏది మంచిదో అది కొను." ఇందులో ఏది, అది అవేవి సంబంధ సర్వనామాలు.

"ఎవడికి తెలుసోవాని నడుగు". ఇందులో ఎవడు, వాని అనేవి సంబంధ సర్వనామాలు.

5. సంఖ్యా వాచక సర్వనామాలు (Numeral Pronouns) :

సంఖ్యను తెలపడానికి వుపయోగించే సర్వనామాలు సంఖ్యా వాచక సర్వనామాలు.

ఉదా : "అతడొక్కడే కాని వెయ్యి ఏనుగుల బలమున్నది". ఇందులో "ఒక్కడు", "వేయి" అనేది సంఖ్యను బోధించే సర్వనామాలు. సంఖ్యా వాచక సర్వనామాల్ని మూడు విధాలుగా విభజించవచ్చు.

i. అమహత్తు తెలియజేసేటప్పుడు వుండే సహజ రూపాలు.

ఉదా : ఒకటి, రెండు, మూడు, మొ.

ii. మహత్తుల్ని తెలియజేసేటప్పుడు వాడే పరిణామ రూపాలు. వీటిని సంఖ్యావాచకాలని కూడా అంటారు.

ఉదా : ఒకరు, ఇద్దరు, ముగ్గురు, మొ.

iii. పూరణార్థకమైన అవగాగమం తోడి రూపాలు. వీటిని పూరక వాచకాలని కూడా అంటారు.

ఉదా : ఒకటవ, రెండవ, మూడవ, మొ.

6. సంబుద్ధి వాచక సర్వనామాలు :

సంబోధనలో నామాలకు మారుగా వుపయోగపడే పదాలు "సంబుద్ధి వాచక సర్వనామాలు" అంటారు. పెద్దల్ని పలుకరించేటప్పుడు మనం "ఏమండీ" అని పిలుస్తాం. "ఏమండీ" అనే పదం స్త్రీ పురుషలిద్దరికీ సమానంగా వర్తించే సంబోధన పదం. "ఏమి" అనే సర్వనామం మీద "అండి" అనే ప్రత్యయంచేరగా ఏర్పడిన పదం "ఏమండీ". ఇలాంటిదే ఓయీ, ఓరి, ఓసీ, ఒరే, మొదలైనవి. ఇవి సంబుద్ధి వాచక సర్వనామాలు.

ఉదా :

i. వూజ్యతలో "ఏమండీ", "ఏమండోయ్" అనే వదాలు వుపయోగించబడతాయి. ఇవి ఉభయలింగాలు.

ఉదా : ఏమండీ ఎప్పుడు వచ్చారు ?
ఏమండోయ్ బావగారు బాగున్నారా ?

ii. ఓయీ ప్రశాంత్, నీమేలు కోరి చెప్పుతున్నాను, నామాటవిను.

iii. ఓరి, నాచిన్ని నాన్న,
ఓరి నాచిట్టి తండ్రి

iv. ఓసీ నీయిల్లు బంగారంకాను.
ఓసీ నీసంగతి ఎవరికి తెలియదు.
ఓసీ పిచ్చిదానా.

v. ఒరే, నామాటవిను.
ఈ పూట మనం బడికి వెళ్ళొద్దు.

7. వ్యంజకార్థక సర్వనామాలు :

ఆశ్చర్యాది తీవ్రమనోభావాల్ని తెల్పడానికి వుపయోగపడే సర్వనామాలు "వ్యంజకార్థక సర్వనామాలు".

ఉదా : అతడు ఏమి చెప్పాడో.
ఆభోక్త ఎంత తిన్నాడో

మొదటి వాక్యంలో "ఏమి" అనేది "చెప్పాడు" అనే క్రియకు కర్మ. రెండో వాక్యంలో "ఎంత" అనేది "తిన్నాడు" అనే క్రియకు కర్మ. ఇవి రెండూ వ్యంజకార్థక సర్వనామాలు. ఏమి = ఎన్నో విషయాలు. ఎంత = ఎక్కువ (తిండి).

నామ వాచకాలకు బదులుగా వాడబడే సర్వనామాలు పునరుక్తుల్ని పరిహరిస్తాయి. భాషకు పొదుపును సంతరింపజేస్తాయి. సందర్భాలకు అనుగుణంగా ఆయా సర్వనామాలు నామవాచకాల్ని ప్రయోగిస్తే భాషా సౌందర్యం ఇనుమడిస్తుంది.

16. సంఖ్యావాచకాలు
(Numeral Pronouns)

1. వంఖ్యావాచకాలు-నిర్వచనం :

ఒక భాష యొక్క జన్యజనక సంబంధాన్ని గూర్చి కానీ, సోదర భాషల యొక్క పరస్పర సంబంధాన్ని గూర్చి కానీ, ఆయా భాషల పరిణామ వికాసాన్ని గూర్చి కానీ తెలుసుకోవాలంటే సంఖ్యా వాచకాల చరిత్రను గూర్చి తెలుసుకోవలసిన అవసరం ఎంతైనా వుంది. తెలుగు, ద్రావిడ భాషా జన్యమని నిరూపించిన సాధనాల్లో సంఖ్యావాచకాలు ముఖ్యమైనవి. కారణం భాషకివి ముడివదార్ధం లాంటివి. భాషలో ఇతర అంశాలు మార్పు చెందినా ఇవిమారవు. సంఖ్యను గూర్చి తెలియజేసేవి సంఖ్యావాచకాలు.

2. వంస్కృతంలో - వంఖ్యావాచకాలు :

సంస్కృతంలోని సంఖ్యావాచకాలు గూర్చి "మనభాష" అనే గ్రంథంలో డాఁడి. చంద్రశేఖర రెడ్డి గారు ఈ కింది విధంగా వివరంగా వివులీకరించారు.

"తెలుగు సంఖ్యావాచక వదాలతోపాటు చాలా సందర్భాలలో మనం సంస్కృత సంఖ్యావాచక వదాలను కూడా వాడుతూ ఉంటాం. అంకెలలో తెలుగు అంకెలు వేయడం ఈనాడు దాదాపు పూర్తిగా మానివేశాం. అరబిక్ అంకెలు వాటితోపాటు అంకెలలో తేడా అవసరమయినవ్వుడు రోమన్ అంకెలూ వాడుతున్నాం. ఉపవిభాగాలు సూచించవలసి వచ్చినవ్వుడు రోమన్ అంకెలూ పూర్వం అఆ ఇఈ లు వాడేవాళ్ళు. ఇప్పుడు ఎబిసిడిల వాడకం ఎక్కువయిపోయింది. కనీసం తెలుగు అంకెలు, వరునగా తెలుగు అక్షరాలు వేర్చుకోవలసిన, నేర్పవలసిన, వాడవలసిన అవసరం ఉంది.

ప్రస్తుతం మనం వాడుతున్న కాలండరు కూడా మనది కాదు. అయితే సకల శుభాశుభ కార్యాలకు, పండగలు పబ్బాల నిర్ణయానికి మాత్రం పంచాంగం వాడుతున్నాం. పంచాంగం వాడుకవల్ల తప్పనిసరిగా సంస్కృత సంఖ్యావాచక వదాలను వాడినప్పుడూ సంస్కృత సంఖ్యా వాచకాలను వాడవలసి వస్తుంది. తెలుగుమాటల బదులు సంస్కృతం మాటలు వాడే అలవాటు-కూడా మనకు

ఉంది కదా. ముఖ్యంగా శైలీవరమయిన విశిష్టతకోసం ఆ విధంగా వాడుతూ ఉంటాం. అప్పుడూ సంస్కృత సంఖ్యావాచక పదాల అవసరం ఉంటుంది. తెలుగు వ్యాకరణాలలో విభక్తులు చెప్పవలసి వచ్చినప్పుడూ ఏడు వరకు సంస్కృత సంఖ్యావాచక పదాలను వాడుతున్నాం.

మనం సంస్కృత సంఖ్యావాచక పదాన్ని వాడుతున్నప్పటికీ అది ఒక పరిమిత స్థాయిలో మాత్రమే వాడుతున్నాం. పెద్ద సంఖ్యల్ని వాడవలసి వస్తుంది. సంస్కృత పదాలతో ఎక్కువ మందికి పరిచయం ఉండదు.

ఏక అంటే ఒకటి. దీనికి పూరణ వాచక రూపం ప్రథమం. ప్రథమం అంటే మొదటిది. దీనికే ఆదిమం అన్నది పర్యాయ వాచకం. అగ్రిమం అని కూడా అనవచ్చు. తెలుగులో మొదటిది అన్నమాటకు సమానంగా ప్రథమం, ఆదిమం, అగ్రిమం అన్న సంస్కృత పదాలను వాడవచ్చు.

ద్వి అంటే రెండు. ద్వితీయం అంటే రెండవది. అద్వితీయం అనేమాటను వాడతాం. అద్వితీయం అంటే రెండవది కానిది, అంటే మొదటిది. అద్వితీయుడు అంటే మొదటివాడు, సాటిలేనివాడు. త్రి అంటే మూడు. తృతీయం అంటే మూడవది. తృతీయుడు అంటే మూడోవాడు.

చతుస్ అంటే నాలుగు. చతుర్థం అంటే నాలుగోది. దీనికి తురీయం, తుర్యం అని రూపాంతరాలున్నాయి. చతుర్థ పురషార్థం అనడానికి బదులు తురీయ పురుషార్థం అని కూడా అనవచ్చు. నాలుగో పురుషార్థం మోక్షం అన్నమాట. పంచ అంటే అయిదు. పంచమం అంటే అయిదవది. పంచముడు అంటే అయిదోవాడు.

షట్ అంటే ఆరు. షష్ఠం అంటే ఆరవది. నప్త అంటే ఏడు. నప్తమం అంటే ఏడవది. అష్ట అంటే ఎనిమిది. అష్టమం అంటే ఎనిమిదవది. నవ అంటే తొమ్మిది. నవమం అంటే తొమ్మిదవది. దశ అంటే పది. దశమం అంటే పదవది. అల్లుడికి దశమగ్రహం అని పేరు కదా.

తెలుగులో పది తరువాతి సంఖ్యలను పదకొండు, పన్నెండు అని లెక్కిస్తాం. అంటే పదికి ఒకటి కలిపితే పదకొండు, పదికి రెండు కలిపితే పన్నెండు, ఇదే పన్నెండు అయింది. సంఖ్యలో అంకెలు వేసిన క్రమంలోనే అంటే ఎడమవైపు

సంఖ్యాపదాన్ని ముందుగా, కుడివైపు సంఖ్యా పదాన్ని తరువాత వాడతాం. వేలు, వందలు, పదులు, ఒకట్లు వరుస పాటిస్తాం. సంస్కృతంలో అట్లాకాదు. ఒకట్లు, పదులు, వందల వరుసలో ఉంటుంది. ఏకాదశ అంటే పదకొండు. ఏకాదశం అంటే పదకొండవది. ద్వాదశ అంటే పన్నెండు. ద్వాదశం అంటే పన్నెండవది. త్రయోదశ అంటే పదమూడు. త్రయోదశం అంటే పదమూడవది. చతుర్దశ అంటే పధ్నాలుగు. చతుర్దశం అంటే పధ్నాలుగవది.

ఇంతవరకు మన తిథులకు సరిపోతాయి. తిథులలో మొదటి నాలుగు వికృతులు, ప్రథమ పాడ్యమి. ద్వితీయ విదియ. తృతీయ తదియ. తదియకు తద్దె అని రూపాంతరం. అట్ల తద్దె ఉంది కదా. చతుర్థి చవుతి. చౌతి, చవితి అని కూడా వాడుక ఉంది. చతుర్థి చవితి రెండూ వాడుకలో ఉన్నాయి. తక్కిన వాటికి తత్సమ రూపాలే వాడుకలో ఉన్నాయి. పంచమి, షష్ఠి, సప్తమి, అష్టమి, నవమి, దశమి, ఏకాదశి, ద్వాదశి, త్రయోదశి, చతుర్దశి అని.

పంచదశ అంటే పదిహేను. పంచదశం అంటే పదిహేనవది. షట్‌దశ షోడశ అవుతుంది. షోడశ అంటే పదహారు. షోడశం అంటే పదహారవది. మనకు షోడశ మహారాజులున్నారు. అష్టాదశ అంటే పద్దెనిమిది. అష్టాదశం అంటే పద్దెనిమిదవది.

పందొమ్మిదిని చెప్పడానికి రెండు పద్ధతులున్నాయి. అష్టాదశలాగానే నవదశ అనడం ఒక పద్ధతి. నవదశం అంటే పందొమ్మిదవది. ఇరవయికి ఒకటి తక్కువ అని చెప్పడం రెండో పద్ధతి. ఏ కోన వింశతి అంటే ఒకటి తక్కువ ఇరవై. ఏక అంటే ఒకటి. ఊన అంటే తక్కువ. వింశతి అంటే ఇరవై. ఊన వింశతి అని కూడా అనవచ్చు".

3. ద్రావిడ భాషలు - సంఖ్యావాచకాలు :

ద్రావిడ భాషల్లో సంఖ్యావాచకాలు రెండురకాలు. 1. విశేష్యాలు వీటినే "ప్రాథమిక సంఖ్యావాచకాలు" అని అంటారు. 2. విశేషణాలు-వీటిని "సార్వనామిక విశేషణాలు" అని అంటారు.

ప్రాథమిక సంఖ్యవాచకాలకు "అగు" ధాతురూపాల్ని చేర్చినప్పుడు ఏర్పడే సార్వనామిక విశేషణాలు ఒకరకం. అన్వతంత్రమైన సంఖ్యావాచక విశేషణానికి లింగ, వచన, బోధక ప్రత్యయాల్ని చేర్చగా ఏర్పడేవి మరోరకం.

సంఖ్యావాచకాలు



ఉదా : రెండగు, రెండవ, రెండో ఉదా : ఇద్దరు

ద్రావిడభాషలన్నింటిలోనూ విశేషణరూపాలు ఒకేరకంగా వుంటాయి. విశేష్యంలో వున్న రూపభేదం, విశేషణాల్లో కనబడుతుంది. కాబట్టి సంఖ్య వాచకాల్లో విశేషణరూపం ప్రాచీనమైందిగానూ, విశేష్యరూపం ఆర్వాచీనమైంది గానూ భావించవచ్చు. విశేషణ రూపాల చివర ప్రత్యయాలు చేరి, సంధిలో మార్పులు కలిగి విశేష్యరూపాలు ఏర్పడతాయని అందువల్లే వివిధ ద్రావిడభాషల్లోని సంఖ్యావాచక విశేషణాల్లో సారూప్యం ఎక్కువగా కన్పిస్తుందని ఆచార్య గంటిజోగిసోమయాజి గారు అభిప్రాయపడ్డారు.

సంఖ్యావాచకాలవిషయంలో సంస్కృతభాషకు ద్రావిడ భాషలకు చాలా భేదంవుంది. సంస్కృతభాషలో సంఖ్యావాచకాలు విశేష్యాన్ని బట్టి లింగ, వచన, విభక్తి భేదాలు కలుగుతాయి.

ఉదా : ఏకః పురుషః ఏకా స్త్రీ, ఏకంవనమ్ ద్రావిడభాషల్లో ఈ రకమైన ప్రణాళికావిధానంలేదు.

సంస్కృతాంధ్ర సంఖ్యావాచకాలకు కూడా ఏవిధమైన సంబంధములేదు. సంఖ్యావాచకాల విషయంలో రెండుభాషలు పరస్పర విరుద్ధమైనవి. సంఖ్యా వాచకాల్ని బాగా పరిశీలిస్తే సంస్కృతసంఖ్యావాచకాల కంటే తెలుగు సంఖ్యా వాచకాలు భిన్నమైనవిగా కన్పిస్తాయి.

తెలుగులోని సంఖ్యావాచకాలకు మిగిలిన ద్రావిడభాషలకు సారూప్యంవుంది. అయితే తెలుగులో మాత్రం సంఖ్యావాచకాలు మహత్ అమహత్ విశేషణరూపం భిన్నంగా వుంటుంది. తెలుగులో వున్న ఈ భేదం సోదరద్రావిడభాషలైన తమిళ, కన్నడ, మలయాళ భాషల్లోలేదు. తెలుగుభాషకు

సంస్కృతప్రాకృతభాషలతో సన్నిహితసంబంధాలు వున్నకారణంగా తెలుగులో ఈమార్పులు జరిగాయి.

ఉదా : రెండుచెట్లు, మూడువక్షులు
ఇద్దరుమనుష్యులు, ముగ్గురుజనులు.

పైవిషయాల్ని నిశితంగా పరిశీలిస్తే అమహత్తులతో కలిసేటప్పుడు రెండు, మూడు సంఖ్యలు యధారూపంలో వున్నాయి. మహత్తులతో కలిసేటప్పుడు ఇద్దరు, ముగ్గురు అనేవిధంగా మారాయి.

సాధారణంగా వ్యవహారంలో మహద్విశేషణం చెప్పినట్లు అయితే సంఖ్యావాచకానికి "మంది" అనే పదం చేర్చి చెప్పతారు.

ఉదా : వాలుగుమంది, పదిమంది.

ప్రాచీనకాలంలో "గురు" అనే పదం మూల విశేషణానికి చేర్చడంవుంది. మహత్తుల్లో ముగ్గురు, నలుగురు అనే రూపాలు ప్రయోగించబడతాయి. మూడు + గురు = ముగ్గురు, నాలుగు + గురు = నలుగురు. ఇక్కడ గమనించవలసిన విషయం ఏమంటే "రెండుమనుష్యులు" లాంటి ప్రయోగాలుండవు. ఇందలి "గురు" అనేపదం పూర్వరూపం "వురు" అనీ, అది "వారు" అనే సర్వనామ పరిణామ రూపమని భాషావేత్తల అభిప్రాయం.

సంఖ్యావూరణార్థకాల్లో నేడు అవగాగమం కన్పిన్తుంది. ద్రావిడ భాషలన్నింటిలోనూ దీనిమూలరూపం "అగు" ధాతువు. అంటే పూరణార్థాలు అన్ని ద్రావిడ భాషల్లోనూ "అగు" పదంనుంచి వుట్టినవే. ఈ ప్రణాళికావిధానం సంస్కృతభాషకంటె భిన్నమైంది. నన్నయ "అగు" అనేపదాన్ని వాడాడు.

ఉదా : మూడగు పర్వము. ఈ "అగు" అనేది క్రమక్రమంగా అగు > అవు > అవ > ఓ అని మార్పు చెందుతూవచ్చింది. మూడవవాడు > మూడోవాడు.

ద్రావిడభాషలు - సంఖ్యావాచకాల వట్టిక :

వ.వ	తెలుగు	తమిళం	కన్నడం	మలయాళం	తుళు
1.	ఒకటి	ఒన్ను ఒండు	ఒందు	ఒన్ను	ఒంజి
2.	రెండు	ఇరండు	ఎరడు	రండు	రడ్డు
3.	మూడు	మూన్ను	మూరు	మూన్ను	మూజి
4.	నాలుగు	నాలునాంగి నాల్కు	నాల్కు	నల్ నాక్కు	నాక్
5.	ఏను ఐదు	అంజు	ఐందు ఐదు	అంజు	ఐను
6.	ఆరు	ఆరు	ఆరు	ఆరు	ఆజి
7.	ఏడు	ఏళ్ళు	ఏళు	ఎక్లు	ఏళు
8.	ఎనిమిది	ఎట్టి	ఏంటు	పెట్టు	ఎణ్క
9.	తొమ్మిది	ఒన్బదు	ఒంబత్తు	ఒంబదు	బద్
10.	పది	పత్తు	హత్తు	పత్తు	పాద్
100.	నూరు	నూరు	నూరు	నూరు	నూదు

4. సంఖ్యావాచకాలు - పరిణామ వికాసాలు :

తెలుగుభాషలోని సంఖ్యావాచకాలన్నీ ఔపవిభక్తికాలు అన్నవిషయాన్ని మనం మరచిపోకూడదు.

ఒకటి :

"ఒకటి ప్రాథమికసంఖ్యావాచకం. ద్రావిడభాషలన్నింటిలోనూ ఒక, ఒక్క అనేవి విశేషణరూపాలుగా కన్పిస్తాయి. "ఒక" అనేదానిమీద "కు" అనే ప్రత్యయంచేరి

(ఒక + కు > ఒర్కు > ఒక్క) "ఒర్కు" అనే రూపం వచ్చింది. తర్వాత "ఒర్కు" వర్ణసమీకరణం పొంది "ఒక్క" గా మారింది. "ఒక్క" ఔపవిభక్తికాంతమై "టి" వర్ణంచేరి కాలక్రమంలో అనుచితవిభాగం కారణంగా "ఒక్కటి" అనే రూపం ఏర్పడింది. వ్యవహారంలో "ఒక్కటి"లోని ద్విత్వం లోపించి "ఒకటి" అనే రూపంగా స్థిరపడింది. "ఒకటి" అమహత్తులో అటు విశేష్యంగానూ ఇటు విశేషణంగానూ వాడబడుతుంది.

ఒక్ + కు > ఒర్కు > ఒక్కు > ఒక్క + టి = ఒకటి.

ఒకటి, ఒక్కటి, ఒక్కంటి, ఒకడు, ఒకానొకడు, ఒక్కరోడు, ఒక్కొరుడు అమహద్విశేషణాలు. ఒక్కర్తి, ఒక్కతె, ఒక్కొరి, స్త్రీవాచక విశేషణరూపాలు. "ఒక్కడు" మహత్. అహమత్ రూపంపైరూపాలన్నీ ఒక్క (ఒక) అనే విశేషణం నుండి పుట్టినవే.

తెలుగుభాషలో ఒండు, ఒరుడు, ఓరి అనేరూపాలు కూడా వున్నాయి. ఈ రూపాలకు "ఒరు" అనే విశేషణం మూలరూపం. "ఒండు" రూపం తమిళభాషలోని "ఒన్ఱు" అనే రూపంయొక్క పరిణామం.

రెండు :

"రెండు" ప్రాధమిక సంఖ్యావాచకం ద్రావిడభాషలన్నింటిలోనూ "రెండు"కి విశేషణరూపంగా ఇర్, ఈర్ రూపాలు కన్పిస్తున్నాయి. ఇరుసార్వనామిక విశేషణం. ఇరంటు > రంటు > రండు > రెండు.

తమిళభాషలో "రెండు" పై "టు" ప్రత్యయంచేరి "ఇరండు" అనే రూపం ఏర్పడింది. కన్నడభాషలో "ఎరడు" అయింది. తెలుగులో మాత్రం ఊనికమార్పువల్ల వర్ణవ్యత్యయంపొంది "రెండు" అనేరూపం ఏర్పడింది. తెలుగులో "ఇరు" అనేరూపం ఇప్పటికీ వుంది.

ఇరుతెగలు, ఇరుమూడు.

మూడు :

మూడు పదానికి పూర్వరూపం మూన్ఱు. మూ, ము అనేవి విశేషణాలు. తెలుగుశాసనాల్లో "మూన్ఱు" విశేషణంగానూ, విశేష్యంగానూ ఉపయోగించబడింది. తమిళంలో "మూన్ఱు" అనేరూపంవుంది. "మూన్ఱు" రూపమే తెలుగుభాషలో మార్పుచెంది మూండు > మూండ్రు > మూడుగా మారింది.

నాలుగు :

తెలుగుశాసనాల్లో నాల్ నాలు, నాలుగు నాలువు, నాల్కు, నాల్గు అనే రూపాలు కన్పిస్తున్నాయి. ద్రావిడభాషలన్నిటిలోనూ నాలుగుకి నలు, నాల్ అనే విశేషణరూపాలు వున్నాయి. తెలుగుభాషలో మాత్రం శ్వాసత, నాదతకారణంగా నాల్గు > నాలుగు అనే రూపం ఏర్పడింది.

ఐదు :

ఐదు, ఏను అనే రూపాలు తెలుగుభాషలో వున్నాయి. అయదు, ఏనురెండూ ప్రాథమికసంఖ్యావాచకాలు. ఏను, ఏన్ విశేషణాలు. ఆచార్య గంటి జోగిసోమయాజులుగారు అయిదు, ఏను అనే రెండూ ప్రాచీనమైన "అయ్" నుంచి ఏర్పడి వుండవచ్చునని అభిప్రాయపడ్డారు.

"ఏను" అనేరూపం దేశీపదం. నన్నయ తన మహాభారతంలో "ఏను" అనే పదాన్ని మాత్రమే వాడడంవల్ల ఈ పదమే చాలా ప్రాచీనమైందని భాషాశాస్త్రజ్ఞులు అభిప్రాయపడ్డారు. ఒకటినుంచి ఐదువరకుగల మొత్తం సంఖ్యల్ని కలిపి ఒకహస్తంగా లెక్కించడం వ్యవహారంగా వుంది. ఒక హస్తం అనగా "ఐదు" అని అర్థం. "హస్తం" నే "చేయి" అని కూడా అంటారు. హస్తం, చేయి అనే రెండూ ఐదు అనే అంకెకు పర్యాయపదాలుగా వాడుతున్నారు. రెండు చేతులు, మూడుచేతులు లెక్కపెట్టే అలవాటు వ్యవహారంలో వుంది. రెండుచేతులు అంటే రెండు అయిదులని అర్థం. మూడుచేతులు అంటే మూడు అయిదులని అర్థం.

ఆరు :

"ఆఱు" అనేది విశేష్య, విశేషణరూపాలుగా కన్పిస్తుంది. అఱు అనేది విశేషణం. ఇది తుళుభాషలో తప్ప అన్ని ద్రావిడభాషల్లోనూ ఇంచుమించు విశేషణ విశేష్యాల్లో ఒకేరూపంలో కనిపిస్తున్నది. దీన్ని తుళుభాషలో "ఆజి" అంటారు.

ఏడు :

తెలుగుశాసనాల్లో "ఏఱు" అనేపదం ప్రయోగించబడింది. కాలక్రమంగా ఏఱు "ఏడు"గా మారింది. తెలుగులో ఇది విశేష్యంగానూ, విశేషణంగానూ వుపయోగపడుతుంది. "డెబ్భది" మొదలైన చోట్ల వర్ణవ్యత్యయంవల్ల "డె" అనేరూపం వస్తుంది. "డె" అనేది విశేషణం.

ఉదా : ఏడు + పది = డెబ్భది. తెలుగులో "డెబ్భది" అనేది గ్రాంథికరూపం. డెబ్బై, "డెబ్బై" అనేవి వ్యావహారిక రూపాలు.

ఎనిమిది :

ఎనిమిదిలోని "మిది", పదిశబ్దరూపాంతరం. శాసనాల్లో ఎనిమిదికి బదులుగా ఎఱుంబొది, ఎఱ్ఱెది, ఎణ్మ, ఎనుబొది, ఎన్మిది అనేరూపాలు వున్నాయి. కొంతమంది భాషావండితులు ఇరు పది ఎనిమిదిగా విభజించారు. మరికొందరు ఎను + మిది = ఎనిమిదిగా విభజించారు.

తొమ్మిది :

తొమ్మిది విశేష్యవిశేషణరూపం తొల్ పది అనేవిభాగంలో "పది" అనేపదం అనునాసిక్యం పొంది తొల్ + మిదిగా మారి పిదప వర్ణనమీకణంవల్ల తొమ్మిది అయింది. తొల్ + పది = తొమ్మిది > తొమ్మిది.

పది :

పది విశేష్యవిశేషణరూపం. ఇది అన్ని ద్రావిడభాషల్లోనూ ఇంచుమించు ఒకేరకంగా వుంది. "పది" సమాసాల్లో "పన్" అనే రూపాంతరంపొందింది.

ఉదా : పన్నిద్దరు, పన్నెండు.

దశసంఖ్యల్లో పదివిశేషణరూపాలపై చేరుతుంది.

ఉదా : ఇరువది, ముప్పది, నలుబది

క్రమక్రమంగా ఈపది అనేపదం పది> పిఇ> పయి> పై > బై > వై అనేవిధంగా మార్పుచెందింది.

ఉదా : నలబై, నలవై, యాభై, అరవై, డెబ్భై.

పదికంటె ఎక్కువ సంఖ్యవచ్చేటప్పుడు సంస్కృతాంధ్ర భాషల్లో తేడా బాగా కన్పిస్తుంది. సంస్కృతభాషలో ఒకట్లు వచ్చినతర్వాత పదులు వస్తాయి. తెలుగు భాషలో పదులు వచ్చిన తర్వాత ఒకట్లువస్తాయి. ఆంగ్లభాషలో కూడా ద్రావిడభాషల ప్రణాళికావద్ధతి కన్పిస్తుంది.

ఉదా :	సంస్కృతం	:	ద్వాత్రింశత్ - ముప్పదిరెండు
			చతుష్షష్టి - అరువదినాలుగు
	తెలుగు	:	నలభై, యాభై, అరవై
	ఆంగ్లం	:	Twenty two, Forty six

మూరు :

ద్రావిడభాషలు అన్నింటిలోనూ "మూరు" శబ్దం ఒకేరకంగావుంది. తుళు భాషలో మాత్రం "నూదు" అనే రూపంవుంది. మూరుకి బదులుగా తెలుగుభాషలో "వంద" అనేపదాన్ని కూడా వాడతారు. ఇతరద్రావిడభాషల్లో "వంద" అనేపదంలేదు. "నూరు" అనే పదం ద్రావిడభాషలమంచి వచ్చింది. "వంద" అనేపదం ప్రాకృతంనుంచి వచ్చింది.

వేయి :

శాసనాల్లో వెయ్యి, వెయి, వేయు, వేయి అనేరూపాలున్నాయి. ద్రావిడ భాషల్లో సంఖ్యావాచకాల్లో వేయివంఖ్యకన్నా పెద్ద పదంలేదు. నన్నయ భారతంలో "వే" అనేరూపం కన్పిస్తుంది. వేయిరూపానికి బదులుగా "వేవురు" రూపాన్ని పోతన తన "భాగవతం"లో వాడాడు. వంస్కృతంలో "వేయి"ని "సహస్ర" అని అంటారు. వేనవేలు.

లక్ష, కోటి :

లక్ష, కోటి అనే వంస్కృతపదాలు ద్రావిడభాషలైన తెలుగు, తమిళం, కన్నడం, మలయాళం భాషల్లోకి ఎరవుపదాలు (Loan words) గా వచ్చాయి.

భాషలో సంఖ్యలకు విశేష ప్రాధాన్యం వుంటుంది. మహత్, అమహత్, మహతి వాచకాల్ని జాగ్రత్తగా గుర్తించి, వాటికి అనుగుణంగా వంఖ్యా వాచకాల ప్రయోగానికి ఒక విశిష్టత వుంటుంది.

17. విశేషణం (ADJECTIVE)

1. విశేషణం - నిర్వచనం :

"విశేష్యతే అనేన ఇతి విశేషణమ్"

విశ్వేష్యంలోని విశేషాన్ని తెలియజేసేది "విశేషణం". నామవాచకాల్ని, సర్వనామాల్ని కలిపి విశేష్యములని అంటారు. నామ వాచకాల యొక్క సర్వనామాల యొక్క విశేషాల్ని తెలిపే పదాలు విశేషణాలు. ఈ విశేషణం ఒక జాతిని కానీ, గుణాన్ని కానీ, సంఖ్యనుకానీ, సంజ్ఞనుకానీ ఆశ్రయించి వుంటుంది.

విశేషణం రెండు రకాలు. ఒకటి నామ విశేషణం, రెండు క్రియా విశేషణం. నామాన్ని గూర్చి విశేషించేది నామ విశేషణం. దీన్నే విశేషణం (Adjective) అని అంటున్నారు. క్రియల అర్థాన్ని విశేషించేది క్రియా విశేషణం (Adverb). విశేషణ భాగాలైన నామ విశేషణాలకూ, క్రియా విశేషణాలకూ గల రూప భేదం చాలా స్వల్పం.

2. విశేషణాలు - అవి ఏర్పడే విధానం :

తెలుగు భాషలో ఒక పదాన్ని విశేషణం అనికానీ, విశేష్యం అనికానీ స్పష్టంగా నిర్ణయించడం చాలాకష్టం. ఎందుకంటే తెలుగులో ఒకేపదం విశేష్యంగా, విశేషణంగా, కూడా వాడుకలో వుంది.

ఉదా : తీపిమాట (తీపి - విశేషణం)
మాటతీపి (తీపి - విశేష్యం)

1. నామవాచకాలు విశేష్యానికి పూర్వం వుంటే అవి విశేషణాలు అవుతాయి.
   ఉదా : తెల్లపువ్వు, వెలుగుబాట

2. అయిన, అగు, చేర్చడం వల్ల నామం విశేషణమౌతుంది.
   ఉదా : అందమయిన, చల్లనగు

3. ధాతుజ విశేషణం నామానికి పూర్వం వస్తే అది విశేషణమౌతుంది.
   ఉదా : వచ్చినవాడు రాముడు

4. పరిమాణ వాచకాలైన పదాలు కొన్ని నామాలకు చేరితే విశేషణాలౌతాయి.

ఉదా : చాలాదూరం, కొన్ని మాటలు.

5. సంఖ్యావాచకాలు నామాలకు ముందు చేరితే విశేషణాలౌతాయి.

ఉదా : రెండు మద్దిచెట్లు

6. నిర్దేశ సర్వనామాంగాలైన ఆ,ఈ,లను, నా,నీ, తన మున్నగు నామాలకు ముందు చేరిస్తే అవి విశేషణాలౌతాయి.

ఉదా : ఆ, ఈ జాతి

7. ఔప విభక్తిక ప్రత్యయాలైన ఇ,టి,తి,అ, చేరితే నామం విశేషణంగా మారుతుంది.

ఉదా : అలమంద, నూతినీరు, రోకటిపాట.

3. విశేషణాలు - వర్గీకరణం :

ప్రధానంగా విశేషణాల్ని కొన్ని విధాలుగా వర్గీకరించవచ్చు.

1. గుణ విశేషణం
2. విధేయ విశేషణం
3. సార్వనామిక విశేషణం
4. హేతుగర్భ విశేషణం
5. క్రియా విశేషణం
6. క్రియాజన్య విశేషణం

1. గుణ విశేషణం :

విశేష్యం యొక్క గుణ వర్ణ పరిమాణాల్ని తెలియ జేసే విశేషణాల్ని "గుణ విశేషణం" అంటారు.

"తెల్లగుఱ్ఱం నల్ల మచ్చలు కలిగి అందంగా వుంది" ఇందులో తెల్ల, నల్ల అనే రెండు వర్ణ బోధకాలైన విశేషణాలు, గుఱ్ఱం యొక్క విశేషం తెల్లగా వుండడం. మచ్చల యొక్క విశేషం నల్లగా వుండడం విశేష్యముల యొక్క గుణరూపమైన విశేషముల్ని తెలియజేయడం చేత ఇవి గుణ విశేషణాలు అవుతాయి. తెల్ల, నల్ల మొదలైన అదంత గుణ విశేషణాలకు నిగాగమం బహుళంగా వస్తుంది.

ఉదా : తెల్లగుఱ్ఱం - తెల్లని గుఱ్ఱం
వల్ల మచ్చలు - వల్లని మచ్చలు
ఎఱ్ఱ దారం - ఎఱ్ఱని దారం
తియ్య కోరిక - తియ్యని కోరిక
తిన్న వడక - తిన్నని వడక

2. విధేయ విశేషణం :

విధేయంగా వుపయోగించబడే విశేషణం "విధేయ విశేషణం". విశేష్యానికి వరమందు వసూవక క్రియకు బదులుగా విల్చి వాక్యాన్ని పూర్తిచేసే విశేషణాన్ని విధేయ విశేషణమని అంటారు.

ఉదా : నేను ధన్యుడను - మేము ధన్యులము, మనము ధన్యులము నీవుధన్యుడవు - మీరు ధన్యులరు.

సాధారణంగా వాక్యంలో ఉద్దేశ్యం, విధేయం అనే రెండు అంశాలు వుంటాయి. ఉద్దేశ్యం వక్తకూ, శ్రోతకు తెలియ జేయబడేదై వుంటుంది. వర్వసాధారణంగా కర్త ఉద్దేశ్యం. మిగిలిన భాగం అనగా క్రియాదికం విధేయం.

ఉదా : "రాముడు రావణుని వంహరించెను" అనే వాక్యంలో "రాముడు" ఉద్దేశ్యం "రావణుని వంహరించెను" అనేది విధేయం.

విధేయం క్రియా వదాన్ని కలిగి వుంటుంది. "రాజ్యం పీర భోజ్యం" అనేటప్పుడు క్రియావదం కాక 'పీర భోజ్యం' అనే విశేషణమే విధేయంగా వ్యవహరిస్తుంది. కాబట్టి ఇది విధేయ విశేషణం.

గుణ విశేషణాలకు క్రియాజన్య విశేషణాలకు మీద తచ్చబ్దాన్ని చేర్చి విధేయ విశేషణాలుగా వుపయోగించవచ్చు.

ఉదా : నేను మంచివాడను - మేము మంచి వారం, మనం మంచి వారం. నేను వచ్చిన వాడను, నీవు చదివిన వాడవు.

ఇది క్రియలేని వాక్యంలో దాని స్థానాన్ని పూరిస్తుంది. కాబట్టి ఇది విధేయ విశేషణం.

ఉదా : రాముడు మంచివాడు.

ఇందులో "మంచివాడు" విధేయ విశేషణం.

3. సార్వనామిక విశేషణం :

విశేషణాలుగా వ్యవహరించే నర్వనామాల్ని సార్వనామిక విశేషణాలని అంటారు.

ఉదా : ఆ గుఱ్ఱం, ఈ రౌతు

ఇందులో ఆ, ఈ వర్ణాలు విశేషణాలు ఇవి నిర్దేశాత్మక నర్వ నామాలు. నర్వనామాలై వుండికూడ విశేషణాలుగా వ్యవహరించబడుతున్నాయి.

3. హేతుగర్భ విశేషణం :

"శ్రద్ధాళువు ఉత్తీర్ణుడగును" అనే వాక్యంలో కర్తయందు శ్రద్ధ అనే హేతువు గర్భితమైంది. కాబట్టి ఇది హేతు గర్భ విశేషణం.

5. క్రియా విశేషణం (Adverb) :

క్రియ యొక్క అర్థ విశేషాన్ని తెలిపేది క్రియా విశేషణం. ఆంగ్లంలో దీన్ని Adverb అంటారు.

క్రియా విశేషణాన్ని ముఖ్యంగా ఐదు విధాలుగా విభజించవచ్చు.

i. స్థల (దేశ) వాచక క్రియా విశేషణం.

ii. కాలవాచక క్రియా విశేషణం.

iii. గుణ వాచక క్రియా విశేషణం

iv. పరిమాణ వాచక క్రియా విశేషణం.

v. ప్రకార వాచక క్రియా విశేషణం.

i. స్థల (దేశ) వాచక క్రియా విశేషణం :

స్థలాన్ని ఉద్దేశించి తెలియజేసేది "స్థలవాచక క్రియా విశేషణం". ఇక్కడ, ఇచ్చట, అక్కడ, అచ్చట, ఎక్కడ, ఎచ్చట అనేరూపాలు తెలుగులో వున్నాయి. ఇవికాక ప్రక్క, వెంట, క్రింద, పైన, లోపల, బయట, దగ్గర, దూరం మొదలైనవి కూడా క్రియా విశేషణాలే.

ii. **కాలవాచక క్రియా విశేషణం :**

ఇప్పుడు, అప్పుడు, ఎప్పుడు అనే రూపాలు తెలగులో వున్నాయి. "వాడిప్పుడు వచ్చెను". ఇందులో "ఇప్పుడు" అనేది "వచ్చెను" అనే క్రియకు విశేషణంగా వుంది. నేడు, రేపు, నిన్న, మొన్న, ముందు, వెనుక, మొదలు, చివరమొదలైనవి కూడా క్రియా విశేషణాలుగానే వాడుతున్నారు.

iii. **గుణ వాచక క్రియా విశేషణం :**

గుణాన్ని తెలిపే క్రియలు "గుణ వాచక క్రియా విశేషణం".

ఉదా : అల్లనల్లన, చక్కన.

iv. **పరిమాణ వాచక క్రియా విశేషణం :**

ఇంత, ఇన్ని, అంత, అన్ని, ఎంత, ఎన్ని, అనే రూపాలు పరిమాణవాచక క్రియా విశేషణాలుగా వాడుతున్నారు. వీటితో పాటు తక్కువ, ఎక్కువ, పెక్కు, పలు, చాలు, కొంచెం, కొంత, కొన్ని, మొదలైన పదాలు కూడా పరిమాణవాచక క్రియా విశేషణాలు అవుతాయి.

v. **ప్రకార వాచక క్రియా విశేషణం :**

ఇట్లు, అట్లు, ఎట్లు, ఇట్టి, అట్టి, ఎట్టి మొదలైన రూపాలు తెలుగులో ప్రకార వాచక క్రియా విశేషణాలు

ఉదా : మెల్లగా, వేగంగా, తియ్యగా, పుల్లగా, మొదలైనవి కూడా ప్రకార వాచకాలు.

"నీరు జలజల ప్రవహించును, వాడు వడ వడ వణకెను", మొదలైన చోట్లగల ధ్వన్యనుకరణ పదాలు క్రియా విశేషణాల్లో చేరుతాయి.

విశేషణాలపై "అగు" శబ్దం యొక్క ముఖ్యాంత రూపం 'గా' అనేది చేరగా క్రియా విశేషణాలు ఏర్పడుతాయి.

ఉదా : ఎర్రగా, మంచిగా, నల్లగా, బరువుగా, మొదలైనవి.

అనమాపక క్రియా రూపాలైన క్త్వార్థకాలుకూడా క్రియా విశేషణాలుగా వాడబడుతున్నాయి.

ఉదా : పరుగెత్తుకొని వెళ్ళితిని, చూడగలిగెను, వణకుతూ పలికెను.

మొత్తం మీద క్రియా విశేషణాలు విభక్తి రహితాలై వుండడం అనేది సాధారణ లక్షణం అయినప్పటికీ అప్పుడప్పుడు విభక్తి సహితాలై కూడా కన్పిస్తాయి.

6. క్రియా జన్య విశేషణం :

క్రియలనుంచి వుట్టిన విశేషణాలు "క్రియాజన్య విశేషణాలు". క్రియాధాతువులకు అనుబంధాలుకానీ, ఆగమాలుకానీ కలిస్తే ఏర్పడిన విశేషాన్ని తెలిపే పదాల్ని క్రియాజన్య విశేషణం అంటారు. ఈ క్రియాజన్య విశేషణాల్ని ధాతుజ విశేషణం అనీ కూడా వ్యవహరిస్తారు.

"చదువు" అనేది క్రియాధాతువు. దీనినుండి చదువు, చదివెడు, చదివెడి, చదువుచున్న, చదువగల, చదువని మొదలైన రూపాలు ఏర్పడుతాయి. ఇవి అన్నీ పరమందు విశేష్యాన్ని చేర్చుకొని క్రియాజన్య విశేషణాలు అవుతాయి.

చదువే బాలుడు, చదివెడు బాలిక, చదివెడి ఉపాధ్యాయుడు, చదువుతున్న రనఙ్జుడు మొదలైనవి వ్యవహారంలో వున్నాయి. ఈ విశేషణాలకు మీద "అట్టి" అనే శబ్దం విభాషగా అను ప్రయుక్తమవుతుంది.

ఉదా : చదువుబాలుడు - చదువు నట్టి బాలుడు.

పరమందు విశేష్యం చేరక పోతే దీనిని యథాతథంగా ప్రయోగించడానికి వీలుపడదు. అలాంటప్పుడు తచ్ఛబ్దాన్ని (వాడు, వారు, అది, అవి) చేర్చుకొని వాడవచ్చు.

ఉదా : చదువువాడు. చదువునది, చదివినట్టివాడు, చదివినట్టిది, మొ.

భాషలో విశేషణాలు ఆయావదాలకు విశిష్టమైన అర్థాల్ని సంతరింపజేయడమేగాక పదజాలాన్ని అభివృద్ధి చేస్తాయ.

18. క్రియ - రూపనిర్మాణం

"సర్వేంద్రియాణాం నయనం ప్రధానం" అన్నట్లు భాషాంగాలన్నింటిలోనూ క్రియలు ప్రధానమైనవి. క్రియాస్వరూపాన్ని బాగాగుర్తించి వుపయోగించినప్పుడే భాషయొక్క ప్రజ్ఞాపాటవం గోచరిస్తుంది. "బాలవ్యాకరణం" లో క్రియాపరిచ్ఛేదంలో క్రియల స్వరూపస్వభావాల్నిగూర్చి విపులంగా వివరంగా విస్తారంగా చిన్నయసూరి వివరించాడు. "క్రియ" అనేపదం సంస్కృతంనుంచి వచ్చిన పారిభాషికపదం.

1. క్రియ - నిర్వచనం :

"క్రియతే ఇతి క్రియా". క్రియ అంటే చేష్ట (వ్యాపారం) అని అర్థం. సామాన్యజన వ్యవహారంలో కాల, పురుష, వచన, లింగబోధకతను సూచిస్తూవని (Action)ని తెలియజేసే పదాన్ని క్రియ అంటారు. అంటే వ్యాపారబోధకాలైనవి క్రియలని అర్థం. చేశారు, చేయగలవు మొదలైన క్రియా రూపాలకు మూలరూపమైన "చేయు" అనేది క్రియాధాతువు. తెలుగుభాషలోని క్రియలన్నీ అచ్చు అంతంగా వుంటాయి. క్రియల్లో ప్రధానమైన భాగం ప్రాతిపదిక ధాతువు. క్రియా ప్రాతిపదికకు, ప్రత్యయాలు చేరి క్రియానిర్మాణం జరుగుతుంది. వ్యక్తి, వస్తువుల్ని ఉద్దేశించి ఏదో ఒకవిషయం చెప్పడానికి వుపయోగపడేది, వ్యాపారాదుల్ని బోధించేది అయిన పదాన్ని క్రియ అని అంటారు.

2. క్రియలు - భేదాలు :

తెలుగుభాషలోని క్రియలన్నింటినీ ప్రయోగనిర్మాణాన్నిబట్టి ప్రధానంగా రెండు రకాలుగా విభజించవచ్చు. ఒకటి సమాపకక్రియ, రెండు అసమాపకక్రియ చేసెను, చేయగలడు, చేయును, చేసితిని, చేయును, చేసితిని, చేయను మొదలైనవి సమాపకక్రియలు, చేసినన్, చేయక, చేసి, చేయని, చేసెడు, చేసిన మొదలైనవి అసమాపకక్రియలు.


క్రియ - భేదాలు
A. సమాపకక్రియలు
B. అసమాపక క్రియలు
I. కాలబోధకక్రియలు
II. అర్థబోధకక్రియలు
1. భూతకాలిక క్రియలు
2. వర్తమానకాలిక క్రియలు
3. భవిష్యత్కాలిక క్రియలు
1 తద్ధర్మార్థకాలు
2 వ్యతిరేక కార్థకాలు
3 ప్రార్థనా ద్యర్థకాలు
4 వ్యతిరేక ప్రార్థనాద్యర్థకాలు
5 ఆశీరా ద్యర్థకాలు
6 విధిక్రియ రూపాలు
1 క్త్వార్థకం
2 శత్రర్థకం
3 ఆనంత ర్యార్థకం
4 తుమున్న ర్థకం
5 చేదర్థకం
6 భావార్థకం
7 వ్యతిరేక భావార్థకం
8 ధాతుజ విశేషణం

A. సమాపక క్రియలు (Finite Verbs) :

ధాతువు (Root) లపై పురుషప్రత్యయాలు (Personal Suffix) కాలవాచక ప్రత్యయాలు (Tense mood suffix) చేర్చుకొని వాక్యాన్ని ముగించడానికి, వాడే క్రియరూపాల్ని సమాపకక్రియలని అంటారు. సమాపక క్రియలచివర లింగ, వచన, పురుషబోధక ప్రత్యయం వుంటుంది. సమాపక క్రియలు వాక్యాన్ని పూర్తిచేస్తాయి.

ఉదా : వచ్చాడు, వస్తాడు.

సమాపకక్రియలు రెండు విధాలు :

I. కాలబోధక క్రియలు.
II. అర్థబోధక క్రియలు.

I. కాలబోధక క్రియలు :

కాలాన్ని తెలియజేసేవి కాలబోధకక్రియలు. ఇవి మూడువిధాలు. ఒకటి భూతకాలికక్రియలు, రెండు వర్తమానకాలక్రియలు, మూడు భవిష్యత్ కాలికక్రియలు.

"కాలం" అనే పారిభాషికపదం క్రియారూపాల్ని పేర్కొడానికి ఉపయోగపడుతుంది.

(i) భూతకాలం :

ఉదా : నీవునాకు గొప్ప ఉపకారంచేశావు. ఇక్కడ "చేశావు" అనేది క్రియ, భూతకాలం (భూత = జరిగిపోయినది) వాక్యరచనాకాలానికి పూర్వమే జరిగిపోయిన పనిని తెలుపుతుంది.

(ii) వర్తమానకాలం :

ఉదా : వాడు ఇటువైపేవస్తున్నాడు. ఇక్కడ "వస్తున్నాడు" అనే క్రియ వర్తమానకాలం (వర్తమాన = జరుగుతున్నది). రావడం అనేపని వాక్యరచనాకాలంలో జరుగుతుండడం సూచిస్తుంది.

(iii) భవిష్యత్‌కాలం :

ఉదా : "రేపుమేము బయలుదేరుతాం". ఇందులో "బయలు దేరుతాం" అనేక్రియ భవిష్యత్‌కాలం. (భవిష్యత్ = కానున్నది) వక్త ఆ వాక్యం పలికేటప్పటికి బయలుదేరలేదు.

1. భూతకాలిక క్రియలు (Past tense) :

జరిగిపోయిన వనిని తెలియజేసేది భూతకాలం. భూతకాలాన్ని సూచించడానికి "ఇ" ప్రత్యయం చేరుతుంది. అంతేకాక 'తి' అనే వర్ణంకూడా ఆగమంగా వస్తుంది.

ఉదా : చేసితిని. ఇందులో "ఇ" వర్ణం భూతార్థకం. "తి" వర్ణం ఆగమం. మరికొన్ని

ఉదా : వచ్చితిని, వచ్చితిరి, వచ్చెను, వచ్చిరి.

ఆగమాలమీద పురుషప్రత్యయాల అత్వానికి ఇత్వం అవుతుంది.

వురుషలు	ఏకవచనం	బహువచనం
ఉత్తమపురుష	నేనువచ్చితిని	మేమువచ్చితిమి
మధ్యమపురుష	నీవువచ్చితివి	మీరువచ్చితిరి
ప్రథమపురుష	వాడువచ్చెను	వారువచ్చిరి.

ప్రథమపురుషలో కర్త అమహద్వాచకం అయినప్పుడు బహువచనానికి ఏకవచనం వస్తుంది.

ఉదా : చిలక పలికెను, చిలుకలు పలికెను.

మహతీవాచకం బహువచనంలో మహత్తుతో సామ్యం కలిగివుంటుంది.

ఉదా : బాలురువచ్చిరి, బాలికలు వచ్చిరి.

మధ్యమపురుష 'వ'కారానికి లోపం వికల్పంగా వస్తుంది.

ఉదా : నీవు వచ్చితి, నీవువచ్చితివి.

2. వర్తమాన క్రియలు (Present tense) :

జరుగుతున్న పనిని తెలియచేసేవి వర్తమానకాలక్రియలు. ధాతువునకు వర్తమానబోధకమైన "చు" ప్రత్యయం చేరుతుంది. తర్వాత దానిపైన "ఉన్న" అనే అనుబంధం చేరుతుంది.

ఉదా : చేయుచున్నాడు. వండుచున్నాడు, చదువుచున్నాడు. అనుబంధం తర్వాత వురుషప్రత్యయాలు చేరుతాయి. అలాంటప్పుడు 'ఉన్న' అను బంధానికి దీర్ఘం ఆగమంగా వస్తుంది. "ది", "వి" అనే ప్రత్యయాలు పరమైనపుడు దీర్ఘంరాదు.

వురుషలు	ఏకవచవం	బహువచనం
ఉత్తమపురుష	నేనువచ్చుచున్నాను	మేమువచ్చుచున్నాము
మధ్యమపురుష	నీవువచ్చుచున్నావు	మీరువచ్చుచున్నారు
ప్రథమపురుష	వాడువచ్చుచున్నాడు	వారువచ్చుచున్నారు
	అదివచ్చుచున్నది	అవి వచ్చుచున్నవి

వర్తమానార్థక "చు" వర్ణం ద్రుతాంతం కాబట్టి ఇక్కడ "ఉ"కారానికి సంధి వైకల్పికంగా వస్తుంది. పైవి సంధియైనరూపాలు. సంధిరానప్పుడు ఈ కిందివిధంగా రూపాలుంటాయి.

ఉదా : వచ్చుచునున్నాను, వచ్చుచునున్నారు

మహతీవాచకం ఏకవచనంలో అమహత్తుతోనూ, బహువచనంలో మహత్తుతోనూ సామ్యం కలిగివుంటుంది.

ఉదా : అది వచ్చుచున్నది, ఆమె వచ్చుచున్నది.
బాలురు వచ్చుచున్నారు, బాలికలు వచ్చుచున్నారు.

కొన్నిధాతువులకు ఈమూడు కాలాల్లోవున్న రూపాల్ని భాస్కరరావు (న్నూర్తిశ్రీ) గారు చాలా వివరంగా ఈ కింది విధంగా విశదీకరించారు.

I. పిలుచు - స్వార్థకం

1. భూతకాలం (పిలిచితి)

వురుషలు	ఏకవచవం	బహువచనం
ఉత్తమపురుష	పిలిచితిని	పిలిచితిమి
మధ్యమపురుష	పిలిచితివి	పిలిచితిరి
ప్రథమపురుష	పిలిచెను	పిలిచిరి

2. వర్తమానకాలం (పిలుచుచున్నా)

ఉత్తమపురుష	పిలుచుచున్నాను	పిలుచుచున్నాము
మధ్యమపురుష	పిలుచుచున్నావు	పిలుచుచున్నారు
ప్రథమపురుష	పిలుచుచున్నాఁడు	పిలుచుచున్నారు
	పిలుచుచున్నది	పిలుచుచున్నవి

3. భవిష్యత్కాలం (పిలువఁగల)

ఉత్తమపురుష	పిలువఁగలను	పిలువఁగలము
మధ్యమపురుష	పిలువఁగలవు	పిలువఁగలరు
ప్రథమపురుష	పిలువఁగలఁడు	పిలువఁగలరు
	పిలువఁగలదు	పిలువఁగలవు

II. పిలుచు (కర్మార్థకం)

1. భూతకాలం (పిలువఁబడితి-)

ఉత్తమపురుష	పిలువఁబడితిని	పిలువఁబడితిమి
మధ్యమపురుష	పిలువఁబడితివి	పిలువఁబడితిరి
ప్రథమపురుష	పిలువఁబడెను	పిలువఁబడిరి
	పిలువఁబడినది	పిలువఁబడినవి

2. వర్తమానకాలం (పిలువఁబడుచున్నా-)

ఉత్తమపురుష	పిలువఁబడుచున్నాను	పిలువఁబడుచున్నాము
మధ్యమపురుష	పిలువఁబడుచున్నావు	పిలువఁబడుచున్నారు
ప్రథమపురుష	పిలువఁబడుచున్నాడు	పిలువఁబడుచున్నారు
	పిలువఁబడుచున్నది	పిలువఁబడుచున్నవి

3. భవిష్యత్కాలం (పిలువఁబడఁగల)

ఉత్తమపురుష	పిలువఁబడఁగలను	పిలువఁబడఁగలము
మధ్యమపురుష	పిలువఁబడఁగలవు	పిలువఁబడఁగలరు
ప్రథమపురుష	పిలువఁబడఁగలఁడు	పిలువఁబడఁగలరు
	పిలువఁబడఁగలదు	పిలువఁబడఁగలవు

III . తెలియు - స్వార్థకం

1. భూతకాలం (తెలిసికొంటి)

వురుషలు	ఏకవచనం	బహువచనం
ఉత్తమపురుష	తెలిసికొంటిని	తెలిసికొంటిమి
మధ్యమపురుష	తెలిసికొంటివి	తెలిసికొంటిరి
ప్రథమపురుష	తెలిసికొనెను	తెలిసికొనిరి
	తెలిసికొనినది	తెలిసికొనినవి

2. వర్తమానకాలం (తెలిసికొనుచున్నా)

ఉత్తమపురుష	తెలిసికొనుచున్నాను	తెలిసికొనుచున్నాము
మధ్యమపురుష	తెలిసికొనుచున్నావు	తెలిసికొనుచున్నారు
ప్రథమపురుష	తెలిసికొనుచున్నాఁడు	తెలిసికొనుచున్నారు
	తెలిసికొనుచున్నది	తెలిసికొనుచున్నవి

3. భవిష్యత్కాలం (తెలిసికొనగల)

ఉత్తమపురుష	తెలిసికొనఁగలను	తెలిసికొనఁగలము
మధ్యమపురుష	తెలిసికొనఁగలవు	తెలిసికొనఁగలరు
ప్రథమపురుష	తెలిసికొనఁగలఁడు	తెలిసికొనఁగలరు
	తెలిసికొనఁగలదు	తెలిసికొనఁగలవు

IV . తెలియు - ఆత్మనేవది - కర్మార్థకం

1. భూతకాలం (తెలిసికొనఁబడితి)

వురుషలు	ఏకవచనం	బహువచనం
ఉత్తమపురుష	తెలిసికొనఁబడితిని	తెలిసికొనఁబడితిమి
మధ్యమపురుష	తెలిసికొనఁబడితివి	తెలిసికొనఁబడితిరి
ప్రధమపురుష	తెలిసికొనఁబడెను	తెలిసికొనఁబడిరి

2. వర్తమానకాలం (తెలిసికొనఁబడుచున్నా -)

ఉత్తమపురుష	తెలిసికొనఁబడుచున్నాను	తెలిసికొనఁబడుచున్నాము
మధ్యమపురుష	తెలిసికొనఁబడుచున్నావు	తెలిసికొనఁబడుచున్నారు
ప్రధమపురుష	తెలిసికొనఁబడుచున్నాడు	తెలిసికొనఁబడుచున్నారు
	తెలిసికొనఁబడుచున్నది	తెలిసికొనఁబడుచున్నవి

3. భవిష్యత్కాలం (తెలిసికొనఁబడఁగల-)

ఉత్తమపురుష	తెలిసికొనఁబడఁగలను	తెలిసికొనఁబడఁగలము
మధ్యమపురుష	తెలిసికొనఁబడఁగలవు	తెలిసికొనఁబడఁగలరు
ప్రధమపురుష	తెలిసికొనఁబడఁగలఁడు	తెలిసికొనఁబడఁగలరు
	తెలిసికొనఁబడఁగలదు	తెలిసికొనఁబడఁగలవు

4. భవిష్యత్కాలిక క్రియలు (Future tense) :

జరగబోయే పనిని తెలియజేసేవి "భవిష్యత్కాలిక క్రియలు".

ఉదా : చేయగలను, చూడగలను, చదవగలను.

ధాతువుయొక్క నుబ్యంత రూపానికి "కల" అనేది ఆగమంగా వస్తుంది. దీనిపైన పురుషప్రత్యయాలు చేరుతాయి. "విను" ధాతువునకు నుబ్యంతరూపం "వినన్" అనేది. దీనికి పైన "కల" అని వచ్చినప్పుడు ద్రుతకార్యంకాగా వినగల, వినంగల అని అవుతుంది. అప్పుడు పురుష ప్రత్యయాలు చేరతాయి. అమహదర్థంలో

ప్రథమ పురుషకు ఏకవచనంలో "దు" అనీ, బహువచనంలో "వు" అని ప్రత్యయాలు వస్తాయి.

పురుషలు	ఏకవచనం	బహువచనం
ఉత్తమపురుష	నేనువినగలను	మేమువినగలము
మధ్యమపురుష	నీవువినగలవు	మీరువినగలరు
ప్రథమపురుష	వాడువినగలడు	వారువినగలరు
	అదివినగలదు	అవి వినగలవు.

II. అర్థబోధక క్రియలు :

అర్థబోధకక్రియలు అర్థాన్నిబోధిస్తాయి. అర్థబోధక క్రియలు ఇవి.

1. తద్ధర్మాద్యర్థక క్రియలు
2. వ్యతిరేకార్థక క్రియలు
3. ప్రార్థనాద్యర్థక క్రియలు
4. వ్యతిరేకప్రార్థనాద్యర్థక క్రియలు
5. ఆశీరాద్యర్థక క్రియలు
6. విధిక్రియారూపాలు

1. తద్ధర్మాద్యర్థక క్రియలు :

తత్ = ధాతువుయొక్క, ధర్మ = స్వభావమైన, అర్థకం = అర్థాన్నితెల్పేది. సందర్భాన్నిబట్టి భూతభవిష్యత్‌వర్తమానకాలాలు మూడింటిలో దేనినైనా తెలియజేసేవి తద్ధర్మాద్యర్థకక్రియలు.

ఉదా : చాకలిబట్టలు ఉతుకును (భవిష్యత్).

తద్ధర్మాద్యర్థకంలో ధాతువునకూ, పురుషప్రత్యయానికి నడుమ "దు" వర్ణం అదనంగా వస్తుంది. ప్రథమైక వచనంతో "దు" వర్ణానికి బదులుగా "ను" వర్ణం ప్రత్యయంగా వస్తుంది. దానికి పూర్వం "దు" వర్ణం కలుగదు.

వురుషలు	ఏకవచవం	బహువచనం
ఉత్తమపురుష	చేయుదును	చేయుదుము
మధ్యమపురుష	చేయుదువు	చేయుదురు
ప్రథమపురుష	చేయును	చేయుదురు

"వచ్చు" మొదలైన ధాతువులయొక్క "చ" కారం, మీది "ద" కారంతో కలిసి "త" కారంగా మారుతుంది. అప్పుడు రూపాలు ఈ కిందివిధంగా వుంటాయి.

వురుషలు	ఏకవచవం	బహువచనం
ఉత్తమపురుష	వత్తును	వత్తుము
మధ్యమపురుష	వత్తువు	వత్తురు
ప్రథమపురుష	వచ్చును	వత్తురు

ఇక్కడ "ద" కారానికి ముందు ద్విత్వచకారం వున్నది కాబట్టి ద్విత్వతకారం గలిగింది.

"ద" వర్ణానికి బదులుగా "ఎద" అనేది ఆగమంగా వస్తుంది. "ద" వర్ణానికి ప్రథమైకవచనంలో ఈ ఆగమంరాదు.

వురుషలు	ఏకవచవం	బహువచనం
ఉత్తమపురుష	చదివెదను	చదివెదము
మధ్యమపురుష	చదివెదవు	చదివెదరు
ప్రథమపురుష	చదువును	చదివెదరు

ఇత్వం కానీ, ఎత్వం కానీ వున్నప్పుడు ధాతువుయొక్క అనాద్యమైన ఉత్వానికి ఇత్వం వస్తుంది. అంచేతనే చదువు + ఎదను = చదివెదను అని అవుతుంది. ఇదే విధంగా తక్కినరూపాలు వుంటాయి.

ప్రథమపురుషలో ఎడి, ఎడు అనేవి ఆగమాలుగా వుంటాయి. ఇవివచ్చేటప్పుడు ఉభయరచనల్లోనూ "ము" వర్ణకం మాత్రమే కలుగుతుంది. ఇకారం మీది "ను" వర్ణకం "ని" గా మారుతుంది.

ఉదా : అదివచ్చెడిని అదివచ్చెరును

వాడువచ్చెడిని వాడువచ్చెడును

అవివచ్చెడిని అవివచ్చెడును

వారువచ్చెడిని వారువచ్చెడును

మధ్యమపురుష 'వ' కారానికి లోపం వైకల్పికంగా అవుతుంది.

ఉదా : చేయుదువు చేయుదు

వత్తువు వత్తు

చేసెదవు చేసెదు

2. వ్యతిరేకార్థకక్రియలు :

వనిజరగని దానిని తెలిపేవి వ్యతిరేకార్థకక్రియలు. ధాతువునకూ, ప్రత్యయానికి మధ్య "అ" వర్ణం అదనంగా వస్తుంది. అమహద్వాచకం కర్త అయినప్పుడు ప్రథమపురుష ఏకవచనంలో "దు" అనీ, బహువచనంలో "వు" అనీ ప్రత్యయాలు వస్తాయి.

ఉదా :	పురుషలు	ఏకవచనం	బహువచనం
	ఉత్తమపురుష	చేయను	చేయము
	మధ్యమపురుష	చేయవు	చేయరు
	ప్రథమపురుష	చేయదు	చేయరు
		చేయదు	చేయవు

3. ప్రార్థనాద్యర్థకం :

ప్రార్థననికానీ, విధినికానీ తెలిపేవి ప్రార్థనాద్యర్థకక్రియలు. మధ్యమ పురుషక్రియ ప్రార్థనాద్యర్థకాలు అవుతాయి. ఏకవచనంలో "వు" ప్రత్యయానికి బదులుగా "ము" ప్రత్యయమూ, బహువచనంలో "రు" ప్రత్యయానికి బదులుగా బిందు పూర్వక "డు" వర్ణం వాడతారు.

	ఏకవచనం	బహువచనం
ప్రార్థనం	రక్షింపుము	రక్షింపుడు
విధి	వ్రాయుము	వ్రాయుడు

"విధి" లో ధాతువునకు "అది" అనేది చేరుతుంది. అలాంటప్పుడు పురుషప్రత్యయాలు చేరవు. తన్నుతాను విధించుకొనుట సాధారణంగా జరగదు. కాబట్టి ఉత్తమపురుషలో "అది" అనేదానితో విధ్యర్థకం కన్పించదు.

పురుషలు	ఏకవచనం	బహువచనం
మధ్యమపురుష	నీవువచ్చునది	మీరువచ్చునది
ప్రథమపురుష	వాడువచ్చునది	వారువచ్చునది
	అదివచ్చునది	అవివచ్చునది

4. వ్యతిరేకప్రార్థనాద్యర్థకక్రియలు :

ఇది ప్రార్థనాద్యర్థకక్రియలకు వ్యతిరేకరూపం. కాబట్టి ఇదికూడ మధ్యమ పురుషక్రియ అయివుంటుంది. ధాతువునకూ మధ్యమపురుష ప్రత్యయాలకూ (ము, డు) నడుమ "అకు" అనేది అదనంగా చేరుతుంది.

పురుషలు	ఏకవచనం	బహువచనం
మధ్యమపురుష	చేయకుము	చేయకుడు

5. ఆశీరాద్యర్థక క్రియలు :

ఆశీస్సులోనూ, శాపంలోనూ క్రియారూపం ఆశీరాద్యర్థకం అవుతుంది. మధ్యమపురుషలోనూ, ప్రథమపురుషలోనూ, ఉభయవచనంలోనూ ఎడను, తను, అన్నప్రత్యయాలు ధాతువుకు చేరతాయి. ఉత్తమపురుషలో ఆశీశ్శాపాలు సాధారణంగా వుండవు. కాబట్టి పై ప్రత్యయాలతోడిరూపం ఉత్తమపురుషలో వుండవు.

	ఏకవచనం		బహువచనం
మ.పు.	ప్రసన్నుడయ్యెడును	-	ప్రసన్నులరయ్యెడును (ఆశీస్సు)
	రాక్షసుడవయ్యెడును	-	రాక్షసులరయ్యెడును (శాపం)
	ప్రసన్నుడవగుతను	-	ప్రసన్నులరగుతను (ఆశీస్సు)
	రాక్షసుడవగుతను	-	రాక్షసులరగుతను (శాపం)
ప్ర.పు.	శుభము కల్గెడును	-	శుభములుగల్గెడును (ఆశీస్సు)
	కీడు కలిగెడును	-	కీళ్ళుకలిగెడును (శాపం)

ప్రవన్నుడగుతను - ప్రవన్నులగుతను (ఆశీస్సు)

రాక్షసుడగుతను - రాక్షసులగుతను (శాపం)

కీడు కలుగుతను - కీళ్ళుకలుగుతను

6. విధిక్రియ రూపాలు :

ప్రాచీన తెలుగుభాషలో ఏకవచనంలో ప్రత్యయం "ము" బహువచనంలో "ఉండు", ప్రాచీనభాషలో హల్లుముందూ అవసానంలోనూ "ము" వైభాషికంగా లోపిస్తుంది. కానీ రమ్ము, పొమ్ము మొదలైనవాటిలో అంటే (హ) "అ" అనే ధాతురపాంతరం వున్నచోట "ము" లోపించదు. ఆమ్రేడితంలో మొదటిదానిలో ప్రత్యయంవైభాషికంగా లోపిస్తుంది.

ఉదా : రారమ్ము, రమ్ము రమ్ము

రారండు, రండు రండు.

ఉండులో ఉకారం (హ) "అ" రూప ధాతురూపాంతరాలు తర్వాత లోపిస్తుంది.

ఉదా : రండు, ఇండు, కండు

చేయు(ము) చేయుండు, చేయుఁడు

చెప్పు (ము) చెప్పుండు, చెప్పుఁడు

ఆధునిక భాషలో "ము" లేకపోయినా, ఇయ్యమన్నాడు, తినమంటారు మొదలైన నిర్మాణాల్లో అనుధాతువుముందు ఈ ప్రాచీనమకారం మిగిలివుంది. (ఉ)ండు ఆధునిక భాషలో (అం)డిగా మారింది.

ధాతువుకి వ్యతిరేకప్రత్యయమైన 'అ' చేరిన తర్వాత ఏ.వ (ప్ర) - (ము), - బ.వ. (ప్ర) - ఉండు, (అ) - అండి చేరుతాయి.

ఉదా : తినకు (ము), తినకుండు, తినకుడు, తినకండి.

A. నమావక క్రియలు :

వ్యతిరేక ప్రత్యయం "అ" దీర్ఘాచ్చుతో అంతమయ్యే క్రియల తర్వాత ఇదిలోపిస్తుంది. రాడు, లేడు, కాడు, లేడు, మొ.

ఏకవచనం	బహువచనం
చెప్పను	చెప్పం

	చెప్పవు		చెప్పరు
పు.	చెప్పడు	మ.	చెప్పరు
పురుషే	చెప్పదు	అమ.	చెప్పవు

ప్రాచీన భాషలో ఇది భూత కాలానికి కూడా వర్తిస్తుంది. ప్రాచీన భాషలో భూత కాలార్థంలో భూతకాలికమైన "అగు" ధాతువు అను ప్రయుక్తమవుతుంది.

ఉదా : రాదయ్యెను.

తుమున్నర్థకానికి "లేదు" చేరడంవల్లకూడా భూతకాలిక వ్యతిరేకం వ్యక్తమవుతుంది.

ఉదా : రాలేదు.

వర్తమాన కాలవ్యతిరేకార్థానికి భావార్థకానికి "లేదు" చేరుతుంది.

ఉదా : వచ్చుట/ రావటంలేదు.

B. వ్యతిరేకక్త్వార్థకం :

ఉదా : అని, చెయ్యక, రాక.

C. వ్యతిరేక ధాతుజ విశేషణం :

ఉదా : అక, చెయ్యని, రాని.

D. వ్యతిరేకవామం :

ఉదా : అమి, చూడమి, రామి.

ఆధునిక భాషలో వ్యతిరేకక్త్వార్థకానికి "పోవు" భావార్థకం చేరుతుంది.

ఉదా : చూడకపోవడం, రాకపోవడం.

B. అవమావక క్రియలు (Non-Finite Verbs) :

ధాతువులపై వేరువేరు అర్థాల్ని బోధించే ప్రత్యయాలు మాత్రమేచేరి పురుష ప్రత్యయాలు చేరకుండానే వుపయోగించే రూపాలు అసమాపక క్రియలు.

ఉదా : "పాడు" ధాతువునుంచి ఏర్పడే అసమాపకక్రియలు : పాడి, పాడుతు, పాడక, పాడ, పాడగా, పాడితే, పాడనిదే, పాడినా, పాడక, పాడే, పాడని, పాడుట, పాడట.

ఒక అసమాపక క్రియమీద మరో అసమాపక క్రియచేరి ఏర్పడ్డ క్రియలు సంయుక్త అసమాపక క్రియలు.

ఉదా : పాడివున్న, పాడుతున్న, పాడుతుండగా, పాడుతుంటే, పాడగల, పాడబోయే, పాడమన్నా.

అసమాపక క్రియల్లో ప్రాతిపదికకు కాలావబోధక ప్రత్యయం చేరుతుంది కాని, వురుష ప్రత్యయంచేరదు. నమాపక క్రియతో కూడిన వాక్యం సంపూర్ణవాక్యమౌతుంది. కాని అసమాపక క్రియతో సంపూర్ణ వాక్యం ఏర్పడదు. అంటే వాక్యాన్ని పూర్తిచేయజాలని క్రియల్ని అసమాపక క్రియలు అంటారు.

అనమాపక క్రియలు వాక్యంలో ప్రయోగించబడి కార్య నమాప్తికి సూచించకుండా విశేషణంగాకానీ, క్రియావిశేషణంగాకానీ పనిచేస్తాయి. కాబట్టి ఈ అసమాపక క్రియల్ని రెండు రకాలుగా విభజించవచ్చు. ఒకటి ధాతుజ విశేషణాలు, రెండు క్రియా విశేషణాలు.

క్త్వార్థం, వ్యతిరేకక్త్వార్థకం, శత్రర్థకం అనంతర్యార్థకం తుమున్నర్థకం, చేదర్థకం, భావార్థకం, వ్యతిరేక భావార్థకం. ధాతుజ విశేషణాలు అనేవి అసమాపక క్రియలోకి వస్తాయి.

1. **క్త్వార్థం (Past Participle) :**

భూతకాలిక అసమాపక క్రియారూపం "క్త్వార్థం". ఇది "ఇ" కారాంతమై వుంటుంది. "ఇత్" అనగా హ్రస్వ ఇకారం.

ఉదా : వచ్చి + ఇచ్చెను = వచ్చు + ఇ(క్త్వార్థం) + ఇచ్చెను. ధాతువులపై "ఇ" వర్ణకం చేరగా క్త్వార్థం ఏర్పడుతుంది. ఈ "ఇ" వర్ణకం భూతకాలాన్ని సూచిస్తుంది.

ఉదా : తిని, తాగి, చదివి, చూచి.

2. **శత్రర్థకం (Present Participle) :**

వర్తమానకాలాన్ని బోధించే అసమాపక క్రియారూపం "శత్రర్థకం". "చున్" అనే ప్రత్యయం చేరడం వల్ల శత్రర్థక రూపాలు ఏర్పడతాయి.

ఉదా : వచ్చుచున్, తినుచున్, చదువుచును, చూచుచును.

3. అనంతర్యార్థకం (Infinetives) :

అనంతరం అయ్యేవనిని నూచించే అనవూవక క్రియారూవం అనంతర్యార్థకం. ఇందులో ధాతువుకు "డును" అనేది చేరుతుంది.

ఉదా : చదువుడును - చూచుడును.

4. తుమున్నర్థకం :

ధాతువునకు "అను" అనేది చేరుతుంది. ఆపైన "కాన్" అనికానీ "కన్" అని కానీ చేరుతుంది.

ఉదా : చదువను - చూడను

చదువగాను - చూడగాను

చదువగను - చూడగను

ప్రత్యయం. అన్, చేయన్, చెప్పన్. ఆధునిక భాషలో దీనిచివరి నకారం కొన్ని నిపాతాల ముందు మాత్రమే మిగిలి, మిగిలిన చోట్ల లోపించింది.

ఉదా : చెప్పనా ? చెప్పనేలేదు / చెప్పేలేదు

అన్నంతినాలేదు, పెట్టాలేదు

ఆధునిక భాషలో ఈరూపం కొన్ని సహాయక క్రియల ముందూ, "గా", గానేల ముందూ మాత్రమే మిగిలింది.

ఉదా : చెప్పకూడదు, చెప్పగలను, చెప్పలేను, చెప్పవచ్చు, చెప్పగా, చెప్పగానే. మిగిలిన చోట్ల దీని స్థానంలో కృదంతాలు వాడుకలో వున్నాయి.

ఉదా : ప్రాచీన తెలుగు - చూడఁబోయితిని

ఆధునిక తెలుగు - చూడడానికి వెళ్ళాను.

5. చేదర్థకం (Conditional) :

"అయినచో" అనే అర్థంలో వచ్చే అసమాపక క్రియారూపం చేదర్థకం. "ఇనన్" అనే ప్రత్యయం ధాతువులపై చేరడం వల్ల చేదర్థక రూపాలు ఏర్పడతాయి.

ఉదా : వచ్చినన్, చూచినన్, చేసినన్, చూపినన్, చదివినన్.

సమాపక క్రియారూపంమీద ప్రశ్నార్థకాలైన ఆ, ఏలు చేర్చడంవల్లకూడా చేదర్థకాలు ఏర్పడతాయి. "ఏ" అనే వర్ణంపై కొన్ని చోట్ల "ని" కూడా చేరవచ్చు.

ఉదా : వచ్చెనేని, చూచెనేని.

6. భావార్థకం :

ధాతువుయొక్క అర్థాన్ని తెలియచేసేది భావార్థకం. ఈ అర్థంలో ధాతువుకు "ట" వర్ణకం చేరుతుంది.

ఉదా : చదువుట, చేయుట, చూచుట.

7. వ్యతిరేకభావార్థకం :

భావార్థకానికి వ్యతిరేకమైంది వ్యతిరేకభావార్థకం. ధాతువునకు "అమి" అనేది చేరితే ఇవి ఏర్పడతాయి.

ఉదా : చదువమి - చూడమి.

8. ధాతుజ విశేషణం (క్రియాజన్య విశేషణం) :

ధాతువునుండి పుట్టిన విశేషణాలని అర్థం. దీన్ని క్రియాజన్య విశేషణాలని కూడా అంటారు. ఈ ధాతుజ విశేషణాలు ఐదు విధాలు.

(i) భూతకాలిక ధాతుజ విశేషణం

ఉదా : చదివిన, చూచిన

(ii) వర్తమాన కాలిక ధాతుజ విశేషణం

ఉదా : చదువుచున్న, చూచుచున్న

(iii) భవిష్యత్కాలిక ధాతుజ విశేషణం

ఉదా : చదవగల, చూడగల.

కృదంతాలు మామూలుగానే పరిగణించబడతాయి, కాబట్టివానిని అనమాపక క్రియలుగ భావించరాదు. "ట" వర్ణాంతాలు "అమి" వర్ణాంతాలు మాత్రమే అనమాపక క్రియలుగా పరిగణించ బడతాయి.

(iv) వ్యతిరేకార్థక ధాతుజ విశేషణం

ఉదా : చదువని, చూడని

(v) తద్ధర్మార్థకధాతుజ విశేషణం

ఉదా : చదువు, చూచు, చదివెడు, చూచెడు

ఇవేకాక ధ్వన్యనుకరణంలో ద్విరుక్తాలైన క్రియాధాతువులపై అనుబంధంగా "అను" ధాతువు చేరడంతో "తళతళమను", "మినుకుమినుకుమను" లాంటి అనమావక క్రియారూపాలు ఏర్పడతాయి.

ఇతర క్రియలు :

వలయును, వలెను, వలదు, వద్దు, కూడును, కూడదు, తగును, తగదు, వచ్చును, రాదు మొదలైన వాటిని "మ్యాన క్రియలు" గా వ్యవహరిస్తారు. తక్కిన ధాతువుల కున్నట్లు వీటికి కాల, పురుష, వచన భేదాల్ని బట్టి మార్పు కలుగుతుంది. ఇవి ధాతువు యొక్క నుబ్యంతరూపంపైన చేరుతుంది.

ఉదా : నేను చేయవలయును - మేము చేయవలయును
నీవు చేయవలయును - మీరు చేయవలయును
వాడు చేయవలయును - వారు చేయవలయును.

తెలుగులో ఏర్పడే క్రియా రూపాల్ని చిన్నయసూరి విస్తృతంగా వివరించాడు. క్రియాభేదాల్ని, క్రియలు ఆయా ప్రాతిపదికలనుంచి ఏర్పడే తీరుతెన్నుల్ని పరిశీలనాత్మకంగా తెలియజేశాడు. "బాలవ్యాకరణం" లోని పరిచ్ఛేదాలన్నింటిల్లోనూ క్రియా పరిచ్ఛేదమే పెద్దది. దీన్నిబట్టే చిన్నయసూరి క్రియల్ని గూర్చి తెలియజేసిన తీరును మనం అవగాహన చేసుకోవచ్చు.

19. లింగబోధ ప్రణాళిక

1. లింగం - నిర్వచనం :

"లింగం" అనే సంస్కృత పదానికి సంకేతం, గుర్తు, చిహ్నం అని అర్థం. ఆంగ్లంలో "లింగం" అనే పదాన్ని "Gender" అని వ్యవహరిస్తారు. సంస్కృతంలో వున్న లింగ విధానానికి, తెలుగులో వున్న లింగ విధానానికి చాలా తేడా వుంది. తెలుగుభాషకు ఇతర ద్రావిడభాషలకు లింగవిధానంలో దగ్గర సంబంధముంది.

2. ఆంగ్లంలో లింగం :

ఆంగ్లంలో "లింగం" అర్థగతంగా వుంటుంది. మగవారినిగూర్చి చెప్పే పదాలు పుంలింగాలు (Masculine), స్త్రీలను గూర్చి చెప్పేవి స్త్రీలింగాలు (Feminine). ఈ రెండూకానివి నపుంసకలింగాలు (Neuter).

	పులింగం	స్త్రీలింగం
ఉదా :	Male	Female
	Boy	Girl
	Father	Mother
	Brother	Sister

నపుంసకలింగాలు Book, Tree, Bus
ఉభయలింగాలు (Common Genders)

ఉదా : Child, Student, Teacher, Nurse.

3. సంస్కృతంలో లింగం :



సంస్కృతభాషలో "లింగం" మూడురకాలు. ఒకటి పుంలింగం, రెండు స్త్రీలింగం, మూడు నపుంసకలింగం. శబ్దాన్ని ఆశ్రయించి సంస్కృతంలో లింగం వుంటుంది. ఇందులో అర్థానికి ఎలాంటి ప్రాముఖ్యం వుండదు. ఆ, ఈ, ఊ అనే

వర్ణాలు అంతంలో వుండే పదాలు స్త్రీలింగాలనీ, అకారాన్త శబ్దాలు పులింగ, నపుంసకలింగాలనీ శబ్దం అంతాన్నిబట్టి సంస్కృతంలో లింగవివక్ష సాధారణంగా వుంటుంది. దానికి అర్థంతో సంబంధంలేదు. కాబట్టే ఒకే శబ్దం మూడులింగాల్లో కనిపిస్తుంది.

ఉదా : సుందరః, సుందరీ, సుందరం

నీలః, నీలా, నీలం.

4. హిందీలో లింగం :



సంస్కృతభాషను వారసత్వంగా పుణికిపుచ్చుకున్న హిందీభాషలో కూడా రెండు లింగాలేవున్నాయి. 1. పుంలింగం 2. స్త్రీలింగం. ఈభాషలో నపుంసకలింగంలేదు. అంతేకాక లింగాన్ని అనుసరించి మారవలసిన ప్రత్యయాలులేవు. కాని క్రియారూపాల్లో మార్పుకనబడుతుంది.

5. ద్రావిడభాషలు - లింగభేదం :

ద్రావిడభాషల్లోని లింగభేదం సహజమైన లింగభేదానికి చాలావరకు సన్నిహితంగా వుంటుంది. ఇండోయూరోపియన్ భాషలతో పోల్చిచూస్తే ఈ విషయం సుస్పష్టమవుతుంది. ఇండోయూరోపియన్‌భాషల్లో వ్యాకరణ లింగానికీ సహజలింగానికీ అంతగా సంబంధం వుండదు. ద్రావిడభాషల్లో జంతువుల్లో వున్న లింగభేదం వ్యాకరణంలో సూచితంకాదు.

ఉదా : అది ఎద్దు, అది ఆవు

ఎద్దువచ్చింది, ఆవువచ్చింది

పై ఉదాహరణవల్ల ద్రావిడభాషల్లో లింగభేదం సహజలింగభేదానికి పూర్తిగా సమానంగా వుంటుందని చెప్పలేం.

ద్రావిడభాషల్లో నామవాచకం లింగాన్ని అనుసరించి దానితో సంబంధించిన సర్వనామం కానీ, సమాపకక్రియకానీ, అభ్యాతసర్వనామంకానీ మారుతూ వుంటుంది.

నామవాచకం, లింగం దానిఅర్థంవల్లే తెలుస్తుంది. సాధారణంగా నామవాచకంలో లింగ ప్రత్యయాలు వుండవు.

ఉదా : తెలుగులో తమ్ముడు, అల్లుడు, మనుమడు లాంటి కొన్ని పదాల్లో "డు" ప్రత్యయం వుందికానీ అన్న, తండ్రి, కొడుకు మొదలైన అనేకపదాల్లో లింగప్రత్యయంలేదు.

ఈ ఉదాహరణలో ఇచ్చిన పదాలన్నీ అర్థం ఆధారంగా మహత్తులుగానే వరిగణించబడతాయి. అన్ని ద్రావిడభాషల్లోనూ లింగప్రత్యయాలు వున్న నామవాచకాలు అల్పసంఖ్యాకంగానే వున్నాయి.

దక్షిణ ద్రావిడభాషలోని "తొద"లోనూ, ఉత్తర ద్రావిడభాషలోని "బ్రాహుయీ" లోనూ లింగభేదంలేదు. మొత్తం ద్రావిడభాషల్లో లింగభేదంలేని భాషలు ఈ రెండుభాషలే. మిగిలిన ద్రావిడభాషల్లోని లింగభేదాన్ని ఆచార్య పి.యస్. సుబ్రహ్మణ్యంగారు నాలుగురకాలుగా వర్గీకరించారు.

1. మొదటి రకం :

మహత్	ఏ.వ.	(తమిళ - అవన్) మనుష్య
	బహు.వ	(తమిళ - అవర్)
మహతి	ఏ.వ.	(తమిళ - అవళ్)
అమహత్	ఏ.వ	(తమిళ - అతు)
	బహు.వ.	(తమిళ.అవ్.అవై)

తమిళం, మలయాళం, కన్నడం, తుళు భాషల్లో ఈ రకమైన లింగభేదం వుంది. కోత, కొడగు భాషల్లోకూడా ఇలాంటి లింగభేదం వుంది. కానీ ఈ భాషల్లో అమహత్తులో ఏకవచన బహువచన భేదం లేదు. అంటే అద్ (కోత), అదు (కొడగు), - వీటికి అది, అవి అవే రెండు అర్థాలూ వస్తాయి.

"తొద"లో లింగభేదం పూర్తిగా నశించి "అత్" అనే మాటకి వాడు, ఆమె, అది అనే మూడు అర్థాలూ, దానిబహువచనమైన "అతామ్" అనే మాటకి వాళ్ళు, అవి అనే రెండు అర్థాలూ వస్తాయి. తొద సర్వనామ, నామవాచకాల్లో వచన భేదం వున్నా క్రియల్లో మాత్రం ప్రథమపురుషలో లింగభేదంలేదని మనం తెలుసుకోవాలి.

2. రెండోరకం :

మహత్	ఏ.వ.	(తెలుగు - వాడు) మనుష్య
	బహు.వ	(తెలుగు - వారు)
మహతి	ఏ.వ.	(తమిళ - అవళ్)
అమహత్	ఏ.వ	(తమిళ - అతు)

తెలుగుభాషలో ఈరకమైన లింగభేదంవుంది. ఉత్తర ద్రావిడభాషలైన మాల్తో, కురుఖ్ భాషల్లో ఇదేరకమైన లింగభేదంవుంది. అయితే వాటిలో అమహత్తులో ఏకవచన బహువచనభేదంలేదు. ఈభేదం తప్ప తెలుగులో వున్న లింగభేదానికీ పీటిలోగల లింగభేదానికీ తేడా ఏమీలేదు.

3. మూడోరకం :

మహత్	ఏ.వ.	(గోండి - వోర్)
	బహు.వ	(గోండి - వూర్)
అమహత్	ఏ.వ.	(గోండి - అద్)
	బహు.వ	(గోండి - అన్)

ఈ రకమైన లింగభేదం తెలుగు, పెంగో, ముండ తప్ప మిగిలిన అన్నిద్రావిడ భాషల్లోనూవుంది.

4. వాలుగోరకం :

మహత్	ఏ.వ.	(పెంగో - అవన్)
	బహు.వ.	(పెంగో - అవర్)
మహతి	ఏ.వ.	(పెంగో - అదెల్)
	బహు.వ.	(పెంగో - అవెక్)
అమహత్	ఏ.వ	(పెంగో - అది/అదబ్)
	బహు.వ	(పెంగో - అవబ్)

పెంగోభాషలో ఈరకమైవ లింగభేదం వుంది.

పైనచెప్పిన నాలుగురకాల లింగభేదాల్లో ఏది మూలద్రావిడభాషకి చెందింది అనేవిషయంలో భాషాపండితుల్లో భిన్న అభిప్రాయాలు చోటుచేసుకున్నాయి. ఆచార్య పి.యస్. సుబ్రహ్మణ్యం నాలుగురకాలైన లింగభేదాల్లో తెలుగు, మాల్తో, కురుఖ్, భాషల్లో వున్న లింగభేదమే మూలద్రావిడభాషలో వుండేదని అభిప్రాయపడ్డారు.

IV. తమిళం :

ద్రావిడభాషల్లో లింగభేదం నిర్దేశాత్మక సర్వనామాల్లో, సమాపక క్రియల్లో క్రియాజన్యవిశేషణాల్లో లేక విధేయనామాల్లో కన్పిస్తుంది.

ద్రావిడభాషల్లో లింగవివక్ష అర్థాన్ని ఆశ్రయించి వుంటుంది. ఇందులో శబ్దానికి ఎలాంటి ప్రాధాన్యముండదు. మొత్తం ద్రావిడభాషలన్నింటిలోనూ ప్రధానంగా రెండురకాలైన లింగభేదం కన్పిస్తుంది.

ద్రావిడభాషల్లో లింగవివక్ష అర్థాన్ని ఆశ్రయించి వుంటుంది. ఇందులో శబ్దానికి ఎలాంటి ప్రాధాన్యముండదు. మొత్తం ద్రావిడభాషలన్నింటిలోనూ ప్రధానంగా రెండురకాలైన లింగభేదం కన్పిస్తుంది.



తమిళంలో లింగం రెండురకాలు I. ఉయర్‌తిణై II. అహ్తిణ. ఉయర్‌తిణై అంటే ఉన్నతజాతి మనుష్యుల్ని, దేవతల్ని, నరలోకవాసుల్ని తెలిపేది. అహ్తిణై (అల్ + తిణై) అంటే కావిజాతి అని అర్థం. జీవంవున్నా లేకపోయినా తక్కినవన్నీ ఇందులోకి వస్తాయి. ఇందులో లింగభేదం వుండదు.

ఉయర్ తిణై మరల ఏకవచనం, బహువచనం అని రెండు విధాలు.

ఏకవచనంలో అఱ్‌పాల్, పెఱ్‌పాల్ అనే భేదంవుంది. బహువచనంలో పలర్‌పాల్ అనే ఒకే ఒక భేదం మాత్రమే వుంది. పలర్‌పాల్ పదాల చివరలో "ర్" వర్ణం (అవర్) వుంటుంది. అఱ్‌పాల్ పదాల చివరిలో "న" వర్ణం (అవన్ - అతడు) పెఱ్‌పాల్ పదాల చివరిలో "ళ్" వర్ణం (ళ్ - ఆయ్) చేరుతాయి.

తోడ, బ్రాహుయీ భాషల్లో నేటికీ లింగబోధక ప్రత్యయాలు లేవు.

6. తెలుగులో లింగం :



తెలుగులో లింగం రెండురకాలు. ఒకటి మహద్వాచకం, రెండు అమహద్వాచకం, ఈవిభాగం అర్థాన్ని అనుసరించి చేసింది. "స్త్రీ తిర్యగ్జడ సన్నంబులును వాని విశేషణంబులును మహత్తులనంబడు" (బాల.త.సూ.17)

ఉదా : సోముడు, భీముడు, రాముడు మహత్తుల విశేషణాలుకూడా మహత్తులు అవుతాయి. మనోహరుడు సోముడు అనేటప్పుడు సోముడు మహద్వాచకం ఎందుకంటే స్త్రీ తిర్యగ్జడాల్ని బోధించే పదంకాదు కాబట్టి దీని విశేషణం మనోహరుడు. అంటే మనోహరుడు అనేది మహద్వాచకం అన్నమాట. మొత్తంమీద పురుషుల్ని తెలిపేపదాలు మహద్వాచకాలు. స్త్రీలను తిర్యక్కుల్ని (పశుపక్ష్యాదులు) జడవాచకాల్ని (అచేతనాలు) బోధించే పదాలు, వాని విశేషణాలు అమహద్వాచకాలు.

ఉదా : జానకి అందమైంది, రమ చదువుకుంది.

స్త్రీలను తెలిపేపదాల్ని తెలుగులో మహతీవాచకాలని ప్రత్యేకంగా పిలుస్తారు.

స్త్రీలను గూర్చి తెలిపేవి అమహద్వాచకంలో వున్నాయి. కాబట్టి మహతీవాచకం, అమహద్వాచకంలో అంతర్భాగం అన్న విషయం మనం మరచిపోకూడదు.

ఉదా : అన్న - మహద్వాచకం

అవు - అమహద్వాచకం

అమ్మ - మహతీవాచకం

తెలుగులో ఏకవచనంలో తమిళంలోలాగ అణ్‌పాల్, పెణ్‌పాల్ అనే వర్గీకరణలేదు. అంటే స్త్రీ, పశు, పక్షి జడవాచకాల్లో పరస్పర భేదక సంజ్ఞలేదన్నమాట. అందువల్ల తెలుగుభాషలో ఈ కిందివాడుకరూపాలు చోటుచేసుకున్నాయి.

ఉదా : గీతమంచిది (అమహత్తు - స్త్రీవాచి)

గుఱ్ఱంమంచిది (అమహత్తు - పశువాచి)

చెట్టుమంచిది (అమహత్తు - జడవాచి)

తెలుగులో లింగనిర్ణయం - వర్ధతులు :

నామపదాల స్వరూపాన్నిబట్టికానీ, వాక్యంలో వాటికి ఇతరపదాలతో గల అన్వయాన్నిబట్టికానీ ఒకభాషలో వున్న లింగభేదాన్ని నిర్ణయించవచ్చు. తెలుగుభాషలో లింగాన్ని అర్థాన్ని బట్టికానీ, వాక్యాన్నిబట్టికానీ నిర్ధారించవచ్చు. వాక్యగతంగా నిర్దేశాత్మక సర్వనామాల్లో కన్పించే భేదాన్నిబట్టి, సమాపకక్రియలు, సంఖ్యావాచక విశేషణాలు, క్రియాజన్య విశేషణాలు ఇతర విధేయ విశేషణాల్లో కన్పించే సర్వనామ నిర్దేశాన్ని బట్టి లింగభేదాన్ని తెలుసుకోవచ్చు. బాగా పరిశీలిస్తే తెలుగులో లింగనిర్ణయం చేయడానికి కొన్ని నియమనిబంధనలు వున్నాయి.

A. పదాలు - స్త్రీపురుషలింగభేదం

B. ప్రత్యయాలు - లింగబోధకత్వం

C. లింగబోధక ప్రత్యయంలేనివి.

A. పదాలు - స్త్రీ పురుషలింగభేదం :

1. వుంలింగాన్ని తెలిపేవి :

(i) ఆడ, మగ మొదలైనపదాలు చేర్చి స్త్రీపురుషభేదాల్ని తెల్పడం.

ఉదా : ఆడమనిషి, ఆడ ఏనుగు
మగమనిషి, మగ ఏనుగు

(ii) పురుషవాచకాలైన అన్న, అయ్య, పుంజు మొదలైన పదాలు చేర్చి లింగభేదాన్ని తెలియజేయడం.

ఉదా : సింగన్న, దేవయ్య, కోడిపుంజు

2. స్త్రీలింగాన్ని తెలిపేది :

స్త్రీవాచకాలైన అక్క, అమ్మ, పెట్ట మొదలైన పదాలు చేర్చి లింగభేదాన్ని చెప్పడం.

ఉదా : స్వర్ణక్క, రాములమ్మ, కోడిపెట్ట

3. ఉభయలింగాన్ని తెలిపేవి :

అమ్మ, అప్ప, అయ్య మొదలైనపదాలు ఉభయలింగాన్ని తెలియజేస్తాయి.

ఉదా :	పురుషులు	స్త్రీలు
	నాయుడమ్మ	రవణమ్మ
	దోణప్ప	సీతప్ప
	మామయ్య	అత్తయ్య

B. ప్రత్యయాలు - లింగబోధకత్వం :

తెలుగులో పదాలకు కొన్నిప్రత్యయాలు చేరడంవల్ల లింగబోధకత్వం జరుగుతుంది.

1. పుంలింగాన్ని తెలిపేవి :

(i) కాడు, గాడు, ఈడు, వాడు మొదలైనవి తద్ధితప్రత్యయాలు. ఈ ప్రత్యయాలు కొన్ని పదాలకు చేరి పుంలింగాన్ని తెలియజేస్తాయి.

ఉదా : ఆటకాడు, అందగాడు, కొండీడు, మాయలవాడు
డుబ్యర్థకం (డు) ప్రత్యయం పుంస్త్వబోధకం

ఉదా : రాముడు, రాముఁడు

(ii) డు ప్రత్యయం అప్పుడప్పుడు తిర్యగ్జడాల్ని కూడా తెలుపుతుంది.

ఉదా : పులియఁడు (కుక్క)

గిజిగాఁడు (పక్షి)

పార్లుగాఁడు (చెట్టు)

2. స్త్రీలింగాల్ని తెలిపేవి :

(i) కత్తె/కత్తియ, త, ఆడి, అది/ది, అలు/ఆలు మొదలైనవి స్త్రీవాచక తద్ధితప్రత్యయాలు.

ఉదా : ఎనికత్తె, బోయిత, కొఱవత, కులుకులాడి, ఆడది, మఱదలు, పేదరాలు

(ii) ఇ ప్రత్యయం స్త్రీవాచక తద్ధిత ప్రత్యయం "ఇ" ప్రత్యయం ఆదిలో కూడా వుంటుంది.

ఉదా : ఒయారి, మిటారి గడలాడి, వగలమారి.

3. ఉభయలింగాల్ని తెలిపేవి :

అరి, పోతు మొదలైన తద్ధితప్రత్యయాలు ఉభయలింగబోధకాలు.

ఉదా : జాలరి, కంచరి, ఒఱపరి, తిండిపోతు, తాగుబోతు, పాగరుబోతు

C. లింగబోధకప్రత్యయంలోనివి :

1. పురుషుల్ని తెలిపేవి (మహత్తులు) :

ఉదా : నాన్న, అన్న, అయ్య, తాతయ్య, పెనిమిటి, కొడుకు, మొ.

2. స్త్రీలను తెలిపేవి (మహతీవాచకాలు) :

ఉదా : అక్క, అమ్మ, అప్ప, తల్లి, చెల్లి, కోడలు, పెళ్ళాం, మరదలు, మొ.

3. అమహత్తు :

(i) జడ తిర్యక్కుల్ని తెలిపేవి : ఉదా. కోడి, నక్క, మొ.

(ii) జడవాచకాల్ని తెలిపేవి : ఉదా. మొక్క, మాను.

మూలద్రావిడభాషల్లో లింగబోధక ప్రణాళిక లేనప్పటికీ భాషాక్రమంలో స్త్రీ పురుష సామాన్యవాచకాలైన పదాలు నామవాచకాలకు ముందు వెనుకచేరి లింగబోధకాలయ్యాయి. ఆ పదాలే కాలక్రమంలో ప్రత్యయాలయ్యాయి. ఈరీతిగా ద్రావిడభాషల్లో లింగబోధక ప్రణాళిక ఏర్పడింది.

20. విభక్తి విధానం

1. విభక్తి - నిర్వచనం :

ఒక వాక్యంలో వేర్వేరు పదాలకు అన్వయాన్ని సాధించి పెట్టే ప్రత్యయాలు విభక్తులు. సాధారణంగా విభక్తులు రెండు రకాలు. ఒకటి నామ విభక్తులు. రెండు క్రియా విభక్తులు. ప్రాతిపదికలపై చేరేవి నామవిభక్తులు. ధాతువులపై చేరేవి క్రియా విభక్తులు.

నామ విభక్తుల్ని సంస్కృతంలో "సుప్పులు" అంటారు. అవి చేరిన ప్రాతిపదికల్ని "సుబంతాలు" అంటారు. ఏదో ఒక విభక్తి చేరనిదే లేదా చేరి లోపించనిదే సుబంతాలకు వాక్యంలో ప్రయోగం లేదు.

సంస్కృతవిభక్తి ప్రత్యయాలకు తెలుగు విభక్తి ప్రత్యయాలకు ఎలాంటి పొలికలేదు. "ప్రత్యయం ఇహ వర్ణకః" అని ప్రాచీనులు వ్యవహరింతురని నూరిగారి వివరణ :

2. సంస్కృత విభక్తులు :

వరుస	ఏక	ద్వి	బహు	విభక్తి
1.	సు	ఔ	జస్	ప్రథమ
2.	అమ్	ఔట్	శస్	ద్వితీయ
3.	టా	భ్యామ్	భిస్	తృతీయ
4.	ఙే	భ్యామ్	భ్యస్	చతుర్థి
5.	ఙసి	భ్యామ్	భ్యస్	పంచమీ
6.	ఙస్	ఓస్	ఆమ్	షష్ఠి
7.	ఙి	ఓస్	సుప్	సప్తమీ

3. తెలుగు విభక్తులు (నామవిభక్తులు) - రకాలు :

నామం మీద చేరేవి కాబట్టి వీటిని నామ విభక్తి ప్రత్యయాలు అంటారు. నామ విభక్తులు ఏడురకాలు : అవి ఇవి

వ.వ.	ప్రత్యయాలు	విభక్తి	ఆంగ్లం
1.	డు,ము,వు,లు	ప్రథమ	Nominative
2.	ని,ను,ల కూర్చి, గురించి	ద్వితీయ	Accusative
3.	చేతన్, చే, తోడన్, తో	తృతీయ	Instrumental
4.	కొఱకు, కై	చతుర్థి	Dative
5.	వలన, కంటె, వట్టి	పంచమీ	Ablative
6.	కి, కు, యొక్క, లో, లోపల	షష్ఠి	Genitive
7.	అందు, న	సప్తమీ	Locative

పై విషయాల్ని సునిశితంగా పరిశీలిస్తే సంస్కృతాంధ్ర విభక్తి ప్రత్యయాలకు ఎలాంటి సంబంధం లేదని తెలుస్తుంది.

4. విభక్తులు - విశిష్టత :

1. ప్రథమా విభక్తి :

ద్రావిడభాషలో ప్రాతిపదికయే ప్రథమ విభక్తిలో ఉపయోగించబడుతుంది. తెలుగు వ్యాకర్తలు డు, ము, వులు అనే నాలుగు ప్రత్యయాలు ప్రధమావిభక్తి ప్రత్యయాలు అని పేర్కొన్నారు. ఇందులో డు.ము.వు ఈ మూడు ఏకవచనంతో వస్తాయి. "లు" బహువచనంలో వస్తుంది.

> ఉదా : రాముడు, వృక్షము, ధేనువు, నదులు. అయితే పైన చెప్పిన డు,ము,వులు అనేవి లింగవచన బోధకాలేకాని ప్రథమావిభక్తి ప్రత్యయాలు కావు.

2. ద్వితీయావిభక్తి :

ని,ను,ల కూర్చి, గురించి మొదలైనవి ద్వితీయావిభక్తి ప్రత్యయాలు. ద్వితీయావిభక్తి కర్మకు వస్తుంది. ధాతువు యొక్క అర్థమైన ఫలాన్ని ఆశ్రయించి కర్మవుంటుంది.

(i) ను :

ఇది ద్వితీయావిభక్తి ఏకవచన ప్రత్యయం. ఇది ద్రుతంకూడా. ఇది కొన్నిచోట్ల "ని" వర్ణంగానూ, కొన్నిచోట్ల "న" కారం, "న్" గానూ మారుతుంది. అంచేత సూరి 'ను' వర్ణం ద్వితీయ అని మాత్రమే చెప్పారు. ఇది సర్వనామరూపమైన నన్ - నన్ను అనే వాని సామ్యంవల్ల ఏర్పడింది. ఈ "ను" అనేది ఇకారాంత పదాల తర్వాత చేరేటప్పుడు స్వరసామ్యాన్ని బట్టి "ని" అయింది. హరి + ను = హరిని.

ఉదా : దండధరుడు - దండమును ధరించువాడు.
నెలతాల్పు - నెలను ధరించినవాడు
నరపాలుడు - నరులను పాలించువాడు.

(ii) కూర్చి :

"కుడు" అనే ధాతువు యొక్క ప్రేరణ రూపం "కూర్చు". "కూర్చు" క్త్వార్థకరూపమే కూర్చి. "కూర్చి" స్వతంత్రపదం.

ఉదా : పార్వతి శివుని గూర్చి తపస్సు చేసెను
డా॥ మూర్తి గూర్చి వచ్చెను
ఇంటిని గూర్చి వెళ్ళెను
అంబేద్కర్ దళితుల్ని గూర్చి శ్రమించెను
ఇక్కడ "ను", "గూర్చి" రెండూ వచ్చాయి.

(iii) గుఱించి :

ద్వితీయా విభక్తిలో "కూర్చి" అనే దానికి బదులుగా "గుఱించి" అనేది కూడా ప్రయోగించబడుతుంది. "కూర్చి" లోని "క"కారం "గ"కారంగా మారడంతో పాటు అనునాసికం కూడా చేరి "గుఱించి" అనే రూపం ఏర్పడినట్లు భావించవచ్చు.

ఉదా : నిన్ను గుఱించి ఎదురు చూశాను.

3. తృతీయా విభక్తి :

చేతన్, చే, తోడన్, తో అనే ఈ నాలుగు తృతీయా విభక్తి ప్రత్యయాలు

(i) చేతన్ - చే :

"చేత" అనేది "చేయు" అనే వదంయొక్క తృతీయా విభక్త్యంతరూపం. "చేయు" శబ్దానికి "అన్" అనే స్థలవాచకమైన పదం చేర్చగా ఏర్పడిన రూపం కాబట్టి ఇది ద్రుతాంతమైంది. కాబట్టి చేతన్, చేన్ అనే రూపాలు వుంటాయి. చేతవర్ణకం కర్మార్థక వాక్యంలో కర్తకు చేరుతుంది.

ఉదా : విషయ సంపన్నుడు - విషయములచేత సంపన్నుడు,
వాత్సల్యసంపూర్ణుడు - వాత్సల్యంచేతసంపూర్ణుడు,
కుసుమ శృంగారం - కుసుమములచేత శృంగారం,
రూప మహనీయులు - రూపంచేత మహనీయులు.

(ii) తోడ-తో :

"తోడు" అనే వదంయొక్క విభక్త్యంతరూవంతోడ. ఇది తోడుధాతురూపం. "తోడు" అంటే సంధించు, కలుపు అనే అర్థాలు వున్నాయి. "తోడు" అనే దానికి "అన్" చేర్చగా వచ్చిన రూపం ఇది కాబట్టి ఇది ద్రుతాంతం. అంచేత తోడన్, తోన్ అనేరూపాలు వుంటాయి. సహార్థంలోనూ, తుల్యార్థంలోనూ "తోడ" వర్ణకం వస్తుంది.

ఉదా : నా సమానుడు - నాతోడసమానుడు
రవిసమానుడు - రవితోడ సమానుడు
క్రోధవచనములు - క్రోధముతోడ వచనములు
దీపార్పితము - దీపములతో అర్పితము
శక్తియుతము - శక్తితో యుతం
మందారదామం - మందారములతో దామం
వెండినాణెములు - వెండితో నాణెములు

4. చతుర్థీ విభక్తి :

(i) కొరకు :

కొరకు, కయి రెండూ చతుర్థీవిభక్తి ప్రత్యయాలు. ఇందులో "కొఱకు" ద్రుతాంతం. సంప్రదానానికి చతుర్థీవిభక్తి అవుతుంది. త్యాగోద్దేశం సంప్రదానం. ఎవరిని ఉద్దేశించి త్యాగం చేయటం జరుగుతుందో ఆ వ్యక్తి సంప్రదానం.

ఉదా : భోగమందిరం - భోగం కొరకు మందిరం
గురుదక్షిణ - గురువు కొరకు దక్షిణ
పెండ్లికొడుకు - పెండ్లి కొరకు కొడుకు
కళ్యాణవేదిక - కళ్యాణం కొరకు వేదిక.

(ii) కై :

కు + అయి > కయి > కై. ఇది "కయి" యొక్క రూపాంతరం. ఈ పదం కు + అయి = కయి అనే వాని కూడిక వల్ల కలిగింది. ఇది "అగు" ధాతువు యొక్క క్త్వార్థకరూపం.

ఉదా : తపమునకై అడవికి వెళ్ళెను
జ్ఞానమునకై అభ్యాసం చేయుచుండెను.
దళితులకై పాటుబడెను.

5. పంచమీ విభక్తి :

వలన, కంటె, పట్టి ఈమూడు పంచమీవిభక్తి ప్రత్యయాలు. వలన, కంటె రెండూ ద్రుతాంతాలు. పట్టిద్వితీయాంతరూపానికి చేరుతుంది.

(i) వలన :

"వలన" అంటే ప్రక్క, దిక్కు అని అర్థం. "వలన" కు బదులు "వల్ల" అని కూడా ప్రయోగిస్తారు.

ఉదా : వలన > వల్ల > వల్ల

భయాదులు దేనివల్లకలుగుతాయో దానికి "వలన" అనే ప్రత్యయం వస్తుంది. భయం, జుగుప్స, అలుపు, పరాకు, ఎరుగుట, తీసికొనుట,

పుట్టుట, కాచుట, విరమించుట, దాగుట, అడ్డుకొనుట, ఎడబాటునొందుట మొదలైనవి భయాదులు.

ఉదా :

భయం	-	చోరుని వలన భయం
జుగుప్స	-	పాపం వలన ఏవగించు
అలసు	-	అధ్యయనం వలన అలసు
పరాకు	-	పాడివలన పరాకు పడెను
ఎరుగుట	-	ఈ అర్థం అతనివల్ల తెలిసింది
తీసుకొనుట	-	రాజు ప్రజలవలన కప్పంకొనును
పుట్టుట	-	బ్రహ్మవలన మానవులు పుట్టిరి
కాచుట	-	శత్రువులవలన ప్రజలను కాచుట రాజధర్మం
విరమించుట	-	భోగాల వలన విరమించుట శ్రేయం
దాగుట	-	కృష్ణుడు తల్లివలన దాగెను
అడ్డుకొనుట	-	శోకం వలన అడ్డుకొనెను.
ఎడబాటునొందుట	-	రాజ్యంవలన భ్రష్టుడయ్యెను.

"వలన" కు బదులు "ఉండి" కూడా వాడబడుతుంది.

ఉదా : భోగాలనుండి విరమించుట శ్రేయం

ఒక్కోసారి "వలన" అనే ప్రత్యయానికి "ఉండి" అనే పదం అను ప్రయుక్తమవుతుంది.

ఉదా : బ్రహ్మ వలన నుండి మానవులు పుట్టిరి.

(ii) కంటె :

కు + అంటెను = కంటెను అనే రూపం ఏర్పడుతుంది. నిర్ధారణంలోనూ, అన్య మొదలైన పదాలతోడి సంబంధంలోనూ "కంటె" వర్ణకం వస్తుంది. అన్యం, ఇతరం, పూర్వం, వరం, ఉత్తరం మొదలైనవి అన్యాదులు.

ఉదా : మానవాని కంటె మరణం మేలు (నిర్ధారణం)
చైత్రుని కంటె మైత్రుడు గుణవంతుడు (ఇతరం)

నీవు వచ్చుకంటె పూర్వమే యీతడు వచ్చెను (పూర్వం)
రాముని కంటె నన్యుడుధానుష్కుడులేడు (అన్యార్థం)

(iii) వట్టి :

"పట్టి" అంటే గ్రహించు అని అర్థం. ఇది పట్టి ధాతువు యొక్క క్త్వార్థకరూపం. "పట్టి" అనే ప్రత్యయం హేతువులైన గుణ క్రియలకు చేరుతుంది.

ఉదా : జ్ఞానమును బట్టి ముక్తుడగును
నీవు చేయబట్టి ఇది పూర్తిఅయినది
హేత్వర్థంలో పట్టికి బదులు "వలన" వర్ణకం వస్తుంది.

ఉదా : జ్ఞానం వలన ముక్తుడగును
నీవు చేయుటవలన ఇది పూర్తి అయినది.

6. షష్ఠీవిభక్తి :

కు, యొక్క, లోపల (కి,కు, యొక్క, లో, లోపల) అనే ఈ మూడు షష్ఠీవిభక్తి ప్రత్యయాలు. కు, లోపల అనే ఈ రెండూ ద్రుతాంతాలు. ఇకారం మీద, ఈకారం మీదవచ్చేటప్పుడు "కు" వర్ణకం "కి" అనే రూపాంతరం పొందుతుంది. లోపల అనేది వైకల్పికంగా ప్రథమాక్షరం శేషించడంచేత "లో" అని అవుతుంది. లోన్, లోపలన్ అనేవి బహువచనంలో మాత్రమే ఉపయుక్తమవుతాయి.

(i) కు - యొక్క :

సంబంధాన్ని తెలియ చేసినప్పుడు కు, యొక్క అనే ప్రత్యయాలు వస్తాయి.

ఉదా :	ధరణినాథుడు	-	ధరణికి నాథుడు
	శ్రీవల్లభుడు	-	శ్రీకి వల్లభుడు
	భూపతులు	-	భూమికి పతులు
	గుణనిధి	-	గుణములకు నిధి
	కంసవిరోధి	-	కంసునకు విరోధి
	దేశాధిపతులు	-	దేశమునకు అధిపతులు
	కోడికూత	-	కోడి యొక్క కూత

రాజకుమారులు - రాజుయొక్క కుమారులు
ధర్మసంస్థాపన - ధర్మం యొక్క సంస్థాపన

(ii) లో-లోపల :

ఈ రెండూ, స్వతంత్ర పదాలు. నిర్ధారణషష్ఠికి "లోపల" వర్ణం అవుతుంది.

ఒక సముదాయం నుంచి ఏకదేశాన్ని వేరు పరచడం నిర్ధారణం. ఇలాంటిచోట్ల సముదాయవాచకానికి "లోపల" అనే ప్రత్యయం చేరుతుంది.

ఉదా : వధూమణి - వధువులలో మణి
భూసురోత్తములు - భూసురులలో ఉత్తములు.

మానవుల లోపల శీలవంతుడు పూజ్యుడు గోవులలోపల కపిల బహుక్షీర.

7. సప్తమీ విభక్తి :

అందు, న, అనేరెండూ సప్తమీవిభక్తి ప్రత్యయాలు. అందు ద్రుతాంతం, కాగా "న" వర్ణం ద్రుతం. స్వతంత్రపదాలు కూడా. అధికరణంలో సప్తమీవిభక్తి వస్తుంది. అధికరణమంటే ఆధారమని అర్థం.

(i) అందు : ఆధారం త్రివిధం.

ఉదా : విద్యాప్రవీణత - విద్యయందలి ప్రవీణత
రచనాచాతుర్యం - రచనయందలి చాతుర్యం
మాటనేర్పరి - మాటలయందు నేర్పరి.

(ii) న :

"న" వర్ణం ఔపశ్లేషికంలోనూ వైషయికంలోనూ వస్తుంది. అభివ్యాపకం.

ఉదా : "ఘటమున జలమున్నది"
"మోక్షమున నిచ్ఛకలదు".

పై విషయాల్ని పరిశీలిస్తే విభక్తి ప్రత్యయాల్లో కొన్ని స్వతంత్ర ప్రయోగానికి అర్హమైనవి. కొన్ని స్వతంత్ర ప్రయోగంలేనివి.

డు,ము,వు,లు, ని,ను,న,ల,కి,కు అనే వదింటినే ప్రత్యయాలుగా పేర్కొవచ్చు. వీనికి స్వతంత్ర ప్రత్యేక ప్రయోగయోగ్యతలేదు.

ఒక విభక్తికి బదులుగా మరోవిభక్తి రావడం :

కొన్ని సార్లు ఒకవిభక్తికి బదులుగా మరో విభక్తిని వాడడం తెలుగు భాషలో వుంది.

1. ద్వితీయావిభక్తికి బదులుగా ప్రథమావిభక్తి రావడం.

ఉదా : వాడుపువ్వులను తెచ్చెను - వాడు పువ్వులు తెచ్చెను
గ్రామమును వీడెను - గ్రామము వీడెను.

2. తృతీయావిభక్తికి బదులుగా ప్రథమావిభక్తి రావడం.

ఉదా : సుఖంతో వున్నారు, సుఖమున్నారు

3. తృతీయావిభక్తికి బదులుగా పంచమీ విభక్తి రావడం.

ఉదా : ఖడ్గంతోడ ఖండించెను - ఖడ్గం వలన ఖండించెను
నీచేత వింటిని - నీవలన వింటిని

4. తృతీయావిభక్తికి బదులుగా షష్ఠి రావడం.

ఉదా : చైత్రునితోడ మైత్రుడు తుల్యుడు - చైత్రునకు మైత్రుడు తుల్యుడు - మైత్రుడు చైత్రునితో నిట్లనియె - మైత్రుడు చైత్రునికిట్లనియె

5. చతుర్థికి బదులుగా షష్ఠి రావడం.

ఉదా : రామునికొరకు కన్యనిచ్చెను - రామునికి కన్యనిచ్చెను.

6. పంచమికి బదులుగా ద్వితీయరావడం.

ఉదా : ఇంటినుండి వెడలెను - ఇంటిని వెడలెను
వాహనం నుండి దిగెను - వాహనమును దిగెను

7. పంచమికి బదులుగా షష్ఠీరావడం.

ఉదా : చోరుని వలన వెరచె - చోరునకు వెరచె
పాపం వలన వీవగించు - పాపంనకు వీవగించు.

8. షష్ఠికి బదులుగా సప్తమి రావడం

ఉదా : ఛాత్రులలోపల మైత్రుడు సమర్థుడు - ఛాత్రుల యందు మైత్రుడు సమర్థుడు.

మనుష్యుల లోపల క్షత్రియుడు శూరుడు. మనుష్యులయందు క్షత్రియుడు శూరుడు.

పైవిధంగా విభక్తి విధానం చోటుచేసుకుంది.

21. అవ్యయం (INDECLINABLES)

1. అవ్యయం - నిర్వచనం :

"లింగ విభక్తి వచన శూన్యాని అవ్యయాని"

లింగ విభక్తి వచనాలు లేనివి "అవ్యయాలు". లింగాన్ని (వాచకం) బట్టి కానీ, విభక్తిని బట్టికానీ, వచనాన్ని బట్టికానీ, మార్పుచెందని పదం అవ్యయం. నామం, వచనం, విభక్తి, మొదలైనవి వాచకాల్ని బట్టి మార్పుకు లోనవుతాయి. క్రియలు కాల, పురుష, వచనాన్ని బట్టి మార్పుకు లోనవుతాయి. మార్పుకు లోనుకావడం సర్వ సాధారణమైన విషయం. అవ్యయాలు ఈవిధమైన మార్పుకు లోనుకావు సరికదా ఎప్పుడూ ఒకేవిధంగా వుంటాయి.

కొన్ని విశేషణాలు విశేష్యాలతో కలిసివాడడం వుంది. ఇలాంటి సమయంలో విశేషణాలకు లింగ, విభక్తి వచనాలు చేరవు. అలాగని వాటిని అవ్యయంగా భ్రమపడి పరిగణించరాదు. అవ్యయాల్ని వ్యస్తంగా వుపయోగించుకోవడానికి అవకాశం వుంది.

2. అవ్యయం - రకాలు :



అవ్యయం రెండు రకాలు. ఒకటి ప్రతిపదోక్తం, రెండు లాక్షణికం. ప్రకృతి సిద్ధమైంది ప్రతిపదోక్తం - లక్షణ సిద్ధమైంది లాక్షణికం.

I. ప్రతివదోక్తం :

సహజ సిద్ధంగా పదరూపంలో వుండి అవ్యయంగా తెలియజేసిన వానిని "ప్రతి పదోక్తకాలు" అని అంటారు. ఈ ప్రతిపదోక్తకాల్ని మళ్ళీ కొన్ని విధాలుగా వర్గీకరించవచ్చు.

1. సముచ్చయార్థకాలు :

   ఉదా : అయ్యును, మఱియును, రాముడును, లక్ష్మణుడును, మొ.

2. వికల్పార్థకాలు : ఏని, కాన, ఐనన్, అయ్యున్, మొ.

   వచ్చెనేని, చెప్పెనుకాని, చూసియైనన్, ప్రసన్నులయ్యున్

3. హేత్వర్థకాలు : కనుకన్, కావునన్, కాబట్టి.
4. ఆశ్చర్యార్థకాలు : అయ్యారె, అయ్యో, ఆహా, ఓహో, ఔరా, అమ్మకచెల్ల.
5. ప్రశంసార్థకాలు : ఓహో, ఆహా, వహ్వా, బాగుబాగు, సెబాసు, భళీ.
6. సంతాపార్థకాలు : అయ్యో, అక్కటా, కటకటా.
7. తిరస్కారార్థకాలు : పో, చీ, మొ.
8. ప్రశ్నార్థకాలు : ఆ, ఏ, ఓ, మొ.
9. సాదృశ్యార్థకాలు : వలెన్, పోలెన్, బలెన్, మాడ్కి, మాదిరి, అట్లు, మొ.
10. స్థలార్థకాలు : అక్కడ, ఇక్కడ, నేడు, రేపు, మొ.
11. కాలార్థకాలు : అప్పుడు, ఇప్పుడు, నేడు, రేపు, మొ.
12. తుష్ణీమర్థకాలు : ఊరక, మిన్నక, మొ.
13. నిశ్చయార్థకాలు : కద, కాదె, సుమ్ము, సుమా, మొ.
14. కిలార్థకాలు : అట, అంట, మొ.
15. ప్రకారార్థకాలు : అట్లు, ఇట్లు, మొ.

సంస్కృతంలో నుండి కొన్ని అవ్యయాలు తెలుగులో ప్రవేశించి వ్యవహారంలో వాడబడుతున్నాయి.

సదా, వృథా, స్వస్తి, సర్వత్ర, సర్వథా, సర్వదా, బహుధా, అనేకధా, క్వాచిత్కం, బహుశః, ప్రాయశః, మొ.

అవ్యయాలతో పాటుగా ఏర్పడిన అవ్యయీభావసమాసాలు కూడా తెలుగుభాషలో తత్సమాలుగా వాడుతున్నాం.

ఉదా : యథా సంభవం
తథా విధం
అనుదినం, మొ.

II. లాక్షణికం :

వ్యాకరణ లక్షణాలవల్ల సిద్ధించిన అవ్యయాల్ని లాక్షణికాలు అని అంటారు. అసమాపక క్రియలన్నిటినీ, లాక్షణిక అవ్యయాలుగా వ్యవహరిస్తాం. ఈ లాక్షణికాల్ని కూడా మరల కొన్ని రకాలుగా వర్గీకరించవచ్చు.

1. శత్రర్థకం :

వచ్చుచున్, చూచుచున్, చేయుచున్.

2. తుమున్నర్థకం :

చూడన్, చూడగన్, చూడగాన్, చేయన్, చేయగన్, చేయగాన్.

3. అనంతర్యార్థకం :

వచ్చుడున్ - చూచుడున్ - చేయుడున్.

4. చేదర్థకం :

వచ్చినన్, చూచినన్, చేసినన్.

5. క్త్వార్థకం :

వచ్చి, చూచి, చేసి

6. వ్యతిరేకక్త్వార్థకం :

చేయక, చూడక

7. భావార్థకం :

వచ్చుట, చూచుట, రాము, చూడము.

8. ఆశిరాద్యర్థకం :

ఎడున్, తన్.

మార్పుకు లోనుకాకుండా వుండే ప్రతిపదోక్త లాక్షణిక అవ్యయాలు భిన్నరీతులుగా వుంటాయని పై పరిశీలన ద్వారా గుర్తించవచ్చు.

22. వచనం (NUMBER)

1. వచనం - నిర్వచనం :

"వచనం" (Number) అంటే చెప్పడం. ఒక వ్యక్తినికానీ, ఒక వస్తువునుకానీ బోధించేది ఏకవచనం.

ఉదా : రాముడు, బాలుడు, పుస్తకం, పర్వతం, నది. ఒకటి కంటె ఎక్కువ మంది వ్యక్తుల్ని కానీ, వస్తువుల్ని కానీ బోధించేది బహువచనం.

ఉదా : రాములు, బాలురు, పుస్తకాలు, పర్వతాలు, నదులు.

సంస్కృతంలో వున్న వచన ప్రణాళికా విధానానికీ తెలుగులో వున్న వచన ప్రణాళికా విధానానికీ చాలా తేడా వుంది. అయితే ద్రావిడ భాషల్లో వున్న వచన విధానానికీ తెలుగులో వున్న వచన విధానానికీ దగ్గర సంబంధంవుంది. ప్రతీ నామవాచకం ఏదో ఒక లింగాన్ని కానీ, వచనాన్ని కానీ, విభక్తిని కానీ తప్పనిసరిగా కలిగివుండి వాక్యం ప్రయోగించబడుతుంది.

2. సంస్కృతంలో వచనం :



ప్రపంచంలో చాలా భాషల్లో ఏకవచనం, బహువచనం అనే రెండు వచనాలు మాత్రమే వున్నాయి. సంస్కృతంలో మూడు లింగాలువున్నట్లే మూడు వచనాలు కూడా వున్నాయి. ఒకటి ఏకవచనం. రెండు ద్వివచనం. మూడు బహువచనం.

ఉదా : రామః (ఏకవచనం)
రామౌ (ద్వివచనం)
రామాః (బహువచనం)

3. ద్రావిడ భాషలు : వచనం :

1. తమిళం :



లింగ భేదాన్ని అనుసరించి ద్రావిడ భాషల్లో వచన ప్రత్యయాలు వుంటాయి. తమిళంలో రెండు వచనాలువున్నాయి. ఒకటి ఏకవచనం. రెండు బహువచనం. తమిళంలో రెండు వచనాలు వున్నప్పటికీ వచన రూపాలు ఐదు భాగాలున్నాయి.

I తమిళంలో ఏకవచనం - రకాలు :

తమిళంలో ఏకవచనం మూడు రకాలు, అవి ఇవి

(i) పురుష వాచకాలు

(ii) స్త్రీ వాచకాలు

(iii) జడ వాచకాలు

II. తమిళంలో బహువచనం - రకాలు :

తమిళంలో బహువచనం రెండురకాలు, అవి ఇవి.

(i) మహన్మహతి బహువచనం (పలర్‌పాల్)

(ii) అమహత్ బహువచనం (పలవిన్‌పాల్)

తమిళ భాషలో లింగానికీ వచనానికీ తేడా లేదు. ఒకే ప్రత్యయం అటు లింగాన్ని ఇటు వచనాన్ని తెలియజేస్తుంది.

మనుష్య వాచకాల (ఉయర్‌తిణై)లో బహువచన ప్రత్యయాలు అర్, ఆర్, ఓర్, ఇర్, మార్.

ఉదా :	పాణర్	-	పాటలు పాడేవారు
	తాయల్	-	తల్లులు
	పార్ప్పాల్	-	బ్రాహ్మణులు
	అటియోర్	-	సేవకులు
	ఇరైయోర్	-	పడుచువాళ్ళు
	కేళిర్	-	చుట్టాలు
	పెంటిల్	-	స్త్రీలు
	వియన్ మార్	-	అన్నలు
	తోళిమాల్	-	చెలికత్తెలు

2. మలయాళం :

ఈ భాషలో మనుష్య వాచక బహు వచన ప్రత్యయాలు "అర్", "మార్".

ఉదా : మాతర్ - స్త్రీలు

తచ్చకమార్ - వడ్రంగులు

అమనుష్య వాచకాల్లోనూ, కొన్ని మనుష్య వాచకాలల్లోనూ "కళ్" ప్రత్యయంవుంది.

ఉదా : మరికళ్ - చెట్లు

స్త్రీకళ్ - స్త్రీలు

అచేతన నామవాచకాల్లో "కళ్" వైకల్పికం. బహుత్వాన్ని సూచించే సంఖ్య వున్నప్పుడు అచేతన నామవాచకానికి ఈప్రత్యయాన్ని చేర్చవక్కరలేదు.

ఉదా : నాలుకల్లు (కళ్) - నాలుగురాళ్ళు

3. తొద :

"తొద" లో అన్ని నామ వాచకాల్లోనూ ప్రథమ పురుష సర్వనామాల్లోనూ బహువచన ప్రత్యయం "ఆమ్".

ఉదా : ఆతామ్ - వారు, అవి

ఇరామ్ - గేదెలు

మొఖమ్ - అమ్మాయిలు

కొయామ్ - చేతులు

4. తెలుగులో వచనం :



తెలుగులో వచనం రెండురకాలు. ఒకటి ఏకవచనం. రెండు బహువచనం. తెలుగులో వచనం మహత్, అమహత్ భేదాల్ని ఆశ్రయించి వుంటుంది. పురుష బోధకాలు మహత్తులు. మిగిలిన స్త్రీ తిర్యగ్జడవాచకాలన్నీ అమహత్తులు. అమహత్తుల్లో స్త్రీ వాచకాన్ని తెలియ జేయచేసేది మహతీ వాచకం. ఈ మహతీ వాచకం ఏకవచనంలో అమహత్తులతోనూ బహువచనంలో మహత్తులతోనూ వుంటుంది.

ప్రాచీన కాలంలో మహద్బహువచనానికి ఒక ప్రత్యయం, అమహద్బహువచనానికి మరో ప్రత్యయం వుండేది. మహద్బహువచనానికి "అర్", అమహద్బహువచనానికి "కళ్". "లు" ప్రత్యయంగా మారింది.

జడవాచకాలైన నామ పదాలకు బహు వచన ప్రత్యయం అవసరంలేదని "తొల్కాప్పియం"లో చెప్పబడింది.

ఉదా : మాడు వందన (పశువులు వచ్చినవి)

మూల ద్రావిడ భాషాలక్షణ అవశేషాలు ఇప్పటికీ తెలుగులో అక్కడక్కడ కన్పిస్తున్నాయి.

ఉదా : వంద ఎకరం, మారుగడవ, లక్షజనం

పై ఉదాహరణాల్లో బహువచన ప్రత్యయం లేకుండగావే వుపయోగిస్తారు.

తెలుగు వచనంలో మరో విలక్షణ విశిష్ట విశేష లక్షణం చోటుచేసుకుంది. అమహద్బహువచన కర్తకు ఏకవచన క్రియ వుపయోగిస్తారు.

ఉదా: వందవిస్తరి వేశారు
నూరు ఆకు తెచ్చారు
ఏబై మేక కొన్నాడు
వందకాయ ఊరగాయ
వేయి విస్తరిలేచింది
వేయిగడవవుంది.

I. డు - ము - వు - ఏకవచనం :

తెలుగుభాషలో డు, ము, వు, ఈ మూడూ ఏక వచన ప్రత్యయాలు. "లు" బహువచన ప్రత్యయం. ఏకవచనానికి చివర సాధారణంగా డు, ము, వు అనే ప్రత్యయాల్లో ఒకటి చేరుతుంది.

ఉదా : రాముఁడు, వృక్షము, ధేనువు.

(i) డు :

మూల ద్రావిడ భాషలోని "అన్" అనే దాని మీద క్రమంగా "రు" అనే బహు వచన ప్రత్యయం చేరింది. ఆ రేఫం కాలగమనంలో (మూర్ధన్యాక్షరం, ఊష్మతనుండి స్పర్శతను పొంది) "డ" వర్ణంగా మార్పుచెంది పిదప "డు" వర్ణంగా మారింది. ఈ "డు" వర్ణం బిందు పూర్వకం కావడం వల్ల దీని పూర్వరూపం "అన్" అని తెలుస్తుంది.

ఉదా : రామన్ + రు > రామన్ను > రామణ్ణు > రామండు > రాముడు.

(ii) ము - వు :

ము, వుల రెండింటికీ మూల రూపం "పు". కాలగమనంలో "పు" మార్పు చెంది నాదత పొంది "బు" వర్ణంగా మారింది. పిదప ఇందులో అనునాసిక్యం చోటు చేసుకుంది. ప్రాచీన శాసనాల్లో ఈ మార్పు మనకు స్పష్టంగా కనబడుతుంది. ఇందలి "బు" వర్ణమే "ఉ" కారాంత పదాల్లో "వు" వర్ణంగా మార్పుచెందింది.

ఉదా : శాసనపు > శాసనిబు > శాసనంబ్బు > శాసనము, వృక్షము, ధనము.

తెలుగు భాషలో మాత్రం ప > వుగా మారడం తత్సమ పదాల మీద మాత్రమే కనబడుతుంది. కన్నడంలో అకారాంతాల మీద "వు" వర్ణకం కనబడుతుంది.

నిత్య ఏకవచనాలు :

కొన్ని పదాలు నస్య, లోహ సంభార వాచకాలు, ద్రవ్య, సదృశవాచకాలు, అక్కడాదులు, కొన్ని సర్వనామాలు నిత్యైకవచనాంతాలు.

1. కొన్ని పదాలు :

కొన్ని పదాలకు డు, ము, వు ప్రత్యయాలు చేరవు. అయినప్పటికీ ఆపదాలు ఏకత్వబోధకాలు కావడం చేత వాటిని ఏక వచన పదాలుగానే వ్యవహరిస్తారు.

ఉదా : హరి, గిరి, సీత, అన్న, అక్క, గోడ, మేడ, చరిత్ర, మొ.

2. నస్య వాచకాలు :

పంటల్ని తెలియజేసేవి నస్య వాచకాలు.

ఉదా : వరి, చోడి, జొన్న, రాగి, కంది, పెసర, మినుము మొ.

3. లోహ వాచకాలు :

లోహాల్ని తెల్పేవి లోహవాచకాలు.

ఉదా : బంగారం, వెండి, కంచు, ఇత్తడి, రాగి, సీసం, ఇనుము, మొ.

4. సంభార వాచకాలు :

పాక సామగ్రిని తెల్పేపదాలు సంభార వాచకాలు.

ఉదా : చింతపండు, నూనె, నేయి.

5. ద్రవ్య వాచకాలు :

ద్రవ్యం అంటే పదార్థం. బియ్యం అనేది ద్రవ్య వాచకం. దీనికి బహువచనం లేదు.

6. సదృశవాచకాలు :

సదృశం అంటే సమానం. సదృశం అనే అర్థాన్ని తెలియ చేసే పదాలు సదృశ వాచకాలు.

ఉదా : ఈడు, ఎన, సరి, సాటి, మొ.

7. అక్కడాదులు :

అక్కడ, ఇక్కడ, ఎక్కడ, అచ్చట, ఇచ్చట, ఎచ్చట, అప్పుడు, ఇప్పుడు, ఎప్పుడు, మొ. అక్కడాదులు.

8. కొన్ని సర్వనామాలు :

రెండు, మూడు, పెక్కు, అన్ని, ఇన్ని మున్నగు సర్వనామాలు బహుత్వ బోధకాలు అయినప్పటికీ ఏకవచనంగానే పరిగణించబడతాయి.

9. విశేష్యం, విశేషణం ఒకే వచనంలో వుండడం సర్వసాధారణం.

ఉదా : వాడు బాలుడు, వారు బాలురు

10. స్త్రీ సమములైన విశేషణాలు ఉదంత విశేషణాల బహు వచనానికి ఏకవచనం వస్తుంది.

ఉదా : మాటలు పెక్కు లేల - మాటలు పెక్కేల
కులిశధారలు కుంఠితములయ్యె - కులిశధారలు కుంఠితమయ్యె
ఇష్టములగు పదార్థములు - ఇష్టమగు పదార్థములు
సరసములగు మాటలు - సరసమగు మాటలు.

II. లు - బహువచనం :

"లు" వర్ణం బహువచనం. ఇది ప్రాచీన శాసనాల్లో ల్, ళ్, ళు అనే రూపాలతో కన్పిస్తుంది. మరికొన్ని చోట్ల కళ్, కళు, గళ్, కొళ్, కొళు అనే రూపాంతరాలు కన్పిస్తున్నాయి.

చాలా ప్రాచీన కాలంనుంచి అమహద్బహు వచనంగా వున్న "కళ్" క్రమంగా మహత్తుల మీదకి వ్యాపించి అనుచిత విభాగం కొన్ని చోట్ల పొందింది.

ఉదా : ఈం + గళ్ > ఈంగళ్ > ఈగ + లు

మరికొన్ని చోట్ల "క" కారలోపం వల్ల కూడా ఏర్పడింది.

ఉదా : పండితర్ + కళ్ + పండితాళ్ > పండితు+ లు = పండితులు.

కాలగమనంలో ఈ "ళ" కారం "ల" కారంగా మార్పుచెందింది. అయినప్పటికీ కొన్ని చోట్ల తెలుగులో "ళ" వర్ణం కన్పిస్తుంది.

ఉదా : ఊళ్లు, గోళ్లు, వేళ్లు.

నిత్య బహువచనాలు :

1. ధాన్య వాచకాలు :

ఆళ్లు, చోళ్లు, వడ్లు, కందులు, పెనలు, జొన్నలు, గోధుమలు మొదలైన ధాన్య వాచకాలు నిత్య బహువచనాలు.

2. క్రీడా విశేషాలు :

గొబ్బిళ్లు, గుజ్జనగూళ్లు, అచ్చనగాయలు, ఓమనగుంటలు, దాగిలిమూతలు, వెన్నెల కుప్పలు, మొదలైన క్రీడా విశేషాలు నిత్య బహువచనాలు.

3. గౌరవ వాచకాలు :

"పూజ్యత" అనే అర్థంలో ఏకవచనానికి బదులుగా బహువచనాన్ని వాడుతారు.

ఉదా : ఈయన మా ఉపాధ్యాయుడు
వీరు మా ఉపాధ్యాయులు
స్వాములూ దయచేయండి.

"పూజ్యత" అనే అర్థంలో ఆత్మార్థక బహువచనం యుష్మదర్థానికి బదులుగా వాడుతారు.

4. సంబంధ బాంధవ్యాలు :

సంబంధబాంధవ్యాల్ని తెలియచేసేటప్పుడు బహు వచనాన్ని వ్యవయోగిస్తారు.

ఉదా : ఇది మా ఇల్లు
వీరు మా నాన్నగారు
మీవూరేది ?

5. అజ్ఞాత ప్రశ్నలు : ప్రశ్నార్థకాలు :

అజ్ఞాత ప్రశ్న వేసేటప్పుడు ఏక వచనానికి బదులుగా బహువచనం వాడడం జరుగుతుంది.

ఉదా : వచ్చిన వారెవరు ?
వచ్చినవారు పురుషులా ? స్త్రీలా ?

6. సర్వనామాలు :

కొన్ని సర్వనామాలు నిత్య బహువచనాంతాలై వుంటాయి.

ఉదా : ఇద్దరు, ముగ్గురు, వలువురు, పెక్కురు, అందరు, కొందరు మొదలైనవి.

7. ఇతర పదాలు :

కురులు, మిణుగురులు మొదలైనవి బహువచనాలుగానే వుపయోగించబడతాయి. అంటే వీనికి ఏకవచనంలో ప్రయోగం లేదని అర్థం.

ఉదా : మిణుగురుఁబుర్వు అనే సమానంలో ఏకత్వ బోధకమై వుంటుంది. ఇచ్చట ఆక్షేపం లేదు.

తెలుగు భాషలో వ్యవహరించబడే ఏక వచనాలు, నిత్య ఏకవచనాలు, బహువచనాలు, నిత్యబహువచనాలు ఎలాంటి స్థితిలో ఏయే రూపాల్ని పొంది వుంటాయో పై ఉదాహరణల్ని పరిశీలించేటప్పుడు ఒక సంపూర్ణమైన అవగాహన ఏర్పడుతుంది.

23. ఔపవిభక్తికాలు

చిన్నయనూరి "బాలవ్యాకరణం"లో ఇ,టి,తి అనే మూడు వర్ణాలు "ఔపవిభక్తికాలు" అని అన్నాడు. విభక్తిని ఆధారంగా చేసుకొని ఆదేశాత్మకాలు, ఆగమాత్మకాలు అయిన ఇ,టి,తి వర్ణాలు ఔపవిభక్తికాలు అవుతాయి. విభక్తికి సమీపంలో వచ్చేది ఉపవిభక్తి. (ఉపసామీప్యే) ఉపవిభక్తికి సంబంధించింది ఔపవిభక్తికం. "ఉప" అంటే సమీపం. విభక్తికి సమీపంలో అయ్యేది ఉపవిభక్తి. అంటే విభక్తులు పరమైనపుడు అయ్యేది ఉపవిభక్తి అన్నమాట.

1. తెలుగు నామాలకు కొన్నింటికి ఏకవచనంలో ద్వితీయాది విభక్తులు పరమైనపుడు, కొన్నింటికి తుది అక్షరానికి ఆదేశంగానూ, కొన్నింటికి ఆగమంగానూ, కొన్నింటికి రెండు విధాలుగానూ ఇ-టి-తి అనే వర్ణాలు వస్తాయి.

   ఉదా॥ కాలు - కాలిని - కాలిచే

   కాలు + ను - కాల్ + ఇ + ను - కాలి + ను - కాలిని

   (కాలు + చేత - కాలు + చే - కాల్ + ఇ + చే - కాలిచే)

   ఇలాగే నాగలి - నాగటిని - నాగటిచే, నేయి - నేతిని - నేతిచే.

2. ద్వితీయాద్యే కవచనాలు పరమైనపుడు ఊరు మొదలైన శబ్దాల తుది అచ్చునకు ఇత్వమవుతుంది.

   ఉదా॥ ఊరు - ఊరిని

   ఊరు + ను - ఊర్ + ఇ + ను - ఊరి + ను - ఊరిని

   ఇలాగే

   కాలు - కాలిని

   మ్రాను - మ్రానిని

   నోరు - నోరిని

   చోటు - చోటిని మొదలైనవి.

3. "టి" వర్ణం కొన్నింటి తుది అక్షరానికి తరుచుగా ఆదేశంగానూ, కొన్నింటికి చివర తరుచుగా ఆగమంగానూ అవుతుంది. కొన్నింటికి తరుచుగా ఆదేశం, ఆగమం వర్యాయంగా అవుతుంది.

(i) ఆదేశం :

ఉదా॥ త్రాడు - త్రాటిని

త్రాడు + ను - త్రాటి + ను - త్రా టి + ని - త్రాటిని

ఇలాగే

కాడు - కాటిని

నోరు - నోటిని

ఏఱు - ఏటిని, మొదలైనవి.

(ii) ఆగమం :

ఉదా॥ అన్ని - అన్నిటిని

అన్ని+ను-అన్ని+టి+ను-అన్నిటి+ను-అన్నిటి+ని = అన్నిటిని

ఇలాగే ఎనిమిది - ఎనిమిదిటిని

వేయి - వేయిటిని, మొదలైనవి.

(iii) ఉభయం :

ఉదా॥ ఏమి - ఏటిని - ఏమిటిని

ఏమి + ను - ఏటి + ను - ఏటిని

ఏమి + ను - ఏమిటి + ను - ఏమిటిని

మరికొన్ని ఉదా॥

పగలు - పగటిని - పగలిటిని

మొదలు - మొదటిని - మొదలిటిని

రెండు - రెంటిని - రెండింటిని

నూఱు - నూటిని - నూఱిటిని మొదలైనవి.

4. హ్రస్వం మీది "టి" వర్ణానికి ముందు పూర్ణబిందువు బహుళంగా అవుతుంది

ఉదా॥ అన్నింటిని - అన్నిటిని

అన్ని+ను - అన్నిటి+ను - అన్నిటి+ని - అన్నింటిని.

పూర్ణబిందువు రాకపోతే అన్నిటిని. ఇలాగే

ఎనిమిదింటిని - ఎనిమిదిటిని

పగలింటిని - పగలిటిని

రెండింటిని - రెండిటిని

మూడింటిని - మూడిటిని

5. పదానికి మొట్టమొదటి హ్రస్వం మీది "టి" వర్ణానికి ముందు పూర్ణబిందువు నిత్యంగా వస్తుంది.

ఉదా॥ కన్ను - కంటిని

కన్ను+ను - క+టి+ను - కంటి+ను - కంటిని

ఇట్లే మిన్ను - మింటిని

ఇల్లు - ఇంటిని

పల్లు - పంటిని

6. "అఱ్ఱు" మొదలైన పదాలకు చివర "తి" వర్ణం ఆగమంగా అవుతుంది. ఇలాంటి సమయంలో రేఫానికి లోపం కలుగుతుంది. (బా.వ్యా.ఆచ్చిక-34).

ఉదా॥ అఱ్ఱు - అఱితిని

అఱ్ఱు+ను అఱితిని

ఇట్లే కఱ్ఱు, కొఱ్ఱు, గొఱ్ఱు, మిఱ్ఱు, వఱ్ఱు, మొదలైనవి.

7. విభక్తి పరమైనప్పుడు "గోయి" మొదలైనవాని తుది అక్షరానికి "తి" వర్ణం ఆదేశంగా వస్తుంది. (బా.వ్యా. ఆచ్చిక. సూ. 35).

ఉదా॥ గోయి - గోతులు - గోతిని - గోతులను

గోయి, చేయి, రాయి, నూయి, నేయి

వాయి, రోయి మొదలైనవి.

గోయి+లు - గోతి+లు - గోతులు - గోతిని

8. ఔవవిభక్తికాలు ద్వితీయాది ఏకవచనం పరమైనప్పుడే అవుతాయి. (బా.వ్యా.ఆచ్చిక.సూ.29). కాని ఇక్కడ బహువచనం పరమైనప్పుడు అంటే ఇతర విభక్తులు పరమైనప్పుడు కూడా అవుతాయని గ్రహించాలి.

ఉదా॥ గోయి+లు - గోతి-లు-గోతులు

గోయి+లను - గోతి+లను - గోతులను.

9. "టి,తి" వర్ణాలు పరమైనప్పుడు ఉత్వానికి ఇత్వం అవుతుంది. (బా.వ్యా.అ.సూ.36).

ఉదా॥ రెండిటికి

రెండు+కు - రెండు+టి+కు - రెండిటికు - రెండిటికి

ఇలాగే నాలుగిటికి, పగలిటికి

మొదలిటికి, పెక్కిటికి మొదలైనవి.

కొన్నిచోట్ల ఉత్వానికి ఇత్వం కన్పించదు. అంటే ఇక్కడ ఇత్వం నిషేధించడమైంది.

ఉదా॥ నెత్తుటికి

10. "టి" వర్ణంబు పరంబగునపుడు క్రిందు, మీదు, ముందు ఉవర్ణాలకు అత్వం అగుతుంది. (బా-నూ.ఆచ్చిక-37).

ఉదా॥ క్రిందు - క్రిందటిని

క్రిందు+ను - క్రిందు+టి+ను - క్రింద+టి+ను - క్రిందటిని ఇలాగే

మీదు - మీదటిని

ముందు - ముందటిని

మావు - మావటిని

అప్పుడు - అప్పటిని

11. ఔపవిభక్తిక శబ్దాల యొక్క తృతీయా సప్తమీ విభక్తులకు బహుళంగా అత్వం ఆదేశమవుతుంది (బా.నూ.ఆచ్చిక - 38)

ఉదా॥ గోరను

గోరు+చేత - గోరి+చేత - గోరి+అ+ను - గోరను.

12. కొన్ని సమాసాల్లో కూడా ఔపవిభక్తిక రూపాలు కన్పిస్తాయి.

ఉదా॥ నూతిగట్టు, నేతిపాత్ర, చేతిఎముక, కంటినలుసు, ఇంటిపోరు, కాలిముల్లు, ఊరిదారి.

విభక్తి సమీపంలో చేరే ఈ ఔపవిభక్తికాలు వర్ణములేకాని, వర్ణకములుకావు. ఇవి ఏయే శబ్దాలకు చేరతాయో, వేటికి చేరవో గుర్తుంచుకోవలసిందేకాని గుర్తుపట్టే మార్గాలు చాలా తక్కువ.

24. తెలుగులో పదజాలం

1. పదజాలం :

తెలుగుభాషలో వున్న పదాలు కేవలం తెలుగుపదాలు మాత్రమే కావు. ఈ భాషలో అనేక ఇతర భాషాపదాలు కూడా చోటుచేసుకున్నాయి. మన వ్యాకర్తలు తెలుగులో వున్న పదజాలాన్ని తత్సమ, తద్భవ, దేశ్య, గ్రామ్యాలుగా వర్గీకరించారు. గ్రామ్యపదాల్ని మన వ్యాకర్తలు లక్షణ విరుద్ధాలని అభిప్రాయపడ్డారు. ఇది విచారించదగ్గ విషయం. వ్యాకర్తలు గ్రామ్యాలు గ్రంథరచనకు పనికిరావు అన్నారు. అయితే మన ప్రాచీన గ్రంథాల్లో గ్రామ్యపదాలు వున్నాయి. అది కాదనరాని నగ్న సత్యం. ఈ గ్రామ్యాలనే నేడు "వ్యావహారికం" అని కూడా వ్యవహరిస్తున్నారు. ఈ గ్రామ్యాల్ని చిన్నయసూరి నింద్య గ్రామ్యం, అనింద్య గ్రామ్యం అని మరల రెండురకాలుగా విభజించాడు. ఆధునిక భాషావేత్తలు తెలుగులోని పదజాలాన్ని శాస్త్రీయ దృష్టితో క్షుణ్ణంగా పరిశోధించి, దేశ్యాలు, అన్యదేశ్యాలు అని వర్గీకరించారు. మొత్తంమీద తేలిన సారాంశం ఏమంటే తెలుగుభాషలో అనేక విధాలైన పదజాలం చోటుచేసుకుంది. తెలుగుభాషలో ప్రవేశించిన పదజాలాన్ని గూర్చి విపులంగా వివరంగా, విమర్శనాత్మకంగా తెలుసుకుందాం.

2. పదజాలం - ఆంధ్రేతర వ్యాకర్తలు :

తెలిసినంతవరకు ఆంధ్రేతర భాషల్లో పదవిభజన చేసినవారు ఆయా భాషల్లోని వ్యాకర్తలు మాత్రమే. ఇదే విధంగా తెలుగుభాషలో కూడా పదవర్గీకరణాన్నీ తెలుగు వ్యాకర్తలే చేశారు. అయితే తెలుగు వ్యాకర్తల పదవిభజన బాగా పరిశీలిస్తే ప్రాకృత వ్యాకర్తల ప్రభావం, ద్రావిడభాషల ప్రభావం అంటే సజాతీయ భాషల ప్రభావం కన్పిస్తుంది.

I. సంస్కృతం :

సంస్కృత వ్యాకర్తలు తమ వ్యాకరణ గ్రంథాల్లో పదవర్గీకరణ చేయలేదు. అంతేకాక "తల్లి సంస్కృతంబు ఎల్ల భాషలకు", "జనని సంస్కృతంబు సర్వ భాషలకు" అని అన్నారు. ఈ అజ్ఞానంతో సంస్కృతంలో అన్యభాషా పదాలు లేవని వారు గట్టిగా, గుడ్డిగా వాదించారు కూడా. ఇది విచారించదగ్గ విషయం.

భారతదేశాన్ని పాశ్చాత్యులు పరిపాలించడంవల్ల భారతదేశంలోనూ, తెలుగుదేశంలోనూ, అనేక మార్పులు చోటుచేసుకున్నాయి. అయితే ముఖ్యంగా తెలుగుభాషకు సంబంధించిన అనేక నిజాలు బయటపడ్డాయి. కాల్డ్‌వెల్, కిట్టెల్,

ఎమెనో, బరో, గుండర్ట్ మొదలైన ప్రముఖ పాశ్చాత్య భాషావేత్తలు సంస్కృతభాషలో అనేక అన్యభాషా పదాలు చోటుచేసుకున్నాయని తేటతెల్లం చేశారు. చివరకు తేలే సారాంశం ఏమంటే సంస్కృతభాషకు ఈ మినహాయింపులేదు. ఈ విషయం సంస్కృత భాషా పండితులు బాగా అర్థం చేసుకోవాలి.

II. ప్రాకృతం :

సంస్కృతం నుంచి పుట్టిన భాష ప్రాకృతభాష. ప్రాకృతభాషలో పదవిభజన చాలా ప్రాచీనకాలంలో జరిగింది. భరతుడు ప్రాకృతంలోని పదాల్ని ఈ కింది విధంగా వర్గీకరించాడు.

"సమాన శబ్దం, విభ్రష్టం, దేశగతమధాపిచ"

-- భరతుడు

భరతుడు, ప్రాకృత భాషలోని పదజాలాన్ని మూడు విధాలుగా వర్గీకరించాడు.

"తద్భవస్తత్సమోదేశిత్యనేకః ప్రాకృతః క్రమః"

-- దండి

హేమచంద్రుడు మొదలైన వ్యాకర్తలు ప్రాకృత పదజాలాన్ని మూడు రకాలుగా విభజించారు. మొత్తంమీద ప్రాకృతంలో మూడువిధాలైన పదాలు చోటు చేసుకున్నాయి.

ప్రాకృతంలో వదజాలం - విభజన

1. తత్సమం
2. తద్భవం
3. దేశ్యం

III. తమిళం :

"తొల్కాప్పియంలో", "చొల్లతికారం"లో తొమ్మిదవ అంతర్విభాగమైన "ఎచ్చవియల్"లో నాలుగు రకాలుగా తమిళపదాలు వర్గీకరించబడ్డాయి.

తమిళంలో వదజాలం - వర్గీకరణ

1. ఇయర్‌చొల్
2. తిరిచొల్
3. తిసైచ్చొల్
4. వటచ్చొల్

1. ఇయర్‌చొల్ :

తమిళభాషకు స్వాభావికమైన పదాలు శుద్ధదేశ్యాలు. వీటినే "ఇయర్‌చొల్" అని అంటారు.

2. తిరిచొల్ :

వర్ణ్యయవదాలు, నానార్థాలు ఈ విభజనలోకి వస్తాయి. కావ్య ప్రయోగావసరంలో ప్రకృతిలోకానీ, ప్రత్యయంలోకానీ రూపాంతరం పొందిన సుప్రసిద్ధ తమిళపదాలు. వీటినే "తిరిచొల్" అని అంటారు.

3. తిచైచ్చొల్ :

తమిళభాషలోకి చేరిన అన్యదేశ్యపదాలు ఇందులోకి వస్తాయి. చెందమిళ్ వాడే దేశానికి అంటే తమిళరాష్ట్రానికి సరిహద్దుల్లో వున్న పన్నెండు నాడులనుంచి తమిళంలోకి చేరిన అన్యదేశ్యపదాలు.

4. వటచ్చొల్ :

"వడ" అంటే ఉత్తరదిక్కు అని అర్థం. ఉత్తరదిక్కు నుంచి వచ్చిన పదాలు తమిళంలో చేరేవి అని అర్థం. సంస్కృత, ప్రాకృత పదాలన్నమాట. ఉత్తరదిక్కునుంచి వచ్చిన పదాలే కదా సంస్కృత ప్రాకృత పదాలు.

IV. కన్నడం :

ప్రాచీన కన్నడ వ్యాకరణాల్లో వున్న వదాలు నాలుగురకాలుగా వర్గీకరించబడ్డాయి.

కన్నడంలో వున్న వధజాలం - వర్గీకరణ



1. నమవంస్కృతం :

సంస్కృత భాషనుంచి యదాతథంగా కన్నడభాషలోకి వచ్చిన సంస్కృత పదాలు. దీనినే "నమసంస్కృతం" అని అంటారు.

2. తత్సమం :

సంస్కృత శబ్దకోశంలో అంగీకృతమైన కన్నడపదాలు వీటినే "తత్సమ" పదాలు అని అంటారు. ఉదా॥ గల్లం, మల్లం, పట్టం, తోరణం, మణి.

3. తద్భవం :

కన్నడంలో తద్భవాన్ని "అవభ్రంశ" అవి అంటారు. కన్నడంలో తత్సమ, అవభ్రంశ పదాలు రెండూ ఇంచుమించు నమానార్థంతోనే వాడబడ్డాయి. ఈ విషయాన్ని మనం చాలా జాగ్రత్తగా గ్రహించాలి.

4. దేశ్య :

దేశ్యపదాలు ఇందులోకి వస్తాయి. కన్నడదేశంలోని దేశ్య పదాలన్నమాట. పైన చెప్పిన నాలుగు రకాలేకాక "అచ్చగన్నడ" అనే మరో విభాగాన్ని కూడా కన్నడ వ్యాకర్తలు చెప్పారు. ఇక్కడ మనం ఒక విషయాన్ని చాలా స్పష్టంగా అర్థం చేసుకోవాలి. అది ఏమంటే కన్నడ వ్యాకర్తలుకానీ, తమిళ వ్యాకర్తలుకానీ సంస్కృతభాషను ఆధారంగా మాత్రమే చెప్పారు. ఇక్కడ ప్రాకృతసమ, ప్రాకృతభవాన్ని రెండుభాషల వ్యాకర్తలు చెప్పలేదు.

3. తెలుగు పదజాలం - ప్రాచీన వ్యాకర్తలు :

ప్రాచీన వ్యాకర్తలు అందరూ తెలుగుభాష, సంస్కృత భాషనుంచి పుట్టిందని గుడ్డిగా ఊహించారు. అంచేత వీరు సంస్కృత భాషనుంచి పుట్టిన ప్రాకృతాల్లోని పదాల్ని ఆయా వ్యాకర్తలు ఏవిధంగా విభజించారో మన ప్రాచీన వ్యాకర్తలు అందరూ అదే విధంగా తెలుగు పదజాలాన్ని విభజించారు.

తెలుగు సాహిత్యం, తెలుగుభాష ఏవిధంగా సంస్కృత ప్రభావానికి లోనయ్యాయో అదేవిధంగా తెలుగు వ్యాకరణాలపై కూడా సంస్కృత వ్యాకరణాల ప్రభావం బాగా కన్పిస్తుంది. ఇది ఓపెన్ సీక్రెట్. అయితే ప్రాచీన తెలుగు వ్యాకర్తలు కొత్తగా "గ్రామ్యాలు" అనే ఒక విభాగాన్ని చెప్పారు. ఇక్కడ మన వ్యాకర్తలు సొంతంగా ఆలోచించారని చెప్పకతప్పదు. ఈ విభజన మనవాళ్ళ గొప్పతనమే. ఇక్కడ మనవాళ్ళు ప్రతిభ కనబరిచారు.

1. ఆంధ్రశబ్ద చింతామణి - వన్నయ (?) :

తెలుగుభాషలో మొట్టమొదటి వ్యాకరణం "ఆంధ్రశబ్ద చింతామణి". ఇందులో తెలుగు పదజాలాన్ని మాలుగు రకాలుగా విభజించడం జరిగింది.

ఆంధ్రశబ్ద చింతామణి - పదజాలం వర్గీకరణ

1. తద్భవాలు 2. తత్సమాలు 3. దేశ్యాలు 4. గ్రామ్యాలు

2. "ఆంధ్రభాషా భూషణం" - మూలఘటిక కేతన :

కేతన "ఆంధ్రభాషా భూషణం"లో తెలుగు పదజాలాన్ని ఐదు రకాలుగా వర్గీకరించాడు.

ఆంధ్రభాషా భూషణం - పదజాలం - వర్గీకరణ

1. తత్సమాలు 2. తద్భవాలు 3. అచ్చతెనుగు పదాలు 4. దేశ్యాలు 5. గ్రామ్యాలు

"ఆంధ్రశబ్ద చింతామణి"లో తెలుగు పదజాలాన్ని నాలుగు రకాలుగా వర్గీకరిస్తే, "ఆంధ్రభాషా భూషణకర్త" ఐదు రకాలుగా తెలుగు పదజాలాన్ని విభజించాడు. కేతన "అచ్చ తెనుగు"ను కొత్తగా చెప్పాడు.

3. "కావ్యాలంకార చూడామణి" - విన్నకోట పెద్దన :

"కావ్యాలంకార చూడామణి"లో విన్నకోట పెద్దన తెలుగు పదజాలాన్ని ఐదు విధాలుగా విభజించాడు.

కావ్యాలంకార చూడామణి - పదజాలం - వర్గీకరణ



తత్సమాలు తద్భవాలు సహజాంధ్ర దేశభవాలు దేశ్యోద్భవాలు గ్రామ్యాలు

4. "అప్పకవీయం" - కాకునూరి అప్పకవి :

అప్పకవి "అప్పకవీయం"లో తెలుగు పదజాలాన్ని నాలుగు విధాలుగా వర్గీకరించాడు.

అప్పకవీయం - పదజాలం - వర్గీకరణ



అప్పకవి తక్కిన వ్యాకర్తలందరికంటే కొంచెం ఎక్కువగా లోతుగా ఆలోచించి "అచ్చతెనుగు" అనే అవాంతర విభాగాన్ని చెప్పాడు. అంతేకాక ఇందులో "తెనుగు మఱుగులు", "ప్రాదెనుగులు" అనే మరో విభాగాన్ని కూడా పేర్కొన్నాడు. ఈ విషయంలో అప్పకవిని ప్రశంసించక తప్పదు.

4. తెలుగు పదజాలం - ఆధునిక వ్యాకర్తలు :

ఆధునిక వ్యాకర్తలు, ప్రాచీన వ్యాకర్తల పదజాల వర్గీకరణాన్ని అంగీకరించరు. అంతేకాక వారు చెప్పిన "గ్రామ్యాల్ని" వీరు "నింద్య గ్రామ్యాలు", "అనింద్య గ్రామ్యాలు" అని మరల రెండురకాలుగా విభజించారు.

ప్రముఖ వ్యాకరణకర్త పరవస్తు చిన్నయసూరి తన "బాలవ్యాకరణం"లో తెలుగు పదజాలాన్ని నాలుగు రకాలుగా వర్గీకరించాడు. సూరి ఈ విభజనను "ఆంధ్రశబ్ద చింతామణి"ని అనుసరించి చేశాడు. ఈ వర్గీకరణ పదాల వ్యుత్పత్తినిబట్టి (Etymological Classification) జరిగింది.



పైన చెప్పిన నాలుగింటిలోని "గ్రామ్యాలు" ప్రాకృత వ్యాకరణాల్లో లేవు. ఈ విషయాన్ని జాగ్రత్తగా మనం గ్రహించాలి. చిన్నయసూరి సంస్కృత, ప్రాకృత సమంబైన భాష తత్సమమనీ, సంస్కృత ప్రాకృతభవంబైన భాష తద్భవమనీ, త్రిలింగదేశ వ్యవహార సిద్ధమైన భాష దేశ్యమనీ, లక్షణ విరుద్ధమైంది గ్రామ్యమనీ పేర్కొన్నాడు.

5. తెలుగు పదజాలం - వర్గీకరణం :

I. తత్సమం :

"సంస్కృత ప్రాకృత తుల్యంబగు భాష తత్సమంబు" (సంజ్ఞా పరిచ్ఛేదం-19). సంస్కృత, ప్రాకృత ప్రథమా, ద్వితీయైక వచనాంతాల్ని ప్రాతిపదికలుగా తీసుకొని, తెలుగు వ్యాకరణ సాంప్రదాయ పద్ధతి ప్రకారం కావించిన పదాలు తత్సమాలు. తత్ "ఆ సంస్కృతంతో" + సమం (సమానమైంది) = తత్సమం. అంటే సంస్కృత పదాల చివర వున్న దీర్ఘాల్ని హ్రస్వంగానూ, ప్రథమావిభక్తి లోపంను కొన్నిచోట్ల ద్వితీయత్వంగానూ, మరికొన్నిచోట్ల అదేవిధంగా గ్రహించడంవల్ల తత్సమ పదాలకి గుర్తింపు వస్తుంది.

సంస్కృతంలో ప్రథమాది నామ విభక్తి ప్రత్యయాలు చేరని శబ్దరూపాల్ని "ప్రాతిపదిక" అంటారు. దానికి ప్రయోగం సమీపంలోనే వుంటుంది. ఇలాంటి ప్రాతిపదికలతో కూర్చిన సమాసాలు తెలుగులో ప్రయోగాలున్నాయి. సమీపంలోని చివరి పదానికి మాత్రమే తెలుగు ప్రత్యయం చేరుతుంది. ఇలాంటి ప్రాతిపదికను "సమానక ప్రాతిపదిక" అని అంటారు. దానికి తెలుగు ప్రత్యయం చేరడంవల్ల ఏర్పడ్డ స్వతంత్ర పదాన్ని "తత్సమ ప్రాతిపదిక" అని అంటారు. లేదా "తత్సమం" అని అంటారు.

సంస్కృత ప్రాతిపదికతో సంస్కృత ప్రథమావిభక్తి ఏకవచన ప్రత్యయం చేరగా ఏర్పడ్డ శబ్దరూపంతో తెలుగుభాషకు సంబంధంలేదు. ఈ విషయాన్ని మనం జాగ్రత్తగా గ్రహించాలి.

ఉదా॥ రామః లక్ష్మీః గురుః విద్వాన్, రాజా.

సమానంలో వచ్చే ప్రాతిపదికలకు మాత్రమే తెలుగులో (అంటే నమీప రచనలో) స్థానముంది.

ఉదా॥ రామ, లక్ష్మీ, గురు, విద్వత్, రాజు.

ఇదే విధంగా ప్రాకృత తత్సమాలను కూడా మనం గ్రహించవచ్చు.

ఉదా॥	వంస్కృతం	వంస్కృతసమం (తత్సమం)
	విద్యా	విద్య
	హరిః	హరి
	రామః	రాముడు
	సిరీ	సిరి

"విద్యా" అనే పదం సంస్కృతం. "నామంబుల తుది దీర్ఘమునకు హ్రస్వంబగు' (తత్సమ-54) అనే తెలుగు వ్యాకరణ సంప్రదాయ ప్రకారం హ్రస్వం చేస్తే విద్య అవుతుంది. "విద్య" అనేది తత్సమం.

హరిః అనే వదం సంస్కృతం. "ఇగ్లౌరా యుగంతంబుల ప్రథమైక వచనంబునకు లోపంబగు" (తత్సమ-44) అనే సూత్రంచే ప్రథమావిభక్తికి లోపం కలిగిన తత్సమ పదం హరి.

"సంస్కృత ప్రాకృతే ప్రకృతి" – చిన్నయసూరి సూత్రాంధ్ర వ్యాకరణం.

ఉదా॥	వంస్కృతం	ప్రాకృతం	ప్రాకృతసమం
	అగ్నిః	అగ్గీ	అగ్ని
	జటా	జడా	జడ

ఇక్కడ 'అగ్ని' అనేది ప్రాకృత రూపంతో సమానంగా వుండటంచేత ప్రాకృత సమం.

వంస్కృత ప్రాకృత సములు తత్సమాలు. తెలుగుభాషకు సంస్కృత భాషతో వున్న సంబంధం విడదీయరానిది. ప్రాకృతభాషతోడి సంబంధం చారిత్రకమైంది. ఈ విషయాన్ని మనం తెలుసుకోవాలి.

ప్రాకృత సములన్నీ, వంస్కృతభవాలే అన్న విషయం నిజమేకాని కొన్ని పదాలు కేవలం ప్రాకృత సములు అవదగినవి అవలు లేకపోలేదు.

సంస్కృత "య"కారం ప్రాకృతాలకు చేరేటప్పుడు కొన్నింటిలో "జ" కారమగుతుంది. ఇలాంటివి దన్తమూలీ యోచ్చారణతో తెలుగులో ప్రాకృత సమంగా ఏర్పడ్డాయి. సంస్కృత "య"కారం తెలుగులో చేరితే లోపిస్తుంది.

ఉదా॥ యమః - జమో - జముఁడు (ప్రాకృత సమం)
యజ్ఞః - జణ్ణో - జన్నము (ప్రాకృతభవం)
యశ - అవము
యుగాది - ఉగాది, మొదలైనవి.

సంస్కృత ప్రాకృత సమాలు (తత్సమాలు) మరల రెండురకాలు.

సంస్కృత ప్రాకృత సమాలు

1. అనాంధ్ర వర్ణఘటిత తత్సమాలు
2. ఆంధ్ర వర్ణఘటిత సంస్కృతసమాలు

1. అనాంధ్ర వర్ణఘటిత తత్సమాలు :

ఋు, ౠ, ఌ, ౡ,విసర్గ ఖ ఛ ఠ థ ఫ ఘ ఝ ఢ ధ భ ఱ ఞ శ ష లను పదునెన్మిది వర్ణములతో కూడిన పదములు "అనాంధ్ర వర్ణఘటిత తత్సమాలు" (సంజ్ఞా - 4)

ఉదా॥ ఋతువు, పితృణము, క్లుప్తము, ౡ కారము, దుఃఖము, ఖర్గము, ఘటము, ఛత్రము, ఝరము, కంఠము, ఢక్క, రథము, ధరణి, ఫణము, పక్ష్మి, భండనము ఆఱ్ఱ, శరము, షండము.

2. ఆంధ్ర వర్ణఘటిత సంస్కృత సమాలు :

పైన చెప్పిన వర్ణాలుకాక తక్కిన వర్ణాలతో కూడినవి ఆంధ్ర వర్ణఘటిత సంస్కృత సమాలు.

ఉదా॥ కమలము, లోపము, కోటి, అంతరము, గుహ, సన్యాసి, దళము, మొదలైనవి.

ప్రాకృత సమాల్లో అనాంధ్ర ఘటితాలు విశేషంగా కన్పించవు. అయితే అక్కడక్కడ కన్పిస్తాయి.

ఉదా॥ అట్టము (<అష్ట)
అజ్ఝము (> అధ్యాయ)
రావు, రవర, మొదలైనవి.

చిన్నయసూరి ప్రాకృత సమంగా చెప్పిన "కారం" (< ప్రాకృ - కారో < సంస్కృతం - కటుః) "క్ఱార" శబ్దభవంగా పేర్కొన్నాడు.

అయితే ఇక్కడ ఒక విషయాన్ని మనం స్పష్టంగా చెప్పాలి. "క్షార' శబ్దం "కారం" అనే అర్థంలో సంస్కృత కావ్యాల్లో లేదు. సిరి, సింగారము, రాణి, జడ, గారవము, ఓలి మొదలైనవి, సంస్కృతభవాలు అనడంకన్నా ప్రాకృతసమాలు అనడం శాస్త్ర సమ్మతం, ఆయా శబ్దాల్లోని మార్పులు ప్రాకృతాల్లోనే జరిగాయి. తెలుగుభాషలో ఇవి చేరడం వల్ల ఎక్కువ మార్పులేదు. "జ"కారం దన్త్యోచ్చారణం కలిగినప్పటికీ "జముడు" ప్రాకృత సమమేకాని భవంకాదు అనే విషయాన్ని మనం అర్థం చేసుకోవాలి.

ఉదా॥ జణ్హో > జన్నము.

ఇది ప్రాకృతభవం. ఎందుకంటే "ణ"కారం "న"కారమైంది.

II. తద్భవం

"సంస్కృత ప్రాకృతభవంబగు భాష తద్భవంబు" (సంజ్ఞా-20). సంస్కృత ప్రాకృతాలనుంచి పుట్టేవి తద్భవాలు. వీటిని వికృత పదాలని కూడా అంటారు. "ఏషా వికృతిః" అని చిన్నయసూరి "నూత్రాంధ్ర వ్యాకరణం"లో వుంది. "వికృతంబు తద్భవంబు" అని "శబ్దానుశాసనం"లో వుంది.

సంస్కృత ప్రాకృత పదాలు అనేక మార్పులకు లోనవుతాయి. ఈ మార్పును నుప్రసిద్ధ శాస్త్రజ్ఞులు ఐదు విధాలుగా వర్గీకరించారు. అవి 1. వర్ణాగమం, 2. వర్ణదేశం, 3. వర్ణలోపం, 4. వర్ణవ్యత్యయం, 5. వర్ణసమీకరణం.

1. వర్ణాగమం :

"వర్ణాగమం" అంటే అదనంగా వర్ణం రావడం.

ఉదా॥ రథః-అరదం. ఇక్కడ "అ" వర్ణం అధికంగా వచ్చి తద్భవమైంది.

తత్సమం	తద్భవం	ఆగమం
ద్వారము	దువారము	ఉ
చంద్రుఁడు	చందురుఁడు	ఉ
రక్తము	రకతము	అ
అల్పము	అలువము	ఉ
రాత్రి	రాతిరి	ఇ
యాత్ర	జాతర	అ

2. వర్ణదేశం :

"వర్ణదేశం" అంటే ఒక వర్ణాన్ని తొలగించి మరో వర్ణం రావడం. అయితే ఇక్కడ ఒక వర్ణాన్ని తొలగించి పెక్కు వర్ణాలు రావడం, పెక్కు వర్ణాలకు బదులు ఒక వర్ణం రావడం కూడా కన్పిస్తుంది.

ఉదా॥ ఆకాశః - ఆకసము.

ఇక్కడ "కా" కు "క" వర్ణం, "శ" కు "న" వర్ణం ఆదేశంగా వచ్చి తద్భవమైంది.

తత్సమం	తద్భవం	ఆదేశం
నీరము	నీరు	అ > ఉ
రూపము	రూపు	అ > ఉ
శీతము	సీతు	అ > ఉ
యామము	జాము	అ > ఉ
కాకము	కాకి	అ > ఇ
నీవారము	నివ్వరి	అ > ఇ
విజ్ఞప్తి	వినతి	జ్ఞ > న
అజ్ఞప్తి	ఆనతి	జ్ఞ > న
ద్వయము	దోయి	ద్వ > దో; అ > ఇ
మృత్యువు	మిత్తి	మృ > మి; ఋు > ఇ
వైద్యుఁడు	వెజ్జు	ఐ > ఎ; ద్యు > జ్జు
కాచము	గాజు	క > గ; చ > జ
నిత్యము	నిత్తెము	త్య > త్తె
	నిచ్చు	త్య > చ్చు
సత్యము	సత్తెము	త్య > త్తె
సంధ్య	సంజ	ధ్య > జ
	సందె	ధ్య > ది
చిహ్నము	చిన్ని	హ్న > న్ని
కాష్ఠము	కట్టె	ష్ఠ > ట్ట
విద్య	విద్దె	ద్య > ద్దె
ప్రజ్ఞ	పగ్గె	జ్ఞ > గ్గె
సాక్షి	సాగిరి	క్షి > కిరి
భిక్షము	బికిరము	క్ష > కిర
అర్ఘ్యము	అగ్గువ	అ > ఉవ
సత్త్వము	సత్తువ	అ > ఉవ
యశము	అనము	య > అ; శ > స
కేతకి	గేదఁగి	పరుషములు > సరళములు

ముఖము	మొకము	మహా ప్రాణము > అల్ప ప్రాణము
సఖి	సకి	"
ఇచ్ఛ	ఇచ్ఛ	"
పీఠము	పీట	"
కథ	కత	"
ఫలకము	పలక	"

3. వర్ణలోపం :

"వర్ణలోపం" అంటే వున్న వర్ణాల్లో ఒకటికానీ అంతకంటే ఎక్కువకానీ లోపం కావడం వర్ణలోపం.

ఉదా॥ తామరసమ్ - తామర.

ఇక్కడ "సమ్" అనేది లోపించి "తామర" అని తద్భవ రూపం పొందింది.

తత్సమం	తద్భవం	లోపం
స్నిగ్ధము	నిద్దము	న
మాణిక్యము	మానికము	య
తామరసము	తామర	సము
స్వామి	సామి	వ
ప్రయాణము	వయనము	ర
ప్రవాళము	వవడము	ర

4. వర్ణ వ్యత్యయం :

"వర్ణ వ్యత్యయం" అంటే పదాల్లో వేరువేరు స్థానాల్లో వున్న వర్ణాలు క్రొత్త స్థానాల్లో వుండడం.

ఉదా॥ శుచిః - చిచ్చు.

ఇక్కడ "శుచి"లోని రెండో అక్షరం మొదటి అక్షరంగా వ్యత్యయం చెంది "చిచ్చు" అయింది.

మరికొన్ని - ఉదా॥ పారావతం - పావురం

"పారావతం" అనే తత్సమంలో ద్వితీయస్థానంలో "ర" వర్ణం, తృతీయ స్థానంలో "వ" వర్ణం వుంది. తద్భవమైన "పావురం" అనే పదంలో ద్వితీయ స్థానంలో "వ" వర్ణం, తృతీయ స్థానంలో "ర" వర్ణం వుంది. అంటే ఇక్కడ "ర, వ"లు పరస్పరం వినిమయం పొందాయన్నమాట. ఒకేభాషలో కూడా ఇలాంటి మార్పులు జరుగుతాయి.

ఉదా॥ మరకతం - మరతకం.

ఇలాంటి పదాలు ఎన్నో వ్యవహారంలో వున్నాయి.

5. వర్ణ సమీకరణం :

"వర్ణ సమీకరణం" అంటే భిన్నమైన వర్ణాలు కలిసి సంయుక్తాక్షరమైనప్పుడు అందులోని ఒక వర్ణం రెండో వర్ణంతో కలవడం. ఇంకా వివరంగా చెప్పాలంటే సంయుక్తాక్షరాలకు బదులుగా తద్భవాల్లో ద్విత్వాక్షరాలు మాత్రమే ఏర్పడతాయని మనం తెలుసుకోవాలి.

తత్సమం	తద్భవం	మార్పు
శ్రేష్ఠి	పెట్టి	ష్ఠి > ట్టి
పక్షి	పక్కి	క్షి > క్కి
శర్కర	చక్కెర	ర్క > క్క
అర్పణము	అప్పనము	ర్ప > ప్ప
శబ్దము	పద్దు	బ్ద > ద్దు
అన్యము	అన్నెము	న్య > న్నె

ప్రాకృత భవాలన్నీ సంస్కృత భవాలే అయినప్పటికీ కేవలం సంస్కృత భవాలు అనదగినవి, కేవల ప్రాకృత భవాలు అనదగినవి (య > జ గా మారాయి) వుండడాన్నిబట్టి ఇలాంటి వర్గీకరణను తెలుగులోని సంప్రదాయ వ్యాకర్తలు గావించారు.

తమిళ, కన్నడ భాషా వ్యాకర్తల ప్రాకృతాల్ని పరిగణించలేదు. తెలుగుభాషలో నూటికి ఇరవై వంతులు సంస్కృత భవాలు ఎనభై వంతులు ప్రాకృత భవాలు వున్నాయని "భాషావేత్తల" అభిప్రాయం.

సాంప్రదాయక వ్యాకర్తలు ఈ విధంగా ప్రాకృత సమ, ప్రాకృత భవాలుగా పేర్కొన్నప్పటికీ ఇందులో కూడా క్లిష్టత లేకపోలేదు. నిశితంగా పరిశీలిస్తే ఈ విషయం తేటతెల్లమౌతుంది.

ప్రాకృతాలు ప్రధానంగా షడ్విధాలు. అవి ఇవి :

1. మహారాష్ట్ర, 2. శౌరసేని, 3. మాగధి, 4. అర్ధమాగధి, 5. పైశాచి, 6. చూళికా పైశాచి. వీటిలో అవాంతర భేదాలు కూడా చోటుచేసుకున్నాయి. వీటినిబట్టి షడ్విధ ప్రాకృత సమాలు, షడ్విధ ప్రాకృత భవాలు నిరూపించవలసి వుంటుంది. అంచేతనే చిన్నయసూరి ఇలాంటి అవాంతర భేదాల జోలికి పోకుండా "ప్రాకృతం అనే వ్యవహరించాడు. ఈ విషయాన్ని మనం జాగ్రత్తగా గ్రహించాలి.

కేవల సంస్కృతభవాలు :

ఈ కిందివి కేవల సంస్కృతభవాలు. ప్రాకృతంలో వీటి రూపాలు భిన్నంగా వుంటాయి.

1. వర్ణ సమీకరణం (Assimilation).

ఉదా॥ నిత్తెము < నిత్య > ణిచ్చ/నిచ్చ.

సత్తెము < సత్య > సచ్చ.

2. స్వరభక్తి లేక విప్రకర్ష (Anaptyxis)

ఉదా॥ అలుపము < అల్ప > అప్ప

చందురుఁడు < చంద్ర > చందో

నిద్దుర < నిద్ర > నిద్దా

మరియాదా < మర్యాదా > మజ్జాయా

రాతిరి < రాత్రి > రత్తి.

3. పదాదిని స్వరం చేరడం (అజాదిత్వం) (Prothesis) :

ఉదా॥ అరదము < రథః > రహో

ఉరువు < రూప > రూప

అరుగు < రంగ > రంగ.

4. మహాప్రాణం అల్పప్రాణంగా మారడం :

ఉదా॥ గోదుమ < గోధూమ > గోహూమ

వదిన < వధూనీ > వహూణీ.

5. పదాది 'య'కారం లోపించడం.

ఉదా॥ అనము < యశస్ > జసో

ఉవిద < యువతీ > జువ ఈ.

కేవల ప్రాకృత భవాలు :

అచ్చుల్లోనూ, హల్లుల్లోనూ అనేక విధాలుగా ధ్వని పరిణామాలు జరిగి ఏర్పడిన రూపాల్ని "ప్రాకృతభవాలు" అంటారు.

I. అచ్చుల్లో కలిగే మార్పులు :

ఉదా॥ బొమ్మ < బంభ < బ్రహ్మన్ (అ > ఒ)

గొనము < గుణ < గుణ (ఉ > ఒ)

సాహిణి < సాహణీ < సాధనీ (-అ->-ఇ-)

జనుము < నణ < శణ (-ఇ->-ఉ-)

పున్నమ < పుణ్ణిమా < పూర్ణిమా (-ఇ->-అ-)

దేవళము < దేవులమ్ < దేవకులమ్ (-ఉ->-అ-)

అందియ < అందు ఆ < అందుకా (-ఉ->-ఇ-)

చక్కిలము < సక్కులీ < శష్కులీ (-ఉ->-ఇ-)

కత్తెర < కత్తరీ < కర్తరీ (-అ->-ఎ-)

హల్లుల్లో జరిగే మార్పులు ఇందులో అనేక రకాలున్నాయి :

1. శ్వాసవత్స్పర్శాలు నాదవత్స్పర్శాలవడం (Unvoiced Stops > Voiced Stops) :

   ఉదా॥ గుమ్మడి < కుమ్హాండ < కూష్మాండమ్

   బంతి < పన్తి < పఙ్క్తి.

2. నాదస్పర్శాలు శ్వాసస్పర్శాలవడం (Voiced Stops > Unvoiced Stops) :

   ఉదా॥ కంతి < గన్ఠి < గ్రంథి

   పాలసుఁడు < బాలిసో < బాలిశః

3. అనునాసిక్యం కలగడం (Nasalisation) :

   ఉదా॥ గంబూర (గమ్బూర) < కప్పూర < కర్పూర

   కుంటెన (కుణ్టెన) < కుట్టణీ < కుట్టనీ

4. అనునాసిక్యం లోపం అవడం (Non-Nasalisation) :

   ఉదా॥ ఆమెత < ఆమంతణ < ఆమన్త్రణ

   గుమ్మడి < కుమ్హాండ < కూష్మాండ

   పల్లకి < పల్లంకిఆ < పల్యఙ్కికా

5. మహాప్రాణం అల్పప్రాణమవడం :

   ఉదా॥ బాస < భాసా < భాషా

   గడియ < ఘడియా < ఘటికా

   లేక < లేఖా < లేఖా

   కద < కథా < కథా

6. ద్విరుక్తం అవడం (Assimilation) :

   ఉదా॥ రక్కసుఁడు < రక్ఖసో < రాక్షసః

   ఉగ్గడన < ఉగ్ఘాటన < ఉద్ఘాటన

7. హ, నల లోపం :

ఉదా॥ అనుముఁడు < హణుమ < హనుమత్

అరుసము < హరున < హర్ష

ఆమని < సావణ < శ్రావణ

ఉంకువ < నుంక < శుల్క.

8. దీర్ఘం హ్రస్వమవడం :

ఉదా॥ ఆకసము < ఆకాన < ఆకాశ

అమవస < అమావస్సా < అమావాస్యా.

III. దేశ్యం :

"త్రిలింగదేశ వ్యవహార సిద్ధంబగు భాష దేశ్యంబు" (నంజ్ఞ-21) అంటే శ్రీశైలం, ద్రాక్షారామం, కాళేశ్వరం మొదలైన మూడు ప్రాంతాల్లో జన వ్యవహారంవల్ల సిద్ధమైన భాష దేశ్యమని అర్థం.

"దేశ భవమ దేశ్యమ్" అంటే ఆయా దేశాల్లోని జనించిన భాష దేశ్యమని అర్థం.

"ప్రవాహ సిద్ధంబు దేశ్యంబు" అని "శబ్దానుశాసనము"లోనూ, "శబ్దలక్షణ సంగ్రహము"లోనూ చిన్నయసూరి పేర్కొన్నాడు.

"దేశ్యం" అంటే దేశంలో పుట్టిందని అర్థం. త్రిలింగ దేశమనగా తెలుగుదేశం. తెలుగుదేశంలో వ్యవహారంలో ప్రసిద్ధమైన భాష "దేశ్యం" అనే నంజ్ఞచే పిలువబడుతుంది. సంస్కృత ప్రాకృత జన్యాలు కానివి దేశ్యాలు.

ఉదా॥ ఊరు-పేరు-ఇల్లు-ముల్లు-కోట. పేట-దూడ-వేడ-కోత-లేత-తావి-తల్లి-కన్ను-చెట్టు-తల-పావు-మోవి మొదలైనవి. ఇవి ఆయా దేశ వ్యవహార సిద్ధాలైనవి కాబట్టి దేశ్యాలు. ఏదేశం మానవులకు ఆ దేశం భాష "దేశ్యం" అవుతుంది.

సంస్కృత ప్రాకృత సమభవాలు కానివి. "దేశ్యాలు". వీటికి సోదర భాషల్లో సజాతీయ రూపాలు (Congnates) లభిస్తాయి. ఇవి అన్నీ మూలభాష (Proto-Language) నుంచి పుట్టాయి. ప్రాకృతంలోవి దేశ్యాలకన్నా ఇవి భిన్నమైనవి.

దేశ్యపదాలు అంటే ఆ భాషలోవున్న దేశ్యపదాలన్నమాట. దేశ్యపదాల్ని సంస్కృత ప్రాకృతాలతో జన్య జనక సంబంధం కానీ, సోదర సంబంధం కానీ ఏ మాత్రం లేకపోవడం వాస్తవం. అంచేతనే అవి దేశ్యాలు అయ్యాయి. అయితే బాగా పరిశీలిస్తే

దేశ్యపదాలతో సామ్యం దక్షిణాది భాషలైన తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో చాలా స్పష్టంగా కన్పిస్తుంది. కాబట్టి దేశ్యాలకు అంటే ఇతర భాషలతో ఏ రకమైన సంబంధం లేదని చెప్పడం అంత మంచిదికాదు. ఎందుకంటే తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో వున్న దేశ్యాలకు, తెలుగు భాషలోని దేశ్యాలు ఒకే భాషా కుటుంబానికి చెందినవన్న విషయం తేటతెల్లమవుతుంది.

తెలుగు	తమిళం	కన్నడం	మలయాళం
నేను	నాన్	నాను	ఞాన్
పల్లు	పల్	హల్లు	పల్లు
తల	తలై	తలె	తల
మన్ను	మణ్	మణ్ణు	మణ్ణు
కన్ను	కణ్	కణ్ణు	కణ్ణు
తెర	తిరై	తెరె	తిర
కొలను	కుళమ్	కొళను	కుళం
మొదలు	ముదల్	మొదల్	ముదలు
నెల/నెలవు	నిల్	నిల్	నిల్
అక్క	అక్కా	అక్క	అక్క
అవు	అ/ఆన్	అ/ఆవు	అ/ఆన్
బండు	బన్డు	బందు	బన్డు

పైన ఇచ్చిన పట్టికను తులనాత్మకంగా పరిశీలిస్తే తెలుగు భాషలోని దేశ్యపదాలకు సోదర ద్రావిడ భాషలైన తమిళం, కన్నడం, మలయాళం భాషలకువున్న సామ్యాన్ని మనం గుర్తుపట్టవచ్చు. కాబట్టి దేశ్యాలు తమిళం, కన్నడం, మలయాళ భాషాదేశ్యాలతో సంబంధం కలిగివున్నాయి. ఈ విషయాల్ని మనం చాలా జాగ్రత్తగా గ్రహించాలి.

విన్నకోట పెద్దన దేశ్యపదాల్ని "దేశ్యోద్భవం" అని అన్నాడు. అప్పకవి ఈ దేశ్యాల్ని ఒకటి శుద్ధాంధ్రాలు రెండు అన్యదేశజాంధ్రాలు అని రెండుగా వర్గీకరించాడు.

1. శుద్ధాంధ్రాలు :

తెలుగుదేశంలో ప్రజలందరూ మాట్లాడేభాష.

ఉదా॥ ఏడ్తెఱ, చెచ్చెఱ.

2. అన్యదేశజాంధ్రాలు :

విదేశాల్లో వున్న తెలుగువారు ఆయాదేశ ప్రజలతో కలిసిపోయి ఆయాదేశ పదాలతో కలిపి మాట్లాడే తెలుగు పదాలు

మూల ఘటిక కేతన దేశ్యాల్లో "అచ్చతెలుగు" విభాగాన్ని చెప్పాడు. "అచ్చ" శబ్దం "అచ్చ" శబ్దంనుంచి పుట్టింది. "అచ్చ" అంటే స్వచ్ఛమైన, నిర్మలమైన అని అర్థం. ప్రాచీన వ్యాకర్తల్లో "అచ్చతెలుగు" విభాగాన్ని మొట్టమొదట చెప్పినవాడు కేతన.

"ఎల్లవారికి తెలిసెడియా పలుకులచ్చ తెనుఁగనఁబరగున్"

-- ఆంధ్రభాషా భూషణం - కేతన - 23.

కేతన అచ్చతెలుగు పదాలకు ఉదాహరణల్ని కూడా ఇచ్చాడు.

తల, నెల, గుడి, మడి, పులి, చెలి, మొదలైనవి.

అప్పకవి "ఆంధ్రదేశ భేదం" లో "అచ్చ తెనుగు"ను చెప్పాడు.

ఉదా॥ పుడమి, సిరి, పడతి, కడుపు, మొదలైనవి.

అప్పకవి "అచ్చతెనుగు" పదాల్లో రెండు అవాంతర భేదాల్ని కూడా చెప్పాడు

1. తెలుఁగు మఱుఁగులు :

తెలుగుపదాల్లో వున్న సంస్కృత వదాలు, లేదా సంస్కృత వదార్థాల్ని "తెలుఁగు మఱుఁగులు" అని చెప్పాడు.

ఉదా॥ కడలి మొలనూలిచేడియగనిన పడతి, చాలు పేదింటిపూఁబోడి నాఁగటిచాలి పేరియతివ (సీత).

2. ప్రాఁదెనుఁగులు :

ప్రాతమాటలు "ప్రాఁదెనుఁగులు" అంటే చాలా ప్రాచీనమైన పదాలన్నమాట. అప్పకవి "ప్రాఁదెనుఁగులకు" ఉదాహరణకు ఇవ్వలేదు.

"తెలుగు సాహిత్య చరిత్ర"లో క్రమక్రమంగా "అచ్చతెలుగు" కావ్యాలు కూడా వచ్చాయి. క్రీ.శ. 16వ శతాబ్దం నుంచి "అచ్చతెలుగు" కావ్యాలు వెలుగుచూసాయి.

ఉదా॥ యయాతి చరిత్ర - పాన్నగంటి తెలగన్న.

IV. గ్రామ్యం :

"లక్షణ విరుద్ధంబగు భాష గ్రామ్యంబు" (సంజ్ఞ-22).

"లక్షణం" అంటే శాస్త్రం. విరుద్ధమనగా వ్యతిరిక్తం. అంటే వ్యాకరణ శాస్త్రానికి

కట్టుబడని తెలుగుభాష "గ్రామ్యం" అన్నమాట. అశాస్త్రీయమైంది "గ్రామ్యం". గ్రామానికి సంబంధించినదని శబ్దార్థం నాగరికం కానిది "గ్రామ్యం" అని చెప్పవచ్చు.

ఉదా॥ వస్తాడు, తెస్తాడు, వచ్చేవి, తెచ్చేవి, వచ్చేవాడు, తెచ్చేవాడు, మొ వి.

గ్రామ్యం రెండు విధాలు : (I) అర్థసంబంధం

(II) శబ్ద సంబంధం

1. అర్థ సంబంధం :

అర్థ సంబంధమైన గ్రామ్యం అలంకార శాస్త్రానికి చెందింది.

2. శబ్ద సంబంధం :

శబ్ద సంబంధమైంది వ్యాకరణ శాస్త్రానికి సంబంధించింది.

వ్యాకరణ విరుద్ధాలైన పదాల్ని గ్రామ్యాలని అంటారు. ఇవి రెండురకాలు ఒకటి నింద్య గ్రామ్యాలు, రెండు అనింద్య గ్రామ్యాలు.

1. అనింద్య గ్రామ్యాలు (ఆర్య వ్యవహారాలు) :

"ఆర్య వ్యవహారంబుల దృష్టంబు గ్రాహ్యంబు" (నంజ్ఞ-23).

ఆర్యులు అంటే పూజ్యులైన నన్నయాది మహాకవులు. నన్నయ మొదలైన మహాకవులు వారివారి గ్రంధాల్లో ప్రయోగించిన పదాల్లో ఎక్కడైనా వ్యాకరణ శాస్త్రానికి విరుద్ధమైన పదాలు వున్నప్పటికీ అవి ప్రయోగార్హాలే అవుతాయని సూత్ర తాత్పర్యం.

ఉదా॥ కఱకంరుడు, ప్రాణగొడ్డము

జీవగఱ్ఱ, కపిలకన్నులు

కపిలగడ్డము, కపిలజడలు

పైన చెప్పిన ఉదాహరణలు అన్నీ భారతంలోని ప్రయోగాలే. ఇవి తెలుగు వ్యాకరణ శాస్త్రానికి కట్టుబడవు. ఎందుకంటే

ఉదా॥ కఱ+కంరుడు = కఱకంరుడు. ఇది బహువ్రీహి సమాసం. కఱ-నలుపు-కంరమందు నలుపు కలవాడు కఱకంరుడు (శంకరుడు).

తెలుగుభాషలో ఇలాంటి బహువ్రీహి సమాసం వ్యాకరణశాస్త్ర విరుద్ధమైంది. కాబట్టి "కఱకంరుడు" అనే పదం "గ్రామ్యం"గా పరిగణించబడుతుంది.

ఇదే విధంగా తెలుగు ప్రత్యయాలు చేరని సంస్కృత పదాలతో తెలుగుపదాలు సమసింపవు కాబట్టి "ప్రాణగొడ్డము", "జీవగఱ్ఱ" పదాలు కూడా గ్రామ్యాలుగా పరిగణించబడుతున్నాయి.

ఇక "కపిలకన్నులు", "కపిలగర్భము", "కపిలజడలు" అనేవి కర్మధారయ సమాసాలు. ఇవి కూడా లక్షణ విరుద్ధాలు. కాబట్టి గ్రామ్య పదాలుగానే పరిగణించబడుతున్నాయి.

మొత్తంమీద తేలిన సారాంశం ఏమంటే "గ్రామ్యాలు" అయినప్పటికీ ఆ ప్రయోగాలు మహాకవులవి కాబట్టి గ్రహించాలని మాత్ర తాత్పర్యం.

2. నింద్య గ్రామ్యాలు (అవార్య వ్యవహారాలు) :

అల్పజ్ఞానంగల కవులు ఇలాంటివి ప్రయోగిస్తారు. వీరికి లక్షణ జ్ఞానం లేకపోవడంవల్ల ఇలాంటివి వాడుతారు.

ఉదా॥ అల్పదండు, అనేక మాఱులు, బహుకొద్ది.

వక్తస్థాయినిబట్టి, ప్రాంతాన్నిబట్టి పదాలు అనేక మార్పులకు లోనవుతాయి. వీనినే మాండలికాలు (Dialects) అని అంటారు.

ఉదా॥ వచ్చుచున్నాడు, వస్తున్నాడు, వస్తుండు, వత్తడు, వత్తాడు, మొ॥వి.

6. తెలుగు పదజాలం - ఆధునిక భాషా శాస్త్రవేత్తలు :

మన ప్రాచీన, ఆధునిక వ్యాకర్తలు అందరూ తెలుగుభాషలోకి ప్రవేశించిన సంస్కృత, ప్రాకృత పదజాలాన్ని మాత్రమే దృష్టిలో పెట్టుకొని వర్గీకరించారు. వ్యాకర్తలు తెలుగులోని పదజాలాన్ని మొత్తాన్ని వర్గీకరించలేకపోయారు. అంచేత వ్యాకర్తల విభజన అంత తృప్తికరంగా లేదు. భాషావేత్తల వర్గీకరణ మొత్తం తెలుగుభాష స్వరూపానికి అనుగుణంగా వుంది. వీరు తెలుగు పదజాలాన్ని రెండురకాలుగా వర్గీకరించారు. ఒకటి దేశ్యాలు, రెండు అన్యదేశ్యాలు.



1. దేశ్యాలు :

తెలుగుభాషకు సహజసిద్ధాలైన పదాలు దేశ్యాలు.

ఉదా॥ నెయ్యి, రోలు, పుట్టి, పాలు, పెరుగు.

2. అన్యదేశ్యాలు :

దేశ్యం కానివి అన్యదేశ్యాలు అన్నమాట. అంటే ఇతర భాషలనుంచి ప్రవేశించిన పదాలు. వీటినే "ఎరవు" పదాలు అని కూడా అంటారు.

తెలుగులో అన్యదేశ్యాలు :

A. వజాతీయ భాషలు :

తమిళం, కన్నడం, మలయాళ భాషలు ఇందులోకి వస్తాయి. అంటే ద్రావిడభాషలు ఈ వర్గీకరణలోకి వస్తాయన్నమాట.

(i) తమిళ పదాలు : తిరుచూర్ణం, అలవేలు, కైంకర్యం.

(ii) కన్నడ పదాలు : దేవర, గండ, చౌడల, అరకు.

B. విజాతీయ భాషలు :

విజాతీయ భాషల్ని మరల రెండురకాలుగా వర్గీకరించవచ్చు. 1. పరిసరస్థ విజాతీయాలు, 2. దూరవర్తి విజాతీయాలు.

(i) పరిసరస్థ విజాతీయాలు :

పరిసరస్థ విజాతీయాల్ని మరల రెండురకాలుగా విభజించారు. 1. హిందార్య భాషలు, 2. హిందూస్థానీ భాషలు.

1. హిందార్య భాషలు :

అ. సంస్కృతం : శిక్షా-శిక్ష

ఆ. ప్రాకృతం : సిరీ-సిరి, రాణ-రాణము

ఇ. మరాఠీ : చావడీ, బిడార

ఈ. ఒరియా : బేపి, పెయ్య

2. హిందూస్థానీ భాషలు :

అ. హిందీ పదాలు : చుడీదార్, పాక్

ఆ. ఉర్దూ పదాలు : నుల్తావ్, దస్తావేజ్

(ii) దూరవర్తి విజాతీయాలు :

దూరవర్తి విజాతీయాల్ని రెండురకాలుగా వర్గీకరించవచ్చు. అవి 1. పర్సో-అరబిక్ పదాలు, 2. ఇండో-యూరోపియన్ పదాలు.

1. పర్సో-అరబిక్ పదాలు :

అ. అరబ్బీ : పైఫ్, జరీ

ఆ. తుర్కీ : కుర్సీ, తుర్కీ


తెలుగులో అన్యదేశ్యాలు
(ఎ) సజాతీయ భాషలు
(సమీపవర్తి సజాతీయాలు ద్రావిడ భాషలు)
I. తమిళం
II కన్నడం
(బి) విజాతీయ భాషలు
I. పరిసరస్థ విజాతీయాలు
II. దూరవర్తి విజాతీయాలు
1.
2.
1.
2
హిందార్య భాషలు
(సమీపర్తి విజాతీయాలు)
హిందూస్థానీ
భాషలు
పర్సో అరబిక్
భాషలు
ఇండో యూరోపియన్
భాషలు
I
II.
III.
IV.
I.
II.
I.
II.
III.
I.
II.
III.
IV.
సంస్కృతం
ప్రాకృతం
మరాఠి
ఒరియా
హిందీ
ఉర్దూ
అరబ్బీ
టుర్కీ
పారసీ
పోర్చుగీసు
డచ్చి
ఫ్రెంచి
ఆంగ్లం

ఇ. పారసీ : తరాజ, ఫర్మానా

2 ఇండో-యూరోపియన్ పదాలు :

అ. పోర్చుగీసు పదాలు : అల్మార, సబ్బు

ఆ. డచ్చి పదాలు : బత్తాయి, కక్కస్

ఇ. ఫ్రెంచి పదాలు : కుసిని, పరాసు

ఈ. ఆంగ్ల పదాలు : బోర్డు, రోడ్డు

పైవిధంగా తెలుగుభాషలో అనేక పదాలు చేరాయి. తత్సమ, తద్భవ, దేశ్య, గ్రామ్య అన్యదేశ్యాలు విభజన తెలుగుభాషా స్వరూపాన్ని తెలుసుకోవడానికి పనికివస్తాయి. అంతేకాక మన చరిత్రన్నూ, సంస్కృతినీ ఇతరేతర సంబంధాన్ని తెలుసుకోవడానికి చాలా వుపయోగపడతాయి.

25. కావ్య భాషా పరిణామం
(క్రీ॥శ॥ 1100 మండి 1900 వరకు)

తెలుగు వాఙ్మయంలో మనకు లభిస్తున్నంత వరకు మొట్టమొదటి గ్రంథం భారతం. ఈ గ్రంథం సంస్కృత భారతానికి అనువాదం. దానిని అనువదించిన వాడు నన్నయ. అంటే తొలి తెలుగు అనువాద కవి నన్నయ అన్నమాట. నన్నయ కాలం క్రీ.శ.1020 - 1060. నన్నయ, భారతంలోని కొంత భాగాన్ని మాత్రమే రాశాడు. మిగిలిన భాగాన్ని తిక్కన, ఎర్రన, పూరించారు. ఈ ముగ్గురిని కవిత్రయమని పిలుస్తారు. కవిత్రయ కాలం 11-14 శతాబ్దాల నడుమ. నన్నయ, తిక్కనకు మధ్యలో శివకవులు వున్నారు. కావ్యభాషలో 14-16 శతాబ్దాల నడుమ ఎక్కువ భేదాలు లేవు. అంచేతనే భాషాశాస్త్రజ్ఞులు క్రీ.శ. 1000 నుంచి 1600 వరకు 'కవిత్రయ భాషా యుగం' గా వ్యవహరించారు. కవిత్రయ కావ్యభాషలోని శైలికి అనంతర కావ్యభాషలోని శైలికి చాలా తేడా కన్పిస్తుంది. ''తెలుగుభాషా చరిత్ర''లో 1600-1900 మధ్యకాలం పరిణామాత్మకమైంది. ఈ కాలంలో అనేక నూతన సాహితీ ప్రక్రియలు వెలువడ్డాయి. భౌగోళికం గానూ, రాజకీయం గానూ ఈ కాలంలో అనేక మార్పులు చోటుచేసుకున్నాయి. ఈ ప్రభావం కావ్యభాషపై పడింది.

1. వర్ణ నిర్మాణం
2. వర్ణోచ్చారణ విశేషాలు
3. ధ్వనుల పరిణామం
4. తత్సమరూప విధానం
5. క్రియా ప్రణాళిక
6. కారక విశేషాలు
7. సంధి
8. సమాసం
9. విభక్తి విధానం
10. పొవిభక్తికాలు
11. సంఖ్యా వాచకాలు
12. సర్వనామాలు
13. వాక్య నిర్మాణం
14. మాండలిక శబ్ద ప్రయోగం
15. పదజాలం

1. వర్ణనిర్మాణం :

11-19 శతాబ్దాల మధ్యకాలంలో వున్న కావ్యభాషని నిశితంగా పరిశీలిస్తే, ఈ కింది భాషాధ్వనులు స్పష్టంగా కన్పిస్తున్నాయి.

I. అచ్చులు :

అచ్చులు 16 అవి ఇవి. 14+2 = 16

అ, ఆ, ఇ, ఈ, ఉ, ఊ, ఋు, ౠ, ఎ, ఏ, ఒ, ఓ, ం : ఈ పద్నాలుగు వర్ణాలు 11 - 15 శతాబ్దాల్లో కన్పిస్తున్నాయి. పైన చెప్పిన పద్నాలుగు వర్ణాలేకాక ఐ, ఔ వర్ణాలుకూడా 16వ శతాబ్దం నుంచి కనబడుతున్నాయి.

II. హల్లులు :

హల్లులు 35. అవి ఇవి :

క, ఖ, గ, ఘు, ఙ,

చ, ఛ, జ, ఝు, ఞ,

ట, ఠ, డ, ఢ, ణ,

త, ధ, ద, ధ, న,

ప, ఫ, బ, భ, మ,

య, ర, ఱ, ల, ళ, వ, శ, ష, స, హ.

III. ధ్వని విశేషాలు :

I. అచ్చుల్లో ఋు, ౠ, ఌ , ౡ, లు, హల్లుల్లో మహాప్రాణ వర్ణాలు, శషసలు, సంస్కృత సమాల ద్వారా తెలుగు భాషలోకి వచ్చాయి.

II. దేశ్యాల్లో ఆ, ఇ లు ల, ఉ లు సన్నిహితంగా ఏకవర్ణ స్ఫూర్తి కలిగేటట్లు ఉచ్చరించటం వల్ల ఐ, ఔలు ఏర్పడ్డాయి.

ఉదా॥ అయిదు - ఐదు

అవును - ఔను

ఐ, ఔ లు తెలుగు భాషకు సహజ ధ్వనులు కావు. సంస్కృత భాషకు ఇవి సహజధ్వనులు.

ఉదా॥ ఐరావతము, ఔషధము.

iii. ఒ, ఇలు వాటి వర్గాక్షరాలకు ముందే వస్తాయి. సంయుక్తాల్లోనే కాని, వ్యస్తంగా వానికి ప్రయోగం లేదన్న విషయాన్ని గమనించాలి.

iv. వర్గాక్షరానికి ముందు వచ్చే వర్గానునాసికం అనుస్వారంగా రాయటం సంస్కృత భాషా ప్రభావం వల్ల కలిగింది. కాబట్టి దేశ్యపదాల్లో అనుస్వారానికి వర్గానునాసికం విలువే వుంటుంది. తత్సమాల్లో దానికి భిన్నమైన ఉచ్చారణ వుంటుంది.

ఉదా॥ సంయమి, సంహారము.

v. విసర్గ /:/ తెలుగుభాషలో పదమధ్యంలో మాత్రమే విసర్గ వుంటుంది.

ఉదా ॥ దుఃఖము, తపఃఫలము, అంతఃకరణము.

ఇక ప్రబంధయుగంలోనూ, అనంతరయుగాల్లోనూ భాషా ధ్వనుల విశేషాల్ని గూర్చి ఈ విధంగా పరిశీలించవచ్చు.

vi. 'ఋు' కారానికి 'రు' ఉచ్చారణం మధ్యాంధ్రయుగంలోనే ఏర్పడి, తత్సమ పదాల్లో కనబడుతుంది. అయితే అహోబలపతి లాంటి లాక్షణికుడే ఈ వర్ణాన్ని దేశ్యపదంలో వాడాడు. 'బ్రుంగ్' అనవలసిన పదాన్ని 'బృంగి' అని ప్రయోగించాడు.

ఉదా॥ 'బృంగి తపించి తత్తనువు వీడిన'

vii. రేఫ, శకటరేఫల భేదం మధ్యాంధ్ర యుగ కావ్య భాషల్లో కన్పిస్తుంది. ప్రబంధ యుగంలో ఇది అధికంగా కనబడుతుంది.

viii. స్వరభక్తి (Anaptyxis) పొందిన రూపాలు ఈ యుగ కావ్యాల్లో కనబడుతున్నాయి.

ఉదా॥ సమరత – సమర్త
వరుషించె – వర్షించె

ix. లోపదీర్ఘత పొందిన రూపాలు కూడా ఈకాలం కావ్యాల్లో కన్పిస్తున్నాయి.

ఉదా॥ ఉడికీ ఉడుకక, చూసీ చూడక.

x. దీర్ఘాచ్చుకు బదులు హ్రస్వాచ్చు వాడిన రూపాలు కనబడుతున్నాయి.

ఉదా॥ వీనులు ముయవచ్చి / వీనులు మూయవచ్చి /
నొప్పున నున్నగానియడు / నొప్పున నున్నగావీయడు /

xi. ద్విరుక్త హల్లుకు మారుగా అద్విరుక్తహల్లు, అద్విరుక్త హల్లుకు బదులుగా ద్విరుక్తహల్లు వాడిన రూపాలు ప్రబంధయుగ కావ్యాల్లో కనబడుతున్నాయి.

ఉదా॥ బంగారు గినెలై / బంగారు గిన్నెలై /
గడియదీయ్యని / గడియదీయని /
ఎట్లయిన గానిము / ఎట్లయినగా నిమ్ము /
నాకియ్యమనిన / నాకీయమనిన /

xii. వ్యంజనాశనం పొందిన రూపాలు కూడా ప్రబంధయుగ కావ్యాల్లో కనబడుతున్నాయి.

ఉదా॥ నర్కు (నరుకు) ఉర్ల (ఉరల)
ఉండ్రి (ఉండిరి) పార్లు (పారలు)
తెప్పిల్లి (తెప్పరిల్లి) ఎర్కు (ఎరుక)
కొల్ను (కొలను)

2. వర్ణోచ్చారణ విశేషాలు :

I. ఋు, ౠ:

ఇవి తత్సమాల ద్వారా తెలుగు భాషలోకి ప్రవేశించాయి. నన్నయ రచనలో 'ఋు' కారం 'రి'గా ఉచ్చరించబడేది. కనుకనే ఋు-రిలకు యతిమైత్రి పాటించాడు.

ఉదా॥ ''ఋుత్విజుండని విచారించి పూజించితే'' (1-2-11)

12వ శతాబ్దం నుంచి 'ఋు' కి 'రు' ఉచ్చారణ కలిగింది.

ఉదా॥ ''రురువర్ణ దేహంబు ఋగ్వేదమునకు'
- (పాల్కురికి సోమన - పం.చ.)
''సప్తఋుషులైరి వారు మరుద్గణంబునకు''
- (తిక్కన - శ.ప.2-160)

II. ర - ఱ :

నన్నయ రచనలో రేఫ శకటరేఫలు ప్రత్యేక వర్ణాలు. ఈ కాలంలో రెండూ ఒకటి కాదు. మీదు మిక్కిలి ఉచ్చారణలో కూడా తేడా కన్పిస్తుంది. నన్నయ తర్వాత 'ఱ' కారం తన ప్రత్యేక ఉచ్చారణాన్ని కోల్పోయింది.

III. ష :

నన్నయ భారతంలో 'క' కారోచ్చారణకే ఎక్కువ ప్రాముఖ్యం వుంది. అంచేత క, ఖ, గ, ఘ, లతో నన్నయ యతిమైత్రి వాడాడు. నన్నెచోడుడు మొదలైన వారి కావ్యాల్లో క,షలు రెండింటికీ యతిమైత్రి వుంది. ఇక్కడ మనం అర్థం చేసుకోవలసింది ఏమంటే 'ష' కారోచ్చారణలో చాలా మార్పు వచ్చిందని.

iv. క్ష :

నన్నయ దీనిని క, చ. ఛ, జ, ఝ లతో యతి కలపగా, తిక్కన 'క' కారంతో యతి కలిపాడు.

v. దీర్ఘం మీద అనుస్వారం :

అ. నన్నెచోడుని రచనలో దేశ్యపదాలు దీర్ఘాల మీద ప్రాసస్థానంలో పూర్ణానుస్వార రూపాలు కనబడుతున్నాయి.

ఉదా॥ 'మీంగు వసార సత్వగుణ విస్ఫురణం
బరమేశ్వరోరువా, మాంగమువందు ...'

(కుమారసంభవం-1-14)

ఆ. దేశ్యపదాల్లో దీర్ఘం మీద అనుస్వారాన్ని తేల్చి పలికేవారు

ఉదా॥ వాఁడు, మూఁడు.

3. ధ్వనుల పరిణామం :

I. లోపదీర్ఘత :

నన్నయ దీన్ని ప్రయోగించలేదు. వ్యవహార ప్రాచుర్యాన్ని బట్టి తిక్కన మొదలైన వారు అక్కడక్కడ వాడారు.

ఉదా॥	మరాకుము	– మరువకుము	(భారతం – ఉద్యోగపర్వం)
	కల్యాలన్	– కళ్యములన్	(భారతం – విరాటపర్వం – 1-65)
	సాము	– సగము	(నన్నెచోడుడు – కుమారసంభవం – 4-53)
	మొగము	– మోము	(నన్నెచోడుడు – కుమారసంభవం – 6-13)
	వైాన	– వైరమున	(నన్నెచోడుడు – కుమారసంభవం – 4-61)
	మాజనము	– మహాజనము	(బసవపురాణం – పాల్కురికి సోమన)

II. ఇయ – ఎ :

నన్నయ రచనలో అక్కడక్కడ కన్పించే ఇయంత రూపాలు నన్నెచోడుడు మొదలైన కవుల్లో ఎక్కువగా కన్పిస్తున్నాయి. అయినా ఎత్వ రూపాలు కూడా చోటుచేసుకున్నాయి.

ఉదా॥	గద్దియ	–	గద్దె	(భారతం)
	పల్లియ	–	పల్లె	(భారతం)
	ఉట్టియ	–	ఉట్టె	(కుమారసంభవం)
	మల్లియ	–	మల్లె	(కుమారసంభవం)

III. డ – ద :

వర్ణవ్యత్యయం వల్ల ప్రాఙ్నన్నయ యుగంలో దేశ్యపదాల్లో పదాది 'డ' కారం ఏర్పడింది. ఆ రూపాలు నన్నయ కాలం నుంచి దకారాది పదాలుగా మారడం వుంది. కావ్యాల్లో డ, ద రెండు రూపాలూ కన్పిస్తున్నాయి.

ఉదా॥ తొడుగు – తొడ్గు (నన్నయ)
కుడిచి – కుద్చి (నన్నెచోడుడు)
పెరుగు – పెర్గు (పాల్కురికి సోమనాథుడు)

IV. వర్ణవ్యత్యయం :

ఉచ్చారణలో తడబాటుల వల్లకానీ, తొందరపాటు వల్ల కానీ, కలిగిన రూపాలు కావ్య భాషలో కన్పిస్తున్నాయి.

ఉదా॥ నవ్వుటాల – నవ్వులాట (తిక్కన-భారతం- ఉద్యోగ-3-116)

V. వర్ణసమీకరణం :

నన్నయ 'మహాభారతం' లోని 'గరుడడు' అనే పదం తర్వాత కాలంలో 'గరుడుడు' అయింది.

VI. వర్ణ వినిమయం :

ఉదా॥ వగలు – వలపు (గ-వ)
తీగ – తీగె (అ-ఎ)
అడుగు – అణగు (డ-ణ)
తెంకాయ – టెంకాయ (త-ట)

VII. పదాది హల్లోపం :

పదాది హల్లోపం వల్ల ఒకే రూపం హలాదిగానూ, అజాదిగానూ కన్పిస్తుంది.

ఉదా॥ పీల్గి – ఈల్గి (కుమారసంభవం)
మెగము – ఎగము (కుమారసంభవం)

4. తత్సమ రూపవిధానం :

I. కొన్ని పదాలకు ప్రాఙ్నన్నయ యుగంలో లేని లింగబోధక ప్రత్యయాలు చేరాయి.

ఉదా॥ పాఱ (ప్రా.యుగం)
పాఱుడు (నన్నయయుగం)

ii. నన్నయ 'భారతం'లో వాల్మీకి, దాసి, ద్రోహి, బాలిక లాంటి రూపాలు వుంటే నన్నెచోడుడు మొదలైన కవుల్లో వాల్మీకుడు, దాసుడు, ద్రోహుడు, బాలకి లాంటి రూపాలు కన్పిస్తున్నాయి.

iii. తత్సమాల విషయంలో నన్నయ భాషలో వాకు, జగము, మిత్రుడు, పాత్రుడు, అనే రూపాలు వుండగా, నన్నెచోడుడు మొదలైన కవుల్లో వాక్కు, జగత్తు, మిత్రము, పాత్రము, లాంటి రూపాలున్నాయి.

iv. దేశ్యపదాల్లో నన్నయ యుగంలో 'కూతు' ప్రథమా ఏకవచన రూపం. కూతులు, కూతులను, అన్నట్లు ప్రథమ, ద్వితీయ బహువచన రూపాలుంటాయి. కానీ తిక్కన కాలానికి 'రు' వర్ణంతో వున్న 'కూతురు' రూపం మీదనే బహువచన, ప్రత్యయంతో బాటు ఇతర విభక్తి ప్రత్యయాలు చేరి కనబడుతున్నాయి.
ఉదా॥ కూతుండ్రు, కూతురులు, కూతురిని.

v. బహువచన రూపాల్లో మువ్వర్లలోపం, పూర్వ స్వరదీర్ఘం కలిగిన రూపాలు నన్నయ ''భారతం''లో లేవు. అయితే తిక్కన శ్రీనాథుని రచనల్లో కన్పిస్తున్నాయి.
ఉదా॥ ముత్యాలు / భారతం /
కళ్యాలన్ / భారతం /.

vi. అరుహున్; కలుపోరగంధి, హరుషోత్సృధారలన్ వంటి, అర్థతత్సమ రూపాలు నన్నెచోడుని 'కుమారసంభవం'లో కన్పిస్తున్నాయి. కవిత్రయం వారు ఇలాంటి రూపాల్ని వాడలేదు.

vii. కొన్ని పదాల స్వరూపంలో కూడా పరిణామం వచ్చింది.
ఉదా॥ పాదరు (నన్నయ)
పాద (తిక్కన)

5. క్రియా ప్రణాళిక :

i. నన్నయ, నన్నెచోడుని 'చు' కారాంత ధాతువులు కొన్ని 'య' కారాంతాలు అయ్యాయి.
ఉదా॥ వేచు - వేయు
త్రోచు - త్రోయు

ii. 'వలయు' వంటి క్రియను కవిత్రయం వారు ప్రధాన క్రియగా ప్రయోగించారు.
ఉదా॥ పోయిరావలయు మాకు (భారతం - 5-142)

iii. నన్నయ, నన్నెచోడాదిరచనల్లో కొన్ని ధాతువులు ఎలాంటి రూపభేదం లేకుండానే అకర్మక, సకర్మక క్రియలుగా వాడబడ్డాయి.

ఉదా॥ కురియు : అంగార వృష్టి గురియుము (భారతం - 1-7-107)

వాన - గురిసి (భారతం)

తర్వాత కాలంలో కురియు, కురియించు, కురిపించు లాంటివి ప్రత్యేక ప్రత్యయాలు చేరిన రూపాలు ఏర్పడ్డాయి.

iv. నన్నయలో 'పండినవాడు' వంటి రూపాలు చోటు చేసుకుంటే, తిక్కనాదుల్లో 'పండినాడు' లాంటి రూపాలు కన్పిస్తున్నాయి.

v. నన్నయ, నన్నెచోడులలో భవిష్యత్ క్రియలు ఎక్కువ. నన్నెచోడునిలో ఒకే ఒక ప్రయోగం 'కల' అనుబంధంతో కనబడుతుంది.

ఉదా॥ మిమ్ముగొల్వఁగల వాఁడన్ (కుమార సంభవం 7-134)

vi. భూత, తద్ధర్మార్థక సంపూర్ణ క్రియల్లో ఉత్తమ పురుష ఏకవచనంలో సర్వనామ ప్రత్యయాలు చేరని రూపాలు నన్నయ, నన్నెచోడుల్లో ఎక్కువ. భూతార్థక క్రియా ప్రయోగాల్లోనూ 'కుమార సంభవం' లో 'వి' అనే ప్రత్యయ ప్రయోగం ఒక దానిలో కూడా కన్పించకపోవడం విశేషం.

ఉదా॥ జడుఁడవై, తెట్లు బ్రాహ్మణ జాతిఁబుట్టి ('వైతివెట్లు' అని అర్థం)

vii. నన్నయకాలంలో 'కలుగు' ధాతువు సకర్మకంగానూ, అకర్మకంగానూ వాడబడింది. 14వ శతాబ్దం నుంచి ఈ ప్రయోగం తొలగిపోయి, అది కేవలం సహాయక క్రియగానే వాడబడింది.

viii. పాల్కురికి సోమన 'బసవపురాణం' లో ఉభయ ప్రార్థనంలో చూపండు/చూతము/ చెప్పుదండు/చెప్పుదము/వెదుకుదండు/ వెదుకుదము/ లాంటి రూపాలు కనబడుతున్నాయి.

ప్రబంధయుగంలోనూ, అనంతరకాలంలోనూ కావ్యభాషా క్రియా రూపాల్లో చాలా వైవిధ్యం కన్పిస్తుంది.

i. సమాపక క్రియలు

ii. అసమాపక క్రియలు

iii. ఇతర క్రియా రూపాలు

i. సమాపక క్రియలు :

నేడు తెలియు, విడుచు, చంపు, రూపాలకు తెలుసు, విడుసు, సంపు, అనేవి వ్యావహారిక రూపాలు, మొదటిది శిష్ట వ్యవహారంలోనూ, మిగిలిన రెండు పామర వ్యవహారంలోనూ వున్నాయి. ఈ రెండు రకాల రూపాల్ని ప్రబంధకవులు ప్రయోగించారు.

ఉదా॥ మాటలు, మూచివచ్చినారు.

తెలుసు, విరుసు,సంపు/షట్చక్రవర్తి చరిత్రము /

సమాపక క్రియలోని భేదాలు :

I. వర్తమాన క్రియలు

II. భవిష్యత్ క్రియలు

III. తద్ధర్మార్థక విశేషణాలు

IV. ఉభయ ప్రార్థనం.

I. వర్తమాన క్రియలు :

మెలుసుచు/మెలయుచు/ ఈ రూపం దక్షిణాంధ్ర వ్యవహారంలో వుంది. కాకుమూరి అప్పకవి 'మెలుపులు మెలుసుట' అని వాడాడు.

'వెడలంగొట్టుచు' అనేరూపంలోని 'వెడలు' అంతస్సంధి జరిగి సమీకరణం వల్ల 'వెళ్ళు' అయ్యింది. 'వెళ్ళిగొట్టుచు' అనేది శిష్టవ్యవహార రూపమే కాని లాక్షణికులు ఆమోదించిన కావ్య ప్రయోగార్హ రూపంకాదు. అయినా ఈ కాలపు కవులు తమ కావ్యాల్లో వాడారు.

ఉదా॥ వెళ్ళి గొట్టింపదలచి,

వెళ్ళి, వెళ్ళదోలివ, వెళ్ళగని.

II. భవిష్యత్ క్రియలు :

భవిష్యదర్థంలో వచ్చే 'ఎద' ఆగమం బదులు 'ఏను', 'ఈని,' 'ఏరు, 'ఏవు', 'ఏము' అనే ప్రత్యయాలు ఆగమాలుగా చేరిన రూపాలు ఈ కాలం కావ్యాల్లో కనబడుతున్నాయి.

ఉదా॥	ఇచ్చేను	(ఏను)
	ప్రశంసించీని	(ఈని)
	వినిపించేరు	(ఏరు)
	తెచ్చేవు	(ఏవు)
	చేసేము	(ఏము)

III. తద్ధర్మార్థక విశేషణాలు :

ప్రబంధయుగ కావ్యాల్లో ఎడి, ఎడు, అవే తద్ధర్మార్థక విశేషణాలకు మారుగా వ్యవహారంలో ప్రసిద్ధమైన ఎ/టి/ అవే రూపం కనబడుతుంది.

ఉదా॥ ఎదిగేటట్టయితే, విటకోటి నెనసేటి / ఎ / టి /
తిరిపంబెత్తే వానికి, అచ్చట నడిచేవింతలు (ఎ)

iv. ఉభయ ప్రార్థనం :

కావ్యభాషలో ఉభయ ప్రార్థనానికి వచ్చే 'దు' గాగమానికి బదులు /ద/ దాము, తము, తాము మొదలైన ప్రత్యయ రూపాలు గల ప్రార్థనాద్యర్థక క్రియలు భిన్న మండలాల్లో భిన్న రూపాంతరాల్లో ప్రచారంలో వున్నాయి. వీనిలో చాలా వరకు నాటి కావ్యాల్లోకి చేరాయి.

ఉదా॥ చూతాముగా (తాము)
వెదకుదాము (ఉదాము)
చందమా (చనుదమా)

ii. అసమాపక క్రియలు :

సమాపక క్రియలు లాగే అసమాపక క్రియల్లోనూ ఈ యుగ కావ్యభాషా రూపాల్లో విశేష వైవిధ్యం కన్పిస్తుంది.

అసమాపక క్రియల్లో భేదాలు :

i. చేదాద్యర్థకాలు
ii. విధ్యర్థక రూపాలు
iii. 'అక' ప్రత్యయాంతాలు
iv. ఇతరార్థకాలు

i. చేదాద్యర్థకాలు :

ఇన/న్ అనే కావ్యభాషా చేదర్థక ప్రత్యయానికి / ఇ / తే / ను / అనేది వ్యావహారిక రూపం. ఈ రూపం ఈ కాలపు కావ్యాల్లో కన్పిస్తుంది.

ఉదా॥ మగవాడైతే
అల్లితేనేమరా
మిమ్మంపితే (మిమ్మంపినన్ - కావ్యరూపం)

ii. విధ్యర్థక రూపాలు :

ఈ కాలం కావ్యాల్లో సంప్రదాయ వ్యాకరణ నియమాలకు విరుద్ధమైన వ్యావహారిక స్వరూపం కలిగిన విధ్యర్థక క్రియా రూపాలు కనబడుతున్నాయి.

ఉదా॥ గడియ దీయ్యని (తీయి + అని)
నాకియ్య మనిన (నాకు + ఈయము + అనిన)
చూడుమటన్న (చూడుము + అటన్న)

III. 'అక' ప్రత్యయాంతాలు :

ఆత్మనేపదార్థంలో భూతకాలిక అసమాపక క్రియారూపాల్లో వచ్చే 'కొని'కి, 'క-కు-కొ' అనే పరిణత రూపాలు చాలా కాలంగా ప్రచారలో వున్నాయి. ఇందులో 'కు' మరీ ఆధునిక రూపం. ఈ మూడు రూపాలకు ప్రయోగాలు ఈ యుగ కావ్యభాషలో కనబడుతున్నాయి.

ఉదా॥ ఎత్తుకపోయి, చేతఁబుచ్చుక, నిఱుపక, అంతక (క)
చూరుబట్టుకు, బుద్ధిచెప్పుకు (కు)
కాముడు కోపించియటకు గదుముకొరాగా (కొ)

కళింగ ప్రాంతానికి చెందిన గోగులపాటి కూర్మనాథకవి 'కు' రూపాలు వాడాడు. 'కొ' రూపం కామినేని మల్లారెడ్డి 'షట్చక్రవర్తి చరిత్ర'లో మాత్రమే కనబడుతుంది.

IV. ఇతరార్థకాలు :

వివిధార్థక ప్రత్యయాలు చేరేటప్పుడు అజంత శబ్దాల మీద నిత్య సంధి చేయటం ఈ యుగ కావ్యాల్లో కనబడుతుంది.

ఆ. సందేహార్థకపదాలు :

ఉదా॥ అటో యిటో యెటో
ఎన్నగ పండోకాయో

ఆ. నిశ్చయార్థక పదాలు :

ఉదా॥ గ్రహించేయున్నారు
ఎంతో కరముప్పతిల్ల

ఇ. సంభావనార్థక పదాలు :

ఉదా॥ అతని వీదిదెబాళియమగుము నుండి

ఈ. సముచ్చయార్థక పదాలు :

ఉదా॥ మఱిమించె
ఎగాదిగనరసిచూచి
పదివేలయినా

ఉ. అతిశయ ఆధిక్యార్థకాలు :

ఉదా॥ చాలా వంచకుడు
మిగులానుప్పొంగెడిన్

ఉ॰. పూరణార్థక పదాలు :

ఉదా॥ 'అవ, ఓ' : పందోమ్మిదో ఛందమునకు

iii. ఇతర క్రియాపదాలు :

i. ప్రబంధయుగ కాలంలో స్త్రీ జనవ్యవహారంలో విన్పించే 'వినే' వంటి క్రియా రూపాలు కనబడుతున్నాయి.

ii. సాధారణ సంభాషణల్లో జరిగే పురుష, వచన, కాల వ్యత్యయాలు ఆ కాలం నాటి కావ్య భాషా రూపాల్లో కనబడుతున్నాయి.

ఎ. పురుష వ్యత్యయం :

ఉదా॥ మీరెవ్వరు మేమెవ్వరు (మేమెవ్వరము)

ఆ. వచన వ్యత్యయం :

ఉదా॥ ఈరసమే దోషుల్

(ఈరసము - ఏకవచనం, దాని విశేషణం దోషుల్ బహువచనంలో వుంది).

ఇ. కాలవ్యత్యయం :

ఉదా॥ చూచెదనని వచ్చినారు సుదతీ నిన్నున్

(భూతకాలానికి వర్తమానరూపం ఇది)

6. కారక విశేషాలు :

i. నన్నయ నన్నెచోడులు అలుగు, కరుణించు, అనుగ్రహించు మొదలైన క్రియల్లో షష్ఠికారకం వాడారు.

ఉదా॥ 'యయాతికి నలిగి, పౌష్యునకు ననుగ్రహించు' (భారతం)

అనంతర కాలంలో కవులు ఇలాంటి సందర్భాల్లో ద్వితీయకారకం వాడారు.

ii. అటు, ఇటు, ఎటు అనే ప్రత్యయాల మీద 'క' ప్రత్యయం చేరని విలక్షణ రూపాలు కూడా నన్నయలో కనబడుతున్నాయి.

ఉదా॥ ఇటయేల వచ్చితి

కావ్యభాషలో అక్కడ, ఇక్కడ, ఎక్కడ మొదలైన పదాలు కన్పిస్తున్నాయి.

ఉదా॥ ఎక్కడం గదల నేరకున్నవాడ

7. సంధి :

కావ్యభాషలో అచ్చంధి, హల్సంధి రెండూ చోటుచేసుకున్నాయి.

I. అచ్చంధి :

i. నన్నయ 'భారతం'లో క్త్వార్థక ఇకారానికి సంధిలేదు. తిక్కనలోనూ, శివకవుల్లోనూ ఈ సంధి రూపాలు ఎక్కువగా కన్పిస్తున్నాయి.

ఉదా॥ పొంగెఱుగెడు (పొంగి + ఎఱుగెడు) (కుమారసంభవం)
ఏతెంచారగించే (ఏతెంచి + ఆరగించె) (బసవపురాణం)

ii. షష్ఠ్యర్థక ఇకారం నన్నయ రచనలో లోపించదు. తిక్కనాదుల్లో లోపిస్తుంది.

ఉదా॥ జమునిల్లు (తిక్కన - భారతం - 2-209)
దీనంఘ్రులు (శ్రీనాథుడు - శృంగారనైషధం)

iii. స్త్రీ వాచక శబ్దాల్లోనూ, షష్ఠీరూపాల్లోనూ, అత్వం లోపించకుండటం సామాన్య విధి. శివకవుల్లోనూ, తిక్కనాదుల్లోనూ, లోపించిన రూపాలు కనబడుతున్నాయి.

ఉదా॥ అంతవమానము (భారతం - సభాపర్వం - 3-203)
భక్తులిండ్లు (బసవపురాణం)

iv. అత్తునకు సంధి రాకూడనిచోట సంధి చేసిన రూపాలు ఎక్కువగా కనబడుతున్నాయి.

ఉదా॥ ఇక + ఇవి = ఇకివి
కాక + ఈ = కాకీ

v. ఈకాలం కవులు క్త్వార్థంబైన ఇత్తునకు సంధిచేశారు.

ఉదా॥ ఒనర్చి + ఒనర్చిటు = ఒనర్చొనర్చిటు
క్రుంకి + అడిగె = క్రుంకడిగె

vi. ఉత్తునకు అచ్చు పరమైనప్పుడు యడాగమం చేసిన రూపాలు కన్పిస్తున్నాయి.

ఉదా॥ బదులు + అనుము = బదులుయనుము

vii. ఈ యుగ కావ్యాల్లో వ్యావహారిక సంధి రూపాలు ఎక్కువగా కన్పిస్తున్నాయి.

ఉదా॥ వెండుంగరము ఎన్నైన
సూనంటి మెంతాకు
తెల్లెల్లట్టజొన్నలు పాడుబొడగడిసి

II. హల్సంధి :

i. అచ్చు + హల్లు :

ప్రథమ మీద పరుషాలు గుడదవలుగా మారాయి.

ఉదా॥ పెద్దవోయె,
ఏమినెప్పుడు

ధర్మజుండు దమంబుసేసి (నన్నయ)

తిక్కనకాలం నుంచి చ, త, ప, లకు, న, ద, వ లు రాని రూపాలు కావ్యాల్లో కన్పిస్తున్నాయి.

ఉదా॥ అప్పాచెల్లెండ్రు (నిర్వ. 3-96)
రాకపోకలు (భాగ.స్కం.-10)

II. హల్లు + అచ్చు :

ద్రుత ప్రకృతికాల మీద అచ్చు పరమైనపుడు 'న' కారం ద్విత్వం అవుతుంది.

ఉదా॥ అన్నిష్టసఖి (భారతం - 1 - 140)
నవ్వులన్నరులకిచ్చె (కుమారసంభవం - 9-108)

III. హల్లు + హల్లు :

ద్రుత ప్రకృతికానికి పరుషాలు పరమైనపుడు సరళాలుగా మారాయి.

ఉదా॥ ప్రజఁబ్రీతి బెంచు చుఁబరమండ
లంబుల (భారతం -1-1-7)

ద్రుతానికి 'మ' పరమైనప్పుడు అది 'మ' కారంగా మారింది.

ఉదా॥ కమ్మని లతాంతమ్ములకుమ్మినసి (భారతం -1-5-138)
చేసెమ్మోహనది (భారతం -3-3-113)

IV. తత్సమ రూపాల్లో సంధులు తెలుగు పద్ధతిలో చేయటం కనబడుతుంది.

ఉదా॥ నిజోషధి / నిజౌషధి (కుమారసంభవం-1-126)
చక్షుమదనేంద్రియములు (చక్షుర్మదనేంద్రియములు)

V. ప్రబంధ యుగ కావ్యాల్లో హల్సంధులు కన్పిస్తున్నాయి.

ఈ యుగపు కవులు, అచ్‌సంధుల కంటే హల్సంధులు వ్యవహారానికి దగ్గరగా వుండేవి ప్రయోగించారు.

ఉదా॥ ఇంట + లోకి = ఇంట్లోకి
రెండు + రాగములు = రెండ్రాగములు
అడుగు + కొని = అడుక్కొని

'ము' ప్రత్యయం మీద వు, ంవు, ఆదేశంగా రాని రూపాలు కనబడుతున్నాయి.

ఉదా॥ బొక్కిసము + ఇండ్లు = బొక్కిసమిండ్లు
బాదము + వలుకులు = బాదంవలుకులు

కర్మధారయ సమాసాల్లో ఉత్తునకు అచ్చు పరమైనప్పుడు 'టు'గా గుణం రావటం సూత్రం. అది రాని రూపాలు రాయలయుగంలో కనబడుతున్నాయి.

ఉదా॥ మసుపు + ఆకుపందిరి = మసుపాకుపందిరి.

8. సమాసం :

I. విలక్షణమైన సమాస విధానం నన్నెచోడుడు మొదలైన కవుల్లో కనబడుతుంది.

ఉదా॥ హృద్దళితాంబు జాతున్ (దళిత హృదయాంబు జాతున్)
(కుమారసంభవం-11-56)

సుఖప్రాప్తుండు (ప్రాప్తసుఖుండు)
(కుమారసంభవం-10-93)

కుసుమకోమలి (కుసుమకోమలి)
(కుమారసంభవం-4-78)

కవిత్రయ రచనల్లో ఇలాంటి ప్రయోగాలు కనబడవు.

II. వైరి సమాసాలు శివకవుల్లో ఎక్కువగానూ, తిక్కన, శ్రీనాథుల్లో అక్కడక్కడ కనబడుతున్నాయి.

ఉదా॥ రాగదీవియలు, చందనముద్ద, అమరమేములు, మజ్జనబాషి, నీలిపించి వీరమద్దెలలు, మంత్రకాటుక - (కుమార సంభవం)
భక్తబండారి, చౌదశాబ్దము, శివమరులు (బసవపురాణం)
లింగకము, దినవెచ్చము, కనకలొప్పటలు, కలుకంతుడు, జీవగల్ల (శ్రీనాథుడు)

కావ్యభాషలో నిషిద్ధమైన వైరి సమాసాలు ప్రబంధ యుగంలో కనబడుతున్నాయి.

ఉదా॥ వీటి సంబళులు
మూల బొక్కసంబు
భూద్రబిడ్డ

9. విభక్తి విధానం :

I. డు, ము, వు, లు అనే ప్రథమావిభక్తి ప్రత్యయాలు నన్నయ నుంచి వున్నాయి.

II. మెయిన్, మైన్ - నన్నయ తృతీయార్థంలో విభక్తి, ప్రత్యయాలుగా ప్రయోగించాడు.
ఉదా॥ 'రచియింపు మధిక ధీయుక్తి మెయిన్'

III. 'గుఱించి' అనే పదాన్ని నన్నయ ప్రయోగిస్తే తర్వాత కవులు గుఱించి, గూర్చి, ప్రయోగించారు.

iv. నన్నయ 'లోడ' అనే పదాన్ని వాడాడు.

ఉదా॥ 'అభిమన్యుడు ధౌమ్యులోడవేదమంగయుతముగ జదివె'.

v. నన్నయ, నన్నెచోడుని రచనల్లో 'కొఱకు' లేదు. అయితే 13వ శతాబ్దం నుంచి ఈ ప్రయోగం కావ్యాల్లో కన్పిస్తుంది.

vi. తిక్కన 'కన్నన్' అనే పదాన్ని వాడాడు. నన్నయ ఈ పదాన్ని వాడలేదు.

vii. పంచమీ విభక్తికి ఉదాహరణ :

'జంగమ మల్లయ వరమునందు గనిన వస్తుకవిత' (కుమారసంభవం – 1-49)

ప్రబంధయుగంలోనూ అనంతరకాలంలోనూ, నామ ప్రాతిపదికంపై విభక్తి ప్రత్యయాలు చేరటంలో విశేష వైవిధ్యం గోచరిస్తుంది. అంచేత నామవాచక రూపాల్లో వైవిధ్యం ఈ కాలపు కవుల్లో అధికం.

I. ప్రథమా విభక్తి ప్రత్యయాలు :

అ. మహదేకవచన 'డుఁ' ప్రత్యయం రాకూడనిచోట వచ్చిన రూపాలు.

ఉదా॥ వజీరుఁడు

ఆ. మహదేకవచన 'డుఁ' ప్రత్యయం రావలసినచోట్ల రాని రూపాలు.

ఉదా॥ చంద్రు

ఇ. 'డుఁ' వర్ణకం 'కా' ప్రత్యయంతో కలసి అనుద్దిష్ట శబ్దాల్లో కన్పించటం మరో విశిష్టత.

ఉదా॥ కాణాచి కాండ్లగు, తలారికాండ్లు.

ఈ. తత్సమ పదాల్లో నిత్యమైన 'వు' గాగమం రాని రూపాలు కూడా వున్నాయి.

ఉదా॥ అంబుమ్రింగిన (అంబువు అని అనాలి)

వస్తులెవ్వనియింట (వస్తువు లెవ్వని యింటు అని అనాలి)

ఉ. 'ము' వర్ణకం వైకల్పికంగా రావటం, అసలు రాకపోవటం, అవసరంలేని చోట రావటం లాంటి అసాధారణ రూపాలు కనబడుతున్నాయి.

ఉదా॥ సయ్యాట (వైకల్పికం)

వశగాడు, సంసర్గసలిపినావు ('ము' వర్ణలోపం)

పులకములో మెలసెన్ (గగుర్పాటు అనే అర్థంలో 'ము' వర్ణం చేరదు)

II. తృతీయా విభక్తి ప్రత్యయాలు :

'తోడి' (తోడ) ప్రత్యయానికి 'తోటి' అని కావ్యభాషలో కన్పిస్తుంది.

ఉదా॥ ''హరియించును లోటి పాలపాలముంబోలెన్''.

iii. పంచమీ విభక్తి ప్రత్యయాలు :

అ. పంచమీ విభక్తి ప్రత్యయమైన 'వలన' కు బదులుగా 'వల్ల' వాడడం ఈ కావ్యాల్లో కన్పిస్తుంది.

ఉదా॥ 'కల్లనావల్ల గోరంత కలిగెనేని'

ఆ. 'నుండి'కి మారుగా 'నుంచి' అనేది ఈ యుగాల్లో కనబడుతుంది.

ఉదా॥ 'పూని వదాన్యులను ఁదమభూముల నుంచి'

iv. షష్ఠీ విభక్తి ప్రత్యయాలు :

అ. షష్ఠీ విభక్తి ప్రత్యయమైన 'కు' కు ముందు చేరే 'న' గాగమం రాని రూపాలు కావ్యభాషలో కన్పిస్తున్నాయి.

ఉదా॥ 'శేషుకైన, ఆర్తరక్షణ బిరుదుకు హానివచ్చు.

ఆ. 'లోపల' ప్రత్యయానికి 'లో' రూపాంతరం. అయితే దానికి హ్రస్వరూపమైన 'లో' వాడకం కనబడుతుంది.

ఉదా॥ వార్ధిలో

ఇ. కావ్యభాషలో 'ఒద్ద' అనే అర్థంలో 'కాడ' అనే పదాన్ని ప్రయోగించారు.

ఉదా॥ 'నాకాడ'

10. ఔపవిభక్తికాలు :

ఇ, టి, తి అనేవి ఔపవిభక్తి ప్రత్యయాలు. ఈ ఔపవిభక్తి ప్రత్యయాల్లో చాలా మార్పులు చోటుచేసుకున్నాయి.

i. 'భారతం'లో ఒక పదానికి రెండు రూపాలు కనబడుతున్నాయి.

ఉదా॥ నీరు – నీరి (భారతం – 1-5-196)

నీటి (భారతం -1-3-201)

మొదలు – మొదలి (భారతం -2-2-144)

మొదలింటి (భారతం)

ii. నన్నయ కాలంలో అమహత్ సంఖ్యావచన విశేష్యం 'ఒకండు' దీని ఔపవిభక్తి రూపం 'ఒకంటి'. ఇది 13వ శతాబ్దాంతానికి ప్రధమాంతంగా గ్రహించబడి 'ఒకండు' అనే మహద్వాచక రూపం అయింది.

ఒకండు – ఒక ఒన్ను

iii. అనంతర కాలంలో ఔపవిభక్తికాలు అనౌపవిభక్తికాలుగానూ, అనౌప విభక్తికాల్ని ఔపవిభక్తికాలుగానూ కవులు కావ్యాల్లో వాడారు.

ఉదా॥ 'మఱుసనాడు'

(మరుసటినాడు – అని ద్వితీయవిభక్తిక రూపం)

'ఆమడమేర'

(ఆమటిమేర – అని ద్వితీయవిభక్తిక రూపం)

11. సంఖ్యావాచకాలు :

I. మొదట, సంఖ్యావాచకానికి మహత్, మహతీ, అమహత్ మూడు రూపాలు ఏర్పడ్డాయి.

ఉదా॥ ఒకడు, ఒకతె, ఒకటి.

దీని ద్వితీయవిభక్తిక రూపం ఒక్కింటి, ఒకటి.

II. నన్నయ రచనలో 'ఏను' ప్రయోగం వుంది. 12, 13 శతాబ్దాల నుండి కావ్యభాషలో ఐదు కనబడుతుంది.

ఉదా॥ ఐదు శరంబులు (తిక్కన – ద్రోణపర్వం – 3 – 223)

III. పూరణార్థంలో నన్నయ 'అవు' (అగు) ప్రయోగించాడు.

ఉదా॥ నాలవు పర్వంబు (భారతం –1–1–41).

తిక్కన మొదలైన కవుల్లో దానిపై 'అ' విశేషణంగా చేరిన 'అవ' రూపం వుంది.

IV. ప్రబంధయుగ కావ్యాల్లో ఆధునిక వ్యావహారిక భాషలోని యాభై, ఎనభై, నలభై లాంటి రూపాలు కనబడుతున్నాయి.

ఉదా॥ నలభైయొకవేల మాళ్ళు

ఎనభైవేలు

లక్షయాభైవేలు

12. సర్వనామాలు :

I. ఉత్తమ, మధ్యమ, ప్రథమ పురుష సర్వనామ రూపాల్లో ఏక, బహువచనాలు రెండింటిలోనూ, రెండేసి రూపాలు కవిత్రయయుగ కావ్యభాషలో కనబడుతున్నాయి.

ఉదా॥ ఏను – నేను

ఏము – మేము

ఈవు – నీవు

ఈరు – మీరు

II. వాడు, అది, ఇది రూపాలకు నన్నయ కాలంలో నిచార్థ స్ఫురణ లేదు. అయితే తిక్కనాదుల్లో నిచార్థస్ఫురణ ఏర్పడింది.

ఉదా॥ వాఁడు భీముఁడు
వీఁడు గవ్వడి (నన్నయ భారతం - 2-1-193)
అది సంతసించి (నన్నయ భారతం -3-2-202)

iii. ఆత్మార్థక రూపం మూడు పురుషల్లోనూ నన్నయ అనంతర కవుల్లో వాడబడింది.
ఉదా॥ తన్నుబంపుదేవ (ఉత్తమపురుష) (కుమార సంభవం)

iv. శాసనాల్లో కన్పించే 'వాండ్రు' అనే పదాన్ని నన్నయ తర్వాత కవులు తమ కావ్యాల్లో వాడారు.

v. ప్రబంధయుగ కావ్యాల్లో విలక్షణ సర్వనామ రూపాలు కన్పిస్తున్నాయి.
ఉదా॥ అదేమే (అది + ఏమే)
ఏంది (ఏమి + అది)
ఏందిలె (ఏమిటి + లే)
ఈబిడ
ఈతగానికే
అతగానికి మొ॥

13. వాక్య నిర్మాణం :

i. సంస్కృత భాషా ప్రభావం వల్ల కావ్యాల్లో యత్తదర్థక వాక్యప్రయోగాలు, కర్మణి వాక్య ప్రయోగాలు చేరాయి.
ఉదా॥ 'సిద్ధులచేతఁబ్రతిష్ఠింపబడి' (శ్రీనాథుడు - భీమఖండం 3-111)
'ఎవ్వని చిత్తంబున నీవు వర్తింతువు
వాఁడు కృతార్థుండు గదా' (శ్రీనాథుడు - హరవిలాసం -4-46)

ii. సాధారణంగా తెలుగువాక్యం క్రియలో కూడికొని వుంటుంది. అయితే తెలుగుభాషలో క్రియా రహిత వాక్యాలు సహజసిద్ధంగా చోటు చేసు కున్నాయి.
ఉదా॥ తామాదల ధర్మార్థ కామమోక్షస్థితికిన్' (భారతం - తిక్కన)
'పాలితదుర్జయుండు శిశుపాలుఁడు బాలుఁడు' (భారతం -2-2-22)
'మానిత చరితుడుత్తానపాదుండు' (పోతన-భాగవతం-2-136)

iii. సమానాధికరణ నిర్మాణం లాంటి వాక్య నిర్మాణం నన్నయకు పూర్వ శాసనాల్లో ఎక్కువగా కన్పిస్తున్నాయి. లయితే నన్నయ కాలంలో అక్కడక్కడ కన్పిస్తున్నాయి. నన్నయ తర్వాత కాలంలో ఇలాంటి వాక్య నిర్మాణం ఎక్కువగా కనబడుతుంది.
ఉదా॥ 'కుపుత్రత్వంబు కంటెనపుత్రత్వంబుమేలు'
(శ్రీనాథుడు-కాశీఖండం-4-110)

iv. శ్రీనాథుని కావ్యాల్లో మొత్తం వాక్యమంతా కర్మగానే ప్రయోగించటం కన్పిస్తుంది.
ఉదా॥ 'ఇలువరునఁజంద్రశేఖరు
నిలయంబున దీపకళిక నిలుపని వారిన్'
(శ్రీనాథుడు-కాశీఖండం-4-136)

v. ప్రబంధయుగ వాక్య విధానంలో చాలా మార్పులు చోటుచేసుకున్నాయి. ఈ యుగంలో యత్తదర్థక వాక్యవిధానం, కర్మార్థక వాక్యవిధానం, క్రమవిరహిత వాక్య విధానం కనబడుతుంది. దక్షిణాంధ్రయుగంలో ముఖ్యంగా యక్షగానాల్లో అసమాపకక్రియా వాక్యాలు, క్రియారహిత వాక్యాలు విస్తారంగా వున్నాయి. విలక్షణమైన వాక్యరచనా విధానం ఈ యుగ కావ్యాల్లో కన్పిస్తున్నాయి.

అ. యత్తదర్థక వాక్యాలు :
ఉదా॥ 'ఏరాజు భుజశౌర్యమేదులా ఖానాదివజ్రీల
చెలిమికి వశ్య విద్య'
'సాగరము దాఁటి జవంబలరగ
నేఘనుండా మరుదాత్మజాతుఁడు'

ఆ. కర్మణి వాక్యాలు :
ఉదా॥ కొలువు కూటంబు శృంగారింపఁబడిన వార్త విన్నవాఁడై'

ఇ. ఒక వాక్యంలో విశేష్యం ఒక వచనంలోనూ, క్రియ మరో వచనంలోనూ కవులు వాడారు.
ఉదా॥ 'నరవిలో వస్తువిచార్యు కవిలేదు'
'ఎలమితో మసియింప యిండులేదు'

ఈ. లింగ విషయంలో విశేష రూపాలు
ఉదా॥ 'అర్మిలి నీశ్వరుండని వేరెకలదా ?

ఉ. పురుషుల్ని స్త్రీ లింగసంబోధనతో పిలిచే వాక్యాలు
ఉదా॥ తిప్పా - కాదురా (మంచుగా)
మంచిగాడు - ఏమే (అన్నగారు)

ఊ. కర్త మధ్యమ పురుషలోనూ, క్రియా ప్రథమ పురుషలో వున్న వాక్యాలు.
ఉదా॥ 'తద్దర్శి జలధి హిమాంశుఁడీవు
రామరఘునాథ నృపచంద్ర

ఋ. కర్త ప్రథమ పురుషతోనూ, క్రియ మధ్యమ పురుషతోనూ వున్న వాక్యాలు.
ఉదా॥ శిష్యుడు : వినవోయి (జాతిహీనుండుగా నున్నావే).

iii. వ్యావహారిక వాక్య రచనా విధానం కూడా ఈ యుగాల్లో బాగా కన్పిస్తుంది.
ఉదా॥ 'ఓయి తిప్పాభట్లు (మీరు ఎవ్వలెవ్వరు వస్తిరోయి)

14. మాండలిక శబ్ద ప్రయోగాలు :

i. తిక్కన ''భారతం''లో 'కపిల' అనే పదాన్ని వాడాడు. 'మోట' అనే అర్థంలో (కపిల) ఈ శబ్దం నెల్లూరు ప్రాంతంలో వ్యవహారంలో వుంది.

ఉదా॥ 'చాటంతమబ్బుదోసె' – శుకసప్తతి
'ముత్తేలహారములు' – రాజగోపాల విలాసం
'నరసంబు' (నరప్పు) – కట్టావరదరాజు రామాయణం
'వంకలు డొంకలు బీళ్ళి బాళ్ళిరాళ్ళి – హంసవింశతి
'నేతిడి నెలుగ వేచిన వుపుడు – పాంచాలీ పరిణయం
'నేతిడి' – (నేయి + ఇడి)
'ముప్పది రెండ్రాగములు' – షట్చక్రవర్తి చరిత్ర
'చేతంట' – అవ్వరరాఘవం–విస్సల తిమ్మరెడ్డి

ii. కావ్యాల్లో కన్పిస్తున్న మరికొన్ని మాండలిక పదాలు.

ఉదా॥ అవునే
మళ్ళిరాదా
బతిమాలు కొద్దిసీవు
ఇంగితం బెరుగుకయీ లాగు వల్కె
మేదించినట్టి ఈ బూదియేంది ?

15. పదజాలం :

i. నన్నయ 'భారతం'లో తత్సమ పదాలు ఎక్కువగా కన్పిస్తున్నాయి.

ii. తిక్కన రచనలో 'త్రాను' (తరాజు–పారశీక) అనే అన్యదేశ పదం మొదటిసారిగా కనబడుతుంది.

ఉదా॥ 'త్రానులంబోని చిత్తంబుల తోడుత' (భారతం – శాంతి – 2–374)

iii. తిక్కనకు సమకాలికుడైన మూలఘటికకేతన 'త్రాను' అనే పదాన్ని వాడాడు.

ఉదా॥ 'అచ్చులు ద్రానులుఁదూములుఁబొచ్చెంబుగ జేసి ....'
(విజ్ఞా. ప్రాయశ్చిత్తకాండం.వ.65)

iv. 'ఉత్తరహరివంశం' లో నాచన సోమనాథుడు 'కోహళి' అనే పదాన్ని వుపయోగించాడు.

ఉదా॥ 'పార్వతీపతికి ఁబ్రభూత భూతపతి
గొన్నమెలరు ఁగెందమ్మి గొన్న కోహళి
యనంగా ...' (3-66)

v. శ్రీనాథుడు అసలు/అస్ల్:ఫారశీ/, కాగితము/కాఘజ్, కిఘిజ్: పారశీ/, జరి/జి, జరిన్ : ఫారశీ /, బజారు / బజార్:ఫారశీ/ హద్దు / హద్ : ఫారశీ/, అపరంజి/అఫ్‌రంజ్: ఫారశీ లాంటి అన్యదేశ్యాల్ని ఇంచుమించు 150 వరకు వాడాడు.

(ఆచార్య టి.దొణప్ప - భాషాచారిత్రక వ్యాసావళి - పుట.171)

vi. శ్రీనాథ, ప్రబంధయుగాల్లో గలడ, జోడు, నకలు, షరతు, అమలు మొదలైన అనేక ఉర్దూ ప్రయోగాలు కన్పిస్తున్నాయి.

vii. 'ఆముక్తమాల్యద'లో శ్రీకృష్ణదేవరాయలు 'బాతు' అనే పోర్చుగీసు పదాన్ని వాడాడు.

ఉదా॥ 'తలఁబక్షచ్చుట గ్రుచ్చి బాతువులు
కేదారంపుఁగుల్యాంతర ....' (ఆము.1-165)

viii. అనంతరకాలంలో సాంఘిక, రాజకీయ, ఆర్థిక, సాంస్కృతిక, వ్యాపార కారణంగా అరబ్బీ ఫారశీ పదాలు కావ్యాల్లో చేరాయి.

ఉదా॥ ఫౌజు, బాబావజీరు, జాఫరాజినుగు, ఖుశాలు, తేజీ, కుళ్ళాయి, షికారు, బందిఖానా, ఖాబురు, సెబాసు, జమాఖర్చు మొదలైనవి.

ix. రానురాను కావ్యాల్లో వ్యావహారిక పదాలు చాలా ఎక్కువగా చోటు చేసుకున్నాయి.

ఉదా॥ తానంబుసేసి (స్నానంబుచేసి)
మఱుసవాడు (మరుపటివాడు)
యవ్వనాఢ్య (యౌవనాఢ్య)
కడినీబెత్తము (కడానిబెత్తము)
మద్దెవాచియు (మద్దెలవాయించియు)
పూలమ్ము (పూవు అమ్ము)

26. వాడుక భాషా పరిణామం
(క్రీ॥శ॥ 1100 నుండి 1900 వరకు)

1. వాడుక భాష :

కవి సంఘంలో ఒకడు. సమాజంలోని విషయాన్ని కవి తన కావ్యంలో ప్రతిబింబింప చేస్తాడు. కవిపై సమాజ ప్రభావం తప్పనిసరిగా వుంటుంది. మన ప్రాచీన కవులు పనికట్టుకొని వాడుకభాషా రూపాలు లేకుండా ప్రయత్నం చేశారు. అయినప్పటికీ (వాడుక భాషా ప్రయోగాలు ప్రాచీనకావ్యాల్లో కోకొల్లలుగా కన్పిస్తున్నాయి. 11, 19 శతాబ్దాల మధ్యగల వాడుక భాషా పరిణామాన్ని గూర్చి పరిశీలిద్దాం.)

చాలా ప్రాచీన తెలుగు శాసనాల్లో, పద్యరూపంలోనో, గద్య రూపంలోనో అచ్చమైన తెలుగు భాష నుస్పష్టంగా మనకు కన్పిస్తుంది. బాగా పరిశీలించి చూస్తే పద్యరూపంలోని భాషాశైలికీ, తర్వాత యుగాల్లోని కావ్య భాషాశైలికీ ఒరవడిగా నిలుస్తుంది. అదేవిధంగా (వచన రూపంలోని భాష, సమకాలీన సమాజంలోని సామాన్య జనుల వాడుకభాషకు చాలా దగ్గరగా వుండేదని మనకు తెలుస్తుంది.)

(ప్రాచీన కాలం నుంచి తెలుగు భాషా ప్రవాహంలో కావ్యభాష ఒక పాయగానూ, వాడుకభాష మరో పాయగానూ ఒకదాని పక్కన ఒకటి ప్రవహిస్తూ వచ్చాయి. వాడుక భాషను నంస్కరించగా రూపొందిన భాష కావ్యభాష. వాడుక భాష సర్వకాల సర్వావస్థల్లోనూ ఎక్కువ మంది ప్రజలచేత వ్యవహరించబడు తుంది. కావ్యభాష అలాకాదు. చాలా చాలా తక్కువ మంది ప్రజల చేత వ్యవహరించబడుతుంది. పరిమిత ప్రయోజనాల కోసం, తక్కువ మంది ప్రజలచేత వ్యవహరించబడుతుంది. పరిమిత ప్రయోజనాల కోసం తక్కువ మంది ప్రజల చేత లిఖిత రూపంలో వున్న భాష కావ్యభాష.

కావ్యాల్లోనూ, ప్రబంధాల్లోనూ, శాస్త్ర గ్రంథాల్లోనూ, ఆయా కాలాల్లో రాసిన వ్యాఖ్యాన గ్రంథాల్లోనూ, టీకా తాత్పర్యాల్లోనూ, మరికొన్ని ఇతర గ్రంథాల్లోనూ చాలా వరకు ఆయా కాలాల్లోని వాడుక భాషనే వుపయోగించినట్లు మనకు అనేక ఆధారాలు చాలా స్పష్టంగా కన్పిస్తున్నాయి. 11వ శతాబ్దం నుంచి వచ్చిన రచనల్ని నిశితంగా పరిశీలిస్తే ఆ కాలం నాటి వాడుక భాషాప్రయోగాలు బాగా కన్పిస్తాయి.)

పురాణం, ప్రవచనం, హరికథ మొదలైనవి సాగినపుడు ప్రజల భాష అంటే జానపదుల భాషనే తప్పనిసరిగా వాడాలి. ప్రాచీన కాలంలో జానపదులకు సంబంధించి పగటి వేషాలు, వీధినాటకాలు, దశావతారాలు, బయలాట, బుర్రకథ,

ఒగ్గుకథ మొదలైనవి జానపదుల భాషలోనే జరిగాయి. ఇంతకీ అసలు విషయం ఏమంటే (చాలా ప్రాచీన కాలం నుంచి ఆయా కాలాల్లో, కావ్యాల్లో, గ్రంథాల్లో వాడుక భాష చోటుచేసుకుంది.)

సంప్రదాయ వాదులు, కవులు, ఛాందస పండితులు, వాళ్ళకున్న పరిమితమైన జ్ఞానంతో వ్యాకరణాన్ని సృష్టించారు. వున్న వ్యాకరణ గ్రంథాలు కూడా పరిపూర్ణమైనవి కావు. ఈ విషయం అందరికీ తెలిసిందే. మన వ్యాకరణాలు అన్యదేశ్యాలు గూర్చి పట్టించుకోలేదు. ఎందుకు పట్టించుకోలేదని వ్యాకర్తల్ని అడిగితే అన్యదేశ్యాలు కూడా గ్రామ్యాలే అని అన్నారు.(ఎవరైనా వ్యావహారిక భాషా ప్రయోగాలు చేస్తే అవి అపప్రయోగాలనీ, అనింద్య గ్రామ్యాలనీ చెప్పారు. తమకు లోకజ్ఞానం లేదని వారు గ్రహించలేకపోయారు.) నూతనంగా వచ్చిన భాషా ప్రయోగాల్ని నూతన సంప్రదాయవాదులు గుడ్డిగా తిరస్కరించారు. గ్రామ్యపదాల్ని గ్రహించరాదని శాసించారు. మీదు మిక్కిలి గ్రామ్యపదాల్ని నిషేధించారు కూడా.

(సంప్రదాయ పండితులు ప్రజల భాషను పట్టించుకోలేదు. వాడుక భాషా ప్రయోగాల్ని తమ తమ గ్రంథాల్లో లేకుండా చేయడానికి సర్వ ప్రయత్నాలు చేశారు. చాలా చాలా ప్రాచీన కాలం నుంచి లాక్షణికులు, పండితులు, సంప్రదాయ వాదులు, వాడుకభాషను చిన్న చూపుతో చూశారు. ఆ కారణంగా వాడుకభాషను నిరాకరించారు, నిషేధించారు కూడా. అయినప్పటికీ ప్రాచీన కావ్యాల్లో వాడుక భాషా రూపాలు చోటుచేసుకున్నాయి.

తిక్కన, నాచన సోమనాథుడు, శ్రీనాథుడు, పెద్దన, శ్రీకృష్ణదేవరాయల కావ్యాల్లోనే గాక, దక్షిణాంధ్ర యుగ కవుల కావ్యాల్లో సైతం వాడుక భాషారూపాలు, అనేకం కన్పిస్తున్నాయి.

ఉదా॥ అప్పాచెల్లెండ్రు, నెలరెన్నెల్లకు, చేసిందేమిటి, మూన్నాళ్లు, ఇరువైయెన్మిది మూళ్లమేర, ఇస్తిమి, పోసిందేమిటి, నమ్మినమ్మక, మస్తూమాస్తిమి, మయిదాడేవానికి ఆరగించు, చందురుడు, నూటిరువై యెన్మిది భేదముల్, ఏరాతమ్ముడ మొదలైనవి.

★ పాల్కురికి సోమనాథునిలో వాడుక భాషా రూపాలు :

ఉదా॥ ఈసరయ్య, బగుతుడు, బర్తుడు, చిమ్మయ్య, ఉండటం, తదియ్య వాక్యంబు మొదలైనవి.

★ అన్నమయ్య భాషలో వాడుక భాషా రూపాలు :

ఉదా॥ అడ్డమరాతిరి, కోపగించు, కొగిలి, కాగిలించేవు, నాయము, వెంగెము, పెద్దరికీలకు, నగినము, నుక్కిరారం, సోబనము మొదలైనవి.

★ క్షేత్రయ్య భాషలోని వాడుక భాషా ప్రయోగాలు :

ఉదా॥ ఎమ్మెలు, అద్దమరాతిరి, వద్దికి, వేయము, వయినము, పైనము, ఎవతోయి, ఏడదోయి, ఏడవోయి, మొనటాళనుండి, పేన, వగలు, వస్తిని, అతని కోసరం మొదలైనవి.

★ క్షేత్రయ్య భాషలోని వాడుకభాషా క్రియారూపాలు :

ఉదా॥ ఆయ్యాని, ఆనీని, కుస్మిని, చప్పరించిని, తక్కేని, దాచీసి, నొచ్చీనని, పెనగీని, పాయ్యాని, మమపయ్యాని, వదలీనా, వదలీను మొదలైనవి.

ప్రబంధయుగంలో వాడుకభాషా ప్రయోగాలు గత యుగాల కన్నా ఎక్కువుగా చోటు చేసుకున్నాయి. 'రాయవాచకం'లో వాడుక భాషా రూపాలు బాగా కన్పిస్తున్నాయి. ఈ యుగంలోని శాసనాల్లో కూడా వాడుక భాషా ప్రయోగాలు ఎక్కువగా ప్రవేశించాయి. అంచేతనే దక్షిణాంధ్ర యుగంలోని సాహిత్యం ప్రజలకు దగ్గరైంది. ఈ యుగంలోనే వాడుక భాషకు ప్రాముఖ్యం ఏర్పడింది.)

(ఆంగ్లేయుల ఈస్టిండియా కంపెనీ కాలంలోనూ, ఆ తర్వాత కాలంలోనూ వాడుక భాషా రూపాలు కావ్యాల్లో బాగా చోటుచేసుకున్నాయి. కావ్యాల్లో వున్న కావ్యభాషను కాకుండా ప్రజలు వాడుతున్న అచ్చమైన వాడుకభాషను కుంపిణీ ప్రభుత్వం వుపయోగించింది. కుంపిణీ ప్రభుత్వం ప్రజాభాషయైన వాడుకభాషను వుపయోగించడం వల్ల ప్రజలతో మానవ సంబంధాలు పెట్టుకోగలిగింది. బ్రిటీష్ అధికారులు కూడా వాడుక భాషను నేర్చుకొని ప్రజల భాషలోనే ఉత్తర ప్రత్యుత్తరాలు నడిపారు. ఒక్కమాటలో చెప్పాలంటే ఆంగ్లేయుల పరిపాలనతో తెలుగుదేశంలో వాడుకభాష బాగా విస్తరించింది.)

(రావిపాటి గురుమూర్తి శాస్త్రి, ఏనుగుల వీరాస్వామయ్య మొదలైనవారు వాడుకభాషలో అనేక గ్రంథాలు రాశారు. వీరు రాసిన గ్రంథాలు పాఠ్యగ్రంథాలుగా నిర్ణయించబడ్డాయంటే ఆనాడు వాడుకభాషకు ఎంత ప్రాధాన్యం ఇచ్చారో వేరే చెప్పనవసరం లేదు.)

2. వాడుక భాషా ప్రయోగాలు :

ప్రాచీన కవులు తమ కావ్యాల్ని పరమ ''గొడ్డు గ్రాంథిక'' భాషలో రాశారు. సమకాలీన సమాజంలో కవులు కూడా ఒక భాగం కాబట్టి వాళ్ళ రచనల్లో వాడుకభాషా ప్రయోగాలు కోకొల్లలుగా కన్పిస్తున్నాయి.

1. సాధు శకటరేఫల భేదం
2. 'జ్ఞ' కారం 'గ్న' గా మారటం
3. వైరిసమాసాలు

4. మిశ్ర సమాసాలు
5. కొలుకు, కంటె, పరమైనప్పుడు భావార్థక 'ట' వర్ణం లేకపోవటం
6. తత్పు, షష్ఠి, సంబోధనాంతాల అకారానికి సంధి రావటం.
7. ఉదంత నామాలకు షష్ఠి 'కు' వర్ణం పరమైనప్పుడు 'నగాగమం రాని రూపాలు'
8. షష్ఠి సమాసాల్లో 'ము' వర్ణానికి పుంప్వాదేశం వచ్చిన రూపాలు.
9. ''కొమ''వకు 'క' రావటం
10. ''కొమ''వకు 'కో' రావటం
11. 'ఇ' యాంతరూపాలు 'ఎ' కారాంతాలుగా మారటం
12. 'ఋ'కారం 'రి' గా మారటం.
13. శత్రర్థక 'మ' వర్ణానికి ముందున్న 'చ' కారం 'వ' కారంగా మార్పు చెందటం.
14. విందయందు ఆమ్రేడితంలో 'గిగీ'లు రావటం.
15. సంబోధనలో అవ్యయాలపై 'ర', 'రా' చేరటం.
16. పదమధ్య వర్ణలోపం, పూర్వస్వరదీర్ఘం పొందిన రూపాలు.
17. అర్థ తత్పు రూపాలు
18 'డుఙ్' చేరేటప్పుడు అత్వం, ఉత్వం, కాని రూపాలు
19. ద్రుత ద్విత్వ రూపాలు.
20. శ్లేష్మ తావాచకరూపాలు
21. క్ష్వార్థక, ఇకార సంధులు
22. నామాంతముల 'ఇ'కారానికి సంధి వచ్చిన రూపాలు
23. తచ్చబ్ద 'వ' కారానికి లోపం, తత్ పూర్వ స్వరం దీర్ఘం.
24. వర్ణవ్యత్యయం
25. తామరకు 'ఆకు' పరమైనప్పుడు పుగాగమం, పుంప్వాగమంగా వచ్చిన రూపాలు.
26. అన్యదేశ్యాలు.

✓ సాధు, శకటరేఫ భేదం :

11వ శతాబ్దం వాటికి శాసన భాషలోనూ, వాడుక భాషలోనూ, సాధురేఫ, శకటరేఫల భేదం చాలా వరకు పోయింది. 11, 12 శతాబ్దం కవుల కావ్యభాషలో ఒకే పదాన్ని ఒకపారి సాధురేఫంతోనూ, మరోపారి శకట రేఫంతోనూ వాడారు.

ఉదా॥ తీరు - తీఱు

వాడుక భాషా దృష్టితోనే పాల్కురికి సోమనాథుడు 'ర', 'అ' లను యతి ప్రాసల్లో వాడారు.

ఉదా॥ 'చీరసించుచు విప్రులాఅ డి వైచి'

(బసవ పురాణం -3-1503)

'గొఱియ బట్టుడు దర్భగోపించి చూచి
వరువడి గిన్నరా బ్రహ్మయ్య యెదిరి' (5-11-920)

శ్రీనాథునిలో -

ఉదా॥ 'తదీయ విజ్ఞానమే సూక్ష్మ మెదిగికొను'

(మనుచరిత్ర 3-12)

2. 'జ్ఞకారం' 'గ్న'గా మారటం :

'జ్ఞ' కారోచ్చారణ 'గ్న' గా వాడుకభాషలో మారింది. అంచేతనే తిక్కన ఈ లక్షణాన్ని యతిలో ప్రవేశపెట్టాడు.

తిక్కన భారతంలో -

ఉదా॥ 'అ/జ్ఞానికి నుపదేశనిధి బ్రకారము సేయన్' (12-4-225)

శ్రీనాథుని కావ్యాల్లో -

ఉదా॥ 'జ్ఞానేంద్రియ' జ్ఞాన కళలౌరునొనరగా - (కాశీఖండం)

'జ్ఞానజ్ఞాన కృతంబులైన యఘముల్ సర్వంబు' (భీమఖండం)

3. వైరి సమాసాలు :

వాడుక భాషా రూపాలైన వైరి సమాసాలు కావ్యభాషలోకి ప్రవేశించాయి.

ఉదా॥	నన్నయ	-	కపిల కన్నులు
			కపిల గడ్డము
			కపిల జడలు
	నన్నెచోడుడు	-	ఆమరలేములు
			పీలకుంచియ
			మంత్రకాటుక
	పాల్కురికిసోమనాథుడు	-	దీపకంబములు
			భక్రకూటుల్
	నాచనసోమన	-	వీరమద్దియలు (5-64)

శ్రీనాథుడు	-	కనక తప్పెటలు
		కులవగ
		గరుడపచ్చ
		జీవగట్ట
		దినమెచ్చము
		ప్రాణగొడ్డము
		వీరమద్దియలు
అల్లసాని పెద్దన	-	రుద్రాక్షపోగులున్నాయి
సారంగ తమ్మయ్య	-	అవజ్ఞమాట (3-55)

4/ మిశ్ర సమాసాలు :

మిశ్ర సమాసాలు కూడా వాడుక భాషా రూపాలే. ఈ రూపాలు కూడా కావ్యాల్లోకి వెళ్ళాయి.

ఉదా॥ కలుకంఠుడు

పుడమిపుడు

5. ''కొఅకు'', ''కంటె''లు పరమైనప్పుడు భావార్థక 'ట' వర్ణం లేకపోవటం :

కొఅకు, కంటెలు పరమైనప్పుడు భావార్థక 'ట' వర్ణం లేకపోవటం కూడా వాడుకభాషా ప్రభావమే.

ఉదా॥ నన్నయ, తిక్కన, ఎర్రనలో ఇలాంటి రూపాలు కన్పించవు.

మంచన	:	పిలుము కొఅకు	(2-60)
అనంతామాత్యుడు	:	ఆచరించు కొఅకు	
చేమకూర వేంకటకవి	:	అప్పగించు కొఅకు	
రఘునాథనాయకుడు	:	ఉండు కంటెను	(3-41)
సారంగు తమ్మయ్య	:	కొఅకు కొఅకు	(2-85)

6. తత్పమ, షష్ఠి సంబోధనాంతాల అకారానికి సంధి రావటం :

తత్పమ, షష్ఠీ సంబోధనాంతాల అకారానికి సంధి రావటం వాడుక భాషలో ప్రాచీనకాలంలో వుంది. తర్వాత తర్వాత ఈ రూపాలు కావ్యాల్లోకి వెళ్ళాయి.

i. తత్సమ రూపాలు :

ఉదా॥	అనంతామాత్యుడు	:	వేళటె	(4-261)
	శ్రీకృష్ణదేవరాయలు	:	గంగను కాసె	(2-9)
			పతాకన	(3-19)
			రంగభర్తంచు	(7-41)
	రఘునాథ నాయకుడు	:	లతంతట	(3-147)

ii. షష్ఠిరూపాలు :

ఉదా॥	నన్నయ	:	వృద్ధరాజులొద్ద	
	తిక్కన	:	రాజులాజ్ఞ	(4-3-179)
	జక్కన	:	అడుగులాన	(7-31)
	అల్లసాని పెద్దన	:	తామరస నేత్రలిండ్ల	(2-73)

iii. సంబోధన రూపాలు :

ఉదా॥	పాల్కురికిసోమనాథుడు	:	అమ్మలారక్కలారపి	
		:	జైమలారెన్నడు మీరు	
	శ్రీకృష్ణదేవరాయలు	:	పాతకురాలను	(7-13)

7. ఉదంతనామాలకు షష్ఠీ 'కు' వర్ణం పరమైనప్పుడు 'న' గాగమం రాని రూపాలు :

ఉదంతనామాలకు షష్ఠీ 'కు' వర్ణం పరమైనప్పుడు 'న' గాగమం రాని రూపాలు నాడుక భాషలో కన్పిస్తున్నాయి.

ఉదా॥	నన్నయ	:	తాకు-కు	
	నన్నెచోడుడు	:	కౌనుకు	(8-160)
			నభాముకు	(11-168)
			ఉత్తరదిక్కుకు	(4-40)
			ఉత్సవముకు	(6-161)
	మంచన	:	మందుకయిన్	(3-161)
	జక్కన	:	మరుహ నాభుకుద్భవుడు	(1-36)
	అనంతామాత్యుడు	:	రూపకని కాయముకున్	(3-107)
	శ్రీనాథుడు	:	నిషధేంద్రుబచ్చుకున్	

పారంగు తమ్మయ్య	:	మొదలి పాటుకు	(3-20)
		పాఱుకేడ	(4-18)
చేమకూర వేంకటకవి	:	తడరుకు	
		తలిరుకు	
		మగరుకు	
		నిలురుకు	
		మమ్ముకు	

8. షష్ఠీ సమాసాల్లో 'ము' వర్ణానికి పుంస్వాదేశం వచ్చిన రూపాలు :

షష్ఠీ సమాసాల్లో 'ము' వర్ణానికి పుంస్వాదేశం వచ్చిన రూపాలు కూడా వాడుకభాషా రూపాలుగానే పరిగణించవచ్చు. ఎందేతనంటే ఈ రూపాలు నన్నయ భాషలో కన్పించవు. తర్వాత తర్వాత కావ్యాల్లోకి ఈ రూపాలు చేరాయి.

ఉదా॥ మన్నెఁడు	:	గాలాపు ద్రాడు	(10-171)
		పింగపు వేటలు	
తిక్కన	:	గుఱ్ఱపు దండు	(భీ.వ.1-93)
		గుఱ్ఱపు మొగ్గరంబులు	(భీ.వ.3-93)
వామనపోమనాధుడు	:	వేదపుగది	(2-197)
జక్కన	:	కయ్యపు వెరపు	(6-98)

9. ''కొమ''వకు 'క' రావటం :

''కొమ''వకు 'క' రావటానిక్కూడా వాడుకభాషే కారణం

ఉదా॥ మంచన	:	ఎత్తుక పాటి	(3-192)
శ్రీనాథుడు	:	అంటుక పంతరించి	
పారంగుతమ్మయ్య	:	కట్టుక	(1-97)
		పెట్టుక	(2-10)
చదులవాడ మల్లన	:	తోడుకవచ్చి	(4-6)
చేమకూర వేంకటకవి	:	పెట్టుక	(1-62)
		కాచుక	(3-34)

10. ''కొమ''వకు 'కో' రావటం :

''కొమ''వకు 'కో' రావటానిక్కూడా వాడుక భాషే కారణం

ఉదా॥	మంచన	:	ఇయ్య కోకుంటె (4-147)
	జక్కన	:	ఎటిగి కోవలయు (3-74)
	శ్రీనాథుడు	:	అప్పలించుకో గలిగెడు (శృంగారనైషధం)
	సారంగు తమ్మయ్య	:	ఎత్తుకో (2-105)
			కైకోవచ్చునే (4-126)
	చదలవాడ మల్లన	:	కాదనిపించుకో ఫలము
	రఘునాథనాయకుడు	:	గ్రుచ్చుకో (2-73)
	చేమకూర వేంకటకవి	:	వేటలాడుకో (1-66)
			అనుకో (2-59)
			గడించుకోవచ్చు

11. 'ఇ' యాంత రూపాలు 'ఎ' కారాంతాలు గా మారటం :

'ఇ' యాంత రూపాలు వ్యావహారిక భాషలో 'ఎ' కారాంతాలుగా మార్పు చెందాయి.

ఉదా॥	నన్నయ	:	గద్దియ - గద్దె
			పల్లియ - పల్లె
	నన్నెచోడుడు	:	తేనియ - తేనె
	పాల్కురికి సోమనాథుడు	:	తేనియ-తేని
	మాదయగారి మల్లన	:	తిన్నియ-తిన్నె
	సారంగు తమ్మయ	:	కట్టియలు - కట్టెలు
			గిన్నియ - గిన్నె

'ఇయ'తో నన్నయ భాషలో 'తరుణియ' అనే తత్సమ రూపం వుంది. నన్నెచోడునిలో 'దంతియ' 'హంసియ' అనే రూపాలు వున్నాయి.

12. 'ఋు' కారం 'రి' గా మారటం :

'ఋు' కారోచ్చారణ ప్రారంభంలో వాడుకలో 'రి'గా మారింది. తర్వాత తర్వాత 'రు'గా మార్పు చెందింది.

I. ఋు-రి ల యతి :

ఉదా॥ 'ఋుత్విజుండని విచారించి పూజించితే' (నన్నయ - సభాపర్వం)

ఇక్కడ నన్నయ 'ఋు' కారానికి 'రి' కారాన్ని యతిగా పాటించాడు.

II. రు-ఋలకు యతి :

ఉదా॥ 'రురువర్ణ దేహంబు ఋగ్వేదమునకు'

(పాల్కురికి సోమనాథుడు - పండితారాధ్య చరిత్ర)

13. శత్రర్థక 'చు' వర్ణానికి ముందున్న 'చ' కారం 'ప'కారంగా మార్పు చెందటం :

శత్రర్థక 'చు' వర్ణానికి ముందున్న 'చ' కారం 'ప' కారంగా మార్పు చెందటం వాడుకభాషా లక్షణం.

నన్నయ, తిక్కన, ఎర్రనల్లో ఇలాంటి రూపాలు కన్పించవు.

నన్నెచోడుడు	:	భంజింపుచున్
పాల్కురికి	:	అర్చింపుచున్
		ఖండింపుచున్
		వటింపుచున్
		నుతింపుచున్
సారంగుతమ్మయ	:	వినుపింపుచున్
		పచరింపుచున్
చదలవాడ	:	ఆర్జింపుచు
		ఆరగింపుచు
రఘునాథనాయకుడు	:	ఘ్రాణింపుచున్
		ఆస్వాదింపుచున్

14. 'నింద' యందు ఆమ్రేడితంలో 'గిగీ'లు రావటం :

'నింద' యందు ఆమ్రేడితంల 'గిగీ'లు రావటం కూడా వాడుకభాషా ప్రభావమే.

ఉదా॥ తిక్కన	:	వాలింగీలియు	(7-99)
		భీష్ముడు గీష్ముడు	
అనంతామాత్యుడు	:	రోగము గీగము	

15. సంబోధనలో అవ్యయాలపై 'ర', 'రా' చేరడం :

సంబోధన అవ్యయాలపై 'ర', 'రా' చేరటం వాడుకభాషా ప్రభావమే అని వేరే చెప్పనక్కరలేదు.

ఉదా॥	తిక్కన	:	ఏమిరకర్ణభీమునటులేటికి తిట్టితి
	నాచనసోమన	:	ఏమిరహంప
	తెనాలి రామకృష్ణుడు	:	ఏరా తమ్ముడ

16. పద మధ్య వర్ణలోపం పూర్వ స్వర దీర్ఘం పొందిన రూపాలు :

పద మధ్య వర్ణలోపం పూర్వ స్వర దీర్ఘం పొందిన రూపాలు ప్రారంభంలో వాడుక భాషలో బయలుదేరాయి. రామరామ ఇలాంటి రూపాలు కావ్యాల్లోకి వెళ్లాయి.

ఉదా॥	నన్నెచోడుడు	:	మోము, సాము
	పాల్కురికి సోమనాథుడు	:	అంకాన, దోసానకు, నామాలవీసానకు (3-813)
	తిక్కన	:	నమ్మీనమ్మక (శా.స.2.351) ప్రాణాన, మఱాకుము (ఉ.4.70)
	నాచనసోమనాథుడు	:	మోము
	అల్లసాని పెద్దన	:	పొలాన, మీసాలు
	మల్లన	:	కన్నాన, దోసాన
	చేమకూర వేంకటకవి	:	గారానపున్నేన, సుగాన, పొలాన, కొండేనకు
	సారంగుతమ్మయ్య	:	పితాన (1-85)
			కతాన (2-95)

17. అర్ధ తత్సమ రూపాలు :

అర్ధతత్సమ రూపాలు కావ్యాల్లో కన్పిస్తున్నాయి. ఇవి వాడుక భాషా రూపాలు.

ఉదా॥	నన్నెచోడుడు	:	అలుపులు
			చందురుడు
			కలుహారము
			హురుషాశ్రుధారలు
	పాల్కురికి సోమనాథుడు	:	వదుమలదేవి, వాలుమీకేసాడు

18. 'డుఙ్' చేరేటప్పుడు అత్వం ఉత్వం కాని రూపాలు :

డుఙ్' చేరేటప్పుడు అత్వం ఉత్వం కాని రూపాలు వాడుకభాషా రూపాలు గా ప్రసిద్ధి కెక్కాయి.

ఉదా॥	నన్నయ	:	గురుడఁడు	
	న్నెచోడుడు	:	గురుడండు,	
			మరలఁడు	
	నాచనసోమన	:	గురుడండు	(6-32)
	పాల్కురికి సోమనాథుడు	:	బుధుండు	
			విక్రమచోడఁడు	
			కరికాలచోడండు	
	పారంగుతమ్మయ్య	:	రంగఁడు	(4-42)

19. ద్రుత ద్విత్వ రూపాలు :

వాడుక రూపాలైన ద్రుత ద్విత్వ రూపాలు కావ్యాల్లోకి ప్రవేశించాయి.

ఉదా॥	న్నెచోడుడు	:	న్నేల న్నొల్లక	(8-176)
	నాచన సోమనాథుడు	:	తలంచెన్నటా	(2-192)
	పోతన	:	సర్వమున్నతని	

20. శ్నేత్తా వాచక రూపాలు :

శ్నేత్తా వాచక సంబంధమైన సంధిలో వాడుకభాషా రూపాలు కన్పిస్తున్నాయి.

ఉదా॥	మంచెన	:	మంచి, అన్న	
	పాల్కురికి సోమనాథుడు	:	నందెన్న	(4-149)
			నందెన్న	(5-975)
				(బసవపురాణం)

21. క్వార్థకేకార సంధులు :

క్వార్థక ఇకార సంధులు వాడుక భాషలో నుంచి కావ్యాల్లోకి ప్రవేశించాయి.

ఉదా॥	న్నెచోడుడు	:	పొంగలుగెడు	(11-72)
	పాల్కురికి సోమనాథుడు	:	బల్సీడె, పొంచుండు, వెలయుండు	
	తిక్కన	:	వెలయిట్లు	(4-5-88)
			పట్టీకని	(2-93)
	ఎర్రన	:	పట్టీక (హరివంశం-6-327)	
	నాచన సోమనాథుడు	:	అందిచ్చె	(1-143)
			ఎత్తి ఎత్తేసె	(1-9)

శ్రీనాథుడు	:	లండిక	(కాశీ ఖండం)
శ్రీకృష్ణదేవరాయలు	:	లండించు	(2-22)
		లండీవ్	(6-25)
మల్లన	:	ఎఱిగెఱిగి	(2-23)
సారంగు తమ్మయ్య	:	పలువందలకి	(2-100)
		బదిగుండిన	(4-1126)
చేమకూర వేంకటకవి	:	పూనిటు	(2-184)
		ఎత్తిటు	(2-227)
		పట్టేటు	(3-14)

22. నామాంతాల 'ఇ' కారానికి సంధి వచ్చిన రూపాలు వాడుక భాషల్లోంచి కావ్యాల్లోకి వెళ్లాయి.

ఉదా॥	న్నెనోడుడు	:	మంచాలపు
	పాల్కురికి సోమనాథుడు	:	కాకలుపూలు
			కంచేడువాడలు
	శ్రీకృష్ణదేవరాయలు	:	మొగలాకు
	మల్లన	:	చేమంతివల

23. తచ్చబ్దవకారానికి లోపం, తత్ పూర్వస్వరం దీర్ఘం :

తచ్చబ్ద 'వ' కారానికి లోపం వచ్చి తత్ పూర్వ స్వదీర్ఘం పొందిన రూపాలు కావ్యాల్లో కన్పిస్తున్నాయి.

ఉదా॥	పాల్కురికి సోమనాథుడు	:	అన్నారు
			ఉన్నారు
			ఉన్నాడు
	తిక్కన	:	కలాడ

24. వర్ణవ్యత్యయం :

వాడుక భాషలో సాధారణంగా వర్ణవ్యత్యయం జరుగుతుంది. దీనికి ''మహాభారతం''లో తిక్కన వాడిన రూపం మంచి ఉదాహరణగా తీసుకోవచ్చు.

ఉదా॥ నవ్వుటాల (తిక్కన-మహాభారతం)

25. తామరకు 'ఆకు' 'పు'గాగమం వచ్చిన రూపాలు :

తామరకు 'ఆకు' పరమైనప్పుడు 'పు'గాగమం వచ్చిన రూపాలు వాడుక భాషలో నుంచి కావ్యాల్లోకి వెళ్లాయి.

ఉదా॥	నాచనసోమనాథుడు	:	తామరపాకు	(3-35)
	జక్కన	:	తామరపాకు	(4-99)
	సారంగు తమ్మయ్య	:	తామరపాకు	(3-88)

26. అన్యదేశ్యాలు :

వాడుక భాషలో వున్న అన్యదేశ్య భాషా పదాలు :

I. వన్నెచోడుడు – కుమార సంభవం అన్యదేశ్యాలు :

i. తమిళ పదాలు :

ఉదా॥	వాయి	(1-29)
	హరుకాదిలి	(2-28)
	వేల గొను	(4-43)
	కుళిరుగొను	(5-149)
	కట్టాయము	(8-177)
	ముడి	(9-13)
	మలరులు	(9-108)
	మొదలైనవి.	

ii. కన్నడ పదాలు :

ఉదా॥	కేనము	(1-49)
	కెలనము	(2-25)
	సేవరించు	(3-7)
	ఉన్నయనము	(3-70)
	కొలదివేళ్ళు	(5-139)

II. తిక్కన : త్రాపు

III. వాచన పోమనాథుడు :

ఉదా॥	త్రాను	(1-175)
	చొప్పి	(4-166)
	మొదలైనవి.	

IV. శ్రీనాథుడు వాడిన అన్యదేశ్యాలు :

ఉదా॥	సురధాణ	(హరవిలాసం-1-22)
	సామాన్లు	(హరవిలాసం-1-28)
	ముదాయించెన్	(హరవిలాసం-3-89)
	దివాణము	(హరవిలాసం-4-9)

కాకితము, గులాము, లాయెత్తు, మసీదు మొదలైనవి.

V. పోతన "భాగవతం"లోని అన్య భాషాపదాలు :

I. కన్నడ పదాలు :

ఉదా॥ కైవారము, జళుకు, దేవర, హెచ్చు, హేరాళము మొదలైనవి.

II. మరాఠీ పదాలు :

ఉదా॥ గొంగడి, చావడి, పురే, భళిభళి, రాహుతులు మొదలైనవి.

VI. వేమన వాడిన అన్యదేశ్యాలు :

గులాము, గుల్లాము, డాబు, తుఱుక, పఠాను, షేకు మొదలైనవి.

VII. అల్లసానిపెద్దన వాడిన అన్యదేశ్యాలు :

ఉదా॥	అసినారు	(మనుచరిత్ర-1-11)
	ఎకరాలు	(మనుచరిత్ర-1-40)
	మండునాలు	(మనుచరిత్ర-1-40)
	తుక్కారము	(మనుచరిత్ర-4-110)
	నకీబులు	(మనుచరిత్ర-5-42)
	పంజాలు	(మనుచరిత్ర-5-44)
	అంచన	(మనుచరిత్ర-5-58)
	బుక్కాము	(మనుచరిత్ర-5-100)
	గ్రాగర	(మనుచరిత్ర-6-31)

మొదలైనవి.

VIII. తెనాలి రామకృష్ణుడు వాడిన అన్యదేశ్యాలు :

ఉదా॥	రాణము	(పాండురంగ-1-109)
	తరటుచేసినన్	(పాండురంగ-1-163)
	అలకన	(పాండురంగ-2-31)
	దివాణము	(పాండురంగ-4-109)

మొదలైనవి.

IX. శ్రీకృష్ణదేవరాయలు వాడిన అన్యదేశ్య పదాలు :

ఉదా॥ ఫౌజీలు దీర్పు, బతీజా సేయు మొదలైనవి

X. పింగళి సూరన వాడిన అన్యదేశ్యాలు :

ఉదా॥	తపిలీమాలు	(కళాపూర్ణోదయం-2-15)
	గిముకాకరకులు	(కళాపూర్ణోదయం-3-195)
	బతిపీ	(కళాపూర్ణోదయం-3-195)
	దిమ్ము	(4-80)
	ఉలుపా	(6-131)

XI. ఇతర గ్రంథాలు :

కొజ్జ	(భోజరాజీయం-4-319)
మ్యాడు	(రామాభ్యుదయం పుట-6)
లూటి	(రామాభ్యుదయం పుట-7)
మణ్ణాన, పాణ్ణాన	(శ్రీకాహస్తీశ్వర మాహాత్మ్యం - ధూర్జటి)
ఈబిడారు మృగీమద	
శ్రీబిడారు	(విజయవిలాసం - చేమకూర వేంకటకవి)
టోపి	(దూబగుంట నారాయణకవి - పంచతంత్రం 2-30)
శాలువ	(శుకసప్తతి - 4-27)
తలారికి	(శుకసప్తతి-4-20)
మలతాను	(మేమువ - ఆంధ్ర సాంఘిక చరిత్ర - పుట-397)
గంజాయి	(చాటుపద్య మణిమంజరి - ఆడిదము)
గుండుపొక్కా	(మారకవి - పుట-170)
ఝూరీలు	(పింపోద్రి నారసింహ శతకం)
తాజీములు	(భల్లా పేరకవి - భద్రగిరి శతకం - పుట-389)
శిరస్తా	(పదాల పారంగపాణి - వేణుగోపాల శతకం - పుట-406)
వకీలు	(పదాల పారంగపాణి-వేణుగోపాల శతకం-పుట-406)
కురాసాని	(ద్విపద రఘునాథాభ్యుదయం - పు-51)
ఫైజు	(రఘునాథాభ్యుదయ యుష్మగావము - పుట-41)

సజాలు	(చంద్రికా పరిణయం - పుట-3-58)
జాఫరా	(హంసవింశతి-1-240)
బజారు	(హంసవింశతి-2-153)
సిస్తుగ	(హంసవింశతి-5-25)
ఖుశాలు	(హంసవింశతి-5-182)
సెబాసు, ఖూబు	(హంసవింశతి-5-201)
నేజ	(రాఘవాభ్యుదయం-4-15)
జరుబాబు	(రాఘవాభ్యుదయం-4-181)
ఫిరంగీలు	(అహల్యా సంక్రందనం-2-95)
జాలుము	(రాధికా సాంత్వనం-110)
నకాసిగుడారు	(సత్యభామా సాంత్వనం-3-4)

ఈవిధంగా 11వ శతాబ్దం నుంచి కావ్యాల్లో వాడుక భాషా రూపాలు ప్రయోగించబడ్డాయి. చివరకు వాడుకభాషలోనే కావ్యాలు రచించబడ్డాయి. ఈ పరిణామం హర్షించదగ్గది. ఈనాడు అన్ని ప్రక్రియల్లోనూ వాడుక భాషలోనే రచనలు వస్తున్నాయి. సమాజంలో కూడా వాడుకభాష వుపయోగించి రాస్తే రచయితలకు, కవులకు గౌరవ మర్యాదలు ఇస్తున్నారు. ఇది చెప్పుకోదగ్గ భాషా పరిణామం.

27. వ్యావహారిక భాషా పరిణామం

''దేశభక్తి అంటే మా దృష్టిలో భాషమీద
అభిమానమే. మాట్లాడుతున్న భాషను
కాదని, మృత భాషను పూజించటం
ఎలాంటిదంటే, ఆకలితో మాడి చస్తున్న
సాటిమనిషికి అన్నం పెట్టకుండా,
చనిపోయిన వారి పేరుతో బ్రాహ్మణులకి
శ్రాద్ధ భోజనం పెట్టడం లాంటింది''.

– *గిడుగు వేంకటరామమూర్తి*

వ్యావహారిక భాష అనగానే మనకు గుర్తుకు వచ్చేది గిడుగు రామమూర్తి పంతులు (29-08-1863 - 22-01-1940) గారు. సాహితీ వ్యాసాంగంలోనూ, నూతన విద్యారంగంలోనూ, గ్రాంధిక భాషను వాడకుండా వ్యావహారిక భాషను వాడాలన్న మహోద్యమానికి తమ జీవితాన్ని అంకితం చేసిన ధన్యజీవి గిడుగువారు. వాడుక భాషోద్యమానికి సారథ్యం వహించిన మహానుభావుడు ఆయన. ప్రారంభంలో రామమూర్తి గారు సంప్రదాయ పండితులతో, గ్రాంధిక భాషావాదులతో ఎన్నో తగాదాలు పడ్డారు. అవమానాలు భరించారు. వాడుక భాషలోనే ప్రజల వ్యవహారాలన్నీ జరగాలనేది గిడుగు వారి లక్ష్యం. చివరకు రామమూర్తిగారు తాను అనుకున్న పనిచేసి విజయం సాధించారు. ప్రముఖుల, మన్ననల్ని ప్రశంసల్ని అందుకున్నారు. అందరితో 'శభాష్' అనిపించుకున్నారు. గిడుగువారు 'పిడుగు' అయ్యారు.

1. భాష :

సకల జీవరాశిలోనూ మానవుడొక్కడే తన భావాల్ని వాగ్రూపంలో వ్యక్తం చేయగలడు. మానవుడు తన మనస్సులోని అభిప్రాయాల్ని బహిర్గతం చేయడానికి ముఖావయవంతో చేసే అర్థవంతమైన ధ్వనుల సముదాయం భాష. ''భాష్'' (To Speak) అనే ధాతువు నుంచి వచ్చిన 'భాష' అనే పదానికి మాట్లాడబడేది అని అర్థం. మనిషికి వున్న ఒక అద్భుతమైన శక్తి మాటలాడటం. మానవుని జంతువు నుంచి వేరుచేసి, అతని మేధాశక్తిని పెంపొందించేది భాష. విశ్వసృష్టిలో మాటలాడ గలిగిన శక్తి వున్న ఏకైక ప్రాణి మానవుడు. భావ వ్యక్తీకరణమే భాష ఆశయం.

2. జీవద్భాష :

'జీవద్భాషకు నియమకారుడు
రచయితే కాని, లాక్షణికుడూ,
వ్యాకరణకర్త కాడు'

– *గిడుగు రామమూర్తి*

ఒకరి భావాలు మరొకరికి తెలియచేప్పే విధానం భాష. సాధారణంగా భాషలో మార్పులు జరుగుతూ వుంటాయి. మార్పులు జరగడం భాష యొక్క సహజలక్షణం. మార్పు అనేది ప్రపంచంలోని ప్రతీ భాషలోనూ వుంటుంది. వివిధ రంగాల్లో ఎప్పటి కప్పుడు చాలా పరిణామాలు జరుగుతూ వుంటాయి. ఇదేవిధంగా భాషలో కూడా పరిణామాలు మన్తూ వుంటాయి. ఈ పరిణామా లన్నింటినీ స్వీకరిస్తూ సమకాలీన సమాజానికి అనుగుణంగా అర్థం పట్టేది జీవద్భాష.

3. 20వ శతాబ్దంలో భాషావాదాలు :

ఇరవయ్యో శతాబ్దపు ప్రథమ దశాబ్దంలో వ్యావహారిక భాషోద్యమం తలెత్తింది. ఈ శతాబ్దంలో గ్రాంధికభాష, వ్యావహారిక భాష అనే రెండు భాషా భేదాలు చోటుచేసుకున్నాయి. ఈ రెండు భాషావాదాలు తీవ్ర వాదోపవాదానికి దారి తీశాయి. కావ్యభాష మారదని, దానిని మార్చరాదని, గ్రాంధిక భాషావాదుల వాదం. భాష ఎప్పటికప్పుడు మారుతుంటుందని, శిష్టవ్యవహారంలో వున్న భాషనే అంటే ప్రజల వాడుకభాషనే వాడాలని వ్యావహారిక భాషావాదుల వాదం. ఈ విషయంలో ఆంధ్రదేశంలో పండితులు రెండుగా చీలిపోయారు. ఎవరి వాదాన్ని వాళ్ళు బలపరిచారు.

వ్యావహారిక పదజాలం ఉదాత్త విషయాల్ని తెలపడానికి పనికి రాదని గ్రాంధిక వాదులు వాదించారు. వ్యావహారిక భాషావాదులు దీనిని తీవ్రంగా ఖండించారు. వ్యావహారిక భాషా వికాసానికి నవ్య కవిత్వోద్యమం కూడా చాలా వరకు దోహదపడింది. ఖండకావ్యాలు, నవలలు, రావడంతో ఆధునిక సాహిత్యంపై వ్యావహారిక భాషా ప్రభావం బాగా పడింది. గేయ రచయితలందరూ వ్యావహారిక భాషవైపు మొగ్గుచూపారు. విద్యార్థులు తమ అభిప్రాయాల్ని, తెలియజేయడానికి వ్యావహారిక భాషే ఎక్కువగా వుపయోగపడుతుందని వ్యావహారిక భాషావాదులు వాదించారు. పూర్వం వున్న లక్షణ గ్రంథాల్ని కానీ, వ్యాకరణ గ్రంధాల్ని కానీ, తూలనాడడం వ్యావహారిక భాషావాదుల అభిమతం కాదు. ఒక భావాన్ని తెలియజేయడానికి కాలానుగుణంగా భాషలో మార్పులు వస్తాయని వారి వాదం. ఆంధ్రప్రదేశ్‌లో అన్ని రంగాల్లో వాడుక భాషను వాడాలన్నది వీరి అభిప్రాయం.

కావ్యభాషకూ, వ్యావహారిక భాషకూ చాలా తేడా వుంది. కావ్య భాష కొన్ని లక్షణాలకీ, నియమాలకీ కట్టుబడి వుంటుంది. వ్యావహారిక భాష జీవనదివలె, నిత్యం మార్పుకు లోనవుతుంది. గ్రాంధిక భాషావాదులు ఈ విషయాల్ని గుర్తించాలి. 20వ శతాబ్దంలో భాషా వాదోపవాదాలకు తన జీవితాన్ని త్యాగం చేసిన మహోన్నతుడు గిడుగు వేంకట రామమూర్తి గారు. తెలుగు భాషా సాహిత్యాలకు కొత్త ఒరవడిని దిద్దిన ఆదర్శమూర్తి ఆయన.

4. వ్యావహారిక భాష – నిర్వచనం :

వాగ్వ్యవహారంలో వుండి, కావ్యాల్లో లేఖన రూపంలో లేని భాషా రూపాల్ని 'వ్యావహారికం' అని అంటారు. నేడు వాగ్వ్యవహార, లిఖిత వ్యవహారాలు రెండూ కలిగిన భాష 'వ్యావహారిక భాష'.

5. గ్రాంథిక భాష – నిర్వచనం :

గ్రంథస్థమైనదంతా 'గ్రాంధికం'. నన్నయ నుంచి చిన్నయసూరి వరకు కావ్యరచనలో ఉపయుక్తమైన భాషాభేదమే 'గ్రాంధిక భాష' అని పండితులు భావించారు.

6. వ్యావహారిక భాషోద్యమం – పూర్వ రంగం :

ఆంగ్లేయులు భారతదేశాన్ని సుమారు 200 సంవత్సరాలు పరిపాలించారు. ఆంగ్లేయుల ప్రభావం భారతదేశంలోని అన్ని రంగాలపైన వడింది. ముఖ్యంగా భారతదేశంలోని విద్యారంగంపై ఎక్కువ ప్రభావం కన్పిస్తుంది. ఆంగ్లేయుల ప్రభావం వల్ల సార్వజనికమైన విద్యావిధానం వచ్చింది. 1857లో భారతదేశంలో మద్రాసు, బొంబాయి, కలకత్తా ప్రధాన నగరాల్లో విశ్వవిద్యాలయాలు ఏర్పడ్డాయి. అన్ని వర్గాల ప్రజలు బాగా చదువుకొని, దేశంలోని విద్యావ్యాప్తికి దోహదం చేస్తారని ప్రభుత్వం ఆశించింది. అయితే కథ ఇక్కడ అడ్డం తిరిగింది. దీనికి కారణం ఆంగ్లం పరభాష కావడం వల్ల దేశభాషలోని ప్రాంతీయ భాషలు అభివృద్ధికి నోచుకోలేదు. ప్రభుత్వం కోరిక నెరవేరలేదు.

1901లో అప్పటి గవర్నర్ జనరల్‌గా వున్న లార్డ్ కర్జన్ సిమ్లాలో ఒక సమావేశాన్ని ఏర్పరచి, విద్యావిషయానికి సంబంధించిన అనేక సమస్యల్ని వివరంగా విపులంగా చర్చించారు. ప్రాథమిక స్థాయి నుంచి విశ్వవిద్యాలయ స్థాయి వరకు పరిష్కరించవలసిన అనేక అంశాల్ని గుర్తించి, ఆ సమావేశంలో 150 తీర్మానాల్ని ఆమోదించారు. వీటి ఆధారంగానే భారతదేశంలో 'కర్జన్ విద్యావిధానం' రూపొందింది. మాతృభాషలో వ్యాసరచనల్ని, నిర్బంధంగా పాఠ్యాంశంగా ప్రవేశపెట్టాలనీ, అంతేకాకుండా ఆంగ్లంలో వున్న మంచి మంచి పుస్తకాల్ని ప్రాంతీయ భాషల్లోకి అనువదించాలనీ నిర్ణయించారు. ఇంకా అనువాదకులకు మంచి శిక్షణ ఇవ్వాలనీ కూడా తీర్మానించారు. ప్రభుత్వం ప్రాంతీయ భాషాభివృద్ధికి కంకణం కట్టుకుంది. ప్రాంతీయ భాషాభివృద్ధి భారతదేశానికి ఎంతగానో తోడ్పడింది కూడా.

1903లో ప్రభుత్వం ఒక నిపుణుల సంఘాన్ని నియమించి, భారతీయ భాషలు ఎంతవరకు ప్రగతికిని సాధించాయో చూడమని కోరింది. ఈ సంఘం వారు రెండేళ్ళ పాటు భారతీయ భాషల్ని నిశితంగా పరిశీలించారు. యూరోప్ లో వృద్ధి పొందుతున్న ఆధునిక శాస్త్రపరిజ్ఞానాన్ని భారతీయ భాషల ద్వారా సామాన్య ప్రజానీకానికి అందుబాటులోకి తీసుకురావాలని సిఫార్సు చేసింది. ఈ ప్రాంతీయ భాషాభివృద్ధి కోసం ప్రభుత్వం చాలా మంది అధికారుల్ని నియమించింది. ఇందులో జె.ఏ.ఏట్స్ ఒకరు.

7. వ్యావహారిక భాషా ఉద్యమ ప్రేరకుడు – ఏట్స్ :

1906 ప్రాంతంలో విశాఖపట్నం కేంద్ర స్థానంగా గంజాం, విశాఖపట్నం, గోదావరి జిల్లాలకు పర్యవేక్షణాధికారిగా విద్యావిచారణాధికారిగా జె.ఏ.ఏట్స్ వచ్చారు. ఈయన తెలుగు భాష మీద వున్న మమకారంతో అభిమానంతో తెలుగు భాషను నేర్చుకొన్నారు. తాను నేర్చుకొన్న తెలుగు భాష, పుస్తకాల్లో వున్న తెలుగు భాష, ఒకటి కాదని తెలుసుకున్నాడు. పండితులు తరగతి వెలుపల మాట్లాడే తెలుగు ఒక విధంగానూ, తరగతిగదిలో పండితులు మాట్లాడే తెలుగు వేరుగానూ వుండడం ఏట్స్ గుర్తించాడు. విద్యార్థులు గ్రాంథిక రూపాన్ని అర్థం కాకపోయినా గుడ్డిగా బట్టీ పట్టడం గమనించారు. రాసే భాషకూ, మాట్లాడే భాషకూ లేడా వుండడం సహజమే. అయితే ఈ భేదాలు మరీ ఎక్కువైతే భాషా ప్రయోగ వ్యవస్థలో సంక్షోభం వస్తుంది. తెలుగుభాషలోనూ ఇదే జరిగింది.

> ''ఊరి బయట చిన్న చిన్న గుడిసెలే, కడజాతి వాళ్ళ బడులు. అక్కడే వాళ్లు అక్షరాలు నేర్చుకోవాలి. వాళ్ళకు లేని అణాలు లెక్కపెట్టడానికి కూడా గ్రాంథిక భాషే నేర్పుతున్నారు. గొప్ప కులాల్లో సైతం చదువుకోని వాళ్ళు గానీ, చదువుకున్న వాళ్ళు గానీ ఎన్నడూ వాడని భాష ఆ కడ జాతి వాళ్ళకు ఎందుకు నేర్పుతున్నారో నాకు అర్థం కాదు. వాళ్ళకు నేర్పడానికి ఆధునిక భాష పనికిరాదా?'' అని ఏట్స్ అంటాడు

ఇలాంటిస్థితి ప్రపంచంలో ఎక్కడా లేదని తెలుసుకున్నాడు. ఈ విషయం అర్థంకాక ఏట్స్ దొర విశాఖపట్నంలోని మిసెస్ ఎ.వి.యన్.కళాశాల ప్రిన్సిపాల్ అయిన పి.టి.శ్రీనివాస అయ్యంగారి దగ్గరికి వెళ్ళాడు. శ్రీనివాస అయ్యంగారికి తెలుగుభాష మీద పట్టు వుంది. తాను చెప్పవలసిందంతా ఏట్స్ దొర గారికి చెప్పాడు. అంతేకాక నాకంటే ఎక్కువ పాండిత్యం గలవారు ఇద్దరున్నారు వారిని అడిగితే ఇంకా కొన్ని విషయాలు తెలుస్తాయని మంచి సలహా ఇచ్చారు. ఆ ఇద్దరిలో ఒకరు విజయనగరంలో వున్న గురజాడ అప్పారావు గారు. రెండో వ్యక్తి పర్లాకిమిడిలో వున్న గిడుగు రామమూర్తిపంతులు గారు. ఏట్స్ వీళ్ళిద్దరికని కలుసుకున్నాడు. ఏట్స్‌కు గ్రాంథిక, వ్యావహారిక భాషలపై వున్న అనుమానాలు పూర్తిగా తీరాయి.

ఏచ్.ఎస్ దొరగారు ప్రతి ఏడూ ఉపాధ్యాయ వార్షిక సమావేశాలు ఏర్పాటు చేసి బోధనా పద్ధతుల్ని గూర్చి, పెద్దపెద్ద వాళ్ళ చేత ఉపన్యాసాలు ఇప్పించేవారు. 1907 మొదలు 1910 వరకు ఈ విధంగా జరిగిన ఉపాధ్యాయ వార్షిక సమావేశాల్లో గిడుగు రామమూర్తి పంతులుగారు 'జీవద్భాష' ప్రాశస్త్యాన్ని వివరిస్తూ పాఠశాలల్లో విద్యార్థులకు బోధనాభాషగా శిష్టవ్యవహారికం ఎందుకు వుండాలో అనేక ఉపపత్తులతో నిరూపిస్తూ ప్రసంగం చేశారు. సంప్రదాయ పండితులకు గిడుగు వారు వాడుక భాష గూర్చి ఉపన్యాసాలు ఇవ్వడం ఇష్టం లేదు. గ్రాంధిక భాషా వాదులు చాలా బాధకు గురయ్యారు కూడా. కనీసం ఇంగ్లీషు వాడికి వున్న లోకజ్ఞానం కూడా మన గ్రాంధిక భాషావాదులకు లేదు. రాదు కూడా. ఇది విచారించదగ్గ విషయం. ఈవిధంగా 1910, 1911 సంవత్సరాల్లోనే వ్యావహారిక భాషోద్యమానికి పూర్వరంగం సిద్ధమైంది.

8. వ్యావహారిక భాష – గిడుగు వారి కృషి :

''గిడుగు వేంకట రామమూర్తి పంతులుగారు సామాన్య ఎత్తు.
అది గిడుగు కాదు పిడుగు అన్నట్టుంటారు. ఆయనకుండే
పట్టుదల అంతా మొహం మీదే కనిపిస్తుంది. ఎరుపు ఛాయ,
తలపాగా, కోటు, పంచె అన్నీ తెల్లటివే ధరించేవారు''.

– టేకుమళ్ళ కామేశ్వరరావు

"Some are born great
Some achieve greatness, and
Some have greatness thrust upon them".

– షేక్స్‌పియర్

పుట్టుకతోనే కొందరు గొప్పవారుగా పుడతారు. మరికొందరికి పరిస్థితులు ప్రభావం వల్ల గొప్పవారు అవుతారు. కొందరు స్వయంకృషి చేత జీవితంలో గొప్పతనం సాధిస్తారు.

గిడుగు వారు స్వయంకృషి చేతనే మహానుభావుడయ్యాడు. అప్పటి పరిస్థితులు కూడా ఆయనకు అనుకూలించాయనే చెప్పాలి. మహాపురుషులు తమ సమకాలీనుల మీద తమ ప్రభావం చూపుతారు. అంతేకాదు తర్వాత తరాల మీద కూడా వారి ప్రభావం బాగా కన్పిస్తుంది. దీనికి మంచి ఉదాహరణ గిడుగు రామమూర్తి గారు.

గిడుగు రామమూర్తిగారి ప్రభావం ఆయన సమకాలీనుల్లో ప్రముఖుల మీద పడింది. కందుకూరి వీరేశలింగం, గురజాడ అప్పారావు, పి.టి.శ్రీనివాస అయ్యంగారు, సీమముప్పల్లి రామయ్యపంతులు, పైడి భుంబం చిన్నపంతులు, బుల్లా పార్వతీశం పంతులు, వింధ్య

చెరువు పోలయ్య, పర్లాకిమిడి యువరాజా శ్రీచంద్ర మహారాజా, కన్నెపల్లి లక్ష్మీనరసింహం, చాగంటి సాంబశివరావు, బుల్లా శేషగిరిరావు, పారనంది జగన్నాధస్వామి, చిలుకూరి నారాయణరావు లాంటి ఎందరో ప్రముఖులు గిడుగు వారి ప్రభావానికి లోనైనవారే.

గిడుగువారికి గ్రాంధిక భాషపై ద్వేషం కానీ, చిన్న చూపుకానీ లేదు. గ్రాంధిక భాష పరిమితులు, ప్రయోజనాలు వేరులనీ, ఎప్పటికప్పుడు భాష మారుతుందనీ దానికి అనుగుణంగా వ్యావహారిక భాష వుంటుందనీ నొక్కి వక్కాణించాడు. చదువు, సంధ్యలూ అన్నీ వ్యావహారిక భాషలో కొనసాగాలన్నది గిడుగు వారి వాదన.(''వ్యావహారిక భాష తల్లి వలె నాకు ప్రేమ పాత్రం. ప్రాచీనాంధ్ర భాష మూలపుటమ్మ వలె నాకు పూజ్యురాలు'' అని రామమూర్తి గారు పేర్కొన్నారు.)

(స్కూళ్ళ ఇన్స్పెక్టరైన జె.ఏ.ఏట్స్‌తో పరిచయం, పి.టి.శ్రీనివాస అయ్యంగారు అనే ప్రిన్సిపాల్‌తో స్నేహం, గురజాడ అప్పారావుతో వున్న సాన్నిహిత్యం, రామమూర్తిగారిని ఉద్యమ నాయకుడిగా తీర్చిదిద్దాయి. ఆ స్ఫూర్తితో వ్యావహారిక భాషోద్యమాన్ని 1910 నుంచి 1914 దాకా కొనసాగించారు.)

(గిడుగు రామమూర్తి గారి వాదంలో సిద్ధాంత రీత్యా ముఖ్యమైన విశేషాలు నాలుగు వున్నాయని 'వ్యావహారిక భాషా వికాసం'లో డా.బూదరాజు రాధాకృష్ణ ఇలా చెప్పారు. అవి ఇవి :

1. విద్యా విషయాలు ఇప్పుడు మునుపటిలాగా, ఏ కొందరికో పరిమితం కావు. కాబట్టి సామూహిక విద్యా సౌకర్యాలకు కావ్యభాష ఉపయోగించదు. ఆధునిక శాస్త్రీయ బోధకు ఆధునిక భాషా రూపమే కానీ, ప్రాచీన కావ్య భాష పనికి రాదు. అందువల్ల బోధనా మాధ్యమంగా, రచనా మాధ్యమంగా, శిష్టవ్యవహారమే ఉండాలి.
2. ప్రత్యక్ష పద్ధతిలాంటి ఆధునిక విద్యాబోధన పద్ధతుల్ని అవలంబిస్తే పఠన, పాఠనాల్లో సౌలభ్యం కలుగుతుంది.
3. గ్రాంధిక భాష అనేది కొక్కొండ వేంకట రత్నం పంతులు, కందుకూరి వీరేశలింగం, వేదం వేంకటరాయశాస్త్రి లాంటి మహామహులకే ఒంటబట్ట లేదు. వారిలో వారు అన్యోన్యం నిందించుకుంటున్నప్పుడు సామాన్యులకిది కొరుకుడుపడేది కాదు. ఒకనాటి భాషావిశేషం ఈనాటి వ్యవహారానికి దూరమైంది. కాబట్టి సౌలభ్యదృష్టిలో వ్యావహారికమే ఉపాదేయం.
4. పరంపరాగతంగా చూసినా వ్యావహారిక రచనా సంప్రదాయం ముఖ్యంగా వచన వాఙ్మయంలో కన్పిస్తుండగా చిన్నయసూరి కారణంగా పూర్వ గ్రంధాల్ని పరిష్కరణ, సంస్కరణల పేరిట గ్రాంధీకరించి వికృతీకరించటం జరిగింది. ఇది మన

పూర్వులకు మనమే చేసిన అపచారం. చారిత్రకంగా భాషలో మార్పు రావటం సహజ పరిణామం. కాబట్టి వెయ్యేళ్ళ నాటి కావ్యభాష నేటి శాస్త్ర బోధనకు గానీ, వచన రచనలకు గానీ పనికిరాదు.

విద్యావ్యాప్తి గూర్చి దాని ప్రాధాన్యతను గూర్చి వివరిస్తూ గిడుగువారు –

> ''సంఘంలో నిరక్షరాస్యులు ఎక్కువగా ఉన్నంతకాలం, సంఘం వృద్ధిలోకి రాదు. సౌఖ్యమన్నది సంఘంలోని భాగ్యవంతులు, పెద్దలతో పాటు సామాన్య జనాలు కూడా అనుభవించవలసిందే కాని, తామొక్కరే అనుభవించవలసినది కాదు. ప్రజలలో విద్యావ్యాప్తి వస్తేకాని, సంఘం వృద్ధిలోకి రాదు. మాతృభాషా మాధ్యమంలో అందునా వ్యావహారికంలో బోధన కొనసాగించాలని'' స్పష్టమైన అభిప్రాయం వ్యక్తం చేశారు రామమూర్తిగారు. అంతేకాక ''దేశభాష ద్వారా విద్యను బోధిస్తే కానీ ప్రయోజనం లేదు. శిష్ట జన వ్యావహారిక భాష లోకంలో సదా వినబడుతూ ఉంటుంది. అది జీవితంలో కళకళలాడుతూ ఉంటుంది. గ్రాంధిక భాష గ్రంధాలలో కనబడేదే కాని వినబడేది కాదు ప్రతిమ వంటిదని'')

పేర్కొన్నారు. గ్రాంధిక భాష వల్ల లటు ప్రజలకు కానీ, ఇటు విద్యార్థులకు కానీ ప్రయోజనం లేదు. మీదు మిక్కిలి గ్రాంధిక భాష మహా మహా పండితులకే అర్థంకాదు అని అన్నారు.

> (''గ్రాంధికాంధ్రము పెద్దపెద్ద పండితులకే సరిగా తెలియునప్పుడు అది చిన్న చిన్న బడిపిల్లలకు విధించడము కార్యమవునా కాదా మీరే ఆలోచించండి. లోకంలో ఏదైనా ఒక వృత్తి అవలంబించి బతుకుదామని ఆలోచించి కాస్త చదువూ, వ్రాతా నేర్చుకొని తమకు కావలసిన విషయము బోధించే పుస్తకాలు చదువుకొందామన్న సామాన్యుల చేత దారీ తెన్నూ లేని ఈ గ్రాంధిక భాషలో రచించిన వాచకాలు చదివిస్తే ఏమి ఫలితం వుంటుందని'')

వున్నది వున్నట్లు విడమరిచి చెప్పారు.

వ్యావహారిక భాషోద్యమాన్ని గ్రాంధిక భాషావాదులైన జయంతి రామయ్య పంతులు, కొమర్రాజు వెంకటలక్ష్మణరావు, వేదం వెంకటరాయశాస్త్రి, శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రి,

వావిలికొలను సుబ్బారావు, కాశీభట్ల బ్రహ్మయ్యశాస్త్రి మొదలైనవారు ఎందరో గుడ్డిగా వ్యతిరేకించారు.

గ్రాంథిక భాషావాదుల చేత వచన రచనకు వ్యావహారిక భాషనుపయోగించడం అన్ని విధాలా ఉచితమని ఒప్పించడానికి గిడుగువారు రెండు విధాలైన ఉపపత్తుల్ని చెప్పారు.

1. పూర్వకాలంలో కూడా కావ్యాల్లో తప్ప ఆనాటి కవులూ, పండితులూ, టీకలూ, టిప్పణులూ, వ్యాఖ్యానాలూ, శాసనాలూ మొదలైన వాటిలో ఆ కాలం నాటి తమ వ్యావహారిక భాషనే వాడారని నిరూపించడం. ఇందుకోసం గిడుగువారు ఎన్నో లాఘవత్ర గ్రంథాల్ని పరిశీలించి సాక్ష్యాధారాల్ని సేకరించారు. వీటినే 'బాల కవి శరణ్యం', 'గద్య చింతామణి' లాంటి గ్రంథాల్లో ప్రచురించారు.

2. చిన్నయసూరి వ్యాకరణానికి అనుగుణంగా రచన చేస్తున్నామని చెప్పుకొనే పండితులూ, కవులూ, ఆ భాష తమకు సహజమైంది కానందు వల్ల ఎన్నెన్ని లక్షణ విరుద్ధమైన ప్రయోగాలు చేస్తున్నదీ చూపించడం. తిరుపతి వేంకట కవులు 'రెండు బాసలకు మేమె కవీంద్రులమంచు' గర్వంగా చెప్పుకున్న ఈ కింది పద్యంలోనే గిడుగువారు వ్యాకరణ దోషం వుంది అని ఎత్తి చూపారు.

''దోసమటుం చెరింగియును దుందుడు కొప్పగ పెంచినారమీ
మీసలు రెండు బాసలకు మేమె కవీంద్రుల మంచు తెల్పగా
రోసము కల్గినన్ కవి వరుల్ మము గెల్వుడు, గెల్చిరేని ఈ
మీసలు తీసి మీపదసమీపమునన్ తలలుంచి మ్రొక్కమే?''

ఈ పద్యంలో 'కవివరులు మము గెల్వుడు' అని మధ్యమ పురుష క్రియ వాడి, 'గెల్చితిరేని' అని ఆ తర్వాత కూడా మధ్యమ పురుష క్రియనే వాడడానికి మారుగా 'గెల్చిరేని' అని ప్రథమ పురుష క్రియను వాడడం దోషం అని చెప్పారు.

ఒక్క తిరుపతి వేంకట కవుల రచనలోనే కాదు, ఆనాటి పండితులైన వేదం వేంకట రాయశాస్త్రి లాంటి ఉద్దండుల రచనల్లో కూడా వ్యాకరణ దోషాల్ని గిడుగువారు ఎత్తి చూపించి ప్రముఖుల మన్ననల్ని పొందారు.

రామమూర్తి గారు తాను సేకరించిన అనేక సాక్ష్యాధారాల్ని లాఘవత్ర గ్రంథాల్ని, వెంట తీసుకొని వెళ్ళి, తెలుగుదేశంలోని అన్ని ప్రధాన పట్టణాల్ని సందర్శించి, అక్కడి విద్యాలయాల్లోని ఆచార్యుల్ని, ఇతర పండితుల్ని కలుసుకొని తన వాదాన్ని చాలా విపులంగా చెప్పేవారు. మన పూర్వులు వ్యావహారిక భాషను నిరసించలేదని, సాక్ష్యాధారాలు చూపిస్తూ,

వారితో చాలా చక్కగా చర్చించి తన వాదాన్ని వినిపించే వారు. చర్చానంతరం వారి అభిప్రాయాల్ని లిఖిత పూర్వకంగా రాయించి తీసుకొనేవారు. అలా సేకరించిన వారి అభిప్రాయాల్ని 'తెలుగు' పత్రికలో ముద్రించేవారు.

(ఆధునిక తెలుగు భాషా స్వరూపాలు ఎలా వుంటే బాగుంటుంది అనే అంశం తీసికొని 'ఎ మెమోరాండం ఆన్ మోడరన్ తెలుగు ప్రోజ్' అనే గ్రంథం రాశారు. 1914లో గురజాడ అప్పారావు గారు 'డిసెంట్ పత్రం' ప్రకటిస్తే, గిడుగు రామమూర్తి గారు 'నిజమైన సంప్రదాయం' ప్రకటించారు. గిడుగుగారు 1916లో కొవ్వూరులో జరిగిన బ్రహ్మాండమైన పండిత సదస్సులో 'జీవద్భాష' గూర్చి విస్తారంగా వివరించారు. రామమూర్తిగారి ప్రభావంలో చాలా మంది పండితులు వ్యావహారిక భాషలో మంచి మంచి గ్రంథాలు, వ్యాసాలు రాశారు.

> ''మనకు తెలిసినంతవరకు భారతీయుల్లో కానీ,
> యూరోపియనుల్లో కానీ, తెలుగుభాషను వైజ్ఞానిక నేపథ్యంతో
> పరిశోధించాడని చెప్పగల ఒక్క పండితుడూ లేడు. అలా
> చెప్పగలిగినవాడు గిడుగురామమూర్తి పంతులు గారొక్కడే.
> శాస్త్రీయ పద్ధతుల్లో భాషా విశ్లేషణ చెయ్యడానికి బహుకాలంగా
> శ్రమించిన పండితుడు ఆయన తప్పా మరొకడు లేడు''

అని నొక్కివక్కాణించారు గురజాడ వారు.)

అంచేతనే 1912లో గురజాడ అప్పారావు గారు ఆంధ్రవిశ్వకళాపరిషత్‌కు ఒక లేఖ రాస్తూ రామమూర్తి గారిని 'రీడర్'గా నియమించాలని కోరారు. ఆ పని జరగలేదు. ఇందులో కూడా రాజకీయాలు చోటు చేసుకున్నాయి. సంప్రదాయ పండితులు గ్రాంధిక వాదులు గిడుగువారిని విశ్వవిద్యాలయంలోకి రానివ్వలేదు. ఎందుకంటే సంప్రదాయ పండితుల ఆగడాలు రామమూర్తిగారు సాగనివ్వరు. రామమూర్తి గారు అన్నా, వ్యావహారిక భాష అన్నా, గ్రాంధిక భాషావాదులకు భయం. గిడుగు అంటే వాళ్ళకు సింహస్వప్నం.(రామమూర్తి గారు ఏది రాసినా, ఏమి మాటలాడినా, సమగ్రత, స్పష్టత, నిర్దుష్టత, ఋజుత్వం లొణికిసలాడేది. అదే రామమూర్తి గారి ప్రత్యేకత. విశిష్టత కూడా.)

9. వ్యావహారిక భాషావాదులు రాసిన గ్రంథాలు, వ్యాసాలు :

★ సెట్టి లక్ష్మీనరసింహం గారు 'గ్రీకు పురాణ కథలు' అనే కథల్ని సరళ గ్రాంధిక భాషలో రాశారు. ఈ గ్రంథాన్ని స్కూల్ ఫైనల్ క్లాసుకి పాఠ్య గ్రంథంగా నిర్ణయించారు. గ్రాంధిక భాషావాదులు ఈ గ్రంథం పాఠ్యగ్రంథంగా నిర్ణయించడంపై తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారు.

★ పి.టి.శ్రీనివాస అయ్యంగారి 'బీజగణితం' వ్యావహారిక భాషలో సాగింది. ఈ గ్రంథం కూడా పాఠ్య గ్రంథంగా నిర్ణయించబడింది.

★ వేదం వేంకటాచలమయ్యగారు రాసిన 'విధిలేక వైద్యుడు' వ్యావహారిక రచన.

★ 1912లో 'మెమొరాండమ్ ఆన్ మోడర్న్ తెలుగు ప్రోజ్' అనే పేరుతో గిడుగువారు ప్రభుత్వానికి ఒక పత్రం అందచేశారు. తర్వాత 1913లో ఈ పత్రాన్ని పుస్తకరూపంలో ప్రచురించి పండితులకు పంచిపెట్టారు. జయంతి రామయ్య పంతులుగారి 'ఏ డిఫెన్స్ ఆఫ్ లిటరరీ తెలుగు' దీనికి సమాధానంగా వెలువడింది.

★ గిడుగు రామమూర్తి పంతులుగారు రాసిన 'నిజమైన సంప్రదాయం' వ్యావహారిక రచన.

★ తాతా సుబ్బరాయశాస్త్రి గారు రాసిన 'ఆంధ్రభాషా సంస్కరణ' అనే గ్రంథం వ్యావహారిక భాషలో నడిచింది. దీనిలో ఆధునిక శిష్ట ప్రయోగాల్ని అనుసరించి తెలుగు వ్యాకరణాల్ని సంస్కరించాలని ఆయన సూచించారు.

★ వజ్ఝల చినసీతారామశాస్త్రి గారు వ్యావహారిక భాషను సమర్థిస్తూ 'ఆంధ్రభాష' అనే వ్యాసం రాశారు.

★ గురజాడ అప్పారావు గారు రాసిన 'కళింగ దేశ చరిత్ర' వ్యావహారిక భాషలో సాగింది.

★ బుఱ్ఱా శేషగిరిరావు రాసిన 'విమర్శాదర్శం' మొదలైనవి. వ్యావహారిక భాషలో సాగాయి.

ప్రభుత్వం మెట్రిక్ బదులు స్కూల్ ఫైనల్ పరీక్షలు, ఎఫ్.ఏ. బదులు రెండేళ్ళ ఇంటర్మీడియట్ ప్రవేశపెట్టింది. ఈ సమయంలో మాతృభాషలో వ్యాసరచనకు, అనువాదానికి ఎన్నుకోవలసిన పాఠ్యాంశాల గూర్చి, గ్రాంథిక, వ్యావహారిక భాషా వాదుల మధ్య చాలా గందరగోళం, గొడవలు జరిగాయి. గిడుగువారు తమ సిద్ధాంతాల్ని ఏకరువు పెట్టారు. వ్యావహారిక భాషా గొప్పతనాన్ని, జీవద్భాషా ప్రాముఖ్యాన్ని పునరుద్ఘాటించారు. పి.టి.శ్రీనివాస అయ్యంగారు ''లాంగ్వేజ్ లైఫ్ అండ్ డెత్'' అనే దానిని ప్రచురించారు. రామమూర్తిగారు అధికారులకు, పండితులకు తన వాదాన్ని, తన సిద్ధాంతాన్ని నచ్చచెప్పే విధంగా చెప్పారు.

విశాఖపట్నం మిసెస్. ఎ.వి.యన్.కళాశాల ఆంధ్రోపన్యాసకులు నరసింహంగారు 'గ్రీకు పురాణ కథలు' 'వసంత సేన' అనే గ్రంథాల్ని అర్ధ గ్రాంథిక భాషలో, వ్యావహారిక భాషలో రాశారు(స్కూల్ ఫైనల్ పరీక్షకు 'గ్రీకు పురాణ కథలు' ఉపవాచకంగా

నిర్ణయించారు. ఈ గ్రంథానికి శ్రీనివాస అయ్యంగారు మంచి పీఠికను రాశారు. ఇందులోని గ్రాంథికభాషను 'మాతృభాష' అనీ, ఆధునిక భాషను 'జీవద్భాష' అనీ పేర్కొన్నారు.) దీనిని గ్రాంథిక భాషావాదులు వ్యతిరేకించారు. ఈ గ్రంథం పాఠ్య గ్రంథంగా వుండడానికి వీలులేదని వాదించారు. సంప్రదాయ పండితులు, గ్రాంథికభాషావాదులు సంస్థానాధీశుల్ని, ధనవంతుల్ని, జమిందారుల్ని, పానుభూతివరుల్ని ఆశ్రయించి వ్యావహారిక భాషను వాడకూడదని ఆజ్ఞాపించాలని కోరారు. 'గ్రీకు పురాణ కథలు' పాఠ్యగ్రంథంగా పెట్టడంతో పండిత లోకంలో పెద్ద సంచలనం చెలరేగింది. తెలుగుభాషకు తీవ్రమైన అపచారం జరుగుతోందని గ్రాంథిక భాషావాదులు తెగబాధపడ్డారు. తెలుగు భాష చెడిపోయిందని రోడ్డు మీద పడ్డారు. సభలు, సమావేశాలు జరిపారు. వ్యావహారిక భాషావాదులపై రెచ్చిపోయి అనరాని మాటలు అన్నారు. పండితులు, బట్టీవేట్టి తమకున్న తక్కువ జ్ఞానంతో 'పిడివాదం' చేశారు. చివరకు తమ వాదం తప్పు అని తెలుసుకొని 'చెంపలు' వేసుకొన్నారు.

(విద్యాలయాల్లో ప్రాచీన కావ్యభాషను కాకుండా శిష్ట వ్యావహారిక భాషను వాడాలనీ, ఆ భాషలోనే విద్యార్థులు ప్రశ్నలకు జవాబులు రాసే అవకాశం కల్పించాలనీ, స్కూల్ ఫైనల్, ఇంటర్మీడియెట్ పరీక్షల్లో ఆంగ్లానికి తెలుగు అనువాదాన్ని, వ్యాస రచనకు విద్యార్థులు శిష్ట వ్యావహారిక భాషలోనే రాసే అవకాశం వుండాలనీ, వ్యావహారిక భాషోద్యమం ప్రతిపాదించింది.) గ్రాంథికవాదులు దీనిని తిరస్కరించారు.

గ్రాంథిక, వ్యావహారిక భాషావాదులు ఇద్దరూ ఎవరి వాదాన్ని వారు గొప్పగా చెప్పుతూ, వారి వాదాన్ని బలవరుస్తూ బలంగా వాదించుకునేవారు. చివరకు ప్రభుత్వం ఆదేశం ప్రకారం మద్రాసు విశ్వవిద్యాలయం వారు 1911 సెప్టెంబరు 8వ తేదీన గ్రాంథిక వ్యావహారిక భాషా శైలులు వివాదాన్ని చక్కగా పరిశీలించి విద్యార్థులకు ఏ శైలి మంచిదో ఏ శైలి ఉపయోగపడుతుందో, ఏ శైలి ఉచితమో నిర్ణయించడానికి ఒక సంఘాన్ని నియమించారు. ఇందులో ఒక తటస్థ అధ్యక్షుడు, నలుగురు గ్రాంథిక భాషావాదులు, నలుగురు వ్యావహారిక భాషావాదులు వున్నారు. 'కాంపోజిషన్ కమిటీ సంఘానికి అధ్యక్షుడు మద్రాసు ప్రెసిడెన్సీ కళాశాల అధ్యాపకుడు రంగాచార్యులు గారు. గ్రాంథికవాదుల తరుపున జయంతి రామయ్య పంతులు, వేదం వేంకటరాయశాస్త్రి, వావిలికొలను సుబ్బారావు, కొమర్రాజు లక్ష్మణరావులూ, వ్యావహారిక భాషావాదుల తరపున గిడుగు రామ్మూర్తి, గురజాడ అప్పారావు, బుఱ్ఱా శేషగిరిరావు, పి.టి.శ్రీనివాస అయ్యంగార్లు ఆ కమిటీలో సభ్యులుగా వున్నారు.

వీరందరూ అనేక సమావేశాలు జరిపి చివరకు ఆ కమిటీ వాడుకలో వున్న పదాల్ని, క్రియారూపాల్ని, సవరూపాల్ని, విభక్తి రూపాల్ని, విద్యార్థులు వ్యాసరచనలో

వుపయోగించవచ్చునని తన నివేదికలో పేర్కొన్నారు. వాడుకలో వున్న ఎలాంటి పదాల్ని, సమాసాల్ని, క్రియారూపాల్ని, విభక్తుల్ని, వాడవచ్చునో వివరిస్తే అలాంటి కొన్ని పదాల పట్టికల్ని కూడా ఆ నివేదికకు అనుబంధంగా ఆ కమిటీ చేర్చింది. చివరకు వ్యావహారిక భాషావాదులు విజయం సాధించారు. గిడుగువారు 'పిడుగు' అయ్యారు. ఈ పరిణామం చూసి గ్రాంథికవాదులు చాలా బాధపడ్డారు. ప్రాచీన కావ్య భాషాభిమానులు, సంప్రదాయ పండితులు అందరూ ఏకమయ్యారు. వ్యావహారిక భాషావాదుల్ని అడ్డుకోవడానికి తమ శక్తి యుక్తుల్ని, బలాన్ని, ధనాన్ని, ధారపోశారు. గ్రాంథిక భాషావాదుల్ని బలపర్చడం కోసం 'ఆంధ్ర సాహిత్య పరిషత్తు'ను స్థాపించారు. శిష్ట వ్యావహారిక వాదాల్ని చాలా తీవ్రంగా నిరసించారు. ఈ విషయంలో గ్రాంథికవాదులు చేయరాని పనులు కూడా చేశారు. మంచి చెడ్డలు మరచిపోయారు. నీతి, నియమాలకు తిలోదకాలిచ్చారు.

గ్రాంథిక వాదులు కవుల్ని, పండితుల్ని, రచయితల్ని కలుసుకొని, అందరినీ కలుపుకొని ప్రతీ ఊరూ తిరిగి, సభలు సమావేశాలు జరిపి, చివరకు సంతకాలు సేకరించి ఒక మహోద్యమంగా నడిపారు. ప్రభుత్వానికి ఒక నివేదికను సమర్పించారు. పాత నివేదిక పట్ల తీవ్ర అసమ్మతిని తెలియజేశారు. వ్యావహారిక భాషాశైలి విద్యార్థులకు ఏ మాత్రం పనికిరాదనీ, దీనివల్ల విద్యార్థులకు ప్రయోజనం వుండదని వాదించారు. విద్యాశాఖ మీద గ్రాంథిక భాషావాదులు తీవ్రమైన ఒత్తిడి తెచ్చారు.

ఇది ఇలా జరుగుతుండగా మద్రాసు విశ్వవిద్యాలయ వారు నియమించిన ఉపసంఘం వారు తెలుగులో నామ, సర్వనామ, క్రియాపదాల ప్రాచీన, ఆధునిక రూపాల్ని వర్గీకరించడం కోసం ఒక తీర్మానాన్ని ఆమోదించారు. దీనికోసం ముగ్గురు సభ్యుల్ని నియమించారు. ఇందులో వేదం వెంకటరాయ శాస్త్రి, కొమర్రాజు వెంకట లక్ష్మణరావు, గురజాడ అప్పారావు గార్లని సభ్యులుగా నియమించింది. ఈ ముగ్గురిలో ఇద్దరు గ్రాంథిక భాషావాదులు ఒకరు వ్యావహారిక భాషావాది. గురజాడ వారు చెప్పింది వారు పెద్దగా పట్టించు కోలేదు. గురజాడ అప్పారావు గారు ఒంటరి అయ్యారు. వేదం వెంకటరాయ శాస్త్రి, కొమర్రాజు లక్ష్మణరావుగార్లు ఇద్దరూ, స్వార్థంతో వ్యవహరించారు. ఈ పట్టిక తయారీలో వ్యావహారిక రూపాల్ని పెద్దగా పట్టించుకోలేదు. అంతేగాక వ్యావహారిక గ్రాంథికాల్లో సమాన రూపంలో వున్న ఏ రెండు మూడింటినో తప్ప తక్కిన వాటి నన్నింటినీ గ్రాంథిక భాష నుంచి తీసుకొని అవే ఆధునిక రూపాలని గుడ్డిగా వాదించారు. ఈ విధంగా గ్రాంథిక వాదులు ముందు ఆమోదించిన తీర్మానాన్ని తమకు కావలసిన విధంగా అర్థం చెప్పుకొని, వ్యావహారిక భాషావాదాన్ని నీరుకార్చారు. వ్యావహారిక భాషా ప్రయోజనాన్ని భగ్నం చేశారు. చివరకు విద్యాశాఖ వారు చేసేది ఏమి లేక వ్యావహారిక భాష వాడడానికి అనుమతి ఇస్తూ లోగడ

జారీచేసిన జి.ఓ.ను ఉపసంహరించు కుంటూ 1914లో మరో జి.ఓ.ను జారీ చేశారు. గురజాడ అప్పారావు, గిడుగు రామమూర్తి, మొదలైన వ్యావహారిక భాషావాదులు దీనిని తీవ్రంగా ఖండించారు.

గ్రాంథిక భాషావాదుల బలంతో 'కాంపోజిషన్ కమిటీ' నిర్ణయాల్ని తిరగదోడడంతో గ్రాంథిక వాదులదే పైచేయి అయింది. చివరకు గ్రాంథిక భాషావాదులు విజయం సాధించారు. అంతేకాక వీరు రాము అనుకున్న పని జరిగిందని ప్రభుత్వానికి కృతజ్ఞతలు చెప్పారు కూడా. ఈ సమయంలో వడ్డాది సుబ్బరాయ కవి లాంటి వారు 'జయంతి రామయ్యోక్తి గెలిచె' అని అన్నారు. పానుగంటి లక్ష్మీనరసింహారావు 'రామమూర్తి ఇంక నీ గంజాం జిల్లాకు గో' (వెళ్ళు) అని అంటూ రామమూర్తి గారిని పరిహాసం చేశారు.

ఇలా జరుగుతుండగా కొందరు రాజకీయ నాయకులు విద్యా విషయాల్లో కూడా రాజకీయ నాయకుల ప్రవేశం వుండాలని వాదించారు. ఈ కారణంగా విశ్వవిద్యాలయం నియమించిన ఉపసంఘంలో రాయలసీమకు ప్రాతినిధ్యం కల్పించారు. కోలాచలం శ్రీనివాసరావు, టి. శంకరలింగం పిళ్ళై, నాగపూడి కుప్పసామయ్య, బారిస్టర్ కె.నుబ్బారెడ్డి గార్ల నియమాకం ఈ విధంగా జరిగిందే. వీరందరూ వ్యావహారిక భాషా వ్యతిరేకులు. అంచేత మెజారిటీ మెంబర్లు గ్రాంథిక భాషనే సపోర్టు చేశారు. ఈ సమయంలో గురజాడ అప్పారావు గారు డిసెంట్ పత్రం (Minute of D'ssent) రాశారు. ఇదేకాలంలో రామమూర్తి గారు "A Memorandum on Modern Telugu Prose" అనే వ్యాసాన్ని, జయంతి రామయ్యగారు "A Defence of Literary Telugu" అనే వ్యాసాన్ని రాశారు.

(వ్యావహారిక భాషా గొప్పతనాన్ని గూర్చి గిడుగువారు చెపుతూ....

> ''స్వభాష స్వగృహం వంటిది'. స్వేచ్ఛగా మనము మన ఇంటిలో వున్న ప్రతి వస్తువు ఎక్కడ ఏ మూల వున్నదో చీకటి లోనైనా తెలుసుకోగలిగినట్లే స్వభాషలో మన అభిప్రాయములు మన ఊహలు స్వేచ్ఛగా తెలియజేయగలము''.

అని వెల్లడించారు. వ్యావహారిక భాష అపరిమిత ప్రయోజనం కలది. నవ్య సాహిత్యం లేకుంటే లోక సంగ్రహం జరగదు. లోకం వృద్ధి పొందదు. ఉత్సాహం తో పనిచేయండి విజయం తప్పదని ఉద్యమాన్ని నడిపిన మహామనిషి ఆదర్శమూర్తి గిడుగు రామమూర్తి పంతులుగారు.)

విద్యాలయాల్లో వ్యావహారిక భాషను బోధనా భాషగా చేయాలనే గిడుగువారి ప్రధాన లక్ష్యం ఆయన జీవితకాలంలో నెరవేరలేదు. మరో వారం రోజుల్లో పనిపోడారు అనగా 1940 జనవరి 15వ తేది సాయంత్రం 5 గంటలకు మద్రాసుకోని 'ప్రజామిత్ర'

కార్యాలయంలో పత్రికా రచయితల్ని సమావేశపరచి గిడుగువారు తమ చివరి సందేశాన్ని తెలియజేశారు. ఈ సభకు తాపీ ధర్మారావు, న్యాపతి నారాయణమూర్తి లాంటి ప్రముఖ పత్రికా సంపాదకులు హాజరయ్యారు. ఆ సభలో విశ్వవిద్యాలయాల వారి చేత, వ్యావహారిక భాషను అంగీకరింపజేసే బాధ్యతను, గిడుగు వారు పత్రికా ప్రతినిధులకు అప్పచెప్పారు. ఈ సభలో రామమూర్తి గారు సుమారు రెండు గంటలపాటు, తక్కువ స్వరంతో ఉపన్యసించారు. తాను ప్రారంభించిన వ్యావహారిక ఉద్యమం ఫలితాన్ని తన జీవితకాలం లో తాను చూడలేకపోతున్నానని విచారాన్ని వ్యక్తం చేశారు.

('ప్రజామిత్ర' ఆఫీసులో 15-1-1940లో తెలుగు లోకానికి 'తుది విన్నపం' చేశారు గిడుగు వారు.

> ''యూనివర్సిటీలున్ను ప్రభుత్వ విద్యాశాఖ వారున్ను మాత్రం ఇంకా అనుగ్రహించలేదు. 25 సంవత్సరములు క్రిందట ఈ రెండు సంస్థల వారున్ను, వాడుక భాష గ్రహించవలెనని చూచినప్పుడు నా వాదం తెలుగువారు గ్రహించలేకపోవడం చేతను, అలజడి ఎక్కువయింది. అందుచేత ఆ సంస్థలు వారు దానిని గ్రహించలేదు. ఇప్పుడు తెలుగువారు నా వాదం గ్రహించినారు కనుక ఆ సంస్థల వారు గ్రహించి ఆమోదించేట్లున్ను, ఆచరణలో పెట్టేటట్లున్ను చేయవలసిన భారం మీది. ఆ పని మీకు అప్పగించి నేను విరమిస్తున్నాను - సెలవు''

అని చివరి ఉపన్యాసం ఇచ్చారు.)

ఈ సభకు హాజరైన సుప్రసిద్ధ పత్రికా సంపాదకులు వ్యావహారిక భాషావాద లక్ష్యాల్ని నూటికి నూరుపాళ్లు విజయవంతం అయ్యేలా చూస్తామని, అంతేకాక దీని కోసం తమ శక్తియుక్తుల్ని, వినియోగించి కృషి చేస్తామని గిడుగు రామమూర్తి గారికి హామీ ఇస్తూ ఒక శపథం చేశారు. అయినప్పటికీ 30 సంవత్సరాల తర్వాత అంటే 1973 సంవత్సరం నాటికి పూర్తిగా ఆంధ్రప్రదేశ్‌లో అన్ని రంగాల్లో వ్యావహారిక భాష వాడడం జరిగింది. 1973 నాటికి అన్ని విశ్వవిద్యాలయాలు వ్యావహారిక భాషను విద్యార్థులు వుపయోగించవచ్చునని తీర్మానించడంతో గిడుగువారు లక్ష్యం సంపూర్ణంగా నెరవేరింది. గిడుగువారు సత్యాన్వేషిగా, వాక్‌యుద్ధాలు చేశారే తప్ప ఆయనకు శత్రువులు ఎవ్వరూ లేరు. ఆయన అందరికీ మంచి మిత్రులు, ఆయన అజాతశత్రువు. సహృదయ సార్వభౌముడు, ఆదర్శమూర్తి.

1955లో మద్రాస్ విశ్వవిద్యాలయంలో 'తెలుగు బోర్డు ఆఫ్ స్టడీస్' వారు వ్యావహారిక భాషా పదప్రయోగాల్ని అంగీకరించారు. 1965 వరకూ ఆంధ్రప్రదేశ్‌లోని

విశ్వవిద్యాలయాలు వ్యావహారిక భాషవైపు చూడనైనా లేదు. ఇది విచారించదగ్గ విషయం. 1965లోనే విశ్వవిద్యాలయ పాఠ్యగ్రంథాల్లోని శైలి వ్యావహారిక భాషలో వుండవచ్చునని భద్రిరాజు కృష్ణమూర్తి గారు అభిప్రాయపడ్డారు. ఈ విషయంలో ఏకాభిప్రాయం కోసం పింగళి లక్ష్మీకాంతం గారి అధ్యక్షతన ఒక సమావేశం జరిగింది. రాను రాను వ్యావహారిక భాష అన్ని రంగాల్లోను చోటు చేసుకుంది. పి.హెచ్.డి. చేసే విద్యార్థులు తమ పరిశోధనా గ్రంథాల్ని వ్యావహారిక భాషలో రాయడానికి శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం వారు 1969లో అనుమతించారు. 1973లో ఆంధ్ర విశ్వకళాపరిషత్‌వారు వ్యావహారిక భాషను ఆమోదించారు. వ్యావహారిక భాషను ఆమోదించే విషయంలో ఆంధ్రప్రదేశ్‌లోని విశ్వవిద్యాలయాలకు 1955వ సంవత్సరంలో మద్రాస్ విశ్వవిద్యాలయం ఆదర్శంగా నిలిచింది.(1911 లో గిడుగు రామమూర్తిగారు ప్రారంభించిన వ్యావహారిక భాషోద్యమం 1973 నాటికి విజయవంతమైంది.) రాష్ట్ర ప్రభుత్వమూ, రాష్ట్రంలోని వివిధ విశ్వవిద్యాలయాల కృషి వల్ల మహోద్యమంగా నడిచిన వ్యావహారిక భాషా వివాదానికి 1973 నాటికి తెరపడింది. మనవు పండితులు, సంప్రదాయ వాదులు, గ్రాంధిక భాషావాదులు ఇక్కడ ఒక విషయం గుర్తుంచుకోవాలి. మార్పును ఎవరు వ్యతిరేకించినా, ఎందరు వ్యతిరేకించినా, కాలప్రవాహాన్ని, భాషా ప్రవాహాన్ని ఎవరూ ఆపలేరు. ఆపడం ఎవరి తరమూ కాదు. గ్రాంధిక భాషావాదులు అజ్ఞానంతో వాదించారు. అది కేవలం ''పిడివాదం'' మాత్రమే. అంచేతనే వారి వాదం కాలప్రవాహంలో కొట్టుకుపోయింది. వాళ్లకూడా తమ వాదం తప్పు అని తెలుసుకొని తలవంచు కున్నారు. చివరకు పశ్చాత్తాప పడ్డారు కూడా.

10. సాహిత్య భాషగా వ్యావహారిక భాష :

అనువాద ఆది కవి నన్నయ మొదలుకొని, నేటి వరకు వచ్చిన తెలుగు సాహిత్య భాషలో క్రమ పరిణామ వికాసాన్ని జాగ్రత్తగా విశ్లేషిస్తే మనకు ఒక విషయం చాలా స్పష్టంగా తెలుస్తుంది. ప్రజలు నిత్యం వ్యవహారాల్లో మాట్లాడుకొనే భాషకు భిన్నంగా దీర్ఘ సమాసాల్తో సంస్కృత పదభూయిష్టంగా తెలుగుభాష ప్రారంభమైంది. మన కావ్యాల్లో కఠినమైన గ్రాంధికభాష చోటుచేసుకుంది. ఒక్క మాటలో చెప్పాలంటే ''గొడ్డు గ్రాంధిక భాష'' కావ్యాల్లో వుంది. ఇలాంటి గ్రాంధిక భాష క్రమక్రమంగా పరళ గ్రాంధిక భాషగా మారింది. తర్వాత ప్రజలు నిత్యం మాటలాడుతున్న వ్యావహారిక భాష చోటుచేసుకుంది.

మొదట వ్యావహారిక భాషను వ్యతిరేకించిన మహామహాపండితులు క్రమక్రమంగా నిజాన్ని నిలకడగా తెలుసుకొని వ్యావహారిక భాషను సమర్థించడం ప్రారంభించారు. అంతేకాకుండా వ్యావహారిక భాషలో రచనలు చేయడం మొదలుపెట్టారు. ఇలా రచనలు చేసినవారిలో మొదట చెప్పుకోదగ్గవారు కందుకూరి వీరేశలింగంగారు. వీరు 1918 నాటికి

గిడుగువారితో అనేక విషయాలు కూలంకషంగా చర్చించి వారి వాదాన్ని ఆమోదించారు. 1919 ఫిబ్రవరి 28వ తేదీన ''వర్తమానాంధ్ర భాషా ప్రవర్తక సమాజానికి అధ్యక్షస్థానం స్వీకరించారు. ఇదేవిధంగా చెళ్ళపిళ్ళ వెంకటశాస్త్రి, అక్కిరాజు ఉమాకాన్తం, మొదలైనవారు వ్యావహారిక భాషను సపోర్టు చేయడమే కాక రచనలు కూడా చేసి ఉద్యమానికి ఊపిరి పోశారు. తాపీ ధర్మారావు గారు గిడుగువారి శిష్యుడు. ప్రారంభంలో ధర్మారావు గారు గ్రాంధికవాది. గిడుగు ప్రభావంతో వ్యావహారికవాది అయ్యారు. వ్యావహారిక భాషలో రచనలు చేశారు.(''జనవాణి'' పత్రికలో వ్యావహారిక భాషను మొట్టమొదట ప్రవేశపెట్టిన ఘనత తాపీ ధర్మారావు గారికి దక్కుతుంది.)(గుడిపాటి వెంకటాచలం, విశ్వనాథ సత్యనారాయణ, అడివి బాపిరాజు, కృష్ణశాస్త్రి, చింతా దీక్షితులు, ముల్లాది రామకృష్ణశాస్త్రి, శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రి, గోపీచంద్ మొదలైనవారు నవలలు, కథలు వ్యాసాలు, చక్కని వ్యావహారిక భాషలో రాసి ప్రజల మెప్పును పొందారు.)

(గురజాడ అప్పారావు గారు మాండలికభాషలో ''కన్యాశుల్కం'' అనే అద్భుతమైన నాటకాన్ని రాశారు. తెలుగు సాహిత్యంలో ఈ నాటకం పెద్ద సంచలనం రేకెత్తించింది. ఈ నాటకంపై విమర్శలు, ప్రతి విమర్శలు వచ్చాయి. ఏది ఏమైనా ప్రజల వాడుక భాషలో నాటకం రాసిన గురజాడ అప్పారావు గారు మొనగాడు. విజయనగరం జిల్లా మాండలికం ఈ నాటకంలో చోటుచేసుకుంది. ''ముత్యాల నరాలు'' ''నీలగిరి పాటలు'' లాంటి రచనల ద్వారా అప్పారావు గారు కవిత్వ భాషగా కూడా వ్యావహారిక భాషకు వున్న శక్తిని నిరూపించారు.)

నండూరి సుబ్బారావు గారు అచ్చమైన గ్రామీణ వాతావరణంతో, చక్కని గ్రామీణ భాషలో ''ఎంకి పాటలు'' రాశారు. ఈ పాటలు కూడా సాహిత్య లోకంలో పెద్ద వివాదాన్ని రేకెత్తించాయి. సుబ్బారావుగారు ఉదాత్త ప్రణయ కావ్యాన్ని అందరికీ అర్థమయ్యేవిధంగా బ్రహ్మాండంగా రాశారు. మాధవపెద్ది గోఖలే, పోరంకి దక్షిణామూర్తి, రావిశాస్త్రి మొదలైనవారు మాండలిక భాషలో నవలలు, కథలు రాసి, వాటికి సాహిత్య భాషా, గౌరవాన్ని తెచ్చిపెట్టారు.

వివిధ విశ్వవిద్యాలయాలు, వ్యావహారిక భాషను చాలా ఆలస్యంగా ఆమోదించాయి. అదైనా చాలాబాధతో. దీనికి కారణం ఆయా విశ్వవిద్యాలయాల్లో ఇప్పటికీ చక్కని వ్యవహారిక భాషలో రాయలేని ఆచార్యులు వున్నారు. ఇది విచారించదగ్గ విషయం. గిడుగువారి ప్రభావంతో పత్రికలు, రేడియోలు, సినిమాలు వ్యావహారిక భాషను ఆమోదించాయి. చాలా మంది రచయితలు, కవులు, తమ గ్రంధాల్ని వ్యావహారిక భాషలో రాశారు. ఒక్క మాటలో చెప్పాలంటే(విశ్వవిద్యాలయాల్లో బోధనా భాష కావడానికి ముందే, వ్యావహారిక భాష తెలుగులో సాహిత్యభాషగా స్థిరపడింది. ఇది హర్షించదగ్గ విషయం.)

11. జాతిని జాగృతి చేసిన గిడుగు వారి 'తెలుగు' :

''చిన్నయసూరి సూత్రముల జిక్కి కృశించి విషాదమొందుతూ
ఉన్న తెనుంగు, శృంఖలములూడి, సుఖంబుగ మేడ మీదగూ
ర్చున్నది, నూత్నకాంతిగనుచున్నది, హాయిగ నేడు నంచరి
స్తున్నది రామమూర్తి విబుధోత్తమ నీశ్రమకున్ ఫలంబుగాన్''

– భోగరాజు నారాయణమూర్తి.

సంపాదకత్వంలో వున్నత శిఖరాలు అధిరోహించిన ప్రముఖ పత్రికా సంపాదకుల్లో గిడుగు రామమూర్తి పంతులుగారు అగ్రగణ్యులు. అద్వితీయులు. తన కలాన్ని కత్తిగా వుపయోగించి ప్రజల్లో నుషైతన్యాన్ని కలిగించి, ''తెలుగు'' పత్రిక ద్వారా తెలుగు దేశంలో సంచలనం సృష్టించిన సుప్రసిద్ధ పత్రికా సంపాదకులు గిడుగువారు.

తాను చెప్పదలచుకున్న భావాల్ని, తాను నమ్మిన సిద్ధాంతాల్ని, సూత్రాల్ని, సాహితీ విలువల్ని, తూ.చ. తప్పకుండా సూటిగా, అరమరికలు లేకుండా, నిక్కచ్చిగా, నిర్మొహమాటంగా, నిర్భయంగా, ప్రచారం చేసిన ఘనత గిడుగు వారికి దక్కుతుంది. కాకారాయుళ్ళకు జేజేలు కొట్టడం కానీ, భజనపరులకు దాసోహం కావడం కానీ ఆయనకు అలవాటులేదు. అసలు ఆయనలో రాజీమనస్తత్వం భూతద్దం పెట్టి వెతికినా కన్పించదు. వున్నది వున్నట్లు ధంకా వగలు కొట్టినట్లు చెప్పడం ఆయనకు వెన్నతో పెట్టిన విద్య.

రచయితగా, పత్రికా రచయితగా, పత్రికా నిర్వాహకులుగా, ఎనలేని పేరు ప్రఖ్యాతులు పొందారు గిడుగువారు. అంతకు మించిన పేరు పత్రికా సంపాదకులుగా గడించారు. తెలుగువారు సగర్వంగా ''మావాడు'' అని చెప్పుకోదగ్గ ఉత్తమ పత్రికా సంపాదకుల్లో గిడుగువారు ఒకరు. ఇలాంటి వాడు ఆంధ్రప్రదేశ్‌లో పుట్టడం తెలుగువారి అదృష్టం.

గంజాం జిల్లాలోని (ఇప్పటి శ్రీకాకుళం జిల్లా) పర్లాకిమిడి నుంచి గిడుగువారి సంపాదకత్వంలో 1919 సెప్టెంబరులో వర్తమానాంధ్ర భాషా ప్రవర్తక సమాజ పక్షాన ''తెలుగు'' అనే మాసపత్రిక వెలువడింది. ఈ పత్రిక బరంపురంలోని వేగుముక్కి ప్రింటింగ్ వర్క్స్‌లో 32 పుటల 1/8 డమ్మీ సైజులో అందంగా ముద్రించబడింది. సంవత్సరం చందా నాలుగు రూపాయలు. వర్తమానాంధ్ర భాషా ప్రవర్తక సమాజసభ్యులకు మూడు రూపాయలకే లభ్యమయ్యేది.

1919 సెప్టెంబరులో ప్రారంభమైన ''తెలుగు'' పత్రిక సంవత్సరంపాటు దిగ్విజయంగా నడిచి 1920 ఆగస్టు నెలతో ఆగిపోయింది. 1919 సెప్టెంబరు, అక్టోబరు, నవంబర్, డిశంబర్ వరకు ప్రతీ నెల క్రమం తప్పకుండా ఈ పత్రిక వెలువడింది. పద్ధతి ప్రకారం ప్రతి నెలా ఒక సంచిక రావాలి. అలా వాలుగు నెలలు మాత్రమే వచ్చాయి.

1920 సంవత్సరం నుంచి జనవరి, ఫిబ్రవరి నెలలు రెండూ కలిసి 5, 6 సంచికలు గానూ, మార్చి – ఏప్రిల్ 7, 8 సంచికలుగానూ, మే – జూన్ 9, 10 సంచికలుగానూ జులై – ఆగస్టు 11, 12 సంచికలుగానూ ముద్రించడం జరిగింది.

''తెలుగు'' పత్రిక ముఖపత్రం పై సరస్వతి బొమ్మ ముద్రించబడింది. దాని దిగువ రాజశేఖరుని ''కావ్యమీమాంస'' లోని శ్లోకం వుంది. దాని కింద

''కవులయుక్తి విశేషమే కావ్యమగును !
భాష ఏదైనా నదియెకావచ్చు గాక!''

అనే సూక్తిని కూడా ముద్రించేవారు.

తెలుగు పత్రికారంగంలో ఈ పత్రిక పుట్టి ఒక మహత్తర అధ్యాయానికి నాంది పలికింది. పత్రికలు అంటే ఇలా వుండాలి సుమా అని చాటి చెప్పింది ఈ పత్రికే. ఆంధ్రదేశంలో అత్యున్నతమైన పత్రికను నడిపిన కీర్తి గిడుగువారికి మిగులుతుంది.

అసలు ''తెలుగు'' పత్రిక ముద్రించడానికి కారణాలు ఏమిటి ? దాని ప్రాముఖ్యం ఏమిటి ? ఇతర పత్రికల వల్ల నెరవేరనిది ఈ పత్రిక ద్వారా పొందదలచిన ప్రయోజనం ఏమిటి ? అనే విషయాల్ని గూర్చి గిడుగు వారు క్లుప్తంగా మొదటి సంచికలోనే తన అభిప్రాయాన్ని కుండబద్దలు కొట్టినట్లు చెప్పడం చెప్పుకోదగ్గ విషయం. అవి ఏమంటే వ్యావహారిక భాష – దాని ప్రవృత్తి, దాని ఉపయోగాలు, దాని గౌరవం, దానిని ఉపేక్షించడం వల్ల దేశానికి కలుగుతున్న నష్టాల్ని విపులంగా వివరించారు.

తమ పత్రిక ధ్యేయాన్ని గూర్చి గిడుగువారు ఇలా చెప్పారు.

''తెలుగువారి విద్య, వారిభాష, వారి సాహిత్యము వీటిని గురించే కాని యితర విషయముల జోలికి మేము పోము. తెలుగువారి విద్యకు ఆటంకములు కాకుండా ఉంటే రాచకార్యములతో గాని, మతములోగాని, జాతితోగాని, మరి దేనితోగాని, మాకు పనిలేదు. భాషా సాహిత్యముల విచారణలోనైనా సత్యమందే మాకు పట్టుదల గాని, వాదుల యెడలను, ప్రతివాదుల యెడలను ద్వేషముండదు. అందరున్ను మిత్రులే. ఇది మా సంకల్పము''.

అని తెలియజేశారు.

''ఇంగ్లీషులో ఇంగ్లీషు, ఫ్రెంచులో ఫ్రెంచి ఎలా ఉన్నాయో, అలాగే తెలుగు దేశములో పెద్దలు నోటను వాడే నేటి తెలుగు

భాషకు సాధ్యమయినంత దగ్గరగా తెలుగు వ్రాత తెచ్చి
నోటిమాటా, చేతి వ్రాతా ఒకదానికొకటి పోషకములుగా చేసి,
రెండింటికి సమముగా ప్రవృత్తి కలిగించి, వ్రాత సార్థకముగాను
సులభముగాను చేసి, తెలుగువారు వ్రాసేదేకాక మాట్లాడేది కూడా
సభ్యభాషే అనే గౌరవము దేశమునకు సంపాదించడమే''

అని ''తెలుగు'' పత్రిక ప్రయోజనాన్ని నొక్కి వక్కాణించారు గిడుగువారు.)

రామమూర్తిగారు అపరిమితమైన భాషాభిమానంతో ఈ పత్రిక పెట్టారు. పర్లాకిమిడి వంటి మారుమూల ప్రాంతం నుంచి ఈ పత్రిక నడపడం గిడుగు వారి ధైర్యసాహసాల్ని మనం కొనియాడవచ్చు.

వ్యావహారిక భాషోద్యమానికి ఆసరాగా ''తెలుగు'' పత్రికను స్థాపించారు. దాని మ్యానిఫెస్టోలో ఎన్నో అంశాలు స్పష్టంగా ప్రకటించారు. అవి ఇవి –

1. తెలుగు మాటల సాధుత్వ, అసాధుత్వాల నిర్ణయం. అసాధువులమకొన్న అనేక శబ్దాలు, సాధువులమకోవడానికి ప్రమాణాలు.
2. నన్నయ భారతంలోని పదాల పట్టిక.
3. తెలుగు పదాల రూపాంతరాలు.
4. సంస్కృత పదాల రూపాంతరాలు
5. అంత్యవర్ణాల్ని బట్టి అకారాంతాదిగా ఏర్పరిచిన తెలుగు మాటల పట్టిక.
6. గ్రంథాల్లో పాఠాంతరాలు.
7. తెలుగు భాషా చరిత్రకు కావలసిన సామగ్రి.
8. నేటి తెలుగుభాషకు లక్షణం ఏర్పరచడానికి కావలసిన సామగ్రి.
9. మనపూర్వులు రాసిన వచన రచనకు ఉదాహరణలు.
10. తెలుగులో చేరిన అన్యదేశ్యాలు.
11. తెలుగు మాటల వ్యుత్పత్తి.
12. తెలుగు నిఘంటువుల్లోని లోపాలు.
13. తెలుగు వ్యాకరణాల్లోని లోపాలు.
14. తెలుగు ఛందస్సు.
15. దేశం, జాతి, వృత్తి మొదలైన వాటి భేదాన్ని బట్టి తెలుగు భాషలో కలిగిన భేదాలు.
16. సర్వజన సామాన్యమైన విషయాలు బోధించే పుస్తకాలు.
17. నేడు తెలుగు గ్రంథాల్లో వాడుతున్న భాష.

18. సార్వత్రిక విమర్శ

19. భాషాతత్త్వం.

20. అన్యదేశ్యాల సారస్వత్వం

21. విద్యార్థి వృద్ధి.

(ఈ పత్రిక సంవత్సరం పాటే నడిచినప్పటికీ భాషా సాహిత్యాలకు ఎనలేని సేవ చేసింది. ముఖ్యంగా వ్యావహారిక భాషోద్యమానికి ఈ పత్రిక చేసిన సేవ నిరుపమానమైంది. ఈ పత్రికలో కేవలం భాషా విషయాలు మాత్రమే చోటుచేసుకున్నాయి. సమీక్షలు, విమర్శలు, కవితలు, నవలలు, కథలు, మొదలైనవి ఏవీ ఇందులో లేవు. గిడుగువారు వ్యావహారిక భాషోద్యమాన్ని తీవ్రతరం చేయడం కోసం ఈ పత్రికను బ్రహ్మాండమైన ఒక వేదికగా వుపయో గించుకున్నారు. అంచేతనే ఈ పత్రికలో భాషా విషయాలు ఎక్కువగా చోటుచేసుకున్నాయి)

గిడుగువారు వేదం వేంకటరాయశాస్త్రి గారిపై రాసిన ''ఆంధ్రపండిత భిషక్కుల భాషా భేషజం' అనే వ్యాసం ఈ పత్రికలోనే మొదట ముద్రించబడింది. ఈ వ్యాసం పండితుల విమర్శకుల ప్రశంసల్ని అందుకొంది.

కొక్కొండ వెంకటరత్నం పంతులు గారి ''ఆంధ్రప్రసన్న రాఘవము'' నాటకంలో వాడిన చన్నులు, గొప్పచన్నులు, గొప్పకొప్పు, పెద్ద పిఱుదులు, బుగ్గలు, చెంపలు, పండ్లు, కాళ్ళు, అది, ఇది, వాడు, వీడు మొదలైన ప్రయోగాల్ని వేదం వెంకటరాయశాస్త్రి గారు, అప్పకవి శాస్త్రాన్ని ఆధారంగా చేసుకొని అసాధువులని అధిక్షేపించారు. తప్పు ప్రయోగాలని నిందించారు. అపరిహార్యాలని విమర్శించారు. చివరకు నిషేధించారు కూడా. గిడుగువారు ''ఆంధ్ర పండిత భిషక్కుల భాషాభేషజం'' అనే వ్యాసంలో వేదం వారిని నిశితంగా విమర్శించి వెంకటరత్నం పంతులుగారి ప్రయోగాలన్నీ సాధువులే అని సోపపత్తికంగా విపులంగా నిరూపించారు.

ఇచ్చి పుచ్చి, విజృంభణమన్ననువు, అంగములన్నిడు, వాఁడుక్కా, నభికులు, వల్ల, గంధము, ఎక్కిడ బడదయ్యెడు, అఱవ తెలుఁగు, భావింపు చున్నాఁడు, ముందు, ఎందుకు అనే ప్రయోగాలు లోకంలో సుప్రసిద్ధమై వుండడమే కాకుండా భాషా స్వభావానుగుణంగా వున్నాయని గిడుగువారు తేటతెల్లం చేశారు. ఈ ప్రయోగాలన్నీ అసాధువులు కావు సాధువులని చాలా తీవ్రంగా ఖండించి అనేక మంది ప్రాచీన కవుల గ్రంధాల్లోని పలు ప్రయోగాల్ని సోపపత్తికంగా వివరించి తన ప్రతిభాపాండిత్యాల్ని ప్రదర్శించి, ప్రముఖపండితుల దగ్గర ''శభాష్'' అనిపించుకున్నాడు. గిడుగు ''పిడుగు'' అయ్యాడు.

గిడుగువారి కుమారుడు గిడుగు వెంకట సీతాపతి గారి వ్యాసాలు కూడా ''తెలుగు'' పత్రికలో ప్రచురించబడ్డాయి. సీతాపతి గారు రాసిన ''నన్నయభట్టు సీసపద్య భేదము'' అనే వ్యాసం 1919 అక్టోబర్ సంచికలోనూ, ''అఖండవడి'' – వ్యాసం మే – జూన్ సంచికలోనూ ముద్రించబడింది. ఈ వ్యాసంలో ''అఖండవడి'' అగ్రాహ్యం కాదు గ్రాహ్యమని నిరూపించారు. వీరు రాసిన ''ఛందో రహస్య దర్పణము'' అనే వ్యాసం కూడా ఈ పత్రికలోనే ముద్రించబడింది.

> ''ఈ పత్రికలో ప్రకటించిన వ్యాసములలోని విషయములు చాలా శ్రమతో విమర్శించి తెలుసుకొన్నవి గాని సాధారణమయినవి కావు. వాటి విలువ వివేకం గలవారు వివుర్శకులు ఎన్నగలరని నమ్ముతున్నాను''.

అని గిడుగువారు అన్నారు.

(వాడుకభాషను వ్యాపించచేయడానికి గిడుగువారు పడరానిపాట్లు పడ్డారు. ఆయన డబ్బు సంపాదించడం కోసం పత్రిక పెట్టలేదు. జాతిని జాగృతి చేయడం కోసం కంకణం కట్టుకున్నారు. అందుకే గిడుగువారు ఇలా అంటారు.

> ''ఈ పత్రిక ప్రకటించుట వల్ల నాకు ధన లాభము ఏమీ కలుగలేదు. కలుగుతుందని ఆశపడలేదు. నష్టముగాదను కొన్నానుగాని, వచ్చినది. ధనవంతుడను కాను గనక దుర్భరముగా వుంటుంది. అయితే నేను చేయాలనుకొన్న భాషాసేవ దేశమునకు ఉపకారమయినదని తెలుసుకొని ధనవంతులయిన దేశాభిమానులు ఎవరయినా తగిన సాయము చేస్తారని ఆశపెట్టుకొని వున్నాను. వ్యావహారిక భాషకు ఉండవలసిన గౌరవము సంపాదించుట ప్రధమ కృత్యముగా ఎంచి, దాని సాధుత్వ సిద్ధాంతము చేయవలసి వచ్చినది. భాషాతత్త్వము, సారస్వతము మొదలయిన విషయములు సవిమర్శముగా విచారించుటకు ప్రయత్నము చేస్తున్నాను''

అని గిడుగువారు తన అభిప్రాయాల్ని తెలియజేశారు.)

ఉత్తమ ఆదర్శాలకు, ఉన్నత ప్రమాణాలకు, విశ్వాసాలకు, లిలోదకాలివ్వక, నష్టిదులకు ఎంతమాత్రం తలవగ్గక, తాను నమ్మిన భావాల్ని, వ్యాప్తి చేయడం కోసం రాజీపడని పరిశోధనాత్మక పత్రికా సంపాదకుడు గిడుగువారు. తెలుగు పత్రికా ప్రపంచంలో గిడుగువారి స్థానం శాశ్వతమైంది. ప్రముఖమైంది. విశిష్టమైంది. విలువైంది కూడా.

గిడుగు వారి సారధ్యం వల్ల, పట్టుదల వల్ల, వ్యావహారిక భాషావాదుల వల్ల, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నియమించిన పింగళి లక్ష్మీకాంతం గారి కమిటీ వల్ల, ఆంధ్ర విశ్వకళాపరిషత్ నియమించిన ఎమ్.ఆర్.అప్పారావు గారి కమిటీ వల్ల, వేంకటేశ్వర విశ్వవిద్యాలయం వారి విద్యావిషయక మండలివల్ల, ఉస్మానియా విశ్వవిద్యాలయం వారి ప్రాచ్య భాషా పండిత పరిషత్ వల్ల, ఇంకా పలువురు రచయితల వల్ల, సుప్రసిద్ధ పత్రికా సంపాదకుల వల్ల, ప్రసిద్ధ ప్రచురణ సంస్థల వల్ల, తెలుగు పత్రికల వల్ల, ఆకాశవాణి వల్ల, సినిమా రంగం వల్ల, అనేక అభ్యుదయ సంఘాల వల్ల, నేడు అన్ని రంగాల్లోనూ, అన్ని విశ్వవిద్యాలయాల్లోనూ, చివరకు చిన్న పిల్లల వాచకాల రచనల్లోనూ వ్యావహారికభాష బాగా చోటుచేసుకుంది. ఈ భాషా పరిణామం హర్షించదగ్గది. ఇంతటి విజయానికి మూలస్తంభమైన వ్యావహారిక భాషోద్యమకర్త మహామేధావి గిడుగు రామమూర్తి పంతులుగారు చిరస్మరణీయులు.

28. మాండలికాలు

భాష వాగ్రూపమైంది. భావ ప్రకటన సాధనాల్లో భాష అతి ముఖ్య మైంది. అత్యంత శక్తిమంతమైంది కూడా. సమాజంలో మానవులు తమ భావాల్ని ఇతరులకు, తెలియజేయడానికీ, ఇతరుల భావాల్ని తాము తెలుసుకోవడానికీ నిత్యం వ్యవహరించే ఉచ్చారణ సాధనమే భాష. ప్రపంచంలో భాషలేని మానవ సమాజం లేదు. ఇంచుమించు ప్రపంచంలో 5000 భాషలు వున్నట్లు భాషాశాస్త్రజ్ఞుల అంచనా. అసలు మానవ సమాజంలో సాంఘిక జీవనం భాషవల్లే సాధ్యపడుతుంది. మనిషి భాషను సహజంగానే నేర్చుకుంటాడు. ఒక వ్యక్తి ఏ భాషా సమాజంలో పుట్టి, పెరిగి, అభివృద్ధి చెందుతాడో ఆ సమాజానికి అనుగుణంగా ఆ భాష అలవడుతుంది. ఆ భాషలోనే తన ప్రతిభా ప్రజ్ఞా పాటవాల్ని చూపిస్తాడు. అయితే ప్రత్యేకమైన అధ్యయనం వల్ల ఇతర భాషల్ని కూడ్గింగా నేర్చుకుంటాడు. సమాజంలో భిన్న సంస్కృతికి చెందినవారు, భిన్న కులాల, మతాల వారు కలిసి మెలిసి జీవిస్తారు. వీళ్ళందరినీ ఒకటిగా చేసే సాంఘిక జీవనంలో సన్నిహితుల్ని చేసేది భాష ఒకటి మాత్రమే.

భాష నిత్యం పరిణామం చెందుతూనే వుంటుంది. భాష సజీవ వ్యవస్థకు చెందింది. కాబట్టి మార్పు అనేది భాషకు సహజం.(ప్రాంతీయ, సామాజిక, చారిత్రక, వృత్తి, కాల భేదాల్ని బట్టి ఒకే భాష విభిన్న రకాలుగా వ్యవహరించ బడితే, ఆ భాషలో మాండలికాలు ఏర్పడతాయి.) ఈవిధమైన మాండలికాలు ప్రపంచ భాషలన్నింటిలోనూ వుంటాయి.

1. మండలమంటే ఏమిటి ?

మండలమంటే దేశ భాగమని అర్థం. ఒకజాతి ప్రజల్నికానీ, సంఘాన్ని కానీ, మండలమని పిలుస్తారు. మండలానికి 'జిల్లా', 'రాశి', 'సమూహం', 'గుంపు' అనే అర్థాలు కూడా వున్నాయి. నిర్ణీత జనసముదాయానికి లేదా పరిమిత వ్యవహార ప్రాంతానికి మండలమని పేరు. 'మండలం' అనేది సంస్కృత పదం.

2. మాండలికమంటే ఏమిటి ?

(మండల సంబంధమైంది మాండలికం. ఒకే భాషకు చెందిన భిన్న భిన్న ప్రాంతాల్లోని భేదాన్ని మాండలికాలుగా పిలుస్తారు. ఒకే భాషకు ప్రజల వ్యవహారంలోనూ, పదాల్లోనూ, వాటి ఉచ్చారణలోనూ, ప్రత్యయాల్లోనూ, పదాల అర్థాల్లోనూ, వ్యాకరణంలోనూ వాక్యరచనలోనూ, భేదాలు వుంటాయి. ఒకే భాషకు వున్న ఇలాంటి భేదాల్ని 'మాండలికాలు' అని అంటారు.)

శబ్దరత్నాకరం, సూర్యరాయాంధ్ర నిఘంటువుల్లో 'మాండలికం' అనే పదం చోటు చేసుకోలేదు. కాబట్టి ఈ పదాన్ని ఆధునిక పదంగా మనం భావించవచ్చు.('మాండలికం'ను వేదం వేంకటరాయశాస్త్రి గారు 'మాండలిక భాష' అని వ్యవహరించారు. గిడుగు రామమూర్తి పంతులు గారు 'మాండలికం', 'మాండలీయక భాష' అని అన్నారు. మొత్తం మీద మాండలిక భాష అంటే నిర్ణీతమైన మండలంలో ప్రధాన భాషలో భాగమై, ఆ భాష కంటే కొంత వేరై వెలుగొందేది. భాష విశాలమైంది. మాండలిక భాష పరిమితమైంది.

భాషా వ్యవహర్తల్లో ఎక్కువ స్థాయిలో వున్నవారి మాండలిక భాషను ''ప్రామాణిక మాండలికం'' (Standard D'alect) అని అంటారు. తక్కువ స్థాయిలో వున్నవారి మాండలిక భాషను ''న్యూనప్రామాణిక మాండలికం'' (Sub-Standard D alect) అని అంటారు.) దీనికి సంబంధించి కొందరు భాషాశాస్త్రవేత్తల అభిప్రాయాలు పరిశీలిద్దాం.

1. హేమనీ :

"Sub divis'ons of a language are referred to as d'alects"

- Historical Linguistics an Introduction, P. 3

'భాషలోని ప్రాంతీయ భేదాల్ని మాండలికాలని' అంటారు.

2. ఆచార్య పి.యస్.సుబ్రమణ్యం :

ఒకే భాషకు ప్రజల వ్యవహారంలో పదాలలోనూ, వాటి ఉచ్చారణలోనూ, ప్రత్యయాలలోనూ, పదాల అర్థాలలోనూ, భేదాలు వుండి ఆ భాషలో రకాలు వుంటాయి. ఒకే భాషకు వున్న ఇలాంటి రకాల్ని ''మాండలికాలు'' (Dialects) అని అంటారు.

– ఆధునిక భాషాశాస్త్ర సిద్ధాంతాలు – పుట 159.

3. మాండలిక భాష – పర్యాయపదాలు :

(మాండలిక భాషకు 'ఉపభాష', 'ప్రాదేశికభాష', 'ప్రాంతీయభాష' అనే పర్యాయపదాలు (Synonyms) కూడా వున్నాయి. మాండలిక భాషను ఆంగ్లంలో 'డైలక్ట్' (D alect) అని అంటారు. భాషలో వుండే ప్రాంతీయమైన భేదాల్ని అధ్యయనం చేయడాన్ని Dialectology అని అంటారు.) ఈ "D'alect" అనే ఆంగ్ల పదం ఫ్రెంచి "Dialecte" అనే పదం నుంచి ఏర్పడింది. ఫ్రెంచి "Dialecte" అనేపదం లాటిన్ "D'alectus" నుండి వచ్చింది. "D'alectus" లాటిన్ పదం "D alektos" అనే గ్రీకు పదం నుంచి వచ్చింది.

4. మాండలిక భాష – పరిశోధన :

పాశ్చాత్య దేశాల్లో ప్రారంభంలో 1881 లో జర్మనీ భాషకు చెందిన భాషా భేదాల్ని గూర్చి జార్జ్ వెంకర్ అనే ప్రముఖ భాషావేత్త మొదటిగా కృషి చేశాడు. అయితే

ఆయన అధ్యయనం శాస్త్రీయ రీతిలో కొనసాగలేదు. పెక్కుమంది భాషావేత్తల కృషి ఫలితంగా 1943 నాటికి విదేశాల్లో మాండలిక భాషలపై విశేష పరిశోధన జరిగింది. తర్వాత మాండలిక పటాలు ప్రకటించ బడ్డాయి.

(ప్రపంచ భాషల్లో మాండలిక భాషా పరిశోధన ఎక్కువగా ఇంగ్లాండులో జరిగింది. భారతదేశంలో మొట్టమొదటిసారిగా మాండలిక పరిశీలన జరిపిన ఘనత కేరళ రాష్ట్రానికి దక్కుతుంది. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లోనూ, ఇతర ప్రాంతాల్లోనూ అన్ని విశ్వవిద్యాలయాల్లోనూ మాండలికాల మీద పరిశోధన జరిగింది. జరుగుతుంది.)

5. మాండలికాలు – ప్రధాన లక్షణాలు :

1. ప్రధాన భాషలో, ప్రామాణిక భాషలో భాగంగా వుండటం.
2. భాషా వ్యవహర్తల మధ్య పరస్పర అవగాహన (Inte l'g bility) కష్టత్వం కోల్పోకుండా వుండడం.
3. పరిమిత ప్రదేశంలో అంటే నిర్ణీత ప్రాంతాల్లో మాత్రమే వ్యవహరించడం.
4. ముద్రించిన ప్రామాణిక సాహిత్యం లేకపోవడం.
5. న్యూనప్రామాణికం (Sub-standard) గా వుండడం.
6. కొన్ని పదాల్లో క్రియారూపాల్లో ప్రాంతీయ వైలక్షణ్యం పాలు ఎక్కువగా వుండడం.
7. పరిసర భాషల్లోని పదాల్ని గ్రహించి, ప్రామాణిక పదాలకు బదులుగా వాడడం.
8. క్రమక్రమంగా ప్రధాన భాషతో అంటే ప్రామాణిక భాషతో దగ్గరకు రావడానికి ప్రయత్నించడం.

6. మాండలికాలు ఏర్పడేతీరు :

(మాండలిక భాషలు ఆవిర్భావానికి కాలక్రమంగా భాషల్లో కలిగే మార్పులు, భాషా వ్యవహర్తలు వలసపోవటం, ప్రధాన కారణాలుగా కన్పిస్తున్నాయి.) మాండలిక భాషలు ప్రదేశాన్ని బట్టి, కాలాన్ని బట్టి ఏవిధంగా ఏర్పడ్డాయో ఇండో- యూరోపియన్ భాషల్ని, ద్రావిడ భాషల్ని పరిశీలించిన తర్వాత మనకు అర్థమవుతుంది.

(మూలభాషల (Proto-Languages) లోని మాండలికత వల్లే భిన్న భాషలు ఏర్పడ్డాయని భాషాశాస్త్రజ్ఞుల అభిప్రాయం. ద్రావిడ భాషా వ్యవహర్తలు క్రీ.పూ. 3000 సంవత్సర కాలం నుంచి ఉత్తర భారతదేశం నుంచి మధ్య భారతదేశానికి తర్వాత దక్షిణ భారతదేశానికి వచ్చారు. మూలద్రావిడ భాషలో ప్రధానంగా ఉత్తర ద్రావిడ భాషలు, మధ్య ద్రావిడ భాషలు, దక్షిణ ద్రావిడ భాషలు అనే మూడు మాండలికాలు ఏర్పడ్డాయి.) ఒకే భాషా కుటుంబానికి చెందిన భాషలైనప్పటికీ ఇద్దరు వ్యక్తుల మధ్య మాట్లాడేటప్పుడు ఏ

మాత్రమూ అవగాహన లేకపోతే వారు మాట్లాడే భాషల్ని భిన్న భాషలు గానే భావించాలి. ఈ రీతిగా ఒకే భాష పలుభాషలుగా మారడానికి అవకాశం వుంది. శబ్దార్థ పరిణామాలు భిన్నభాషల ఆవిర్భావానికి కారణాలయ్యాయి. ఈవిధంగా ఏర్పడిన ఈ కింది ద్రావిడ భాషల్ని చూడండి.

ఎ. ఉత్తర ద్రావిడ భాషలు :

1. బ్రాహుయీ, 2. కురుఖ్, 3. మాల్తో

బి. మధ్య ద్రావిడ భాషలు :

1. తెలుగు, 2. గోండీ, 3. కొండ, 4. పెంగో, 5. మండ, 6. కూయి, 7.కువి, 8. కోలామీ, 9. నాయకీ, 10. పర్జీ, 11. గదబ, 12. ఒల్లారి.

సి. దక్షిణ ద్రావిడ భాషలు :

1. తమిళం, 2. కన్నడం, 3. మలయాళం, 4. కొడగు, 5. తుళు, 6. కోత, 7. తోద, 8. బడగ.

(ఒకే మూలద్రావిడ భాష కాలక్రమేణా మాండలికాలుగా విడివడిన కారణంగా 23 ద్రావిడ భాషలుగా ఏర్పడడం ప్రత్యేక విశేషం.

భాషలో మాండలికాలు ఏర్పడడానికి కొన్ని ప్రధానమైన కారణాలున్నాయి. అవి ఇవి:

1. వ్యవహర్తల సంఖ్య పెరగడం.
2. వ్యవహార ప్రాంతం పెరగడం. వ్యవహార ప్రాంతం విస్తృతి వల్ల భాషా వ్యవహర్తల మధ్య భాషా వైరుధ్యం కలిగి, భిన్న మాండలికాలు ఏర్పడతాయి.
3. మాతృ భాషా ప్రాంతం నుంచి దూరం అవడం.
4. కొత్తగా విస్తరించిన ప్రాంతాల్లో కొత్త భాషలతో కలియడం.
5. నూతన ప్రాంతాల్లోని వాతావరణం, శీతోష్ణస్థిత్యాది పరిస్థితుల్లో భేదాల వల్ల కొత్త భావాల్ని బోధించే పదాల్ని కొత్తగా సృష్టించడం లేక స్థానిక భాషల్లోని పదాల్ని ఆదానం చేసుకోవటం, లేక పాత మాటలనే కొత్త అర్థాలతో వుపయోగించడం మొదలైన ప్రయత్నాల వల్ల కొత్త కొత్త పదాలు ఏర్పడడం.
6. నగరాలు, రాజధానులుగా ఏర్పడడం, ఆ నగర భాష ప్రామాణికం కావడం.
7. ప్రజల విద్యా సంస్కారాదుల్లో భేదం వుండడం.
8. ఒకే భాషా ప్రాంతం రాజకీయంగా భిన్న సీమలుగా విడగొట్టబడడం వల్ల కూడా మాండలికాలు ఏర్పడ్డాయి.

ఉదాహరణకు రాయలసీమ, నర్కారు, తెలంగాణా ప్రాంతాలు.

9. భిన్న వృత్తుల్ని అవలంబిస్తూ వుండడం.

10. వ్యవసాయ, చేనేత, జాలరి, కుమ్మరి, కమ్మరి మొదలైన వృత్తుల వారు వాడుకునే పనిముట్లనూ, చేసే పనులనూ, బోధించే పదాలు ఆయా వృత్తులకూ, ఆయా ప్రాంతాలకూ పరిమితమై వుండడం.

11. బ్రహ్మాండమైన పర్వత శ్రేణులు, నదులు, అడవులు మొదలైనవి రాకపోకలకు ప్రతిబంధకాలై భాషా వ్యవహారంలో భేదాలకు కారణం అవడం.

12. ఆంధ్రదేశానికి పొరుగున వున్న తమిళనాడు, మహారాష్ట్ర, ఒరిస్సా, కర్ణాటక దేశాలతో భౌగోళికమైన సరిహద్దులు స్పష్టంగా లేకపోవడం.

13. ఒకే ప్రాంతంలోని ప్రజలు విభిన్నమైన సాంఘిక, ఆర్థిక పరిస్థితులకు చెందిన వారై వుండడం.

14. ప్రాచీన కాలంలో రాకపోకలకు సరైన సదుపాయాలు లేకపోవడం కారణంగా భాషా వ్యవహర్తల పరస్పర సంబంధాలు సన్నగిల్లి భాషా వ్యవహారంలోని సమరూపత లోపించి మాండలికాలు ఏర్పడతాయి.

15. ఒక ప్రాంతానికి వలసవెళ్ళి, స్థిరపడితే పరిస్థితులకు అనుగుణంగా భాష మారుతుంది. భాషా వ్యవహర్తలు వలస వెళ్ళేటప్పుడు ఆయా ప్రాంతాల్లో వేరే విధంగా వున్న వాతావరణం, జంతువులు, పశువులు, చెట్లు స్వీయ భాషను ప్రభావితం చేస్తే మాండలికాలు ఏర్పడ్డాయి.

16. భాష మార్పుకులోనుకావడం సహజం. భాషలో శబ్దార్థాల మార్పులు చోటుచేసుకుంటాయి. భిన్న ప్రాంతాల ప్రజల భాషలో శబ్దార్థాల పరిణామం చెందిన కారణంగా ఒకే భాషలో భిన్న మాండలికాలు ఏర్పడతాయి.

17. రాజకీయ కారణాల వల్ల కూడా మాండలికాలు ఏర్పడతాయి. నిజాం పాలకుల పరిపాలన వల్ల తెలంగాణా ప్రాంతంలో నసీబు, జమానా, గల్లీ, దోస్తి లాంటి పదాలు చేరడం వల్లే తెలంగాణా మాండలికాలు ఏర్పడ్డాయి.

18. ఇప్పుడు మనకు వున్న రేడియోలు, టి.వి.లు, వార్తాపత్రికలు, సినిమాలు, టెలిఫోన్‌లు మున్నగు ఆధునిక సౌకర్యాలు పూర్వం లేవు. కాబట్టి సమాచారం చేరవేతలోని (Distance) అసౌకర్యాల వల్ల కూడా మాండలికాలు ఏర్పడతాయి.

7. మాండలికాలు – ప్రయోజనాలు :

మాండలికాల వల్ల అనేక ప్రయోజనాలున్నాయి.

1. మాండలికాలు భాషకు సజీవ చిహ్నాలు. జీవభాషకు మార్పులు సహజం. కాబట్టి ఈ మార్పు వల్ల భాషా రూపాన్ని గ్రహించడమే మాండలికాల ప్రత్యేకతగా చెప్పవచ్చు.

2. భాషా స్వరూపాన్నే కాక భాషాచరిత్రను కూడా మాండలికాల వల్ల తెలుసుకోవచ్చు.
3. మాండలిక పరిశోధన వల్ల ప్రత్యేక నిఘంటు నిర్మాణం చేయవచ్చు.
4. ఒకే పదానికి గల ఉచ్చారణ, అర్థభేదాల్ని సులభంగా గుర్తించవచ్చు.
5. ఒక కాలంలో ఏకరూపంగా వున్న పదాలు కాలక్రమంలో భిన్న రూపాలుగా స్థిరపడతాయన్న విషయాన్ని తెలుసుకోవచ్చు.
6. మాండలికాల వల్ల ప్రాచీన గ్రంధాల్లో వచ్చిన పదాలకు స్పష్టార్థ నిరూపణ సాధ్యమవుతుంది.
7. ప్రాచీన కవి రచించిన రచనల్లోని పదాల్ని ఆధారంగా చేసుకొని ఆ కవి ఏ ప్రాంతానికి చెందినవాడో స్పష్టంగా తెలుసుకోవచ్చు. కవులు వాడిన మాండలికాల్ని బట్టి వారు ఏ ప్రాంతానికి చెందిన వారో నిర్ధారించవచ్చు.
ఉదాహరణకు 'గునపం', 'గెడ్డపార' పదాలు పింగళి సూరనకు ముందున్న కవులు ఎవ్వరూ ప్రయోగించలేదు. ఇవి గోదావరి మాండలిక పదాలు. తిక్కన, భారతంలో 'మోట' అనే అర్థంలో 'కపిల' అనే పదాన్ని వాడాడు. 'కపిల' పదం నెల్లూరు ప్రాంతంలో వ్యవహారంలో వుంది.
8. మాండలిక పదాల్ని బట్టి ప్రజలు ఏయే దిక్కులుగా వలస పోయింది మనం ఊహించవచ్చు.
ఉదా॥ భాగవతకర్త పోతనలో రాయలసీమ పదాలు కన్పించడం.
9. ఒక ప్రాంతంలో వ్యవహారంలో లేని పదాల్ని మాండలిక వ్యవహార ప్రాంతం నుంచి సమకూర్చుకోవడం ద్వారా ప్రధాన భాషను సుసంపన్నం చేయవచ్చు.
10. మాండలికాల ద్వారా సాంఘిక, రాజకీయ చరిత్రకూ భాషకూ వున్న పరస్పర సంబంధాన్ని తెలుసుకోవచ్చు. మాండలిక పద వ్యాప్తిని అనుసరించి సాంఘిక రాజకీయ హేతువుల్ని కూడా గ్రహించవచ్చు.
11. గ్రాంధిక రూపాలు మాండలికాలు గానూ, మాండలికాలు గ్రాంధిక రూపాలుగానూ, మారుతాయి.
12. రానురాను మాండలికాలు, ప్రామాణిక భాషలో ప్రవేశించాక కాలక్రమేణా నశిస్తాయి.
13. మాండలిక పరిశీలన వల్ల భాషకు ఎంతో మేలు జరుగుతుంది. ఈ మాండలికాలు భాషకు, వైవిధ్యాన్ని, సౌందర్యాన్ని పెంపొందిస్తాయి.

8. మాండలికాలు – పరిశీలనా పద్ధతులు :

మాండలిక పరిశీలనా పద్ధతులు ఇవి :

ఎ. ఏదో ఒక పదాన్ని తీసుకొని ఆ అర్థంలో మిగిలిన ప్రాంతాల వారు ఏమని వాడుతున్నారో అని పరిశీలించడం.

బి. దేశమంతటా ఒకే శబ్దం ఉచ్చారణ భేదాలతో వున్న వాటిని గ్రహించడం

సి. వ్యాకరణ ప్రక్రియల్ని వాటి విశేషాల్ని సేకరించడం.)

ఎ. ఏదో ఒక పదాన్ని తీసుకొని ఆ అర్థంలో మిగిలిన ప్రాంతాల వారు ఏమని వాడుతున్నారో అని పరిశీలించడం :

ఒకే అర్థం తీసుకొని మిగిలిన ప్రాంతాల్లో ఆ పదానికి ఏ మాట వాడుతారో ప్రతీ పల్లెకీ తిరిగి సేకరించడం. ('నాగలి' అంటే పాలం దున్నే పనిముట్టు. దీనికి నాంగలి, నాగెలు, నాగేలు 'మడక' అనే పదాలు వ్యవహారంలో వున్నట్లు పరిశోధన వల్ల తేటతెల్లమవుతుంది. పైన చెప్పిన మాటల్లో 'మడక' అనే పదం తప్ప మిగిలిన పదాలన్నీ ఇంచుమించు రూపాంతరాలు. అంటే చారిత్రకంగా ఒకే ప్రాచీన శబ్దం నుంచి ఏర్పడినవని నిర్ధారించవచ్చు. 'నాంగేల్' అనేది ప్రాచీన రూపం. 'మడక' దానికి పర్యాయపదం.

మాండలిక భాషా భేదాలు సాధారణంగా శబ్దార్థాల్లోని పరిణామాల్ని బట్టి కొత్త రూపాన్ని పొందుతుంటాయి. ఒకే పదం భిన్న కాలాల్లో భిన్న మండలాల్లో అర్థపరిణామం చెందుతుంది. ఉదాహరణకు 'కంపు' అనే పదానికి 'సుగంధం' అని ప్రాచీన అర్థం అయితే నేడు 'సుగంధం' అనే అర్థంలో కాక 'దుర్గంధం' అనే అర్థంలో వాడబడుతుంది.

'చీర' అంటే వస్త్రమని ప్రాచీన అర్థం. నేడు ఆడువారు మాత్రమే కట్టుకొనే 'కోక' అని నవీనార్థం.

'తగవు' అనే మాటకు న్యాయమని, ధర్మమని ప్రాచీన అర్థం. నేడు న్యాయం కోసం జరిగే పోట్లాట అనీ, ధర్మనిర్ణయం కోసం జరిగే వివాదమనీ అర్థం.

'రేపు' అంటే ప్రాతఃకాలమని ప్రాచీన అర్థం. నేడు 'రేపు' అంటే 'మరుసటి రోజు' అని అర్థం.

'పగలు' అంటే రీతులు అని ప్రాచీన అర్థం. నేడు 'ఒయ్యారం' అని అర్థం. 'చేను' అంటే 'పైరు' లేక 'పంట' అని తీర ప్రాంతపు వారు వ్యవహరిస్తున్నారు. 'పాలం' అని పశ్చిమాంధ్రవారు వాడుతారు.

'పప్పులు' అంటే పప్పుధాన్యాలని కోస్తావారు వ్యవహరిస్తారు. 'వేయించిన సెనగపప్పు' అనే అర్థంలో గ్రామీణులు వాడుతున్నారు. కంది, పెసర, మినప మొదలైన వాటిని 'పప్పు' అని ఉత్తరమండలాల వారు వ్యవహరిస్తున్నారు. రాయలసీమలో కొన్ని ప్రాంతాల్లో ఇదే వ్యవహారం వుందని తెలుస్తుంది.)

'బేడలు' అంటే నయాపైసలు రాజపూర్వం వుండే మానం రెండణాలు అని సర్కారు మండలాల వారి వ్యవహారం. రూపాయలు, అణాలు, కానులు, దమ్మిడీలు, వుండే మానం. ఇప్పుడు వ్యవహారంలో లేదు.

బి. ఆంధ్రదేశమంతటా ఒకే పదం ఉచ్చారణ భేదాలతో వున్న వాటిని గ్రహించడం :

1. పన్ని - మన్నె - పవ్య - పైన
2. నాగలి - నాగల - నాంగలి - నాగెలి - నాగేలి - నాగేలీ
3. బొత్తం - బొత్తాను - బొత్తాం - బొత్తాయి
4. తిరగమోత - తిరగమాత - తిరగబోత - తిరగబాత

సి. వ్యాకరణ ప్రక్రియల్ని - వాటి విశేషాల్ని పేకరించడం :

1. క్రియారూపాల్లో మాండలిక భేదం గుర్తించడం
2. వ్యతిరేకార్థకంలో భిన్న మండలాల్లో భిన్న రూపాలు చాలా స్పష్టంగా కన్పిస్తున్నాయి.
3. భావార్థకాల్లో గుంటూరు ప్రాంతానికి ఇతర ప్రాంతానికి చాలా తేడాలు కన్పిస్తున్నాయి.
4. ఇంకా నామవాచకాల్లో, సర్వనామాల్లో, అవ్యయాల్లో భిన్న మండలాల్లో భేదం కన్పిస్తుంది.

పైన చెప్పిన మాండలిక పరిశీలనా పద్ధతుల ద్వారా భిన్న మండలాల్లో వున్న ఒకే పదం ఏయే రూపాల్లో వుందో తెలుసుకోవడానికి అవకాశం వుంది. మాండలిక పరిశీలన వల్ల భాషకు ఎనలేని మేలు జరుగుతుంది.)

9. వ్యవహార భేదకరేఖ (Isoglosses) :

తెలుగుభాషలో జరిగిన మాండలిక పరిశీలన ఇప్పటివరకు ప్రధానంగా పదాల వాడుక లక్ష్యంగా జరిగిందే కాని భాషా మండలాలు నిరూపించే ఉద్దేశంతో చేసింది కాదు. వృత్తుల్లో వున్న పదాల్ని కోశ్టం చేసే దృష్టితో చేసింది. కాబట్టి మాండలిక పరిశీలన స్థూల దృష్టితో చేసింది మాత్రమే అనే విషయం మనం గుర్తుంచుకోవాలి. ఈ రీతిగా గీసిన పటాల్లో వాడుక మారిన ప్రతిచోట గుర్తులు మార్చాలి. ఇలాంటి గుర్తులన్నింటినీ ఒకవైపుకు వచ్చేటట్లు ప్రత్యేకంగా వేరుచేసి పటంలో గుర్తించి, గీసిన గీతనే 'వ్యవహార భేదకరేఖ' (Isoglosses) అని అంటారు.(ఒక విలక్షణ ఉచ్చారణ లేక పదమో వ్యాపించిన ప్రాంతాల నుండి వేరుచేసే రేఖనే 'వ్యవహార భేదకరేఖ' అని అంటారు.

ఉదాహరణకు ఆంధ్రప్రదేశ్ పటంలో 'పేడ'కు 'పెండ' అని వ్యవహరించే తెలంగాణా ప్రాంతాన్ని ఒక గీత వల్ల మిగిలిన ప్రాంతాల నుంచి వేరుచేసి చూపించవచ్చు. ఇది ఒక వ్యవహార భేదక రేఖ.

ఆచార్య భద్రిరాజు కృష్ణమూర్తి గారి ఆధ్వర్యంలో రూపొందించబడిన వృత్తి పదకోశం తెలుగులో వ్యవహార భేదకరేఖల్ని (Isoglosses) గుర్తించడానికి వుపయోగపడుతుంది.) వ్యవహారభేదక రేఖలు భాషా స్వరూపాన్ని తెలుసుకోవడానికి పనికి వస్తాయి.

10. మాండలిక పటాలు (Dialect Atlas) :

ప్రాంతీయ భేదాల్ని క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాత మాండలికాల్ని జాగ్రత్తగా గుర్తించి, ఏదో ఒక వర్గానికి చెందిన వారి వాడుకకు సంబంధించిన పదాల వివరాలు, ఒక పద్ధతి ప్రకారం సేకరించాలి. ఇలా సేకరించిన వాడుక పదాలకు ఒక్కొక్క దానికి ఒక్కొక్క సంకేతం పెట్టుకొని, ఆంధ్రప్రదేశ్ పటంలో గుర్తించాలి. వాడుక మారినచోట, తప్పనిసరిగా సంకేతం మారుతుంది. ఈ రీతిగా సిద్ధం చేసుకున్న పటాల్ని మాండలిక పటాలు (Dialect Atlas) అంటారు. మాండలిక పటాలు వృత్తి పదకోశాల్లోనూ, ''తెలుగు భాషా చరిత్ర''లోనూ చోటుచేసుకున్నాయి.

పదాలు ప్రధానంగా గీచిన పటాల్ని "Word Atlas' అనీ, ధ్వనులు ప్రధానంగా గీచిన పటాల్ని "Phonotic Atlas' అనీ, వ్యాకరణ విశేషాలు లక్ష్యంగా గీచిన పటాల్ని, "Grammatical Atlas' అని అంటారు.

11. తెలుగు భాష – వ్యావహారిక మండలాలు :

(ప్రముఖ భాషాశాస్త్రజ్ఞులు ఆచార్య భద్రిరాజు కృష్ణమూర్తి గారు 'తెలుగునాడు'ను వివిధ వృత్తిపరమైన పదకోశ పరిశోధన ఆధారంగా, నాలుగు భాషా వ్యావహారిక మండలాలుగా విభజించారు.

ఎ. పూర్వమండలం / కళింగ ప్రాంతం /

బి. మధ్యమండలం / కోస్తా ప్రాంతం /

సి. దక్షిణమండలం / రాయలసీమ ప్రాంతం /

డి. ఉత్తరమండలం / తెలంగాణా ప్రాంతం /

ఎ. పూర్వమండలం / కళింగ ప్రాంతం :

శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం మూడు జిల్లాలు 16వ శతాబ్దం వరకు కళింగ రాజ్యంలో భాగంగా వున్నాయి. కళింగుల దేశం కాబట్టి దీనికి కళింగ దేశమని పేరు వచ్చింది. కళింగ ప్రాంతాన్ని పూర్వ మండలంగా పిలుస్తారు. ఈ జిల్లాల్లోని భాష ఈనాటికీ మిగిలిన తెలుగుదేశంలోని జిల్లాల్లోని భాష కంటే విలక్షణంగా వుంటుంది. దీనికి కారణం ఒరియా భాషా ప్రభావం ఎక్కువగా వుండడమే.

పూర్వమండలంలోని భాష ఇతర మండలాల్లోని భాషకన్నా, విలక్షణంగా ప్రత్యేకంగా వుంటుంది. కళింగ ప్రాంతంలో 'తూము' అనే మాటకు బదులుగా 'మదుం' అని వ్యవహరిస్తారు. 'కాడి' ని 'పూజ/పూదు' అని అంటారు. 'కర్రు' ను 'వక్కు' అని అంటారు. 'పల్లల'ను 'గంటి/గంటె' అని అంటారు. పశువుల్ని ఈ ప్రాంతంలోని

వారు 'సొమ్ములు' అని అంటారు. 'సొమ్ము' అంటే ఐశ్వర్యం, ధనం అనే అర్థాలు ఇతర మండలాల్లో వున్నాయి. ప్రాచీన కాలంలో ద్రావిడులకు పశువులే మూలం. 'సొమ్ము'లు అనే విషయం మన అందరికీ తెలిసిందే. కాబట్టి సొమ్ములు అంటే పశువులనే అర్థం నేటికీ పూర్వమండలంలో వుంది. 'కలువు' ను కళింగ ప్రాంతంలో 'గాబు' అని వ్యవహరిస్తారు. తలుపుకు వేసుకొనే గొళ్ళేం/గొళ్ళెం/ను 'గొలుసు' అంటారు. 'చేను'కు చుట్టూ వేసే కంచెను 'ఎలుగు' అంటారు. 'దువ్వెన'ను పూర్వమండలంలో సైన/పన్ని/వన్నె అని అంటారు. ఇలా పూర్వమండలానికి ఇతర మండలాలకు తేడా చాలా స్పష్టంగా కన్పిస్తాయి.

1. క్రియాపదాలు :

కళింగ ప్రాంతంలో క్రియాపదాల్లో మాండలిక భేదం సుస్పష్టంగా కన్పిస్తుంది. ఈ మండలంలోని మాండలిక పదాలకు ఇతర మండలంలోని పదాలకు తేడా పరిశీలించండి.

ఉదా॥	పూర్వమండల భాష (కళింగ జిల్లాల భాష)		మధ్యమండల భాష (కోస్తా జిల్లాల భాష)
	వెళ్ళొచ్చీశాడు/వచ్చీశాడు	–	వచ్చేడు
	తెచ్చీశాడు	–	తెచ్చేడు
	ఇచ్చీశాడు	–	ఇచ్చేడు
	చేసేశాడు	–	చేసేడు
	కట్టేశాడు	–	కట్టేడు

2. ధ్వనుల మార్పులు :

ఉదా॥	మన్వరాలు	–	మనవరాలు
	పిల్లేదు	–	పిలవలేదు
	కడత	–	కణత
	మిర్వకాయ	–	మిరపకాయ
	సెక్రం	–	చెక్రం/చక్రం
	కల్లేదు	–	కలవలేదు
	సేలా	–	చాలా
	వడుకు	–	వణుకు

3. పిలుచు, కలుసు క్రియలు కొందరి వ్యవహారంలో వ్యతిరేకార్థక ప్రత్యయంలో పిల్, కల్‌గా వుంటాయి.

ఉదా॥ పిల్ – లేదు – పిలవలేదు
కల్ – లేదు – కలవలేదు
పిలము – పిలవను
కలము – కలవను
పిలొద్దు – పిలవొద్దు
కలొద్దు – కలవొద్దు

4. పూర్వమండలంలో అవశిష్ట రూపాలు చోటుచేసుకున్నాయి.

ఉదా॥ మట్టు – తొక్కు
నూలు – నువులు
బైసె – సిగ్గు

5. కళింగ ప్రాంతంలోని మాండలిక పదాలు పరిశీలిస్తే కొన్ని ప్రత్యేకతలు చాలా స్పష్టంగా కన్పిస్తాయి.

ఉదా॥ ఎ. పూర్వమండలంలో దూరాన్ని సూచించడానికి 'అల్లిక్కడ' అని అంటారు. దగ్గర సూచించడానికి 'ఇల్లిక్కడ' అని వ్యవహరిస్తారు.

బి. కళింగ ప్రాంతంలో 'ఆవల' అనడానికి 'అవతల' అని అంటారు. 'ఈవల' అనడానికి 'ఇవతల' అని వ్యవహరిస్తారు.

సి. సంఖ్యా వాచకాల్లో 'వంద'కు బదులుగా 'నూరు' అనే పదాన్ని వాడతారు. 'నూరు' అనేది అచ్చ తెలుగుపదం.

డి కళింగ ప్రాంతంలో 'నేను' అనే సర్వనామానికి 'నాను' అని వాడతారు.

ఇ. ఈ మండలంలో ద్వితీయ విభక్తికి బదులుగా షష్ఠి విభక్తిని వాడతారు.

ఉదా॥ నీకు రమ్మన్నారు / నిన్ను రమ్మన్నారు /
దేవుడికి ఎంత ప్రార్థించినా / దేవుణ్ణి ఎంత ప్రార్థించినా/

6. పూర్వ మండలంలోని పదాల్ని, పదబంధాల్ని పరిశీలిస్తే చాలా వింతగా వుంటుంది. ఇతర మండలాల్లోని వారికి ఈ పదాలు అర్థం కావు.

ఉదా॥	పూర్వమండల పదం		అర్థం
	మెతుకులు, బువ్వ	–	అన్నం
	మార్పులు	–	పెద్ద చేపలు
	మిట్టలు	–	చిన్న చేపలు

చితకలు, సీసు	–	మాంసం
ఈరకత్తి	–	వియ్యపురాలు
పల్లకో	–	మాట్లాడకు
వెయ్యిలు	–	పేలాలు
చీసీ	–	పంచదార
జిబ్బి	–	అన్నం వార్చేటప్పుడు వుపయోగించే వెదురుపుల్లలతో అల్లిన వెడల్పయిన మూకుడు)
పెవ(డ)క	–	ఇంటి పైభాగం
కంప	–	కొబ్బరి చీపురు
కమాను	–	కేంపు
కునికెయ్యడం	–	చచ్చిపోవడం
కోవారి	–	యాదవ/గొల్ల
గల్లా	–	కిరోసిన్ పంప్
గొల్లు	–	అల్లరి
తండాగా	–	లుప్తిగా
దుక్కిపూయు	–	బండికి ఎడ్లు కట్టడం
నాగులు	–	చెవులకు పెట్టుకునే ఆభరణం
పలకర్ర	–	పశు తోముకొనే పుల్ల
భోజీ	–	విందు భోజనం
వలం	–	లావు
అప్ప	–	అక్క
అప్పసం తీయు	–	పాలంలో నీరు పోవడానికి కాలువ తీయడం
అరక	–	మంచం
ఇందల	–	ఇందులో
ఇకటం	–	పరాచికం
ఇడుకొను	–	ఉంచుకోవడం
ఇర్తి	–	పుత్తి
ఉజా	–	చేపలు పట్టుకొనే ఉత
ఎడ్లు	–	గొడ్లు/ఎద్దులు

7. పూర్వమండలంలో ఒరియా పదాలు :

(పూర్వమండల ప్రాంతం ఒరిస్సా రాష్ట్రానికి దగ్గరగా వుండడం వల్ల అనేక ఒరియా పదాలు ఈ ప్రాంతంలో చేరాయి.

ఉదా॥ కంబారి, బుగత, భోగట్టా మొదలైన పదాలు ఈ విధంగా చేరినవే.)

బి/ మధ్య మండలం / కోస్తా ప్రాంతం :

(తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, కృష్ణా, గుంటూరు, జిల్లాలోని తెలుగుభాషను మధ్యమండల భాషగా వ్యవహరిస్తారు.

ఉదా॥ వచ్చేడు, ఇచ్చేడు, కొట్టేడు, కాడి, ఏడికర్ర, ఆనప/బ/కాయ, మోట, తూము, కాడి, నాగలి, కర్రు, పేడ, చక్రం, గోంగూర, కలువు, దువ్వెన, మప్పులు, పునాది, పళువులు, గేదె / బర్రె మొదలైన పదాలు ఈ మండలానికి చెందినవే.

ఈ ప్రాంతం తెలుగుదేశంలో సుభిక్ష ప్రాంతమై నస్యశ్యామల శోభితమై సిరి సంపదలతో వెలుగొందుతున్న కారణంగా ఈ మాండలిక భాష తెలుగుదేశం లో ప్రామాణిక భాషగా వెలుగొందుతుంది. ఈ మాండలిక భాషలోని పదాలు, పద సంపుటాలు, చలనచిత్రాల్లోనూ, టి.వి.ల్లోనూ, వార్తాపత్రికల్లోనూ, కథల్లోనూ, నవలల్లోనూ, పుపయోగించబడుతున్నాయి. ఈ మండల భాషపై సంస్కృత భాషా ప్రభావం బాగా కన్పిస్తుంది. తెలుగులో తొలి అనువాద కవి అయిన నన్నయ ఈ ప్రాంతానికి చెందినవాడే. అంటే మహాభారతం మధ్యమండలం నుంచి వచ్చిందన్నమాట. ఇతర మాండలిక భాషా వ్యవహర్తల కంటే ఈ మండలంలోని భాషా వ్యవహర్తల వ్యవహారంలో సంస్కృత పదాల ప్రాచుర్యం ఎక్కువగా కన్పిస్తుంది.

1. క్రియా రూపాలు :

ఉదా॥	మధ్యమండలం		ఇతర మండలం
	తిట్టేడు	-	తిట్టినవాడు/తిట్టినాడు
	పోయేడు	-	పోయినాడు
	కొట్టేడు	-	కొట్టినాడు
	తెచ్చేడు	-	తెచ్చినాడు
	చేసేడు	-	చేసినాడు
	గెంతేడు	-	గెంతినవాడు/గెంతినాడు

2. బహువచన రూపాలు :

రోకలి + లు – రోకండ్లు

పుండు + లు – పుండ్లు

బండి + లు – బండ్లు

తిరగలి + లు – తిరగండ్లు

మొదలైన బహువచన రూపాలకు బదులుగా రోకళ్ళు, పుళ్ళు, బళ్ళు, తిరగళ్ళు అనే రూపాలు మధ్య మండలంలో కన్పిస్తాయి.)

3. అచ్చతెలుగు పదాలు :

(ఉత్తరమండలంలో బాల్చీ, బాల్టీ అని వాడుతుండగా మరికొన్ని మండలాల్లో బొక్కెన అని వ్యవహరిస్తుండగా, ఈ మధ్య మండలంలో 'చేద' అనే అచ్చ తెలుగు పదాన్ని వాడుతారు.)

4. దక్షిణ మండలం / రాయలసీమ ప్రాంతం /

(అనంతపురం, కడప, కర్నూలు, చిత్తూరు, ప్రకాశం, నెల్లూరు, జిల్లాల్ని దక్షిణ మండలంగా పిలుస్తారు. తెలుగుదేశంలోని దక్షిణ మండలాన్ని శ్రీకృష్ణదేవరాయలు పరిపాలించిన కారణంగా 'రాయలసీమ' అని వ్యవహరిస్తారు.

రాయలసీమ ప్రాంతంలో 'మోట'ను 'కపిల'గా వ్యవహరిస్తారు. 'కాడి'ని 'కాడిమాను / కాడి' మానుగానూ, 'నాగలి'ని 'నాగేలి/మడక'గానూ, ఏడికర్రను నొగ/వగ గానూ, సజ్జలను సద్దలుగానూ, పప్పులను 'బేడ'లుగానూ, గోంగూరను గోగాకుగానూ, పునాదిని గునాది/బునాది గానూ, గొళ్ళేన్ని చిలుకుగానూ, గేదెను ఎనుముగానూ, పులిహోరను చిత్రాన్నంగానూ వ్యవహరిస్తారు.)

5. బహువచన రూపాలు :

(ఈ మండలంలోని బహువచన రూపాలు ప్రామాణిక తెలుగు కంటే ప్రత్యేకమైన విశిష్టమైన లక్షణాలు కలిగి వుంటాయి.)

ఉదా॥

ప్రామాణిక తెలుగు		దక్షిణ మండలం
ఏరు + లు > ఏళ్ళు	–	ఏర్లు
ఊరు + లు > ఊళ్ళు	–	ఊర్లు
ఇల్లు + లు > ఇళ్ళు	–	ఇండ్లు
గోరు + లు > గోళ్ళు	–	గోర్లు
చెల్లెలు + లు > చెల్లెళ్ళు	–	చెల్లెండ్రు

2. సంఖ్యావాచకాలు :

ఉదా॥	ప్రామాణిక తెలుగు		దక్షిణమండలం
	1000 వెయ్యి	–	వేయి / వెయ్యి
	500 అయిదొందలు	–	ఐన్నూరు
	400 నాలుగొందలు	–	నన్నూరు
	300 మూడొందలు	–	మున్నూరు
	200 రెండొందలు	–	ఇన్నూరు

3. దక్షిణ మండలంలో శ – స భేదం పాటించకుండా ఇంచుమించు సకారంగానే వ్యవహరిస్తారు.

ఉదా॥	ప్రామాణిక తెలుగు		దక్షిణ మండలం
	శీతాకాలం	–	సీతాకాలం
	శుక్రవారం	–	సుక్రవారం
	శనివారం	–	సెనివారం

4. మారు – 100

మధ్య మాండలికంలో 'వంద' అని వ్యవహరిస్తుండగా ఈ దక్షిణ మండలంలో 'నూరు' అని వాడతారు.

5. క్రియా రూపాల్లు

ఉదా॥	వెళ్ళినాడు	ఇచ్చినాడు
	కట్టినాడు	చంపినాడు
	నవ్వినాడు	చూసినాడు
	తెచ్చినాడు	పోయినాడు
	వచ్చినాడు	చేసినాడు

6. దక్షిణమండలంలో

	వ్యతిరేక క్రియారూపాలు		అర్థం
ఉదా॥	లేకుండా వుండింది	–	లేదు
	చెప్పబడితే	–	చెప్పాల్సిన అవసరం లేదు
	చెప్పుంది ఏమీ లేదు	–	చెప్పకూడనిది ఏమీ లేదు
	లేకుండా పోతే	–	లేకపోతే
	తినేది కాదు	–	తినడం కాదు

7. పదప్రయోగాల్లో దక్షిణమండలంలోని ప్రత్యేకత :

ఉదా॥	పొద్దు	-	రోజు, దినం
	విసురురాయి / విసుర్రాయి	-	తిరగలి
	జల్ల	-	అబద్ధం
	సపారు	-	చిన్న గుడిసె
	మారుముట్లు	-	పనిముట్లు

8. దక్షిణమండలంలోని పదాలు ఇతర మండలం వ్యవహర్తలకు అర్థం కావు.

ఉదా॥	దక్షిణమండలంలోని పదాలు		అర్థం
	సాబాగా	-	సరిగా
	కువ్వాడం	-	పక్షపాతం
	యాసిరిక	-	చేజారు
	శరాయింపు	-	విరక్తి
	కడ్యాయం	-	తప్పనిసరి
	సంగ్యాలు	-	ఆచారాలు
	ములాజ	-	సిఫార్సు
	అల్లాడించు	-	బాగాతిమ

9. నైసర్గికంగా ఈ ప్రాంతం సన్నిహితం కాబట్టి దక్షిణమండలంపై తమిళ కన్నడ భాషా ప్రభావం బాగా కన్పిస్తుంది.

i. తమిళ పదాలు :

సివిల్ కేసెస్ వచ్చి నేను చూస్తాను /తెలుగు/
సివిల్ కేసెస్ నందునాన్ సాప్పేన్ /తమిళం/

ii. కన్నడ పదాలు :

ఉదా॥	కన్నడపదం	దక్షిణమండల భాష	అర్థం
	బేడ	బేడ	వప్పులు
	కెలస	కెలసవం	పని
	బీగం	బీగ	తాళం
	కంబర	కంబార	కమ్మర
	హోన్	హొన్ను	బంగారం
	ఎండ్రకాయి	ఎండ్రకాయి	పీత
	ఈలకత్తి	ఈలకత్తి	కత్తిపీట
	ఉగ్గాణీ	ఉగ్గాణీ	పోపు
	హాళి	హాళి	క్రమం

4. ఉత్తర మండలం / తెలంగాణా ప్రాంతం :

ఆదిలాబాదు, నిజామాబాదు, కరీంనగర్, మహబూబ్‌నగర్, మెదక్, వరంగల్, ఖమ్మం, హైదరాబాదు, నల్గొండ జిల్లాల భాషను ఉత్తర మండలంగా పేర్కొంటారు. తెలంగాణా జిల్లాల్లోని తెలుగుభాష ఉర్దూ ప్రభావానికి లోనై, ప్రత్యేక మాండలిక భాషగా రూపుదిద్దుకుంది. ఉదాహరణకు పెండ/పేడ/, దుబ్బనేల/ఇసకనేల/, పుంటికూర/గోంగూర.

1. క్రియారూపాలు :

ఉత్తర మండలంలోని క్రియా పదాలు ప్రామాణిక తెలుగు క్రియా పదాల కంటే భిన్నంగా వుంటాయి.

	ఉత్తర మండలంలోని క్రియారూపాలు		ప్రామాణిక తెలుగు క్రియారూపాలు
ఉదా॥	కట్టిండు	-	కట్టేడు
	వచ్చిండు	-	వచ్చేడు
	తెచ్చిండు	-	తెచ్చేడు
	ఇచ్చిండు	-	ఇచ్చేడు

2. వర్తమానార్థక క్రియలు :

ఉదా॥	వస్తాండు / వత్తుండు	/వాడు/
	వస్తాన్న / వత్తున్న	/నేను/
	వస్తాన్నం / వత్తున్నం	/మేం/
	వస్తాన్నయ్ / వత్తున్నయ్	/అవి/

3. నామవిభక్తులు :

ఉదా॥	అందుకొరకు
	ఎక్కిడ నుంచి
	వాని దగ్గరకు
	వండ్ల వరకైనా

4. తద్ధర్మ భవిష్యదర్థక క్రియల్లోని రూపభేదాలు :

ఉదా॥	వత్త	వత్తరు
	వత్తడు	వత్తది
	వత్తయ్	వత్తవ్

5. ఉత్తర మండలంలో అపదాది దీర్ఘాచ్చు చాలా వరకు హ్రస్వం అవుతుంది:

ఉదా॥	వస్తాడు	-	వ్వడు
	చెప్తా	-	చెప్తె
	అంటారు	-	అంటరు

6. ఉత్తరాంధ్ర జానపదుల భాష :

ఉదా॥	వాన	-	ఆన
	ప్రభుత్వం	-	పెబుత్వం
	ఒకవేళ	-	ఒకేల
	లక్షణం	-	లచ్చనం
	ఇప్పుడు	-	యిప్పుడు

7. తెలంగాణా పదాలు ప్రామాణిక తెలుగు

ఉదా॥	కాని	-	కాడి
	తమిడె	-	చోడి
	చిట్టి	-	చిలాప
	గాలె / గిర్ర	-	చక్రం
	పాలె	-	మేడి
	వుంటికూర	-	గోంగూర
	పెండ	-	పేడ

8. ఉత్తర మండలంలో నిజాం నవాబుల పరిపాలన చాలాకాలం జరిగింది. ఆ కారణంగా ఉత్తర మండలంలో అనేక ఉర్దూ పదాలు చేరాయి.

ఉత్తర మండలంలో / తెలంగాణా ప్రాంతం / వాడుకలో వున్న ఉర్దూపదాలు			అర్థం
ఉదా॥	సలామ్	-	నమస్కారం
	షా	-	చక్రవర్తి
	కాఫిర్	-	నాస్తికుడు
	అఫ్‌సోస్	-	విచారం
	గులామ్	-	బానిస
	బేఫికర్	-	నిశ్చింత
	ఆఫీకు	-	నల్లమందు
	ఫౌజ్	-	సేన

ఈవిధంగా తెలుగుభాషలో నైసర్గిక, రాజకీయ, సామాజికాది విషయాల వల్ల ఏర్పడిన మాండలికాల స్వరూపం, భాషలో వైవిధ్యం తెలుస్తుంది.)

*12. మాండలికాలు – భేదాలు :

ఒకే భాష అది వ్యవహరించబడే భౌగోళిక స్థితిగతుల్నిబట్టి, దాన్ని వ్యవహరించే మనుష్యుల వివిధ స్థాయిల్ని బట్టి భిన్నత్వాన్ని సంతరించుకోగా, ఆ భిన్నత్వాన్ని పరిశీలించే శాస్త్రమే మాండలిక భాషా విజ్ఞానం. ఒక మండలం లోని భిన్న జనుల స్థాయి, స్త్రీ పురుషుల, వయస్కుల, పిల్లలు నేర్చుకునే ప్రారంభ దశ వారి భాష, వృత్తి, సంఘపరమైన వ్యావహారిక పదాల్ని మాండలిక భాషా భేదాల్ని అధ్యయనం చేయడమే మాండలిక భాషా విజ్ఞాన లక్ష్యం.

తెలుగు భాషను మాతృభాషగా సుమారు ఎనిమిదికోట్ల మంది మాట్లాడుతున్నారు. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన అన్ని ప్రాంతాల్లోనూ నేడు ప్రధానంగా మాట్లాడబడేది ఒకే (తెలుగు) భాష అయినప్పటికీ ఇందులో ఏక రూపత లేదు. వ్యాకరణంలో, వాక్యనిర్మాణంలో, పదాల్లో, పదాల అర్థాల్లో, ప్రత్యయాల్లో, ఉచ్చారణలో, ఒకటేమిటి అన్నింటిలోనూ, అనేక భేదాలు కన్పిస్తున్నాయి. ఒకే పదార్థాన్ని సూచించడానికి భిన్న మండలాల్లో వేర్వేరు మాటల్ని వుపయోగిస్తున్నారు. ఈ భిన్న పదాలు ఒకటి కంటే ఎక్కువగా వుండవచ్చు. (భాషా వ్యవహర్తల్లోని భిన్న భిన్న వృత్తుల్ని బట్టి ప్రాంతీయ భేదాల్ని బట్టి స్త్రీ పురుష భేదాల్ని బట్టి, సంఘంలోని స్థాయిని బట్టి, చదువును బట్టి, సంస్కారాన్ని బట్టి, ప్రాంతీయ భేదాలు ఏర్పడి మాండలికాలు ఏర్పడతాయి.)

మాండలికాలు – భేదాలు :

1. వివిధ ప్రాంతాల్లోని మాండలిక భేదాలు
2. క్రియారూపాల్లో మాండలిక భేదాలు
3. భావార్థక ''ట'' ప్రత్యయం ''డ'' గా మారడం
4. ఒకే భావాన్ని సూచించడానికి ప్రయోగించే భిన్న పద సముదాయాన్ని బట్టి కూడా మాండలికాల భేదాల్ని గుర్తించవచ్చు.
5. ఒకే శబ్దం ఉచ్చారణ భేదాల్లో వుండడం
6. వ్యతిరేకార్థంలో మాండలిక భేదాలు
7. సమానార్థకంలో వాడుతున్న పర్యాయపదాల వల్ల కూడా మాండలిక భేదాలు ఏర్పడతాయి.
8. పరిసర భాషా ప్రభావం వల్ల కూడా మాండలిక భేదాలు ఏర్పడతాయి.

I. వివిధ ప్రాంతాల్లోని మాండలిక భేదాలు :

పూర్వమండలం కళింగ ప్రాంతం	దక్షిణ మండలం రాయలసీమ ప్రాంతం	ఉత్తర మండలం తెలంగాణా ప్రాంతం	మధ్య మండలం ఇతర కోస్తా జిల్లాలు

II. వ్యవసాయ పదాలు :

లాంగలం	నాగలి	నాగేలి/మడక	నాగలి
నక్కి	కర్రు	కర్రు	కర్రు
మేడి	మేడితోక	పాలె	మేడి
మోట	కపిల	మోట	మోట
మదుం	తూము	తూము	తూము
గాబు	కలుపు	కలుపు	కలుపు
సామ్ములు	నగలు	పశువులు	నగలు/డబ్బు
గేద	ఎనుము	పశువు	గేదె/బర్రె/గొడ్డు
పేడ	పేడ	పెండ	పేడ

III. చేనేత పదాలు :

రాట్నం	రాట్నం/రాటకం	రాట్నం	రాట్నం
పోము	పోగు	పోగు	పోగు

IV. ఇల్లుకు సంబంధించిన పదాలు :

గొలుము	చిలుకు	గొండ్లెం	గొళ్ళెం
గుమం	గడ్డపార	గడ్డపార	గడ్డపార/గుమం/గడ్డపలుగు
పునాది	గునాది/బునాది	పునాది/బునాది	పునాది
చూరు	చూరు	చూరు	చూరు
ఎలుగు	కంచె	కంచె	కంచె/దడి

V. క్రియా పదాల్లో మాండలిక భేదాలు :

1 పూర్వ మండలం కళింగ ప్రాంతం	2 దక్షిణ మండలం రాయలసీమ ప్రాంతం	3 ఉత్తర మండలం తెలంగాణా ప్రాంతం	4 మధ్య మండలం ఇతర కోస్తా జిల్లాలు
వచ్చేశాడు	వచ్చినాడు	వచ్చిండు	వచ్చేడు
తెచ్చేశాడు	తెచ్చినాడు	తెచ్చిండు	తెచ్చేడు
ఇచ్చేశాడు	ఇచ్చినాడు	ఇచ్చిండు	ఇచ్చేడు
చేసేశాడు	చేసినాడు	చేసిండు	చేసేడు
కట్టేశాడు	కట్టినాడు	కట్టిండు	కట్టేడు

3. భావార్థక ''ట'' ప్రత్యయం ''డ'' గా మారడం :

భావార్థక ''ట'' ప్రత్యయం గుంటూరు మండలంలో వినిపిస్తూ వుండగా ''డ'' గా మిగిలిన ఆంధ్రప్రాంతాల్లో పిలుస్తున్నారు ఈ రకమైన భేదం చాలా స్పష్టంగా కనబడుతుంది.

గుంటూరు మండలం	ఇతర ఆంధ్రప్రాంత మండలాలు
తినటం	తినడం
కనటం	కనడం
చూడటం	చూడడం
చెప్పటం	చెప్పడం
నడవటం	నడవడం
పోవటం	పోవడం
వెళ్ళటం	వెళ్ళడం
వినటం	వినడం
పాడటం	పాడడం
ఆడగటం	ఆడగడం
చేయటం	చేయడం
కోయటం	కోయడం

4. ఒకే భావాన్ని సూచించడానికి ప్రయోగించే భిన్న పద సముదాయాన్ని బట్టి కూడా మాండలికాల భేదాల్ని గుర్తించవచ్చు :

భిన్న మాండలికాల వారు ఒక సమానార్థకాన్ని తెలియజేయడానికి వేరు వేరు పదాలు వుపయోగిస్తారు.

ఉదా॥ అల్లుని తోలుకొని వస్తె (తెలంగాణా)

అల్లుని తీసుకుని వస్తె (ఇతర ఆంధ్రప్రాంతం)

5. ఒకే శబ్దం, ఉచ్చారణ భేదాల్లో వుండడం :

ఉదా॥ 1. గుండీ-బొత్తం – బొత్తాం – బొత్తాను – బొత్తాయి

2. బకెట్ – బకెట్టు – బాల్టీ – బాల్సా – బాల్సీ – బాల్టు

3. దువ్వెన – పన్ని – మన్నం – మన్య – పైన

6. వ్యతిరేకార్థంలో మాండలిక భేదాలు :

ఉదా॥ కట్టకు, చెప్పకు, తినకు, వినకు, రాకు

I. కట్టకు :	కట్టబాక	–	కట్టబాకు
	కట్టబోక	–	కట్టబోకు
	కట్టమాక	–	కట్టవాక
	కట్టాక	–	కట్టాకు
II. చెప్పకు :	చెప్పబాక	–	చెప్పబాకు
	చెప్పబోక	–	చెప్పబోకు
	చెప్పమాక	–	చెప్పవాక
	చెప్పాక	–	చప్పాకు
III. తినకు :	తినబాక	–	తినబాకు
	తినబోక	–	తినబోకు
	తినమాకు	–	తినవాక
	తినాక	–	తినాకు
Iv. వినకు :	వినబాక	–	వినబాకు
	వినబోక	–	వినబోకు
	వినమాక	–	వినమాక
	వినాక	–	వినాకు
v. రాకు :	రాబాక	–	రాబాకు
	రాబోక	–	రాబోకు
	రామాక	–	రావాక
	రాక	–	రాకు

7. సమావార్థకాల్లో వాడుతున్న పర్యాయపదాల వల్ల కూడా మాండలిక భేదాలు గుర్తించవచ్చు :

ఉదా॥ I. దేవాలయం – కోవెల – గుడి – మందిరం

II. పాదరక్షలు – చెప్పులు – జోళ్ళు – పాంకోళ్ళు

III. గేద – ఎనుం – ఎనుంగొడ్డు – బఱ్ఱె

8. పరిసర భాషా ప్రభావం వల్ల కూడా మాండలిక భేదాలున్నాయి :

ప్రతిభాష పైనా పరిసరభాషా ప్రభావం స్పష్టంగా కనబడుతుంది. ఇందులో ఏ భాషకు మినహాయింపు లేదు. ఆంధ్రప్రదేశ్ సరిహద్దుల్లో ఐదు రాష్ట్రాలున్నాయి. దక్షిణాదిన తమిళనాడు, పడమర కర్ణాటక, ఉత్తరాదిన మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఒరిస్సా రాష్ట్రాలున్నాయి. తెలుగు భాషకు తమిళం, కన్నడం, మరాఠీ, ఒరియా భాషలు పరిసరభాషలు. తెలుగు భాష మీద పరిసర భాషల ప్రభావం బాగా కనబడుతుంది.

I. తమిళపదాలు :

చిత్తూరు, నెల్లూరు జిల్లాలు తమిళనాడుకి దగ్గరగా వుండడం వల్ల ఈ జిల్లాల్లోని తెలుగుభాషలో తమిళ పదాలు చేరాయి.

ఉదా॥	సాంబారు	(పులుసు)	తలకాని	(దిండు, తలగడ)
	సాపాటు	(భోజనం)	వరుమానం	(ఆదాయం, రాబడి)
	పోకిరి	(వెధవ)	వాయాడి	(పదురుబోతు)
	కంజాం	(పిసినారి)	ఎక్కిచక్కిం	(అధికంగా, ఎక్కువగా)

II. కన్నడ పదాలు :

అనంతపురం, కర్నూలు, మహబూబ్‌నగర్ జిల్లాలు కర్ణాటక రాష్ట్రానికి సరిహద్దు ప్రాంతాలు కాబట్టి తెలుగు భాషలో చాలా కన్నడపదాలు చేరాయి. కన్నడ ప్రభావం, ఉచ్చారణలో, పదజాలంలో, పదబంధాల్లో చివరికి వాక్యరచనలో కూడా కన్పిస్తుంది.

ఉదా॥	పుంటికూర	(గోంగూర)	ఉద్దర, ఉద్దులు	(మినుములు)
	బాడుగ	(అద్దె)	ఓళిగలు	(బొబ్బట్లు)
	బాలేపండు	(అరటిపండు)	జొళి	(గోరుచిక్కుడుకాయ)
	మడక	(నాగలి)	లంగడి	(కొట్టు)

III. మరాఠీ పదాలు :

అదిలాబాద్, నిజామాబాదు జిల్లాలు మహారాష్ట్ర సరిహద్దుల్లో వున్నాయి. కాబట్టి మరాఠీ పదాలు తెలుగులోకి వచ్చాయి.

ఉదా॥	చెకాబండి	(గూడుబండి)
	గిరిక	(బావిగిలక)
	గుంగురు	(మువ్వ)
	జానెం/జాడు	(గడ్డికుప్ప)
	పాలె	(మేడి)

iv. ఒరియా పదాలు :

విశాఖ, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలు ఒరిస్సా రాష్ట్రానికి సరిహద్దుల్లో వున్నాయి. కాబట్టి అనేక ఒరియా పదాలు ఆ ప్రాంతంలోని తెలుగు భాషలో ప్రవేశించాయి.

ఉదా॥	జొ	(కుక్క)	కంబారి	(కింకరి, పాలేరు)
	పెయ్య	(దూడ)	బుగత	(యజమాని)
	ఉభాల	(ఊడ్పులు)	పైన	(దువ్వెన)
	భోగట్టా	(సమాచారం)	రేక	(చేద)
	బంద	(చిన్న చెరువు)	పకాలి	(వేడిగంజి అన్నం)
	పరుడు	(నిచ్చెన)	కోనారి	(యాదవ/గొల్ల)

ఈవిధంగా పరిసరభాషల ప్రభావం వల్ల తెలుగు భాషలో అనేక మాండలికాలు చేరాయి.

13. మాండలికాలు – వర్గీకరణం :

ఒక ప్రాంతాన్ని సమగ్రంగా నిశితంగా పరిశీలించాలంటే ఆ ప్రాంత భౌగోళిక, చారిత్రక, సాంఘిక భాషా మాండలిక విషయాల్ని తెలుసుకోవాలి. (మాండలికాల్ని ప్రాంతీయ, సామాజిక, చారిత్రక, జీవశాస్త్రసంబంధాలు (వయో, లింగ, భేద) అనే నాలుగు విధాలుగా వర్గీకరించవచ్చు.)

i. ప్రాంతీయ మాండలికం (Regional Dialect) :

(ప్రజల మధ్య వ్యవహార ప్రాబల్యం నన్నగిల్లడం వల్ల ప్రాంతీయ (ప్రాదేశిక) మాండలికాలు ఏర్పడతాయి. వీటినే స్థలమాండలికాలు అని కూడా అంటారు. వ్యక్తులు పుట్టి, పెరిగిన ప్రాంతాల ఆధారంగా ఏర్పడిన మాండలికాలు స్థలమాండలికాలు. ఈ స్థల మాండలికాలు భౌగోళిక కారణాల వల్ల ఏర్పడతాయి. రాజకీయ, సాంస్కృతిక, వాణిజ్యాదిరంగాల్లో ఏర్పడిన కొన్ని పదాలు రవాణా సౌకర్యాల వల్ల నగరాలకు, గ్రామాలకు చేరుతాయి. ప్రకృతి సహజసిద్ధమైన పర్వతాలు, నదులు వంటి అవరోధాలున్న ప్రాంతాలకు రాకపోకలు లేకపోవడం వల్ల ఆ ప్రాంతాల్లో కొత్త పదాలు చేరే అవకాశం లేదు. అలాంటి ప్రాంతాల్లో ప్రాచీన కాలంలోని పదాలే వుంటాయి. అంటే సర్వసాధారణమైన సామాజిక భాష కంటే భిన్నమైన భాష వుంటుందన్న మాట. ఇలాంటి వాటినే స్థలమాండలికాలంటారు.) వాటిని ఇలా పరిశీలించవచ్చు.


మాండలికాలు - వర్గీకరణం
I ప్రాంతీయ మాండలికం
II సామాజిక మాండలికం
III చారిత్రక మాండలికం
IV జీవశాస్త్రానుసార మాండలికం
1 వర్గ మాండలికం
2 కుల/వర్ణ మాండలికం
3 వైయక్తిక మాండలికం
1 పూర్వ మాండలికం
2 దక్షిణ మాండలికం
3 ఉత్తర మాండలికం
4 మధ్య మాండలికం
i బ్రాహ్మణ మాండలికం
ii బ్రాహ్మణేతర మాండలికం
iii దళిత జన మాండలికం
i ఆదాయాన్ని బట్టి మాండలికం
ii విద్యను బట్టి మాండలికం
iii నిరక్షరాస్యతను బట్టి మాండలికం
iv వృత్తిని బట్టి మాండలికం
1 వయస్సును బట్టి ఏర్పడే మాండలికం
2 లింగబేధం వల్ల ఏర్పడే మాండలికం

1 పూర్వ మాండలిక /కళింగప్రాంతం/	2 దక్షిణ మాండలికం /రాయలసీమ ప్రాంతం/	3 ఉత్తర మాండలికం /తెలంగాణాప్రాంతం/	4 మధ్య మాండలికం /ఇతర కోస్తాలు/
చోడి	రాగి	తమిదె	తమిదె
గంటి	సజ్జ/సొద్ద	సజ్జ	సజ్జ
గోంగూర/ జనపకూర	గోగాకు	పుంటికూర/ పుంటుకూర	గోంగూర
ఆనపకాయ	సొరకాయ/ ఆనబకాయ	ఆనెగెంకాయ	సొరకాయ/ ఆనకపాక

II. సామాజిక మాండలికం (Social Dialects) :

సాంఘికంగా ప్రతిబింబించే భాషా భేదాల్ని సాంఘిక భేదాలు అంటారు. సాంఘికంగా ఏర్పడిన ఈ భాషాభేదాల్ని సాంఘిక వ్యవహార భేదాలు అంటారు. ఈ సాంఘిక వ్యవహార భేదాలనే సాంఘిక మాండలికాలు అని వ్యవహరిస్తారు. సాంఘిక మాండలికం అని కూడా దీనిని అంటారు. వ్యక్తుల సముదాయమే సంఘం. సాంఘికంగా ప్రతిబింబించే సామాజిక వ్యవహార భేదాలనే సామాజిక మాండలికాలుగా పిలుస్తారు. జీవద్భాషకు మార్పు సహజం. ఈ మార్పు కారణంగా బహురూపత, వైవిధ్యం ఏర్పడతాయి. సాంఘిక మాండలికాల్లో సామాజిక వ్యవస్థలో వున్న ఆర్థిక, రాజకీయ, సాంస్కృతిక పరమైన మార్పులు వ్యవహారపు మాటల్లో ప్రతిఫలిస్తాయి.) భాషా వ్యవహారాల్ని చక్కగా పరిశీలిస్తే వ్యవహర్తల సాంఘిక హోదాని నిర్ధారించవచ్చు. ఈ సామాజిక మాండలికం మూడు విధాలుగా విభజించవచ్చు.

1. వర్గమాండలికం, 2. కుల/వర్ణమాండలికం, 3. వైయక్తిక మాండలికం.

1. వర్గమాండలికం (Class Dialects) :

ఒక వర్గానికి సంబంధించిన వ్యవహారాల్లో ఈ మాండలికాలు వుంటాయి.

ఇవి మరల నాలుగు రకాలు. I. ఆదాయాన్ని బట్టి మాండలికం, II. విద్యను బట్టి మాండలికం, III. నిరక్షరాస్య మాండలికం, IV. వృత్తిని బట్టి మాండలికం.

I. ఆదాయాన్ని బట్టి మాండలికం :

ఆదాయాన్ని బట్టి మాండలికాలు రెండు రకాలు. ఎ. అధికారాన్ని బట్టి మాండలికం, బి. అల్పాదాయాన్ని బట్టి మాండలికం.

ఎ. అధికారాన్ని బట్టి మాండలికం :

దీనికి సంబంధించి అధికార భాషను ఎక్కువగా వాడతారు. సమాజంలో నాగరికులుగా చలామణి అవుతారు. పరిభాషలో ఆంగ్ల పదాలు విరివిగా చోటు చేసుకుంటున్నాయి.

ఉదా॥ పార్టీ, లంచ్, డిన్నర్, కిచెన్, మటన్, కర్రీ, టిఫిన్, మీల్సు

బి. ఆదాయాన్ని బట్టి మాండలికం :

సాధారణంగా చిన్న రైతులు, కూలీలు, రిక్షా తొక్కేవాళ్ళు ఈ మాండలికాన్ని వాడుతారు.

సందమామ	–	చందమామ
రిచ్చా	–	రిక్షా
లచ్చ	–	లక్ష
చిచ్చం	–	చిక్కం
క్కోక	–	చీర
రైక	–	రవిక
బువ్వ	–	భోజనం

II. విద్యమబట్టి మాండలికం :

ఈ మాండలికాలు రెండు రకాలు. ఎ. విద్యాధికుల మాండలికం, బి. విద్యార్థుల మాండలికం

ఎ. విద్యాధికుల మాండలికం

ఉన్నత విద్యను అభ్యసించిన తర్వాత చాలా మందిలో భాష మారుతుంది.

ఉదా॥ అమూల్యం, శిఖరాగ్రం, ఓ.కే. అచ్చా, హృదయం, ఉన్నతం.

బి. విద్యార్థుల మాండలికం :

విద్యార్థులు తమ తోటి విద్యార్థులతో మాటలాడినప్పుడు ప్రత్యేకమైన కొన్ని మాటల్ని వుపయోగిస్తారు.

ఉదా॥ అంతస్లేదు, కాకా, బట్టి, బోర్, ఐరన్ లెగ్.

III. విరషరావ్యతను బట్టి మాండలికం :

ఉదా॥	పిజ్జి	–	(పిజ్జీ)
	కూటరు	–	(స్కూటర్)

ఇసక - (ఇసుక)
డూటి - (డ్యూటీ)
ఎంటిక - (వెంట్రుక)
ఇమ్కూలు - (మ్కూలు)
కూక్ - (కూర్చో)
రాతిరి - (రాత్రి)

Iv. వృత్తిని బట్టి మాండలికం :

కమ్మరి, కుమ్మరి, వడ్రంగి, వ్యవసాయం మొదలైనవారు వృత్తికి సంబంధించిన అనేక పదాల్ని వాడుతారు.

అ. వ్యవసాయవృత్తిగా గల వాళ్ళ మాండలికం :

ఉదా॥ మెట్ట - మెట్టపాలం
లొలిగాబు - లొలికలువు
గుత్త - భూస్వామికి డబ్బుకానీ, వంటకానీ ఇంత ఇచ్చేటట్లు అని ముందుగా చేసుకొనే ఒప్పందం.

ఆ. కమ్మరం, వడ్రంగి వృత్తిగా గలవాళ్ళు కొయ్యబండిలో వాడిన వివిధ భాగాల్ని వివిధ మాండలికంగా మాటంతో పిలుస్తారు:

ఉదా॥ ఆకులు - బండిచక్రానికి బద్దల్లావున్న కొయ్యల్ని 'ఆకులు' అంటారు.
కుండ - బండిచక్రం మధ్యలో గుండ్రంగా వుండి ఆకులు అమరి వుండే గుండ్రని కొయ్యను 'కుండ' అని అంటారు.

v. కుల/వర్గ మాండలికం (Caste Dialect) :

వ్యక్తులు పుట్టి పెరిగిన కులాలు ఆధారంగా ఏర్పడిన మాండలికాలు కుల మాండలికాలు. మానవుడు సంఘజీవి. సంఘాన్ని విడిచిపెట్టి మానవుడు తన జీవితాన్ని కొనసాగించలేడు. వీలుపడదు కూడా. నేడు మన సమాజంలో అనేక కులాల వారు, వృత్తుల వారు నివసిస్తున్నారు. ఒక్కొక్క కులానికీ, ఒక్కొక్క వృత్తికీ తనకంటూ ఒక ప్రత్యేకమైన జీవనవరిధి వుంటుంది. అందువల్ల వాళ్ళు మాటలాడేటప్పుడు ఇతర కులాల వారు వాడని ప్రత్యేకమైన మాండలికాలు వాడతారు. ఆ మాండలిక పదాలు ఇతర వర్గాల వారికి అర్థం కావు కూడా.

భారతదేశంలో కుల వ్యవస్థ వుండడం వల్ల కుల మాండలికాలు చోటు చేసుకున్నాయి. ప్రపంచంలో ఏ భాషలో కూడా కుల మాండలికాలు లేవు ఒక్క భారతదేశంలో తప్ప. అయితే ఉత్తర భారతదేశంలో మాండలికాల విభజన వేరు. దక్షిణ భారతదేశంలో మాండలికాల విభజన వేరు. ఉత్తర భారతదేశంలో అగ్రవర్ణాల మాండలికం, దళితజన మాండలికం అనే రెండు మాండలికాలు వున్నాయి. దక్షిణ భారతదేశంలో బ్రాహ్మణ, బ్రాహ్మణేతర, దళితజన అనే మూడు మాండలికాలు చాలా స్పష్టంగా కన్పిస్తున్నాయి.

ఒకే ప్రాంతానికి చెందిన వ్యక్తుల వ్యవహారంలో కుల వృత్తులకు సంబంధించిన భేదాలు ఉచ్చారణలోనూ, పదప్రయోగాల్లోనూ కన్పిస్తాయి. మనదేశంలో అనేక కుల, మత, వర్గ భేదాలున్నాయి. తెలుగుదేశంలో విభిన్న కులాల, వర్గాల వారి వల్ల కొన్ని ఆచారాలు, కట్టుబాట్లు అవాంతర భేదాలతో ఆయా కుల వర్గాల వారి వ్యవహారంలో భిన్నత్వం ఏర్పడింది. ఇలా ఏర్పడే వాటిని మాండలికాలంటారు. భిన్న కులాల్లో పుట్టినవారు భిన్న రీతుల్లో మాట్లాడతారు. కొన్ని కులాల వారు మాట్లాడితే ఇతర కులాల వారికి అర్థం కాదు. బ్రాహ్మణుల భాషా వ్యవహారానికీ, ఇతరుల భాషా వ్యవహారానికీ చాలా భేదాలు కన్పిస్తాయి.

వైదిక బ్రాహ్మణులు 'వయం దేవస్య' ఎక్కడ ? అంటే మిగిలిన కులాల వారికి తెలియదు. 'వయం దేవస్య' పదానికి భోజనం అని అర్థం. ఇంకో బ్రాహ్మణునికి (పురోహితులు) మాత్రమే ఈ అర్థం గోచరిస్తుంది. ఇది కేవలం సాంకేతికమైన భాష.

ఇరువురు వైదిక బ్రాహ్మణుల సంభాషణ ఇలా వుంటుంది.

''వయం దేవస్య'' ఎక్కడ ?

''దేవాసై'' లో

''తేజోవా'' ఏమున్నా వుంటుందా ?

''ప్రక్రాంతం'' కదూ ! తప్పకుండా వుంటుంది.)

పై సంభాషణలోని నాలుగు వాక్యాల్లో నాలుగు సాంకేతిక శబ్దాలు చోటుచేసుకున్నాయి. ''వయందేవస్య భోజనమ్'' అని శ్రుతి. 'దేవాసై సత్రమానత'' అని నిగమం. ''తేజోవా ఆజ్యం'' అని సంహిత. ''ప్రక్రాన్తమ్ శ్రాద్ధకర్మ కరిష్యే'' అని తద్దిన మంత్రం. ఈ నాలుగు వాక్యాలు సాధారణంగా జన వ్యవహారంలో ఈ రీతిగా వుంటాయి.

(''భోజనమెక్కడ''

''సత్రంలో''

''నెయ్యి ఏమున్నా వుంటుందా?''

శ్రాద్ధకర్మ (తద్దినం) కదా! తప్పనిసరిగా నెయ్యి వుంటుంది.)

(బ్రాహ్మణుల లిల్లలో ఇతర కులాల లిట్లలో గల భేదాలు చాలా స్పష్టంగా కన్పిస్తాయి. బ్రాహ్మణులు లప్రాచ్యపు వెధవ, ద్రాష్టుడా, చుంచ లాంటి పదాలు వాడతారు. ఇదే విధంగా కమ్మరి, వడ్రంగి, బెస్త, చర్మకారులు, స్వర్ణకారులు మొదలైన వృత్తిపని వాళ్ళ భాషలో చాలా ప్రత్యేకతలు కన్పిస్తాయి.

తెలుగుభాషలోని కుల మాండలికాల్ని మూడు రకాలుగా విభజించవచ్చు:

. బ్రాహ్మణ మాండలికం i. బ్రాహ్మణేతర మాండలికం ii. దళితజన మాండలికం.

I. బ్రాహ్మణ మాండలికం :

మన సమాజంలో కొన్ని వేల సంవత్సరాల నుంచి బ్రాహ్మణులు అగ్రవర్ణాలుగా పిలవబడ్డారు. అందువల్లే వారి మాండలికాలు తక్కినవారి కన్నా భిన్నంగా వుంటాయి.

ఉదా॥ ఉదయం, తీర్థం, తద్దినం, దద్దోజనం, పులిహోర, వేడినీళ్ళు, ఈరోజు మడి, జంధ్యం, పోపు, ఊరగాయ, ఇంటి వద్ద / దగ్గర.

II. బ్రాహ్మణేతర మాండలికం :

బ్రాహ్మణులు కాని వారు బ్రాహ్మణేతరులు. వీరి మాండలికాల్లో అబ్రాహ్మణ మాండలికాలు వుంటాయి.

ఉదా॥	ఇంటికాడ	ఉడుకునీళ్ళు
	ఇయ్యాల	పొద్దున
	మధ్యాన్నం	రాతిరి
	తాలింపు	పచ్చడి

III. దళిత జన మాండలికం :

దళిత జనులు మాట్లాడేభాషలో అనేక మాండలికాలు వున్నాయి.

ఉదా॥	కౌను (మాంసం)	యాశకాలు (వేషాలు)
	కూర (అంటే మాంసం అని అర్థం)	అరుంజోతి (అరుంధతి)
	ఎకసెకం (ఎగతాళి)	ఆసికం (హాస్యం)
	ఆరె (చెప్పులు కుట్టే సాధనం))	

IV. వైయక్తిక మాండలికం (Individual Dialect) :

కొన్ని ప్రత్యేక సందర్భాల్లో ఒక వ్యక్తి భాష మిగిలిన వ్యక్తుల భాష కన్నా వేరుగా వుంటుంది. ఒక్కొక్క వ్యక్తికి వుండే ప్రత్యేకమైన భాషని లేదా మాండలికాల్ని వైయక్తిక మాండలికాలంటారు. అంతేకాక పిల్లలతో, వైద్యులతో, అధికారులతో, అనధికారులతో, మిత్రులతో, స్త్రీలతో, నౌకర్లతో భిన్న విధాలుగా మాట్లాడుతారు. దీనికి మూలకారణం

ఆ వ్యక్తి నివసిస్తున్న సాంఘిక పరిస్థితులు అన్న విషయం మనం మరచిపోకూడదు. అవన్నీ ఆ వ్యక్తి యొక్క విభిన్న మాండలికాలుగా గుర్తించవచ్చు. సంతోషం, కోపం, ఆశ్చర్యం మున్నగు సందర్భాల్లో వైవిధ్యాన్ని బట్టి, వ్యక్తుల వయో, లింగ, గౌరవ, ప్రతిష్ఠాది స్థాయిని బట్టి, వైయక్తిక మాండలికాలు ఏర్పడతాయి.

వైయక్తిక మాండలికాలు పుట్టుకకు అనేక కారణాలు కన్పిస్తున్నాయి.

★ వ్యక్తిగతమైన ఉచ్చారణ లోపం.

★ భిన్న ప్రాంతాల్లో వున్న భిన్న భాషలతో సంసర్గం కలిగి వుండడం లేదా భిన్న భాషా లక్షణాలున్న స్వీయ భాషా వ్యవహర్తలతో సంపర్కం కలిగి వుండటం.

★ ఒక వ్యక్తి అన్యభాషా ప్రాంతాల్లో దీర్ఘకాలం వుండి తిరిగి మాతృభాషా ప్రాంతానికి రావటం.

★ వ్యక్తి జీవన స్రవంతికి కలిగే మార్పు.

వైయక్తిక మాండలికాలు కూడా స్థిరంగా వుండవు.

ఉదా॥ I. పిల్లల్ని పిల్చే సందర్భంలో -
ఒరే చిన్నా, భోజనానికి రా.

II. పెద్దల్ని పిల్చే సందర్భంలో -
నాన్నగారూ భోజనానికి రండి.

III. నయాన చెప్పే సందర్భంలో -
కాలం వృధా చేయక చదువుకో మంచి మార్కులొస్తాయి.

IV. మందలింపుగా పలికే సందర్భంలో -
కాలం వృధా చేయకు. బాగా చదివితేనే మంచి మార్కులొస్తాయి.

ఈవిధంగా వ్యక్తుల స్థాయిని బట్టి, సందర్భాన్ని బట్టి, ప్రతి మనిషి మాట్లాడే వైయక్తిక భాషలో మాండలికాలు వుంటాయి.)

III. చారిత్రక మాండలికం (Historical Dialect) :

చారిత్రక ఆధారాల్ని బట్టి ఒకే కాలంలో వున్న రూపాలకు కాలాంతరంలో ఏర్పడ్డ తుల్య రూపాలకు మధ్య చాలా తేడాలున్నాయి. ఈ భేదాలు ప్రాచీన భాష నుంచి ఆధునిక భాష వరకు ఎలా పరిణమించాయో తెలుసుకోవచ్చు. ఈ భేదాలనే చారిత్రక మాండలికాలు అంటారు.

ఉదాహరణకు 'వాడు' అనే పదం అవన్టు-నాన్టు-వాండు, వాడుగా రూపాంతరం చెందింది.

'తూర్పు' అనే పదం తూఱుపు, తుఱుగు, తూపు నే, తూర్పుగా రూపాంతరం చెందింది.

IV. జీవశాస్త్రమపార మాండలికం :

(ఈ మాండలికం రెండు రకాలుగా వుంటుంది. 1. వయస్సును బట్టి ఏర్పడ్డ మాండలికం. 2. లింగభేదం బట్టి ఏర్పడ్డ మాండలికం.

I. వయస్సును బట్టి ఏర్పడ్డ మాండలికం :

పిల్లలు, యువకులు, వృద్ధులు మాట్లాడే భాషలో అనేక మాండలికాలు వున్నాయి.

I. పిల్లల మాండలికం :

ఉదా॥ బువ్వ /అన్నం/
పాచి /పాలు/
లాల /పిల్లి/
బూచి /దెయ్యం/

II. యువకులు మాటలాడే మాండలికం :

ఉదా॥ ఫిగర్ బాగుంది
లైసేశాడు
మొనగాడు
సోగ్గాడు
బీటుకొడుతున్నాడు
అంతసీనులేదు

III. వృద్ధులు మాట్లాడే మాండలికం :

ఉదా॥ దుడ్డుకర్ర, గోసి,
పిల్లకుంక, పిల్లకాకి,

2. లింగభేదం వల్ల ఏర్పడ్డ మాండలికం :

పురుషుల భాషకు, స్త్రీల భాషకు చాలా తేడా కన్పిస్తుంది.

I. పురుషులు మాట్లాడే మాండలికం :

ఉదా॥ నా కోలికి రాకు
ఎన్ని గుండెలు వాడికి
అంత మొనగాడా ?
వాడి అంతు చూస్తా.

II. స్త్రీలు మాట్లాడే మాండలికం :

ఉదా॥	నిండు మనిషికావడం	(నెలతప్పడం)
	నీ ఆకు చించ	(తిట్టు)
	గుడిసేటు	(తిట్టు)
	జిమ్మవడిపోను	(తిట్టు)

ఈ విధంగా తెలుగులో మాండలికాల్ని వర్గీకరించి అధ్యయనం చేయవచ్చు.)

29. ప్రామాణిక భాష

1. భాష :

11వ శతాబ్ది నుంచి 19వ శతాబ్ది ఆరంభం వరకు తెలుగుదేశంలో గ్రాంధిక భాషకే ఎక్కువ ప్రాముఖ్యం ఇచ్చారు. వ్యావహారిక భాషకు ప్రాధాన్యం ఇవ్వలేదు. 19, 20 శతాబ్దాల్లోని ఆంగ్ల భాషాధ్యయనం, వచన వాఙ్మయ వ్యాప్తి, ఇంకా అనేక కారణాలవల్ల ప్రామాణిక భాష వ్యాప్తిలోకి వచ్చింది. ఈ వ్యాప్తికి కారకులైనవారు ప్రధానంగా గిడుగు రామమూర్తి, గురజాడ అప్పారావు గార్లు. వీరేకాక కథలు, నవలలు, వ్యాసాలు, సాంఘిక నాటకాలు, వార్తాపత్రికలు మొదలైనవి ప్రామాణిక భాషాభివృద్ధికి ఎనలేని కృషి చేశాయి. ఈ పరిణామం హర్షించదగ్గది.

(అభివృద్ధి చెందని చిన్నచిన్న భాషా ప్రాంతాల్లో మాండలికాలు వున్నప్పటికీ, నాగరికత, సంస్కృతి, అభివృద్ధి చెందిన భాషా సంఘాల్లో ప్రామాణిక భాష తప్పనిసరిగా వాడుతున్నారు. చాలా ప్రాచీన కాలం నుంచి పాడివంటలకు, సిరినంపదలకు నిలయమైన గుంటూరు, కృష్ణ, జిల్లాల్లో రాజ్య స్థావనలు కూడా జరిగాయి. ఆంధ్రప్రదేశ్‌లో ఈ జిల్లాలకు సంబంధించినవారే కవులు, రచయితలు ఎక్కువగా వున్నారు. వీరు పుంఖాను పుంఖాలుగాతమ రచనల్ని ప్రామాణిక భాషలో రాశారు, రాస్తున్నారు.

ప్రామాణిక భాషలో కూడా కొన్ని ప్రాంతీయ భేదాలు చోటుచేసుకున్నాయి. ఇలా ప్రాంతీయ భేదాలు వున్నప్పటికీ అవి నిత్యవ్యవహారం వల్ల అందరికీ అర్థమవుతూ వుంటాయి. మొత్తంమీద ఆధునిక వచన రచనల్లోనూ, రేడియో, సినిమా, టీ.వీ, మొదలైన ప్రజల వ్యవహార సాధనాల్లోనూ, పత్రికా, పరిపాలనా రంగాల్లోనూ, పాఠ్యపుస్తక రచనల్లోనూ, విద్య, వాణిజ్య, సాంస్కృతిక రంగాల్లోనూ, ఒకటేమిటి అన్ని రంగాల్లోనూ గుంటూరు, కృష్ణ, ఉభయ గోదావరి జిల్లాల్లోని భాషే వ్యవహరించబడుతుంది. అంచేత ఈ జిల్లాల్లోని భాష ఆంధ్రప్రదేశ్‌లో ప్రామాణిక భాషగా వుంది.)

2. ప్రామాణిక భాష ఏది?

("ఏ భాషలోనయినా సంస్కారవంతుల పూనిక వల్లనే ఆ భాషా ప్రయోజనం, వ్యాప్తి విస్తృతమవుతాయి. వాళ్ళెపుడూ అల్ప సంఖ్యాకులుగానే వుంటారు. ప్రపంచంలో చాలా భాషల్లో ఏర్పడ్డ అనేక ప్రాంతీయ భేదాల్లో, ఏదో ఒక ప్రాంతానికి రాజకీయ,

ఆర్థిక, సాంస్కృతిక కారణాలవల్ల ప్రాధాన్యం ఏర్పడి, ఆ ప్రాంతంలో వున్న ఉత్తమ సంస్కారులు వ్యవహరించే భాష ప్రామాణిక భాషగా రూపొందుతుంది".

-- ఆచార్య భద్రిరాజు కృష్ణమూర్తి

3. ప్రామాణిక భాష - లక్షణాలు - ప్రయోజనాలు :

I. ప్రామాణిక భాష ఎక్కువమంది ప్రజలకు సమ్మతంగా వుంటుంది.

II. ప్రామాణిక భాషలోనే విద్యాబోధన జరుగుతుంది.

III. ప్రామాణిక భాషలో విద్య నేర్చుకోవడంవల్ల, విద్యావంతం అన్పించుకుంటుంది.

IV. మాండలికాలకంటే ప్రామాణిక భాషా ప్రయోగానికి ఎక్కువ వ్యాప్తి వుంటుంది..

V. రేడియోలు, దూరదర్శన్, సినిమా, వార్తాపత్రికలు, వచన రచనలు, ఉపన్యాసాలు మొదలైన వైజ్ఞానిక సాధనాలన్నింటిలోనూ ప్రామాణిక భాషనే వాడుతారు.

VI. కొన్ని భాషల్లో ప్రాచీన కావ్య భాషే ప్రామాణిక భాషగా చలామణిలో వుంది. ఇలాంటప్పుడు మాండలికాల ప్రభావం ప్రామాణిక భాషపై పడదు. ఉదా॥ అరబిక్, తమిళం.

VII. ప్రామాణిక భాష, సాంస్కృతిక వైజ్ఞానిక ఐకమత్యానికి ఎంతగానో తోడ్పడుతుంది

4. ప్రామాణిక భాష - అది చేయవలసిన పనులు :

ఏ భాషలోనైనా ప్రామాణి భాష నిర్వహించవలసిన ప్రధానమైన పనులు మూడు వున్నాయి.

I. ఏకీకరణ కార్యం.

II. ప్రతిష్టాపాదక కార్యం.

III. నిర్దేశస్థితి.

I. ఏకీకరణ కార్యం :

ఈ ఏకీకరణ కార్యం ద్వారా ప్రామాణిక భాష మాండలిక భాషా ప్రాంతాలు అన్నింటిని కలిపి, వక్కనున్న భాషల నుంచి వేరుచేసి, ప్రత్యేక భాషగా ఆవిర్భవించడానికి అవకాశం కల్పిస్తుంది.

II. ప్రతిష్టాపాదక కార్యం :

ప్రామాణిక భాషా వ్యవహర్తలకు ఇతరులకంటే సంఘంలో ప్రతిష్టను, గౌరవాన్ని, ఆదరాభిమానాల్ని కలిగిస్తుంది.

III. నిర్దేశస్థితి :

నిత్యవ్యవహారంలో భాషలోని తప్పు ఒప్పుల్ని, స్పష్టంగా చెప్పగలిగే స్థితిలో ప్రామాణిక భాష వుండాలి. అప్పుడే అది ప్రామాణిక భాష అన్పించుకుంటుంది.

6. భాషా ప్రామాణీకరణం - ఆచార్య భద్రిరాజు కృష్ణమూర్తి :

(ప్రామాణీకరణ భాషపై మన దృక్పథం ఈ కింది విధంగా వుంటే మంచిదని ప్రముఖ భాషావేత్త ఆచార్య భద్రిరాజు కృష్ణమూర్తి గారు తన అభిప్రాయాల్ని ఇలా వివరంగా వివరించారు.

I. భిన్న భిన్న ప్రాంతాల్లో భిన్న భిన్న ఉచ్చారణ వున్నప్పటికీ అవగాహన క్షమత వున్నంతవరకు అలాంటి ఉచ్చారణ వైవిధ్యాన్ని మనం తీసుకోవచ్చు.

ఉదా॥

స్పెల్లింగ్ (రాత)		ఉచ్చారణ
పద్యం	పద్దెం,	పద్దెం
నత్యం	నత్తెం,	నచ్చెం

ఇలాంటి ఉచ్చారణ భేదాల్ని బట్టి సూత్రీకరించవచ్చు ప్రామాణిక భాషలో కూడా బంధువర్గాన్ని నిత్యావసర వస్తువుల్ని సూచించే పదజాలంలో అనేక భేదాలు కన్పిస్తున్నాయి. ఇలాంటివాటిని ప్రాంతీయ భేదాలుగా మనం గ్రహించవచ్చు.

II. సాంకేతిక, సాంస్కృతిక మొదలైన పదాల రూపకల్పనలో "ఎరవు" పదాల్ని తీసుకోవడంతోపాటు అందుబాటులో వున్న అన్ని మార్గాల్ని మనం అన్వేషించాలి.

III. ప్రామాణిక భాష ప్రజలందరికీ అందుబాటులో వుండదు. ఇలాంటి సందర్భాల్లో ప్రామాణిక గ్రంథాల్ని ఆయా ప్రాంతీయ భాషల్లో ప్రకటించడం అవసరం. వెనుకబడినవారికి అందుబాటులో లేని భాషలో విద్య నేర్పటంకంటె డబ్బును వినియోగించి వారికి అందుబాటులోవున్న వారి భాషలోనే, విద్య నేర్పించడం అన్ని విధాల ఉత్తమమైన పద్ధతి.

IV. ప్రాంతీయ భాషా పదాల్ని సాధ్యమైనంత వరకు క్రమపద్ధతిలో తీసుకోవడం వల్ల భాష సమృద్ధియై ప్రామాణికత దృఢపడుతుంది. ఉదాహరణకు సంస్కృతం, లాటిన్ భాషలు ప్రాంతీయ భాషల్ని స్వీకరించక పోవడంవల్ల వ్యవహారానికి దూరమయ్యాయి. ఎప్పటికప్పుడు ప్రాంతీయ భాషా పదాల్ని గ్రహించిన భాషలు ఎప్పుడూ ప్రజల్లో వుంటాయి.)

6. భాషా ప్రామాణీకరణం - పరిశోధనా పద్ధతులు

భాషా ప్రామాణీకరణ పరిశోధనకై సుప్రసిద్ధ భాషా శాస్త్రజ్ఞులు ఆచార్య భద్రిరాజు కృష్ణమూర్తి గారు ఐదు సూత్రాల్ని ప్రతిపాదించారు. అవి ఇవి :

I. కృష్ణా, గోదావరి, డెల్టా ప్రాంతవాసులు ఎక్కువ సంఖ్యలో ఆధునిక రచయితలుగా తయారయ్యారు. వీరు తెలుగు భాష ప్రామాణీకరణకు ఎంతగానో దోహదపడుతున్నారు. 20వ శతాబ్దంలో తెలుగు, బెంగాలీ భాషలు ప్రాచీన గ్రాంధిక భాషల్ని విడిచిపెట్టి వ్యవహారిక భాషను విస్తారంగా వాడుతున్నారు. ఈ పరిణామం రావడానికి కారకులు మధ్యతరగతికి చెందిన విద్యావంతులు.

II. వార్తా ప్రసార సాధనాల ప్రభావానికి లోనైన ప్రజల ప్రామాణిక భాషను నవలలు, కవితలు, నాటకాలు మొదలైన సృజనాత్మక రచనల్ని, శాస్త్రీయ రచనల్ని, వచన రచనల్ని పరిశీలించాలి.

III. భాషను ఆధునికీకరణం చేసే పద్ధతుల్ని దాని ప్రభావాన్ని విశ్లేషణాత్మక దృష్టితో తులనాత్మకంగా, అధ్యయనం చేయాలి.

కళాశాల పాఠ్య పుస్తకాల ఉత్పత్తిని ఏ విధంగా జాతీయ రాష్ట్ర సంస్థలు తెస్తున్నాయో, అదే విధంగా వాటి భాషా వ్రణాళికా పరిణామాల్ని పరిశీలించాలి.

ఆంగ్ల భాషా ప్రయోగోపయోగాలతో పోల్చి మన అధ్యయన సరళి ఏ విధంగా వుందో నిర్ధారించుకోవాలి.

IV. ఒక రకమైన భాష సంఘంలో ఎక్కువమంది చేత అంగీకరించబడినంత మాత్రంచేత దానినే అంగీకరించ వలసిన పనిలేదు.

వార్తాపత్రికలు, మాసపత్రికలు, దినపత్రికలు, రేడియో, టీవీలు ఏ విధమైన భాషను ఉపయోగిస్తున్నాయో, పరిశీలించి నిర్ధారించుకోవాలి. ఈ విధమైన సర్వే ఇప్పుడిప్పుడే చేస్తున్నారు. కొన్ని మంచి పుస్తకాలు కూడా వచ్చాయి.

V. రాజకీయశక్తిని గూర్చి, వార్తాపత్రికలు, నవలలు వ్యాసాల భాషా ప్రభావాల్ని గూర్చి కూడా అంచనా వేసుకోవాలి. కృతకశబ్ద రూపాలు తయారుకాకుండా చాలా జాగ్రత్తగా చూసుకోవాలి.

భాషా ప్రామాణీకరణకోసం పరిశోధనలో పాటించవలసిన విషయాల్ని వివరంగా,వివేచనతో వివరించారు కృష్ణమూర్తిగారు.

7. భాషా ప్రామాణీకరణం - టేనర్ :

1968లో టేనర్ దేశ భాషల అభివృద్ధికి ఆరు పద్ధతుల్ని చెప్పారు. ఈ ఆరు పద్ధతులవల్ల భాషా ప్రామాణీకరణంలోని అనేక సమస్యల్ని మనం పరిష్కరించవచ్చు అంతేకాక ఈ వద్ధతులు భాషల ఆధునీకరణకు కూడా ఎంతగానో వుపయోగపడతాయని చెప్పాడు.

I. భాషలో వుపయోగంలో వున్న "ఎరవు" మాటలతోపాటు దేశీయ భావాల్ని ప్రకటించే నూతన భావాల్ని ఆవిష్కరించే అన్ని పదాల్ని వుపయోగించాలి భాషలోవున్న పదాలకు కొత్త భావాల్ని కలిగించి ప్రయోగించుకోవాలి.

II. దేశీయ పదాలు జనవ్యవహారంలో బాగా వ్యాప్తిలో వుంటాయి. ఆ పదాల భావాల్ని చెప్పే నందర్భంలో ఏ పదాల్ని సృష్టించకూడదు. ఒక పదం భాషా వ్యవహరంలో వుంటే ఆ పదాన్ని అందరూ వాడేటట్లు విస్తృత ప్రచారం చేయాలి. దేశీయ పదాల ప్రాధాన్యం తగ్గించకుండా అన్యదేశ్య పదాలు జనవ్యవహారంలో వున్నప్పుడు ఆ పదాలకు స్వభాషలో స్థానం కల్పించాలి.

III. ఒక భాషలో ఒక వదానికి ప్రవేశం కల్పించేటప్పుడు తప్పనిసరిగా ప్రయోజనం వుండాలి.

IV. ఒక భాషలోనికి "ఎరవు" పదాలు తెచ్చేటప్పుడు గ్రీకు, లాటిన్, ఆంగ్ల మొదలైన భాషలనుంచి పుట్టిన పదాలకు ఎక్కువ ప్రాముఖ్యం ఇవ్వాలి.

V. స్వీయ భాషా గత ధ్వనులకు వ్యాకరణ సూత్రాలకు అనుగుణంగా పరభాషా పదాల్ని మార్చుకుని ప్రయోగించాలి.

VI. నూతన పదాల్ని ప్రవేశపెట్టి వాటిని ప్రజల్లో విస్తృతమైన ప్రచారం చేసి ఆ పదాల్ని ప్రజలు ఏ విధంగా స్వీకరిస్తున్నారో జాగ్రత్తగా గమనించాలి. అంతేకాక ఆ పదాల్ని సంభాషణల్లో, ఉపన్యాసాల్లో, తరగతి గదుల్లో ప్రయోగించి ఆ పదాలకు వచ్చిన స్పందనను తెలుసుకోవాలి. ఇలా జరిగిన తర్వాతే నూతన పదాల్ని ప్రకటించాలి.

టేనర్ చెప్పిన పై పద్ధతులు ప్రపంచంలోని అన్ని భాషలకు వర్తిస్తాయి.

8. ప్రామాణిక భాష - ప్రాంతీయ భేదాలు :

ఆంధ్రప్రదేశ్‌లో వ్యవహరించే ప్రామాణిక భాషలోనూ కొన్ని ప్రాంతీయ భేదాలు చోటుచేసుకున్నాయి.

I. రచయితలు, కవులు ఎంతగా ప్రామాణిక భాషలో రాసినా తమ ప్రాంతీయ పదాలు అలవాటు కొద్దీ లేదా అభిమానం కొద్దీ, చేరుతుంటాయి. లేదా అనుకోకుండా సహజంగా వచ్చి చేరుతాయి.

ఉదా॥ అలా, అట్లా, అట్టా.

II. తెలంగాణా ప్రాంతంవారు "వచ్చింద్రు", "చెప్పన్రి", అని వ్యవహరిస్తారు. అయితే రచనల్లోనూ, ఉపన్యాసాల్లోనూ, "వచ్చినాడు", "చెప్పండి" అనే ప్రామాణిక భాషను వుపయోగిస్తారు.

III. ఉభయ గోదావరి జిల్లాల్లో శిష్టులు "వస్తా", "పోతా" అనే పదాల్ని వుపయోగిస్తారు. రాయలసీమ ప్రాంత రచయితలు కూడా శిష్ట వ్యవహార భాషను వాడుతున్నారు.

9. శిష్ట భాష - ప్రామాణిక భాష

సంస్కారవంతులు మాటలాడే భాష శిష్టభాష. అదే ప్రామాణిక భాష. ఈ ప్రామాణిక భాష కూడా అన్ని కాలాల్లో ఒకే విధంగా వుంటుందని మనం చెప్పలేము. చెప్పడం తప్పకూడా. భాషకు మార్పు సహజం. అంచేత కాలానుగుణంగా భాష మారుతుంది.

I. నన్నయ కాలంలో గసడదవాదేశపంధి వుంది. ఉదా॥ "వాడు సెప్పె". ఆధునిక కాలంలో "చ"కారం "స"కారంగా మారితే పామరజన వ్యవహారం అన్పిన్తుంది. 11వ శతాబ్దంలోనే నన్నయ "స"కారం వాడాడు. మూలఘటికకేతన "తెచ్చువాడు" అనేది గ్రామ్యం అన్నాడు. నేడు "తెస్తాడు" శిష్ట భాషా పదం అయింది.

II. ఒక ప్రాంతంలో శిష్ట వ్యవహారంగా వుంటే పదం, మరో ప్రాంతంలో అశిష్ట వ్యవహారంగా కన్పిస్తుంది.

ఉదా॥ రాయలసీమలో శిష్ట వ్యవహారంలోని "వస్తా", "పోతా", అనే శిష్ట రూపాలు ఉభయ గోదావరి జిల్లాల్లో తక్కువ స్థాయి పదాలుగా భావిస్తారు. నేడు శిష్టులు కూడా "అట్లా" అనడంకంటే "అలా" అనడం పరిపాటి అయింది.

III. ఆధునిక కాలంలో తద్భవాలు, దేశ్యాలకంటే అన్యదేశ్యాలు, తత్సమాలకు, శిష్ట వ్యావహారికత, ప్రామాణికత రానురాను పెరిగింది.

ఉదా॥ "కూడా", "కత", "చాకలి" మొదలైన పదాలకంటె "అన్నం", "కధ", "రజక" పదాలు శిష్ట వ్యవహారంలో వున్నాయి.

IV. మాండలిక భేదాలున్న పదాలు సందర్భోచితంగా ప్రామాణిక భాషలో చేరుతాయి.

ఉదా॥ భోగట్టా - సంగతి

సొరకాయ - ఆనపకాయ

V. నేడు అన్ని మండలాల రచయితలు ఆయా ప్రాంతాల్లోని భాషను వాడుతున్నారు. మాండలిక పదాలు ప్రామాణిక భాషలోకి చేరుతాయి.

ఉదా॥ నీ బాంచను కాల్మొక్త దొరా!

పై విషయాల్ని బాగా పరిశీలిస్తే విజ్ఞులు, సంస్కారవంతులు మేధావులు మాటలాడే శిష్ట వ్యావహారిక భాషే ప్రామాణిక భాష.

"ప్రామాణిక భాష క్రమక్రమంగా విజ్ఞాన వ్యాపక సాధనాల ద్వారా వ్యాపించి మిగిలిన మాండలికాల వారికి అనుకరణీయం అవుతుంది. లండన్ నగరంలో సంస్కారవంతుల వ్యవహారాన్ని బట్టి 15, 16, శతాబ్దాల కాలంలో ప్రామాణిక ఆంగ్ల భాష ఏర్పడింది. నేటి ప్రామాణిక ఫ్రెంచి భాష పారిస్ నగరంలోని సంస్కారవంతుల వ్యవహారాన్ని బట్టి ఏర్పడింది. అదే విధంగా ఫ్లొరెన్సు నగరంలోని సంస్కారవంతుల వ్యవహారమే ఇటాలియన్‌గా మారింది. నేటి రోమన్ నగరంలోని సంస్కారవంతుల భాష నవీన ఇటాలియన్ భాషకు ఒరవడిగా వుందని" ఆచార్య భద్రిరాజు కృష్ణమూర్తిగారు తెలియజేశారు.

10. ప్రామాణికేతర భాషా లక్షణాలు :

ప్రామాణిక భాషకు ప్రామాణికేతర భాషకు వున్న ప్రధానమైన లక్షణాల్ని మనం గమనించవచ్చు. భాషా ధ్వనుల్లోని మార్పుల్నిబట్టి, క్రియల్నిబట్టి, నామ ద్వితీయాది విభక్తి స్వరూపాల్నిబట్టి కొన్ని పద స్వరూపాల్నిబట్టి నిర్ణయించవచ్చు.

వ.వ	ప్రామాణికేతర భాషా లక్షణాలు	ప్రామాణిక తెలుగు భాష	ప్రామాణికేతర తెలుగు భాష
I.	అల్ప ప్రాణత	మహా ప్రాణాక్షరాలైన ఖ, ఘ, ఫ, ఛ, లాంటి	క బ ప బ లాంటి ప్రయోగం
II.	అంతస్థరాహిత్యం	వాడు లాంటి పదాలు	ఆడు వకార లోపం
III.	సంయుక్త అక్షరాల అప్రయోగం	ప్ర, స్త	ప, త్త
IV.	ఊష్మ అక్షరాలైన శ ష లు లేక పోవడం	శ, ష	న కార ప్రయోగం
V.	మూర్ధన్య రాహిత్యం	ణ ళ	న ల ప్రయోగం
VI.	స్పష్టోష్మం ఊష్మాల మార్పు	చ	న
VII.	ఊష్మాక్షరాల స్వర్ణాక్షరాల మార్పు	ఫ	వ

11. ప్రామాణిక భాష - ప్రామాణికేతర భాషా భేదాలు :

I. అల్ప ప్రాణత :

	ప్రామాణిక భాష	-	ప్రామాణికేతర భాష
ఉదా:	ఘోరం		గోరం
	దుఃఖం		దుక్కం
	ఫలం		పలం
	భేదం		బేదం

II. అంతస్థ రాహిత్యం :

	ప్రామాణిక భాష	-	ప్రామాణికేతర భాష
ఉదా:	యాగం		ఏగం
	యజ్ఞం		ఎగ్గెం
	యముడు		ఎముడు
	లేడి		ఏడి
	వచ్చాడు		వొచ్చాడు
	వాడు		ఆడు
	వీడు		ఈడు

III. సంయుక్తాక్షరాల అప్రయోగం :

	ప్రామాణిక భాష -	ప్రామాణికేతర భాష
ఉదా।	కుర్చీ	కురిసీ
	ప్రజ	పెజ
	పుణ్యం	పుణ్ణెం
	ప్రమాణం	పెమాణం
	పుస్తకం	పుత్తకం
	వాస్తవం	ఓత్తవం

IV. ఉష్మాక్షరాలైన శ ష లు లేకపోవడం :

	ప్రామాణిక భాష -	ప్రామాణికేతర భాష
ఉదా॥	కషాయం	కసాయం
	భాష	బాస
	భూషణం	బూసనం
	వేషం	ఏసం
	శని	సెని
	శంక	సెంక
	శాశ్వతం	సాస్వతం
	శివుడు	సివుడు
	శుక్రాచారి	సుక్కురాచారి
	శుక్రువారం	సుక్కురారం
	శేషం	సేసం

V. మూర్ధన్య రాహిత్యం :

	ప్రామాణిక భాష -	ప్రామాణికేతర భాష
ఉదా।	గొళ్ళెం	గొల్లెం
	తాళం	తాలం
	నీళ్ళు	నీల్లు
	ప్రయాణం	పయానం
	ప్రాణం	పేనం
	వీణ	ఈన
	వేళాకోలం	ఏలాకోలం

VI. న్పుష్టోష్మం ఊష్మాలుగా మారడం :

	ప్రామాణిక భాష	-	ప్రామాణికేతర భాష
ఉదా॥	చొక్కా		సొక్కా
	చాకలి		సాకలి
	చుక్క		నుక్క
	చంద్రుడు		సెందురుడు
	చిన్నయ్య		సిన్నయ్య
	చవితి		సవితి
	చూచి		చూసి
	చచ్చు		సచ్చు
	చేదు		సేదు

VII. ఊష్మాక్షరాలు న్పర్శాక్షరాలుగా మార్పు :

	ప్రామాణిక భాష	-	ప్రామాణికేతర భాష
ఉదా॥	సోఫా		సోపా
	టిఫిన్		టిపిన్
	కాఫీ		కాపీ
	ఫీజు		పీజు
	ఫిరంగి		పిరంగి

12. న్యూన ప్రామాణిక రూపాలు

ప్రాచీనకాలంలో గ్రాంధిక రూపాలుగా వున్న కొన్ని అచ్చ తెలుగు పదాలు ఆధునిక భాషలో ప్రతిష్టను కోల్పోయాయి. ఇలా ప్రతిష్టను కోల్పోయిన అనేక పదాలు న్యూన ప్రామాణిక రూపాలుగా పరిగణించబడ్డాయి.

ఒకప్పుడు కూడు, బువ్వ అనే పదాలు గౌరవపదాలు. రాను రాను అన్నం అనే పదానికి గౌరవం ఏర్పడింది. దీనికి కారణం 'అన్నం' అనే పదం సంస్కృతపదం కావడం. అందువల్లే 'అన్నం' అనే పదానికి గౌరవం కలిగింది. తర్వాత "భోజనం" కూడా సంస్కృత పదం. వివాహాది శుభకార్యాలకు పిలిచేటప్పుడు భోజనానికి రండి అంటారు. అంటే భోజనం అనే పదానికి అన్నం అనేపదం కంటే గౌరవం ఏర్పడింది. ప్రస్తుతం ఆంగ్లపదమైన "Meals" అనే పదానికి ఎక్కువ గౌరవం ఏర్పడింది. ఇంతకీ అనలు విషయం ఏమంటే కూడు, బువ్వ రెండు పదాలు న్యూన ప్రామాణిక పదాలు.

"ఆలు" అనే అచ్చ తెలుగు పదానికి ప్రాచీనకాలంలో "మంచి" అనే అర్థం వుంది. ఈ పదానికి "భార్య" అనే అర్థం వుంది. ఈ "భార్య" అనే పదం సంస్కృతం. అంచేతనే ఈ పదానికి ఎక్కువ గౌరవం ఏర్పడింది. "ఆవిడ" అనే మాటకు కూడా "మంచి" అనే అర్థం వుంది. ఇక్కడ సారాంశం ఏమంటే "ఆలు" న్యూన ప్రామాణికం.

13. న్యూన ప్రామాణిక రూపాలు - ప్రామాణికేతర రూపాలు :

న్యూన ప్రామాణిక రూపాలకు ప్రామాణికేతర రూపాలకు తెలుగు భాషలో పెద్దగా భేదం లేదు. ఇందులో మహా ప్రాణం అల్ప ప్రాణంగా మారుతుంది.

ఉదాహరణ :

	ప్రామాణిక భాష	-	న్యూన ప్రామాణిక భాష
ఉదా॥	కుంభకర్ణుడు		కుంబకర్ణుడు
	ధర్మం		దర్మం
	ధర్మరాజు		దర్మరాజు
	భారతం		బారతం

"The standard language influences the surrounding dialects at wider range and more pervasively as it gains in prestige. It affects especially provincial centres and through them, their satellite dialects" (Bloomfield, p. 485.)

భాషా ప్రామాణీకరణంవల్ల అనేక ప్రయోజనాలు వున్నాయి. అందులో ముఖ్యమైన ప్రయోజనం భాషకు ఏకరూపత కలుగుతుంది. ఒక్కమాటలో చెప్పాలంటే ఎవరి భాషను ఇతరులు ఎక్కువగా ఆదరిస్తారో, ఎవరి భాషను అధికంగా ఇతరులు అనుసరిస్తారో, అనుకరిస్తారో, ఎవరి భాష అర్థబోధనలో క్లేశకరంగా వుండదో, అలాంటి భాష ప్రామాణిక భాష. అలాంటి భాష మతానికీ, కులానికీ ప్రాంతీయ భేదాలకూ లోనుకాక అతీతమైందిగా వుంటుంది. నేడు సమాచార మాధ్యమంవల్ల అంటే రేడియో, టీ.వీ., సినిమా, పత్రికలు, ఇంటర్‌నెట్ మొదలైన సాధనాలు భాషలకు ఏకరూపతను సాధించి భాషా ప్రామాణికీకరణకు ఎంతగానో తోడ్పడుతున్నాయి. ఈ పరిణామం హర్షించదగ్గది.

ఆంధ్రప్రదేశ్‌లోనూ బయట కూడా గుంటూరు, కృష్ణ, జిల్లాలకు చెందినవారు ఎక్కువగా దూరదర్శన్‌లోనూ, రేడియో, సినిమా రంగాల్లోనూ, ఇంకా వివిధ

వరిశ్రమల్లోనూ, రచనా రంగంలోనూ, కళారంగాల్లోనూ ఒకటేమిటి అన్ని రంగాల్లోనూ అధిక సంఖ్యలో వున్నారు. కాబట్టి వీరి భాషను ఇతరులు ఎక్కువగా ఆదరిస్తున్నారు. అనుకరిస్తున్నారు. అంచేత ఈ జిల్లాల్లోని శిష్టుల భాష "ప్రామాణిక భాష" అయింది.

30. ఆదాన ప్రదానాలు

1. ఆదాన ప్రదానాలు :

మానవుడు సంఘజీవి. అతడు తన అభిప్రాయాల్ని అనుభూతుల్ని, ఆవేదనల్ని, ఆలోచనల్ని, భావాల్ని అభివ్యక్తం చేయడానికి సృష్టించుకున్న మహత్తర సాధనం భాష. సంఘజీవి అయిన మానవునికి తన జీవిత ప్రస్థానంలో సాంఘిక, రాజకీయ సాంస్కృతిక, భౌగోళిక, వ్యాపారసంబంధాది ఇతరేతర కారణాలవల్ల భిన్న జాతులతో, భిన్న వర్గాలతో, భిన్న భాషా వ్యవహర్తలతో, భిన్న సంస్కృతులతో పరిచయం కలగడం సహజమైన విషయం. ఇలా ఒక భాషా వ్యవహర్తకు ఇతర భాషలతో సంపర్కం ఏర్పడేటప్పుడు ఆ రెండు భాషల మధ్య ఆదానప్రదానాలు జరుగుతాయి.

2. అన్య భాషా పద ప్రయోగం :

తెలుగు సాహిత్యంలో అభివృద్ధిచెందిన వాఙ్మయ విశిష్టతల్లో అన్యభాషా పదప్రయోగం ముఖ్యమైంది. ప్రయోజనాత్మకమైంది. విలువైందికూడా. ఒక భాష ఇతర భాషలతో పరస్పర సంబంధం కలిగినకొద్దీ ఆయా భాషల పదాలు వచ్చి చేరడం ఆయా భాషలలోనికి తమ పదాలు చొప్పించబడడం పరిపాటి. ఒక భాషలోని పదాల్ని క్షుణ్ణంగా, సునిశితంగా, పరిశీలించి, పరిశోధించి ఇతర భాషా పదజాలంతో పోల్చిచూస్తే ఆ భాషా పదజాలానికి సహజమైన మూలరూపం ఏమిటో తేటతెల్లమవుతుంది.

ఉదా॥ పుచ్చల శారీ మందిర్.

ఇందులో	పుచ్చల	-	తెలుగుపదం
	శారీ	-	ఆంగ్లపదం
	మందిర్	-	హిందీపదం

ఏ భాషలోని పదాలనైనా ప్రధానంగా రెండు రకాలుగా విభజించవచ్చు.

1. దేశ్యపదాలు (Indegenous Words)
2. అన్యదేశ్యపదాలు (Non-Indegenous Words)

ఏ భాషా కుటుంబంనుంచి భాష పుడుతుందో ఆ భాషా కుటుంబం మూలభాష (Proto-Language) నుంచి నిసర్గంగా (సహజంగా) సంక్రమించిన పదాలు "దేశ్యపదాలు". అలాకాక వివిధ కాలాల్లో బహుముఖ భాషలనుంచి భిన్నభిన్న కారణాలవల్ల ఇతర భాషల్లోకి ప్రవేశించే పదజాలాన్ని "అన్యదేశ్యపదాలు" అంటారు వీటినే "ఎరవుపదాలు" (Loan Words) అని కూడా అంటారు.

ఒకభాష వేరొక భాషనుంచి పదాలు స్వీకరించడాన్ని భాషా శాస్త్రజ్ఞులు "ఎరవు" తెచ్చుకోవడం అని అంటారు. ఒకభాష వేరొక భాషనుంచి పదాల్ని "ఎరవు" తెచ్చేటప్పుడు స్వభాషావర్ణ నిర్మాణానికి అనుకూలమైన పద్ధతిలో పదాల్ని మార్చుకొని తనలో నిబిడీకృతం చేసుకుంటుంది.

3. తెలుగుభాష - అన్యభాషల ప్రభావం :

తెలుగుభాషపై అన్యభాషల ప్రభావం మొదటినుంచి బాగా కన్పిస్తుంది. ఒక్కమాటలో చెప్పాలంటే అన్యభాషల ప్రభావంలేని భాష అంటూ ఏదీ ఈ ప్రపంచంలో లేదు. ప్రపంచంలో దాదాపు 5,000 భాషలున్నాయని భాషావేత్తల అంచనా. ప్రతీ భాషపై అన్యభాషల ప్రభావం కొట్టవచ్చేటట్లు కన్పిస్తుంది. ఏభాష దీనికి మినహాయింపు కాదు. ఎంత ఎక్కువగా అన్యభాషా పదాల సంపర్కం వుంటే అంతగా ఆ భాష ప్రపంచ భాషల్లో అభివృద్ధి చెందిందని భాషావేత్తల అభిప్రాయం. దీనికి ప్రపంచంలో బహుళ ప్రచారంపొంది, అంతర్జాతీయ భాషగా (International Language) గుర్తింపు పొందిన ఆంగ్లభాషను ఉదాహరణగా పేర్కొవచ్చు.

ఒకజాతి వేరే జాతిపై రాజకీయంగా, సాంస్కృతికంగా, సాంఘికంగా, మతపరంగా, ప్రభావం చూపినట్లే, ఒకభాషపై మరోభాషా ప్రభావం స్పష్టంగా కన్పిస్తుంది.

4. ఆదాన ప్రదానాలు - నిర్వచనాలు :

(A) ఆదానం (Borrowing) :

ఒక భాష, ఇతర భాషలనుంచి పదాల్ని స్వీకరించడాన్ని "ఆదానం" అని అంటారు.

(B) ప్రదానం (Lending) :

ఒక భాష తన నుంచి ఇతర భాషలకు పదాల్ని ఇచ్చినట్లయితే "ప్రదానం" అని అంటారు.

ఆదాన పదాలు, ప్రదాన పదాలు రెండూ ఇవ్వటాన్నిబట్టి, తెచ్చుకోవడాన్నిబట్టి ఆయా భాషల్లో అన్యదేశ్యాలు అవుతాయన్న విషయం మనం మరచిపోకూడదు.

ఉదా॥ దుఃఖం, ఖడ్గం, ఘటం, ఛత్రం, ఝరం, కంఠం, ధక్క, రథం, ధరణి, ఫణం, భయం, పఙ్కం, ఆజ్ఞ, శరం, షండం, మొదలైనవి సంస్కృతభాష నుంచి తెలుగుభాషలోకి వచ్చిన పదాలు. అంటే సంస్కృతానికి ఈ పదాలు ప్రదానాలు. మనకు ఆదాన పదాలు (అన్యదేశ్యాలు).

అలాగే దండ, పిండ, పుష్ప, పూజ, బల, మయూర మొదలైన ద్రావిడ పదాలు సంస్కృత భాషల్లో ప్రవేశించాయని పరిశోధకులు అభిప్రాయపడుతున్నారు. అంటే మనకు అవి ప్రదానాలు. సంస్కృతానికి ఆదానాలు (అన్యదేశ్యాలు).

A. ఆదానవదాలు

5. ఆదానవదాలు - కారణాలు :

I. చార్లెస్ హాకెట్ - ఆదానపదాలు - కారణాలు.

II. ఆచార్య పి.యస్. సుబ్రహ్మణ్యం - ఆదానపదాలు - కారణాలు.

I. చార్లెస్ హాకెట్ - ఆదానవదాలు - కారణాలు.

చార్లెస్ యఫ్. హాకెట్ (Charles F. Hockett) ప్రముఖ భాషా శాస్త్రజ్ఞుడు ఏ భాషలోనైనా ఆదానపద ప్రవేశానికి కారణాలు రెండుంటాయని పేర్కొన్నాడు. అవి ఇవి :

1. ఆవశ్యకతా పూరణం (Need-Filling Motive).
2. ప్రతిష్ఠాత్మక పూరణం (Prestige Motive).

1. ఆవశ్యకతా పూరణం (Need-Filling Motive) :

ఒక భాష మాట్లాడేవారికి అంతకు పూర్వం పరిచయంలేని భావంతోకానీ వస్తువుతోకానీ ఇతర భాషా సంపర్కంవల్ల పరిచయం ఏర్పడితే దానికి ఒక కొత్త పదరూపం అవసరమవుతుంది. సాధారణంగా అలాంటప్పుడు నూతన పదాన్ని కల్పించుకోవడంకన్నా పరభాషలో దాన్ని సూచించే పదాన్నే "ఎరవు' తీసుకోవడం జరుగుతుంటుంది. దీన్నే "ఆవశ్యకతా పూరణం" అని అన్నాడు హాకెట్.

కేవలం అవసరం కోసం తెలుగు భాషలో అనేక సంస్కృత, పారశీక, ఉర్దూ పోర్చుగీసు ఆంగ్లభాషా పదాలు చోటుచేసుకున్నాయి.

(i) (అ) ఆవశ్యకతాపూరణం కోసం తెలుగులో చేరిన సంస్కృతపదాలు :

ఉదా॥ రాజు, న్యాయం, ధర్మం, ఆత్మ, భవనం, పరిపాలన, గణితం మొదలైన పదాలు.

(అ) తెలుగులో చేరిన సంస్కృత ప్రత్యయాలు :

ఉదా॥ పనిమంతుడు
ఇబ్బందికరం
మేలుతరం

ఇక్కడ మతువ్, కరం, తరప్ ప్రత్యయాలు సంస్కృతాలు.

(ii) తెలుగులో చేరిన పారసీ ప్రత్యయాలు :

ఉదా॥ జమీన్‌దార్	ఖూనీకోర్
జమాదార్	దగాకోర్
జాగీర్‌దార్	పేచీకోర్

వ్యవసాయదారుడు	అబద్దాలకోర్
జవాబుదారు	తంటాకోర్

(iii) ఉర్దూ నుంచి వచ్చిన పదాలు :

ఉదా॥ పసందు, షరతు, హాజరు, దర్యాప్తు, రొట్టె మొదలైన వందలకొలది పదాలు తెలుగులోకి వచ్చి చేరాయి.

"పూజారివారి కోడలు
తాజాఅగ బిందెజాఱి దబ్బునబడియెన్
మైజారు కొంగుదడిసిన
బాజారే తిరిగి చూచి ఫక్కున నవ్వెన్"

ఇక్కడ "బాజారు" ఉర్దూ పదం.

(iv) పోర్చుగీసునుంచి వచ్చిన పదాలు :

ఆంగ్లేయులకన్నా ముందే పోర్చుగీసువారు మనదేశంలో ప్రవేశించి దక్షిణ భారత రాజకీయాల్లో బాగా జోక్యం చేసుకున్నారు. వారు పాలకులు కావడంవల్ల వారి భాషనుంచి కూడా కొన్ని పదాలు తెలుగు భాషలోకి వచ్చి చేరాయి.

ఉదా॥ అల్మార, అనాస, బొప్పాయి, బాల్చీ, కమీజు, ఇస్త్రీ, మేస్త్రీ, అల్పీ మొదలైన పదాలు.

(v) తెలుగులో చేరిన ఆంగ్లపదాలు :

ఉదా॥ రోడ్డు, రిక్షా, జీపు, కారు, బస్సు, లారీ, రైలు, పెన్ను, బాల్‌పెన్ను, పెన్సిలు, టీ.వీ., రేడియో మొదలైనవి.

(vi) జాతీయాలు :

అన్యభాషల ప్రభావంవల్ల స్వభాషలో లేని కొత్త కొత్త జాతీయాలు (Idioms) కూడా ఏర్పడతాయి.

ఉదా॥ ఆంగ్లం	తెలుగు
Cold looks	శితకన్ను

"Cold Looks" అనేది ఆంగ్ల జాతీయం. ఆంగ్లేయులు ఈ జాతీయాన్ని "చెడ్డ" అర్థంలో వుపయోగిస్తారు. ఆంగ్ల ప్రభావంవల్ల తెలుగువారు కూడా "శితకన్ను" అనే పదాన్ని కూడా "చెడు" అర్థంలో వాడుతున్నారు.

2. ప్రతిష్ఠాత్మక పూరణం (Prestige Motive) :

అన్యభాషా పదప్రయోగం గౌరవప్రదమనే భావంతో, తమ భాషలో తగిన పదాలు వున్నప్పటికీ వాటి స్థానంలో అన్యభాషా పదాల్ని వుపయోగించడం "ప్రతిష్ఠాపూరణం" అని అంటారు.

సంఘంలో ఉన్నత స్థానంలో వున్నవారి భాషను గౌరవంకోసం, ప్రతిష్ఠకోసం, ఇతరులు అనుకరించడం, అనుసరించడం సహజంగా జరుగుతుంటుంది. ఇలా ఉన్నతస్థాయిలో వున్నవారు తమ భాష కాకుండా వేరేభాష మాట్లాడేవారు అప్పుడప్పుడు పాలకులుగా రావచ్చు. అలాంటప్పుడు పాలకుల భాషలోని పదాల్ని, నుడికారాల్ని, జాతీయాల్ని పాలితులు తమ భాషలోకి యథాతథంగా తీసుకోవడం జరుగుతుంది. ఇది ప్రతిష్ఠాత్మక పూరణం.

ప్రతిష్ఠకోసం పాలకుల భాషాపదాల్ని పాలితులు అనుకరిస్తుంటారు. రాజభాష (Official Language) ను ప్రాంతీయ భాషా వ్యవహర్తలు అనునరించడం అనుకరించడం కూడా సర్వసాధారణమైన విషయమే.

(i) స్కాండినేవియన్ భాషనుంచి ఆంగ్లంలోకి వచ్చిన పదాలు :

తొమ్మిది, పదకొండు శతాబ్దాల మధ్య ఇంగ్లండుపై డెన్మార్కు దేశస్థులు దండయాత్రలు జరిపారు. ఈ కారణంగా ఆంగ్లభాషలోకి డెన్మార్కు దేశీయుల భాష అయిన స్కాండినేవియన్ నుంచి అనేక పదాలు వచ్చి చేరాయి.

ఉదా॥ They, Them, Their, Are, Call, Egg, Law, Skirt, Skin, Sky.

(ii) ఫ్రెంచి భాషనుంచి ఆంగ్లంలోకి వచ్చిన పదాలు :

పన్నెండు, పద్నాలుగు శతాబ్దాల మధ్య ఫ్రెంచివారు ఇంగ్లండును పరిపాలించారు. ఈ కాలంలో వందలకొలదీ ఫ్రెంచిపదాలు ఇంగ్లీషులోకి వచ్చి చేరాయి.

ఉదా॥ Chamber, Annual, Cordial.

పాలితులు, పాలకుల భాషలనేకాక ఆచార వ్యవహారాల్ని కూడా అనుకరిస్తారు. ఆచార వ్యవహారాల్లో ఉన్నతుల్ని అనుకరించడంవల్లే భాషలో ఆదానం జరుగుతుందని చెప్పవచ్చు.

ఫ్రెంచిభాషా ప్రభావంవల్ల ఇంగ్లీషులో ఆహారంగా వుపయోగించే జంతువుల మాంసానికి ఫ్రెంచి పేర్లు వచ్చాయి. ఇంగ్లీషు మాటలు జంతువుల పేర్లుగా మాత్రమే మిగిలాయి.

ఉదా॥ Ox - Beef

Calf - Veal

Swine - Pork

Sheep - Mutton

ఈ జంటల్లో రెండో పదం ఫ్రెంచి పదం.

(iii) ప్రతిష్ఠకోసం తెలుగులో చేరిన పదాలు :

శాతవాహనుల పరిపాలనా కాలంలో ప్రాకృతం, మహమ్మదీయుల పరిపాలనా కాలంలో ఉర్దూ, పారసీ, అరబిక్, ఆంగ్లేయుల పరిపాలనా కాలంలో ఆంగ్లం రాజభాష అయిన కారణంగా ఆయా భాషా పదాల్ని ప్రతిష్ఠ కోసం మన ఆంధ్రులు స్వీకరించారు.

ఉదా॥ తెలుగు - ఆంగ్లం

అమ్మ - మమ్మీ (Mummy)

నాన్న - డాడీ (Daddy)

"అమ్మ" అనడానికి ఆంగ్లంలో "మమ్మీ" అనీ, "నాన్న" అనడానికి "డాడీ" అని అంటారు.

ఇలా ఆంగ్ల పదాల్ని ప్రతిష్ఠకోసం వాడుతుంటారు.

"దారి" అనే తెలుగు పదం వాడుకలోనుంచి భ్రష్టం కాగా "రోడ్డు" (Road) అనే ఆంగ్ల పదమే వాడుతున్నాం.

ఆంధ్రులు ప్రతిష్ఠకోసం పారశీ పదం "రోజీ" ను "రోజా"గా వాడుతున్నారు.

తెలుగు కవులు దీర్ఘ సంస్కృత సమాసాల్ని ప్రయోగించడం కూడా ప్రతిష్ఠాత్మక పూరణం కారణం చేతనే అని చెప్పవచ్చు. ఉదాహరణకు -

1. మదమాతంగ తురంగ కాంచన లసన్మాణిక్య గాణిక్యసం
పదలోలింగొనివచ్చి యిచ్చి ముదమొప్పంగాంచి సేవించి ర
య్యుదయాస్తాచలసేతు శీతనగ మధ్యోర్వీపతుల్ సంతతా
భ్యుదయున్ ధర్మజు దత్సభాస్థితు జగత్పూర్ణ ప్రతాపోదయున్
-- నన్నయ - 19 ప. 1 ఆ. సభాపర్వం

2. రయవిచలత్తురంగమ తరంగములన్ మదనాగ నక్ర సం
చయముల సంచలచ్చటుల సైనిక మత్స్యములన్ భయంకరం
బయియదువృష్ణిభోజ కుకురాంధక వాహినియుం గలంగెని
ర్దయతర రోష మారుతనితాంత సమీరితమైక్షణంబునన్
-- నన్నయ - 33 ప. 2 ఆ. సభాపర్వం

3. అద్భావాగ్విబుదమ్మహో వచనకవ్యాహారమాహావచ
స్పిద్ధమ్మా కృతతాం గతః కలిరితి శ్రీసూక్తి విద్యాధర
మ్మిద్ధౌద్ధత్య మగాల్లయంహికుధియా మిత్థం వదత్కిన్నర
మ్మద్ధీరాగ్రణి గెల్పుటుత్సవ మునం దయ్యెన్న భమ్మంతయున్

-- ఆముక్తమాల్యద - 4. 6

4. అటజని కాంచె భూమిసు రుడంబర చుంబి శిరస్సరజ్ఝరీ
పటలముహుర్ముహుర్లు రదభంగ తరంగ మృదంగ నిస్వన
స్ఫుటనటనానుకూల పరిపుల్ల కలాపకలాపి జాలమున్
గటక చరత్కరేణు కరకంపితసాలము శీతశైలమున్

-- మనుచరిత్ర - 2.3.

5. కలదుల్లోక మహా మహోగ్రహతభుగ్జాలావళీ నిర్జల
స్థలదంభోనిధిలక్ష్య హైమదతపక్ష క్షోదదక్షోరుది
గ్వలభీదుర్భర భేరికాభయదభాంకారైక సంప్రీణితా
చలవైరిస్తుతకీర్తి సాంద్రుడు వసుక్ష్మా పాలచంద్రుండిలన్

-- వసుచరిత్ర - 2, 102.

II. ఆచార్య పి.యస్. సుబ్రహ్మణ్యం-ఆదానవదాలు మరికొన్ని కారణాలు:

చార్లెస్ హాకెట్ చెప్పిన కారణాలేకాక మరికొన్ని కారణాలవల్ల కూడా తెలుగులో పదాలు వచ్చి చేరడానికి అవకాశం వుందని ఆచార్య పి.యస్. సుబ్రహ్మణ్యంగారు "ఆధునిక భాషాశాస్త్ర సిద్ధాంతాలు" అనే గ్రంథంలో చెప్పారు.

1. ప్రతిష్ఠ కోసమే కాకుండా నభ్యతను సూచించే ఉద్దేశంతో కూడా మనం ఇతర భాషా పదాల్ని వాడుతాం.

ఉదా॥ "ఉచ్చ" అనడానికి బదులు సంస్కృత పదమైన "మూత్రం" కానీ, ఇంగ్లీషు పదమైన "urine" కానీ వాడుతున్నాం. ఇలాంటివే, సంభోగం, మలం మొదలైన పదాలు.

2. ఉన్నతస్థాయిలో వున్నవారు ఇతర భాషా వ్యవహర్తలుకాక, దేశ భాషా వ్యవహర్తలైనప్పుడు వారి మాండలికంలోని పదాలు ఇతర మాండలికాలలోకి వ్యాప్తి చెందుతాయి.

ఉదా॥ తిండి, కూడు, బువ్వ (దేశ్యపదాలు)
అన్నం, భోజనం (సంస్కృత పదాలు)
ఇంటివద్ద, ఇంటికాడ, ఇంటిదగ్గర (తెలుగు పదాలు)

3. సభల్లోనూ, సంభాషణల్లోనూ, ఉపన్యాసాల్లోనూ, విద్యా విషయక చర్చల్లోనూ, ప్రతిష్ఠా పూరకమైన ఇతర భాషా పదాల్ని దేశ్యపదాలకు బదులుగా వాడుతారు

ఉదా॥ మిమ్మల్ని చూడటానికి వచ్చాను - తమ దర్శనార్థం వచ్చాను

పిలుపు - ఆహ్వానం

పెళ్ళి - వివాహం

6. ఆదానపదాలు - రకాలు :

I. బ్లూమ్‌ఫీల్డ్ - ఆదానపదాలు - రకాలు

II. ఆధునిక భాషా శాస్త్రజ్ఞులు - ఆదానపదాలు - రకాలు

I. బ్లూమ్‌ఫీల్డ్ - ఆదానపదాలు - రకాలు :

సుప్రసిద్ధ భాషావేత్త బ్లూమ్‌ఫీల్డ్ (Bloomfield) 1933లో ముద్రించిన తన "Language" అనే గ్రంథంలో ఆదానాల్ని మూడురకాలుగా (Three Types of Borrowing) గా వర్గీకరించాడు.



1. సన్నిహిత ఆదానం (Intimate Borrowing)
2. సాంస్కృతిక ఆదానం (Cultural Borrowing)
3. మాండలిక ఆదానం (Dialect Borrowing)

1. సన్నిహిత ఆదానం (Intimate Borrowing) :

భౌగోళిక సాన్నిధ్యం వల్ల జరిగే ఆదానం సన్నిహిత ఆదానం. ఒకే భౌగోళిక ప్రాంతంలో (Geographical area) రాజకీయ కారణాలనవల్ల ఆ ప్రదేశానికి సంబంధించిన భాషతోపాటు ఇతర భాషలు కూడా వ్యవహరించేటప్పుడు ఆ ఇతర భాషలలోని పదాలు, స్థానిక భాషలోకి ప్రవేశించడాన్ని "సన్నిహితాదానం" అని అంటారు.

తెలుగువాళ్ళకు తమిళ, కర్ణాటక, మహారాష్ట్ర ఒరిస్సా మొదలైన ప్రాంతాలతో భౌగోళికంగా, రాజకీయంగా సన్నిహిత సంబంధముంది. ఈ కారణాల వల్ల తెలుగు భాషలోకి తమిళ, కన్నడ, మరాఠీ ఒరియా భాషల్లోని అనేక పదాలు ప్రవేశించాయి

(i) తమిళ పదాలు :

చిత్తూరు, నెల్లూరు జిల్లాలు తమిళనాడుకి దగ్గరగా వుండడం వల్ల ఆ జిల్లాల్లోని తెలుగు భాషలో తమిళ పదాలు చేరాయి.

ఉదా॥ సాంబారు, సాపాటు, వడ

(ii) కన్నడ పదాలు :

అనంతపురం, కర్నూలు, మహబూబ్‌నగర్ జిల్లాలు కర్ణాటక రాష్ట్రానికి సరిహద్దు ప్రాంతాల్లో వున్నాయి. కాబట్టి ఆ జిల్లాల్లోని తెలుగు భాషలో కన్నడ పదాలు చేరాయి.

ఉదా॥ పుంటికూర (గోంగూర)

బాడుగ (అద్దె)

బాలేపండు (అరటిపండు)

(iii) మరాఠీ పదాలు :

అదిలాబాద్, నిజామాబాద్ జిల్లాలు మహారాష్ట్ర సరిహద్దులో వున్నాయి. అందుకే మరాఠీ పదాలు తెలుగు భాషలోకి వచ్చి చేరాయి.

ఉదా॥ కులకర్ణి, చెకడాబండి, గెడంచు.

(iv) ఒరియా పదాలు :

విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలు ఒరిస్సా రాష్ట్రానికి సరిహద్దులో వున్నాయి. అందుకే అనేక ఒరియా పదాలు తెలుగు భాషలో ప్రవేశించాయి.

ఉదా॥ బేపి (కుక్క)

పెయ్య (దూడ)

కంబారి (నౌకరి)

బుగత (యజమాని)

ఉభాలు (ఊడ్పులు)

2. సాంస్కృతిక ఆదానం (Cultural Borrowing) :

ఇతర ప్రాంతీయుల సంస్కృతితో సాన్నిహిత్యం ఏర్పడినపుడు ఆ సంస్కృతి గొప్పదనే భావంతో దాన్ని అనుసరించడం, అనుకరించడం సహజం. అలాంటప్పుడు ఆ సంస్కృతికి సంబంధించినవారి పదజాలాన్ని "ఎరవు" గా తెచ్చుకోవడం జరుగుతుంది. దీన్నే బ్లూమ్‌ఫీల్డ్ "సాంస్కృతిక ఆదానం" అని అన్నాడు.

మతం, న్యాయం, పరిపాలన, నాగరిక వేషం, కళలు, యాంత్రికత మొదలైన అంశాలన్నీ సంస్కృతికి సంబంధించిన అంశాలు. వీటికి సంబంధించిన భాషాంశాలు ఇరుగు పొరుగు భాషల్లో పరస్పరం మార్పులుపొందే అవకాశం కలిగివుంటాయి.

ఇరుగు పొరుగు భాషలైన తమిళం, కన్నడం, మరాఠీ, ఒరియా భాషల "సాంస్కృతిక పదాలు" అనేకం తెలుగులో చేరాయి.

(i) తమిళం నుంచి వచ్చిన సాంస్కృతిక పదాలు

ఉదా॥ తిరుచూర్ణం, ఆళ్వారు, పిళ్ళై.

(ii) కన్నడం నుంచి వచ్చిన సాంస్కృతిక పదాలు

ఉదా॥ హంగు, హోయలు, హాళిగలు, బేడలు.

(iii) మరాఠీ నుంచి వచ్చిన సాంస్కృతిక పదాలు

ఉదా॥ పీట, లోటా, డేరా.

(iv) ఒరియా నుంచి వచ్చిన సాంస్కృతిక పదాలు

ఉదా॥ పన్నె (దువ్వెన), రేక (చేద), భోగట్టా (సమాచారం)

ఉర్దూ, ఆంగ్ల భాషల నుంచి కూడా తెలుగు భాషలోకి సాంస్కృతిక ఆదాన పద్ధతిలో అనేక పదాలు ప్రవేశించాయి.

(i) ఆంగ్లం నుంచి తెలుగులోకి చేరిన సాంస్కృతిక పదాలు

ఉదా॥ కలం, డ్యాన్సు, ఫ్యాషన్, సినిమా.

(ii) ఉర్దూ నుంచి తెలుగులోకి చేరిన సాంస్కృతిక పదాలు

ఉదా॥ కలం, కాగితం, కమీజు.

(iii) ఇదే విధంగా సాంస్కృతికాదానంవల్ల అరబిక్, పారసీ, పోర్చుగీసు, ఫ్రెంచి పదాలు తెలుగులో చేరాయి.

ఉదా॥ మసీదు, నవాబు, అల్లా, అమీరు

3. మాండలిక ఆదానం (Dialect Borrowing) :

ఒకే భాషకు చెందిన మాండలికాల మధ్య జరిగే ఆదానాన్ని "మాండలికాదానం" అంటారు.

ఉదా॥ గల్లీ, నల్లా, నాస్తా, ఫికర్ వంటి పదాలు తెలంగాణా మాండలిక పదాలు. ఈ తెలంగాణా మాండలిక పదాల్ని సముద్రప్రాంతంవారు కూడా కొంతమంది వాడుతుంటారు.


ఆదాన పదాలు - రకాలు
(ఎ) సామాన్య పదాలు
I. వస్తువుల పేర్లకు సంబంధించినవి
II. భావాలకు సంబంధించినవి
(బి) సమస్త పదాలు మరియు పద బంధాలు
I. ఉచ్చారణ సంబంధమైన ఆదానాలు
II. పదాదానం
III. ఆదాన విక్షేపాలు
IV. వికృతరూప ఆదానాలు
V. సహజరూప ఆదానాలు
VI. ఆదాన అనువాదాలు
VII. ఆదాన సంకర పదాలు
I. సక్రమాదాన అనువాదాలు
II. ఆదాన భావానువాదాలు
III ఆదాన సృష్టాలు
I. అన్యభాషా పదాలు పరమందు చేరే పదాలు
II. అన్యభాషా పదాలు పూర్వమందు చేరే పదాలు
III. అన్యదేశ పదం దేశీపదం ఒకే అర్థంలో ప్రయోగించబడే పదాలు

సముద్రతీరం నుంచి రాయలసీమకు వలసపోయినవారు మోట (కపిల) వంటి పదాల్ని వ్యవహరిస్తారు.

ఉదా॥ చేసిండు - (తెలంగాణా) చేసినాడు - (రాయలసీమ)

మండలం	స్త్రీలు		పురుషులు
కోస్తా	నాయనమ్మ	అమ్మమ్మ	తాత
రాయలసీమ	జేజి	అవ్వ	జేజినాయన, తాత

II. ఆధునిక భాషా శాస్త్రజ్ఞులు - ఆదానపదాలు - రకాలు :

ఆధునిక భాషా శాస్త్రజ్ఞులు నిశితంగా పరిశీలించి ఆదాన పదాల్ని కొన్నిరకాలుగా వర్గీకరించారు.

(ఎ) సామాన్య పదాలు (Simple Words) :

సామాన్య పదాలు అంటే వ్యష్టిరూపాలు. ఇవి మరల రెండు విధాలు. ఒకటి వస్తువుల పేర్లకు సంబంధించినవి. రెండు భావాలకు సంబంధించినవి.

(i) వస్తువుల పేర్లకు సంబంధించినవి :

ఉదా॥ రేడియో, టి.వి., సైకిల్, ఫేన్ మొదలైనవి.

(ii) భావాలకు సంబంధించినవి :

ఉదా॥ వేల్యూషన్, కాంట్రాక్టు మొదలైనవి.

(బి) సమస్త పదాలు మరియు పదబంధాలు :

(Compound Words and Phrases)

I ఉచ్చారణ సంబంధమైన ఆదానం (Pronunciation Borrowing) :

భిన్న భాషా సమాజాలు, కొన్ని కారణాల వల్ల ఒకే సమాజంగా మారినప్పుడు విదేశీయులు దేశీయ పదజాలాన్ని, దేశీయులు విదేశీ పదజాలాన్ని తమకుతోచిన విధంగా ఉచ్చరిస్తుంటారు. దీన్నే ఉచ్చారణ సంబంధమైన ఆదానం అంటారు.

(i) విదేశీయులు - దేశీయ పదాలు :

ఉదా॥ విదేశీయులు దేశీయ పదమైన "తిరుచిరావళ్ళి" ని "ట్రిచ్చి" అనీ, "తిరునెల్వేలి" ని "టిన్నెవెల్లి" అనీ ఉచ్చరిస్తున్నారు. ఇలాగే "రాజమహేంద్రి" ని "రాజమండ్రి" అనీ, "కాకినాడ" ని "కోకొనాడ" అని అంటారు.

(ii) స్వదేశీయులు - విదేశీ పదాలు :

ఉదా॥ స్వదేశీయులు విదేశీ పదాల్ని "రోడ్" (Road) ని "రోడ్డు" అనీ, "హాస్పిటల్" (Hospital) ని "ఆసుపత్రి" అనీ, "స్కూల్" (School) ని "ఇస్కూల్" అని ఉచ్చరిస్తున్నారు.

ఆంగ్లంలోని "F" అనే ధ్వని తెలుగులో "ఫ" కారంగా ఉచ్చరించడం జరుగుతుంది.

ఉదా॥	ఆంగ్లం	తెలుగు
	Sofa	సోఫా
	Tiffin	టిఫిన్
	Coffee	కాఫీ
	Fees	ఫీజు

II. పదాదానం (Lexical Borrowing) :

అన్యదేశ్యాల్ని తమ భాషకు సహజమయ్యేటట్లు మూలభాషకి సమీప ఉచ్చారణతో ఉచ్చరించడం "పదాదానం" అంటారు.

ఉదా॥	ఆంగ్లం	తెలుగు
	Exercise Book	ఎక్సర్‌సైజ్ పుస్తకం
	Linguistics Text Book	లింగ్విస్టిక్స్ పాఠ్య గ్రంథం
	Government Hostpital	గవర్నమెంటు వైద్యశాల
	Hotel Meal	హోటల్ భోజనం

III. ఆదాన విక్షేపాలు (Loan Shifts) :

భాషలో వున్న ఒక పాత పదానికి కొత్త అర్థం కల్పించి వాడడాన్ని "ఆదాన విక్షేపం" అని అంటారు. వీటినే "ఆదాన పరివృత్తాలు" అని కూడా అంటారు.

ఉదా॥ "విద్యుత్తు" అనే పదానికి అసలు అర్థం "మేఘాల్లో పుట్టే మెరుపు" దీన్ని ఇప్పుడు "Electricity" అనే అర్థంలో వాడుతున్నారు.

"ఆకాశవాణి" అనే పదానికి అసలు అర్థం "ఆకాశంలో ఎవరో దేవత పలికే పలుకులు". అవి ఇప్పుడు రేడియో ద్వారా విన్పించే ధ్వనులకు పర్యాయంగా వాడుతున్నారు.

"సూది" అనే పదాన్ని ఆంగ్లభాషా ప్రభావంవల్ల దేశీయార్థమైన "నిట్టింగ్‌నీడిల్" అనే అర్థంతోబాటు "ఇంజక్షన్" అనే అర్థంలో కూడా వాడుతున్నారు. "సూది" అనే పదానికి మొదట్లో "నీడిల్" అనే అర్థం వుండేది. అది ఆంగ్లభాషా ప్రభావంవల్ల "ఇంజక్షన్" అనే అర్థాన్ని కూడా సంతరించుకుంది. కాబట్టి ఇది ఆదానవిక్షేపం.

"ప్రసారం" అనే పదాన్ని "Radio Broadcast" అనే అర్థంలో ప్రయోగిస్తున్నాం. కాబట్టి ఇది కూడా ఆదానవిక్షేపమే.

"రైలు" (Rail) ఆంగ్లంలో పట్టాలకు వాడిన పదం. తెలుగులో ఆ పట్టాలమీద నడిచే బండికి వాడుతున్నారు. ఇలాగే మరికొన్ని :

ఉదా॥

కాగితం	-	పత్రం	-	అగ్రిమెంట్
తీగ	-	తంతి	-	టెలిగ్రాం
బెల్ కొట్టే గంట	-	గంట	-	టైమ్ మొదలైనవి

IV. వికృతరూప ఆదానాలు/నమీకృత ఆదానాలు (Assimilated Loan Words) :

ఇతర భాషల నుంచి వచ్చిన పదస్వరూపం పలు మార్పులకు లోనై ప్రవేశించినవి, వికృతరూప ఆదానాలు. వీటినే "సమీకృత ఆదానాలు' అని అంటారు

ఉదా॥	ఆంగ్లం	తెలుగు
	Hospital	ఆసుపత్రి
	Plaster	పల స్త్రీ
	Desk	డసుకు
	Glass	గళాను

V. సహజరూప ఆదానాలు/అనమీకృత ఆదానాలు

(Unassimilated Loan Words) :

ఎలాంటి మార్పులు, చేర్పులు లేకుండా సహజంగా ఇతర భాషలనుంచి వచ్చిన పదాలు సహజరూప ఆదానాలు. వీటినే "అసమీకృత ఆదానాలు" అని అంటారు. ప్రాచీన వ్యాకర్తల తత్సమాలు ఇలాంటివే.

ఉదా॥	ఆంగ్లం	తెలుగు
	Car	కార్
	Doctor	డాక్టర్
	Police	పోలీస్

VI. ఆదాన అనువాదాలు/అనూదిత ఆదానాలు (Loan Translation) :

ఒక భాష నుంచి మరో భాషలోకి అనువదించేటప్పుడు వచ్చే ఆదానాన్ని "ఆదాన అనువాదాలు" అని అంటారు. వీటినే అనూదిత ఆదానాలు అనీ "ఆధార భాషాంతరీకరణం' అని కూడా అంటారు.

ఉదా॥ ఆంగ్లం	తెలుగు
Round Table Conference	గుండ్రని బల్ల సమావేశం
Summ t Talks	శిఖరాగ్ర సమావేశాలు
Black Market	నల్లబజారు
Black Money	నల్ల డబ్బు, నల్ల ధనం
Television	దూరదర్శిని
Telephone	దూరశ్రవణం
Tablet	గోలీ, మాత్ర, బిళ్ల
Capsule	గొట్టం
Income Tax	ఆదాయంపన్ను
Pen Friend	కలం స్నేహితుడు, కలం స్నేహితురాలు
Programme	కార్యక్రమం
Family Planning	కుటుంబ నియంత్రణం

అనువాద ఆదానాల్ని తిరిగి మూడు రకాలుగా భాషా శాస్త్రజ్ఞులు విభజించారు.

1. సక్రమాదాన అనువాదాలు (Proper Loan Translation)
2. ఆదాన భావానువాదాలు (Loan Renditions)
3. ఆదాన సృష్టాలు (Loan Creatives)

1. సక్రమాదాన అనువాదాలు (Proper Loan Translation) :

ఒక భాష నుంచి మరో భాషలోకి అనువాదం సక్రమంగా జరిగితే అది "సక్రమాదాన అనువాదం".

ఉదా॥ ఆంగ్లం	తెలుగు
United Nations Organization	ఐక్యరాజ్యసమితి
(U.N.O)	(ఐ.రా.స)
Waste Paper Basket	చిత్తుకాగితాల బుట్ట
(W.P.B)	(చి.కా.బు)

2. ఆదాన భావానువాదాలు (Loan Renditions) :

మూలభాషలోని పదార్థాన్ని మాత్రమే గ్రహించి ఏ భాషలోకి ఆ పదం అనువదించవలసివుందో ఆ భాషకి సంబంధించిన సమానార్థకాల్ని తయారుచేయడం "ఆదానభావానువాదం" అవుతుంది.

ఉదా॥	ఆంగ్లం	తెలుగు
	Cooling Glasses	చలువజోళ్ళు
	Printing Mistakes	ముద్రారాక్షసం
	Easy Chair	పడకకుర్చీ

పై వాటిలో నగభాగం పదానువాదం. తక్కిన భాగం స్వతంత్రానువాదం.

Cooling అంటే చలువజోళ్ళు. ఇక్కడ "Cooling" అనువదించబడింది. "Glasses" అనే ఆంగ్లపదానికి తెలుగువదం సృష్టించబడింది. ఇలాగే తక్కినవి గ్రహించాలి.

3. ఆదాన సృష్టాలు (Loan Creatives) :

భిన్న భాషా ప్రభావాలవల్ల భిన్న భాషలకి సమానమైన నూతన పదరూపాలు ఆయా భాషల్లో సృష్టిస్తే వాటిని "ఆదాన సృష్టాలు" అని అంటారు.

ఉదా॥	ఆంగ్లం	తెలుగు
	Match Box	అగ్గిపెట్టె
	White Paper	తెల్ల కాగితం (శ్వేతపత్రం)

Match = అగ్గి, Box = పెట్టె, "Match" అనే పదానికి తెలుగులో "అగ్గి" అనే సమానార్థకముంది. ఇది సరైన సమానార్థకం కాదు. శబ్దానువాదంకాక అర్థానువాదాన్ని పాటించడం వల్ల "అగ్గి" అనే సమానార్థకాన్ని ఇవ్వడం జరిగింది. కాబట్టి ఇది ఆదాన సృష్టం.

White = తెల్ల, Paper = పత్రం. ఇక్కడ "Paper" అంటే "పత్రం" అనే అర్థం వుంది. "పత్రం" అంటే పూర్తి వివరణతో కూడిన అధికార పత్రమని అర్థం. "తెల్లని కాగితం" అనేది ప్రతి పదానువాదమవుతుంది. దీన్నే "పాలకాగితం" అని కూడా అంటారు. అందువల్ల ఇది ఆదాన సృష్టమవుతుంది. సంస్కృతభాషా ప్రభావంవల్ల "శ్వేతపత్రం' అని పిలుస్తాం. ఇలాగే మరికొన్ని.

ఉదా॥	ఆంగ్లం	తెలుగు
	Scholarship	ఉపకార వేతనం
	Rocket	రోదసీనౌక
	Golden Jubilee	స్వర్ణోత్సవాలు
	Local Boards	స్థానిక సంస్థలు

VII. ఆదాన సంకర పదాలు (Hybrid forms) :

దేశ్య, అన్యదేశ్య భాషాపదాల కలయికతో ఏర్పడే సమస్తరూపాలు ఆదానసంకర పదాలు అవుతాయి. వీటినే "ఆదానమిశ్ర రూపాలు" అని అంటారు. మన పూర్వ వైయాకరణులు చెప్పిన వైరి సమాసాలు ఇలాంటివే. ఇవి మరల మూడురకాలు.

1. అన్యభాషా పదాలు పరమందు చేరే పదాలు
2. అన్యభాషా పదాలు పూర్వమందు చేరే పదాలు
3. అన్యదేశ్యపదం, దేశీపదం ఒకే అర్థంలో ప్రయోగించే పదాలు

1. అన్యభాషా పదాలు పరమందు చేరే పదాలు :

ఉదా॥	మట్టిరోడ్డు	కుట్టుమిషన్
	దొంగనోటు	పిండిమిల్లు
	ఇనుపగేటు	మంచిగిరాకి
	తలపిన్ను	తలపాగా
	నీళ్ళగ్లాను	పండగరోజు
	కఱకంఠుడు (సంస్కృతం)	
	చావుకబురు (ఉర్దు)	

2. అన్యభాషా పదాలు పూర్వమందు చేరే పదాలు :

ఉదా॥	కరెంటుదీపం	కరెంటుస్తంభం
	టీ అంగడి	నోటుపుస్తకం
	ఖజానాపెట్టి	కసాయిదొడ్డి
	కంట్రోలుధర	గోరీరాయి
	రేడియోనాటిక	జండాగుడ్డ
	గర్భగుడి	మైలురాయి

3. అన్యదేశ్యపదం, దేశిపదం ఒకే అర్థంలో ప్రయోగించే పదాలు :

ఒకే పదం రెండు పర్యాయాలు పునరుక్తి అయితే ఇలాంటి రూపాల్ని "ఆదాన పునరుక్తులు" అని అంటారు. అన్యదేశపదం, దేశిపదం ఒకే అర్థంలో ప్రయోగించబడ్డ సమస్త రూపాలు.

ఉదా॥	గేటువాకిలి	పక్కసైడు
	డోరు తలుపు	అగ్గినిప్ప
	రైలుకమ్మలు	బేగ్ సంచి
	స్లేటు పలక	పేపరుకాగితం

B. ప్రదాన పదాలు

7. ప్రదాన పదాలు - రకాలు :

ఆధునిక భాషా శాస్త్రజ్ఞులు క్షుణ్ణంగా పరిశోధన చేసి ప్రదానపదాల్ని కొన్ని రకాలుగా విభజించారు. అవి ఇవి :



ప్రదాన పదాలు (Lended Words) :

ఇంతవరకు మనం ఇతర భాషల నుంచి తెలుగుభాషలోకి చేరిన పదాల్ని (ఆదాన పదాల్ని) పరిశీలించాం. ప్రస్తుతం తెలుగుభాష నుంచి ఇతర భాషల్లోకి ప్రవేశించిన పదాల్ని (ప్రదాన పదాల్ని) గూర్చి పరిశీలిద్దాం.

I. తెలుగుభాష నుంచి ఇతర భాషల్లోకి చేరిన పదాలు.

II. భారతీయ భాషల నుంచి ఆంగ్లభాషలోకి చేరిన పదాలు.

I. తెలుగుభాష నుంచి ఇతర భాషల్లోకి చేరిన పదాలు :

1. తెలుగు నుంచి ఆంగ్లంలోకి ప్రవేశించిన పదాలు :

ఉదా॥	తెలుగు	ఆంగ్లం
	బండి	Bandi
	పందికొక్కు	Bandicoot

2. తెలుగు నుంచి మరాఠీభాషలోకి ప్రవేశించిన పదాలు :

ఉదా॥	తెలుగు	మరాఠీ
	ఆటపాట	ఆటపాట
	ఉండ	ఉండా
	ఎలమ్మ	యలమ్మా
	గడ్డ	గడ్డా
	కొంప	కోంప
	చెంబు	చంబూ
	చుట్టి	చుట్టు
	మంది	మాందీ

II. భారతీయ భాషల నుంచి ఆంగ్లభాషలోకి చేరిన పదాలు :

తెలుగుభాష నుంచేకాక భారతీయ భాషలైన సంస్కృతం, హిందీ నుంచి కూడా అనేక పదాలు ఆంగ్లభాషలోకి వెళ్ళాయి.

భారతీయ భాషలనుంచి ఆంగ్లంలోకి సుమారు 2,000 పదాలు ప్రవేశించాయని భాషా పరిశోధకులు చెప్పుతున్నారు.

R.E. Hawkins గారు "Common Indian Words in English" అనే వ్యుత్పత్తి నిఘంటువును ప్రామాణికంగా రాశారు. దీన్నే 1984లో Oxford University Press, London వారు ముద్రించారు.

1. సంస్కృతం నుంచి ఆంగ్లభాషలోకి చేరిన పదాలు :

ఉదా॥	సంస్కృతం	ఆంగ్లం
	అభినయ	Abhinaya
	అద్వైత	Advaita
	భారత్	Bharat
	బ్రహ్మచర్య	Brahmacharya
	యోగా	Yoga

2. హిందీ నుంచి ఆంగ్లభాషలోకి చేరిన పదాలు :

	హారతి	Aarati
	ఆయారామ్ గయారామ్	Ayaram gayaram

మా	Ma
మహారాజ్	Maharaj
గురుకుల్	Gurukul
హరిజన్	Harijan

ఇంతవరకు మనం ఆదాన ప్రదాన పదాలు గూర్చి సునిశితంగా పరిశీలించాం. ఒక భాషలో ఆదాన పదాలు తక్కువ, ఎక్కువ అనేది ఆ భాషా వైశిష్ట్యాన్ని విస్తృతత్వాన్ని మాచిస్తుంది. ప్రపంచంలోని ప్రతి భాషలోనూ ఆదాన ప్రదాన పదాలు వుంటాయి. ఆదానం వల్ల భాష పరివుష్టం అవుతుంది. ప్రదానంవల్ల భాష బహు ప్రాంత వ్యాప్తమవుతుంది. కాబట్టి ఆదాన ప్రదానాలు భాషాభివృద్ధికి ఎంతో దోహదం చేస్తాయని చెప్పవచ్చు.

31. అన్యదేశ్యాలు (Loan Words)

1. అన్యదేశాలు :

ఒక భాషలో సహజసిద్ధంగా వున్న పదాలు "దేశీయాలు" (Indigenous), ఇతర భాషల నుంచి వచ్చిన పదాలు "అన్యదేశ్యాలు". వీటినే "ఎరవు" పదాలు అనీ, "ప్రాతిదేయ" పదాలనీ, "అన్యదేశ్యాలు" అని అంటారు. ఆంగ్లంలో వీటిని "Loan Words" అని వ్యవహరిస్తారు.

తెలుగు భాషలో ప్రవేశించిన ఇతర భాషల్లో ప్రధానమైనవి తమిళం, కన్నడం, సంస్కృతం, ప్రాకృతం, మరాఠీ, ఒరియా, హిందీ, ఉర్దూ, తుర్కీ, పర్షియన్, పోర్చుగీసు, డచ్చి, ఫ్రెంచి, ఆంగ్లపదాలు మొదలైనవి.

2. తెలుగులో అన్యదేశ్యాలు - రకాలు :

A. నజాతీయ భాషలు (ద్రావిడ భాషలు)

తెలుగు భాషకు సోదర భాషలు వరినరన్న నజాతీయ భాషలు (Sister Languages) తమిళ కన్నడ భాషలు. తెలుగు, తమిళం, కన్నడం మొదలైన ద్రావిడ భాషలు ఒకే మూల మాతృక నుంచి ఏర్పడ్డాయి. ప్రాచీన మూల ద్రావిడం (Proto-Dravidian) నుంచి పుట్టి పెరిగి అభివృద్ధి చెందిన భాషలని భాషా శాస్త్రజ్ఞులు నిర్ధారించారు. తమిళ, కన్నడ భాషలు తెలుగు భాషకు ఇరుగు పొరుగు భాషలు. భౌగోళిక, సాంఘిక, ఆర్థిక, సాంస్కృతిక, రాజకీయాది కారణాల వల్ల, శైవ వైష్ణవ మతాల ప్రభావం వల్ల సమీప వర్తిత్వంవల్ల తమిళ, కన్నడ భాషల ప్రభావం తెలుగు భాషలో చాలా స్పష్టంగా కన్పిస్తుంది.

I. తమిళ పదాలు :

తమిళ భాషలోని మత సంబంధమైన పదాలు, భోజన సంబంధమైన పదాలు తెలుగు భాషలోకి ఎక్కువగా చేరాయి.

(i) మత సంబంధమైన పదాలు :

ఉదా॥ తిరు, ఆళ్వారు, నైనారు, నంబి, తంబి, నాంచారి, తేవారం, జియ్యరు, తిరుమణి, తిరుచూర్ణం, తిరునాళ్ళు, తిరువారాధనం, తిరుమొళిగ, తాయారు, అలవేలుమంగ, మొదలైనవి.

(ii) భోజన సంబంధమైన పదాలు :

ఉదా॥ సాంబారు, సాపాటు, వడ, దోసె, ఇడ్లీ, ఉప్మా, మొదలైనవి.


తెలుగులో అన్యదేశ్యాలు - వర్గీకరణం
(ఎ) నజాతీయ భాషలు
(సమీపవర్తి నజాతీయాలు - ద్రావిడ భాషలు)
I. తమిళం
II. కన్నడం
(బి) విజాతీయ భాషలు
I. పరినరస్థ విజాతీయాలు
II. దూరవర్తి విజాతీయాలు
1.
హిందార్య భాషలు
(సమీపర్తి విజాతీయాలు)
2.
హిందూస్థానీ
భాషలు
1.
పర్సో అరబిక్
భాషలు
2.
ఇండో యూరోపియన్
భాషలు
I. సంస్కృతం
II. ప్రాకృతం
III. మరాఠి
IV. ఒరియా
I. హిందీ
II. ఉర్దూ
I. అరబ్బీ
II. టర్కీ
III. పారసీ
I. పోర్చుగీసు
II. డచ్చి
III. ఫ్రెంచి
IV. ఆంగ్లం

(iii) ఇతర పదాలు :

ఉదా॥ తిరువన్నామలై, పెణ్డార్, పాణ్డాన, అయ్యర్, తళిగ, మళిగ, నంది, మణ్డాన, తైరు, ముదలియార్, పిళ్ళై, నంబళం, అణ్ణామలై, నాయనార్, అరంగేట్రం, ఆడుప్ప, తోమాల, మాళిగ, ముక్కాల్, మొదలైనవి.

II. కన్నడ పదాలు :

తెలుగుభాషతో అధిక సంబంధం కలిగిన ద్రావిడభాష కన్నడం. కన్నడం తెలుగుభాషకు సజాతీయ భాష. అంటే దగ్గర సంబంధం కలది. (Cognate Language).

ఉదాహరణ :

కైవారం	హేమాహేమీలు	హల్లె
దేవర	బేడలు	హూ
హత్తు	మజ్జిగె	హూసె
హెచ్చు	హెగ్గడి	అజ్జలు
హజ్జ	హేరాళం	సాకు
సంగవాచి	హొయలు	కెలసం
గండరగండ	హోరాహోరి	హంగు
అరసు	హళిగ	హదను
బిడాం	హారతి	హాయి
బసవ	హజిరు	హోటా
హొన్ను	హజారం	గండపెండారం
హోదా	గెనుసు	గర్ధ

B. విజాతీయ భాషలు :

I. పరిపరస్థ విజాతీయాలు :

1. హిందార్య భాషలు (Indo-Aryan Languages) :

సంస్కృతం, ప్రాకృతం, మరాఠీ, ఒరియా భాషలు హిందార్య (Indo-Aryan) భాషలు. ఇవి తెలుగు భాషకు పరిసరస్థ విజాతీయ భాషలు. ఈ భాషల పదాలు భౌగోళిక, సాంఘిక, ఆర్థిక, సాంస్కృతిక, రాజకీయ, కారణాల వల్ల తెలుగులో ప్రవేశించాయి.

(i) వరిపాలనా నంబంధమైన వదాలు :

ఉదాహరణ :	వంస్కృతం	తెలుగు
	ఆదేశ	ఆదేశం
	నిర్బంధ	నిర్బంధం
	వరిపాలన	వరిపాలన
	మణ్డల	మండలం
	రాజ్యాఙ్గ	రాజ్యాంగం
	రాష్ట్ర	రాష్ట్రం
	విమాన	విమానం
	సైన్య	సైన్యం

(ii) వ్యాయ వంబంధమైన వదాలు :

ఉదాహరణ :	వంస్కృతం	తెలుగు
	ఋణ	ఋణం
	చట్ట	చట్టం
	దణ్డన	దండన
	నష్ట	నష్టం
	ధర్మ	ధర్మం
	న్యాయ	న్యాయం
	లాభ	లాభం
	శిక్షా	శిక్ష

(iii) ఇతర వదాలు :

ఉదాహరణ :	వంస్కృతం	తెలుగు
	స్నానం	తానం
	ఇంద్ర	ఇందర
	చక్ర	చక్ర
	అగ్ని	అగ్గి
	శూర్పణఖా	చుప్పనాక
	నిత్యమ్	నిత్తెం
	సత్యమ్	సత్తెం
	మన్త్ర	మంతరం

యుగాది	ఉగాది
రాత్రి	రాతిరి
కీర్తి	కీరితి
చన్ద్ర	చందురుడు
భక్తి	బత్తి

(ఆ) ప్రాకృత పదాలు :

సంస్కృత భవం తద్భవం అనీ, సంస్కృత సమరూపాన్ని తత్సమమనీ అంటారు. కొన్ని ప్రాంతాల్లో ప్రచారంలో వున్న పదాల్ని దేశిపదంచే వ్యవహరిస్తారనీ వీటన్నింటి సమాహార భాషా విశేషాన్ని, ప్రాకృతం అని దండి మొదలైన పండితులు చెప్పారు. ప్రాకృతులంటే సాధారణ ప్రజలనీ, వారు వ్యవహరించే భాష కాబట్టి అది ప్రాకృతం అనీ కొందరు ప్రాకృత పండితుల అభిప్రాయం. ప్రాకృతం నుంచి సంస్కృతం పుట్టిందని కొందరు, సంస్కృతం నుంచి ప్రాకృతం పుట్టిందని కొందరు పండితుల అభిప్రాయం.

ఉదాహరణ :	ప్రాకృతం	తెలుగు
	ఆసా	ఆన
	జూద	జూదం
	రాణ	రాణము
	తంతీ	తంతి
	రాణీ	రాణి
	వేర	వేరం
	సిరీ	సిరి
	ఆరత్తియ	హారతి
	అహంకార	హంకారం
	కిరీడి	క్రీడి
	కురవమ	క్రోవి
	హింగు	ఇంగువ
	హిమ	ఇమం
	నుంక	ఉంకువ
	ఆలత్తర్	లత్తుక
	వాడ	వాడ
	అడవి	అడవి

(ఇ) మరాఠీ పదాలు :

మరాఠీ భాష తెలుగుకు విజాతీయ భాష (Non-congnate Language). మరాఠీభాష ఆర్యభాషా కుటుంబానికి చెందింది. మరాఠీభాష తెలుగునాడుకు ఇరుగుపొరుగున వుంది. మరాఠీ భాషాపదాలు తెలుగులో చేరాయి.

ఉదాహరణ :

ఘే (ప్రశంస)
భళిభళి (మేలుమేలు)
రాహుతులు (సైనికులు)
ఉగ్రాణము (సామాను పెట్టుకొనే చోటు)
ధమామి (వాద్య విశేషం)
ఖంగార్ (కంగారు)
గోవే (గోవ)
చాడీ (చాడి)
చావడీ (చావడి)
బిడార (బిడారం/బిడారు)
రామో (రాజీ/రావు)

పాగా, శివాజీ, కాగడా, కొరడా, షేఖువా, దణి, పంచె, కమరు, కిచిడీ, కుందనం, గంజాయి, గస్తు, గాగరా, తావీజు, కిరాణా, పడేలు, రావు, పంతులు, కిరాయి, లోట, మొదలైనవి.

(ఈ) ఒరియా పదాలు :

విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలు ఒరిస్సా రాష్ట్రానికి దగ్గరగా వుండడంవల్ల ఒరియా భాష ప్రభావం ఎక్కువగా కన్పిస్తుంది.

ఉదాహరణ :

పన్నె (దువ్వెన)
బుగత (భూస్వామి)
భోగట్టా (సమాచారం)
రేక (చేద)
కంబారీ (జీతగాడు)
ఉభాలు (ఊడ్పులు)
బందా (చిన్న చెరువు)
బేపి (కుక్క)
మొరియులు (మరమరాలు)

2. హిందూస్థానీ భాషలు :

హిందీ, ఉర్దూ భాషలు హిందూస్థానీ భాషలు. ఇవి తెలుగుభాషకు పరిసరస్థ విజాతీయ భాషలు. భౌగోళిక, సాంఘిక, ఆర్థిక, సాంస్కృతిక, రాజకీయ కారణాలవల్ల ఈ పదాలు తెలుగులో చోటుచేసుకున్నాయి.

(అ) హిందీ పదాలు :

ఉదాహరణ : అంగూర్, కిమ్మత్తు, కుశాలు, దివాలా, మెహర్బానీ, పాకీ, బడాయి, దోస్తీ, చుడీదార్, మినహా మొదలైనవి.

నతాయించు
ఋణయించు
భరాయించు
} "ఇంచు" తెలుగు ప్రత్యయం

(ఆ) ఉర్దూ పదాలు :

ఉర్దూ భాషలోని పరిపాలన, న్యాయ, సాంస్కృతిక, వస్తుభూషణాలకు సంబంధించిన పదాలు తెలుగులో చేరాయి.

(i) పరిపాలన పదాలు :

ఉదాహరణ :	ఉర్దూ	తెలుగు
	కౌల్	కౌలు
	నవాబ్	నవాబు
	నౌకర్	నౌకరు
	రసీద్	రసీదు
	వసూల్	వసూలు
	సుల్తాన్	సుల్తాను

(ii) వ్యాయ వంబంధమైన వదాలు :

ఉదాహరణ :	ఉర్దూ	తెలుగు
	కైద్	ఖైదు
	గుమస్తా	గుమస్తా
	తాకీద్	తాకీదు
	దస్తావేజ్	దస్తావేజు

(iii) పాంవ్కృతిక వదాలు :

ఉదాహరణ :	ఉర్దూ	తెలుగు
	అల్లాహ్	అల్లా
	గులామ్	గులాం
	ఫకీర్	పకీరు
	మవ్జిద్	మసీదు
	సలామ్	సలాం
	మక్కా	మక్కా

(iv) వస్తుభూషణాది వదాలు :

ఉదా॥ కుర్చీ, కుర్తా, గాబు, జంబుఖానా, తకిలీ, చర్ఖా, చాకు, జరీ, ఖరీదు, ఖర్చు, కండువా, జిగినీ, బాదినీ, బాజాబందు, లంగా, కూడా, మేజా, మొదలైనవి.

(v) ఇతర వదాలు :

ఉదాహరణ :	ఉర్దూ	తెలుగు
	కాబు	ఖాబు
	జోడ్	జోడు
	కరార్	ఖరారు
	ఖండియా	కండువా
	హుషార్	ఉషారు
	ఫీజు	పీజు
	ఫిరంగీ	పిరంగి
	ఖాతా	కాతా
	లహర్/లాహోర్	లాహరి
	మజర్	మైజారు
	షాయ్‌వాయ్	వన్నాయి
	దర్యాప్త్	దర్యాప్తు

కచేరి, పాదుషా, ఫర్మాన్, వకాలత్, కితాబ్, కిల్లా, సిపాయి, బందోబస్తు, దివాను, తుపాకీ, బందు, జాగీర్దారు, తహశీల్దారు, సిరస్తాదారు, గుమస్తా, షరాబు, హజారు, హవల్దారు, ఫిర్యాదు, ఫసలీ, మొదలైనవి.

II. దూరవర్తి విజాతీయాలు :

1. పర్సో-అరబిక్ భాషలు :

అరబ్బీ, తుర్కీ, పారశీక (పర్షియన్) భాషలు పర్సో అరబిక్ భాషలు. ఇవి తెలుగుభాషకు దూరవర్తి విజాతీయభాషలు. 13వ శతాబ్దంలో మహమ్మదీయుల పరిపాలనా కాలంలో రాజకీయ, సాంస్కృతిక, వ్యాపార, మత కారణాలవల్ల అరబిక్ పర్షియన్ భాషా పదాలు తెలుగులోకి చేరాయి.

(అ) అరబ్బీ పదాలు :

ఉదాహరణ :	అరబిక్	తెలుగు
	జిల్లా	జిల్లా
	జిద్	జిద్దు
	జరీ	జరీ
	తారీఖ్	తారీకు
	ఖబుర్	కబురు
	కైఫ్	కైపు
	అల్లాహ్	అల్లా

(అ) తుర్కీ పదాలు :

తుర్కీ పదాలు కూడా కన్పిస్తున్నాయి.

ఉదా॥ కుర్పీ, తుర్కీ (తురక)

(ఇ) పారశీక (పర్షియన్) పదాలు :

ఉదాహరణ :	పారశీక	తెలుగు
	జమానా	జమానా
	చీజష్	జప్పు
	జాగీర్దార్	జాగీర్దారు
	తరాజు	త్రాసు
	కులహ్	కుల్లా

అప్‌రంజ్	అవరంజి
ఫర్మానా	పరూమాన
హకీమ్	ఎకిమీడు (యజమాని)
ఉస్తుదార్	హస్తిభారం (పునాది)
నర్‌నామా	నరినామా (చిరునామా)
ఖుసీ	ఖుసి (సంతోషం)
నకీబు	నకీబు (హెచ్చరికచేసే వేత్రధారి)
పంజ్	పంజు (ప్రకాశించే రత్నాలు చెక్కిన)
బాజిర్	బజారు (బజారు)
రోజ్	రోజు (దినం)
లాల్	లాలు (ఎరువు)
వజీర్	వజీరు (మంత్రి)
షహర్	షహరు (నగరం)
సర్దార్	సర్దారు (సేనాపతి)
హవేలి	హవేలీ (ప్రాసాదం)
ఫర్ద్	వద్దు (అకౌంటు)
అస్వార్	అసివారు (విహారం)
కార్వబార్	కారుబారు (పెత్తనం)
కిస్త్	కిస్తి (వాయిదా ప్రకారం డబ్బు చెల్లించడం)
మంజిల్	మజిలి
గుల్‌బర్గ	కలబరగ (పట్నం పేరు)
దుభాషియా	దుబాసి

పర్షియన్ (అరబిక్) భాషలకు సంబంధించిన పదాలు చాలా వున్నాయి:

(i) రాజకీయ సంబంధమైన పదాలు : సుల్తాను, పాదుషా, ఫర్మానా హుజూరు, కితాబు, మొదలైనవి.

(ii) సైనికపరమైన పదాలు : సిపాయి, తుపాకీ, బందూకు, ఫిరాయించు, ఫౌజు, బందోబస్తు, మొదలైనవి.

(iii) వ్యాపార వరమైన వదాలు : దుకాణం, త్రాసు, మొదలైనవి.

(iv) రెవెన్యూ వదాలు : కొలు, కుళ్కి, దుంబాలా, మొదలైనవి.

(v) వ్యాయశాఖ వదాలు : దివాను, నకలు, నకాబత్తు, మొదలైనవి.

(vi) సామాన్య ప్రజలు వువయోగించే వస్తుసామాగ్రివరమైన వదాలు: కుర్చీ, గాబు, మొదలైనవి.

(vii) వస్త్ర విశేషాలైన వదాలు : కలంకారీ, జంబుఖానా, కుల్యాయ, జలతారు, మొదలైనవి.

(viii) ఆటలకు వంబంధించిన వదాలు : గంజిఫా, మొదలైనవి.

2. ఇండో-యూరోపియన్ భాషలు (Indo-European Languages) :

ప్రవంచంలో ప్రస్తుతం వ్యవహారంలో వున్న భాషలు సుమారు 5000 వరకు వున్నాయని భాషా శాస్త్రజ్ఞులు అభిప్రాయవడ్డారు. ప్రవంచంలోని జవాభా సంఖ్య సుమారు 620 కోట్లపైన. ప్రవంచ భాషలన్నింటినీ భాషా శాస్త్రజ్ఞులు స్థూలంగా నాలుగు రకాలుగా వర్గీకరించారు. అవి ఇవి :

(a) వంశానుగుణ వర్గీకరణం లేక జాత్యాశ్రిత వర్గీకరణం
(Geneological or Genetic Classification)

(b) వదాంశ వర్గీకరణం లేక నిర్మాణాశ్రిత వర్గీకరణం
(Morphological or Typological Classification)

(c) భౌగోళిక వర్గీకరణం
(Geographical Classification)

(d) ధ్వన్యాత్మక వర్గీకరణం
(Phonological Classification)

భాషా శాస్త్రజ్ఞులు వంశానుగుణ భాషల్ని ప్రధానంగా మరల వది భాషా కుటుంబాలుగా విభజించారు. అందులో ఇండో-యూరోపియన్ భాషా కుటుంబం ఒకటి. ఇది పెద్ద భాషా కుటుంబం. ఇండో-యూరోపియన్ భాషా కుటుంబంలో అనేక ఉవశాఖలు వున్నాయి. ప్రాంతీయ భేదాన్నిబట్టి తూర్పు నుంచి వశ్చిమం వరకు వ్యాపించి వున్న కుటుంబం ఇది.

తెలుగుభాషపై ఇరుగుపొరుగు భాషల ప్రభావమేకాక యూరోపియన్ భాషలైన పోర్చుగీసు, డచ్చి, ఫ్రెంచి ఆంగ్ల భాషల ప్రభావం కూడా వుంది. ఇవి తెలుగుభాషకు దూరవర్తి విజాతీయ భాషలు, వాణిజ్య, రాజకీయ, సాంస్కృతిక, మత, సాంఘిక, కారణాలవల్ల ఇవి తెలుగులో ప్రవేశించాయి. వివిధ కాలాల్లో విదేశీయులు

వరిపాలించడంవల్ల, వ్యాపారాలు చేయడంవల్ల, వాళ్ల భాషల్లోని పదాలు మన భాషలోకి వచ్చి చేరాయి.

(అ) పోర్చుగీసు పదాలు :

ఇండో-యూరోపియన్ భాషా కుటుంబంలో అంతర్భాగమైన ఇటాలియన్‌శాఖకు చెందిన భాషల్లో "పోర్చుగీసు" ఒకటి. దీనిని లాటిన్ మాండలికం (Latin Dialect) అని కూడా అంటారు. తెలుగుభాషపై ప్రభావం చూపిన యూరోపియన్ భాషల్లో "పోర్చుగీసు" భాష మొదటిది. క్రీ.శ. 1498లో పోర్చుగీసువారు భారతదేశపు పశ్చిమతీరంలోకి ప్రవేశించడంతో పోర్చుగీసుభాషకు తెలుగుభాషకు సత్సంబంధాలు ఏర్పడ్డాయి. పోర్చుగీసువారిని బుడతకీచులని కూడా వ్యవహరిస్తారు. "పోర్చుగీసు" అనే పదం ఆంగ్లం, "బుడతగీచు" అనే పదం పోర్చుగీసు, "పోర్చుగీసు" అనే పదం "పోర్తగీజ్" అనే పదం నుంచి పుట్టింది.

పోర్చుగీసువారికి వాణిజ్యాది సంబంధాలుగల ఇతర దేశాల్లో తిరిగేటప్పుడు కన్పించిన కొత్తకొత్త పండ్లను, మొక్కల్ని వలసదేశాలకు తెచ్చిపెంచే అలవాటు వుండేది. అదే విధంగా పోర్చుగీసువారు మనదేశానికి వచ్చేటప్పుడు కొన్ని పండ్లను, మొక్కల్ని, కాయల్ని, వస్తువుల్ని తీసుకొనివచ్చారు. వీరికి చెట్లు, మొక్కలంటే ఎంతో ప్రేమ. దాని ఫలితంగా అనాస, జామ, క్యాబేజీ, బంగాళదుంప, బొప్పాయి, మిరప, వేరుశెనగ, సీతాఫలం మొదలైన అనేక పోర్చుగీసు పదాలు తెలుగుభాషలో చేరాయి.

(i) **గృహవరికరాలకు సంబంధించిన పదాలు :**

ఉదా॥ బాల్చీ, పీపా, అల్మార, మేజా, సబ్బు, మొదలైనవి.

(ii) **కూరగాయలకు సంబంధించిన పదాలు :**

ఉదా॥ అనాస, బొప్పాయి, క్యాబేజీ, మొదలైనవి.

(iii) **వర్తక సంబంధమైన పదాలు :**

ఉదా॥ కోస్తా, గిడ్డంగి, గోదాం, బంకు, మొదలైనవి.

(iv) **వస్త్ర సంబంధమైన పదాలు :**

ఉదా॥ ఇస్త్రీ, కమీజు, కాజా, బొత్తం, తువ్వాలు, మొదలైనవి.

(v) **సైనిక సంబంధమైన పదాలు :**

ఉదా॥ కపితాను, కమాను, పటాలం, సార్జంటు, మొదలైనవి.

(vi) ఇతర పదాలు :

ఉదా॥ బిస్కతు, బాతు, మేస్త్రీ, అల్పీ, మొదలైనవి.

(ఆ) డచ్చి పదాలు :

"డచ్" భాష ఇండో-యూరోపియన్ భాషాకుటుంబంలోని జర్మానిక్ శాఖకు చెందింది. కళావర్ - క్లోవర్ (Klover) అనే డచ్చి భాషా పదానికి ఇది పరిణతరూపం.

కక్కస్ - (కక్కుస్) కక్ బూ హూయిస్ అనే డచ్చి భాషపదం దీనికి మూలం.

బత్తాయి - బత్తావియా దీవుల నుంచి డచ్చి వర్తకులు తెచ్చినఫలవృక్షం ఇది.

పంపరమాస - ఇది వృక్ష విశేషం. దీనికి వంపరపనస అనీ, పంపరయనాస అనీ రూపాంతరాలు వున్నాయి.

నీల్‌కోల్ (Kneel Koal) దుంప, తురుపు (Treemp) నూల్‌కోల్ ఇరోపేటో మొదలైన పదాలు డచ్చి భాషపదాలు.

(ఇ) ఫ్రెంచి పదాలు :

ఫ్రెంచి భాషా పదాలు తెలుగులో చాలా తక్కువగా వున్నాయి.

మదామ్ - మదాము.

ప్రాంచీ, కిచన్, పరాంసు, ఫిరంగి, కుసిని, కమాను, మేడమ్, బీరువా మొదలైనవి ఫ్రెంచిపదాలు.

(ఈ) ఆంగ్ల పదాలు :

తెలుగు భాషపై ఆంగ్ల భాషా ప్రభావం చాలా ఎక్కువగా కనబడుతుంది. తెలుగుభాషపై సంస్కృత భాష తర్వాత ఆంగ్లభాష చూపినంత ప్రభావం మరేభాష చూపలేదు. వీటికి అనేక కారణాలున్నాయి.

ఆంగ్లేయుల పరిపాలనవల్ల రాజకీయ, సాంఘిక, మత, సాహిత్య, సాంస్కృతిక, వైజ్ఞానిక రంగాల్లో అనేక పెనుమార్పులు వచ్చాయి. ఈ పరిణామం హర్షించతగ్గ విషయం. దాని ఫలితంగా ఆంగ్లపదాలనేకం తెలుగుభాషలో ప్రవేశించాయి. ఆంగ్లేయుల పరిపాలన పోయినా ఆంగ్లభాషా ప్రభావం తగ్గలేదు. మీదుమిక్కిలి రోజురోజుకీ ఎక్కువవుతుంది కూడా. దీనికి కారణం ఆంగ్లభాష అంతర్జాతీయభాష కావడమే. ఆంగ్లపదాలు వాడని భారతీయుడు వుండడంటే అతిశయోక్తి కాదేమో! భారతీయ భాషలన్నింటిలోకి ఆంగ్లభాష ప్రవాహంలా ప్రవహించింది. నేడు నిరక్షరాస్యుడు కూడా ఆంగ్లపదాలు వాడడం నర్వ సాధారణమైంది. ఆంగ్లపదాల్ని తెలుగుభాషకి అనుగుణంగా, తెలుగువాళ్ల ఉచ్చారణకి

తగినట్టుగా మార్చుకున్నారు. ఆంగ్లపదాలు ఎక్కువగా హల్లులతో ముగుస్తాయి కాని తెలుగుపదాలు అచ్చులతో అంతమొందుతాయి. కాబట్టి ఆంగ్లపదాల చివర అచ్చులుచేర్చి తెలుగుగా మార్చుకోవడం అనేది వుంది.

ఉదా॥ కార్ - కారు, పోలీస్ - పోలీసు, డాక్టర్ - డాక్టరు.

(i) వరిపాలవా నంబంధమైన వదాలు :

ఉదా॥ కమీషనర్, కలక్టర్, డ్యూటీ, సెక్రటరీ, మునిసిపాలిటీ, మేయర్, ఆర్డర్, ఫైల్, ఆఫీసు, గవర్నమెంట్, చైర్మన్, డిపో, మొదలైనవి.

(ii) న్యాయ నంబంధమైన వదాలు :

ఉదా॥ కోర్టు, లాయర్, జైలు, రిట్టు, బెంచి, డిక్రీ, మొదలైనవి.

(iii) సాంస్కృతిక నంబంధమైన వదాలు :

ఉదా॥ ఫ్యాషను, డాన్సు, సినిమా, ఫ్యాను, రేడియో, టీ.వీ., క్లబ్బు, చర్చి, మిషనరీ, మొదలైనవి.

(iv) విత్యావనరాలకు నంబంధమైన వదాలు :

ఉదా॥ స్విచ్, లైటు, టీ, కాఫీ, రోడ్డు, బస్సు, కారు, పెన్ను, పెన్సిలు, మొదలైనవి.

(v) ఇతర వదాలు :

ఉదా॥ బోర్డు, మాష్టారు, మీటింగ్, యూనివర్సిటీ, పోస్టాఫీసు, కాలేజీ, ప్రిన్సిపాల్, ప్రెస్, మొదలైనవి.

ఈ విధంగా తెలుగుభాషలో ఇతర భాషా పదాలు ప్రవేశించాయి. ఏ భాషకైనా ఇతర భాషలనుంచి పదాల్ని స్వీకరించడం, అలాగే ఇతర భాషలకు తనపదాల్ని ప్రదానం చేయడం సహజమైన లక్షణం.

32. అర్థ పరిణామం

1. భాష (Languages)

1. సకల జీవరాశిలోనూ మానవుడొక్కడే తన భావాల్ని వాగ్రూపంలో వ్యక్తం చేయగలడు. మానవుడు తన మనస్సులోని అభిప్రాయాల్ని బహిర్గతం చేయడానికి ముఖావయవంలో చేసే అర్థ వంతమైన ధ్వనుల సముదాయం భాష. భాష్ (To Speak) అనే ధాతువు నుంచి వచ్చిన 'భాష' అనే పదానికి మాట్లాడబడేది అని అర్థం. 'భాష్యతే ఇతి భాషా' భాషింపబడేది భాష. మనిషికి వున్న ఒక అద్భుతమైన శక్తి మాటలాడడం. మానవుని జంతువు నుంచి వేరు చేసి అతని మేధాశక్తిని పెంపొందించేది భాష. విశ్వసృష్టిలో మాటలాడ గలిగిన శక్తి వున్న ఏకైక ప్రాణి మానవుడు. మానవుడు పరిణామ జీవి.

2. భాషా పరిణామం (Change in Language) :

భాషలో రెండు ప్రధానాంగాలు వుంటాయి. ఒకటి శబ్దం. రెండు అర్థం. మనిషి పరిణామశీలి. అందువల్ల అతని ఆలోచనా రూపమైన భాష కూడా మారుతుంటుంది. కాబట్టి మార్పు అనేది భాషకు సహజ లక్షణం. కాలాన్ని బట్టి భాష మారుతుంది. ప్రపంచంలో ఏ భాష లోనయినా ఈ మార్పు తప్పకుండా ఒక క్రమానికి లేదా ఒక నియమానికి లోబడి వుంటుంది. దీన్నే 'భాషా పరిణామం' (Change in Language) అంటున్నారు.

భాషా సంబంధమైన రెండు అంశాల్లో మొదటిది శబ్దం. అర్థం మారకుండా శబ్దరూపం మారవచ్చు. రెండోది అర్థం. శబ్దం మారకుండా అర్థం మారవచ్చు. వీటినే భాషా శాస్త్రజ్ఞులు ఇలా పేర్కొన్నారు. 1. ధ్వని పరిణామం (Phonetic Change) 2. అర్థ వివరిణామం (Semantic Change).

1. ధ్వని పరిణామం (Phonetic Change) :

భాషకు బాహ్యరూపమైన శబ్ద స్వరూపంలోనూ, నిర్మాణంలోనూ జరిగే మార్పునే 'శబ్ద పరిణామం' లేక 'ధ్వని పరిణామం' అని అంటారు.

ఉదా : భక్తి - బత్తి.

ఇక్కడ శబ్దంలో రెండు మార్పులు జరిగాయి. ఒకటి మహాప్రాణం (Aspirated Stop) అల్పప్రాణం (Unaspirated Stop) గా మారింది. రెండు సంయుక్తం ద్విత్వంగా మారింది. (Assimilation).

2. అర్థ విపరిణామం (Semantic Change) :

విపరిణామం అంటే మార్పు. భాషలో వర్ణాలూ, ధ్వనులూ, వాక్య నిర్మాణమూ, వ్యాకరణ నిర్మాణమూ ఒకటేమిటి ప్రతీదీ మారినట్లుగానే అర్థాలు కూడా మారుతుంటాయి. ఇలా ఆయా పదాలకు సంబంధించిన అర్థాల్లో కాలక్రమంలో కలిగిన మార్పుల్నే 'అర్థ పరిణామం' అని అంటారు. అర్థ బోధను వివరించేది "Semantics". ప్రతీ పదానికి కూడా చరిత్ర వుంది. (Every word has its own history.)

ఒక మాటకు ఒకే అర్థం వుంటుందని అనుకోవడం పొరపాటు. ఒక మాటకు ఒకే అర్థం వుండనవసరంలేదు. అలాగే ఒకే అర్థం వుండటం కూడా మంచిది కాదు. మీదు మిక్కిలి వీలుపడదు కూడా. కొత్తకొత్త భావాలు, ఆలోచనలు, అవసరాలు వచ్చినప్పుడు వున్న పదాలనే కొత్త సందర్భాల్లో వాడటం వల్ల వాటికి కొత్త అర్థాలు ఏర్పడటం ప్రతీ భాషలోనూ సహజంగా జరుగుతుంటుంది.

ఉదా॥ : ప్రాచీన కాలంలో 'ఇల్లు' అంటే 'పూరిల్లు' అనే అర్థం వుంటుంది. ఆధునిక కాలంలో 'ఇల్లు' అంటే తాటాకు ఇల్లు కావచ్చు, పెంకుటిల్లు కావచ్చు, డాబా కావచ్చు, మేడ కావచ్చు, అపార్టుమెంటు (Apartment) కావచ్చు. ఇలా శబ్దార్థంలో కలిగే పరిణామాన్ని 'అర్థ పరిణామం' అంటారు.

3. అర్థ విపరిణామం – నిర్వచనం :

I. ఆంగ్లం :

(i) "Innovations which change the Lexical meaning rather than the Grammatical function of a form, are classed as change of meaning or Semantic Change".

- Bloomfield

II. తెలుగు :

i. పదజాలానికి సంబంధించినట్టి అర్థంలో కలిగే మార్పును 'అర్థ పరిణామం' (Semantic Change) అని అంటారు.

– ఆచార్య జి. ఎన్. రెడ్డి

ii. భాష కాలక్రమాన మారే స్వభావం కలది కాబట్టి ఒక భాషలో కాలక్రమాన వర్ణాలు, వ్యాకరణ నిర్మాణమూ మారినట్లుగానే పదాల అర్థాలు కూడా మారతాయి. ఒక భాషలో పదాలలో కల అర్థాలలో వచ్చిన మార్పుని 'అర్థ విపరిణామం' (Semantic Change) అని అంటారు.

– ఆచార్య సి. ఎస్. సుబ్రహ్మణ్యం

4. అర్థ విచారం – ప్రాచ్య, పాశ్చాత్య విద్వాంసుల కృషి :

1. ప్రాచ్యులు :

శబ్దార్థానికి సంబంధించి భారతదేశంలో ఎంతో విపులమైన చర్చలు, విశేషమైన పరిశోధనలు జరిగాయి. ఇలాంటి కృషి చేసిన వారిని స్థూలంగా రెండు వర్గాలుగా విభజించవచ్చు.

i. ప్రాచీన భాషా వేత్తల కృషి

ii. భారతీయ ఆలంకారికుల కృషి

i. ప్రాచీన భాషావేత్తల కృషి :

భారతదేశంలో ప్రాచీనకాలంలో వైయాకరణులు, మీమాంసకులు, తార్కికులు, ఆలంకారికులు అర్థ విషయానికి సంబంధించి విశేషమైన చర్చలు జరిపారు.

పాణిని, యాస్కుడు, భర్తృహరి, పతంజలి మొదలైన ప్రాచీన భాషా పండితులు పదానికి వుండే అర్థాన్ని గూర్చి విపులంగా చర్చించారు.

సంస్కృత భాషకు ప్రామాణికమైన వ్యాకరణం రాసినవాడు పాణిని. మాటల అర్థాలకు వ్యుత్పత్తుల్ని తీర్చిదిద్దింది యాస్కుని 'నిరుక్తం'. శబ్దమనేది ఒక అర్థాన్ని తెలియపరచడానికి పుట్టిన అంశం మాత్రమే కాని, కేవలం దాన్ని కొన్ని ధ్వనుల సమూహంగా విభజించి పరిశీలించడానికి, పరిశోధించడానికి అవకాశం లేదని చెప్పింది 'స్ఫోటవాదం'. ఇది భర్తృహరి 'వాక్యపదీయం' లోది. ధ్వని అనేది శబ్దానికి వుందని చెప్పింది పతంజలి 'మహాభాష్యం'. పై గ్రంథాలన్నీ పదానికి వుండే అర్థాన్ని గూర్చి తెలియచేప్పేవన్న విషయాన్ని మనం మరచిపోకూడదు.

ii. భారతీయాలంకారికుల కృషి :

ఆనందవర్ధనుడు, అభినవగుప్తుడు, మమ్మటుడు, విశ్వనాథుడు మొదలైన భారతీయాలంకారికులు అర్థ పరిణామాన్ని గూర్చి కృషి చేశారు. వీరు అర్థాల్ని మూడు విధాలుగా విభజించారు.

1. వాచ్యార్థం. 2. లక్ష్యార్థం. 3. వ్యంగ్యార్థం.

భారతీయాలంకారికులు శబ్దానికి అర్థబోధనానుకూల వ్యాపారాలు మూడు వున్నాయని చెప్పారు.

1. అభిధ (Conceptual Meaning)
2. లక్షణ (Connotative Meaning)
3. వ్యంజన (Suggestive Meaning)

వీటిచేత క్రమంగా వాచ్య, లక్ష్య, వ్యంగ్యార్థాలు ద్యోతకమవుతాయనే సిద్ధాంతాన్ని ప్రతిపాదించారు వీరు.

మన ఆలంకారికులు ముఖ్యార్థాన్ని అభిధ అనీ, గౌణ (అప్రధాన – Indirect) అర్థాన్ని 'లక్షణ' అనీ వ్యవహరిస్తారు. వ్యంజన (ధ్వని) అనేది అభిధ, లక్షణ ఈ రెండింటికి అంతర్వాహినిగా వుండి అర్థం స్ఫురింపజేస్తుంది.

ఉదా॥ 'ఆడది' అనే పదానికి 'మగవాడు కాని మనిషి' అనే అభిధార్థమే కాక, దయకలది, ధైర్యం లేనిది, బలం లేనిది, లోకానుభవం లేనిది, అలంకార ప్రియత్వం కలది మొదలైన అనేక లక్షణార్థాలున్నాయి.

శబ్దానికున్న శక్తుల్లో మూడవది వ్యంజనా శక్తి. ఇది బోధించే అర్థం వ్యంగ్యం, దీన్ని బోధించే శబ్దాన్ని వ్యంజకం అంటారు. అభిధాశక్తి ప్రకరణార్థం మాత్రమే బోధిస్తుంది. లక్షణశక్తి ప్రకృతార్థానికి అనుపపత్తి కలిగినప్పుడు వాచ్యార్థ సంబంధ మున్న వేరొక అర్థాన్ని బోధిస్తుంది. ప్రాకరణికార్థాన్ని, అప్రాకరణికార్థాన్ని కూడా బోధించే శక్తి వ్యంజన కుంది. అది బోధించే అర్థాంతరమే వ్యంగ్యం.

వ్యంగ్యార్థం ప్రకరణ, వక్త్ర, బోద్ధవ్య మొదలైన భేదాల్ని బట్టి అనేక రూపాలుగా వుంటుంది.

ఉదా॥ 'ప్రొద్దుకుంకింది'.

దీనికి అభిధాశక్తిచేత ఒక్క 'సూర్యాస్తమ' యార్థమే అందరికీ గోచరిస్తుంది. ఇదే వాక్యం ఒక కూలివాడు మరో కూలివానితో అంటే 'పని ఆపేద్దాం' అని అర్థం. తల్లి, పిల్లవాడితో అంటే చీకటి పడుతుంది దూరంగా /బయట తిరగడానికి/ వెళ్ళవద్దు అని వ్యంగ్యార్థం. పశువుల కాపరి మరో పశువుల కాపరితో అంటే పశువుల్ని ఇంటికి త్వరగా తోలుకుపోదాం అని వ్యంగ్యార్థం. ఒక ప్రేయసి అనుకుంటే ఇంకా ప్రియుడు రాలేదని అని వ్యంగ్యార్థం. ఇలా అనేకార్థాలు వ్యంగ్య రూపంలో ఎక్కడ ప్రతీయమానాలౌతాయో అదే వ్యంజనాశక్తి.

ఇలా భారతీయులు అర్థపరిణామాల్ని గూర్చి కాకపోయినా, అర్థద్యోతకతను గూర్చి, దానిలోని భేదాల్ని గూర్చి విపులమైన చర్చలు చేశారు.

2. పాశ్చాత్యులు :

అర్థాన్ని గూర్చి, అర్థ పరిణామాన్ని గూర్చి, అర్థ నిర్మాణాన్ని గూర్చి హోకెట్, బ్లూమ్‌ఫీల్డ్, లీచ్, బ్రియల్ మొదలైన పాశ్చాత్యులు ఎంతగానో కృషి చేశారు.

5. అర్థ పరిణామం – పరిశోధన – భాషా వేత్తల కృషి :

అర్థ పరిణామం అనే విషయం మీద ప్రముఖ భాషాశాస్త్రజ్ఞులు ఆచార్య జి. ఎన్. రెడ్డి గారు చేసిన కృషి పలువురి ప్రశంసల్ని పొందింది. వీరు "A Study of Telugu Semantics" అనే అంశంపై పరిశోధన చేసి మద్రాసు విశ్వవిద్యాలయం నుంచి 1964లో పిహెచ్.డి. డిగ్రీ పొందారు. ఇది గ్రంథ రూపంలో 1966లో వచ్చింది. తెలుగు భాషలో అర్థ పరిణామం మీద వచ్చిన మొట్టమొదటి పరిశోధన గ్రంథం ఇది. ఇంకా అర్థ పరిణామంపై ఆర్. రాజగోపాలరావు, టి. ఉషారాణి, కె. సూర్య నారాయణ, కందాళ కనకమహాలక్ష్మి మొదలైన వారు పరిశోధనలు చేశారు.

6. అర్థ పరిణామం – హేతువులు :

'అర్థ పరిణామం' అనేది మానవుని బుద్ధిబలంపై ఆధారపడి వుంటుంది. ప్రతి మనిషికి ఒక పుర్రె వుంటుంది. ఒక్కొక్క పుర్రెకు ఒక్కొక్క బుద్ధి వుంటుంది. అంటే ఒకే విషయంపై అందరి బుద్ధి ఒకేరకంగా వుండదన్నమాట. అందువల్ల అర్థ పరిణామం జరగడానికి ఇవి కారణాలని ఖచ్చితంగా చెప్పడానికి వీలుపడదు. ఒక భాషలో జరిగే అర్థ పరిణామ విధానాల్ని గుర్తించవచ్చు గాని, అర్థ పరిణామ హేతువుల్ని నిర్ణయించటం చాలా కష్టం. ఏది ఏమైనప్పటికి అర్థ పరిణామం జరగడానికి ప్రధానమైన కొన్ని హేతువులున్నాయి. అవి ఇవి –

1. నాగరికతలో మార్పు రావడం వల్ల –
2. ప్రసిద్ధమైన చారిత్రక కారణాల వల్ల కొన్ని పదాలు ప్రసిద్ధిలోకి వచ్చి అర్థాంతరంలో వాడడం వల్ల –
3. ఆలంకారిక ప్రయోగాల వల్ల –
4. పరిసరాల్లో మార్పు రావటం వల్ల –
5. భావాభివ్యక్తిలో వినయం, గౌరవం ప్రకటించాలనే కోరిక వల్ల –
6. లలితోక్తి తత్పరత వల్ల –
7. అర్థగోపనంలో వుండే ఇచ్ఛ వల్ల –
8. వ్యంగ్య, వ్యాజస్తుతుల పట్ల ఆసక్తి వల్ల –
9. భావావేశ ప్రదర్శనా ప్రయత్నం వల్ల –
10. భ్రాంతి, అజ్ఞానం, అమాయకత్వం వల్ల పదాల్ని ఉదాసీనంగా వాడటం వల్ల –
11. అప్రస్తార్థాలు గల పదాల్ని వుపయోగించటం వల్ల –
12. వ్యక్తి భేదాన్ని అనుసరించి అర్థభేదం కలగటం వల్ల –

13. కారణకార్యాలు, ఆధారాధేయాలు అంగాంగులు అనే వాటి అర్థాలు తారుమారవటం వల్ల –
14. ఒక భాషలోని భావాలు మరో భాషలోకి వెళ్ళడం వల్ల –
15. ధాత్వాదులకు ధాతువులు చేరి విలక్షణ మైన అర్థాన్ని బోధించడం వల్ల – వీటిని వ్యాకర్తలు శబ్ద వల్లవాలు అన్నారు.
ఉదా॥ తలపెట్టు, తలపోయు.
16. ఒక పదాన్ని అవ్యవహితంగా పునరుక్తి చేయటం వల్ల విశిష్టార్థం సిద్ధించటం వల్ల –
ఉదా॥ వాడ వాడ, పాడి పాడి
17. పదాల కున్న సహజార్థాన్ని మరుగు పరచి విలక్షణమైన అర్థంలో ప్రయోగించడంతో ఏర్పడే పదబంధాలు, జాతీయాల వల్ల –
ఉదా॥ టోపీవేయు, అందె వేసిన చేయి.

7. అర్థాల్లో మార్పులు వచ్చే పద్ధతులు :

ఒక మాటకు ఒకే కాలంలో వేరువేరు అర్థాలు వుంటాయి. అలాంటి పరిశీలనను 'ఏక కాలిక అర్థపరిణామం (Symeronics Semantics) అంటారు. అలా కాక, ఒక మాటకు వేరు వేరు కాలాల్లో వేరు వేరు అర్థాలు కూడా వుంటాయి. ఆ అర్థాలు పరిణామాన్ని 'అనేక కాలిక అర్థ పరిణామం' (Dia-Chronics Semantics) అని అంటారు.

అర్థాల్లో మార్పులు వచ్చే పద్ధతులు అనేక విధాలు :

1.	ప్రకరణార్థాలు	(Contextual Meanings)
2.	నానార్థాలు	(Multi Meanings)
3.	శ్లేషార్థాలు	(Double Meanings)
4.	నైఘంటికార్థాలు	(Lexical Meanings)
5.	వ్యాకరణార్థాలు	(Grammatical Meanings)
6.	వలుకుబడులు	(Idiomatic Expressions)
7.	బహ్వర్థక పదాలు	(Polynyms)
8.	పారూప్య పదాలు	(Homonyms)
9.	పర్యాయ పదాలు	(Synonyms)
	i. స్వచ్ఛ పర్యాయ పదాలు	(Pure Synonyms)
	ii. పర్యాయపదతుల్యాలు	(Quasi Synonyms)

1. ప్రకరణార్థాలు (Contextual Meanings) :

ఒక పదానికి ఒకటి కంటే ఎక్కువ అర్థాలుండవచ్చు. అలాంటి చోట ప్రకరణాన్ని బట్టి ఒక అర్థాన్ని మాత్రమే సరియైన అర్థంగా గ్రహిస్తాం. దీన్నే ప్రకరణార్థం అని అంటారు. సందర్భాన్ని (Context) బట్టి పదానికి అర్థం చెప్పడం.

ఉదా॥

'Bank' అనే ఆంగ్ల పదం ఉదా॥ గా తీసుకుందాం

Bank = ఆర్థిక లావాదేవీలు జరిగే వ్యాపార సంస్థ.

Bank = నదిగట్టు

Book Bank, Question Bank, Blood Bank.

మొదలైన చోట్ల 'నిల్వచేసేచోటు' లేదా 'నిల్వ' అనే అర్థం వస్తుంది.

మరో ఉదాహరణ :

ఒకే పదం అనేక పదాల్తో సమసించినప్పుడు ఆ పదం సందర్భాన్ని బట్టి విశేషార్థాన్ని కలుగుజేస్తుంది. 'మంచి' అనే పదం తీసుకుందాం.

మంచిది	–	Yes
మంచివాడు	–	Good fellow
మంచి మనసు	–	Kind heart
మంచి పూలు	–	Fresh flowers
మంచి వేళ	–	Opportune time
మంచి నీళ్ళు	–	Drinking Water
మంచి సరుకు	–	Quality Goods
మంచి నూనె	–	Gingel Oil

ఇక్కడ 'మంచి' అనే పదానికి గల ఈ విధమైన వ్యాప్తిని 'అర్థక్షేత్రం' (Semantic Field) అని అంటారు.

2. నానార్థాలు (Multi Meanings) :

సామాన్యంగా ఒక మాటకి ఒకే అర్థం వుంటుంది. అయితే సందర్భాన్ని బట్టి వాడే కొద్దీ, ఉద్దేశ్యం బట్టి ఒక మాటకు చాలా అర్థాలు వుంటాయి.

ఒక పదానికి వేరువేరు అర్థాలుండటాన్ని నానార్థాలు అంటారు.

i. 'హరి' అనే శబ్దానికి అనేకార్థాలున్నాయి.

ఉదా॥ విష్ణువు, ఇంద్రుడు, చంద్రుడు, సూర్యుడు, యముడు, సింహం, గుర్రం, కోతి, పాము, కప్ప, చిలుక, గాలి, కిరణం, పచ్చనిది, బంగారు రంగు కలది మొ॥.

ii. 'శ్రీ' అనే శబ్దానికి అనేకార్థాలున్నాయి.

ఉదా॥ లక్ష్మి, సిరి, సంపద, ఐశ్వర్యం, శోభ, వృద్ధి, బుద్ధి, అలంకరణం, కీర్తి, సరస్వతి – ఒక రాగం మొ॥నవి.

iii. 'స్త్రీ' అనే శబ్దానికి అనేక అర్థాలున్నాయి.

ఉదా॥ అబల, నారి, వనిత, మహిళ, సీమంతిని, అంగన, కామిని, కాంతి, మానిని, లలన, రమణి, మగువ, సుదతి, పడతి, నాతి, ఇంతి, నవల, అతివ, కొమ్మ, వెలది, ఆలు, మొదలైన వాటికి / ఆడది / అని అర్థం.

3. శ్లేషార్థాలు (Double Meanings) :

పదానికి లేదా పదబంధానికి వున్న వేరువేరు అర్థాలతో చేసే చమత్కారాన్ని 'శ్లేష' అని అంటారు.

ఉదా॥ : సుకవులకు సరసుల పట్ల ఆదరమధికం. సుకవులు – మంచి కవులు మంచినీటి సఖులు అని అర్థం. సరసుల అంటే మంచి హృదయం కలవారు అని, చెరువులు అని అర్థం.

మరో ఉదా॥ :

'అయ్యారే – చెలువెక్కడ'. (చెలువు + ఎక్కడ ; చెలువ + ఎక్కడ) అనే విరుపులో చెలువు, చెలువ అనే శబ్దాలకు వరుసగా అందం, స్త్రీ అనే అర్థాలున్నాయి.

4. నైఘంటికార్థాలు (Lexical Meanings) :

నామవాచకాలు, క్రియలు, విశేషణాలు మొదలైన వ్యాకరణానికి సంబంధించిన పదాలకి వున్న అర్థాలు నిఘంటువుల్లో సూచించబడతాయి. ఇలాంటి అర్థాన్ని నైఘంటికార్థాలు అంటారు.

i. కలం : విశేష్యం /నామవాచకం/

1. లేఖిని, వ్రాతకుపయోగించే సాధనం
2. బాణ విశేషం.

హిందీ, ఉర్దూ, పారశీకం – కలమ్ .

ఉర్దూ, కలమ్.

ii. కోరు : – 1. వాంఛించు, కామించు, వరించు

2. ప్రతీక్షించు, నిరీక్షించు, ఎదురుచూచు.

5. వ్యాకరణార్థాలు (Grammatical Meanings) :

నైఘంటికార్థం కన్నా భిన్నమైంది వ్యాకరణార్థం. నైఘంటికార్థాన్ని ఆధారంగా చేసుకుని వ్యాకరణాంశాల సహాయంతో చెప్పే అర్థమే వ్యాకరణార్థం.

ఉదా॥ ఆయన భార్య కొత్త కుర్చీలు కొంది.

ఆయన కొత్త భార్య కుర్చీలు కొంది.

ఇక్కడ మొదటి వాక్యంలో 'కొత్త' అనేది 'కుర్చీలు'కి విశేషణంగా వుంది. రెండో వాక్యంలో 'కొత్త' అనేది భార్య కి విశేషణంగా వుంది. ఇలాంటి విశేషణ, విశేష్య సంబంధం అనేది వ్యాకరణార్థంలో ఒక రకం.

మరో ఉదా॥

సీత కలంతో పరీక్ష రాసింది.

ఇక్కడ 'తో'కి కరణార్థకం. **(Instrumental Meaning)**

సీత జ్వరంతో పరీక్ష రాసింది.

ఇక్కడ 'తో'కి సహార్థకం **(Sociative Meaning)**

వ్యాకరణార్థంలో మూడు రకాలున్నాయి. అవి ఇవి –

1. ప్రత్యేక ప్రయోగ యోగ్యత లేని అవ్యయాలు / ఏ / వాడే /, ఓ / వాడో, పీడో / మొ॥ ప్రత్యయాలు. / బహువచన ప్రత్యయం, విభక్తి ప్రత్యయం, కాలప్రత్యయం మొ॥ / వంటి వాటికున్న అర్థం.
2. వాక్యంలో పదబంధాలకి వున్న కర్త, కర్మ, విశేషణం మొదలైన వాటి అర్థాలు.
3. నిశ్చాయకం. విధి, ప్రశ్న మొదలైన వాక్య భేదాలకు వున్న అర్థాలు.

ఒక వాక్యంలో అంగాలుగా వున్న పదాల అర్థకాల నైఘంటిక వ్యాకరణార్థాలు కలియటం వల్ల ఆ వాక్యార్థం స్ఫురిస్తుంది.

6. పలుకుబడులు (Idiomatic Expressions) :

పదబంధాల్లో పదాలు ఇచ్చే సామాన్య అర్థానికీ శ్రోత ఆపదబంధాన్ని విన్నప్పుడు గ్రహించే సామూహికార్థానికీ (Total Expression) ఏ మాత్రమూ సంబంధం వుండదు. అంటే పదబంధాల్లో ప్రయోగించేటప్పుడు పదాల అర్థాలు మారతాయి.

ఉదా॥

పాయ్యిలో పిల్లి లేవలేదు	–	వంట చేయలేదు
వాళ్ళిద్దరి మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గు మంటుంది	–	తీవ్రమైన వైరం
ఉప్పు, కారం తినని మనిషి	–	పరమ సాధువు

ఇక్కడ ఏ ఒక్క పదానికో వున్న అర్థ విశేషాన్ని కాక, మొత్తం వాక్యాన్నంతా లెక్కలోకి తీసుకోవలసి వుంటుంది. అప్పుడే ఆ వాక్యానికి వరైన అర్థం వస్తుంది.

7. బహ్వర్థక పదాలు (Polynyms) :

కొన్ని పదాలకు తమకు సహజంగా వున్న అర్థమే కాక, ఆ అర్థాన్ని అనుసరించి అనేక ఛాయార్థాలు పుడతాయి. ఇలాంటి పదాల్ని 'బహ్వర్థక పదాలు' అని అంటారు. వీన్నే అనేకార్థక పదాలు అని కూడా అంటారు.

ఉదా॥

i. నాటకం :

'నాటకం' అనే పదానికి అసలు సివరైన అర్థం ప్రదర్శనకు యోగ్యమైన ప్రక్రియ అని. 'నాటకం' అనే పదం నుంచి అనేక ఛాయార్థాలు పుట్టుకొచ్చాయి. వంచన, మోసం, దగా, నిజాన్ని మభ్యపెట్టడం, తగువుపెట్టు, ఇద్దరిమధ్య ద్వేషం కలిగించు, నటించు, నృత్యం కపటోపాయం మొ॥వని.

ii. కమ్మ :

పత్రిక, జాబు, మట్టి, కాడ, తాటి ఆకు, తాటాకు మీద రాసిన లేఖ, ఏలేఖ అయినా, తాటాకుతో చేసిన కర్ణాభరణం, ఏ లోహంతో చేసిందయినా మొ॥వని.

8. పారూప్య పదాలు (Homonyms) :

కొన్ని పదాలు రూపంలో ఉచ్చారణలోను సమానంగా వున్నప్పటికీ వాటి అర్థాలు భిన్నంగా వుంటాయి. వీటినే సమరూప పదాలు అని కూడా అంటారు.

ఉదా॥ :

నాడు	:	దినం – దేశం – ప్రదేశం
మన్ను	:	నోటిమన్ను – ఇంటిమన్ను – ఆస్తి మన్ను
పాడి	:	క్షీరం – ధర్మం – న్యాయం
కాచు	:	వేడిచేయు – రక్షించు
వీరు	:	వీఱు – జలం – వశించు

ఇవేకాక ఇతర భాషల నుంచి తెలుగులోకి వచ్చిన పారూప్య పదాలు కూడా వున్నాయి. వీటికి మూలం కంటే భిన్నమైన వ్యుత్పత్తి ఏర్పడుతుంది. వీటిని స్థూలంగా మూడు విధాలుగా విభజించవచ్చు.

i. సంస్కృతాంధ్ర పారూప్య శబ్ద అర్థభేదాలు

ii. ఆంగ్లాంధ్ర పారూప్య శబ్ద అర్థభేదాలు

iii. అరబిక్ ఆంధ్రపారూప్య శబ్ద అర్థభేదాలు

i. సంస్కృతాంధ్ర పారూప్య శబ్ద అర్థభేదాలు :

ఉదా :	సంస్కృతం		తెలుగు
	అరి/శత్రువు	-	అరి/కప్పం
	కల/కళ, ఆర్ట్	-	కల/స్వప్నం
	చారు (అందం)		చారు (రసం)
	నామం (పేరు)	-	నామం (బొట్టు)

ii. ఆంగ్ల, తెలుగు పారూప్య శబ్ద అర్థభేదాలు :

ఉదా :	ఆంగ్లం		తెలుగు
	లేడి (Lady)	-	లేడి / ఆడజింక / జంతువు
	కారు (Car)	-	కారు / పంటకాలం / ఋతువు
	పంపు (Pump)	-	పంపు / పంపడం / ఆజ్ఞ

iii. అరబిక్ ఆంధ్ర పారూప్య శబ్ద అర్థభేదాలు :

ఉదా :	అరబిక్		తెలుగు
	కలం / లేఖిని /	-	కలం / కాలమానం /

9. పర్యాయ పదాలు Synonyms :

ఒకే పదానికి అనేక అర్థాలున్నట్లే ఒకే అర్థంలో పెక్కు మాటలు వాడుకలో వుంటాయి. ఒక భావాన్ని చెప్పడానికి సామాన్యంగా ఒకమాట వాడుతుంటాం కాని ఎల్లవేళలా, అన్ని సందర్భాల్లోనూ అందరూ ఒకే భావానికి ఒకే మాటని వాడరు. అంటే వేర్వేరు వ్యక్తులు వేర్వేరు పదాల్ని వాడడం లోకంలో మనం చూస్తూ వుంటాం. ఇలా ఒకే అర్థం గల రకరకాల పదాల్ని పర్యాయపదాలు అంటారు. శబ్దాకృతి భిన్నంగా వున్నప్పటికి అర్థం మాత్రం సమానంగా వున్న పదాల్ని సమానార్థకాలు అని అంటారు. ఇవి రెండు విధాలు.

i. స్వచ్ఛ పర్యాయ పదాలు (Pure Synonyms)

ii. పర్యాయ పదతుల్యాలు (Quasi Synonyms)

i. స్వచ్ఛ పర్యాయపదాలు (Pure Synonyms) :

వీటిని ఒకదాని స్థానంలో వేరొకదాన్ని వుపయోగించవచ్చు. ఒక భాషలోని మాండలిక భేదాల్ని బట్టి ఇలాంటివి గుర్తించవచ్చు.

ఉదా॥

చెక్కిలి – వక్కిలి	పప్పు – బేడలు
నాగలి – మడక	వంద – నూరు
కపిల – మోట	గేదె – ఎనుం – బఱ్ఱె
పిల్ల – గుంట	సాగు – సేద్యం – వ్యవసాయం

ii. పర్యాయ పదతుల్యాలు (Quasi Synonyms) :

కొన్ని పదాల్ని వాడడానికి ఇష్టంలేకపోవడం వల్ల కానీ, ఇతరేతర కారణాల వల్ల కానీ వాటికి పర్యాయపదాలు వాడటం.

ఉదా॥

చూచు	–	దర్శించు
తిండి/ బువ్వ / కూడు	–	భోజనం
గోచి	–	కౌపీనం

రాత్రిళ్లు 'ఉప్పు' అనే పదాల్ని వుపయోగించడం అశుభసూచకంగా చాలా మంది భావిస్తారు. అలా భావించడం వల్ల ఆ సమయంలో 'ఉప్పు' అనే పదాన్ని పలుకక 'ఉప్పు' అనే అర్థం వచ్చేటటువంటి మరో పదాన్ని ప్రయోగిస్తారు. రాత్రిళ్లు 'ఉప్పు' అనరాదని రుచి అనో, లవణమనో, బుట్టలోనిదనో అని అంటారు. ఇలాంటివే పర్యాయ పదతుల్యాలవుతాయి.

8. అర్థ పరిణామం – రకాలు :

ఒక పదానికి ప్రాచీన కాలంలో ఒక అర్థం వుండగా అనంతర కాలంలో ఆ అర్థంలో మార్పు రావచ్చు. అలా వచ్చే ఈ మార్పుల్ని కొన్ని రకాలుగా భాషా శాస్త్రజ్ఞులు వర్గీకరించారు.

1897లో ఫ్రెంచి భాషావేత్త మైఖేల్ బ్రెయిల్ (Michael Breal) అనే అతడు "La Semantique" అనే గ్రంథాన్ని ప్రచురించాడు. అర్థ విజ్ఞానానికి సంబంధించిన మొట్టమొదటి గ్రంథం ఇది. ఇతడు భాషలో జరిగే అర్థ పరిణామాల్ని కొన్ని భాగాలుగా విభజించాడు. బ్రెయల్ చెప్పిన అర్థ పరిణామ రీతుల్ని ఆధారంగా తీసుకొని తెలుగుభాషలో జరిగిన అర్థ పరిణామాల్ని భాషావేత్తలు స్థూలంగా ఇలా వర్గీకరించారు. అవి ఇని :

I.	అర్థ వ్యాకోచం
II.	అర్థ సంకోచం
III.	అర్థ సౌమ్యత
	లేదా
	అర్థ గౌరవం
	లేదా
	అర్థోత్కర్ష
IV.	అర్థ గ్రామ్యత
	లేదా
	అర్థాపకర్ష
V.	వక్రోక్తి
VI.	మృదూక్తి
VII.	లక్ష్యార్థాలు
VIII.	కేవల సంకేతార్థాలు
IX.	మిశ్ర పరిణామం
X.	ఆలంకారిక ప్రయోగం
XI.	లోక విరుక్తి

I. అర్థ వ్యాకోచం :

అర్థం, వ్యాకోచం అవడమే అర్థవ్యాకోచం. అంటే మొదట పరిమితార్థాన్ని బోధించేటటువంటి ఒక పదం కాంక్రమంలో విస్తృతార్థాన్ని బోధించేటట్లయితే అది అర్థ వ్యాకోచం.

'అర్థ వ్యాకోచాన్ని ఆంగ్లంలో "Semantic Extension" అనీ "Extension of meaning" అనీ "Expansion of meaning" అనీ "Widening of meaning' అనీ 'Generalisation of meaning' అనీ అంటారు.

ఉదా॥

1. చెంబు	6. వారుడు	11. అష్టకష్టాలు
2. నూనె	7. మహారాజు	12. అష్టైశ్వర్యాలు
3. కమ్మ	8. రాక్షసుడు	13. శైలం,
4. ధర్మరాజు	9. అవధాని	14. గ్లాసు మొదవి
5. భీముడు	10. గంగ	

1. చెంబు : చెంబు మూలద్రావిడ ధాతువు ★ కెమ్. 'చెంబు' అనే పదానికి 'ఎరువు' అనే అర్థం వుంది. ఎర్రని వస్తువుతో రాగి లోహంతో చేసిన చిన్న పాత్ర. రాగి పాత్రకి వాచకమైన ఈ పదం. కాలక్రమేణా ఏ లోహంతో చేసిన పాత్రను తెలియజేయడానికైనా వాడుబడుతోంది.

ఉదా॥ : ఇత్తడి చెంబు, కంచు చెంబు
వెండి చెంబు, స్టీల్ చెంబు
ప్లాస్టిక్ చెంబు

2. మూడె : నువ్వుల మూటకు మాత్రమే వాచకమైన 'మూట' శబ్దం నేడు సామాన్యవాచిగా వాడబడుతుంది.

ఉదా॥ : వేరుశనగ మూటె, కిరన మూటె, కొబ్బరి మూటె, విప్పమూటె, వేపమూటె

3. కమ్మ : 'కమ్మ' శబ్దం తాటికమ్మతో వేసిన ఆభరణ విశేషంగానే మొట్టమొదట వ్యవహరించబడింది. చెవులకు ధరించే ఆభరణం అని అర్థం.

ఉదా॥ : వజ్రపు కమ్మలు. ముత్యాలకమ్మలు.

4. ధర్మరాజు : 'ధర్మరాజు' అనే పదం వ్యక్తి వాచకం. కాని నేడు ఈ పదం 'మంచివాడు' అనే అర్థంలో వ్యవహారంలో వుంది. ఇది సామాన్య వాచి అయింది.

5. భీముడు : 'భీముడు' అనే పదం వ్యక్తి వాచకం. నేడు ఇది 'బలవంతుడు' అనే అర్థంలో ప్రయోగించబడుతుంది. ఇదీ సామాన్యవాచి అయింది.

6. నారదుడు : 'నారదుడు' అనే పదం వ్యక్తి వాచకం. నేడు ఈ పదానికి తగవులు పెట్టేవాడనీ, తంటాలు పెట్టేవాడని, చాడీలు చెప్పేవాడనీ అర్థం. ఇది సామాన్యవాచి అయింది.

7. మహారాజు : 'మహారాజు' అంటే రాజులకు రాజు అని అర్థం. అంటే రారాజు అన్నమాట. నేడు వ్యవహారంలో 'ధనవంతుడు' అనీ గొప్పవాడు అనీ, స్థితిపరుడు అనీ అర్థ విస్తృతి పొందింది.

/ మారాజు /. 'మహారాజు (రాజ) శ్రీ' అని ఉత్తరాల్లో సంభోదించడం మనకు తెలిసిందే..

8. రాక్షసుడు : 'రాక్షసుడు' అనే పదం జాతి వాచక శబ్దం. నేడు ఈ పదం క్రూరకర్ముడనే అర్థంలో వ్యవహారంలో వుంది. మంచి పట్టుదల గలవాడు అనే అర్థంలో కూడా ఈ పదం వాడబడుతుంది.

9. అవధాని : 'అవధాని' అంటే అవధానం చేసే వ్యక్తి అని అర్థం. నేడు ఈ పదం వ్యక్తుల పేర్లలో కులసూచికార్థ విస్తృతిని పొందింది. ఉదా॥ : దివాకర్ల వేంకటావధాని ఇలాంటివే సోమయాజి, గంటిజోగి సోమయాజి, జె.వి.సోమయాజులు.

10. గంగ : 'గంగ' అంటే భాగీరథి అని అర్థం. కానీ ఇది నేడు సామాన్య జలవాచకమైంది.

11. అష్టకష్టాలు : 'అష్టకష్టాలు' అంటే 8 రకాలైన కష్టాలు అని అర్థం.

1. దేశాంతర గమనం	5. శత్రుస్నేహం
2. భార్యావియోగం	6. పరాన్న ప్రతీక్షణం
3. ఆపత్కాల బంధు దర్శనం	7. అప్రతిష్ఠ
4. ఉచ్ఛిష్ట భోజనం	8. దారిద్ర్యం

నేడు వ్యవహారంలో అష్టకష్టాలన్నప్పుడు ఎక్కువ కష్టాలని, సంఖ్యా పరిమితి లేని కష్టాలని సామాన్యమైన అర్థం.

12. అష్టైశ్వర్యాలు : 'అష్టైశ్వర్యాలు' అంటే 8 రకాలైన ఐశ్వర్యాలు అని అర్థం.

1. దాసి	5. భృత్యువు
2. ధనం	6. వస్త్రం
3. ధాన్యం	7. వాహనం
4. బంధువు	8. సుతుడు

ఈ ఎనిమిది ఐశ్వర్యాలకే కాక, ఏ ఐశ్వర్యానికైనా మనం అష్టైశ్వర్యాలు అనే పదాన్ని వాడుతున్నాం.

13. తైలం : 'తైలం' అనే పదానికి 'తిలల (నువ్వుల) నుంచి తీయబడింది' అని అర్థం. కేవలం నువ్వుల నూనెకు మాత్రమే ఇది వాచకం కావాలి.

కానీ నేడు తైలం విశాలమైన అర్థంలో వ్యవహరిం చబడుతోంది. తైలం అంటే 'లంచం' అనే అర్థం కూడా వ్యవహారంలో వుంది. మందారతైలం, భృంగరాజు తైలం మొదలైన విధంగా 'నూనె' అనే సామాన్యార్థంలో వాడుతున్నాం.

14. గ్లాసు : గాజులో చేసింది మొదట గ్లాసు. నేడు ఏ లోహంతో చేసిందైనా గ్లాసు గానే పిలుస్తున్నారు.

II. అర్థసంకోచం :

అర్థం, సంకోచం చెందడమే అర్థసంకోచం. అంటే విశాలమైన అర్థాన్ని బోధించే ఒక పదం కుంచితార్థాన్ని లేక తక్కువ అర్థాన్ని బోధిస్తే అది అర్థ సంకోచం.

'అర్థ సంకోచా'న్ని ఆంగ్లంలో "Semantic Narrowing" అనీ, "Restriction of meaning" అనీ "Reduction of meaning" అనీ, "Specialisation of meaning" అనీ అంటారు.

ఉదా॥ :

1. చీర	7. ఆరాధ్యుడు	13. శ్రార్థం
2. కోక	8. సంభావన	14. సాంవత్సరీకం
3. మధుపర్కాలు	9. పెద్ద	15. నెయ్యి
4. వస్తాదు	10. వ్యవసాయం	16. సాహెబు
5. ఉద్యోగం	11. మృగం	17. చాడీ
6. పత్రం	12. తద్దినం	18. సందూక

మొ॥నవి.

1. చీర :

'ఆ ఋషి పుత్రుడు గట్టిన
చీరలు మృదులములు
హారులు నాతని మృదు కటి
భారంబున వొక్క కనక పట్టము వ్రేలున్' (భార. ఆరణ్య. 3-104)

అని నన్నయ చీర శబ్దాన్ని వస్త్ర సామాన్యవాచిగా ప్రయోగించాడు. వేడు స్త్రీ వస్త్ర విశేషంగా మాత్రమే అర్థం. అర్థ సంకోచానికి ఇది ఒక మంచి ఉదాహరణ.

★ 'విరాటతనయుండు... తల చీర యల వరించి కొని ...'

★ 'చీర లేని మగని చెలువ తావీక్షించి.....'

మొదలైన ప్రయోగాల్లో చీర స్త్రీ పురుష సామాన్య వస్త్రంగా ప్రయోగించబడింది. ప్రాచీన కాలంలో ఈ పదం స్త్రీ పురుషులెవరు ధరించిన వస్త్రాన్నైనా సూచించేది. నేటి వ్యవహారంలో చీర అంటే స్త్రీలు ధరించే వస్త్రమని అర్థం వచ్చింది. ఇక్కడ అర్థం సంకోచం చెందింది.

2. కోక :

'కుల్లాయుంచితి కోక చుట్టితి మెయిం గూర్పాసనముందొడ్గితిన్
వెల్లుల్లింది లపిష్టమున్ మెసవితిన్ విశ్వస్త వడ్డింపఁగాఁ
జల్లాయంబలిఁ ద్రావితిన్ రుచులు దోసంబంచుఁ బోనాడితిన్
దల్లీ ! కన్నడ రాజ్యలక్ష్మీ ! దయలేదా ? నేను శ్రీనాథుఁడన్'

(శ్రీనాథుని చాటువు)

స్త్రీలు మాత్రం కట్టుకొనే వస్త్ర విశేషానికే ''కోక'' అని నేటి వ్యవహారం. అన్ని విధాలా చీరవంటిదే కోక. చీర శబ్దం సంస్కృతం కాగా 'కోక' తెలుగు మాట. రెండింటిలోనూ అర్థ సంకోచమే.

నా కొడుకును నా కోడలు .... కోక
లెరుంగన్ పారిన'

మొదలైన ప్రయోగాలు ప్రాచీన కాలంలో స్త్రీ పురుషులు ఇద్దరూ ధరించే వస్త్ర సామాన్యవాచి. నేడు కోక అంటే స్త్రీలు ధరించే వస్త్రం అని అర్థం పరిమితమైంది.

3. మధుపర్కాలు :

పూర్వం 'మధుపర్కాలు' అంటే 'తియ్యని పానీయాలు' అని అర్థం. నేడు వ్యవహారంలో ఈ పదానికి 'తెల్లని వస్త్రాలు' అని అర్థం వచ్చింది.

4. వస్తాదు : (పర్షియ - ఉస్తాద్)

'ఉపాధ్యాయుడు' అని ఈ పదానికి అర్థం. కొంతకాలం తర్వాత ఈ పదానికి కుస్తీలు పట్టే విద్యను నేర్పే ఉపాధ్యాయుడని అర్థం వచ్చింది. కాలక్రమేణా కుస్తీలు పట్టువాడు లేక మల్లుడనే అర్థపరిణామం జరిగింది.

5. ఉద్యోగం :

'ఉద్యోగం' అంటే ఒకప్పుడు ప్రయత్నం అనే అర్థం వుంది. ఉదా॥ పాండవోద్యోగం. కాని నేడు ఉద్యోగం పదాన్ని ఆంగ్లంలోని జాబ్ కి సమానార్థకంగా వాడుతున్నాం.

6. పత్రం :

'పత్రం' అంటే ఆకు, పర్ణం అని అర్థం. అర్థసంకోచం కలిగి తాటియాకు, కాగితం, అనే అర్థాలు కూడా దీనికి ఏర్పడ్డాయి. నేటి వ్యవహారంలో 'ఋణపత్రం' అనే అర్థం కూడా వచ్చింది.

7. ఆరాధ్యుడు :

'పూజనీయుడని ఈ పదానికి అర్థం.' కానీ శైవుల్లో ఒక తెగను మాత్రమే సూచించే పదంగా తెలుగులో దీనికి పరిమితార్థం ఏర్పడింది.

8. సంభావన :

పూర్వం 'సంభావన' అంటే గౌరవించటం. నేడు 'దక్షిణ' అనే అర్థం లో ప్రయుక్తమౌతోంది.

9. పెద్ద :

నవ్యయ ప్రయోగాల్లో 'పెద్ద' అనే పదానికి అనేక అర్థచ్ఛాయలున్నాయి. నేడు ఈ పదం 'జ్యేష్ఠ' అనే అర్థంలో వాడబడుతుంది.

10. వ్యవసాయం :

'వ్యవసాయం' అనే పదానికి 'పని' అని అర్థం. నేడు ఈ పదం పొలంలో చేసే పనికి మాత్రమే పరిమితమైంది.

11. మృగం :

ఇది జంతు సామాన్య వాచకమైంది. /వేటాడబడేది/ మృగం అంటే 'జింక' అనే అర్థం.

12. తద్దినం :

తద్దినం /తత్ + దినం/ అంటే ఆరోజు, ఆ దినం అనే అర్థం. (Death Anniversary) నేడు అశుభకర్మ అనే అర్థంలో ఈ పదం జన వ్యవహారంలో చోటుచేసుకుంది.

13. శ్రార్ధం :

శ్రద్ధతో చేసే దానిని 'శ్రార్ధం' అని అంటారు. కాని నేడు ఈ శబ్దం అర్థసంకోచం పొందింది. పాంవత్సరీకానికి తర్వాత జరిగే తద్దినాన్ని 'శ్రార్ధం' అని అంటున్నారు నేడు.

14. పాంవత్సరీకం :

పాంవత్సరీక పదానికి సంవత్సరానికి చెందిందని అర్థం కాగా వ్యక్తి చనిపోయిన సంవత్సరకాలానికి జరిగే అశుభకర్మ అనే అర్థంలో వాడబడుతుంది.

15. వెయ్యి :

నూనె సామాన్య వాచి. నేడు ఈ పదం కేవలం ఘృతవాచకం. అనగా పిండినసారం (Juice) అని అర్థం.

16. సాహెబు :

ఈ పదానికి చెలికాడు, సహచరుడని అర్థం. నేటి వ్యవహారంలో 'సాహెబు' అంటే మహమ్మదీయుడని అర్థం.

17. చాడీ :

మరారీ పదమైన 'చాడీ' కి 'నింద' అనే అర్థం వుండగా, తెలుగులోకి ఆదానపదం (Loan Word) గా గ్రహించబడే ఈ పదానికి 'కొండెం' అనే అర్థం మాత్రమే స్థిరపడింది.

18. సందుకా :

సందుకా అనే పదం 'సందూక్' అనే ఉర్దూ పదం నుంచి వచ్చింది. ఈ పదానికి పెట్టె అని అర్థం. ఈ పదానికి రత్నపేటిక అని అర్థం.

III. అర్థ సౌమ్యత :

ప్రాచీన కాలంలో నిందార్థంలో వాడబడిన పదాలూ, సామాన్య అర్థంలో వాడబడిన పదాలు కొన్ని నేడు గౌరవార్థాన్ని సంతరించుకున్నాయి. ఇలా మారడాన్ని 'అర్థ సౌమ్యత' లేక 'అర్థోత్కర్ష' అంటారు.

ఈ 'అర్థసౌమ్యత' ను ఆంగ్లంలో "Evaluation of Meaning" అనీ, "Ameliorative Extension" అనీ అంటారు.

ఉదా॥ :	1. సభికులు	2. ముహూర్తం
	3. మర్యాద	4. వైతాళికుడు
	5. అదృష్టం	6. అంతస్తు మొ॥నవి.

1. సభికులు :

పూర్వం 'సభికులు' అనే పదానికి జూదం ఆడేవారు జూదగాండ్రు అని అర్థం. నేడు 'సభికులు' అనే పదానికి వేరే అర్థాలున్నాయి. సభలోని వారని ఒక అర్థం. రాజుగారి కొలువులోని వారు అని మరో అర్థం కూడా వుంది.

2. ముహూర్తం :

'ముహూర్తం' అంటే నిమిషకాలం. తక్కువ కాలం, అల్పకాలం, స్వల్ప కాలం అని అర్థం. అమరంలో 12 ఘడియల కాలం 'ముహూర్తం' అని వుంది. నేడు శుభకార్యాలకు నిర్ణీతమైన పవిత్రమైన కాలం అనే అర్థం ఏర్పడి ఈ పదానికి అర్థగౌరవం కలిగింది.

3. మర్యాద :

'మర్యాద' అనే పదానికి 'హద్దు' అనే అర్థముంది. నేడు 'మర్యాద' అనే పదానికి 'గౌరవం' అనే అర్థం వచ్చింది.

4. వైతాళికుడు :

ప్రాచీన కాలంలో రాజుల్ని మేలుకొలిపే వారిని వైతాళికులు అనేవారు. నేడు వైతాళిక పదం ప్రజల్ని అజ్ఞానం నుంచి, అమాయకత్వం నుంచి, సనాతన మూఢాచార సంప్రదాయాల నుంచి, మేలుకొలిపి, హితబోధల ద్వారా జాగృతి చేసినవాడనే అర్థంలో వాడబడుతోంది.

ఉదా॥ మేమన, కందుకూరి వీరేశలింగం, గురజాడ అప్పారావు, శ్రీ శ్రీ మొ॥వారు వైతాళికులు.

5. అదృష్టం :

దీనికి చూడబడనిది, ఎరుగబడనిది, కర్మజన్యములై సుఖదుఃఖ హేతువులగు ధర్మాధర్మాలు అనే అర్థాలు సంస్కృతంలో వున్నాయి. తెలుగుభాషలో భాగ్యం, మేలు అనే వున్నతార్థాలు వున్నాయి. తెలుగు భాషలో భాగ్యం, మేలు, అనే వున్నతార్థాలు వచ్చాయి. ఉదా॥ వాడు అదృష్టజాతకుడు.

6. అంతస్తు :

దీనికి రహస్యం, మరుగుచోటు, మేడపైభాగం అని అర్థం. అయితే 'అంతస్తు' అనే పదానికి తెలుగుభాషలో మేడపైభాగం అనే అర్థంతో పాటు గౌరవం, పరువు, హోదా అనే అర్థాలు కూడా వ్యవహారంలో చోటు చేసుకున్నాయి. ఉదా॥ వాళ్ళు మన అంతస్తుకు తగినవాళ్ళు కారు.

IV. అర్థగ్రామ్యత :

జన వ్యవహారంలో వున్న మౌలిక అర్థానికి నష్టం కలిగి, /బాధ కలిగి/ పరిహాస్యార్థంలో కానీ, నిందార్థంలోకానీ, నిమ్నార్థంలో కానీ పదం వాడితే దాన్ని 'అర్థ గ్రామ్యత' అని అంటారు.

పాతకాలంలోని అర్థం కన్నా తర్వాత కాలంలో అర్థం నీచమైందీ, చెడు అయిందీ అయితే దాన్ని 'అర్థాపకర్ష' అంటారు.

'అర్థగ్రామ్యత' కి ఆంగ్లంలో "Degradation of meaning" అనీ "Pejorative extension" అనీ అంటారు.

ఉదా॥

1. కర్మ	7. దేవదాసి	13. ముండ
2. ఛాందసుడు	8. కళావంతులు	14. గ్రహచారం
3. వ్యంగ్యం	9. కైంకర్యం	15. పూజ్యం
4. కంపు	10. అపహ్యం	16. నిండుకొన్నవి
5. సన్యాసి	11. పాని	17. శనిగ్రహం
6. స్వాహా	12. విధవ	18. ఘటం మొ॥నవి.

1. కర్మ : కర్మ అనే పదానికి కార్యం, పని అని అర్థం. నేడు ఈ పదం పిత్రుకర్మకు రూఢి అయింది.

2. ఛాందసుడు : ఈ పదానికి 'వేదవేత్త' అని అర్థం. నేడు లోకజ్ఞానం లేనివాడనే నిందార్థం ఏర్పడింది.

3. వ్యంగ్యం : భిన్నమైన అర్థవిశేషాన్ని తెలిపేది వ్యంగ్యం. నేడు వ్యంగ్యం అనేది వేళాకోళం, ఎత్తిపొడుపు అనే చెడు అర్థాల్లో వ్యవహరించబడుతోంది.

4. కంపు : పూర్వకాలంలో 'కంపు' పదానికి 'సుగంధం' /సువాసన/ అనే అర్థముంది. నేడు ఈ శబ్దానికి 'దుర్గంధం' /దుర్వాసన/ అనే అర్థం వచ్చింది.

5. సన్యాసి : 'సన్యాసి' అంటే రంగు, రుచి, వాసన లేకుండా ఇహలోక సంబంధ బాంధవ్యాల్ని విడిచిపెట్టిన మోక్షగామి అని అర్థం. నేడు ఎందుకు పనికిరానివాడు, ఎందుకు కొరగానివాడు అనే అర్థంలో 'సన్యాసి' అనే పదాన్ని వాడుతున్నారు.

6. స్వాహా : యజ్ఞ సమయంలో అగ్నికి ఆజ్యాన్ని సమర్పిస్తూ మంత్రోచ్చారణ సమయంలో పలికే మాట ఇది. అయితే నేడు 'దిగమింగు, దొంగలించు, అపహరించు' అనే నీచార్థాలు చోటుచేసుకున్నాయి.

7. దేవదాసి : దేవాలయాల్లో పూజ కైంకర్యాల్లో వృత్యగీతాదుల్ని నిర్వహించడానికి వియమించబడే భక్తురాలు అని ప్రాచీన అర్థం. నేడు ఈ పదం అర్థమార్పుకు పొంది, 'వేశ్య'కు పర్యాయ పదమైంది.

8. కళావంతులు : పూర్వం 'కళావంతులు' పదానికి వృత్య సంగీతాది కళల్ని అభ్యసించిన స్త్రీలు అనే అర్థముండేది. నేడు ఈ పదానికి వేశ్యలు భోగంవాళ్ళు అనే అర్థం రూఢమైంది.

9. కైంకర్యం : సేవ, పూజ అని ప్రాచీన అర్థం. నేడు ఈ పదం దొంగిలించు, అపహరించు, మోసగించు అనే చెడు అర్థాల్లో వాడబడుతోంది.

10. అవహ్యం : సహింపరానిది, సాధ్యంలేనిది లనేవి సామాన్యార్థాలు అయితే ఈ పదానికి తెలుగులో చెడ్డ, నీచం, అనిష్టం, రోత అనే న్యూనార్థాలు ఏర్పడ్డాయి.

11. సాని : 'సాని' అనే పదానికి 'రాణి' అనే అర్థం నన్నయ కాలంలో వుంది. ఉదా॥ దొరసాని, మేదరసాని, నేడు 'సాని' అనే పదం 'వేశ్య' అనే అర్థంలో వాడబడుతోంది.

12. విధవ : 'విధవ' అనే పదానికి వితంతువు అనే అర్థం వుంది. నేడు ఈ పదం నిందార్థకంలో వాడబడుతోంది.

13. ముండ : మండనం చేయబడిన స్త్రీ. వితంతువు – అనే అర్థాల్లో వున్న 'ముండ' పదం నేడు చెడు అర్థంలో తిట్టుగా వుంది.

ముండ < జుత్తు కత్తిరింపబడిన విధవ
ముండ < ఒక తిట్టు (ఎందుకూపనికి రానివాడు)

14. గ్రహచారం : దీనికి గ్రహాల గమనం అనే సామాన్యార్థం వుంది. ఈ పదం దురదృష్టం అనే అర్థ వికృతిని పొందింది. ఇందులో మాండలికాలు కూడా వున్నాయి. రాయలసీమ మాండలికంలో దీనిని 'గాచ్చారం' అని అంటారు.

15. పూజ్యం : పూర్వం దీని అర్థం పూజింపదగింది. కానీ నేడు దీని అర్థం శూన్యమని.

16. నిండుకుంది : నిండుగావున్నది అనే అర్థంలో ఈ పదం నేడు అయిపోయింది అనే అర్థంలో వాడబడుతుంది.

17. శనిగ్రహం : నవగ్రహ దేవతల్లో ఒక దేవత. కానీ నేడు వదిలించు కోవలసిన పీడ అనే అర్థంలో వుంది. శనిదేవత అని కూడా అంటారు.

18. ఘటం : ఈ సంస్కృత శబ్దానికి కుండ, ఏనుగు, కుంభస్థలం, కుంభకుం, శిఖరం అనే అర్థాలు వున్నాయి. అయితే తెలుగుభాషలో వ్యవహారంలో శరీరానికీ, వ్యక్తికీ నిందార్థంలో వాడబడుతోంది. ఉదా॥ : ఆఘటం ఇంకా చావ(పో)లేదు. (మొండిఘటం)

V. సభ్యోక్తి :

సభలో కావీ, కొందరి సమక్షంలోకానీ, సంఘంలో కానీ ప్రత్యక్షంగా వాచ్యం చేయడానికి వీలుకాని పదాల అర్థాన్ని, పరోక్షంగా కానీ, నూతన పదబంధ కల్పనవల్ల కానీ తెలియచేసే విధానాన్ని 'సభ్యోక్తి' అని అంటారు.

సభ్యోక్తిని ఆంగ్లంలో "Euphemism" అని అంటారు.

ఉదా॥ : 1. చనిపోవు
2. మూత్రవిసర్జన, మల విసర్జన
3. మలం
4. మల విసర్జనా ప్రదేశం
5. కులాల పేర్లు
6. కడుపుతో వుంది.

1. చనిపోవు :

అశుభ సూచకంగా భావించబడే మరణం అనే పదాన్ని తెలుపడానికి అనేక సభ్యోక్తులు వాడుతున్నారు.

ఉదా॥ కన్నుమూశాడు, కాలమగు, కాలధర్మం చెందాడు. కీర్తిశేషుడయ్యాడు. కైవల్యం పొందాడు, గతించాడు, తనువు చాలించాడు, తుది శ్వాసవిడిచాడు, దివంగతుడగు, దీర్ఘనిద్ర, నూకలు చెల్లాయి. పరమ పదించాడు, పోయాడు, పైకెళ్ళాడు, పంచత్వం చెందాడు, బాల్చీ తన్నాడు, మృతి చెందాడు, శివసాయుజ్యం చెందాడు, శివైక్యం పొందాడు, స్వర్గస్తుడయ్యాడు.

2. మూత్ర విసర్జన, మల విసర్జన :

అశ్లీలంగా భావించబడే మూత్రవిసర్జన, మలవిసర్జనను తెలిపే పదాలు చాలా వున్నాయి. వీనిలో మాండలిక భేదాలు కూడా చోటు చేసుకున్నాయి.

ఉదా॥ : ఒంటికి, రెంటికి, లఘుశంక, గురుశంక, దొడ్డికెళ్ళు, చెఱువుకెళ్ళు, కాల్వకు పోవు, చెంబట్టుకెళ్ళు, బయటకుపోవు, బహిర్భూమికి పోవు.

3. మలం :

'మలం అని చెప్పడానికి బదులు వ్యవహారంలో 'అశుద్ధం' అని వాడుక వుంది.

4. మలవిసర్జనా ప్రదేశం :

మల విసర్జన చేసే ప్రదేశాన్ని పాయిఖానా, దొడ్డి, మరుగుదొడ్డి అనే పదాలతో పిలుస్తారు.

5. కులాల పేర్లు :

ఆయా కులాల్ని కులాల పేర్లుతో కాక గౌరవ ప్రదంగా సంస్కృతీకరించటం వల్ల సభ్యోక్తులు ఏర్పడతాయి.

ఉదా॥	చాకలి	–	రజకుడు
	మంగలి	–	నాయీ బ్రాహ్మణ
	కంసాలి	–	విశ్వబ్రాహ్మణ

6. కడుపుతో వుంది :

ఆవిడ నీళ్ళు పోసుకుంది. ఉత్తి మనిషికాదు, నెల తప్పింది. అనే పదబంధాల ద్వారా 'గర్భవతి' అనే అర్థం సూచించబడుతుంది.

VI. మృదూక్తి :

కఠినమైన భావాల్ని, దుఃఖ స్ఫోరకమైన అభిప్రాయాల్ని మృదువైన రీతిలో చెప్పటమే 'మృదూక్తి'.

ఉదా॥	దీపం కొండెక్కింది	–	దీపం ఆరిపోయింది.
	మూత్రం పెరిగిపోయింది	–	తెగిపోయింది
	నల్లపూసలు పెరిగిపోయాయి	–	తెగిపోయాయి

VII. లక్ష్యార్థాలు :

భాషలోని అనేక పదాలు లక్ష్యార్థాల్లో రూఢికెక్కడం సహజం. ఈ లక్ష్యార్థాలకు అనేక మూలాలు వుంటాయి. ఆధారం – ఆధేయం, కార్యం – కారణం, కార్యం – కర్త, ఉపమానం – ఉపమేయం, అంగం – అంగి, ఏకదేశం – అన్యదేశ్యం మొదలైన జంటల్లో ఒకటి ఇంకొకదానికి వాచకమై కాలక్రమేణా వ్యవహరించబడుతుంటాయి. ఆంగ్లంలో దీన్ని "Transfer of meaning" అని అంటారు.

ఉదా॥ : 1. ముష్టి 2. దాహం 3. మూది

1. ఆధార (Supporter) ఆధేయ (Supported) సంబంధం :



పిడికిలి అనే అర్థమున్న 'ముష్టి' పదానికి ఆధారాధేయ సంబంధం వల్ల 'భిక్షం' అనే అర్థం వచ్చింది. ఇక్కడ 'భిక్షం' పరిణామార్థకం.

2. కార్యకారణ సంబంధం :



దహించుట, తపించుట అనే అర్థముండే దాహం అనే పదానికి కార్యకారణ సంబంధం వల్ల దప్పిక, పానీయం అనే అర్థాలు ఏర్పడ్డాయి. ఇక్కడ దప్పిక, పానీయం పరిణామం వల్ల సంభవించిన అర్థాలు.

3. లక్ష్యలక్షణ సంబంధం :



ఇక్కడ లక్ష్యలక్షణ సంబంధం వల్ల అర్థపరిణామం జరిగింది.

VIII. కేవల సంకేతార్థాలు :

వీటిని 'కులమాండలికాలు' గా భావించవచ్చు. ఈ రకమైన అర్థాలు భాషా వ్యవహర్తలు, అందరికీ అర్థం కావు. ఇలాంటివి సాధారణంగా వ్యక్తుల్లోనూ, కొన్ని సంఘాల్లోనూ స్థిరపడతాయి.

ఉదా॥ వైదికులు వేదాల్లో వున్న మంత్రభాగాల్లోని పదాల్ని, కొన్ని ప్రత్యేక అర్థవిశేషాల్లో వాడతారు. 'వయందేవస్య' ఎక్కడ ? అంటే భోజనం ఎక్కడ అని భావం. 'వయందేవస్య భోజనమ్' అనేది వేదమంత్ర భాగం. దీనిలోని 'భోజనం' పదాన్ని మరుగు పరచి 'భోజనం ఎక్కడ?' అనే అర్థంలో 'వయందేవస్య ఎక్కడ?' అని సంకేతించి అడుగుతారు. కాబట్టి ఇది 'కేవల సంకేతార్థం'.

A. అర్థసంకేతం :

ఒక పదం జనవ్యవహారంలో ఒక అర్థమిస్తూ వుండగా, ఏదో ఒక వృత్తినో, విజ్ఞానరంగాన్నో అంటిపెట్టుకొన్న వారికి ఆ పదం ఒక ప్రత్యేక అర్థాన్నిస్తే, దాన్ని 'అర్థసంకేతం' అని అంటారు.

ఉదా॥ : 1. వాయువు 2. ద్రవ్యం 3. ఇంధనం

1. వాయువు :

'వాయువు' అంటే 'గాలి' అని సామాన్యమైన అర్థం. ఇదే పదానికి పశువైద్య శాస్త్రంలో పశువులకు వచ్చే ఒక రకమైన వ్యాధి అని అర్థముంది. దీనికే ఆధునిక విజ్ఞాన శాస్త్రంలో గ్యాస్ (Gas) అని అర్థం.

2. ద్రవ్యం :

'ద్రవ్యం' అంటే 'ధనం' /డబ్బు/ అనే సామాన్యమైన అర్థం. ఇదే పదానికి ఆధునిక విజ్ఞాన శాస్త్రంలో 'పదార్థం' అని అర్థం.

3. ఇంధనం :

'ఇంధనం' అంటే చిదుగు, వంటచెఱకు అని సామాన్యమైన అర్థాలున్నాయి. దీనికే ఆధునిక విజ్ఞాన శాస్త్రంలో ఉష్ణశక్తిని ఇచ్చే చమురు, బొగ్గు, కట్టె మొదలైన అర్థాలున్నాయి.

IX. వస్తుపరిణామం :

ఒక పదం అది మూచించే వస్తురూపం, నిర్మాణం మొదలైన వాటిలో కాలక్రమేణా వ్యవహారంలో ఎంతో భేదాన్ని సంతరించుకుంది. దీన్నే ఆంగ్లంలో "Subreption" అని అంటారు.

ఉదా॥ : 1. లక్కిపిడతలు 2. ఆయుధం

1. లక్కిపిడతలు :

పిల్లలు ఆడుకునే బొమ్మల్ని 'పూర్వం లక్కతో చేయడం వల్ల వాటికి లక్కిపిడతలు' అనే పదం రూఢి అయింది. ఇప్పుడు కర్రతో చేసిన వాటిని కూడా ఆ పేరుతోనే వ్యవహరిస్తున్నారు.

2. ఆయుధం :

'ఆయుధం' అనే పదం మూచించే పరికరంలో, పాతకాలానికీ ఇప్పటికీ ఎంతో భేదం వచ్చింది. విల్లు, గద, కత్తి, తోమరం మొదలైనవి ప్రాచీన ఆయుధాలు. తుపాకి, రైఫిల్, రివాల్వర్, ఫిరంగి, బాకు మొదలైనవి నేటి ఆయుధాలు.

X. అలంకారిక ప్రయోగం :

అలంకార ప్రియత్వంతో అలంకారికంగా చెప్పటం వల్ల, పోలికలు చేర్చటం వల్ల కూడా అర్థపరిణామం జరుగుతుంది.

ఆంగ్లంలో దీనిని "Figurative Use" అని అంటారు.

ఉదా॥ : ఆమె రంభ, వాడు మన్మధుడు, వాడు నారదుడు.

ఇలాంటి వాక్యాల్లో ఉపమానానికి ఉపమేయార్థం సంక్రమించింది. వీటిని అలంకారిక ప్రయోగానికి ఉదాహరణగా తీసుకోవచ్చు.

తీపి మాటలు, చేదునిజం, పచ్చి అబద్ధం వంటి వాక్యాల్లో తీపి, చేదు, పచ్చి అనే పదాలకి అలంకారికార్థం కలిగింది. 'ఎండ నిప్పులు చెరుగుతుంది' వాడు 'సిసింద్రీ', చలాకీ మనిషి, కడుపులో చిచ్చుపెట్టి పోయాడు, కళ్ళల్లో నిప్పులు పోసుకుంటున్నది, గుండె చెరువు అవుతోంది లాంటివి కూడా అలంకారిక ప్రయోగాలే.

XI. లోకనిరుక్తి :

కొంతమంది తనకు బాగా పరిచయమైన పదాల్ని తనకు పరిచయం లేని పదాల స్థానంలో చేర్చి వ్యవహరిస్తారు. తర్వాత తర్వాత అపరిచితమైన పదమే సామాన్య జనవ్యవహారంలో బహుళ ప్రాచుర్యాన్ని పొందుతుంది. అంటే కొత్తగా ఆపదం కల్పించబడుతుందన్నమాట. ప్రజలు తమకు వున్న జ్ఞానంతో ఆ పదంలోని అక్షరాల్ని కొద్దిగా అటూ ఇటూ మారుస్తారు. ఇలాంటి మార్పుని 'లోకనిరుక్తి' అని అంటారు. దీన్నే 'జననిరుక్తి' అని కూడా అంటారు. 'లోకనిరుక్తి' ని ఆంగ్లంలో Folk Etymology అని అంటారు.

ఉదా॥ 1. Over Oiling

2. నారదసింహాచలం

3. మధురవాడ

4. బోరన్ మిఠాయి

5. మొక్కజొన్న

6. చక్రకేళి

1. Over Oiling :

"Over Hauling", "Over Oiling" గా మారింది అంటే ఒక యంత్రాన్ని విప్పి దానిలోని భాగాలకు మానవేసి శుభ్రపరచటం. ఈ పదం తెలియనివారు "Hauling" ని Oiling గా మార్చారు. వ్యవహారంలో Oiling పదమే స్థిరమైంది.

2. నారద సింహాచలం :

జన వ్యవహారంలో "North Simhachalam" 'నారదసింహాచలం' గా మార్పు చెందింది. "North Simhachalam" ఒక రైల్వేస్టేషను పేరు. "North" (నార్త్) పదం తెలియని వారు 'నారద' గా మార్చారు. అంతేకాక ఈ పదానికి వ్యుత్పత్తిని కూడా కల్పించారు. నారదుడు ఆకాశం నుంచి దిగి, కొండ మీదకు నడచి వెళ్ళాడని, అంచేతనే నారదుడు దిగిన సింహాచలం కాబట్టి 'నారద సింహాచలం' అయిందని జనవ్యవహారంలో వుంది.

3. మధురవాడ :

ఈ శబ్దం మధుర-వాడ. 'మధుర' అంటే నగరానికి ఆనుకొని వున్న చిన్న గ్రామం అని అర్థం. ఈ పదం మీద అవగాహన లేని వారు 'మధుర' శబ్దం తప్పుగా భావించి ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన 'మధుర'తో చేర్చి 'మధురవాడ' అని వాడారు.

4. బోరవ్ మిఠాయి :

'బోరవ్ విటా' పాడి తియ్యగా వుంటుంది. 'విటా' పదం తెలియని వారు దాని రుచిని బట్టి 'విటా'ను 'మిఠాయి'గా మార్చడం జరిగింది.

5. మొక్కజొన్న :

'మక్కా – జొన్న' – 'మొక్క జొన్న' అయింది. 'మక్కా' నుంచి భారతదేశానికి దిగుమతి అయింది 'మక్కా – జొన్న'. ఇది తెలియనివారు 'మక్కా' పదం తప్పు అనుకొని దానికి బదులుగా 'మొక్క' వాడారు.

6. చక్రకేళి :

'శర్కర కేళి' 'చక్రకేళి' అయింది. దీనికి తియ్యని అరటి పండు అని అర్థం. ఇక్కడ 'శర్కర' కు బదులుగా 'చక్ర' వాడారు. ఇలాంటిదే అరుంధతి > అరంజోతి.

అర్థ పరిణామ స్వరూప స్వభావాలు, తీరుతెన్నులు ఇవి. భాష అనేక ముఖాలుగా అభివృద్ధి చెందుతుందనటానికీ, వ్యవహార్త భాషా ప్రయోగంలో ఎప్పటి కప్పుడు నూత్నత్వాన్ని అన్వేషిస్తాడనటానికీ, అర్థపరిణామం సాక్ష్యంగా నిలుస్తోంది. నేడు భాషా శాస్త్రంలో ఒక ప్రత్యేక శాఖగా వెలుగొందుతూ పరిశోధకుల దృష్టిని ఆకర్షిస్తున్న విభాగం 'అర్థపరిణామం'.

33. ధ్వని పరిణామం

మానవుని అభిప్రాయాన్ని వ్యక్తపరిచే ఒక సాధనం భాష. భాష కాలక్రమేణ మార్పుకు లోనవుతుంది. ప్రతి భాషలో కూడా ఈ మార్పు సహజం. భాషలో కలిగే మార్పులు ప్రధానంగా రెండు విధాలు.

1. భాషాధ్వనుల్లో కలిగే మార్పులు (Phonetic Changes)
2. భాషలోని అర్థంలో వచ్చే మార్పులు (Semantic Changes)

భాషా ధ్వనుల్లో కలిగే మార్పుల్ని ధ్వని పరిణామం అనీ, ధ్వనుల మార్పులనీ శబ్ద పరిణామం అనీ వ్యవహరిస్తున్నారు.

భాషా పరిణామంలో ధ్వని పరిణామం చాలా ముఖ్యమైంది. ధ్వనుల మార్పుల్ని మొట్టమొదటి సారిగా ఇటలీ దేశస్థుడైన టొలెమీ అనే అతడు వివరంగా తెలిపాడు. భారతదేశంలో సంస్కృత, ప్రాకృత భాషా వ్యాకర్తలు కూడా ఈ ధ్వని పరిణామాన్ని గూర్చి తెలియ జేశారు. 19వ శతాబ్దిలో రాస్క్, గ్రిమ్, వెర్నర్, బ్రుగ్‌మన్ మొదలైన సుప్రసిద్ధ భాషా శాస్త్రజ్ఞులు ధ్వని మార్పులపై గణనీయమైన కృషి చేసి ప్రముఖుల ప్రశంసల్ని అందుకున్నారు.

1. ధ్వని పరిణామం – విర్వచనం :

ఒక భాషలో ఒక కాలంలో వున్న ఒక ధ్వని "Phone" తర్వాత కాలంలో మార్పుచెందడాన్ని లేదా ధ్వని పరిణామం (Phonetic Change) అంటారు. ధ్వనుల స్థానకరణ ప్రయత్నాన్ని ఉచ్చారణ (Pronounciation) విధానాన్ని తెలిపేది ధ్వని విజ్ఞానం (Phonetics). భాషా శాస్త్రవేత్తలు ఈ పరిణామాన్ని రెండు రకాలుగా గుర్తించారు. ఒకటి 'సనియతికం' (Conditioned), రెండు అనియతికం (Unconditioned). వున్న వర్ణాలు పోవడమో లేదా కొత్త వర్ణాలు చేరడమో జరుగుతుంది. ఈ ధ్వనిపరిణామం ఏ భాషలోనైనా సహజమే.

2. ధ్వని పరిణామం – కారణాలు :



భాషలో ధ్వనులు మారడానికి గల హేతువుల్ని రెండు రకాలుగా విభజించవచ్చు.

I. ఆంతరంగిక కారణాలు (Internal Evidences)

II. బాహ్యకారణాలు (External Evidences)

I. ఆంతరంగిక కారణాలు (Internal Evidences) :

వక్త యొక్క ఉచ్చారణను శ్రోత యొక్క ఆకర్షణను ఆశ్రయించి ఆంతరంగిక కారణాలు వుంటాయి.

పదాల్లో గల వర్ణాలు కాలక్రమంలో ఎన్నో ధ్వనులు (Sounds) మార్పులకి లోవవుతూ వుంటాయి. ముఖయంత్రం లోపం వల్ల, అనుకరణ వల్ల, అశ్రద్ధ వల్ల, చమత్కారంవల్ల ఉచ్చారణా సౌక్యంవల్ల, భావావేశం వల్ల ఈ మార్పులు జరుగుతుంటాయి. మానవులందరూ ఒకేరకంగా మాట్లాడరు. భయంగా వున్నప్పుడు ఒక రకంగానూ, దుఃఖంగా వున్నప్పుడు ఒక రకంగానూ, కోపంగా వున్నప్పుడు ఒక రకంగానూ, ఇతరుల్ని వేళాకోళం చేసినప్పుడు ఒకరకంగానూ మనం ఉచ్చరిస్తాం.

1. ముఖయంత్ర లోపం :

కొంతమందికి ముఖయంత్ర నిర్మాణం సక్రమంగా లేకపోవటం వల్ల కొన్ని ధ్వనుల్ని సరిగా ఉచ్చరించలేరు.

ఉదా॥ నత్తితో మాట్లాడేవారు

ముక్కుతో మాట్లాడేవారు

2. సౌలభ్యం కోసం :

కేవలం ఉచ్చారణ సౌలభ్యం కోసం కొన్ని పదాల్లోని హల్లుల్ని, అచ్చుల్ని, తీసివేసి మాటలాడడం. దీనివల్ల కూడా ధ్వనిపరిణామం జరుగుతుంది.

ఉదా॥ వద్దు (వలదు)

చద్దెన్నం (చలిదన్నం)

3. తప్పుగా అనుకరించడం :

పెద్దలు మాటలాడినప్పుడు ఇతరులు దానిని తప్పుగా అనుకరించడం వల్ల కూడా ధ్వని పరిణామానికి కారణమవుతుంది.

ఉదా॥ ఉనుక (ఇనుక)

బేధం (భేదం)

భాద (బాధ)

గుభేలు (గుబేలు)

4. వ్యవహర్తల అలసత్వం :

వ్యవహర్తల అలసత్వం వల్ల, సరిగా ఉచ్చరించాలనే పట్టుదల లేకపోవటం వల్ల 'ఇ' కారానికి 'ఎ'కారం రావడం మనం తెలుగులో చూస్తున్నాం.

ఉదా॥ గోని - గోనె

నిగ్గు - నెగ్గు

5. శ్రోతల అవధానత :

ఇతరులు మాట్లాడినప్పుడు శ్రోతలు జాగ్రత్తగా వినక, తప్పుగా అర్థం చేసుకోవటం వల్ల ధ్వని పరిణామం జరుగుతుంది.

ఉదా॥ కప్పురం (కప్పూరం)

పెండ్లం (పెండ్లాం)

6. భావావేశం :

మనిషిలో కలిగిన భావావేశం వల్ల కూడా ధ్వని పరిణామం జరుగుతుంది. ప్రేమ, క్రోధం, దుఃఖం మొదలైన సంఘటనల్లో భావావేశంలో కొన్ని ధ్వనులు చేరడం, పోవడం జరుగుతుంటుంది.

ఉదా॥ :

7. ఉచ్చారణ వేగం :

ఉచ్చారణ వేగం వల్ల కూడా ధ్వనుల్లో మార్పులు వస్తాయి.

ఉదా॥ : సాము (నగము)

ఝాము (జాము)

ఇలా ఒక భాషలో ధ్వనులు మారడానికి అనేక ఆంతరంగిక కారణాలు చోటుచేసుకుంటాయి.

II. బాహ్యకారణాలు (External Evidences) :

దేశ, కాల, సంఘ భేదాలు, అన్య భాషల పరస్పర సంబంధం, లిపి, ఛందోనిర్బంధాలు మొదలైనవి ధ్వని పరిణామానికి బాహ్య హేతువులుగా పేర్కొనవచ్చు. ఉచ్చారణ శీతోష్ణస్థితుల్ని బట్టి కూడా మారుతుంది. పాశ్చాత్య భాషల్లో ధ్వనులు, భారతీయ భాషల్లో ధ్వనులకు గల భేదమిది. చలి వల్ల ముఖ అవయవ వికాసముండదు.

1. దేశభేదం :

ఇతర దేశ భౌగోళిక పరిస్థితుల్ని బట్టి ఏర్పడిన పదాలు మనదేశీయుల భౌగోళిక పరిస్థితులకు భిన్నమైనప్పుడు వాటిని కొంచెం భేదంగా అటు ఇటుగా ఉచ్చరిస్తారు. దీనికి దేశభేదమే మూలకారణమని చెప్పవచ్చు.

ఉదా॥ ఆంగ్ల భాషలో ఐస్, స్నో, కోల్డ్ అనే విభిన్నార్థ పదాలకు తెలుగు భాషలో మంచు, చల్లన అనే పదాలు వున్నాయి.

2. కాలభేదం :

ఒక కాలంలోని ధ్వనుల్ని మరో కాలంలో వేరే విధంగా ఉచ్చరించడం కూడా ధ్వనుల మార్పులకు కారణమవుతుంది.

ఉదా॥ : కన్నె (కన్నియ, కన్య)

శకటరేఫ (అ), పూర్వకాలంలో రాయడం చదవడం వుంది. నేడు లేదు.

3. సంఘభేదం :

కుల, వృత్తి, విద్యా సంస్కార భేదాల్ని బట్టి విభిన్న సంఘాల వారు ఒకే పదాన్ని వేర్వేరుగా మాటలాడడం.

లళలు, శషసలు ఒక దానికి ఒకటి ఉచ్చరిస్తారు.

ఉదా॥ మేళం – మేలం

చెడు – సెడు

ఆశ – ఆస

4. అన్యభాషా సంబంధం :

ఇతర భాషా పదాలు తెలుగులో చేరడం వల్ల కూడా ధ్వని పరిణామం జరుగుతుంది.

ఉదా॥ ఆఫీసు – ఆపీసు

సోఫా – సోపా

కాఫీ – కాపీ

హిందీ భాషా పదాలు కలవడం వల్ల అజంత భాషయైన తెలుగు భాషలో హలంతపదాలు ఏర్పడతాయి.

ఉదా॥ మియల్ – విజయ్ – అరుణ్ మొ॥

5. లిపి నిర్బంధం :

ఇతర భాషా పదాల్ని ధ్వన్యాత్మకంగా రాయడానికి వీలు లేనప్పుడు ఆయా భాషల ఉచ్చారణ బట్టి విభిన్న ధ్వనుల్లో మాటలాడటం, రాయడం తెలుగు భాషలో వుంది.

ఉదా॥ : Rank (ర్యాంక్ – రాంకు – ర్యాంకి)

Bank (బ్యాంక్ – బాంకు – బ్యాంకి)

6. ఛందో నిర్బంధం :

ఛందోలక్షణాలు (Prosodical Features) నిర్బంధం కూడా ధ్వని పరిణామానికి హేతువు అవుతుంది.

ఉదా॥ : వజ్రములు – వజ్రాలు

వేమవరం – వేమారం

7. ఊనిక :

కవితావస్తి, ఊనిక వల్ల కూడా ధ్వనులు, మార్పులకు లోనవుతాయి.

ఉదా॥ :

i. అర – ఋణం

ఆ – రుణం (పిటిలో పలుకు తీరులో ఊనిక భేదం వుంది).

ii. ఊనిక లోని మార్పు చేతనే

శంఖారావం – శంఖారం – శంకరం అనీ, రాజమహేంద్రం – రాణ్మహేంద్రం అనీ అయ్యాయి.

ఇలా ధ్వని పరిణామానికి బాహ్యకారణాలు అనేకం వున్నాయి.

3. ధ్వని పరిణామం – భేదాలు :

అంతర బాహ్య కారణాల వల్ల ఏర్పడిన వివిన్న ధ్వని పరిణామ భేదాల్ని భాషా శాస్త్రజ్ఞులు కొన్ని రకాలుగా వర్గీకరించారు. అవి ఇవి :

1.	వర్ణ సమీకరణం	(Assimilation)
2.	వర్ణ భేదం	(Dissimilation)
3.	వర్ణ భంగం	(Phonetic Split)
4.	వర్ణ మ్మేళనం	(Phonetic Merger)
5.	వర్ణ వ్యత్యయం	(Metathesis)
6.	వర్ణాగమం	(Addition of Syllable)
7.	వర్ణ లోపం	(Haplology)
8.	వర్ణ సామ్యం	(Analogy)
9.	ఆద్యక్షర లోపం	(Aphaeresls)
10.	పదమధ్యచ్చు లోపం	(Syncope)
11.	పదాంతాచ్చు లోపం	(Apocope)
12.	అజాదిత్వం	(Prothesis)
13.	స్వర భక్తి	(Anaptyxis)
14.	తాలవ్యీకరణం	(Palatalisation)
15.	లోపదీర్ఘం	(Compensatory lengthening)

16. అనుచిత విభాగం (Wrong Splitting)
17. అనునాసిక్యం (Nasalisation)
18. అనునాసిక వర్ణలోపం (De-Nasalisation)
19. శ్వాసత-నాదత (Unvoicing-Voicing)
20. వ్యంజనాయామం (Doubling of Consonants)
21. సంప్రసారణం
22. ద్విత్వకల్పనం (Gemination)
23. ద్విత్వలోపం (Non-Gemination)

1. వర్ణసమీకరణం (Assimilation) :

సమీకరణం అంటే కూడిక. రెండు భిన్న వర్ణాలు కలిసి ఏకవర్ణంగా మారడం 'వర్ణ సమీకరణం'. వర్ణ సమీకరణం మరల రెండు విధాలు. ఒకటి పూర్వ వర్ణ సమీకరణం. రెండు పరవర్ణ సమీకరణం.

i. పూర్వ వర్ణ సమీకరణం (Regressive Assimilation) :

ఒక వర్ణం దాని తర్వాత వర్ణానికి అనుగుణంగా మారడం పూర్వ వర్ణ సమీకరణమౌతుంది.

ఉదా॥ : అంకిలి + లు = అంకిలులు
ములికి + లు = ములుకులు
గది + లు = గదులు
పది + లు = పదులు

ii. పరవర్ణ సమీకరణం (Progressive Assimilation) :

ఒక వర్ణం దాని ముందున్న వర్ణానికి అనుగుణంగా మారడం పరవర్ణ సమీకరణమౌతుంది.

ఉదా॥ : గది + కు = గదికి
వాని + కు = వానికి
దాని + కు = దానికి

2. వర్ణ విభేదం (Dessimilation) :

ఇది సమీకరణానికి వ్యతిరేకమైంది. ఒకే ధ్వని రెండు సార్లు ఉచ్చరించినప్పుడు, గాబరా వల్ల కానీ, తడబాటు వల్ల కానీ, ఒక ధ్వని స్థానంలో వేరొక ధ్వని రావడం 'వర్ణ విభేదం'.

ఉదా॥ : వచించు + ఇంచు = వచింపించు

ఆవులించు + ఇంచు = ఆవులింపించు

చూచు + ఇంచు = చూపించు

3. వర్ణ భంగం (Phonetic Split) :

ఒకే వర్ణం అనేక వర్ణాలుగా మార్పు చెందడం 'వర్ణభంగం'. దీన్నే వర్ణ విచ్ఛేదం అని కూడా అంటారు.

i. మూల ద్రావిడ భాషలోని 'క' కారం తెలుగులో క, గ, చ, జ లుగా మార్పు చెందుతుంది.

ఉదా॥ :



కోల్ - కోల

ఏకు - ఏగు

కివి - చెవి

కేవ్ - జావ్

ii. మూలద్రావిడ భాషలోని 'ఱ' కారం తెలుగులో ళ, డ, ర, ద లుగా మారుతుంది.



చోఱి - చోళ

తాఱి - తాడి

పుఱి - పురుగు

టెండుఱూరు - దెందుళూరు

iii. మూలద్రావిడ భాషలోని 'చ' కారం తెలుగులో చ, జ, త, ద గా మారుతుంది.

ఉదా॥ :



చూల్ - చూలు

చిట్టు - తిట్టు

4. వర్ణ సమ్మేళనం (Phonetic Merger) :

అనేక వర్ణాలు కలిసి ఏక వర్ణంగా రూపొందడం 'వర్ణ సమ్మేళనం'. దీన్నే 'వర్ణ సంయోగం' అనీ, 'వర్ణ సంయోజనం' అని కూడా అంటారు.

ఉదా॥ :



చెఱకు	–	చెరకు
ఱాయి	–	రాయి
ముళ్	–	ముల్
కల్	–	కల్
కణ్	–	కన్ను
యాన్	–	నేను

5. వర్ణవ్యత్యయం (Metathesis) :

ఉచ్చారణ వేగం వల్ల కానీ అక్షర్ద వల్ల కానీ, అజ్ఞానం వల్ల కానీ, తొందర పాటు వల్ల కానీ, తడబాటు వల్ల కానీ, తొట్రుపాటు వల్ల కానీ ముందు అక్షరం వెనుకకు, వెనుక అక్షరం ముందుకు మార్పు చెందడం వర్ణ వ్యత్యయం. దీన్నే స్థాన పరివర్తనం అనీ, అక్షర విపర్యం అని అంటారు.

ఉదా॥: నవ్వులాట	–	నవ్వుటాల
వారణాసి	–	వాణారసి
పావురం	–	పారువం
పలుచన	–	చలుమన
గజదొంగ	–	జగదొంగ

ఇక్కడ 'నవ్వులాట' అనేది 'నవ్వుటాల'గా మారింది. అంటే 'ల' – 'ట'లు తార్మారు అయ్యాయున్న మాట.

6. వర్ణాగమం (Addition of Syllable) :

సామ్యం వల్ల కానీ, ప్రామాణికం కాదనే భావంతో కానీ, కొత్త వర్ణాలు పదాల్లో చేరడం 'వర్ణాగమం'. దీన్నే 'వర్ణాధిక్యం' (Epenthesis) అని కూడా అంటారు. ఉచ్చారణలో ఏదో కొరత కల్గినట్లు భావించడం చేత ఇట్టి ఆధిక్యం ఏర్పడుతుంది.

ఉదా॥ : కోలాటం	–	కోలాటకం
దొంగాటం	–	దొంగాటకం
వడిరేయి	–	వడికి రేయి
వేగు చుక్క	–	వేగురు చుక్క

7. వర్ణలోపం (Haplology) :

ఒక పదం చివర వచ్చిన హల్లు మరొక పదం మొదట వచ్చినప్పుడు మొదటిది లోపించటం 'వర్ణలోపం'. దీన్నే 'సవర్ణలోపం' అనీ, 'అక్షరలోపం' అనీ 'వర్ణనాశనం' అనీ, 'హల్లోపం' అని అంటారు.

ఉదా॥ : నిప్పు + పుల్ల = నిప్పుల్ల

కంచు + చెంబు = కంచెంబు

8. వర్ణ సామ్యం (Analogy) :

ధ్వనుల మార్పులన్నింటిలోనూ ఈమార్పు చాలా ముఖ్యమైంది. ఈ మార్పు మానవ ముహూర్తానికి సంబంధించింది. వ్యవహారంలో వున్న పదాల్ని అనుసరించి అదేవిధంగా కొత్త పదాల్ని కల్పించటం 'సామ్యం'. అంటే పోలికను చూసి భ్రాంతిని చెందడం సామ్యం. ఒక సంధి కార్యాన్ని కానీ, శబ్ద రూపాన్ని కానీ, ప్రత్యయాన్ని కానీ చూసి వేరొక చోట అదేవిధంగా కల్పించటం 'సామ్యం'. దీన్నే 'రూపసామ్యం' అని కూడా అంటారు.

ఉదా॥: బుద్ధిమంతురాలు అనే రూపసామ్యంతో పనిమంతురాలు అనే పదం ఏర్పడింది.

కమ్ము – కండ్లు – కమ్ము రూపాల్ని ఆధారంగా చేసుకుని మమ్ము – పండ్లు – పళ్ళు అనే రూపాలు వచ్చాయి. అసలు 'పళ్ళు'కు ఏకవచన రూపం 'పల్లు' కాని 'మమ్ముకాదు'. సామ్యాన్ని బట్టి 'కమ్ము' లాగే మమ్ము వాడడం జరుగుతుంది.

కొన్ని పదాలు చూసి, విని అదే మాదిరి కొత్త వాటిని తయారుచేసి తప్పు అయినా సరే వాడుతాం. వ్యాకరణ విరుద్ధమైన బహుళ ప్రచారంలో వున్న 'ప్రాముఖ్యత', 'ప్రాపీణ్యత' అనే పదాలు సరికావు. 'ప్రాముఖ్యం' 'ప్రాపీణ్యం' అనాలి. పూజనీయ, 'గణనీయ' వంటి వాటిని చూసి తప్పు అయినా సరే, గౌరవనీయ అని వాడుతున్నాం. గౌరవ అనే పదంపై 'కృత్' ప్రత్యయమైన 'అనీయ' చేరి గౌరవనీయగా మారింది. గౌరవార్హులు అని వుండాలి.

'పూజనీయ', 'గణనీయ' వంటి రూపాల్ని అనుకరిస్తూ 'గౌరవనీయం' అనేది ఏర్పడిందన్న మాట. అలాగే 'పండ్లు' సామ్యం వల్ల 'కండ్లు' ఏర్పడిందని మనం తెలుసుకోవాలి.

9. ఆద్యక్షర లోపం (Aphaeresis) :

పదాదిలో వున్న ఆద్యక్షరం లోపించడం ఆద్యక్షర లోపం అని అంటారు.

ఉదా॥	గ్రద్ద – గద్ద	ప్రాత – పాత
	క్రొత్త – కొత్త	బ్రతుకు – బతుకు
	ప్రొద్దు – పొద్దు	మ్రింగు – మింగు

10. పద మధ్యాచ్చు లోపం (Synecopation) :

పదమధ్యంలో అచ్చు లోపించటం 'పద మధ్యాచ్చు లోపం'. దీన్నే 'స్వర్ణ నాశనం' అనీ, పద మధ్య స్వరనాశనం అనీ కూడా అంటారు. ఇది కూడా ఉచ్చారణ వేగం కారణంగా జరిగే మార్పు.

ఉదా॥ : పలుకు – పల్కు
కొలను – కొల్ను
గురించి – గూర్చి
అడుగు – అడ్గు

11. పదాంతాచ్చు లోపం (Apocope) :

పదాంతంలో అచ్చులోపించడాన్ని పదాంతాచ్చులోపం

ఉదా॥ : వారలను – వారల్

ఇతర భాషల్లో కూడా ఇలాంటి మార్పులు కన్పిస్తున్నాయి.

ఉదా॥ : పంస్కృతం – హిందీ
హస్త – హాథ్
ముఖ – ముహ్

12. అజాదిత్వం (Prothesis) :

కొన్ని హల్లులకు ముందు ఉచ్చారణలో అచ్చు చేర్చి పలకడం 'అజాదిత్వం'. దీన్నే 'స్వర ప్రారంభం' అని కూడా అంటారు.

ఉదా॥ : రధం (సంస్కృతం) – అరదం
స్కూలు (ఆంగ్లం) – ఇస్కూలు

13. స్వర భక్తి (Anaptyxis) :

భిన్న హల్లుల మధ్య మరో వర్ణం చేరడం 'స్వరభక్తి'. దీన్నే 'విప్రకర్ష' అనీ, 'వికర్ష' అనీ కూడా అంటారు.

ఉదా॥ : తర్వాత – తరువాత
మర్యాద – మరియాద
స్వర్ణ – సువర్ణ
యాత్ర – జాతర

14. తాలవ్యీకరణం (Palatalisation) :

ఇ ఈ ఎ ఏ చ ఛ జ ఝ ఇ య శ లు కరిన తాలువులు. తాలువులు స్థానంగా ఉచ్చరించబడే ధ్వనుల్ని తాలవ్యాలు అంటారు. మూలద్రావిడ భాషలోని పదాది 'క' కారం తాలవ్యచ్ఛులు పరమైనప్పుడు 'చ' వర్గంగా మారుతుంది. తాలవ్యాలుగా మారడాన్ని 'తాలవ్యీకరణం' అని అంటారు.

ఉదా॥	కివి	>	చెవి	కిళి	>	చిలుక
	కీర	>	చీర	కెందొవ	>	చెందొవ
	కెంపు	>	చెంపు	కెయ్	>	చెయ్

ఇక్కడ ★'కివి' (ప్రాచీన ద్రావిడ భాష) అనేది తెలుగుభాషలో 'చెవి'గా మారింది. ప్రాచీన ద్రావిడం అనడానికి ★ గుర్తు వాడుతారు.

15. లోపదీర్ఘం (Compensatory Lengthening) :

i. ఉచ్చారణలో ఒక వర్ణం లోపించేటప్పుడు ఏర్పడిన లోపాన్ని పూరించడానికి పూర్వ స్వరం దీర్ఘమవుతుంది. దీన్నే 'లోపదీర్ఘం' అంటారు.

ఉదా॥ : గుర్రములు – గుర్రాలు
పుస్తకములు – పుస్తకాలు
బలపములు – బలపాలు

ii. ము వర్ణాంత లోపమే కాక ఇతర వర్ణాలు లోపించినప్పుడు కూడా ఇలాంటి దీర్ఘం వస్తుంది.

ఉదా॥ : చివుకు – చీకు
కొనరు – కోరు
దనుక – దాక

iii. అవంత క్రియలకై ప్రార్థనాదుల్లో పరమయ్యే 'ఇమ్ము' 'ఈ' కావడం కూడా ఇలాంటిదే.

ఉదా॥ : ఉండనిమ్ము – ఉండనీ
కననిమ్ము – కనీ
వినని, చేయని మొ॥.

16. అనుచిత విభాగం (Wrong Splitting) :

పదాల్ని తప్పుగా విరిచి వ్యవహరించడాన్ని 'అనుచిత విభాగం' అంటారు. ఆంగ్లంలో దీన్ని "Middivision" అనీ, "Incorrect Breaking" అనీ, "Wrong Splitting" అని అంటారు. భాషా విజ్ఞాన పరిభాషలో 'సిలాబిక్ మెటానాలిసిస్' (Syllabic Metanalysis) అని వ్యవహరిస్తారు.

అప్పటికే భాషలో బహుళ ప్రాచుర్యంలో వున్న నియమాల్ని, మాత్రాల్ని, సిద్ధాంతాల్ని ఆధారంగా అనుచిత విభాగం చేసి అంటే తప్పుగా విరిచి ఆయా ప్రాతిపదిక లతో చేర్చడాన్ని 'అనుచిత విభాగం' అంటారు.

తెలుగు భాషలో 'లు' బహువచన ప్రత్యయం. మూలద్రావిడ భాషలో ళ్, కళ్, గుళ్ అవేవి బహువచన ప్రత్యయాలు. వీనితో పాటు క, కు, గ, గు అనేవి కూడా బహుత్వబోధకాలుగా వున్నాయి.

తెలుగులో 'లు' ప్రత్యయం అనుచిత విభాగం వల్ల ఏర్పడిందే. ద్రావిడ భాషలో బహువచన ప్రత్యయమైన కళ్ ప్రత్యయం కిళి + కళ్ = చిలుకలు > చిలుక + లు గామా ఎలి + కళ్ = ఎలికలు > ఎలుకలుగామా మారింది.

బల్ల + లు = బల్లలు మున్నగు ఉదాహరణ మాదిరి లాగే చిలుక + లు = చిలకలు, కొలకు + లు = కొలకులు, ఈగ + లు = ఈగలు, గొడుగు + లు = గొడుగులు అని అనుచిత విభాగం చేయడం జరిగింది. పై వానిలో క, కు, గ, గు అనేవి బహువచన ప్రత్యయాలు.

ఇక్కడ అనుచిత విభాగం చేసి చిలుక, కొలకు, ఈగ, గొడుగు అనే వాటిని ఏకవచనంగా నేడు వ్యవహారంలో వాడుతున్నారు. అవలు కలు, కులు, గలు, గులు అనేవి బహువచన ప్రత్యయాలు. క, కు, గ, గు అనేవి ఏకవచనంలో వున్నాయి. దీనికి ప్రధాన కారణం 'లు' ని బహువచనంగా భావించి క, గ లను ప్రాతిపదికలతో చేర్చడం అనుచిత విభాగం అంటారు.

17. అనునాసిక్యం (Nasalisation) :

ఒక పదంలో లేని అనునాసికం రావడం 'అనునాసిక్యం' అంటారు.

ఉదా॥ : పడతి – పణతి
అలరుబోడి – అలరుబోణి
అడగు – అణగు
కడితి – కణితి

18. అనునాసిక వర్ణలోపం (De-Nasalisation) :

ఒక పదంలో వున్న అనునాసికం పోవడం 'అనునాసిక వర్ణలోపం' అంటారు.

ఉదా॥ : ఆమంత్రణ > ఆమంతణ > ఆమెత
ఏకాంతము > ఎక్కింత > ఎకత (ఏకాంత)

19. శ్వాసత – నాదత (Unvoicing - Voicing) :

i. గజడదబలు – కవటతపలుగా మారడాన్ని 'శ్వాసత' అని అంటారు.

ఉదా॥ :	గుచ్చం	>	కుచ్చు
	వెదకు	>	వెతకు
	బ్రదుకు	>	బ్రతుకు
	మెదుకు	>	మెతుకు
	ఖని	>	గని

ii. శ్వాసాక్షరాలైన కవటతపలు నాదాక్షరాలైన గజడదబలుగా మారడాన్ని 'నాదత' అని అంటారు. ఇలాంటి మార్పులు ద్రుతకార్యాల్లోనూ, గుడదవా దేశంలోనూ కన్పిస్తాయి.

ఉదా॥ :	కడవ	–	గడవ
	చెముడు	–	జెముడు
	తూరు	–	దూరు

20. వ్యంజనాయామం (Doubling of Consonants) :

హల్లులు ద్విత్వం పొందడం 'వ్యంజనాయామం'. ఒక హల్లు ఉచ్చరించే కాలాన్ని కొంచెం పొడిగించేటప్పుడు ఆ హల్లుకు ద్విత్వం వస్తుంది.

ఉదా॥ : అచోట – అచ్చోట
అకట – అక్కట
చిటుకు – చిటుక్కు

21. సంప్రసారణం :-

యవరం స్థానంలో ఇ ఉ ఋ ఌ వస్తే దానిని 'సం ప్రసారణం' అంటారు.

ఉదా॥ : యజ్ + త = ఇష్ట
వచ్ + త = ఉక్త

'వ' కారం పదాదిని కానీ, పద మధ్యం లో కానీ 'ఒ' కారంగా మారుతుంది. ఇలాంటి మార్పునే భాషావేత్తలు సంప్రసారణమన్నారు.

ఉదా॥ : వయ్యారం – ఒయ్యారం
వద్దు – ఒద్దు

22. ద్విత్వ కల్పనం (Gemination) :

కొన్ని పదాల్లో ద్విత్వం లేకపోయినా కల్పించి చెప్పటం 'ద్విత్వ కల్పనం'.

ఉదా॥ :	తలక్రిందులు	–	తల్లక్రిందులు
	తలడిలు	–	తల్లడిల్లు
	పడిన	–	పడ్డ
	కొనిన	–	కొన్న

23. ద్విత్వలోపం (Non-Gemination) :

కొన్ని పదాల్లో ద్విత్వ లోపం కన్పిస్తుంది. ఈ లోపం వల్ల పదానికి వున్న అర్థానికి ఎలాంటి నష్టం కలగదు.

ఉదా॥	అక్కట	–	అకట
	అచ్చట	–	అవట
	ఉయ్యాల	–	ఉయాల

ఈ రీతిగా తెలుగు భాషలో ధ్వనుల మార్పులు జరుగుతాయి. నేడు ఈ ధ్వని పరిణామ రకాల్ని గూర్చి భాషా శాస్త్రజ్ఞులు కొత్త పరిశోధనలు చేస్తున్నారు. భాషాభివృద్ధికి ధ్వని పరిణామం ఎంతగానో తోడ్పడుతుంది.

34. వాక్య నిర్మాణం

1. వాక్యం (Sentence) :

'వచ్' ధాతువు నుంచి వాక్యం ఏర్పడింది. 'వచించునది' వాక్యం అని అర్థం. ఏ భాషలోనైనా చాలా ముఖ్యమైన అంశం వాక్యం. తన మనోభావాల్ని, అభిప్రాయాల్ని, సిద్ధాంతాల్ని స్పష్టంగా ఇతరులకు తెలియజేయడానికీ, ఇతరుల అభిప్రాయాల్ని, భావాల్ని తెలుసుకోవడానికీ వాక్యం బాగా వుపయోగపడుతుంది. ప్రతీ భాషకు ఒక పద్ధతి, ఒక నియమావళి, ఒక సంప్రదాయం ఒక నిర్మాణం వుంటుంది. దాన్నిబట్టే ఆ భాషలో వాక్యనిర్మాణం వుంటుంది.

2. వాక్యనిర్మాణం అంటే ఏమిటి :

ఒక వాక్యంలో వివిధ పదాలు ఏవిధంగా పరస్పరం కలిసి వాక్యం ఏర్పడిందని వర్ణించేది వాక్య నిర్మాణం.

3. వాక్యం – నిర్వచనం :

1. ప్రాచీన వ్యాకరణాలు
2. భాషాశాస్త్రజ్ఞులు

1. ప్రాచీన వ్యాకరణాలు :

ప్రాచీన వ్యాకరణాలు, సంపూర్ణార్థాన్ని ఇచ్చేవి వాక్యాలు అని నిర్వచించాయి. అయితే ఈ నిర్వచనం అంతసంతృప్తి కరంగా లేదు. ఎందుకంటే ఒకోసారి ఒక పదం కూడా సంపూర్ణార్థాన్నిస్తుంది. ఏక పద వాక్యాలు కూడా తెలుగు భాషలో చోటు చేసుకున్నాయి. –

ఉదా॥ : ప్రశ్న : వారు ఎప్పుడు వస్తారు ?

జవాబు : రేపు

ఇక్కడ 'రేపు' అనేది ఒక పదం. అంతేకాదు ఇది వాక్యం కూడా. కాబట్టి పై నిర్వచనం అసమగ్రమైందిగా భావించవచ్చు.

తెలుగు భాషలో ఒక్కోసారి ఒకే అక్షరం కూడా వాక్యంగా నిలుస్తుంది. అంతేకాదు సంపూర్ణార్థాన్ని కూడా ఇస్తుంది.

ఉదా॥ లే, రా, పో.

పైన చెప్పిన లే, రా, పో మొదలైన అక్షరాలు వాక్యాలుగా వ్యవహారంలో వుండడాన్ని మనం గమనించవచ్చు.

2. భాషా శాస్త్రజ్ఞులు :

ఒక సంపూర్ణ భావాన్ని వ్యక్తీకరిస్తూ రెండు విరామాల మధ్య వున్న ఉచ్చారణ వాక్యం అని భాషాశాస్త్రజ్ఞులు అభిప్రాయపడ్డారు. కేవలం పదాల వల్ల భావాల్ని స్పష్టంగా చెప్పలేం. పదాల 'సముదాయం' వాక్యమని సాధారణంగా మనం చెప్పినా ఆ పదాలు ఎలా వుండాలి, ఏ క్రమంలో వుండాలి, ఎలా వుంటే బాగుంటుంది అనేది ఇక్కడ ప్రధానమైన విషయం. అంటేతనే భావం కలిగి వుండాలనీ, ఒక పద్ధతి ప్రకారం వుండాలనీ, పరిమితమైన ఉచ్చారణ కలిగి వుండాలనీ చెప్పడం జరిగింది. రెండు విరామాలు అంటే రెండు పుల్‌స్టాప్‌లని మనం గ్రహించాలి.

4. వాక్యం – పంస్కృత వ్యాకరణాలు :

పంస్కృత వ్యాకరణాలు వాక్యరచనకు ఎక్కువగా ప్రాముఖ్యం చూపలేదు. పాణిని తన 'అష్టాధ్యాయి' వ్యాకరణంలో కూడా వాక్యానికి ఇవ్వవలసినంత ప్రాధాన్యత ఇవ్వలేదు. భర్తృహరి తన 'వాక్యపదీయము' లో వాక్య రచనపై చర్చ చేశాడు. 'వాక్యపదీయము' ''వాక్యకాండ''లో చోటుచేసుకుంది.

5. వాక్యం – తెలుగు వ్యాకరణాలు :

తెలుగు వ్యాకరణాల్లో వాక్య స్వరూపం గూర్చి కానీ, వాక్య నిర్మాణ రీతిని గూర్చి కానీ ప్రత్యేకంగా చర్చించినట్లు ఎక్కడా మనకు కన్పించదు. ప్రాచీన వ్యాకర్తలైన మూలఘటిక కేతన, అప్పకవి మొదలైన వారి దగ్గర నుంచి బాలవ్యాకరణం (1858) రాసిన వరమస్తు చిన్నయసూరి (1806 నుంచి 1862) వరకు గల వ్యాకర్తలు రాసిన అందరి వ్యాకరణాలు నునిశితంగా పరిశీలిస్తే ఎవ్వరూ ఎక్కడా వాక్యరచనా విధానం గూర్చి పెద్దగా పట్టించుకోలేదన్న విషయం మనకు స్పష్టమౌతుంది. ఒక్క ప్రౌఢ వ్యాకరణం (1885) లో మాత్రమే బహుజనపల్లి సీతారామాచార్యులు (1827 - 1891) వాక్య పరిచ్ఛేదం అనే పేరుతో ఒక పరిచ్ఛేదాన్ని రాశాడు. తెలుగు వాక్యానికి సంబంధించిన చర్చ ఈ పరిచ్ఛేదం లోనే కన్పిస్తుంది. ప్రౌఢ వ్యాకరణం మీద ఆంగ్ల వ్యాకరణాల ప్రభావం బాగా కన్పిస్తుంది. అయితే ఇది కూడా కావ్యభాషకు మాత్రమే పరిమితమైందన్న విషయాన్ని మనం గుర్తుంచుకోవాలి. సామాన్య జనవ్యవహారంలో వున్న భాషను గూర్చి మన వ్యాకరణాలు పట్టించుకోలేదు.

6. వాక్యం – ఆంగ్ల ప్రభావం – నోమ్ ఛామ్స్కీ :

వాక్య నిర్మాణాన్ని ఆంగ్లంలో "Syntax" అని అంటారు. "Syntax" అనే పదం Syn, Taxim అనే రెండు లాటిన్ పదాల కలయిక వల్ల ఏర్పడింది. "Syn" అంటే Together with, Taxim అంటే "Arrangement or Order" అని అర్థం. మొత్తం మీద "Syntax" అంటే "The Scientific method of sentence construction and its study" అని అర్థం.

పాశ్చాత్య దేశాల్లో భాషా శాస్త్రానికి సంబంధించి శబ్ద పరిణామం (Phonetic Change), అర్థ పరిణామం (Semantic Change), మాండలికాలు (Dialects), మొదలైన అంశాలపై విపులంగా, వివరంగా, విస్తారంగా, విస్పృతస్థాయిలో పరిశోధనలు జరిగాయి. అయితే వాక్య రచనా విధానంపై అనుకున్నంత పరిశోధన జరగలేదు. బ్లూమ్‌ఫీల్డు, గ్లీసన్, హోకెట్టు, హోల్, లాంగేకర్ మొదలైన ప్రముఖ భాషా శాస్త్రవేత్తలు ఇతర అంశాలపై ప్రత్యేకమైన దృష్టిని పారించినట్లు వాక్యనిర్మాణంపై దృష్టి పెట్టలేదు. ఆ కారణంగా పాశ్చాత్య దేశాల్లో వాక్య రచనా విధానంపై చెప్పుకోతగ్గ విశేషమైన కృషి జరగలేదు.

అమెరికా దేశానికి చెందిన సుప్రసిద్ధ ఆధునిక భాషా శాస్త్రజ్ఞుడు నోమ్ ఛామ్స్కీ (Noam Chomsky) స్థాపించిన పరివర్తన వ్యాకరణం (Transformational Grammar) భాషలో వాక్య నిర్మాణ పరిశోధనకు ఎనలేని ప్రాముఖ్యాన్ని ఇచ్చింది. నోమ్ ఛామ్స్కీ వాక్యంపై అత్యుత్తమమైన పరిశోధన చేసి ప్రపంచంలో ప్రముఖ విమర్శకుల ప్రశంసల్ని అందుకున్నాడు.

1957లో నోమ్ ఛామ్స్కీ రాసిన "Syntactic structure" అనే గ్రంథంతో 'పరివర్తన వ్యాకరణం' ప్రారంభమైంది. ఈ వ్యాకరణం ఒక భాషలోని ఒక రకమైన వాక్యానికీ, మరో రకమైన వాక్యానికీ గల పరస్పర సంబంధాన్ని తెలియచేయడానికి ఉపయోగపడుతుంది. పరివర్తన వ్యాకరణం భాషలోని ఏ సాధువాక్యాన్ని (Grammatical Sentence) అయినా మాత్రాల ద్వారా ఉత్పత్తి చేయగలదు, కాబట్టి దీన్ని ఉత్పాదక వ్యాకరణం (Generative Grammar) అని కూడా అంటారు. ఛామ్స్కీ 1965లో "Aspects of the theory of Syntax" అనే గ్రంథం కూడా రాశాడు.

7. వాక్యం – పరిశోధన – ఆచార్య చేకూరి రామారావు :

ఆధునిక యుగంలో భాషాశాస్త్రం బాగా అభివృద్ధి చెందిన తర్వాతనే తెలుగు వాక్యంపై పరిశోధనలు జరిగాయి. భాషాశాస్త్ర రంగంలో చెప్పుకోదగ్గ పరిశోధన చేశారు ఆచార్య చేకూరి రామారావు (1934-) గారు. తెలుగు వాక్యనిర్మాణాన్ని శాస్త్ర దృష్టితో సునిశితంగా పరిశీలించి, తెలుగు భాషా శాస్త్ర పరిశోధనాన్ని కొత్త పుంతలు తొక్కించిన పరమ ప్రామాణిక పరిశోధక మార్గదర్శకులు చేకూరి వారు. ఒక్క వాక్యంలో ఆయన ప్రతిభాప్రజ్ఞా పాటవాల్ని చెప్పాలంటే ఇతర భాషా శాస్త్ర పరిశోధకుల కంటే తెలుగు భాషా పరిశోధకులు ఏమాత్రం తీసిపోరని నిరూపించిన పరిశోధక ప్రవీణులు రామారావుగారు.

చేకూరి వారు 'తెలుగు నామ్నీకరణాలపై పరివర్తన శాస్త్ర అధ్యయనం'. (A transformational study of Telugu Nominates) అనే అంశంపై పరిశోధన చేసి 1968లో అమెరికా లోని కార్నెల్ యూనివర్సిటీ నుంచి పిహెచ్.డి. డిగ్రీని పొందారు. ఒక వాక్యాన్ని కొన్ని మార్పులతో వాక్యంలో కర్తృ కర్మ పదస్థానాల్లో ప్రయోగించే పద్ధతిని

నామ్నీకరణం అని అంటారు. తెలుగులో గల విషయార్థక, సందేహార్థక, ఇత్యర్థక, కాంక్షార్థక, వ్యాపారార్థక, లుప్త విభక్తిక నామ్నీకరణాన్ని గూర్చి విపులంగా వివరంగా తన సిద్ధాంత గ్రంథంలో వివరించారు. నోమ్ ఛామ్స్కీ భాషా శాస్త్ర రంగంలో ప్రవేశపెట్టిన 'పరివర్తన వ్యాకరణ' (Transformational Grammar) విధానానికి చెందింది ఈ పరిశోధన.

అంతేకాక తెలుగుభాషలోని వాక్యనిర్మాణ రీతిని గూర్చి, వాక్య స్వరూపాన్ని గూర్చి ఎనలేని పరిశోధన చేసి 'తెలుగు వాక్యం' అనే గ్రంథాన్ని రాసి విమర్శకుల మన్ననల్ని వీరు పొందారు. ప్రపంచ తెలుగు మహాసభల సందర్భంగా ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ వారు 1975లో ఈ గ్రంథాన్ని ముద్రించారు. తెలుగులో వాక్య నిర్మాణంపై వచ్చిన మొట్టమొదటి మంచి గ్రంథం ఇది. చేకూరి రామారావు గారినే 'చేరా' గా వ్యవహరిస్తారు. ఈయన కూడా 'చేరాతలని' పత్రికల్లో అనేక భాషా సాహిత్య వ్యాసాల్ని రాసి ప్రముఖుల ప్రశంసల్ని పొందారు.

8. పరివర్తన వ్యాకరణం (Transformational Grammar) :

'పరివర్తన వ్యాకరణం'లో ప్రధానంగా మూడు అంశాలు వున్నాయి. 1. వాక్యనిర్మాణం (Syntax Structure), 2. అర్థ నిర్మాణం (Sementic Structure), 3. ధ్వని నిర్మాణం (Phonological Structure). వాక్యనిర్మాణాన్ని గూర్చి విపులంగా వివరంగా తెలుసుకుందాం.

9. వాక్యం – లక్షణాలు :

ప్రౌఢవ్యాకరణం – బహుజనపల్లి సీతారామాచార్యులు

'వాక్యమునా యోగ్యతా కాంక్షా సహితంబగు నర్థముగల యాసత్తి, యుక్త పద సముదాయంబు'

(ప్రౌఢ వ్యాకరణం : వాక్యపరిచ్ఛేదం – 1)

యోగ్యత, ఆకాంక్ష, ఆసత్తి అనే మూడు లక్షణాలతో కూడుకున్న సమగ్రమైన, అర్థవంతమైన పదాల సముదాయమే వాక్యమని అర్థం.

1. యోగ్యత (Compatibility) :

పదాల యొక్క అర్థాలకు పరస్పర సంబంధంలో ఎలాంటి బాధ కలగకపోవడాన్ని యోగ్యత అంటారు. దీన్ని ఆంగ్లంలో "Agreement" అనీ, "Concord" అనీ, "Congreence" అనీ అంటారు.

ఉదా॥ : 'నిప్పు చేత తడుపుచున్నాడు'.

ఇది వాక్యమే కాని యోగ్యత లేని వాక్యం. కారణం తడపడానికి వుపయోగించ వలసింది నీరు కాని నిప్పు కాదు. కాబట్టి. 'నీటి చేత తడుపుచున్నాడు' అని అనాలి కాని 'నిప్పుతో తడుపుచున్నాడు' అని అనటం వీలు పడదు.

2. ఆకాంక్ష :

వాక్యాన్ని ప్రారంభించి తర్వాత పదాన్ని కానీ, విశాలమైన భావాన్ని కానీ, గ్రహించాలని శ్రోత మనస్సులో కలిగే భావ గంభీరమైన ఉత్కంఠనే, కోరికనే ఆకాంక్ష అని అంటారు.

ఉదా॥ : శ్రోతకు అర్థంకాక ఏదో ప్రశ్న వేయడానికి ప్రయత్నం చేస్తాడు. 'రాముడు వచ్చాడు' అని చెప్పితే ఆ ఆకాంక్ష తీరుతుంది. అలాకాక సంబంధం లేని పాడిపాడి మాటలు చేర్చి మాటలాడితే అది వాక్యం కాదు.

3. ఆసత్తి :

ఆసత్తి అంటే పదాల చేరిక. పదాలు ఒక క్రమం ప్రకారం వుంటే అదే ఆసత్తి. అప్పుడే ఆ వాక్యం పరిపూర్ణమైందిగా భావించవచ్చు. ఒక పదాన్ని ఒకప్పుడు మరో పదాన్ని మరో అప్పుడు చెప్పితే, ఆ పదాలకు సన్నిహిత సంబంధం వుండదు. వాక్యంలో వుండవలసిన పదాల క్రమం సరిగా లేకపోతే సమన్వయం కుదరదు.

ఉదా॥: ఈరోజు 'దేవదత్తుడు' అనిచెప్పి మరో రోజున 'హంస' అని చెప్పి వేరోరోజున 'కొట్టాడు' అని చెప్పితే పదాల క్రమం ఒక వద్దతిలో వుండదు. కాబట్టి వాక్యంలో ఆసత్తి అనేది ఒక ముఖ్యమైన అంశం అని మనం గ్రహించాలి.

మొత్తం మీద తేలిన సారాంశం ఏమంటే ఒక విషయాన్ని తెలియచేసే పదాల సమూహారమే వాక్యం.

10. వాక్యం – స్వరూపం :

బహుజనపల్లి సీతారామాచార్యులు 'విషయ బోధకంబు వాక్యం' అని అన్నారు. ప్రధానంగా వాక్యంలో రెండు అంశాలు వుంటాయి. ఒక విషయాన్ని బోధించేటప్పుడు ఈ రెండు అంశాలు చోటుచేసుకుంటాయి. ఒకటి ఉద్దేశ్యం (Subject) రెండు విధేయం (Predicate). దేన్ని ఉద్దేశించి (వ్యక్తి, వస్తువు) చెప్పామో అది ఉద్దేశ్యం. దేన్ని చెప్పుతున్నామో అది విధేయం. వాక్యంలో మొదటి భాగం ఉద్దేశ్యం. రెండో భాగం విధేయం. ఈ రెండింటి మధ్యలో వాక్యంలో ప్రాథమిక విభజన వుంటుంది.

"there must be something to talk about and something must be said about this subject of discourse once it is selected. This distinction is of such fundamental importance that the vast majority of languages have emphasized it by creating some sort of formal barrier between the two terms of the proposition" అని ఎడ్వర్డ్ సీర్ ఉద్దేశ్యం, విధేయము – అనే రెండంశాల యావశ్యకతమ గూర్చి తెలిపాడు. ఇతడు

ఉద్దేశ్య విధేయాల స్వరూప స్వభావాన్ని తెల్పుచూ "The subject of discourse is a noun. As the most common subject of discourse is either a person or a thing, the noun clusters about defined concepts of that order. As the thing predicated of a subject is generally an activity in the widest sense of the word, a passage from one moment of existence to another, the form which has been set aside for the business of predicating, in other words, the verb, clusters about concepts of activity" అని వివరించాడు.

ఉదా॥ :

1. 'రాముడు తెచ్చాడు'.

ఇక్కడ 'రాముడు' అనేది ఉద్దేశ్యం. అంటే ఆ వాక్యంలో రాముని గూర్చి చెపుతున్నామని అర్థం. 'తెచ్చాడు' అనేది విధేయం. ఇందులో కర్త, క్రియలు రెండు మాత్రమే వున్నాయి.

2. 'రాముడు సీతను తెచ్చాడు'

ఇందులో 'రాముడు' ఉద్దేశ్యం. 'సీతను తెచ్చాడు' అనేది విధేయం. కర్త (Subject), కర్మ (Object) క్రియ (Verb) లు మూడు కలిసిన వాక్యం ఇది. తెలుగు వాక్య స్వరూపం సామాన్యంగా కర్త, కర్మ, క్రియ అనే క్రమం కలిగి వుంటుంది.

3. 'రాముడు' రావణుని సంహరించి సీతను తెచ్చాడు'.

ఈ వాక్యంలో 'రాముడు' అనేది ఉద్దేశ్యం. తక్కినదంతా విధేయం. కాబట్టి వాక్యంలో ఉద్దేశ్యం, విధేయం అనే విభజన తప్పనిసరిగా వుంటుందని మనం గ్రహించాలి.

11. వాక్యం – నియమాలు :

కొన్ని పదాలు కలిసి ఒక వాక్యంగా ఏర్పడడంలో ప్రతి భాషలోనూ కొన్ని నియమాలు, మాత్రాలు, సిద్ధాంతాలు వుంటాయి.

ఉదా॥ : మీ ఆఫీసు నేను చూశాను
నేను చూశాను మీ ఆఫీసు
చూశాను నేను మీ ఆఫీసు
నేను మీ ఆఫీసు చూశాను
మీ నేను చూశాను ఆఫీసు ★

పై ఉదాహరణల వల్ల తేలింది ఏమంటే ఒక వర్ణతి ప్రకారం, ఒక నిర్దిష్ట క్రమంలో వాక్యాలు వుంటేనే అవి సాధువాక్యాలు అవుతాయి. ఈ విషయంలో ఒక భాషకీ మరో భాషకీ చాలా మార్పులున్నాయి.

తెలుగులో భాషలో 'వేటగాడు పులిని చంపాడు' అన్నా, 'పులిని చంపాడు వేటగాడు' అన్నా, ఒకే అర్థం వస్తుంది. ఆంగ్లంలో అలాకాదు. "The hunter killed the Tiger" అనే వాక్యంలో పదాలు మార్చి "The Tiger killed the hunter" అంటే పూర్తిగా వ్యతిరేకమైన అర్థం వస్తుంది. ఈ భేదానికి మూలకారణం తెలుగు భాషలో ద్వితీయా విభక్తి ప్రత్యయం వుండడం ఆంగ్ల భాషలో లేకపోవడం.

12. వాక్యనిర్మాణ సంబంధాలు (Syntactic Relations) :

వాక్యంలో పదాలకి వున్న పరస్పర సంబంధం ప్రధానంగా మూడు రకాలు. 1. స్థాన సంబంధం. 2. యోగ్యతా సంబంధం. 3. ఆదేశ సంబంధం. ఈ మూడింటిని కలిపి వాక్య నిర్మాణ సంబంధాలు (Syntactic Relations) అని అంటారు.

1. స్థాన సంబంధం (Positional Relation) :

కొన్ని పదాలు కలిసినప్పుడు అవి నిర్దిష్ట క్రమంలో స్థానాలు మార్చడానికి వీలులేకుండా వుండడం స్థాన సంబంధం. కొన్ని రకాల పదాల కలయికను మాత్రమే వ్యాకరణం ఒప్పుకుంటుంది. దానికి వ్యాకరణ సమ్మతి (Grammaticality) అని అంటారు. వ్యాకరణ సమ్మతి లేని రూపాల్ని ఇలా ★ గుర్తు చేసి మాచిస్తారు.

ఉదా : నా కొత్త పెన్ను
కొత్త నా పెన్ను ★
రెండు పెద్ద కుర్చీలు
పెద్ద రెండు కుర్చీలు ★

2. యోగ్యతా సంబంధం (Relation of Co-occurrence) :

వాక్యంలో ఒక రకమైన పదం కొన్ని రకాల పదాలతో మాత్రమే కలుస్తుంది. అలా, కాకుండా మరికొన్ని రకాల పదాలు దానికి చేరిస్తే ఆ వాక్యం వింత అర్థాన్ని ఇవ్వడమో, లేక అది అంగీకార యోగ్యం కాకపోవడమో జరుగుతుంది. దీన్నే యోగ్యతా సంబంధం అంటారు.

ఉదా : మాలిని పాటలు పాడుతుంది.
బీరువా పాటలు పాడుతుంది ★
భారతి ఆటలు ఆడుతుంది.
టేబులు ఆటలు ఆడుతుంది. ★

3. ఆదేశ సంబంధం : (Relation of substitutability) :

ఒక వాక్యంలో ఒకే పదం స్థానంలో ఇంకో పదాన్ని కానీ, పదాల్ని కానీ వుంచటం సాధ్యమైతే అలాంటి పదాల పరస్పర సంబంధాన్ని ఆదేశసంబంధం అంటారు.

ఉదా॥ : ఆ.....పెద్దవి

(ఈ ఖాళీలో మంచాలు, ద్వారాలు, తలుపులు మొదలైనవి రాయవచ్చు. పాడాడు, తిన్నాడు, రాశాడు మొదలైనవి రాయకూడదు).

13. తెలుగు వాక్యం – భేదాలు :

ఆ. ప్రౌఢ వ్యాకరణం – వాక్యభేదాలు :

ప్రౌఢవ్యాకర్త బహుజనపల్లి సీతారామాచార్యులు వాక్యాన్ని రెండు విధాలుగా వర్గీకరించాడు. 'సంపూర్ణమసంపూర్ణమని వాక్యంబుద్వివిధంబు' (వాక్య పరిచ్ఛేదం – 7). ఒకటి సంపూర్ణ వాక్యం. రెండు అసంపూర్ణ వాక్యం.

ఎ. సంపూర్ణ వాక్యం (Complete Sentence) :

సమాపక క్రియగల వాక్యం సంపూర్ణ వాక్యం.

ఉదా॥ : వానలు కురిశాయి.

బి. అసంపూర్ణ వాక్యం (Incomplete Sentece) :

అసమాపక క్రియ వుంటే అది అసంపూర్ణ వాక్యం.

ఉదా॥ : వానకురిస్తే ..... (పంటలు పండుతాయి)

ఇక్కడ అసంపూర్ణ వాక్యంలో వాక్యానికి ప్రధానమైన ఆకాంక్ష లేదు.

ఆ. రూపం – అర్థం – క్రియా ప్రాధాన్యం – వాక్య భేదాలు :

రూపాన్నిబట్టి, అర్థాన్ని బట్టి, క్రియా ప్రాధాన్యాన్ని బట్టి వాక్యాన్ని కొన్ని విధాలుగా వింగడించవచ్చు.

ఎ. రూపాన్ని బట్టి వాక్యం – భేదాలు

బి. అర్థాన్ని బట్టి వాక్యం – భేదాలు

సి. క్రియా ప్రాధాన్యాన్ని బట్టి వాక్యం – భేదాలు

ఎ. రూపాన్ని బట్టి వాక్యం – భేదాలు

రూపాన్ని బట్టి వాక్యాన్ని మూడు రకాలుగా విభజించవచ్చు. ఆంగ్ల వ్యాకరణాన్ని దృష్టిలో పెట్టుకొని మన భాషా శాస్త్రజ్ఞులు ఈ విభజన చేశారు.

I. సామాన్య వాక్యం (Simple Sentence)

II. సంశ్లిష్ట వాక్యం (Complex Sentence)

III. సంయుక్త వాక్యం (Compound Sentence)



I. సామాన్య వాక్యం (Simple Sentence) :

ఒక సమాపక క్రియ (Finite Verb) మాత్రమే కలిగింది సామాన్య వాక్యం. ఇందులో అసమాపక క్రియ (Infinite Verb)లకు ఏమాత్రం అవకాశం వుండదు.

ఉదా: నేను పుస్తకం చదివాను

తెలుగు వాక్య నిర్మాణంలో ఒక ప్రత్యేక లక్షణం చోటు చేసుకుంది. అది ఏమంటే

ఏ భాషలోనైనా క్రియా సహిత వాక్యాలుండడం సహజం. కాని తెలుగులో క్రియా రహిత వాక్యాలు కూడా వుండడం ప్రత్యేకత.

సామాన్య వాక్యం – విభజన :

సామాన్య వాక్యం మరల రెండు రకాలు 1. క్రియా సహిత వాక్యాలు (Verble Sentences) 2. క్రియా రహిత వాక్యాలు. (Verbless Sentences):

1. క్రియా సహిత వాక్యాలు (Verble Sentences):

క్రియతో కూడుకున్నవి క్రియా సహిత వాక్యాలు.

ఉదా॥ పూనీత్ నిద్రించాడు.

విద్యాసాగర్ కమ్మగా పాడుతాడు.

జీవన్‌సాగర్ పాఠం చెప్పుతున్నాడు.

విశాల్ జవాబులు రాస్తున్నాడు.

రామ్ పుస్తకం చదువుచున్నాడు.

2. క్రియా రహిత వాక్యాలు (Verbless Sentences):

క్రియలు లేని వాక్యాలు క్రియా రహిత వాక్యాలు. ఒకే విషయాన్ని బోధించే రెండు నామాలను ఒకచోట చేరిస్తే క్రియా రహిత వాక్యాలు ఏర్పడతాయి.

తెలుగులో క్రియారహిత వాక్యాలే ఎక్కువగా కన్పిస్తాయి. సౌలభ్యం కొరకు తన అభిప్రాయాల్ని భావాల్ని సాధ్యమైనంత త్వరగా తక్కువ అక్షరాలతో వ్యక్తం చేయడానికి మనిషి ప్రయత్నంచేస్తాడు. కాబట్టి క్రియా రహిత వాక్యాలు అన్ని భాషల్లోనూ చోటుచేసుకున్నాయి.

ఉదా॥ : అంబేద్కర్ మహామేధావి

ఆమె గుణవతి

వాడు బాలుడు

అది ఆవు

క్రియా సహిత వాక్యాలు మళ్లీ రెండు రకాలు 1. కర్త సహిత వాక్యాలు. 2. కర్త రహిత వాక్యాలు

1. కర్త సహిత వాక్యాలు :

కర్త సహిత వాక్యాలు క్రియల్ని బట్టి మళ్లీ మూడు విధాలు. 1. అకర్మక వాక్యం 2. సకర్మక వాక్యం 3. ప్రేరణ వాక్యం.

i. అకర్మక వాక్యం (Intransitive Sentence) :

అకర్మక వాక్యాల్లో కర్మ వుండదు. కర్మ యొక్క ఆకాంక్ష లేనిది అకర్మకాలు. ప్రశ్నలు వేయడానికి వీలుపడని క్రియలు అకర్మకాలు.

ఉదా॥ : ప్రశాంత్ వచ్చాడు
బాలుడు కాలు జారి పడ్డాడు
ఇటు చూడు
వాడు చదువలేడు

ii. సకర్మక వాక్యం (Transitive Sentence) :

సకర్మక వాక్యాల్లో కర్మ వుంటుంది. కర్మ యొక్క ఆకాంక్ష వున్నవి సకర్మకాలు. ప్రశ్నలు వేయడానికి వీలున్న క్రియలు సకర్మకాలు.

ఉదా॥ ప్రియాంక అన్నం వండింది.
ఈ దృశ్యం చూడు
వాడు ఉత్తరం చదివినాడు
ఆయన అనేక కష్టాలు పడ్డాడు.

iii. ప్రేరణ వాక్యం (Causitive Sentence) :

ప్రేరణ వాక్యాల్లో కర్త ప్రేరణ వుంటుంది. ఒక కార్యం ఒకరిచే చేయించడం ప్రేరణం.

ఉదా॥ ఆమె అతని చేత రాయించింది. వాడు అతన్ని కొట్టించాడు.

2. కర్తృ రహిత వాక్యాలు (Activeless Sentence) :

కర్తృ రహిత వాక్యాల్లో 'వుంది' అనే క్రియారూపం వుంటుంది.

ఉదా॥ : నాకు బాధగా వుంది
వాడికి ఆహ్లాదకరంగా వుంది.

II. సంశ్లిష్టవాక్యం (Complexe Sentence) :

సమాపక క్రియ, అసమాపక క్రియ రెండు కలిసి వున్న పద సముదాయం సంశ్లిష్ట వాక్యం.

ఉదా॥ : భర్త చూస్తుండగానే భార్యపై అత్యాచారం జరిగింది.

ఈ వాక్యంలో 'జరిగింది' అనేది సమాపక క్రియ. 'చూస్తుండగా' అనేది అసమాపక క్రియ. కాబట్టి ఇది సంశ్లిష్ట వాక్యం.

సంశ్లిష్ట వాక్యాల్లో శత్రర్థకం, చేదర్థకం, అప్యర్థకం, క్త్వార్థకం అనే నాలుగు ప్రధాన పాత్ర వహిస్తాయి.

1. శత్రర్థకం (Present Participle) :

క్రియకు 'తూ' ప్రత్యయం (Preposition) చేరడం వల్ల శత్రర్థక రూపాలు ఏర్పడతాయి.

ఉదా॥ : కృష్ణమూర్తి పాడుతూ నాట్యం చేస్తాడు.
మున్నధరావు లింటూ మాటలాడు తాడు.
అరుణ టి.వి. చూస్తూ చదువుతుంది.
మాళవిక సినిమా చూస్తూ నవ్వుతుంది.

2. చేదర్థకం (Conditional) :

ధాతువుకి లే, ఐతే ప్రత్యయాలు చేరిస్తే చేదర్థక క్రియలు ఏర్పడతాయి. ఒక వ్యాపారం మీద ఆధారపడి ఇంకో వ్యాపారం జరిగేటప్పుడు ఈ వాక్యాలు ఉపయోగిస్తారు.

ఉదా॥ దళిత రాజ్యం వస్తే దేశం బాగుపడుతుంది.
వ్యావహారిక భాష అయితే ఆమోదయోగ్యం
చీకటి పడితే దొంగభయం
వరదలు వస్తే పంటలకు నష్టం.

3. అప్యర్థకం (Concessive) :

ధాతువుకు 'ఇనా' ప్రత్యయం చేరడం వల్ల అప్యర్థక క్రియలు ఏర్పడతాయి. రెండు వ్యాపారాల్లో వైరుధ్యాలు వున్నప్పుడు మాత్రమే ఈ వాక్యాలు వాడుతారు.

ఉదా॥ : మద్యనిషేధం పెట్టినా ఫలితం లేదు
ఆమాష్టారు పాఠం చెప్పినా అర్థం కాదు.
వాడు ఆహ్వానించకపోయినా హాజరవుతాడు.

4. క్త్వార్థకం (Past Participle) :

'ఇ' వర్ణకం క్త్వార్థకం.

ఉదా॥ : శిరీష ఇంటికి వెళ్ళి వంట వండింది.
సుధీర్ ఆఫీసుకు వెళ్ళి ఫైల్స్ చూశాడు.
పార్వతి స్కూల్‌కి వెళ్ళి పాఠాలు చెప్పింది.
రాజేష్ ఆసుపత్రికి వెళ్ళి రోగుల్ని చూశాడు.

III. సంయుక్త వాక్యం (Compound Sentences) :

రెండుకాని అంతకుంటే ఎక్కువకాని సమాన ప్రతిపత్తి గల వాక్యాలు కలిసి ఏకవాక్యంగా

ఏర్పడితే అది సంయుక్త వాక్యమవుతుంది. దీన్నే మహావాక్యం అని కూడా అంటారు.

ఆంగ్లంలో రెండు వాక్యాల మధ్య అనుసంధానం, And, But, Or, So, While, మొదలైన అనుసంధాయక (Co-ordination) పదాల వల్ల కలుగుతుంది. హిందీలో ఔర్, యా, మగర్, జో మొదలైనవి ఇలాంటివే. తెలుగులో పై ఆంగ్ల భాషా పదాలకు సమానార్థకాల్ని సూచించే పదాలున్నాయి. కాని, అయితే, ఇలాంటి కొన్ని అవ్యయాలు రెండు వాక్యాల్ని అనుసంధిస్తాయి.

సంయుక్త వాక్యాల్ని మూడు రకాలుగా విభజించవచ్చు. 1. సంకలన సంబంధం, 2. వికల్ప సంబంధం, 3. వైరుధ్య సంబంధం.

1. సంకలన సంబంధం :

కొన్ని సామాన్య వాక్యాల్ని ఒకేసారి వుపయోగించేటప్పుడు వాటి మధ్య వున్న సంబంధం సంకలన సంబంధం అవుతుంది.

ఉదా॥ : రాజు కవిత్వం రాస్తాడు, నాటకాలు రాస్తాడు, వ్యాసాలు రాస్తాడు, ఉపన్యాసాలిస్తాడు, ఉద్యమాల్లో తిరుగుతాడు,
విజయ నాట్యం చేస్తుంది. పాటలు పాడుతుంది, నవలలు రాస్తుంది, కథలు రాస్తుంది.

2. వికల్ప సంబంధం :

ఇందులో నామబంధాలకు 'ఓ' శబ్దం చేరుతుంది.

ఉదా॥ ఆనందో జగదీషో వస్తాడు
రామకృష్ణ ఉద్యోగమో, వ్యాపారమో చేస్తున్నాడు.
శ్వేతో, స్వాతో వస్తుంది.
వివేక్ డాక్టరో, ఇంజినీరో చేస్తున్నాడు.

3. వైరుధ్య సంబంధం :

రెండు వాక్యాలు ప్రతిపాదించే విషయాల మధ్య సంబంధం వైరుధ్య సంబంధం. రెండు వాక్యాల మధ్య కాని, అయితే వస్తాయి.

ఉదా॥ పేరుకు మాత్రం స్వామీజీ కాని, పెద్ద గూండా
వాడు మంచి పాలకుడు కాని, గర్వం ఎక్కువ
పాపారావు అవినీతిపరుడు, అయితే నీతి గూర్చి మాటలాడుతాడు.
చట్టాలు చేస్తారు అయితే అమలు కావు.

బి. అర్థాన్నిబట్టి వాక్యం – భేదాలు :

వాక్యాలు, అవి నిర్వహించే వ్యాపారాన్ని బట్టి అవి తెలియచేసే అర్థాన్ని బట్టి మరికొన్ని విధాలుగా విభజించవచ్చు.

1.	నిశ్చయార్థక వాక్యాలు	(Declarative Sentences)
2.	వ్యతిరేకార్థక వాక్యాలు	(Negative Sentences)
3.	ప్రశ్నార్థక వాక్యాలు	(Interrogative Sentences)
4.	విధ్యర్థక వాక్యాలు	(Imperative Sentences)
5.	నిషేధ వాక్యాలు	(Prohibitive Sentences)
6.	ప్రేరణార్థక వాక్యాలు	(Casuative Sentences)
7.	ఆశ్చర్యార్థక వాక్యాలు	(Exclamatory Sentences)
8.	ఆశీర్యర్థక వాక్యాలు	(Benedictive Sentences)
9.	సందేహార్థక వాక్యాలు	(Sentences expressing doubt)
10.	వికల్పార్థక వాక్యాలు	(Conditional Sentences)
11.	ప్రార్థనార్థక వాక్యాలు	(Request Sentences)
12.	అనుమత్యర్థక వాక్యాలు	(Permission Sentences)

1. నిశ్చయార్థక వాక్యాలు (Declarative Sentences) :

ఒకే భావాన్ని కానీ, అభిప్రాయాన్ని కానీ, నిష్పక్షంగా చెప్పడానికి వుపయోగించే వాక్యాలు నిశ్చయార్థక వాక్యాలు. దీన్నే భావార్థక వాక్యాలు అనీ, నిర్దేశక వాక్యాలు అనీ కూడా అంటారు.

ఉదా॥ : రంగారావుకి డాక్టరేట్ డిగ్రీ వచ్చింది.
ఇందిర ఎమ్.ఏ. పరీక్షల్లో ఉత్తీర్ణురాలయింది.
కళ్యాణికి ఉద్యోగం వచ్చింది.
శ్రీనివాసరావు మంచివాడు.

2. వ్యతిరేకార్థక వాక్యాలు (Negative Sentences) :

వ్యతిరేకార్థక వాక్యాల్ని అభావార్థక వాక్యాలు అని కూడా అంటారు. సర్వసాధారణంగా 'లేదు' అనే శబ్ద ప్రయోగం వ్యతిరేకార్థకాన్ని సంతరించుకుంటుంది.

ఉదా॥ : రంగారావుకి డాక్టర్ డిగ్రీ రాలేదు
ఇందిర ఎమ్.ఏ. పరీక్షల్లో ఉత్తీర్ణురాలుకాలేదు

కళ్యాణికి ఉద్యోగం రాలేదు.

శ్రీనివాసరావు మంచివాడు కాదు.

3. ప్రశ్నార్థక వాక్యాలు (Interrogative Sentences) :

సాధారణంగా ఏ భాషలోనైనా ప్రశ్నార్థక వాక్యాలు మూడు రకాలుగా వుంటాయి.

i. వాక్యాంత శబ్దాపేక్ష ప్రశ్నలు

ii. వాక్యేతర శబ్దా పేక్ష ప్రశ్నలు

iii. విషయ నిర్ధారక ప్రశ్నలు

i. వాక్యాంత శబ్దాపేక్ష ప్రశ్నలు :

ప్రశ్నార్థక పదాలు ఏమీ లేకుండగానే వాక్యం చివర ''ఆ'' చేర్చడం వల్ల ప్రశ్నార్థక వాక్యాలు ఏర్పడతాయి.

ఉదా॥ : కాన్షీరామ్ ప్రధానమంత్రి అవుతాడా ?

మాయావతి మళ్ళీ ముఖ్యమంత్రి అవుతుందా ?

వరసింహారావుకి బెయిల్ ఇచ్చారా ?

భారతదేశంలో ప్రజాస్వామ్యం వుందా ?

ii. వాక్యేతర శబ్దాపేక్ష ప్రశ్నలు :

ఎవరు, ఎప్పుడు, ఎందుకు, ఏమిటి, ఎక్కడ, ఎలా మొదలైన పదాల వల్ల ప్రశ్నార్థక వాక్యాలు ఏర్పడతాయి.

ఉదా॥ : మీరు ఎవరు ?

వారు ఎవరితో మాటలాడుతున్నారు ?

మీరు వైజాగ్ నుంచి ఎప్పుడు వచ్చారు ?

వి.సి.గారు ఆఫీసుకు ఎప్పుడు వస్తారు ?

మీరు ఎందుకు వచ్చారు ?

నీవు ఎందుకు ఊరు వెళ్తావు ?

మీరు తింటుంది ఏమిటి ?

నీవు చదువుతుంది ఏమిటి ?

iii. విషయ నిర్ధారక ప్రశ్నలు :

కదూ, కదా, చేరడం వల్ల ఇవి ఏర్పడతాయి.

ఉదా॥ : గద్దర్ నృత్యం చేస్తాడు కదా !

శివసాగర్ అంటే సత్యమూర్తి కదూ !

పూలన్‌దేవి ఎమ్.పి. అయింది కదా !

కత్తి పద్మారావు ఎమ్ ఎల్ ఏ గా నిలబడ్డాడు కదా !

4. విధ్యర్థక వాక్యాలు (Imperative Sentence) :

విధిని తెలియ చేసే వాక్యాలు విధ్యర్థక (విధి + అర్థాక) వాక్యాలు. ఇవి శ్రోతకు ఆదేశాన్ని ఇస్తాయి.

ఉదా॥ : నీవు నా వెంటరా; నీవు ఊరికి వెళ్ళు;

నీవు రేపురా; నీవు మా యింటికి రా.

5. నిషేధ వాక్యాలు (Prohibitive Sentences) :

నిషేధాన్ని తెలియచేసే వాక్యాలు నిషేధ వాక్యాలు :

ఉదా॥ : రోడ్డు మీద నడిచేటప్పుడు దిక్కులు చూడకు

వాహనాలు రోడ్డుకు కుడివైపు నడుపరాదు

అప్రమత్తతను పాటించకూడదు

వరకట్నం తీసుకోకూడదు.

6. ప్రేరణార్థక వాక్యాలు (Causative Sentences) :

ఒకరి వల్ల వేరొకరి కార్యం అయితే అది ప్రేరణ అవుతుంది. ఇలాంటి వాక్యాలు ప్రేరణార్థక వాక్యాలు.

ఉదా॥ : వాడే ఎమ్.పి.ని గెలిపించాడు

ఆయన వల్ల ఉద్యోగం పోయింది

ఆపని నేను చేయించాను

ఆమె వాళ్ళిద్దరికి పెళ్ళిచేసింది.

7. ఆశ్చర్యార్థక వాక్యాలు (Exclamatory Sentenes) :

ఆశ్చర్యం, సంతోషం, సంతాపం మొదలైన భావాల్ని వెల్లడించే వాక్యాలు ఆశ్చార్యార్థక వాక్యాలు అని అంటారు.

ఉదా॥ : కటకటా ! ఎంత కష్టం వచ్చింది

అయ్యో ! ఎంతపని అయింది.

ఓహో ! దీనిని మెచ్చుకొనడానికి వేయి నాల్కలు చాలవు.

ఓహో ! గులాబి ఎంత అందమైన పువ్వో.

8. ఆశీర్వాదార్థక వాక్యాలు (Benedictive Sentences) :

ఆశీస్సును తెలియచేసే వాక్యాలు ఆశీర్వాదార్థక వాక్యాలు అని అంటారు.

ఉదా॥ : మీకు భగ్యాన్లాను వచ్చు గాక !

నీవు సంతానవతివి అవుదువు గాక !

9. సందేహార్థక వాక్యాలు (Sentences Expressing Doubt) :

సందేహాన్ని తెలియచేసే వాక్యాలు సందేహార్థక వాక్యాలు.

ఉదా॥ : ఈరోజు క్లాసుకి విద్యార్థులు వస్తారో ? రారో ?

రేపు పరీక్ష జరుగుతుందో ? లేదో ?

వాడు వెళతాడో ? లేదో ?

ఆమె వస్తుందో ? రాదో ?

10. వికల్పార్థక వాక్యాలు (Conditional Sentences) :

ఏదో ఒక విషయాన్ని చెప్పి దాని మీద ఆధారపడి జరగడానికి మరో విషయం చెప్పితే దానిని వికల్పార్థక వాక్యం అని అంటారు.

ఉదా॥ నీవు సహకరిస్తే నేను రాస్తాను.

గోపి వింటేనే హైమ పాడుతుంది.

నీవు తింటే నేను వండుతాను.

పద్మ వస్తేనే తిరుపతిరావు వస్తాడు.

11. ప్రార్థనార్థక వాక్యాలు (Request Sentences) :

ప్రార్థనార్థక క్రియలు వుండే వాక్యాలు ప్రార్థనార్థక వాక్యాలు. ఈ వాక్యాలకు ముందు దయచేసి, కాస్తా లాంటి పదాలు చేరుతాయి.

ఉదా॥ దయచేసి నీవు వెళ్ళరా

దయచేసి మీరు ప్రతిరోజూ పత్రిక చదవండి.

దయచేసి రెహరెన్సు పుస్తకాలు చూడండి.

కాస్తా ఊరికి వెళ్ళరా

కాస్తా రోడ్డు మీద జాగ్రత్తగా వెళ్ళరా

12. అనుమత్యర్థక వాక్యాలు (Permission Sentences) :

అనుమతిని కోరు లేదా అనుమతినిచ్చు వాక్యాల్ని అనుమత్యర్థక వాక్యాలు అంటారు.

ఉదా॥ నీవు నన్ను పుస్తకం చదవనివ్వు

సులోచనకు పరిశోధన చేయనివ్వు.

లక్ష్మి తోటలో నుంచి పూలు తీసుకుపోవచ్చు.

ఇక నుంచి జనార్దన మన యింటికి రావచ్చు.

ఈవిధంగా అర్థవైవిధ్యాన్ని బట్టి తెలుగు భాషలో విభిన్న వాక్యాలు రూపొందాయి. అయితే ఇవి నిర్మాణ పరంగా సామాన్య, సంశ్లిష్ట, సంయుక్త వాక్యాల్లో ఏదైనా కావచ్చు.

పి. క్రియా ప్రాధాన్యాన్ని బట్టి వాక్యం – భేదాలు :

వాక్యాన్ని, క్రియా రూపస్థితిని బట్టి మూడు విధాలుగా విభజించవచ్చు. 1. కర్తృ ప్రధాన వాక్యం 2. కర్మ ప్రధాన వాక్యం. 3. భావ ప్రధాన వాక్యం.

1. కర్తృప్రధాన వాక్యం :

ఇందులో క్రియా పదం కర్తకు ప్రాధాన్యం ఇస్తుంది.

ఉదా॥ : రాముడు శంబూకుణ్ణి చంపాడు.

2. కర్మ ప్రధాన వాక్యం :

దీనిలో క్రియా పదం కర్మకు ప్రాముఖ్యం ఇస్తుంది.

ఉదా॥ : శంబూకుడు రామునిచేత చంపబడ్డాడు.

3. భావ ప్రధాన వాక్యం :

భావక్రియ (Impersonal Verb) ను ఉపయోగించి విధేయాంశం చెప్పటం భావ ప్రధానవాక్యం.

ఉదా॥ మీ రాకచే సర్వసౌభాగ్యాలు రావటం మొదలైనాయి.

ఈవిధంగా తెలుగు వాక్య స్వరూప స్వభావాల్ని గూర్చి విశ్లేషించవచ్చు.

35. అధికార భాషగా తెలుగు

1. తెలుగు భాష :

భారతీయ భాషా కుటుంబాల్లోనే కాక, ప్రపంచ భాషా కుటుంబాల్లో అతిపెద్ద భాషా కుటుంబం ద్రావిడ భాషా కుటుంబం. ఈ ద్రావిడ భాషా కుటుంబం ముఖ్యంగా దక్షిణ భారతదేశం అంతటా వ్యాపించి వుంది. దాదాపు 4 వేల సంవత్సరాల ప్రాచీన సుదీర్ఘ చరిత్ర వుంది. 23 భాషలతో, ఇంచుమించు 24 కోట్ల జనాభాతో విలసిల్లుతుంది. ద్రావిడ భాషా కుటుంబంలో తెలుగుభాష చాలా విశిష్టమైంది. భారతదేశంలో మాట్లాడే వివిధ ద్రావిడ, ద్రావిడేతర కుటుంబ భాషల్లో తెలుగు భాష ప్రముఖ స్థానం ఆక్రమించింది.

పాశ్చాత్యులు, తెలుగు భాష గొప్పతనాన్ని గూర్చి మేనోళ్ళ పొగిడారు. మరుగున పడిన అనేక తెలుగు కావ్యాల్ని, పద్యాల్ని, ఇతర రచనల్ని వెలుగులోకి తెచ్చారు. నిఘంటువుల్ని, వ్యాకరణ గ్రంథాల్ని స్వయంగా రాశారు. పరిష్కృత ప్రతులు తయారు చేసి ముద్రించారు. తెలుగు భాషకు వీరు చేసిన సేవ అనన్య సామాన్యం. తెలుగు భాషకు అంతర్జాతీయంగా కీర్తి ప్రతిష్ఠలు తెచ్చింది పాశ్చాత్యులే అన్న విషయం మనం మరచిపోకూడదు.

తెలుగుభాషకున్న విశిష్టతను బట్టి, శ్రుతి మాధుర్యాన్ని బట్టి పాశ్చాత్యులు ఈ భాషను 'ఇటాలియన్ ఆఫ్ ది ఈస్ట్' గా ప్రస్తుతించారు. భారతీయ భాషల్ని విపులీకరిస్తూ జె.టి.యస్.పోల్డేన్ ''తెలుగుభాషకు, అత్యంత సమన్వయ శక్తి వున్నదనీ, దీనికి విభిన్న ప్రాంతాల్ని తనలో లీనం చేసుకొనే సమర్థత వున్నదని కొనియాడాడు''. సాహితీ సమరాంగణ సార్వభౌముడు శ్రీకృష్ణదేవరాయలు ''దేశ భాషలందు తెలుగు లెస్స'' అని కొనియాడాడు. యావత్ భారతదేశంలో సంగీతానికి అనువైన చక్కని లజంత భాష తెలుగు. క్రీస్తుపూర్వం హాలుని ''గాథా సప్తశతి'' రచనా కాలానికే, తెలుగుభాష వాడుకలో వున్నట్లు చారిత్రక, సాహిత్య పరిశోధనల ద్వారా తేటతెల్లమవుతుంది.

కవులు, పండితులు, రచయితలు, తెలుగు కీర్తిని గూర్చి ఎంతగానో కొనియాడారు. తెలుగు జాతి చరిత్ర, సంస్కృతి చాలా ప్రాచీనమైంది. బౌద్ధ మతాన్ని విస్తృతంగా ప్రచారం చేసి ప్రజల దగ్గరకు తీసుకొని వెళ్ళింది నాగులు. ఈ నాగులు తెలుగు తెగలకు సంబంధించినవారు. తెలుగు ప్రాంతాన్ని ఎన్నో ఏళ్ళి కాలం 'నాగదేశం' గా వ్యవహరించారు. భారతదేశంలోనే కాక ప్రపంచం మొత్తంలో ప్రథమంగా నాగరికత గలవారిగా పేరు పొందినవారు నాగులు. ఏనాడైతే భారతదేశంలోకి అక్రమంగా ఆర్యులు ప్రవేశించారో, ఆనాడే మన చరిత్ర, సంస్కృతి మట్టి కలిసిపోయింది. ఆర్యుల కిరాతక చర్యల వల్ల ఆనాటి నాగులు, వేటి శూద్రులు, నిమ్నకులాలుగా తయారయ్యారు.

సుదీర్ఘ చరిత్ర కలిగిన తెలుగుదేశాన్ని రాజులూ, చక్రవర్తులూ, సుల్తానులూ, నవాబులూ ఎందరో పరిపాలించారు. వారు వారి స్వార్థం కోసం తమ సంస్కృతిని బలవంతంగా తెలుగువారిపై రుద్దారు. తర్వాత రెండు వందల సంవత్సరాలు బ్రిటీష్ వారు తెలుగు గడ్డను పరిపాలించారు. తెలుగుదేశాన్ని పరిపాలించిన వారు అందరూ వాళ్ళ భాషల్లో అధికార పత్రాలు, కార్యకలాపాలు సాగించారు. విధి లేక మనం అనుసరించవలసి వచ్చింది. అంటే మనం ఆది నుంచి చారిత్రకంగానే కాక భాషా సంస్కృతుల్లో కూడా తీవ్రమైన అణచివేతకు గురి అయ్యామన్నమాట. కాని ఎంతమంది ఎన్ని విధాలుగా మనల్ని అణగదొక్కినప్పటికీ మన చరిత్ర సంస్కృతులు చెక్కు చెదరలేదు. తెలుగుజాతి కాలగమనంలో తన ప్రత్యేకతనూ, విశిష్టతనూ, నిలుపుకొంది. తన భాషా సంస్కృతుల్ని కాపాడుకొంది. ఉన్నతమైన జాతిగా భారతదేశంలో నిలదొక్కుకుంది.

2. భాష అంటే ఏమిటి :

మానవుని అభిప్రాయాల్ని వ్యక్తపరిచే ఒక సాధనం భాష. సకల జీవరాశిలోనూ మానవుడొక్కడే తన భావాల్ని వాగ్రూపంలో వ్యక్తం చేయగలడు. మానవుడు తన మనస్సులోని అభిప్రాయాల్ని, భావాల్ని బహిర్గతం చేయడానికి ముఖావయవంతో చేసే అర్థవంతమైన ధ్వనుల, సముదాయమే భాష. భాష్ (To Speak) అనే ధాతువు నుంచి వచ్చిన 'భాష' అనే పదానికి మాట్లాడబడేది అని అర్థం. ''భాష్యతే ఇతి భాషా'' భాషించబడేది భాష. మనిషికి వున్న ఒక అద్భుతమైన శక్తి మాట్లాడటం. మానవుని జంతువు నుంచి వేరు చేసి, అతని మేధాశక్తిని పెంపొందించేది భాష. విశ్వసృష్టిలో మాటలాడ గలిగిన శక్తివున్న ఏకైక ప్రాణి మానవుడు.

3. మాతృభాష :

శిశువుకు తొలి విజ్ఞాన వెలుగు నిచ్చేదీ, మనసులో పొంగి పొర్లి వచ్చే భావాలకు, అభిప్రాయాలకు, వ్యక్తీకరణ రూపం ఇచ్చేదీ, సభ్యత, సంస్కారాల మీద, చరిత్ర, సంస్కృతుల మీద గౌరవభావం పెంచేదీ మాతృభాష. ఇది జన్మతః వచ్చే మాధ్యమం.

మానవుడు తాను పుట్టి పెరిగిన వాతావరణంలో మాటలాడటానికీ, తన భావాల్ని, ఆలోచనల్ని, అభిప్రాయాల్ని వ్యక్తీకరించటానికీ, తల్లి పాలతోపాటు వంటబట్టించుకునే భాష మాతృభాష. భాషకూ, మనిషికీ వున్న సంబంధం విడదీయరానిది. ఈ అవినాభావ సంబంధం మానవ సమాజం ఆవిర్భవించినప్పటి నుంచీ వుంది. మానవుల మధ్య భావ ప్రసరణకు ప్రధాన వారధిగా వుపయోగపడుతుంది భాష. మనిషి పుట్టినప్పటి నుంచి ఆ సమాజానికి చెందిన భాషకి అనుగుణంగా వుంటూ. మనిషికి మాతా శిశు సంబంధం ఏర్పడుతుంది. తల్లి జీవశక్తినిచ్చి, మనిషిని పెంచి, పెద్ద చేస్తున్నట్లే ఆ సమాజానికి చెందిన

భాష బుద్ధి నిచ్చి వ్యక్తిని వికసింపజేస్తుంది. జీవిగా పుట్టిన మనిషిని సామాజిక మానవునిగా పెంచి పెద్దచేస్తుంది. ఆవిధంగా సమాజంలోని వ్యక్తులందరికీ మాతృభాష అవుతుంది.

మాతృభాషలో ప్రజల అనుభూతులు, ఆలోచనలు, అభిప్రాయాలు ఒకటేమిటి జీవన విధానానికి సంబంధించిన అన్ని విషయాలు ప్రతిబింబిస్తాయి. మానవుడు ఒక విషయాన్ని మాతృభాషలో వ్యక్తం చేస్తే లభ్యమైనట్లు ఇతర భాషల్లో వ్యక్తం చేస్తే లభ్యం కాదు. తనకు కలిగిన నష్టాల్ని కానీ, కష్టాల్ని కానీ మాతృభాషలో మాటలాడితే తనకు, ఇతరులకు అర్థమవుతుంది. వ్యక్తి వికాసంతో పాటు సామాజిక వికాసం కూడా మాతృభాషపై ఆధారపడి వుంటుంది. సమాజంలో భాగంగా పుట్టి, దానితో విడదీయరాని సంబంధం కలిగి వున్న భాషను ఆ సమాజానికి మాతృభాషగా వ్యవహరిస్తాం.

భాష ద్వారా జాతి నంతా ఏకోన్ముఖం చేయవచ్చు. ఒక జాతి ఐక్యతకు ఆ మాతృభాషే ప్రధాన కారణం అవుతుంది. ఒక జాతి నాగరికత, పారిశ్రామికా భివృద్ధి, వర్తక వాణిజ్యాలు, ఆ జాతి భాష ద్వారానే పురోగమిస్తాయి. ఒక జాతి సంగీత సాహిత్య కళా ప్రక్రియలు మాతృభాష ద్వారానే అభివృద్ధి చెందుతాయి. ప్రతీ జాతి తన మాతృభాష ద్వారా మాత్రమే అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించగలుగుతుందనేది చారిత్రక నగ్నసత్యం. ఒకజాతి మాట్లాడే భాష ఆజాతి పురోభివృద్ధికి జీవనాడి. మాతృభాష పట్ల అభిమానం లేని జాతి బానిసజాతి కింద లెక్క.

4. అధికార భాష :

రాజకీయ పరిపాలనలో, న్యాయస్థానాల్లో సాధికారంగా వ్యవహృతమైన భాషను 'రాజభాష' అని అంటారు. నేడు దాన్నే 'అధికార భాష' అని వ్యవహరిస్తున్నారు. 'అధికారభాష' అంటే ప్రభుత్వం ఆధికారికంగా గుర్తించి, వుపయోగించే భాష అని అర్థం. ఇంకా చెప్పాలంటే ప్రభుత్వం అన్ని కార్యకలాపాల్లోనూ, అధికార విర్వహణలోనూ ఉత్తర ప్రత్యుత్తరాలలోనూ, సమాచార వ్యవస్థలోనూ వుండే భాషను 'అధికారభాష' అని స్థూలంగా చెప్పవచ్చు. ఈ 'అధికార భాష'నే 'కార్యాలయ భాష' అని కూడా అంటారు.

భారత స్వాతంత్ర్యోద్యమ చరిత్రలో ప్రముఖ పాత్ర మహించి, ఘనకీర్తిని సంపాదించిన వారిగా ఆంధ్రుల్ని గుర్తించవచ్చు. స్వాతంత్ర్యానంతరం భాషా ప్రయుక్త రాష్ట్ర నిర్మాణ సాధనలో కూడా ప్రముఖులుగా ఆంధ్రులు ఎన్నదగిన వారు. లార్డ్‌క్లైవు బెంగాలును మత ప్రాతిపదిక మీద విభజించేటప్పుడు దేశమంతటా స్వాతంత్ర్య భావన ప్రజ్వరిల్లి 'వందేమాతరం' ఉద్యమంగా మారింది. భాషా ప్రయుక్తంగా రాష్ట్ర విభజన జరగాలనీ, మాతృభాష లోనే విద్యాబోధన జరగాలనీ, ప్రభుత్వ వ్యవహారాలు అన్నీ మాతృభాష లోనే నడపాలనీ, ప్రభుత్వాలు ప్రజలకు దగ్గరగా వుండి ప్రజాక్షేమానికి పాటుపడాలనీ, విశేష

కృషి చేసిన వారు కూడా ఆంధ్రులే అన్న విషయం మనం మరచిపోకూడదు. తమ కృషికి ఉద్యమ స్వరూపాన్ని కల్పించి, దేశమంతటా ప్రచారం చేసి అందుకు ఎనలేని త్యాగం చేసిన మహోపీరులు ఆంధ్రులు.

సమిష్టి మద్రాసు రాష్ట్రంలో వున్నప్పుడు ప్రారంభమైన ఆంధ్ర ఉద్యమం, యావద్భారత దేశానికి ఆదర్శ మార్గంలో నడిచింది. భారత ఉపఖండంలో భాషా ప్రయుక్త రాష్ట్రాన్ని ఏర్పాటు చేయడానికి మార్గదర్శకంగా, పెద్ద ఎత్తున పోరాటం చేసిన త్యాగధనుడు, ఆంధ్రజాతి అమరపీరుడు పొట్టి శ్రీరాములు గారు. వారి ఆత్మార్పణంతో జాతి ఆంధ్రరాష్ట్రాన్ని సాధించుకొని నమైక్యశక్తిగా నిలబడింది. ఆ తర్వాత హైదరాబాద్ సంస్థానంతో, తెలంగాణా చేరికతో, విశాలాంధ్ర నిర్మాణం జరిగింది. ముక్కలు ముక్కలుగా వున్న ఆంధ్ర ప్రాంతం అంతా ఇప్పుడు ఒకచోటికి చేరి ఒక ప్రభుత్వం కింద వుంది.

భారతదేశంలో ముస్లిమ్‌లు పరిపాలించిన ఆయా ప్రాంతాల్లో ఆయా కాలాల్లో పార్సీకానీ, ఉర్దూ కానీ, అధికార భాషగా వాడుకలో వుండేది. ఇదేవిధంగా బ్రిటిష్ వాళ్లు పరిపాలించిన కాలాల్లో ఆంగ్ల భాష అధికార భాషగా వుండేది. పరాధీనపు బతుకులేని దేశంలో లేదా రాష్ట్రంలో ప్రజల వాడుకలో వున్న భాషే అధికార సంబంధమైన మనలకు కూడా వినియోగమవుతుంది. పరాధీనపు బతుకుల్లో మనం కోరుకున్నది, వాడుకునే స్వేచ్ఛ వుండదు. ఇక్కడ మనం గమనించవలసింది ఏమంటే దేశానికి రాజకీయంగా స్వాతంత్ర్యం వచ్చినప్పటికీ ఇంకా మనం పరాధీనపు భాషలోనే వున్నాం. ఇది ఎంతో విచారించదగ్గ విషయం. సిగ్గు పడవలసిన విషయం.

భారతదేశం ప్రజాస్వామిక దేశం. చాలా పెద్ద దేశం కూడా. ప్రజలకు అమనైన విధంగా, అర్థమయ్యే భాషలో ప్రభుత్వ కార్యకలాపాలు తప్పనిసరిగా జరగాలి. అప్పుడే ప్రజాస్వామ్యం మనగలుగుతుంది. అనమనరంగా అన్యభాషా ప్రభావంతో, ప్రజల నెత్తిమీద ఆంగ్లభాషనుకానీ, మరే ఇతర భాషను కానీ రుద్ద కూడదు. మీదుమిక్కిలి అది తప్పు కూడా. ప్రపంచంలో ఏ ప్రగతిశీల దేశం లోనూ పరభాష బోధనా మాధ్యమంగా కానీ, అధికారభాషగా కానీ లేదు. ఈ విషయాన్ని ప్రభుత్వం, ప్రజలు గమనించాలి. సోవియట్ యూనియన్, జపాన్, ఇజ్రాయిల్ లాంటి చిన్న పెద్ద దేశాలెన్నో, తమ భాషల్ని అధికార భాషలుగా అన్ని స్థాయిల్లోనూ, పాలనాపరంగా వుపయోగిస్తున్నాయి. ఈ దేశాలన్నీ ఇతరదేశాలతో సత్సంబంధాలు పెట్టుకుంటున్నాయి. అంతర్జాతీయంగా కూడా ఆ దేశాలు మనుగడ సాగిస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లోని అత్యధిక ప్రజల మాతృభాష తెలుగు. తెలుగును అధికార భాషగా చేయాలని ప్రభుత్వం అనేక ప్రయత్నాలు చేసింది. ప్రభుత్వ కార్యకలాపాలు, ఉత్తర ప్రత్యుత్తరాల కోసం రాష్ట్ర ప్రజలు మాతృభాషను వుపయోగించడమే అధికార భాషగా తెలుగును గుర్తించడం అయింది.

మాతృభాషలోనే పరిపాలనకు సంబంధించిన అన్ని వ్యవహారాలు జరగాలనే ఆలోచనకు 1926నుంచే ఒకరూపం వచ్చింది. 1926లో, 1946లో, 1947లో, 1950లో, 1952లో తెలుగు అధికార భాషగా అమలు కావాలని ఉత్తర్వులు జారీ అయ్యాయి. అయినా తెలుగు భాష అధికార భాషగా అమలు కాలేదు. 1926, 1942, 1950, 1952 సం॥ల్లో తెలుగు పారిభాషిక పదకోశ నిర్మాణానికి జరిగిన ప్రయత్నం కారణంగా, అయ్యదేవర కాళేశ్వరరావు (స్పీకర్) కృషి వల్ల 1963లో పారిభాషిక పదకోశం వెలువడింది. 1966లో 77 ప్రభుత్వశాఖలు తెలుగులోనే ఉత్తరప్రత్యుత్తరాలు నిర్వహించాలని ఆదేశం జారీచేశారు. 1968 ఫిబ్రవరి 23వ తేదీన అన్ని శాఖల్లో తెలుగు వాడాలని మరో ఉత్తర్వు వచ్చింది. ఇలా తెలుగు అమలు జరగాలని ఉత్తర్వులు ప్రభుత్వం జారీ చేసినా తెలుగు అమలు కాలేదు.

భారతదేశంలో ఉన్నత విద్య కూడ ప్రాంతీయ భాషల్లోనే జరగాలని 1948 నాటి డాక్టర్ రాధాకృష్ణన్ కమీషన్, 1964-66 నాటి కొఠారీ కమీషన్లు సిఫార్సు చేశాయి. తెలుగుభాష ద్వారా ప్రభుత్వ కార్యకలాపాలు జరగాలని రాష్ట్ర అధికార భాషా కమీషన్ కూడా అనేక పర్యాయాలు నొక్కి నొక్కి వక్కాణించింది. నాగాలాండు, కాశ్మీరు రాష్ట్రాల్లో ఆంగ్లభాషకు పట్టినగతిని అనేకులు ఎలుగెత్తి చాటారు. భారతదేశంలో ఆయా రాష్ట్రాల్లో అధికారభాషలుగా ఆయా ప్రాంతీయభాషలే రావాలి. అప్పుడే రాష్ట్రాలకు, ప్రజలకు సరైన న్యాయం జరుగుతుంది.

5. అధికార భాషగా తెలుగు ప్రాచీన చరిత్ర :

అధికార భాషగా తెలుగుకు ప్రాచీన చరిత్ర వుంది. ఈ విషయంలో వాదోపవాదాలు కూడా వున్నాయి. దాదాపు రెండు వేల సంవత్సరాలకు పూర్వమే తెలుగు భాష వాడుకలోకి వచ్చింది. సుమారు క్రీ.శ.6వ శతాబ్ది చివరిలో ఆంధ్రరాజులు తెలుగుభాషలో రాజశాసనాల్ని జారీచేయాలని తలచారు. నేటి తెలుగు చోళులు మొట్టమొదటగా తెలుగులో రాజశాసనాలు జారీచేశారు. వేటి రాయలసీమలోని కడప, చిత్తూరు జిల్లాలే నేడు ప్రాంతాలు. ఈ శాసనాల్లో ధనంజయ, చోళమహారాజ, పుణ్యకుమార, సత్యాదిత్య అనేపేర్లు కన్పిస్తున్నాయి. అయితే ప్రప్రథమంగా తెలుగుకు అధికార భాషా ప్రతిపత్తి కల్పించి, అభివృద్ధికి దోహదం చేసినవారు క్రీ.శ.625 నుండి 1070 వరకు తెలుగుదేశాన్ని పరిపాలించిన తూర్పు చాళుక్యులు. వీరి ప్రథము తెలుగు శాసనం ఈ వంశస్థాపకుడైన కుబ్జ విష్ణువర్ధనుని కుమారుడు జయసింహవల్లభుని కాలంలో వెలువడింది. అంటే క్రీ.శ.614-673 నాటిది ఈ శాసనం.

'తెమంగువ నిలిపి రంధ్ర విషయంబువ జనవాశుక్య రాజ మొదలగు పలువుర్' అనే పద్యం వల్ల పూర్వం తెలుగుభాష అమలులో వున్నట్లు తెలుస్తుంది. పద్యాల్లోనూ

వచనాల్లోనూ అనేక శాసనాలున్నాయి. తెలంగాణా ప్రాంతంలో తెలుగుభాషలో కూడా శాసనాలున్నాయి. మొదటి చాళుక్య భీముని కొరవి శాసనం / క్రీ.శ.892-921 / సరళమైన వచనంలో వుంది. మిరియాల కామసాని గూడూరు శాసనంలో కవిత్వం వుంది. కాకతీయులు, రెడ్డిరాజులు, విజయనగర ప్రభువులు తెలుగు భాషను అధికార భాషగా ఎంతగానో అభివృద్ధి చేశారని చెప్పడానికి అనేక ఆధారాలు వున్నాయి. స్థానిక సంఘటనలకు, స్థల వివరణలకు సంబంధించిన అనేక విశేషాలు తెలిపేక్షేయతులు తెలుగుభాషలో వుండడం వల్ల తెలుగు అధికార భాషగా వుండేదని మనం చెప్పవచ్చు.

ఈ రీతిగా తూర్పు చాళుక్యుల పరిపాలన ప్రారంభమైన క్రీ.శ.650 నుండి విజయనగరం సామ్రాజ్యం అంతమైన 17వ శతాబ్దం వరకు తెలుగు అధికార భాషగా ప్రాముఖ్యాన్ని పొందింది.

6. అధికార భాషా సంఘం – చారిత్రక నేపథ్యం :

తెలుగుభాషకు ఒక ప్రత్యేకమైన గుర్తింపు కోసం, తెలుగువారి వ్యక్తిత్వం కోసం కృషి చేయాలన్న తపన, ఆవేదన, ఆలోచన 1913లో బాపట్లలో జరిగిన మొట్టమొదటి ఆంధ్రమహాసభలో వెల్లడయింది. దేశభక్త కొండా వెంకటప్పయ్య గారు ఈ సభలో మాతృభాషలో పరిపాలన, విద్యాబోధన, అమలుని నొక్కి నొక్కి వక్కాణించారు. అంతేకాక ఉద్యమాలు కూడా చేశారు. చివరకు అదే ఆంధ్రోద్యమంగా మారింది. ఈ ఆంధ్రోద్యమమే జాతీయోద్యమానికి పునాది అయింది. ఆనాడు తెలుగు జిల్లాలు, మద్రాసు సంయుక్తరాష్ట్రంలోనూ, హైదరాబాద్ సంస్థానంలోనూ, ఈ రెంటినీ ఆనుకొని వున్న ఇతర రాష్ట్రాల్లోనూ వుండేవి.

1946లో మద్రాసులో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పుడు మాతృభాషలో విద్యాబోధన విధిగా జరపాలని నిర్ణయించింది. ఆంధ్రప్రదేశ్‌లో తూర్పు గోదావరి జిల్లా తెలుగు భాషను, తమిళ ప్రాంతంలో తంజావూరు జిల్లాలో తమిళభాషను బోధనా భాషలుగా ప్రవేశపెట్టింది. అయితే ఆ ప్రయత్నం సరిగా అమలులోకి రాలేదు. 1948లో సంయుక్త మద్రాస్ రాష్ట్రంలోనూ, 1952లో హైదరాబాద్ రాష్ట్రంలోనూ ప్రాంతీయ భాషల్ని అధికార భాషలుగా నిర్ణయించారు.

1953లో అక్టోబరు 1వ తేదీన ఆంధ్రరాష్ట్రం ఏర్పడింది. అప్పటిలో శాసనసభ్యులుగా వున్న వావిలాల గోపాలకృష్ణయ్య గారు ఒక తీర్మానాన్ని ప్రవేశ పెట్టారు. 'రాజ్యాంగ నిబంధనలకు అసంగతంగా లేనంత వరకు, ప్రభుత్వ వ్యవహారాల్ని తెలుగులోనే నిర్వహించాలి' అని అన్నారు. అయితే అయ్యదేవర కాళేశ్వరరావుగారు దానికి ఒక చిన్న సవరణ చేసి 'సాధ్యమైనంత త్వరలో' అని చేర్చారు. 1955 సెప్టెంబర్ 29న తీర్మానాన్ని

ఏకగ్రీవంగా ఆమోదించారు. అయితే వావిలాలవారు ప్రవేశపెట్టిన బిల్లును మాత్రం నిరాకరించారు. ఇందులో కూడా రాజకీయాలే. సాధ్యమైనంత త్వరగా జరగవలసిన పని నత్తనడక నడిచింది. అది తెలుగువారి దురదృష్టం.

1956లో విశాలాంధ్ర ఏర్పడింది. తర్వాత తెలుగు మీద శ్రద్ధ తగ్గింది. తెలుగు భాషను గూర్చి పెద్దగా పట్టించుకోలేదు ప్రభుత్వం. హైదరాబాద్ రాష్ట్రంలో బూర్గుల రామకృష్ణారావుగారి ప్రభుత్వం చూపించిన చొరవ కూడా ఆ తర్వాత వారు చూపించలేదు. రాష్ట్ర పునర్విభజనకు కీలకమైన భాషా ప్రతిపదిక లక్ష్యాన్నే స్వార్థపరులైన ప్రజాపాలకులు విస్మరించారు.

తెలుగును అధికార భాషగా స్వీకరించాలని, అనధికార బిల్లు రూపంలో అయితేనేమి, తీర్మాన రూపంలో అయితేనేమి వావిలాల గారు అదే పనిగా ప్రతిపాదిస్తూ వచ్చారు. వావిలాల గారు తెలుగును అధికార భాష చేయాలని నిరంతర నిర్విరామకృషి చేశారు. తొమ్మిది సార్లు ప్రతిపాదించారు. ఎట్టకేలకు 1964లో తెలుగును అధికార భాషగా ఆమోదించడానికి ప్రతిపాదించే బిల్లును అచ్చు వేయించడానికి ప్రభుత్వం అంగీకరించింది. దాన్ని ప్రజాభిప్రాయ సేకరణకు పంపారు. ఆనాటి తెలుగు పత్రికల్లో ఒక 'ఆంధ్రప్రభ' తప్ప తక్కిన పత్రికలు ఈ విషయాన్ని గూర్చి పెద్దగా పట్టించుకోలేదు.

అధికార భాషా బిల్లు సెలక్ట్ కమిటీకి వెళ్ళింది. అప్పట్లో ముఖ్యమంత్రి కాసు బ్రహ్మానందరెడ్డి, విద్యామంత్రి పి.వి.నరసింహారావుగారు ఇద్దరూ, అధికార భాషను గూర్చి అనధికార బిల్లును స్వీకరించే బదులు అధికార బిల్లును ప్రతిపాదించడానికి నిర్ణయించారు. 1955లోనే తీర్మానించి 1959లో విశేషాధికారి నియామకంతో కొంత ముందుకు నడిపించి 1960లో తాలూకా పరిధిలో తెలుగును ప్రవేశపెట్టాలనే నిర్ణయం మాత్రం జయప్రదంగా కార్యరూపం దాల్చలేదు.

అధికార భాషగా, బోధనా భాషగా వుండవలసిన తెలుగుభాష స్వరూపం ఎలా వుండాలో నిరూపించడానికి 1965 జూన్‌లో పింగళి లక్ష్మీకాంతం గారి అధ్యక్షతన సంఘం వేశారు. అనేకతర్జన భర్జనల తర్వాత ప్రభుత్వం కర్తవ్యం ఏమిటో నిరూపించటంకోసం అప్పటి విద్యాశాఖ కార్యదర్శి జె.పి.ఎల్.గ్విన్ ఆధిపత్యంలో మరో సంఘం 1966లో వేశారు. చివరకు 1966లో అధికార భాషా చట్టం ఆమోదం పొందింది.

ఈ చట్టం లోని ముఖ్యాంశాలు :

1. ఆంధ్రప్రదేశ్‌లో అన్ని ప్రాంతాల్లోనూ 1966 మే 14వ తేది నుంచి తెలుగు భాషను అధికార భాషగా నిర్ణయించడం.

II. ఏయే ప్రభుత్వ శాఖల్లో కార్యకలాపాలకు ఏయే తేదీల నుంచి తెలుగును వుపయోగించవచ్చునో రాష్ట్ర ప్రభుత్వం గెజెట్ ద్వారా ఆదేశించవచ్చు.

III. 1. శాసనమండలిలోనూ, ఏ సభలోనైనా ప్రవేశపెట్టే బిల్లులు.

2. గవర్నర్ జారీ చేసే ఆర్డినెన్సులు.

3. రాష్ట్ర శాసనం కిందగానీ, పార్లమెంట్‌శాసనం కిందగానీ, రాష్ట్ర ప్రభుత్వం అధికార వర్గాల నుంచి జారీ చేసే ఉత్తర్వులు/జీఓలు/, నియమాలు, రెగ్యులేషన్లు, నిబంధనలు, ఉపనిబంధనల్లో వుపయోగించే భాష ప్రభుత్వం గెజెట్‌లో నిర్ణయించే తేదీ నుంచి తెలుగు భాష అయి వుండాలి.

ఈ చట్టం ప్రకారం అధికార భాషా శాసనాన్ని ప్రకటించిన ఐదు సంవత్సరాల తర్వాత రాష్ట్ర ప్రభుత్వం అధికార భాషా సంఘాన్ని ఏర్పాటు చేసింది. ఈ సంఘంలో అధ్యక్షుడు, నలుగురు సభ్యులు వున్నారు.

ప్రభుత్వ కార్యకలాపాల్లో తెలుగు భాషను వుపయోగించడంలో సాధించిన ప్రగతిని, లోపాల్ని ఈ సంఘం సమీక్షించింది. దీనికి సంబంధించి ప్రభుత్వానికి నివేదికల్ని సమర్పించింది. 1968 ఫిబ్రవరి 23వ తేదీన ప్రభుత్వం తెలుగువే వాడాలని ఆంగ్లభాషను వాడకూడదని మరో ఉత్తర్వు జారీ చేసింది. పబ్లిక్ సర్వీస్ కమీషన్ పరీక్షల్లో కూడా తెలుగులో సమాధానాలు రాయవచ్చునని 1970లో ఉత్తర్వులు జారీ అయ్యాయి. దీనికి అనుగుణంగానే కూశాల స్థాయి వరకు తెలుగును బోధనా భాషగా ప్రవేశపెట్టటం జరిగింది. దీనివల్ల విద్యార్థులకు ఎంతగానో మేలు జరిగింది.

అధికార భాషగా శాసనంలో వున్న సూచనలు ఎంతవరకు అమలు జరిగాయో పి.వి.నరసింహారావుగారి అధ్యక్షతన ఒక పరిశీలనా సంఘాన్ని నియమించారు. ఈ సంఘం 1970లో ప్రభుత్వానికి నివేదికను సమర్పించింది. శాసనంలో నిబంధించబడిన మేరకు అధికార భాషగా తెలుగు అమలుకు భాషా కమీషన్‌ను త్వరగా వేయాలని సిఫార్సు చేసింది. శాసనం ప్రకారం చట్టం అయిన రోజు నుంచి ఐదు సంవత్సరాలకు ఒక భాషా కమీషన్‌ను నియమించాలని నిర్దేశించారు. చాలా కాలం వరకు అధికార భాషా సంఘాన్ని నియమించలేదు. 1973-74లో జిల్లాస్థాయి సమావేశాలు, రాష్ట్రస్థాయి సమావేశాలు జరిగాయి. ప్రజల్లో కొంత చైతన్యం వచ్చింది. తత్ఫలితంగా 1974 మార్చి 19వ తేదీన స్వాతంత్ర్యసమరయోధులు వావిలాల గోపాలకృష్ణయ్యగారి అధ్యక్షతన ఆంధ్రప్రదేశ్‌లో అధికార భాషా సంఘం ఏర్పడింది.

7. అధికార భాషగా తెలుగు అమలు :

1974లో అప్పటి ముఖ్యమంత్రి జలగం వెంగళరావు, విద్యామంత్రి మండలి వెంకట కృష్ణారావుగార్లు రాష్ట్రంలోని తెలుగు అమలు కొరకు ఏర్పాటు చేసిన అనేక సమావేశాలకు హాజరై అన్ని విషయాలు నిశితంగా పరిశీలించి చివరకు అధికార భాషా సంఘాన్ని నియమించారు. అధికార భాషా సంఘం ఏర్పడిన మూడు రోజులకు అంటే 23-3-1974వ తేదీన రాష్ట్రం మొత్తంలో తాలూకా స్థాయిలోనూ, అంతకు ఎక్కువ స్థాయిలోనూ అన్ని ప్రభుత్వ శాఖల్లో తెలుగునే వాడాలని ఉత్తర్వు జారీ చేశారు. ఇక్కడ మనకు ఆశ్చర్యం కలిగించే విషయం ఏమంటే హైదరాబాదు నుంచి 1950లో వచ్చిన ఆర్డరే 1974లో కూడా వచ్చింది. ఆ తర్వాత 1975లో మొదటి ప్రపంచ తెలుగు మహాసభలు జరిగి నప్పుడు మళ్లీ తాలూకా స్థాయి వరకు తెలుగును అధికార భాషగా నిర్ణయిస్తూ ఆజ్ఞలు జారీ చేశారు. అధికార భాషా సంఘం కొంతకాలం తర్వాత రిపోర్టు సమర్పించింది. ఆ తర్వాత శ్వేతపత్రం కూడా ప్రకటించింది.

ఈ సంఘసభ్యులు పలుసార్లు వివిధ జిల్లాల్లో పర్యటించి అధికారభాషగా తెలుగు అమలు జరుగుతున్న తీరుతెన్నుల్ని ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ, అవసరమైన సూచనలు చేస్తూ, సలహాలు ఇస్తూ, ప్రోత్సహిస్తూ వచ్చారు. అధికార భాషా వ్యాప్తికి గొప్ప ఉద్యమ స్ఫూర్తి నిచ్చిన మహానుభావులు వావిలాల గోపాలకృష్ణయ్యగారు. అసలు అధికార భాషా సంఘం ఏర్పడటానికి మూలకారకులు వావిలాలవారు. ప్రభుత్వం కూడా ఈ విషయాన్ని గమనించి మొట్టమొదటి అధికార భాషా సంఘానికి అధ్యక్షులుగా వీరినే నియమించింది. అధ్యక్షులుగా వావిలాల వారు తెలుగు అమలుకు, విశేషమైన కృషి చేశారు.

వావిలాల వారి తర్వాత అధికార భాషా సంఘ అధ్యక్షులుగా వందేమాతరం రామచంద్రరావు, శ్రీమతి అనసూయాదేవి గార్లు పనిచేశారు. ఆ తర్వాత నారాయణరెడ్డిగారు అధ్యక్షులయ్యారు. వీరి కాలంలో చెప్పుకోదగ్గ పనులు చాలా జరిగాయి. తెలుగు అకాడమీ ఆధ్వర్యంలో 'తర్జీదుదారుల శిక్షణ/1982/ను నిర్వహించడం, నమూనా వెయ్యి పదాలతో, 'కార్యాలయ పదావళి' అనే జేబుసైజు కోశం తయారు చేయించి ప్రచురించడం, టైప్‌రైటర్లకు తెలుగులో శిక్షణ ఇప్పించడం, వివిధ ప్రభుత్వ కార్యాలయాలకు తెలుగు టైప్‌రైటర్లు సరఫరా చేయించటం మొదలైనవి నారాయణరెడ్డిగారి సారథ్యంలోనే జరిగాయి.

ఆ తర్వాత కొత్తపల్లి వీరభద్రరావు, నండూరి రామకృష్ణమాచార్యులు, అబ్బూరి వరదరాజేశ్వరరావు, గజ్జెల మల్లారెడ్డి, తూమాటి దొణప్ప, మాడుగుల నాగఫణి శర్మ మొదలైనవారు అధ్యక్షులుగా పనిచేశారు. అధికార భాషగా తెలుగును అమలు పరచడానికి తమ శక్తియుక్తుల్ని వీరు వుపయోగించారు.

ప్రస్తుతం అధికార భాషా సంఘం అధ్యక్షులుగా పరుచూరి గోపాలకృష్ణ గారు వున్నారు. ఎంతమంది అధ్యక్షులు వచ్చినా, తెలుగు మాత్రం సంతృప్తికరంగా అమలు కావడం లేదు. ఆంధ్రరాష్ట్రంలో ఎక్కడ వేసిన గొంగళి అక్కడే వుంది. అధికార భాషగా తెలుగు నత్తనడక గానే సాగుతుంది.

1926లో ఆంధ్రవిశ్వకళాపరిషత్ స్థాపించిన తర్వాత తెలుగుభాషలో బోధన, పరీక్షలూ జరగాలని నిర్ణయించారు. అయితే ఈ నాటికి విశ్వవిద్యాలయ స్థాయిలో పూర్తిగా తెలుగు అమలు కావటం లేదు. 1971 నవబంర్ 1వ తేదీన జరిగిన ఆంధ్రవిశ్వకళాపరిషత్ ఎకడమిక్ కౌన్సిలు సమావేశంలో పిహెచ్.డి. పట్టం కొరకు సమర్పించే సిద్ధాంత గ్రంధాలు వ్యావహారిక భాషలో రాయవచ్చని పురిపండ అప్పలస్వామి గారు ప్రతిపాదించగా విశ్వవిద్యాలయ కౌన్సిల్ దానిని ఏకగ్రీవంగా ఆమోదించింది. అయినా తెలుగు అమలు అంతంత మాత్రమే. ఇక మిగతా విశ్వవిద్యాలయాలు సరేసరి. తెలుగు విశ్వవిద్యాలయ స్థాపన జరిగి అన్ని స్థాయిల్లోనూ తెలుగు అమలు జరుపుతున్నా, తెలుగు విశ్వవిద్యాలయంలో బోధించే కోర్సులు కేవలం భాష, కళా, సాంస్కృతిక రంగాలకు మాత్రమే పరిమితం చేసుకోవటం వల్ల ఇతర సబ్జెక్టుల్లో తెలుగు వాడుకలో అభివృద్ధి లేదు. తెలుగు విశ్వవిద్యాలయం దాని పరిధిని ఇంకా విస్తృత పరుచుకుంటే తెలుగుభాషకు చాలా మేలు జరుగుతుంది. భారత రాజ్యాంగం 345 అధికరణం ప్రతి రాష్ట్రానికీ తమ మాతృభాషలో పరిపాలన సాగించుకొనే అవకాశం ఇచ్చింది. అన్నీ వున్నా అల్లుడినోట్లో శని అన్నట్లుగా తెలుగుభాష పూర్తిగా అధికార భాషగా చెలామణి కావటం లేదు.

ప్రపంచంలో అతి పెద్ద ప్రజాస్వామ్య వ్యవస్థ మనది. ప్రజాస్వామ్యంలో ప్రజలే పాలకులు. వారి భాషే పరిపాలన భాష. మాతృభాషలో పరిపాలన సాగిస్తే అది ప్రజాస్వామ్య పాలన అనిపించుకుంటుంది. ప్రజలకు రాజ్యాంగబద్ధమైన చట్టబద్ధమైన, హక్కులేవో, బాధ్యతలేవో, తెలుసుకోవటానికి ఆ చట్టాలు మాతృభాషలో లేకపోవటం వల్ల అందులో వున్న విషయాల్ని వాళ్ళు తెలుసుకోలేక పోతున్నారు. ప్రత్యేక భాషా రాష్ట్రం కోసం అనేక త్యాగాలు చేసి, ఉద్యమాలు నడిపి రాష్ట్రాన్ని సాధించుకున్న నాయకత్వం ఆ తర్వాత భాషను గూర్చి ఏమీ పట్టించుకోలేదు. ఈరోజు ఆంధ్రప్రదేశ్‌లో తెలుగు అమలు కాకపోవటానికి మొదటి ముద్దాయిలు ప్రజానాయకులు. వాళ్లకు అధికారం మీద వున్న ప్రేమ, అభిమానం, తెలుగుభాష మీద లేదు. వీరు, ఉన్నత పీఠాల్ని ఎక్కాలనే కోరికను తప్ప ప్రజల సమస్యలు పట్టించుకోరు. అసలు మార్పు అంటే నాయకులకు గిట్టదు. ఒకరకంగా భయం కూడా. ఎంతసేపు అధికార ధ్యాసే. నాయకులకు చిత్తశుద్ధి భాషాభిమానం వుంటే నాటికి నూరుపాళ్లు, తెలుగు, ఆంధ్రరాష్ట్రంలో అమలు అయ్యేది. ఈ విషయంలో మనం మన

తమిళ సోదరుల మంచి వేర్పుకోవలసింది ఎంతైనా వుంది. అధికారులు, అనధికారులు, ప్రజలు కూడా ప్రభుత్వానికి తమ వంతు సహాయసహకారాల్ని అందజేయాలి. ఎన్ని సమావేశాలు జరిపినా, ఎన్ని నివేదికలు సమర్పించినా, ఎన్ని చట్టాలు వచ్చినా, ఎన్ని నిబంధనలు ఏర్పడినా తెలుగుదేశంలో తెలుగు అధికార భాషగా ఈ రోజుకీ అమలు కాలేదు. ఇందుకు ప్రధాన కారణం ప్రభుత్వ ఆఫీసుల్లో ఇంగ్లీషువాడటం.

తెలుగుదేశంలో దేశసమైక్యతకై త్రిభాషా సూత్రం పాటిస్తున్నామంటూ ఎల్.కె.జి. నుంచి 10వ తరగతి వరకూ ఇంగ్లీషు, హిందీ భాషల్ని బలవంతంగా రుద్దుతున్నారు. ఇంటర్‌మీడియేట్ స్థాయిలో ఎక్కువ మంది పరీక్ష మార్కుల కోసం సంస్కృతం చదువుతున్నారు. ప్రభుత్వం ఈ విషయంలో శ్రద్ధ తీసుకోవడం లేదు. మన రాష్ట్రంలో అమలు అవుతున్నంత మధ్యంతరీగా, ఇతర రాష్ట్రాల్లో ఈ త్రిభాషా సూత్రం అమలు కావడం లేదనేది అందరికీ తెలిసిన సత్యం. అందుకనే నావిరాం గోపాలకృష్ణయ్యగారు ఒక సందర్భంలో ఇలా అన్నారు. 'అమెరికా పోయే నలుగురి కోసం అందా ఇంగ్లీషు చదవాలా ?' ఆ మాట నేడు ఇంగ్లీషులో పాటు హిందీకి కూడా వర్తిస్తుంది.

8. తెలుగు అకాడమి కృషి :

1968లో భాషా విధానానికి సంబంధించిన ఒక తీర్మానాన్ని భారత పార్లమెంటు ఆమోదించింది. ఈ తీర్మానాన్ని అమలుపరచటానికి, కేంద్రపబ్లిక్ సర్వీస్ కమీషన్ పరీక్షలకు, ఇంగ్లీషు, హిందీలతో పాటు రాజ్యాంగంలో గుర్తించిన ఇతర భారతీయ భాషల్ని మాధ్యమంగా ప్రవేశపెట్టడానికి తగిన మార్గాల్ని సూచించవలసిందిగా డా.డి.ఎస్.కొఠారి అధ్యక్షతన కేంద్రప్రభుత్వం ఒక కమిటీని ఏర్పాటు చేసింది. అంతకు పూర్వం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 1966లో అప్పటి విద్యాశాఖ కార్యదర్శి జె.పి.యల్.గ్వీన్ అధ్యక్షతన తెలుగుభాష అభివృద్ధికి ప్రభుత్వానికి తగిన సూచనలివ్వడానికి ఒక కమిటీని ఏర్పాటు చేసింది. ఆ కమిటీ సలహాలనుసరించి 1968లో 'తెలుగు అకాడమి' ప్రారంభమైంది.

9. తెలుగు అకాడమి లక్ష్యాలు :

★ తెలుగును అధికార భాషగా అమలుపరచడానికి తగిన సహాయం ప్రభుత్వానికి అందించడం.

★ బోధనా భాషగా తెలుగును అమలు పరచడానికి అనుగుణంగా తెలుగు భాషను ఆధునీకరించడం.

★ విశ్వవిద్యాలయ స్థాయిలో కూడా తెలుగును మాధ్యమంగా ఏర్పరచడానికి సూచనలు చేయడం.

★ తెలుగులో వివిధ విషయాలకు సంబంధించిన పాఠ్యగ్రంథాల్ని, రిఫరెన్సు పుస్తకాల్ని, పదకోశాల్ని తయారు చేయటం.

1988లో ప్రభుత్వం కోరిక మేరకు తెలుగు అకాడమీ రాజధానిలోని ఐదు కేంద్రాల్లో ప్రత్యేక తెలుగు బోధనా తరగతుల్ని చక్కగా నిర్వహించింది. వివిధ ప్రభుత్వశాఖల కార్యాలయాల్లో పనిచేసే ఆంధ్రేతర ఉద్యోగులకు తెలుగు నేర్పడానికి ఏర్పాటైన తరగతులివి. మామూలు కార్యాలయ పనివేళలలో ఒక్కొక్క బ్యాచ్‌కు రెండేసి నెలల చొప్పున 1990 జనవరి నెలాఖరు వరకు ఈ తరగతులు నడిచాయి. దాదాపు వెయ్యిమంది తెలుగు నేర్చుకున్నారు. తెలుగు అకాడమీ, ఆంధ్రేతరుల ఉపయోగం కోసం 1969 నుంచి ఉచితంగా తెలుగు తరగతులు నిర్వహిస్తూనే వుంది. ఇది నిరంతర నిర్వహణా కార్యక్రమం. దీనివల్ల ఉద్యోగ స్తులకు ఎంతో మేలు జరుగుతున్నది.

అయ్యదేవర కాళేశ్వరరావు గారి అధ్యక్షతన ఏర్పడిన కమిటీవారు 1963లో 'పారిభాషిక పదకోశం' తయారు చేశారు. కార్యాలయ ఉద్యోగులు నిత్య పరిపాటిగా జరిపే ఉత్తర ప్రత్యుత్తరాలూ, నోట్‌ఫైళ్లూ, కరెంట్‌ఫైళ్లూ, ముసాయిదాలు, నివేదికలూ, రాయటానికి అత్యవసరమైన సుమారు వెయ్యి పదాలతో (ఇంగ్లీషు-తెలుగు) చిన్న జేబు సైజు కోశాన్ని 'కార్యాలయ పదావళి' వెలువరించారు. ఆంధ్రప్రదేశ్ హైకోర్టు మాన్యువల్‌నూ, ఇరవై, జిల్లాల ముసాబు కోర్టు తీర్పులనూ, అకాడమీ అనువదింప జేసింది.

రాష్ట్ర ప్రభుత్వం 'పారిభాషిక పదకోశం' ప్రచురించడమే కాకుండా ప్రభుత్వ శాఖలవారీగా కొన్ని పద పట్టికల్ని కూడా తయారుచేసి ప్రచురించింది. కొన్ని నమూనా లేఖలకు తెలుగు అనువాదాల్ని, 'కార్యాలయ పదావళి'ని ప్రచురించింది.

కూశాల స్థాయి నుంచి విశ్వవిద్యాలయ స్థాయి వరకు తెలుగును బోధనా భాషగానూ, పరిపాలనకు అనుకూలమైన భాషగానూ తీర్చిదిద్దుతుంది. తెలుగు అకాడమీ పాఠ్యపుస్తకాల్ని, నిఘంటువుల్ని పారిభాషిక కోశాల్ని, ముద్రించి విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతుంది. గత 26సంవత్సరాలుగా తెలుగు అకాడమీ తెలుగుభాషకు ఎనలేని సేవ చేస్తుంది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తెలుగు అకాడమీని ప్రోత్సహించి సహాయ సహకారాలు దండిగా అందిస్తూ వుంది.

తెలుగును పాలనాభాషగా ఉపయోగించడానికి వీలుగా పరిపాలనలో వున్న అనేక అంశాల్ని దృష్టిలో పెట్టుకొని తెలుగు అకాడమీ 'పరిపాలన న్యాయ పదకోశం' అనే ఒక కోశాన్ని తయారుచేసి ముద్రించింది. పరిపాలనా భాషతో పాటు న్యాయస్థాన భాష కూడా తెలుగులో వుండేందుకు వీలైన 'న్యాయ పరిభాష' కూడా ముద్రించింది. 'వాణిజ్యపదకోశం' అనే పుస్తకాన్ని ప్రచురించింది. తెలుగు భాషాభివృద్ధి ఆధునీకరణ ప్రధాన ఆశయంగా వున్న

తెలుగు అకాడమీ ఆధునిక తెలుగుభాషకు నిర్ధనాత్మక వ్యాకరణం తయారుచేసే ప్రణాళిక చేపట్టింది. తెలుగుభాషా సాహిత్యాల పరిశోధనల్ని వెలుగులోకి తీసుకు రావడానికి తెలుగు అకాడమీ 'తెలుగు' అనే ఒక భాషా సాహిత్య మాసపత్రికను నడుపుతుంది.

10. పరిభాష :

పరిభాషను తయారు చేసేటప్పుడు ఈ కింది విషయాల్ని దృష్టిలో పెట్టుకోవలసిన అవసరం వుంది.

★ జాతీయ స్థాయిని దృష్టిలో వుంచుకొని పదాల్ని మనం నిర్ధారిస్తే అధికంగా సంస్కృత శబ్దాలు వుపయోగించడానికి అవకాశం వుంది. అంచేత మాతృభాషను దృష్టిలో వుంచుకొని పరిభాషను తయారుచేస్తే అన్ని విధాలా మంచి వుపయోగం వుంటుంది.

★ అంతర్జాతీయ స్థాయిలో వున్న భాషల్ని దృష్టిలో వుంచుకొని శబ్దాల్ని నిర్ధారిస్తే లిప్యంతరీకరణ చేయాలి. లిప్యంతరీకరణ వల్ల భావనాపరంగా, ఆలోచనాపరంగా, పెద్దగా వుపయోగం లేదు. అంచేత అంతర్జాతీయ భాషను దృష్టిలో వుంచుకోవలసిన అవసరం లేకుండానే పరిభాషను తయారు చేయాలి.

★ లిప్యంతరీకరణ వల్ల ప్రయోజనం వుండదు. మీదు మిక్కిలి దీని వల్ల విషయం అర్థం కాదు. అసలు మూలానికే నష్టం జరుగుతుంది. తెలుగు మాధ్యమం ప్రవేశపెట్టిన ఆశయానికే నష్టం కలుగుతుంది. దీని వల్ల విద్యార్థులు ఆంగ్ల మాధ్యమం కావాలనే ఘోర ప్రమాదం వుంది.

★ పదాలు సుస్పష్టంగా భావాన్ని స్ఫురింప చేసే విధంగా వుండాలి.

★ ఎల్.కె.జి. నుండి పి.జి. స్థాయి వరకు ఒకే పారిభాషిక పదం వుండాలి. అప్పుడే విద్యార్థులకు ఎంతో మేలు జరుగుతుంది.

11. ఆధునిక భాషగా తెలుగు :

తెలుగుభాషను అన్ని స్థాయిల్లోనూ, అన్ని రంగాల్లోనూ వుపయోగించ డానికి, ఆధునిక భాషగా రూపొందించడానికి కొన్ని ప్రధాన లక్షణాలు వుండాలని భాషావేత్తలు అభిప్రాయపడ్డారు.

★ ఆధునిక విజ్ఞానానికి సాధనంగా, భాషను వుపయోగించటానికి తగిన పదజాలం, రచనా విధానం వుండడం.

★ విద్యావంతులుగా సలుగురిలో గుర్తింపు పొందడానికి ఆ భాష ప్రధాన కారణం కావాలి.

★ మాండలికాలకు అతీతమైన ప్రామాణిక భాష.

★ ఆ భాష మాట్లాడేవారి సంస్కృతి, ఐక్యతకు సంకేతం కావటం.

★ సమగ్రమైన లిపి విధానాన్ని ఎక్కువ మంది వ్యవహర్తలు అంగీకరించటం, వివిధ రంగాల్లో వుపయోగించడం.

★ వచన సాహిత్యం ఆ భాషలోనే రావటం.

ఇలాంటి భాష సృజనాత్మకమైన రచనల్లోనూ, శాస్త్ర, వైజ్ఞానిక, వినోదభరితమైన రచనల్లోనూ, ఆకాశవాణి, దూరదర్శన్ మొదలైన ప్రసార సాధనాల్లోనూ మనకు చాలా స్పష్టంగా కన్పిస్తుంది. ఇందులో మాండలిక భేదాలు కూడా చోటుచేసుకుంటాయి. అయినప్పటికీ ఆ భాష అందరికీ అర్థమవుతుంది. అదే ప్రామాణిక భాష. మాండలికాలకు దూరమై కావ్యభాషలాగా, ఈ ప్రమాణభాష మారిపోకూడదు. వివిధ స్థాయిల్లో, వివిధ రంగాల్లో వుపయోగించే భాష, ఏ రూపంలో వుండాలో, ప్రభుత్వం కానీ, అకాడమిలు కానీ మరే ఇతర సంస్థలుకానీ, శాసించకూడదు. అప్పుడే ఆధునిక భాషగా తెలుగు తన స్థానాన్ని నిలబెట్టుకుంది.

12. అధికార భాషగా తెలుగు పూర్తిగా అమలుకాకపోవడానికి కారణాలు :

అధికార భాషా చట్టం రూపొంది ఇప్పటికి చాలా సంవత్సరాలైంది. అవధి పూర్తికాగానే ప్రభుత్వం తమకు ఇష్టం వచ్చిన వ్యక్తులతో అధికార భాషా సంఘ నియామకాన్ని కూడా క్రమంగా జరుపుతూనే వుంది. అయినా సాధించిన పని సంతోషకరంగా లేదు. ప్రజల భాషలో తెలుగులో సంపూర్ణంగా పరిపాలన ఎప్పుడు జరుగుతుందో చెప్పగలిగిన స్థితిలో ప్రభుత్వం లేదు. ఇన్ని సంవత్సరాలు అయినప్పటికీ తెలుగు అధికార భాషగా, అన్ని స్థాయిల్లో పటిష్టంగా, ఎందుకు అమలు జరగలేదు ? ప్రజల భాషలో ఇంతవరకూ మనం మన ప్రభుత్వ వ్యవహారాల్ని ఎందుకు నడుపుకోలేకపోతున్నాం ? ఇది విచారించ దగ్గ విషయం.

పారిభాషిక శబ్ద నిర్మాణం జరిగింది. తెలుగులో టైప్‌రైటర్లు వంటి సాధనాలు తయారయ్యాయి. చివరకు ఉద్యోగస్థులకు కంప్యూటర్స్ కూడా ఇచ్చారు. తెలుగు రాని ప్రభుత్వ ఉద్యోగులకు తెలుగు నేర్పించే ప్రయత్నం జరిగింది. ఎన్నెన్నో కష్టాలు, నష్టాలు, సాకులు, నమస్యలు, అడ్డంకులు ముందుకు వచ్చినా, వాటి పరిష్కారానికి తగిన ఉపాయాలు అన్వేషించబడ్డాయి. అయినా పని జరగలేదు. పరిపాలనా రంగంలో తెలుగుకు తగినంత స్థానం లభించలేదు.

ఏప్రిల్ 23, 1995 తేదీన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు గారు తెలుగుభాషను గూర్చి తమ అభిప్రాయాన్ని ఇలా వెల్లడించారు.

> ''తెలుగు వారికి భాషాభిమానం చాలా తక్కువ. దేశంలోని మిగిలిన భాషలతో పోలిస్తే తెలుగుకు ఆదరణ తక్కువ. ముఖ్యంగా ఆంధ్రులకే, స్వభాషపై మక్కువలేదు. భాషా ప్రయుక్త రాష్ట్రంగా ఏర్పడినా కూడా

భాషాభివృద్ధి సరిగా జరగలేదు. ఉత్తరాది రాష్ట్రాలు హిందీని రాజభాషగా గౌరవించి విశేష ప్రాచుర్యాన్ని కల్పిస్తున్నాయి. రాజ్యాంగ విధానంలో భాషనెలా పోషించుకోవాలో, తెలుగుదనాన్ని ఎలా నిలబెట్టుకోవాలో విజ్ఞులు సూచించాలి. తెలుగుభాషకు పూర్వ వైభవం సంప్రాప్తించే కృషి జరగాలి''.

అని ఒక సభలో అన్నారు. పై వాక్యాల్ని బాగా పరిశీలిస్తే తెలుగుభాష అభివృద్ధి మెనకబడటం కాదనలేని నగ్నసత్యం.

బ్రిటిష్ వాళ్ళు పరిపాలించినప్పటి నుంచీ ఇప్పటి వరకూ తెలుగు అమలు గ్రామస్థాయిలోనూ, తాలూకాస్థాయిలోనూ బాగా జరిగింది. జరుగుతుంది. ఇది కాదనలేం. 1864లో ఒకరైతు జిల్లా కలెక్టర్‌కి రాసుకొన్న ఉత్తరం చూస్తే ఈ విషయం మనకు అర్థమవుతుంది.

'మహారాజశ్రీ ఆర్.యేరాబరట్సన్ యిన్‌క్వైర్ కలెక్టరు జిల్లా నెల్లూరు గారి సముఖానికి –

జిల్లేమజాకూరుతో చేరిన గూడూరు తాలూకా పిటూరి సమితు పెద్దకాపు అయిన నారాయణరెడ్డి వ్రాసుకొన్న అర్జీ దరఖాస్తు –

''1855 సంవత్సరం వరకు నేను అమానభూమల దున్నుతూ వుంటిని. మే నెల 20 తారీఖున నేను తమ పేరిట వ్రాసుకున్న ఆర్జీ వివరములు జోహారు అయివుండవచ్చును. అందుకు జవాబు దయచేయించలేదు. యిప్పుడు మంచి వర్షములు కురిసి సాగుబడి చేసే దినములు అయినందున సాగుబడి వృద్ధి చేసి సర్కారు వారి దయకు పాత్రుడు కావలెనని ఆ తాలూకా తహసిల్దారున్ని ఆ గ్రామ మునసబు జారీకి యిప్పించవలెనని అడిగితే ఆ గ్రామముకు బారీ చెరువున్నదనిన్నీ ..... ఈ యావత్తు సంగతులు చిత్తగించి ముందు నేను నడుచు కోవడముకు చిత్తానుసారం ఆజ్ఞ దయ చేయించవలెనని వేడు కొంటున్నాను''

ఈవిధంగా 1864 ఆగస్టు 29న తేదీని నారాయణరెడ్డి అనే రైతు దరఖాస్తు చేసుకున్నాడు. ఈ ఉత్తరాన్ని బట్టి చాలా ఏళ్ళ క్రితమే పరిపాలనా విధంగా గ్రామస్థాయిలోనూ, తాలూకా స్థాయిలో తెలుగుభాష అమలులో వున్నదని అర్థం అవుతుంది.

జిల్లా స్థాయిలోనూ, రాష్ట్రస్థాయిలోనూ తెలుగు పూర్తిగా అమలు కావడం లేదు. తెలుగు అమలు జరగాలని ప్రభుత్వం ఉత్తర్వులు మీద ఉత్తర్వులు జారీ చేస్తూనే వుంది. అధికార భాషా సంఘం వారు తనివితీర తనిఖీలు చేస్తున్నారు. అయినా ఆశించిన ఫలితాలు రావడం లేదు. దీనికి అనేక కారణాలు వున్నాయి.

1. అమలు పరచవలసిన వాళ్ళలో చిత్తశుద్ధి లేకపోవడం.
2. ఇరుగు పొరుగు రాష్ట్రాలైన తమిళనాడు, మహారాష్ట్రాల్లో అధికారభాష అమలు జరిగే విధానాన్ని చూసి అయినా నేర్చుకోకపోవడం.
3. మన రాజకీయ నాయకుల్లో కానీ, అధికారుల్లో కానీ, ముఖ్యంగా ప్రభుత్వంలోకానీ, తెలుగు భాషను ఖచ్చితంగా నిర్బంధంగా అమలు చేయాలనే శ్రద్ధ పట్టుదల లేకపోవడం.
4. భాషా ప్రయుక్త రాష్ట్ర ప్రయోజనాన్ని, ప్రజాభీష్టాన్ని పూర్తిగా విస్మరించటం
5. తెలుగును అమలు పరుచకపోతే శిక్షపడుతుందనో, లేదా తీవ్రమైన నష్టం కలుగుతుందనో, కనీస భయం కూడా అధికారుల్లో లేకపోవటం.
6. ప్రభుత్వం ప్రజల్ని చైతన్యవంతులుగా చేయలేకపోవటం.
7. తెలుగురాని I.A.S. అధికారులు తెలుగు నేర్చుకోకపోవటం. అంతేకాక తెలుగు భాషను చిన్నచూపుతో చూడటం.
8. ప్రభుత్వ కార్యాలయాల్లో పనిచేసే తెలుగు వచ్చినవారు, తెలుగును వ్యవహరించకపోవటం. మీదుమిక్కిలి వాళ్లు వచ్చీరాని ఇంగ్లీషులో మాటలాడటం.
9. అందరికీ తెలుగు టైపురైటర్లు సరఫరా పరిగా చేయలేకపోవటం.
10. ప్రతీ జిల్లాకు సంబంధించిన నుడికారాల్ని, మాండలిక పదాల్ని ఇప్పటికీ పరిశీలన చేయలేకపోవటం.
11. ఇప్పటివరకు తెలుగుభాష సాహిత్యభాషగా మాత్రమే వుంది. బోధనా భాషగా, పరిపాలనా భాషగా ప్రవేశపెట్టడంలో శాస్త్రీయ, సాంకేతిక, రంగాలకు కూడా సరిపడగల తెలుగు పదాలు రూపొందించడం అమలు జరగకపోవటం.
12. నిత్యవ్యవహారంలో వాడుతున్న తెలుగుపదాలు, జనసామాన్యంలో వాడుతున్న పదజాలం గ్రంథస్థం కాకపోవటం.
13. తమకు తెలిసినంతవరకు ఆయా ప్రాంతాల్లో వాడబడే పదాలు ఏరి, కూర్చి తెలుగుభాషను ప్రజల భాషగా సునంపన్నం చేయటానికి నడుంకట్టక పోవటం.
14. మనకు స్వంత రాష్ట్రం వచ్చిన తర్వాత ప్రజానాయకులు పూర్తిగా తెలుగుభాషను గూర్చి శ్రద్ధ వహించకపోవటం.
15. భారతదేశంలో తమిళులకు, మహారాష్ట్రులకు, బెంగాలీలకు, కన్నడిగులకు మాత్రమే మాతృభాషాభిమానం కడుమెండు. వారిలా తెలుగు వారికి భాషాభిమానం లేకపోవటం.
16. ఇంగ్లీషులో ఆలోచించి, తెలుగులో అనువాదం చేయటం మానుకోవాలి. ఇది చాలా ప్రమాదకరమైన విషయం. మనం ఈ విషయంలో చాలా జాగ్రత్తగా వుండాలి.

విద్యారంగాన్ని ఒకవైపు వ్యాపార రంగంగా మార్చివేస్తూ, మరోవైపు నుంచి దాన్ని వంక్కరించడం ఎలా సాధ్యపడదో, అలాగే ఒకవైపు ఆంగ్లభాషను బోధనా మాధ్యమంగా అనుమతిస్తూ, ప్రోత్సహిస్తూ ఉన్నప్పుడు అధికార భాషగా తెలుగును అమలు పరచడం కూడా సాధ్యం కాదు. ఈ విషయంలో ఉద్యోగుల్ని తప్పుపట్టటం కూడా మంచిదికాదు. తెలుగును మాతృభాషగా, సాహిత్య భాషగా చదివినంత మాత్రాన ఆ భాషలో ఉద్యోగ కార్యక్రమాలు అమలు చేయడం అంత సులువైన పని కాదు. పై పెచ్చు తెలుగుభాష పూర్తిగా వాడుకభాషలో లేదు. ఇంకా గ్రాంధిక వాసనలు కొడుతూనే వున్నాయి. విద్యార్థులు, పరిశోధకులు, గ్రాంధికమూ, వ్యావహారికమూ రెండూ కలిపి రాస్తున్నారు. ఇది విచారించదగ్గ విషయం. ఆధునిక ప్రామాణిక తెలుగుభాషను అభివృద్ధి చేయడానికి తగిన శ్రద్ధ తీసుకోవాలి. తాము చదువుకున్న విషయాలన్నీ ఆంగ్లంలోనే వుండడం చేత ఉద్యోగస్థుల మీద ఆంగ్ల భాషా ప్రభావం బాగా కన్పిస్తుంది. ఆభాషలోనే ఉత్తర ప్రత్యుత్తరాలు, వ్యవహారాలు నడపటం వాళ్లకు సులభంగా వుంటుంది. అందువల్ల వాళ్లు తెలుగుభాష మీద పెద్దగా శ్రద్ధ చూపరు.

పై విషయాలన్నీ క్షుణ్ణంగా సునిశితంగా, పరిశీలిస్తే ఒక విషయం మనకు అర్థమవుతుంది. అధికార భాషా సంఘం వారు ఆఫీసులో కూర్చుని జి.ఓ.లు మీద జి.ఓ.లు జారీచేస్తే తెలుగుభాష అమలు కాదు. వాళ్ళు ప్రజల దగ్గరకు వెళ్ళాలి. ఇంకా ఎక్కువగా పట్టుదలతో అధికార భాషా సంఘం పనిచేయాలి. అంతేకాక ఒంటరిగా, వేరుగా అధికార భాషా సంఘం తన కార్యక్రమాలు తాము చేసుకు పోవటం వల్ల తెలుగు అమలు కాదు. ఈ పనికి సమన్వయ కార్యక్రమం అవసరం అని సంఘం ఇకనైనా గుర్తించాలి. ముఖ్యంగా తెలుగుభాష పట్ల ప్రభుత్వం వైఖరిలో నిస్సందేహాత్మకమైన మార్పులు రావాలి. తెలుగు అభివృద్ధి, తెలుగు అభివృద్ధి అని మాటలాడితే సరిపోదు. ఆచరణలో నిబద్ధత, నిమగ్నత కావాలి. తెలుగును అభిమానిస్తున్నామని చాటుకుంటే చాలదు. పనిచేసి చూపించాలి. ఫలితాలు కన్పించాలి.

ఆంధ్రరాష్ట్రంలో తెలుగు పూర్తిగా అమలు జరగాలంటే అధికార భాషా సంఘం, తెలుగు అకాడమి, వివిధ విశ్వవిద్యాలయాలు, వివిధ కళాశాలలు, విద్యాశాఖ, వివిధ సంస్థలు మొదలైనవన్నీ నిరంతర నిర్విరామ కృషి చేయాలి. అప్పుడే మనం అనుకున్న విజయం సాధిస్తాం.

13. తెలుగు భాషాభివృద్ధికి చేపట్టవలసిన మార్గదర్శక సూత్రాలు-చర్యలు :

తెలుగుభాష అన్ని రంగాల్లోనూ అభివృద్ధి చెందాలంటే ప్రభుత్వం ఈ కింది విషయాల్ని అమలు చేయవలసిన అవసరం ఎంతైనా వుంది.

1. తెలుగు భాషా వినియోగం ఎక్కువ కావడానికి ముమ్మర ప్రచార కార్యక్రమాన్ని ఇతర సంక్షేమ కార్యక్రమాల మాదిరిగా చేపట్టాలి. ఈ విషయంలో ప్రముఖుల సూచనల్ని, సలహాల్ని, అభిప్రాయాల్ని, తీసుకొని ఎప్పటికప్పుడు ప్రణాళికను రూపొందించి అమలు పరచాలి.
2. ఆధికారిక సమావేశాల్లోనూ, సభల్లోనూ, మంత్రులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు, అనధికారులు మొదలైన వారందరు తప్పనిసరిగా తెలుగు లోనే మాట్లాడాలి. ఇది ఒక నియమంగా వుండాలి. ఈ సందర్భం లో ఇతర భాషీయులు తెలుగు నేర్చుకొనే ఏర్పాటు చేయాలి.
3. ప్రభుత్వ కార్యాలయాలకు వున్నట్లుగానే ఇతర సంస్థల, ప్రైవేటు కార్యాలయాల బోర్డులు, బేనర్లు మొదలైనవి విధిగా తెలుగులో వుండే విధంగా చర్యలు తీసుకోవాలి. తెలుగులో రాయనివారిని కఠినంగా శిక్షించాలి.
4. తెలుగుభాషా దినోత్సవాన్ని, తెలుగుభాషా వారోత్సవాల్ని ప్రకటించి, ప్రతీ సంవత్సరం అంతర్జాతీయ స్థాయిలో చక్కగా నిర్వహించాలి.
5. విద్యార్జనకు మాతృభాష ఉత్తర సాధనం, మాతృభాషలో ప్రావీణ్యం సంపాదించిన వారు ఇతర భాషలు చాలా తేలికగా అర్థం చేసుకుంటారు. ఈ విషయం శాస్త్రీయంగానూ, అనుభవపూర్వకంగానూ, చాలా దేశాల్లో రుజువైంది. అంచేత తెలుగు మాతృభాషగా కలవారికి తెలుగు మాధ్యమంలోనే పాఠశాల విద్య నేర్పేలాగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.
6. తమిళనాడు, కర్ణాటక మొదలైన రాష్ట్రాల్లో అమలు జరిగే విధంగా సచివాలయ స్థాయిలో తెలుగు భాషా సంస్కృతులకు ఒక ప్రత్యేక శాఖను ఏర్పాటు చేయాలి. అప్పుడే తెలుగుభాషకు కొంత న్యాయం జరుగుతుంది.
7. రాష్ట్ర ప్రభుత్వం అన్ని కార్యాలయాల్లోనూ, అన్ని స్థాయిల్లోనూ, తెలుగు సంపూర్ణ వినియోగంలో వుండేలాగ తక్షణం చర్యలు తీసుకోవాలి.
8. ప్రభుత్వ యంత్రాంగంలో తెలుగు అమలు విషయమై ప్రభుత్వ ఆదేశాల్ని ఉల్లంఘించే ఉద్యోగులపై కఠినమైన చర్యలు తీసుకొనే విధంగా చట్టాన్ని సవరించాలి. జైలుశిక్ష జరిమానాలు వేసే విధంగా చట్టం వుండాలి.
9. ప్రభుత్వం అన్నిస్థాయిల్లోనూ, బోధన, పోటీ పరీక్షల్లో తెలుగుకు ప్రాధాన్యం ఇవ్వటం ద్వారా రాష్ట్రంలో అధికార భాషగా తెలుగును అమలు చేయాలి.
10. తెలుగు వారిలో మాతృభాషా సంస్కృతుల పట్ల సరైన అవగాహన కల్పించాలి.

11. సమాజంలో తెలుగు అమలుకోసం నిరంతరం, నిర్విరామంగా ప్రభుత్వం కృషి చేయాలి. మాతృభాషా పరిరక్షణకు రాజీలేని పోరాటం చేయాలి.
12. అన్నింటికన్నా ఆశ్చర్యకరమైన విషయం ఏమంటే ఆంధ్రరాష్ట్రంలో తెలుగు చదవకుండా విద్య కొనసాగించవచ్చు. ఇంగ్లీషు మాత్రం తప్పనిసరిగా చదవాలి. ప్రభుత్వం ఈ విషయమై తగిన చర్యలు తీసుకోవాలి.
13. దూరదర్శినిలోనూ, ఆకాశవాణిలోనూ, తెలుగు ప్రసారాలు విస్తరించాలి. బలవంతంగా హిందీ భాషనుకానీ, మరే ఇతర భాషనుకానీ రుద్దకూడదు.
14. భాషను వుపయోగించే విషయంలో అనవసరమైన కట్టుబాట్లును పరిహరించాలి.
15. విజ్ఞాన, సామాజికశాస్త్ర రంగాల్లో అనువాదాల్ని కాక, స్వతంత్ర రచనల్ని ప్రోత్సహించాలి.
16. తేలిక మాటలతో, సరళమైన వాక్యాలతో అభిప్రాయం ప్రకటించే అలవాటును పెంచాలి.
17. పరిపాలనకు సంబంధించిన అన్ని వ్యవహారాల్లోనూ, తెలుగులో పదాలు లేకపోయినా సృష్టించుకోవడం సాధ్యంకాకపోయినా, తెలుగు వాక్యాల్లోనే, ఇంగ్లీషు భాషాపదాల్ని కలిపి రాయడానికి అవకాశం ఇవ్వాలి.
18. కొత్త మాటల్ని కల్పించుకోవడం కన్నా, భావాలు అవగాహనలోకి రావడం ముఖ్యం. అవసరాన్ని బట్టి ఇంగ్లీషు పదాలనో, తెలుగుతో అతికే సంస్కృత పదాలనో వుపయోగించవచ్చు.
19. అన్నింటికంటే ముఖ్యంగా పరిపాలనలో ప్రజలకు భాగస్వామ్యం పెంచే అంశంలో, శాస్త్రవిజ్ఞానాన్ని ఎక్కువ మందికి అందుబాటులోకి తీసుకొని రావాలన్న ఆశయంలో, చిత్తశుద్ధితో కృషిచేయాలి.
20. వీలైనంతవరకూ తెలుగు మాటలలోనే పారిభాషిక పదాల్ని సృష్టించుకొనే ప్రయత్నం చేయాలి.
21. తెలుగు మాధ్యమంగా చదువుకున్న పట్టభద్రులకు ఉద్యోగావకాశాల్లో ఎక్కువగా ప్రాధాన్యం ఇవ్వాలి.
22. భిన్న శాస్త్రాలకు సంబంధించి తెలుగు ద్వారా పరిశోధనలు చేయడానికి అవకాశాలు కల్పించాలి.
23. అన్ని మాండలికాలకూ దగ్గరగా వుండే పద్ధతిలో ప్రమాణ భాష ఏర్పడాలి.
24. ప్రభుత్వ నిర్ణయానికి ప్రజల సహాయసహకారాలు పూర్తిగా లభించాలి.

25. తెలుగును అమలు పరిచేవారికి, ప్రోత్సాహకర బహుమతులు ఇవ్వాలి.

26. రాజకీయ బానిసత్వం వదిలినా, భాషాదాస్యం వదిలించుకోలేని అసమర్థతతో బాధపడుతున్న తెలుగువాడికి, తెలుగుభాష అధికార భాషగా అమలు చేయటానికి కొంత కృషి, పట్టుదల కావాలి.

27. తెలుగులో కనీసం సంతకం చేయటానికి కూడా వెనకడుగు వేసే మనస్తత్వం తెలుగువారిలో పోవాలి.

28. భాషా భేషజాలకు పోకుండా సామాన్య ప్రజానీకానికి వారి సాంస్కృతిక స్థాయికి అందుబాటులో వుండే భాషలోనే కాకుండా, అర్థమయ్యే విధంగా సంభాషణలు, రచనలు, ఉత్తర్వులు వుండాలి.

29. ఐ.ఎ.ఎస్, ఐ.పి.ఎస్. లాంటి వున్నత పరీక్షలు పూర్తిగా తెలుగుభాషలో రాసే పద్ధతి అమలు చేయాలి.

30. ఆంధ్రప్రదేశ్ గజెట్లు, జిల్లా గజెట్లు మొదలైనవి తెలుగులో ప్రచురించే విధంగా ప్రభుత్వం పనిచేయాలి.

పైన చెప్పిన పనులన్నీ చేయాలంటే మాతృభాష మీద అభిమానం వుండాలి. ప్రేమ వుండాలి. పట్టుదల వుండాలి. శ్రద్ధ వుండాలి. తెలుగుభాష మీద అపారమైన మమకారం వుండాలి. అంకితభావం వుండాలి. ఈ పనులన్నీ, ఆచరణా త్మకమైనవే. ప్రభుత్వం ముందుకు వచ్చి అనుకూలంగా స్పందించి, వాటిని అమలు పరచినట్లయితే, తెలుగుజాతికి మేలు జరుగుతుంది. ప్రజాస్వామ్యం బలపడుతుంది.

ఏ ఉద్దేశంతో, ఏ లక్ష్యాన్ని దృష్టిలో పెట్టుకొని భాషాప్రయుక్త రాష్ట్ర విభజన జరిగిందో, ఆ లక్ష్యాన్ని, ఆ ఉద్దేశాన్ని ఇంకా మనం సాధించుకోలేక పోతున్నాం. ప్రస్తుత అధికార భాషా సంఘం అధ్యక్షులు పరుచూరి గోపాలకృష్ణ గారు తాము చేస్తున్న, చూస్తున్న, తన అనుభవంలోకి వస్తున్న, పరిస్థితిని యథాతథంగా అప్పుడప్పుడు పత్రిక ముఖంగా వెల్లడి చేస్తున్నారు. ఇది చాలా సంతోషించదగ్గ పరిణామం. తెలుగు అమలు విషయంలో వారు అంత సంతృప్తికరంగా వున్నట్లు మనకు కన్పించటంలేదు. ప్రభుత్వం అన్ని రంగాల్లో తెలుగును నిర్బంధంగా పెట్టాలి. మాటల్లో కాదు చేతల్లో. చట్టాలు చేసినంత మాత్రాన తెలుగు అమలుకాదు. ఆచరణలో పెట్టాలి. దీనికి ప్రజలు కూడా సహాయసహకారాలు అందించాలి. ప్రభుత్వానికి ఒక నిర్దిష్టమైన భాషావిధానం, చిత్తశుద్ధిగల అధికార గణం వున్నప్పుడే తెలుగుదనం నిలబడుతుంది. తెలుగుభాషకు పూర్వవైభవం వస్తుంది. తెలుగుజాతికి అభ్యుదయం చేకూరుతుంది. అప్పుడే యావత్ తెలుగుజాతి ఆనందిస్తుంది.

ప్రపంచ విజ్ఞానాన్ని అందుకోవాలంటే ఆంగ్ల భాషా పఠనం అవసరం. అది ఎవరూ కాదనరు. కాదనరాదు కూడా. తెలుగుతోపాటు ఆంగ్లాన్ని చదవాలి తప్పా, తెలుగుకి బదులుగా ఆంగ్లం చదవకూడదు. ప్రభుత్వం, మాజీ ముఖ్య మంత్రి ఎన్.టి.రామారావు జన్మదినం మే 28వ తేదీని అధికారభాషాదినంగా ప్రకటించింది. ఇది హర్షించదగ్గ విషయం. ప్రభుత్వం చేపడుతున్న 'జన్మభూమి' కార్యక్రమంలో తెలుగు అమలు విషయం కూడా ఒక అంశంగా చేర్చాలి. అప్పుడు ఆంధ్రప్రదేశ్ అంతటా తెలుగు భాష అమలు పరచటం సాధ్యపడుతుంది.

త్వరలో ప్రజల భాషయైన తెలుగుభాష, శాసనభాషగా, పాలనాభాషగా, న్యాయస్థానాల భాషగా, ఉన్నత విద్యామాధ్యమంగా, ఆచరణలో అన్ని రంగాల్లో కన్పిస్తుందని ఆశిద్దాం.

36. ఆధునిక ప్రసార సమాచార మాధ్యమాలు

ఇది వైజ్ఞానిక యుగం. శాస్త్ర విజ్ఞానమూ, సాంకేతిక పరిజ్ఞానమూ రెండూ చేయి చేయీ కలిపి ముందుకు నడుస్తున్న కాలమిది. సమాచారం తెలుసుకోవడం మానవునికి తప్పనిసరి. మానవుని నిత్య జీవితంలో నిరంతరం పత్రికలు, రేడియో, టి.వి., సినిమా, ఇంటర్నెట్ మొదలైనవి బాగా వుపయోగపడుతున్నాయి. నేడు ఇంటిలో కూర్చుని ప్రపంచంలోని ఏ మూల సమాచారాన్నైనా ఇట్టే వినడానికీ, చూడడానికీ, పొందడానికీ అద్భుతమైన అవకాశం మనకు వుంది. రేడియో, టి.వి. ఒక పర్సనల్ కంప్యూటర్ వుంటే చాలు ప్రపంచం యావత్తు నేడు మన ఇంట్లో వున్నట్లే. సమాచార సాంకేతికాభివృద్ధికి అత్యాధునిక నిదర్శనం ఇంటర్నెట్.

1. ఆధునిక ప్రసార సమాచార మాధ్యమాలు :

ఈ నూతన సాంకేతిక యుగంలో విజ్ఞానం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతున్న సమయంలో ఆ విజ్ఞానాన్ని ప్రజాబాహుళ్యానికి వేగంగా అందించే ''కమ్యూనికేషన్ మీడియా''ను ''ప్రసార సాధనాలు'' అని అంటారు.

''కమ్యూనికేషన్ మీడియా'' అనే మాటను ప్రసార సాధనాలు లేక మాధ్యమం అనడం అన్ని విధాలా సరిపడుతుంది. ''కమ్యూనికేషన్'' అనే పదంలో వున్న పూర్తి అర్థం. ''ప్రసారం'' అనే పదంలో లేదు.

ప్రసారం ఎవరినీ ఉద్దేశించింది కానక్కరలేదు. గాలిలోకి వదిలినా ప్రసారమే అవుతుంది. ''కమ్యూనికేషన్'' అనే పదానికి ''తెలియజరుచు'' అని వ్యవహారం. ఇందులో ప్రసారం అయ్యే విషయానికీ, ప్రసారం చేసే వ్యక్తికీ, ఎంత ప్రాధాన్యత వుందో, ఆ ప్రసారాన్ని, అందుకొనే వ్యక్తికీ లేక సంఘానికీ అంత ప్రాధాన్యం వుంది.

అచ్చు యంత్రం స్వర్ణయుగానికి నాంది అయితే టెలిఫోన్, టెలిగ్రాఫ్, సినిమా, రేడియో, టెలివిజన్ లాంటి సాధనాలు ఆవిర్భవించడంతో మనం అంతకు పై మెట్టు ప్లాటినం యుగంలో అడుగుపెట్టామనే చెప్పాలి. మానవుల ఆలోచనల్ని, భావాల్ని, ఊహల్ని, ప్రసారం చేసేవి, చేస్తున్నవి, ఈ ప్రసార సాధనాలే అన్న విషయం మనందరకూ తెలిసిందే. భావనైక్యతకూ, జాతి సమైక్యతకూ, అంతర్జాతీయ సమైక్యతకూ, సదవగాహనకూ, భావప్రసారం లాంటి సాధనం మరొకటి లేదంటే అతిశయోక్తి కాదు. ప్రపంచ మానవాళినంతటినీ సమైక్యం చేసేవి ప్రసార సాధనాలు. ఒక్కమాటలో చెప్పాలంటే సర్వ మానవ సౌభాగ్యానికి నిలయాలు. ఈ ప్రపంచంలో ఏది సాధించాలన్నీ సాంకేతిక శాస్త్రీయ పరిజ్ఞానంతో కూడిన ప్రసార సాధనంతో మాత్రమే సాధ్యపడుతుంది.

ఒక సందేశాన్ని దూరప్రాంతాలకు అందించడానికి అనువైన సాధనాల్ని ఎన్నింటినో మనం రూపొందించుకున్నాం. వాటిని వాడుకుంటున్నాం కూడా. వైజ్ఞానిక రంగంలో ప్రగతిని సాధిస్తూ వున్నకొద్దీ ఈ ప్రసార సాధనాల్లో చాలా మార్పులు వస్తున్నాయి. ఇక్కడ మనం ఒక ముఖ్యమైన విషయం మరచి పోకూడదు. ఇవి కేవలం సాధనాలు మాత్రమే. ఈ సందేశాలనూ, భావాలనూ, భాషారూపంలో కానీ, సంకేతాల రూపంలో కానీ, తీర్చిదిద్ది ఈ సాధనాలకు అందించవలసిన బాధ్యత మాత్రం మానవునిదే. మనం వుపయోగించే మాధ్యమాల శక్తికి, అనువుగా ఆ సందేశ గ్రహీతలకు ఆసక్తికరంగా సులభగ్రాహ్యంగా మన సందేశాల్ని తీర్చిదిద్దవలసిన బాధ్యత మన మీద వుంది. ఎన్ని వున్నా మానవుడు లేకపోతే ఏమీ లేదన్నమాట.

ప్రజల విషయాల్ని తిరిగి ప్రజలకు గుర్తుచేసి, వారిలో సహకార యత్నానికి ఉత్తేజం కలిగించడమే ప్రచారం ఉద్దేశం. ఆత్మవిశ్వాసం, వ్యక్తి గౌరవం, సమాజశ్రేయస్సు పెంపొందించడమే ప్రచారం యొక్క ముఖ్యలక్ష్యం. ఈ ప్రచారం ప్రధానంగా మూడు సాధనాలుగా వుంటాయి. 1. ముద్రితం, 2. శ్రవ్యం, 3. దృశ్యం. ఇవన్నీ సాహిత్య లక్ష్యమైన 'విశ్వశ్రేయస్సు'ను కలిగించవలసి వుంటుంది.

1. ముద్రితం :

ముద్రితం అంటే అచ్చువేయబడినవి. అచ్చువేసిన పత్రికలూ, పుస్తకాలూ, కరపత్రాలూ, ముద్రిత విభాగంలోకి వస్తాయి. కాని నిరక్షరాస్యత చాలా ఎక్కువగా వున్న దేశంలో అచ్చు ద్వారా అందించిన సమాచారాన్ని సందేశాన్ని ఎక్కువ మంది చదువుకోలేరు. అందులోని సారాంశాన్ని వారు గ్రహించలేరు. ఇక్కడ మనకు అర్థమైంది ఏమంటే ముద్రితమైనవి కేవలం చదువుకున్న వాళ్ళకు మాత్రమే పనికివస్తాయి.

ఆధునిక సమాజంలో భావప్రకటనకున్న అవకాశాలు అపూర్వం. ప్రజాబాహుళ్య ప్రచార సాధనాల్లో శక్తిమంతమైన రేడియో, టెలివిజన్ కన్నా, సంపూర్ణ భావప్రకటనా రంగంలో ముందున్నవి వార్తాపత్రికలు. అభిప్రాయాలు, భావాలు పరస్పరం మార్పిడి జరిగేటప్పుడే ప్రగతి సాధనకు అవసరమైన సామాజిక చైతన్యం ఏర్పడుతుంది. ప్రజాస్వామ్య ప్రభుత్వ వ్యవస్థకు జీవనాడి ఈ సామాజిక చైతన్యం.

రేడియో టెలివిజన్లు ప్రభుత్వ ప్రసారసాధనాలు. ఇటీవల టెలివిజన్లు ప్రైవేట్ సంస్థలు కూడా నడుపుతున్నాయి. వార్తా పత్రికలు కేవలం ప్రైవేట్ యాజమాన్యంలో నడుస్తున్న ప్రసారసాధనాలు, సామాజికాభివృద్ధే పత్రికల ధ్యేయం.

2. శ్రవ్యం :

శ్రవ్యం అంటే వినడానికి మాత్రమే వనికి వచ్చేది. ఉదాహరణకు రేడియో ప్రసారాలు. శ్రవ్యం అంటే ఏనేది. రేడియో శ్రవ్య సందేశానికి ప్రధాన సాధనం. భారతదేశంలో రేడియో స్టేషన్లు చాలా వున్నాయి. వీటి ద్వారా నూటికి 90 మంది జనాభాకి సందేశం అందించగల అవకాశం వుంది. అయితే రేడియో ప్రసారాలు వినే సంఖ్య చాలా తక్కువగా వుంది. విన్నవారికి కూడా ప్రత్యక్ష సాక్ష్యం లేకపోవడం వల్ల ఆశించిన ప్రయోజనం పూర్తిగా సిద్ధించగల అవకాశం తక్కువగా వుంది.

3. దృశ్యం :

ముద్రిత సాధనాలు చదువుకోవడానికి మాత్రమే వనికివస్తాయి. రేడియో ప్రసారాలు వినడానికి మాత్రమే వుపయోగపడతాయి. దృశ్యసాధనాలు వినడానికీ, చూడడానికీ రెండింటికీ వుపయోగపడతాయి. సాహిత్య పరంగా కూడా నాటకమే పరమావధి కదా! అందువల్ల ప్రజలకు దృశ్యసాధనాలు ఎక్కువగా వుపయోగపడుతున్నాయి. దృశ్యసాధనాలు అంటే చూడడానికి వీలుపడేవి. ఉదా॥ టి.వి., సినిమా, ఎగ్జిబిషన్లు, ఇంటర్‌నెట్ మొదలైనవి.

2. సమాచార ప్రసార సాధనాలు – భాష :

ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా ప్రసార సాధనాలు వుంటాయి. ప్రజల ఆలోచనలు, అభిప్రాయాలు, ఆశయాలు. ఒకటేమిటి జీవన స్థితిగతులు మొదలైనవన్నీ వీటి ద్వారానే ప్రభుత్వానికి చేరుతాయి. ఇదేవిధంగా ప్రభుత్వ విధానాలు కూడా ప్రజలకు తెలుస్తాయి. అంతేకాకుండా ఈ ప్రసార సాధనాలు సమాజంపై తిరుగులేని ఆధిపత్యాన్ని కూడా కలిగి వుంటాయి. ఇవి ప్రతీ విషయాన్ని ప్రజల ముందుంచి వారిని చైతన్యవంతులుగా చేస్తాయి. ఇవి సమాజానికి ప్రతిబింబంలా వుంటాయి. ప్రజాభిప్రాయాన్ని సంఘటిత పర్చి ప్రజల మేలు కోసం మరల ప్రజలకు తెలియజేస్తాయి. కాబట్టి ప్రసార సాధనాలు నూటికి నూరుపాళ్ళు ప్రజల భాషలో వుండాలి. అప్పుడే ప్రసార సాధనాలు ప్రజల దగ్గరకు వెళతాయి. ప్రజలకు మేలు జరుగుతుంది. నేడు ప్రసార సాధనాల్లో పత్రికలు, రేడియో, దూరదర్శన్, ఇంటర్నెట్, సమాజంపై ఎక్కువ ప్రభావాన్ని చూపుతున్నాయి.

రేడియో, దూరదర్శన్ ఏ ఒక్క వర్గాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రసారం చేసేవి కావు. శ్రోతలు కూడా ఒక వయః పరిమితికీ ఒక అభిరుచికీ ఒక గ్రహణ శక్తికీ సంబంధించిన వారు కారు. శ్రోతల్లో అన్ని తరగతుల వారూ వున్నారు. వారు నియంత్రిత శ్రోతలు కారు. పూర్తి స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు కలిగిన వారు. అంచేత ప్రపంగాలు వాళ్ళందరికీ ఆసక్తిదాయకంగానూ, ఆకర్షణీయంగానూ, ఆనందాన్ని కలిగించే విధంగానూ వుండాలి. రచయితలు ఈ విషయాల్ని తమ దృష్టిలో వుంచుకొని రచనలు చేయడం ఎంతైనా అవసరం.

భాష విషయంలో ప్రసార సాధనాల్లో ఎక్కువ భేదాభిప్రాయానికి అవకాశం లేదు. ఇవి వాచక ప్రధానమైనవి. అంచేత మన వ్యక్తిగత సంభాషణల్లో మనం వాడే శిష్టవ్యావహారిక భాషే, ఈ ప్రక్రియకు కూడా అనువైన భాష అయి వుంటుంది. అలాంటి భాషను వుపయోగించినప్పుడే వక్తకూ, శ్రోతకూ మధ్య అత్యంత సాన్నిహిత్యం ఏర్పడుతుంది. అయితే ఇందులో కూడా సమస్యలు వుంటాయి. ఉదాహరణకు మాండలిక పదప్రయోగం. వైజ్ఞానిక విషయాల్ని గూర్చి చెప్పేటప్పుడు శాస్త్ర పారిభాషిక పదప్రయోగం లాంటి పారిభాషిక పదాలు అన్యభాషల నుండి భాషాంతరీకరణ చేయడం వల్ల కొన్ని ఇబ్బందులు ఎదురవుతాయి. ఉదాహరణకు బాలురకు, నిరక్షరాస్యులకు, నవీన అక్షరాస్యులకు, గ్రామీణులకు అందించే ప్రసంగాలు కూడా వుంటాయి. కాబట్టి ఆధునిక ప్రచార సమాచార మాధ్యమాలలోని భాష సుందరంగా, సులభంగా, సరళంగా అందరికీ అర్థమయ్యే విధంగా వుండాలి.

3. రేడియో మాధ్యమం – ఆవిర్భావ వికాసాలు :

విజ్ఞాన ప్రచార సాధనాలైన పుస్తకాలు, పత్రికలు, రేడియో, టెలివిజన్, ఇంటర్నెట్, వీడియో, సినిమా మొదలైన వాటిలో రేడియో పాత్ర శ్లాఘనీయమైంది. సమాజంలో ఎక్కువ మందికి అందుబాటులో వున్నది రేడియో. రేడియో అశేష ప్రజానీకపు ఆదరణ అభిమానాల్ని అందుకొంది. రేడియో ప్రసారాల వల్ల వ్యక్తిలో జ్ఞానం పెరుగుతుంది. వివేచనాశక్తి, విషయజ్ఞత అభివృద్ధి అవుతుంది. ఎలాగూ ప్రసారాల్లో వినోదం ఒక భాగంగా వుంటూనే వుంటుంది. అంచేత వ్యక్తి అభ్యున్నతితో పాటు తదనుగుణంగా జాతి కూడా అభివృద్ధి చెందడానికి వీలుగా వుంటుంది.

నేడు ప్రపంచ ప్రజలందరికీ అందుబాటులో వున్న ఏకైక సామాచార వ్యవస్థ రేడియో. రేడియో తరంగాలు సర్వవ్యాపితంగా గాలిలో విడదీయరానంతగా కలిసిపోయి ప్రజల్లో లీనమైనాయి. రేడియోలో వక్తకు ఎదురుగా శ్రోతలుండరు. ప్రసారమయ్యే ధ్వని ఒక్కటే ఈ సాధనానికి పరమ ఆధారం. శ్రోతల ఎదుట వక్త, హస్తవిన్యాసాదికాల వల్ల ప్రకటించే అదనపు భావ వ్యక్తీకరణ రేడియో ప్రసారంలో లేదు. అంచేత రేడియోలో ప్రసారానికి రచన చేసే వ్యక్తి సహృదయ శ్రోతల్లో పరకాయ ప్రవేశం చేసి, వారి అనుభవాలు అనుభూతులు, అనుభవాలు, తెలుసుకొని ప్రసారాలు సిద్ధం చేయాలి. అనుకున్న లక్ష్యానికి అనుగుణంగా శ్రోతకు రచయితకు మధ్య భాగస్వామ్యం నాలుగు కాలాలపాటు సమపాళ్ళలో వర్ధిల్లినప్పుడే ప్రసార ప్రయోజనం సిద్ధిస్తుంది. భాషలో ముఖ్యభాగాలైన ఉచ్చారణలోని ఊపూ, ఒడుపూ, వొక్కూ, టిక్కూ, విరుపు, విరామం ఇతర స్వరభేదాలు రేడియో ప్రసారంలో సులువుగా సాధించవచ్చు. రేడియోలో శ్రోతల అంతస్తులకు అనువైనశైలిని వాడినప్పుడే దాని ప్రయోజనం పరిపూర్ణంగా నెరవేరుతుంది.

రేడియోలో ఒక విషయాన్ని మనం చెప్పేటప్పుడు చాలా జాగ్రత్తలు తీసుకోవాలి. రేడియోలో వచ్చే కార్యక్రమాలు శ్రోతను ఆకట్టుకొనే విధంగా వుండాలి. చెప్పదలచుకున్న విషయం ఎలాంటిదైన ఫరవాలేదు కానీ వినసొంపుగా వుండాలి. ఆకర్షణీయంగా వుండాలి. ఒక విషయాన్ని రాసేటప్పుడు శ్రోతలు మన ముందు వున్నట్లే భావించి రాయాలి. అప్పుడే ఆ ప్రోగ్రామ్స్ విజయవంతం అవుతాయి. రేడియో ఉపన్యాసంలో చిన్న చిన్న వాక్యాలు వుండాలి. రేడియో భాష సామాన్య జనాలకు సహితం అర్థమయ్యే విధంగా వుండాలి. ఇది వుండాలి అది వుండకూడదని ఆంక్షలు ఏమీ లేవు. అన్ని రకాల రీతుల్ని మనం వుపయోగించుకోగల అద్భుతమైన శక్తి రేడియోకి వుంది.

పలికే మాట తీరులో కూడా సహజంగా, నిదానంగా, నిబ్బరంగా, వినిపిస్తే వినేవాళ్ళు మెచ్చుకుంటారు. ఆనందిస్తారు కూడా. ఎవరో తరుముకొని వస్తున్నట్లు గబగబా, తొందర తొందరగా చదివితే శ్రోతలకు అర్థంకాక అయోమయంగా వుంటుంది. మనం రేడియోలో మాట్లాడేప్పుడు ఎక్కడ విరామం అవసరమో, అక్కడ కొంచెం ఆగితే, వినేవాళ్ళకు అర్థం స్పష్టమౌతుంది. చేతులతోనూ, ముఖభంగిమలతోనూ మాటలకు సహాయం చేసే అవకాశం రేడియోకు లేదు. బహిరంగ సభలో ఉపన్యసించే వక్తకు ఈ అవకాశం వుంది. కాని రేడియోలో ప్రసంగించేటప్పుడు స్వరంలో హెచ్చుతగ్గుల వల్ల ఈ మాటలకు ఈ శక్తి వస్తుంది. వివిధ రంగాల్లో విలసిల్లే ప్రగతిని ప్రతిబింబించే నిలువుటద్దం రేడియోగా అభివర్ణించవచ్చు.

దేశ ప్రణాళికా కార్యక్రమాల్ని అమలుపరచడంలో శక్తియుక్తులు ప్రదర్శించి, దేశ భవితవ్యానికి సహకరించి, విజ్ఞానాన్ని ప్రచారం చేయడంలో రేడియో బలీయమైన పాత్ర నిర్వహిస్తున్నది. రేడియో వ్యవస్థ 1920లో యూఎస్‌లో ఆవిర్భవించింది. ''మార్కోనీ'' రేడియోను కనుక్కొన్నాడు. ''అలెగ్జాండర్ గ్రాహంబెల్'' టెలిఫోన్ కనిపెట్టాడు. రేడియో, టెలివిజన్‌లు రాకతో సమాచార రంగంలో అనేక మార్పులు వచ్చాయి. కాలాన్ని, దూరాన్ని, అధిగమించి సామాజికంగా మనుషుల్ని దగ్గర చేసే సమాచారం వేగంగా పొందగలిగే అవకాశాలు ఏర్పడ్డాయి.

విజ్ఞాన, వినోద, వికాసాల్ని అందించే అద్భుతమైన సమాచార సాధనం రేడియో, భారతదేశంలో తొలి రేడియో ప్రసారం 1923 జూన్‌లో బొంబాయిలో ''రేడియో క్లబ్ ఆఫ్ బోంబే'' ప్రారంభించింది. 1923 నవంబర్‌లో ''కలకత్తా రేడియో క్లబ్'' తన కార్యక్రమాల్ని విజయవంతంగా ప్రసారం చేసింది. 1924 మే 16వ తేదీన ''మద్రాస్ ప్రెసిడెన్సీ క్లబ్'' ఏర్పడింది. ఈ క్లబ్ 1924 జూలై 31వ తేదీన ప్రసార సర్వీసును ప్రారంభించింది.

1927 జూలై 23వ తేదీన ''ఇండియన్ బ్రాడ్ కాస్టింగ్ కంపెనీ లిమిటెడ్'' అనే పేరుతో ఒక ప్రైవేట్ సంస్థ రేడియో ప్రోగ్రామ్స్ ప్రసారం చేసింది. ప్రభుత్వ అంగీకారంతో బొంబాయిలోనూ, కలకత్తాలోనూ ప్రసారాన్ని మొదలు పెట్టింది. బొంబాయి రేడియో కేంద్రానికి అప్పటి వైస్రాయ్ ఆఫ్ ఇండియా లార్డ్ ఇర్విన్ ప్రారంభోత్సవం చేశాడు. ఆర్థిక కారణాల వల్ల ఈ కంపెనీ 1930 నాటికి మూత పడింది.

రేడియో కార్యక్రమ ప్రసారాల పట్ల ప్రజల్లో కలిగిన చైతన్యాన్ని పరిగణలోనికి తీసుకుని బ్రిటిష్ ప్రభుత్వం 1930 ఏప్రిల్ 1వ తేదీన డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఇండస్ట్రీస్ మరియు లేబర్ శాఖ కింద ఇండియన్ స్టేట్ బ్రాడ్ కాస్టింగ్ సర్వీసును ప్రయోగాత్మకంగా చేపట్టింది. రేడియో ప్రసారాల వల్ల వుపయోగాల్ని తెలుసుకున్న ప్రభుత్వం 1934లో ఆర్థిక మనరుల కేటాయింపు కూడా చేసింది. అప్పట్లో పి.జి.ఎడ్మండ్స్ ఈ వ్యవహారాలు చూశాడు. బొంబాయి, కలకత్తా, ఢిల్లీ, మద్రాస్, బెంగుళూరుల్లోనూ రేడియో స్టేషన్లను ప్రారంభించాలనీ తలచారు. ఇందులో భాగంగానే 1935 మార్చిలో ''కంట్రోలర్ ఆఫ్ బ్రాడ్ కాస్టింగ్''గా నియామకం కూడా జరిగింది. ఇండియాలో తొలి ''కంట్రోలర్ ఆఫ్ బ్రాడ్ కాస్టింగ్'' గా లిమోనెన్ ఫీల్డ్‌ను 1935 ఆగస్టు 30వ తేదీన బ్రిటిష్ ప్రభుత్వం నియమించింది. 1936 జనవరి 19వ తేదీన మొట్టమొదటి సారిగా రేడియోలో వార్తల ప్రసారం ప్రారంభమైంది. దీనితో భారతదేశంలో రేడియో ప్రసారాలకు ఒక వూపు వచ్చింది. రేడియో సామాన్య ప్రజలకు దగ్గరైంది.

1936 జూన్ 8వ తేదీన ''ఇండియన్ స్టేట్ బ్రాడ్ కాస్టింగ్ సర్వీసు''కు 'ఆలిండియా రేడియో' అని పేరు పెట్టారు. 1937లో 'సెంట్రల్ న్యూస్ ఆర్గనైజేషన్' వ్యవహారంలోకి వచ్చింది. 1937 నవంబర్‌లోనే 'ఆలిండియా రేడియో' 'డిపార్ట్‌మెంట్ ఆఫ్ కమ్యూనికేషన్స్ శాఖ' ఆధ్వర్యంలోకి వచ్చింది. దేశంలోని బ్రాడ్‌కాస్టింగ్ వ్యవస్థ విదేశీ సర్వీసుకు 1939 అక్టోబరులో బీజం వేసింది.

రెండో ప్రపంచ యుద్ధంలో రేడియో ప్రసారాల్లో విభిన్న వర్గాల శ్రోతల్ని, దేశాల్ని ఉద్దేశించి వైవిధ్యభరితమైన కార్యక్రమాలు చోటుచేసుకున్నాయి. ఏ.ఎస్.బోభారి అప్పటి బ్రాడ్ కాస్టింగ్ వ్యవస్థకు డైరెక్టర్ జనరల్‌గా పనిచేశాడు. ఆలిండియా రేడియో వ్యవహారాలు మోసేశాఖ పేరు 1946 ఫిబ్రవరికి 'డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ అండ్ ఆర్ట్స్'గా మార్చారు. 1946 సెప్టెంబర్ 10 నుండి ఆ శాఖను 'డిపార్ట్‌మెంటు ఆఫ్ ఇన్ఫర్మేషన్ అండ్ బ్రాడ్ కాస్టింగ్'గా వ్యవహరించడం ప్రారంభమైంది.

1947 దేశవిభజనలో అప్పటికే వున్న రేడియో స్టేషన్లలో ఢిల్లీ, బొంబాయి, కలకత్తా, మద్రాస్, తిరుచునాపల్లి, లక్నో, భారతదేశానికి వచ్చాయి. మిగిలిన పెషావర్, లాహోర్, ఢాకా రేడియో కేంద్రాలు పాకిస్థాన్‌లోనికి వెళ్ళాయి.

స్వాతంత్ర్యానంతరం భారతదేశంలో సర్దార్ వల్లభాయ్‌పటేల్ రేడియో వ్యవస్థకు కొత్త ఊపిరి పోశారు. స్వాతంత్ర్యానంతరం వున్న పదకొండు రేడియో స్టేషన్లు పంచవర్ష ప్రణాళికా కాలంలో 25 రేడియో స్టేషన్లుగా మారాయి. తొమ్మిదవ పంచవర్ష ప్రణాళిక కాలానికి 185కి చేరుకున్నాయి. ప్రస్తుతం భారతదేశంలో రేడియో స్టేషన్లు చాలా వున్నాయి. నూటికి నూరు శాతం రేడియో కార్యక్రమాలు ప్రజలకు అందుబాటులో వున్నాయి.

రేడియో ప్రసారాల్లో చెప్పుకోదగ్గది 'వివిధ భారతి'. వివిధ భారతి అనే సర్వీసు ఎంతోమంది ప్రధానంగా 1957 అక్టోబర్ 3వ తేదీన ప్రారంభమైంది. అంతవరకు భారతదేశంలో రేడియో సిలోన్ కార్యక్రమాలపై ప్రజలకు వున్న అభిమానాన్ని క్రమక్రమంగా 'వివిధ భారతి' తనవైపు తిప్పుకుంది. 1967 నవంబర్ 1వ తేదీ నుంచి 'వివిధ భారతి'లో వాణిజ్య ప్రకటనలకు శ్రీకారం చుట్టారు. 1982లో నేషన్ నెట్‌వర్క్‌లోనూ 1985లో ప్రైమరీ ఛానల్స్‌లోను కూడా వాణిజ్య ప్రసారాలు ప్రారంభమయ్యాయి.

నేడు రేడియోలో అనేక నూతన కార్యక్రమాలు చోటుచేసుకుంటున్నాయి. కర్ణాటక, హిందూస్థాన్, లలితసంగీతం, జానపద, పాశ్చాత్య, గిరిజన సంగీతం, ప్రసంగాలు, నాటికలు, నాటకాలు, కథలు, చర్చలు, అభిప్రాయవేదికలు, క్విజ్ కార్యక్రమాలు రేడియో నివేదికలు, వైద్యం, విద్య, వ్యవసాయం, గ్రామీణ, స్త్రీల, పిల్లల, కార్మికుల కార్యక్రమాలు, క్రీడల కార్యక్రమాలు, యువజనులకు, వృద్ధులకు సంబంధించిన అనేక కార్యక్రమాలు సినిమా పాటలు .... ఇలాంటివి ఎన్నో కార్యక్రమాలు, ఎంతో వైవిధ్యంతో రేడియోలో ప్రసారమవుతున్నాయి.

ఆంధ్రప్రదేశ్‌లో రేడియో ప్రసారాలు :

మొదటగా ఆంధ్రప్రదేశ్‌లో రేడియో ప్రసారాలు హైదరాబాద్ నుంచి ప్రారంభమయ్యాయి. మహబూబ్ ఆలీ అనే ఆయన హైదరాబాద్ చిరాగలీ లేన్‌లో 1933లో ప్రైవేటు రేడియో కేంద్రం ప్రారంభించాడు. అయితే ఈ కార్యక్రమాలు హైదరాబాద్‌కు మాత్రమే పరిమితంగా వుండేవి. 1935 ఫిబ్రవరి 3వ తేదీన నిజాం నవాబు దానిని తన స్వాధీనంలోకి తెచ్చుకున్నాడు సరూర్ నగర్ ప్రాంతంలో రేడియో కేంద్రం పనిచేస్తూ వుండేది. తర్వాత ఖైరతాబాద్ రైల్వేస్టేషన్ దగ్గర ఓ భవనంలోకి మారింది. ఫజ్లల్‌రెహమాన్, అక్బర్ ఆలీఖాన్ అనే అధికారులిద్దరినీ రేడియో కేంద్ర నిర్వహణలో శిక్షణ నిమిత్తం లండన్ పంపించి వారు తిరిగి వచ్చిన తర్వాత దక్కన్ రేడియో పేరుతో 1939 జూలై నుండి నిజాం నవాబు రేడియో కేంద్రాన్ని అభివృద్ధి పరిచారు. 1940లో నిజాం పరిధుల్లోనే వుండిన ఔరంగాబాద్‌లో మరో రేడియో కేంద్రం స్థాపించారు.

ఉమ్మడి మద్రాస్ రాష్ట్రంలో తెలుగు కార్యక్రమాలు మద్రాసు నుండి వినిపించేవి. 1948 డిసెంబరు 1వ తేదీన ఆకాశవాణి విజయవాడ కేంద్ర స్థాపనతో తెలుగుదేశంలో తెలుగు కార్యక్రమాల ప్రసారం ప్రారంభమయింది. 1950 ఏప్రిల్ 1వ తేదీ నుంచి హైదరాబాద్‌లోని డక్కన్ రేడియో ఆలిండియా రేడియో ఆధ్వర్యంలోకి వచ్చింది. 1955లో నిజాం ప్రభుత్వం భారత ప్రభుత్వ ఆధీనంలోకి వచ్చింది. 1954లో మద్రాసు నుంచి తెలుగులో ప్రాంతీయ వార్తలు ప్రారంభమయ్యాయి. 1956లో తెలుగు వార్తలు ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం నుంచి ప్రసారమయ్యాయి.

రేడియో ప్రసారాల్లో ప్రధాన అంశాలు :

రేడియో ప్రసారాల్లో ప్రధాన అంశాలు మూడు : 1. వార్తాప్రసారాలు, 2. వివిధ భారతి ప్రసారాలు, 3. సాంస్కృతిక ప్రసారాలు.

1. వార్తా ప్రసారాలు :

వార్తా ప్రసారాలు (న్యూస్ సర్వీసెస్ డివిజన్) ఆకాశవాణి ప్రధాన అంశం. వార్తలు ప్రసారం చేయడం దాని ప్రధాన బాధ్యత కూడా. ఆకాశవాణి మొత్తం కార్యకలాపాల్లో 25 శాతం వరకు వార్తలు, వార్తల సంబంధమైన కార్యక్రమాలే వుంటాయి. అవి ఈ వార్తా సర్వీసుల విభాగం నుంచి వస్తాయి. దేశంలోని అన్ని జిల్లాల్లోనూ, జిల్లాలోని ముఖ్య పట్టణాల్లోనూ తమ స్వంత విలేఖరులున్నారు. ప్రపంచంలోని అన్ని ఖండాల్లోనూ, ముఖ్య నగరాల్లోనూ వీరి ప్రతినిధులున్నారు.

ఈ విభాగం వార్తల్ని న్యూస్‌రీల్స్, స్పాట్‌లైట్, కరెంట్ అఫైర్స్, పేరుతో వార్తా విశ్లేషణ, చర్చ, సంభాషణా కార్యక్రమాల్ని రూపొందించి దేశవ్యాప్తంగా ప్రసారం చేస్తుంది. దేశ ప్రజలందరిని దేశ అభివృద్ధిలో భాగస్వాములుగా విధాన నిర్ణయాల్లో ప్రాతినిధ్యం వహించే ఆకాశవాణి వార్తా విభాగం ప్రధాన పాత్ర వహిస్తుంది.

2. వివిధ భారతి కార్యక్రమాలు :

రేడియో అభివృద్ధికి సంపోలైకై నియమించిన చాందా కమిటీ 1966లో తన నివేదికలో వ్యాపార ప్రకటనల్ని వ్యాపార కార్యక్రమాల్ని, ప్రత్యేక ఛానల్‌పై ప్రసారం చేయవచ్చునని సూచించడంతో 1967లో 'వివిధ భారతి' ప్రారంభించబడింది.

చాందా కమిటీ వ్యాపార ఛానల్ సూచనతోపాటు దానికి గల కారణాల్ని వ్యాపార కార్యక్రమాలకు నియంత్రణకు చట్టబద్ధతను కూడా సూచించింది. వివిధ భారతి ప్రసారాలు రేడియోలో ప్రవేశపెట్టడానికి కారణాలు.

★ రేడియో మాధ్యమానికి ప్రధానంగా ప్రాంతీయ కార్యక్రమాలకు ఆదరవు పెరుగులు పెంపొందించుకోవడానికి.

★ పెరుగుతున్న ప్రసార కార్యక్రమాల డిమాండును తీర్చడానికి. ప్రధానంగా వ్యవసాయ, పారిశ్రామిక, వినోద కార్యక్రమాల్ని రూపొందించడానికి

★ వినియోగదారులకు వినియోగ వస్తువుల సమాచారాన్ని అందించడానికి

★ వినియోగ వస్తువుల ఉత్పత్తిదారుల మధ్య ఆరోగ్యకరమైన పోటీని పెంపొందించడానికి.

3. సాంస్కృతిక కార్యక్రమాలు :

ఇందులో శాస్త్రీయ సంగీతం, జానపద సంగీతం, లైట్‌మ్యూజిక్, సినిమాపాటలు, పాశ్చాత్య సంగీతం వెంటదలైన ఎన్నో సాంస్కృతిక కార్యక్రమాలు రేడియోలో చోటుచేసుకున్నాయి.

శ్రోతల అభిప్రాయాల పరిశోధన :

ఆకాశవాణి అంశాల్లో మరో ముఖ్యమైన అంశం శ్రోతల అభిప్రాయాల పరిశోధన. ఇది మంచి పోగ్రాం. ఈ కార్యక్రమాల రూపకల్పనలో అనేక నూతన విషయాల్ని చొప్పిస్తూ, ప్రజల ముందు వుంచుతుంది. దీనివల్ల ప్రజల్లో చైతన్యం వస్తుంది. ఎవరైనా ఆకాశవాణి కార్యక్రమాలపై ఆయా రేడియో కేంద్రాలకు లేఖల ద్వారా తమ అభిప్రాయాల్ని తెలియపర్చవచ్చు. ఏ విషయం మీదనైనా ప్రేక్షకులు స్పందించి విపులంగా చర్చించవచ్చు. ఈ పరిశోధన చేయడానికి ఆకాశవాణి వివిధ కేంద్రాల్లో ప్రత్యేక విభాగాల్ని కూడా ఏర్పాటు చేసింది. అంతేకాక వివిధ కార్యక్రమాలపై శ్రోతల స్పందనను అమూల్యమైన అభిప్రాయాల్ని తెలుసుకోవడానికి సర్వేలు నిర్వహిస్తుంది. ఆకాశవాణి ప్రసారం చేసిన ప్రచారంలో ఇది ప్రయోగాత్మక మైంది, విలువైంది. ప్రయోజనాత్మక మైంది కూడా.

రేడియో – భాష :

రేడియో ప్రసంగంలో గ్రాంధిక శైలికి అవకాశం లేదు. అందుకే 'స్పోకెన్ వర్డ్' ప్రోగ్రాంలో ప్రసంగాన్ని చేర్చారు. మామూలుగా మనం వాడుకొనే మాటలనే రేడియో ప్రసంగాల్లో వుపయోగిస్తే సహజంగా వుంటుంది. మీదుమిక్కిలి ప్రజలకు అర్థమవుతుంది. తమ పాండిత్య ప్రకర్షను ప్రదర్శించే పండిత భిషక్కుల భాషాభేషజం రేడియో ప్రసంగాలకు పనికిరాదు. ఎంతక్లిష్టమైన అంశం అయినప్పటికీ అందరికీ అర్థమయ్యేట్టు చెప్పాలి. సులభంగా, సరళంగా, తేలికైన పదాలతోనే బరువైన విషయాల్ని చాలా చక్కగా వివరించాలి. ముఖ్యంగా మన ఉపన్యాసం ఎవరి కోసం ఉద్దేశించిందో గుర్తుంచుకోవాలి. పాఠశాల విద్యార్థులా, కార్మికులా, రైతులా, విజ్ఞానశాస్త్ర విషయాభిమానులా, సాహితీ ప్రియులా, ఆలోచనాపరులైన మేధావులా .... ఎవరిని ఉద్దేశించి ప్రసంగిస్తున్నాం అనేది ముందుగా మనం ఒక అవగాహనకి రావాలి. అప్పుడే అది మంచి ఉపన్యాసం అవుతుంది. 'నీరుకొలది తామర' అన్నట్లు వినేవాళ్ల తాహత్తును బట్టి మనం చేయదలచిన ప్రసంగంలో భాషను

వాడాలి. అంతేకాని భాషమీద పట్టువుందని అర్థంకాని భాషలో ఉపన్యాసం వుండకూడదు. ఇంతకీ చెప్పవచ్చే విషయం ఏమంటే రేడియో ఉపన్యాసాలు ప్రజల భాషలో వ్యావహారిక భాషలో వుండాలి.

ఆకాశవాణి, పత్రికలు, సినిమాలు వ్యావహారిక భాషా వ్యాప్తికి ఎంతగానో సేవచేస్తున్నాయి. వ్యావహారిక భాషను గూర్చి చెపుతూ ఒక వ్యక్తి ఇలా అన్నాడు. ''బ్రతికున్న వాళ్ళు మాట్లాడేది వ్యావహారికం, ప్రాణంలేని వాళ్ళు రాసేది గ్రాంథికం''. అవసరమైనప్పుడు ఇతర భాషలకు సంబంధించిన పదజాలాన్ని తీసుకొని మన భాషకు అనుగుణంగా మార్చుకోవాలి. అన్ని రకాల భావాలనూ, అనుభవాలనూ, ఆలోచనలనూ, ఆవేశాలనూ, ఆశయాలనూ, ఆదర్శాలనూ ప్రకటించగల శక్తి సామర్థ్యాలు వ్యావహారిక భాషకు వున్నాయి.

వ్యావహారిక భాషలో కూడా కొన్ని అంతరాలు లేకపోలేదు. బొమ్మరిల్లు కార్యక్రమంలో పాల్గొనేటప్పుడు విడిమాటలకు, సాహితీ స్రవంతి, ధ్వని లాంటి కార్యక్రమాల్లో వక్తలు ప్రయోగించే పదాలకూ చాలా వ్యత్యాసం కన్పిస్తుంది. విషయానికి అనుగుణంగా భాష వుండాలి. రస సిద్ధాంతానికి సంబంధమైన విషయాన్ని గూర్చి మాటలాడేటప్పుడు విభావ, అనుభావ, సంచార భావాలూ, రసం, రసాభాసం లాంటి పదాలు వస్తాయి. పరమాణుశాస్త్రాన్ని వివరించే ప్రసంగంలో ఎలక్ట్రాన్, ప్రోటాన్, న్యూట్రాన్ లాంటి మాటలు తప్పవు. శాస్త్రీయ విషయాలకి సంబంధించిన ప్రసంగాల్లో వాటికి సంబంధించిన పడికట్టు పదాలు వాడకతప్పదు. బాలల కార్యక్రమాల్లో వాడే వ్యావహారికం శాస్త్రీయ విషయాల్ని వివరించడానికి పనికిరాదు.

రేడియోలో వచ్చే భాష విషయంలో చాలా మెళకువలు చూపించాలి. భాష, శైలి, వాక్య నిర్మాణం మొదలైన వాటి విషయంలో చాలా శ్రద్ధ తీసుకోవాలి.

మధ్యాంధ్ర, ఉత్తరాంధ్ర, రాయలసీమ, తెలంగాణా ప్రాంతాల్లో భిన్నమైన మాండలికాల్ని వాడుతారు. ప్రసారంలో అందించే భావనకూ, శ్రోత అవగాహనకూ మధ్యగల పొరలు తగ్గడానికి మాండలికాల ప్రయోగాలు ఎక్కువ చేసినప్పుడు శ్రోతలో ఆసక్తి పెరిగి శ్రద్ధగా, వినడానికి ఇష్టపడతాడు. ఆయా ప్రాంతాల్లోని మాండలికభాషను వాడితే శ్రోతలకు తేలికగా అర్థమవుతుంది.

శ్రోతలు దైనందిన జీవితంలో వాడే పదాలుగాక సాంకేతికమైన కొత్తపదాలు వస్తే వాటి వివరణ వెంటనే వుండాలి. ఈ విషయంలో రేడియో రచయిత చాలా జాగ్రత్తగా వుండాలి. శైలి భావప్రసారానికి, వీలైనదిగా వుండాలి. శ్రోత విని ఆనందిస్తున్నట్లుగా, అనుభూతి చెందుతున్నట్లుగా వుండాలి.

రేడియోలో వాక్యరచన తక్కువ పదాల్లో వుండాలి. అప్పుడు అందరికీ అన్ని వర్గాల ప్రజలకు అర్థమవుతుంది. దీర్ఘ సంస్కృత సమాసాలతో వున్న వాక్యాలు రేడియోలో అనవసరంగా వాడకూడదు. క్లిష్టవాక్యాలు, మిశ్రమ వాక్యాలు శ్రోతలకు అర్థం కావు. తెలుగుభాషలో కర్ర్తర్థక ప్రయోగాలు వాడడం సంప్రదాయం.

ఉదా॥ 'సోనా' మంచి వంగడం.

'నేపియర్ బజ్రా' పశుగ్రాసానికి మంచిది.

సోనా మంచి వంగడం అనబడును లాంటి కర్మణి ప్రయోగాలు శ్రోతకు వినసొంపుగా వుండవు.

ప్రతి సంవత్సరం ఆకాశవాణి వారు జాతీయస్థాయిలో నిర్వహించే సర్వభాషా కవిసమ్మేళనాలూ, రేడియో సంగీత సమ్మేళనాలూ, అఖిలభారత నాటక కార్యక్రమాల్లో తెలుగు కవులకు, కళాకారులకు, రచయితలకు నటులకు సరైన ప్రాతినిధ్యం లభిస్తుంది.

ఆకాశవాణి వార్షిక పురస్కారాల్ని ఏర్పాటు చేసి, రేడియో నాటకం, డాక్యుమెంటరీ, సృజనాత్మక రూపకం, కుటుంబ సంక్షేమం, వ్యవసాయ కార్యక్రమం, యువవాణి కార్యక్రమం, బృందగానాలు, జాతీయ సమైక్యతా కార్యక్రమం మొదలైన క్యాటగిరిల్లో ఆకాశవాణి కేంద్రాల నుండి ఎంట్రీల్ని పోటీలకు ఆహ్వానించి, ఉత్తమంగా ఎంపికైన కార్యక్రమాలకు బహుమతుల్ని అందజేస్తుంది.

1987 నుండి ఉత్తమ వాణిజ్య విభాగకేంద్రం నిర్వహణకు కూడా పురస్కారాలిస్తుంది. ఆకాశవాణి విజయవాడ, హైదరాబాద్ కేంద్రాలకు చెందిన రేడియో ఉద్యోగులైన కళాకారులు పలుమార్లు ఈ వార్షిక పోటీల్లో ఉత్తమ కార్యక్రమాల రూపకల్పనకు బహుమతులందుకున్నారు.

సాహిత్య, సంగీత, నాటక కళారంగాలకు చెందిన ప్రముఖులెందరో ఆకాశవాణిలో వివిధ స్థాయిలో ఉద్యోగులుగా పనిచేసిన, చేస్తున్న వారున్నారు. తెలుగు సాహిత్య సాంస్కృతికరంగాల్లో సంగీత ప్రపంచంలో ప్రముఖులైనవారు ఎందరో వున్నారు. పింగళి లక్ష్మీకాంతం, దేవులపల్లి కృష్ణశాస్త్రి, కేవీమంతుల సరసింహాశాస్త్రి, బుచ్చిబాబు, గోపీచంద్, జలసూత్రం రుక్మిణీనాథశాస్త్రి, శంకరం మంచి సత్యం, దాశరథి కృష్ణమాచార్యులు, జి.వి.కృష్ణారావు, బాలాంత్రపు రజనీకాంతారావు, శ్రీ వాత్సవ, ఆచంట జానకీరాం, వేలూరి సహజానంద, అయ్యగారి వీరభద్రరావు, ఉష్మశ్రీ, ఇంద్రగంటి శ్రీకాంతశర్మ, శ్రీమతి తెన్నేటి హేమలత, శ్రీమతి తురగా జానకీరాణి, రావూరి భరద్వాజ, స్థానం నరసింహారావు, బండారుకళింగేశ్వరరావు, ప్రయాగ నరసింహాశాస్త్రి, ముత్తి వీరభద్రరావు, శ్రీగోపాల్, న్యాపతి రాఘవరావు, ఏడిద కామేశ్వరరావు, గొల్లపూడి మారుతీరావు,

చిరంజీవి, శ్రీమతి శారదా శ్రీనివాసన్, మంగళంపల్లి బాలమురళీకృష్ణ, ఓలేటి వేంకటేశ్వర్లు, శ్రీరంగం గోపాలరత్నం, ఎన్.సి.హెచ్. జగన్నాధాచార్యులు, కృష్ణమాచార్యులు, ఆన్నవరపు రామస్వామి, దండమూడి రామమోహనరావు, ఎల్లా వేంకటేశ్వరరావు, ప్రపంచం సీతారాం, ఎన్నెస్ శ్రీనివాసన్, పాలగుమ్మి విశ్వనాథం, వింజమూరి సీత మొదలైన వారందరూ ఆకాశవాణి ఉద్యోగులుగా, రేడియో కార్యక్రమాల రూపకల్పనలో తమ సృజనాత్మక ప్రతిభను చూపి, ప్రసార విజయాలకు కృషి చేసినవారే. కార్యక్రమ నిర్వహణాధికారులుగా, సాంకేతిక ఉద్యోగులుగా, అడ్మినిస్ట్రేటివ్ ఉద్యోగులుగా వందలాది మంది కలిసికట్టుగా నిరంతరం చేసే శ్రమ, పరిశ్రమ మేధ్యంగా లక్షలాది శ్రోతలకు అనునిత్యం అందించే రేడియో కార్యక్రమాలు ఎందరో కళాకారుల సహకారంతో రూపొంది ప్రసారమవుతున్నాయి.

సామాజిక సేవలో ఆకాశవాణి :

తమ పని పాటలకు అవరోధం కలిగించకుండా సమాచారాన్ని వినోదవిజ్ఞాన వికాసాల్ని శ్రవణానందంగా అందిస్తున్న రేడియో ప్రసారాల్ని వినేటందుకు జనం మొగ్గుచూపుతున్నారు.

రేడియో విననివారు వుండరంటే అతిశయోక్తి కాదు. అన్ని వర్గాల ప్రజల్ని ఆకట్టుకొనే అద్భుతమైన శక్తి ఆకాశవాణికి వుంది. రేడియో మాధ్యమానికి వార్తావత్రికల లాగ చదువు రావలసిన పనిలేదు. చదవడం, రాయడం లేకపోయినా గ్రామీణ ప్రజలకు అందుబాటులో వుంటుంది రేడియో.

రేడియో మాధ్యమం వివిధ దేశ ప్రధాన సమస్యలపైన ప్రజల అభిప్రాయాన్ని కూడకట్టడంలో భూమిక నిర్వహిస్తుంది. ప్రధానంగా సాంఘిక, ఆర్థిక, రాజకీయ, మత, సాంస్కృతిక, విద్య, ఆరోగ్య మొదలైన అనేక విషయాల అభివృద్ధికి కృషి చేస్తుంది.

4. టెలివిజన్ మాధ్యమం – ఆవిర్భావ వికాసాలు :

ఇది విజ్ఞాన సాంకేతిక శాస్త్రాల యుగం. ప్రపంచంలో ఆధునిక విజ్ఞాన శాస్త్ర సాంకేతిక రంగాల్లో కనీవినీ ఎరుగని మార్పులు వచ్చాయి. దీని అభివృద్ధి ఇంత అని చెప్పలేనంతగా ముందుకు సాగుతుంది. సామాజిక జీవితంలోనే కాక, వ్యక్తిగత జీవితంలో కూడా పెనుమార్పులు వస్తున్నాయి. వీటి అంతటికీ ప్రధాన కారణం మనిషి ఆలోచనా విధానంలోనే మార్పులు రావడం.

అధునాతన సాంకేతిక రంగాల్లో కొత్తగా మనముందు సాక్షాత్కరించింది టెలివిజన్. ఈ టెలివిజన్ అనేది 1920లో వచ్చింది. దీనికి జాన్‌బర్డ్ ఆద్యుడు.

ఒక వస్తువు మీదుగా ప్రతిఫలించే వెలుతురును చిల్లుల వర్తులాకార చక్రం ద్వారా విచ్ఛిత్తిగా మార్చి, తెరమీదకి పంపించడంతో 1923లో వ్లాడిమిర్ జ్యోరికిన్ కనుగొన్న ఎలక్ట్రానిక్ టెలివిజన్ కెమెరా ట్యూబ్ ఇకోనో స్కోపుతోడుగా కాథోడ్ కిరణపు ట్యూబ్ కలిపి వస్తువు ప్రతిబింబాన్ని తెరమీద చూపగలిగాయి. టెలివిజన్ పిక్చర్‌ట్యూబ్ లోపల పూసిన పాస్ఫోర్స్ కోణాల్లో కాంతిపడితే, వెలిగి ఆ బొమ్మను చూపిస్తుంది.

'దూరదర్శన్' తెరపై మన కళ్ళకు కన్పించే చిత్రాలు సెకెండుకు కనీసం పది కంటే ఎక్కువ సార్లు మారుతుంటాయి. 'దూరదర్శన్' తెరపై పడే ప్రతీ చిత్రంలోనూ దాదాపు 625 అడ్డుగీతలు ఒక లక్ష మిక్కిలి సెకెండులో వందవ వంతు కాలంలో ప్రసరింపచేసినప్పుడు మనకు మామూలు చిత్రం వస్తుంది.

నేడు సమాజంలో బహుళ జనాదరణ పొందిన టి.వి.(టెలివిజన్)నే దూరదర్శన్ అనిపిలుస్తున్నాం. దూరదర్శన్ అంటే ఒక రూపాన్ని విద్యుత్తు తరంగాల ద్వారా దూరంగా వున్న చోటుకు పంపించి, అక్కడ రూపాన్ని తిరిగి రూపొందించడమని అర్థం.

అమెరికన్ టెలిఫోన్, టెలిగ్రాఫ్ కంపెనీ 1927లో మొట్టమొదటిసారి టెలివిజన్‌ను ప్రయోగించి చూపించింది. 1951లో అమెరికాలో కలర్ టి.వి. ప్రారంభమైంది.

1957లో రష్యా మొదటి శాటిలైట్ స్పుత్నిక్‌ను ప్రయోగించింది. 1962 జూలై 10వ తేదీన మొదటసారిగా ప్రసారాలకు దోహదపడే టెలిస్టార్ ఉపగ్రహ ప్రయోగంతో రేడియో, టెలివిజన్ సంకేతాలు, భూమికి వేలమైళ్ళ ఎత్తున స్వీకరించబడి, రోదసీ లోంచి ఉపగ్రహం ద్వారా మళ్లీ భూమి మీదకు ఆ దృశ్య శ్రవ్య సంకేతాలు వెయ్యికోట్ల రెట్లు పెద్దవిగా అందుకొనే వీలు కలిగింది. ఈ సంకేతాల్ని పెద్ద పెద్ద 'ఏంటినాలు' స్వీకరిస్తాయి. 1950లో దృశ్యాన్ని రికార్డు చేయగల వీడియో టేపులు, 1968లో ఎక్కడికైనా వెంట తీసుకొనిపోయి వినియోగించగల వీడియో రికార్డర్లు ప్రవేశించాయి.

1959లో భారతదేశంలో మొట్టమొదటిసారిగా ప్రయోగ ప్రాతిపదికపై దూరదర్శన్ కార్యక్రమాల్ని ప్రారంభించారు. 1959 సెప్టెంబర్ 15వ తేదీన ఢిల్లీ దూరదర్శన్ ప్రోగ్రామ్స్ ప్రారంభమయ్యాయి.

1982 సంవత్సరం భారత టెలివిజన్ చరిత్రలో ఒక మైలురాయి. ఒకటి ఇండియన్ నేషనల్ శాటిలైట్ (ఇన్‌సాట్) 1ఎ ద్వారా ప్రసారాలు ప్రారంభం కావడం. రెండు రంగుల ప్రసారాలు రావడం. దూరదర్శన్ శాటిలైట్ ద్వారా కలర్ ప్రసారాలు 1982 ఆగస్టు 15వ తేదీన మాజీ ప్రధానమంత్రి ఇందిరాగాంధీ ఎర్రకోట నుండి జాతినుద్దేశించి చేసిన ప్రసంగ ప్రసారం ద్వారా ప్రారంభమయ్యాయి.

భారత టెలివిజన్ చరిత్రలో మరపురాని మరో ఘట్టం వుంది. 1982 నవంబర్ డిసెంబర్ నెలల్లో ఆసియా క్రీడోత్సవాల్ని విజయవంతంగా ప్రసారం చేసింది భారత టెలివిజన్. తొమ్మిదో ఆసియా క్రీడోత్సవాల్ని ప్రత్యక్షంగా కలర్‌లో ప్రసారం చేయడం వల్ల అంతర్జాతీయంగా భారత దూరదర్శన్ గుర్తింపు పొందింది. భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ లభివృద్ధి చేసిన ఇన్‌సాట్ ప్రయోగంతో కమ్యూనికేషన్ల రంగంలో భారతదేశం సాధించిన విప్లవాత్మక మార్పులు ఫలితంగా దేశవ్యాప్తంగా ఏకకాలంలో ప్రసారాలు చేయడం సాధ్యపడింది. 1982 సంవత్సరంలో అనుభవం లోనికి వచ్చిన దూరదర్శన్ ప్రసారాం విప్లవాత్మక మార్పుల దృష్ట్యా టెలివిజన్‌ను యుద్ధ ప్రాతిపదికపై దేశవ్యాప్తంగా లభివృద్ధి చేయడానికి నడుం కట్టింది. 1986 నుంచి మల్టీశాటిలైట్ నెట్‌వర్క్‌తో టెలివిజన్ ప్రసార పురోగమనం సాగింది. 1986లో 30 కోట్ల రూపాయల వ్యయంతో సెంట్రల్ ప్రొడక్షన్ యూనిట్ (సి.పి.యు.) ప్రారంభించబడింది. దేశంలో మూడంచెల టెలివిజన్ ప్రసారాలకు నాందిగా 1987 ఆగస్టు 9వ తేదీన బొంబాయి దూరదర్శన్‌ను 20 రిలేసెంటర్లను ఇన్‌సాట్ - 'బి' ద్వారా కలిపారు. 1990 నుంచి దూరదర్శన్ కొత్త చైతన్యాన్ని సంతరించుకుంది. సమాచారాన్నీ, విద్యనూ, వినోదాన్నీ లందించడంలో జాతీయ, ప్రాంతీయ, స్థానిక కార్యక్రమాలు తమ కర్తవ్యాన్నీ, కృషినీ విస్తృతం చేశాయి.

డి.డి. 1,2,3,4 నుండి అనేక ప్రోగ్రామ్‌లు వస్తున్నాయి. భారతదేశంలో అన్ని రాష్ట్రాల్లోనూ, దూరదర్శన్ కేంద్రాలు వున్నాయి. ఈ రాష్ట్రాల ప్రధాన నగరాల్లో రూపొందుతున్న టెలివిజన్ కార్యక్రమాల్ని ఆయా రాష్ట్రాల్లోన్ని ట్రాన్స్‌మీటర్లన్నీ రిలే చేయడం మాత్రమే కాకుండా ఢిల్లీతో లింక్ చేయబడ్డాయి.

1995 మార్చిలో దూరదర్శన్, ఇండియా ఇంటర్నేషనల్ ఛానల్ ప్రారంభించింది. దక్షిణ ఆసియా దేశాలనుండి మధ్య యూరప్ దేశాల వరకూ 40 దేశాల్లో నివసిస్తున్న భారతీయ ప్రేక్షకుల కోసం ఈ ప్రసారాన్ని ప్రారంభించారు.

ప్రసారభారతి :

ఆకాశవాణి, దూరదర్శన్‌లకు స్వయం ప్రతిపత్తి కల్పించే సంకల్పంతో ప్రసార భారతి బిల్లు ఉద్దేశించబడింది. 1997 సెప్టెంబరు 15వ తేదీ నుంచి ప్రసారభారతి అమల్లోకి వచ్చింది. యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వం శ్రీ ఐ.కె.గుజ్రాల్ ప్రధానిగా వుండగా సమాచార ప్రసారశాఖ మంత్రిగా వున్న శ్రీ ఎస్.జైపాల్‌రెడ్డి ప్రకటించారు. తర్వాత విఖిల్ చక్రవర్తి అధ్యక్షులుగా ప్రసారభారతి బోర్డు ఏర్పాటైంది. ఎస్.ఎస్.గిల్ ప్రొఫెసర్ యు.పి.రావ్, డా॥రోమిల్లా ధాపర్, రాజేంద్ర యాదవ్, ఎ.పద్మనాభన్ బోర్డుకు సభ్యులుగా నియమితులయ్యారు. దూరదర్శన్ డైరెక్టర్ జనరల్‌గా వ్యవహరిస్తున్న కె.ఎస్.శర్మ, ఆకాశవాణి

డైరెక్టర్ జనరల్ డాఁఓ.పి.కేజరేవాల్ ప్రసారభారతి బోర్డుకు ఎక్స్ ఆఫీషియో సభ్యులు కాగా ప్రభుత్వ ప్రతినిధిగా సమాచార ప్రసార మంత్రిత్వశాఖ అడిషనల్ సెక్రటరీ పి.కె.మల్హోత్రా వున్నారు.

భారతదేశంలో ఉపగ్రహం ద్వారా దూరదర్శన్ ప్రసారాలకు మొదటగా ఆరు రాష్ట్రాల్ని ఎంపిక చేశారు. అందులో ఆంధ్రప్రదేశ్ చోటుచేసుకుంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మొదటగా హైదరాబాద్ నుండి 1975 ఆగస్టు 1వ తేదీన ఉపగ్రహం ద్వారా టెలివిజన్ కార్యక్రమాల ప్రసారం ప్రారంభమయింది. ఉపగ్రహం ద్వారా దూరదర్శన్ కార్యక్రమాల రూపకల్పనకు హైదరాబాద్‌లో టి.వి.స్టూడియోకు 1974 ఆగస్టు 8వ తేదీన ప్రారంభోత్సవం జరిగింది. 1977 నుండి దూరదర్శన్‌లో తెలుగు సినిమాలు ప్రసారమవడం ప్రారంభమయ్యాయి. మొట్టమొదటి సినిమాగా 'సంపూర్ణ రామాయణం' టి.వి.లో వచ్చింది. ఈ సినిమాను చూసి ప్రజలు ఎంతగానో ఆనందించారు. 1986 నుండి హైదరాబాద్ దూరదర్శన్ రంగుల టీ.వీ.గా మారింది. హైదరాబాద్ 'ఉపగ్రహ దూరదర్శన్ కేంద్రం' దూరదర్శన్ కేంద్రంగా 1987లో మారింది.

ఈనాడు భారతదేశంలోని వివిధ ప్రాంతాల్లో జరిగే సంఘటనల్ని, సంఘర్షణల్ని కాక, ప్రపంచంలో జరిగే అనేక విషయాల్ని ఇతర ప్రసార సాధనాల కన్నా దూరదర్శన్ ద్వారా ముందుగా తెలుసుకోవచ్చు. ఒక్కొక్కప్పుడు మెరుపువంటనే ఫ్లాష్ 'లైవ్' ద్వారా తెలుసుకోవచ్చు.

ప్రసారసాధనాల్లో దూరదర్శన్ చాలా శక్తిమంతమైంది. స్వాతంత్ర్యానికి ముందు నుంచే భారతీయులకు రేడియోతో పరిచయం వుంది. దూరదర్శన్ మాత్రం నాలుగు దశాబ్దాల నుంచి మాత్రమే అందుబాటులోకి వచ్చింది. దూరదర్శన్ ఆలస్యంగా వచ్చినప్పటికీ వేగంగా ప్రజల దగ్గరకు వెళ్ళి గలిగింది. వార్తాపత్రికల కన్నా ముందుగా ప్రజలకు వార్తలు, విజ్ఞానం మొదలైనవి అందించడానికి భారతదేశంలో రేడియో, దూరదర్శన్ బాగా అభివృద్ధి చెందాయి. వార్తాపత్రికలు, రేడియో కన్నా దూరదర్శన్ చాలా శక్తిమంతమైనది. నేడు దూరదర్శన్ ద్వారా ప్రతీ విషయాన్ని సాహిత్య, సాంస్కృతిక, చారిత్రక, ఆర్థిక, విద్య, వైద్య, రాజకీయ, వ్యవసాయం, విజ్ఞానం, క్రీడలు, ఒకటేమిటి అన్ని విషయాల్ని చూసి తెలుసుకొనే అవకాశం కలిగింది. ప్రపంచంలో అన్ని దేశాల్లోనూ ప్రజల్ని సమాజాన్ని అత్యంత శక్తిమంతంగా ప్రభావితం చేస్తున్న మాధ్యమం టెలివిజన్.

నేడు వ్యక్తులు, సంస్థలు, కార్యాచరణ వ్యవహారాల్ని టి.వి.కార్యక్రమాల ద్వారా సమయాన్ని మార్చుకుంటున్నారు. దీన్నిబట్టి దూరదర్శన్ ప్రభావం ఎంతగా వుందో మనం ఊహించవచ్చు. యువకులు, పిల్లలు, విద్యార్థులు తమ వేష, భాష, స్వభావాల్ని టి.వి.లు

చూసి మార్చుకుంటున్నారు. ప్రజల్ని అన్ని విధాలా చైతన్యం కలిగించటంలోనే కాక విద్య, వైజ్ఞానిక, శాస్త్రసాంకేతిక సమాచారాన్ని నలుదిశలు వ్యాప్తి చేయడంలో టి.వి. మాధ్యమానికి మరి ఏది సాటిరాదు.

దూరదర్శన్ సామాన్య జనాలకు కూడా అందుబాటులోకి వచ్చింది. ఇంట్లో కూర్చోని లేదా పడుకొని ప్రపంచం మొత్తాన్ని చూడగల సులభమైన ప్రసార సాధనం దూరదర్శన్. దూరదర్శన్‌లో, దేశంలోనే కాక విదేశాల్లో కూడా ఎప్పటికప్పుడు ఏమి జరుగుతుందో తెలుసుకోవడానికి వనికి వస్తుంది. దీనివల్ల పోటీతత్వం పెరుగుతుంది. అభివృద్ధి కూడా వేగంగా జరుగుతుంది.

ఒక అధ్యాపకుడు ఒక పాఠశాలలోనో, ఒక కళాశాలలోనో, విశ్వ విద్యాలయంలోనో తన తరగతిలోని విద్యార్థులకు మాత్రమే పాఠాలు చెప్పుతాడు. అదే దూరదర్శన్ అయితే ప్రపంచమంతటికీ పాఠం చెపుతుంది. ఈ ఉపయోగం దూరదర్శన్‌కు మాత్రమే వుంది.

ప్రస్తుతం దూరదర్శన్ పట్ల ప్రజలు అధికంగా ఆసక్తి చూపుతున్నారు. దూరదర్శన్ రేడియో కన్నా చాలా ఆలస్యంగా ప్రజల్లోకి వచ్చినా రేడియో కన్నా ఎక్కువగా ఆదరణకు నోచుకొంది. దీనికి ప్రధానకారణం దృశ్యశ్రవణ ప్రసారశక్తి వుండడం.

ఇటీవల దూరదర్శన్ ప్రోగ్రామ్‌లపై సర్వే చేయించారు. ఈ సర్వేలో చాలా విషయాలు బయటపడ్డాయి. దూరదర్శన్ చూసి, పిల్లలు చెడిపోతున్నారని ఒక బలమైన విమర్శ వుంది. భారతదేశంలోని ప్రధానమైన నాలుగు మెట్రోపాలిటన్ నగరాల్లో ఇటీవల నిర్వహించిన సర్వేలో దూరదర్శన్ చూసే ప్రజల్లో 44 శాతం తమ పిల్లల మీద చెడు ప్రభావం చూపుతోందని వ్యక్తం చేశారు. ఆదివారాల వాడు దూరదర్శన్ చూసే పిల్లల సంఖ్య 90 శాతం కాగా, మిగతా దినాల్లో 5 శాతం మాత్రమే. అయితే వీరిలో వార్తా పత్రిక చదవలగలవారి సంఖ్య 20 శాతం మాత్రమే అని సర్వే తెలిపింది. దూరదర్శన్ చూసే విద్యార్థుల్లో 90 శాతం కేవలం అడ్వర్‌టైజ్‌మెంట్స్‌ను మాత్రమే ఇష్టపడుతున్నారని సర్వేలో తేటతెల్లమయింది. వీరిలో 56 శాతం తమ తల్లిదండ్రులు తమను దూరదర్శన్ చూడకుండా ఆంక్షలు విధిస్తున్నారని నిశితంగా ఆరోపిస్తున్నారు. ఖండిస్తున్నారు కూడా. చాలామందికి దూరదర్శన్‌లో బొమ్మలు చూసి ఆనందించడమే తప్ప అవేం చెబుతున్నాయో కొంచెం కూడా తెలియనివారు వున్నారని సర్వేలో తేలింది.

దూరదర్శన్ వినోదం కోసం వుపయోగపడుతూనే, ప్రజల్లో విద్య, వైద్యం, విజ్ఞానం అభ్యుదయ భావాలు, దేశభక్తి, జాతీయభావాలు వ్యాపింపచేయాలి. ప్రజల్ని తప్పుతోవ పట్టించకూడదు. దూరదర్శన్‌లో ప్రోగ్రాములు శాస్త్రీయ దృక్పథాన్ని పెంచే విధంగా వుండాలి. దేశంలో అధిక జనాభా గల బడుగు బలహీన, దళిత, నిమ్నజాతుల వాస్తవిక జీవితాల్ని ప్రతిబింబించే విధంగా వుండాలి.

జాతీయ ప్రయోజనాల్ని సామాజిక ప్రయోజనాల్ని నూటికి నూరుపాళ్లు అమలు జరిగే విధంగా దూరదర్శన్ తనవంతు బాధ్యతల్ని, దృష్టిలో పెట్టుకొని తన పాత్రను చాలా చక్కగా నిర్వహించి ప్రజల అభిమానాన్ని చూరగొనాలి. ఇందులో ఎలాంటి విమర్శలకు అవకాశం ఇవ్వకూడదు. ఇతరుల్ని బాధపెట్టే విధంగా ప్రోగ్రాములు వుండకూడదు. చట్టవిరుద్ధంగా ప్రవర్తించకూడదు. ఒక్కవర్గానికో, వ్యక్తికో, సంస్థకో, కులానికో, మతానికో, ప్రచారామాధ్యమం సపోర్టు చేయకూడదు. సమాజానికి తీవ్రనష్టం కలిగించే సెక్స్, క్రైమ్, జగుప్సాకరమైన దృశ్యాలు గల సీరియల్స్‌ని సినిమాల్ని ప్రసారం చేయకూడదు. ఈ విషయంలో ప్రభుత్వం చాలా జాగ్రత్తలు తీసుకోవాలి. దీనికోసం కొత్త చట్టాల్ని తీసుకురావాలి. తప్పు చేసిన వారిని కఠినంగా శిక్షించాలి. అప్పుడే ప్రజాస్వామ్యానికి అర్థం వుంటుంది. ప్రజాస్వామ్యం బట్టకట్టి బయటపడుతుంది మన ప్రజాస్వామ్యరాజ్యాంగ లక్ష్యాలకు, ఆదేశిక సూత్రాలకు, అనుగుణంగా దూరదర్శన్ తన ప్రోగ్రాముల్ని బాధ్యతాయుతంగా తీర్చిదిద్దవలసిన అవసరం ఎంతైనా వుంది. దీనికోసం ప్రభుత్వం కంకణం కట్టుకోవాలి.

ప్రైవేట్ ఛానల్స్ :

నేడు భారతదేశంలో టెలివిజన్ ప్రసారరంగంలో అనేక ప్రైవేటు టి.వి.ఛానల్స్ వచ్చాయి. టెలివిజన్ ప్రేక్షకులు కేబుల్ కనెక్షన్‌లు పెట్టించుకున్నారు. బి.బి.సి., స్టార్‌ప్లస్, స్టార్‌మూవీస్, స్టార్ స్పోర్ట్స్, ఛానల్ వి, జీ, జి.సినిమా, టి.వి.ఎమ్., సోని, ఎ.టి.ఎన్., మ్యూజిక్ ఆసియా, ఇ.ఎల్.టి.వి., ఇ.ఎస్.పి.ఎన్., హోమ్ టి.వి., సన్ టి.వి., జి టి.వి., డిస్కవరీ ఛానల్ లాంటి అనేక ప్రైవేట్ టి.వి.ఛానల్స్‌నూ మరియు విదేశ ఛానల్స్‌నూ ప్రేక్షకులు చూడ గలుగుతున్నారు. ఈ.టి.వి., జెమిని టి.వి., తేజ టి.వి., మాటి.వి., టెలివిజన్ ఛానెల్స్ ఆంధ్రరాష్ట్రంలో ప్రేక్షకుల అభిమానాన్ని పొందగలిగాయి. పరిమిత ప్రాంతాలకు మాత్రమే ఉద్దేశించబడిన సిటికేబుల్స్ మన రాష్ట్రంలో విజయవంతం అయ్యాయి.

నేడు కొన్ని ప్రైవేట్ ఛానల్స్‌లో చూడరాని చెప్పరాని అసహ్యకరమైన ప్రోగ్రాములు చాలా వస్తున్నాయి. ఒక టి.వి.ని చూసి మరో టి.వి. వారు పోటీపడి మరీ ప్రోగ్రాములు ఇస్తున్నారు. ఈ విధానాన్ని ప్రైవేట్ దూరదర్శన్ వాళ్లు మానుకోవాలి. వారు వ్యాపారం కోసం టి.వి. పెట్టుకున్నారు. ఆది కాదనం, కాదనరాదు కూడా. వారు కూడా ఈ ప్రజాస్వామ్య వ్యవస్థలో బాధ్యతాయుత మైన పౌరులు. ఈ విషయం వారు మరచిపోకూడదు. టి.వి.లు చూసి బాగుపడిపోయినా ఫరవాలేదు కాని చెడిపోకూడదు. నేడు ప్రైవేటు టి.వి.ల్లో వస్తున్న ప్రోగ్రాములు ప్రక్కదారి త్రొక్కేవిధంగా వున్నాయి. ప్రభుత్వం ఈ విషయంలో జోక్యం చేసుకోవాలి. ప్రైవేట్ ఛానల్స్‌వాళ్లు కూడా సమాజాభివృద్ధికి తమ వంతు సహాయసహకారాల్ని అందిస్తే ఆరోగ్యవంతమైన సమాజం ఏర్పడుతుంది.

ప్రజలకు సమాచారాన్ని, విజ్ఞానాన్ని, వినోదాన్ని అందించే ప్రసార సాధనాల్లో దూరదర్శిని అత్యంత శక్తిమంతమైంది. దీనిలోని కార్యక్రమాలన్నీ ప్రజలకు చేరాలి. అప్పుడే దాని లక్ష్యం నెరవేరుతుంది. సినిమాకంటే దూరదర్శిని ప్రజలకు ఎక్కువ సమయంలో ఎక్కువ చేరువగా వుండడం చేత ప్రజలపై దీని ప్రభావం ఎక్కువగా వుంటుంది. సమాజంపై సినీరంగం చూపే ప్రభావం కంటే దూరదర్శిని చూపే ప్రభావం అధికంగా కన్పిస్తుంది.

ఈవిధంగా దూరదర్శన్ అనేక ఛానెల్స్ ద్వారా ప్రేక్షకులకు నేడు విస్తృతంగా అందుబాటులో వుంది.

సినిమా :

ప్రపంచంలోనే అత్యధిక ప్రజానీకానికి దృశ్యం ద్వారా, శబ్దం ద్వారా సందేశం అందజేసే ముఖ్య ప్రచార సాధనం సినిమా. ఈ సినిమాన్ని థియేటర్లలోనే కాకుండా ఇప్పుడు టెలివిజన్ సాధనం ద్వారా మన ఇంట్లోనే కూర్చుని చూసే అవకాశం వుంది. టెలివిజన్ ద్వారా ఒక ప్రదర్శనను కోట్లమంది చూసే అవకాశం ఏర్పడింది. సినిమా ద్వారా ప్రజలకు మంచి సందేశాన్ని అందజేయవచ్చు. అసలు సినిమా సాధనం యొక్క ప్రత్యేక ప్రయోజనం కూడా ఇదే. సమాజంలో ఏ సందేశాన్ని అయినా ప్రయోజనాత్మకంగా, సృజనాత్మకంగా ప్రజలకు అభివ్యక్తం చేయడానికి సినిమా బాగా వుపయోగపడుతుంది.

సందేశాన్ని ఏ ప్రక్రియ ద్వారా నైనా చెప్పవచ్చు. మాటల ద్వారా, ఉపన్యాసం ద్వారా, పాటల ద్వారా, సందేశాన్ని చెప్పవచ్చు. సినిమా దృశ్య శబ్ద సాధనాలు రెండింటినీ ఉపయోగించే స్వరూపం. ఇందులో ముఖ్యంగా దృశ్యానికి, చిత్రానికి ప్రాధాన్యత ఎక్కువగా వుంటుంది. సినిమాలో ప్రేక్షకులకు అందే సమాచారం నూటికి 70 శాతం దృశ్యం రూపంలో, మిగతాది శ్రవ్యరూపంలో అవగతం అవుతుంది. దృశ్యరూపంలో వున్న సమాచారం ప్రేక్షకుల మీద బలమైన ముద్ర వేస్తుంది. చిత్రం చూశాక, చాలా కాలం జరిగిపోయినా, అందులో దృశ్యాలు గుర్తుంటాయి. కాని సంభాషణలు గుర్తుండవు. మనిషిని కదిలించి హృదయానికి హత్తుకొనేవి దృశ్యాలు. సినిమా శిల్పంలో ఇది చాలా ముఖ్యమైన విషయం.

సినిమా ద్వారా సందేశం అందించడం అంత తేలిక పనికాదు. దృశ్యం ద్వారా సమస్య, దాని పరిష్కారం కూడా వీలయితే చిత్రీకరణలో చేర్చే నేర్పరితనం దర్శకునికి కావాలి. సినిమా శిల్పం క్షుణ్ణంగా తెలిసి వుండి సృజనాత్మకంగా సన్నివేశాన్ని సృష్టించే ప్రతిభ కావాలి. అప్పుడు ఏ సందేశాన్నైనా, రసవత్తరంగా, బలంగా, హృదయాలకు హత్తుకునేలాగ ప్రదర్శించవచ్చు.

సినిమాల్లో సమస్యలకు అంతులేదు. ఏ సమస్యనైనా తీసుకోవచ్చు. ఆ సమస్య వ్యక్తుల జీవితాల్ని ఏవిధంగా నడిపిస్తుందో దానికి సన్నివేశాల్ని సృష్టించే నేర్పు కావాలి.

5. ఇంటర్నెట్ మాధ్యమం – ఆవిర్భావ వికాసాలు :

నేడు సమాచార రంగంలో అధునాతన సాంకేతిక విప్లవం 'ఇంటర్నెట్'. కంప్యూటర్ ద్వారా ప్రపంచంలో ఎక్కడ నుంచి అయినా మనకు కావలసిన ఎలాంటి సమాచారాన్నయినా మనముందు సాక్షాత్కరింప చేసుకొని పొందగల అద్భుత వాస్తవం, ఇంటర్నెట్‌తో నేడు మనకు సాధ్యమవుతుంది.

ఇంటర్నెట్ కనెక్షన్ ఒక సొంత కంప్యూటర్ ద్వారా పొందగలిగిన వ్యక్తి, మెరుపు వేగంతో తనకు అభిరుచి గల రంగంలో తనకు కావలసిన ఎలాంటి సమాచారాన్నయినా సమగ్రంగా తన కంప్యూటర్ ద్వారా పొందగలడు. ఇప్పుడు విద్య, వైద్య, ఆర్థిక, వాణిజ్య వినోద రంగాలన్నింటీ ఈ ఇంటర్నెట్ వినియోగం విస్తరిస్తుంది.

1960లో మొట్టమొదటిగా అమెరికా మిలటరీ నిపుణుల చేత ఈ ఇంటర్నెట్ విధానం రూపకల్పన ప్రారంభమైంది. ఒక సెంట్రల్ కంట్రోలింగ్ స్టేషన్ లేకుండానే, కంప్యూటర్ నెట్‌వర్క్ నిర్వహించాలనే ప్రయత్నంలో భాగంగా ఇంటర్నెట్ అవతరించింది.

1969లో 'అడ్వాన్స్‌డ్ రీసెర్చ్ ప్రాజెక్ట్ ఏజెన్సీ' (ఎ.ఆర్.పి.ఆర్.) ద్వారా టెలిఫోన్ లైన్స్ మీద అమెరికాలోని విశ్వవిద్యాలయ అధికారులు, శాస్త్రజ్ఞులు క్రమేపి ఈ ఇంటర్నెట్ వర్క్ విధాన ప్రయోజనాల్ని వినియోగించు కోవడం మొదలు పెట్టారు.

ప్రపంచమంతటా వున్న అనేక కంప్యూటర్ల మధ్య పరస్పరం సమాచారం ఇచ్చి పుచ్చుకొనే సంబంధ బాంధవ్యాల సౌకర్యమే ఇంటర్నెట్, వైర్ల ద్వారా, ఫోన్‌లైన్స్ ద్వారా కంప్యూటర్ల మీద అనుసంధానం జరగుతుంది. ఏకోన్ముఖమైన అభిరుచులు లక్ష్యాలు గల ఒక రంగానికి సంబంధించిన పలు వ్యక్తులు, సంస్థలు ఇలాంటి కంప్యూటర్ నెట్‌వర్క్‌లు మొదట ఏర్పాటు చేసుకోసాగారు.

కంప్యూటర్లు, మైక్రో ఎలక్ట్రానిక్స్, టెలికమ్యూనికేషన్స్ అనే మూడు రకాల సంకేతిక సంయోగంతో ఇంటర్నెట్ రూపుదాల్చింది. సమాచారాన్ని త్వరితంగా ప్రాసెసింగ్ చేసేందుకు కంప్యూటర్లు దోహదపడుతూండగా, కంప్యూటర్ల ప్రాసెసర్, మెమరీ వ్యయాన్ని తగ్గించడానికి మైక్రో ఎలక్ట్రానిక్స్ ఉపకరిస్తాయి. టెలికమ్యూనికేషన్లు ముఖ్యంగా ఉపగ్రహాల ద్వారా ఫైబర్ ఆప్టిక్స్ ప్రపంచ వ్యాప్తంగా సమాచారాన్ని మెరుపువేగంతో అందించే వీలు కలిగిస్తుంది. ఇంటర్నెట్ వీటన్నింటి సమ్మేళనంతో పని చేస్తుంది.

విభిన్న రంగాలకు చెందిన విభిన్న వ్యక్తులు, వివిధ విద్యాస్థాయి గలవారు, ప్రొఫెసర్లు, వర్తకులు, విద్యార్థులు, రచయితలు, కళాకారులు, కథకులు వివిధ ప్రాంతాల్లో వుంటూవే,

తమ భావాల్ని, అభిప్రాయాల్ని ఆలోచనల్ని పంచుకోవడానికి, చర్చించడానికి, వినడానికి, చూడటానికి ఇంటర్నెట్ ద్వారా అవకాశం కలిగింది. కళలు, సంస్కృతి, అంతరిక్షం, ఖగోళ విజ్ఞానం, పర్యాటక, భూగోళ సంబంధిత విషయాలు, అంతర్జాతీయ వ్యవహారాలు, పర్యావరణం, ప్రకృతి, వివిధ శాస్త్ర సాంకేతిక సమాచారం, ఒకటేమిటి ఎన్నెన్నో ఇంటర్నెట్ ద్వారా క్షణాల్లో పొందుతున్నాం. సమాచారం పేజీలు హాట్‌లింక్స్‌తో వుంటాయి. సమాచారం ఎక్కడుందో ఆ పేజీలకు మనల్ని డైరెక్ట్ చేసేవి హాట్‌లింక్స్.

భారతదేశంలో 1985 లో విదేశీ సంచార నిగమ్ లిమిటెడ్ (వి.ఎస్.ఎన్.ఎల్.) దేశంలో మొదటిసారిగా బొంబాయి, మద్రాసు, కలకత్తా నగరాల్లో 'వోడ్స్' (ఎక్సేంజ్)తో ఇంటర్నెట్ సర్వీసును ప్రారంభించింది. దీనితో భారతదేశంలో ఇంటర్నెట్ యుగం మొదలైంది.

ఆంధ్రప్రదేశ్‌లో హైదరాబాద్‌లో సంజీవరెడ్డి నగర్ మైత్రీవనం హుడా కాంప్లెక్స్‌లో వున్న ఇంటర్‌నెట్ నూరుశాతం ఎగుమతులున్న కంపెనీలకు అందిస్తుంది.

భారతదేశంలో ప్రముఖ ఇంగ్లీషు దినపత్రికలైన ది హిందూ, జి మ్యాగజైన్స్ లాంటివి అనేక దేశ విదేశ ఆన్‌లైన్ పత్రికలతో పాటు ఇంటర్‌నెట్‌లో ప్రవేశించాయి. షేర్ మార్కెట్, సాహిత్యం, సినిమాలు ఇవన్నీ కూడా ఫెబర్ స్పేస్‌ను పరిపుష్టం చేస్తూ ఇంటర్‌నెట్‌లోకి ప్రవేశించాయి.

ఈవిధంగా ఆధునిక ప్రసార సమాచార మాధ్యమాలైన రేడియో, దూరదర్శన్, ఇంటర్‌నెట్ సామాజిక సేవకు దోహదపడుతున్నాయి.

37. తెలుగు పత్రికలు - భాషాపరిణామం

ఇది పత్రికల యుగం, మానవ వికాస చరిత్రలో జర్నలిజం చరిత్ర అతి విశిష్టమైంది. పవిత్రమైంది, వివువైంది, అతి ముఖ్యమైంది కూడా. పత్రికలు లేని ఆధునిక ప్రపంచాన్ని మనం ఊహించలేం. నేడు పత్రికలు అన్ని విధాలా ప్రజలకు దగ్గరై వాళ్లకు విజ్ఞానాన్ని అందించే పరమ శక్తివంతమైన సాధనంగా ఒక ప్రత్యేక, విలక్షణమైన స్థానాన్ని సంతరించుకున్నాయి. పత్రికల్లో సమాచారాన్ని ప్రజలకు అందించడంలోనే కాక, ప్రజలకు అర్థమయ్యే భాషలో సంపాద కీయాలు రాయడమే కాక, విభిన్న రంగాల గూర్చి, వినూత్న పద్ధతులలో వార్తల్ని అందించడం లోనూ, ఆకర్షణీయమైన శీర్షికలు వాడడంలోనూ, శైలిలోనూ, పదప్రయోగం లోనూ, సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవడంలోనూ, ముఖ్యంగా భాషలోనూ, ఒకటేమిటి అన్ని విధాలా విప్లవాత్మకమైన మార్పులు వచ్చాయి. నేటి పత్రికలు రాకెట్ వేగంతో మార్పు చెందుతున్నాయి.

1. వార్త నిర్వచనం :

జర్నలిజం ఒక అద్భుతమైన కళ. ఇది అందరికీ అలవడదు. అలవడినా అందరూ ఇందులో రాణించలేరు. కొందరే రాణిస్తారు. 'జర్నలిజం' అంటే పత్రికా రచన. 'జర్నలిజం' అనే పదంలో 'జర్నల్' అంటే ప్రతిదినం వేసే సమాచార పత్రిక, సమకాలీన సమాజంలో ప్రజల సాంఘిక, రాజకీయ, ఆర్థిక, మత, సాంస్కృతిక మొదలైన విషయాల్ని ప్రజలకు తెలియజేసే సమాచారం 'జర్నలిజం'.

''వార్తయందు జగము వర్థిల్లుచున్నది
యదియు లేని నాడయఖిల జనులు
నంధకార మగ్నులగుదురు కావున
వార్త నిర్వహింపవలయు పతికి''

అని మహాభారతంలో సభాపర్వంలో మయసభలో కొలువుతీరిన ధర్మరాజుతో నారదుడు అన్నమాటలు ఇవి. దీన్ని బట్టి వార్త ప్రాముఖ్యం ఎలాంటిదో మనం గమనించవచ్చు.

'వార్త అంటే సమాచారం, వర్తమానం, వృత్తాంతం. వార్తను ఆంగ్లంలో న్యూస్ అని అంటారు. నాలుగు దిక్కుల నుంచి వచ్చేది న్యూస్. NEWS అనే నాలుగు అక్షరాలలో N - Northకు E - East కు W - West కు S - Southకు ప్రాతినిధ్యం వహిస్తాయని అందువల్లే ఈ నాలుగు కలసి ''న్యూస్'' అయిందని జన వ్యవహారంలో వుంది. కేవలం చమత్కారం కోసం అన్నమాట మాత్రమే అయినా విస్తృతమైన వార్తా పరిధిని వ్యక్తపరిచేదిగా కన్పిస్తుంది.

2. పత్రిక–పదం వివరణ :

పత్రిక అనే పేరు మొదట వ్యవహారంలో వుండేది. వ్యక్తుల మధ్య క్రయ విక్రయాల ఒప్పందం మొదలైనవి రాత పూర్వకంగా, భద్రపరుచుకోవడానికి వుపయోగించే దానిని పత్రిక అనేవారు. ఆ తర్వాత రాతపూర్వకంగా పరస్పరం తెలుసుకొనే వర్తమానానికి కూడా పత్రిక అనే పదం వుపయోగంలోకి వచ్చింది. 1885లో బహుజనపల్లి సీతారామాచార్యులు గారు శబ్దరత్నాకర నిఘంటువులో పత్రిక అంటే వ్యవహారం యొక్క చెల్లుబడికై ఒకరికొకరు రాసుకొనెడి పత్రం అని అర్థం ఇచ్చారు. వార్తా పత్రిక అనే అర్థం ఆ నిఘంటువులో చోటు చేసుకోలేదు. 50 సంవత్సరాల తర్వాత అంటే 1936లో జయంతి రామయ్య పంతులుగారి సారథ్యంలో వెలువడ్డ సూర్యరాయాంధ్ర నిఘంటువులో కూడా పత్రిక అంటే రాతకు ఆధారమైన తాటియాకు, కాగితం, వ్యవహారంలో పరస్పరం రాసుకొనెడి పత్రం అనే అర్థాలు మాత్రమే వున్నాయి. తెలుగు సాహిత్యంలో లేఖ అనే అర్థంలో పత్రిక అనే పదం మొట్టమొదటి సారిగా అన్నమయ్య సంకీర్తనలో కన్పిస్తుంది. తర్వాత ప్రభావతి ప్రద్యుమ్నం లో కన్పిస్తుంది. ప్రభావతి పంపిన పత్రిక లీసుకొని శుచిముఖి ప్రద్యుమ్నుడికి చేర్చే సంచర్చం అది. ఇది ప్రణయ సందేశ పత్రిక. అంటే పింగళి సూరన్నకు కూడా లవ్ లెటర్ రాయడం తెలుసన్న మాట. ఇంతకూ అసలు విషయం ఏమంటే పత్రం నుండి ''పత్రిక'' అనే పదం వచ్చింది.

3. పత్రికా రచన – ఆంగ్ల ప్రభావం :

ఆంగ్ల సాహిత్య ప్రభావం వల్ల భారతదేశంలో అనేక నూతన సాహితీ ప్రక్రియలు వెలువడ్డాయి. అదేవిధంగా ఆంధ్రదేశంలో కూడా ఆంగ్ల ప్రభావంతో కొత్త సాహితీ ప్రక్రియలు వెలువడ్డాయి. ఈ ప్రక్రియల్లో ప్రధానమైనవి నవల, కథానిక, నాటకం, నాటిక, కవిత, విమర్శ, వ్యాసం, సమీక్ష, పీఠిక, స్వీయచరిత్ర, జీవితచరిత్ర, అనువాద సాహిత్యం, పత్రికా రచన మొదలైనవి.

4. తెలుగు పత్రికా రంగం – ఆవిర్భావ వికాసాలు:

తెలుగు పత్రికా భాషా పరిణామక్రమాన్ని గూర్చి తెలుసుకొనే ముందు తెలుగు పత్రికారంగం ఆవిర్భావ వికాసాల్ని గూర్చి సంగ్రహంగా తెలుసుకోవలసిన అవసరం ఎంతైనా వుంది.

నూట డెబ్భై మూడు ఏళ్ళ చరిత్రగల తెలుగు జర్నలిజాన్ని 5 దశలుగా వర్గీకరించవచ్చు.

1. అవతరణ దశ (1830 - 1857)
2. పరిణామ దశ (1857 - 1875)
3. వికాస దశ (1875 - 1900)
4. విస్తరణ దశ (1900 - 1947)
5. నేటి దశ – వర్తమాన దశ (1947 - నేటి వరకు)

భారతదేశంలో మొట్టమొదట పత్రిక వంగదేశం నుండి వెలువడింది. ఆ పత్రిక పేరు 'బెంగాల్ గజెట్'. ఇది 1816లో వచ్చింది. ఈ పత్రికను గంగాధర భట్టాచార్య గారు వెలకొల్పారు. ఇతడు భారతీయుడు, మొట్టమొదటి భారతీయ భాషా పత్రిక ఇది. వారపత్రిక ఇది. ప్రపంచంలోని ఏ దేశంలోనైనా మొట్టమొదటి సారిగా వచ్చిన పత్రికలు దినపత్రికలు కావు. అవి వార, పక్ష, మాసపత్రికలు మాత్రమే అన్న విషయాన్ని మనం గమనించాలి. అసలు తెలుగులో వెలువడ్డ తొలి పత్రిక ఏది ? దాని పేరు ఏమిటి ? ఏ సంవత్సరంలో వెలువడింది ? ఎవరు ప్రచురించారు ? ఎక్కడ నుంచి ప్రచురించబడింది? అనే విషయాల్లో భిన్నాభిప్రాయాలు చోటుచేసుకున్నాయి. ప్రారంభంలో మద్రాసుకు అచ్చు యంత్రం 1806లో వస్తే తెలుగుదేశంలో అచ్చు యంత్రం 1830లో వచ్చిందని బ్రౌన్ గారు అభిప్రాయపడ్డారు.

1831లో ''తెలుగు జర్నల్'' అనే తెలుగు పత్రిక మద్రాసు లోని లండన్ మిషన్ సొసైటీ వారు మొట్టమొదట ప్రారంభించి వుండవచ్చునని ప్రముఖ విమర్శకులు ఆరుద్ర గారు అభిప్రాయపడ్డారు. ఇది కేవలం ఊహ మాత్రమే. దీనికి ఎలాంటి ఆధారాలు లేవు.

1835లో బళ్ళారి క్రైస్తవ మత ప్రచారకులు ప్రారంభించిన 'సత్యదూత' మొట్టమొదటి తెలుగు పత్రికని విస్సుబొట్ల సూర్యనారాయణగారు, నిడుదవోలు వెంకటరావుగారు, నార్ల వెంకటేశ్వరరావు గారు మున్నగు పండిత పరిశోధకులు అభిప్రాయపడ్డారు. చరిత్ర ఆధారంగా తెలుగులో వెలువడ్డ తొలిపత్రిక 'వృత్తాంతి'. ఇది కడప జిల్లాకు చెందిన మండిగల వెంకట్రావు గారి సంపాదకత్వంలో మద్రాసు నుంచి వారపత్రికగా 1838లో వెలువడింది. సంఘసంస్కరణల పట్ల, సాంఘిక దురాచారాల పట్ల, ధ్వజమెత్తిన తొలి పత్రిక ఇది.

1842 జూన్ 8వ తేదీన 'వర్తమాన తరంగిణి' అనే వార్తాపత్రిక వువ్వాడ వెంకట్రావు సంపాదకత్వంలో మద్రాసు నుంచి ప్రారంభమైంది. 'హితవాది' అనే మాసపత్రికను జె. ఎడ్మండ్ షార్క్ 1848లో ఆరంభించారు. ఈ పత్రికను మద్రాసులో అమెరికన్ మిషన్ ప్రెస్‌లో ముద్రించి మచిలీపట్నం నుంచి వెలువరించేవారు.

1870 తర్వాత తెలుగు పత్రికారంగం నూతన ధృక్పథంతో ముందుకు సాగింది. 1871 నవంబర్ 28వ తేదీన కొక్కొండ వెంకటరత్నం గారి సంపాదకత్వంలో మద్రాసు నుంచి 'ఆంధ్రభాషా సంజీవిని' అనే మాసపత్రిక ప్రారంభమయింది. ఆంధ్ర అనే పదంతో ఆరంభమయ్యే పేరు పత్రికలకు పెట్టడం ఈ పత్రికతోనే ప్రారంభమయ్యింది.

కందుకూరి వీరేశలింగం గారు ఏ ముహూర్తాన పత్రికారంగంలో ప్రవేశించారో ఆనాడే తెలుగు జర్నలిజం కొత్తపుంతలు తొక్కింది. 'వివేకవర్ధిని ''హాస్యసంజీవిని''

'సతీహితబోధిని', 'సత్యసంవర్ధిని', 'జనానాపత్రిక', 'సత్యవాది' మున్నగు పత్రికలు వీరి సంపాదకత్వంలో నడిచాయి. తెలుగు పత్రికా రచనలో నూతన ప్రయోగాలు చేసి ప్రజల మెప్పును పొందిన పత్రిక 'జనవినోదిని'.

ఇరవయ్యో శతాబ్దం నాటికి తెలుగు జర్నలిజం కొంత నూతనత్వాన్ని సంతరించుకుంది. 1902లో క్రిస్టోపత్రిక అవతరించింది. తెలుగు పత్రికా రంగంలో విశిష్టమైన స్థానాన్ని సంతరించుకొన్న పత్రిక ఇది. ప్రప్రథమ తెలుగు దిన పత్రిక 'దేశాభిమాని' 1906లో ప్రారంభమైంది. 1908 ఆగష్టు 9వ తేదీన బొంబాయి నుంచి 'ఆంధ్రపత్రిక' అనే వార పత్రిక కాశీనాథుని నాగేశ్వరావు గారి ఆధ్వర్యంలో వెలువడింది. 1914 ఏప్రిల్ 1వ తేదీన 'ఆంధ్రపత్రిక'ను దినపత్రికగా ప్రారంభించారు. తెలుగులో వెలువడ్డ మొదటి పూర్తిస్థాయి దినపత్రిక ఇది. దీని మొదటి సంపాదకులు గాడిచర్ల హరిసర్వోత్తమరావుగారు. 1923 డిసెంబరులో 'భారతి' అనే మాసపత్రికను కూడా నాగేశ్వరరావుగారే ప్రారంభించారు. సాహిత్య, సాంస్కృతిక, కళారంగాల్లో విశేషమైన కృషిచేసిన 'భారతి' లాంటి పత్రిక తెలుగు పత్రికారంగంలో మరొకటి ఇప్పటివరకు రాలేదు.

1912 సెప్టెంబరులో 'ఆంధ్రసాహిత్య పరిషత్పత్రిక' అనే త్రైమాసిక పత్రిక వెలువడింది. ఈ పత్రిక తెలుగు భాషాభివృద్ధికి ఎంతగానో కృషిచేసింది. గిడుగు రామ్మూర్తి సంపాదకత్వంలో వర్లకిమిడి నుంచి 1919 సెప్టెంబరులో 'తెలుగు' అనే పత్రిక వెలువడింది. సింహాద్రి గోవిందాచార్య గారి సంపాదకత్వంలో 'ప్రజాబంధు', 'జన్మభూమి', 'చిత్రగుప్త', మొదలైన అతివాద భావాలు గల పత్రికలు వెలువడ్డాయి. 'హిందూ సుందరి', అనే స్త్రీ పత్రికను 'బాలమిత్ర' అనే పిల్లల పత్రికను, వ్యంగ్య ధోరణితో 'కోణంగి', 'చిత్రాంగి' పత్రికల్ని కూడా వీరే నడిపారు. తెలుగు పత్రికా రంగంలో ఆచార్య గారు అమోఘమైన కృషి చేశారు.

1934 ఆంధ్ర శేషగిరిరావుగారి ఆధ్వర్యంలో మద్రాసు నుంచి 'ఆంధ్రభూమి' అనే మాసపత్రిక వెలువడింది. తాపీ ధర్మారావు గారి సంపాదకత్వం లో 1936లో 'జనవాణి' అవతరించింది. ఇది వ్యావహారికంలో నడిచింది. సులభంగా అందరికీ అర్థమయ్యే విధంగా తెలుగులో పత్రికా రచన తాపీవారితోనే ప్రారంభమైంది. వీరు 'కాగడా' అనే మరోపత్రికను కూడా వెలువరించారు. 1938లో రామారావుగోయంకాగారు 'ఆంధ్రప్రభ' అనే దినపత్రికను స్థాపించారు. ఈ పత్రిక మొదటి సంపాదకులు భాసుబ్బారావుగారు, రెండో సంపాదకులు వ్యాపతి నారాయణమూర్తిగారు, మూడో సంపాదకులు నార్ల వెంకటేశ్వరరావుగారు.

1942 జూన్ 17వ తేదీన బెజవాడ నుండి 'ప్రజాశక్తి' వారపత్రికగా అవతరించింది. తర్వాత ఇది 1945 డిసెంబరులో భారత కమ్యూనిస్టు పార్టీ (సి.పి.ఐ.) అధికార

పత్రికగా మారింది. 1944లో హైదరాబాద్ నుంచి అడివి బాపిరాజు గారి సంపాదకత్వంలో 'మీజాన్' అనే అరబ్బి పేరుతో తెలుగు దినపత్రిక వెలువడింది.

1974లో విశాఖపట్నం నుంచి 'ఈనాడు' వచ్చింది. 'ఈనాడు' పత్రిక భాషలోనూ, వార్తల్లోనూ, శీర్షికల్లోనూ ఎన్నో మార్పులు చేసింది. తెలుగు పత్రికారంగం చరిత్రలో కొత్త రికార్డు సృష్టించింది. 'ఉదయం' పత్రిక 1984లో డిసెంబరులో దాసరి నారాయణరావుగారి సారధ్యంలో స్థాపించబడింది. కేవలం ఐదునేల ప్రతులతో ఇది ప్రారంభమైంది. 'ఈనాడు' పత్రిక, ప్రారంభంలోనే రెండు లక్షల ప్రతులు అమ్మడానికి సిద్ధమైంది. సునిశితమైన పరిశోధనాత్మక వ్యాసాల్ని ప్రచురించడంలో 'ఉదయం' అగ్రశ్రేణిలో నిలిచింది. 1996 జనవరి 24వ తేదీన 'వార్త' వచ్చింది. ఈ పత్రిక సంచలనాత్మక వార్తలకు మారుపేరుగా నిలిచింది.

నేడు తెలుగు దినపత్రికలు ఆదివారం అనుబంధ పేజీలకు ఎక్కువ ప్రాముఖ్యం యిస్తున్నాయి. దీన్ని ఒక వారపత్రిక రూపంలో నూతన వర్ణతిలో మార్పు చేసారు. అంతేకాక రంగురంగుల చిత్రాలతో సర్వాంగసుందరంగా అనుబంధాన్ని అందంగా ఆకర్షణీయంగా తీసుకువస్తున్నారు. ఇది మన పత్రికా రంగంలో వచ్చిన కొత్తమార్పు. ఇందులో సామాజిక, ఆర్థిక, రాజకీయ, చారిత్రక, సాహిత్య, విద్య, కళ మొదలైన వ్యాసాలతోపాటు సంచలనాత్మకమైన పరిశోధనా వ్యాసాలు కూడా చోటుచేసుకుంటున్నాయి. ఈవిధంగా తెలుగు పత్రికారంగం యావత్ భారతదేశ జర్నలిజానికి మార్గదర్శకమైందనడంలో అతిశయోక్తి లేదు.

5. తెలుగు పత్రికా రంగం – భాషాపరిణామం :

ఆయా కాలాల్లో ఆయా పత్రికల్లో వాడిన శీర్షికల్లోని భాషనూ, వార్తల్లోని సంపాదకీయాల్లోని భాషనూ నిశితంగా పరిశీలిస్తే, తెలుగు పత్రికా భాషాక్రమ పరిణామం తేటతెల్లమవుతుంది. 1830 ప్రాంతంలో ప్రారంభమైన తెలుగు పత్రికా రంగం పూర్తిగా గ్రాంధిక భాషలోనే నడిచింది. తొలి తెలుగు పత్రికలో సంపాదకీయమంటూ ప్రత్యేకంగా ఏమీ రాయలేదు కానీ సంపాదకీయానికి సమానమైన రచనలుండేవి. ఇలాంటి రచనను ఎడిటోరియా అని పిలిచేవారు. వర్తమాన తరంగిణిలో 1842 డిసెంబరు 15వ తేదీన పువ్వాడ వెంకటరావు గారు రాసిన 'ఎడిటోరియా' ఇందుకు చక్కని నిదర్శనం.

''విద్య నేర్చుకోవడమనగా అక్షరముల నభ్యసించి వంకర టింకరగా తమ పేరు మాత్రము కొంత తప్పు గుణింతంలో వ్రాసే పాటి శక్తి, కలగగానే – నిలపడము గాదు – సుశబ్దాపశబ్ద వాక్యసౌష్ఠవముల నెరుగుటయున్ను తప్పు ఒప్పులుగను గొని వ్రాయ నేర్చుట యున్ను కన్నవిన్న పుస్తకంబులక్షరము జెప్పి గలుగుట యున్ను సంకేత విన్నిర్ణయ ప్రకారాంతముల

నేర్చుటయున్న, దేశమేషభాషాచార సంచారమేదియై భాషాభూషణంబు దోషరహిత జాతీయ ఫణితితోడన – చాతుర్య చమత్కారంబుల గ్రక్కుచు మాటలాడు ధోరణి నాకర్షించి తెలుసుకొనుటయు న్నిర్వాదులే భాష నేర్చుకొన్నవాడగుటకు నిదర్శనంబులు''. ఈ సంపాదకీయం గ్రాంధిక భాషలోనే వుంది. ఇంచుమించు ఆనాడు పండితుల భాషలోనే వీరగ్రాంధిక భాషలో పత్రికలు నడిచాయి.

పంతొమ్మిదో శతాబ్ది ఉత్తరార్ధంలో సుజనరంజని, ఆంధ్రభాషా సంజీవని, అముద్రిత గ్రంథ చింతామణిలాంటి పత్రికలు వీరగ్రాంధిక భాషలో నడిచాయి. నండూరి రామమోహనరావు గారి మాటల్లో చెప్పాలంటే ఆనాటి పత్రికల్లో వాడిన భాష ''గొడ్డు గ్రాంధికం'' ఆనాటి పత్రికల్లో వాడిన భాషను గూర్చి ఇంకా వివరంగా చెప్పవలసిన పనిలేదనుకుంటాను. ఆనాడు వీరగ్రాంధికంలో పత్రికలు నడవడానికి మూలకారణం పత్రికలు నిర్వహించేవారు సనాతన సంప్రదాయమైన తెలుగుపండితులు. అంచేత ఆనాటి పత్రికలు పండితులకు దగ్గరయ్యాయి. ప్రజలకు దూరమయ్యాయి. ఒక్కమాటలో చెప్పాలంటే సమాజంలోని ఒక వర్గానికి చెందిన ప్రజలకు మాత్రమే ఆ పత్రికలు పరిమితమయ్యాయి. సరళమైన భాషలోకి మారడానికీ, లభించడానికీ ఆధునిక భావాలకు చొరవ కావడానికీ చాలా కాలం పట్టింది.

కందుకూరి వీరేశలింగం పంతులు గారు ఈ విషయాన్ని 1882 జూన్ వివేకవర్ధిని పత్రికలో ఇలా పేర్కొన్నారు. ''కేవల సాహిత్యవరులు వృత్తాంత పత్రికా లేఖనమునకు పూనుకొనుట వలన వారి వ్రాతయందు గూఢపదములును, దీర్ఘసమాసములను, క్లిష్టార్థ వాక్యములును, యమకాదులును తప్ప ఉపయుక్త విషయములంతగా కానరాకున్నవి''. కుంఫిణీయుగం తర్వాతి కాలంలో మొదటిసారిగా వాడుకభాషను పత్రికల్లో ప్రవేశపెట్టిన కీర్తి కందుకూరి వారికి దక్కుతుంది. 1874లో కందుకూరి పత్రికా రంగంలో అడుగుపెట్టారు. తెలుగుపత్రికా రచనలో మాతన పద్ధతులు నెలకొల్పబడ్డాయి. వీరేశలింగం గారికి పూర్వం పత్రికా రచనలో పండితులకు, మేధావులకు పరిమితమైన తెలుగు పత్రికల్ని సామాన్య ప్రజలకు అర్థమయ్యేటట్లు సులభమైన శైలిలో రాయడమేకాక, వారికి అన్ని విధాలా ఉపయోగపడే విధంగా పత్రికల్ని తీర్చిదిద్దిన ఘనత వీరికి దక్కుతుంది. వీరు సరళ గ్రాంధిక భాషలో పత్రికల్ని నడిపారు. అందుకే యస్.నటరాజన్‌గారు 'ఎ హిస్టరీ ఆఫ్ ది ప్రెస్ ఇన్ ఇండియా' అనే గ్రంధంలో వీరేశలింగంగారిని 'ఆంధ్రపత్రికాపిత' అని అన్నారు. ఇది నూటికి నూరు పాళ్ళు నిజం. వీరు జర్నలిజానికి చేసిన సేవ అనన్యం, అమూల్యం, చిరస్మరణీయం. వివేకవర్ధిని' పత్రిక ఆరంభ సంచికలో ముద్రించిన ఈ కింది పద్యం పరిశీలిస్తే వారి శైలి ఎంత సులభమో మనకు అర్థమవుతుంది.

''సులభశైలియందలకును దెలియునట్లు
కరిన సంధులు లోనుగాగలవి విడిచి
వ్రాయుదు నొక్కపుడన్య దేశీయములును
లోనుగాగల వానిని బూని కూర్తు''

అటు సాహిత్యంలోనూ ఇటు పత్రికా రంగంలోనూ కందుకూరి వారు సరళమైన శైలిని వాడి ఎంతో మందికి మార్గదర్శకులయ్యారు. వివేకవర్ధిని మొదటి సంచిక సంపాదకీయంలోనే కందుకూరి వారు పత్రిక దృక్పథాన్ని ఇలా తెలియజేశారు. 'మా వివేకవర్ధినియనుంజేయ్బడిన వారల తోడ మొట్టమొదట దేట తెలుగు మాటలతో మాటిమాటికి నీతులనే సంభాషించుచుండును. ఆ మెనుక దన నువృత్త భావంబు మెరయ నానాశ్లేషంబుల గొందరను రనయుక్తములగు పాకభేదములు గొందరను, వింతలగువృత్తాంత కథనంబుల మరికొందరను, తేనియ లొలుకు సుధా మధురోక్తుల గొందరను తమువుచు నందరానంద వారిధిందేల్చుచుండును. మరియు నయ్యయి సమయంబుల నవరసోచితంబులగు పెక్కు విషయంబేల మిక్కిలి యక్కిరతో నొక్కివక్కాణించుచుండును'.

ఆంధ్రులే కాక, యావత్ భారతదేశ సంపాదకుల్లో తనకంటూ ఒక ప్రత్యేకమైన విశిష్టమైన స్థానం సంపాదించుకున్న మహోన్నతమూర్తి ముట్నూరి కృష్ణారావుగారు, కృష్ణాపత్రికలో సరళమైన భాష వాడారు. వీరి పత్రికా రచనలకు సంపాదకీయాలకు ఆకర్షితులై విపరీతంగా చదివి అనేక మంది జర్నలిస్టులవడమే కాక 'ఎడిటర్స్' కూడా అయ్యారు. అందుకే 'ఆయన సంపాదకులకే సంపాదకుడు. అని నార్లవారు అన్నారు. ఇది అక్షరాల నిజం.

సంపాదకీయాలకు సాహిత్య గౌరవం కలిగించిన ఘనత సాహితీ తపస్వి కృష్ణారావు గారికే దక్కుతుంది. ముట్నూరి వారి సంపాదకీయాలు రెండో కాదంబరి కవనం' అని చెళ్లపిళ్ల వెంకటశాస్త్రి గారు అన్నారు.

ముట్నూరి వవన రవన కరిన గ్రాంధికంతో ప్రారంభమై రాను రాను సరళ గ్రాంధికంలో నడిచింది. చివరకు కృష్ణారావు గారు వ్యావహారిక భాషలో సంపాదకీయాల్ని రాశారు. అందరికీ అర్థమయ్యేట్లు అనితర సాధ్యమైన శైలిలో వీరి రచనా శిల్పం వుంటుంది. అదే వీరిశైలిలోని ప్రత్యేకత. మారుతున్న సామాజిక పరిస్థితులకు అనుగుణంగా ప్రజాశ్రేయస్సును కాంక్షిస్తూ గ్రాంధికం నుండి వ్యావహారికానికి పయనించడంలో వీరి ఔన్నత్యం తేటతెల్లమవుతుంది. ముట్నూరి వారు తన సంపాదకీయంలో 'జాతీయ విద్య' అనే శీర్షిక పెట్టి సంపాదకీయం రాశారు. ఆ సంపాదకీయం ఇది. ''ఆంధ్ర భాష పూర్వము వలె కేవలము విద్వాంసుల వశమునందే యుండ జాలదు ..... గ్రాంధిక భాష కూడా

కాలానుగుణములైన మార్పులు నొందుచుండును, సాధ్యమైనంత వఱకు వాడుక భాషను సమీపించ వలసిన అవసరము గమనింపబడుచున్నది .... వాడుక భాషలో నుండు సరళత, సౌలభ్యము, సహజ వికాసము, వ్యాపన శీలము, ప్రాతబడిన పదజాలము నందుండుట యనంభవము''.

కృష్ణాపత్రిక - 1926 అక్టోబరు 2వ తేదీ.

పై సంపాదకత్వంలో ముట్నూరి కృష్ణారావుగారు, వాడుక భాష ఉపయోగం గూర్చి చెప్పారు. కృష్ణారావుగారు సంపాదకీయాల్ని గ్రాంథిక భాషలోనూ, సరళగ్రాంథిక భాషలోనూ, వ్యావహారిక భాషలోనూ రాశారు.

గ్రాంథిక భాష :

''ఏది చిరకాలము నుండి మన జీవనము నంతను మూలమూలల గ్రమ్ముకొని మన మనముల హరించునానందము గొలుపు చుండునో, రసోజ్వలతచే భారత ధర్మము దేశ దేశాంతరముల బ్రసరింపగలిగెనో, ఏది భారతీయుల యోగ స్థితికి నిర్వాణ ప్రాప్తికి సాధనభూతంబయ్యెనో, అట్టి కళాలక్ష్మిని ధ్వంసమొనర్చి పశ్చిమ సముద్రమునందలి యేతరంగమునో యాశ్రయింపజూచుటకంటే ఘోర విపత్తేమి కలదు''.

కృష్ణాపత్రిక - శిల్పప్రశంస 1917 సంక్రాంతి సంచిక

సరళగ్రాంథిక భాష :

''పూర్వ కాలాన హిందూ సంఘము కాలానుగుణ్యముగా మార్పులు నొందుచుండెను. ప్రాతయాచారములు పోయి క్రొత్తవి యుద్భవించినవి. వానికానుగుణ్యముగ స్మృతులును మారినవి. వ్యాఖ్యాతలును ఆయా సందర్భములను బట్టి శాస్త్రముల నన్వయించుచుండిరి. రాజులు వేరుగా చట్టములను జేయవలసిన అవసరములేకుండెను. అప్పుడు సంఘమునకు బరోక్షతా సంఘటనమును గూర్చి భీతి లేదు. స్వతంత్ర కార్యనిర్వహణము వల్ల సంఘము సజీవమై క్రమ వికాసము నొందగలుగుచుండెను. సంఘ విస్తరము''

- కృష్ణాపత్రిక - 1929 ఆగస్టు 31వ తేదీ

ఆంధ్రపత్రికలో వీరగ్రాంథిక భాష చోటుచేసుకొంది. కాలానుగుణమైన మార్పుల్ని ఆంధ్రపత్రిక చాలా కాలం వరకు మార్చుకోలేకపోయింది. ప్రముఖ పత్రికా సంపాదకులు వండూరి రామమోహనరావు ఆంధ్రపత్రికలోని భాష గూర్చి చెబుతూ ''నేను ఆంధ్రపత్రికలో చేరిన తరువాత సుమారు రెండు మూడేళ్ళపాటు గ్రాంథిక భాషలోనే వార్తలు రాయవలసి వచ్చింది''. అని అన్నారు. దీన్ని బట్టి ఆంధ్రపత్రికలో భాష ఎలా వుండేదో మనం ఊహించుకోవచ్చు.

1919 సెప్టెంబరులో గిడుగువారు వ్యావహారిక భాషా ప్రయోజనాన్ని వివరించడానికి తెలుగు పత్రికను స్థాపించారు. కుంఫిణీయుగం తర్వాత పూర్తిగా, వ్యావహారిక భాషలోనే నడచిన పత్రిక 'తెలుగు'. ఈ పత్రిక ద్వారా గిడుగు వారు వ్యావహారిక భాషోద్యమ ప్రచారానికి చేసిన కృషి అనన్య సామాన్యం. గిడుగువారి తెలుగు వచన రచనా విధానం వ్యావహారిక భాషోన్ముఖమైంది.

తెలుగు పత్రికా రంగంలో విప్లవాత్మకమైన మార్పులు చేసి సహృదయ పాఠకుల్ని ఉర్రూతలూగించి, కనీ వినీ ఎరుగని అపూర్వ సంచలనాన్ని సృష్టించిన ప్రముఖ పత్రికా సంపాదకులు తాపీ ధర్మారావు గారు. జనవాణి దినపత్రిక మొదటి సంచిక 1937 ఆగస్టు 19వ తేదీన మద్రాసు నుండి వెలువడింది. వాడుకభాషను పత్రికల్లో ప్రవేశపెట్టారు తాపీ ధర్మారావుగారు.

జనవాణి ఆరంభం కావడానికి ముందు తెలుగుపత్రికా రంగంలో ఒకే ఒక దినపత్రిక వుండేది. అదే ఆంధ్రపత్రిక. ఆంధ్రపత్రికకు భిన్నంగా 'జనవాణి' పత్రిక వెలువడేది. ఆంధ్రపత్రిక గ్రాంథిక భాషలో నడచింది. సంపాదకీయాలు, వార్తలు, శీర్షికలు అన్నీ గ్రాంథిక భాషలో వుండేవి. సామాన్య ప్రజలు చదివి అర్థం చేసుకోవడానికి వీలుగా తాపీవారు ప్రజలు మాట్లాడుకొనే వ్యావహారిక భాషను జనవాణి లో ప్రవేశపెట్టారు. జనవాణి పత్రికను ప్రజావాణిగా తీర్చిదిద్దిన మహామనీషి ధర్మారావుగారు. ఈ పత్రికలోని సంపాదకీయాలు, వార్తలు, శీర్షికలు ఒకటేమిటి అన్నీ వ్యావహారిక భాషలో వుండేవి. అందుకే జనవాణి అతి త్వరగా జనం దగ్గరకు వెళ్లగలిగింది. తొలిసారిగా తెలుగు దినపత్రికల్లో వాడుక భాషను వుపయోగించిన ఘనత తాపీవారికే దక్కుతుంది. తెలుగు దినపత్రికలను కొంగ్రొత్త పంథాలో నడిపించి కొత్త వరవడిని చేకూర్చిన కీర్తి జనవాణి పత్రికకు మిగులుతుంది. ఆనాడు బహుజన ఆదరణ పొందిన పత్రిక జనవాణి. ఇది 1939లో ఆగిపోయింది. 1949 ఫిబ్రవరి 2న మరల జనవాణిని ప్రారంభించారు. అందులోని సంపాదకీయం ఇలా వుంది. ''నాటి జనవాణి పరతంత్ర నేటి జనవాణి స్వతంత్ర. అప్పటిలాగే ఇప్పుడు కూడా మీ సేవ చేయడమే మా దీక్ష. కాగడా పట్టుకొని కల్లాకపటము లేకుండా సత్యాన్ని కనపరచడమే మా పని. జంకు గొంకూలేకుండా జనవాణిని ప్రకటించడమే మా ఉద్యోగం. అన్ని రంగాలలోనూ ఆంధ్రుల పురోగమనానికి పాటుపడడము మా సూత్రం.'' అని ఘంటాపథంగా చెప్పారు. తాపీ వారి సంపాదకీయాలు వాడిగా వేడిగా వుంటాయి. దీనికి కారణం వారు వుపయోగించిన భాషే. సంపాదకీయం చూచిన వెంటనే అది తాపీ ధర్మారావు గారి సంపాదకీయమని పసిగట్టి చెప్పవచ్చు. అదే వీరి సంపాదకీయంలోని ప్రత్యేకత.

1949 జూలై 14, 16 తేదీల్లో యలమర్రు, కాటూరుల్లోని పురుషుల్ని పోలీసులు నగ్నం చేసి విచక్షణా రహితంగా గాంధీజీ విగ్రహం చుట్టూ తిప్పారు. ఈ సన్నివేశం తాపీ వారి హృదయాన్ని ద్రవింపచేసింది. ఈ విషయాన్ని తన జనవాణి సంపాదకీయంలో నిశితంగా విమర్శించారు. ''ఏమిటీ ఈ దారుణం, యలమర్రు, కాటూరుల నుంచి ఏమిటో మహాగోల .... అడవి మృగాలు కూడా చేయడానికి అసహ్యించుకొనే చర్యలు .... ఆనాటి జలియన్‌వాలాబాగ్ ఏమూల ? ఆ డయ్యర్, ఆ జనరల్ డయ్యర్ మొదలైనవారు మేక పిల్లలై పోయారే ఈ అడవి మృగాల ముందు .... నాడు బ్రిటిష్ అత్యాచారాల్ని తీవ్రంగా ఖండించి, ప్రజలను రెచ్చగొట్టిన వారే ఆనాటి మన అధికారులు. ఈనాడు ఈ అమానుష కార్యాలకు తమ పరిపాలనలో తావు కలుగజేస్తున్నారు''. ప్రప్రథమంగా పత్రికల్లో ప్రజలు మాట్లాడే భాషకు ప్రాముఖ్య స్థానం కల్పించి విస్తృత ప్రచారం చేసిన సంపాదకులు నార్ల వెంకటేశ్వరరావు. వీరు మాతృభూమి, క్రిస్టియన్‌పత్రిక, స్వరాజ్య, జనవాణి, ప్రజామిత్ర, ఆంధ్రప్రభ, ఆంధ్రజ్యోతి మున్నగు ప్రముఖ పత్రికలకు సంపాదకత్వం వహించి అపారమైన పత్రికా అనుభవం సంపాదించిన సాటిలేని మేటి పత్రికా సంపాదకులు.

సంపాదకీయాల నవ్యతకూ నాణ్యతకూ నాంది పలికిన ఉత్తమ పత్రికా సంపాదకులు నార్ల వారు. తెలుగు జర్నలిజంలో సంపాదకీయాలకు మంచి ఒరవడి పెట్టిన ఘనత వీరికే దక్కుతుంది. సనాతన ఆచార సాంప్రదాయాల్ని, మూఢ విశ్వాసాల్ని, ఛాందస భావాల్ని, తుడిచిపెట్టి మారుతున్న సమాజానికి అనుగుణంగా సామాజిక రాజకీయ చైతన్యం కలిగించిన సంపాదకీయాలు వీరు రాసారు, నార్ల వారు సాంఘిక, ఆర్థిక, రాజకీయ, పారిశ్రామిక అంతర్జాతీయ వైజ్ఞానిక విద్యా విషయాలకు ఎక్కువ ప్రాముఖ్యం ఇచ్చి అమూల్యమైన సంపాదకీయాలు రాశారు. తమ అభిప్రాయాల్ని చెప్పేటప్పుడు కానీ తాను నమ్మిన సిద్ధాంతాల్ని విశ్లేషించే టప్పుడు కానీ వున్నది వున్నట్లు సంపాదకీయం రాసేవారు.

తాపీ ధర్మారావుగారి తర్వాత వార్తల్లోనూ సంపాదకీయాల్లోనూ శీర్షికల్లోనూ ఒకటేమిటి అన్ని విషయాల్లోనూ మొత్తం పేపర్ అంతా వ్యావహారిక భాషలో తీసుకువచ్చి దానికి విపరీతమైన ప్రచారం తీసుకొచ్చిన ఘనత ''ఆంధ్రప్రభకు'' దక్కుతుంది. అంటే నార్లవారికి దక్కుతుంది అన్నమాట. అంచేతనే మాజీ ముఖ్యమంత్రి టంగుటూరి ప్రకాశం పంతులుగారు ఆంధ్రప్రభను గూర్చి ఇలా అన్నారు. ''ఆంధ్రప్రభ అంటే నార్ల వెంకటేశ్వరరావు - నార్ల వెంకటేశ్వరరావు అంటే ఆంధ్రప్రభ' నార్ల వారు వాడుకభాషను ప్రచారం చేయడమే కాక వార్తా రచనలో ఒక ప్రత్యేకమైన శైలిని, ప్రవేశపెట్టారు. అంతేకాక ఆ శైలిని అందరూ పాటించేవిధంగా చూసేవారు. అంటే వార్తలకు సంబంధించినంతవరకు ఎవరు రాసినా భాష అంతా ఒకేవిధంగా వుండాలని కృషి చేశారు. అదే విధంగా ఆంధ్రప్రభను తీర్చిదిద్దారు

కూడా. ఉదాహరణకు కూడా, కూడ, గూడ, గూడా అనే నాలుగు రూపాల్లో ఏదో ఒకదానిని తప్పనిసరిగా వాడాలనే నిర్బంధం చేసేవారు. ఒక్కొక్కరు ఒక్కొక్క రూపాన్ని వాడినా, ఒకరు రకరకాల రూపాన్ని వాడినా దాన్ని అంగీకరించేవారు కాదు. దీనివల్ల పత్రికా రచనలో ఒక విధమైన క్రమశిక్షణ అలవడింది. అలాగే చేయడం, చేయటం అనే ప్రయోగాలు రెండూ ఒకటే అయినప్పటికీ ఏదో ఒకటి మాత్రమే వాడాలనేవారు. గూర్చి, గురించి, రెంటిలో ఏదో ఒకటి ఎంచుకోమనేవారు. పై విషయాలన్నిటికి మూలకారణం పత్రికా రచన అంతా ఒకే ఒక చేతిలోనే రాసినట్లు వుండాలనే వారు నార్ల వెంకటేశ్వరరావు. ఇంగ్లీషు పదాలకు కొత్త తెలుగు పదాల్ని సృష్టించి బహుళ ప్రచారంలోకి తెచ్చిన ఘనత నార్ల వారికే దక్కుతుంది. ఇంగ్లీషులో కొత్తగా వచ్చే పదానికి తెలుగులో నార్ల వారు ఏ పదం వాడుతారో అన్న జిజ్ఞాస తెలుగు సహృదయ పాఠకులకే కాక తెలుగు పాత్రికేయులకు కూడా ఆనాడు వుండేది. కారణం వారు వుపయోగించిన భాషే. సంపాదకీయం చూచిన వెంటనే అది నార్ల వెంకటేశ్వరరావుగారి సంపాదకీయమని పసిగట్టి చెప్పవచ్చు. అదే వీరి సంపాదకీయంలోని ప్రత్యేకత. United Nations అనే పదానికి ఐక్యరాజ్యసమితి, Non Alignedకు అలీన, Summitకు శిఖరాగ్రం, Retreatకు తిరోగమనం, Refugee కి కాందిశీకుడు, Encirclementకు దిగ్బంధం, Roadకు పథః, Office కు కార్యాలయం, Courtకు న్యాయస్థానం, Radio కు దూరశ్రవణ యంత్రం, Bicycle కు ద్విచక్ర వాహనం అని కొత్తగా పేరు పెట్టింది నార్లవారే. ఇంకా ఎన్నో నూతన పదాల్ని సృష్టించి వాటిని ప్రచారంలోకి తెచ్చింది వీరే. తెలుగు జర్నలిజంలో నార్లవారికి ముందు ఇంగ్లీషు పదాలకు సమానమైన అర్థాన్ని మాత్రమే వాడేవారు. నార్లవారు అలా చేయక కొత్త పదాల్ని సృష్టించారు. వీరి రచనలో యొక్క, చేయబడింది, రాయబడింది, లాంటి, బడు మొదలైన ప్రయోగాలు ఎక్కడ వెదికినా కనబడవు. తాను పనిచేసిన ఆంధ్రప్రభ, ఆంధ్రజ్యోతి పత్రికల్లో కూడా ఈ పదాల్ని నిషేధించాడు. 'యొక్క' తెలుగుదనానికి 'బొక్క' పొడుస్తుందని, 'బడు' ధాతు ప్రయోగం బడుద్ధాయిలుని చేస్తుందని అనేవారు. తాపీవారు తమ పత్రికల ద్వారా వ్యావహారిక భాషకు ఒక స్థాయి కల్పించారు. తెలుగు దినపత్రికలో వ్యావహారికానికి సంపూర్ణ ప్రవేశం కల్పించిన ఘనత తాపీ ధర్మారావు గారికి దక్కుతుంది. రావుగారి తర్వాత పత్రికల్లో వ్యావహారిక భాషను అభివృద్ధి చేయడానికి కృషి చేసిన మహామహులు నార్లవారు.

"1974 ఆగస్టు 10వ తేదీన కనీవినీ ఎరుగని కొత్త పంథాలో విస్మయాత్మకమైన రీతిలో రామోజీరావు గారి ఆధ్వర్యంలో విశాఖపట్నం నుంచి ఈనాడు అనే దినపత్రిక అవతరించింది. అప్పటివరకు ప్రతి పత్రిక పేరు ముందు 'ఆంధ్ర' అనే శబ్దం చోటు చేసుకోవటం పరిపాటి. రామోజీరావుగారు తన పత్రికకు ఈనాడు అని పేరు పెట్టడంలోనే

పత్రికారంగంలో నవ్యతను సాధించారు. ఈ పత్రిక యావత్ తెలుగు పత్రికా ప్రపంచానికే కనువిప్పు కలిగించిందనడంలో ఎంతమాత్రం అతిశయోక్తి లేదు. తన ముందు వచ్చిన పత్రికను అనుకరించక, తనదైన, ప్రత్యేకమైన శైలితో, అందమైన ఆకర్షణీయమైన శీర్షికలతో, వార్త రచనలతో సామాజిక దృక్పథంతో, సమాచార విశ్లేషణతో కొత్త పదప్రయోగాలతో కొత్త పోకడలతో ప్రజల ముందుకు వచ్చింది. తెలుగుదేశం ప్రజల్లో రాజకీయ చైతన్యం కలిగించిన ఏకైక దినపత్రిక ఈనాడు. తర్వాత అంచెలంచెలుగా హైదరాబాదు, విజయవాడ, అనంతపూర్, కరీంనగర్, రాజమండ్రి మొదలైన 23 ప్రధాన కేంద్రాల నుంచి పత్రిక ప్రచురించబడుతుంది.

'ఈనాడు' పత్రిక దినదిన ప్రవర్ధమానమవుతూ నేడు క్రొంగొత్త రూపులో మన్నారుంది. ఇది ఎంతో సంతోషదాయకమైన విషయం. 'ఈనాడు పత్రికకు ముందు పుట్టిన పత్రికలపై 'ఈనాడు' ప్రభావం వున్నదంటే ఈ పత్రికా ప్రాముఖ్యం వేరే చెప్పుక్కరలేదు. ఉదాహరణకు జిల్లాల వారిగా వార్తలుండే పేజీల్ని 'ఈనాడు' ప్రచురించడం ప్రారంభించింది. ఈ మాతన పద్ధతిని 'ఆంధ్రజ్యోతి', 'ఆంధ్రభూమి' అనుకరించాయి. ప్రస్తుతం జిల్లాల వారీ వార్తల కోసం ప్రత్యేకంగా ప్రతిరోజు అనుబంధం వస్తుంది. ఇది తెలుగు పత్రికా రంగంలోనే చెప్పుకోదగ్గ పెద్ద మార్పు.

'ఈనాడు' పత్రిక, పత్రికల భాషని ప్రజలకు మరింత చేరువగా తెచ్చింది. పత్రికల్లో ప్రత్యేక భాషను ప్రవేశపెట్టింది. ఈనాడు పత్రిక ఒక్కొక్కమారు పాత్రోచితభాషను కూడా వుపయోగించింది. ఉదాహరణకు మాజీ ముఖ్యమంత్రి టి.అంజయ్యగారి భాష. అంజయ్యగారి మాటల్ని రిపోర్టు చేయ వలసి వస్తే ఆయన భాషనే వున్నది వున్నట్లు ముద్రించడం జరిగింది. అంజయ్యగారి భాష ఒక ప్రాంత మాండలికానికి సంబంధించింది. ఏది ఏమైనా తెలుగు పత్రికా రంగంలో అదొక ప్రయోగం.

ప్రస్తుతం వస్తున్న పత్రికలు, శీర్షికల విషయంలో కడు జాగ్రత్త వహిస్తు న్నాయి. భాషా విషయంలో అనేక మార్పులు తెచ్చాయి మన పత్రికలు. ఈ శీర్షికలు అనేక విధాలుగా కన్పిస్తున్నాయి.

1. పాఠిప్రాయ శీర్షికలు :

ఉదా॥	తూటాలు పేల్చింది తుపాకీ రాజ్యమే	(ఆంధ్రప్రభ)
	కూతపెట్టిన కోళ్ళ పరిశ్రమ	(ఈనాడు)
	సింహాద్రికి వల్వరమే స్థలం	(వార్త)

తూనిక అధికారుల్లో కొలతకందని అవినీతి (ఈనాడు)

2. అతిశయోక్తి శీర్షికలు :

ఉదా॥ ఆకాశాన్నంటిన ధరలు (ఈనాడు)
భగ్గుమంటున్న కూరగాయల ధరలు (ఆంధ్రప్రభ)
ప్రజాప్రతిఘటన నరమేధం (ఆంధ్రజ్యోతి)
ప్రకృతి బీభత్సాన్ని మరిపిస్తున్న సర్కార్ కూల్చివేతలు (వార్త)

3. కవిత్వ పదాల శీర్షికలు :

ఉదా॥ నేనెరుగ నేనెరుగ అన్ననడుగు (ఈనాడు)
మబ్బులు వస్తూ పోతుంటాయి (ఆంధ్రజ్యోతి)
నిలిచేదొకటే నీలాకాశం
ఏ నిమిషానికి ఏమి జరుగునో (ఈనాడు)

4. వ్యంగ్య శీర్షికలు :

ఉదా॥ సింహపురిలో కాంగ్రెస్ గర్జన నేడు (వార్త)
మద్దివేరుకు అవినీతి పునాదిరాళ్ళు (ఆంధ్రప్రభ)
ఇది మల్లికార్జున్ ఎయిర్ బస్ (ఆంధ్రజ్యోతి)
విద్యార్థుల భవిష్యత్తుకు 'స్పాట్' పెట్టొద్దు (ఈనాడు)

5. శ్లేష శీర్షికలు :

ఉదా॥ 'ఒకనెల' రాజు నాదెండ్ల ఆక్రోశం (ఈనాడు)
జనారణ్యంలో హిరణ్యాక్షుడు (వార్త)
కాంట్రాక్టరుకు మంత్రి ఉపాధి హామీ (ఆంధ్రజ్యోతి)

6. అంత్యప్రాస శీర్షికలు :

ఉదా॥ పథకాలు పైళ్ళలో నీళ్ళ కొరత ఊళ్ళల్లో (ఈనాడు)
ఖజానాపై వేతన సవరణ భారం ఒక రైల్వేలో
అభివృద్ధి పనులు దూరం (వార్త)
మహారాష్ట్ర పై వేటు కేంద్రానికే చేటు (ఆంధ్రజ్యోతి)
ఆదాయంలో అగ్రస్థానం ..... అభివృద్ధిలో
అధమ స్థానం (ఆంధ్రప్రభ)

పూర్వానికి ఇప్పటికి వార్తల్లోని భాషా విషయంలో చాలా తేడా వుంది. ప్రస్తుతం

పత్రికల్లో యమకం, యతిమైత్రి, అంత్యప్రాస, అనుప్రాస, ప్రాసమైత్రి మొదలైనవి ప్రతీరోజు కన్పిస్తున్నాయి. పత్రికా రచయితలు కొంచెం ఆకర్షణీయం గా, ఆసక్తికరంగా, రసవంతంగా వర్ణనాత్మకంగా రిపోర్టు రాయడం అలవాటు చేసుకున్నారు. ఉదాహరణకు ఒక హత్య వార్తను రాయవలసి వస్తే పలానా వ్యక్తి ఫలానా వ్యక్తిని హత్యచేశాడు అని ముక్తసరిగా కాకుండా ముందుగా వర్ణనాత్మకంగా రిపోర్టు చేసి చివరలో అంత్యప్రాస స్థానం వస్తుంది. ఇది కూడా తెలుగు పత్రికా రంగభాషలో ఒక పెద్ద ప్రయోగం.

ఈనాడు, ఉదయం, వార్త, మూడు పత్రికలకు ప్రారంభంలో ప్రధాన సంపాదకుడు ఎ.బి.కె ప్రసాద్‌గారు. ప్రసాద్‌గారు ఈ మూడు పత్రికల్లో భాషకు సంబంధించి విప్లవాత్మకమైన మార్పులు చేసి తెలుగు పత్రికా రంగంలో ఎనలేని కీర్తి ప్రతిష్టలు సంపాదించారు. తెలుగు పత్రికారంగంలో సంపాదకీయాల్లోనూ, సంపాదకీయ విషయ వైవిధ్యంలోనూ భాషకు ఒక కొత్త శక్తినీ, ఊపునూ ఇవ్వడంలోనూ, వార్తల విషయంలో భాష వాడడంలోనూ, శీర్షికల విషయంలో భాష వుపయోగించడంలోనూ అనేక విప్లవాత్మకమైన మార్పులు చేసి కొత్తవెలుగులు దిద్దిన వారిలో గోరాశాస్త్రి, రాంభట్ల కృష్ణమూర్తి, వరుచూరి కోటేశ్వరరావు, సి.రాఘవాచారి మున్నగువారు చెప్పుకోదగ్గ ప్రభ్యాత పత్రికా సంపాదకులు. తెలుగు పత్రికారంగంలో నూతన పంధాలో సంపాదకీయాలు, వార్తలు, శీర్షికలు రాసి అనేక మార్పులు చేసి ప్రజల్ని మేలుకొల్పి శ్లాఘనీయమైన కృషి చేసిన ఉత్తమ పత్రికా సంపాదకులు వీరు.

ఈవిధంగా 1830 ప్రాంతంలో వీరగ్రాంధిక భాషతో ప్రారంభమైన తెలుగు పత్రికా రంగం కందుకూరి వీరేశలింగం కాలం నాటికి అంటే 1874 నాటికి సరళగ్రాంధిక భాష చోటుచేసుకుంది. రాను రాను పత్రికా రంగంలో సరళ గ్రాంధిక భాష బదులుగా వ్యావహారిక భాష వాడడం ప్రారంభించారు. తెలుగు పత్రికా రచనను వ్యావహారికంలోకి తేవడానికి నిరంతర నిర్విరామకృషిచేసిన వారిలో గిడుగు రామమూర్తి, తాపీ ధర్మారావు, నార్ల గార్లు ముఖ్యులు. 1910 ప్రాంతంలో ప్రారంభమైన వ్యావహారిక భాష 1940 నాటికి ఒక మహోద్యమంగా మారింది. వ్యావహారిక భాషా ప్రభావం పత్రికా రంగంలోని పాత్రికేయులు అందరిమీద ప్రభావం చూపింది. ఇది ఎంతో హర్షించదగ్గ విషయం.

1944 ప్రాంతం నుంచి 'ఆంధ్రప్రభ' తెలుగు పత్రికా రంగంలో ముఖ్యంగా భాషలో గణనీయమైన మార్పులు తెస్తే, 1974లో ప్రారంభమైన 'ఈనాడు' అనేక మార్పులు చేసి పత్రికా రంగంలో నూతన చరిత్రను సృష్టించింది. ఒక్కమాటలో చెప్పాలంటే తెలుగు పత్రికల భాషా స్వరూపాన్నే 'ఈనాడు' పత్రిక మార్చివేసింది.

38. అనువాదం

1. అనువాదం – ఆంగ్లప్రభావం :

ఆంగ్ల భాషా ప్రభావంతో ఆంధ్రసాహిత్యంలో అనేక నూతన సాహిత్య ప్రక్రియలు వెలువడ్డాయి. ఈ ప్రక్రియల్లో ప్రధానమైనవి నవల, కథానిక, నాటకం, నాటిక, కవిత, విమర్శ, వ్యాసం, సమీక్ష, పీఠిక, స్వీయచరిత్ర, జీవిత చరిత్ర, పత్రికా రచన, అనువాదం మొదలైనవి.

2. భాష :

భాష ద్విముఖి, అనువాదం త్రిముఖి. భాష ఇద్దరు వ్యక్తుల మధ్య వ్యవహరించబడుతుంది. ఈ వ్యవహారం ఒకే భాషలో మాత్రమే జరుగుతుంది. ఎదుటి వ్యక్తి వ్యక్తపరచే విషయం అవతలి వ్యక్తికి తెలుస్తుంది. అంచేత భాష (Language) ద్విముఖి అయింది.

3. అనువాదం :

అనువాదం ఇద్దరి మధ్య కాక ముగ్గురు వ్యక్తుల మధ్య జరుగుతుంది. భిన్న భాషా, భాషీయులైన ఇరువురు వ్యక్తులు కలిసేటప్పుడు ఒకరి అభిప్రాయాలు మరొకరికి తెలియడానికి వీలుకాదు. ఇరువురి భాషలూ తెలిసిన మరొక వ్యక్తి వుండాలి. అందువల్లే అనువాదం (Translation) త్రిముఖి అయింది.

4. అనువాదం – సాహిత్యం :

ఒక భాషలో పుట్టిన సాహిత్యం ఇతర భాషల వారికి అందడానికి అనుకూలమైన సాధనం అనువాదం. పుస్తక పఠనాభిరుచి కలవారు అందరూ దీనికోసం ఇతర భాషలన్నీ నేర్చుకోవడం సాధ్యం కాదు. సాధారణంగా ఏ రెండు మూడు భాషలో తప్ప తక్కినవి నేర్చుకోలేరు. కొందరికి అభిలాష వున్నా అవకాశం లభించదు. అందువల్ల ప్రతీదేశంలోనూ, ప్రతీకాలంలోనూ, ప్రతీభాషలోనూ ఉత్పత్తి అయ్యే ఉత్తమ సాహిత్యాన్ని ఆంగ్లం, ఫ్రెంచి, రష్యన్ మొదలైన అంతర్జాతీయ భాషల్లోకి అనువాదం చేయవలసి వుంటుంది.

ఫ్రాన్సులో మొపాసా, రష్యన్‌లో టాల్‌స్టాయ్, ఛెకోవ్, ఆంగ్లంలో కిప్లింగ్, పెరల్ బక్, సోమర్‌సెట్ మామ్ వంటి అంతర్జాతీయ ప్రసిద్ధి వహించిన మహా రచయిత గ్రంథాల్ని ప్రపంచంలో ఎక్కడెక్కడి వాళ్ళో చదివి ఆనందిస్తున్నారంటే, దాని వల్ల పొందిన అనుభవంలో తమ తమ భాషా సాహిత్యాల్ని పెంపొందింప జేస్తున్నారంటే అందుకు తోడ్పడుతున్నది అనువాదాలే అన్న విషయాన్ని మనం మరచిపోకూడదు.

తెలుగులో ఆది కావ్యం అనువాదరూపంలోనే ఆవిర్భవించింది. అంచేత న్నయ్యను అనువాద ఆదికవి అంటారు. ఆనాటి నుంచి ఈనాటి వరకు వెలువడుతూ వస్తున్న అనేక వందల గ్రంథాల్లో తెలుగు సాహిత్యాన్ని సుసంపన్న చేసినవి కూడా అనువాద రచనలే. కాబట్టి అనువాద ప్రక్రియను కూడా ఒక అద్భుత కళగా పరిగణించవచ్చు.

5. అనువాదం – కవులు :

సాహిత్యం సార్వజనీనమయింది. దానికి దేశభేదాలు, భాషాభేదాలు తెలియవు. ఏ దేశంలో వెలువడినప్పటికీ ఏ భాషలో రచించబడినప్పటికీ మానవాళికి ఒక సందేశాన్ని, మానవ పురోగమనానికి ఒక మార్గాన్ని చూపించే గ్రంథాలు సర్వత్రా ఆదరించబడతాయి.

మహాకవులు ఒక దేశానికో, ఒక భాషకో, ఒక కాలానికో పరిమితం కారు. మహాకవులు సర్వమానవ ప్రపంచానికి చెందినవారు. అంచేతనే మహాకవుల్ని ప్రజలు గౌరవించి, ఆదరించి, అభిమానించి వారి ఉపదేశాల్ని, సందేశాల్ని ఆచరించడానికి ప్రయత్నిస్తారు. వారి రచనలకు సార్వకాలీనత, సార్వజనీనత ఏర్పడతాయి. మహాకవులు తమ గ్రంథాల్లో జీవిస్తారు. కాబట్టి సహృదయుడైన పాఠకుని మనస్సామ్రాజ్యంలో అఖండ చైతన్యజ్యోతిని వెలిగించగలుగుతున్నారు. ప్రముఖుల మన్ననల్ని ప్రశంసల్ని అందుకుంటున్నారు.

మహాకవి షేక్స్పియర్ కేవలం ఆంగ్లేయులకు మాత్రమే సంబంధించిన వాడనుకోవడం పొరపాటు. అలాగే మహాకవి కాళిదాసు కూడా భారతీయులకు మాత్రమే చెందినవాడనుకోవటం కూడా అంతే పొరపాటు. ఇలాంటి మహాకవుల కమనీయ కవితా మాధుర్యాన్ని ఆస్వాదించే హక్కు ప్రపంచంలోని ప్రతి వ్యక్తికీ వుంది. షేక్స్పియర్, హోమర్, వర్జిల్, గెడ్, మిల్టన్, టాల్స్టాయ్, ఠాగూర్ వంటి మహానాయకుల రచనలకు ప్రపంచంలో అనేక భాషల్లో అనువాదాలున్నాయి. మహాకవి కాళిదాసు రచించిన ''అభిజ్ఞానశాకుంతలము'' జర్మన్ భాషలోకి అనువదించబడిందంటే శాకుంతలం యొక్క గొప్పతనం మనకు తెలుస్తుంది. మహాకవుల ఉపదేశాన్ని, సందేశాన్ని ప్రపంచంలోని ప్రతీ దేశానికి తీసుకెళ్ళి, ప్రతీ వ్యక్తి మహాకవుల రచనల్ని ఆస్వాదించి, ఆనందించడానికి తోడ్పడి, ఆ మహాకవులకు ప్రపంచంలో ఒకస్థానం సంపాదించేవి అనువాదాలు మాత్రమే.

6. అనువాదం – పాఠకుడు :

అనువాదకుడు అనువాదం చేసేటప్పుడు పాఠకుల్ని కూడా దృష్టిలో పెట్టుకోవాలి. అనువాదాన్ని చదివే సహృదయ పాఠకులు మూడు విధాలుగా వుంటారు.

★ మూలభాష, లక్ష్యభాష తెలిసి లక్ష్యభాషలోని అనువాదాన్ని తులనాత్మక దృష్టితో చూసే పాఠకులు.

★ మూలభాషలో ప్రముఖ రచయితల రచనల గొప్పదనాన్ని అర్థం చేసుకునే దృష్టితో, సాహిత్యం మీద వున్న అభిమానంతో అనువాదాన్ని చదివే పాఠకులు.

★ మూలభాషలోని గ్రంథాల్లోని విషయాన్ని తెలుసుకోవాలనే ఆసక్తి గల పాఠకులు.

7. అనువాదం – భాషాసిద్ధాంతం :

అనువాదం భాషకు సంబంధించింది. మూలభాషలో వున్న విషయాన్ని లక్ష్యభాషలోనికి మార్చి చెప్పడం అనువాదమవుతుంది. అందువల్ల అనువాద సిద్ధాంతమేదైనా భాషా సిద్ధాంతంపైనే అనువాదం ఆధారపడి వుంటుంది.

అనువాదాన్ని Linguisticsలో ఒక భాగంగా పరిగణిస్తారు. అసలు అనువాదం మౌలికంగా భాషాంతరీకరణ ప్రక్రియ. అంచేతనే అనువాదానికి, భాషా శాస్త్రానికీ విడదీయరాని పరస్పర సంబంధముంది. ఒక భాషకు సంబంధించిన వివిధ విషయాల్ని నిశితంగా విశ్లేషిస్తే ఆ భాషలోని ప్రత్యేక లక్షణాలు తేటతెల్లమ వుతాయి. ఇదేవిధంగా మూల, లక్ష్య భాషల ప్రత్యేకత, విశిష్టత తెలిసేటప్పుడు అనువాదం చాలా తేలిక అవుతుంది. అప్పుడు అనువాదకుడు, మంచి అనువాదాన్ని మనకు అందిస్తాడు. అలాంటప్పుడు అనువాదం ప్రామాణికంగా వుంటుంది.

భాషాశాస్త్రజ్ఞులు భాషా శాస్త్రాల్ని మూడు రకాలుగా వర్గీకరించారు.

1. వర్ణనాత్మక భాషా శాస్త్రం (Descriptive Linguistics)
2. చారిత్రక భాషాశాస్త్రం (Historical Linguistics)
3. తులనాత్మక భాషాశాస్త్రం (Comparative Linguistics)

రెండు భాషల మధ్య గల ఒక విలక్షణమైన సంబంధాన్ని అనువాద సిద్ధాంతం వెలారుస్తుంది. కాబట్టి అనువాద ప్రక్రియ సిద్ధాంతాలూ, తులనాత్మక భాషాశాస్త్రం శాఖలోకి చేరుతాయి.

అనువాదం చేయడమంటే మాటకు మాట, వాక్యానికి వాక్యం నిర్మించడం కాదు. నిజానికి అనువాదం చేయడమనేది అందరూ అనుకునేంత సులభమైన ప్రక్రియ కాదు. అందరూ ఆ పని చేయలేరు, చేసినా అందరూ రాణించలేరు. దానికి చాలా సత్తా వుండాలి. ఒక గ్రంథాన్ని అనువదించడం కంటే స్వతంత్ర రచన చేయడమే మేలు అని విమర్శకుల అభిప్రాయం.

అనువాదకుడు మూలగ్రంథకర్త అంతటివాడై వున్నప్పుడే అతడి అనువాదం బ్రహ్మాండంగా వుంటుంది. అప్పుడే పదిమంది చేత మెప్పును కూడా పొందుతుంది. లేకపోతే పేలవంగా వుంటుంది. ఏ పాఠకుడు చదవడు కూడా.

అనువాదం ఏ భాషలో నుంచయినా, మరే భాషలోకైనా చెయ్యవచ్చు. అనువాదం చేయడానికి భాషతో సంబంధం లేదు. అలా ఒక భాష నుంచి అనువాదం చేయాలని నియమ నిబంధనలు లేవు. అంటే మూలభాషకు లక్ష్యభాషకు సాంఘికంగా లేదా సాంస్కృతిక పరంగా సంబంధబాంధవ్యాలు వుండాలనే నియమనిబంధనలు ఏమీ లేవు.

అనువాదానికి ఇచ్చిన అంశం ఏ కాలానికి చెందిందనే దానితో అనువాదకుడికి సంబంధం లేదు. ఒక్కమాటలో చెప్పాలంటే చారిత్రాత్మక దృష్టి, సార్వకాలిక దృష్టి అని రెండు వేర్వేరు కోణాల నుంచి భాషోత్పత్తి శాస్త్రం చూసే విధంగా అనువాద సిద్ధాంతం చూడనక్కరలేదు, ఆ అవసరం కూడా లేదు. మంచి అనువాదకుడికి వుండాల్సింది ఒకే ఒక ధ్యేయం. మూలమాతృకలోని అర్థానికి పూర్తి న్యాయం చేయటం.

అనువాదం ఎప్పుడు ప్రారంభమైంది ? ఎక్కడ ప్రారంభమైంది ? ఏ భాషలో ప్రారంభమైంది ? ఎవరితో (ఏ వ్యక్తితో) ప్రారంభమైంది ? అనే విషయాలు ముందుగా తెలుసుకుందాం. 1791లో అనువాదం ప్రారంభమైంది. ఇంగ్లాండులో ప్రారంభమైంది. ఆంగ్లభాషలో ప్రారంభమైంది. అలెగ్జాండర్ ఫ్రాసరు టైట్లర్‌తో ప్రారంభమైంది.

18వ శతాబ్దంలో అలెగ్జాండర్ ఫ్రాసర్ టైట్లర్ (Alexander Fraser Tyt er - 1746-1814) రాసిన "Essay on the Princ'ples of Translat'on" అనేది మొదటి పరిశోధన గ్రంథం. ఈ గ్రంధం 1791లో ప్రచురించబడింది. ఆంగ్లభాషలో అనువాదం మీద వచ్చిన మొట్టమొదటి పరిశోధన గ్రంథం ఇదే.

1791 సం॥ నుంచి అనువాదం అనే ప్రక్రియలోనూ భాషా శాస్త్రజ్ఞులు శాస్త్రీయ పద్ధతుల్లో విమర్శనా దృష్టితో, అధ్యయనం చేసి, భాషోత్పత్తి శాస్త్రం లో ఒక భాగంగా పొందుపరచడం జరిగింది.

8. అనువాదం – పర్యాయపదాలు :

"Translation" అనే ఆంగ్లపదానికి అనువాదం, భాషాంతరీకరణం, తర్జుమా, అనే పర్యాయపదాలున్నాయి. వీటిలో అనువాదం, భాషాంతరీకరణం పదాలు సంస్కృత శబ్దాలు కాగా 'తర్జుమా' ఉర్దూ పదం.

9. అనువాదం – నిర్వచనం :

ఒక భాషలో వున్న పదాన్ని కానీ, పదాంశాల్ని కానీ, పదబంధాన్ని కానీ, వాక్యాన్ని కానీ, వాక్యాంగాన్ని కానీ, వాక్యసముదాయాన్ని కానీ ఇంకో భాషలోకి మార్చి చెప్పటానికి కానీ, రాయటానికి కానీ అనువాదం (translation) అని పేరు.

అనువాదాన్ని Catford ఇలా నిర్వచించాడు.

Definition of Translation :

"The replacement of textual material in one language (SL) be equivalent to textual material in another Language' (T.L.)

'ఒక భాషలో వున్న విషయ పాఠాన్ని (Textual Material) మరో భాషలోకి సమానార్థక పాఠంగా మార్చే ప్రక్రియ అనువాదం'.

అనువాదానికి కేట్‌ఫర్డ్ ఇచ్చిన నిర్వచనంలో ముఖ్యమైన మూడు విషయాలు చోటుచేసుకున్నాయి.

1. Textual Material (T.M.)
2. Source Language (S.L.)
3. Target Language (T.L.)

1. Textual Material (T.M.) :

"Textual Material" అంటే అనువాదం కోసం ఉద్దేశింపబడ్డ విషయం అని అర్థం.

2. Source Language (S.L.) - (మూలభాష) :

అంశాన్ని ఏ భాషలోంచి ఎన్నుకొన్నారో దాన్ని మూలభాష (Source Language) అని అంటారు.

3. Target Language (T.L.) (లక్ష్యభాష) :

అనువాదం ఏ భాషలోకి చెయ్యాలో దాన్ని లక్ష్య భాష (Target Language) అని అంటారు.

రాచమల్లు రామచంద్రారెడ్డి ''అనువాద సమస్యలు'' అనే గ్రంథంలో అనువాదానికి నిర్వచనం ఇలా ఇచ్చారు.

> ''మూలభాష మాతృభాషగా గలవానికి, మూలరచన లోని సారాంశం ఎంత స్పష్టంగా అర్థమై, ఎంత గాఢమైన అనుభూతిని కలిగిస్తుందో, లక్ష్యభాష మాతృభాషగా గలవానికి అనువాదంలోని సారాంశం అంత స్పష్టంగానూ అర్థమై, అంతగాఢమైన అనుభూతిని కలిగిస్తే అది మంచి అనువాదం అవుతుంది''. (పు.71)

ఈ అనువాదం ప్రక్రియలో మొట్టమొదట జరిగేది భావ-ఆదానం (Borrowing of the concept). అంటే, ఒక భాషలో చెప్పిన భావాన్ని మరోభాషలోకి తీసుకోవడం. వీటిలో, భావాన్ని అందించే భాష ప్రధానభాష (Source Language) భావాన్ని తీసుకునే భాష ఆదానభాష (Borrowing Language). ఆదాన భాషాభిముఖంగా సాగే ఈ భావం, ఆ భాషలోని పద, పదబంధ వాక్య వాక్యాంశాదుల్ని ఆశ్రయించుకొని అభివ్యక్తం కావడంలో జరిగే ప్రక్రియనే అనువాదమంటాం.

10. అనువాదం – పరిధి :

అనువాద విషయం (Textual Material) అనేది సందర్భాన్ని బట్టి పరిధిని కలిగివుంటుంది. ఒకచోట పూర్తి గ్రంథమంతా అనువాద విషయం కావచ్చు. మరోచోట గ్రంథంలోని కొన్ని అధ్యాయాలు కానీ, ఒక అధ్యాయం కానీ, కొన్ని పేరాలు కానీ, కొన్ని వాక్యాలు కానీ, లేక ఒక పదం కానీ, పదబంధం కానీ, అనువాద విషయం కావచ్చు.

అనువాదం ఏక కుటుంబానికి చెందిన భాషల మధ్యకానీ, భిన్న కుటుంబాలకి చెందిన భాషల మధ్యకానీ, మాండలికాల మధ్య గానీ జరగవచ్చు. అనువాదం మూలభాష నుంచి లక్ష్యభాషలోనికి చేయబడుతుంది. కాని లక్ష్యభాష నుంచి మూలభాషలోనికి అనువదించబడదు. అనువాదం లిఖితరూపంగా కానీ, వాగ్రూపంగా కానీ వుండవచ్చు.

11. అనువాదం – అది చేయడానికి పాటించవలసిన విషయాలు :

★ అనువాదానికి ఇచ్చిన అంశం శ్రద్ధగా వినటం, చదవటం.

★ అనువాదానికి ఇచ్చిన అంశం చక్కగా విశ్లేషణ చేసి బాగా అర్థం చేసుకోవటం.

★ మూలభాషకు వీలైనంత దగ్గరగా లక్ష్యభాషలో వ్యాకరణ పదకోశ ప్రత్యామ్నాయాలు ఎంచుకొని వాటితో మాతృకను మార్చిడి చేయటం.

★ ఎంచుకొన్న ప్రత్యామ్నాయాలతో అంశాన్ని లక్ష్యభాషలోకి పునర్నిర్మాణం చేయటం.

ఈ క్రమాన్ని కిందివిధంగా రాసి చూపించవచ్చు.



ఈ క్రమం పాటించేది ఎందుకంటే, అర్థం చెడిపోకుండా వుండటానికి, పైన చెప్పిన విషయాలన్నీ పరిపోయేలాగే అనువాదం నిర్వచనాన్ని ఇలా చెప్పవచ్చు.

12. ఏది మంచి అనువాదం :

ఒక్కమాటలో చెప్పాలంటే మూలభాష మాతృభాషగా గలవానికి మూల రచనలోని సారాంశం ఎంత స్పష్టంగా అర్థమై, ఎంత గాఢమైన అనుభూతిని కలిగిస్తుందో, లక్ష్యభాష మాతృభాషగా గలవానికి అనువాదంలోని సారాంశం అంత స్పష్టంగానూ, అర్థమై అంత గాఢమైన అనుభూతిని కలిగిస్తే అది అనువాదం అనిపించుకొంటుంది. అప్పుడే ఆ అనువాదం మంచి అనువాదం అనిపించు కొంటుంది.

మూలభాషలో వున్న వాచకాంశాల్ని తీసుకొని లక్ష్యభాషలో వాటిలో సమతూకం వున్న వాచకాంశాలుగా మార్చడాన్ని అనువాదం (Translation) అని అంటారు.

అంటే మూలభాషలో వున్న వ్యాకరణాంశం, కోశాంశం పరిధిలో చెప్పబడిన భావాన్ని లక్ష్యభాషలోని వ్యాకరణాంశం, కోశాంశాలకు అనుగుణంగా ఎంచుకొన్న ప్రత్యామ్నాయ పదాలతో మార్పుచేయటం అనువాదం అవుతుంది.

13. అనువాదం – నియమాలు :

పై నిర్వచనాన్ని అనుసరిస్తే అనువాదానికి సంబంధించిన నియమాలు ఇలా వుండాలని తెలుస్తుంది.

★ అనువాదం, మూల రచనలోని భావాల్ని సంపూర్ణంగా వ్యక్తం చేయాలి.

★ శైలి, రచనా విధానం మూలంలో వున్నట్లే అనువాదంలో కూడా తప్పనిసరిగా వుండాలి.

★ మూలంలాగే సుబోధకంగా సరళంగా, సుందరంగా అందరికి అర్థమయ్యే విధంగా వుండాలి.

ఏది మూలభాష – ఏది లక్ష్యభాష :

ఆంగ్లం నుంచి తెలుగులోకి అనువాదం చేస్తే ఆంగ్లం మూలభాష అనీ తెలుగుని లక్ష్యభాష అని అంటారు.

తెలుగు నుంచి ఆంగ్లంలోకి అనువాదం చేస్తే తెలుగుని మూలభాష అనీ, ఆంగ్లం లక్ష్యభాష అనీ అంటారు.

పై నిర్వచనంలో 1. సమతూకం, 2. వాచకాంశం అనే రెండు కీలక పదాలు చోటుచేసుకున్నాయి.

1. సమతాకం (Equivalence) :

సమతూకం అంటే మూలభాషావాచకాంశాల్ని చదివితే ఏ అర్థం వస్తుందో అదే అర్థం దాదాపుగా లక్ష్యభాషలో మార్చబడిన వాచకాంశాల్ని చదివితే రావడం.

2. వాచకాంశం (Textual Material) :

వాచకాంశం అంటే ఏమిటో తెలుసుకోవాలంటే ముందుగా 1. కోశం 2. వ్యాకరణం అనే రెండు విషయాలు తెలుసుకోవాలి.

మనం ఏ గ్రంధంలోనైనా ఒక వాక్యాన్ని చూస్తే దాంట్లో రెండు అంశాలు చోటు చేసుకుంటాయి.

i. కోశాంశం (Lexis) ii. వ్యాకరణాంశం (Grammar)

I. కోశాంశం :

ఉదా॥	1	2	3	4
	పార్వతి	పాటలు	బాగా	పాడుతుంది

అనే వాక్యంలో పార్వతి, పాటలు, బాగా, పాడుతుంది అనే నాలుగు పదాలున్నాయి. వీటిని కోశాంశం అంటారు.

II. వ్యాకరణాంశం :

ఉదా॥ పార్వతి పాటలు బాగా పాడుతుంది.

ఇందులో పార్వతి - కర్త

పాటలు - కర్మ

బాగా - అనేది పాడటంలో గల విశేషం

పాడుతుంది - క్రియ (జరిగింది).

ఈ కర్త, కర్మ, క్రియ, ఆ క్రియలో వుండే విశేషాన్ని చెప్పే మాట క్రియా విశేషం, ఇవన్నీ వ్యాకరణాంశాలు.

కోశాంశం (Lex's) వ్యాకరణాంశం (Grammar) కలిపి మొత్తాన్ని వాచకాంశం (Textual Material) అని అంటారు.

మరో ఉదాహరణ :

I. కోశాంశం :

ఉదా॥ "Priyanka s'ngs the song well"

''ప్రియాంక పాట బాగా పాడుతుంది'' అనే వాక్యంలో ప్రియాంక, సింగ్స్, ది, సాంగ్, వెల్ అనే అయిదు మాటల్ని కోశాంశం (లెక్సిస్) అని అంటారు.

II. వ్యాకరణాంశం :

ఉదా॥ "Priyanka s'ngs the song wel"

ప్రియాంక పాట బాగా పాడుతుంది.

ఈ వాక్యంలో పాడడం అనే పని జరిగింది కాబట్టి ఇది క్రియ.

ప్రియాంక (కర్త)

పాట (కర్మ)

ఈ వివేచనని వ్యాకరణం అని అంటారు. కాబట్టి కర్త, కర్మ, క్రియ మొదలైనవి వ్యాకరణాంశాలంటారు.

ఈ వ్యాకరణాంశాలు ఏడు రకాలు :

1 వరుస సంఖ్య	2 గుర్తు	3 అర్థం	4 వ్యాకరణ సంఖ్య
1.	S	Subject	కర్త
2.	P	Predicate	క్రియ
3.	C	Complement	కర్మ
4.	A	Adjunct	కరణం లేదా క్రియా విశేషణం
5.	Q	Qualifier	విశేషకం
6.	H	Head	వాక్యశీర్షం
7.	M	Modifier	విశేషణం

★ ''అక్షరి పాట పాడుతుంది''.

ఈ వాక్యంలో అక్షరి (కర్త), పాట (కర్మ) పాడుతుంది (క్రియ).

★ ''సుహిత బ్లాక్‌మెయిల్‌తో రాస్తుంది''

ఇందులో ''బ్లాక్‌మెయిల్‌తో'' అనేది కరణం.

★ ''డాక్టర్ మానిక పాడుతుంది'' అనే వాక్యంలో ''డాక్టర్'' అనేది విశేషణం.

''మానిక'' అనేది వాక్య శీర్షం

★ ''ఎర్రగులాబి'' అనే వాక్యంలో

''ఎర్ర'' అనేది విశేషణం

కోశాంశాల్ని, వ్యాకరణాంశాల్ని కలిపితే వాచకాంశాలు అవుతాయి.

ప్రకరణం (Context) సందర్భం (Situation) :

ఇప్పటి వరకు మనం అనువాద ప్రక్రియలో వున్నటువంటి మూలభాష, లక్ష్యభాష సమతూకం, కోశాంశం, వ్యాకరణాంశం, వాచకాంశం లాంటి విషయాల్ని గూర్చి క్షుణ్ణంగా తెలుసుకున్నాం. అయితే ఈ విషయాల కంటే కూడా ఇంకా ఒకటుంది. అది ''ప్రకరణం''. దానినే ''సందర్భం'' అని కూడా అంటారు.

అనువాదకులు ప్రధానంగా గమనించవలసింది ''ప్రకరణం''. ప్రకరణాన్ని తెలుసుకోకుండా చేసే అనువాదాలు పేలవంగానూ, మూలార్థనాశకాలుగానూ, అపార్థస్ఫోరకాలు గానూ కూడా తయారవుతాయి.

ఉదా॥

ఒక వ్యక్తి ''సైంధవం తీసుకురా'' అన్నాడనుకోండి. ఇక్కడ ''సైంధవం'' అనే మాటకి ''ఉప్పు'' (సింధువులో – సముద్రంలో పుట్టింది) అనే అర్థం. సింధుదేశంలో పుట్టిన గుఱ్ఱం అనే అర్థం కూడా వుంది.

భోజనం చేస్తూ వుండగా ''సైంధవం తీసుకురా'' అంటే గుర్రాన్ని, పని మీద బయటికి వెళ్తూ ''సైంధవం తీసుకురా'' అంటే ఉప్పుని ఎవరూ తీసుకురారు. అంటే ఈ పదానికి ఇలా రెండు అర్థాలు వున్నాయని తెలిసిన వ్యక్తి పై విధంగా ప్రవర్తించడు. ఆ పదానికి రెండు అర్థాలున్నా, పదాన్ని వాడిన వాక్యం ఏ సందర్భంలో వాడేరో, అక్కడ ఈ పదానికున్న రెండు అర్థాల్లోనూ, ఏ అర్థం అనౌచిత్యం లేకుండా చక్కగా సరిపోతుందో నిర్ధారణ చేసేసుకొని సందర్భోచితానికి అనుగుణంగా, భోజన సందర్భంలోనైతే ఉప్పునీ, బయటికి వెళ్లే సందర్భంలోనైతే గుర్రాన్ని తెస్తాడు.

అనువాదం చేసేటప్పుడు అర్థాన్ని తప్పుగా ఇవ్వకూడదు. అలా అర్థాలు ఇస్తే అనేక అనర్థాలు వస్తాయి.

ఉదా॥ "Minister" అనే ఆంగ్ల పదానికి 'మంత్రి' అనే అర్థమే కాకుండా మత గురువు అనే అర్థం కూడా వుంది. ఈ విషయం అనువాదకుడు తెలుసుకోవాలి.

'అమెరికాలో నీగ్రోమంత్రి' అనే అనువాదం "Negro Minister in America" అనే దానికి కన్పిస్తుంది. ఈ అనువాదం చేసిన వ్యక్తికి మూలభాష అయిన ఆంగ్లభాష అంతగా పరిచయం లేదన్నమాట.

అమెరికా రాజ్యాంగ వ్యవస్థలో అధ్యక్షుడు, అతని కింద సెక్రటరీలు వుంటారే కానీ మంత్రులుండరు. నీగ్రోలు, అమెరికాలో అంత ఉన్నత స్థానాన్ని పొందిన సంఘటనలూ లేవు. కాబట్టి ఇక్కడ "Minister" అనే పదానికి 'మంత్రి' అని అర్థం చెప్పకూడదని తెలుస్తుంది.

"Minister" అనేపదానికి "Clergyman" అనే మరో అర్థం కూడా వుంది. "Cleargyman" అంటే మత గురువు అని అర్థం. నీగ్రో మత గురువులు అమెరికాలో వలువురు వున్నారు.

"Negro Minister in America" అనే పదానికి 'అమెరికాలో నీగ్రో మత గురువు' అని అనువాదం చేయాలి.

పదానికి రెండు మూడు అర్థాలున్నప్పుడు మనకు తెలియని అర్థంలో ఆ పదం మూలభాషలో ప్రయుక్తమైనప్పుడు, మనం మనకు తెలిసిన అర్థాన్నే గ్రహించి అనువాదం చేస్తుంటాం. అలాంటప్పుడు ఇలాంటి తప్పులు జరుగుతుంటాయి. ఈ విషయంలో అనువాదకులు చాలా జాగ్రత్తలు తీసుకోవాలి.

మూలభాషలో గల పదాలకు, లక్ష్యభాషలో పదాలు యథాతథంగా మక్కికి మక్కిగా దొరికి తీరుతాయి అనుకోవడం కూడా పొరపాటు. అలా దొరుకుతాయి అనుకోవడం అవివేకం, అజ్ఞానం, అమాయకత్వం కూడా.

మూలభాషలో ఒక వాక్యం, వాక్యాంశం, లక్ష్యభాషలో ఒక పదం, పద సమూహంగా వినిమయం కావచ్చు.

ఉదా॥

"I do not know" అనే ఇంగ్లీషు మూల వాక్యంలో నాలుగు పదాలున్నాయి. తెలుగులోకి దానిని మారిస్తే 'వాకు తెలీదు' అనే రెండు ముక్కలుగా తయారవుతుంది. ముభావంగా చెపితే 'తెలీదు' అనే ఒక్క ముక్కతోనే "I do not know" తెలుగులోకి అనువదించవచ్చు.

కంప్యూటర్, టి.వి., సినిమా, రేడియో, టెలిఫోన్, స్టేషన్, కారు, బస్, రోడ్డు మొదలైనవి ఏ భాషలోనైనా అనువాదం చేస్తే విస్పష్టంగానూ, అర్థరహితంగానూ, మాత్రమే తయారవుతాయి. కాబట్టి మూలంలో వున్నది వున్నట్లుగా వుంచితే మంచిది.

రెండు భాషలు మాట్లాడటం, రాయడం వస్తే చాలు ఆ రెండింట్లోనూ అనువాదాలకు ఉపక్రమించవచ్చు అని అనుకోవడం పొరపాటు. అనువాదం అనుకున్నంత సులభం కాదు. అందులో తెలుసుకోవలసిన మెలకువలూ, నైపుణ్యమూ, పాటించాల్సిన నియమాలు చాలా చాలా వున్నాయి.

ఉదా॥

''దేవుడు నిన్ను చల్లగా చూడాలి''

"May god cast cold looks on you"

అని దీనిని ఆంగ్లంలోకి తర్జుమా చేయటం రెండు భాషలనూ ఖూనీ చెయ్యటం అౌతుంది. ''చల్లగా'' అనే పదానికి నిఘంటువులో "Cold" అనే అర్థం అవుతుంది. అయితే ప్రాప్తిమ దేశాల్లో బహుశ అక్కడి వేడి, శీతల వాతావరణాల వల్ల కావచ్చు. చల్లగా అనే మాట మెనక వేర్వేరు అర్థాలు స్ఫురిస్తాయి. "Cold looks" అంటే ఆంగ్లభాషలో అనాదరంతో చూడటం. ఈ ఉదాహరణ వల్ల అనువాదకుడి భాషా పరిచయమే కాదు భాషా పరిజ్ఞానం కూడా వుండాలని తెలుస్తుంది.

"I'll beat you black and blue" ఆంగ్లంలోని ఇదే వాక్యాన్ని తెలుగులోకి తర్జుమా చెయ్యవలసి వస్తే ''నిన్ను బాగా చితకకొడ్తాను'' అని రాయాలి. కాని ''నిన్ను నల్లగా నీలంగా కొడ్తాను'' అని రాయకూడదు. అలా రాస్తే తప్పు.

ఆంగ్లంలోని "Much ado about noth'ng" అనే పద బంధానికి తెలుగులో ''టీ కప్పులో తుఫాను'' అనే పదబంధం రూఢమైంది. అదేవిధంగా "To rob peter to pay Paul" అనే పదానికి తెలుగులో ''కాకుల్ని కొట్టి గద్దలకు వేయటం'' అవుతుంది. ఇలాగే "To Poke one's nose" అనే దానికి ''తలదూర్చటం'' అనేది వ్యవహారంలోకి వచ్చింది.

14. అనువాదం – రకాలు :

భాషాశాస్త్రజ్ఞులు అనువాదాన్ని (Translation) శాస్త్రీయ దృష్టితో నిశితంగా పరిశీలించి కొన్ని రకాలుగా వర్గీకరించారు.

1. Free Trans at'on (స్వేచ్ఛానువాదం)
2. Word to Word Translat on (మక్కీకి మక్కి అనువాదం, పదానికి పదం)
3. Literal Translation (యధా మాతృకానువాదం)
4. Idiomatic Translation (నుడికారపు అనువాదం)
5. Grammatical Translation (వ్యాకరణానువాదం)
6. Lexical Tanslation (కోశానువాదం)
7. Phonological Translation (ధ్వన్యనువాదం)
8. Graphological Translation (రేఖానువాదం)
9. Phrase to Phrase Translation (పదబంధానికి అనువాదం)
10. Clause to Clause Translation (వాక్యాంశానికి వాక్యాంశానువాదం)
11. Sentence to Sentence Translation (వాక్యానికి వాక్యానువాదం)
12. Titeral Translation (శబ్ద క్రియానువాదం)
13. Machine Translation (యాంత్రికానువాదం)
    (Computer Translation)
14. Rank Translation (వర్గానువాదం)
15. Full Translation (సంపూర్ణానువాదం, సమగ్రానువాదం)
16. Restricted Transation (పరిమితానువాదం)
17. Partial Translation (పాక్షికానువాదం)

ఇవన్నీ అనువాదంలోని రకాలు. వీటిలో ఏ అనువాదం ఉత్తమ అనువాదం అంటే స్వేచ్ఛానువాదమే మంచి అనువాదం. ఎందుకంటే ఈ అనువాదంలో మూల రచయిత రచనలకు ఎలాంటి పరిస్థితుల్లోనూ భంగం కలగదు. మీదు మిక్కిలి లక్ష్యభాషా పాఠకుడికి ఆనందాన్ని కూడా కలిగిస్తుంది.

15. అనువాదం – అది చేయడానికి వీలుకాని విషయాలు :

అసలు అనువాదానికి ఆస్కారం లేని పరిస్థితులు కూడా వుంటాయి. ఇవి భాషా పరమైనవి కావచ్చు. సాంస్కృతిక విభిన్నత్వం కారణంగా ఏర్పడిన పరిస్థితులైనా కావచ్చు. దుస్తులు మొదలైనవి సంస్కృతి విభేదం వల్ల ఏర్పడ్డ ఇబ్బందులు. మూలభాషలోని శ్లేష పదాలకు లక్ష్యభాషలో అనువాదం వీలుకాదు. లోకోక్తులు ఊతపదాలు ఈ కోవకు చెందుతాయి.

ఉదా॥

తెలుగులోని ''రమ్మన్నారు తిమ్మన్న బంతికి'' లేదా ''సింగినాదం జీలకర్ర'' ఇలాంటివి ఇతర భాషల లోనికి అనువాదం చేసి చెప్పటం సాధ్యం కాదు.

గిరీశం వెంకటేశంతో కలిసి అగ్నిహోత్రావధాన్ల ఇంటికి వెళ్ళిన సందర్భం లోని అనువాదం చూడండి.

మూలం : అగ్ని : ఈ తురకెవడోయ్

గిరీ : తుర్క్ ! డామిట్, టెల్‌మాన్

అగ్ని : మానా ? మానులా వుంఛావంఛావూ ? గూబ్బగల గొడతాను

వెంక : (వణుకుతూ తల్లి వేపు చూసి) అమ్మా, యీయ్నే, నాకు చదువు చెప్పే మాష్టారు

అనువాదం :

Agni : Who is this Turaka ?

Giri : Turk ? Dammit, Tell him Man

Agni : If you think you can call me all sorts of names, take care, I will give you a slap.

Venka : (Almost Trembling, looks at his mother) Mother, he is the gentleman that Coaches me.

మూలంలో అంటే తెలుగుభాషలో వున్న ప్రత్యేకత, హాస్యం, సౌందర్యం, వరుస, స్పష్టత అనువాదంలో రాలేదు. ఒక భాషలో వున్న సహజ సౌందర్యం మరో భాషలోకి తీసుకురావటానికి అనువాదకుడు పడిన బాధ అంతా ఇంతా కాదు. అయినా పై అనువాదంలో ఫలితం లేదు.

షేక్స్పియర్ వాడిన అనుప్రాసాలంకార యుక్తమైన ఈ వాక్యాన్ని మరో భాషలోకి అదే అనుప్రాసాలంకార యుక్తంగా అనువదించడం సాధ్యపడదు.

"How high his highness holds his haughty head"

ఈ వాక్యంలో "H" ని షేక్స్పియర్ వదకొండు సార్లు వాడాడు. ఇలాంటి వాక్యాలు అనువాదం చేయడానికి వీలుపడదు.

ఇదే విధంగా తెలుగు సంస్కృతికి సంబంధించిన ''పూటకూళ్ళవ్వ'', ''వారాలబ్బాయి'' ''ఇంటి ముంగిట్లో కూపి చల్లి'', ''ముగ్గులు వేయడం'', ''సాతాని జియ్యరు'', ''గంగిరెద్దు మేళం'', ''కోడివందేలు'', ఇలాంటి వాటిని మరో భాషలోకి అనువదించటం కష్టం.

అంచేతనే ''కొన్ని రకాల రచనలు అనువాదానికి సాధ్యపడవు. ఉదాహరణకు వేదమంత్రాల్ని వేరే భాషలోకి అనువదించలేం కదా'' అని డా॥ బూదరాజు రాధాకృష్ణ గారు చెప్పారు. ఇది మాటికి మారు పాళ్ళు నిజం.

*****

ఉపయుక్త గ్రంథాలు
BIBLIOGRAPHY

I. తెలుగు :

- అధికారభాష
  - శ్రీ సి. ధర్మారావు
- అనువాదం (అముద్రితం)
  - డా॥ వెలమల సిమ్మన్న
- అనువాద శాస్త్రం
  - ఆచార్య భీమేన్ నిర్మల్
- అనువాద సిద్ధాంతాలు
  - ఆచార్య అక్కిరెడ్డి మొ॥
- ఆంధ్రకర్ణాట సారస్వతముల పరస్పర ప్రభావం
  - శ్రీ నిడదవోలు వేంకటరావు
- ఆంధ్ర క్రియాస్వరూప మణిదీపిక
  - సం॥ శ్రీ విశ్వనాథ సత్యనారాయణ
- ఆంధ్ర పండితభిషక్కుల భాషాభేషజం
  - శ్రీ గిడుగు వేంకట రామమూర్తి
- ఆంధ్రప్రదేశ్ దర్శిని
  - విశాలాంధ్ర
- ఆంధ్రభాషాచరిత్రము 1, 2 భాగాలు
  - డా॥ చిలుకూరి నారాయణరావు
- ఆంధ్రభాషావికాసం
  - ఆచార్య గంటిజోగి సోమయాజి
- ఆధునిక తెలుగు వ్యాకరణం
  - ఆచార్య ఎన్. శివరామమూర్తి
- ఆధునిక ప్రామాణికాంధ్ర వ్యాకరణం
  - శ్రీ వజ్ఝల వేంకటేశ్వర్లు

- ఆధునిక భాషాశాస్త్రసిద్ధాంతాలు
  - ఆచార్య పి.యస్.సుబ్రహ్మణ్యం
- ఆకాశభారతి
  - ఆచార్య తూమాటి దొణప్ప
- ఈనాడు భాషా స్వరూపం
  - ఉషోదయ పబ్లికేషన్స్
- కన్నడ సాహిత్య చరిత్ర
  - ఆచార్య ఆర్వీయస్ సుందరం
- కావ్యభాషా పరిణామము
  - ఆచార్య కోరాడ మహాదేవశాస్త్రి
- గ్రాంథికభాష - గ్రామభాష
  - శ్రీ కూచి నరసింహం
- గ్రామ్యవాద విమర్శనము
  - శ్రీ పానుగంటి లక్ష్మీనరసింహారావు
- డిసెంట్ పత్రం
  - శ్రీ గురజాడ అప్పారావు
- తెలుగు జర్నలిజం - అవతరణ వికాసం
  - డా॥ వి. లక్ష్మణరెడ్డి
- తెలుగు జర్నలిజం - తీరుతెన్నులు (అముద్రితం)
  - డా॥ వెలమల సిమ్మన్న
- తెలుగుదినపత్రికలు - భాషాసాహిత్య స్వరూపం
  - డా॥ జె.చెన్నయ్య
- తెలుగు లోగుట్టువులు
  - శ్రీ మారేపల్లి రామచంద్ర శాస్త్రి
- తెలుగు పత్రికలలో కొత్త ప్రయోగాలు, పరిణామాలు
  - తెలుగు విశ్వవిద్యాలయం
- తెలుగుపై ఉర్దూ పారశీకముల ప్రభావం
  - ఆచార్య కె.గోపాలకృష్ణారావు
- తెలుగుసైలాలజీ
  - శ్రీ టి.ఎమ్. శేషగిరిరావు

- తెలుగు భాషా కౌముది
  - డా॥ వెలమల సిమ్మన్న
- తెలుగు భాషా చంద్రిక
  - డా॥ వెలమల సిమ్మన్న
- తెలుగు భాషా చరిత్ర
  - సం॥ ఆచార్య భద్రిరాజు కృష్ణమూర్తి
- తెలుగు భాషా చరిత్ర (ప్రథమ భాగం)
  - డా॥ కె. వెంకట్రామయ్య
- తెలుగు భాషా చరిత్రము – తులవాత్మక పరిశీలన
  - ఆచార్య నాయని కృష్ణకుమారి
  - ఆచార్య తమ్మారెడ్డి నిర్మల
- తెలుగు భాషా తత్త్వం
  - శ్రీ కొమఱ్ఱాజు లక్ష్మణరావు
- తెలుగు భాషా తత్త్వం
  - డా॥ వెలమల సిమ్మన్న
- తెలుగు భాషా దర్పణం
  - డా॥ వెలమల సిమ్మన్న
- తెలుగు భాషా సంజీవిని
  - డా॥ వెలమల సిమ్మన్న
- తెలుగు భాషా స్వరూపం
  - డా॥ బూదరాజు రాధాకృష్ణ
- తెలుగు మాండలికాలు
  - తెలుగు అకాడమి
- తెలుగు మీద కన్నడ భాషా ప్రభావం
  - డా॥ ఎ. హనుమంతప్ప
- తెలుగులో కొత్త వెలుగులు
  - ఆచార్య తూమాటి దొణప్ప
- తెలుగులో వెలుగులు
  - ఆచార్య చేకూరి రామారావు
- తెలుగు వ్యుత్పత్తి పదకోశం
  - సం॥ ఆచార్య ఎల్. చక్రధరరావు

- తెలుగు వాక్యం
  - ఆచార్య చేకూరి రామారావు
- తెలుగులో వాక్యం (అముద్రితం)
  - డా॥ వెలమల సిమ్మన్న
- తెలుగు శబ్దపరిణామం
  - డా॥ వెలమల సిమ్మన్న
- తెలుగు సాహిత్య చరిత్ర (ప్రథమ భాగం)
  - ఆచార్య కొర్లపాటి శ్రీరామమూర్తి
- దక్షిణదేశ భాషా సారూప్యతము
  - ఆచార్య కోరాడ రామకృష్ణయ్య
- ద్రావిడ భాషలు
  - ఆచార్య గంటిజోగి సోమయాజి
- ద్రావిడ భాషలు
  - ఆచార్య పి.యస్. సుబహ్మణ్యం
- ద్రావిడ భాషలు
  - డా॥ కె. వెంకట్రామయ్య
- ద్రావిడ భాషా పరిశీలనము 1, 2 భాగాలు
  - శ్రీ వట్టల చినసీతారామయ్య
- ద్రావిడ భాషా విజ్ఞానం
  - ఆచార్య జి. ఎన్. రెడ్డి
- నామ విజ్ఞానము
  - ఆచార్య యార్లగడ్డ బాలగంగాధరరావు
- నవ మేధావి నార్ల
  - శ్రీ గొల్లపాటి వెంకటసుబ్బయ్య
- నుడి - నానుడి
  - శ్రీ తిరుమల రామచంద్ర
- పత్రికా భాషా నిఘంటువు
  - తెలుగు విశ్వవిద్యాలయం

- పారిభాషిక పదకోశం (భాషాశాస్త్రం)

  – తెలుగు అకాడమి

- ప్రపంచ భాషలు

  – డా॥ వెలమల సిమ్మన్న

- ప్రసార తరంగిణి

  – శ్రీ పన్నాల సుబ్రహ్మణ్యభట్ట

- ప్రాచ్యన్నయయుగ భాషా స్వరూపము

  – ఆచార్య దివాకర్ల వేంకటావధాని

- ప్రాచీన వాఙ్మయంలో వ్యావహారిక భాష

  – శ్రీ వడ్లమూడి గోపాలకృష్ణయ్య

- ప్రౌఢ వ్యాకరణం

  – శ్రీ బహుజనపల్లి సీతారామాచార్యులు

- ప్రౌఢ వ్యాకరణం – ఘంటాపథ వాఖ్య

  – డా॥ వంతరాం రామకృష్ణారావు

- బాపిరాజు భాషా వైదుష్యం

  – డా॥ వెలమల సిమ్మన్న

- బాల వ్యాకరణం

  – శ్రీ పరవస్తు చిన్నయసూరి

- బాల వ్యాకరణం – ఘంటాపథ వ్యాఖ్య

  – డా॥ వంతరాం రామకృష్ణారావు

- బాల వ్యాకరణం వికాస వ్యాఖ్య

  – ఆచార్య బొడ్డుపల్లి పురుషోత్తం

- బాల వ్యాకరణం – శాస్త్రీయ వ్యాఖ్య (అముద్రితం)

  – డా॥ వెలమల సిమ్మన్న

- బాల వ్యాకరణం (సంజ్ఞ-సంధి-సమాస పరిచ్ఛేదాలు)–విశ్లేషణ

  – డా॥ వెలమల సిమ్మన్న

- భాష – ఆధునిక దృక్పథం

  – డా॥ పోరంకి దక్షిణామూర్తి

- భాష - సమాజం - సంస్కృతి
  - ఆచార్య భద్రిరాజు కృష్ణమూర్తి
- భాష - శైలి నియమావళి
  - తెలుగు అకాడమి
- భాషాంతరం
  - ఆచార్య చేకూరి రామారావు
- భాషా చారిత్రక వ్యాసాలు
  - ఆచార్య కోరాడ రామకృష్ణయ్య
- భాషా చారిత్రక వ్యాసాలు (అముద్రితం)
  - డా॥ వెలమల సిమ్మన్న
- భాషా చారిత్రక వ్యాసావళి
  - ఆచార్య తూమాటి దొణప్ప
- భాషానువర్తనం
  - ఆచార్య చేకూరి రామారావు
- భాషా పారములు
  - శ్రీ విష్ణుభట్ల సూర్యనారాయణ
- భాషా విజ్ఞాన పరిచయం
  - ఆచార్య జి.యస్. రెడ్డి
- భాషాశాస్త్రం - భాషాబోధన
  - డా॥ కె.వి.వి.ఎల్ నరశింహారావు
- భాషాశాస్త్ర పరిచయం
  - ఆచార్య బొడ్డుపల్లి పురుషోత్తమం
- భాషాశాస్త్ర విజ్ఞానం (అముద్రితం)
  - డా॥ వెలమల సిమ్మన్న
- భాషాశాస్త్ర వ్యాసాలు
  - డా॥ బూదరాజు రాధాకృష్ణ
- భాషాశాస్త్ర వ్యాసములు
  - ఆచార్య ఎల్. చక్రధరరావు
- భాషాశాస్త్ర వ్యాసాలు (అముద్రితం)
  - డా॥ వెలమల సిమ్మన్న

- భాషాశాస్త్ర సంగ్రహం
  - స్ఫూర్తి శ్రీ (టి. భాస్కరరావు)
- భాషాసాహితీ విన్యాసాలు
  - ఆచార్య ఎల్.బి.శంకరరావు
- భాషోత్పత్తిక్రమం - భాషా చరిత్రము
  - ఆచార్య కోరాడ రామకృష్ణయ్య
- మన తెలుగు తెలుసుకుందాం
  - డా॥ ద్వా.నా. శాస్త్రి
- మనభాష
  - డా॥ డి. చంద్రశేఖరరెడ్డి
- మన లిపి పుట్టు పూర్వోత్తరాలు
  - శ్రీ తిరుమలరావు
- మాండలిక వృత్తి పదకోశాలు
  - తెలుగు అకాడమి
  - ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ
- వ్యంజన సూత్రము
  - ఆచార్య హెచ్.యస్. బ్రహ్మానంద
- వ్యాకరణ దీపిక
  - ఆచార్య కోరాడ మహాదేవశాస్త్రి
- వ్యావహారిక భాషా వికాసం
  - డా॥ బూదరాజు రాధాకృష్ణ
- వ్యావహారిక భాషా వికాసం - చరిత్ర
  - డా॥ అక్కిరాజు ఉమావతిరావు
- వ్యావహారికభాషా వ్యాకరణం
  - శ్రీ వడ్డమూడి గోపాలకృష్ణయ్య
- వ్యావహారిక భాషా సంప్రదాయ విమర్శనము
  - శ్రీ వండవల్లి నాగభూషణం
- వైకృత పదస్వరూప నిరూపణము
  - ఆచార్య తూమాటి దొణప్ప
- శతాబ్దాలుగా తెలుగు భాషా స్వరూపం
  - శ్రీ కె.ఆర్.కె.మోహన్
- శబ్దరత్నాకరము
  - శ్రీ బహుజనపల్లి సీతారామాచార్యులు

- శ్రీకాకుళం ప్రజల భాష

  – శ్రీ వి.వి. బాలకృష్ణవర్మ

- శాసనశబ్దకోశం

  – సం॥ శ్రీ కందూరి ఈశ్వరదత్తు

- సంధి

  – ఆచార్య కోరాడ రామకృష్ణయ్య

- సంధి – తులనాత్మక పరిశీలన

  – డా॥ వెలమల సిమ్మన్న

- సాహిత్యానువాదము – ఒక పరిశీలన

  – డా॥ భార్గవీరావు

- సూర్యరాయాంధ్ర నింఘువు

  – అ.సా.అ

- రేడియో కేంద్రాల్లోని వ్యాసాలు :

  – విశాఖపట్నం, విజయవాడ,
  హైదరాబాద్ కేంద్రాలు.

- త్రైమాసిక పత్రికలు :

  – వాఙ్మయి, తెలుగు.

- మాస పత్రికలు :

  – భారతి, కిన్నెర, ప్రతిభ, సాహితి,
  ఆంధ్రపత్రిక, తెలుగు, నవంతి, ఆంధ్రప్రదేశ్.

- వారపత్రికలు :

  – ఆంధ్రపత్రిక, ఆంధ్రప్రభ,
  ఆంధ్రజ్యోతి, ఆంధ్రభూమి.

- దినపత్రికలు :

  – ఆంధ్రపత్రిక, ఆంధ్రప్రభ, ఆంధ్రజ్యోతి,
  ఆంధ్రభూమి, విశాలాంధ్ర, ప్రజాశక్తి,
  ఈవాడు, ఉదయం, వార్త.

II. ఆంగ్లం :

- A Course in Modern Linguistics
  - *C.F. Hockett*
- A Study of Telugu Semantic
  - *Prof. G.N. Reddy*
- A Comparative Grammar of the Dravidian or South Indian family of Languages
  - *Robert Caldwell*
- An outline of English Phonetics
  - *Daniel Jones*
- Common Indian Words in English
  - *Hawkins*
- Dravidian Comparative Phonology
  - *M B. Emeneau*
- Dravidian Language
  - *M. Andronov*
- History of Indian Journalism
  - *J. Natarajan*
- Indian Journalism
  - *Dr. N. Krishna Murthy*
- Language
  - *L. Bloomfield*
- Language
  - *Edward Sapir*
- Language in the Modern World
  - *Potter Simon*
- Lectures on Linguistics
  - *F.M. Berezin*
- Morphology
  - *E.Nida*

- New Twentieth Century Dictionary
  - Webster
- Our Language
  - Simeon Potten
- Sandhi in Balavyakaranam
  - Prof. J. Pratap Reddy
- Semantics
  - M. Breal
- Studies in the History of Telugu Journalism
  - Ed : K.P. Seshagiri Rao
- Syntactic Structures
  - Noam Chonsky
- Telugu Verbal Bases
  A Comparative and Descriptive Study
  - Prof. Bh. Krishna Murthy
- The Grammatical Structure of Dravidian Language
  - J. Bloch
- The Sanskrit Language
  - T. Burrow



డా॥ వెలమల సిమ్మన్న రచనలు

1	దర్శిని	1994
2	అడివి బాపిరాజు కథలు, కవిత్వం-పరిశీలన	1995
3	కళాతపస్వి బాపిరాజు	1996
4	తెలుగు శబ్ద పరిణామం	1997
5	తెలుగు భాషా చంద్రిక	1998
6	జాషువా పిరదౌసి - ఒక పరిశీలన	1999
7	బాలవ్యాకరణం (సంజ్ఞ, సంధి, సమాస పరిచ్ఛేదాలు-విశ్లేషణ)	2000
8	రస తరంగిణి	2000
9	తెలుగు సాహిత్య విమర్శ - సిద్ధాంతాలు - సూత్రాలు	2001
10	తెలుగు భాషా కౌముది	2001
11	తెలుగు భాషా తత్వం	2002
12	సాహితీ కిరణాలు	2002
13	బాపిరాజు భాషా వైదుష్యం	2002
14	ప్రపంచ భాషలు	2003
15	సంధి - తులనాత్మక పరిశీలన	2003
16	సహృదయలహరి	2003
17	తెలుగు భాషా దర్పణం	2004
18	తెలుగు భాషా సంజీవిని	2004
19	తెలుగు భాషా చరిత్ర	2004